గణక శాస్త్రం

ఖండికలు – I-II

డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
1993

T-3444
3-12-93

కోర్సు టీమ్

సంపాదకుడు
ఆచార్య వి.విశ్వనాథం
రచయితలు
ఆచార్య డి. ఓబుల్ రెడ్డి
శ్రీ యం. సత్యనారాయణ
శ్రీ పి.వి.ఎ.యస్. సూర్యనారాయణ
శ్రీ సి. మల్లికార్జున రావు
శ్రీ ఆర్.పి. త్రివేది
శ్రీ వి.బి. శాస్త్రి
శ్రీ పి.దివాకర్ రావు

సహసంపాదకులు
ఆచార్య వి.నాగరాజ నాయుడు
శ్రీ ఇ. చంద్రయ్య

ముఖ చిత్రకారుడు
చంద్ర

Dr. BRAOU
LIBRARY

5+9+5
GAN
Statistics
380
GAN

డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
ప్రథమ ప్రచురణ 1985
పరిష్కృత ప్రచురణ 1990

1985 డా॥ బి. ఆర్. అంబేద్కర్ విద్యాలయం, అన్ని హక్కులు విశ్వ విద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగాన్నయినా ఉపయోగించుకొదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ సాఠ్యభాగాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం సాఠ్యప్రణాళికలో ఒక భాగం, సాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో వున్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్, (అకాడమిక్) డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
సార్వత్రిక విశ్వ విద్యాలయం, హైదరాబాదు. (ఆం. ప్ర).

Printed at: Siddeshwar Printers, Market Street, Secunderabad

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. T-3444
Date 3-12-93
Call No. 380 GAN

పీఠిక

ఈ పుస్తకం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం బి.కాం రెండో సంవత్సరం 'గణక శాస్త్రం' కోర్సు పాఠ్య ప్రణాళిక సమపరించి రాయబడింది. మూడు సంవత్సరాల బి.కాం. డిగ్రీ కోర్సునందు గణక శాస్త్రంలో విద్యార్థి చదువవలసిన మౌళికాంశాలను ఇందులో పొందపరచడమైంది. ఈ కోర్సు పాఠ్య ప్రణాళికను సౌకర్యం కోసం కొన్ని ఖండాలుగా మరల ఒక్కొక్క ఖండాన్ని కొన్ని భాగాలుగా విభజించడం జరిగింది. విద్యార్థులు చదువుకొని తేలికగా అర్థం చేసుకోడానికి వీలుగా ఉండేటట్లు, ఒక నిర్ణీత సమూహ ప్రకారం, అనుభవజ్ఞులైన వ్యక్తులు ఈ పాఠ్య భాగాలను రాసినారు. ప్రతి భాగం ఉద్దేశాలతో మొదలవుతుంది, దాని తరువాత ఆ భాగంలో ఉన్న ముఖ్యాంశాలు ఇవ్వబడ్డాయి. ప్రతి భాగం చివరలో విద్యార్థుల గ్రహణ శక్తిని పరీక్షించుటకు ప్రశ్నలు, అభ్యాసాలు ఇవ్వడమైంది. అంతేగాక, ఆ భాగం సారాంశం, విద్యార్థికి అంతగా పరిచయం లేని సాంకేతిక పద జాలాన్ని కూడా ఇవ్వడమైంది.

గణక శాస్త్రం సంపదను కొలుచు శాస్త్రం. ఇది వ్యాపార వ్యవహారాలను గుర్తించడం, కొలవడం, వర్గీకరించడం, రాయడం, సంగ్రహించడం, వ్యాఖ్యానించడం, ఫలితాలను నివేదించడం మొదలైన విషయాలతో వ్యవహరిస్తుంది. ఈ కోర్సులో వ్యాఖ్యానించడం, నివేదించే విషయాలు మినహా మిగతా గణక ప్రక్రియ యావత్తూ చర్చించడమైంది. ఈ కోర్సును ప్రవేశ పెట్టడంలోని ముఖ్య ఉద్దేశం విద్యార్థి విశ్వ విద్యాలయం నుంచి డిగ్రీ తీసుకొన్న తరువాత అతను వ్యాపార వ్యవహారాలను రాయ గలిగి మామూలుగా గణకుడు నిర్వర్తించే విధులను నిర్వర్తించ గలిగే నైపుణ్యాన్ని సంతరించు కొనేటట్లు చేయడం. ఇందులో చెప్పిన విషయాలను బాగా అర్థం చేసుకొన్నట్లయితే విద్యార్థి గణక ప్రక్రియలో అంతర్లీనంగా ఉన్న గణక మత్రాలను బాగా ఆకళింపు చేసుకోగలడు. అవసరమైతే సందర్భాను సారంగా వాటిని అన్వయించుకోనూ వచ్చు.

గణక శాస్త్రం లోని భావనలు, మాత్రాలు, ప్రక్రియను విద్యార్థి అవగాహన చేసుకోడానికి ఈ పుస్తకం/కోర్సు సహాయ పడుతుందని విశ్వ విద్యాలయం ఆశిస్తుంది.

• • •

BRAOU

BRAOU

విషయ సూచిక

		పేజీ నం.
ఖండం – I :	**గణక శాస్త్ర పరిచయం**	
భాగం – 1 :	అకౌంటింగ్ – ఒక సమీక్ష	1
భాగం – 2 :	చిట్టా	24
భాగం – 3 :	ఆవర్జా	47
ఖండం – II :	**సహాయక పుస్తకాలు**	
భాగం – 4 :	సహాయక పుస్తకాలు	63
భాగం – 5 :	నగదు పుస్తకం – I	99
భాగం – 6 :	నగదు పుస్తకం – II	112
భాగం – 7 :	బాంకునిల్వల సమన్వయ పట్టీ – I	140
భాగం – 8 :	బాంకు నిల్వల సమన్వయ పట్టీ – II	159
భాగం – 9 :	వాణిజ్య హుండీలు	170
భాగం – 10 :	పర్దుబాటు హుండీలు	219
భాగం – 11 :	అంకణా	236

BRAOU

BRAOU

ఖండం – III ముగింపు లెక్కలు

భాగం – 12 : పెట్టుబడి, రాబడి

విషయక్రమం

12.0 ఉద్దేశాలు
12.1 పరిచయం
12.2 పెట్టుబడి, రాబడి
12.3 పెట్టుబడి ఖర్చు
12.4 రాబడి ఖర్చు
12.5 ఖర్చు, వెచ్చింపు
12.6 నిలంచిత రాబడి ఖర్చులు
12.7 పెట్టుబడి వనూళ్ళు
12.8 రాబడి వనూళ్ళు
12.9 సారాంశం
12.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు
12.11 మాదిరి పరీక్ష ప్రశ్నలు
12.12 పదకోశం.

12.0 ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశాలు :

i) పెట్టుబడి, రాబడి అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించడం

ii) రాబాన్ని కనుక్కోడంలోను, మూలధన లెక్కలు తయారు చేయడంలోను, వీటి ప్రాముఖ్యాన్ని గురించి తెలియచేయడం.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

- పెట్టుబడి, రాబడి అంశాలు ఏమిటో వివరిస్తారు.
- పెట్టుబడి ఖర్చు, రాబడి ఖర్చుల మధ్య భేదాన్ని గుర్తిస్తారు.
- ఖర్చు, వెచ్చింపులమధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.
- నిలంచిత రాబడి ఖర్చు అంటే ఏమిటో వివరిస్తారు.
- పెట్టుబడి వనూళ్ళు, రాబడి వనూళ్ళు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.

BRAOU

1.0 ఉద్దేశాలు

గణక శాస్త్ర కోర్సుకు ఈ భాగం పరిచయాత్మక మైనది. గణక శాస్త్రపు ఆవశ్యకతను దాని పరిధిని అర్థం చేసుకోవడానికి ఈ భాగం మీకు సహాయ పడుతుంది. అంతేగాక గణక సమాచారం వల్ల కలిగే ప్రయోజనాలు, లాభాలు, దాని పరిమితులతో పాటు, అకౌంటింగ్ సమాచారంలో ఆసక్తిగల పార్టీలు, సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాలను కూడా ఈ భాగంలో వేర్కుకుంటారు.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- అకౌంటింగ్ అంటే ఏమిటో నిర్వచిస్తారు
- బుక్‌కీపింగ్, అకౌంటింగ్‌ల మధ్యగల వ్యత్యాసాన్ని తెలుసుకొని అకౌంటింగ్ సమాచారంలో ఆసక్తి గల పార్టీలను గుర్తిస్తారు.
- ఫైనాన్షియల్ అకౌంటింగ్ లాభాలను, దాని పరిమితులను వివరిస్తారు.
- అకౌంటింగ్ పద్ధతులను వివరిస్తారు.
- సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాలను గుర్తిస్తారు.

1.1 పరిచయం

గణక శాస్త్రాన్ని 'వ్యాపార భాష' అని తరచు అంటారు. మీరు గణక శాస్త్రాన్ని నేర్చుకొన్నట్లయితే, వ్యాపారం ఎట్లా నడుస్తుంది, వ్యాపార నిర్ణయాలు ఎట్లా తీసుకొంటారు మొదలైన విషయాలను మీరు బాగా అవగాహన చేసుకోగలుగుతారు. మీరు గణక కార్యకలాపాలలో పాలు పంచుకోనప్పటికీ, గణక సమాచారం (Accounting Information) అంటే ఏమిటి ? దాని నెట్లా సమకూరుస్తారు ? దానినెట్లా ఆచరణలో ఉపయోగించవచ్చు? మొదలయిన విషయాలను తెలుకోడానికి గణకశాస్త్ర పరిజ్ఞానం మీకు సహాయపడుతుంది.

వ్యాపారమంటే అనేక వ్యవహారాల సముదాయం. వ్యాపార వ్యవహారాలను గుర్తించి, కొలిచి, వర్గీకరించి, రికార్డ్ చేసి, సంక్షిప్త పరచి, విశ్లేషించి, వివరించి, ఆసక్తిగల పార్టీలకు తెలియజేయాలి. వారు ఈ సమాచారాన్ని నిర్ణయాలు తీసుకోడానికి ప్రాతిపదికగా ఉపయోగించుకొంటారు. 'గణక సమాచార పద్ధతి' (Accounting Information System) మొత్తం 'నిర్వాహక సమాచార పద్ధతి' (Management Information System) లో అతి ప్రధానమైన భాగం. నిజం చెప్పాలంటే, నవీన గణకశాస్త్రం మేనేజ్‌మెంట్‌కు 'దృశ్య, శ్రవణేంద్రియాలు' (eyes and ears) గా పనిచేస్తాయి.

సాధారణంగా, యజమాని నిధులతో, అంటే మూలధనంతో వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. ఈ నిధులకు అధనంగా యజమాని బయటి వ్యక్తుల దగ్గరి నుండి నగదు లేదా వస్తు రూపంలో వనరులను సాధారణంగా సేకరిస్తుంటాడు. ఆ విధంగా వ్యాపారం కొన్ని వనరుల (Resources) ను - అంటే ధనం లేదా సంపద (Wealth) ను - కలిగి ఉంటుంది. తనకు ఉన్న సంపదకు వ్యాపారం జవాబుదారు (Accountable). ఇంకొక విధంగా చెప్పాలంటే, (1) తన వద్ద ఉన్న మొత్తం ఏవి మూలాల (Sources) నుండి వచ్చింది (2) ఆ మొత్తాన్ని ఎట్లా ఉపయోగించింది (3) ఆ మొత్తం పెరిగిందా ? తగ్గిందా ? లేక స్థిరంగా ఉన్నదా? మొదలైన ప్రశ్నలకు వ్యాపారం (అంటే వ్యాపారం నిర్వహించే వారు) జవాబు చెప్పవలసి ఉంటుంది. ఇట్లాంటి తదితర ప్రశ్నలకు జవాబు చెప్ప గలిగేందుకు గణక పద్ధతి (Accounting System) ని రూపొందించారు.

1.2 గణక శాస్త్ర ఆవశ్యకత

నీవొక వ్యాపారస్తుడవనుకో, నీ వ్యాపారంలో వందల, వేల కొద్దీ (ఉదాహరణకు ఒక సంవత్సరంలో) జరిగిన వ్యవహారాలను గుర్తుంచుకోడం నీకు సాధ్యమౌతుందా ? వ్యాపారంలో జరిగిన ఆర్థిక వ్యవహారాలన్నింటినీ, అదీ ఒక సంవత్సరకాలంలో జరిగినవన్నింటినీ, గుర్తుంచుకోడం మానవ సాధ్యంకాదు. ఎవరైనా అలా గుర్తుంచుకో గలిగినా, ఆ వ్యవహారాల నికర ఫలితాన్ని గణించడం అతనికి అసాధ్యమవుతుంది. అందువల్ల అకౌంటింగ్ (Accounting) అవసరమవుతుంది.

వ్యాపార పరిమాణం పెరిగే కొద్దీ, వ్యాపారస్తునికి సహాయకారిగా బయటివారని నియమించుకోవలసిన ఆవశ్యకత

BRAOU

పెర్చుతుంది. బయటి వ్యక్తుం (మేనేజ్‌మెంట్‌కు సంబంధం లేని) నియంత్రణ (Control) కొరకు అకౌంటింగ్ రిపోర్టు అందడం తప్పని సరి అవుతుంది.

ఆదీగాక, ఆ వ్యాపారం భాగస్వామ్య సంస్థ అయినట్లయితే, ఒకటికంటే ఎక్కువ మంది యజమానులు (భాగస్థులు) ఉంటారు. వారందరూ కూడా సంస్థ రోజువారీ నిర్వహణలో మరియు నిర్ణయాలలో పాల్గొనవచ్చు, పాల్గొనకపోవచ్చు కాబట్టి అందరి భాగస్థులకూ సంస్థ ఆర్థిక వ్యవహారాలను రిపోర్టు చేయడం అవసరము.

జాయింట్ స్టాక్ కంపెనీల వంటి వ్యక్తిగతంగాని సంస్థల విషయంలో యజమానులు, నిర్వాహకులు వేరువేరుగా ఉంటారు. యజమానులు అంటే వాటాదారులు (Shareholders) కంపెనీలో తమ డబ్బు పెట్టుబడి పెడతారు. కాని వారు పోర్టు ప్రదేశంలో నివసిస్తూ ఉండవచ్చు. అందువల్ల వారు కంపెనీ నిర్వహణ (Management) మీ తాము ఎప్పుడో ఒక్కసారి వార్షిక సమావేశంకు, దీనికి తీసుకొని వెళ్ళే నిర్వాహకులు (Managers) కు అప్పజెప్పడం జరుగుతుంది. కాబట్టి సంస్థలో జరిగే అన్ని ఆర్థిక వ్యవహారాల రిపోర్టులు రాయడం అవసరం.

మీరు వ్యాపార సంస్థకు యజమాని అయినా లేక మేనేజ్‌మెంట్లో సంస్థకు సంబంధించిన ఈ కింది సమాచారం తెలుసుకోవాలనుకోవడం సహజం :

1. వ్యయం మొత్తం : దాని వ్యవధానం
2. రాబడి మొత్తం : దాని వ్యవధానం మొత్తం.
3. నష్టం వచ్చినట్లయితే : నష్టం మొత్తం, కారణాలు.
4. మూలధనం మొత్తం : దాని పెరుగుదల లేదా తగ్గుదలకు కారణాలు
5. [illegible] ఆస్తుల విలువ, వాటి వ్యవధానం.
6. సంస్థకున్న అప్పుల మొత్తం, వాటి వ్యవధానం.

అంటేగాక, వ్యాపార సంస్థ లోపలి యజమాని ఉపయోగించడానికి అనేక రకాల సమాచారం కావలసి ఉంటుంది. ఉదాహరణకు, అమ్మకాలమీద, ఆదాయపు పన్ను తదితర పన్నులమీద్దలు చెల్లించడానికి సమాచారం అవసరమవుతుంది. అట్లాగే నిర్వాహకులు పెట్టుబడులకై అవసరమైన నివేదికలు తయారుచేయడానికి సమాచారం అవసరమౌతుంది. అయితే ఈ సమాచారం ఎట్లా ఉండాలి వస్తుంది? ఒక క్రమపద్ధతిలో రిపోర్టులు రాసి ఉంచడమొక్కటే దీనికి సరయిన పరిష్కారం. కాబట్టి, వ్యాపార అవసరాలవల్ల, కొన్ని సార్లు న్యాయపరంగాయినా అవసరాలవల్ల కూడా అకౌంటింగ్, (అంటే రిపోర్టులు రాసి ఉంచటమని), అవశ్యకత ఏర్పడుతుంది.

వాణిజ్యవేత్తలకు మాత్రమే కాకుండా, నేడు సంస్థలకు రిపోర్టులు రాయడం తప్పనిసరిగా అవసరమవుతుంది. వినియోగదారు సంఘాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, పురపాలక సంఘాలు, జిల్లా పరిషత్‌లు వంటి లాభాపేక్షం లేని సంస్థలు సహితము తమ ఖాతాదారులకు రిపోర్టులు రాసివ్వడం అవసరం. ఎందుకంటే అవికూడా సమాజానికి మొత్తంగా, పెట్టిన పెట్టుబడులకు సమాధానం చెప్పవలసి ఉంటుంది.

1.3 అకౌంటింగ్ నిర్వచనం

గణకశాస్త్రాన్ని పలువురు పలువిధాలుగా నిర్వచించారు. ఇది విస్తృతమైన విజ్ఞాన విషయం. కాబట్టి గణకశాస్త్రాన్ని ఏ ఒక్క నిర్వచనం ద్వారానో వివరించడం సాధ్యం కాదు. అయినా అందరూ అంగీకరించిన లేదా విశ్వసించిన నిర్వచనమేమీ లేదనికాదు.

'అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సర్టిఫైడ్ పబ్లిక్ అకౌంటెంట్స్' వద్దనారు నియమించిన 'పారిభాషిక పదకోశ సంఘం' (Committee on Terminology) వారు అకౌంటింగ్ అనే పదాన్ని ఈ విధంగా నిర్వచించారు.

"అకౌంటింగ్ అంటే ఆర్థిక స్వభావమున్న వ్యవహారాలను, సంఘటనలను, ద్రవ్యరూపంలో రాసి, వర్గీకరించి, ముఖ్యంగా క్లుప్తీకరించి, వాటి ఫలితాలను వివరించే కళ."

("Accounting is the art of recording, classifying and summarising in a significant manner and in terms of money, transactions and events which are, in part atleast, of a

financial character, and interpreting the results thereof"

The Committee on Terminology' of the A.I.C.P.A.*)

పైన చెప్పిన నిర్వచనాలను బట్టి మనం గణక శాస్త్ర పరిధి లేదా గణక పరిధి (Scope of Accounting) ని, దాని స్వభావాన్ని, లక్షణాలను తెలుసుకోవచ్చు.

---

* American Institute of Certified Public Accountants.

1.4 గణక శాస్త్ర పరిధి

1. ఏ సంస్థ పుస్తకాలలో లెక్కలు వ్రాస్తున్నామో ఆ సంస్థ (Accounting Entity) ఆర్థిక స్థితిలో మార్పు తీసుకొచ్చే వ్యవహారాలు, సంఘటనలు మాత్రమే గణక శాస్త్ర పరిధిలోకి వస్తాయి. అట్లాంటి వ్యవహారాలు, సంఘటనలు ద్రవ్యరూపంలోనివై ఉండాలి, లేదా ద్రవ్యరూపంలో చెప్పడానికి అనువుగానైనా ఉండాలి. ద్రవ్యరూపంలో చెప్పడానికి వీలుకాని వ్యవహారాలు, సంఘటనలు గణకశాస్త్ర పరిధిలోకి రావు.

2. ద్రవ్యరూపంలో చెప్పడానికి అనువైన వ్యవహారాలు, సంఘటనలు జరిగినప్పుడు, వాటిని గుర్తించాలి. వాటి ద్రవ్యవిలువను కొలవాలి. వాటి స్వభావాన్ని బట్టి వర్గీకరించాలి. వాటిని శాతా పుస్తకాలలో రాయాలి

3. అట్లాంటి వ్యవహారాలనేకం రికార్డులలో రాసినప్పుడు, పెద్ద మొత్తంలో ఆర్థిక దత్తాంశం (Financial Data) తయారవుతుంది. కాబట్టి, కనీసం నిర్ణీతకాల వ్యవధిలో (Periodically), ఆ దత్తాంశాన్ని, ప్రముఖంగాను, ప్రస్ఫుటంగాను క్లుప్తీకరించవలసిన అవసరముంది.

4. వ్యవహారాలను వర్గీకరించడం (Classifying), రాయడం (Recording) సంగ్రహించడం (Summarising) మొదలైనవన్నీ కూడా ద్రవ్యరూపంలోనే చెయ్యాలి. దీని భావమేమంటే ఆర్థిక వ్యవహారాలన్నింటినీ గూడా ఆదేశపు ప్రామాణిక ద్రవ్యం (Standard money) తో మాత్రమే కొలవాలి. ఉదాహరణకు, భారతదేశపు ప్రామాణిక ద్రవ్యము రూపాయి. భారతదేశంలో వ్యవహారాలను రూపాయిలలో చెప్పాలి.

5. సంగ్రహపరిచిన ఆర్థిక నివేదికలు (Summarized Financial Statements) – అంటే లాభ నష్టాల్లాతా, ఆస్తిఅప్పుల పట్టి, మార్పుల నివేదిక (Statement of changes) – ను, పద్ధతులు, శాతాలు, నిష్పత్తులు, రేట్లు మొదలయిన గణాంక పద్ధతుల (Statistical Tools) సహాయంతో విశ్లేషణ (Analyse) చేసి, నిర్ణీత నమూనాలు లేదా సంప్రదాయాల కనుగుణంగా వివరించాలి.

6. గణక సమాచార ఫలితాలను వివరించడం (Interpretation) అంటే, ఆ సమాచారాన్ని, ఆసక్తిగల పార్టీలకు, విధాన నిర్ణేతలకు, ఉదాహరణకు, యజమానులు, ఋణదాతలు, పెట్టుబడిదారులు, ప్రభుత్వం, మేనేజ్‌మెంటు మొదలయిన వారికి వివరణ లేదా వ్యాఖ్యానంతో పాటు తెలియజేయాలి.(Communicate). వేరే విధంగా చెప్పాలంటే, సంగ్రహపరిచిన గణక సమాచారం, నిర్ణయాలు తీసుకోవటంలో సహాయపడేటట్లు, అవసరమైతే విశ్లేషణ, వివరణంతోసహా, నివేదిక (Report) రూపంలో ఉండాలి.

1.5 బుక్–కీపింగ్, అకౌంటింగ్‌ల మధ్యగల వ్యత్యాసం

బుక్‌కీపింగ్, అకౌంటింగ్‌ల మధ్యగల వ్యత్యాసాన్ని తెలుసుకోడం అవసరం. నిజానికి వాటి మధ్య చాలా దగ్గర సంబంధముంది. అంతేగాక, వాటి పరిహద్దులను నిర్ణయిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన రేఖ ఏదీలేదు. సాధారణంగా, లెక్కలు రాయడాన్ని బుక్ – కీపింగ్ అంటారు. అంటే, ఆర్థిక వ్యవహారాలను ఒక క్రమ పద్ధతిలో, కాలక్రమంలో రాయడం (Chronological record) అన్నమాట "బుక్ – కీపింగ్ అంటే వ్యాపార లేదా ఆర్థిక సంబంధమైన వ్యవహారాలను ద్రవ్యరూపంతో శాతాపుస్తకాలలో రాసేకళ" అని నార్త్‌కాట్ (Northcott) మహాశయుడు నిర్వచించాడు. జి.ఎ.లీ దృష్టిలో గణక పద్ధతిలో రెండు శాఖలున్నాయి : 1) సంస్థ ఆర్థిక స్థితిని ప్రభావితం చేసే అన్ని సంఘటనలు పూర్వ నిర్ధారిత రూపంలోను, పూర్వ నిర్ధారిత నియమాల ప్రకారం ఏ రోజు కా రోజు వాడుక ప్రకారం రికార్డులో వ్రాసుకోడం (2) రికార్డులలో ఉన్న సమాచారాన్ని నిర్ణీతకాల వ్యవధిలో సంగ్రహపరచడం, దాని ఆసక్తిగల పార్టీలకు ప్రస్ఫుటంగా సమర్పించడం, ఆ పార్టీల నిర్ణయాలు తీసుకోడానికి సహాయకారిగా ఉండేటట్లు ఆసమాచారాన్ని వివరించడం. మొదటి శాఖ (1) ని బుక్‌కీపింగ్ అనీ దత్తాంశ ప్రాసెసింగ్ (Data processing) అనీ, రెండో శాఖ (2) ని అకౌంటింగ్ అనీ అంటారు.

పైన వివరించినట్లు బుక్ కీపింగ్ అనేది అకౌంటింగ్ ప్రక్రియలో రికార్డులు రాసేదశ (Book - keeping is the record making phase of accounting) మాత్రమేనికి వ్యవహారాలను రాయడమనేది ఒక సాధారణ విషయంగాను, యాంత్రికంగాను మారుతుంది. (వీలానికి యాంత్రికీ కరణ చేయడం అధిక మవుతున్నది). వ్యవహారాలను రాయడమేనది అకౌంటింగ్‌లో ఒక భాగం మాత్రమే. అకౌంటింగ్ అనేది బుక్ కీపింగ్ కంటే విశాలమైనది. ఇందులో బుక్ కీపింగ్‌తో పాటు గణక పద్ధతిని రూపొందించడం ఆర్థిక స్టేట్ మెంట్లను తయారుచేయడం, ఆడిట్, కాస్ట్ అధ్యయనాలు, బడ్జెట్‌లను తయారు చేయడం, ఆదాయం పన్ను తదితర పన్నులకు సంబంధించిన, నిర్ణయాలు తీసుకోడానికి సహాయకారిగా ఉండేటట్లు గణక సమాచారాన్ని విశ్లేషించి, వివరించడం మొదలైన పనులు కూడా చేరి ఉన్నాయి. బుక్ కీపర్ పని తేలికైనది, వాడుకగా జరిగేది కాని, అకౌంటెంట్ పని క్లిష్టమైనది. అయితే బుక్ కీపర్ పని ఎక్కడ అంతమవుతుంది, అకౌంటెంట్ పని ఎక్కడ మొదలవుతుందో స్పష్టంగా చెప్పడం కష్టం. కాని అకౌంటెంట్‌కు సహాయకుడు (Assistant) గా బుక్ కీపర్ ఉంటాడు అని మాత్రం చెప్పవచ్చు.

అవగాహన ప్రశ్న – 1

బుక్ కీపింగ్, అకౌంటింగ్‌ల మధ్యగల వ్యత్యాసాన్ని తెలుపండి.

1.6 గణకశాస్త్ర శాఖలు

ఆర్థిక వాతావరణంలో మార్పులవల్ల, సాంకేతిక పరమైన అభివృద్ధివల్ల, వ్యాపార కార్యకలాపాలలో విపరీతమైన వృద్ధి కనపడుతున్నది. అదీగాక, నిర్వాహక విధి రాను రాను మరీ సంక్లిష్టమవుతున్నది. ఇవన్నీ అకౌంటింగ్ అవశ్యకతను, ప్రాముఖ్యాన్ని పెంచటమేగాక, ప్రత్యేకమైన అకౌంటింగ్ శాఖల పుట్టుకకు కారణమయ్యాయి. వాటిలో ముఖ్యమైన శాఖలు ఇవి :

1. **ఫైనాన్షియల్ అకౌంటింగ్** : ఒకానొక కాలంలో సంస్థలో జరిగిన లావాదేవీల ఆర్థిక ఫలితం. అంటే లాభాన్ని లేదా నష్టాన్ని తెల్పడం, ఒకానొక కాలాంతంలో సంస్థ ఆర్థికస్థితి – అంటే సంస్థ ఆస్తుల, అప్పుల, మూలధన స్థితిని కనుక్కోడం, ఇంకా మేనేజ్‌మెంటు, నిర్ణయాలు తీసుకోడానికి ప్రణాళికా రచనకు, వ్యాపార కార్యకలాపాల నియంత్రణకు, అవసరమైన సమాచారాన్ని అందించడం ఈ అకౌంటింగ్ శాఖ ఉద్దేశాలు.
2. **కాస్ట్ అకౌంటింగ్** : ఏదైనా ఒక వస్తువును ఉత్పత్తి చేయడానికి లేదా ఒక పనిని చేయడానికి లేదా ఒక ప్రాజెక్టును పూర్తి చేయడానికి అయ్యే వ్యయాల (costs)ను వివిధ కార్యకలాపాలు నడపడానికైన వ్యయాలను తెల్పడం. వ్యయాలను నియంత్రణ చేయడంలో నిర్వాహకులకు సహాయపడటం ఈ అకౌంటింగ్ శాఖ ఉద్దేశాలు. ఇందుకు అవసరమైన దత్తాంశాన్ని, సమాచారాలన్నీ ఫైనాన్షియల్ అకౌంట్ల నుండి, ఇతర మూలాల నుండి సేకరిస్తారు.
3. **మేనేజ్‌మెంట్ అకౌంటింగ్** : నిర్వాహకులు సరి అయిన విధాన నిర్ణయాలు తీసుకోడంలోను, తమ నిర్ణయాల, పనుల ప్రభావాన్ని మదింపు వేసుకోడంలోను నిర్వాహకులకు సహాయపడటం ఈ శాఖ ఉద్దేశం. ఇందుకు అవసరమైన సమాచారాన్ని సాధారణంగా పై రెండు శాఖలనుండి సేకరిస్తారు.

ఈ కోర్సులో మనం ఫైనాన్షియల్ అకౌంటింగ్‌ను గురించి మాత్రమే నేర్చుకుంటాము.

అవగాహన ప్రశ్న – 2

అకౌంటింగ్ శాఖల పేర్లను తెలపండి.

BIRAO

1.7 గణక సమాచారంలో ఆసక్తి గల పార్టీలు

గణక సమాచారం వివిధరకాలైన వ్యక్తులకు, సంస్థలకు ఉపయోగకారి. గణక సమాచారాన్ని కోరే వివిధ వ్యక్తులు, సంస్థలను ఈ దిగువ పేర్కొంటున్నాం :

1. యజమానులు : యజమానులు వ్యాపారంలో తమ విధులను పెట్టుబడి పెట్టి నష్టభయాన్ని (Risk) భరిస్తారు. కాబట్టి, సహజంగానే వారికి తమ వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన సమాచారంలో ఆసక్తి ఉంటుంది. తమ వ్యాపారం ఎంత ఆర్జించింది. తమ మూలధన స్థితి ఏమిటి మొదలైన విషయాలను వారు తెలుసుకో గోరతారు. అంతేగాక మేనేజ్‌మెంటు చనిచేసిన తీరుతెన్నులను మదింపు చేయడానికి తమ సంస్థను ఇతర సంస్థలతో పోల్చడానికి కూడా గణక సమాచారాన్ని ఉపయోగిస్తారు.

2. నిర్వాహకులు : నిర్ణయాలు తీసుకొనేందుకు ప్రాతిపదికగా ఉండేందుకు, తమ నిర్ణయాల ప్రభావాన్ని మదింపువేసుకోడానికి, వ్యాపార కార్యకలాపాలను నియంత్రణ చేయడానికి నిర్వాహకుల (Managers)కు గణక నివేదికలు అవసరం. మామూలుగా బయటివారి కోసం తయారు చేసే ఆర్థిక స్టేట్‌మెంట్లేకాక, అంతర్గత ఉపయోగానికై శాఖావారీగా గాని, విభాగం వారీగా గాని, వస్తువులవారీగా గాని నిర్వాహకులకు అంతర్గత నివేదికలు అవసర మవుతాయి. బయటి వారికోసం తయారు చేసే నివేదికలలాగా కాక, నిర్వాహకుల కోసం తయారు చేసే అంతర్గత నివేదికలు చాలా తరచుగా తయారుచేస్తారు. వీటిని కేవలం అంతర్గత ఉపయోగానికి మాత్రమే వాడతారు.

3. ఋణదాతలు : ఋణదాతలు - అంటే వస్తు, సేవలను అరువుపై అందించినవారు లేదా డబ్బు అప్పిచ్చిన బాంకులుగాని లేదా ఇతర వ్యక్తులు - తమ డబ్బు భద్రంగా ఉంటుందని, చెల్లింపులు సకాలంలో జరుగుతాయని తమను తాము సంతృప్తి పరుచుకొనేందుకు, సంస్థ అప్పులను తీర్చగల స్థితి (Solvency)లో ఉన్నదా లేదా అని తెలుసుకోగోరతారు.

4. పెట్టుబడిదారులు : పెట్టుబడి పెట్టాలని భావించేవారు, తమ డబ్బును ఏదైనా వ్యాపారంలో మూలధనంగాని, అప్పుగాగాని పెట్టుబడి పెట్టేముందు, ఆ సంస్థలో తమ పెట్టుబడి భద్రంగా ఉంటుందా లేదా అని, ఆ పెట్టుబడి లాభదాయకంగా ఉంటుందా లేదా అని తెలుసుకోడానికి ఆ సంస్థ ఆర్థిక నివేదికలను జాగ్రత్తగా విశ్లేషిస్తారు.

5. ఉద్యోగులు : పెద్ద పెద్ద సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు సంస్థ సంపదలో తమకు వ్యాయమైన వాటా లభిస్తున్నదీ లేనిదీ తెలుసుకోడానికి, తమ తమ సంస్థల కార్యకలాపాల ఫలితాలు తెలుసుకోడానికి ఆసక్తి ఉంటుంది.

6. ప్రభుత్వాలు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అనేక సంస్థలకు వ్యాపార సంస్థల గణక సమాచారంలో ఆసక్తి ఉంటుంది. పన్నుల వసూలుకు, నియంత్రణ చేయడానికి మూలధన గమనాన్ని, లైసెన్సుల జారీని, అప్పుల మంజూరును క్రమబద్ధం చేయడానికి, ఆయా సంస్థల ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జేస్తున్నదీ లేనిదీ సాంఘిక భద్రతా ప్రయోజనాలు అందిస్తున్నదీ లేనిదీ తెలుసుకోడానికి మొదలయినా విషయాలకు ఆయా ప్రభుత్వ ఏజెన్సీలు గణక సమాచారాన్ని ఉపయోగిస్తాయి. అంతేగాక, వ్యాపార సంస్థలకు సంబంధించిన అనేక విషయాలపై ప్రభుత్వం గణాంక సమాచారాన్ని సేకరించి ప్రచురిస్తుంది.

7. ఆర్థిక పరిశీలకులు : పెట్టుబడి నిర్ణయాలు చాలావరకు, గణక నివేదికలను విశ్లేషించడంలో నిపుణులైన ఆర్థిక పరిశీలకులు సలహాలు తీసుకొంటారు. స్టాక్ ఎక్స్చేంజ్ డీలర్లు నియమించే సెక్యూరిటీ విశ్లేషకులు (Security Analysts)వాటాలను కొనడం, అమ్మడానికి సంబంధించిన విషయాలపై తమ ఖాతాదార్లకు సలహాలిస్తుంటారు. బ్యాంకులు, భీమా కంపెనీలు, ట్రస్టీలు, పెన్షన్ లేదా ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీలు మొదలయిన సంస్థలు ఆర్థిక స్టేట్‌మెంట్ల విశ్లేషణకు తమ స్వంత సిబ్బందిని నియమించుకుంటారు.

8. పరిశోధకులు : ఆర్థిక కార్యకలాపాలను అధ్యయనం చేయాలనుకొనే రీసర్చి స్కాలర్లకు గణక నివేదికలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

9. వినియోగదారులు : వినియోగదారులు కూడా సంస్థ ధర నిర్ణాయక విధానం, సరుకులు నాణ్యత మొదలయిన విషయాలను తెలుసుకోడంలో ఆసక్తి చూపుతారు.

గణక సమాచారాన్ని ఉపయోగించే పార్టీలు అనేక రకాలుగా ఉన్నారు కాబట్టి వారందరి అవసరాలకు తగిన విధంగా సమాచారాన్ని అందించడం అసాధ్యం. వ్యాపార సంస్థ పుస్తకాల్లో ఉన్న సవివరమైన సమాచారం నిర్వాహకులకు అందుబాటులో ఉన్నట్లు బయటి ఉపయోగదారులకు అందుబాటులో ఉండదు. కాబట్టి బయటి వారు, సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాలు, ఆచారాల ఆధారంగా కాలక్రమంగా (సంవత్సరానికొకసారి) తయారు చేసి, ప్రచురించే సంగ్రహ ఆర్థిక నివేదికలపై ఎక్కువగా ఆధారపడవలసి ఉంటుంది. గణక నివేదికలు పైన చెప్పిన వివిధ వర్గాల వివిధ రకాలైన అవసరాలను తీర్చే ఉద్దేశంతో తయారు చేసే సాధారణ నివేదికలైనప్పటికీ, సాధ్యమైనంత వరకు ఈ నివేదికలలో అచ్చితమైన, సరిపడినంత యుక్తమైన తాజా సమాచారం ఉండేటట్లు జాగ్రత్త తీసుకోవాలి.

అవసరాన ప్రశ్న – 3
గణక సమాచారంలో ఆసక్తి గల పార్టీల పేర్లను తెలపండి .

1.8 అకౌంటింగ్ వల్ల లాభాలు

సరిగ్గా రూపొందించి నిర్వహించే అకౌంటింగ్ పద్ధతి వల్ల కింది లాభాలున్నాయి :

1. వ్యాపార సంస్థ కార్యకలాపాల వికర ఫలితాన్ని అంటే లాభాన్ని లేదా నష్టాన్నీ సంస్థ ఆర్థిక స్థితినీ తెలుసుకోవచ్చు.
2. సంస్థలో జరిగిన ఆర్థిక వ్యవహారాలన్నింటిని ఖాతా పుస్తకాలలో వ్రాస్తారు. కాబట్టి అవి చారిత్రిక పత్రాలుగా ఉపయోగపడతాయి. ఎప్పుడైనా ఏదైనా సమాచారం కావాల్సి వస్తే ఖాతా పుస్తకాలనుంచి వెంటనే తీసుకోవచ్చు.
3. ఆర్థిక సేట్ మెంట్ల సహాయంతో ఒక సంస్థ తాను పనిచేసిన తీరును, ప్రస్తుత స్థితిని తన గతంతో సరిపోల్చుకొనిగాని లేదా ఇతర సంస్థలతో పోల్చుకొనిగాని మదింపు వేసుకోవచ్చు.
4. ఆదాయపు పన్ను, అమ్మకాలపన్ను మొదలయిన పన్ను బాధ్యతల పరిష్కారానికి ఖాతా పుస్తకాలు ఆధారమవుతాయి.
5. వ్యాపార సంస్థను అమ్మవలసి వస్తే, దాని మూల్య నిర్ధారణకు ఖాతా పుస్తకాలు సహాయపడతాయి.
6. వంచన, దగా, తొంగలనం మొదలైన అక్రమ పద్ధతులను దాచి పెట్టడం కష్టం. ఎందుకంటే, లెక్కలు రాసేపని అనేక మంది గుమాస్తాల మధ్య పంపకమై ఉండటమే గాక నిశ్చిత కావ్యపదుల్లో ఖాతాల నిల్వలు తేల్చి ఖాతాపుస్తకాల ఖచ్చితాన్ని నిర్ధారిస్తారు.
7. మేనేజ్ మెంట్ కు అకౌంటింగ్ ఎంతో సహాయకారి, లాభం వచ్చినా లేక నష్టం వచ్చినా అందుకు కారణాలను కనుక్కోవడం అకౌంటింగ్ వల్ల సాధ్యమవుతుంది. ఇట్లా కారణాలను గుర్తించ గలిగితే, నష్టాల నుంచి తప్పించుకోడానికి లేదా లాభాలను ఇంకా వృద్ధి చేయడానికి నిర్వాహకులు తగు చర్యలు తీసుకోగలరు.
8. ఏ వ్యాపార సంస్థ అయినా తన అస్థిత్వాన్ని నిలుపుకోవాలంటే లాభదాయకంగా నడవాలి, అప్పులను తీర్చగలిగిన స్థితిలో ఉండాలి. సంస్థ పనిలో గరిష్ఠ సామర్థ్యాన్ని సాధించడానికి భవిష్యప్రణాళిక ఉండాలి. ప్రణాళికల తయారీలోను, వాటికనుగణంగా సంస్థ కార్య కలపాలను నియంత్రణ చేయడంలోను అకౌంటింగ్ సిస్టమ్ అందించే సమాచారం చాలా సహాయపడుతుంది.

1.9 ఫైనాన్షియల్ అకౌంటింగ్ పరిమితులు

ఫైనాన్షియల్ అకౌంటింగ్ సమాచారాన్ని అంకెలరూపంలో తెలియజేస్తారు. అంకెల స్వభావాన్ని బట్టి, వాటిని నివేదించిన తీరును బట్టి ఆర్థిక ఖాతాలు సరయినవనే, ఖచ్చితమైనవనే, భావం కలుగుతుంది. కాని ఇది నిజం కాదు. ఆర్థిక ఖాతాలకు కింది పరిమితులున్నాయి :

1. ప్రత్యామ్నాయ పద్ధతులకు అవకాశముంది : కొన్ని సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాల ఆధారంగా వ్యవహారాలను రాస్తారు. కాని కొన్ని అంశాలకు ఒకటి కంటే ఎక్కువ సూత్రాలు అన్వయిస్తాయి. ఉదాహరణకు, వ్యాపారంలో అమ్ముడు పోని సరుకుకు విలువ కట్టేటప్పుడు, ముందుగా వచ్చిన మెటీరియల్ ను ముందుగా జారీచేసే పద్ధతి (FIFO) గాని, అఖరున వచ్చిన మెటారియల్ ను ముందుగా జారీచేసే పద్ధతి (LIFO) గాని, సగటు ధరగాని, ప్రామాణిక ధరగాని ఉపయోగించవచ్చు, అట్లాంటప్పుడు, మనం వర్తింప జేసిన సూత్రాలననుసరించి ముగింపు సరుకు విలువ వేరువేరుగా ఉంటుంది. ఫలితంగా, లాభ మొత్తం కూడా వేరువేరుగా ఉంటుంది. ఆవిధంగా, ప్రత్యామ్నాయ పద్ధతుల వల్ల ఫలితం కూడా వేరు వేరుగా ఉండి, సరిపోల్చడానికి అనువుగా ఉండదు.

2. వ్యక్తిగత అభిప్రాయాలకు అవకాశముంది : కొన్ని సందర్భాల్లో కొన్ని అంచనాలు అవసరమవుతాయి. ఉదాహరణకు, ఒక యంత్రం ఎన్ని సంవత్సరాలు ఉపయోగకరంగా పనిచేస్తుంది ? ఆ యంత్రపు జీవితకాలం తరవాత తుక్కు కింద అమ్మితే ఎంత వస్తుంది ? ఇట్లాంటి అంచనాలు వ్యక్తిగత అభిప్రాయాలతో (ఆత్మాశ్రయమైన

BRAOU

నిర్ణయాలతో) కూడుకొని ఉంటాయి. వేరు వేరు వ్యక్తులు వేరు వేరు అంచనా విలువలిస్తే ఆ విలువలు ఖచ్చితమైనవని భావించడానికి వీలులేదు. అంతేకాక, అట్లాంటి అంచనాలతో నిర్ధారించిన ఆదాయాన్ని ఉజ్జాయింపు అంకెగా మాత్రమే తీసుకోవాలిగాని, ఖచ్చితమైన అంకెగా భావించకూడదు.

3. ద్రవ్యరూపంలో చెప్పడానికి వీలుకాని సమాచారాన్ని వదిలిపెడుతుంది : ద్రవ్యరూపంలో చెప్పడానికి అనువైన వ్యవహారాలను మాత్రమే ఫైనాన్షియల్ అకౌంటింగ్ రికార్డు చేస్తుంది. ద్రవ్యరూపంలో చెప్పడానికి వీలుకాని విషయాలను, వాటికి ఎంత ప్రాముఖ్యం ఉన్నప్పటికీ వాటిని వదిలిపెడ్తుంది. ఉదాహరణకు, సంస్థకున్న పరిశోధన, అభివృద్ధి ప్రావీణ్యం, సంస్థ ఉద్యోగుల నైతికశక్తి, సంస్థకు మార్కెట్‌లో ఉన్న స్థానం మొదలయినవి. ఇట్లాంటి విషయాలు సంస్థకు కీలకమైనవైనప్పటికీ, వాటిని రాయడానికి ఖాతాపుస్తకాలలో వీలుపడదు. గణక సమాచారాన్ని ఉపయోగించే వ్యక్తులు, ఇట్లాంటి విషయాలు గణక నివేదికలలో స్పష్టంగా ఉండవుగాబట్టి, సంస్థ ఆంతర్గత బలాలు, బలహీనతలను సరిగ్గా అవగాహన చేసుకోలేదు. అంతేగాక, నిర్వాహకుల పనితీరును సామర్థ్యాన్ని మదింపు చేయడానికి కేవలం గణక సమాచారాన్ని మాత్రమే ఆధారం చేసుకో కూడదు. ఇతర సమాచారం కూడా అవసరం.

4. గతిశీల సంస్థ విలువలను మాత్రమే తెలుపుతుంది : వ్యయభావన ఆధారంగా, ద్రవ్య కొనుగోలు శక్తి స్థిరంగా ఉంటుందని భావించి వ్యవహారాలను రికార్డు చేయడం జరుగుతుంది. అంతేగాక సంస్థ శాశ్వతమని, భావించి అసలు వ్యయాలనే ఖాతాపుస్తకాలలో వ్రాయడం జరుగుతుంది. ఖాతా పుస్తకాలలో కనబడేవి గతిశీల సంస్థ (Going concern) విలువలు గాని ప్రస్తుతపు విలువలు (Realisable Values) కావు. ఆ విధంగా, సంస్థ ప్రస్తుత విలువ, అంటే ఇప్పుడు అమ్మితే ఎంత వస్తుంది, అనేది వెంటనే తెలియదు.

అవగాహన ప్రశ్న – 4
ఫైనాన్షియల్ అకౌంటింగ్ పరిమితుల పేర్లను తెలపండి.

1.10 గణక ప్రక్రియ

స్వభావాన్ని బట్టి వ్యాపారాలను స్థూలంగా రెండు వర్గాలకింద విభజించవచ్చు – వస్తువులను ఉత్పత్తి చేసే (Manufacturing) వ్యాపారం, వస్తువులను ఉత్పత్తి చేయని వ్యాపారం. వస్తువులను ఉత్పత్తి చేసే వ్యాపారమైతే అది వస్తూత్పత్తికి అవసరమైన వివిధ వస్తు సేవలను నగదుకు గాని, అరువుకుగాని కొని వస్తువులను ఉత్పత్తి చేయ్యాలి. అట్లా ఉత్పత్తి చేసిన వస్తువులను నగదుకుగాని, అరువు మీదగాని అమ్ముతారు. అన్ని అరువు వ్యవహారాలూ తుదకు నగదుగా మారతాయి. వస్తువులను ఉత్పత్తి చేయని వ్యాపారమైతే అది వరుకులను నగదుకుగాని అరువుపై గాని కొని, తిరిగి నగదుకుగాని అరువుపైగాని అమ్ముతారు. సేవలను అందించే సంస్థ (Service organisations) లైతే, అవి తమ సేవలను అమ్ముతారు.

గణక ప్రక్రియ ఆర్థికపరమైన వ్యవహారం జరగటంతో మొదలవుతుంది. వ్యవహారం జరిగిందని చెప్పడానికి రుజువు (Proof) గా ఒక వ్యాపార పత్రాన్ని – రశీదు, వోచర్, బిల్, ఇన్‌వాయిస్ – పొందుతారు. ఈ సాక్ష్యం ఆధారంగా ఆ వ్యవహారాన్ని మొట్ట మొదట 'చిట్టా' (Journal) అనే పుస్తకంలో రాసి, తరవాత ఆవర్జా (ledger) అనే పుస్తకంలో ఉన్న ప్రత్యేక ఖాతాలలో నమోదు చేస్తారు. ఇట్లా వ్యవహారాలను రికార్డు చేసి నియతకాలికంగా, సాధారణంగా సంవత్సరాంతంలో ఖాతాల అంకగణిత ఖచ్చితాన్ని పరీక్షించడానికి అంకణా (Trial Balance) ను తయారు చేస్తారు. ఈ అంకణాతోను, ఇతర సమాచారం సహాయంతోను, 'ముగింపు లెక్కలు' (Final Accounts) తయారు చేస్తారు. ముగింపు లెక్కలు తయారు చేయడం వల్ల వ్యాపార సంస్థ కార్యకలాపాల నికర ఆర్థిక ఫలితాన్ని (లాభ నష్టాల ఖాతాద్వారాను), సంస్థ ఆర్థిక స్థితిని (ఆస్తి అప్పుల పట్టి ద్వారాను) తెలుసు కోవచ్చు. మరునటి సంవత్సరారంభంలో ఖాతాపుస్తకాలను కిందటి సంవత్సరపు ముగింపు నిల్వలతో తెరిచిన తర్వాతే ప్రస్తుత సంవత్సరపు వ్యవహారాలను రికార్డు చేస్తారు. ఈ ప్రక్రియ యావత్తు ఒక చక్రంలా వలయంలా పునరావృత మవుతూంటుంది. గణక చక్రాన్ని (Accounting Cycle) కింద ఇచ్చిన చిత్రపటంలో చూపించడమైంది.

BRAOU

గణక చక్రం



1.11 అకౌంటింగ్ విధులు

ఇతరులతో వ్యవహారాలు జరిపే ఆర్థిక పరమైన సంస్థకు సంబంధించిన ఆర్థిక సమాచారాన్ని తెలియజేయడం గణక శాస్త్ర ముఖ్య ఉద్దేశం. అకౌంటింగ్ పద్ధతి ద్వారా లభ్యమయ్యే ఆర్థిక సమాచారం అయా సంస్థల నిర్వాహకులు నిర్ణయాలు తీసుకోడానికి, పథకాలు రచించుకోడానికి, సంస్థ కార్యకలాపాలను నియంత్రణ చేయడానికి, తులనాత్మక అధ్యయనం చేయడానికి ఎంతో అవసరం. గణక శాస్త్రపు ప్రధానమైన విధులు రెండు. అవి:

1. నిర్వాహక విధి : సంస్థ మేనేజ్‌మెంటుకు సంస్థ కార్యకలాపాల ప్రణాళికా రచనకు, నియంత్రణకు, తులనాత్మక పరిశీలనకు అవసరమైన సమాచారాన్ని అందించడం.
2. చారిత్రిక విధి : సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో పేకరించి, వ్యవస్థీకరించి, క్లుప్తీకరించి ఆర్థిక వివేదికలు, తదితర వివేదికల ద్వారా ఆసక్తిగల పార్టీలకు వివేదించడం.

అభ్యాస ప్రశ్న – 5
అకౌంటింగ్ విధులను తెలపండి

1.12 అకౌంటింగ్ పద్ధతులు

స్థూలంగా చెప్పాలంటే గణక పద్ధతులు రెండు. అవి : జంట పద్దు పద్ధతి ఒంటి పద్దు పద్ధతి.

జంటపద్దు పద్ధతి (Double Entry System) : ప్రతి వ్యవహారానికి రెండు అంశాలుంటాయి – ఇచ్చే అంశం, పుచ్చుకొనే అంశం. ఉదాహరణకు, మీరొకరికి డబ్బు ఇస్తున్నారంటే, వేరొకరు పుచ్చుకొంటున్నారన్నమాటేగా. ఆవిధంగా, ప్రతి వ్యవహారానికి ఒకే సమయంలో, ఒకే మొత్తంతో రెండు ఖాతాలు–ప్రయోజనాన్ని ఇచ్చే ఖాతా ఒకటి, ప్రయోజనాన్ని పొందే ఖాతా ఇంకొకటి – ప్రభావితమవుతాయి. 'జంట పద్దు' అనే పద్ధతి వ్యవహారంలోని ఈ రెండు అంశాలనూ గుర్తిస్తుంది, రికార్డు చేస్తుంది. ఈ పద్ధతి వల్ల అనేక లాభాలున్నాయి: ఉదా : 1. ఖాతాలు కచ్చితంగా ఉన్నదీ లేనిదీ నిరూపించవచ్చు. 2. ముగింపు లెక్కలను త్వరితంగాను, సునాయాసంగాను తయారు చేయవచ్చు. 3.

BRAOU

జంటపద్ధ రూపంలో తనిఖీ, ప్రతి తనిఖీ ఉండడం వల్ల మోసం, దగా లాంటివి చేయడం కష్టం.

ఒంటిపద్ధ పద్ధతి (Single Entry System) : నిజానికి ఇది ఒక పద్ధతి కాదు, వ్యవహారంలోని ఒక అంశాన్ని మాత్రమే రికార్డు చేస్తారని దీని అర్థమూ కాదు. ఒంటి పద్ధ పద్ధతిలో కొన్ని వ్యవహారలకు రెండు అంశాలను రికార్డు చేస్తారు కొన్ని వ్యవహారాలకు అసలు రికార్డే చేయరు. కాబట్టి ఇది పద్ధలేని ఒంటిపద్ధ జంటపద్ధల సమ్మేళనం. ఈ విధంగా రాసిన ఖాతాలు అసంపూర్ణంగాను, క్రమబద్ధంగాను ఉంటాయి. ఇట్లాంటి అకౌంట్‌కేపింగ్‌ను, "అసంపూర్ణ రికార్డుల నుంచి లెక్కలు తయారు చేయడం" అని కూడా తరచు అంటుంటారు. సాధారణంగా, జంటపద్ధ పద్ధతి కాని ధాన్ని ఒంటి పద్ధ పద్ధతి అని అంటూ ఉంటారు.

పెద్ద పెద్ద సంస్థలు, వ్యవస్థీకృతరంగంలో ఉన్న సంస్థలు జంట పద్ధ పద్ధతి ప్రకారం లెక్కలు రాయిస్తాయి. ఒంటిపద్ధ పద్ధతిలో అనేక లోపాలున్నప్పటికీ చిన్న చిన్న వ్యాపారస్తులు ఈ పద్ధతినే పాటిస్తారు. ఒంటి పద్ధ పద్ధతిని గురించి వివరంగా తర్వాత నేర్చుకొందాము.

అవగాహన ప్రశ్న – 6
జంట పద్ధ విధానం అనగా నేమి ?

1.13 అకౌంటింగ్ నిర్వహణ పద్ధతులు

వ్యవహారకాల ఆధారంగానూ (Accrual Basis) నగదు ఆధారంగాను (Cash Basis) లెక్కలు రాసే రెండు దృక్పథాలున్నాయి. ఒక సంవత్సరంలో ఆర్జించిన రాబడులన్నీ అదే సంవత్సరంలో వసూలు కావచ్చు, కాకపోవచ్చు. అట్లాగే, ఒక సంవత్సరంలో సంభవించిన ఖర్చులన్నీ చెల్లించి ఉండవచ్చు, చెల్లించక పోనూవచ్చు. కాబట్టి, రాబడి (Revenue) ని దాన్ని ఆర్జించిన సంవత్సరపు లెక్కలోకి తీసుకోవాలా అది వసూలైన సంవత్సరపు లెక్కలోకి తానుకోవాలా అనేది ముఖ్యమైన ప్రశ్న. అట్లాగే ఖర్చులు కూడా.

రాబడిని (ఆదాయాన్ని), అది నగదు రూపంలో వసూలైనా, కాకున్నా దాన్ని ఆర్జించిన సంవత్సరపు లెక్కలోకి తీసుకొన్నట్లయితే, అట్లాగే ఖర్చులను, వాటిని నగదు రూపంలో చెల్లించినా, చెల్లించకపోయినా, అవి ఏసంవత్సరానికి సంబంధించిన ఖర్చులైతే ఆ సంవత్సరపు లెక్కలోకి తీసుకొన్నట్లయితే దానిని 'వ్యవహారకాలం ఆధారంగా లెక్కలు రాయడం' (Accrual Basis of Accounting) అంటారు. దీన్ని 'వ్యాపార పద్ధతి' (Merchantile system) అనికూడా అంటారు. అట్లాకాక రాబడులను, ఖర్చులను అవి వసూలైన, చెల్లించిన సంవత్సరపు లెక్కలోకి తీసుకొన్నట్లయితే దానిని 'నగదు ఆధారంగా లెక్కలు రాయడం' (Cash Basis of Accounting) అంటారు. దీన్ని 'రియలైజేషన్ బేసిస్ ఆఫ్ అకౌంటింగ్' అని కూడా అంటారు. అకౌంటింగ్, సాధారణంగా, వ్యవహార కాల ఆధారంగా జరుగుతుందని గమనించాలి.

ఒక్కొక్కసారి పైన చెప్పిన రెండు పద్ధతులనూ వ్యాపారస్తుడు అవలంబించవచ్చు అట్లాంటప్పుడు దానిని 'మిశ్రమ పద్ధతి' (Mixed method) అని, సంకీర్ణ పద్ధతి (Hybrid method) అని అంటారు. ఉదా : కొనుగోళ్ళు, అమ్మకాలు వ్యవహార కాల ఆధారం గాను, ఆదాయాలు, ఖర్చులు నగదు ఆధారంగాను రికార్డు చేయవచ్చు.

అవగాహన ప్రశ్న – 7
వ్యవహార కాలం ఆధారంగా లెక్కలు రాయడం అనగానేమి?

© BRAOU

1.14 అకౌంటింగ్ పద్ధతులు

'గణక సమాచారాన్ని రికార్డు చేసే పద్ధతులు' అనేకాలున్నాయి. వీటిని 'డేటా ప్రాసెసింగ్' (Data Processing Methods) అని కూడా అంటారు. వీటిలో ఏ పద్ధతిని అవలంబించాలి అనేది, వ్యాపార పరిమాణం వంటివాటిపై, ఎంత ఉన్నతమైన పరిశుద్ధమైన సంక్షిప్తమైన పద్ధతిని కోరుకుంటున్నాడు, మేనేజ్‌మెంట్ విధానం, ఎంత తరచుగా ఎంత తొందరగా సమాచారం కావాలి మొదలయిన వివిధ అంశాల మీద ఆధారపడి ఉంటుంది. ప్రధానమైన కొన్ని పద్ధతులను గురించి కింద వివరించాం.

1. **చేతితో రాసే పద్ధతి :** (Manual Method) : ఈ పద్ధతిలో మొత్తం గణక ప్రక్రియ అంతాకూడా మనుషులు చేతితో రాయడం ద్వారా జరుగుతుంది. అవసరమైతే కూడికలు తీసివేతలు లాంటి వాటికి క్యాలిక్యులేటర్లు వంటి సాధనాలు ఉపయోగించవచ్చు. లెక్కలు రాసే పద్ధతులలో ఇది పురాతనమైన పద్ధతి.

2. **కీబోర్డు యంత్రం పద్ధతి :** (Key-board Machine Method) : ఇది పూర్తిగా యాంత్రిక పద్ధతి కాదు, పూర్తిగా చేతితో రాసే పద్ధతి కాదు. ఈ పద్ధతిలో సాధారణంగా యాంత్రికీకరణ ఆపర్టాంతో మొదలవుతుంది. ఇందులో ఖాతాల కోసం అట్టలను గాని లేదా దళసరి కాగితాలను గాని వాడతారు. ఆ కాగితాలను ట్రేలలో ఫైల్ చేస్తారు. ఈ కాగితాల మీద చేతితో రాయకుండా, కీబోర్డు మెషిన్‌తో రాయిస్తారు. ఈ యంత్రం ఎక్కువ పనులు చేయగలిగే పైపు పైపరు లాంటిది. ఇందులో మొదట మామూలు సమాచారాన్ని పైపు చేస్తే తరువాత దానంతట అదే కూడికలు తీసివేతలు చేసుకొని నిల్వచేసి ఆ నిల్వను పైపు చేస్తుంది.

3. **పంచ్ కార్డు పద్ధతి** (Punch-card Method) : ఇది పురాతనమైన పూర్తి యాంత్రిక పద్ధతి. ఈ పద్ధతిలో చిన్న చిన్న కార్డుల మీద రంధ్రాలను ఎలెక్ట్రో – మెకానికల్ సాధనాల సహాయంతో పంచ్ చేస్తారు. ఈ రంధ్రాలకు సంబంధించి ఒక సంకేత భాష ఉంటుంది.

4. **ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్ పద్ధతి లేదా కంప్యూటర్ పద్ధతి :** ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్ (EDP) పద్ధతిలో డిజిటల్ కంప్యూటర్లను వాడతారు. రికార్డ్ కీపింగ్‌కే కాకుండా అనేక మామూలు పనులకు కూడా కంప్యూటర్‌ను ప్రోగ్రామ్ చేయవచ్చు. కంప్యూటర్ పెద్ద పరిమాణంలో దత్తాంశాన్ని నిల్వ ఉంచుకోవడమే గాక త్వరితంగా లెక్కలు చేయగలదు. కావలసిన సమాచారాన్ని కావలసిన రూపంలో ప్రింట్ చేసి వెంటనే ఇవ్వగలదు. పైన చెప్పిన మూడు పద్ధతులలో గణక సమాచారం కాగితాల మీద ఉంటుంది. కాని E D P పద్ధతిలో సమాచారం కంప్యూటర్ మెమోరీలో నిల్వ ఉంటుంది.

1.15 సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాలు (GENERALLY ACCEPTED ACCOUNTING PRINCIPLES)

'సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాలు' అనేవి బహుజనాంగీకారం పొంది చాలా కాలంగా ఆచరణలో ఉన్న సూత్రాలు సాంప్రదాయకంగా, గణక వృత్తిని ఆచరించే గణకులు ఏ సూత్రాలను విరివిగా ఆచరిస్తారో వాటిని సాధారణంగా అంగీకరించిన సూత్రాలుగా భావించడం జరుగుతుంది.

గణకులందరు కూడా ఒకే మాదిరిగా లెక్కలు రాసి, తయారుచేసేటట్లు చేయాలనే ఉద్దేశంతో, గణక సూత్రాలను లేదా ప్రమాణాలను రూపొందించి ప్రచారం చేయడానికి అనేక సంస్థలు, ప్రభుత్వాలు పలువ్యవస్థలను సృష్టించాయి. ఉదాహరణకు : సైన్వాషియల్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ బోర్డ్ ఆఫ్ అమెరికా, అకౌంటింగ్ స్టాండర్డ్స్ స్టీరింగ్ కమిటీ ఆఫ్ బ్రిటన్, అకౌంటింగ్ స్టాండర్డ్స్ బోర్డ్ ఆఫ్ ఇండియా, ఇంటర్నేషనల్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ కమిటీ మొదలైనవి.

BRAOU

సాధారణంగా సమ్మతాల ఆధారంగా తెల్కొంటారు. ఆర్థిక వివేదికలను తయారు చేస్తారో వాటిని మామూలుగా 'సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాలు ' అంటారు. గణక సూత్రాలు* (Principles) ను ప్రమాణాలు (Standards) అని, ప్రమేయాలు (Assumptions) అని, భావనలు (concepts)అని, సంప్రదాయాలు (Conventions) అని, సిద్ధాంతాలు (Doctrines) అని, స్వీకృతాలు (Axioms) అని కూడా అంటారు. ** గణక సూత్రాలను నిర్ణయించడానికి ఇవ్వి పదాలను వాడటం గణక సిద్ధాంతంలో స్పష్టత లేమిని సూచిస్తుంది. పాటింపుదగ్గని సంస్థీకరణను గణక సిద్ధాంతాన్ని రూపొందించడానికి అనేక ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. వాటి వివరాలు మనకి తెలియాల్సిన అవసరం మనకి వస్తాయని భావించవచ్చు.

ఆర్థిక వివేదికలను ఒక సంస్థకొంచెమైనా గణాంకపు వివేదికలతో పోల్చడానికి ఇతర సంస్థల వివేదికలతో పోల్చడానికి అనువుగా ఉండేటట్లు తయారుచేయవలసిన అవసరమెంతయినా ఉంది. ఆర్థిక వివేదికలు తేలికగా అర్థంచేసుకొనుట్లు (under standable)గాను, మన్నతగని (reliable) గాను పరిపోల్చదానికి అనువు (comparable) గాను, సమాచారాన్ని అందించేవి (informative) గాను ఉండాలి. ఈ లక్ష్యాలను సాధించడానికి గాను విద్యావేత్తలకు గణకులకు ఆర్థిక వివేదికలను తయారుచేయడం మార్గదర్శకంగా ఉండేటట్లు స్పష్టంగా నిర్వచించిన గణక సూత్రాలు లేదా ప్రమాణాలు అవసరం.

అధికారికమైన జాతీయ లేదా అంతర్జాతీయ గణక సూత్రాలను క్రమబద్ధం క్రోడీకరించడాన్ని (codification) కష్టం. అంతేగాక అవి కాలానుగుణంగా మార్పులకు లోనవుతాయి. అందువల్లనే సాధారణంగా గణకశాస్త్ర పుస్తకాలలో కనిపించే సూత్రాలు/ప్రమాణాలు/భావనలు/సంప్రదాయాలను మ్రక్కాంగా రెండు వర్గాలుగా విభజించి కింద వివరించాం. కాని గుర్తుంచుకోవలసిన విషయమేమంటే వీటిలో కొన్ని పరస్పర విరుద్ధం (contradicting) గాను, అతివ్యాప్తం (overlapping) గాను ఉంటాయి. నిజానికి ప్రస్తుతించడానికి వీలుగా [illegible] కొద్దిగా మత్రమే ఉన్నాయి. అంటే వాటి సూత్రాలను మనం ప్రస్తుతమున్న సమాచారాన్ని మేరకు వర్తింపచేయవచ్చు.

---

* ఈ మధ్య వీటిని 'గణక ప్రమాణాలు' అని ఎక్కువగా పిలుస్తున్నారు.

** 'ప్రమాణము' అంటే ఎక్కువమంది అంగీకరించి, ఆచరిస్తున్న నియమం లేదా ప్రాతిపదిక. 'ప్రమేయం' అంటే భావించుకోవడం, అనుకోవడం, ఊహించుకోవడం. 'భావన' అంటే ఒక ఆలోచన లేదా అభిప్రాయం. 'సంప్రదాయం' అంటే బహు జనాంగీకృతమైన ఆచారం. 'సిద్ధాంతం' అంటే నమ్మకం. 'స్వీకృతం' అంటే సత్యమని నిరూపించినది లేదా సర్వజనామోదం పొందింది. 'సూత్రం' అంటే మిగతా విషయాలకు ప్రతిపదికగా ఉన్న మౌలిక సత్యం. ఈ గణక భావనలు, వీటి వెనక ఉన్న స్ఫూర్తి వివరించడానికి, గణక సిద్ధాంతం, ఆచరణలో సాధారణంగా అంగీకరించిన అభిప్రాయాలు, ఆలోచనలు అన్నమాట.

1.15.1 వ్యవహారాలను రికార్డు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన సూత్రాలు (Principles to be kept in Mind while Recording the Transanctions)

1. వ్యాపారం ప్రత్యేక అస్తిత్వమున్న, కల్పిత వ్యక్తి అనేభావన (The Business Entity Concept)

ఆర్థిక వివరణను నియంత్రణచేస్తూ ఆ వివరణలకు సంబంధించిన రెక్కి చెప్పవలసిన బాధ్యత ఉన్న సంస్థ, యూనిట్ ఏదైనా అది ఒక అకౌంటింగ్ ఎంటిటీ. అకౌంటింగ్ ఎంటిటి చట్టరీత్యా సమోదైన యూనిట్ కావచ్చు, చట్టరీత్యా సమోదుకాక పోయినా ఆర్థిక కార్యకలాపాలు జరుపుతున్న యూనిట్ కావచ్చు. ఒకవ్యక్తైనా ఆ అకౌంటింగ్ ఎంటిటి కోసం రెక్కిలు రాయండం, ఆర్థిక వివేదికలు తయారు చేయడం జరుగుతుంది. ఉదాహరణకు వీటిప్యాన్ను సంస్థ, భాగస్వామ్యసంస్థ, జాయింట్ స్టాక్ కంపెనీ, సహకార సంఘం, ప్రభుత్వం, బాంకు, ఐడ్ విశ్వవిద్యాలయం, క్లబ్బు మొదలైనవన్నీ అకౌంటింగ్ ఎంటిటిలే.

వ్యాపార అస్తిత్వభావన వ్యాపారం వేరని, యజమానివేరని, వ్యాపారం ప్రత్యేక అస్తిత్వమున్న వ్యక్తి (కల్పితవ్యక్తి) అని భావిస్తుంది. అకౌంటింగ్ సిస్టమ్ వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాన్ని మాత్రమే ఇస్తుంది. అంటే అకౌంటింగ్ కేవలం ఏ సంస్థకు సంబంధించిన రెక్కిలు రాస్తున్నామో ఆ వ్యాపారసంస్థగాని, దాని యజమాని, యజమానులుకారు. వ్యాపార అస్తిత్వ భావన ప్రకారం సంస్థ యజమాని కూడా దాని ఆస్తుల మీద హక్కు ఉన్న ఋణదాతలాంటివాడే. వ్యాపారం, యజమాని వేరువేరని అనుకోవడం వల్ల వ్యాపారం యజమానిని ఋణదాతగా భావించుకోవడం వల్ల,

[redacted] - వ్యాపారంలో ఉన్నప్పుడు ఉపయోగపడుతుంది. మూలధనాన్ని వ్యాపారంలో ఉంచడం వల్ల వ్యాపారం అస్తులు పెరుగుతుంది. దాని ఉన్నంతకు సమానంగా ఉంటాయి. ఇందువల్ల ఆస్తి అప్పుల మధ్య సమీకరణం (Balance Sheet Equation) -- మొత్తం ఆస్తులు (రూ) = మొత్తం అప్పులు (రూ) సాధ్యమై ఉంది.

ఒక అకౌంటింగ్ ఎంటిటీలో ఒకటిగాని లేదా అంతకంటే ఎక్కువగాని ఉప అకౌంటింగ్ ఎంటిటీ (Sub Accounting Entities) లు ఉండవచ్చు. దీనివల్ల అయా ఉప ఎంటిటీల బాధ్యతలను నిర్ణయించడాని (Responsibility Accounting) కి అవకాశమేర్పడింది. ఏజెన్సీ వారీగాగాని, శాఖలవారీగాని, కస్టమర్ వారీగా గాని, ఎంప్లాయీ వారీగా గాని, మెషీన్ వారీగా గాని అకౌంట్లను రాయవచ్చు. ఉదా : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో అకౌంటింగ్ ఎంటిటీ అయితే దానిశాఖలు ఉప అకౌంటింగ్ ఎంటిటీలు అవుతాయి.

గణకుడు అకౌంటింగ్ ఎంటిటీ వివిధ, ఉప ఎంటిటీలున్నట్లయితే వాటి వివరణను జాగ్రత్తగా నిర్వచించి లెక్కలను వేర్వేరుగా రాయాలి. అట్లా రాయడం వల్ల గణక సమాచారాన్ని ఉపయోగించేవారు అయా యూనిట్లకు సంబంధించిన విషయాలను స్పష్టంగా తెలుసుకోగలుగుతారు. విద్యార్థిగాని, బుక్ కీపర్ గాని ఎవరి పుస్తకాల్లో వ్యవహారాలను రాయాలో తెలుసుకొని, ఆ ఎంటిటీ దృష్టితో రాయాలి. ఉదాహరణకు, రామాకో సరుకులను సంజీవ్ & కో కు అమ్మకంచేసి, సంజీవ్ & కో కు కొనుగోలు అవుతుంది. కాబట్టి రామాకో పుస్తకాలలో అమ్మకాలు గాను, సంజీవ్ & కో పుస్తకాల్లో కొనుగోలుగాను రాయాలి.

2. **ద్రవ్య కొలమాన భావన (Money Measurement Concept) :**
వ్యాపారంలో అనేక వస్తువులకు సంబంధించిన లావాదేవీలు జరగవచ్చు. అవి వేరు వేరు భౌతిక ప్రమాణాంలో వ్యక్తీకరించవచ్చు. ఉదా : కిలోగ్రాములు, మీటర్లు, టన్నులు, డజన్లు మొదలైనవి. ఇట్లా వివిధ వస్తువులను [redacted] ఉన్నట్లయితే వాటి మొత్తాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు. వాటిన్నింటిని కలిపి కూడడం అర్థ రహితం. అట్లాగాక వాటిన్నింటిని ఒక సామాన్య (సామాన్య (common denominator) లో వ్యక్తం చేసినట్లయితే, వాటి మొత్తాన్ని కలిపి కూడగలుగుతాము. అట్లా కూడగావచ్చిన మొత్తం ఆర్థవంతంగాను, వినియోగంగాను ఉంటుంది. ద్రవ్యం ఈ విధిని నిర్వర్తిస్తుంది.

ద్రవ్యం వస్తు సేవల విలువను కొలిచే సాధనం. గణక కొంతలు లేదా లెక్కలన్నీ కూడా ద్రవ్య రూపంలో వ్యక్తంచేసి, రాసి, వర్గీకరిస్తారు. ద్రవ్యానికి స్థిరమైన విలువ ఉంటుందని భావించి దానిని కొలమానంగా ఉపయోగించడం జరిగింది. ద్రవ్య రూపంలో వ్యక్తం చేయడానికి అనువైన వ్యవహారాలను, సంఘటనలను మాత్రమే కూడా పుస్తకాలలో రాస్తారు. ఇతర విషయాలు, అవి ఎంత ప్రముఖమైన వున్నటికీ, వాటిని ద్రవ్య రూపంలో వ్యక్తం [redacted] వీలులేకుంటే వాటిని వొదులుతారు.

3. **వస్తు ఆధారిత సాక్ష్య భావన (Objective Evidence Concept)** అకౌంటింగ్ మెజర్‌మెంట్స్ అత్యాత్మకమైనవి (Subjective) గా గాక, వస్తు ఆధారితమైనవి (Objective) గా ఉండాలి. అంటే వ్యక్తిగత రుచి తంగాను, విలువలు మీద వేయడానికి అనువుగాను ఉండాలి. వ్యవహారంన్నింటికి సాక్ష్యం లేదా రుజువు (evidence) ఉండాలి. ఇవి రశీదులు, వోచర్, ఇన్ వాయిస్‌ల రూపంలో ఉంటుంది. ఈ పత్రాలే వాటి పుస్తకాల్లో వెద్దులు రాయడానికి తరువాత ఆడిటర్లు తనిఖీ చేయడానికి ఆధారం.

ప్రతి వ్యవహారానికి రుజువు ఉండవలసిన అవసరమున్నప్పటికీ, అంతర్గతంగా వివిధ గణనకారాల మధ్య వ్యయాలను కేటాయించడం, తరుగుదల కోసం ఏర్పాటు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు మొదలయిన ఆపాదిత వ్యవహారాలకు, అవి ఎంటిటీలో మధ్య జరిగిన వ్యవహారాలు కావుకాబట్టి, రుజువు ఉండదు.

వస్తుపాత రహితంగాఉండాలనే ధ్యేయమున్నప్పటికీ, వ్యక్తిగత వివేచనను పూర్తిగా తుడిచి పెట్టడం సాధ్యం కాదు. (ఉదాహరణకు, ఒక ఆస్తియొక్క ఉపయోగకరమైన జీవితకాలాన్ని అంచనా వేయడం) అయినప్పటికీ సాధ్యమైనంతవరకు అకౌంటింగ్ రికార్డులు వాస్తవంగాను, వస్తుపాత రహితంగాను రుజువుల ఆధారంగాను రాయాలి.

4. **చారిత్రక రికార్డు భావన (Historical Record Concept) :** భావన ప్రకారం వాస్తవంగా జరిగిన వ్యవహారాలను అవి జరిగిన కాలక్రమంలో పుస్తకాలలో రాయాలి. పుస్తకాలలో రాసేముందే జరిగిన వ్యవహారాలను గుర్తించడం, ద్రవ్యరూపంలో కొలవడం జరగాలి. భవిష్యత్తులో జరగబోయే వ్యవహారాలను నిశ్చయంగా చెప్పలేం.

ఖచ్చితంగా కొంతవరకు. కాని జరిగిన వ్యవహారాలను ఖచ్చితంగా గుర్తించవచ్చు, కొలవవచ్చు. అంతేకాక, అట్టిగిన వ్యవహారాలకైతే అత్యాశ్రయం కాని ఋజువు (Objective evidence) ఉంటుంది. కాబట్టి వ్యవహారాలను అవి వాస్తవంగా జరిగిన దాన్ని బట్టి పుస్తకాలలో రాస్తారేకాని భవిష్యత్ సంభావ్యతలను బట్టికాదు. ఈ సూత్రాన్ని అనుసరించినట్లయితే ఆర్థిక నివేదికలను వాస్తవ పరిస్థితులతోకాక, ఆశాసౌధంతో పోల్చే ప్రమాదముంది. వ్యవహారాలను రాసేటప్పుడు గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమంటే, వ్యవహారాలను అవి జరిగిన కాలక్రమం (chronological order) లో, అంటే తేదీవారీగా రాయాలి.

కొన్ని సందర్భాలలో పైన చెప్పిన దానికి విరుద్ధంగా సంభావ్య నష్టాలు అంచనాను లెక్కలోకి తీసుకోవచ్చు. (ఉదా: సంశయాత్మక బాకీలకై ఏర్పాటు). ఇది మితవాద (conservatism) సూత్రానికి అనుగుణంగా జరుగుతుంది.

5. చారిత్రక వ్యయ భావన (Historical Cost Concept) : వ్యాపార లావాదేవీలనేవి ద్రవ్యమునే సాధనం ద్వారా వస్తు, సేవల వినిమయమే, వినిమయం జరిగే సమయంలో (అంటే కొనుగోలు చేసేటప్పుడు) చెల్లించిన లేదా అంగీకరించిన ధరను వ్యయం (cost) అంటారు. కాబట్టి ఒక ఆస్తిని పొందడానికి చెల్లించిన ధరే, ఆ ఆస్తి వ్యయం (cost of an asset).

వ్యాపార వ్యవహారాలు, వాటి విలువ ఎంతున్నప్పటికీ వాటికైన వ్యయం (అంటే చెల్లించిన లేదా వసూలైన ధర) ఆధారంగా మాత్రమే పుస్తకాల్లో రాయాలి. ఉదాహరణకు, ఒక వ్యాపారం ఒక యంత్రాన్ని రూ 1,00,000 లకు కొనుగోలు చేసిందనుకోండి. వ్యాపారందృష్టిలో ఆ యంత్రం విలువ లక్షరూపాలయలకంటే ఎంతో ఎక్కువగాను లేదా తక్కువగాను అనిపించినప్పటికీ, ఖాతాపుస్తకాల్లో దాన్ని రూ 1,00,000లుగా మాత్రమే రాయాలి.

వ్యయ మాత్రం వస్తు ఆశ్రయ సాక్ష్య సూత్రంలోనుంచి పుట్టుకొచ్చిందే. వస్తు ఆశ్రయమైన ఋజువు సాధారణంగా వ్యయానికి ఉంటుంది. కాని న్యాయమైన విలువ లేదా మార్కెట్ విలువలాంటివి ఆత్మాశ్రయ విలువలయ్యే ప్రమాదముండడమేగాక, వాటికి మామూలుగా ఋజువు ఉండదు. వ్యయభావనవల్ల అకౌంటింగ్ రికార్డులు నైయక్తికంగా, పక్షపాతరహితంగా ఉండే అవకాశముంది. ఎందుకంటే ఇష్టం వచ్చిన విలువలతో వ్యవహారాలను రాయడానికి ఈ సూత్రం అనుమతించదు. అకౌంటింగ్ రికార్డులను చారిత్రిక (గతించిన, చెల్లించిన) వ్యయాలతో రాస్తారు కాబట్టి, ఈ అకౌంటింగ్‌ను 'చారిత్రిక వ్యయ గణక శాస్త్రం' (Historical Cost Accounting)అని కూడా అంటారు.

6. ద్వంద్వ రూప భావన (Dual Aspect Concept): ఈ సూత్రం జంటపద్ధ గణక శాస్త్రానికి హృదయం లాంటిది. ప్రతి వ్యవహారాన్ని రెండు రూపాలుగా లేదా రెండు అంశాలుగా రాయడం జరుగుతుంది.

'పుచ్చుకొన్న ప్రతివ్యక్తి తిరిగి ఇవ్వవలసినవాడే' ఇచ్చిన ప్రతివ్యక్తి తిరిగి పుచ్చుకొనేవాడే (every receiver is a giver and every giver is a receiver) అనేది ప్రసిద్ధమైన నానుడి. ఇందలి సూత్రం ఆధారంగా జంటపద్ధ సిద్ధాంతాన్ని రూపొందించడమైంది. ప్రతి వ్యవహారానికి రెండు అంశాలుంటాయని, అవి ఏక సమయంలో రెండు ఖాతాలను ఒకే మొత్తంలో, విరుద్ధ దిశలో ప్రభావితం చేస్తాయని ఈ సిద్ధాంత సారాంశము. ఇదిన్యూటన్ మహోశయుని తృతీయ చలనన్యాయం (Third Law of Motion) లాంటిది. ఈ చలన న్యాయం "ప్రతి ఒక్క చర్యకు అంతే మొత్తంలో దానికి విరుద్ధంగా ప్రతి చర్య ఉంటుంది" (for every action there must be an equal and opposing reaction)అని చెప్పింది. అదే విధంగా ద్వంద్వ రూప భావన కూడా ఒక అంశంలో మార్పు సంభవించినట్లయితే వేరొక అంశంలో అంతే మొత్తంలో విరుద్ధదిశలో మార్పు సంభవిస్తుంది అని చెప్పింది. ఉదాహరణకు, నీవొక టేబుల్‌ను రూ 500/ - లకు కొంటే నీవొక టేబుల్‌ను పుచ్చుకొంటున్నావు. రూ 500 లను ఇస్తున్నావు. అట్లాగే, నీవు రూ.200 లకు వస్తుకులను అమ్మితే నీవు రూ.200 లను పుచ్చుకొంటున్నావు. రూ.200 సరుకులను ఇస్తున్నావు. ప్రతి వ్యవహారానికి ప్రయోజనాన్ని పొందే ఖాతా ఒకటి, అంతే మొత్తంలో ప్రయోజనాన్ని ఇచ్చే ఖాతా మరొకటి ఉంటుంది. ఇందువల్ల ప్రయోజనాలను పుచ్చుకోవడం, ఇవ్వడం సమానంగా ఉంటాయి. దీన్ని గణకశాస్త్ర భాషలో చెప్పాలంటే డెబిట్లు, క్రెడిట్లు సమానంగా ఉంటాయి. (డెబిట్స్= క్రెడిట్స్).

వ్యాపారానికి కావలసిన విధులను మొదటగా యజమాని (మూలధనాన్ని) సమకూరుస్తాడు. తరువాత అవసరమైతే బయటివారు (ఋణదాతలు) సమకూరుస్తారు. వ్యాపారం పుచ్చుకొన్న నగదు లేదా వస్తులు దాని వసరులవుతాయి. (వ్యాపార అస్థిత్వ భావన ప్రకారం). కాని దానితోపాటే వాటిని తిరిగి చెల్లించవలసిన బాధ్యతలు కూడా ఉంటాయి.

ERA OU

[illegible] భావన (సహకారం). ఆ విధంగా వ్యాపారంలో పెట్టుబడిపెట్టిన వ్యక్తి లేదా వస్తువులు వ్యాపార వ్యవహారం (ఆస్తుల) ను పెంచడమే కాక, వాటికి సమానమైన ఋణబాధ్యతలను కూడా పెంచుతాయి. అందువల్ల మొత్తం మూలాలు (స్థిరాస్తులు లేదా ఈక్విటీలు=ΣE)మొత్తం వనరులు (ఆస్తులు=ΣA)కు సమానమై ఉండాలి. కాబట్టి ΣA=ΣE. దీన్ని గణక సమీకరణం (Accounting Equation) అని, ఆస్తి అప్పుల పట్టి సమీకరణమని అంటారు. ఈ సమీకరణాన్ని ఈ విధంగా చెప్పవచ్చు.

ఆస్తులు(ΣA) = ఈక్విటీలు (ΣE)

లేదా ఆస్తులు = బయటి వారికి చెల్లించవలసిన బాధ్యతలు (ΣL) + యజమాని ఈక్విటీ(ΣP)

లేదా యజమాని ఈక్విటీ = ఆస్తులు - బయటివారికి చెల్లించవలసిన బాధ్యతలు

లేదా P = A — L

డెబిట్లు, క్రెడిట్ల సమానతలవల్ల సంస్థ ఆర్థికస్థితిలో మార్పుతెచ్చే ప్రతి వ్యవహారం కూడా A=E సమానతను విచ్ఛిన్నం చేయలేదు. ఎందువల్లనంటే ప్రారంభ ఆస్తులు ఆకారంలో పేపడెబిట్లు, ప్రారంభ ఈక్విటీలు ఆకారంలో పేపడ క్రెడిట్లకు సమానంగా ఉంటాయి.

ఇట్లాంటి (equality) ను సాధించడానికి గాను అన్ని వ్యవహారాలలోను ఎట్లాంటి మినహాయింపు లేకుండా ప్రయోజనం పొందే ఖాతాను డెబిట్ చేయాలి. ప్రయోజనం ఇచ్చిన ఖాతాను క్రెడిట్ చేయాలి.

1.15.2 ముగింపు లెక్కలు తయారుచేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన మూలాలు (Principles to be kept in Mind while Preparing the Final Accounts)

1. గతిశీల సంస్థ భావన (Going Concern Concept) ఎవరైనా ఒక కాంట్రాక్టును లేదా ఏదైనా ఒక ప్రత్యేక పనిని పూర్తిచేసే బాధ్యతను తీసుకొన్నట్లయితే అది కొద్దికాలం మాత్రమే ఉండేపని. కానివ్యాపారం అట్లా కాదు. వ్యాపారం నిరంతరం లేదా దీర్ఘకాలం కొనసాగించడానికి ఉద్దేశించింది. కాబట్టి, సంస్థ నిరంతరం కొనసాగుతుందని భావించుకొని వార్షిక ఆర్థిక నివేదికలను తయారుచేయడం జరుగుతుంది. వీటిని గతిశీల సంస్థ విలువలు ప్రాతిపదికగా తయారు చేస్తారు కాని పరిసమాప్తి (Liquidation) విలువలను పరిగణించదు. పరిసమాప్తి విలువలో నివేదికలను తయారుచేయడమంటే, సంస్థను మూసివేస్తున్నట్లుగా భావించి ఆయా అంశాలను అమ్మితే ప్రస్తుతం ఎంత వస్తుందో ఆ విలువతో నివేదికలను తయారు చేయడం.

వ్యాపారసంస్థ నిరంతరం కొనసాగుతుందన్న ప్రమేయంలో ఇమిడి ఉన్న ఉంపు ఏమంటే కొన్నిరకాల వ్యయాలు దీర్ఘకాలం ప్రయోజనాన్ని ఇస్తాయి కాబట్టి ఆ వ్యయాలను ప్రయోజనాన్ని పొందే కాలాంమధ్య పంచాలి. అంతేకాక, దీర్ఘకాల ప్రయోజనాన్నిచ్చే వ్యయాలను, స్వల్పకాల (ఒక్క సంవత్సరానికే) ప్రయోజనాన్నిచ్చే వ్యయాలను స్పష్టంగా గుర్తించాలి.

ఉదాహరణకు, ఒక యంత్రాన్ని గాని లేదా మరేదైనా ఆస్తినిగాని కొన్నప్పుడు, ఆ వ్యయానికి సంబంధించి గణకుడు రెండు విధాలుగా వ్యవహరించడానికి అవకాశముంది.

i. ఆ యంత్రం లేదా ఆస్తి దీర్ఘకాలం (లేదా కనీసం కొన్ని సంవత్సరాల వరకైనా) ఉపయోగపడు తుందని అందరికి తెలుసు. వ్యాపార సంస్థకూడా దీర్ఘకాలం కొనసాగుతుందని భావించుకున్నాం కాబట్టి ఆ యంత్రాన్ని లేదా ఆస్తిని ఆ సంస్థ దీర్ఘకాలం ఉపయోగించుకోవచ్చు. కాబట్టి ఆ యంత్రపు జీవితకాలాన్ని అంచనావేసి అకౌంటింగ్ కోసం యంత్ర వ్యయాన్ని దాని జీవితకాలం మీద విస్తరింపజేసి తరుగుదల రూపంలో రాబట్టవచ్చు. అట్లా చేస్తే, అతను ప్రతిసంవత్సరం మొత్తం వ్యయంలో కొంతభాగాన్ని తరుగుదలగా రద్దు చేస్తాడు. తరుగుదలను రద్దు చేయగా మిగిలిన వ్యయం గతిశీల సంస్థ విలువ (going concern value).

ii. సంస్థ నిరంతరం కొనసాగదని ప్రమేయమైతే, అప్పుడు, వ్యాపారాన్ని పరిసమాప్తి గావిస్తారని భావించుకొని గణకుడు ఆ యంత్రం వ్యయ మొత్తాన్ని దాన్ని కొన్న సంవత్సరంలోనే రద్దు చేయవచ్చు.

ఆ విధంగా, సంస్థ నిరతరం కొనసాగుతుందనే భావనతో పెట్టుబడి వ్యయం, రాబడి వ్యయాల మధ్యగల వ్యత్యాసాన్ని మనం గుర్తించవచ్చు.

Dr. BRAOU
LIBRARY
Acc. No: T-3444
Class No: 380
GAN

2. గణక కాల భావన (Accounting Period Concept) : పారం నిరంతరం కొనసాగుతుందని భావించుకున్నప్పటికీ, దాని లాభనష్టాలను, ఆర్థిక స్థితిగతులను తెలుసుకోడాన్ని వ్యాపారస్తుడు అనిశ్చితంగా వాయిదా వేస్తూ పోలేడు గదా! అదీగాక, అసక్తిగల పార్టీలు వ్యాపార పురోగతిని మదింపు చేయడంకోసం నియతకాలిక వ్యవధులలో ఆర్థిక నివేదికలను తయారుచేడం అవసరమని వ్యాపార జీవిత కాలాన్ని కొన్ని 'గణక కాలాలు'గా విభజించి ప్రతి గణక కాలంలోనూ వ్యాపారం ఆర్జించిన లాభాన్ని, ఆ గణక కాలాంతంలో దాని ఆర్థికస్థితిని మదింపుచేయడం ఒక సంప్రదాయం. సాధారణంగా గణక కాలపు వ్యవధిని 12 నెలలు (ఒక సంవత్సరం)గా తేసుకొంటారు. మామూలుగా నివేదికలను సంసంవత్సరానికి కొకసారి తయారు చేసినా, అంతర్గత అవసరాలకుగాను ఇంకా స్వల్పకాలాలకు కూడా తయారుచేయవచ్చు. గణకకాల సంప్రదాయంవల్ల ఆదాయాన్ని, వ్యయాన్ని ఆ గణక కాలానికి సంబంధించినంతవరకే తీసుకోవాలి కాబట్టి కొన్ని సర్దుబాట్లు అవసరమవుతాయి.

3. ఆదాయ వ్యయాలను జతపరచాలి అనే భావన (Matching Concept): వ్యాపార మొక నిరంతర ప్రక్రియ అయినప్పటికీ, దాని కార్యకలాపాలను అనేక గణక సంవత్సరాలకింద విడగొట్టి ఒక సంత్సర కాలంలో జరిగిన కార్యకలాపాల ఫలితాలన్ని అంటే లాభం లేదా నష్టాన్ని, నిర్ణయించడం జరుగుతుంది. లాభమనేది వ్యయంకంటే ఎక్కువగా ఉన్న ఆదాయం మిగులు కాబట్టి ఒక గణక సంవత్సరానికి సంబంధించిన అన్ని ఆదాయాలను, వ్యయాలను జతపరచవలసిన అవశ్యకత ఉన్నది. దీని అర్థ మేమంటే ఒక గణక సంవత్సరంలో పెట్టిన వ్యయాలను అదే సంవత్సరంలో ఆర్జించిన ఆదాయాలతో జత చేయాలి. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఏదైనా ఒక ఆదాయాన్ని లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేస్తే, ఆ ఆదాయానికి సంబంధించిన అన్ని ఖర్చులను, చెల్లించినవైనా లేదా ఇంకా చెల్లించవలసిఉన్నా, అదే లాభనష్టాల ఖాతకు డెబిట్ చేయాలి, అదేవిధంగా, ఏదైనా వ్యయాన్ని లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తే ఆ వ్యయంవల్ల ఆర్జించిన ఆదాయాలన్నింటిని కూడా, వసూలైనా లేదా వసూలుకాకపోయినా, అదే లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయాలి.

ఈ మ్యాచింగ్ సూత్రం ప్రకారం ముగింపుసరకుకు విలువకట్టి లెక్కలోకి తీసుకోవాలి, [illegible] వ్యయాలను, ఇంకా చెల్లించవలసి ఉన్న వ్యయాలను, అట్లాగే ముందుగా వచ్చిన రాబడులను, ఇంకా రావలసి వున్న రాబడులను కూడా ఆయాగణక సంవత్సరాలకు సర్దుబాటుచేసి లెక్కలోకి తేసుకోవాలి.

4. రాబడిగుర్తింపు భావన (Realisation Concept) : రాబడులను సక్రమంగా గుర్తించడం అవసరం. ఎందువల్ల నంటే రాబడిని గుర్తించడంవల్లదానిని ఏ సంవత్సరానికి సంబంధించిందో నిర్ధారించవచ్చు. రాబడులు అనేవి వ్యాపారంలోకి వచ్చిన మెత్తాల (inflow of amounts) కు ప్రాతినిధ్యంవహిస్తాయి. వ్యాపారం తన కార్యకలాపాలలో భాగంగా వస్తు, సేవలనందించినందులకు గాను ఇతరులనుంచి వచ్చిన, ఇంకా రావలసిఉన్న మెత్తాలే రాబడులు ఉదా: అమ్మకాల రాబడి.

రాబడిని గుర్తించడం (Revenue realisation or recognition) అంటే అది తప్పనిసరిగా నగదురూపంలో వసూలై ఉండనక్కరలేదు. గుర్తించిన రాబడి వెంటనే నగదుగా వసూలై ఉండనూవచ్చు లేదా గుర్తించినతర్వాత వసూలు కావచ్చు. ఉదా: నగదు అమ్మకాలు, అరువు అమ్మకాలు రెండింటినీ రాబడిగా గుర్తించడం జరుగుతుంది. కాని అరువు అమ్మకాల మొత్తం తరవాత వసూలు అవుతుంది.

రాబడిని ఆర్జించే ప్రక్రియలో అనేక విషయాలు ఇమిడి ఉన్నాయి. వస్తువుల ఉత్పత్తి చేసే సంస్థలైతే ముడి పదార్థాలనుకొని, ప్రాసెస్‌చేసి, తుది వస్తువులను తయారు చేసి నగదుకు గాని లేదా అరువుపైగాని అమ్ముతారు. అరువు అమ్మకాలకు సంబంధించిన మొత్తాన్ని తరవాత వసూలు చేస్తారు. సంస్థలో ఎప్పుడూ కూడా కొన్ని ముడిపదార్థాలు, కొన్ని సగం తయారైన సరకులు, ఇంకా పూర్తిగా తయారైన సరుకులనిల్వ ఉంటూనే ఉంటాయి. అట్లాంటపుడు ఉదయించే మెదటి ప్రశ్న రాబడిని ఏ దశలో గుర్తించాలి? అని, రెండవ ప్రశ్న ఎంత మొత్తాన్ని రాబడిగా గుర్తించాలి? అని, వస్తువులు అటు ముడిసరకుగాని ఇటు పూర్తిగా తయారైన సరకుగాని గాక మధ్యదశలో ఉన్నట్లయితే రాబడి మొత్తాన్ని ఖచ్చితంగాఅంచనా వేయడం సాధ్యంకాదు. కాబట్టి వస్తు సేవలను సరఫరాచేసి నందుకుగాను నగదువసూలై తేను లేదా న్యాయబద్ధంగా వేరొకరు ఋణగ్రస్తుడైతే తప్ప రాబడిని ఆర్జించినట్లు పరిగణించకపోవడం గణకశాస్త్రంలో ఒక నియమంగా పాటిస్తున్నారు. అందువల్ల అమ్మకం జరిగితే తప్ప రాబడిని గుర్తించడం సాధ్యకాదు. కాబట్టి చాలావాణిజ్య సంస్థలలో అమ్మకపుదశలో రాబడిని గుర్తించడం సక్రమమైన సమయంగా భావిస్తారు, ఏసంవత్సరంలో అమ్మకం జరిగితే, అది ఇంకా వసూలు కానప్పటికీ, ఆగణక సంవత్సరంలో ఆ రాబడి ఆర్జించనట్లుగా పరిగణిస్తారు.

BRAOU

అమ్మకం దశలో రాబడిని గుర్తించి లెక్కలోకి తీసుకొన్నప్పటికీ, ఇంకా అనేక అనిశ్చిత పరిస్థితులెదురవుతాయి. ఉదాహరణకు, కొనుగోలుదారు సరకులను వాపసు పంపడం, అతను త్వరగా చెల్లిస్తే వగదు డిస్కౌంట్ ఇవ్వవలసి రావడం, రాని బాకీల వల్ల నష్టం మొదలైనవి. ఇట్లాంటి పరిస్థితులెదురైతే ఇంతకుముందే రాబడిగా గుర్తించి లెక్కలోకి తీసుకొన్న మొత్తం తగ్గుతుంది. అట్లాంటి సంఘటనలకు కూడా ఏర్పాట్లుచేసి ఖాతావుస్తకాలలో రాసుకోవాలి.

సాధారణంగా అమ్మకాన్ని, రాబడిని గుర్తించే దశగా తీసుకుంటున్నప్పటికీ కొన్ని సందర్భాలో వేరే దశలలో కూడా రాబడిని గుర్తించే సంప్రదాయముంది. ఉదాహరణకు, దీర్ఘకాల ఇంజినీరింగ్ లేదా నిర్మాణ కాంట్రాక్టులలో పని పూర్తిగాక ముందే రాబడిని గుర్తించే ఆచారముంది, ప్రభుత్వం నిర్ణయించే ధరలుపర్తించే బంగారుగనులు, వ్యవసాయ ఉత్పత్తులు మొదలయిన వాటికి ఉత్పత్తి పూర్తికాగానే రాబడిని గుర్తిస్తారు. అద్దె, చందాలు మొదలైన నియత కాలిక రాబడులను, అవి వసూలైనా లేదా ఇంకా వసూలుకాక పోయినా, అవి ఏ కాలానికి సంబంధించినవైతే ఆ కాలపు రాబడిగా గుర్తిస్తారు.

5. పెరుగుదల లేదా లాభం గుర్తింపు భావన (Accrual Concept) : భావన ప్రకారం, సొంతవాడకాలను అదనంగా తెచ్చినమూలధనాన్ని పరిగణించకుండా మూల ధనంలో పెరుగుదల ఉన్నప్పుడు మాత్రమే లాభం ప్రాప్తించినట్లుగా లేదా ఆర్జించినట్లుగా భావించాలి. అంటే మూలధన మొత్తం తగ్గకుండా ఉన్నప్పుడే (when the capital is in tact) లాభాన్ని గుర్తించాలి.

రాబడులవల్ల మూలధనంలో పెరుగుదల ఉంటుంది, ఖర్చులవల్ల మూలధనంలో తగ్గుదల ఉంటుంది. రాబడుల, ఖర్చుల మధ్యవ్యత్యాసం లాభం లేదా నష్టం కాబట్టి లాభం ఆర్జించినపుడు మూలధనం పెరుగుతుంది. నష్టమొచ్చినపుడు మూలధనం తగ్గుతుంది.

6. మితవాద భావన (The Concept of Conservatism) : మితవాద భావన ప్రకారం ప్రత్యామ్నాయ పద్ధతులు అందుబాటులో ఉన్నప్పుడు, ఏదైనా సంశయ మొచ్చినప్పుడు లాభం మొత్తాన్ని ఆస్తుల విలువను తగ్గించి చూపేపద్ధతిని, లేదా నష్టంమొత్తాన్ని అప్పులవిలువను ఎక్కువగా చూపేపద్ధతిని ఎంచుకోవాలి. ఇంకొక విధంగా చెప్పాలంటే, అన్ని రకాలనష్టాలను, అవి వాస్తవంగా సంభవించిన వైనా లేదా సంభవించే అవకాశమున్నా (అట్లాంటప్పుడు వాటి సంభావ్య అంచనా మొత్తం) లెక్కలోకి తీసుకోవాలి. కాని ఊహాజనిత లేదా సంభావ్య లాభాలను లెక్కలోకి తీసుకోరాదు. వాస్తవంగా ఆర్జించిన లాభాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకోవాలి. దీని ఉద్దేశం అకౌంటింగ్ ప్రాక్టీషనర్స్ గవాక్షాలంకారం (window dressing) చేయకుండాను, లేని దానిని అందంగాచిత్రించడాన్ని నిరోధించడమే. మార్కెట్ ధర, అవలువ్యయం ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానితో ముగింపు సరకు విలువ కట్టడమే. అవి బాకీలకోసం ఏర్పాటు మొదలైనవి ఈ భావన ప్రకారమే చేయడం జరుగుతుంది.

7. అనుసరించే పద్ధతులు మొదలైనవి నిలకడగా ఉండాలనే భావన : ఈ సూత్రం ప్రకారం ఏదైనా ఒక అకౌంటింగ్ సిస్టమ్‌ను లేదా ప్రాతిపదికను లేదా పద్ధతిని లేదా విధాయకాన్ని అనుసరిస్తున్నప్పుడు దానిని మాటిమాటికీ మార్చరాదు. కొలమానాలు నిలకడగా లేనట్లయితే సంస్థవనిచేస్తున్న తీరుతెన్నులను దాని గతకాలంతో పోల్చిగాని లేదా ఇతర సంస్థతో పోల్చిగాని మదింపుచేయడం కష్టమవడమేగాక నమ్మదగిన ఫలితాలురావు. అట్లాగాక కొలమానాలు నిలకడగా ఉన్నట్లయితే, ఆర్థిక నివేదికలను ఉపయోగించేవారు వ్యాపారసంస్థ ఆర్థిక ఫలితాలలోను, ఆర్థిక స్థితిలోను వచ్చిన మార్పులను వివేకవంతంగా వ్యాఖ్యానించి అర్థవంతమైన నిర్ణయాలు తీసుకోడానికి దోహదం చేస్తుంది.

నిలకడగా ఉండడమంటే మార్పును నిషేధించడం కాదు. అభిలాషణీయమైన మార్పులు ఎల్లప్పుడు ఆహ్వానించదగినవే. కాని మార్పును ప్రవేశపెట్టినప్పుడు ఆవిషయాన్ని దానివల్ల కలిగే పరిణామాలను ప్రముఖంగాను పూర్తిగాను తెలియజేయాలి.

8. అన్ని సత్యాలను బహిరంగం చేయాలనే భావన, (The Concept of full disclosure) అన్ని సత్యాలను బహిరంగం చేయడమంటే వ్యాపారకార్యకలాపాల ఫలితాలకు, దాని ఆర్థిక స్థితికి సంబంధించిన ముఖ్యమైన సత్యాలన్నింటినీ గణక సమాచారాన్ని ఉపయోగించే వారికి తెలియజేయాలి. దీన్ని ఆర్థిక నివేదికల ద్వారాగాని లేదా వాటికి అనుబంధంగా ఉండే వివరణలద్వారాగాని చేయవచ్చు. ఇట్లా చేయడంవల్ల ఆ నివేదికలు ఎక్కువగా అర్థవంతంగాను, ఉపయోగకారిగాను ఉంటాయి. అన్ని సత్యాలను బహిరంగంచేయడమంటే సమాచారాన్నంతా తెలియజేయాలని కాదు. దీని అర్థం సమాచారాన్ని ఉపయోగించే వారు తప్పుదోవపట్టకుండా సక్రమమైన నిర్ణయాలు తీసుకోడానికి అవసరమైన అన్ని ముఖ్యమైన సత్యాలను తెలియజేయాలని మాత్రమే.

9.మెటీరియాలిటీ భావన : (Materiality Concept) ఈ భావన ప్రకారం ఖచ్చిత మైన అంకెలలో లెక్కలు గట్టడం శ్రమ, ఖర్చు, కాలయాపనతో కూడినదైతే సముచిత ఉజ్జాయింపు అంకెలు (approximated figures) ఇస్తే సరిపోతుంది.

అంతేగాక ఆర్థిక నివేదికలలో తెలియజేయవలసిన సమాచారానికి సంబంధించిన ప్రాముఖ్యాన్ని గూడా ఈ భావన ప్రస్తావిస్తుంది. సమాచారాన్ని బహిరంగం చేసేటప్పుడు ఏది ముఖ్యమైంది (material) ఏది కాదు (immaterial) అనే విషయాన్ని నిర్ధారించి బహిరంగం చేయాలి. ఏదైనా ఒక విషయాన్ని దాచిపెట్టకుండా దాన్ని తెలియ జేసివల్లయితే, ఆ విషయాన్ని తెలుసుకోవడంవల్ల ఆర్థిక నివేదికలను ఉపయోగించేవారి నిర్ణయాలు ప్రభావితమవుతాయనుకుంటే అట్లాంటి విషయం ముఖ్యమైందిగా భావించాలి. అట్లాంటి ముఖ్యమైన సమాచారాన్ని ఆర్థిక నివేదికం ద్వారా తెలియజేయాలి.

ఈ భాగంలో గణక సిద్ధాంతానికి సంబంధించిన అనేక విషయాలను చర్చించాం. ఈ విషయాలన్నింటినీ వెంటనే అర్థం చేసుకోవడం వాటి ప్రాముఖ్యాన్ని గ్రహించడం కష్టం. అందులోనూ గణక శాస్త్రాన్ని మొదటిసారి చదివిస్తున్నవారికి మరీకష్టం. కాబట్టి, ముగింపు లెక్కలను చేర్చుకున్న తరవాత ఈ భాగంను మళ్ళీ చదివడం మంచిది.

అవగాహన ప్రశ్న – 8

చారిత్రిక రికార్డు భావనకు, చారిత్రిక వ్యయ భావనకు మధ్యగల వ్యత్యాసాన్ని తెలపండి.

1.16 సారాంశం

గణకశాస్త్రాన్ని "వ్యాపార భాష" అని తరుచు పిలుస్తుంటారు. ఎందువల్ల నంటే గణక పరిభాషను భావనలను లెక్కలు రాయడంలోను, నివేదికలను తయారు చేయడంలోను ఉపయోగిస్తారు కాబట్టి. వ్యాపారమనేది అనేక వ్యవహారాల సముదాయం. ఈ వ్యవహారాల ప్రభావాన్ని ఖాతాపుస్తకాల్లో రాసి, వ్యాపార కలాపాల నికర ఫలితాన్ని వ్యాపార ఆర్థిక స్థితిని తెలుసుకోడానికి రాసిన లెక్కల సారాంశాన్ని తయారు చేస్తారు. ఇందువల్ల నిర్వహకులు నిర్ణయాలు తీసికోవడానికి ఉపయోగకరమైన సమాచారం అందుబాటులో ఉంటుంది.

అకౌంటింగ్ అనేది అనేక రకాల పనుల సముదాయం. వ్యవహారాలు, సంఘటనలు జరిగిన వెంటనే వాటిని గుర్తించి, వాటి ద్రవ్య విలువలను కొలిచి, వాటి స్వభావాన్నిబట్టి వర్గీకరించి, ఖాతాపుస్తకాల్లో రాయాలి. ఇట్లా రాసిన వ్యవహారాల సారాంశాన్ని నియత కాలికంగా ఆర్థిక నివేదికల (లాభనష్టాలఖాతా, ఆస్తి, అప్పులపట్టి) రూపంలో తయారుచేసి, గణాంకపాధనాల ద్వారా విశ్లేషించి, చట్టం, సంప్రదాయాలననుసరించి వ్యాఖ్యానించి ఆసక్తిఉన్న పార్టీలకు నివేదికల ద్వారా తెలియజేయాలి.

బుక్‌కీపింగ్ అనేది మొత్తం అకౌంటింగ్ ప్రక్రియలో లెక్కలురాసే దశ. గణకశాస్త్రమంటే అకౌంటింగ్ కు సంబంధించిన క్రమబద్ధమైన విజ్ఞానం. అకౌంటింగ్‌అంటే ఆవిజ్ఞానాన్ని ఆచరించే ప్రక్రియ. తత్ఫలితంగా ఉద్భవించేవి ఖాతాలు. గణకుడు లేదా గణకవిభాగం అనేక రకాల పనులు చేయవలసి ఉంటుంది. అవి – రూపకల్పన చేసేవని, లెక్కలు రాసేవని, సారాంశనివేదికలను తయారు చేసేవని, విశ్లేషించేవని, నివేదించేవని, భవిష్యత్తును అంచనావేసే పని, పనులుకు సంబంధించిన పని, విమర్శనాత్మక పరిశీలన చేసేపని మొదలైనవి.

ప్రస్తుతం మనకు తెలిసిన గణకశాస్త్రం కొన్ని శతాబ్దాలుగా మారుతున్న ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితుల కనుగుణంగా పరిణామం చెందింది. నవీన గణక సిద్ధాంత అభివృద్ధిని, గణక పద్ధతిని వృత్తిగణకులసంస్థలు, ప్రభుత్వ సంస్థలు ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక వాతావరణంలో మార్పుల వల్ల, నిర్వహక విధి రాను రాను మరీ సంక్లిష్టమవటం వల్ల ప్రత్యేకమైన అకౌంటింగ్‌శాఖలు పుట్టు కొచ్చాయి. వాటిలో ముఖ్యమైన శాఖలు ఫైనాన్షియల్ అకౌంటింగ్, కాస్ట్ అకౌంటింగ్, మేనేజ్‌మెంట్ అకౌంటింగ్.

BRAOU

గణక సమాచారం యజమానులు, నిర్వాహకులు, ఋణదాతలు, పెట్టుబడి దారులు, ప్రభుత్వాలు, ఉద్యోగులు, పరిశోధకులు మొదలైన వివిధ రకాల వ్యక్తులకు, సంస్థలకు ఉపయోగకారి. సక్రమంగా రూపొందించి నిర్వహించే అకౌంటింగ్ పద్ధతి వల్ల అనేక లాభాలున్నాయి. గణక సమాచారం ప్రణాళికలు తయారు చేయడంలోను, వాటి కనుగుణంగా వ్యాపారకార్యకలాపాలను నియంత్రణ చేయడం లోను, అకార్యకలాపాల ప్రభావాన్ని మదింపు చేయడంలోను నిర్వాహకులకు ఉపయోగపడుతుంది. అంతేగాక, వ్యాపార కార్యకలాపాల ఫలితాన్ని, సంస్థ ఆర్థిక స్థితిని కూడా తెలుసుకోవచ్చు. సైన్షియల్ అకౌంటింగ్‌కు కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి. ప్రత్యామ్నాయ పద్ధతులకు, అత్మాశ్రయమైన విషయాలకు అవకాశముంది. అంతేగాక ఇది ద్రవ్య సంబంధమైన సమాచారాన్ని మాత్రమే రికార్డుచేస్తుంది, "గతిశీల సంస్థ" విలువను మాత్రమే తెలుపుతుంది.

గణక ప్రక్రియ మొత్తం ఒక చక్రం లాగా పరిభ్రమిస్తుంది. వ్యవహారాలను గుర్తించటంతో మొదలై చిట్టిపద్దులు రాయడం, ఆవర్జాశాఖాలలో సమోదులు చేయడం, అంకణాను తయారు చేయడం, చివరగా ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయడంతో ఫలయం పూర్తి అవుతుంది. గణక శాస్త్రం నిర్వాహక విధి చారిత్రికవిధి అనే రెండు ప్రధాన విధులను నిర్వర్తిస్తుంది.

స్థూలంగా చెప్పాలంటే గణక పద్ధతులు రెండు. అవి a) 'జంట పద్దు'పద్ధతి b) 'ఒంటిపద్దు' పద్ధతి.
జంట పద్దు పద్ధతి ప్రకారంగా ఒక వ్యవహారంలోని రెండు అంశాలను గుర్తించి రికార్డు చేయడం జరుగుతుంది కాని ఒంటి పద్దు పద్ధతిలో వ్యవహారంలోని ఒక అంశాన్ని మాత్రమే రికార్డుచేయడం జరుగుతుంది.

సాధారణంగా అకౌంటింగ్ దృక్పథాలు లేదా ఆధారపద్ధతులు రెండు. అవి (i) వ్యవహార కాలం ఆధారంగా (accrual basis of accounting) లెక్కలు రాసే పద్ధతి, (ii) నగదు వసూలు చెల్లింపు ఆధారంగా (cash basis) లెక్కలు రాసే పద్ధతి. కొన్ని సార్లు పై రెండింటి మిశ్రమం మైన మూడో పద్ధతిని కూడా అనుసరిస్తారు. గణక సమాచారాన్ని రికార్డు చేయడం, సంగ్రహ పరచడం మనుషులు చేతితో రాయడం ద్వారా గాని, యంత్రాలద్వారా కాని చేయ వచ్చు.

సాధారణంగా ఏసూత్రాల ఆధారంగా అకౌంటింగ్ సమాచారాన్ని రికార్డుచేసి, ఆర్థిక వివేదికలను తయారు చేస్తారో వాటిని మూలాలుగా 'సాధారణంగా అంగీకరించిన గణక సూత్రాలు' అంటారు. గణక సమాచారం ఒకే మాదిరిగా ఉండేటట్లు చేయడానికి, ఆర్థికనివేదికలు తేలికగా అర్థమయ్యేటట్లుగాను, విశ్వసనీయమై నవిగాను, పరిపోల్చడానికి అనువుగాను, సమాచారాన్ని అందించేవిగాను ఉండేటట్లు చేయడానికి గాను కాలమగుణంగా గణక సూత్రాలను రూపొందిచడం జరుగుతూ ఉంది.
సాధారణంగా అనుసరించే సూత్రాలను కింద ఇచ్చిన భావనలో కనుక్కోవచ్చు. ఈ భావనలను స్థూలంగా రెండు వర్గాల కింద విభజించి కింద ఇచ్చాం.

I వ్యవహారాలను రాసేటప్పుడు గుర్తుంచుకోవలసిన సూత్రాలు:
- (1) వ్యాపార అస్థిత్వ (ఎంటిటి) భావన
- (2) ద్రవ్య కొలమాన భావన
- (3) చారిత్రిక రికార్డు భావన
- (4) వస్తు ఆశ్రయ సాక్ష్య భావన
- (5) చారిత్రిక వ్యయభావన
- (6) ద్వంద్వరూప భావన.

II ముగింపు లెక్కలు తయారు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన సూత్రాలు:
1. గతి శీల సంస్థభావన
2. గణక కాల భావన
3. ఆదాయ వ్యయాలను జతపరచాలనే భావన
4. రాబడి గుర్తింపు భావన
5. పెరుగుదల లేదా లాభం గుర్తింపు భావన
6. మీతవాద భావన
7. అనుసరించే పద్ధతులు నిలకడగా ఉండాలనే భావన
8. అన్ని సత్యాలను బహిరంగం చేయాలనే భావన
9. మెటీరియాలిటీ భావన.

B RAO

1.17 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. ఆర్థిక వ్యవహారాలను, ఒక క్రమ పద్ధతిలో, కాలక్రమంలో (chronological order) రాయడాన్ని బుక్‌కీపింగ్ అంటారు. ఇది అకౌంటింగ్ ప్రక్రియలో రికార్డులు రాసేదశ. అకౌంటింగ్ అనేది బుక్‌కీపింగ్ కంటే విశాలమైంది. ఇందులో బుక్‌కీపింగ్ తోపాటు గణక పద్ధతిని రూపొందించడం, ఆర్థిక వివేదికలను తయారుచేయడం, బడ్జెట్‌లను తయారు చేయడమేగాక, ఆదాయంపన్ను తదితర పన్నులకు సంబంధించిన, నిర్ణయాలు తీసుకోడానికి సహాయకారిగా ఉండేటట్లు గణక సమాచారాన్ని విశ్లేషించి, వివరించడం మొదలయిన పనులు గూడా చేరి ఉన్నాయి.

2. అకౌంటింగ్‌కు సంబంధించిన ముఖ్యమైన శాఖలు
   (a) ఫైనాన్షియల్ అకౌంటింగ్
   (b) కాస్ట్ అకౌంటింగ్
   (c) మేనేజ్‌మెంట్ అకౌంటింగ్.

3. గణక సమాచారం కింద పేర్కొన్న వివిధ రకాలైన వ్యక్తులకు, సంస్థలకు ఉపయోగకారి.
   (i) యజమానులు
   (ii) నిర్వాహకులు
   (iii) ఋణదాతలు
   (iv) పెట్టుబడిదారులు
   (v) ఉద్యోగస్తులు
   (iv) ప్రభుత్వాలు
   (vii) పరిశోధకులు
   (viii) ఆర్థిక పరిశీలకులు
   (ix) వినియోగదారులు

4. ఫైనాన్షియల్ అకౌంటింగ్ పరిమితులు
   (i) ప్రత్యామ్నాయ పద్ధతులకు అవకాశముంది.
   (ii) వ్యక్తిగత అభిప్రాయాలకు అవకాశముంది.
   (iii) ద్రవ్యరూపంలో చెప్పడానికి వీలుకాని సమాచారాన్ని వదిలి పెడుతుంది.
   (iv) గతిశీల సంస్థ విలువలను మాత్రమే తెలుపుతుంది.

5. (a) నిర్వాక విధి.
   (b) చారిత్రక విధి.

6. ప్రతి వ్యవహారానికి రెండు అంశాలు ఉంటాయి –ప్రయోజనాన్ని పుచ్చుకొనే అంశం, ఇచ్చే అంశం. ఆవిధంగా ప్రతివ్యవహారానికి ఒకే సమయంలో, ఒకే మెత్తంతో రెండు ఖాతాలు – ప్రయోజనాన్ని ఇచ్చే ఖాతా ఒకటి, ప్రయోజనాన్ని పొందే ఖాతా ఇంకొకటి – ప్రభావితమవుతాయి. 'జంటపద్దు' అనే పద్ధతి వ్యవహారంలోని ఈ రెండు అంశాలను గుర్తించి రికార్డు చేస్తుంది.

7. రాబడిని (ఆదాయాన్ని), అది నగదు రూపంలో వసూలయినా, కాకున్నా దాన్ని ఆర్జించిన సంవత్సరంలో లెక్కలోకి తీసుకొన్నట్లయితే, అట్లాగే ఖర్చులను వాటిని నగదు రూపంలో చెల్లించినా, చెలించకపోయినా, అవి ఏసంవత్సరానికి సంబంధించిన ఖర్చులైతే ఆసంవత్సరం లెక్కలోకి తీసుకొన్నట్లయితే దానిని వ్యవహార కాలం ఆధారంగా లెక్కలు రాయడం (Accrual Basis of Accounting) అంటారు. దీన్ని వ్యాపార పద్ధతి (Mercantile System) అని కూడా అంటారు.

8. చారిత్రిక రికార్డు భావన ప్రకారం కాస్తవంగా జరిగిన వ్యవహారాలను అవి జరిగిన కాలక్రమంలో ఖాతా పుస్తకాలలో రాయడం జరుగుతుంది. అయితే చారిత్రక వ్యయభావన ప్రకారం వ్యాపార వ్యవహారాలను, వాటి విలువ ఎంతున్నప్పటికీ, వాటికైన వ్యయం (అంటే చెల్లించిన లేదా వసూలైన ధర) ఆధారంగా పుస్తకాలలో రికార్డుచేయడం జరుగుతుంది.

BRAOU

1.18 మాదిరి పరీక్ష ప్రశ్నలు

A. వ్యాస ప్రశ్నలు

1. బుక్‌కీపింగ్ అంటే ఏమిటి?
2. అకౌంటింగ్‌ను నిర్వచించండి?
3. గణక సమాచారాన్ని ఉపయోగించే వారెవరు?
4. అకౌంటింగ్ పరిమితులు లేవి?
5. బుక్-కీపింగ్, అకౌంటింగ్‌ల మధ్యగల వ్యత్యాసాన్ని తెలపండి?
6. అకౌంటింగ్ శాఖలేవి?
7. ఫైనాన్షియల్ అకౌంటింగ్ వల్ల లాభాలేమిటి?
8. వివిధ గణక పద్ధతులు లేమిటి?
9. గణకశాస్త్ర విధులు లేమిటి?
10. జరుపు పద్ధతి అంటే ఏమిటి ?
11. ఒంటి పద్ధతి అంటే ఏమిటి?
12. ద్వంద్వ రూప భావన అంటే ఏమిటో వివరించండి ?
13. అకౌంటింగ్ సమీకరణమంటే నీకేమర్థమయింది?
14. గతి శీల సంస్థభావన అంటే ఏమిటి?
15. ఆదాయ వ్యయాలను జతపరచాలనే భావన అంటే ఏమిటి?
16. చారిత్రిక రికార్డు భావనకు, చారిత్రిక వ్యయభావనలకు మధ్యగల వ్యత్యాసం తెలపండి?
17. వ్యవహారాంశాలు అంటే ఏమిటి? కొన్ని ఎంటిటీలను వివరించండి?
18. అకౌంటింగ్ ద్రవ్య కొలమానభావనను వివరించండి?

B. వ్యావహారిక ప్రశ్నలు

19. వ్యాపారంలో అకౌంటింగ్ ఆవశ్యకతను వివరించండి?
20. అకౌంటింగ్ అంటే ఏమిటి ? అకౌంటింగ్ వల్ల లాభాలు, దాని పరిమితులను వివరించండి?
21. గణక సమాచారంలో ఆసక్తిగల పార్టీ లేవి ? వారికి గణక సమాచార మెందుకు అవసరం?
22. వివిధ గణక పద్ధతులను ఉదాహరణ పూర్వకంగా వివరించండి?
23. గణక ప్రక్రియను వివరించండి?
24. అకౌంటింగ్ పాదూలను వివరించండి?
25. ఈ కింది వాటినిగురించి రాయండి?
    (i) ఆదాయవ్యయాలను జతపరచాలనే భావన
    (ii) రాబడి గుర్తింపు భావన
    (iii) మితవాదభావన
26. సాధారణంగా అంగీకరించిన గణక మాత్రలేవి?
27. వ్యవహారాంశ రికార్డుచేసే దశలో గుర్తుంచు కోవలసిన మాత్రలేవి?
28. ముగింపు లెక్కలు తయారు చేసేటప్పుడు గుర్తుంచు కోవలసిన మాత్రలేవి?
29. ప్రతివ్యవహారానికి రెండు అంశాలుంటాయి. ఈ వ్యాఖ్యను ఉదాహరణలతో వివరించండి.

BRAOU

1.19 ఏపార్సు చేసిన పుస్తకాలు

1.	శ్రీ యం. లింగమూర్తి రావు & శ్రీ యం.వి.యన్. ప్రసాద రావు	:	"వ్యాపార గణక శాస్త్రము" తెలుగు అకాడమి, హైదరాబాదు.
2.	R.L. Gupta and V.K. Gupta	:	"Principles and Practice of Accountancy". (Sultan Chand & Sons, New Delhi - 110 002.
3.	T.S. Grewal	:	"Introduction to Accountancy" (S. Chand & Co., New Delhi).
4.	VS. Patil & JS Korlahalli	:	"Principles and Practice of Accountancy". (C. Chand & Co. Delhi).
5.	S.N. Maheswari	:	"Advanced Accountancy" Volume one, (Vani Educational Books, New Delhi).

1.20 పదకోశం

1.	అకౌంటెన్సీ	:	ఇది వందదము కొలిచే శాస్త్రం. ఇందులో అకౌంటింగ్‌కు సంబంధించిన క్రమబద్ధమైన విజ్ఞానం ఉంటుంది.
2.	అకౌంటింగ్	:	వ్యాపార వ్యవహారాలను గుర్తించి, వర్గీకరించి, ద్రవ్యరూపంలో రాసి, సంగ్రహపరిచి, వ్యాఖ్యానించే ప్రక్రియేఅకౌంటింగ్.
3.	బుక్‌కీపింగ్	:	ద్రవ్యరూపంలో వ్యాపార వ్యవహారాలను క్రమపద్ధతిలో రాయటాన్ని బుక్ -కీపింగ్ లేదా లెక్కలు రాయటం అంటారు.
4.	కాస్ట్ అకౌంటింగ్	:	ఇది వస్తువులను ఉత్పత్తి చేయడానికి, లేదా సేవలు అందించడానికి అయిన వ్యయాల లెక్కలకు సంబంధించింది.
5.	ఫైనాన్షియల్ అకౌంటింగ్	:	ఇది ప్రధానంగా రికార్డులు రాయడం, ముగింపు లెక్కలు, ఇతర గణక నివేదికలు తయారు చేయడానికి సంబంధించింది.
6.	సమాచారం	:	సమాచారం అంటే సత్యాల సముదాయం (Aggregate of facts). విజ్ఞానంగా ప్రాసెస్ చేసిన దత్తాంశం.
7.	మేనేజ్‌మెంట్	:	రోజువారీ వ్యాపార కార్యకలాపాలను నిర్వహించే వ్యక్తి లేదా వ్యక్తులు.
8.	మేనేజ్‌మెంట్ అకౌంటింగ్	:	ఇది అకౌంటింగ్‌లో ఒక శాఖ, సంస్థ నిర్వహకులు తగిన నిర్ణయాలు, చర్యలు తీసుకోడానికి అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది.
9.	యజమాని	:	వ్యాపార సంస్థకు యజమాని, ఇతను వ్యాపారం లో తన నిధులను మూలధనంగా పెట్టుబడి పెట్టి నష్టభయాన్ని (risk) భరిస్తాడు.
10.	ఏక స్వామ్య సంస్థ	:	ఒకే వ్యక్తి యజమానిగా ఉండే వ్యాపార సంస్థ.
11.	గణక పద్ధతి	:	గణక పద్ధతి అంటే క్రమ బద్ధమైన ఖాతాలు, మొదలయిన ఆర్థిక రికార్డుల సమ్మేళనం. గణక సమాచారాన్ని అందించేందుకు హేతుబద్ధమైన సూత్రాల కనుగుణంగా దీన్ని నేర్పాటు చేస్తారు.

BRAOU

12.	జంటవద్దు వడ్డీ	ప్రతి వ్యవహారంలోను ఇచ్చేది పుచ్చుకొనేది, అవే రెండు. అంశాలుంటాయి. జంటవద్దు వడ్డీలో ఒక వ్యవహారానికి సంబంధించిన మొత్తాన్ని రెండుసార్లు – ఒకసారి డెబిట్ గాను, మళ్ళీ క్రెడిట్ గాను రాస్తారు.
13.	భాగస్వామ్యం	వ్యాపారం చేయడాని కంగీకరించి అమకొన్ని నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకొనే ఇద్దరు లేదా అంత కంటే ఎక్కువ మంది యజమానులుగా ఉన్న వ్యాపార సంస్థను భాగస్వామ్య సంస్థ అంటారు.
14.	ఒంటివద్దు వడ్డీ	జంట వద్దు వడ్డీ కాని దానిని ఒంటి వద్దు వడ్డీ అంటారు.
15.	ఆదాయం	సంపద నుంచి ఉద్భవించేది ఆదాయం. పెట్టుబడి పెట్టేందుకు గాని లేక సేవలు అందించేందుకు గాని సమాజాన లేదా సమూలు కావలసి ఉన్న మొత్తం.
16.	రాబడి	ఒక నియత కాలంలో అమ్మిన వరుకుల, అందించిన సేవల మొత్తం ధరను రాబడి అంటారు.
17.	సంపద	సంపద అంటే ఒక ఎంటిటికి ఉన్న ఆర్థిక నవరులు లేదా ఆస్తులు.

రచన, అనువాదం : ఆచార్య డి. ఓబుల్ రెడ్డి

BRAOU

భాగం – 2 : చిట్టా

విషయక్రమం

2.0 ఉద్దేశాలు
2.1 పరిచయం
2.2 ఖాతా
2.3 ఖాతాల వర్గీకరణ
2.4 జంట పద్ధు సూత్రాలు
2.5 డెబిట్, క్రెడిట్ సూత్రాలు
2.6 జంట పద్ధు సూత్రం – ఆధునిక వైఖరి
2.7 జంట పద్ధు విధానం వల్ల లాభాలు
2.8 చిట్టా
2.9 చిట్టా నమూనా
2.10 చిట్టాపద్దులు రాసేటప్పుడు అనుసరించే విధానం
2.11 చిట్టా పద్దులు రాసేటప్పుడు గమనించవలసిన కొన్ని ముఖ్యాంశాలు
2.12 సారాంశం
2.13 అనుబంధ ప్రశ్నలకు జవాబులు
2.14 మాదిరి పరీక్ష ప్రశ్నలు
2.15 పదకోశం.

2.0 ఉద్దేశాలు

ఖాతాల వర్గీకరణ, జంట పద్ధు సూత్రంతో పాటు డెబిట్, క్రెడిట్ సూత్రాలను వర్తింపజేస్తూ వ్యవహారాలను విశ్లేషించి, ఆ విశ్లేషణను చిట్టా పద్దుల రూపంలో రాసే విధానాన్ని విద్యార్థులకు తెలియజేయడం ఈ భాగం లక్ష్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- ఖాతాల వర్గీకరణ చేస్తారు
- జంట పద్ధు సూత్రాలను గుర్తిస్తారు
- డెబిట్, క్రెడిట్ సూత్రాలను వివరిస్తారు.
- డెబిట్, క్రెడిట్ సూత్రాలను వర్తింపజేస్తూ వ్యవహారాలను విశ్లేషించి చిట్టా పద్దుల రూపంలో రాయగలుగుతారు.

2.1 పరిచయం

భాగం 1లో వివిధ రకాల అకౌంటింగ్ భావనలను చర్చించాం. ఈ భాగంలో ఖాతాల వర్గీకరణ, డెబిట్ క్రెడిట్ సూత్రాలతో పాటు వ్యాపార వ్యవహారాలను రికార్డు చేసే పద్ధతిని కూడా చర్చించడం జరిగింది. వ్యాపార వ్యవహారాలను రెండు దశలలో రికార్డు చేస్తారు. మొదటగా "చిట్టా" (Journal) అనే పేరున్న పుస్తకంలో చిట్టా పద్దులను రాసి, ఆ తరవాత "ఆవర్జా" (Ledger) అనే పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుంది. ఈ భాగంలో మొదటి దశ అయిన చిట్టా పద్దులు రాయడం గురించి వివరంగా తెలుసుకుందాం.

BRAOU

2.2 ఖాతా

ఒక వ్యక్తికి గాని లేదా ఒక అంశానికి గాని సంబంధించిన వ్యవహారాల వివరాలను సంగ్రహంగా రాసేందుకు ఖాతాను ఏర్పాటు చేస్తారు. ఖాతాను, వీలుపుగా రెండు భాగాలుగా విభజిస్తారు. ఖాతా కింద చూపబడ్డ ఇంగ్లీషు అక్షరం. "T"ను పోలి ఉంటుంది.



ఎడమచేతి వైపు ఉన్న భాగాన్ని డెబిట్ వైపు (Debit side) అని, కుడిచేతి వైపు ఉన్న భాగాన్ని క్రెడిట్ వైపు (Credit side) అని వ్యవహరిస్తారు. ఖాతా పేరుకు వైపై పై భాగంలో డెబిట్‌కు సంగ్రహరూపంగా Dr. అని, కుడివైపు పై భాగంలో క్రెడిట్‌కు సంగ్రహరూపంగా Cr. అని రాయడం ద్వారా, ఖాతాను వెంటనే రెండు భాగాలను ప్రత్యేకంగా చూపిస్తారు. పై గీతకు పైన, మధ్యలో ఖాతా పేరును రాస్తారు. పేరు పక్కన 'ఖాతా' అని గాని లేదా 'A/c' అని గాని వేరుస్తారు.

2.3 ఖాతాల వర్గీకరణ

ఖాతాను వ్యక్తిగత ఖాతాలు (Personal Accounts) వ్యక్తిగతం కాని ఖాతాలు (Impersonal Accounts)అని విభజిస్తారు. వ్యక్తిగతం కాని ఖాతాలను మళ్ళీ వాస్తవిక ఖాతాలు (Real Accounts), నామ మాత్రపు ఖాతాలు (Nominal Accounts) అని విభజిస్తారు.

1. వ్యక్తిగత ఖాతాలు : వ్యక్తుల, సంస్థల, కల్పిత వ్యక్తుల పేరిట ఏర్పాటు చేసిన ఖాతాలను వ్యక్తిగత ఖాతాలు అంటారు. వ్యక్తుల సహజమైన వ్యక్తులు కాని లేదా న్యాయ దృష్ట్యా వ్యక్తులుగా పరిగణనపొందే వారు గాని ఇమిడి ఉండవచ్చు. వ్యక్తులతో జరిగిన వ్యవహారాలను ఈ ఖాతాలో రాస్తారు. ఒక్కొక్క వ్యక్తి పేరిట ప్రత్యేకంగా ఒక ఖాతాను తెరుస్తారు. ఉదా : క్రీ.గణేష్ ఖాతా, మోహన్ ఖాతా, శాంతాబాయి ఖాతా, సెంట్రల్ బ్యాంకు ఖాతా, ఢిల్లీ క్లాత్ అండ్ జనరల్ మెర్చంట్స్ లిమిటెడ్ ఖాతా, మొదలైనవి.

2. వాస్తవిక ఖాతాలు : ఆస్తులకు సంబంధించిన వ్యవహారాలను చూపే ఖాతాలను వాస్తవిక ఖాతాలు అంటారు. ప్రతి ఆస్తి అంశానికి విడిగా ఒక ఖాతాను ఏర్పాటు చేస్తారు. ఉదా : యంత్రాల ఖాతా (Machinery Account), ఫర్నిచర్ ఖాతా, నగదు ఖాతా (Cash Account), మొదలయినవి వాస్తవంగా ఉంటూ అభివృద్ధియైన విలువ ఉన్న ఆస్తి అంశాలను చూపే ఖాతాలు కాబట్టి వీటిని వాస్తవిక ఖాతాలు అంటారు. వ్యాపారంలో ఉన్న ఆస్తులకు వాస్తవిక ఖాతాలను తెరుస్తారు.

3. నామమాత్రపు ఖాతాలు : నామమాత్రపు ఖాతాలు, ఖర్చులు, నష్టాలు, ఆదాయాలను గురించిన వ్యవహారాలను రాసుకోవటానికి ఉపయోగిస్తారు. ప్రతి అంశానికి విడివిడిగా ఖాతాలను ఏర్పాటు చేస్తారు. ఉదా : జీతాల ఖాతా (Salaries Account), వేతనాల ఖాతా (Wages Account), వచ్చిన కమీషన్ ఖాతా (Commission Received Account) మొదలయినవి. ఈ ఖాతాలు ఆయా వ్యక్తుల, సంస్థల ఖాతాలు గాక ఇవి వాస్తవిక ఖాతాలు కావందువల్ల, కేవలం పేరుకు మాత్రమే ఖాతాలుగా పరిగణించడం వల్ల వీటిని నామమాత్రపు ఖాతాలు అంటారు.

BRAOU

ఖాతాలను కింద పేర్కొన్నట్లుగా కూడా వర్గీకరించవచ్చు.

1. పెట్టుబడి తరహా ఖాతాలు (Capital Type Accounts) : కొన్ని ఖాతాల (అవి వస్తువులు కాని లేదా చెల్లింపులు కాని అయి వుండవచ్చు) ప్రభావం (ప్రయోజనం) ఒక వ్యాపార కాలానికి మాత్రమే పరిమితం గాక, తరవాత వచ్చే కాలంలో కూడా (ఆ తరవాత సంవత్సరాలలో కూడా), ప్రభావాన్ని చూపుతున్నప్పుడు వాటిని పెట్టుబడి తరహా ఖాతాలు అంటారు. ఉదా : యంత్రాల ఖాతా, ఫర్నిచర్ ఖాతా, మూలధనం ఖాతా (Capital Account), అప్పుఖాతా (Loan Account) మొదలైనవి. వ్యక్తిగత , వాస్తవిక ఖాతాలుఈ తరహాకు చెందినవి. పెట్టుబడి తరహా ఖాతాలను ఆస్తుల ఖాతాలు (Assets Accounts), అప్పుల ఖాతాలు (Liabilities Accounts) గా కూడా వర్గీకరిస్తారు.

2. రాబడి తరహా ఖాతాలు (Revenue Type Accounts) : వస్తువు, చెల్లింపుల ప్రభావం ఒక వ్యాపార కాలానికి మాత్రమే పరిమితమై ఉన్నప్పుడు (అంటే ఏ సంవత్సరంలో సంభవించిందో ఆ సంవత్సరానికే పరిమితమైనప్పుడు) వాటిని రాబడి తరహా ఖాతాలు అంటారు. ఉదా: వచ్చిన కమీషన్ ఖాతా, వేతనాల ఖాతా మొదలైనవి. పైన చర్చించిన వాము మాత్రపు ఖాతాలన్నీ రాబడి తరహా ఖాతాలే. వీటిని ఆదాయపు ఖాతాలు (Incomes Accounts) ఖర్చుల ఖాతాలు (Expenses Accounts) గా వర్గీకరించవచ్చు.

పైన పేర్కొన్న రెండు రకాల వర్గీకరణలను ఒకటిగా కూర్చి కింది పటంలో చూపడం జరిగింది.



ఖాతాలకు మరికొన్ని ఉదాహరణలు :

వ్యక్తిగతఖాతాలు	వాస్తవిక ఖాతాలు	నామమాత్రపు ఖాతాలు
ఆరుణాఖాతా	భూమిఖాతా (Land A/c)	రవాణా ఖర్చుల ఖాతా (Carriage A/c)
ఆంధ్రాబ్యాంకు ఖాతా	భవనాల ఖాతా (Building A/c)	అద్దెఖాతా (Rent A/c)
యునైటెడ్ ఇండియా ఇన్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఖాతా	ఆఫీసు సామగ్రి ఖాతా (Office Equipment A/c)	వడ్డీ ఖాతా (Interest A/c)
వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీ లిమిటెడ్ ఖాతా	పెట్టుబడుల ఖాతా (Investment A/c)	ప్రయాణ ఖర్చుల ఖాతా (Travelling Expenses A/c)
* చెల్లించవలసిన జీతాలఖాతా (Oustanding Salaries A/c)	ఎడపనిముట్ల ఖాతా (LooseTools A/c)	వివిధ ఆదాయాల ఖాతా (Miscellaneous Income A/c)
* చెల్లించవలసిన కమీషన్ ఖాతా (Outstanding Commission A/c)	పేటెంట్ల ఖాతా	వ్యాపార ప్రకటన ఖర్చుల ఖాతా (Advertising A/c)
* ముందుగా చెల్లించిన బీమాఖాతా (Prepaid Insurance A/c)	గుడ్‌విల్ ఖాతా	బీమాఖాతా (Insurance A/c)
* ముందుగా వచ్చిన అద్దె ఖాతా (Rent Received in Advance A/c)		మరమ్మత్తుల ఖాతా (Repairs A/c)

* ఈ వాలుగు ఖాతాలను, వాటి పేరులో అవి వ్యక్తిగత ఖాతాలు అని సూచించేది ఏది లేనప్పటికీ, వ్యక్తిగత ఖాతాలుగా పరిగణిస్తారు. ఆ ఖాతాలు అనేక మంది వ్యక్తులకు ఇవ్వవలసిన లేదా అనేక మంది నుంచి వసూలు కావలసిన మొత్తాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

BRAOU

అవగాహన ప్రశ్నలు – 1

1. కింది వాటిని – వ్యక్తిగత ఖాతా, వాస్తవిక ఖాతా, నామ మాత్రపు ఖాతాల కింద వర్గీకరించండి.

a)	బాంకు	b)	లోను
c)	నగదు	d)	గుడ్‌విల్
e)	రవాణా	f)	తంతి, తపాలా
g)	సాంతవాడకాలు	h)	బాంకు ఓవర్ డ్రాఫ్ట్
i)	స్టాకు.		

2. కింది వాటిని ఏ ఖాతా (వ్యక్తిగత ఖాతా, వాస్తవిక ఖాతా, నామమాత్రపు ఖాతా)ం కింద వర్గీకరిస్తారు.

a)	వడ్డీ	b)	చెల్లించవలసిన వడ్డీ
c)	అద్దె	d)	చెల్లించవలసిన అద్దె
e)	జీతాలు	f)	చెల్లించవలసిన జీతాలు
g)	బీమా	h)	ముందుగా చెల్లించిన బీమా

2.4 జంటవద్దు సూత్రాలు

ఒక వ్యవహారంలో ద్రవ్యం గాని లేదా ద్రవ్య విలువ ఉన్న వస్తువు లేదా సేవలుగాని మార్పిడి చెందుతాయని పీరింతకు ముందే తెలుసుకొన్నారు. ప్రతి వ్యవహారంలోను మార్పిడి తప్పనిసరిగా ఇమిడి ఉన్నందువల్ల ఇందులో రెండు అంశాలు ఉన్నట్లు భావించవచ్చు (1) ప్రయోజనం ఇచ్చే అంశం (2) ప్రయోజనం పుచ్చుకునే అంశం. ఈ రెండు అంశాలు విడదీయడానికి వీలు లేకుండా కలిసే ఉంటాయి. కాబట్టి ఏటిలో ఒక దానిని వదిలిపెట్టి మరొక దానిని గురించి ఊహించలేము. ఒకరు పుచ్చుకొంటున్నారు అంటే ఎవరో ఒకరు ఇస్తున్నప్పుడే అది సంభవమవుతుంది గదా! ఉదా : పరుకులను నగదు పై అమ్మిన ఒక వ్యవహారం తీసుకొందాం. ఇందులో ప్రయోజనం పుచ్చుకొంటున్న అంశం నగదు (అమ్మకం దారుడి చేతిలోకి నగదు వస్తోంది కాబట్టి) ; ప్రయోజం ఇచ్చే అంశం పరుకులు (కొనుగోలు దారుడికి పరుకులు అందుతాయి కాబట్టి), నగదుకు ఆఫీసు ఫర్నిచర్ కొనుగోలు చేసిన వ్యవహారంలో ఫర్నిచర్ ప్రయోజనం పుచ్చుకొంటున్న అంశంగా (ఫర్నిచర్ వస్తున్నది), నగదును ప్రయోజనం ఇస్తున్న అంశంగా (నగదు చెల్లిస్తున్నాం కాబట్టి) గుర్తించాలి.

సాధారణంగా ఒక వ్యవహారం అంటే రెండు పార్టీలు ఉంటాయి. వ్యవహారం లోని ప్రయోజనం ఈ ఇద్దరి పార్టీల మధ్యా మార్పిడి చెందుతుంది. ఉదా : 'A' అనే వ్యక్తి 'B' అనే వ్యక్తికి పరుకులను నగదుకు అమ్మాడని అనుకొందాం. 'A' దృష్టితో చూసినప్పుడు పరుకుల ఖాతా, నగదు ఖాతాలు ప్రయోజనాలను ఇచ్చిపుచ్చుకుంటాయి. ఇదే వ్యవహారం అరువుపై జరిగినప్పుడు : నగదు తక్షణమే చెల్లించ నందువల్ల 'B' ఆ తరవాత కాలంలో ఆ మొత్తాన్ని చెల్లించవలసిన బాధ్యత ఉన్నందువల్ల ఈ వ్యవహారంలోని ప్రయోజనాన్ని 'B' ఖాతా పొందుతున్నట్లు భావించాలి. అంటే అరువు వ్యవహారం అయినట్లయితే 'B' వ్యక్తి గత ఖాతాను, నగదు వ్యవహారం అయినట్లయితే నగదు ఖాతాను ప్రయోజనం పొందుతున్న ఖాతాలుగా భావించాలి.

ప్రయోజనం పుచ్చుకోవటాన్ని, ప్రయోజనం ఇవ్వటాన్ని సూచించేందుకు వ్యాపార గణక శాస్త్రంలో డెబిట్ (Debit), క్రెడిట్ (Credit)' అనే పదాలను వాడతారు. డెబిట్ ప్రయోజనం పుచ్చుకొనే అంశాన్ని (Receiving aspect) సూచిస్తే, క్రెడిట్ ప్రయోజనం ఇచ్చే అంశాన్ని (Giving aspect) సూచిస్తుంది. వ్యాపార వ్యవహారాన్ని సంపూర్ణంగా నమోదు చేయడం అంటే ఈ రెండు అంశాలను తప్పనిసరిగా రాసుకోవడం అన్నమాట. ఇట్లా ప్రతి వ్యవహారానికి సంబంధించిన రెండు అంశాలను రాసి పెట్టుకొనే పద్ధతిని, జంటవద్దు విధానం అని వ్యవహరిస్తారు.

BRAOU

ప్రతి వ్యవహారానికి సంబంధించిన రెండు అంశాలను రాసుకోడానికి వ్యాపార పుస్తకాలలో రెండు ఖాతాలను తెరుస్తారు. ఒక ఖాతాలో డెబిట్ వైపున, మరొక ఖాతాలో క్రెడిట్ వైపున వ్యవహారం ప్రభావాన్ని నమోదు చేస్తారు. అంటే ప్రతి డెబిట్‌కు సరిపడే మొత్తానికి తప్పనిసరిగా క్రెడిట్ మొత్తం ఉంటుంది. ఇట్లా ప్రతి డెబిట్ మొత్తానికి సరిపడే క్రెడిట్ మొత్తం తప్పనిసరిగా ఉండటాన్నే జంటవర్ణ సూత్రం అని వ్యవహరిస్తారు.

వ్యాపార వ్యవహారాల జంట అంశాలను చూపే మరికొన్ని ఉదాహరణలు :

	జంట అంశాలు			
	ప్రయోజనం పుచ్చుకొంటున్న అంశం లేదా పుచ్చుకొనేవాడు	ప్రభావిత మయ్యే ఖాతా	ప్రయోజనం ఇస్తున్న అంశం లేదా ఇస్తున్నవాడు	ప్రభావిత మయ్యే ఖాతా
1. నగదు మీద కొన్న సరుకు రూ. 4,000	సరుకులు రూ.4,000	సరుకుల ఖాతా	నగదు రూ.4,000	నగదుఖాతా
2. మురళికి అరువు మీద అమ్మిన సరుకు రూ.2,500	మురళి రూ.2,500	మురళిఖాతా	సరుకులు రూ.2,500	సరుకుల ఖాతా
3. నగదుమీద కొన్న యంత్రం రూ. 20,000	యంత్రం రూ.20,000	యంత్రం ఖాతా	నగదు రూ.20,000	నగదుఖాతా
4. నగదు మీద పాతబ్రూమర్ అమ్మకం రూ.300	నగదు రూ.300	నగదు ఖాతా	బ్రూమర్ రూ.300	బ్రూమర్ ఖాతా
5. ఇచ్చిన వేతనాలు రూ. 2,000	కార్మికుల సేవలు రూ.2,000	వేతనాల ఖాతా	నగదు రూ.2,000	నగదుఖాతా
6. మురళి దగ్గర నుంచి వచ్చిన నగదు రూ.1,500	నగదు రూ.1,500	నగదు ఖాతా	మురళి రూ.1,500	మురళి ఖాతా
7. గణేశ్‌కు ఇచ్చిన నగదు రూ. 2,500	గణేశ్ రూ.2,500	గణేశ్ ఖాతా	నగదు రూ.2,500	నగదుఖాతా
8. మూలధనం ఎక్కువ చేయడానికి తెచ్చిన నగదు రూ.5,000	నగదు రూ.5,000	నగదు ఖాతా	యజమాని రూ.5,000	మూలధనం ఖాతా
9. కమీషన్‌గా వచ్చిన నగదు రూ. 500	నగదు రూ.500	నగదు ఖాతా	అందించినసేవలు కమీషన్ ఖాతా రూ.500	
10. రాజుకు వాము చేసిన సరుకు సరుకు రూ.200	రాజు రూ.200	రాజుఖాతా	సరుకులు రూ.200	సరుకుల ఖాతా

2.5 డెబిట్, క్రెడిట్ సూత్రాలు

వ్యాపారంలోని ప్రతి వ్యవహారం రెండు ఖాతాలను ప్రభావితం చేస్తుందని, ప్రతి వ్యవహారాన్ని పూర్తిగా రాసి ఉంచుకోవాలంటే ఒక ఖాతాను డెబిట్ చేయాలని మరొక ఖాతాను క్రెడిట్ చేయాలని పైన వివరించడం జరిగింది. ఏ ఖాతాను డెబిట్ చేయాలో, ఏ ఖాతాను క్రెడిట్ చేయాలో నిర్ణయించడానికి వ్యవహారం వల్ల ప్రభావితమైన ఖాతాల తరహాలను ముందుగా నిర్ణయించవలసి ఉంటుంది. అంటే ఆయా ఖాతాలు వ్యక్తిగత ఖాతాలో, వాస్తవిక ఖాతాలో లేదా

BRAOU

నామమాత్రపు ఖాతాలో చెల్లించి, కింద పేర్కొన్న వాటిలో డెబిట్, క్రెడిట్ మాత్రం ప్రకారం డెబిట్ చేయవలసిన ఖాతాను, క్రెడిట్ చేయవలసిన ఖాతాను విశ్లేషణ చేయాలి.

1. వ్యక్తిగత ఖాతాలు :

పుచ్చుకొనే వాని ఖాతాకు డెబిట్ చేయాలి.
(Debit the Receiver)
ఇచ్చేవాని ఖాతాకు క్రెడిట్ చేయాలి.
(Credit the Giver)

పై మాత్రం ప్రకారం వ్యాపారం నుంచి ప్రయోజనం పుచ్చుకొంటున్న వాని ఖాతాను డెబిట్ చేయాలి. వ్యాపారానికి ప్రయోజనం ఇస్తున్న వాని ఖాతాను క్రెడిట్ చేయాలి. ఉదాహరణకు ఒక వ్యవహారాన్ని తీసుకొందాం గణేశ్‌కు నగదు చెల్లింపు రూ.2,500 ఈ వ్యవహారంలో గణేశ్ ఖాతా (ఒక వ్యక్తిగత ఖాతా), నగదు ఖాతా (ఒక వాస్తవిక ఖాతా) ప్రభావితమవుతున్నాయి. వ్యాపారం నుంచి గణేశ్ ప్రయోజనాన్ని పొందుతున్నాడు. (నగదు రూ.2,500) అందువల్ల, పుచ్చుకొనే వాని ఖాతాకు డెబిట్ చేయాలి. అనే మాత్రాన్నమసరించి గణేశ్ ఖాతాను డెబిట్ చేయాలి. రెండో మాత్రం ప్రకారం నగదు ఖాతాను క్రెడిట్ చేయాలి.

మరో వ్యవహారాన్ని పరిశీలిద్దాం. మురళి నుంచి వచ్చిన నగదు రూ.1,500. ఈ వ్యవహారం వల్ల ప్రభావితమైన రెండు ఖాతాలు : నగదు ఖాతా (వాస్తవిక ఖాతా) మురళి ఖాతా (వ్యక్తిగత ఖాతా), వ్యాపారానికి మురళి ప్రయోజనాన్ని ఇస్తున్నాడు. (నగదు రూ. 1,500) కాబట్టి ఇచ్చేవాని ఖాతాకు క్రెడిట్ చేయాలి అనే మాత్రాన్ని మసరించి అతని ఖాతాను క్రెడిట్ చేయాలి. రెండో మాత్రాన్నమసరించి నగదు ఖాతాను డెబిట్ చేయాలి.

2. వాస్తవిక ఖాతాలు :

వచ్చిన ఆస్తికి డెబిట్ చేయాలి
(Debit What Comes in)
పోయిన ఆస్తికి క్రెడిట్ చేయాలి.
(Credit What Goes Out)

పై మాత్రాన్నమసరించి ఏదయినా ఆస్తి వ్యాపారంలోకి వస్తున్నట్లయితే ఆ ఆస్తి ఖాతాను డెబిట్ చేయాలి. వ్యాపారం నుంచి ఏదయినా ఆస్తి బయటకు పోతున్నట్లయితే ఆ ఆస్తి ఖాతాను క్రెడిట్ చేయాలి. ఉదా: యంత్రాల నగదు కొనుగోలు రూ.20,000 ఈ వ్యవహారంలో యంత్రాల ఖాతా, నగదు ఖాతా ప్రభావిత మవుతున్నాయి. ఈ రెండు వాస్తవిక ఖాతాలే. ఈ వ్యవహారంలో యంత్రాలు వ్యాపారంలోకి వస్తున్నందు వల్ల యంత్రాల ఖాతాను డెబిట్ చేయాలి. (వచ్చిన ఆస్తికి డెబిట్ చేయాలి). వ్యాపారం నుంచి నగదు పోతున్నందు వల్ల నగదు ఖాతాను క్రెడిట్ చేయాలి. (పోయిన ఆస్తికి క్రెడిట్ చేయాలి.)

3. నామ మాత్రపు ఖాతాలు :

వ్యయాలకు, నష్టాలకు డెబిట్ చేయాలి.
(Debit Expenses and Losses)
ఆదాయాలకు, లాభాలకు క్రెడిట్ చేయాలి.
(Credit Incomes and Gains)

ఏదైనా వ్యయం జరిగినప్పుడుగాని, నష్టం సంభవించినప్పుడుగాని ఆ అంశం ఖాతాకు డెబిట్ చేయాలి. ఏదైనా ఆదాయం సంపాదించినప్పుడు గాని, లాభం పొందినప్పుడు గాని ఆ అంశపు ఖాతాకు క్రెడిట్ చేయాలి.

ఉదాహరణలు :- (1) చెల్లించిన జీతాలు రూ. 3,000 ఈ వ్యవహారంలో ప్రభావితమైన ఖాతాలు : జీతాల ఖాతా (నామ మాత్రపు ఖాతా), నగదు ఖాతా (వాస్తవిక ఖాతా). జీతాలు వ్యయాన్ని సూచిస్తాయి కాబట్టి జీతాల ఖాతాను డెబిట్ చేయాలి. (వ్యయాలకు, నష్టాలకు డెబిట్ చేయాలి.) నగదు పోతున్నందు వల్ల నగదు ఖాతాను క్రెడిట్ చేయాలి. (పోయిన ఆస్తికి క్రెడిట్ చేయాలి).

(2) వచ్చిన కమీషన్ రూ.500
ఈ వ్యవహారంలో ప్రభావితమైన రెండు ఖాతాలు : నగదు ఖాతా (వాస్తవిక ఖాతా) కమీషన్ ఖాతా (నామమాత్రపు ఖాతా) వచ్చిన కమీషన్ ఆదాయాన్ని సూచిస్తుంది కాబట్టి కమీషన్ ఖాతాను క్రెడిట్ చేయాలి. (ఆదాయాలకు, లాభాలకు క్రెడిట్ చేయాలి). నగదు వస్తుంది కాబట్టి నగదు ఖాతాను డెబిట్ చేయాలి. (వచ్చిన ఆస్తికి డెబిట్ చేయాలి).

BRAOU

మరికొన్ని వ్యవహారాలను కింద వివరించడమైంది

వ్యవహారం	ప్రభావితమైన ఖాతాలు	ఖాతాల తరహా	సూత్రం	డెబిట్ చేయవలసినఖాతా	క్రెడిట్ చేయవలసినఖాతా	కారణాలు
1. రాము దగ్గర అరువుమీద కొన్న సరుకు రూ.5000	i.సరుకుల ఖాతా ii.రాము ఖాతా	వాస్తవిక వ్యక్తిగత	వచ్చిన ఆస్తికి డెబిట్‌చేయాలి ఇచ్చేవానిఖాతాకు క్రెడిట్‌చేయాలి	సరుకులఖాతా ---	--- రాము ఖాతా	సరుకులు వస్తున్నాయి రాము ప్రయోజనాన్ని ఇచ్చాడు
2. నగదుమీద కొన్న సరుకు రూ.3,000	i.సరుకుల ఖాతా ii.నగదు ఖాతా	వాస్తవిక వాస్తవిక	వచ్చిన ఆస్తికి డెబిట్‌చేయాలి పోయిన ఆస్తికి క్రెడిట్‌చేయాలి	సరుకులఖాతా ---	--- నగదు ఖాతా	సరుకులు వస్తున్నాయి నగదు పోతుంది
3. గోపాల్‌కు అరువుమీద అమ్మిన సరుకు రూ.2,500	i.గోపాల్ ఖాతా ii.సరుకులఖాతా	వ్యక్తిగత వాస్తవిక	పుచ్చుకొనే వానిఖాతాకు డెబిట్ చేయాలి పోయిన ఆస్తికి క్రెడిట్‌చేయాలి	గోపాల్ ఖాతా ---	--- సరుకులఖాతా	గోపాల్ ప్రయోజనాన్ని పొందుతున్నాడు సరుకులు పోతున్నాయి
4. నగదు మీద అమ్మిన సరుకు రూ.1,000	i. నగదు ఖాతా ii.సరుకులఖాతా	వాస్తవిక వాస్తవిక	వచ్చిన ఆస్తికి డెబిట్ చేయాలి పోయిన ఆస్తికి క్రెడిట్ చేయాలి	నగదు ఖాతా ---	--- సరుకుల ఖాతా	నగదు వస్తుంది సరుకులు పోతున్నాయి
5. A అండ్ కంపెనీ దగ్గర అరువుమీద కొన్న యంత్రం రూ.50,000	i.యంత్రంఖాతా ii.A & Co.ఖాతా	వాస్తవిక వ్యక్తిగత	వచ్చిన ఆస్తికి డెబిట్ చేయాలి ఇచ్చేవాని ఖాతాకుక్రెడిట్‌చేయాలి	యంత్రం ఖాతా ---	--- A&Co.ఖాతా	యంత్రాలు వస్తున్నాయి A & Co. ప్రయోజనాన్ని ఇస్తుంది
6. రాముకు నామ చేసిన సరుకు రూ. 300	i. రాము ఖాతా ii. సరుకులఖాతా	వ్యక్తిగత వాస్తవిక	పుచ్చుకొనేవాని ఖాతాకు డెబిట్ చేయాలి పోయిన ఆస్తికి క్రెడిట్ చేయాలి	రాము ఖాతా ---	--- సరుకుల ఖాతా	రాము ప్రయోజనాన్ని పొందుతున్నాడు సరుకులు పోతున్నాయి
7. గోపాల్ దగ్గర నుంచి నామ పచ్చిన సరుకు రూ.100	i.సరుకుల ఖాతా ii. గోపాల్‌ఖాతా	వాస్తవిక వ్యక్తిగత	వచ్చిన ఆస్తికి డెబిట్ చేయాలి ఇచ్చేవాని ఖాతాకు క్రెడిట్ చేయాలి	సరుకులఖాతా ---	--- గోపాల్ ఖాతా	సరుకులు వస్తున్నాయి గోపాల్ ప్రయోజనాన్ని ఇస్తున్నాడు
8. స్టేషనరీ ఖర్చులురూ.100	i స్టేషనరీఖాతా ii. నగదు ఖాతా	నామమాత్రపు వాస్తవిక	వ్యయాలకు డెబిట్ చేయాలి పోయిన ఆస్తికి క్రెడిట్‌చేయాలి	స్టేషనరీ ఖాతా ---	--- నగదు ఖాతా	స్టేషనరీ ఖర్చు అంశం నగదు పోతుంది
9. అద్దెకోసం ఇచ్చింది రూ. 600	i. అద్దెఖాతా ii. నగదు ఖాతా	నామమాత్రపు వాస్తవిక	వ్యయాలకు డెబిట్‌చేయాలి పోయిన ఆస్తికి క్రెడిట్ చేయాలి	అద్దెఖాతా ---	--- నగదు ఖాతా	అద్దె ఖర్చు అంశం నగదుపోతుంది
10.పెట్టుబడులమీద వచ్చినవడ్డీ రూ.500	i.నగదు ఖాతా ii. వడ్డీ ఖాతా	వాస్తవిక నామమాత్రపు	వచ్చిన ఆస్తికి డెబిట్ చేయాలి ఆదాయాలకు క్రెడిట్ చేయాలి	నగదు ఖాతా --	--- వడ్డీఖాతా	నగదు వస్తుంది వడ్డీ ఆదాయపు అంశం

BRAOU

2.6 జంటవద్దు సూత్రం – ఆధునిక వైఖరి

వ్యవహారాలను రాసి పెట్టుకొంటున్నప్పుడు, ప్రతి వ్యవహారంలోని రెండు అంశాలను, అంటే పుచ్చుకొన్న ప్రయోజనాన్ని, ఇస్తున్న ప్రయోజనాన్ని సమోదు చేసుకోవడం జరుగుతుందని గమనించారు. ఉదాహరణకు రూ.25,000 మూలధనంగా 'A' అనే వ్యక్తి వ్యాపారాన్ని ప్రారంభించా డనుకొందాం. ఈ వ్యవహారాన్ని వ్యాపారం దృష్ట్యా లెక్కలోకి రాస్తాం. దీనికి కింద చూపిన రెండు ప్రభావాలు ఉంటాయి.

(1) వ్యాపారంలోకి ఒక ఆస్తి రూ. 25,000 నగదు వస్తోంది.

(2) వ్యాపారంలోని ఆస్తిపై సొంతదారుడి హక్కు (యజమాని ఈక్విటీ (Equity) లేదా మూలధనం) ఏర్పడుతుంది.

పైన చూపిన విధంగా వ్యాపారంలోకి ఒక ఆస్తి వచ్చినప్పుడు దానికి సరిపడే మొత్తానికి ఎవరో ఒకరికి హక్కు ఏర్పడుతుంది. దీన్నే ఒక సమీకరణం ద్వారా చూపించవచ్చు.

ఆస్తులు = ఈక్విటీలు

Assets = Equities

దీన్ని వ్యాపారగణక సమీకరణం లేదా ఆస్తి అప్పుల పట్టి సమీకరణం అని అంటారు.

ఆస్తులు = ఈక్విటీలు అని సమీకరణ రూపంలో పేర్కొనడం వల్ల ఆస్తులలో ఏదయినా మార్పు (పెరగడం లేదా తరగడం) సంభవించినప్పుడు ఆ మార్పుకు సమానమైన మార్పు ఈక్విటీలలో కూడా ఏర్పడుతుందని గమనించాలి.

సాధారణంగా, వ్యాపార నిర్వహణకు సొంతదారుడే గాక ఇతరులు కూడా నిధులను సమకూరుస్తారు. ఇతరుల హక్కులను ఋణదాతల ఈక్విటీ (Creditors Equities) లేదా అప్పులు (Liabilities) అని వ్యవహరిస్తారు. అంటే మొత్తం ఈక్విటీలలో (Total Equities) యజమాని ఈక్విటీ (Owners Equity), ఋణదాతల ఈక్విటీ (Creditors or out siders equities) కలిసి ఉన్నట్లు పరిగణించాలి. పై విషయాన్ని చూపేందుకు సమీకరణాన్ని ఇట్లాకూడా రాయవచ్చు:

ఆస్తులు = మూలధనం + అప్పులు

Assets = Capital + Liabilities

పై సమీకరణాన్ని, యజమాని ఈక్విటీని చూపే విధంగా, కింద చూపిన విధంగా కూడా రాయవచ్చు.

ఆస్తులు – అప్పులు = మూలధనం

Assets–Liabilities = Capital

వ్యాపార గణక సమీకరణాన్ని ఆస్తి అప్పుల పట్టి (Balance Sheet) అనే నివేదిక రూపంలో కూడా చూపించవచ్చు.

---------- తేదీన ని॥ ఆస్తి అప్పుల పట్టి

మూలధనం, అప్పులు		ఆస్తులు	
	రూ.		రూ.

ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి, ఆదాయాలు లేదా లాభాలు యజమాని ఈక్విటీని పెంచుతాయి. వ్యయాలు లేదా నష్టాలు యజమాని ఈక్విటీని తగ్గిస్తాయి.

ఉదాహరణపూర్వకంగా కింద ఇచ్చిన వ్యవహారాల సహాయంతో గణక శాస్త్ర సమీకరణాన్ని చర్చిద్దాం.

(1) 'A' రూ.25,000 లు మూలధనంగా తన వ్యాపారాన్ని ప్రారంభిస్తాడు. ఈ వ్యవహారం వల్ల వ్యాపారానికి నగదు రూపంలో రూ.25,000 ల విలువయిన ఆస్తి వచ్చింది. ఈ మొత్తానికి సరితూగేలా యజమాని హక్కు, మూలధనం రూపంలో ఏర్పడుతుంది. గణక శాస్త్ర సమీకరణం ఇట్లా ఉంటుంది.

ఆస్తులు	=	మూలధనం	+	అప్పులు
రూ. 25,000	=	రూ. 25,000	+	0

(2) యంత్రాల నగదు కొనుగోలు రూ. 10,000. ఈ వ్యవహారం ప్రభావం ఏమంటే, నగదు రూ.10,000ల మేరకు తగ్గడం ఆ మొత్తానికి సరిపడేలా మరో ఆస్తి, యంత్రాలు, వ్యాపారంలోకి రావడం జరిగింది. ఈ వ్యవహారం వల్ల మూలధనంలో మార్పు ఏమీ లేదు.

BRAOU

గణకశాస్త్ర సమీకరణం కింద చూపిన విధంగా కనిపిస్తుంది.

	ఆస్తులు			= మూలధనం + అప్పులు		
	నగదు	+ యంత్రం				
పాత సమీకరణం	25,000	+ 0		= 25,000	+	0
కొత్త వ్యవహారం	(-) 10,000	+ 10,000		= –		–
కొత్త సమీకరణం	15,000	+ 10,000		= 25,000	+	0

(3) సురేష్ దగ్గర అరువు మీద కొన్న సరుకు రూ.7,000. ఈ వ్యవహారం వల్ల వ్యాపారానికి రూ.7,000లు విలువగల కొత్త ఆస్తి, సరుకులు, ఏర్పడ్డాయి. ఈ మొత్తం, సరుకులను అందించిన సురేష్‌కు చెల్లించవలసిన బాధ్యత వ్యాపారంపై ఉంది. ఈ వ్యవహారం వల్ల పరిస్థితి కింద చూపినట్లు ఉంటుంది.

	ఆస్తులు				= మూలధనం + అప్పులు		
	నగదు	+ యంత్రం	+ సరుకులు				
పాత సమీకరణం	15,000	+ 10,000	+ 0	=	25,000	+ 0	
కొత్త వ్యవహారం	0	+ 0	+ 7,000	=	0	7,000	
కొత్త సమీకరణం	15,000	+ 10,000	+ 7,000	=	25,000	+ 7,000	

4) జీతాల చెల్లింపు రూ.2,000. ఈ వ్యవహారం వల్ల రూ.2,000 మేరకు నగదు నిల్వ తగ్గుతుంది. ఏ ఆస్తి ఏర్పడనందువల్ల రూ.2,000 మేరకు మూలధనం తగ్గుతుంది. గణక శాస్త్ర సమీకరణం ఇట్లా ఉంటుంది.

	ఆస్తులు				= మూలధనం + అప్పులు	
	నగదు	+ యంత్రం	+ సరుకులు			
పాత సమీకరణం	15,000	+ 10,000	+ 7,000	=	25,000	+ 7,000
కొత్త వ్యవహారం	(-) 2,000	+ 0	+ 0	=	(-) 2,000	+ 0
కొత్త సమీకరణం	13,000	+ 10,000	+ 7,000	=	23,000	+ 7,000

సమీకరణంలో ఏదయినా ఒక అంశం ఏదయినా మార్పుకు లోనైనప్పుడు, అదే మొత్తానికి మరేదైనా అంశం లోపని సరిగా అదే సమయంలో మార్పుకు లోనవుతుంది. అంటే ప్రతి వ్యవహారంలో ఇమిడి ఉన్న రెండు ప్రభావాలు, గణకశాస్త్ర సమీకరణాన్ని, ఆస్తులు = మూలధనం + అప్పులను, అవ్వి సందర్భాలలోను సరితూగేట్లు చేస్తాయి. పైన చూపించిన సమీకరణం ఆస్తి అప్పుల పట్టీగా చూపించినప్పుడు ఇట్లా ఉంటుంది.

---------- తేదీన గల ఆస్తి అప్పుల పట్టీ

మూలధనం, అప్పులు		ఆస్తులు	
	రూ.		రూ.
మూలధనం	23,000	నగదు	13,000
ఋణదాత (సురేష్)	7,000	యంత్రం	10,000
		సరుకులు	7,000
	30,000		30,000

BRAOU

ఉదాహరణ – 1 : కింద ఇచ్చిన వ్యవహారాలకు గణకశాస్త్ర సమీకరణాలను చూపిస్తూ ఆఖరి సమీకరణాన్ని ఆస్తి అప్పుల పట్టీ రూపంలో చూపండి.

1. రూ. 60,000 ల నగదుతో ఆదిత్య వ్యాపారం ప్రారంభించాడు.
2. రూ. 10,000 ల సరుకులు అరువు మీద కొన్నాడు.
3. రూ. 2,000 ల సరుకులు నగదుకు అమ్మాడు (కొన్న ధర రూ.1,600)
4. రూ. 500 లు ఇంటి అద్దె
5. రూ. 5,000 ల ఫర్నిచర్ అరువు మీద కొన్నాడు.
6. రూ. 3,000 ల సరుకులు నగదుకు కొన్నాడు.
7. రూ. 5,000 ల సరుకులు అరువు మీద అమ్మాడు (కొన్న ధర రూ.4,000)
8. రూ. 2,000 లు చెల్లించవలసిన జీతాలు.
9. రూ. 500 లు రావలసిన ఆదాయం.

జవాబు

వ్యవహారం	ఆస్తులు	=	మూలధనం	+	అప్పులు
1. ఆదిత్య రూ.60,000ల నగదుతో వ్యాపారం ప్రారంభించాడు.	రూ. 60,000	=	రూ. 60,000	+	రూ. 0
2. రూ. 10,000ల సరుకులు అరువుమీద కొన్నాడు	10,000	=	0	+	10,000
కొత్త సమీకరణం	70,000	=	60,000	+	10,000
3. రూ. 1,600 విలువ చేసే సరుకులు రూ. 2,000 నగదుకు అమ్మాడు	(–) 1,600 + 2,000	=	+ 400	+	0
కొత్త సమీకరణం	70,400	=	60,400	+	10,000
4. రూ. 500లు ఇంటి అద్దె	(–) 500	=	(–) 500	+	0
కొత్త సమీకరణం	69,900	=	59,900	+	10,000
5. రూ. 5,000ల ఫర్నిచర్ అరువుమీద కొన్నాడు	(+) 5,000	=	0	+	5,000
కొత్త సమీకరణం	74,900	=	59,900	+	15,000
6. రూ. 3,000 ల సరుకులు నగదుకుకొన్నాడు	(+) 3,000 (–) 3,000	=	+ 0	+	0
కొత్త సమీకరణం	74,900	=	59,900	+	15,000
7. రూ. 4,000ల విలువజేసే సరుకులు రూ. 5,000 లకు అరువుమీద అమ్మాడు	(–) 4,000 (+) 5,000	=	1,000	+	0
కొత్త సమీకరణం	75,900	=	60,900	+	15,000

BRAOU

8.	చెల్లించవలసిన జీతాలు రూ.2,000	0	= (–)2,000	+	2,000
	కొత్త సమీకరణం	75,900	= 58,900	+	17,000
9.	రావలసిన ఆదాయం రూ.500	(+) 500	= 500	+	0
	కొత్త సమీకరణం	76,400	= 59,400	+	17,000

..... తేదీనగల ఆస్తి అప్పుల పట్టీ

మూలధనం + అప్పులు		ఆస్తులు	
	రూ.		రూ.
మూలధనం	59,400	ఫర్నిచర్	5,000
ఋణదాతలు	17,000	సరుకులు	7,400
		ఋణగ్రస్తులు	5,500
		నగదు	58,500
	76,400		76,400

అవగాహన ప్రశ్నలు – 2

(i) 'డెబిట్' గాని 'క్రెడిట్' గాని ఉపయోగిస్తూ కింది ఖాళీలను పూరించండి.

a) యంత్రంలో పెరుగుదలకు ---------- చేయాలి.
b) యంత్రంలో తరుగుదలకు ---------- చేయాలి.
c) చెల్లించిన జీతాల ఖాతాలో పెరుగుదలకు ---------- చేయాలి.

(ii) కింది ఖాళీలను సరయిన పదంతో పూరించండి.

a) ఖర్చుల వల్ల మూలధనం ఖాతా ----------
b) రాబడి వల్ల మూలధనం ఖాతా ----------

(iii) కింద ఇచ్చిన ఏకారణం వల్ల ఆస్తులు, యజమాని ఈక్విటీ (మూలధనం) రెండూ పెరుగుతాయి.

a) అరువుకు కొనుగోలు చేసిన యంత్రం.
b) యజమాని సొంత వాడకాలు.
c) విలీపు ఉంచిన ఆర్జనలు.

(iv) నగదుకు యంత్రం కొనుగోలు చేయడం వల్ల ----------
a) ఆస్తుల మొత్తం తగ్గుతుంది.
b) ఆస్తుల మొత్తం పెరుగుతుంది.
c) ఆస్తుల మొత్తంలో మార్పు ఉండదు.

BRAOU

2.7 జంటపద్దు విధానం వల్ల లాభాలు

వ్యాపార గణక శాస్త్రానికి జంటపద్దు విధానం ద్వారా కింద పేర్కొన్న లాభాలు సమకూరుతాయి.

1. అన్ని వ్యాపార వ్యవహారాలకు సరైన, సమగ్రమైన సమ్మతమైన రికార్డు లభ్యమవుతుంది.
2. వ్యాపారంలోని ఆస్తులు, అప్పులు, వ్యయాలు, నష్టాలు, ఆదాయాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమవుతుంది.
3. అంకణా తయారుచేయటం వల్ల గణకాగ్ర లెక్క పుస్తకాల అంక గణిత ఖచ్చితత్వం తెలియవస్తుంది.
4. ఏదైనా ఒక కాలానికి, వ్యాపార నికర ఫలితం, అంటే సంపాదించిన లాభం లేదా పొందిన నష్టం కనుక్కోవటం సాధ్యమవుతుంది.
5. వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక పరమైన స్థితిగతుల వివరాలు తెలుస్తాయి.
6. యాజమాన్యానికి సరైన నిర్ణయాలు తీసుకోవడంలో తోడ్పడుతుంది.
7. వ్యాపారం ప్రస్తుత సంవత్సరంలో సాధించిన ప్రగతిని, గత సంవత్సరాలలో సాధించిన దానితో సరిపోల్చడానికి ఉపయోగపడుతుంది.

2.8 చిట్టా

చిట్టా అంటే రోజువారీ లెక్క రాసుకునే పుస్తకం. చిట్టాలో వ్యాపార వ్యవహారాలను అవి జరుగుతున్న క్రమంలో రాస్తారు. దీనిని 'మూలపత్ర పుస్తకం' (Book of prime or original entry), అనడానికి కారణం, వ్యవహారాలను మొట్టమొదటగా, మరే పుస్తకంలోను రాయడానికంటే ముందుగా, రాయడమే. ఈ చిట్టా అనే పుస్తకంలో వ్యవహారాలను రాయడాన్ని 'చిట్టా పద్దులు రాయడమని' చిట్టాలో రాసిన వివిధ పద్దులను 'చిట్టాపద్దులు' అని వ్యవహరిస్తారు.

2.9 చిట్టా నమూనా

చిట్టా ఆకృతి కింద చూపిన విధంగా ఉంటుంది.

తేదీ (Date) (1)	వివరాలు (Particulars) (2)	ఆవర్జాపుట సంఖ్య (Ledger folio) (3)	డెబిట్ మొత్తం (Debit Amount) (4)		క్రెడిట్ మొత్తం (Credit Amount) (5)	
			రూ. Rs.	పై P.	రూ. Rs.	పై P.

చిట్టాలోని వరుసలకు వివరణ కింద ఇవ్వడమైంది :
వరుస (1) వ్యవహారం జరిగిన తేదీని ఈ వరుసలో రాస్తారు. వరుసలో ముందుగా పై భాగాన సంవత్సరాన్ని రాస్తారు. సంవత్సరం కింద నెల పేరును, ఆ తరవాత వ్యవహారం జరిగిన తేదీని రాస్తారు.

ఉదా	1989	సంవత్సరం
	జూలై, 1	నెల, తేదీ

BRAOU

వరస (2) : వ్యవహారం వల్ల ప్రభావితమైన రెండు ఖాతాలను పేర్కొనడానికి ఈ వరసను ఉపయోగిస్తారు. రెండో వరసకు ఎడమవైపున ఉన్న నిలువు గీతకు (తేదీ రాసిన వరస) దగ్గరగా డెబిట్ చేస్తున్న ఖాతా పేరు రాస్తారు. అదే పంక్తిలో వరసకు చివరగా అంటే మూడో వరసకు దగ్గరగా, ఖాతా పేరుకు ఎదురుగా 'Dr.' అని రాస్తారు. రెండో పంక్తిలో కొద్దిగా స్థలాన్ని వదలిపెట్టి, 'To' అనే పదాన్ని చేర్చి, క్రెడిట్ పొందుతున్న ఖాతా పేరు పేర్కొంటారు. (ఆధునిక కాలంలో 'Dr.', 'To' అనే పదాల వాడకం క్రమ క్రమంగా మానేస్తున్నారు; తరవాతి పంక్తిలో వ్యవహార స్వభావాన్ని గురించి సంగ్రహ వివరణ ఇస్తారు. దీన్నే 'క్లుప్త వివరణ' (Narration) అని అంటారు. క్లుప్త వివరణను వివరాల కోసం ఉద్దేశించిన రెండో వరసలోనే రాయాలి. అవసరమయితే మరో పంక్తికి పొడిగించవచ్చు కానీ పక్కనున్న వరసలోకి మాత్రం పొడిగించకూడదు. క్లుప్త వివరణమును కుండలీకరణం చేయాలి. అంటే క్లుప్త వివరణకు మొదట, చివర బ్రాకెట్ గర్తులను ఉంచుతారు. క్లుప్త వివరణ రాసిన తరవాత వ్యవహారాలను వేరువేరుగా చేసి చూపేందుకు ఒక గీతను మొత్తం రెండో వరసను ఆక్రమించేలా గీస్తారు.

ఉదా :

1	2	3	4	5
డెబిట్ చేయవలసిన ఖాతా క్రెడిట్ చేయవలసిన ఖాతా క్లుప్త వివరణ	ఫర్నిచర్ ఖాతా Dr. To నగదు ఖాతా (ఫర్నిచర్ కొనుగోలు)		రూ.	రూ.

వరస (3) : ఈ వరసలో ఆవర్జాలో నమోదు చేయనున్న ఖాతా ఉన్న పుట సంఖ్యను పేర్కొంటారు. అవర్జా పుట సంఖ్యను సంగ్రహంగా 'ఆ.పు.సం' అని వ్యవహరిస్తారు.

వరస (4), (5) : ఈ వరసలలో ఆయా ఖాతాలకు డెబిట్ చేయవలసిన లేదా క్రెడిట్ చేయవలసిన మొత్తాలను పేర్కొంటారు.

2.10 చిట్టా పద్దులు రాసేప్పుడు అనుసరించే విధానము

1. వ్యవహారాన్ని వ్యాపార దృష్టితో జాగ్రత్తగా చదివి వ్యవహారం వల్ల ప్రభావితమవుతున్న రెండు ఖాతాలను నిర్ణయించాలి.
2. ఆట్లా నిర్ణయించిన ఆ రెండు ఖాతాలను ఏ వర్గానికి చెందినవో నిర్ణయించాలి. అంటే ఆ ఖాతాలో ఏది వ్యక్తిగత ఖాతా, ఏది వాస్తవిక ఖాతా, ఏది నామ మాత్రపు ఖాతా అవుతుందో గమనించాలి.
3. ఆయా వర్గాలకు పాటించవలసిన డెబిట్, క్రెడిట్ సూత్రాలను గమనంలో ఉంచుకొంటూ ఏ ఖాతాను డెబిట్ చేయాలో, ఏ ఖాతాను క్రెడిట్ చేయాలో నిర్ణయించాలి.

ఉదాహరణ 2

నగదు కొనుగోళ్ళకు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలు :

కింద ఇచ్చిన వ్యవహారాలను చిట్టాలో రాయండి.

	రూ.
1. నగదు మీద కొన్న సరుకు	4,000
2. నగదు మీద అమ్మిన సరుకు	800
3. హరి నుంచి నగదు మీద కొన్న సరుకు	2,500
4. కృష్ణకు నగదు మీద అమ్మిన సరుకు	1,200

BRAOU

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు		ఆ.పు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	1. సరుకుల ఖాతా	Dr.		4,000	
	To నగదు ఖాతా				4,000
	(నగదు మీద సరుకు కొనుగోలు)				
	2. నగదు ఖాతా	Dr.		800	
	To అమ్మకాల ఖాతా				800
	(నగదు మీద సరుకు అమ్మకం)				
	3. సరుకుల ఖాతా	Dr.		2,500	
	To నగదు ఖాతా				2,500
	(నగదు మీద సరుకుల కొనుగోలు)				
	4. నగదు ఖాతా	Dr.		1,200	
	To సరుకుల ఖాతా				1,200
	(నగదు మీద సరుకు అమ్మకం)				

ఉదాహరణ 3 : నగదుకు ఆస్తుల కొనుగోళ్ళు అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలు :

కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టా పద్దులు రాయండి.

1. రూ. 25,000 లకు యంత్రం కొనుగోలు చేసారు.
2. పాత టైపు రైటర్ రూ. 250 కి అమ్మారు.
3. రమేష్ & కంపెనీ దగ్గర నగదుకు కొనుగోలు చేసిన ఫర్నిచరు రూ.15,000.

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు		ఆ.పు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	1. యంత్రం ఖాతా	Dr.		25,000	
	To నగదు ఖాతా				25,000
	(యంత్రం కొనుగోలు)				
	2. నగదు ఖాతా	Dr.		250	
	To టైపురైటర్ ఖాతా				250
	(నగదుకు పాత టైపురైటర్ అమ్మకం)				
	3. ఫర్నిచర్ ఖాతా	Dr.		15,000	
	To నగదు ఖాతా				15,000
	(ఫర్నిచర్ కొనుగోలు కోసం ఇచ్చిన నగదు)				

B.R.A.O.U.

ఉదాహరణ 4 : అరువు వ్యవహారాలు :

కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టా పద్దులు రాయండి.

1. ఆనంద్‌కు అరువు మీద అమ్మిన సరుకు — రూ. 6,000
2. రావు & కంపెనీ నుంచి ఫర్నిచర్ కొనుగోలు — రూ. 4,000
3. గోపీ & కంపెనీ నుంచి అరువు మీద కొన్న ఫర్నిచర్ — రూ. 5,000
4. రామన్ వద్ద అరువు మీద కొన్న సరుకు — రూ. 3,000

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు		ఎ.పు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	1. ఆనంద్ ఖాతా To సరుకుల ఖాతా (అరువు మీద అమ్మకాలు)	Dr.		6,000	6,000
	2. ఫర్నిచర్ ఖాతా To రావు & కంపెనీ ఖాతా (అరువు మీద ఫర్నిచర్ కొనుగోలు)	Dr.		4,000	4,000
	3. ఫర్నిచర్ ఖాతా To గోపీ & కంపెనీ ఖాతా (అరువు మీద ఫర్నిచర్ కొనుగోలు)	Dr.		5,000	5,000
	4. సరుకుల ఖాతా To రామన్ ఖాతా (అరువు మీద సరుకు కొనుగోలు)	Dr.		3,000	3,000

ఉదాహరణ 5 : నగదు వసూళ్ళకు, చెల్లింపులకు సంబంధించిన వ్యవహారాలు :

కింద ఇచ్చిన వ్యవహారాలను చిట్టాలో రాయండి.

1. ఆనంద్ దగ్గరనుంచి వచ్చిన నగదు రూ. 3,000
2. రామన్‌కు బాకీ తీర్మానం నిమిత్తం పంపిన నగదు రూ. 2,000
3. హీరాలాల్ నుంచి తీసుకున్న అప్పు రూ. 10,000

చిట్టా

తేదీ	వివరాలు		ఎ.పు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	1. నగదు ఖాతా To ఆనంద్ ఖాతా (వచ్చిన నగదు)	Dr.		3,000	3,000
	2. రామన్ ఖాతా To నగదు ఖాతా (రామన్‌కు పంపిన నగదు)	Dr.		2,000	2,000
	3. నగదు ఖాతా To హీరాలాల్ అప్పు ఖాతా (హీరాలాల్ నుంచి తీసుకొన్న అప్పు)	Dr.		10,000	10,000

RRAOU

ఉదాహరణ 6 : సరుకుల వాపసుకు సంబంధించిన వ్యవహారాలు :
కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టాపద్దులు రాయండి.
1. ఆనంద్ దగ్గర నుంచి వచ్చిన సరుకుల వాపసు రూ. 150.
2. బాగుండని కారణాన, రామ్‌కు వాపసు చేసిన సరుకు రూ. 200

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు		ఆ.పు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	1. సరుకుల ఖాతా To ఆనంద్ ఖాతా (అమ్మకాలు వాపసు వచ్చినందుకు)	Dr.		150	150
	2. రామ్ ఖాతా To సరుకుల ఖాతా (సరుకు వాపసు చేసినందుకు)	Dr.		200	200

ఉదాహరణ 7 : ఆదాయాల సమీకృకు, వ్యయాల చెల్లింపుకు సంబంధించిన వ్యవహారాలు :
కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టా పద్దులు రాయండి.
1. చెల్లించిన జీతాలు రూ. 5,000
2. ఇంటి యజమాని రామన్‌కు అద్దె చెల్లించింది. రూ. 500
3. పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీ రూ. 400
4. మోహన్ ఇచ్చిన కమీషన్ రూ. 600

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు		ఆ.పు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	1. జీతాల ఖాతా To నగదు ఖాతా (జీతాలు ఇచ్చినందుకు)	Dr.		5,000	5,000
	2. అద్దె ఖాతా To నగదు ఖాతా (అద్దె ఇచ్చినందుకు)	Dr.		500	500
	3. నగదు ఖాతా To వడ్డీ ఖాతా (పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీ)	Dr.		400	400
	4. నగదు ఖాతా To కమీషన్ ఖాతా (వచ్చిన కమీషన్)	Dr.		600	600

BRAOU

ఉదాహరణ 8 : యజమానితో వ్యవహారాలు :

కింద ఇచ్చిన వ్యవహారాలను చిట్టాలో రాయండి.

1. రూ. 40,000 లతో వి.కె.ఆయ్యర్ వ్యాపారం ప్రారంభించాడు.
2. సొంత వాడకానికి తీసుకొన్న నగదు — రూ. 500
3. అదనపు మూలధనంగా తీసుకవచ్చిన నగదు — రూ. 5,000
4. సొంత వాడకానికి తీసుకొన్న సరుకులు — రూ. 400

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు	ఆ.పు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	1. నగదు ఖాతా Dr.		40,000	
	To మూలధనం ఖాతా			40,000
	(మూలధనంగా తెచ్చిన నగదు)			
	2. సొంతవాడకాల ఖాతా Dr.		500	
	To నగదు ఖాతా			500
	(సొంతవాడకానికి తీసుకొన్న నగదు)			
	3. నగదు ఖాతా Dr.		5,000	
	To మూలధనం ఖాతా			5,000
	(అదనపు మూలధనం తీసుకువచ్చినందుకు)			
	4. సొంతవాడకాల ఖాతా Dr.		400	
	To సరుకుల ఖాతా			400
	(సొంతవాడకానికి తీసుకొన్న సరుకులు)			

2.11 చిట్టా పద్దులు రాసేటప్పుడు గమనించవలసిన కొన్ని ముఖ్యాంశాలు

చిట్టాపద్దులు రాసే సమయంలో కొంద పేర్కొన్న విషయాలను ప్రత్యేకంగా గమనించాలి.

1. అరువు వ్యవహారాల్లో నగదు పరిష్కారం తక్షణమే జరగకుండా వాయిదా వేయడం జరుగుతుంది. అందువల్ల ఏ వ్యక్తితో వ్యవహారం జరుపుతున్నామో ఆ వ్యక్తి ఒక ఋణగ్రస్తుడు (Debtor) కాని లేదా ఋణదాత (Creditor) కాని అవుతాడు. ఈ కారణంగా అరువు వ్యవహారాలలో వ్యక్తిగత ఖాతా ద్వారా వ్యవహారాన్ని రాస్తామని గుర్తుంచుకోండి. నగదు వ్యవహారాల విషయంలో, వ్యవహారంతో సంబందమున్న ఇరుపక్షాలకు తరవాత పూర్తి చేయాల్సిన బాధ్యత అంటూ ఏమీ మిగలదు. ఈ కారణంగా నగదు వ్యవహారాలు రాసేటప్పుడు ఏ వ్యక్తితో వ్యవహారం జరుపుతున్నామో ఆ వ్యక్తిగత ఖాతాతో ప్రమేయం లేకుండానే వ్యవహారాన్ని రాసుకొంటాము.

ఇదే విధంగా వ్యయాల చెల్లింపులు ఆదాయాలు వసూళ్ళకు సంబంధించిన వ్యవహారాలను రాసుకొంటున్నపుడు కూడా, ఆ వ్యక్తిగత ఖాతాలతో కాక ఆ వ్యయ ఖాతాలోనో, ఆ ఆదాయ ఖాతాలోనో ప్రమేయం ఉంటుంది. ఎందుకంటే ఈ సందర్భాలలో ఆ వ్యక్తితో ఋణగ్రస్తుడిగా గాని లేదా ఋణదాతగా కాని సంబంధము ఏర్పడదు.

వ్యవహారాలను లెక్కి రాసుకొంటున్నప్పుడు వ్యక్తిగత ఖాతాలను పరిగణనలోకి తీసుకొని కొన్న ఉదాహరణలు కింద ఇవ్వడమైంది.

BRAOU

(i)	హరి నుంచి నగదుపై సరకుల కొనుగోలు	రూ.	2,500
(ii)	కృష్ణకు నగదుపై సరకుల అమ్మకం	రూ.	1,200
(iii)	ఇంటి యజమాని రాఘవన్‌కు చెల్లించిన అద్దె	రూ.	500
(iv)	మెహతా నుంచి వచ్చిన కమీషన్	రూ.	600

2. ఒక వ్యాపారంలో వ్యక్తి పేరు పేర్కొని, నగదు అన్న పదం కనబడనప్పుడు దాన్ని అరువు వ్యవహారంగా పరిగణించాలి. ఉదా: రావు & కంపెనీ నుంచి ఫర్నిచరు కొనుగోలు రూ. 4,000. ఒక వ్యవహారంలో నగదు అన్న పదం లేనప్పటికి వ్యక్తిగత ఖాతా ప్రస్తావన లేని పక్షంలో వ్యవహారాన్ని నగదు వ్యవహారంగానే పరిగణించాలి. ఉదా: యంత్రాల కొనుగోలు రూ. 25,000.

3. అప్పులు తీసుకొన్న, లేదా అప్పులు ఇచ్చిన వ్యవహారాల సందర్భంలో ఆ వ్యక్తిగత ఖాతాకు 'అప్పు' అనే పదాన్ని జతపరచవలసి ఉంటుంది. ఉదా: హీరాలాల్ అప్పు ఖాతా.

4. పైన చూపించిన ఉదాహరణలలో సరుకులకు సంబంధించిన వ్యవహారాలను రాసుకొంటున్నప్పుడు, (అంటే కొనుగోలు, అమ్మకాలు సరుకుల వాపసుకు సంబంధించినవి), 'సరకుల ఖాతా' అని వాడటం జరిగింది. వాడుకలో ఉన్న గణకశాస్త్రంలో సరుకుల ఖాతా బదులు కింద పేర్కొన్న దానిని నాలుగు విభాగాలను వాడుతుంటారు.

(i)	కొనుగోళ్ళ ఖాతా (Purchases Account)	సరుకుల నగదు, అరువు కొనుగోళ్ళ వ్యవహారాలను రాసుకొనేందుకు.
(ii)	అమ్మకాల ఖాతా (Sales Account)	సరకుల నగదు, అరువు అమ్మకాల వ్యవహారాలను రాసుకొనేందుకు.
(iii)	కొనుగోలు వాపసుల ఖాతా లేదా పంపిన వాపసుల ఖాతా (Purchases Returns Account or Returns Outwards Account)	సరకులు ఇచ్చిన వారికి సరుకులు వాపసు పంపిన వ్యవహారాలను రాసుకొనేందుకు
(iv)	అమ్మకాల వాపసుల ఖాతా లేదా వచ్చిన వాపసుల ఖాతా (Sales Returns Account or Returns Inwards Account)	ఖాతాదారులు సరకులు వాపసు పంపిన వ్యవహారాలను రాసుకొనేందుకు

5. అద్దె, కమీషన్ లాంటి కొన్ని అంశాలకు సంబంధించి చెల్లింపులు (వ్యయమైనప్పుడు) వసూళ్ళు (ఆదాయమైనప్పుడు) రెండూ జరుగవచ్చు. అట్లాంటి సందర్భాలలో చెల్లింపులను రాసుకొనేందుకు ఒక ఖాతాను, వసూళ్ళను రాసుకొనేందుకు మరొక ఖాతాను విడివిడిగా ఏర్పాటు చేస్తారు. ఉదా: ఇచ్చిన కమీషన్ ఖాతా, వచ్చిన కమీషన్ ఖాతా. ఇట్లాగాకుండా కేవలం ఒక ఖాతాను మాత్రమే వాడదాం అనుకొన్నప్పుడు ఆ ఖాతాను చెల్లింపులు జరిగినప్పుడు డెబిట్ చేసి, వసూళ్ళు వచ్చినప్పుడు క్రెడిట్ చేస్తారు.

చిట్టాలో వివిధ రకాల వ్యాపార వ్యవహారాలను రాసుకొనే పద్ధతిని మనం నేర్చుకొన్నాం. ఇప్పుడు మనం కొన్ని వివిధ రకాల వ్యవహారాలు ఒకేచోట గల లెక్కలను చేద్దాం.

ఉదాహరణ 9: 1989 జనవరి 1వ తేదీన రామారావు తన వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఆ నెలకు సంబంధించి కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టాపద్దులు రాయండి.

1989

			రూ.
జనవరి	1. వ్యాపారంలోకి తెచ్చిన మూలధనం	-------	30,000
"	2. చాంద్ & కంపెనీ దగ్గర నుంచి కొన్న సరకులు	-------	7,500
"	3. నగదు అమ్మకాలు	-------	1,000
"	4. ఫర్నిచర్ కొనగా ఇచ్చిన నగదు	-------	1,500
"	6 గోపాల్ కంపెనీ నుంచి కొన్న సరకులు	-------	5,000

BRAOU

"	7. గోపాల్ కంపెనీకి వాపసు చేసిన సరకు	150
"	10. వ్యాపార ప్రకటన ఖర్చులకు ఇచ్చింది	400
"	14. నగదు అమ్మకాలు	800
"	17. వెంకట్‌కు అమ్మిన సరకు	1,000
"	18. వెంకట్ దగ్గర నుంచి వచ్చిన వాపసు సరుకు	75
"	23. చాంద్ & కంపెనీకి బాకీ తీర్మానం నిమిత్తం పంపిన నగదు	3,000
"	24. ఆఫీసు ఖర్చులకు ఇచ్చింది	50
"	27. వెంకట్ దగ్గర నుంచి వచ్చిన నగదు	500
"	31. ఇచ్చిన జీతాలు	800
"	31. సొంత వాడకానికి తీసుకొన్న నగదు	600

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు	అ.పు. సం.	డెబిట్	క్రెడిట్
			రూ.	రూ.
1989 జనవరి	1. నగదు ఖాతా Dr		30,000	
	To మూలధనం ఖాతా			30,000
	(మూలధనంగా తెచ్చిన నగదు)			
" 2.	కొనుగోలు ఖాతా Dr		7,500	
	To చాంద్ & కంపెనీ ఖాతా			7,500
	(అరువు మీద సరుకు కొనుగోలు)			
" 3.	నగదు ఖాతా Dr		1,000	
	To అమ్మకాల ఖాతా			1,000
	(నగదు మీద సరకు అమ్మకం)			
" 4.	ఫర్నిచర్ ఖాతా Dr		1,500	
	To నగదు ఖాతా			1,500
	(ఫర్నిచర్ కోసం ఇచ్చిన నగదు)			
" 6.	కొనుగోలు ఖాతా Dr		5,000	
	To గోపాల్ & కంపెనీ ఖాతా			5,000
	(అరువు మీద సరుకు కొనుగోలు)			
" 7.	గోపాల్ & కంపెనీ ఖాతా Dr		150	
	To కొనుగోలు వాపసు ఖాతా			150
	(సరకు వాపసు చేసినందుకు)			
" 10.	వ్యాపార ప్రకటన ఖర్చుల ఖాతా Dr		400	
	To నగదు ఖాతా			400
	(ప్రకటన ఖర్చులు చెల్లించినందుకు)			
" 14	నగదు ఖాతా Dr		800	
	To అమ్మకాల ఖాతా			800
	(నగదు మీద సరుకు అమ్మకం)			

BRAOU

" 17	వెంకట్ ఖాతా Dr To అమ్మకాల ఖాతా (అరువు మీద వరుకు అమ్మకాలు)		1,000	1,000
" 18	అమ్మకాల వాపసు ఖాతా Dr To వెంకట్ ఖాతా (అమ్మకాల వాపసు వచ్చినందుకు)		75	75
" 23	చాంద్ & కంపెనీ ఖాతా Dr To నగదు ఖాతా (చాంద్ & కంపెనీకి చేసిన నగదు)		3,000	3,000
" 24	ఆఫీసు ఖర్చుల ఖాతా Dr To నగదు ఖాతా (ఆఫీసు ఖర్చులకు ఇచ్చింది)		50	50
" 27	నగదు ఖాతా Dr To వెంకట్ ఖాతా (వచ్చిన నగదు)		500	500
" 31	వేతనాల ఖాతా Dr To నగదు ఖాతా (వేతనాలు ఇచ్చినందుకు)		800	800
" 31	సొంత వాడకాల ఖాతా Dr To నగదు ఖాతా (సొంత వాడకానికి తీసుకొన్న నగదు)		600	600

ఉదాహరణ : 10

కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టాపద్దులు రాయండి.

1989

			రూ.
మార్చి	1.	'A'కు నగదు మీద అమ్మిన వరుకు	450
"	2.	'B' వద్ద కొన్న వరుకు	2,500
"	2.	కూలీ వాళ్ళకు చెల్లించినందుకు	75
"	3.	సొంత వాడకానికి అమ్మకం	50
"	4.	మున్సిపల్ పన్నుల ఖర్చులు	250
"	5.	యంత్రం మరమ్మతు ఖర్చులు	200
"	6.	వచ్చిన కమీషన్	400

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు		ఆ.పు. పేం.	డెబిట్	క్రెడిట్
1989				రూ.	రూ.
మార్చి	1. నగదు ఖాతా To అమ్మకాల ఖాతా (నగదు మీద వరుకు అమ్మకం)	Dr		400	450

BRAOU

" 2.	కొనుగోలు ఖాతా Dr To 'B' ఖాతా (అరువు మీద పరుకు కొనుగోలు)		2,500	2,500
" 2.	కూలీ ఖర్చుల ఖాతా Dr To నగదు ఖాతా (కూలీ ఖర్చులు చెల్లించినందుకు)		75	75
" 3.	నగదు ఖాతా Dr To చిల్లర ఆదాయం ఖాతా (పాత వార్తాపత్రికలు అమ్మగా వచ్చిన ఆదాయం)		50	50
" 4.	మున్సిపల్ పన్నుల ఖాతా Dr To నగదు ఖాతా (మున్సిపల్ పన్నులు చెల్లించినందుకు)		250	250
" 5.	మరమ్మతుల ఖాతా Dr నగదు ఖాతా (యంత్రాల మరమ్మతులకు చెల్లించి నందు వల్ల)		200	200
" 6.	నగదు ఖాతా Dr To కమీషన్ ఖాతా (కమీషన్ వచ్చినందున)		400	400

2.12 సారాంశం

ఖాతాను, ముఖ్యంగా వ్యక్తి గత ఖాతాలు, వాస్తవిక ఖాతాలు, నామమాత్రపు ఖాతాలు అని విభజిస్తారు. ప్రతి వ్యవహారంలోను రెండు అంశాలు ఇమిడి ఉంటాయి. అవి i) ప్రయోజనాన్ని ఇచ్చే అంశం (ii) ప్రయోజనాన్ని పుచ్చుకొనే అంశం. వ్యవహారంలోని ఈ రెండు అంశాలను ఖాతా పుస్తకాలలో రికార్డు చేయడాన్నే జంట పద్దు సూత్రం, అని అంటారు.

ఈ మూడు రకాల ఖాతాలకు డెబిట్, క్రెడిట్ సూత్రాలు వేరువేరుగా ఉన్నాయి. (i) వ్యక్తి గత ఖాతాలకు సూత్రం "పుచ్చుకొనే వాని ఖాతాకు డెబిట్ చేయాలి ఇచ్చే వాని ఖాతాకు క్రెడిట్ చేయాలి". (ii) వాస్తవిక ఖాతాల సూత్రంప్రకారంగా "సంస్థలోకి వచ్చే ఆస్తికి డెబిట్ చేయాలి, సంస్థలో నుంచి పోయే ఆస్తికి క్రెడిట్ చేయాలి" (iii) నామ మాత్రపు ఖాతాల సూత్రం ప్రకారంగా "వ్యయాలకు నష్టాలకు డెబిట్ చేయాలి, ఆదాయాలకు లాభాలకు క్రెడిట్ చేయాలి".

వ్యవహారాల ప్రభావాన్ని జంటపద్దు సూత్రాన్ని గణిత శాస్త్ర సమీకరణం ద్వారా కూడా అధ్యయనం చేయవచ్చు. జంటపద్దు విధానం వ్యాపార లెక్కలను శాస్త్రీయంగా లెక్క రాసుకొనే పద్ధతి అయినందువల్ల దీనికి కొన్ని స్పష్టమైన లాభాలు ఉన్నాయి.

రోజు వారీ లెక్క రాసుకొనే పుస్తకాన్ని 'చిట్టా' (Journal) అంటారు. మొట్టమొదటగా ఈ పుస్తకంలోనే వ్యవహారాలను రాయడం జరుగుతుంది కాబట్టి దీన్ని "తొలిపద్దు పుస్తకం" (Book of prime entry) అని కూడా అంటారు. వ్యవహారం లోని రెండు అంశాలను (ప్రయోజనాన్ని పుచ్చుకొనే అంశం, ప్రయోజనాన్ని ఇచ్చే అంశం) విశ్లేషణ చేసి చిట్టా పద్దు రూపంలో ఈ పుస్తకంలో రాస్తారు. చిట్టా అనే పుస్తకంలో వ్యవహారాలను రాయడాన్ని 'చిట్టా

BRAOU

పద్దులు రాయడం అని, చిట్టాలో రాసిన వివిధ పద్దులను "చిట్టా పద్దులు" అని వ్యవహరిస్తారు. చిట్టా పద్దులను రాయడంలో, ముఖ్యంగా, మూడు దశలు ఇమిడి ఉన్నాయి. అవి (i) వ్యవహారాన్ని వ్యాపార దృష్టితో జాగ్రత్తగా చదివి వ్యవహారం వల్ల ప్రభావిత మవు తున్న రెండు ఖాతాలను నిర్ణయించాలి (ii) అట్లా నిర్ణయించిన ఆ రెండు ఖాతాలను ఏవర్గానికి చెందినవో నిర్ణయించాలి. అంటే ఆ ఖాతాలో ఏది వ్యక్తిగత ఖాతా, ఏది వాస్తవిక ఖాతా, ఏది నామమాత్రపు ఖాతా అవుతోందో గమనించాలి. (iii) అయా వర్గాలకు పాటించ వలసిన డెబిట్, క్రెడిట్ సూత్రాలను గమనంలో ఉంచుకొంటూ ఏ ఖాతాను డెబిట్ చేయాలో, ఏ ఖాతాను క్రెడిట్ చేయాలో నిర్ణయించాలి.

2.13 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i) వ్యక్తిగత ఖాతా – a, b, g, h
   వాస్తవిక ఖాతా – c, d, i,
   నామమాత్రపు ఖాతా – e, f,
   (ii) వ్యక్తిగత ఖాతా – b, d, f, h,
   నామమాత్రపు ఖాతా – a, c, e, g
   వాస్తవిక ఖాతా – – –

2. (i) (a) డెబిట్, (b) క్రెడిట్, (c) డెబిట్
   (ii) (a) తగ్గుతుంది (b) పెరుగుతుంది
   (iii) (c) మిలిపి ఉంచిన ఆర్థవలు
   (iv) (c) అమ్మకం మొత్తం లో మార్పు ఉండదు.

2.14 మాదిరి పరిక్షా ప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు :

1. అకౌంట్ అంటే ఏమిటి?
2. ఖాతా నమూనాను ఇవ్వండి ?
3. వివిధ రకాల ఖాతాలను తెలపండి ?
4. జంటపద్దు విధానం వల్ల లాభాలేమిటి ?
5. 'చిట్టా పద్దులు రాయడం' అంటే ఏమిటి ?
6. చిట్టా నమూనాను ఇవ్వండి ?
7. క్లుప్త వివరణ అంటే ఏమిటి ?
8. చిట్టా పద్దులు రాసేటప్పుడు అనుసరించే విధానాన్ని తెలియ జేయండి ?

B) వ్యాస రూప ప్రశ్నలు :

9. జంట పద్దు సూత్రం అంటే ఏమిటి ? ఉదాహరణంతో వివరించండి ?
10. డెబిట్, క్రెడిట్ సూత్రాలను తెలిపి, వాటిని ఉదాహరణలతో వివరించండి ?
11. జంటపద్దు సూత్రానికి ఆధునిక వైఖరి ఏమిటి ? ఉదాహరణలతో వివరించండి ?
12. చిట్టా పద్దులు రాసేటప్పుడు నీవు గమనించ వలసిన ముఖ్యంశాలు ఏవి ?

BRAOU

2. 15 పదకోశం

1. అకౌంట్ : ఒక వ్యక్తికి గాని, వస్తువుకుగాని లేదా మరేదైనా అంశానికి సంబంధించిన అన్ని వ్యవహారాలను సారాంశ రూపంలో రికార్డు చేసి ఉంచుకొనే చోటు.

2. పెట్టు బడి తరహా ఖాతాలు : సమాళ్ళ వెల్లింపులకు సంబంధించిన ఖాతాలు. అయా అంశాలు సంబంధించిన సంవత్సరంలోనే గాక తదుపరి సంవత్సరం కాలంలో కూడా వాటి ప్రయోజనాన్ని అందిస్తున్నప్పుడు వాటిని పెట్టుబడితరహా ఖాతాలు అంటారు.

3. క్రెడిట్ : వ్యవహారంలో ప్రయోజనాన్ని ఇస్తున్న అంశాన్ని సూచిస్తుంది.

4. ఋణదాత : క్రెడిట్ ఇస్తూ చూపుతున్న ఖాతా ఉన్న వ్యక్తి. వ్యాపారం ఈ వ్యక్తికి డబ్బు బాకీ ఉన్నట్లు భావిస్తారు.

5. డెబిట్ : ఒక వ్యవహారంలో ప్రయోజనం పుచ్చుకొనే అంశాన్ని సూచిస్తుంది.

6. ఋణగ్రస్తుడు : డెబిట్ ఇస్తూ చూపుతున్న ఖాతా ఉన్న వ్యక్తి. ఈ వ్యక్తి వ్యాపారానికి డబ్బు బాకీఉన్నట్లు పరిగణిస్తారు.

7. బంబవద్దు సూత్రం : ఒక వ్యవహారంలోని రెండు అంశాలను, - అంటే ప్రయోజనం పుచ్చుకొంటున్న అంశం (డెబిట్) ప్రయోజనం ఇస్తున్న అంశం (క్రెడిట్) అనే రెండు అంశాలను తప్పకుండా లెక్కలో రాసుకోవాలని తెలియ జెప్పే సూత్రం.

8. నామ మాత్రపు ఖాతాలు : వ్యయాలు, నష్టాలు, ఆదాయాలు, లాభాలకు సంబంధించిన ఖాతాలు.

9. వ్యక్తిగత ఖాతాలు : వ్యక్తులు, సంస్థలకు సంబంధించిన ఖాతాలు.

10. వాస్తవిక ఖాతాలు : ఆస్తుల అంశాలకు సంబంధించిన ఖాతాలు.

11. రాబడి తరహా ఖాతాలు : సమాళ్ళ వెల్లింపులకు సంబంధించిన ఖాతాలు. అయా అంశాలు సంబంధించిన సంవత్సర కాలంలోనే వాటి ప్రయోజనాన్ని సంపూర్ణంగా అందిస్తున్నప్పుడు రాబడి తరహా ఖాతాలు అంటారు.

12. వడ్డు : చిట్టాలో రాసిన అంశం.

13. పుట సంఖ్య : చిట్టాలోగాని, ఆస్తుల్లోగాని, లేదా మరేదైనా పుస్తకంలోని పేజీని సూచిస్తుంది.

14. చిట్టా : రోజువారీ వ్యవహారాలను మొట్ట మొదటగా రాసి ఉంచుకొనే తొలిపద్దు పుస్తకం.

15. చిట్టాపద్దులు రాయడం : చిట్టాలో వ్యవహారాలను రాయడాన్ని చిట్టా పద్దులు రాయడమంటారు.

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : ఆచార్య వి.విశ్వనాధం

BRAOU

భాగం – 3 : ఆవర్జా

విషయ క్రమం

3. 0 ఉద్దేశాలు
3. 1 పరిచయం
3. 2 ఆవర్జా
3. 3 ఆవర్జా ఖాతా నమూనా
3. 4 ఖాతాను విల్వ తేల్చడం
3. 5 ఆవర్జా ఖాతాల వివరణ
3. 6 అంకెలు
3. 7 సారాంశం
3. 8 అనుబంధ ప్రశ్నలకు జవాబులు
3. 9 మాదిరి పరీక్ష ప్రశ్నలు
3. 10 ఏర్పాటు చేసిన పుస్తకాలు
3. 11 పదకోశం

3.0 ఉద్దేశాలు

చిట్టాలో రాసిన చిట్టాపద్దుల ఆధారంగా ఆవర్జాలో నమోదులు చేసే విధానం, నమోదు చేసిన వివిధ వ్యవహారాలను విల్వ తేల్చడంల గురించి ఈ భాగంలో తెలుసుకుంటారు.

ఈ భాగం అధ్యయనం చేసిన తరువాత మీరు :

- చిట్టాపద్దులను ఆవర్జాలో నమోదు చేస్తారు.
- ఖాతాను విల్వ తేల్చ గలుగుతారు.

3.1 పరిచయం

వ్యాపార వ్యవహారాలను రెండు దశలలో లెక్క రాసే కొంతమేర మనం నేర్చుకొన్నాం. భాగం 2 లో వ్యవహారాలను లెక్క రాయడంలో మొదటి దశ అయిన చిట్టాపద్దులు రాయడం గురించి నేర్చుకున్నాం. ఈ భాగం లో రెండవ దశ అయిన ఆవర్జా నమోదు, ఆవర్జాలోని వివిధ ఖాతాను విల్వ తేల్చడంల గురించి తెలుసుకుందాం.

3.2 ఆవర్జా

రోజువారీ వ్యవహారాలను రాసుకోవేందుకు ఉద్దేశించిన చిట్టాలో, వ్యవహారాలను, అవి జరిగిన క్రమంలో రాస్తారు. ఏదైనా ఒక ఖాతాను ప్రభావితంచేసిన వివిధ వ్యవహారాల నికర ఫలితం గురించిన సమాచారాన్ని వేరుగా ఇవ్వలేకపోవడం చిట్టా ముఖ్య పరిమితిగా చేర్చవచ్చు. ఏదైనా ఒక తేదీన ఒక ఖాతాదారు మనకు ఇవ్వవలసిన మొత్తాన్ని గాని లేదా మనకు వస్తుకులు ఇచ్చిన వారికి మనం చెల్లించ వలసిన మొత్తాన్ని గాని తెలుసుకోదామనుకొన్నట్లయితే చిట్టాలో వ్యవహారాలను రోజువారీగా రాసుకొన్నందువల్ల, కావలసిన సమాచారం ఏ ఒక్కచోటా దొరకదు; కావలసిన సమాచారంకోసం చిట్టాలోని అన్ని పేజీలను వెతకవలసి ఉంటుంది. ఈ ఇబ్బందిని అధిగమించడానికి ఒక ఖాతాకు సంబంధించిన అన్ని వ్యవహారాలనూ ఒకచోట చేర్చి లెక్క రాసుకోవేందుకు అనువుగా 'ఆవర్జా' అనే పేరిట మరో పుస్తకంలో లెక్క రాస్తారు. ఇట్లా చేయడంవల్ల ఆవర్జాలో అన్ని నగదు వ్యవహారాలను ఒకచోట చేర్చి ఆవర్జాలోని 'నగదు ఖాతా'లో లెక్క రాసుకోవడానికి సాధ్యమవుతుంది. ఇట్లానే వివిధ వ్యవక్తులకు సంబంధించిన వ్యవహారాలను విడివిడిగా ఆ వ్యక్తి పేరిట ఏర్పాటుచేసిన ఖాతాల్లో లెక్క రాస్తారు. ఈ విధంగా వ్యక్తిగత, వాస్తవిక, నామమాత్రపు ఖాతాలకు సంబంధించిన అన్ని వ్యాపారవ్యవహారాలను అనుగుణంగా వర్గీకరించి రాసుకొన్న పుస్తమే ఆవర్జా అవుతుంది. చిట్టాలో రాసిన వ్యవహారాలను ఆవర్జాలో లెక్క రాయడాన్ని 'నమోదు చేయడం' (posting) అంటారు. సాధారణంగా చిట్టా పద్దులు రాసిన తక్షణమే ఆవర్జాలోని సంబంధిత ఖాతాలో నమోదు చేస్తారు.

BRAOU

చిట్టా

తేదీ	వివరాలు	అ.పు. సం.	డెబిట్	క్రెడిట్
			రూ.	రూ.
1989 ఏప్రిల్ 2	నగదు ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (నగదు మీద వరుకు అమ్మకం)		6,500	6,500
" 5	జీతాల ఖాతా Dr. To నగదు ఖాతా (జీతాలు ఇచ్చినందుకు)		2,500	2,500
" 8	ప్రసాద్ ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (అరువు మీద అమ్మకాలు)		4,000	4,000
" 12	కొనుగోలు ఖాతా Dr. To నగదు ఖాతా (నగదు మీద వరుకు కొనుగోలు)		3,000	3,000
" 14	స్టేషనరీ ఖాతా Dr. To నగదు ఖాతా (స్టేషనరీ ఖర్చులు)		50	50
" 17	పొంతవాడకాల ఖాతా Dr. To కొనుగోలు ఖాతా (పొంత వాడకానికి తీసుకొన్న వరకు)		800	800
" 22	కొనుగోలు ఖాతా Dr. To మనోహర్ ఖాతా (అరువు మీద వరుకు కొనుగోలు)		6,000	6,000
" 23	నగదు ఖాతా Dr. To ప్రసాద్ ఖాతా (వచ్చిన నగదు)		2,000	2,000
" 27	నగదు ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (నగదు మీద వరుకు అమ్మకం)		1,000	1,000
" 30	నగదు ఖాతా Dr. To వడ్డీ ఖాతా (పెట్టుబడి మీద వచ్చిన వడ్డీ)		600	600

BRAOU

ఆవర్జా

Dr. **నగదు ఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.	తేదీ	వివరాలు	పు. సం	మొత్తం రూ.
1989				1989			
ఏప్రిల్ 2.	To అమ్మకాల ఖాతా		6,500	ఏప్రిల్ 5.	By జీతాలఖాతా		2,500
" 23	To ప్రసాద్ ఖాతా		2,000	" 12.	By కొనుగోలు ఖాతా		3,000
" 27	To అమ్మకాల ఖాతా		1,000	" 14	By స్టేషనరీ ఖాతా		50
" 30	To వడ్డీఖాతా		600				

Dr. **అమ్మకాల ఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.	తేదీ	వివరాలు	పు. సం	మొత్తం రూ.
				1989			
				ఏప్రిల్ 2	By నగదు ఖాతా		6,500
				8.	By ప్రసాద్ ఖాతా		4,000
				ఏప్రిల్ 27.	By నగదు ఖాతా		1,000

Dr. **జీతాల ఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.	తేదీ	వివరాలు	పు. సం	మొత్తం రూ.
1989							
ఏప్రిల్ 5	To నగదుఖాతా		2,500				

Dr. **ప్రసాద్ ఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.	తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.
1989				1989			
ఏప్రిల్ 8.	To అమ్మకాల ఖాతా		4,000	ఏప్రిల్ 23.	By నగదుఖాతా		2,000

Dr. **కొనుగోలు ఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం	మొత్తం రూ.	తేదీ	వివరాలు	పు. సం	మొత్తం రూ.
1989				1989			
ఏప్రిల్ 12.	To నగదు ఖాతా		3,000	ఏప్రిల్ 17	By సొంతవాడకాల ఖాతా		800
" 22	To మనోహర్ ఖాతా		6,000				

BRAOU

Dr. **స్టేషనరీ ఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.	తేదీ	వివరాలు	పు. సం	మొత్తం రూ.
1989 ఏప్రిల్ 14.	To నగదుఖాతా		50				

Dr. **పంతవాడకాల ఖాతా** Cr.

1989 ఏప్రిల్ 17.	To కొనుగోలుఖాతా		రూ 800				రూ.

Dr. **మనోహర్ ఖాతా** Cr.

				1989 ఏప్రిల్ 22.	By కొనుగోలు ఖాతా		రూ 6,000

Dr. **వడ్డీ ఖాతా** Cr.

				1989 ఏప్రిల్ 30	By నగదుఖాతా		రూ 600

అవగాహన ప్రశ్న – 1

1.'నమోదు చేయడం' అనగానేమి ?

3.4 ఖాతాలను నిల్వ తేల్చడం

ఏదైనా ఒక ఖాతాలోనమోదు చేసిన వివిధ వ్యవహారాల నికర ప్రభావాన్ని ఏ సమయంలోనైనా తెలుసుకోవాలనుకొన్నప్పుడు ఆ ఖాతాను నిల్వ తేలుస్తారు. ఉదాహరణకు ఒక ఖాతాదారుడు మనకుఎంత మొత్తాన్ని ఇవ్వవలసి ఉన్నాడో తెలుసుకొనేందుకు అతనిఖాతాను నిల్వతేల్చవలసి ఉంటుంది. ఒక ఖాతాలో ఉన్న మొత్తం డెబిట్లు, మొత్తం క్రెడిట్లు మధ్యఉన్న వ్యత్యాసాన్ని నిల్వ (balance) అంటారు. నిల్వను కనుక్కొన్న, తరవాత ఖాతా రెండు వైపులలో ఏ వైపున తక్కువ మొత్తంఉందో, నిల్వను ఆ వైపున రాస్తారు. అలా రాయడం వల్ల రెండు వైపుల ఒకే మొత్తాన్ని చూపిస్తాయి. దీన్నే ఖాతాను నిల్వతేల్చడం అంటారు. నిర్ణీత కాలపరిమితులలో ఖాతాలను నిల్వ తెలుస్తారు. నగదు ఖాతాను ప్రతిరోజు నిల్వ తేలిస్తే, మిగిలిన ఖాతాలను వారానికిగాని, నెలకుగాని, మూడు నెలలకుగాని, ఆరు నెలలకుగాని, లేదా సంవత్సరానికి గాని, అవసరమనుకున్నప్పుడు నిల్వతేలుస్తారు.

విధానం

ఒక ఖాతాను నిల్వతేల్చడానికి కింద పేర్కొన్న విధానాన్ని అవలంబిస్తారు.

1. ఒక ఖాతా రెండు వైపులా ఉన్న మొత్తం వరపలను కూడి, ఆ రెండు మొత్తాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని లెక్కతేలుస్తారు. ఈ వ్యత్యాసాన్ని నిల్వ అంటారు. రెండు వరపలను కూడటానికి, ఆ మొత్తాల వ్యత్యాసాన్ని కనుక్కోడానికి వేరేకాగితాన్ని వినియోగిస్తారు. క్రెడిట్ వైపు ఉన్న అంశాల మొత్తం, డెబిట్ వైపుఉన్న అంశాల మొత్తంకన్న ఎక్కువగా ఉంటే, ఆ వ్యత్యాసాన్ని క్రెడిట్ నిల్వ అంటారు. అల్లాగే క్రెడిట్ అంశాల మొత్తం కన్నా డెబిట్ అంశాల మొత్తం ఎక్కువగా ఉంటే ఆ వ్యత్యాసాన్ని డెబిట్ నిల్వ అంటారు.

BRAOU

2. పైన చెప్పిన విధంగా తేల్చిన నిల్వను ఏ వైపు తక్కువ మొత్తం చూపుతుందో ఆ వైపు రాస్తారు. ఇట్లా రాయడం వల్ల రెండు వైపులా మొత్తం సమానమవుతుంది.

3. నిల్వ తేలుస్తున్న తేదీని తేదీల వరుసలో రాస్తారు.

4. నిల్వను డెబిట్ వైపు గనుక రాస్తే ఆ వైపు వివరాల వరుసలో 'To' తేల్చిననిల్వ అని రాస్తారు. అట్లాగే క్రెడిట్ వైపు గనుక నిల్వను రాస్తే వివరాల వరుసలో 'By' తేల్చిన నిల్వ అని రాస్తారు.

5. తేల్చిన నిల్వను మొత్తం వరుసలో రాసి రెండువైపులా కూడాలి రెండు వైపులా కూడిన మొత్తాలను ఒక దాని కెదురుగా ఒకటి ఉండేలా ఒకే పంక్తిపై రాయాలి. ఆ కూడిన మొత్తాలకు పైన ఒక గీత, కింద రెండు గీతలు ఇక్కడ చూపిన విధంగా గీయాలి $\underline{\underline{\ldots\ldots}}$

6. పైన చెప్పిన విధంగా తేల్చిన నిల్వను ఆ ఖాతా ముగింపు నిల్వ అని అంటారు. ఇప్పుడు ఆ ఖాతాను మూసివేసినట్లు అయింది.

7. ఆట్లా తేల్చిన ముగింపు నిల్వను రెండు వైపులలో ఏ వైపున ఎక్కువ మొత్తం ఉన్నట్లు నిర్ధారించామో ఆ వైపున తీసుకువచ్చిన నిల్వగా, కూడిన మొత్తాల కింద పంక్తిలో రాస్తారు. నిల్వతేల్చిన తేదీకి మరుసటి తేదీ వేసి ఈ తీసుకు వచ్చిన నిల్వను రాస్తారు. నిల్వను డెబిట్ వైపు తీసుకు వచ్చినట్లయితే డెబిట్ వైపు వివరాల వరుసలో 'To' తెచ్చిన నిల్వ ' అని అట్లాగే క్రెడిట్ వైపు నిల్వను తీసుకువచ్చినట్లయితే క్రెడిట్ వైపు వివరాల వరుసలో 'By' తెచ్చిన నిల్వ ' అని రాస్తారు. ఉదాహరణకు ఒక ఖాతాను మార్చి 31 వ తేదీనాడు నిల్వ తేల్చి ఆ నిల్వను డెబిట్ వైపున 'To' తేల్చిన నిల్వ ' అని రాశామనుకొందాం. ఇప్పుడు ఈ నిల్వను ఏప్రిల్ 1 తేదీ నాడు క్రెడిట్ వైపున కూడిన మొత్తానికి కింద 'By తెచ్చిన నిల్వ ' అని రాయాల్సిఉంటుంది. ఈ విధంగా తెచ్చిన నిల్వ కొత్త కాలవ్యవధికి ప్రారంభనిల్వ (Opening balance) అవుతుంది. ఇదే విధంగా ఒక ఖాతా క్రెడిట్ వైపున ముగింపునిల్వను 'By తేల్చిన నిల్వ' అని రాసినట్లయితే, ఆ తరవాత ఆ మొత్తాన్ని డెబిట్ వైపున 'To' తెచ్చిన నిల్వగా రాస్తారు.

గమనిక

ఒక్కొక్కసారి ఖాతాలో రెండు వైపుల సమాన మొత్తాన్ని చూపడంవల్ల నిల్వ ఉండకపోవచ్చు. అట్లాంటి పరిస్థితులలో రెండు వైపులా కూడిక మాత్రమే చేసి ఊరుకుంటారు.

3.5 ఆవర్జా ఖాతాల వివరణ

1. **వ్యక్తిగత ఖాతాలు :** మిగిలిన తరహా ఖాతాలకన్నా ఈ ఖాతాలను మరింత త్వరగా, అంటే మరింత తక్కువ కాలవ్యవధిలో నిల్వ తేలుస్తారు. దీనివల్ల ఇతరులకు చెల్లించవలసిన మొత్తాలు, ఇతరులు వ్యాపారానికి చెల్లించవలసిన మొత్తాలు తెలుసుకొనే వీలు ఏర్పడుతుంది. ఏదైనా ఒక వ్యక్తిగతఖాతా డెబిట్ నిల్వ చూపిస్తున్న పక్షంలో సంబంధిత వ్యక్తిని ఋణగ్రస్తుడిగా భావించాలి. అట్లాగే ఏదైనా వ్యక్తిగత ఖాతా క్రెడిట్ నిల్వ చూపిస్తున్న పక్షంలో సంబంధిత వ్యక్తిని ఋణదాతగా భావించాలి.

2. **వాస్తవిక ఖాతాలు :** వాస్తవిక ఖాతాలను సాధారణంగా, ముగింపులెక్కలు తయారు చేయడానికి ముందు, అంటే వ్యాపారసంవత్సరం చివర, నిల్వ తేలుస్తారు. వాస్తవిక ఖాతాలు డెబిట్ నిల్వను చూపిస్తాయి. కాబట్టి వీటిని ఆస్తుల ఖాతాలుగా పరిగణిస్తారు.

3. **నామమాత్రపు ఖాతాలు :** నామమాత్రపు ఖాతాలను నిల్వతేల్చినప్పుడు, ఆ ఖాతాలు డెబిట్ నిల్వచూపిస్తున్న పక్షంలో వాటిని ఖర్చులు లేదా నష్టాలు సూచిస్తున్న ఖాతాలుగా పరిగణిస్తారు. అట్లాగే అవి క్రెడిట్ నిల్వ చూపిస్తున్న పక్షంలో అవి ఆదాయాలను, లాభాలను సూచిస్తున్నట్లు పరిగణిస్తారు. ఈ నామమాత్రపు ఖాతాలను వ్యాపారకాలం చివర లాభనష్టాల ఖాతాకు మళ్ళించడం ద్వారా మూసివేస్తారు.

ఇప్పుడు వివిధ రకాల వ్యవహారాలు ఉండి, ఆవర్జాలోని ఖాతాలను నిల్వతేల్చిన తరవాత అంకణా (Trial Balance) ను తయారు జేసే ఒక ఉదాహరణను పరిశీలిద్దాం.

DRAOU

ఉదాహరణ – 3

కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టాపద్దులు రాసి, ఆవర్జాలో నమోదు చేసి ఖాతాలను విశ్లేషించండి.

				రూ.
1989				
జనవరి	1.	నూరజ్ వ్యాపారంలోకి తెచ్చిన మూలధనం	-----	20,000
"	1.	A & కంపెనీ దగ్గర నగదుకు ఫర్నిచరు కొనుగోలు	-----	4,000
"	2.	రావు వద్ద కొన్న సరుకు	-----	6,000
"	3.	నగదు మీద అమ్మిన సరుకు	-----	800
"	4.	అద్దె కింద ఇచ్చింది	-----	500
"	6.	శ్యామ్‌కు అమ్మిన సరుకు	-----	1,500
"	7.	బాగుండని కారణాన శ్యామ్ వాపసు చేసిన సరుకు	-----	75
"	10.	దామోదర్ వద్ద కొన్న సరుకు	-----	4,000
"	11.	దామోదర్‌కు వాపసు చేసిన సరుకులు	-----	100
"	14.	వ్యాపార ప్రకటన ఖర్చులు	-----	250
"	15.	స్టేషనరీ ఖర్చులు	-----	50
"	17.	సొంతవాడకానికి తీసుకొన్నది	-----	400
"	20.	నగదు అమ్మకాలు	-----	1,600
"	21.	శ్యామ్ దగ్గర నుంచి వచ్చిన నగదు	-----	425
"	23	రావుకి బాకీ తీర్మానం నిమిత్తం పంపిన నగదు	-----	2,000
"	24.	రామూకు అమ్మిన సరుకు	-----	2,500
"	28.	నగదు అమ్మకాలు	-----	1,000
"	31.	జీతాలు ఇచ్చినందుకు	-----	1,000
"	31.	మున్సిపల్ పన్నులు కట్టినందుకు	-----	200
"	31.	ముద్రణ ఖర్చులు చెల్లింపు	-----	250

తేదీ		వివరాలు	ఆ.పు. సం.	డెబిట్	క్రెడిట్
				రూ.	రూ.
1989					
జనవరి	1.	నగదు ఖాతా Dr.		20,000	
		To మూలధనం ఖాతా			20,000
		(మూలధనంగా తెచ్చిన నగదు)			
"	1.	ఫర్నిచర్ ఖాతా Dr.		4,000	
		To నగదు ఖాతా			4,000
		(ఫర్నిచర్ కోసం ఇచ్చిన నగదు)			
"	2.	కొనుగోలు ఖాతా Dr.		6,000	
		To రావు ఖాతా			6,000
		(అరువు మీద సరుకు కొనుగోలు)			
"	3.	నగదు ఖాతా Dr.		800	
		To అమ్మకాల ఖాతా			800
		(నగదు మీద సరుకు అమ్మకం)			
"	4.	అద్దె ఖాతా Dr.		500	
		To నగదు ఖాతా			500
		(అద్దె ఇచ్చినందుకు)			

BRAOU

"	6.	శ్యామ్ ఖాతా Dr.		1,500	
		To అమ్మకాల ఖాతా			1,500
		(అరువు మీద అమ్మకాలు)			
"	7.	అమ్మకాల వాపసు ఖాతా Dr.		75	
		To శ్యామ్ ఖాతా			75
		(అమ్మకాలు వాపసు వచ్చినందుకు)			
"	10.	కొనుగోలు ఖాతా Dr.		4,000	
		To దామోదర్ ఖాతా			4,000
		(అరువు మీద సరుకు కొనుగోలు)			
"	11.	దామోదర్ ఖాతా Dr.		100	
		To కొనుగోలు వాపసు ఖాతా			100
		(సరుకు వాపసు చేసినందుకు)			
"	14.	వ్యాపార ప్రకటన ఖర్చుల ఖాతా Dr.		250	
		To నగదు ఖాతా			250
		(వ్యాపార ప్రకటన ఖర్చులు చెల్లించినందుకు)			
"	15.	స్టేషనరీ ఖాతా Dr.		50	
		To నగదు ఖాతా			50
		(స్టేషనరీ కొన్నందుకు)			
"	17.	సొంతవాడకాల ఖాతా Dr.		400	
		To నగదు ఖాతా			400
		(సొంత వాడకానికి తీసుకొన్న నగదు)			
"	20.	నగదు ఖాతా Dr.		1,600	
		To అమ్మకాల ఖాతా			1,600
		(నగదు మీద సరుకు అమ్మకం)			
"	21.	నగదు ఖాతా Dr.		425	
		To శ్యామ్ ఖాతా			425
		(వచ్చిన నగదు)			
"	23.	రావు ఖాతా Dr.		2,000	
		To నగదు ఖాతా			2,000
		(రావుకు పంపిన నగదు)			
"	24.	రామూ ఖాతా Dr.		2,500	
		To అమ్మకాల ఖాతా			2,500
		(అరువు మీద అమ్మకాలు)			
"	28.	నగదు ఖాతా Dr.		1,000	
		To అమ్మకాల ఖాతా			1,000
		(నగదు మీద సరుకు అమ్మకం)			

BRAOU

" 31.	జీతాల ఖాతా Dr.			1,000	
	To నగదు ఖాతా				1,000
	(జీతాలు ఇచ్చినందుకు)				
" 31.	మున్సిపల్ పన్నుల ఖాతా Dr.			200	
	To ఫగదు ఖాతా				200
	(మున్సిపల్ పన్ను చెల్లింపు)				
" 31.	ముద్రణ ఖర్చుల ఖాతా Dr.			250	
	To నగదు ఖాతా				250
	(ముద్రణ ఖర్చులు)				

ఆవర్జ

నగదు ఖాతా

Dr. Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం	తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం
			రూ.	1989			రూ.
1989			20,000	జనవరి1	By ఫర్నిచర్ ఖాతా		4,000
జనవరి1	To మూలధనం ఖాతా		800	" 4	By అద్దె ఖాతా		500
" 3	To అమ్మకాల ఖాతా		1,600	" 14	Byవ్యాపారప్రకటనఖర్చులఖాతా		250
"20	To అమ్మకాల ఖాతా		425	" 15	By బ్రైమరీఖాతా		50
"21	To శ్యామ్ ఖాతా		1,000	" 17	By పాంత వాడకాల ఖాతా		400
"28	To అమ్మకాల ఖాతా			" 23	By రావు ఖాతా		2,000
				" 31	By జీతాల ఖాతా		1,000
				" 31	By మున్సిపల్ పన్ను ఖాతా		200
				" 31	By ముద్రణఖర్చుల ఖాతా		250
				" 31	By తేల్చిన నిల్వ		15,175
			23,825				23,825
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ		15,175				

మూలధనం ఖాతా

Dr. Cr.

			రూ.	1989			రూ.
1989			20,000	జన.1	By నగదు ఖాతా		20,000
జనవరి31	To తేల్చిన నిల్వ			ఫిబ్ర.1	By తెచ్చిన నిల్వ		

ఫర్నిచర్ ఖాతా

Dr. Cr.

			రూ.	1989			రూ.
1989			4,000	జన.31	By తేల్చిననిల్వ		4,000
జనవరి1	To నగదు ఖాతా		4,000				
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ						

BRAOU

Dr. **కొనుగోలు ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జనవరి 2	To రావు ఖాతా	6,000	జనవరి 31	By తిరిగిన విలువ	10,000
" 10	To దామోదర్ ఖాతా	4,000			
		10,000			10,000
ఫిబ్ర.1	To తెచ్చిన విలువ	10,000			

Dr. **రావు ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన. 23	To నగదు ఖాతా	2,000	జన.2	By కొనుగోలు ఖాతా	6,000
" 31	To తిరిగిన ఖాతా	4,000			
		6,000			6,000
			ఫిబ్ర.1	By తెచ్చిన విలువ	4,000

Dr. **అమ్మకాల ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన. 31	To తిరిగిన విలువ	7,400	జన. 3	By నగదు ఖాతా	800
			" 5	By శ్యామ్ ఖాతా	1,500
			" 20	By నగదు ఖాతా	1,600
			" 24	By రామూ ఖాతా	2,500
			" 28	By నగదు ఖాతా	1,000
		7,400			7,400
			ఫిబ్ర.1	By తెచ్చిన విలువ	7,400

Dr. **అద్దె ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన. 4	To నగదు ఖాతా	500	జన.31	By తిరిగిన విలువ	500
ఫిబ్ర. 1	To తెచ్చిన విలువ	500			

Dr. **శ్యామ్ ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జనవరి6	To అమ్మకాల ఖాతా	1,500	జన.7	By అమ్మకాలవాపసుఖాతా	75
			జన.21	By నగదు ఖాతా	425
			జన.31	By తిరిగిన విలువ	1,000
		1,500			1,500
ఫిబ్ర. 1	To తెచ్చిన విలువ	1,000			

BRAOU

Dr. **అమ్మకాల వాపసు ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన. 7	To శ్యామ్ ఖాతా	75	జన.31	By తేల్చిన నిల్వ	75
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ	75			

Dr. **దామోదర్‌ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన. 11	To కొనుగోలు వాపసు ఖాతా	100	జన.31	By కొనుగోలు ఖాతా	4,000
" 31	To తేల్చిన నిల్వ	3,900			
		4,000			4,000
			ఫిబ్ర. 1	By తెచ్చిన నిల్వ	3,900

Dr. **కొనుగోలు వాపసు ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన.3	To తేల్చిన నిల్వ	100	జన.11	By దామోదర్ ఖాతా	100
			ఫిబ్ర.1	By తెచ్చిన నిల్వ	100

Dr. **వ్యాపార ప్రకటన ఖర్చుల ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన.14	To నగదు ఖాతా	250	జన.31	By తేల్చిన నిల్వ	250
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ	250			

Dr. **స్టేషనరీ ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన.15	To నగదు ఖాతా	50	జన.31	By తేల్చిన నిల్వ	50
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ	50			

Dr. **సంతవాడకాల ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన.17	To నగదు ఖాతా	400	జన.31	By తేల్చిన నిల్వ	400
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ	400			

Dr. **రామా ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన.24	To అమ్మకాల ఖాతా	2,500	జన.31	By తేల్చిన నిల్వ	2,500
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ	2,500			

BRAOU

Dr. **వేతనం ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
జన.31	To నగదు ఖాతా		1,000	జన.31	By లేఖ్చిన నిల్వ		1,000
ఫిబ్ర.2	To తెచ్చిన నిల్వ		1,000				

Dr. **మున్సివల్ వన్ను ఖాతా** Cr.

1989			రూ	1989			రూ.
జన.31	To నగదు ఖాతా		200	జన.31	By లేఖ్చిన నిల్వ		200
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ		200				

Dr. **ముద్రణ ఖర్చులఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
జన.31	To నగదు ఖాతా		250	జన.31	By లేఖ్చిన నిల్వ		250
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ		250				

గమనిక: నామమాత్రపు ఖాతాలను కింద చూపిన అంకణా తయారుచేయవలసి ఉన్నందు వల్ల నిల్వ లేఖ్చడం జరిగింది.

3.6 అంకణా

చిట్టా పద్దులను ఆవర్జాలో నమోదుచేసి ఖాతాలను నిల్వలేఖ్చినతరవాత చేయవలసిన పని వ్యాపార పుస్తకాల అంకగణిత ఖచ్చితాన్ని సరిజూడటం. దీనికోసం వివిధ ఖాతాల నిల్వల నిదేశిక నొకదానిని తయారుచేస్తారు. ఈ నిదేశికను 'అంకణ' (Trial Balance) అంటారు. జంటపద్దు విధానంలో ప్రతి డెబిట్ పద్దుకు సరిపడ క్రెడిట్ పద్దు ఉంటుంది అని గమనించాం. అందువల్ల వివిధ ఖాతాలకు ఇచ్చిన మొత్తం డెబిట్లకు సరి పడే మొత్తానికి వివిధ ఖాతాలకు క్రెడిట్లు లభించి ఉంటాయి. ఈ కారణంగా వివిధ ఖాతాలు చూపుతున్న డెబిట్ నిల్వల మొత్తానికి సమానమయ్యే మొత్తం వివిధ ఖాతాల క్రెడిట్ నిల్వల మొత్తంగా ఉంటుంది. ఈ విషయం పాటించడం జరిగిందని నిర్ధారణ చేసుకోడానికి అంకణా తయారుచేస్తారు. అంకణా గురించి మరింత వివరంగా తరవాత వచ్చే మరో పాఠ్యభాగంలో నేర్చుకొంటాం.

పైన ఇచ్చిన ఉదాహరణలో ఉన్న ఆవర్జా ఖాతాలనుంచి తయారుచేసిన అంకణాను కింద ఇవ్వడమైంది.

1989 జనవరి 31 తేదీన ఉన్న అంకణా

వరుస	వివరాలు		డెబిట్	క్రెడిట్
			రూ	రూ
1.	నగదు	-----	15,175	
2.	మూలధనం ఖాతా			20,000
3.	ఫర్నిచర్ ఖాతా	-----	4,000	
4.	కొనుగోలు ఖాతా	-----	10,000	
5.	రావు ఖాతా	-----		4,000
6.	అమ్మకాల ఖాతా	-----		7,400
7.	అద్దె ఖాతా	-----	500	
8.	క్యాష్ ఖాతా	-----	1,000	

BRAOU

9. అమ్మకాల వాపసుల ఖాతా	-----	75	
10. దామోదర్ ఖాతా	-----		3,900
11. కొనుగోలు వాపసుల ఖాతా	-----		100
12. వ్యాపార ప్రకటన ఖర్చుల ఖాతా	-----	250	
13. స్టేషనరీ ఖాతా	-----	50	
14. పంతపాడకాల ఖాతా	-----	400	
15 రామా ఖాతా	-----	2,500	
16. జీతాల ఖాతా	-----	1,000	
17. మున్సిపల్ పన్ను ఖాతా	-----	200	
18. ముద్రణ ఖర్చుల ఖాతా	-----	250	
		35,400	35,400

3.6 సారాంశం

చిట్టా పద్దులు రాసిన తరువాత ఒక ఖాతాకు సంబంధించిన అన్ని వ్యవహారాలనూ ఒక చోట చేర్చి లెక్క రాసుకొనేందుకు అనువుగా "ఆవర్జా" అనే పేరిట మరో పుస్తకంలో లెక్క రాస్తారు. చిట్టాలో రాసిన వ్యవహారాలను ఆవర్జాలో లెక్కరాయడాన్ని "నమోదు చేయడం" (Posting) అంటారు. సాధారణంగా చిట్టా పద్దులు రాసిన ప్రతీ వ్యవహారంలోని రెండు అంశాలను ఆవార్జాలోని సంబంధిత ఖాతాలో నమోదు చేస్తారు.

ఒక ఖాతాకు నమోదు చేసిన వివిధ వ్యవహారాల నికర ప్రభావాన్ని తెలుసుకొనేందుకు, ఖాతాను నిల్వతేలుస్తారు. రెండు వైపులా (డెబిట్, క్రెడిట్) మొత్తాలను, కనుక్కొన్న తరువాత రెండు మొత్తాల మధ్య వ్యత్యాసాన్ని ఏవైపు తక్కువ మొత్తం చూపుతుందో ఆ వైపు రాస్తారు. ఇల్లా రాయడం వల్ల రెండు వైపులా మొత్తాలు సమాన మవుతాయి. దీన్నే ఖాతాను నిల్వతేల్చడం అంటారు. ఖాతా నిల్వతేల్చడం అనేది నియతకాలికంగా చేయడం జరుగుతుంది. ఖాతాలను నిల్వ తేల్చిన తరువాత జంటపద్దు అంకగణిత ఖచ్చితాన్ని విరూపించేందేకు అంకణాను తయారు చేస్తారు.

3.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. చిట్టాలో రాసిన వ్యవహారాలను ఆవర్జాలో లెక్క రాయడాన్ని 'నమోదు చేయడం' (Posting) అంటారు.

3.9 మాదిరి పరీక్ష ప్రశ్నలు

1. చిన్న ప్రశ్నలు
1. ఆవర్జా అంటే ఏమిటి ?
2. ఆవర్జా ఖాతా నమూనాను ఇవ్వండి ?
3. ఖాతాను నిల్వ తేల్చడం అంటే ఏమిటి ?
4. అంకణా అంటే ఏమిటి ?

2. వ్యాసరూప ప్రశ్నలు

5. నమోదు అంటే ఏమిటి ? ఆవర్జాలోకి ఒక వ్యవహారాన్ని నమోదు చేసే విధానాన్ని ఉదాహరణలతో వివరించండి
6. ఖాతాను నిల్వ తేల్చడానికి అనుసరించే విధానాన్ని ఉదాహరణలతో వివరించండి ?

అభ్యాసం

1. కింద ఇచ్చిన వ్యవహారాలకు చెల్లు చిట్టాలు రాయండి :

1989			రూ.
జనవరి 2	నగదు మీద వరకు కొనుగోలు	-----	2,000
" 4	రాము వద్ద అరువు మీద కొన్న సరుకులు	-----	4,500
" 5	హరికి అమ్మిన సరుకు	-----	1,500
" 6.	నగదు అమ్మకాలు	-----	800
" 7	మోహన్‌కు నగదు మీద అమ్మకాలు	-----	750
" 9	రాముకు వాపసు చేసిన సరుకు	-----	200
" 10	హరి వాపసు చేసిన సరుకు	-----	50

2. కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టాపద్దులు రాయండి.

1989			రూ.
మార్చి 1	గోపాల్ & కంపెనీ దగ్గర నగదుకు కొన్న ఫర్నిచరు	-----	4,000
" 3	సోనో & కంపెనీ దగ్గర అరువుమీద కొన్న యంత్రం	-----	25,000
" 4	పాత ఫర్నిచర్ అమ్మగా వచ్చిన నగదు	-----	500
" 7	రామావతార్‌కు ఇచ్చింది	-----	1,000
" 9	గోవిందు ఇచ్చిన నగదు	-----	500
" 10	వేతనాలకు ఇచ్చింది	-----	200
" 12	స్టేషనరీ ఖర్చులు	-----	50
" 15	అద్దె కింద ఇచ్చింది	-----	500
" 15	వచ్చిన కమీషన్	-----	80

3. పైన ఇచ్చిన అభ్యాసం 2 లోని వ్యవహారాలను ఆవర్జాలో నమోదు చేయండి.

4. కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టాపద్దులు రాసి, ఆవర్జాలో నమోదు చేయండి.

1989			రూ.
జూన్ 1	రూ. 1,50,000 లతో మిత్రా వ్యాపారం ప్రారంభించాడు.		
" 1	మోటారు ట్రక్కు కొనుగోలు	-----	50,000
" 2	అహమద్ వద్ద కొనుగోలు చేసిన సరుకు	-----	20,000
" 3	నగదు అమ్మకాలు	-----	1,000
" 7	చాంద్‌కు అమ్మిన సరుకులు	-----	2,500
" 8	చాంద్ వాపసు చేసిన సరుకులు	-----	100
" 11	నగదు కొనుగోలు	-----	5,000
" 14	తపాలా ఖర్చులు	-----	50
" 16	వ్యాపార ప్రకటన ఖర్చులు	-----	500
" 20	ఆఫీసు ఖర్చులు	-----	40
" 25	సాంతవాడకానికి తీసుకొన్న నగదు	-----	1,000
" 27	నగదు అమ్మకాలు	-----	800
" 27	బీమా ప్రీమియమ్‌కు ఇచ్చింది	-----	200
" 30	అద్దె కింద ఇచ్చింది	-----	1,000
" 30	జీతాలు ఇచ్చినందుకు	-----	5,000

BRAOU

5. కింద ఇచ్చిన వ్యవహారాలకు చిట్టాపద్దులు రాసి ఆవర్జాలో నమోదు చేసిన్యాసాలు తెల్పండి.

1989			రూ.
సెప్టెంబర్ 1	మనోహర్ రూ. 2,00,000 లతో వ్యాపారం ప్రారంభించాడు.		
" 1	యంత్రాలు కొనుగోలు	-----	50,000
" 2	రహీమ్ & కంపెనీ దగ్గర కొన్న ఫర్నిచర్	-----	10,000
" 2	పెన్సిలిన్ కొనుగోలు	-----	2,500
" 3	నగదు కొనుగోలు	-----	17,000
" 7	వేతనాల ఖర్చులు	-----	2,000
" 10	నగదు అప్పులు	-----	3,000
" 11	కృష్ణకు అరువు మీద సరుకు అమ్మకం	-----	5,000
" 14	వేతనాల ఖర్చులు	-----	2,000
" 15	రామ్‌జీ దగ్గర కొనుగోలు చేసిన సరుకు	-----	500
" 20	స్టేషనరీ ఖర్చులు	-----	200
" 21	తపాలా ఖర్చులు	-----	80
" 23	మరమ్మతు ఖర్చులు	-----	400
" 24	వివిధ రకాల ఖర్చులు	-----	150
" 27	ముద్రణ ఖర్చులు	-----	200
" 30	జీతాలు ఇచ్చినందుకు	-----	6,000
" 30	రహీమ్ & కంపెనీకు బాకీ నిమిత్తం పంపినది.	-----	5,000

6. పైన ఇచ్చిన అభ్యాసం (5) లోని ఖాతా న్యాసాలతో అంకణా తయారుచేయండి.

3.10 సిఫార్సు చేసిన పుస్తకాలు

1. శ్రీ య. లింగ భూషణ్ రావు & శ్రీ యం. వి. యన్. ప్రసాదరావు : "వ్యాపారగణక శాస్త్రము" తెలుగు అకాడమి, హైదరాబాదు.
2. R.L Gupta & V.K. Gupta : "Principles and Practice of Accountancy". (Sultan chand & Sons, New Delhi – 110 002.
3. T.S. Grewal : "Introduction to Accountancy" (S. Chand & Co., New Delhi).
4. V.S. Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy". (C.Chand & Co., Delhi)
5. S.N. Maheswari : "Advanced Accountancy" Volume one, (Vani Educational Books, New Delhi).

BRAOU

3.11 పదకోశం

1. అంకణా : వివిధ ఆవర్జా ఖాతాలు చూపుతున్న న్యాస సహాయంతో తయారుచేసిన నివేదిక.
2. ఆవర్జా : ఇది ఖాతా బుండే మలిపద్దు పుస్తకం – ఒక అంశానికి చెందిన వివిధ వ్యవహారాలను ఒకే చోట ఖాతాలో చూపిస్తుంది.
3. నమోదు : ఆవర్జాలోని ఖాతాలో వ్యవహార ప్రభావాన్ని రాయడాన్ని నమోదు చేయడం అంటారు.
4. న్యాస : ఒక ఖాతాలోని మొత్తం డెబిట్లు, మొత్తం క్రెడిట్ల వ్యత్యాసం. ఈ న్యాస ఒక ఖాతాలో నమోదు చేసిన అనేక వ్యవహారాల వికర ప్రభావాన్ని చూపుతుంది.

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : ఆచార్య వి. విశ్వనాధం.

ఖండం – II : సహాయక పుస్తకాలు

భాగం – 4 సహాయక పుస్తకాలు

విషయక్రమం

4.0 ఉద్దేశాలు
4.1 పరిచయం
4.2 ప్రత్యేక పుస్తకాల ఆవశ్యకత
4.3 సహాయక పుస్తకాలు
4.4 సహాయక ఆవర్జాలు
4.5 సహాయక పుస్తకాల వల్ల లాభాలు
4.6 కొనుగోళ్ళ పుస్తకం
4.7 కొనుగోలు వాపసుల పుస్తకం
4.8 అమ్మకాల పుస్తకం
4.9 అమ్మకాల వాపసుల పుస్తకం
4.10 వర్తకపు హుండీలు
4.11 నమూలు హుండీల, చెల్లింపు హుండీల పుస్తకాలు
4.12 అసలు చిట్టా
4.13 అసలు చిట్టాలో రికార్డుచేసే వివిధ వ్యవహారాలు
4.14 సారాంశం
4.15 అవగాహన ప్రశ్నలకు జవాబులు
4.16 నమూనా పరీక్షా ప్రశ్నలు
4.17 పదకోశం

4.0 ఉద్దేశాలు

ప్రత్యేక పుస్తకాల ఆవశ్యత, చిట్టాను వివిధ ప్రత్యేక పుస్తకాలుగా ఉప విభజన చేయడం, అట్లా ఉప విభజన చేయడం వల్ల లాభాలు, ప్రత్యేక పుస్తకాలలో వ్యవహారాలను రికార్డు చేయడం, వాటిని ఆవర్జా ఖాతాలలో నమోదు చేయడం మొదలైన విషయాలను అర్థం చేసుకోవడానికి ఈ భాగం మీకు సహాయ పడుతుంది.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- వివిధ రకాల ప్రత్యేక పుస్తకాలను గుర్తిస్తారు
- వివిధ రకాల సహాయక ఆవర్జాలను గుర్తిస్తారు
- సహాయక పుస్తకాల వల్ల లాభాలను వివరిస్తారు
- అసలు చిట్టా ప్రాముఖ్యతను గుర్తిస్తారు

4.1 పరిచయం

డెబిట్ , క్రెడిట్ సూత్రాలననుసరించి వ్యాపార వ్యవహారాలను మొదటగా 'చిట్టా' (Journal) అనే పుస్తకంలో చిట్టాపద్దులను రాసి, ఆ తరవాత ఒక ఖాతాకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక చోట చేర్చి లెక్క రాసుకునేందుకు అనువుగా "ఆవర్జా"(Ledger) అనే మరో పుస్తకంలో నమోదు చేస్తారు అని ఖండం (Block) 1లో నేర్చుకొన్నారు.

అయితే వ్యవహారాల సంఖ్య సాధారణంగా ఎక్కువగా ఉన్న పెద్ద వ్యాపార సంస్థలలో మాత్రం ఒక చిట్టా ఒక ఆవర్జా ఉండే పద్ధతి కంటే, వేరుగా సహాయక పుస్తకాలలో వ్యవహారాలను రికార్డు చేయడం జరుగుతుంది. రోజు వారీ వ్యవహారాలను వెంట వెంటనే రికార్డు చేయడానికి గాను చిట్టాను అనేక ప్రత్యేక పుస్తకాలుగా విభజించడం జరిగింది. వీటినే సహాయక పుస్తకాలు అంటారు. ఈ యూనిట్ లో సహాయక పుస్తకాలను గురించి విద్యార్థులు తెలుసుకొంటారు.

BRAOU

4.2 ప్రత్యేక పుస్తకాల అవశ్యకత

చిట్టా అనేది తొలిపద్దు పుస్తకమని, అందులో అన్ని వ్యవహారాలను డెబిట్లుగాను, క్రెడిట్లుగాను, రాస్తారని ఇంతకు ముందు నేర్చుకొన్నాం. చిట్టాలోరాసిన డెబిట్ అంశాలను ఆవర్జాలో అందుకు సంబంధించిన ఖాతాల డెబిట్ వైపు,క్రెడిట్ అంశాలను అయా ఖాతాల క్రెడిట్ వైపు నమోదు చేస్తారు. ఈవిధంగా ఒక చిట్టా, ఒక ఆవర్జా ఉండేవర్తకవ్యాపార సంస్థలలో, వ్యవహారాలసంఖ్య సాధారణంగా తక్కువగా ఉంటాయి కాబట్టి పనిచేయవచ్చునేమోగాని, పెద్దవ్యాపార సంస్థలో పనిచేయదు. వ్యవహారాల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నప్పుడు అన్ని వ్యవహారాలను ఒకే చిట్టాలో వ్రాయడం సాధ్యపడదు. అంతేగాక, ఒకే చిట్టా ఉన్నట్లయితే దానిలో రాసేపని ఒకే వ్యక్తికి అప్పజెప్పవలసి ఉంటుంది. అట్లా చేస్తే అతనికి పనిబారం విపరీతంగా పెరుగుతుంది. అందులో ఏ రోజు వ్యవహారాలు ఆ రోజే వెంట వెంటనే రికార్డుచేయడం కూడా కుదరదు. ఈ పరిమితులను అధిగమించడానికి, ఎక్కువ వ్యవహారాలను వెంటనే రికార్డు చేయడానికి చిట్టాను అనేక ప్రత్యేక చిట్టాలు/ పుస్తకాలుగా విభజిస్తారు. వీటిని సహాయక పుస్తకాలు అంటారు.

4.3 సహాయక పుస్తకాలు

ఏ వ్యాపారంలోనైనా చాలా వ్యవహారాలకు సాధారణంగా పునరావృతమయ్యే స్వభావం ఉంటుంది. వ్యవహారాలను స్థూలంగా నగదు వ్యవహారాలని, నగదు సంబంధంలేని వ్యవహారాలని రెండు వర్గాలుగా విభజించవచ్చు. నగదు వ్యవహారాలలో నగదు రావడంగాని (వసూళ్ళు), నగదు పోవడం గాని (చెల్లింపు) జరుగుతుంది. నగదుతో సంబంధంలేని వ్యవహారాలలో వెంటనే నగదు రావడం గాని పోవడంగాని జరగదు. నగదుతో సంబంధంలేని వ్యవహారాలు ఎక్కువగా సరుకుల అరువు కొనుగోలు, అరువు అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలే ఉంటాయి సరుకు అరువుకొనుగోళ్ళు, అమ్మకాలు గాక మిగతా అరువుకొనుగోళ్ళు, అమ్మకాలు చాలా తక్కువ సంఖ్యలో ఉండటమేగాక వాటికి పునరావృత మయ్యే స్వభావం ఉండదు. అంటే అట్లాంటి వ్యవహారాలు అప్పుడప్పుడు జరుగవచ్చు. అట్లాంటపుడు నగదు వసూళ్ళు, చెల్లింపులకు సంబంధించిన వ్యవహారాలను ఒక వర్గం కింద, అరువు కొనుగోళ్ళు ఇంకో వర్గం కింద, అరువు అమ్మకాలు మరొక వర్గం కింద వర్గీకరించి ప్రత్యేక పుస్తకాలలో రాయవచ్చు. నిజానికి పెద్ద సంస్థలలో ప్రధాన చిట్టాను అనేక ప్రత్యేక పుస్తకాలుగా విభజించడం ఒక ఆచారం. పునరావృతమయ్యే స్వభావం ఉన్న వ్యవహారాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పుడు వాటిని కొన్ని వర్గాల కింద విభజించి ఒక్కొక్క వర్గానికి ఒక్కొక్క చిట్టాను అంటే పుస్తకాన్ని ఉంచుతారు. సాధారణంగా, పెద్ద వ్యాపార సంస్థలలో ఈ కింది ప్రత్యేక పుస్తకాలు కనిపిస్తాయి. అవసరాన్ని బట్టి పుస్తకాల సంఖ్యను తగ్గించుకోవచ్చు లేదా పెంచుకోవచ్చు.

1. కొనుగోళ్ళ పుస్తకం : దీనిలో సరుకుల అరువు కొనుగోళ్ళను మాత్రమే రాస్తారు.
2. కొనుగోలు వాపసుల పుస్తకం : కొనుగోలు చేసిన సరుకులను సరఫరాదారులకు వాపసు చేసినపుడు ఇందులో రాస్తారు.
3. అమ్మకాల పుస్తకం : దీన్ని సరుకుల అరువు అమ్మకాలను రాయడానికి మాత్రమే ఉపయోగిస్తారు.
4. అమ్మకాల వాపసుల పుస్తకం : ఖాతాదారులు వాపసుచేసిన సరుకులను రికార్డు చేయడానికి దీన్ని వాడతారు.
5. వసూలు హుండీల పుస్తకం : వ్యాపార సంస్థకురావలసిన హుండీలు, ప్రామిసరీనోట్లు ఇందులో రికార్డు చేస్తారు.
6. చెల్లింపు హుండీల పుస్తకం : వ్యాపార సంస్థ చెల్లించవలసిన హుండీలు, ప్రామిసరీనోట్లు ఇందులో రాస్తారు.
7. నగదు పుస్తకం : ఇందులో నగదు వ్యవహారాలు మాత్రమే రాస్తారు. అంటే సరుకుల నగదు కొనుగోళ్ళు, నగదు అమ్మకాలతో సహా అన్నీ వసూళ్ళను, చెల్లింపులను ఇందులో రాస్తారు.
8. అసలు చిట్టా : పై పుస్తకాలకు లేదా చిట్టాలకు అదనంగా మూలచిట్టాను కూడా ఉపయోగిస్తారు. దానిని అసలు చిట్టా అంటారు. (Journal Proper) పై పుస్తకాలలో దేనిలోనూ రాయడానికి వీలులేని వ్యవహారాలను ఈ పుస్తకంలో రాస్తారు.

పైన చెప్పిన సహాయక పుస్తకాలు ప్రతి ఒక్కటీ ఒక ప్రత్యేక చిట్టాయేగాక, ప్రతీదీ తొలిపద్దు పుస్తకమే, అందువల్ల వాటిని అనేక విధాలుగా – తొలిపద్దు పుస్తకాలని, చిట్టా ఉపవిభాగాలని, సహాయక పుస్తకాలని, ప్రత్యేక చిట్టాలని, సహాయక చిట్టాలని, రోజువారి * పుస్తకాలని పిలుస్తారు. ప్రత్యేకవర్గమైన వ్యవహారాలను అందుకోసం ప్రత్యేకంగా పెట్టిన పుస్తకంలో వాటిని రాయాలి. తరవాత వాటిని అయా ఆవర్జా, ఖాతాలలో నమోదు చేయాలి. దీన్ని "గణకశాస్త్ర ఆచరణపద్ధతి" (Practical System of Accounting) అని కూడా అంటారు. గుర్తుంచుకోవలసిన విషయమేమంటే ఈ ప్రత్యేక పుస్తకాలలో మామూలు డెబిట్, క్రెడిట్ రూపంలో చిట్టాపద్దులు రాయనవ్వటికి, జంటపద్దు విధాన మూల సూత్రాలను శ్చితంగా పాటిస్తారు.

* ఫ్రెంచి భాషలో జోర్ (Jour) అంటే రోజువారీ (daily) అని అర్థం దాని నుంచి జర్నల్ (Journal) అనే ఆంగ్లపదం ఉత్పన్నమైంది. అందువల్ల చిట్టాల (Journals) ను రోజువారీ పుస్తకాల (Day Books) ని కూడా అంటారు.

అభ్యాసన ప్రశ్న – 1
సహాయక పుస్తకాల పేర్లను తెలపండి.

4.4 సహాయక ఆవర్జాలు

చిట్టాను వేరు వేరు ప్రత్యేక పుస్తకాలుగా విభజించివచ్చే, ఆవర్జాఖాతాల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే ఆవర్జాను కూడా రెండు, మూడు సహాయక ఆవర్జాలుగా విభజించవచ్చు. మామూలుగా ఆవర్జాను ఋణగ్రస్తుల ఆవర్జా, ఋణదాతల ఆవర్జా, సాధారణ ఆవర్జాలుగా విభజిస్తారు.

ఋణగ్రస్తుల ఆవర్జా : ఎవరెవరికి సరుకులు అరువుపై అమ్మామో, ఆ ఖాతాదారులందరి వ్యక్తిగత ఖాతాలు ఈ ఆవర్జాలో ఉంటాయి. దీన్ని అమ్మకాల ఆవర్జా (Sales ledger or sold ledger) అని కూడా అంటారు.

ఋణదాతల ఆవర్జా : ఎవరెవరివద్ద సరుకులను అరువుపై కొన్నామో ఆ సప్లయ్‌దారులందరి వ్యక్తిగత ఖాతాలు ఈ ఆవర్జాలో ఉంటాయి. దీన్ని కొనుగోలు ఆవర్జా (Purchases ledger or Bought ledger) అని కూడా అంటారు.

సాధారణ ఆవర్జా : పై రెండు ఆవర్జాలలో రాని మిగతా వ్యక్తిగత ఖాతాలు, అన్ని వాస్తవిక నామమాత్రపు ఖాతాలు ఈ ఆవర్జాలో ఉంటాయి. దీన్ని నామమాత్రపు ఆవర్జా (Nominal ledger) అది కూడా అంటారు. నగదు పుస్తకం (దీన్ని గురించి తరువాత చర్చిద్దాము) చిట్టా, ఆవర్జా రెండూను, నగదు పుస్తకాన్ని సాధారణ ఆవర్జాలో భాగంగా భావిస్తారు.

అనేక సహాయక అవర్జాల ఆవశ్యకత ఉన్నప్పటికీ అనేక చిట్టాలు, ఒకే ఆవర్జా ఉందని భావించుకొని ఈ కోర్సులో పాఠాలు రాయడం జరిగింది.

4.5 సహాయక పుస్తకాల వల్ల లాభాలు

సహాయక పుస్తకాల వల్ల అనేక లాభాలున్నాయి అవి :

1. **పని విభజన :** చిట్టాను, అట్లాగే ఆవర్జాను విభజించడం వల్ల అనేక మంది వ్యక్తుల మధ్య పనిని పంపిణీ చేయడానికి అవకాశం కలుగుతుంది. దానివల్ల వ్యవహారాలను లొందరగాను, ఏక కాలంలోను రాయవచ్చును.
2. **రికార్డులను తయారు చేసే సామర్థ్యము పెరుగుతుంది :** పని విభజన వల్ల చాలా సమయం, స్టేషనరీ ఆదాఅవుతుంది. ఇట్లా ప్రతివ్యక్తి ఒకటి లేదా రెండు పుస్తకాలకు సంబంధించిన పనిని చేసే ప్రత్యేకీకరణ (Specialisation) వల్ల ఆయావ్యక్తుల సామర్థ్యం పెరుగుతుంది.
3. **లోగట్టా చూడటం తేలిక :** ప్రతి ఒక్క వర్గం వ్యవహారాలకు ఒక ప్రత్యేకమైన పుస్తకాన్ని ఉంచడంవలన భవిష్యత్తులో ఏదైనా లోగట్టా కావలసివస్తే దానిని పొందడం చాలా తేలిక. అంతేగాక ఈ పద్ధతి నియంత్రణకు కూడా తోడ్పడుతుంది.
4. **ఒకే స్వభావం ఉన్న వ్యవహారాలు ఒకేచోట ఉంటాయి :** ఒక్కొక్క వర్గానికి చెందిన వ్యవహారాలకు ఒక్కొక్క పుస్తకాన్ని ఉంచడం వల్ల అట్లాంటి వ్యవహారాన్నిటినీ ఒకేచోట రాయడం జరుగుతుంది.
5. **బాధ్యతను నిర్ణయించవచ్చు :** ఎవరు ఏ పుస్తకాన్ని రాయవలసింది నిర్ణయించి ఆ బాధ్యతను ఆయావ్యక్తులకు అప్పచెప్పవచ్చు.
6. **అంతర్గతమైన తనిఖీ :** వేరువేరు పుస్తకాలుండటం వల్ల అంతర్గతమైన తనిఖీకి సమర్థవంతమైన నియంత్రణకు అవకాశమేర్పడుతుంది. అందువల్ల తప్పులు, మోసాలు చేసే అవకాశాలు తగ్గుతాయి.

ప్రత్యేక చిట్టాల ఆవశ్యకతను, వాటిలోని రకాలను పైన వివరించాం. ఇప్పుడు కొనుగోలు పుస్తకం, కొనుగోలు వాపసుల పుస్తకం , అమ్మకాల వాపసుల పుస్తకం, హుండీల పుస్తకాలను గురించి నేర్చుకొందాం. నగదుపుస్తకాన్ని గురించి 5, 6 భాగాలలో నేర్చుకొందాం. అసలు చిట్టాను గురించి తరవాత నేర్చుకొందాం.

BRAOU

4.6 కొనుగోళ్ళ పుస్తకం

వ్యాపారపు సరుకుల అరువు కొనుగోళ్ళను మాత్రమే ఈ పుస్తకంలో రాయాలి. వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థలలో వస్తువుల ఉత్పత్తికి ఉపయోగించే ముడిపదార్థాలను అరువుమీద కొన్నప్పుడు ఈ పుస్తకంలో రాస్తారు. ఇతర కొనుగోళ్ళు, అంటే సరుకుల లేదా ముడిపదార్థాల నగదు కొనుగోళ్ళు, అరువుకొనుగోళ్ళు ఈ పుస్తకంలో రాయగూడదు. కొనుగోళ్ళపుస్తకాన్ని – కొనుగోళ్ళచిట్టాఅని, కొనుగోళ్ల రోజువారీ పుస్తకమని, కొనుగోళ్ళ రిజిస్టరని, ఇన్‌వాయిస్ పుస్తకమని కూడా అంటారు.

ఇన్‌వాయిస్ (Invoice) :

ఇంతకు ముందే చెప్పినట్లు వస్తు ఆశ్రయసాక్ష్యభావన ప్రకారం ప్రతివ్యవహారానికి అది జరిగినట్లు సాక్ష్యాధారముండాలి. సాక్ష్యాధారం లేకుండా ఖాతాపుస్తకాల్లో వ్యవహారాలు రాయడం జరగదు. 'ఇన్‌వాయిస్' అనేది ఒక వ్యాపార పత్రం, బిల్లు, స్టేట్‌మెంట్. దీన్ని అమ్మకందారు (Seller) కొనుగోలుదారు (Purchaser) కు ఇస్తాడు. ఈ పత్రంలో ఆ సరుకుల పరిమాణం, ధర మొదలయిన వివరాలుంటాయి. దీన్నే మనం సర్వసాధారణంగా 'బిల్లు' (Bill) అని పిలుస్తుంటాం. ఇది కొనుగోలుదారుదృష్ట్యా కొనుగోలు ఇన్‌వాయిస్ లేదా వచ్చిన ఇన్‌వాయిస్ (Inward Invoice), అమ్మకందారు దృష్ట్యా అమ్మకం ఇన్‌వాయిస్ లేదా ఇచ్చిన ఇన్‌వాయిస్ (Outward Invoice)

వర్తకపు డిస్కౌంట్

చాలా వస్తువుల మీద వాటి ధర ముద్రించి ఉండటం మీరు గమనించి ఉంటారు. ఉదా : చిల్లర ధర రూ .... కంటె మించకూడదు. వస్తువుల మీద ముద్రించిన ధరను లేదా ఆ వస్తువును అమ్మవలసిన ధరను క్యాటలాగ్ ధర లేదా జాబితా ధర అంటారు. వస్తువును కొన్నప్పుడు మొదట క్యాటలాగ్‌ధర ప్రకారం ఇన్‌వాయిస్ తయారుచేసి తరవాత ఆ ధర మీద కొంతశాతం రిబేట్ లేదా తగ్గింపు ఇస్తారు. ఈ తగ్గింపును వర్తకపు డిస్కౌంట్ (Trade discount) అంటారు. కొనుగోలు దారు వర్తకపు డిస్కౌంట్ పోగా మిగిలిన నికరమొత్తాన్ని మాత్రమే అమ్మకందారుకు చెల్లిస్తాడు.

కాబట్టి వర్తకపు డిస్కౌంట్ అనేది అమ్మకందారు, కొనుగోలుదారుకు అమ్మకం సమయంలో క్యాటలాగ్ ధరమీద అనుమతించే తగ్గింపు. దీన్ని సాధారణంగా ఉత్పత్తిదారులు, టోకువ్యాపారస్తులు తమ ఖాతాదార్లకు అనుమతిస్తారు. వర్తకపు డిస్కౌంట్‌ను తగ్గించిన తరవాత మిగిలిన నికరమొత్తాన్ని మాత్రమే చెల్లించడం లేదా పుచ్చుకోవడం జరుగుతుంది కాబట్టి ఈ నికరమొత్తాన్ని మాత్రమే పుస్తకంలో రాయడం జరుగుతుంది. అందువల్ల వర్తకపు డిస్కౌంట్ ఖాతా పుస్తకాల్లో కనిపించదు.

కొనుగోళ్ళ పుస్తకం నమూనా కింది విధంగా ఉంటుంది.

కొనుగోళ్ళ పుస్తకం నమూనా

తేదీ		అమ్మకందారు పేరు, చిరునామా	వచ్చిన ఇన్వాయిస్ సంఖ్య	ఆ. పు పం.	మొత్తము రూ. పై.		రిమార్కులు
1		2	3	4	5		6

BRAOU

కొనుగోళ్ళ పుస్తకంలో రికార్డు చేయడం :

సరుకుల అరువు కొనుగోళ్ళను కొనుగోళ్ళ పుస్తకంలో ఈ విధంగారాస్తారు.
1. మొదటి వరసలో, అంటే తేదీ గడిలోని ఎడమవైపు ఉపగడిలో కొన్న సంవత్సరం, నెల రాస్తారు. కుడివైపు ఉపగడిలో కొన్న తేదీని రాస్తారు.
2. రెండో వరసలో, సరుకులను సరఫరాచేసిన పార్టీపేరు, చిరునామా రాస్తారు.
3. మూడో వరసలో వచ్చిన ఇన్వాయిస్ సంఖ్య రాస్తారు. సరుకులను అరువుపై కొన్నప్పుడు సరఫరాదారు (అమ్మకందారు) సరుకుల వివరాలున్న పత్రం (ఇన్వాయిస్ /క్రెడిట్ మెమో/బిల్లు) ఇస్తాడు. కొన్న వ్యాపారస్తునికి అది వచ్చిన ఇన్‌వాయిస్ (Inward Invoice) అట్లా వచ్చిన ఇన్‌వాయిస్‌ల కన్నింటికి వరస సంఖ్యలు ఇచ్చి ఫైల్ చేస్తారు. భవిష్యత్తులో రెఫరెన్స్ కోసం, ఆడిటర్లు ఆడిట్ చేయడం కోసం ఈ ఇన్వాయిస్‌లను జాగ్రత్తగా భద్రపరచాలి. వచ్చిన ఇన్‌వాయిస్‌లకు ఇచ్చిన వరస సంఖ్యను కొనుగోళ్ళ పుస్తకం, వచ్చిన ఇన్‌వాయిస్ సంబరువరసలో రాస్తారు. అట్లా రాయడం వల్ల మిగతా వివరాలు అవసరమైతే ఆ సంబరున్న ఇన్‌వాయిస్‌ను తీసి తెలుసుకోవచ్చు.
4. నాలుగో వరసలో ఆవర్జా పుటసంఖ్య (ఆ.పు.స) ను రాస్తారు. సరఫరాదారుల వ్యక్తిగత ఆవర్జా ఖాతాలలో ఆయా మొత్తాలను నమోదు చేస్తున్నప్పుడు ఆవర్జా పుట సంఖ్యను రాస్తారు.
5. అయిదో వరసలో సరఫరాదారుకు చెల్లించవలసిన మొత్తాన్ని రాస్తారు. మొదట కేటలాగ్ ధరతో ఇన్‌వాయిస్ తయారుచేస్తారని తరవాత వర్తకపు డిస్కౌంట్ రూపంలో తగ్గింపు అనుమతిస్తారని గుర్తుంచుకోవాలి. వర్తక డిస్కౌంట్ తీసివేసిన తరవాత వచ్చేది నికరంగా చెల్లించవలసిన మొత్తం. ఈ నికర మొత్తాన్ని మాత్రమే మొత్తం వరసలో రాయాలి. కొన్ని సందర్భాలలో అమ్మకం పన్ను విధిస్తారు. మరికొన్ని సందర్భాలలో ప్యాకింగ్, ఫార్వార్డింగ్ ఖర్చులను కూడా అదనంగా కలుపుతారు. అట్లాంటప్పుడు చెల్లించవలసిన ఇన్‌వాయిస్ ధర అంటే క్యాటలాగ్ ధరకు అమ్మకాలపన్ను, ప్యాకింగ్ ఫార్వార్డింగ్ ఖర్చులు మొదలైనవి కలిపి, అందులో నుంచి వర్తక డిస్కౌంట్ తీసివేయగా వచ్చేమొత్తం.
6. రిమార్కుల వరసలో ఇంకేదైనా అవసరమైన సమాచారముంటే దాన్ని రాస్తారు ఉదాహరణకు, ఏ తేదీన ఆ బిల్లు మొత్తాన్ని చెల్లించవలసింది, ఏ తేదీన చెల్లించింది మొదలైనవి.

కొనుగోళ్ళ పుస్తకం నుంచి నమోదులు :

కొనుగోళ్ళ పుస్తకం లో రాసిన వ్యవహారాలను అందుకు సంబంధించిన ఆవర్జా ఖాతాలో నమోదు చేయాలి . ఈ క్రింది విధంగా నమోదు (Posting) . చేయడం వల్ల జంటపద్దు పూర్తి అవుతుంది.
1. సరఫరాదారు (అమ్మకందారు) ఖాతాను క్రెడిట్ చేయండి : ప్రతి సరఫరాదారు పేరు మీద ప్రత్యేకంగా ఖాతాలను ఆవర్జాలో తెరవాలి. కొనుగోళ్ళ చిట్టాలో (వ్యవహారాన్ని రాసిన తరవాత) ఆవర్జాలోని సరఫరాదారు ఖాతాలో ఆ మొత్తాన్ని "By కొనుగోళ్ళఖాతా " అని క్రెడిట్ వైపున రాయాలి.
2. కొనుగోళ్ల ఖాతాను డెబిట్ చేయండి : వారానికొకసారి లేదా పదిహేను రోజుల కొకసారి లేదా నెలకొకసారి కొనుగోళ్ళ చిట్టాను కూడి, ఆ కాలంలో జరిగిన కొనుగోళ్ళ మొత్తాన్ని ఆవర్జాలోని కొనుగోళ్ళ ఖాతాలో "To వివిధాలు - అని కొనుగోళ్ళ పుస్తకం ప్రకారం" అని డెబిట్ వైపున రాయాలి.
ఆవిధంగా, సరఫరాదారుల వ్యక్తిగత ఖాతాలకు క్రెడిట్ చేసి, కొనుగోలు ఖాతాకు ఒకే మొత్తాన్ని డెబిట్ చేయడం ద్వారా జంటపద్దు పూర్తి అవుతుంది. డెబిట్, క్రెడిట్ లు చేసిన వ్యక్తిగత మొత్తాలు వేరువేరుగా ఉన్నప్పటికీ డెబిట్ మొత్తాలు, క్రెడిట్ మొత్తాలు సమానంగా ఉంటాయి.

ఉదాహరణ-1

మెస్సర్స్ శ్రీ హరి అండ్ కో వారి కొనుగోళ్ళ పుస్తకం కింది వ్యవహారాలను రికార్డు చేసి ఆవర్జా నమోదులు చూపండి.

1989		రూ.
జనవరి 2.	రామక్రిష్ణ వద్ద కొన్న సరుకులు	2,000
జనవరి 3.	సంజీవ వద్ద కొన్న సరుకు	3,000
జనవరి 4.	శ్రీ రామ్ వద్ద కొన్న సరుకుల విలువ	1,500
జనవరి 5.	రామక్రిష్ణ వద్ద కొన్న సరుకులు, 10% వర్తక డిస్కౌంట్‌తో	1,000
జనవరి 6.	సంజీవ వద్ద కొన్న సరుకులు, 20% డిస్కౌంట్‌తో	2,000
జనవరి 7.	శ్రీ రామ్ మనకమ్మిన సరుకులు	800

BRAOU

మెస్సర్స్ శ్రీహరి అండ్ కో వారి కొనుగోళ్ళ పుస్తకం (పుట సంఖ్య 36)

తేదీ	అమ్మకందారుపేరు చిరునామా	వచ్చిన ఇన్వాయిస్ సంఖ్య	ఆ పు. సం.	మొత్తం రూ పై	రిమార్కులు
1989					
జనవరి 2	రామకృష్ణ	1	70	2,000.00	
జనవరి 3	సంజీవ్	2	71	3,000.00	
జనవరి 4	శ్రీరామ్	3	72	1,500.00	
జనవరి 5	రామకృష్ణ	4	70	900.00	
జనవరి 6	సంజీవ్	5	71	1,600.00	
జనవరి 7	శ్రీరామ్	6	72	800.00	
జనవరి 7	మొత్తం		55	9,800.00	

గమనిక : వచ్చిన ఇన్‌వాయిస్‌ల సంఖ్య ఉదాహరణకు ఇచ్చినవి.

Dr అవర్ కొనుగోళ్ళ ఖాతా (పుట సంఖ్య 55) **Cr**

1989							
జనవరి 7	To వివిధాలు కొనుగోళ్ళ పుస్తకం ప్రకారం	36	9,800				

Dr రామకృష్ణ ఖాతా (పుట సంఖ్య 70) **Cr**

				1989			
				జనవరి 2	By కొనుగోళ్ళ ఖాతా	36	2,000
				జనవరి 5	By కొనుగోళ్ళ ఖాతా	36	900

Dr సంజీవ్ ఖాతా (పుట సంఖ్య 71) **Cr**

				1989			
				జనవరి 3	By కొనుగోళ్ళ ఖాతా	36	3,000
				జనవరి 6	By కొనుగోళ్ళ ఖాతా	36	1,600

Dr శ్రీరామ్ ఖాతా (పుట సంఖ్య 71) **Cr**

				1989			
				జనవరి 4	By కొనుగోళ్ళ ఖాతా	36	1,500
				జనవరి 7	By కొనుగోళ్ళ ఖాతా	36	800

BRAOU

అవగాహన ప్రశ్నలు ---- 2

i) కింద ఇచ్చిన ఏ రకమైన వ్యవహారాలను కొనుగోళ్ళ పుస్తకంలో రికార్డు చేస్తారు.

a) పరుకుల కొనుగోలుకు సంబంధించిన అన్ని వ్యవహారాలు
b) ఆరువు కొనుగోలుకు సంబంధించిన అన్ని వ్యవహారాలు
c) నగదు కొనుగోలుకు సంబంధించిన అన్ని వ్యవహారాలు
d) పరుకుల ఆరువు కొనుగోలుకు సంబంధించిన అన్ని వ్యవహారాలు

---

ii) కొనుగోలు పుస్తకం మొత్తాన్ని కింద చూపిన ఖాతాలో ఏ ఖాతాకు డెబిట్ వైపున నమోదు చేస్తారు.

a) అమ్మకాల ఖాతా

b) కొనుగోలు ఖాతా
c) మూల ధనం ఖాతా

4.7 కొనుగోలు వాపసుల పుస్తకం

సప్లయ్‌దారులకు వాపసుచేసిన వరుకులను రాయడానికి కొనుగోళ్ళ వాపసుల పుస్తకాన్ని ఉపయోగిస్తారు. కొనుగోలు చేసిన వరుకులకు సంబంధించి క్లెయిమ్ చేసిన నష్టపరిహారాలను, అలవెన్సులను రికార్డు చేయడానికి కూడా దీన్ని ఉపయోగిస్తారు. వీ వ్యాపారంలోనైనా కొనుగోలు చేసిన వరుకులను పాక్షికంగాగాని లేక పూర్తిగాగాని వాపసుచేయవలసిన అవసరం ఏర్పడవచ్చు. ఇందుకు కారణాలు వరుకు లోపభూయిష్టంగా ఉండడం కావచ్చు, నాణ్యమైనవి కాకపోవచ్చు, మార్గమధ్యంలో చెడిపోయి ఉండవచ్చు, తూకం తక్కువగా ఉండవచ్చు, చాలా ఆలస్యంగా అవసరం తీరిన తరువాత అందిఉండవచ్చు. అంగీకరించిన దానికంటే అధికంగా ధరను చార్జిచేసి ఉండవచ్చు మొదలైనవి. అట్లాంటప్పుడు వ్యాపారస్తుడు వరుకులను సప్లయిదారుకు తిరిగి వాపసు పంపించవచ్చు వ్యాపారం నుంచి వరుకులు బయటికి పోతాయి కాబట్టి వాటిని బయటికి పంపిన వాపసులు (Returns outwards) అని కొనుగోలు వాపసుల పుస్తకాన్ని 'బయటికి పంపిన వాపసుల పుస్తకం' అని కూడా అంటారు.గారు.

కొన్ని సందర్భాలలో సైన చెప్పిన కారణాలవల్ల వరుకులను సప్లయ్‌దారుకు వాపసు పంపడానికి బదులు, కొనుగోలుదారు వరుకులమే ఉంచుకొని ఏదోకొంత అలవెన్సు (నష్టపరిహారం)ను క్లెయిమ్ చేయవచ్చు. అందుకు సప్లయిదారుడు అంగీకరించవచ్చు.

డెబిట్ నోట్ (Debit Note)

సప్లయిదారుకు వరుకులను వాపసు పంపివ్వడు లేదా అతని వద్దనుంచి కొంత నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేసినప్పుడు, సప్లయిదారుకు డెబిట్ నోట్ అనే ఒక స్టేట్‌మెంట్ పంపడం జరుగుతుంది. వాపసు చేసిన వరుకుల విలువ మేరకు లేదా క్లెయిమ్ చేసిన నష్ట పరిహారం మేరకు అతని ఖాతాను డెబిట్ చేసినట్లు ఈ డెబిట్ నోట్ తెలియజేస్తుంది. డెబిట్ నోట్‌లో సప్లయిదారి పేరు, చిరునామా,వాపసుచేసిన వరుకుల వివరాలు లేదా క్లెయిమ్ చేసిన నష్టపరిహారం వివరాలు, అందుకుకారణాలు మొదలయిన వివరాలుంటాయి. డెబిట్ నోట్‌లకు వరస సంఖ్యలు వేసి, వాటి నకలు (ప్రతుల(Duplicate copies) నుజాగ్రత్తగా ఫైల్ చేస్తారు. డెబిట్ నోట్ నమూనా కింద విధంగా ఉంటుంది.

డెబిట్ నోట్

బుక్‌పార్డెజ్
పుస్తకాల, స్టేషనరీ విక్రేతలు
సంఖ్య . . . . . .

హైదరాబాదు
2-4-1989.

డెబిట్ నోట్

To
మెసర్స్ చెక్స్‌బుక్ పబ్లిషర్స్
దర్యాగంజ్
న్యూఢిల్లీ.

ఈ కింది విధంగా మీ ఖాతాను మేము డెబిట్ చేశాం	రూ	
రావ్ అండ్ రాజా రాసిన 'ఫైనాన్షియల్ అకౌంటింగ్' 5 పుస్తకాలు ఒక్కొక్కటి రూ.25	125	
తీసివేయండి 30% కాని మీరు అనుమతించిన వర్తక డిస్కౌంట్	25	
		100
పుస్తకాలు చినిగిపోయాయి. కొన్ని పేజీలు లేవు (వందరూపాయలు మాత్రమే)		
పుస్తకాలు 15-3-1989 నాడు కొన్నాము.		
మీ ఇన్వాయిస్ సంఖ్య 75 ఉంది.		
ఈ పుస్తకాలను V.P. పోస్టుద్వారా పంపుచున్నాము.		

× × × × × × × ×
బుక్‌పార్డెజ్ తరపున

BRAOU

కొనుగోలు వాపసు పుస్తకం నమూనా కింది విధంగా ఉంటుంది:

కొనుగోలు వాపసు పుస్తకం నమూనా

తేదీ		అమ్మకందారు పేరు, చిరునామా	డెబిట్ నోట్ సంఖ్య	అ పు ప	మొత్తము రూ పై		రిమార్కులు
1		2	3	4	5		6

కొనుగోలు వాపసు పుస్తకంలో రాయడం:

1. క్లెయిమ్ చేసిన లేదా సరుకులు వాపసు పంపిన తేదీ మొదటి పద్దులో రాయాలి.
2. ఎవరికి సరుకులు వాపసు పంపామో లేదా ఎవరినుండి నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేస్తున్నామో వారిపేరు, చిరునామా రెండో పద్దులో రాయాలి.
3. డెబిట్ నోట్ పద్దులో డెబిట్ నోట్ క్రమసంఖ్య రాయాలి.
4. అవర్జా నమోదులు చేసేటప్పుడు సప్లయ్‌దారు ఖాతాఉన్న పుటసంఖ్యను అవర్జా పుట సంఖ్య పద్దులో రాయాలి.
5. వాపసు పంపిన సరుకు నికర విలువను లేదా క్లెయిమ్ చేసిన నష్టపరిహారమొత్తాన్ని, మొత్తం పద్దులో రాయాలి. మొదట కొనుగోలు చేసినప్పుడు వర్తక డిస్కౌంటు ఇచ్చిఉన్నట్లయితే ఆ దామాషా డిస్కౌంట్‌ను ఇప్పుడు వర్తుబాటుచేసి నికర మొత్తాన్ని మాత్రమే ఇక్కడ రాయాలి. ఇంకొక విధంగా చెప్పాలంటే ఇప్పుడు వాపసు పంపిన సరుకులకుగాను సప్లయ్‌దారు ఖాతాకు ఎంత మొత్తం క్రెడిట్ చేశారో అంత మొత్తాన్ని ఇప్పుడు డెబిట్ చేయాలి. ఉదా: ఒక పుస్తకం క్యాటలాగ్ ధర రూ.25 లైతే, దాని మీద 20% డిస్కౌంట్ ఇచ్చిఉన్నట్లయితే, పుస్తకం ఒక్కింటికి రూ.20 చొప్పున మాత్రమే ఖాతాలో క్రెడిట్ చేసి ఉంటారు. 5 పుస్తకాలను వాపసుచేస్తే రూ 25 x 5 = 125 లలోనుంచి 20% డిస్కౌంట్ అంటే రూ25 తీసివేయగా రూ.100లు మాత్రమే సప్లయ్‌దారు ఖాతాకు ఇప్పుడు డెబిట్ చేయాలి. కాబట్టి ఇప్పుడు మొత్తం పద్దులో రూ.100 లు మాత్రమే రాయాలి.
6. రిమార్కుల పద్దులో, ఇందుకు సంబంధించిన ఉపయోగకరమైన సమాచారమేదైనా ఉన్నట్లయితే రాయవచ్చు.

కొనుగోలు వాపసు పుస్తకమునుంచి పోస్టింగులు

1. సప్లయ్‌దారు ఖాతాను డెబిట్ చేయండి : కొనుగోలు వాపసుల పుస్తకంలో రాసిన పద్దులను అవర్జాలోని సప్లయ్‌దారుని ఖాతాలో "To కొనుగోలు వాపసు ఖాతా, అనిగాని లేదా బయటికి పంపిన వాపసుల ఖాతా" అని గాని డెబిట్ వైపున రాయాలి.
2. కొనుగోలు వాపసుల ఖాతాను క్రెడిట్ చేయండి. : వారంవారం గాని, వెంకొకసారి గాని కొనుగోలు వాపసుల పుస్తకంలో రాసిన పద్దులను కూడి ఆ మొత్తాన్ని అవర్జాలోని కొనుగోలు వాపసుల ఖాతాలో "By వివిధాలు -కొనుగోలు వాపసుల పుస్తకం ప్రకారం" అని క్రెడిట్ వైపున రాయాలి.

ఉదాహరణ – 2 : (ఉదాహరణ - 1 చూడండి.)

			రూ
1989			
జనవరి	10	రామకృష్ణకు పంపిన వాపసులు (ఇన్‌వాయిస్ 1 చూడండి)	100
"	12	పంజీవ్‌కు పంపిన సరుకు వాపసులు (ఇన్‌వాయిస్ 5 చూడండి) వీటిమీద 20% వర్తకపు డిస్కౌంట్ ఇచ్చి ఉన్నారు	200
"	15	శ్రీరామ్‌కు పంపిన సరుకు వాపసులు (ఇన్‌వాయిస్ 6 చూడండి)	60

పై వ్యవహారాలను మెసర్స్ శ్రీహరి & కో కొనుగోలు వానుల పుస్తకంలో రాసి ఆవర్జ నమోదులు చూడండి.

జవాబు

మెసర్స్ శ్రీహరి అండ్ కో వారి కొనుగోలు వానుల పుస్తకం (పుట సంఖ్య 20)

తేదీ	అమ్మకందారు పేరు, వివరాలు	డెబిట్ నోట్ *	ఆ.పుస్త.	మొత్తం రూ	పై
1989					
జనవరి 10	రామకృష్ణ	10	70	100	00
జనవరి 12	వంకీ	11	71	160	00
జనవరి 15	శ్రీరామ్	12	72	60	00
జనవరి 20	మొత్తం		89	320	00

* డెబిట్ నోట్ సంఖ్యలు ఉదాహరణకు ఇచ్చినవి.

మెసర్స్ శ్రీహరి అండ్ కో వారి ఆవర్జ

Dr రామకృష్ణ ఖాతా (పుట సంఖ్య 70) Cr

1989 జనవరి 10	To కొనుగోలు వానుల ఖాతా	20	100

Dr వంకీ ఖాతా (పుట సంఖ్య 71) Cr

1989 జనవరి 12	To కొనుగోలు వానుల ఖాతా	20	160

Dr శ్రీరామ్ ఖాతా (పుట సంఖ్య 72) Cr

1989 జనవరి 15	To కొనుగోలు వానుల ఖాతా	20	60

Dr కొనుగోలు వానుల ఖాతా (పుట సంఖ్య 89) Cr

1989 జనవరి 20	By వివిధాలు-కొనుగోలు వానుల పుస్తకం ప్రకారం	20	320=00

అభ్యాస ప్రశ్న – 3

వరుసల కొనుగోలు వానులకు సంబంధించిన వ్యవహారాలను కింద చూపిన ఏ పుస్తకంలో రికార్డు చేస్తారు.

a) కొనుగోలు పుస్తకం
b) అమ్మకాల వానుల పుస్తకం
c) కొనుగోలు వానుల పుస్తకం

BRAOU

4.8 అమ్మకాల పుస్తకం

వ్యాపార సరుకుల అరువు అమ్మకాలను రాయడానికి ఈ పుస్తకాన్ని ఉపయోగిస్తారు. మిగతా అమ్మకాలు – నగదు అమ్మకాలు లేదా ఇతర ఆస్తుల నగదు / అరువు అమ్మకాలు – ఈ పుస్తకంలో వ్రాయరు. అమ్మకాల పుస్తకాన్ని –అమ్మకాల చిట్టాఅని, అమ్మకాల రోజువారి పుస్తకమని, అమ్మకాల రిజిస్టర్ అని, రోజువారీ పుస్తకమని కూడా పిలుస్తారు. అమ్మకాల పుస్తకం నమూనా కింది విధంగా ఉంటుంది.

అమ్మకాల పుస్తకం నమూనా .....

తేదీ	ఖాతాదారు పేరు, చిరునామా	ఇచ్చిన ఇన్వాయిస్ సంఖ్య	అ పు. న	మొత్తము రూ పై	రిమా ర్కులు
1	2	3	4	5	6

అమ్మకాల పుస్తకంలో రికార్డు చేయడం

అమ్మకాల పుస్తకంలో కింది విధంగా పద్దులు రాస్తారు :–

1. తేదీ వరసలో అరువు అమ్మకం తేదీని రాస్తారు
2. రెండోవరసలో ఎవరికైతే సరుకులను అరువుపై అమ్మామో, ఆ ఖాతాదారు పేరు చిరునామా రాస్తారు.
3. సరుకులను అమ్మినప్పుడు ఖాతాదారుకొక బిల్లు లేదా ఇన్వాయిస్ ఇస్తారు. ఖాతాదారు కది వచ్చిన ఇన్వాయిస్, అమ్మకం దారుకది ఇచ్చిన ఇన్వాయిస్, ఈ ఇన్వాయిస్‌లకు వరస సంఖ్య ఇచ్చి ఫైల్ చేయాలి. ఇచ్చిన ఇన్వాయిస్ సంఖ్య, భవిష్యత్‌లో పరామర్శ కోసం,మూడో వరసలో రాస్తారు.
4. ఆవర్జాపుట సంఖ్య వరసలో ఖాతాదారు ఖాతాఉన్న పుట సంఖ్యను, వ్యవహారాన్ని నమోదు చేసేటప్పుడు, రాస్తారు.
5. మొత్తం వరసలో వ్యాపారస్తునికి వికరంగా రావలసిన మొత్తాన్ని – అంటే క్యాటలాగ్ ధరలోనుంచి వర్తకపు డిస్కౌంట్ పోగా మిగిలిన మొత్తాన్ని – రాస్తారు.

అమ్మకాల పుస్తకం పద్దులు రాయడానికి ఇచ్చిన ఇన్వాయిస్ ప్రాతిపదికగా ఉంటుంది. దీన్ని మామూలుగా క్యాటలాగ్ ధరతో తయారుచేసి తరవాత వర్తకపు డిస్కౌంట్‌ను తగ్గించి నికర మొత్తాన్ని చూపిస్తారు. అమ్మకాల పుస్తకం మొత్తం వరసలో ఈ నికర మొత్తాన్ని మాత్రమే అమ్మకాల రాబడిగా రాస్తారు. అయితే కొన్ని సందర్భాలలో ఈ నికర మొత్తానికి అమ్మకం పన్ను కూడా కలుపుతారు. అంతేగాక ప్యాకింగ్ ఫార్వార్డింగ్ చార్జీలు కూడా కలవవచ్చు. ఇన్వాయిస్ ధరలో అమ్మకం పన్ను, ప్యాకింగ్, ఫార్వార్డింగ్, చార్జీలు మొదలైనవి కలిసిఉన్నట్లయితే వాటిని అమ్మకపు రాబడినుంచి వేరుచేయాలి. కాని సౌకర్యం కోసం వాటినిక్కడ వదలివేశాం.

అమ్మకాల పుస్తకం నుంచి నమోదులు

ఈ పుస్తకంలో రాసిన అరువు అమ్మకాలను ఆవర్జాలోని ఆయా ఖాతాలలో నమోదు చేస్తారు. కింది విధంగా జంటపద్దు పూర్తవుతుంది.

1. ఖాతాదారు ఖాతాను డెబిట్ చేయండి : ఆవర్జాలో ప్రతి ఖాతాదారు పేరు మీద ఒక ఖాతాను తెరిచి, ఆయా ఖాతాలో వ్యవహార తేదీని, మొత్తాన్ని, 'To అమ్మకాల ఖాతా, అని డెబిట్ వైపున రాయాలి.

2. అమ్మకాల ఖాతాను క్రెడిట్ చేయండి : నియతకాలికంగా అమ్మకాల పుస్తకం మొత్తాన్ని కూడి, ఆ మొత్తాన్ని ఆవర్జాలోని అమ్మకాల ఖాతాలో క్రెడిట్ వైపున ఆ మొత్తాన్ని కూడిన తేదీనివేస్తూ "By వివిధాలు – అమ్మకాల పుస్తకం ప్రకారం" అని రాయాలి.

ఉదాహరణ – 3

కింది వ్యవహారాలను ఆంధ్రా రైస్‌మిల్స్, విజయవాడ వారి పుస్తకాల్లో రాసి ఆవర్జా నమోదులు కూడా చూడండి.

1989

ఏప్రిల్ 1 ఫైన్ రైస్ ట్రేడర్స్, వరంగల్ వారికి 10% డిస్కౌంట్‌తో క్వింటాల్ ఒక్కింటికి రూ 300 చొప్పున 100 క్వింటాళ్ళ అతి మేలు రకం బియ్యం అమ్మారు.

" 3. ఫెయిర్ ప్రైస్ షాప్, కడప వారికి 5% డిస్కౌంట్‌తో క్వింటాల్ ఒక్కింటికి రూ 200 చొప్పున 50 క్వింటాళ్ళ ముతక బియ్యాన్ని అమ్మారు.

" 5. గణపతి రైస్ మర్చంట్స్ విశాఖపట్టణం వారికి 7.5% డిస్కౌంట్‌తో క్వింటాల్ ఒక్కింటికి రూ 250 చొప్పున 75 క్వింటాళ్ళ మేలురకపు బియ్యం అమ్మారు.

జవాబు

ఆంధ్ర రైస్‌మిల్స్, విజయవాడ వారి అమ్మకాల పుస్తకం (పుట సంఖ్య 155)

తేది		ఖాతాదారు పేరు, చిరునామా	ఇచ్చిన ఇన్‌వాయిస్ సంఖ్య	ఆ. పు. స.	మొత్తం రూ	పై	రిమార్క్‌లు
1989 ఏప్రిల్	1	ఫైన్‌రైస్ ట్రేడర్స్ వరంగల్	22	102	27,000	00	
"	3	ఫెయిర్ ప్రైస్ షాప్ కడప	23	103	9,500	00	
"	5	గణపతి రైస్‌మర్చంట్స్ విశాఖపట్టణం	24	104	17,343	75	
"	7	మొత్తం		100	53,843	75	

గమనిక : 1. ఇచ్చిన ఇన్‌వాయిస్ సంఖ్యలు ఉదాహరణకు ఇచ్చినవి.

2. ఇన్‌వాయిస్ మొత్తానికి అదనంగా ఇతర వివరాలు కూడా ఇవ్వాలనుకుంటే వాటిని పేరు, చిరునామా వరుసలో కింది విధంగా ఇవ్వవచ్చు

ఫైన్ రైస్ ట్రేడర్స్, వరంగల్ రూ 100 క్వింటాళ్ళు రూ 300 చొప్పున 30,000
తీసేయండి. 10% డిస్కౌంట్ 3,000
27,000

ఆంధ్ర రైస్‌మిల్స్ ఆవర్జ

ఫైన్ రైస్ ట్రేడర్స్ వరంగల్ వారి ఖాతా (పుట సంఖ్య 102)

1984 ఏప్రిల్ 1	To అమ్మకాల ఖాతా	155	27,000	

ఫెయిర్ ప్రైస్‌షాప్ కడప, వారి ఖాతా (పుట సంఖ్య 103)

1989 ఏప్రిల్ 2	To అమ్మకాల ఖాతా	155	9,500	

గణపతి రైస్ మర్చంట్ విశాఖపట్టణం వారి ఖాతా (పుట సంఖ్య 104)

1989 ఏప్రిల్ 5	To అమ్మకాల ఖాతా	155	17,343-75	

అమ్మకాల ఖాతా (పుట సంఖ్య 100)

1989 ఏప్రిల్ 4	By వివిధాలు- అమ్మకాల పుస్తకం ప్రకారము	155	53,843-75	

BRAOU

అవగాహన ప్రశ్న – 4

అరువుకు అమ్మిన సరుకులను కింద చూపిన ఏ పుస్తకంలో రికార్డు చేస్తారు.

a) అమ్మకాల పుస్తకం
b) అమ్మకాల వాపసుల పుస్తకం
c) కొనుగోలు పుస్తకం

4.9 అమ్మకాల వాపసుల పుస్తకం

అమ్మకాల వాపసుల పుస్తకాన్ని ఖాతాదారులు వాపసుచేసిన సరుకులను రికార్డు చేయడానికి ఉపయోగిస్తారు. వస్తువులు పగిలిపోవడం, విరిగిపోవడం, తక్కువతూకం మొదలైన కారణాలవల్ల ఖాతాదారులకు అనుమతించిన నష్టపరిహారాన్ని లేదా అలవెన్సులను కూడా ఈ పుస్తకంలో రాస్తారు . వ్యాపారస్తుడు తాము కొన్న సరుకులను అనేక కారణాల వల్ల తిరిగి వాపసు పంపుతాడని కొనుగోలు వాపసుల పుస్తకంను చర్చిస్తున్నప్పుడు తెలుసుకొన్నాము. అదేవిధంగా వ్యాపారస్తుని ఖాతాదారులు కూడా అతనికి సరుకులను వాపసు పంపవచ్చు. వాటిని అమ్మకాల వాపసులు అంటారు. సరుకులు వ్యాపారంలోకి వస్తున్నాయి కాబట్టి వాటిని వచ్చిన వాపసులు (Returns Inwards) అని కూడా అంటారు. అదేవిధంగా ఖాతాదారులు క్లెయిమ్ చేసిన అలవెన్సులను కూడా వ్యాపారస్తుడు వాటిని అంగీకరించినట్లయితే ఈ పుస్తకంలో రాస్తారు. అమ్మకాల వాపసుల పుస్తకను వచ్చిన వాపసుల పుస్తకం అనికూడా పిలుస్తారు.

క్రెడిట్ నోట్ (Credit Note)

ఖాతాదారుడు సరుకులను వాపసు పంపినప్పుడు లేదా అలవెన్సును క్లెయిమ్ చేసినప్పుడు క్రెడిట్ నోట్‌ను తయారుచేసి అతనికి పంపుతారు. ఇందులో ఖాతాదారుని పేరు, చిరునామా ఖాతాదారుడు వాపసుపంపగా వచ్చిన సరుకుల వివరాలు ఉంటాయి. వాపసు పంపిన సరుకుల విలువ మేరకు లేదా అతనికి అనుమతించిన అలవెన్సు మేరకు అతని ఖాతాను క్రెడిట్ చేయడమైందని అతనికి తెల్పుతుంది. అమ్మకాల వాపసుల పుస్తకంలో వ్యవహారాలను రాయడానికి ప్రాతిపదిక ఈ క్రెడిట్ నోటే. క్రెడిట్ నోటులకు వరస సంఖ్య ఇచ్చి వాటి సకళ్ళను ఫైల్ చేస్తారు. క్రెడిట్ నోట్ నమూనాను కింద ఇచ్చాం. (ఇంతకు ముందు డెబిట్ నోట్‌కు ఇచ్చిన వివరణను కూడా చూడండి.)

క్రెడిట్ నోట్

తేదీ 10-4-1989

బుక్‌బుక్ పబ్లిషర్
దర్యాగంజ్, కొత్తఢిల్లీ
సంఖ్య . . . . . .

క్రెడిట్ నోట్

To
మెసర్స్ బుక్ వ్యారైడ్
హైదరాబాద్

మీ ఖాతా మేము కింది విధంగా క్రెడిట్ చేశాం

	రూ	రూ
రావ్ అండ్ రాజా రాసిన హైవాల్యూమ్ అకౌంటింగ్ 5 పుస్తకాలు ఒక్కొక్కటి రూ.25ల చొప్పున	125=00	
తీసివేయండి : డిస్కౌంట్ (సందర్భానుసారం మాత్రమే)	25=00	100=00

V.P. ద్వారా పంపిన పుస్తకాలు 10-4-1989 నాడు మిళ్ళాయి.

× × × × × × × ×
బుక్‌బుక్ పబ్లిషర్ తరపున

BRAOU

అమ్మకాల వాపసుల పుస్తకం నమూనా కిందివిధంగా ఉంటుంది.

అమ్మకాల వాపసుల పుస్తకం నమూనా

తేదీ		శాతాదారు పేరు, చిరునామా	క్రెడిట్ నోట్ సంఖ్య	అ పు. వ	మొత్తము రూ పై		రిమార్కులు
1		2	3	4	5		6

అమ్మకాల వాపసుల పుస్తకంలో రికార్డు చేయడం

క్రెడిట్ నోట్ తేదీని మొదటి వరసలోను, ఏ శాతాదారు సరుకులను వాపసు పంపాడో లేదా ఎవరికి అలవెన్సును అనుమతించామో అతని పేరు, చిరునామా రెండో వరసలోను, క్రెడిట్ నోట్ మూడో వరసలోను, శాతాదారు ఆవర్జా శాతా పుటసంఖ్య ఆవర్జా పుటసంఖ్య వరసలోను, వాపసు పంపిన సరుకుల నికరవిలువను లేదా అనుమతించిన అలవెన్సు మొత్తాన్ని మొత్తం వరసలోను రాయాలి.

అమ్మకాల వాపసుల పుస్తకం నుంచి నమోదులు.

1. నియత కాలికంగా కూడిన మొత్తంతో అమ్మకాల వాపసుల శాతా లేదా వచ్చిన వాపసుల శాతాను "To వినిధాలు - అమ్మకాల వాపసుల పుస్తకం ప్రకారం" అని రాస్తూ డెబిట్ చేయాలి.

2. సరుకులను వాపసు చేసిన లేదా అలవెన్సును అనుమతించిన శాతాదారు శాతాను "By అమ్మకాల వాపసుల శాతా" అని రాస్తూ క్రెడిట్ చేయాలి.

ఉదాహరణ – 4 : (ఉదాహరణ 3 చూడండి)

1989

ఏప్రిల్ 6 ఫైన్‌రైస్ ట్రేడర్స్ వరంగల్ వారు 5 క్వింటాళ్ళ బియ్యాన్ని, అవి అతిమేలు రకమైన బియ్యం కాదని, అవి ఉప్పుడు బియ్యమని వాపసు పంపారు. (క్వింటాల్ ఒక్కంటికి రూ 1 300, డిస్కౌంట్ 10%)

9 ఫెయిర్ ప్రైస్‌షాప్, కడప వారు తమకు 48 క్వింటాళ్ళ బియ్యం మాత్రమే ముట్టాయని తెలియజేస్తూ 2 క్వింటాళ్ళ తక్కువ తూకానికి అలవెన్సును క్లెయిమ్ చేశారు. (క్వింటాల్ ఒక్కంటికి రూ 200, డిస్కౌంట్ 5%)

Dr. BRAOU
LIBRARY

Acc. No: T-3444
Class No: 380 GAN

ఆంధ్ర రైస్‌మిల్స్, విజయవాడ వారి అమ్మకాల వాపసుల పుస్తకం (పుట సంఖ్య 78)

తేదీ		ఖాతాదారు పేరు, చిరునామా	క్రెడిట్ నోట్ సంఖ్య	ఆ పు. న.	మొత్తం రూ	పై	రిమార్కులు
1989 ఏప్రిల్	6	ఫైన్‌రైస్ ట్రేడర్స్, వరంగల్	14	102	1,350	00	
	9	ఫేయిర్ ప్రైస్‌షాప్, కడప	15	103	380	00	
"	15	మొత్తం		105	1,730	00	

గమనిక : క్రెడిట్ నోట్ సంఖ్యలు ఉదాహరణకు ఇచ్చినవి.

ఆంధ్ర రైస్ మిల్స్ వారి ఆవర్జ

ఫైన్‌రైస్ ట్రేడర్స్, వరంగల్ వారి ఖాతా (పుట సంఖ్య 10 2)

				1989 ఏప్రిల్ 6	By అమ్మకాల వాపసుల ఖాతా	78	1,350

ఫేయిర్ ప్రైస్‌షాప్, కడప వారి ఖాతా (పుట సంఖ్య 103)

				1989 ఏప్రిల్ 9	By అమ్మకాల వాపసుల ఖాతా	78	380

అమ్మకాల వాపసుల ఖాతా (పుట సంఖ్య 105)

1989 ఏప్రిల్	5	To వివిధాలు -అమ్మకాల వాపసుల పుస్తకం ప్రకారం		78	1,730		

ఇంతవరకు సౌకర్యం కోసం ప్రతి పుస్తకాన్ని ప్రత్యేకంగాను స్వతంత్రంగాను చూపాం. నాలుగు పుస్తకాలకు సంబంధించిన వ్యవహారాలతో ఇప్పుడొక ఉదాహరణను కింద ఇస్తున్నాం.

ఉదాహరణ – 5

ఈ కింది వ్యవహారాలను నరసింహం అండ్ కో పుస్తకాలలో రాయండి

1989
జనవరి 2 ఎలక్ట్రికల్ అప్లియన్సెస్ లిమిటెడ్ వారివద్ద అరువుకు కొన్న సరుకులు : –
ఒక్కొక్కటి రూ 40/ చొప్పున 25 వాటర్ హీటర్లు
ఒక్కొక్కటి రూ. 50 / చొప్పున 10 ఎలక్ట్రికల్ స్టవ్‌లు
ఒక్కొక్కటి రూ. 60 / చొప్పున 15 ఇస్త్రీ పెట్టెలు
వర్తకపు డిస్కౌంట్ 20%.

" 5. హరిప్రసాద్ అండ్ సన్స్‌కు అరువుమీద అమ్మింది :
ఒక్కొక్కటి రూ50 చొప్పున 10 వాటర్ హీటర్లు
ఒక్కొక్కటిరూ 60 చొప్పున 5 ఎలక్ట్రికల్ స్టవ్‌లు
ఒక్కొక్కటి రూ 75 చొప్పున 5 ఇస్త్రీ పెట్టెలు
వర్తక డిస్కౌంట్ 10%

BRAOU

జనవరి 7. ఎలక్ట్రికల్ అప్లయన్సెస్ వారికి లోపభూయిష్టంగావున్న 2 వాటర్ హీటర్లను 2 ఇస్త్రీ పెట్టెలను వాపసు చేశారు.

" 10. హరిప్రసాద్ అండ్ సన్స్ వారు లోపభూయిష్టంగా ఉందని ఒక ఎలక్ట్రిక్ స్టౌవ్‌ను వాపసు పంపారు.

" 12. ఆ స్టౌవ్‌ను ఎలక్ట్రికల్ అప్లయన్సెస్ లిమిటెడ్ వారికి వాపసు పంపారు.

" 14. స్టైలిలైజర్స్ లిమిటెడ్ వారివద్ద అరువు మీద ఒక్కొక్కటి రూ 250 / – చొప్పున 10. TV స్టైలిలైజర్లను కొన్నారు. వర్తకపు డిస్కౌంట్ 25%

" 18. నంజీవ్ ఎలక్ట్రానిక్స్ వారికి ఒక్కొక్కటి రూ 300 చొప్పున 5 స్టైలిలైజర్లను 15% డిస్కౌంట్‌తో అమ్మారు.

" 19 ఒక స్టైలిలైజర్‌ను కృష్ణకు రూ 300 ల నగదుకు అమ్మారు.

" 22. నరేష్ ఇంజనీరింగ్ కం. వారి వద్ద ఒక్కొక్కటి రూ. 350 చొప్పున 10 టేబుల్ ఫంకాలను అరువు మీద కొన్నారు. డిస్కౌంట్ 20%

" 26 హరిప్రసాద్ అండ్ సన్స్ వారికి 10 టేబుల్ ఫంకాలను,రూ 350 చొప్పున 10% వర్తకపు డిస్కౌంట్‌తో అరువుమీద అమ్మారు.

" 30 హరిప్రసాద్ అండ్ సన్స్ వారు ఒక టేబుల్ ఫంకాను లోపభూయిష్టంగా ఉందని వాపసుచేయగా, దాన్ని అదే రోజున నరేష్ ఇంజనీరింగ్ కంపెనీ వారికి వాపసు చేశారు.

జవాబు

కొనుగోళ్ళ పుస్తకం

తేదీ		అమ్మకందారు పేరు చిరునామా		వచ్చిన ఇన్‌వాయిస్ సంఖ్య	ఆ. పు. స.	మొత్తం రూ. పై	రిమార్కులు
1989 జనవరి	2	ఎలక్ట్రికల్ అప్లయన్సెస్ లిమిటెడ్	రూ				
		ఒక్కొక్కటి రూ. 40 చొప్పున 25 వాటర్ హీటర్లు	1,000				
		ఒక్కొక్కటి రూ.50 చొప్పున 10 ఎలక్ట్రికల్ స్టౌవ్‌లు	500				
		ఒక్కొక్కటి రూ. 60 చొప్పున 15 ఇస్త్రీపెట్టెలు	900				
			2,400				
		తీసివేయండి : వర్తకపు డిస్కౌంట్ 20%--	480			1,920 . 00	
	14	స్టైలిలైజర్స్ లిమిటెడ్	రూ				
		ఒక్కొక్కటి రూ 250 చొప్పున 10 స్టైలిలైజర్లు	2,500				
		తీసివేయండి : 25% డిస్కౌంట్	625			1,875 . 00	
	22	నరేష్ ఇంజనీరింగ్ కంపెనీ					
		ఒక్కొక్కటి రూ. 350 చొప్పున 10 టేబుల్ ఫంకాలు	3,500				
		తీసివేయండి : 20% డిస్కౌంట్	700			2,800 . 00	
	31	మొత్తం				6,592 . 00	

BRAOU

కొనుగోళ్ళ నాసనుల పుస్తకం

తేదీ		అమ్మకందారు పేరు వివరాలు		డెబిట్ నోటీ సంఖ్య	అ. పు. స.	మొత్తం రూ. పై	రిమార్కులు
1989 జనవరి	7	ఎలక్ట్రికల్ అప్లయన్సెస్	రూ				
		ఒక్కొక్కటి రూ. 40 చొకు 2 నాటర్ హీటర్లు	80				
		ఒక్కొక్కటి రూ. 60 చొకు 2 ఇస్త్రీపెట్టెలు	120				
			200				
		తీసేయండి : సర్వకపు డిస్కౌంట్ 10%—	40			160 . 00	
	12	ఎలక్ట్రికల్ అప్లయన్సెస్ లిమిటెడ్	రూ				
		ఒక ఎలక్ట్రిక్ స్టోవ్	50				
		తీసేయండి : డిస్కౌంట్ 20%	10			40 . 00	
	20	నరేష్ ఇంజనీరింగ్ కంపెనీ ఒక టేబుల్ పంకా	350				
		తీసివేయండి : డిస్కౌంట్ 20%	70			280 . 00	
	31	మొత్తం				480 . 00	

అమ్మకాల పుస్తకం

తేదీ		కొనుగోళ్ళ వివరాలు		ఇచ్చిన ఇన్‌వాయిస్ సంఖ్య	అ. పు. స.	మొత్తం రూ. పై	రిమార్కులు
1989 జనవరి	5	హరిప్రసాద్ అండ్ సన్స్	రూ				
		ఒక్కొక్కటి రూ. 50 చొకు 10 నాటర్ హీటర్లు	500				
		ఒక్కొక్కటి రూ.60 చొకు 5 ఎలక్ట్రికల్ స్టోవ్‌లు	300				
		ఒక్కొక్కటి రూ. 75 చొకు 15 ఇస్త్రీపెట్టెలు	375				
			1,175				
		తీసేయండి : 10% డిస్కౌంట్ —	117.50			1,057. 50	
	18	సంజీవ్ ఎలక్ట్రానిక్స్	రూ				
		ఒక్కొక్కటి రూ 300 చొకు 5 స్టెబిలైజర్లు	1,500				
		తీసేయండి : డిస్కౌంట్ 15%	225			1,275 . 00	
	20	హరిప్రసాద్ అండ్ సన్స్					
		ఒక్కొక్కటి రూ. 350 చొకు 10 టేబుల్ పంకాలు	3,500				
		తీసివేయండి : డిస్కౌంట్ 10%	350			3,150 . 00	
	31	మొత్తం				5,482. 50	

గమనిక : క్రిష్ణకు రూ 300 ల నగదు అమ్మకం అమ్మకాల పుస్తకంలో రాయరు. దాన్ని నగదు పుస్తకంలో రాస్తారు.

BRAOU

[illegible]

తేదీ	శాలాదారు పేరు వివరాలు	క్రెడిట్ నోట్ సంఖ్య	ఆ పు. స.	మొత్తం రూ. పై	రిమార్కులు
1989 జనవరి 10	హరిప్రసాద్ అండ్ సన్స్ రూ.60 చొప్పు ఒక ఎలక్ట్రిక్ స్టాన్ డిస్కౌంట్ పోగా			54 . 00	
" 30	హరిప్రసాద్ అండ్ సన్స్ రూ.350 చొప్పు ఒక టేబుల్ పంకా డిస్కౌంట్ పోగా			315 . 00	
31	మొత్తం			369 . 00	

సరసింహం అండ్ కో నారి ఆవర్జా
ఎలక్ట్రికల్ అప్లియెన్సెస్ లిమిటెడ్ ఖాతా

Dr. Cr.

1989 జనవరి 7	To కొనుగోలు వాపసుల ఖాతా		160	1989 జనవరి 2	By కొనుగోళ్ళ ఖాతా		1,920
" 12	To కొనుగోలు వాపసుల ఖాతా		40				

స్టెబిలైజర్స్ లిమిటెడ్ ఖాతా

Dr. Cr.

				1989 జనవరి 2	By కొనుగోళ్ళ ఖాతా		1,875

నరేష్ ఇంజనీరింగ్ కంపెనీ ఖాతా

Dr. Cr.

1989 జనవరి 30	To కొనుగోలు వాపసుల ఖాతా →		280	1989 జనవరి 22	By కొనుగోళ్ళ ఖాతా		2,800

కొనుగోళ్ళ ఖాతా

Dr. Cr.

1989 జనవరి, 31	To వివిధాలు కొనుగోళ్ళ పుస్తకంప్రకారం		6,595				

BRAOU

Dr. కొనుగోలు వాపసుల ఖాతా **Cr.**

			1989 జనవరి 31	By వివిధాలు కొనుగోలు వాపసుల పుస్తకం ప్రకారం		480

Dr. హరిప్రసాద్ అండ్ సన్స్ **Cr.**

1989 జనవరి 5	To అమ్మకాల ఖాతా	1,057.50	1989 జనవరి 10	By అమ్మకాల వాపసుల ఖాతా		54
" 26	To అమ్మకాల ఖాతా	3,150.00	" 30	By అమ్మకాల వాపసుల ఖాతా		315

Dr. సంజీవ్ ఎలక్ట్రానిక్స్ ఖాతా **Cr.**

1989 జనవరి 18		1,275				

Dr. అమ్మకాల ఖాతా **Cr.**

			1989 జనవరి 31	By వివిధాలు అమ్మకాల పుస్తకం ప్రకారం		5482.50

Dr. అమ్మకాల వాపసుల ఖాతా **Cr.**

1989 జనవరి 31	To వివిధాలు- అమ్మకాల వాపసుల పుస్తకం ప్రకారం		360			

వరుసల వద్దతి పుస్తకాలు (Columnar Books)

ఒకటికంటే ఎక్కువ వస్తువులతో వ్యాపారం చేస్తూ వస్తువు వారీగా వివరాలు ఉండాలనుకున్నప్పుడు ప్రత్యేక పుస్తకాలలో అదువు వరుసలను అందుకోసం ఏర్పాటుచేసుకొనవచ్చు. ఉదాహరణకు, ఒక ఎలక్ట్రానిక్స్ డీలర్ మూడు ప్రధాన వస్తువులు – అంటే టెలివిజన్లు రేడియోలు, టేప్‌రికార్డులు – తో వ్యాపారం చేస్తుంటే అతని కొనుగోలు పుస్తకం కింది విధంగా ఉంటుంది.

బహువరుసల కొనుగోళ్ళ పుస్తకం

తేదీ	వస్తోదారుని పేరు	వచ్చిన ఇన్వాయిస్ సంఖ్య	అ. పు. సం.	ఇన్‌వాయిస్ మొత్తం రూ	T.Vs రూ	రేడియోలు	టేప్ రికార్డర్లు	ఇతరాలు
1-4-1989	విజయ ఎలక్ట్రానిక్స్			15,000	8,000	3,000	4,000	

BRAOU

నేరుగా నమోదు చేయడం (Direct Posting) :

వ్యవహారాలను పుస్తకంలో వ్రాయకుండానే ఓచర్ల నహాయంతో వాటి ఆపర్టు ఖాతాంలో నేరుగా నమోదు చేయవచ్చు. వ్యవహారాలను మొదట పుస్తకంలో రాసి తరవాత ఆపర్టులో నమోదు చేయడాన్ని మనం ఇంతకుముందే చూశాం. దానికి బదులుగా ఓచర్లు - అంటే వ్యవహార సాక్ష్య పత్రాలను వచ్చిన ఇన్ వాయిస్‌లని, ఇచ్చిన ఇన్ వాయిస్‌లని డెబిట్ నోట్ లని, క్రెడిట్ నోట్ లని వేరువేరుగా విభజించి సైల్ చేసి, వాటి నహాయంతో అయా ఆపర్టు ఖాతాంలో నేరుగా నమోదు నేయవచ్చు. ఇట్లాంటప్పుడు ప్రత్యేక పుస్తకాలను ఉపయోగించవలసిన అవసరం లేదు. ఉదాహరణకు, అరువుకు సరుకులు కొన్నప్పుడు ఇన్ వాయిస్ వస్తుంది. ఈ వచ్చిన ఇన్ వాయిస్, ఆధారంగా కొనుగోళ్ల ఖాతాను డెబిట్ చేస్తారు. సప్లయరు ఖాతాను క్రెడిట్ చేస్తారు. ఇట్లాచేసేటప్పుడు "ఆపర్టులో డెబిట్ చేసిన పుటనంఖ్య "ఆపర్టులో క్రెడిట్ చేసిన పుటనంఖ్య మొదలయిన అదనపు నమాచారాన్ని రాయడానికి ఓచర్లను ప్రత్యేకంగా రూపొందించాలి లేదా రబ్బర్‌స్టాంప్ వేసా ఉపయోగించాలి. సాధారణంగా వ్యాపార సంస్థలో ఈ పద్ధతినే - నేరుగా నమోదు చేసే పద్ధతినే ఆచరిస్తారు.

అవగాహన ప్రశ్న – 5

సరుకుల అమ్మకాల వివరములను కింద చూపిన ఏ పుస్తకంలో రికార్డు చేస్తారు ?

a) అమ్మకాల పుస్తకం (b) అమ్మకాల వివరుల పుస్తకం
c) కొనుగోలు వివరుల పుస్తకం

4.10 వర్తకపు హుండీలు

వర్తకపు వ్యవహారాలను పరిష్కరించుకోడానికి వర్తకపు హుండీలు (Bills of Exchange) , ప్రామిసరీ నోట్లను ఉపయోగిస్తారు. ఒక నిర్ణీత మొత్తాన్ని, ఒక నిర్ణీత గడువు తేదీనాడు చెల్లిస్తానని ఋణగ్రస్తుడు ఇచ్చే పత్రాలే ఇవి. వీటిని ప్రతిఫలాన్ని తీసుకొని ఇతరులకు బదలాయించవచ్చు. అందువల్ల వీటిని 'అన్యాక్రాంత యోగ్యపత్రాలు (Negotiable Instruments) అని కూడా అంటారు. ఈ పత్రాలను ఎక్కువగా సరుకుల అమ్మిన కొనుగోలుకు చెల్లింపుకు, అప్పుల పరిష్కారానికి ఉపయోగిస్తారు.

లాభాలను ఎక్కువగా ఆర్జించాలంటే అమ్మకాలను పెంచుకోవలసి ఉంటుంది. అమ్మకాలను పెంచుకోవాలంటే అరువు మీద కూడా అమ్మవలసి ఉంటుంది. అరువుమీద సరుకులను అమ్మినవుడు ఆ మొత్తాన్ని ఖాతాదారు ఒక నిర్ణీత గడువు తేదీనాడు చెల్లించేందుకు బద్దుడై ఉండాలని అమ్మకందారు భావిస్తాడు. సరుకుల మొత్తాన్ని నిర్ణీత గడువునాడు చెల్లించే వీర్పాటు వర్తకపు హుండీ లేదా బిల్లు రూపంలోగాని, ప్రామిసరీ నోటు రూపంలో గాని ఉండవచ్చు.

అన్యాక్రాంత యోగ్యపత్రాల చట్టం 1981 హుండీ లేదా బిల్లును ఈ విధంగా నిర్వచించింది. "నిర్ణీతమైన వ్యక్తికి గాని లేదా అతని అనుమతి పొందిన వారికి గాని లేదా పత్రము తెచ్చిన వ్యక్తికి గాని నిశ్చితమైన ద్రవ్యాన్ని చెల్లించవలసిందిగా ఆదేశిస్తూ, ఆదేశించే వ్యక్తి సంతకం చేసిన బేషరతు ఉత్తర్వు పత్రమే హుండీ " హుండీకి ముఖ్యంగా మువ్వురు పార్టీలుంటారు. వారు :

(ఎ) హుండీ కర్త (Drawer) : హుండీ రాసేవ్యక్తి హుండీకర్త. హుండీకర్త సాధారణంగా ఋణదాత అయి ఉంటాడు.
(బి) హుండీ స్వీకర్త (Drawee) : ఎవరిని ఆదేశిస్తూ హుండీ రాయడం జరిగిందో అతనిని హుండీ స్వీకర్త అంటారు. స్వీకర్త సాధారణంగా ఋణగ్రస్తుడు అయి ఉంటాడు.
(సి) గ్రహీత (Payee) : హుండీలు రాసిన సొమ్మును ఎవరు పుచ్చుకొంటే వారు గ్రహీత అవుతారు. సాధారణంగా హుండీకర్తే గ్రహీత అయి ఉంటాడు, లేకుంటే ఎండర్సీ (Endorsee) గ్రహీత అవుతాడు.

BRAOU

కింది వివరణ హుండీకి సంబంధించిన ప్రక్రియను నిరదం చేస్తుంది :

'X' అనే వ్యక్తి 'Y' అనే వ్యక్తికి అరువుమీద సరకులను అమ్మాడనుకోండి. అప్పుడు అమ్మకం దారైన X, కొనుగోలు దారైన Y మీద హుండీని రాసి Y అంగీకారం కోసం అతనికి దాన్ని పంపుతాడు. Y దాన్ని అంగీకరించి (స్వీకృతి తెలిపి) తిరిగి X కు పంపుతాడు. ఈ ఉదాహరణలో X హుండీకర్త, Y హుండీ స్వీకర్త. అంతేకాకుండా అంగీకర్త (Acceptor) హుండీ మొత్తాన్ని తనకే చెల్లించే విధంగా X హుండీని రాస్తే హుండీ గ్రహీత కూడా X అవుతాడు. అట్లాగాక హుండీ మొత్తాన్ని వేరొకరికి చెల్లించేటట్లు, Z (అనుకోండి), రాస్తే అప్పుడు Z గ్రహీత ఔతాడు.

పర్యవసాన హుండీ దాన్ని రాసిన హుండీకర్తకు లేదా గ్రహీతకు అది వసూలు హుండీ (Bills Receivable) అవుతుంది. హుండీ స్వీకర్తకు అది చెల్లింపు హుండీ Bills Payable) అవుతుంది. వసూలు హుండీ ఆస్తి : చెల్లింపుహుండీ అప్పు కాబట్టి దాన్ని ఆస్తిగానో లేదా అప్పుగానో ఆస్తి అప్పుల పట్టీలో చూపించాలి. అకౌంటింగ్ కోసం ప్రామిసరీ నోటును కూడా హుండీలాగానే భావిస్తారు.

స్వీకృతి (Acceptance) : హుండీకర్త రాసిన దానికి హుండీ స్వీకర్త అంగీకారం తెలపడాన్ని స్వీకృతి అంటారు. ఈ స్వీకృతిని హుండీ పత్రం మీద అంగీకరించాను అని రాసి సంతకం చేయడం ద్వారాగాని లేదా ఒట్టి సంతకం చేయడం ద్వారా గాని స్వీకర్త తెలుపుతాడు.

హుండీ కాలం (Term of the Bill) : హుండీని ఒక నిశ్చితకాలానికి ఉదా : (90 రోజులు) రాస్తారు. ఎంతకాలానికి హుండీని రాసారో దాన్ని హుండీ కాలం అంటారు.

గడువు తేదీ (Due date) : హుండీ మొత్తాన్ని ఒక నిశ్చిత తేదీనాడు చెల్లించాలి. ఏ తేదీనాడు హుండీ మొత్తాన్ని చెల్లించాలో దాన్ని గడువుతేదీ అంటారు. హుండీకాలానికి మూడు అనుగ్రహదినాలను (days of grace) కలిపి హుండీ గడువు తేదీని నిర్ణయిస్తారు. ఉదాహరణకు జనవరి 1, 1989 నాడు మూడు నెలల కాలానికి ఒక హుండీని రాశారనుకోండి ఇక్కడ హుండీ కాలం 3 నెలలు జనవరి 1 కి మూడు నెలలు కలిపితే, మామూలుగా ఏప్రిల్ 1 నాడుహుండీ చెల్లించాలి. కాని సాధారణంగా ఆ తేదీకి మూడు అనుగ్రహ దినాలు కలిపి గడువు తేది నిర్ణయిస్తారు. కాబట్టి హుండీ గడువు తేదీ ఏప్రిల్ 4, 1989.

హుండీని రాసి స్వీకర్త దానికి స్వీకృతిని తెలిపిన తరవాత, హుండీకర్త ఆ హుండీతో నాలుగు విధాలుగావ్యవహరించవచ్చు.

1. గడువు తేదీవరకు ఆ హుండీని అతను తన దగ్గిరే ఉంచుకొని, గడువు తేదీనాడు చెల్లింపుకోసం దానిని అంగీకర్త వద్ద దాఖలు చేయడం,

లేదా

2. హుండీకర్త ఆ హుండీని వేరొకరికి ఎండార్స్ చేయవచ్చు. హుండీదారు (Holder) హుండీని సర్వహక్కులతో మొరొకరికి బదలాయించడాన్ని ఎండార్స్ చేయడం (endorsement) అంటారు. ఎండార్స్ చేయడమంటే హుండీ వెనుక ఎండార్సర్ సంతకం పెట్టడమే.
హుండీని ఎండార్స్ చేసిన వానిని ఎండార్సర్ (endorsor) అని, ఎవరిపేరు మీద ఎండార్స్ చేస్తే అతనిని ఎండార్సీ (endorsee) అని అంటారు.

లేదా

3. హుండీకర్త ఆహుండీ తన బాంకుకు అమ్మిముందుగా డబ్బుతీసుకోవచ్చు. ఈ విధంగా గడువు తేదీ కంటె ముందుగానే హుండీని బ్యాంకుకు అమ్మి డబ్బు తీసుకోవడాన్ని "హుండీని డిస్కౌంట్‌కు అమ్మడం" (Discounting a Bill) అంటారు. హుండీని డిస్కౌంట్‌కు అమ్మినప్పుడు అమ్మిన తేదీకి గడువు తేదీకి మధ్యఉన్న కాలానికి బ్యాంకువారు డబ్బు అప్పుయిచ్చినట్లుగా భావించాలి. హుండీని దాన్ని అంగీకరించిన తేదీని గాని లేదా తరవాతగానిడిస్కౌంట్‌కు అమ్మవచ్చు. బ్యాంకరు డిస్కౌంట్‌కు అమ్మిన తేదీకి గడువు తేదీకి మధ్యఉన్న కాలానికి డిస్కౌంట్‌ను లెక్కికడతాడు. ఈ డిస్కౌంట్ అనేది ఆ కాలానికి వడ్డీ అన్నమాట.

లేదా

4. మామూలుగా చెక్కును వసూలుకోసం బ్యాంకుకు పంపించినట్లు, హుండీకర్త హుండీని కూడా వసూలుచేయమని బ్యాంకుకు పంపించవచ్చు.

BRAOU

గడువు తేదీనాడు ఆ హుండీ ఆదరణపొందవచ్చు లేదా ఆనాదరణపొందవచ్చు. గడువుతేదీనాడు హుండీదారుకు హుండీ మొత్తాన్ని చెల్లించివచ్చినయితే ఆ హుండీ ఆదరణ పొంది నట్లు (Honoured) గాను, ఒకవేళ అంగీకర్త గడువు తేదీనాడు హుండీ మొత్తాన్ని చెల్లించకపోయినట్లయితే ఆహుండీ అనాదరణ పొందినట్లు (Dishonoured) గాను చేస్తారు. బిల్లు అనాదరణ పొందినట్లయితే ఆ విషయాన్ని "నోటరీ పబ్లిక్" వద్ద హుండీదారు రికార్డు చేయిస్తాడు. అందుకు "నోటింగ్ ఖర్చులను" (Noting charges) చెల్లించవలసి వుంటుంది. నోటింగ్ ఖర్చులను, హుండీ మొత్తంతోబాటు అంగీకర్తవద్ద నుంచి తిరిగి రాబట్టుకుంటారు.

4 .11 వసూలు హుండీలు, చెల్లింపు హుండీల పుస్తకాలు

హుండీలకు సంబంధించిన వ్యవహారాలు స్వల్పంగా ఉన్నట్లయితే వాటిని అనలుచిట్టాలోనే రాయవచ్చు. అట్లాగాక హుండీల వ్యవహారాలు ఎక్కువగా ఉండి, ప్రత్యేక పుస్తకాలను పెట్టవలసిన అవసరముంటే, వసూలు హుండీల కొక పుస్తకాన్ని, చెల్లింపు హుండీలకొక పుస్తకాన్ని పెడతారు. వసూలు హుండీలు వచ్చినప్పుడు వసూలు హుండీల పుస్తకంలోను, హుండీలను అంగీకరించినప్పుడు చెల్లింపు హుండీల పుస్తకంలోను రాస్తారు. హుండీలకు సంబంధించిన అనేక విషయాలను రాయడానికి ఈపుస్తకాలతో అనేక వరసలుంటాయి. ఈపుస్తకాల నామూనాలను కింద ఇవ్వడమైంది.

వసూలు హుండీల పుస్తకం నమూనా

క్రమ సంఖ్య	హుండీ వచ్చిన తేదీ	ఎవరి దగ్గర నుంచి వచ్చింది	అంగీకర్త పేరు, చిరునామా	హుండీ తేదీ	హుండీ కాలం	గడువు తేదీ	హుండీ పైకము ఎక్కడ చెల్లిస్తారు	మొత్తం రూ.పై		హుండీ పరిష్కారం	విశేషాంశాలు

చెల్లింపు హుండీల పుస్తకం నమూనా

క్రమ సంఖ్య	హుండీ ఇచ్చిన తేదీ	హుండీకర్త పేరు చిరునామా	హుండీగ్రహీత పేరు, చిరునామా	హుండీ తేదీ	హుండీ కాలం	గడువు తేదీ	పైకం ఎక్కడ చెల్లిస్తారు	మొత్తం రూ. పై		విశేషాంశాలు

BRAOU

సమాలు హుండీల పుస్తకం నుంచి సమోదులు చేయండం:

ఈ పుస్తకంలోని ప్రతి పద్దును ఆయా పార్టీల వ్యక్తిగత ఖాతా(ఆవర్జాలో) క్రెడిట్ వైపున సమోదు చేస్తారు. సమాలు హుండీల పుస్తకాన్ని నియతకాలికంగా కూడి ఆ మొత్తాన్ని ఆవర్జాలోని సమాలు హుండీల ఖాతా డెబిట్ వైపున సమోదుచేస్తారు.

చెల్లింపు హుండీల పుస్తకం నుంచి సమోదులు చేయండం:

ఈ పుస్తకంలోని ప్రతిపద్దును ఆవర్జాలోని ఆయా పార్టీల వ్యక్తిగత ఖాతాలలో డెబిట్ వైపున సమోదు చేస్తారు. చెల్లింపు హుండీల పుస్తకాన్ని నియతకాలికంగా కూడి ఆ మొత్తాన్ని ఆవర్జాలోని చెల్లింపు హుండీలఖాతా క్రెడిట్ వైపున సమోదు చేస్తారు.

ఈ క్రింది ఉదాహరణ హుండీవ్యవహారాలను హుండీల పుస్తకాల్లో రికార్డు చేసే విధానాన్ని తెలుపుతుంది.

ఉదాహరణ : 6

మెస్సర్స్ గిరిధరలాల్ అండ్ కో వారి జనవరి 1989 సంబంధించిన హుండీల వ్యవహారాలను కింద ఇచ్చాం. వాటిని హుండీల పుస్తకంలో రాయండి.

1989

జనవరి	4	మెస్సర్స్ మంగారామ్ అండ్ కో నుంచి రూ.5,000 లకు రెండు నెలల స్వీకృతి వచ్చింది. దాన్ని కార్పోరేషన్ బ్యాంకు సికింద్రాబాదులో చెల్లిస్తారు. ఆ స్వీకృతిని 10% డిస్కౌంట్‌కు అమ్మడం జరిగింది.
"	6	ఆంధ్రాబ్యాంకు హైదరాబాదులో చెల్లించేటట్లు కాంతిలాల్ అండ్ కో రెండు నెలల కాలానికి రూ.3,500 లకు రాసిన హుండీని అంగీకరించడం జరిగింది.
"	9	మూడు నెలల తరువాత చెల్లించేటట్లు మెస్సర్స్ సహతా అండ్ బ్రదర్స్ పంపిన రూ.2,000 ల స్వీకృతిని వచ్చింది. దానిని బాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి లో చెల్లిస్తారు. ఆ స్వీకృతిని చక్రవర్తి అండ్ కో వారికి ఎండార్స్ చేశారు.
"	15	ఆంధ్రాబాంకు హైదరాబాదులో చెల్లించేటట్లుగా మూడు నెలల రూ.4,000ల స్వీకృతిని మెస్సర్స్ లల్లూరామ్ అండ్ కో వారికి పంపారు.
"	20	16-1-89 తేదీన మూడు నెలల రూ.2,500 హుండీని గంగారామ్ అండ్ సన్స్ అంగీకరించి పంపారు. దాన్ని వారు సిండికేట్ బ్యాంకు హైదరాబాదులో చెల్లిస్తారు.
"	25	రెండు నెలల తరువాత రూ 4,000 చెల్లించేటట్లు కరంజియా రాసిన హుండీని ఆంధ్రాబాంకు హైదరాబాద్‌లో చెల్లించేటట్లు అంగీకరించారు.

BRAOU

మూలా పెండింగ్ పుస్తకం

క్రమ సంఖ్య	పార్టీ పేరు చిరునామా	ఎవరి తరపున మాట్లాడుతున్నారు	అంశం	పార్టీ తేదీ	పార్టీ కాలం	గడువు తేదీ	పార్టీ ఎక్కడ వెళ్లిపోయారు	మొత్తం రూ.లలో	పార్టీ ఎవరి వద్ద ఉన్నారు	ఏ స్థాయి కాలం
1.	1989 ఆ 4	మంగారావు అండ్ కో	మంగారావు అండ్ కో	1989 ఆ 4	2 నెలలు	మా.7 1989	కార్పొరేషన్ బ్యాంక్ సికింద్రాబాద్	5000	ఫిర్యాదుదారు తమ్ముడు అయినందు	
2.	ఆ 9	మహా అండ్ బ్రదర్స్	మహా అండ్ బ్రదర్స్	ఆ 9 1989	3	ఏ 12 1989	కార్పొరేషన్ ఇండియా లోన్	2,000	ఎండార్స్ చేయడ మైంది	
3.	ఆ 20	గంగారావు అండ్ పుత్ర	గంగారావు అండ్ పుత్ర	ఆ 16 1989	3	ఏ 19 1989	సిండికేట్ బ్యాంక్ హైదరాబాద్	2,500	- - -	
								9,500		

చెక్కులు పెండింగ్ పుస్తకం

క్రమ సంఖ్య	పార్టీ ఇచ్చిన తేదీ	పార్టీ పేరు చిరునామా	పార్టీ గ్రహీత పేరు, చిరునామా	పార్టీ తేదీ	పార్టీ కాలం	గడువు తేదీ	చెక్కు ఎక్కడ వెళ్లిపోయారు	మొత్తం రూ.లలో	వ్యాఖ్యానాలు
1.	1989 జనవరి 6	కాంతిలాల్ అండ్ కో	కాంతిలాల్ అండ్ కో	జ.6 1989	2 నెలలు	మా.9	ఆంధ్రాబ్యాంక్ హైదరాబాద్	3,500	
2.	" 15	అబ్బారావు అండ్ కో	అబ్బారావు అండ్ కో	జ.15 1989	3	ఏ.18 1989	ఆంధ్రాబ్యాంక్ హైదరాబాద్	4,000	
3.	" 22	కరంటియా	కరంటియా	జ.25 1989	2	మా.28	ఆంధ్రాబ్యాంక్ హైదరాబాద్	4,000	
								11,500	

Note : 9, 10 భాగాలలో పెండింగ్ గురించి మీరు వివరంగా తెలుసుకుంటారు.

4.12 అవలు చిట్టా

వ్యాపార వ్యవహారాలను ముందుగా చిట్టాలో రికార్డుచేసి, ఆ తరువాత ఆవర్డాల్ నమోదు చేయాలని ఇంతకుముందే తెలుసుకొన్నాం. వ్యవహారాలు చాలా ఎక్కువ సంఖ్యలో ఉండి, కొన్నిరకాల వ్యవహారాలు ఎక్కువగా ఉండడమే కాక, అవి పునరావృతం అవుతున్నప్పుడు సౌలభ్యంకోసం చిట్టాను విభజించి వ్యవహారాలను సులభంగా, తక్కువ వ్యయంతో రికార్డు చేయడానికి కింది సహాయక పుస్తకాలను ప్రవేశపెట్టడమైంది.

BRAOU

1 వర్తకపు సరుకు అరువు కొనుగోలు వ్యవహారం నమోదుకు 'కొనుగోలు పుస్తకం' లేదా 'ఇన్వాయిస్ పుస్తకం.'

2. వర్తకపు సరుకు అరువు అమ్మకా వ్యవహారం నమోదుకు 'అమ్మకాల పుస్తకం' లేదా 'అమ్మకాల రోజు వారి పుస్తకం'

3. ఖాతా దారులు వాపసు చేసిన సరుకు వివరాలు నమోదుచేయడానికి 'అమ్మకాల వాపసుల పుస్తకం' లేదా 'వచ్చిన వాపసుల పుస్తకం'.

4. సప్లయ్ దారులకు వాపసు చేసిన సరుకు వివరాలు నమోదుకు 'కొనుగోలు వాపసుల పుస్తకం' లేదా పంపిన వాపసుల పుస్తకం'.

5. వసూలు బిల్లుల వివరాలు రికార్డు చేయడానికి 'వసూలు బిల్లుల పుస్తకం'

6. చెల్లింపు బిల్లుల వివరాలు రికార్డు చేయడానికి 'చెల్లింపు బిల్లుల పుస్తకం'

7. నగదు, బ్యాంకు వ్యవహారాలను రికార్డు చేయడానికి 'నగదు పుస్తకం'.

పైన వివరించిన సహాయక పుస్తకాలను ప్రత్యేకమైన వ్యవహారాలను మాత్రమే రికార్డు చేయడానికి ప్రవేశపెట్టడం వల్ల, ఇతర వ్యవహారాలను ఈ సహాయక పుస్తకాలలో రికార్డు చేయడానికి వీలులేదు. అందువల్ల పై సహాయక పుస్తకాలలో రికార్డు చేయడానికి వీలులేని వ్యవహారాలను అన్నింటిని రికార్డు చేయడానికి "అపలు చిట్టా" ను ఉపయోగించడం జరుగుతుంది. చిట్టాలో చూపే 'వరపులు' ఇతర వివరాలు అపలు చిట్టాలో చూపే 'వరపులు' 'ఇతర వివరాలు' ఒకే విధంగా ఉంటాయి. ఒక ప్రత్యేక తరగతి వ్యవహారాలు ఎక్కువ సంఖ్యలో లేవట్లయితే వాటికి సంబంధించిన సహాయక పుస్తకాలను ఉపయోగించక పోవచ్చు. ఉదాహరణకు, వ్యాపారస్థుడికి సాధారణంగా బిల్లులకు స్వీకృతులు తెలపడం అలవాటు లేదనుకొందాం. అప్పుడు అతడు 'చెల్లింపు బిల్లుల' పుస్తకాన్ని వాడక పోవచ్చు. ఎప్పుడైనా ఒకటి, రెండు బిల్లులకు స్వీకృతి తెలిపివట్లయితే ఆ వ్యవహారాలను ముందుగా చిట్టాలో రికార్డుచేసి, ఆ తరవాత ఆవర్జా నమోదులు చేస్తాడు. అదేవిధంగా వ్యాపారస్తుడు పైన సూచించిన సహాయక పుస్తకాలలో కొన్నింటిని ఉపయోగించకపోయినప్పుడు, వాటిలో రికార్డు చేయవలసిన వ్యవహారాలను 'అపలు చిట్టా'లో రికార్డు చేస్తాడు. అంతేకాక పైన తెలిపిన ఏడు సహాయక పుస్తకాలలో రికార్డు చేయడానికి వీలులేని వ్యవహారాలు కొన్ని ఉంటాయి. ఆ వ్యవహారాలను రికార్డు చేయడానికి 'అపలు చిట్టా' అవసరం అవుతుంది.

4 .13 అపలు చిట్టాలో రికార్డుచేసే వివిధ వ్యవహారాలు

అపలు చిట్టాలో కింది వ్యవహారాలను రికార్డుచేయడం జరుగుతుంది.

4.13. 1. ప్రారంభపు పద్దులు
4.13. 2. ముగింపు పద్దులు
4.13. 3. పద్దుబాటు పద్దులు
4.13. 4. సవరణ పద్దులు
4.13. 5. మళ్ళింపు పద్దులు
4.13 6. ఇతర పద్దులు

ఈ చిట్టాలో రికార్డు చేసే వ్యవహారాలు ప్రత్యేకమైనవి కాబట్టి "వివరణ" విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి. కాబట్టి ప్రతి వ్యవహారానికి అవసరమైన 'వివరణ' ను తప్పక రాయాలి. పైన తెలిపిన వివిధ పద్దులను గురించి ఇప్పుడు తెలుసుకొందాం.

4.13.1 ప్రారంభ పద్దులు

ఒక కొత్త వ్యాపార కాలానికి కొత్త పుస్తకాలను తెరిచేటప్పుడు అపలు చిట్టాలో రాసే చిట్టా పద్దే "ప్రారంభపు పద్దు". వ్యాపారాన్ని ప్రారంభించినప్పుడు కూడా ఈ పద్దును రాస్తారు.

యజమాని మూలధనంగా నగదు మాత్రమే తెచ్చినపుడు ఆ వ్యవహారాన్ని నగదు పుస్తకంలో రాయవచ్చు. అలాకాక యజమాని కొంత మొత్తం నగదును, దానికి అదనంగా ఫర్నిచర్, సరుకు మొదలైన ఇతర ఆస్తులను తెచ్చినట్లయితే

ప్రారంభ పద్దును నగదు పుస్తకంలో రికార్డు చేయడానికి వీలులేదు. అట్లాంటి వ్యవహారాన్ని రికార్డు చేయడానికి 'అసలు చిట్టా' అవసరం అవుతుంది. ఉదాహరణకు, గణేష్ రూ.10,000ం నగదు, రూ.30,000ం విలువ గల సరుకులు, రూ.10,000ం విలువ గల ఫర్నిచర్, రూ.50,000ం విలువ గల భవనాలు కలిపి రూ1,00,000ం మూలధనంతో వ్యాపారాన్ని ప్రారంభించాడు అనుకుందాం. ఈ వ్యవహారాన్ని కింది విధంగా రికార్డు చేయాలి.

1. తీసుకొని వచ్చిన రూ.10,000ం నగదు పుస్తకంలో రికార్డు చేయాలి.
2. నగదు కాక ఇతర ఆస్తుల రూపంలో వ్యాపారంలో పెట్టిన పెట్టుబడికి కింది ప్రారంభ పద్దు రాయాలి.

తేదీ	వివరాలు		ఆ.పు. సంఖ్య	డెబిట్	క్రెడిట్
	భవనాల ఖాతా	Dr.		50,000	
	ఫర్నిచర్	Dr.		10,000	
	సరుకు(విల్వ) ఖాతా	Dr.		30,000	
	To మూలధనం ఖాతా				90,000
	(నగదు కాక ఇతర ఆస్తులరూపంలో తెచ్చిన మూలధనానికి గాను)				

నగదు పుస్తకం నుంచి రూ.10,000 లతోను, పై పద్దువల్ల రూ. 90,000లతోను (మొత్తం రూ. 1,00,000 లతో) వ్యాపారమ్ముని మూలధనం ఖాతాకు క్రెడిట్ చేయడమవుతుంది. నాలుగు వివిధ ఆస్తుల విలువలు కలిపి మొత్తం రూ. 1,00,000 లతో మూలధనం ఖాతా క్రెడిట్ విల్వను చూపుతుంది. ప్రతి ఆస్తి ఖాతాను దాని విలువతో డెబిట్ చేయడమవుతుందని గుర్తుంచుకోవాలి.

పైన చూపిన చిట్టా పద్దులో నగదు ఖాతాను కూడా కలిపి చూపవచ్చు. అప్పుడు నగదు పుస్తకంలో రూ. 10,000 లతో " To మూలధనం ఖాతా " అని చూపుతూ డెబిట్ చేయడం అవుతుంది. పడుస్తున్న వ్యాపార విషయంలో కూడా కొత్త వ్యాపారసంవత్సరం ప్రారంభ సమయంలో 'ప్రారంభ పద్దు' ను రాయడం జరుగుతుంది. వ్యక్తిగత ఖాతాలు, ఆస్తులను చూపే వివిధ వాస్తవిక ఖాతాలు, అప్పుల ఖాతాల గత సంవత్సరం విల్వంను లెక్కల్లోకి తీసుకొని రావడానికి ప్రారంభ పద్దును అసలు చిట్టాలో రికార్డు చేయడం జరుగుతుంది. కింది ఉదాహరణలు 'ప్రారంభపద్దు' ను గురించి వివరంగా తెలుపుతాయి.

ఉదాహరణ – 7

కిరణ్ అనే వ్యాపారస్థుడు డిసెంబరు 31,1988 నాడు కింది ఆస్తులు, అప్పులతో తన ఆస్తి, అప్పుల పట్టీని తయారు చేశాడు. జనవరి 1, 1989 నాటి ప్రారంభ పద్దును అతని పుస్తకాలలో రాసి చూపండి. ఆనాటి అతని ఆస్తులు : (1) నగదు రూ 2,500 (2) సరుకు విల్వ రూ. 8,750 (3) ఫర్నిచరు : రూ 1,900. కింది ఋణదాతల వల్ల అతని అప్పులు రవి : రూ. 1,000 శ్యామ్ : రూ.1,800 రామ్ : రూ. 2,225.

జవాబు

కిరణ్ ఆస్తులు రూ. 13,150 అతని అప్పులు రూ. 5,025. అందువల్ల మిగిలిన రూ. 8,125 లు అతని మూలధనం అవుతుంది.

సూత్రం : ప్రారంభ చిట్టా పద్దుకు కింది సూత్రాన్ని పాటించాలి.
(1) అన్ని ఆస్తులను వాటి విలువలతో విడిగా డెబిట్ చేయాలి.
(2) అన్ని అప్పులను వాటి విలువలతో విడిగా క్రెడిట్ చేయాలి.
(3) అప్పులపై, ఆస్తుల మిగులు మొత్తంతో మూలధనం ఖాతాను క్రెడిట్ చేయాలి.
కిరణ్ చిట్టాలో ప్రారంభ పద్దు కింది విధంగా ఉంటుంది.

BRAOU

తేదీ	వివరాలు		అ.పు సంఖ్య	డెబిట్	క్రెడిట్
				రూ	రూ
1989	నగదు శాతా	Dr.		2,500	
జనవరి 1	సరుకు శాతా	Dr.		8,750	
	ఫర్నీచరు శాతా	Dr.		1,900	
	To వివిధ ఋణదాతల శాతా				5,025
	" కిరణ్ మూలధనం శాతా				8,125
	(1988 సంవత్సరపు ఆస్తులు, అప్పుల నిల్వలను జనవరి 1, 1989 నాడు లెక్కలోకి తీసుకొని రావడానికి ప్రారంభ పద్దు)				

పై చిట్టా పద్దు నుంచి జనవరి 1, 1989 నాడు ప్రతి ఆస్తి శాతాలోను "To తెచ్చిన నిల్వ" అని చూపుతూ డెబిట్ చేసి, అప్పులు, మూలధన శాతాలలో "By తెచ్చిన నిల్వ" అని చూపుతూ క్రెడిట్ చేయడం జరుగుతుంది.

ఒకే ప్రారంభ పద్దు రాయడానికి వీలుగా నగదు మొత్తాన్ని కూడా అసలు చిట్టాలో రాయడమైందని గమనించాలి.

ఉదాహరణ –8

డిసెంబరు 31, 1989 నాడు శర్మ ఆస్తి అప్పుల పట్టీ కింది విధంగా ఉన్నది.

డిసెంబరు 31, 1989 నాటి శర్మ ఆస్తి, అప్పుల పట్టీ.

అప్పులు	రూ	ఆస్తులు	రూ
చెల్లింపు బిల్లులు	3,000	నగదు	9,725
వివిధ ఋణదాతలు	12,000	వివిధ ఋణగ్రస్తులు	8,200
మూలధనం	13,975	సరుకు నిల్వ	8,050
		ఫర్నీచరు	3,000
	28,975		28,975

BRAOU

జవాబు

తేదీ	వివరాలు		అ.పు సంఖ్య	డెబిట్	క్రెడిట్
				రూ	రూ
1990	నగదు శాతా	Dr.		9,725	
జనవరి 1	వివిధ ఋణగ్రస్తుల శాతా	Dr.		8,200	
	సరుకు శాతా	Dr.		8,050	
	ఫర్నీచరు శాతా	Dr.		3,000	
	To చెల్లింపు బిల్లుల శాతా				3,000
	To వివిధ ఋణదాతల శాతా				12,000
	To శర్మ మూలధనం శాతా				13,975
	(1989 సంవత్సరపు ఆస్తులు, అప్పులను లెక్కలోకి తీసుకోడానికి రాసిన ప్రారంభపద్దు)				

4.13.2. ముగింపు పద్దులు

అకౌంటింగ్ సంవత్సరం చివర వ్యాపారస్తుడు తన వ్యాపార వ్యవహారాల నికర ఆర్థిక ఫలితాలను తెలుసుకోవాలను కొంటాడు. అందుకోసం ముగింపు లెక్కలను మూడు భాగాలుగా తయారుచేస్తాడు. అవి (1) పర్తకపు శాతా (2) లాభ నష్టాల శాతా, (3) ఆస్తి అప్పుల పట్టీ.

ప్రతి ఆర్థిక సంవత్సరం చివర అన్ని నామమాత్రపు శాతాలు సరుకుకు సంబంధించిన కొనుగోళ్ళు, అమ్మకాలు, నామమాలు, ప్రారంభ సరుకు శాతాల నిల్వలను "పర్తకపు శాతా" లేదా "లాభనష్టాల శాతా" లకు మళ్ళించడం ద్వారా ఆ శాతాలను మూసి వేయడం జరుగుతుంది. "పర్తకపు శాతా" లేదా "లాభనష్టాల శాతా" లకు మళ్ళించి ఈ శాతాలను మూసివేయడానికి గాను రాసే పద్దులను ముగింపు పద్దులు అంటారు. ఈ ముగింపు పద్దులను అసలు చిట్టాలో రాస్తారు.

సూచన :- ముగింపు పద్దులను గురించి తరువాత ముగింపు లెక్కల భాగాలలో వివరంగా చర్చించడమైంది.

4.13.3. సర్దుబాటు పద్దులు

ముగింపు లెక్కలు తయారు చేసేటప్పుడు (1) ముగింపు సరుకు, (2) చెల్లించవలసిన ఖర్చులు, (3) వసూలు కావలసిన ఆదాయాలు, (4) స్థిర ఆస్తులపై తరుగుదలవంటి కొన్ని సర్దుబాటు కాని లేదా రికార్డు చేయని అంశాలను శాతా పుస్తకాలలో లెక్కలోకి తీసుకొని రావలసి ఉంటుంది. ఈ అంశాలు లేనట్లయితే ముగింపు లెక్కలు పూర్తికావు. కాబట్టి వీటిని తప్పక లెక్కలోకి తీసుకోవాలి. అటువంటి సర్దుబాట్లను లెక్కలోకి తీసుకోడానికి అసలు చిట్టాలో రాసే పద్దులను "సర్దుబాటు పద్దులు" అంటారు.

సూచన :- 16, 17 భాగాలలో "సర్దుబాటు పద్దులను" గురించి వివరించడమైంది.

4.13.4. సవరణ పద్దులు

చిట్టాలో పద్దులు రాసేటప్పుడు, ఆవల్ల సమాధులు చేసేటప్పుడు, నిల్వను తీసుకోవేటప్పుడు, పొరపాట్లు దొర్లే అవకాశం ఉంది. అటువంటి తప్పులను సవరించడానికి "సవరణ పద్దులు" రాయడం జరుగుతుంది. 19,20 భాగాలలో "సవరణపద్దుల" ను గురించి వివరించడమైంది.

4.13.5. మళ్ళింపు పద్దులు

కొంత మొత్తాన్ని ఒక శాతా నుంచి మరొక శాతాకు మళ్ళించవలసి వచ్చినప్పుడు అసలు చిట్టాలో మళ్లింపు పద్దు ద్వారా అట్లాంటి మళ్ళింపు చేయడం జరుగుతుంది. ఒక శాతా నుంచి ఏదైనా మొత్తాన్ని మరొక శాతాకు మళ్ళించాలంటే మళ్ళింపు పద్దు రాయాల్సి ఉంటుంది.

ఉదాహరణ – 9

ప్రభాకర్, మహేష్‌కు రూ. 1,200 సరుకును అమ్మకం చేశాడు. ఈ అప్పుకు ప్రభాకర్ శాతాదారు సురేశ్ పూచీ ఇచ్చాడు. ఈ అప్పును మహేశ్ చెల్లించక పోవడం వల్ల అప్పు మొత్తాన్ని మహేశ్ శాతానుంచి సురేశ్ శాతాకు మళ్ళించాలని నిర్ణయించడమైంది. అవసరమైన మళ్ళింపు పద్దు రాయండి.

BRAOU

జవాబు

తేదీ	వివరాలు	ఆ.పు. సంఖ్య	డెబిట్	క్రెడిట్
			రూ	రూ
	సురేష్ ఖాతా Dr.		1,200	
	To మహేష్ ఖాతా			1,200
	(సురేష్ ఇచ్చిన పూచీ కారణంగా			
	మహేష్ చెల్లించ వలసిన అప్పును			
	సురేష్ ఖాతాకు మళ్ళించడమైంది.)			

4.13.6. ఇతర పద్దులు

పైన వివరించిన పద్దులకు అదనంగా ఇతర తొలి పద్దు పుస్తకంలో రికార్డు చేయడానికి వీలులేని వ్యవహారాలను అపలు చిట్టాలో రాయడం జరుగుతుంది. అటువంటి వ్యవహారాలు – –

1) ఫర్నిచరు, యంత్రాలు వంటి ఆస్తులు అరువుకొనుగోలు, అరువు అమ్మకాలు
2) పాంత వాడకాలకోసం వ్యాపారస్తుడు సరుకును తీసుకొనడం.
3) దొంగతనం, అగ్ని ప్రమాదం మొదలైన వాటివల్ల సరుకు నష్టం
4) బిల్లుల ఎండార్స్‌మెంట్ సవీకరణ, అనాదరణ
5) అమ్మకం కోసం కవ్‌పెన్‌మెంట్ పై ఇతరులకు పంపిన సరుకు
6) మూలధనంపై వడ్డీ పాంత వాడకాలపై వడ్డీ, రానిబాకీలు, తరుగుదల మొదలైన ఇతర వ్యవహారాలు.

ఉదాహరణ – 10.

అపలు చిట్టాలో కింది వ్యవహారాలను రికార్డు చేయండి.

1989 జనవరి 2 లిపి & కంపెనీ నుంచి 3,000 లకు టైపురైటర్ కొనుగోలు చేయడమైంది.
" 3 రూ. 1,000 లు చెల్లించవలసిన బ్లాక్ దివాలాతీయగా అతని ఆస్తుల నుంచి వీసీ వసూలు కాలేదు.
" 4 ఆల్‌విన్స్ లిమిటెడ్ నుంచి రూ. 1,200 ల ఫర్నిచర్‌ను పాంత వాడకం కోసం కొనుగోలు చేయడమైంది.

జవాబు

తేదీ	వివరాలు	ఆ.పు. సంఖ్య	డెబిట్	క్రెడిట్
			రూ	రూ
1989 జనవరి 2	టైపురైటర్ ఖాతా Dr.		3,000	
	To లిపి & కంపెనీ ఖాతా			3,000
	(లిపి & కంపెనీ నుంచి అరువుపై			
	టైపురైటర్ కొనుగోలు చేయడమైంది.)			

" 3	రాని బాకీల ఖాతా Dr.		1,000	
	To బ్లాక్ ఖాతా			1,000
	(దివాలా తీయడం వల్ల			
	రానిబాకీని రికార్డు చేయడానికి పద్దు)			

" 4	పాంతవాడకాల ఖాతా Dr.		1,200	
	To ఆల్‌విన్ లిమిటెడ్ ఖాతా			1,200
	(పాంతవాడకంకోసం ఆల్‌విన్ లిమిటెడ్ నుంచి			
	అరువుపై కొనుగోలు చేసినఫర్నీచర్)			

BRAOU

అయిన చిట్టా తొలిపద్దు పుస్తకంగాను, ఈ పుస్తకంలో రాశాక మేవి వ్యవహారాలను ఆర్థాలోని అయా ఖాతాలో నమోదు చేసినప్పుడు గాని ఆకౌంటింగ్ రికార్డు పూర్తి కాదని గుర్తుంచుకోవాలి.

4.14 సారాంశం

'చిట్టా' అంటే తొలిపద్దు పుస్తకం. ఇందులో అన్ని వ్యవహారాలను రాస్తారు. వ్యవహారాల సంఖ్య అనేకంగా ఉన్నప్పుడు వాటన్నిటిని ఒకే చిట్టాలో రాయడం సాధ్యం కాదు. కాబట్టి ప్రత్యేక చిట్టాల/పుస్తకాల అవసరం ఏర్పడుతుంది. సాధారణంగా చాలా వ్యవహారాలకు పునరావృత్యమయ్యే స్వభావం ఉంటుంది. పునరావృతమయ్యే స్వభావం ఉన్న వ్యవహారాలు వరిడవింత సంఖ్యలో ఉంటే వాటినొక ప్రత్యేక వర్గం కింద విభజించి ఒక ప్రత్యేక పుస్తకంలో రాయవచ్చు. అందువల్ల ప్రధాన చిట్టాను ప్రత్యేక పుస్తకాలుగా విభజించి ఒక ప్రత్యేక వర్గమైన వ్యవహారాలను ఒక పుస్తకంలో రాస్తారు. పెద్ద వ్యాపారసంస్థలో సాధారణంగా చిట్టానుకింది ప్రత్యేక పుస్తకాలుగా విభజిస్తారు. విభజిస్తారు.

చిట్టా

కొనుగోళ్ళ పుస్తకం	కొనుగోలు వాపసుల పుస్తకం	అమ్మకాల పుస్తకం	అమ్మకాల వాపసుల పుస్తకం	వసూలు హుండీ పుస్తకం	చెల్లింపు హుండీల పుస్తకం	నగదు పుస్తకం	అసలు చిట్టా

సరుకుల అరువు కొనుగోళ్ళను రాయడానికి కొనుగోళ్ళ పుస్తకాన్ని ఉపయోగిస్తారు. సరుకుల అరువు అమ్మకాలను రాయడానికి అమ్మకాల చిట్టాను ఉపయోగిస్తారు. కొన్ని లేదా అమ్మిన సరుకులను వాపసు వచ్చినప్పుడు వాపసుల పుస్తకాలను ఉపయోగిస్తారు. హుండీలకు సంబంధించిన వ్యవహారాలను రాయడానికి హుండీ పుస్తకాలను ఉపయోగిస్తారు.

కొనుగోళ్ళ పుస్తకానికి సంబంధించి, వచ్చిన్ ద్వారా వ్యక్తిగత ఖాతాలను క్రెడిట్ చేస్తారు. కాని కొనుగోలు ఖాతాను మాత్రం, కొనుగోలు పుస్తకాన్ని నియత కాలికంగా కూడి ఆ మొత్తంతో డెబిట్ చేస్తారు. ఇతర పుస్తకాలనుంచి కూడా నమోదులు చేయడానికి ఇదే పద్ధతిని పాటిస్తారు.

పునరావృతమయ్యే వ్యవహారాలను రికార్డు చేయడానికి చిట్టాను వివిధ భాగాలు (సహాయ పుస్తకాలు)గా విభజించడం జరిగింది. ప్రత్యేక పుస్తకాలలో రికార్డు చేయడానికి వీలులేని వ్యవహారాలను రాయడానికి మాత్రమే 'చిట్టా' ఉపయోగించడం జరుగుతుంది. ఆ చిట్టాను 'అసలు చిట్టా' అంటారు. అసలు చిట్టాలో సాధారణంగా కింది వ్యవహారాలను రికార్డు చేస్తారు.

(1) ప్రారంభ పద్దులు; (2) ముగింపు పద్దులు; (3) సర్దుబాటు పద్దులు (4) సవరణ పద్దులు; (5) మళ్లింపు పద్దులు; (6) ఇతర పద్దులు.

వ్యాపారం ప్రారంభించే సమయంలో రాసే పద్దును, కొత్త వ్యాపార కాలానికి కొత్త ఖాతా పుస్తకాలను తెరవడానికి రాసే పద్దును 'ప్రారంభ పద్దు'గా వ్యవహరిస్తారు. ప్రతి ఆర్థిక కాలం చివర 'వస్తుకొను ఖాతా', 'లాభ నష్టాల ఖాతా' లను మళ్లించడం ద్వారా వివిధ నామమాత్రపు ఖాతాలను మూసివేయడానికి "ముగింపు పద్దులు" రాయడం జరుగుతుంది. ముగింపు సరుకు, చెల్లించవలసిన ఖర్చులు మొదలైన రికార్డుకాని అంశాలను, ముగింపు లెక్కలు తయారుచేసే సందర్భంలో రికార్డు చేయడానికి రాసే పద్దులను 'సర్దుబాటు పద్దులు' అంటారు. ఖాతా పుస్తకాలలో గత తప్పులను సవరించడానికి రాసే పద్దులను 'సవరణ పద్దులు' అంటారు. కొంత మొత్తాన్ని ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు మళ్లించడానికి 'మళ్లింపు పద్దు' రాస్తారు. అప్పుల అరువు కొనుగోళ్ళు, పాంతవాడకాలకోసం పరికరాలను తీసుకోవడం వంటి వ్యవహారాలకు అసలు చిట్టాలో 'ఇతర పద్దులు' కింద రాయడం జరుగుతుంది.

BRAOU

4.15 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. i (a) కొనుగోలు పుస్తకం (b) కొనుగోలు వాపసులపుస్తకం
   (c) అమ్మకాలపుస్తకం (d) అమ్మకాల వాపసుల పుస్తకం
   (e) వసూలు హుండీల పుస్తకం (f) చెల్లింపు హుండీల పుస్తకం
   (g) నగదు పుస్తకం (h) అసలు చిట్టా.

2. i వరుకుం అరువు కొనుగోలుకు సంబంధించిన అన్ని వ్యవహారాలు

   ii కొనుగోలు ఖాతా

3. కొనుగోలు వాపసుల పుస్తకం
4. అమ్మకాల పుస్తకం
5. అమ్మకాల వాపసుల పుస్తకం

4.16 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. ప్రత్యేక పుస్తకాల ఆవశ్యకత ఏమిటి ?
2. నిపోయక పుస్తకాల గురించి సంక్షిప్తంగా రాయండి ?
3. నపోయక ఆవర్జాలు అంటే వీకు ఏమి అర్థమైంది ?
4. కొనుగోలు పుస్తకం, అమ్మకాల పుస్తకాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలపండి ?
5. కొనుగోలు వాపసుల పుస్తకం, అమ్మకాల వాపసుల పుస్తకాలకు మధ్య ఉన్న వ్యవత్యాసాన్ని తెలపండి?
6. డెబిట్ నోట్, క్రెడిట్ నోట్ లకు మధ్యఉన్న వ్యవత్యాసాన్ని తెలపండి ?
7. వసూలు హుండీల పుస్తకం, చెల్లింపు హుండీల పుస్తకాల గురించి సంక్షిప్తంగా రాయండి ?
8. అసలు చిట్టా అంటే ఏమిటి ?
9. ప్రారంభపద్దు అంటే ఏమిటి ?
10. పద్దుబాలు పద్దుకు నవరణ పద్దుకు మధ్యగం తేడా తెలపండి
11. అసలు చిట్టాలో రాసే అయిదు రకాల వ్యవహారాలను తెలపండి ?
12. ప్రారంభ పద్దుకు ముగింపు పద్దుకు మధ్యగం తేడా తెలపండి ?

B. వ్యాసరూప ప్రశ్నలు

13. నపోయ పుస్తకాల వల్ల లాభ లేమిటి ?
14. వివిధరకాల ప్రత్యేక పుస్తకాల పేర్లు తెలిపి వాటి పరిధిని, ప్రయోజనాన్ని తెలపండి ?
15. అమ్మకాల పుస్తకం నమూనా ఇచ్చి, అందులో వ్యవహారాలను రాసే పద్ధతిని, దానినుంచి ఆవర్జా నమోదులు చేసే పద్ధతివి వివరించండి ?
16. కొనుగోలు వాపసుల పుస్తకం రూలింగ్ ఎట్లా ఉంటుందో చూపండి, అందులో రికార్డు చేసే విధాయకం, దాని నుంచి నమోదు చేసే విధాయకాన్ని చూపండి ?
17. (i) కొనుగోళ్ళపుస్తకం (ii) కొనుగోలు వాపసుల పుస్తకం
    (iii) అమ్మకాలపుస్తకం (iv) అమ్మకాల వాపసుల పుస్తకాల నుంచి ఆవర్జా నమోదులు చేయడానికి గలనియమా లేవి ?
18. అసలు చిట్టాలో రికార్డుచేసే వివిధ రకాల వ్యవహారాలను తెలపండి ?
19. అసలు చిట్టా అంటే ఏమిటి ? వ్యాపార గణక శాస్త్రంలో దాని ఉపయోగాలను వివరించండి ?

BRAOU

అభ్యాసాలు

కొనుగోళ్ళ పుస్తకం

1. రామ్ & సన్స్ టోకు వర్తకం చేసే బట్టల వ్యాపారస్తులు, కింది వివరాల నుంచి 1989 జనవరి నెలకు వారి కొనుగోళ్ళ పుస్తకాన్ని రాయండి.

1989

జనవరి 5 మహత్ లాల్ మిల్స్ బొంబాయి వారివద్ద అరువుకు కొన్నది. మీటరు ఒకటికి రూ 75ల చొప్పున 100 మీటర్ల ప్యాంట్ గుడ్డ, మీటర్ ఒకటికి రూ. 40ల చొప్పున 100 మీటర్ల చొక్కా గుడ్డ

10. DCM ఢిల్లీ వారివద్ద అరువుకు కొన్నది ఒక్కొక్కటి రూ. 30ల చొప్పున 50 బెడ్ షీట్లు.
15. NTC వరంగల్ వారివద్ద అరువుకు కొన్నది ఒక్కొక్కటి రూ. 100ల చొప్పున 50 చీరలు.
20. NTC వరంగల్ వారివద్ద నగదుకు కొన్నది మీటర్ రూ. 5ల చొప్పున 200 మీటర్ల ముతక గుడ్డ.
25. ఆఫీస్ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ వారివద్ద అరువుకు కొన్న టైప్‌రైటర్ రూ 4000.
30. అజయ్ మిల్స్, అహ్మదాబాద్ వారివద్ద అరువుకు కొన్నది ఒక్కొక్కటి రూ. 10ల చొప్పున 100 రవికె గుడ్డలు.

(సూచన : కొనుగోళ్ళ పుస్తకంలో నగదు కొనుగోళ్ళు, టైప్‌రైటర్ అరువు కొనుగోలు రాయకూడదు)

(కొనుగోళ్ళ చిట్టా మొత్తం రూ. 19,000)

అమ్మకాల పుస్తకం

2. వుడ్ క్రాఫ్ట్ వారి కింది వివరాల నుంచి వారి అమ్మకాల పుస్తకాన్ని తయారు చేయండి. ఆవర్జా ఖాతాలను కూడా చూపండి.

1989

ఏప్రిల్ 3. బాబూరావ్ & కో వారికి అరువుమీద అమ్మింది ఒక్కొక్కటి రూ. 800ల చొప్పున 5 టెక్కి బీరువాలు.

8. రెడ్డి & బ్రదర్స్‌కు అరువుకు అమ్మింది ఒక్కొక్కటి రూ. 200ల చొప్పున 5 టేబుల్లు, ఒక్కొక్కటి రూ 50 ల చొప్పున 15 కుర్చీలు.

15. అజంతా లాడ్జి వారికి అరువుకు అమ్మింది ఒక్కొక్కటి రూ. 200 చొప్పున 20 మంచాలు, రూ 100ల చొప్పున 20 టేబుళ్ళు, రూ. 30 చొప్పున 20 స్టూళ్ళు.

25. ఆనంద్‌కు రూ. 100ల నగదుకు పుస్తకాల స్టాండ్‌ను అమ్మారు.

(సూచన : నగదు అమ్మకాన్ని వదలి వేయండి)
(జవాబు : అమ్మకాల పుస్తకం మొత్తం రూ. 12,350)

కొనుగోలు వాపసుల పుస్తకం

3. మెసర్స్ టైమ్ కీపర్స్ గడియారాల వ్యాపారస్తులు, కింద ఇచ్చిన వారి కొనుగోలు వాపసుల పుస్తకాన్ని తయారుచేసి, ఆవర్జా ఖాతాలను కూడా చూపండి.

1989

ఫిబ్రవరి 4. ఒక్కొక్కటి రూ. 200 ధర ఉన్న 5 HMT జనతా వాచీలను స్టాకిస్టులైన మెసర్స్ లక్ష్మీ వాచెస్‌కు, ఆర్డరిచ్చిన దానికంటె ఎక్కువగా పంపినందున వాపసు పంపారు.

BRAOU

10. ఒక్కొక్కటి రూ. 190ల చొప్పున 20 కాండీ వాచీలను రామ్‌లాల్ & కో వారికి వాయిదా చేశారు.

18. రంగా వాచెస్ వారు పంపిన 10 వాచీలకు పాడైందించి ఎక్కువ ధర వాళ్ళి చేసినందున వారినుంచి రూ 100ల అంచెక్‌ను క్లెయిమ్ చేశారు. రంగా వాచెస్ వారు ఆ క్లెయిమ్‌ను అంగీకరించారు.

25. మెసర్స్ పిల్సానియా & కో వారికి వాయిదా చేసింది. ఒక్కొక్కటి రూ 50 ధర ఉన్న 5 సాండ్ వెల్ అలారమ్ గడియారాలు వాటిని 20% డిస్కౌంట్ తో కొన్నారు. ఒక్కొక్కటి రూ 600 ధర ఉన్న 3 కోడ గడియారాలు. వాటిని 25% డిస్కౌంట్‌తో కొన్నారు.

(జవాబు : కొనుగోలు వాయిదా పుస్తకం మొత్తం రూ. 6,450)

అమ్మకాల వాయిదా పుస్తకం

4. రామకృష్ణ ఒక స్టేషనరీ షాపు వర్తకుడు. అతనికి సంబంధించి క్రింది వివరాల నుంచి అమ్మకాల వాయిదా పుస్తకాన్ని తయారుచేసి, ఆవర్జాలో నమోదు చూపండి.

1989

మే 15. పంజాబ్ & కో వారు 6 డజన్ల పెన్సిళ్ళు డజను ఒక్కింటికి రూ 6 లు చొప్పున ఉన్నవి 2 డజన్ల పాలీలు డజను ఒక్కింటికి రూ 10ల చొప్పున ఉన్నవి వాయిదా చేశారు.

20. మెసర్స్ దేవి స్టేషనర్స్ 4 డజన్ల 100 పేజీల రాత పుస్తకాలను డజను ఒక్కింటికి రూ. 12ల ధర ఉన్నవి, 2 డజన్ల 200 పేజీల రాత పుస్తకాలు డజను ఒక్కింటికి రూ. 20ల ధర ఉన్నవి వాయిదా చేశారు.

25. రామా & కో వారి నుంచి వాయిదాలు.
1 డజను గమ్ పీసాలు డజను ఒక్కింటికి రూ. 20 లు.
2 డజన్ల పెరాబుడ్లు డజను ఒక్కింటికి రూ. 24 లు.
3 డజన్ల రబ్బర్లు డజను ఒక్కింటికి రూ. 3 లు.

(జవాబు : అమ్మకాల వాయిదా పుస్తకం మొత్తం రూ. 221 లు.)

కొనుగోళ్ళు అమ్మకాల వాయిదా పుస్తకాలు

5. మధుసూదన్ కు చెందిన వ్యాపార వ్యవహారాలను సరయిన సహాయక పుస్తకాలలో రికార్డు చేసి, ఆవర్జాలోకి నమోదు చేయండి.

మార్చి 1. మోహన్ వద్ద కొన్న సరుకుల జాబితా ధర రూ. 30,000 వర్తకపు డిస్కౌంట్ 10% అనుమతిస్తారు.
" 5. రమేశ్‌కు అమ్మిన సరుకులు ధర రూ. 10, 000. 5% వర్తక డిస్కౌంట్ తీసేయాలి.
" 8. మోహన్‌కు వాయిదా వేసిన సరుకుల జాబితా ధర ప్రకారం రూ. 5,000.
" 10. రమేశ్ వాయిదా పంపిన సరుకుల జాబితా ధర రూ. 1,000.
" 13. శ్రీకాంత్ వద్ద కొన్న సరుకుల జాబితా ధర రూ. 10,000. తీసేయండి 20% వర్తక డిస్కౌంట్.
" 15. శ్రీధర్‌కు 10% వర్తకపు డిస్కౌంట్‌తో అమ్మిన సరుకుల జాబితా ధర రూ. 5,000.
" 18. శ్రీకాంత్‌కు వాయిదా పంపిన సరకుల జాబితా ధర రూ. 2,000
" 20. శ్రీధర్ జాబితా ధర ప్రకారం వాయిదా పంపిన సరుకులు రూ. 1,000.
" 22. మోహన్ వద్ద 10% వర్తక డిస్కౌంట్ షరతుతో కొన్న సరుకుల రూ. 15,000.
" 25. రమేశ్‌కు అమ్మిన సరుకులు రూ. 10,000
" 27. మోహన్‌కు అమ్మిన సరుకులు రూ. 2,000
" 28. శ్రీధర్ వద్ద 5% డిస్కౌంట్ షరతుతో కొన్న సరుకుల కాల్‌లాగ్ ధర రూ. 5,000.

" 29. రమేష్ వాపసు పంపిన సరుకులు రూ. 1,000.
" 30. శ్రీధర్‌కు క్యాటలాగ్ ధర ప్రకారం వాపసు పంపిన సరుకులు రూ. 500.

(జవాబు : మొత్తం : కొనుగోళ్ళ పుస్తకం రూ. 53, 250. అమ్మకాల పుస్తకం రూ. 29,000. కొనుగోలు వాపసుల పుస్తకం రూ. 6,575. అమ్మకాల వాపసుల పుస్తకం రూ.2,850)

వసూలు, చెల్లింపు హుండీల పుస్తకాలు

6. ఈ కింది హుండీ వ్యవహారాలు మెసర్స్ సరేశ్ ట్రేడర్స్, హైదరాబాదు వారివి. మెస్సర్స్ సరేశ్ ట్రేడర్స్ వారు అంగీకరించిన అన్ని హుండీలను స్టేట్ బాంకు ఆఫ్ హైదరాబాదు, హైదరాబాదు వద్ద చెల్లించడం జరుగుతుంది. ఈ వ్యవహారాలతో వసూలు, చెల్లింపు హుండీల పుస్తకాలను రాయండి.

1989

జనవరి 2 రూ 3,000లకు, 3 నెలలు కాలానికి, సిండికేట్ బాంకు హైదరాబాదు వద్ద చెల్లించేటట్లు, యస్.పి జైన్ అంగీకరించిన హుండీ వచ్చింది.
" 5 ఖమ్మంలోని క్రిష్ణమోహన్‌కు ఒక నెల తరవాత రూ.2,000లు చెల్లించేటట్లు హుండీని అంగీకరించి పంపారు.
" 9 స్టేట్ బాంకు ఆఫ్ హైదరాబాదు, వరంగల్ వద్ద రెండు నెలల తరవాత రూ.1,500 చెల్లించేటట్లు మెస్సర్స్ రామా అండ్ కో వారి మీద ఒక హుండీని రాశారు.
" 12 గుంటూరుకు చెందిన మోహన్ బాబు రాసిన 8-1-1989 తేది గల హుండీని, 3 నెలల తరవాత రూ.5,000 చెల్లించేటట్లు అంగీకరించారు.
" 18 రెండు నెలల తరవాత రూ.4,000లు, కెనరా బాంకు హైదరాబాదు వద్ద చెల్లించేటట్లు రామ్ నారాయణ అంగీకరించి పంపిన హుండీ రాగా, దాన్ని అదే రోజున శ్రీ ధర బాబుకు ఎండార్స్ చేశారు.
" 22 రెండు నెలల తరవాత రూ.2,500లు చెల్లించేటట్లు రాజారామ్ రాసిన హుండీని అంగీకరించారు.
" 25 స్టేట్ బాంకు ఆఫ్ హైదరాబాదు, తిరుపతి వద్ద 90 రోజుల తరవాత రూ.4,500లు చెల్లించేటట్లు మెస్సర్స్ సప్తగిరి ట్రేడర్స్ మీద ఒక హుండీని రాశారు.
" 30 మూడు నెలల తరవాత రూ.5,000లు బాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాదు వద్ద చెల్లించాలని మెస్సర్స్ హరిరామ్ అండ్ సన్స్ మీద ఒక హుండీని రాశారు. హరిరామ్ అండ్ సన్స్ దానికి స్వీకృతి తెలపగా, దాన్ని స్టేట్ బాంక్ ఆఫ్ హైదరాబాదు, హైదరాబాదుకు 10% డిస్కౌంట్‌కు అదే రోజున అమ్మారు.
" 31 పోద్దార్ అండ్ కో వారు రెండు నెలల తరవాత రూ.2,500లు చెల్లించాలని 28-1-89 న రాసిన హుండీకి స్వీకృతి తెలిపారు.

(జవాబు : మొత్తం వసూలు హుండీల పుస్తకం రూ.18,000 చెల్లింపు హుండీల పుస్తకం రూ.12,000)

అసలు చిట్టా

7. i). డిశంబర్ 31, 1989 నాడు రాకేష్ స్థితి కింది విధంగా ఉంది.

నగదు : రూ.1,600; సరుకు నిల్వ : రూ.4,000; ఫర్నిచర్ : రూ.5,000;
వివిధ ఋణగ్రస్తులు : రూ.6,000; వివిధ ఋణదాతలు : 2,000
జనవరి 1, 1990 నాడు రాకేష్ పుస్తకాలలో పై నిల్వలను రికార్డు చేయండి.

BRAOU

(ii) డిశంబర్ 31 నాడు సురేష్ ఆస్తి, అప్పుల చిట్టా కింది విధంగా ఉంటుంది.

అప్పులు		ఆస్తులు	
	రూ		రూ
బుణదాతలు	2,250	నగదు	500
సురేష్ మూలధనం	8,350	సరుకు నిల్వ	3,700
		వివిధ బుణగ్రస్తులు	4,200
		ఫర్నిచర్	2,200
	10,600		10,600

జనవరి 1, 1990 వాటి ప్రారంభ పద్దును రాయండి.

(iii) 31-12-1989 నాడు ప్రశాంత్‌కు కింది ఆస్తులు, అప్పులు ఉన్నాయి:
1-1-1990 నాడు ప్రశాంత్ పుస్తకాలలో ఆ నిల్వలను రికార్డు చేయడానికి అవసరమైన పద్దు రాయండి.
నగదు నిల్వ : రూ.2,200; బాంకులో నగదు : రూ 6,000 , వివిధ బుణగ్రస్తులు : రూ 6,200 , వసూలు బిల్లులు : రూ.1,600, యంత్రాలు : రూ 10,500, భవనాలు : రూ. 25,000, ఫర్నిచరు : రూ. 1,500 , వివిధ బుణదాతలు : రూ. 9,700, చెల్లింపు బిల్లులు : రూ. 5,200, బాంకు అప్పు రూ. 4,100.

8. క్రింది వ్యవహారాలకు మళ్ళింపు పద్దులు రాయండి.
(i) కుమారి హేమ ఖాతాలో గల రూ.800 ల డెబిట్ నిల్వను, వివాహం జరిగిన తరవాత ఆమె పేరు శ్రీమతి మోహన్‌గా మారడం వల్ల ; శ్రీమతి మోహన్ ఖాతాకు మళ్ళించండి.
(ii) మనకు బుణగ్రస్తుడు అయిన శ్రీ అయ్యర్ నుంచి రావలసిన రూ. 5,000లను మన బుణదాత అయిన శ్రీ మొదలియార్ ఖాతాకు మళ్ళించండి.
(iii) మోహన్ నుంచి వసూలు కావలసిన రూ. 1,200 ల అప్పును చెల్లించడానికి అజిత్ అంగీకరించాడు. అందువల్ల మోహన్ ఖాతాను, అజిత్ ఖాతాకు మళ్ళించండి.

9. రావు అండ్ బ్రదర్స్ పుస్తకాలలో చిట్టాపద్దులు రాయండి.
1989
ఏప్రిల్ 2 నారాయణ నుంచి రూ. 80,000 లకు అరువుపై యంత్రాలు కొనుగోలు చేయడమైంది.
ఏప్రిల్ 8 రూ. 1,200 లకు పాత ఫర్నీచరును అరువుపై మహేష్‌కు అమ్మకం చేయడమైంది.
ఏప్రిల్ 9 సొంతవాడకం కోసం రూ.250 లకు స్టేషనరీ కొనుగోలు చేయడమైంది.
ఏప్రిల్ 13 మనకు బుణగ్రస్తుడు అయిన కపూర్ నుంచి రావలసిన రూ. 5,000 లు వసూలు కావు.

10. కింది వివరాల నుంచి అంకణాను తయారు చేయండి.

ప్రారంభపు సరుకు	80,000
కొనుగోళ్ళు	8,20,000
అమ్మకాలు	8,58,000

కొనుగోలు వాపసులు	2,500
అమ్మకాల వాపసులు	5,000
కొనుగోలు రవాణా	3,000
అమ్మకాల రవాణా	5,000
బాంకు ఓవర్ డ్రాఫ్ట్	42,000
నగదు	8,000
మూలధనం	2,55,500
పొంతవాడకాలు	20,000
వేతనాలు	14,600
బీతాలు	22,000
చెల్లించవలసిన ఖర్చు	2,000
ముందుగా చెల్లించిన ఖర్చు	1,500
పోస్టేజి, టెలిగ్రాములు, టెలిఫోన్లు	1,800
వసూలైన డిస్కౌంట్	750
ఇచ్చిన డిస్కౌంట్	2,000
రాని బాకీలు	1,500
వివిధ ఋణగ్రస్తులు	2,00,000
వివిధ ఋణదాతలు	75,000
అప్పు	82,750
పెట్టుబడులు	20,000
ప్రాప్తించిన ఆదాయం	1,200
వడ్డీ	7,000
వడ్డీగా ఆదాయం	600
రాని బాకీల కోసం రిజర్వు	3,500
వర్నీచరు, బిగింపులు	15,000
యంత్రాలు	95,000

(జవాబు : అంకణా మొత్తం రూ. 13,22,600)

4.17 పదకోశం

1. **వర్తకపు హుండీ** : హుండీ అంటే నిర్ణీతమైన వ్యక్తికి గాని లేదా అతని అనుమతి పొందిన వారికి గాని లేదా పత్రం తెచ్చిన వ్యక్తికి గాని నిశ్చితమైన మొత్తాన్ని చెల్లించవలసిందిగా ఆదేశిస్తూ, ఆదేశించే వ్యక్తి సంతకం చేసిన బేషరతు ఉత్తర్వు పత్రం.

2. **చెల్లింపు హుండీ** : వ్యాపారస్తుడు చెల్లించవలసిన హుండీ

3. **వసూలు హుండీ** : ఇది వ్యాపారస్తునికి వసూలు కావలసిన హుండీ.

4. **క్రెడిట్ నోట్** : వాపసు పంపిన సరుకుల విలువ మేరకు లేదా అతనికి అనుమతించిన అలవెన్సు మేరకు అతని ఖాతాను క్రెడిట్ చేయడమైందని తెలుపుతూ ఖాతా దారునికి పంపే పత్రాన్ని క్రెడిట్ నోట్ అంటారు.

5. **డెబిట్ నోట్** : వాపసు చేసిన సరుకుల విలువ మేరకు లేదా క్లెయిమ్ చేసిన నష్టం పరిహారం మేరకు సప్లయ్‌దారు ఖాతాను డెబిట్ చేసినట్లు తెలుపుతూ అతని ఖాతాదారుకి పంపే పత్రం.

6. **స్వీకర్త (Drawee)** : హుండీగాని, చెక్కుగాని ఏ వ్యక్తి మీద రాయడం జరిగిందో ఆ వ్యక్తిని స్వీకర్త అంటారు.

BRAOU

7. కర్త (Drawer) : హుండీ లేదా చెక్కును రాసిన వ్యక్తిని కర్త (Drawer) అంటారు.

8. గడువు తేది : వర్తకపు హుండీని చెల్లించవలసిన తేదీ.

9. ఇన్‌వాయిస్ : కొనుగోలు దారుకు అమ్మకం దారు ఇచ్చే పత్రం. ఇందులో అమ్మిన వస్తువుల వివరాలు ఉంటాయి.

10.అసలు చిట్టా : ఏ ప్రత్యేక పుస్తకాలలోనూ రాయడానికి వీలు లేని వ్యవహారాలను రాయడానికి ఉపయోగించే పుస్తకం.

11.గ్రహీత (Payee) : చెక్కు/ హుండీ అంటే పత్రంలో ఆ పత్రం మొత్తాన్ని ఎవరికి చెల్లించమని అందులో రాస్తారో ఆ వ్యక్తిని గ్రహీత అంటారు.

12.కొనుగోలు పుస్తకం : వస్తువుల అరువు కొనుగోళ్ళను మాత్రమే రాయడానికి ఉపయోగించే ప్రత్యేక పుస్తకం

13.కొనుగోలు వాపసుల పుస్తకం : వస్తువు 'ద్వారకు వాపసు పంపిన వస్తువులు రాయడానికి ఉపయోగించే ప్రత్యేక పుస్తకం

14. అమ్మకాల పుస్తకం : వస్తువుల అరువు అమ్మకాలను రాయడానికి ఉపయోగించే ఒక సహాయక పుస్తకం

15. అమ్మకాల వాపసుల పుస్తకం : ఖాతాదారులు వస్తువులు వాపసు పంపినప్పుడు రాసే పుస్తకం

16. వర్తక డిస్కౌంట్ : ఇది వస్తువు కాటలాగ్ ధరమీద కొనుగోలు దారుకు అమ్మకందారు ఇచ్చే తగ్గింపు

17. వర్దులాటి పద్దు : ముగింపు వస్తువులు, చెల్లించవలసిన ఖర్చులు మొదలైన రికార్డు కాని అంశాలను ముగింపు లెక్కలు తయారు చేసే సమయంలో రికార్డు చేయడానికి రాసే పద్దు.

18. ముగింపు పద్దు : ప్రతి ఆర్థిక కాలం చివర వివిధ నామమాత్రపు ఖాతాలను, 'వర్తకపు ఖాతా', 'లాభ నష్టాల ఖాతా' లకు మళ్ళించడానికి రాసే పద్దు.

19. అసలు చిట్టా : చిట్టాను సహాయక పుస్తకాలుగా విభజించినప్పుడు చిట్టాను ఈ పేరుతో వ్యవహరిస్తారు. ఏ సహాయక పుస్తకంలోను సులభంగా రికార్డు చేయడానికి వీలులేని వ్యవహారాలను అన్నింటినీ అసలు చిట్టాలో రికార్డు చేస్తారు.

20. ప్రారంభ పద్దు. : వ్యాపారం ప్రారంభించే సమయంలో కొత్త అకౌంటింగ్ కాలానికి కొత్త పుస్తకాలు తెరవడానికి రాసే చిట్టా పద్దు

21. సవరణ పద్దు : ఖాతాపుస్తకాలలోని తప్పులను సవరించడానికి రాయవలసిన పద్దు.

22. మళ్ళింపు పద్దు : కొంత మొత్తాన్ని ఒక ఖాతానుంచి మరొక ఖాతాకు మళ్ళించడానికి రాసే పద్దు.

రచయితలు : 1) ఆచార్య వి. విశ్వనాధం.
2) ఆచార్య డి. ఓబుల్ రెడ్డి

అనువాదం : 1) ఆచార్య డి. ఓబుల్ రెడ్డి.
2) శ్రీ పి.వి.ఎ.యస్ సూర్యనారాయణ.

BRAOU

భాగం – 5 : నగదు పుస్తకం – I

విషయ క్రమం

5.0 ఉద్దేశాలు
5.1 పరిచయం
5.2 నగదు పుస్తకం – ద్వంద్వ పాత్ర
5.3 వివిధ రకాల నగదు పుస్తకాలు
5.4 ఒకేవరస నగదు పుస్తకం
5.5 నగదు డిస్కౌంట్
5.6 రెండు వరసల నగదు పుస్తకం
5.7 అనుమతించిన డిస్కౌంట్లను తరువాత నిరాకరించినప్పుడు లెక్కలు రాసే విధానం
5.8 సారాంశం
5.9 అనుగాహన ప్రశ్నలకు జవాబులు
5.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
5.11 పదకోశం.

5.0 ఉద్దేశాలు

ప్రత్యేక నగదు పుస్తకం ఆవశ్యకతను, దాని ద్వంద్వపాత్రను, వివిధ రకాల నగదు పుస్తకాలను, నగదు పుస్తకంలో వ్యవహారాలను రికార్డు చేయడాన్ని, వాటిని ఆవర్జాలో నమోదు చేయడాన్ని అర్థం చేసుకోడానికి ఈ భాగం సహాయపడుతుంది.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- నగదు పుస్తకం ద్వంద్వ పాత్రను వివరిస్తారు.
- వివిధ రకాల నగదు పుస్తకాలను గుర్తిస్తారు.
- అనుమతించిన డిస్కౌంట్లను తరువాత నిరాకరించినప్పుడు లెక్కలు రాసే విధానం తెలుసుకుంటారు.

5.1 పరిచయం

ఏ వ్యాపారంలో అయినా నగదు వ్యవహారాలు అనేకం ఉంటాయి. నగదు వ్యవహారాల్లో నగదు పుచ్చుకోవడంగాని, చెల్లించడం గాని జరుగుతుంది. సరుకులను నగదుకు అమ్మడం ఋణగ్రస్తులనుంచి నగదు వసూలు, నగదు కొనుగోళ్లు ఋణదాతలకు చెల్లింపులు, వివిధ ఖర్చులకు చెల్లింపు మొదలైనవి నగదు వ్యవహారాలకు ఉదాహరణలు. నగదు అమ్మకాలు, నగదు కొనుగోళ్ళ వంటి నగదు వ్యవహారాల్లో వెంటనే నగదు రావడం గాని, పోవడం గాని, (Cash flow) జరుగుతుంది. అరువు వ్యవహారాలలో , ఉదాహరణకు, అరువు అమ్మకం, అరువు కొనుగోలు, నగదు గమనం వెంటనే ఉండదు. చివరకు అన్ని అరువు వ్యవహారాల మీద కూడా నగదు పుచ్చుకోవడం లేదా చెల్లించడం జరుగుతుంది. నగదు వ్యవహారాలు ఎక్కువగా ఉండే అవకాశమున్నందువల్ల వాటిని రికార్డు చేయడానికి ఒక ప్రత్యేక నగదు పుస్తకాన్ని ఉపయోగించడం సమంజసం. సాధారణంగా అన్ని నగదు వసూళ్లను నగదు చెల్లింపులను (బ్యాంకులో నగదు చేయడం తీయడంతో సహా) రికార్డు చేయడానికి "నగదు పుస్తకం" అనే పేరుతో ఒక ప్రత్యేక పుస్తకం ఉంటుంది.

5.2 నగదు పుస్తకం – ద్వంద్వ పాత్ర (Dual role of cash book)

ఇంతకు ముందు భాగంలో, అరువు కొనుగోళ్ళు, అరువు అమ్మకాలు, వాపసులకు సంబంధించిన వ్యవహారాలను ప్రత్యేక సహాయక పుస్తకాలలో మొదట రాసి తరువాత ఆవర్జాలో వాటికోసం ప్రత్యేకంగా తెరచిన ఖాతాలలో ఆ

BRAOU

పుస్తకాల నియత కాలిక మొత్తాలను నమోదు చేస్తారని తెలుసుకొన్నాం. కాని నగదు పుస్తకానికి సంబంధించి ఇట్లా జరగదు.

నగదు పుస్తకం, మిగతా సహాయక పుస్తకాల మాదిరిగాక, తొలిపద్దు పుస్తకం – సహాయక పుస్తకం–గాను, తుదిపద్దు పుస్తకం–ఆవర్జా–గాను ఉపయోగపడుతుంది. ఇది పుస్తకంగాను, ఆవర్జాగాను ద్వంద్వ పాత్రను నిర్వహిస్తుంది. నగదు సమాళ్ళు, చెల్లింపులు సాధారణంగా వేరే ఏ పుస్తకంలో రాయకుండా ఇందులోనే మొదట రాస్తారు. కాబట్టి దీనిని తొలిపద్దు పుస్తకం అంటారు. ఒకసారి ఈ పుస్తకంలో రాసిన నగదు వ్యవహారాలను సాధారణంగా మళ్ళీ ఆవర్జాలో ప్రత్యేకంగా నగదు ఖాతా తెరచి అందులో నమోదు చేయరు కాబట్టి దీనిని తుది పద్దు పుస్తకం (ఆవర్జా) అనికూడా అంటారు. నగదు పుస్తకమే తొలిపద్దు పుస్తకం, ఆవర్జా రెండు పుస్తకాల విధులను నిర్వర్తిస్తుంది. నగదు పుస్తకం ఆవిధంగా తొలిపద్దు పుస్తకంగాను, ఆవర్జాగాను ద్వంద్వ పాత్రను నిర్వర్తిస్తుంది. నగదు పుస్తకం రూలింగ్ (Ruling) చిట్టా లేదా తొలిపద్దుపుస్తకం మాదిరిగాక ఆవర్జా ఖాతాలాగా ఉంటుంది.

5.3 వివిధ రకాల నగదు పుస్తకాలు (Kinds of cash books)

నగదు పుస్తకాలు అనేక రకాలు. కింద చెప్పినవి ముఖ్యమైన రకాలు :

1. సామాన్య లేదా ఏకవరస నగదు పుస్తకం.
2. రెండు వరసల నగదు పుస్తకం
3. మూడు వరసల నగదు పుస్తకం.

ఈ పుస్తకాలకు సంబంధించి వ్యవహారాలను రాసి, ఆవర్జా నమోదులు చేసే పద్ధతిని ఇప్పుడు తెలుసుకొందాం.

5.4 ఒకే వరస నగదు పుస్తకం

సామాన్య నగదు పుస్తకం (Simple Cash Book) ని ఒకే వరస లేదా ఒంటివరస (Single column) నగదు పుస్తకమని కూడా అంటారు. ఎందువల్లనంటే మొత్తాన్ని సూచించే వరస (Amount column) ఇందులో ఒకటే ఉంటుంది కాబట్టి ఈ వరసలో ఉన్న మొత్తం ఆఫీసులో ఉన్న నగదును సూచిస్తుంది. ఈ నగదు పుస్తక నమూనా మామూలు ఆవర్జా ఖాతా లాగా ఉంటుంది. సామాన్య నగదు పుస్తకం నమూనాను కింద ఇచ్చాం.

నగదు పుస్తకం

సమాళ్ళు					చెల్లింపులు				
తేదీ	వివరాలు	వోచర్ సంఖ్య	ఆ.పు.స	మొత్తం రూ.	తేదీ	వివరాలు	వోచర్ సంఖ్య	ఆ.పు.స	మొత్తం రూ.
నగదు సచ్చిన తేదీ	To (క్రెడిట్ చేయవలసిన ఖాతా పేరు రాయండి)	ఇచ్చిన వోచరు సంఖ్య	ఆవర్జాలో క్రెడిట్ చేసిన పుట సంఖ్య	సచ్చిన మొత్తం	నగదు చెల్లించిన తేదీ	By (డెబిట్ చేయవలసిన ఖాతా పేరు రాయండి)	సచ్చిన వోచరు సంఖ్య	ఆవర్జాలో డెబిట్ చేసిన పుట సంఖ్య	చెల్లించిన మొత్తం

BRAOU

నగదు పుస్తకంలో వ్యవహారాలను నమోదు చేయడం

ఎడమచేతి వైపును లేదా డెబిట్ వైపును నగదు సమాళ్లను (నగదు వస్తుంది కాబట్టి) రాయడానికి కుడిచేతివైపును లేదా క్రెడిట్ వైపును నగదు చెల్లింపులను (నగదు పోతుంది కాబట్టి) రాయడానికి ఉపయోగిస్తారు. నగదు సమాళ్లైనప్పుడు డెబిట్ వైపున రాస్తారు. నగదు వచ్చినతేదీని తేదీ వరసలోను, చెల్లించిన వ్యక్తి లేదా శాతాపేరును వివరాల వరసలోను రాస్తారు. సాధారణంగా నగదు పుచ్చుకొన్నప్పుడు ఒక వోచర్ (రశీదు) ను ఇవ్వడం అట్లాగే నగదు చెల్లించినప్పుడు వోచరును తీసుకోవడం అవసరాయితీ, కావాలనుకొంటే వోచర్ సంఖ్య రాయడానికి ఒక ప్రత్యేక వరసను ఏర్పరచుకోవచ్చు. ఒక వ్యవహార మొత్తాన్ని ఆవర్జాలోని శాతాలో నమోదు చేసినప్పుడు పుటసంఖ్యను ఆవర్జా పుటసంఖ్య వరసలో రాస్తారు. సమాళ్లైన మొత్తాన్ని మొత్తం వరసలో రాస్తారు. ఇదేవిధంగా నగదు చెల్లింపులను కూడా నగదు పుస్తకపు క్రెడిట్ వైపున రాస్తారు.

ఒకే వరస నగదు పుస్తకం నుంచి నమోదు చేయడం

నగదు పుస్తకం తొలివద్దు పుస్తకం, ఆవర్జాల రెండింటి పాత్రను నిర్వర్తిస్తుంది. కాబట్టి ఆవర్జాలో నగదు కోసం ప్రత్యేకంగా శాతా తెరవవలసిన అవసరం లేదు. ఒక వ్యవహారాన్ని నగదు పుస్తకంలో రికార్డు చేసినప్పుడు అది చిట్టా పద్దును రాసిన ఫలితాన్ని నగదు శాతాలో నగదు అంశాన్ని నమోదుచేసిన ఫలితాన్ని ఇస్తుంది. కాని ఇతర వ్యవహారాలకు సంబంధించి రెండో అంశానికి సంబంధించిన జంట పద్దులను పూర్తి చేయవలసి ఉంటుంది. కాబట్టి జంటపద్దును పూర్తి చేయడానికి కింది విధానాన్ని పాటించాలి.

i) నగదు పుస్తకంలోని డెబిట్ (సమాళ్ళ) వైపున్న వ్యవహారాలకు సంబంధించి ఆవర్జాలోని ఆయా శాతాలను 'By నగదు శాతా' అని రాసి క్రెడిట్ చేయాలి.

ii) నగదు పుస్తకంలోని క్రెడిట్ (చెల్లింపుల) వైపున్న వ్యవహారాలకు సంబంధించి ఆవర్జాలోని ఆయా శాతాలను 'To నగదు శాతా' అని రాసి డెబిట్ చేయాలి.

ఒకే వరస నగదు పుస్తకం నిల్వ తేల్చడం

మామూలుగా ఆవర్జాశాతాలోని నిల్వతేల్చినట్లే నగదు పుస్తకం నిల్వ కూడా తేలుస్తారు. గుర్తుంచుకోవలసిన ఒక విషయమేమంటే నగదు పుస్తకం డెబిట్ వైపు మొత్తం క్రెడిట్ వైపు మొత్తం కంటే ఎల్లప్పుడూ ఎక్కువగా ఉంటుంది. లేదా కనీసం క్రెడిట్ వైపు మొత్తానికి సమానంగా ఉంటుంది. ఇట్లా ఎందుకుంటుందంటే అందుబాటులో ఉన్న నగదు మొత్తం కంటే ఎక్కువ చెల్లింపు చేయలేరు కాబట్టి. అందువల్ల నగదు పుస్తకం సాధారణంగా డెబిట్ నిల్వను, అప్పుడప్పుడు మిన్నా నిల్వను (Nil Balance) చూపుతుందేకాని, క్రెడిట్ నిల్వను, అసలు చూపదు. కాబట్టి నిల్వను క్రెడిట్ వైపున 'By తెచ్చిన నిల్వ' అని రాసి మొత్తం వరసలను కూడుతారు. నగదు పుస్తకాన్ని మూసివేసిన తరువాత ఆ నిల్వను డెబిట్ వైపున 'To తెచ్చిన నిల్వ' అని రాస్తారు. తరువాత కాలానికి ఈ నిల్వ ప్రారంభపు నగదు నిల్వ అవుతుంది.

కింది ఉదాహరణ నగదు పుస్తకంలో వ్యవహారాలను రాయడం, నమోదుచేయడం, నిల్వ తేల్చడానికి సంబంధించిన విధాయకాన్ని చూపుతుంది.

ఉదాహరణ – 1

కింది వ్యవహారాలను రఘురామ్ ఒకే వరస నగదు పుస్తకంలో రాసి, నిల్వ తేల్చండి.

1989

జూన్ 1 రఘురామ్ వ్యాపారాన్ని రూ 10,000 ల మూలధనంతో ప్రారంభించాడు.

		రూ.
" 2	బ్యాంకులో శాతాతెరిచి అందులో డిపాజిట్ చేసింది.	2,000
" 4	నగదుకు కొన్న సరుకులు	3,000
" 5	నగదుకు అమ్మిన సరుకులు	4,000
" 7	ఫర్నీచర్ కొనుగోలు	500

"	9	క్రిష్ణ వద్ద అరువుకు కొన్న పరుకులు	2,500
"	12	రావుకు అరువు మీద అమ్మిన పరుకులు	2,000
"	15	నగదుకు అమ్మిన పరుకులు	1,000
"	18	క్రిష్ణకు చెల్లించింది	1,500
"	22	రావు దగ్గర మంచి వసూలైంది	1,000
"	25	చెల్లించిన విద్యుత్ ఖర్చులు	30
"	30	వేతనాలకు చెల్లించింది	170

బదాలు

Dr. నగదు పుస్తకం. Cr.

తేదీ	వివరాలు	ఆ. పు. స.	మొత్తం రూ.	తేదీ	వివరాలు	ఆ. పు. స.	మొత్తం రూ.
1989				1989			
జూన్ 1	To మూలధనం ఖాతా		10,000	జూన్ 2	By బాంకు ఖాతా		2,000
" 5	To అమ్మకాల ఖాతా		4,000	" 4	By కొనుగోళ్ళ ఖాతా		3,000
" 15	To అమ్మకాల ఖాతా		1,000	" 7	By ఫర్నీచర్ ఖాతా		500
" 22	To రావు ఖాతా		1,000	" 18	By క్రిష్ణ ఖాతా		1,500
				" 25	By విద్యుత్ ఖర్చుల ఖాతా		30
				" 30	By వేతనాల ఖాతా		170
				" 30	By తెచ్చిన నిల్వ		8,800
			16,000				16,000
1989							
జూలై 1	To తెచ్చిన నిల్వ						

గమనిక :

1. ఉదాహరణలోని ఈ గుర్తు ఉన్న వ్యవహారాలు అరువు వ్యవహారాలైనందువల్ల అవి నగదు పుస్తకంలో కన్పించవు. వాటిని వేరే పుస్తకాల్లో రాయాలి.
2. నగదు పుస్తకాన్ని సాధారణంగా ఏ రోజుకారోజు నిల్వ తేలుస్తారు. ఎందుకంటే రోజువారీ వ్యవహారాలు ఎక్కువగా ఉండటమొక కారణం. అంతేగాక వ్యాపారస్తుడు ప్రతిరోజు నిల్వ మొత్తాన్ని తెలుసుకోవాలనుకొంటాడు. నగదు పుస్తకం చూపించేనిల్వ గల్ల పెట్టెలో ఉన్న నగదు నిల్వకు సరిపోవాలి.

ఆస్తి

Dr. మూలధనం ఖాతా Cr.

			రూ.				రూ.
				1989 జూన్ 1	By నగదు ఖాతా		10,000

Dr. అమ్మకాల ఖాతా Cr.

			రూ.				రూ.
				1989			
				జూన్ 5	By నగదు ఖాతా		4,000
				15	By నగదు ఖాతా		1,000

BRAOU

			రూ.				రూ.
				1989 జూన్ 22	By నగదు ఖాతా		1,000

Dr. అరుణ ఖాతా Cr.

1989			రూ.				రూ.
జూన్ 2	To నగదు ఖాతా		2,000				

Dr. కామగోళ్ళ ఖాతా Cr.

1989			రూ.				రూ.
జూన్ 4	To నగదు ఖాతా		3,000				

Dr. ఫర్నిచర్ ఖాతా Cr.

1989			రూ.				రూ.
జూన్ 7	To నగదు ఖాతా		500				

Dr. క్రిష్ణ ఖాతా Cr.

1989			రూ.				రూ.
జూన్ 18	To నగదు ఖాతా		1,500				

Dr. పెట్టుబడి అమ్మకం ఖాతా Cr.

1989			రూ.				రూ.
జూన్ 25	To నగదు ఖాతా		30				

Dr. వేతనాల ఖాతా Cr.

1989			రూ.				రూ.
జూన్ 30	To నగదు ఖాతా		170				

5.5 నగదు డిస్కౌంట్ (Cash Discount)

డబ్బు పుచ్చుకొనే వ్యక్తి (ఋణదాత) కి డబ్బుచెల్లించే వ్యక్తి (ఋణగ్రస్తుడు) నిర్ణీతకాలంలోపల చెల్లించినందుకుగాను అనుమతించే రాయితీలేదా అలవెన్స్ లేదా తగ్గింపును నగదు డిస్కౌంట్ అంటారు. సాధారణంగా అరువు అమ్మకాలు

BRAOU

జరిగినప్పుడు ఆ మొత్తాన్ని నిర్ణీత గడువు తేదీనాడు గాని తేదా అంతకన్నా ముందేగాని కొనుగోలుదారు చెల్లించినట్లయితే అతనికి కొంత అలవెన్స్ తేదా తగ్గింపు ఇస్తానని అమ్మకందారు, కొనుగోలుదారుకు చెప్తాడు. కాని ఈ తగ్గింపును సత్వరం చెల్లిస్తేనే అనుమతిస్తారు. కాబట్టి ఈ డిస్కౌంట్ అనేది నగదు వసూలు లేదా నగదు చెల్లింపుతో ముడిబడి ఉంటుంది. అందువల్ల దీనిని "నగదు డిస్కౌంట్" అంటారు. ఇది నగదు పుచ్చుకొనే వారికి నష్టం (Loss) నగదు చెల్లించేవారికి లాభం (Gain).

నగదు డిస్కౌంట్‌కు వర్తకపు డిస్కౌంట్‌కు మధ్యఉన్న వ్యత్యాసాన్ని గుర్తుంచుకోవాలి. వర్తక డిస్కౌంట్‌ను ఇన్‌వాయిస్‌లోనే తగ్గించి చూపించి నికర మొత్తాన్ని మాత్రమే లెక్కరాస్తారు. వసూలు, చెల్లింపు ఈ నికర మొత్తంతోనే జరుగుతాయి. కాబట్టి వర్తక డిస్కౌంట్ ఖాతా పుస్తకాలలో కనబడదు. కాని నగదు డిస్కౌంట్‌కు సంబంధించి వర్తక డిస్కౌంట్ లాగా నిశ్చయించలేం. ఎందుకంటే ఋణగ్రస్తుడు సత్వరం నగదు చెల్లించి ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోనూవచ్చు లేదా ఉపయోగించుకోలేక పోనూవచ్చు. కాబట్టి చెల్లింపు జరిగిందాకా అనిశ్చిత పరిస్థితి ఉంటుంది. అందువల్ల అమ్మకం జరిగినప్పుడు అమ్మకం పూర్తి మొత్తాన్ని ఖాతా పుస్తకాల్లో రాయాలి. కొనుగోలుదారు సత్వరం చెల్లించినప్పుడు ఈ డిస్కౌంట్‌ను తగ్గించి పుచ్చుకొంటారు. కాబట్టి నగదు డిస్కౌంట్‌ను ఖాతా పుస్తకాల్లో రాయవలసి ఉంటుంది.

నగదు వచ్చినప్పుడు డిస్కౌంట్ ఇస్తాం. నగదు చెల్లించినప్పుడు మనకు డిస్కౌంట్ వస్తుంది. ఈ డిస్కౌంట్ నగదు వసూలు, చెల్లింపులతో ముడిపడి ఉండడంవల్ల దీన్ని కూడా నగదు పుస్తకంలో రాస్తే సౌకర్యంగా ఉంటుంది. ఇందుకుగాను నగదు పుస్తకంలో ఇంతకు ముందున్న మొత్తం వరసకు అదనంగా డిస్కౌంట్ కోసం మరొక మొత్తంవరసను నగదు పుస్తకం రెండు వైపులా ఏర్పరచాలి.

అవగాహన ప్రశ్న – 1

నగదు డిస్కౌంట్ అనగా నీకు ఏమి అర్థమైంది ?

5.6 రెండు వరసల నగదు పుస్తకం

డిస్కౌంట్, నగదు వరసలతో నగదు పుస్తకం

ఈ నగదు పుస్తకంలో ఇంతకుముందు చూసిన నగదు పుస్తకం వరసలతో బాటు డిస్కౌంట్ కోసం అదనంగా రెండు వైపులా వరసలుంటాయి. నగదు రావటం, డిస్కౌంట్ ఇవ్వడం ఒక జతగా నడుస్తాయి కాబట్టి 'ఇచ్చిన డిస్కౌంట్' (Discount Allowed) వరస నగదు పుస్తకం డెబిట్ వైపున ఉంటుంది. అదేవిధంగా డిస్కౌంట్ రావటం, నగదు ఇవ్వటం, ఒక జతగా ఉంటాయి కాబట్టి 'వచ్చిన డిస్కౌంట్' (Discount Received) వరస నగదు పుస్తకం క్రెడిట్ వైపున ఉంటుంది. ఇప్పుడు ఒకటి డిస్కౌంట్‌కు, రెండోది నగదుకు కలిపి రెండు మొత్తాల వరసలున్నందు వల్ల ఈ రకం నగదు పుస్తకాన్ని రెండువరసల నగదు పుస్తకమంటారు. రెండు వరసల నగదు పుస్తకం నమూనా కింది విధంగా ఉంటుంది.

BRAOU

Dr. నగదు పుస్తకం Cr.

తేదీ	వివరాలు	ఆ పు. స.	ఇచ్చిన డిస్కౌంట్ రూ	నగదు రూ	తేదీ	వివరాలు	ఆ పు. స.	వచ్చిన డిస్కౌంట్ రూ	నగదు రూ

వ్యవహారాలను రికార్డు చేయడం

నగదు మినహాయింపు, ఇచ్చిన డిస్కౌంట్ అను డెబిట్ వైపున రాయాలి. నగదు చెల్లింపులను, వచ్చిన డిస్కౌంట్ అను క్రెడిట్ వైపున రాయాలి.

అవర్జా సవరణలు చేయడం

ఈ పుస్తకంలోని నగదు వరుసలలో ఉన్న పద్దులను అవర్జాలోని ఆయా ఖాతాలలో ఇంతకు ముందు మామూలు నగదు పుస్తకంలో చేసినట్లుగానే సవరణ చేయాలి కాని డిస్కౌంట్ వరుసకు సంబంధించిన సవరణలు ఈ విధంగా చేయాలి : ఇచ్చిన డిస్కౌంట్ వరుసలో ఉన్న పద్దులను అందుకు సంబంధించిన వ్యక్తిగత ఖాతాలలో "By ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా" అని క్రెడిట్ చేయాలి. వచ్చిన డిస్కౌంట్ వరుసలో ఉన్న పద్దులను అందుకు సంబంధించిన వ్యక్తి గత ఖాతాలలో "To వచ్చిన డిస్కౌంట్ ఖాతా" అని డెబిట్ చేయాలి.

రెండు వరుసల నగదు పుస్తకం విలువను తేల్చేటప్పుడు, శీర్షికకు ముందు చేసినట్లే, నగదు వరుసల విలువను మాత్రమే తేల్చాలి. డిస్కౌంట్ వరుసల విలువను తేల్చరాదు. వాటిని కూడితే చాలు. నగదు పుస్తకం డెబిట్ వైపున 'ఇచ్చిన డిస్కౌంట్' వరుసను కూడగా వచ్చిన మొత్తాన్ని, అవర్జాలోని 'ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా' లో 'To వివిధాలు' అని రాసి డెబిట్ చేయాలి. అదేవిధంగా నగదు పుస్తకం క్రెడిట్ వైపున 'వచ్చిన డిస్కౌంట్' వరుసను కూడగా వచ్చిన మొత్తాన్ని అవర్జాలోని 'వచ్చిన డిస్కౌంట్ ఖాతా' లో 'By వివిధాలు' అని రాసి క్రెడిట్ చేయాలి.

ఉదాహరణ డిస్కౌంట్, నగదు వరుసలున్న నగదు పుస్తకంలో వ్యవహారాలను రాయడాన్ని, దాని నుంచి సవరణలు చేయడాన్ని చూపుతుంది.

ఉదాహరణ – 2

1989			రూ
జూన్ 1	చేతిలో ఉన్న నగదు	----------	5,000
" 4	క్రిష్ణ వద్ద నుంచి వచ్చిన నగదు	----------	980
	అతనికి ఇచ్చిన డిస్కౌంట్	----------	20
" 8	నగదు అమ్మకాలు	----------	1,000
" 12	రామచంద్రకు చెల్లించింది	----------	1,960
	వచ్చిన డిస్కౌంట్	----------	40
" 15	సుబ్బారావు ఇవ్వవలసిన రూ. 500లకు గాను రూ 490 లు ఇచ్చి సరిపెట్టాడు.		

" 18 పాత బ్రదర్స్‌కు చెల్లించవలసిన రూ. 1,000లకు కొత్త బిల్లు ఇచ్చారు.

" 22 నగదు అమ్మకాలకు పంపింది. ---------- 600

" 25 వెంకటేశ్‌కు ఇవ్వవలసిన రూ. 600లకు గాను 5% డిస్కౌంట్ పుచ్చుకొని మిగతా మొత్తాన్ని చెల్లించారు

" 30 పని వారికి చెల్లించిన వేతనాలు ---------- 600

జవాబు

Dr. డిస్కౌంట్, నగదు వరవంతో నగదు పుస్తకం. Cr.

తేదీ	వివరాలు	ఆ పు న	ఇచ్చిన డిస్కౌంట్ రూ	నగదు రూ.	తేదీ	వివరాలు	ఖా. పు న	పొందిన డిస్కౌంట్ రూ	నగదు రూ
1989					1989				
జూన్ 1	To తెచ్చిన నిల్వ			5,000	జూన్ 12	By రామచంద్ర ఖాతా		40	1,960
" 4	To క్రిష్ణ ఖాతా		20	980	" 18	By బ్రదర్స్ ఖాతా			1,000
" 8	To అమ్మకం ఖాతా			1,000	" 25	By వెంకటేశ్ ఖాతా		30	570
" 15	To వడ్డింపు ఖాతా		10	490	" 30	By వేతనాల ఖాతా			600
" 22	To అమ్మకం ఖాత			600	" 30	By తెచ్చిన నిల్వ			3,940
			30	8,070				70	8,070
1989									
జూలై 1	To తెచ్చిన నిల్వ			3,940					

గమనిక : జూన్ ఒకటినాటిన్న నిల్వ రూ 5,000. ఇది ఉన్న విషయాన్ని మేర్చడమే తప్ప వ్యవహారం కాదు. ఇది, జూలై 1 నాడున్న లాగా, అంతకు ముందు కాలం నుంచి తెచ్చిన నిల్వ. దాన్ని డెబిట్ వైపుగాదు వరవలో మొదట్లో వాయ్, వేరే ఏ ఖాతాకు సంబంధం చేయవలసిన పనిలేదు.

Dr. క్రిష్ణ ఖాతా Cr.

		రూ.			రూ.
			1989		
			జూన్ 4	By నగదు ఖాతా	980
				By తెచ్చిన డిస్కౌంట్ ఖాతా	20

Dr. అమ్మకం ఖాతా Cr.

		రూ.			రూ.
			1989		
			జూన్ 8	By నగదు ఖాతా	1,000
			22	By నగదు ఖాతా	600

Dr. వడ్డింపు ఖాతా Cr.

		రూ.			రూ.
			1989		
			జూన్ 15	By నగదు ఖాతా	490
				By తెచ్చిన డిస్కౌంట్ ఖాతా	10

BRAOU

Dr. ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా Cr.

			రూ.				రూ.
1989 జూన్ 30	To వివిధాలు – నగదు పుస్తకం ప్రకారం		30				

Dr. రామచంద్ర ఖాతా Cr.

			రూ.				రూ.
1989 జూన్ 12	To నగదు ఖాతా To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా		1,960 40				

Dr. క్లైవ్ చైల్డ్ ఖాతా Cr.

			రూ.				రూ.
1989 జూన్ 18	To నగదు ఖాతా		1,000				

Dr. వెంకటేశ్ ఖాతా Cr.

			రూ.				రూ.
1989 జూన్ 24 " "	To నగదు ఖాతా To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా		570 30				

Dr. వేతనం ఖాతా Cr.

			రూ.				రూ.
1989 జూన్ 30	To నగదు ఖాతా		600				

Dr. వచ్చిన డిస్కౌంట్ ఖాతా Cr.

			రూ.				రూ.
				1989 జూన్ 30	By వివిధాలు – నగదు పుస్తకం ప్రకారం		70

5.7 అనుమతించిన డిస్కౌంట్లను తరవాత విరాకరించినప్పుడు లెక్కలు రాసే విధానం

కొన్ని సందర్భాల్లో డిస్కౌంటును మినహాయించుకొని డబ్బు పంపినప్పటికీ అది అవతలి పార్టీకి సకాలంలో చేరకపోవడంవల్ల డిస్కౌంట్‌ను అనుమతించరు. అట్లాంటప్పుడు కింది విధానాన్ని అనుసరించాలి.

మనమం డిస్కౌంట్‌ను మినహాయించుకొని చెల్లింపుచేసి ఉన్నామనుకోండి. తరవాత మీకు డిస్కౌంట్ ఇవ్వం అని అవతలివారు తెలిపినప్పుడు ఇంతకు ముందే వచ్చిన డిస్కౌంట్ ఖాతాకు క్రెడిట్ చేసిన మొత్తాన్ని రద్దు చేయడానికి

BRAOU

కింది చిట్టా పద్దును అసలు చిట్టాలో రాయాలి.

పచ్చిన డిస్కౌంట్ ఖాతా Dr.
To ఋణదాత ఖాతా
(పచ్చిన డిస్కౌంట్‌ను రద్దు చేసినందుకు)

అదేవిధంగా, ఋణగ్రస్తుడికి ఇచ్చిన డిస్కౌంట్‌ను తరవాత ఏదో కారణంవల్ల నిరాకరించినప్పుడు, అసలు చిట్టాలో కింది పద్దు రాయాలి.

ఋణగ్రస్తుని ఖాతా Dr.
To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా
(ఇచ్చిన డిస్కౌంట్‌ను రద్దు చేసినందుకు).

5.8 సారాంశం

ఏ వ్యాపారం లో అయినా నగదు వ్యవహారాలు అనేకం ఉంటాయి కాబట్టి వాటన్నిటినీ, నగదు పుస్తకం అనే ప్రత్యేక పుస్తకంలో రాస్తారు. ఇతర సహాయక పుస్తకాలు మాదిరి గాకుండా ఇది తొలి పద్దు పుస్తకం (చిట్టా) గాను, తుది పద్దు పుస్తకం (ఆవర్జా) గాను ఉపయోగపడుతుంది.

నగదు వ్యవహారాలన్నింటినీ నేరుగా నగదు పుస్తకంలో రాస్తారు. నగదు పుస్తకం రూలింగ్ (Ruling) చిట్టా లేదా తొలిపద్దు పుస్తకంలాగా గాకుండా ఆవర్జా ఖాతా లాగా ఉంటుంది. అందువల్ల నగదు పుస్తకం తొలి పద్దు పుస్తకం గాను, ఆవర్జాగాను ద్వంద్వ పాత్ర నిర్వర్తిస్తుంది. నగదు పుస్తకంలో నగదు రూపాల్లన్నింటినీ డెబిట్ వైపున, నగదు చెల్లింపులన్నింటినీ క్రెడిట్ వైపున రాస్తారు.

నగదు పుస్తకంలో అనేక రకాలున్నాయి. సాధారణంగా వాడే నగదు పుస్తకం రూపాలు : ఏకవరుస నగదు పుస్తకం, రెండు వరుసల నగదు పుస్తకం, మూడు వరుసల నగదు పుస్తకం. ఇవిగాక, ఇంకా చిల్లర నగదు పుస్తకాన్ని కూడా ఉపయోగిస్తారు. ఏకవరుస లేదా ఒంటి వరుసల నగదు పుస్తకంలో మొత్తాన్ని సూచించే వరుస (Amount Comumn) ఒకటే ఉంటుంది, కాబట్టి ఈ వరుసలో ఉన్న మొత్తం ఆస్తిలో ఉన్న నగదును సూచిస్తుంది. రెండు వరుసల నగదు పుస్తకంలో ఇంతకు ముందు చూసిన నగదు పుస్తకం వరుసలతో బాటు డిస్కౌంటు కోసం అధనంగా రెండు వైపులా వరుసలుంటాయి. (అవి డెబిట్ వైపు ఇచ్చిన డిస్కౌంటు వరుస, క్రెడిట్ వైపు పచ్చిన డిస్కౌంట్ వరుస). అయితే, నగదు పుస్తకం విన్యాసం తేల్చేటప్పుడు ఇంతకు ముందు చేసినట్లే నగదు వరుసల విన్యాసం మాత్రమే తేల్చాలి, డిస్కౌంటు వరుసల విన్యాసం తేల్చరాదు. వాటివి కూడితే చాలు. డిస్కౌంట్‌లు రెండు రకాలు - (i) నగదు డిస్కౌంట్ (ii) వర్తక డిస్కౌంట్.

వర్తకపు డిస్కౌంట్‌ను ఖాతా పుస్తకాల్లో చూపరు. కాని నగదు డిస్కౌంట్‌ను ఖాతా పుస్తకాల్లో చూపుతారు. నగదు పుస్తకంలో డెబిట్ వైపున ఉన్న పద్దులను ఆవర్జాలో అందుకు సంబంధించిన ఖాతాలకు క్రెడిట్ వైపున నమోదు చేస్తారు. అట్లాగే క్రెడిట్‌వైపున ఉన్న పద్దులను ఆయా ఆవర్జా ఖాతాలకు డెబిట్ వైపున నమోదు చేస్తారు. నగదు పుస్తకంలోని నగదు వరుసలు 'నగదు ఖాతా' కు ప్రాతినిధ్యం వహిస్తాయి. కాబట్టి ఆవర్జాలో ప్రత్యేకంగా నగదు ఖాతాను తెరవ వలసిన పని లేదు.

5.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

నగదు పుచ్చుకొనే వారు, నగదు చెల్లించేవారికి సత్వరంగా చెల్లించినందుకుగాను ఇచ్చే రిబేటు లేదా అలవెన్స్ లేదా తగ్గింపును నగదు డిస్కౌంట్ అంటారు.

5.10 మాదిరి పరిక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు.

1. నగదు పుస్తకం అంటే ఏమిటి?
2. వర్తక డిస్కౌంట్, నగదు డిస్కౌంట్‌కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలపండి?
3. అనుమతించిన డిస్కౌంట్లను తరవాత విరాకరించినప్పుడు లెక్కలు రాసే విధానం తెలపండి ?
4. నగదు పుస్తకం ద్వంద్వ పాత్రను వివరించండి ?

B) వ్యావరూప ప్రశ్నలు

5. నగదు పుస్తకం – తాలివద్దు పుస్తకం, ఆవర్జా రెండునూ చర్చించండి .

అభ్యాసాలు

ఒకే వరుస నగదు పుస్తకం

1. కింద వ్యవహారాలను విజయ్‌కు చెందిన ఏకవరుస నగదు పుస్తకంలో రికార్డు చిన్నను తేల్చండి.

1989		రూ.
జనవరి 1	వ్యాపారాన్ని ప్రారంభించడానికి తెచ్చినమూలధనం	10,000
" 2	నగదు కొనుగోళ్ళు	2,000
" 3	ఫర్నీచరు కొనుగోళ్ళు	2,500
" 4	నగదు అమ్మకాలు	3,000
" 5	సరుకులు అమ్మగా వచ్చిన నగదు	700
" 6	సరుకుల కోసం ఇచ్చిన నగదు	500
" 6	బండికూలీ కింద ఇచ్చింది	15
" 9	జేమ్స్ నుంచి వచ్చింది	800
"12	అహ్మద్ అండ్ కోవారికి చెల్లించింది	785
"12	స్టేషనరీ కోసం చెల్లించింది	120
"14	వేతనాలకు చెల్లించింది	80
"15	చెల్లించిన అద్దె	300

(జవాబు : నగదు పుస్తకం చిన్న రూ. 8,200 లు)

2. పై వ్యవహారాలను నగదు పుస్తకం నుంచి వాటికి సంబంధించిన ఆవర్జా ఖాతాలలో నమోదు చేయండి.

3. హుస్సేన్ 20 జనవరి, 1989న రూ 15,000లతో వ్యాపారాన్ని ప్రారంభించి అందులో రూ. 10,000 బాంకులో వేశాడు. జనవరి నెలలో కింది నగదు వ్యవహారాలు జరిగాయి.

జనవరి21	ఆఫీసు టేబులు, కుర్చీ కొని చెల్లించింది.	రూ. 500
" 22	స్టేషనరీ కొని చెల్లించింది	50
" 23	నగదు కొనుగోళ్ళు	750
" 24	నగదుకు సరుకుల అమ్మకం	950
" 25	ప్రకటన బోర్డు కోసం చెల్లించింది	225
" 25	సరుకులు కొని ఇచ్చిన నగదు	650
" 27	నగదు అమ్మకాలు	825
" 28	పాత టైపురైటరు కొని ఇచ్చిన నగదు	1,500
" 28	ఆటో చార్జీలు చెల్లించినవి	10
" 30	చెల్లించిన వేతనాలు	150

BRAOU

మిస్టర్ హాప్సన్ నగదు పుస్తకాన్ని తయారుచేసి వాటికి సంబంధించిన వివిధ ఖాతాలో నమోదు చేయండి.

(జవాబు : నగదు నిల్వ రూ. 2,940)

4. కింది వ్యవహారాలను శ్రీ రమేష్ నగదు పుస్తకంలో రాయండి

1989			రూ.
ఫిబ్రవరి	1	చేతిలో నగదు ----------	700
"	3	శేఖర్ ఖాతా కింద వచ్చింది ----------	1,000
"	6	సరుకుల నగదు కొనుగోళ్లు ----------	700
"	7	బోరాకు నగదు అమ్మకాలు ----------	900
"	9	రాజా అండ్ కో నుంచి నగదు కొనుగోళ్ళు ----------	200
"	13	నగదుకు సరుకుల అమ్మకాలు ----------	700
"	15	* ఆలీ అండ్ సన్స్ నుండి అరువుపై సరుకు కొనుగోళ్ళు ---	900
"	18	* పటేల్ అండ్ బ్రదర్స్‌కు అరువుపై సరుకు అమ్మకం ---	700
"	21	ఆలీ అండ్ సన్స్ ఖాతా కింద చెల్లింపు ----------	900
"	24	పటేల్ అండ్ బ్రదర్స్ ఖాతాకింద వసూలైంది ---------	700
"	27	బాంకులో చెల్లించింది ----------	800
"	28	గుమాస్తాలకు చెల్లించిన జీతాలు ----------	400
"	29	ఫిబ్రవరి వెలకు చెల్లించిన అద్దె ----------	200

సూచన :- * అరువు వ్యవహారాలు కాబట్టి నగదు పుస్తకంలో రాయకూడదు..

(జవాబు : చేతిలో నగదు రూ. 800 లు)

డిస్కౌంట్, నగదు వరవంలో కూడిన నగదు పుస్తకం.

5. కింది వ్యవహారాలను శ్రీ రాజగోపాల్, హైదరాబాద్ వారి నగదు పుస్తకంలో రాయండి.

1989			రూ.
ఏప్రిల్	1.	రాజగోపాల్ వ్యాపారాన్ని ప్రారంభించి తెచ్చిన నగదు ----	8,000
"	3.	నగదుకు సరుకుల కొనుగోళ్ళు ----------	5,000
"	5.	అతను నగదుకు అమ్మిన సరుకు ----------	100
"	6.	నగదుకు సరుకు అమ్మకాలు ----------	1,500
"	8.	స్టేషనరీ కోసం చెల్లించింది. ----------	35
"	10.	ఆఫీసు ఫర్నిచర్ కొని చెల్లించిన నగదు ----------	185
"	12.	మోహంతయ్య నుంచి వచ్చిన నగదు ----------	360
		ఇచ్చిన డిస్కౌంట్ ----------	20
"	14.	హరి అండ్ కంపెనీకి ఇచ్చిన నగదు ----------	215
		వారు ఇచ్చిన డిస్కౌంట్ ----------	10
"	16.	బాంకులో వేసిన నగదు ----------	3,000
"	21.	కైలాస్ చంద్ నుంచి వచ్చింది ----------	680
"		ఆయనకు ఇచ్చిన డిస్కౌంట్ ----------	20
"	23.	ప్రకటనలకు చెల్లించింది ----------	90
"	25.	తపాలా బిళ్లల కోసుగోళ్ళు ----------	10
"	27.	విద్యుచ్ఛక్తి చార్జీలు చెల్లించినవి ----------	15
"	20.	చెల్లించిన అద్దె ----------	100

(జవాబు : చేతిలో నగదు రూ. 1,990 లు, డిస్కౌంట్ రూ. Dr. 40, Cr. రూ. 10 లు)

BRAOU

6. మెసర్స్ దేవి ట్రేడర్స్, విజయవాడ వారికి సంబధించిన కింది నగదు వ్యవహారాల నుంచి నగదు డిస్కౌంట్ వరవంతో కూడిన నగదు పుస్తకాన్ని తయారు చేసి విల్యను తేల్చండి.

1989			రూ.
మార్చి	1.	చేతిలో నగదు విల్య	రూ. 2,500
"	2.	రమేష్ అండ్ కో. నుంచి రూ. 1,500 విలువైన సరుకు నగదుకు కొని పొందిన వర్తక డిస్కౌంట్	రూ. 200
"	4.	వంతోష్ అండ్ బ్రదర్స్‌కు రూ. 3,000 ల సరుకు 10% వర్తక డిస్కౌంట్‌తో అమ్మారు.	
"	6.	నగదు అమ్మకాలు రూ.400 లు ; నగదు కొనుగోళ్ళు రూ. 500 లు	
"	8.	మనోహర్‌కు చెల్లించింది రూ. 680 ఆయన ఇచ్చిన డిస్కౌంట్ రూ.20	
"	10.	రమేష్ బాకీ రూ. 800 లు, పూర్తి పరిష్కారంగా వసూలైంది రూ. 770.	
"	12.	ఆఫీసు పాత ఫర్నిచర్ అమ్మకం రూ. 300	
"	13.	నగదు అమ్మకాలు (చెక్కు రూపంలో వసూలైంది) రూ. 100 లు.	
"	15.	మార్చి 13న వచ్చిన చెక్కును బాంకులో వేశారు.	
"	18.	రామ్‌కు అతని ఖాతా రూ. 410 లు పూర్తి పరిష్కారంగా అతనికి చెల్లించింది రూ. 395 లు.	
"	20.	పాత వార్తా పత్రికల అమ్మకం రూ. 20 లు	
"	22.	Mr. పోపన్స్ నుంచి రావలసిన రూ. 1,000 లు ఖాతా కింద పూర్తి ఖాతా ముగింపుగా వసూలైంది రూ. 980 లు.	
"	25.	ఆఫీసు అద్దె కింద రూ. 250, వివాహ గృహం అద్దె కింద రూ. 150 లు చెల్లించినవి.	
"	27.	గతంలో లతీఫ్ బాకీని రాని బాకీగారద్దు చేసినప్పటికీ ప్రస్తుతం ఆయన ఆ బాకీ కింద చెల్లించిరిది రూ. 300.	
"	31.	వినోద్ మెహతా నుంచి రూ. 250 ల చెక్కు వచ్చింది కాని ఆరోజు బాంకుకు వసూలుకు పంపలేదు.	

సూచన :– 1. వ్యాపార డిస్కౌంట్ సంస్థ పుస్తకాలలో కనిపించదు. ఖాతాల కింద వసూలైన చెల్లించినా, వర్తక డిస్కౌంట్‌ను మినహాయించి మిగిలిన మొత్తాన్ని మాత్రమే నగదు పుస్తకంలో నమోదు చేయాలి.

2. వసూలైన చెక్కులు, వసూలైన నగదుతో సమానం. కాబట్టి చెక్కులు వచ్చిన వెంటనే అదే రోజు బాంకుకు వసూలుకు పంపవల్లయితే, వాటిని నగదు పుస్తకంలో డెబిట్ వైపు నగదు వరసలో చూపాలి. వాటిని బాంకుకు వసూలుకు పంపినప్పుడు ఆరోజు నగదు వరసలో క్రెడిట్ వైపు చెల్లింపు అయినట్లుగా చూపాలి.

3. ఒక బాకీని రాని బాకీగా రద్దు చేసిన తరవాత, తిరిగి ఆ బాకీ క్రింద నగదు వసూలైనప్పుడు, ఆ వ్యవహారాన్ని నగదు పుస్తకంలో "డెబిట్" వైపు "To తిరిగి వసూలైన రాని బాకీ ఖాతా" అని రాసి చూపాలి.

(జవాబు :– చేతిలో నగదు రూ. 4,895, డిస్కౌంట్ Dr. 50 ; Cr. రూ. 35 లు)

5.11 పదకోశం

---

1. నగదు పుస్తకం : ఇది సహాయక పుస్తకాలలో ఒకటి. ఇందులో నగదు వసూళ్ళను, చెల్లింపులను రాస్తారు.

2. నగదు డిస్కౌంట్ : నగదు పుచ్చుకొనే వారు, నగదు చెల్లించే వారికి సత్వరంగా చెల్లించి నందుకుగాను ఇచ్చే రిబేటు లేదా అలవెన్సు లేదా తగ్గింపు.

రచన, అనువాదం : ఆచార్య డి.ఓబుల్ రెడ్డి.

BRAOU

భాగం – 6 : నగదు పుస్తకం – II

విషయ క్రమం

6.0 ఉద్దేశాలు
6.1 పరిచయం
6.2 బాంకింగ్ వ్యవహారాలు
6.3 బాంకింగ్ వ్యవహారాలను రికార్డు చేయడం
6.4 మూడు వరుస నగదు పుస్తకం
6.5 బాంకు, డిస్కౌంట్ వరుసలు మాత్రమే ఉన్న నగదు పుస్తకం
6.6 చిల్లర నగదు పుస్తకం
6.7 సారాంశం
6.8 అనుగామన ప్రశ్నలకు జవాబులు
6.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
6.10 పద కోశం

6.0 ఉద్దేశాలు

ఈ భాగంలో బాంకులో వ్యవహారాల స్వభావం, బాంకు వరుసలు ఉన్న నగదు పుస్తకాలను గురించి, చిల్లర నగదు పుస్తకాన్ని గురించి మీరు తెలుసుకొంటారు.

ఈ భగం చదివిన తరవాత మీరు:

- బాంకు వ్యవహారాలను రికార్డు చేయగలుగుతారు
- మూడు వరుసల నగదు పుస్తకాన్ని తయారు చేస్తారు
- చిల్లర నగదు పుస్తకాన్ని తయారు చేస్తారు.

6.1 పరిచయం

భాగం 5 లో నగదు వ్యవహారాలు, వివిధ రకాల నగదు పుస్తకాల గురించి చర్చించడం జరిగింది. ఈ భాగం లో బాంకు, బాంకు వ్యవహారాలు, బాంకు వ్యవహారాలను ఖాతా పుస్తకాలలో రికార్డు చేసే విధానాన్ని గురించి విద్యార్థులు తెలుసుకొంటారు.

6.2 బాంకింగ్ వ్యవహారాలు

బాంకు వరుసలున్న నగదు పుస్తకం తయారుచేయడంలోను, బాంకు విల్వల సమన్వయ పట్టీలు తయారు చేయడంలోను ఉపయోగపడే విషయాలకు సంబంధించి బాంకును గురించి బాంకింగ్ వ్యవహారాలను గురించి ముందుగా వేర్చుకొందాం.

బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం. 1949 ప్రకారం

"అప్పులు ఇవ్వడానికి లేదా పెట్టుబడులు పెట్టడానికి, ప్రజలనుంచి ద్రవ్య డిపాజిట్లను సేకరించడం – ఆ మొత్తాలను డిమాండ్‌పై కాని మరి ఏ విధంగా నైనా కాని తిరిగి చెల్లించడం, చెక్కు, 'డ్రాఫ్ట్' ఆర్డర్ లేదా మరి ఏ ఇతర విధంగా

కాని ఉపసంహరించుకోవడం" అను బాంకింగ్ అంటారు ఇంకొక విధంగా చెప్పాలంటే బాంకు ప్రజల మంచి డిపాజిట్ల ద్వారా ద్రవ్యాన్ని సేకరించి, ఆ మొత్తాలను అవసరమైన వారికి అప్పులు ఇస్తూ వ్యాపారం చేసేసంస్థ.

బాంకు డిపాజిట్లను స్వీకరించడం అప్పులు ఇవ్వడం, ఏజెన్సీ సేవలు చేయడం వంటి వివిధ విధులను నిర్వహిస్తుంది. బాంకు కరెంటు ఖాతాలు, సేవింగ్స్ బాంకు ఖాతాల వంటి డిమాండ్‌పై చెల్లించవలసిన డిమాండ్ డిపాజిట్లను స్వీకరిస్తుంది. ద్రవ్యడిపాజిట్లను స్వీకరించడం బ్యాంకు ప్రాథమిక విధి.

ద్రవ్యాన్ని అప్పులుగా ఇవ్వడం బాంకు రెండో విధి. అవసరం ఉన్న పార్టీలకు బాంకులు దీర్ఘకాలిక అప్పులు, స్వల్పకాలిక అప్పులు ఓవర్ డ్రాఫ్ట్ (ఖాతాదారు తన ఖాతాలో ఉన్న మొత్తం కంటె ఎక్కువ మొత్తాన్ని ఉపసంహరించుకోడానికి అవకాశం ఈయడం)ల రూపంలో అప్పులు ఇస్తాయి.

బాంకు ఖాతాదారు తరపున రావలసిన మొత్తాలను వసూలు చేసి, అతడు చెల్లించ వలసిన మొత్తాలను చెల్లింపు చేస్తుంది. అంతేగాక (1) వరుసతి లేఖలు, ప్రయాణీకుల చెక్కుల జారీ; (2) మూలధనం జారీలకు చందా పూచీ; (3) బిల్లులకు స్వీకృతులు తెలపడం, బిల్లు వసూలు చేయడం, చెల్లింపులు చేయడం, డిస్కౌంట్ చేయడం; (4) విలువైన వస్తువులకు భద్రతాసౌకార్యాన్ని కలిగించడం; (5) ఖాతాదారుల తరపున పూచీలు ఈయడం వంటి అనేక ఇతర సేవలను కూడా బాంకు నిర్వహిస్తుంది. బాంకు తాను ఇచ్చిన అప్పులపై వడ్డీని వసూలు చేయడమే గాక, ఖాతాదారుకు తాను చేసిన సేవలకు గాను చార్జీలు వసూలు చేస్తుంది.

కింద ఉదహరించిన లాభాల దృష్ట్యా, ఆధునిక వ్యాపారసంస్థ సాధారణంగా తక్షణ అవసరాలకు సరిపడే కొద్దిమొత్తాలను మాత్రమే తన వద్ద ఉంచుకొని మిగిలిన మొత్తాలను బాంకు ఖాతాలో డిపాజిట్ చేస్తుంది.

బాంకు ఖాతా ఉండడంవల్ల లాభాలు

(1) బాంకులో డబ్బు సురక్షితంగా ఉంటుంది. అంతేకాక కొంత వడ్డీని కూడా సంపాదిస్తుంది ;
(2) చెల్లింపులు, వసూళ్ళ సందర్భంలో పెద్దమొత్తాలతో వ్యవహరించవలసిన అవసరం లేకుండా చేయవచ్చు.,
(3) చెక్కుల ద్వారా చెల్లింపులు చేయడం తేలిక, అంతేకాక భద్రత కూడా ఉంటుంది ;
(4) కొద్ది పాటి ఖర్చుతో డబ్బును ఇతర ప్రదేశాలకు పంపవచ్చు ;
(5) వివిధ రకాల అప్పులు ఈయడం ద్వారా వ్యాపారస్తులకు బాంకు సహాయం చేస్తుంది ;
(6) వ్యాపారస్తులు తమ ఖాతాదారులనుంచి వసూలు చేసిన బిల్లులను బాంకు డిస్కౌంట్ చేస్తుంది. అంతే కాక ఖాతాదారుల తరపున బిల్లులు, చెక్కులు మొదలైన వాటిని వసూలు చేసి పెడుతుంది;
(7) ఖాతాదారులు స్థాయీ ఉత్తర్వులు ఇచ్చినట్లయితే, బాంకు పెట్టుబడులపై వడ్డీ, లాభాంశాలు వంటి వారికి రావలసిన మొత్తాలను వసూలు చేసి పెట్టడమే గాక బిల్లులు బీమాప్రీమియంలు, పెన్షన్, చందాలు వంటి వివిధ చెల్లింపులను కూడా చేస్తుంది. (ఈ సందర్భంలో ఏదైనా మొత్తాలను బాంకు వసూలు చేసినట్లయితే ఖాతాదారు ఖాతాను క్రెడిట్ చేస్తుంది, చెల్లింపులు చేసినట్లయితే అతని ఖాతాను డెబిట్ చేస్తుంది)

బాంకు ఖాతాలలో రకాలు

తన సాధారణ వ్యవహారాల నిర్వహణకు వర్తకుడు బాంకులో సేవింగ్స్ బాంక్ ఖాతాను కాని కరెంటు ఖాతాను కాని తెరవవచ్చు. సేవింగ్స్ బాంక్ విషయంలో డిపాజిట్లపైనా, ఉపసంహరించుకొనే మొత్తాలపైనా, ఉపసంహరణ సంఖ్యపైనా కొన్ని పరిమితులు ఉంటాయి. పొదుపును ప్రోత్సహించడం దీని ముఖ్యోద్దేశం. కాబట్టి సేవింగ్స్ బాంకు ఖాతాలో సాధారణంగా వ్యాపార వ్యవహారాలను అంగీకరించడం జరగదు. అందువల్ల వ్యాపార అవసరాలకు సేవింగ్స్ బాంక్ ఖాతా అనువైనది కాదు.

కరెంట్ ఖాతా విషయంలో డిపాజిట్లపైకాని, ఉపసంహరణల సంఖ్య, ఉపసంహరించుకొనే మొత్తాలపైన కాని ఎటువంటి పరిమితులు ఉండవు. ఎంతమొత్తాన్ని అయినా ఎన్నిసార్లయినా డిపాజిట్ చేయవచ్చు, ఉపసంహరించుకోవచ్చు. అందువల్ల సాధారణంగా వ్యాపారసంస్థలు కరెంట్ ఖాతాలను తెరుస్తాయి.

BRAOU

వ్యాపారస్తుడు బాంకులో ఖాతాను తెరవాలను కొన్నట్లయితే నిర్ణీతమైన ఖాతా తెరిచే పత్రాన్ని పూర్తిచేసి, ఈయడం ద్వారా దరఖాస్తు చేయవలసి ఉంటుంది. అంతేకాక బాంక్‌కు తెలిసిన వ్యక్తి ద్వారా తనను బాంకుకు పరిచయం చేయించుకోవాలి. దరఖాస్తు దారుని గురించి బాంకు తృప్తి చెందినట్లయితే అతని సమూనా సంతకాలను సేకరించి, ప్రథమంగా డిపాజిట్ చేసే మొత్తాన్ని నగదు రూపంలో స్వీకరించి అతని పేరుతోకాని, అతని సంస్థ పేరుతోకాని ఖాతాను తెరుస్తుంది. అప్పుడు వ్యాపారస్తుడు బాంక్‌కు ఖాతాదారు అవుతాడు. తేలికగా గుర్తుపట్టడానికి గాను ప్రతి ఖాతాకు ఒక సంబరును కేటాయిస్తారు. ఖాతాను తెరచిన తరువాత తన ఖాతాదారుకు (1) ఒక పాస్ బుక్ పుస్తకాన్ని (Pass Book) (2) జమకట్టే చీటీల పుస్తకాన్ని, (3) ఒక చెక్కు పుస్తకాన్ని బాంకు ఇస్తుంది.

(1) పాస్ పుస్తకమంటే బాంకు అవర్జాలో ఖాతాదారు ఖాతాలో రికార్డ్ చేసిన వ్యవహారాల నకలు ప్రతి. ఇంకొక విధంగా చెప్పాలంటే బాంకరు తయారుచేసే ఖాతాదారు ఖాతా నకలుకు ప్రతి , పాస్‌బుక్, కరెంట్ ఖాతాల విషయంలో బాంకులు సాధారణంగా పాస్ బుక్కులను ఈయవు, దానికి బదులు నియత కాలికంగా ఖాతా నివేదికలను పంపుతాయి. పాస్ పుస్తకాలు అయినా, ఖాతా నివేదిక అయినా వాటిలోని వరుసలు కిందివిధంగా ఉంటాయి.

తేదీ	వివరాలు	తీసినవి డెబిట్	వేసినవి క్రెడిట్	డెబిట్ లేదా క్రెడిట్	నిల్వ
		రూ.	రూ.		రూ.

(2) జమకట్టే చీటీల పుస్తకాలలో ఉన్న చీటీలను బాంకులో డబ్బును డిపాజిట్ చేయడానికి, వసూలు కోసం చెక్కులను డిపాజిట్ చేయడానికి వాడతారు.

(3) చెక్కుపుస్తకంలో ఉండే చెక్కులను బాంకునుంచి డబ్బును తీసుకోడానికి, ఇతరులకు డబ్బును చెల్లించడానికి ఉపయోగించడం జరుగుతుంది. చెక్కులో ఉదహరించిన మొత్తాన్ని, చెక్కులో పేరు రాసిన వ్యక్తికి కాని, అతడు నిర్దేశించిన వ్యక్తికి కాని, లేదా చెక్కును ఎవరు దాఖలు చేస్తే వానికి చెల్లించమని బాంకుకు ఖాతాదారు జారీచేసిన బేషరతు ఉత్తర్వును చెక్కుగా వ్యవహరించడం మనుతుంది.

చెక్కు రాసేటప్పుడు తేదీని, ఎవరికి చెల్లింపు చేయాలో ఆ పార్టీ పేరును, చెల్లించవలసిన మొత్తాన్ని అంకెలలోను, అక్షరాలలోను రాసేటప్పుడు జాగ్రత్త వహించాలి. ఖాతాదారు చెక్కుపై సంతకం చేయాలి. ఆ సంతకం బాంకులో ఉన్న సమూనా సంతకంలాగా ఉండాలి.

చెక్కు, ఆర్డర్ చెక్కు (ఉదాహరణ : రమేష్‌కు లేదా అతని అనుమతి పొందిన వారికి చెల్లించాలి) కాని, బేరర్ చెక్కు (ఉదాహరణ : రమేష్‌కు లేదా ఈ పత్రం తెచ్చిన వారికి చెల్లించాలి) కాని అయి ఉండవచ్చు. గ్రహీత పేరు వ్రాయని ఆర్డర్ అని రాసినట్లయితే, అట్లాంటి ఆర్డర్ చెక్కు చెల్లింపుకు దాఖలైనప్పుడు దాఖలు చేసిన వ్యక్తి గ్రహీత లేదా అతని అనుమతి పొందిన వ్యక్తి అని నిరూపణ జరిగిన తరవాత మాత్రమే బాంకర్ చెల్లింపు చేస్తాడు బేరర్ చెక్కు విషయంలో పైన వివరించినట్లు వాటి నిరూపణ అవసరం లేకుండానే పత్రం తెచ్చిన వ్యక్తికి చెల్లింపు చేయడం జరుగుతుంది. ఆర్డర్ బేరర్ చెక్కులు రెండింటినీ కూడా దాఖలు చేసి బాంక్ కౌంటర్ నుంచి డబ్బు తీసుకోవచ్చు.

BRAOU

చెక్కు‌ను క్రాస్ చేయడం

సాధారణంగా చెక్కు ఎడమవైపు పైభాగంలో రెండు సమాంతర రేఖలను గీయడం ద్వారా చెక్కును క్రాస్ చేస్తారు. అట్లాంటి చెక్కును క్రాస్ చేసిన చెక్కు అంటారు. క్రాస్ చేసిన చెక్కును దాఖలు చేసి కౌంటర్ ద్వారా చెక్కుమొత్తాన్ని తీసుకోడానికి వీలులేదు అందువల్ల చేసిన చెల్లింపుకు భద్రత పెరుగుతుంది. క్రాస్ చేసిన చెక్కును వసూలు కోసం బాంకులో జమచేయాలి. అప్పుడు బాంకు, ఇంకొక బాంకు నుంచి మొత్తాన్ని వసూలు చేస్తుంది.

క్రాసింగ్, సాధారణ క్రాసింగ్ కావచ్చు లేదా ప్రత్యేక క్రాసింగ్ కావచ్చు "చెక్కుపై రెండు సమాంతర రేఖలు గీసి "అండ్ కంపెనీ" "బదలాయింపు చేయకూడదు" "గ్రహీత ఖాతాకు మాత్రమే" అనే కురీపలు రాసి కాని, రాయకుండా కాని చెక్కును రాసినట్లయితే (a,b,c,d లలో కింద చూపినట్లు) దాన్ని సాధారణ క్రాసింగ్ అంటారు. ప్రత్యేక క్రాసింగ్ విషయంలో (e లో చూపినట్లు) ఒక బాంకు పేరును కూడా రాయడం జరుగుతుంది.

(a)

(b) అండ్ కంపెనీ

(c) బదలాయింపు చేయగూడదు

(d) గ్రహీత ఖాతాకు మాత్రమే

(e) ఆంధ్రా బాంకు
కోఠీ, హైదరాబాద్

BRAOU

సాధారణ క్రాసింగ్ విషయంలో చెక్కును చెల్లింపుకు సమర్పించిన ఏ బాంకు కైనా చెల్లింపు చేయవచ్చు. ప్రత్యేక క్రాసింగ్ విషయంలో చెక్కు మొత్తాన్ని క్రాసింగ్‌తో సూచించిన బాంకుకు మాత్రమే ఖాతాదారుకు బాంకరు చెల్లింపు చేయాలి. అంటే ప్రత్యేకంగా క్రాస్ చేసిన చెక్కును. క్రాసింగ్‌లో ఉదహరించిన బాంకుకు మాత్రమే చెక్కును చెల్లింపుకు సమర్పించాలి.

చెక్కు‌ల ఎండార్స్‌మెంట్

చెక్కు అన్యాక్రాంత యోగ్యపత్రం. దీన్ని ఇతరులకు ఎండార్స్ చేయడంద్వారా బదిలీ చేయవచ్చు. ఇతరులకుబదలీ చేసే ఉద్దేశంతో చెక్కు వెనక బాగాన సంతకం చేయడాన్ని ఎండార్స్‌మెంట్ అంటారు. ఎండార్స్ చేసే వ్యక్తిని ఎండార్సర్ అని, ఎవరికైతే ఎండార్స్ చేశారో ఆతనిని ఎండర్సీ అని అంటారు.

చెక్కును చెల్లింపు కోసం దాఖలు చేసినప్పుడు బాంకరు డబ్బుచెల్లిస్తే ఆ చెక్కును ఆదరించడం జరిగిందని అంటారు. అట్లాగాక, బాంకరు డబ్బు చెల్లించడానికి నిరాకరించినట్లయితే ఆ చెక్కును అనాదరించడం జరిగిందని అంటారు. చెక్కును దాని మీదున్న తేదీకంటె ముందుగా చెల్లింపుకు దాఖలు చేసినా, చెక్కు మొత్తానికి సంబంధించి అంకెలలో రాసిన దానికి పదాలతో రాసిన దానికి తేడా ఉన్నా, తదితర కారణాం వల్ల బాంకు అనాదరించ వచ్చు. ఖాతాదారు మరణించడం, దివాళా తీయడం చెల్లింపు నిలుపు చేయమని న్యాయస్థానం ఆదేశించడం వంటి ప్రత్యేక పరిస్థితుల్లో కూడా బాంకరు చెల్లింపును నిరాకరించవచ్చు.

6.3 బాంకింగ్ వ్యవహారాలను రికార్డు చేయడం

వ్యాపార పుస్తకాల్లో బాంకింగ్ వ్యవహారాలను రికార్డు చేయడానికి కింది చిట్టా పద్దులు అవసరమవుతాయి.

1. బాంకు ఖాతాలో నగదు డిపాజిట్ చేసినప్పుడు :
   బాంకు ఖాతా Dr
   To నగదు ఖాతా
2. ఏదైనా పార్టీ వద్ద నుంచి వచ్చిన చెక్కును వసూలు చేయడం కోసం బాంకులో వేసినప్పుడు:
   బాంకు ఖాతా Dr
   To పార్టీ ఖాతా
3. మన ఖాతాదారెవరైనా ఇవ్వవలసిన మొత్తాన్ని నేరుగా బాంకులో వేస్తే
   బాంకు ఖాతా Dr
   To ఖాతా దారు ఖాతా
4. ఆఫీసు ఉపయోగం కోసం బాంకునుంచి డబ్బు తీసినప్పుడు :
   నగదు ఖాతా Dr
   To బాంకు ఖాతా
5. యజమాని సొంత ఉపయోగం కోసం బాంకునుంచి డబ్బు తీస్తే :
   సొంత వాడకాల ఖాతా Dr
   To బాంకు ఖాతా
6. మన మెవరైనా పార్టీకి చెక్కును జారీ చేసినప్పుడు :
   పార్టీ ఖాతా Dr
   To బాంకు ఖాతా
7. ఖర్చుల కోసం చెక్కును జారీ చేసినప్పుడు :
   సంబంధిత ఖర్చుల ఖాతా Dr
   To బాంకు ఖాతా
8. స్థాయీ ఉత్తర్వుల ప్రకారం బాంకరు వడ్డీ లాభాంశాన్ని (Dividend) వసూలు చేసినప్పుడు :
   బాంకు ఖాతా Dr
   To వడ్డీ ఖాతా / డివిడెండ్ ఖాతా
9. స్థాయీ ఉత్తర్వుల ప్రకారం బాంకరు చెల్లింపులు చేస్తే (ఉదా: బీమా ప్రీమియమ్)
   సంబంధిత ఖర్చు ఖాతా Dr
   To బాంకు ఖాతా

BRAOU

		వారికి ఇచ్చిన డిస్కౌంట్ ----------	25
"	15	ఖాతాకింద రాజేష్‌కు చెల్లించింది ----------	380
		అతను అమమతించిన డిస్కౌంట్ ----------	20
"	18.	ఖాతాకింద మిస్టర్ గ్రే నుంచి వసూలైన చెక్కు ----------	250
"	20.	బాంబ్ గారి బాకీ పూర్తి పరిష్కారంగా చెల్లించింది ----------	555
		అతను ఇచ్చిన డిస్కౌంట్ ----------	45
"	22.	Mr. వేల్స్ నుంచి బాకీ పరిష్కారంగా వచ్చింది. ----------	260
		అతనికిచ్చిన డిస్కౌంట్ ----------	25
"	25.	దాస్ గుప్తాకు పంపిన మొత్తం ----------	435
		అతనికిచ్చిన డిస్కౌంట్ ----------	40
"	28	విద్యుత్ ఖర్చుల చెల్లింపు ----------	200
"	30	ఆఫీస్ అద్దె చెల్లింపు ----------	350
"	30.	జీతాలు చెల్లింపు ----------	650

(జవాబు : బాంకులో ఉన్న నగదు రూ. 17,140,
డిస్కౌంట్ - Dr. రూ.50, Cr. - రూ. 105)

చిల్లర నగదు పుస్తకం

10 కింది వివరాల నుంచి విశ్లేషణాత్మక చిల్లర నగదు పుస్తకాన్నితయారు చేయండి.

1989

మే	1.	చిల్లర నగదు బయానాగా రూ. 100 వచ్చింది	
"	1.	చెల్లించిన బస్ ఛార్జీ ----------	1-00
"	2.	చెల్లించిన బండి కూలీ ----------	3-50
"	3	పోస్టేజి, టెలిగ్రాములు ----------	8-00
"	3	రిక్షా ఖర్చులు ----------	3-00
"	3	స్టేషనరీ ----------	5-50
"	3	శీతల పానీయాలు ----------	5-00
"	4	కూలీ పనివారి వేతనాలు ----------	9-00
		తపాల బిళ్ళలు, టెలిగ్రాములు ----------	6-60
"	5	పేషనరీ ----------	3-40
		ఆటో ఖర్చులు ----------	7-50
"	6	వర్నీచర్ మరమ్మత్తు ఖర్చులు ----------	15-00
		బస్ ఛార్జీ ----------	1-50
		బండి కూలీ ----------	3-50

(జవాబు : చిన్న క్యాష్ వద్ద ఉన్న నగదు రూ. 27-50)

11 బయానా ఛార్జీ పద్ధతి ప్రకారమున్న నగదు పుస్తకంలో కింది అంశాలను రాయండి. వారాంతపు బయానా కావలసిన మొత్తాన్ని చూపండి. రవాణా, పోస్టేజీ, స్టేషనరీ, వివిధాలు, ఆవర్జా ఖాతాలకు విశ్లేషణ వరుసలు ఏర్పరచండి

BRAOU

1989

జూన్	1	ప్రధాన ఖాతాలు వద్దనుంచి బయానాగా వచ్చిన చెక్కు రూ.100
"	1	బస్ చార్జీలకు రూ8, తపాలా బిళ్ళలకు రూ 4-50 చెల్లించాడు
"	1	సొంత వాడకానికి గాను యజమానికి ఇచ్చింది రూ 10
"	3	ఆఫీస్ ఖర్చులకు గాను చెల్లించింది - టీలు రూ. 4-50, పోస్టల్ కవర్లకు రూ 6-50 స్క్రైన్ దారం రూ 1-20
"	4	ఆటో చార్జీలకు రూ 12.50 బిగురు సీసాకు రూ 3-30 చెల్లింపు
"	5	రామావతారంకు ఖాతా కింద చెల్లించింది రూ 18.50 ఉడ్పీ పనివానికి చెల్లించింది రూ 2.50
"	6	తాళం కప్పు కొనుగోలు రూ 15, పెన్సిళ్ళ కొనుగోలు రూ 2.40

(జవాబు : చేతిలో ఉన్న నగదు నిల్వ రూ 11.10, వచ్చేవారానికి బయానాగా జారీ చేయవలసిన చెక్కు రూ 88.90)

12. 1989 జూలై నెలకు బయానా భర్తీ పద్ధతి మీద విశ్లేషణాత్మక చిల్లర నగదు పుస్తకాన్ని తయారు చేయండి

1989			రూ. పై.
జూలై	1	చేతిలో ఉన్న నగదు నిల్వ ----------	4.20
"	1	చిల్లర ఖర్చుల చెల్లింపుకు గాను ప్రధాన ఖాతాల వద్ద నుంచి వచ్చిన చెక్కు	195.80
"	2	లెటర్ హెడ్‌ల ముద్రణ ఖర్చులు ----------	12.50
"	2	పెన్సిల్లు, గుండుసూదులు, జెమ్ క్లిప్పులు, రీఫిల్స్, లిఫాఫాలు ---	22.70
"	4	తపాలా బిళ్ళల కొనుగోలు ----------	4.30
"	5	ఎలక్ట్రీషియన్‌కు మరమ్మత్తులకు గాను చెల్లించింది ----------	6.00
"	6	నష్లయ్ దార్లకు పంపిన టెలిగ్రామ్ ఖర్చులు ----------	18.50
"	8	ఆఫీసును శుభ్రం చేయడానికయిన ఖర్చులు ----------	3.50
"	9	టెలిఫోను ఖర్చులు ----------	3.00
"	12	ఖాతా కింద మిత్రాకు చెల్లించింది ----------	17.00
"	14	పరుకుం రవాణాకు చెల్లించింది ----------	7.50
"	17	ఖాతాదారులకు ఆతిథ్యం ----------	4.30
"	19	చెల్లించిన బండి కూలీ ----------	5.50
"	21	పోస్టేజి ఖర్చులు ----------	6.30
"	24	చప్రాసీలకు టిప్స్ ----------	5.00
"	26	కుర్చీలకు మరమ్మత్తులు ----------	8.00
"	28	స్టేషనరీ కొనుగోలు ----------	7.50
"	29	ఖాతా కింద రమేష్‌కు చెల్లించింది ----------	15.00
"	30	ఖాతాదార్ల ఆతిథ్యపు ఖర్చులు	6.60
"	30	టెలిఫోను ఖర్చులు	4.50

(జవాబు : చేతిలో ఉన్న నగదు రూ. 42.30)

BRAOU

6.10 పదకోశం

1. ఎదురు పద్దు : ఒక వ్యవహారానికి సంబంధించిన డెబిట్, క్రెడిట్ రెండు అంశాలను కూడా నగదు పుస్తకంలోనే రికార్డు చేసినట్లయితే, అట్లాంటి పద్దును 'ఎదురు పద్దు' అంటారు.

2. చెక్కు : పత్రంలో రాసిన వ్యక్తికి గాని లేదా అతని అనుమతి పొందిన వారికి గాని లేదా పత్రం తెచ్చిన వ్యక్తికి గాని దానిలో రాసిన మొత్తాన్ని చెల్లించ వలసిందిగా తన బాంకుకు ఖాతాదారు లిఖిత పూర్వకంగా ఇచ్చే బేషరతు ఉత్తర్వు పత్రమే చెక్కు.

3. క్రాసింగ్ : చెక్కు ఎడమ వైపున ఒక మూలన రెండు సమాంతర రేఖలను ఏబిచాలుగా గీయడాన్ని క్రాసింగ్ అంటారు. ఆ రెండు గీతల మధ్యన అండ్ కంపెనీ అని రాయమూ వచ్చు, రాయకపోమూ వచ్చు.

4. అనాదరణ : చెక్కు, హుండీ వంటి పత్రానికి చెల్లింపు నిరాకరించడం

5. ఎండార్స్‌మెంట్ : వేరొకరికి బదలాయించే ఉద్దేశంతో హుండీ లేదా చెక్కు వెనక భాగాన సంతకం చేయడాన్ని ఎండార్స్‌మెంట్ అంటారు.

6. పాస్‌బుక్ : ఇది బాంకు తన ఖాతాదారుకు ఇచ్చే పుస్తకం. ఇది బాంకు ఆపర్జాలో ఉన్న ఖాతాదారు ఖాతాకు నకలు ప్రతి.

7. నగదు పుస్తకం : ఇది సహాయక పుస్తకాలలో ఒకటి. ఇందులో నగదు వసూళ్ళను, చెల్లింపులను రాస్తారు.

రచన, అనువాదం : ఆచార్య డి. ఓబుల్ రెడ్డి.

BRAOU

భాగం – 7: బాంకు నిల్వల సమన్వయ పట్టీ – I

విషయక్రమం

7.0 ఉద్దేశాలు
7.1 పరిచయం
7.2 బాంకు నిల్వల సమన్వయ పట్టీ ఆవశ్యకత
7.3 వ్యత్యాసానికి గల కారణాలను తెలుసుకోడానికి అవలంబించ వలసిన విధానం
7.4 బాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారు చేసే విధానం
7.5 సారాంశం
7.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు
7.7 మాదిరి పరిక్షా ప్రశ్నలు
7.8 పదకోశం

7.0 ఉద్దేశాలు

ఈ భాగంలో 1) బాంకు నిల్వల సమన్వయ పట్టీ ఆవశ్యకత, 2) నగదు పుస్తకం, పాస్‌బుక్‌ల మధ్య వ్యత్యాసానికి గల కారణాలను, 3) బాంకు నిల్వల సమన్వ పట్టీని తయారు చేయడం గురించి మీరు తెలుసుకొంటారు.
ఈ భాగం చదివిన తరవాత మీరు:

- నగదుపుస్తకం, పాస్ బుక్‌ల మధ్య వ్యత్యాసానికి గల కారణాలను తెలుసుకోడానికి అవలంబించవలసిన విధానాన్ని తెలుసుకొంటారు.
- బాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారు చేయగలుగుతారు.

7.1 పరిచయం

కిందటి భాగంలో, వ్యాపార సంస్థలకు సాధారణంగా బాంకు ఖాతాలు ఉంటాయని, అందువల్ల వాటికి బాంకరుచే ఇచ్చిన పాస్‌బుక్ గాని లేదా బాంకు వివేదిక గాని ఉంటుందని నేర్చుకొన్నారు. నగదు పుస్తకంలోని బాంకు వరసలలో వివిధ రకాల వ్యవహారాలను రాసే విధానాన్ని కూడా మీరు గమనించారు. ఈ భాగం, తరవాత భాగాలలో బాంకు నిల్వల సమన్వయ పట్టీ గురించి చర్చించడ మైంది.

వాస్తవానికి నగదు పుస్తకం, పాస్ పుస్తకం రెండు సమాన మొత్తాన్ని తమ నిల్వలుగా చూపాలి, కాని సాధారణంగా ఈ రెండు పుస్తకాలు వేరు వేరు మొత్తాలను తమ నిల్వలుగా చూపుతాయి. ఇట్లా రెండు పుస్తకాల నిల్వలలో వ్యత్యాసం ఏర్పడటానికి -పద్దుల మొత్తాలను తప్పుగా రికార్డు చేయడం కారణం కావచ్చు లేదా రెండు పుస్తకాలలోను ఒకే సమయంలో వ్యవహారాలను రాయకపోవడం (కాలవ్యవధి) కారణం కావచ్చు. ఈ రెండు పుస్తకాలు చూపుతున్న వేరువేరు నిల్వలను సమన్వయ పరచడానికి గాను తయారు చేసే పట్టీనే బాంకు నిల్వల సమన్వయ పట్టీ అంటారు.

7.2 బాంకు నిల్వల సమన్వయ పట్టీ ఆవశ్యకత

నగదు పుస్తకం (బాంకు వరసలు, అంటే బాంకు ఖాతా) సాధారణంగా డెబిట్ నిల్వను చూపిస్తుంది. ఈ డెబిట్ నిల్వ, బాంకులో జమచేసిన మొత్తాన్ని చూపిస్తుంది. ఖాతాదారులతో జరిగిన వివిధ వ్యవహారాలను బాంకరు కూడా, తన దృష్ట్యా, తన ఆవర్జాలో రాసుకొంటాడు. పాస్‌బుక్ (బాంకరు ఆవర్జాలో ఉన్న ఖాతాదారుల ఖాతాకు నకలు ప్రతి) సాధారణంగా క్రెడిట్ నిల్వ చూపిస్తుంది. ఈ క్రెడిట్ నిల్వ ఖాతాదారుకు చెందిన మొత్తం బాంకు స్వాధీనంలో ఉండటాన్ని సూచిస్తుంది. నగదు పుస్తకంలో సాధారణంగా కనబడే డెబిట్ నిల్వకు, పాస్‌బుక్‌లో సాధారణంగా

BRAOU

క్రెడిట్ విల్వ కనబడుతూ ఉండటానికి కారణం వ్యవహారాలను ఇరువక్షాల వారు, వ్యాపారస్తుడు, బాంకరు, వారి వారి దృష్ట్యా వ్యవహారాలను రాసుకోవడమే. వాస్తవానికి ఈ రెండు పుస్తకాలు సమాన మొత్తాన్ని తమ నిల్వలుగా చూపాలి కాని సాధారణంగా ఈ రెండు పుస్తకాలు వేరు వేరు మొత్తాలను తమ నిల్వలుగా చూపుతుంటాయి. ఇట్లా నిల్వలలో వ్యత్యాసం ఏర్పడటానికి ముఖ్యమైన కారణం ఏమంటే వ్యవహారాలను వ్యాపారస్తుడు లేదా బాంకరులలో ఎవరో ఒకరు తమ పుస్తకాలలో ముందుగా రాసుకోగా ఆ తరవాత మాత్రమే మీరొక వ్యక్తి రాసుకోడం జరుగుతుంది. రెండు పుస్తకాలలోను ఒకే సమయంలో వ్యవహారాలు రాయకపోవడమే ఈ రెండు పుస్తకాలు వేరు వేరు మొత్తాలను నిల్వలుగా చూపటానికి గల ప్రముఖ కారణంగా గమనించాలి. ఈ రెండు పుస్తకాలలోను వ్యవహారం రాసుకోడంలో ఉన్న అంతరాన్ని కాల వ్యవధి (time lag) అంటారు. ఈ విషయాన్ని ఉదాహరణ పూర్వకంగా తెలుసుకొందాం. ఒక వ్యాపారస్తుడు తన ఖాతాదారుని నుంచి వచ్చిన చెక్కును వసూలునిమిత్తం బాంకులో డిపాజిట్ చేస్తాడని అనుకొందాం. బాంకరుకు పంపడానికి ముందు ఈ వ్యవహారాన్ని అతను తన నగదు పుస్తకంలో రాయడంవల్ల నగదు పుస్తకంలోని నిల్వ తక్షణమే పెరుగుతుంది. కాని బాంకరుకు ఈ చెక్కును వసూలు చేయడానికి సాధారణంగా మూడు, నాలుగు రోజుల వ్యవధి పట్టవచ్చు. చెక్కు మొత్తాన్ని వసూలు చేసుకొన్న తరవాతనే బాంకరు తన ఆవర్జాలో ఖాతాదారుని ఖాతాకు క్రెడిట్ చేస్తాడు. ఇట్లా ఒక వ్యవహారాన్ని వ్యాపారస్తుడు, బాంకరు రాసుకోడంలో ఉన్న కాలవ్యవధిని మీరు గమనించి ఉంటారు. ఈ రెండు పుస్తకాలలోను ఆ వ్యవహారాన్ని రాయడానికి ఉన్న మధ్యకాలంలో ఈ పుస్తకాలలోని నిల్వలను సరిపోల్చినట్లయితే అవి వేరు వేరు నిల్వలను చూపుతూ ఉంటాయి. ఎందుకంటే ఈ వ్యవహారాన్ని గాసిన నగదు పుస్తకం ఎక్కువ మొత్తాన్ని చూపుతుండగా పాస్‌బుక్‌లో ఈ వ్యవహారాన్ని ఇంకా రాయనందువల్ల పాస్‌బుక్ తక్కువ మొత్తాన్ని నిల్వగా చూపుతుంటుంది. రెండు పుస్తకాలలోను ఒక వ్యవహారాన్ని రాసి ఉన్నట్లయితే ఆ రెండు పుస్తకాలు చూపుతున్న నిల్వలలో ఏ వ్యత్యాసం ఉండదు. రెండు పుస్తకాలలోను ఒకే సమయంలో వ్యవహారాన్ని రాయకపోవడమే ఈ రెండు పుస్తకాలు వేరు వేరు నిల్వలను చూపడానికి కారణమని గ్రహించాలి. ఎప్పుడయితే ఈ రెండు పుస్తకాలు వేరు వేరు నిల్వలను చూపిస్తాయో, అప్పుడు ఈ వేరు వేరు నిల్వలను సమన్వయ పరచవలసి ఉంటుంది. వ్యాపారస్తుడు నిర్ణీతకాలవ్యవధులలో, సాధారణంగా నెలకొకసారి తన నగదు పుస్తకాన్ని పాస్ బుక్‌తో సరిపోల్చి ఆ తేదీన ఆ రెండు పుస్తకాలలో ఏదో ఒక పుస్తకంలో మాత్రమే రాసి ఉన్న వ్యవహారాలను, వ్యత్యాసానికి కారణాలుగా గుర్తించి వాటి పట్టిక నొకదాన్ని తయారు చేస్తాడు. ఒక్కొక్క సారి వ్యత్యాసానికి కారణాలుగా తాను గాని, బాంకరు గాని చేసిన తప్పులు కూడా కనిపించవచ్చు. వ్యత్యాసానికి కారణమైన అంశాలన్నిటినీ వ్యాపారస్తుడు రాసుకొన్న తరవాత ఈ రెండు పుస్తకాలు చూపిస్తున్న వేరువేరు నిల్వలను సమన్వయ పరచడానికి తయారుచేసే నివేదికను "బాంకు నిల్వల సమన్వయపట్టి" అంటారు. ఈ నివేదికను తయారు చేయడం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనం ఏమంటే బాంకరు ఇంకా రాయని వ్యవహారాలను గమనించి వాటి విషయమై బాంకరుతో సంప్రదింపులు జరపవచ్చు. ఇంకా నగదు పుస్తకంలో గాని లేదా పాస్‌బుక్‌లో గాని ఉన్న తప్పులను కనుగొని సరిదిద్దడానికి అవకాశముంటుంది.

7.3. వత్యాసానికి గల కారణాలను తెలుసుకోడానికి అవలంబించవలసిన విధానం

నిర్ణీత కాల వ్యవధులలో, వ్యాపారస్తుడు తన నగదు పుస్తకంలో ఉన్న పద్దులను, పాస్ బుక్‌లో ఉన్న పద్దులతో సరిపోల్చి వ్యత్యాసానికి గల కారణాలను తెలుసుకొంటాడు. వ్యాపారస్తునికి బాంకరు సాధారణంగా ఋణగ్రస్తుడనీ, అట్లానే బాంకరుకు వ్యాపారస్తుడు ఋణదాత అని జ్ఞప్తిలో ఉంచుకోడం మంచిది. నగదు పుస్తకంలో డెబిట్ వైపున రాసి ఉన్న వ్యవహారాలకు పాస్‌బుక్‌లో క్రెడిట్ వైపున లేదా జమ చేసిన మొత్తాల వరసలో సంబంధిత పద్దులు వుంటాయి. ఇదే విధంగా నగదు పుస్తకంలో క్రెడిట్ వైపున కనపడుతున్న వ్యవహారాలకు సంబంధిత పద్దులు పాస్‌బుక్ డెబిట్ వైపున లేదా తీసుకొన్న మొత్తాల వరసలో కనబడుతాయి. వ్యాపారస్తుడు తన నగదు పుస్తకాన్ని తీసుకొని ఆ పుస్తకంలో డెబిట్ వైపున ఉన్న అంశాలను తన పాస్‌బుక్‌లో క్రెడిట్ వైపున ఉన్న అంశాలతో సరిపోలుస్తాడు. అదేవిధంగా నగదు పుస్తకం క్రెడిట్ వైపున ఉన్న అంశాలను పాస్‌బుక్ డెబిట్ వైపున ఉన్న అంశాలతో సరిపోలుస్తారు. రెండు పుస్తకాలలోను కనబడుతున్న వ్యవహారాలను వీదో ఒక గుర్తు పెట్టడం ద్వారా గమనిస్తాడు. రెండు పుస్తకాలలోను కనబడుతున్న వ్యవహారాలయి నందు వల్ల ఈ వ్యవహారాలను వ్యత్యాసానికి కారణాలుగా

BRAOU

భావించడం జరుగుతుంది. అంటే ఒక పుస్తకంలో కనబడుతున్న అన్ని వ్యవహారాలు రెండో పుస్తకంలో కూడా కనబడుతున్నప్పుడు, ఆ వ్యవహారాలు వ్యత్యాసానికి కారణాలు కాజాలవు. అప్పుడు ఆ రెండు నిల్వలలోను వ్యత్యాసం ఉండటానికి వీలులేదు. గుర్తు పెడుతున్నప్పుడు, నగదు పుస్తకంలోని కొన్ని వ్యవహారాలకు, అట్లాగే పాస్‌బుక్‌లోని మరికొన్ని వ్యవహారాలకు గుర్తులు లేవని వ్యాపారస్తుడు గమనిస్తాడు. ఈ గుర్తులు లేకపోవడం వల్ల ఈ వ్యవహారాలకు సంబంధిత పద్దులు రెండో పుస్తకంలో లేవని ఈ కారణంగా రెండు నిల్వల అసమానతకు ఇవి కారణాలని తెలుస్తుంది. ఇప్పుడు ఇట్లాంటి వ్యవహారాలన్నీ ఒక పట్టికగా రాసుకొని బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయడానికి ప్రయత్నిస్తాడు.

ఈ రెండు పుస్తకాలలోను ఏదో ఒక పుస్తకంలో కనబడే వ్యవహారాలను, సౌకర్యం దృష్ట్యా కింద చూపిన విధంగా వర్గీకరించవచ్చు.

A) నగదు పుస్తకంలో కనపడుతున్నా పాస్‌బుక్‌లో సంబంధిత పద్దులు లేని వ్యవహారాలు.

B) పాస్‌బుక్‌లో కనపడుతున్నా నగదు పుస్తకంలో సంబంధిత పద్దులు లేని వ్యవహారాలు.

ఇప్పుడు ఈ వ్యవహారాల స్వభావాన్ని, అవి ఎందుకు నిల్వలను వేర్వేరుగా ఉండేలా చేస్తాయో గమనిద్దాం.

A) నగదు పుస్తకంలో కనబడుతున్నా, పాస్‌బుక్‌లో సంబంధిత పద్దులు లేని వ్యవహారాలు

వ్యవహారాలను, వ్యాపారస్తుడే ముందుగా రాసుకొనే సందర్భాలలో, నగదు పుస్తకం ప్రకారం ఉన్న నిల్వ తక్షణమే ప్రభావితమవుతుంది. ఈ వ్యవహారాలకు సంబంధిత పద్దులు పాస్‌బుక్‌లో, బాంకరు రంగంలోకి ప్రవేశించిన తరవాతనే రాసుకోవడం జరుగుతుందని ఇంతకుముందే వివరించడం జరిగింది. ఏదైనా ఒకరోజు ఈ రెండు పుస్తకాలను సరిపోల్చినప్పుడు, నగదు పుస్తకంలో కనపడుతున్నా, పాస్‌బుక్‌లో సంబంధిత పద్దులు లేని వ్యవహారాలు కొన్ని కనిపిస్తాయి. ఆ వ్యవహారాలను కింద పేర్కొన్న విధంగా వివరించవచ్చు.

1. వ్యాపారస్తుడు వసూలు కోసం బాంకులో చెక్కును డిపాజిట్ చేసినప్పటికీ, ఇంకా వసూలు కానివి.

(ఆ చెక్కులు ఇంకా వసూలు కానందువల్ల పాస్‌బుక్‌లో క్రెడిట్ చేయడం జరగలేదు)

వ్యాపారస్తుని ఖాతాదారులు తమ చెల్లింపులను సాధారణంగా చెక్కుల రూపంలో చేస్తారు వ్యాపారస్తుడు ఇట్లా వచ్చిన చెక్కులను, బాంకు ఖాతాకు డెబిట్ చేసి, ఆయా ఖాతాదారుల ఖాతాకు క్రెడిట్ రాసిన తరవాత, వసూలు నిమిత్తం ఆ చెక్కులను బాంకులో డిపాజిట్ చేస్తాడు. బాంకుకు ఇంకా చెక్కులు పంపకముందే బాంకు ఖాతాను డెబిట్ చేయడం వల్ల నగదు పుస్తకంలోని బాంకు నిల్వ తక్షణమే పెరుగుతుంది. కాని బాంకరు చెక్కులు డిపాజిట్ చేసిన వెంటనే వ్యాపారస్తుని ఖాతాకు క్రెడిట్ చేయకుండా ఆ చెక్కులు వాస్తవంగా వసూలయ్యేంతవరకూ నిరీక్షిస్తాడు అంటే పాస్‌బుక్‌లో తక్షణమే పద్దుపడనందువల్ల పాస్‌బుక్ ప్రకారం నిల్వ మార్పుకు లోను గాకుండా ఉంటుంది. ఈ విధంగా వసూలుకోసం పంపిన చెక్కులలో ఇంకా వసూలు కానందువల్ల క్రెడిట్ చేయని చెక్కులు ఈ రెండు పుస్తకాల నిల్వలకు మధ్యగల వ్యత్యాసానికి ఒక ముఖ్యమైన కారణంగా పరిణమిస్తాయి, ఎందుకంటే వీటి కారణంగా నగదు పుస్తకం ప్రకారం నిల్వ ఎక్కువ మొత్తాన్ని చూపుతుండగా పాస్‌బుక్ ప్రకారం నిల్వ అంతకుముందు ఉన్న స్థాయినే చూపుతుంటుంది.

2. నగదు పుస్తకంలో రాసినప్పటికీ వసూలు నిమిత్తం బాంకుకు పంపని చెక్కులు.

వ్యాపారస్తుడు తనకు వచ్చిన చెక్కులను, పైన చెప్పిన విధంగా నగదు పుస్తకంలో రాసిన తరవాత, ఒకొక్కసారి మరచిపోవడం వల్ల కాని, చెక్కులను మరేదైనా స్థలంలో పెట్టడం వల్ల కాని, వసూలు నిమిత్తం చెక్కులను బాంకుకు పంపకుండా ఉండిపోవచ్చు. బాంకుకు పంప లేదు కాబట్టి ఈ చెక్కులు వసూలు అయ్యే ప్రసక్తి ఉండదు, కాని నగదు పుస్తకంలో ఈ చెక్కులకు సంబంధించిన డెబిట్ రాసి ఉండటం వల్ల నగదు పుస్తకం నిల్వ తక్షణమే పెరగడం, పాస్‌బుక్ నిల్వ మారకుండా ఉండటం జరుగుతుంది.

3. వ్యాపారస్తుడు జారీ చేసినప్పటికీ ఆయా పార్టీలు బాంకులో చెల్లింపుకు ఇంకా దాఖలుకాని చెక్కులు.

వ్యాపారస్తుడు చెక్కులు జారీ చేసినప్పుడల్లా బాంకు ఖాతాకు క్రెడిట్ రాయడం వల్ల నగదు పుస్తకంలోని బాంకు నిల్వ తక్షణమే తగ్గుతుంది. కాని బాంకరు ఆ చెక్కులు చెల్లింపు నిమిత్తం తనకు దాఖలు చేసి చెల్లింపు జరిగిన

BRAOU

తరవాతనే ఈ వ్యవహారాలను లెక్క రాసుకొంటాడు. ఈ విధంగా జారీ చేసిన చెక్కులు నగదు పుస్తకం ప్రకారం ఉన్న నిల్వను తక్షణమే తగ్గించగా, పాస్‌బుక్ ప్రకారం ఉన్న నిల్వ పూర్వ స్థాయిలో అంటే నగదు పుస్తకం ప్రకారంకన్నా ఎక్కువ నిల్వను చూపిస్తూ ఉంటుంది.

4. జారీకై తయారు చేసి నగదు పుస్తకంలో రాసినప్పటికీ ఆయా సంబంధిత వ్యక్తులకు ఇంకా పంపని చెక్కులు.

జారీ నిమిత్తం ఉద్దేశించిన చెక్కులను నగదు పుస్తకంలో రాయడం వల్ల నగదు పుస్తకం నిల్వ తక్షణమే తగ్గుతుంది. కాని పాస్‌బుక్ నిల్వ పూర్వస్థాయిలో అంటే ఎక్కువ మొత్తాన్ని చూపుతూ ఉంటుంది.

5. నగదు పుస్తకంలో తప్పులు.

నగదు పుస్తకంలోని తప్పులకు కింద పేర్కొన్న వాటిని ఉదాహరణాలుగా పరిగణించవచ్చు. ఏదైనా ఒక వ్యవహారాన్ని ఒకటికన్నా ఎక్కువ సార్లు రాయడం, నగదు పుస్తకంలో రాయవలసిన వైపుకాక తప్పువైపున నమోదు చేయడం, రాయవలసిన బాంకు ఖాతాలో కాక మరో బాంకు ఖాతాలో రాయడం తప్పుగా నిల్వ తేల్చడం, ఒక్క పేజీ నుంచి మరేదైనా పేజీకి తప్పు మొత్తాన్ని తీసుకుపోవడం మొదలయినవి.

ఈ తప్పులు నగదు పుస్తకాన్ని మాత్రమే ప్రభావితం చేయడంవల్ల నగదు పుస్తకం నిల్వ మార్పుకు లోనుకాగా పాస్‌బుక్ నిల్వ ప్రభావితం కాకుండా ఉంటుంది.

6. వ్యాపారస్తుడు డిపాజిట్ చేసిన చెక్కులు అనాదరణకు గురి కావడం

వ్యాపారస్తుడు డిపాజిట్ చేసిన చెక్కుల మొత్తాలను అవి వాస్తవంగా వసూలయిన తరవాతనే బాంకరు క్రెడిట్ చేస్తాడని ఇంతకు ముందు చెప్పడం జరిగింది. ఒక్కొక్కసారి ఏదో ఒక కారణంచేత డిపాజిట్ చేసిన చెక్కులు అనాదరణకు గురికావడం వల్ల బాంకరు వాటిని అనాదరించిన విషయం తెలియబరుస్తూ వ్యాపారస్తునికి తెలియబరుస్తాడు. ఈ విధంగా అనాదరణకు గురయిన చెక్కులనీ పాస్‌బుక్‌లో రాయ నందువల్ల పాస్‌బుక్ నిల్వ ప్రభావితం గాదు. చెక్కుల అనాదరణ విషయం బాంకు ద్వారా తెలుసుకొన్న తరవాత, ఆ చెక్కుల వసూళ్ళను రద్దు చేయడానికి వ్యతిరిక్త పద్దును (reverse entry) వ్యాపారస్తుడు రాస్తాడు. కాని ఈ రెండు పుస్తకాల నిల్వలను సరిపోలిస్తున్న తేదీ నాటికి అనాదరణ సందర్భంగా రాయవలసిన రద్దు పద్దును (cancellation entry) ఇంకా రాయనట్లయితే నగదు పుస్తకం నిల్వ ఎక్కువ మొత్తాన్ని చూపిస్తూనే ఉంటుంది.

B. పాస్‌బుక్‌లో కనబడుతున్నప్పటికీ నగదు పుస్తకంలో సంబంధిత పద్దులు లేని వ్యవహారాలు

బాంకు చార్జీలు, బాంకు అనుమతించిన వడ్డీలాంటి వ్యవహారాలను బాంకరు మొదట రాస్తాడు. వీటికి సంబంధించిన వివరాలు వ్యాపారస్తునికి పాస్‌బుక్‌ని పరిశీలించినప్పుడు గానీ, లేదా ఆ వివరాలు బాంకరు విడిగా పంపినప్పుడు గాని తెలుస్తాయి. ఒక్కొక్కసారి వ్యాపారస్తుడు బాంకరుకు తన తరపున కొన్ని చెల్లింపులు చేయమని గాని లేదా కొన్ని వసూళ్ళు చేసి పెట్టమని గాని బాంకరుకు స్థాయీ ఉత్తర్వులను (standing instructions) జారీ చేయవచ్చు. స్థాయీ ఉత్తర్వులను అమలుపరచిన బాంకరు, పాస్‌బుక్‌లో వ్యవహారాలను మొదట రాయడం జరుగుతుంది. ఆ తర్వాతనే వ్యాపారస్తుడు వీటి గురించి తెలుసుకొంటాడు. ఈ విధంగా కొన్ని రకాల వ్యవహారాలను పాస్‌బుక్‌లో మొదట రాసి, సమన్వయతేదీ నాటికి వాటి సంబంధిత పద్దులు నగదు పుస్తకంలో రాయక పోవచ్చు. ఇలాంటి వ్యవహారాల వివరణ కింద ఇవ్వడమైంది.

1. బాంకు అనుమతించిన వడ్డీ ఏదైనా ఉన్నట్లయితే.

బాంకరు ఏదైనా వడ్డీని అనుమతించినట్లయితే, ఆ మొత్తాన్ని వ్యాపారస్తుని ఖాతాకు క్రెడిట్ చేయడం వల్ల పాస్‌బుక్ ప్రకారం నిల్వ పెరుగుతుంది కాని ఈ వివరం తెలిసిన తరవాతనే వ్యాపారస్తుడు నగదు పుస్తకంలో రాసుకొంటాడు. కాబట్టి నగదు పుస్తకం ప్రకారం ఉన్న నిల్వ తక్కువ మొత్తాన్ని చూపుతుంటుంది.

2. బాంకు వసూలు చేసిన మొత్తాలు.

వ్యాపారస్తుడు తనకు రావలసిన వడ్డీ, లాభాంశాలను వసూలు చేసి పెట్టమని బాంకరును ఆదేశిస్తాడు. బాంకరు అట్లాంటి మొత్తాలను స్థాయీ ఉత్తర్వుల ననుసరించి వసూలు చేసి వ్యాపారస్తుని ఖాతాకు క్రెడిట్ చేస్తాడు. ఈ

BRAOU

క్రెడిట్ల వల్ల పాస్‌బుక్ నిల్వ తక్షణమే పెరగ్గా, ఈ వ్యవహారం నగదు పుస్తకంలో ఇంకా రాయనందువల్ల నగదు పుస్తకం నిల్వ మార్పు చెందకుండా పాత నిల్వనే చూపిస్తూ ఉంటుంది.

3. వ్యాపారస్తుని ఖాతాదార్లు నేరుగా బాంకు ఖాతాలో జమచేసిన మొత్తాలు.

వ్యాపారస్తుని ఖాతాదార్లు ఒక్కొక్కసారి తాము వ్యాపారస్తుని బాంకు ఖాతాకు నేరుగా చెల్లిస్తారు. ఇట్లా నేరుగా వచ్చిన మొత్తాలు పాస్‌బుక్ నిల్వను తక్షణమే పెంచగా, వ్యాపారస్తునికి నేరుగా జరిగిన చెల్లింపులు ఇంకా తెలియనందువల్ల, నగదు పుస్తకం నిల్వ ప్రభావితం కాకుండా ఉంటుంది.

4. బాంకు ఖర్చులు.

బాంకరు తాను వ్యాపారస్తునికి చేసిన సేవలకుగాను కొంత మొత్తాన్ని బాంకు ఖర్చులుగా వ్యాపారస్తుని ఖాతాకు డెబిట్ రాస్తాడు. ఈ డెబిట్ల వల్ల పాస్‌బుక్ నిల్వ తగ్గిపోగా ఈ వివరాలు నగదు పుస్తకంలో రాయనందువల్ల నగదు పుస్తకం నిలువ మార్పు చెందకుండా ఉంటుంది.

5. ఓవర్ డ్రాఫ్ట్‌పై వడ్డీ

వ్యాపారస్తునికి ఒక్కొక్క సారి తన బాంకు ఖాతాలో ఉన్న మొత్తం కన్నా ఎక్కువ మొత్తం అవసరం కావచ్చు. బాంకు వారి అనుమతి ముందుగానే పొందినట్లయితే ఖాతాలో నిల్వ ఉన్న మొత్తం కన్నా ఎక్కువ మొత్తాన్ని బాంకు నుంచి తీసుకోడానికి అనుమతించడం జరుగుతుంది. ఇట్లా ఎక్కువ మొత్తాన్ని తీసుకొనే సౌకర్యాన్ని ఓవర్ డ్రాఫ్ట్ అని వ్యవహరిస్తారు. ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోడమంటే బాంకు వారికి చెందిన మొత్తాలను వ్యాపారస్తుడు ఋణంగా తీసుకొన్నట్లు భావించాలి. ఓవర్ డ్రాఫ్ట్ మొత్తంపై బాంకరు విధించిన వడ్డీని పాస్‌బుక్‌లో రాసిన వెంటనే పాస్‌బుక్ నిల్వ ప్రభావితమవుతుంది. ఈ కారణంగా ఇది వ్యత్యాసానికి కారణమవుతుంది.

6. బాంకు నేరుగా చెల్లించిన మొత్తాలు.

వ్యాపారస్తుడు తన తరపున నేరుగా కొన్ని మొత్తాలను చెల్లించమని బాంకరుకు స్థాయీ ఉత్తర్వులను జారీ చేస్తాడు. ఉదా: అద్దె, బీమా ప్రీమియమ్, చందాలు, మొదలయినవి. బాంకరు స్థాయీ ఉత్తర్వులను అనుసరించి నేరుగా చెల్లింపులు జరిపినప్పుడు వ్యాపారస్తుని ఖాతాను డెబిట్ చేయడంవల్ల పాస్‌బుక్ ప్రకారం ఉన్న నిల్వ తక్షణమే తగ్గుతుంది. ఈ సమాచారం అందిన తరవాతనే వ్యాపారస్తుడు తాను లెక్కలు రాసుకొంటాడు. ఇట్లా లెక్కలు రాయక పూర్వం నగదు పుస్తకం ప్రకారం నిల్వ మార్పుకు లోనుగాకుండా ఉంటుంది.

7. నగదు పుస్తకంలో రాయకుండానే జారీ చేసిన చెక్కులు.

వ్యాపారస్తుడు ఒక్కొక్కసారి చెక్కులు జారీ చేసినప్పటికీ, తొందర వల్లగాని, లేదా మరచిపోవడం వల్లగాని నగదు పుస్తకంలో రాసి ఉండకపోవచ్చు నగదు పుస్తకంలో ఈ వ్యవహారం రాయనందువల్ల నగదు పుస్తకం నిల్వ మార్పుకు లోనుగాకుండా ఉంటుంది. అయినప్పటికి ఆ చెక్కులను చెల్లింపుకు దాఖలు చేసినప్పుడు బాంకు వారు చెల్లించినప్పుడు పాస్‌బుక్ నిల్వ తక్కువ మొత్తాన్ని చూపుతుంది.

8. పాస్‌బుక్‌లో తప్పులు

బాంకరు పొరపాటు వల్ల వ్యాపారస్తుని ఖాతాలో రాయవలసిన కొన్ని వ్యవహారాలను రాయటం మరచిపోవచ్చు లేదా ఇతర ఖాతాదారులకు సంబంధించిన వ్యవహారాలను పొరపాటున ఈ వ్యాపారస్తుని ఖాతాలో రాయడం జరగవచ్చు. లేదా వ్యాపారస్తుడికి రెండు లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో అదే బాంకులో ఖాతాలు ఉండవచ్చు. అట్లాంటప్పుడు ఆ ఖాతాలను ఖాతా నం.1, ఖాతా నం.2, అని వ్యవహరించ వచ్చు. ఇట్లాంటి సందర్భాలలో బాంకరు పొరపాటున, ఒక ఖాతాకు చెందిన వ్యవహారాలను మరొక ఖాతాలో రాయవచ్చు. బాంకరు చేసిన ఇలాంటి తప్పుల వల్ల పాస్‌బుక్ నిల్వ తక్షణమే ప్రభావితంకాగా, నగదు పుస్తకం నిల్వ పై ఏ ప్రభావం ఉండదు.

ఒక వ్యాపారస్తుని నగదు పుస్తకం (బాంకు వరసలు మాత్రమే), పాస్‌బుక్ వ్యత్యాసానికి గల కారణాలను తెలుసుకొనే పద్ధతిని ఉదాహరణ పూర్వకంగా చూపడానికి కింద కొన్ని ఉదాహరణ లివ్వడమైంది

EPAOU

ఉదాహరణ 11

Dr. నగదు పుస్తకం (బాంకు వరసలు మాత్రం) Cr.

తేదీ	వివరాలు	మొత్తం	తేదీ	వివరాలు	మొత్తం
		రూ.			రూ.
1989			1989		
జన. 1	To నగదు	10,000 √	జన. 2	By అద్దె (రవికి జారీ	
" 3	To నరేష్	600 √		చేసిన చెక్కు) ఖాతా	350 √
" 5	To సురేష్	700 √	" 7	By మోహన్	900 √
" 11	To నగదు ఖాతా	1,000 √	" 13	By నగదు ఖాతా	600 √
" 25	To రవి & బ్రదర్స్	750 √	" 17	By సొంత వాడకాలు	900 √
" 29	To రామ్ & బ్రదర్స్	500	" 25	By సోహన్	850 √
" 30	To నగదు ఖాతా	2,000 √	" 29	By రమేష్	780
" 31	To సునీల్	1,500	" 31	By తెల్పిన నిల్వ	12,670
		17,050			17,050
ఫిబ్ర. 1	To తెచ్చిన నిల్వ	12,670			

బాంకు పాస్‌బుక్

తేదీ	వివరాలు	తీసినవి Dr.	వేసినవి Cr.	Dr. or Cr.	నిల్వ
		రూ.	రూ.		రూ.
1989					
జన. 1	By నగదు	–	10,000 √	Cr.	10,000
" 3	To రవి	350 √	–	Cr.	9,650
" 5	By నరేష్	–	600 √	Cr.	10,250
" 8	To మోహన్	900 √	–	Cr.	9,350
" 8	By సురేష్	–	700 √	Cr.	10,050
" 11	By నగదు	–	1,000	Cr.	11,050
" 13	To నగదు	600 √	–	Cr.	10,450
" 17	To సొంతం-నగదు	900 √	–	Cr.	9,550
" 27	To సోహన్	850 √	–	Cr.	8,700
" 27	By రవి & బ్రదర్స్	–	750 √	Cr.	9,550
" 30	By నగదు	–	2,000 √	Cr.	11,450
" 30	To బీమా ప్రీమియమ్	250	–	Cr.	11,200
" 31	To బాంకు ఖర్చులు	15	–	Cr.	11,185
" 31	By ప్రభుత్వ పెట్టు బడులమీద వడ్డీ	–	550	Cr.	11,735

నగదు పుస్తకంలో డెబిట్ వైపు నమోదు చేసిఉన్న వ్యవహారాలను పాస్‌బుక్ లోని (వేసిన మొత్తాల వరస - Deposits column) మొత్తాలతో సరిపోల్చి, గుర్తులు పెట్టినప్పుడు కొంద పేర్కొన్న అంశాలను గమనిస్తాం.

BRAOU

1. రామ్ & బ్రదర్స్ నుంచి వచ్చిన రూ. 500 ల చెక్కు - 29, జనవరి నాడు బాంకులో డిపాజిట్ అయింది; సునీల్ నుంచి వచ్చిన రూ. 1,500 ల చెక్కు 31, జనవరి న డిపాజిట్ అయింది ఈరెండు చెక్కులు సమన్వయ తేదీ నాటికి ఇంకా వసూలు కానందువల్ల పాస్‌బుక్‌లో వేసిన మొత్తాల వరుసలో కనిపించడం లేదు. ఈ కారణంగానే నగదు పుస్తకంలో ఈ అంశాలకు గుర్తు పెట్టడం జరగదు. ఇవి వ్యత్యాసానికి కారణాలు అవుతాయి. నగదు పుస్తకంలో డెబిట్ వైపు ఉన్న అంశాలు పాస్‌బుక్‌లో వేసిన మొత్తాల వరుసలో కూడా కనపడుతున్నందు వల్ల ఈ అంశాలు (గుర్తు పెట్టడమైంది), వ్యత్యాసానికి కారణాలు కావని గుర్తించండి.

2. పాస్‌బుక్‌లో వేసిన మొత్తాల వరుసలో ప్రభుత్వ సెక్యూరిటీలపై వడ్డీగా (జనవరి 31 వ తేదీ వ్యవహారం) రూ.550 అంశానికి గుర్తులేని విషయాన్ని మీరు గమనించి ఉంటారు. గుర్తు లేకపోవడమంటే ఈ వ్యవహారానికి సంబంధించిన పద్దు నగదు పుస్తకం డెబిట్ వైపున లేదన్న మాట. ఈ విధంగా ఈ అంశం వ్యత్యాసానికి కారణమవుతుంది.

నగదు పుస్తకం క్రెడిట్ వైపు ఉన్న అంశాలను పాస్‌బుక్ డెబిట్ వైపుతో సరిపోల్చి నప్పుడు (తీసిన అంశాల వరుస - Withdrawls column) కింద పేర్కొన్న అంశాలను గుర్తులు లేని అంశాలుగా గమనిస్తాం :

1. జనవరి 29వ తేదీన రమేష్‌కు జారీచేసిన రూ. 780 ల చెక్కు పాస్‌బుక్‌లో కనిపించడం లేదు. అంటే జనవరి 31వ తేదీ వరకు చెల్లింపుకు దాఖలు కాలేదు.

నగదు పుస్తకం క్రెడిట్ వైపులోని మిగిలిన అన్ని అంశాలకు (తేల్చిన నిల్వ మినహా) గుర్తు ఉండటం వల్ల ఈ అంశాలు వ్యత్యాసానికి కారణాలు కాదని గమనించండి.

2. పాస్‌బుక్‌లోని తీసిన అంశాల వరసను గమనించినప్పుడు కింద పేర్కొన్న రెండు అంశాలకు గుర్తు పెట్ట లేదని గమనిస్తారు : (1) జనవరి 30 వ తేదీన బీమా ప్రీమియం రూ. 250, (2) జనవరి 31వ తేదీన బాంకు ఖర్చులు ఈ రూ. 15 ఈ రెండు అంశాలు పాస్‌బుక్‌లో మాత్రమే కనబడుతూ, నగదు పుస్తకంలో కనబడనందువల్ల వ్యత్యాసానికి కారణాలుగా పరిగణించాలి.

ఈ విధంగా నగదు పుస్తకాన్ని పాస్‌బుక్‌తో పరిపోల్చి వ్యత్యాసానికి కారణమైన అంశాలను గుర్తిస్తారని గమనించాలి. నగదు పుస్తకం నిల్వ రూ. 12,670' పాస్‌బుక్ నిల్వ రూ. 11,735 తో విభేదించడానికి పైన పేర్కొన్న అంశాలు కారణమని గమనించాలి.

వ్యత్యాసానికి కారణభూతమైన అంశాలను గుర్తించిన తరవాత, ఈ అంశాల ప్రభావాన్ని పాందువరుస్తూ సమన్వయ పట్టిని తయారు చేయడం గురించి ఇప్పుడు తెలుసుకొందాం.

బాంకు నిల్వల సమన్వయ పట్టీని కింద పేర్కొన్న రెండు పద్ధతులలో ఏ పద్ధతినైనా అనుసరించి తయారు చేయవచ్చు

1. నగదు పుస్తకం నిల్వతో ప్రారంభించి పాస్‌బుక్ నిల్వను కనుక్కోడం.
2. పాస్‌బుక్ నిల్వతో ప్రారంభించి నగదు పుస్తకం నిల్వను కనుక్కోడం.

సమన్వయ పట్టీ తయారు చేయడంలో నగదు పుస్తకంతో ప్రారంభించి లేదా పాస్‌బుక్‌తో ప్రారంభించిన, వాటి ముగింపు నిల్వలనే ప్రారంభం అంశంగా తీసుకొంటామని ప్రారంభ నిల్వను కాదని ముఖ్యంగా గమనించాలి. వ్యత్యాసానికి కారణమైన అంశాలకు ప్రారంభ అంశంగా తీసుకొన్న నిల్వపై ఎట్లాంటి ప్రభావం ఉంటుందో అర్థం చేసుకొనేందుకు కింద ఇచ్చిన వివరణలు దోహదం చేస్తాయి.

1989 జనవరి 1 వ తేదీనాడు వ్యాపారస్తుడు రూ. 10,000 లతో బాంకు ఖాతాను ప్రారంభించాడని మనం గమనించాం. ఈ తేదీన ఇతని నగదు పుస్తకం, పాస్‌బుక్ రెండూ కూడా రూ 10,000 ల మొత్తాన్నే నిల్వగా చూపిస్తూ ఉంటాయి. జనవరి 2వ తేదీనాడు ఈ వ్యాపారస్తుడు చెల్లించవలసిన అద్దెకు గాను రూ 350 కు రవి అనే అతనికి చెక్కును జారీ చేశాడు. ఈ చెక్కు జారీ చేయడం వల్ల నగదు పుస్తకం ప్రకారం ఉన్న నిల్వ తక్షణమే తగ్గి రూ. 9,650 లుగా కనపడుతుంది. కాని చెక్కును చెల్లింపు కోసం అదే రోజున దాఖలు చేయని కారణం వల్ల జనవరి

BRAOU

2వ తేదీన ఉన్న పాస్‌బుక్ నిల్వ పూర్వపు స్థాయిలోనే అంటే రూ. 10,000 లను చూపిస్తూ ఉంటుంది. ఇప్పుడు నగదు పుస్తకం ప్రకారం ఉన్న ముగింపు నిల్వ రూ. 9,650 ను ప్రారంభ అంశంగా స్వీకరించి వ్యత్యాసానికి కారణమైన ఈ అంశం ప్రభావాన్ని తెలుసుకొందాం. జారీ చేసిన ఒక్క చెక్కు ఇంకా చెల్లింపుకు దాఖలు కాని పక్షంలో నగదు పుస్తకం ప్రకారం ఉన్న నిల్వను పాస్‌బుక్ ప్రకారం ఉన్న నిల్వకన్నా తక్కువ మొత్తాన్ని చూపించేట్లు జేస్తుంది. ఇప్పుడు, పాస్‌బుక్ ప్రకారం ఉన్న నిల్వను తెలుకోడానికి ఇంకా చెల్లింపుకు దాఖలు కాని ఈ రూ. 350ల చెక్కు మొత్తాన్ని నగదు పుస్తకం ముగింపు నిల్వకు కూడవలసి వస్తుంది.

నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ	రూ.	9,650
కూడండి : జారీ చేసిన చెల్లింపుకు దాఖలు కాని చెక్కు	"	350
పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ	రూ.	10,000

ఇప్పుడు పాస్‌బుక్ నిల్వను ప్రారంభాంశంగా స్వీకరించి దానిపై వ్యత్యాసానికి కారణమైన ఈ అంశం చూపే ప్రభావాన్ని గమనిద్దాం. జారీ చేసినా ఇంకా చెల్లింపుకు దాఖలు కాని చెక్కు పాస్‌బుక్ నిల్వపై ఎలాంటి ప్రభావాన్ని చూపకపోయినా ఆ మొత్తం మేరకు నగదు పుస్తకం నిల్వను తక్కువగా ఉండేట్లు చేస్తుంది. ఈ వ్యత్యాసానికి కారణమైన ఈ అంశం ప్రభావాన్ని ఇంతకు ముందు మనం గమనించిన దానికి పూర్తి వ్యతిరేకంగా ఉన్నదని గుర్తించండి అంటే చెక్కు మొత్తాన్ని ప్రారంభాంశం నుంచి తీసివేసినట్లయితే నగదు పుస్తకం నిల్వ తెలుస్తుంది.

పాస్‌బుక్ ప్రకారం నిల్వ	రూ.	10,000
తీసివేయండి : జారీచేయబడినా చెల్లింపుకు దాఖలు కాని చెక్కు	"	350
నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ	రూ.	9,650

వ్యత్యాసానికి కారణమైన అంశానికి చెందిన మొత్తాన్ని ప్రారంభ అంశానికి కూడాలో లేదా తీసివేయాలో అవే నిర్ణయం ఏ పుస్తకం నిల్వను ప్రారంభాంశంగా స్వీకరించామో దానిపై ఆధారపడి ఉంటుందని గమనించాలి. నగదు పుస్తకం నిల్వ ప్రారంభాంశంగా ఉన్నప్పుడు రూ. 350 ను కూడటం జరగ్గా, పాస్‌బుక్ నిల్వ ప్రారంభాంశంగా ఉన్నప్పుడు ఆ మొత్తాన్ని తీసివేయడం పైన చూశాం. ఈ విధంగా ఎన్నిక చేసిన ప్రారంభాంశంపై వ్యత్యాసానికి కారణమైన అంశం ప్రభావాన్ని అధ్యయనం చేసి ఆ అంశం ప్రారంభాంశానికి కూడవలసి ఉంటుందో (ఆ అంశానికి '+' గుర్తు పెట్టండి) లేదా తీసివేయవలసి ఉంటుందో (అలాంటి అంశానికి '–' గుర్తు పెట్టండి) నిర్ణయించ వలసి ఉంటుంది. ఈ విధంగా వ్యత్యాసానికి కారణమైన అంశాలను కూడవలసిన లేదా తీసివేయవలసిన అంశాలుగా గుర్తులు పెట్టిన తరువాత వాటిని రెండు వర్గాలుగా సమీకరించి, ఒక పట్టిక రూపంలో తయారు చేయాలి. పైన చూపిన ఉదాహరణలో గుర్తించిన వ్యత్యాసానికి కారణమైన అంశాలను, నగదు పుస్తకం నిల్వను ప్రారంభాంశంగా స్వీకరించి నప్పుడు, వాటిని ప్రారంభాంశం నుంచి కూడవలసిన అంశాలుగా గుర్తించాలో లేదా తీసివేయవలసిన అంశాలుగా గుర్తించాలో చర్చిద్దాం.

1. రామ్ అండ్ బ్రదర్స్ నుంచి వచ్చిన రూ. 500 ల చెక్కు సుసీల్ నుంచి వచ్చిన రూ. 1,500 ల చెక్కు, వెరసి రూ. 2,000 లు ఇంకా వసూలు కాలేదు.

ఈ వ్యవహారాలు నగదు పుస్తకంలో రాసి ఉన్నందువల్ల నగదు పుస్తకం ముగింపు నిల్వ వీటివల్ల ఇంతకు ముందే ప్రభావితమై ఉంటుందనీ అంటే పెరిగి ఉంటుందనీ గమనించాలి. పాస్‌బుక్‌లో ఈ వ్యవహారాలకు సంబంధించిన పద్దు ఏదీ లేని కారణంవల్ల ఈ మేరకు పాస్‌బుక్ నిల్వ తక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ మొత్తాన్ని అంటే రూ. 2000 లను నగదు పుస్తకం నిల్వ నుంచి తగ్గించడం ద్వారా పాస్‌బుక్ నిల్వను తెలుసుకోవచ్చు. ఈ అంశానికి '—' గుర్తు పెట్టండి.

2. ప్రభుత్వ సెక్యూరిటీలపై వడ్డీ, పాస్‌బుక్‌లో క్రెడిట్ అయింది రూ. 550.

పాస్‌బుక్‌లో మాత్రమే ఈ అంశం ఉన్నందువల్ల పాస్‌బుక్ నిల్వ ఎక్కువగాను నగదుపుస్తకం నిల్వ తక్కువగాను ఉంటుంది. నగదు పుస్తకం నిల్వ ప్రారంభాంశం కాబట్టి ఈ రూ. 550 లను కూడినట్లయితే పాస్‌బుక్ నిల్వను తెలుసుకోవచ్చు. ఈ అంశానికి '+' గుర్తు పెట్టండి.

BRAOU

3. రమేష్‌కు జారీ చేసిన చెక్కు రూ.780 ఇంకా చెల్లింపుకు దాఖలు కాలేదు.

ఈ వ్యవహారం నగదు పుస్తకంలో మాత్రమే కనపడుతున్నది. ఈ వ్యవహారాన్ని రాసిన తక్షణమే నగదు పుస్తకం ప్రకారం ఉన్న నిల్వ తగ్గిపోతుంది. కాని ఈ చెక్కు చెల్లింపుకు దాఖలు కాలేదు కాబట్టి పాస్‌బుక్ నిల్వ ఎక్కువగా ఉంటుంది. నగదు పుస్తకం నిల్వ తక్కువగా ఉండటం వల్ల ప్రారంభాంశమైన నగదు పుస్తకం నిల్వకు రూ. 780 లను కూడటం ద్వారా పాస్‌బుక్ నిల్వను తెలుసుకోవచ్చు. ఈ అంశానికి '—' గుర్తు పెట్టండి.

4. పాస్‌బుక్ లో మాత్రమే డెబిట్ అయిన బీమా ప్రీమియమ్ రూ. 250.
బాంకరు చేసిన ఈ చెల్లింపు కారణంగా పాస్‌బుక్ నిల్వ తగ్గిపోతుంది. నగదు పుస్తకంలో ఈ అంశానికి సంబంధించిన పద్దు లేకపోవడం వల్ల నగదు పుస్తకం నిల్వ ఎక్కువ మొత్తాన్ని చూపిస్తూ ఉంటుంది. ఇదు వల్ల ఈ రూ. 250 లను నగదు పుస్తకం నుంచి తీసివేస్తే పాస్‌బుక్ నిల్వను తెలుసుకోవచ్చు ఈ అంశానికి'—'గుర్తు పెట్టండి.

5. పాస్‌బుక్ లో మాత్రమే డెబిట్ చేసిన బాంకు ఖర్చులు రూ. 15.

పాస్‌బుక్‌లో ఉన్న ఈ డెబిట్ పైన వివరించిన అంశాన్ని పోలి ఉంది. ఈ అంశం వల్ల పాస్‌బుక్ నిల్వ తక్కువగానూ నగదు పుస్తకంలో నిల్వ ఎక్కువగాను ఉంటుంది. అందువల్ల ఈ రూ. 15 లను కూడా నగదు పుస్తకం నిల్వ నుంచి తీసివేస్తేనే పాస్ బుక్ నిల్వ తెలుస్తుంది. ఈ అంశానికి '—' గుర్తు పెట్టండి.

ఇప్పుడు ఈ అంశాలని రెండు వర్గాలుగా సమీకరిద్దాం '+' గుర్తు పెట్టిన అంశాలను అంటే 2,3 అంశాలను ఒక వర్గం గాను'—'గుర్తు పెట్టిన అంటే 1,4,5 అంశాలను మరొక వర్గం గాను భావించాలి.

7.4 బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేసే విధానం

ఇప్పుడు ఈ అంశాలను బాంకు నిల్వల సమన్వయ పట్టీ రూపంలో తెలుసుకొందాం:

1989 జనవరి 31 వ తేదీన బాంకు నిల్వల సమన్వయ పట్టీ

		రూ.	రూ.
నగదు పుస్తకం ప్రకారం బ్యాంకు నిల్వ	.....		12,670
కూడా పాస్‌బుక్ లో మాత్రం వసూలు చేసి వేసిన పెట్టుబడులపై వడ్డీ	.....	550	
" చెక్కులు జారీ చేసినా దాఖలు కానివి	.....	780	1,330
			14,000
తీసివేయ: చెక్కులు డిపాజిట్ చేసినా వసూలు కానివి రామ్ & బ్రదర్స్	.....	500	
సునీల్	.....	1,500	
" పాస్‌బుక్‌లో మాత్రం డెబిట్ చేసిన బీమా ప్రీమియం	.....	250	
" పాస్‌బుక్‌లో మాత్రం డెబిట్ చేసిన బాంకు ఖర్చులు	.....	15	2,265
పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ	.....		11,735

పాస్‌బుక్ నిల్వలను ప్రారంభాంశంగా స్వీకరించికూడా బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయవచ్చు. పాస్‌బుక్ నిల్వను ప్రారంభాంశంగా స్వీకరించినట్లయితే వ్యత్యాసానికి కారణమైన వివిధాంశాల ప్రభావం పైన చూసిన

BRAOU

దానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంటుంది. ఈ కారణంగా కూడిన అంశాలన్నింటినీ ఇప్పుడు తీసివేయాల్సి ఉంటుంది. అట్లాగే తీసివేసిన అంశాలన్నిటిని కూడాల్సి ఉంటుంది. పై ఉదాహరణనే పాస్‌బుక్ నిల్వను ప్రారంభాంశంగా తయారు చేసిన బాంకు నిల్వల సమన్వయ పట్టికలో ఈ విషయాన్ని మీరు గమనిస్తారు.

1989 జనవరి 31 వ తేదీన బాంకు నిల్వల సమన్వయ పట్టిక

		రూ.	రూ.
పాస్‌బుక్ ప్రకారం బ్యాంకు నిల్వ	.....		11,735
కూడా డిపాజిట్ చేసినా వసూలు కాని చెక్కులు			
రామ్ అండ్ బ్రదర్స్	.....	500	
సుధీర్	.....	1,500	
" స్థాయీ ఉత్తర్వులను అనుసరించి బాంకు చెల్లించిన బీమా ప్రీమియం	.....	250	
" పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన బాంకు ఖర్చులు	.....	15	2,265
			14,000
తీ : చెక్కులు జారీ చేసినా చాలు కానివి	.....	780	
" పాస్‌బుక్‌లో క్రెడిట్ చేసిన పెట్టుబడుల మీద వడ్డీ	.....	550	1,330
నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ	.....		12,670

పేరులో స్పష్టంగా సూచించినట్లు ఇది ఒక సమన్వయ పట్టిక మాత్రమే అయినందు వల్ల ఈ పట్టికలో చూపించిన కూడికలనీ గాని తీసివేతలనీ గాని నగదు పుస్తకంలో గాని లేదా పాస్‌బుక్‌లో గాని సవరణ చేయడం జరగదు. కాని పాస్‌బుక్‌లో మాత్రమే కనపడుతున్న కొన్ని వ్యవహారాలను నగదు పుస్తకంలో కూడా రాయడం ద్వారా నగదు పుస్తకాన్ని, ఉన్నవాస్తవిక స్థితిని ప్రతిబింబించేలా చేయవచ్చు. అంటే ఆ తేదీ నాటికి పాస్‌బుక్‌లో మాత్రమే కనబడుతున్న కొన్ని వ్యవహారాలను నగదు పుస్తకంలో కూడా రాయడం ద్వారా నగదు పుస్తకాన్ని, ఉన్న వాస్తవిక స్థితిని ప్రతిబింబించేలా చేయవచ్చు. అంటే ఆ తేదీ నాటికి పాస్‌బుక్‌లో మాత్రమే ఉన్న అంశాలతో నగదు పుస్తకంలో రాయవలసి ఉన్న వాటిని రాయడం ద్వారా ఆ తేదీనాటి వాస్తవస్థితిని నగదు పుస్తకం ప్రతిబింబించేలా చేయవచ్చు. అట్లాంటి వ్యవహారాలకు ఉదాహరణలుగా కింది వాటిని పేర్కొనవచ్చు: బాంకు ఖర్చులు, బాంకర్లు ఇచ్చిన లేదా వసూలు చేసిన వడ్డీ, స్థాయి ఉత్తర్వుల ప్రకారం జరిపిన చెల్లింపులు, బాంకులో నేరుగా జమచేసిన మొత్తాలు, మొ॥వి. ఈ విధంగా పాస్‌బుక్‌లో మాత్రమే కనపడుతున్న కొన్ని వ్యవహారాలను నగదు పుస్తకంలో కూడా రాయడం ద్వారా నగదు పుస్తకం నిల్వను సర్దుబాటు చేయవచ్చు. ఒక ఉదాహరణ సహాయంతో ఈ విషయాన్ని గురించి తరవాత తెలుసుకొంటాం.

వాస్తవానికి, సమన్వయ పరచదలచుకొన్నప్పుడు వ్యాపారస్థునికి నగదు పుస్తకం, పాస్‌బుక్ రెండూ కూడా అందుబాటులోనే ఉంటాయి. కాని వ్యాపార గణక శాస్త్రాన్ని అధ్యయనం చేసే విద్యార్థి కొద్దిగా భిన్నమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి ఉంటుంది. ఈ రెండు పుస్తకాలలో ఏదో ఒక పుస్తకంలో ఉన్న ముగింపు నిల్వను పేర్కొంటూ వ్యత్యాసానికి కారణమైన అంశాల పట్టికను ఇవ్వడం జరుగుతుంది. (అంటే నగదు పుస్తకం లేదా పాస్‌బుక్‌లలో ఏదైనా ఒక దాని నిల్వను మాత్రమే ఇవ్వడం జరుగుతుంది). ఇచ్చిన నిల్వను (తెలిసిన నిల్వ) ప్రారంభాంశంగా స్వీకరించి, సమన్వయ పట్టిని తయారుచేసి మరో పుస్తకంలో వున్న నిల్వను (తెలియని నిల్వ) కనుక్కోవడమే ఇచ్చిన ప్రశ్నకు సమాధానంగా విద్యార్థి భావించాలి.

BRAOU

పైన చర్చించిన ఉదాహరణలో తెలిసిన నిల్వపై వ్యత్యాసానికి కారణమైన అంశాలు చూపించే ప్రభావాన్ని అధ్యయనం చేసే సిద్ధాంత ప్రతిపదికను, తెలిసిన నిల్వనుంచి ఈ అంశంను కూడాలో లేదా తీసేయాలో నిర్ణయించి తెలియని నిల్వను తెలుసుకొనే విధానాన్ని పైన వివరించడమైంది. ఇప్పుడు ఆచరణకు మరింత అనువైన ఒక విధానాన్ని కింద సూచించడం జరిగింది :

1. ఇచ్చిన ప్రశ్నలో ఏది తెలిసిన నిల్వో ఏది తెలియని నిల్వో ముందుగా గమనించండి. రెండు పుస్తకాలమూ అంటే నగదు పుస్తకాన్ని, పాస్‌బుక్‌ను 'T' ఆకృతి ఖాతా రూపంలో తెరవండి, తెలిసిన నిల్వను చూపిస్తున్న పుస్తకాన్ని ఎల్లప్పుడూ ముందు చూపించాలి. ఆ తరవాత తెలియని నిల్వను చూపిస్తున్న పుస్తకాన్ని తెరవాలని గుర్తుంచుకోండి. ఇప్పుడు ఈ రెండు పుస్తకాలలోను సరియైన వైపున అంటే డెబిట్ లేదా క్రెడిట్ వైపున మీకు తోచిన ఏదో ఒక మొత్తాన్ని ఉదాహరణకు రూ. 10,000 లను (రెండు పుస్తకాలలోను ఇదే మొత్తాన్ని చూపించాలని గుర్తుంచుకోండి) చూపండి. వ్యత్యాసానికి కారణమైన అంశంలో ఉన్న మొత్తం కన్నా ఎక్కువ మొత్తాన్ని మీరుఉహించిన మొత్తంగా ఎన్నిక చేసుకోవాలని గుర్తించుకోండి.

2. ప్రశ్నలో ఇచ్చిన వ్యత్యాసానికి కారణమైన ప్రతి అంశాన్నీ జాగ్రత్తగా చదివి అది సాధారణంగా ముందుగా ఏ పుస్తకంలో రాయడం జరుగు తుందో గమనించండి. వ్యత్యాసానికి కారణమైన అంశం బహుశా తెలిసిన నిల్వ ఉన్న పుస్తకంలో ముందుగా రాసే అంశం కావచ్చు, లేదా తెలియని పుస్తకంలో ముందుగా రాసే అంశం కావచ్చు. ఇప్పుడు పైన చెప్పిన విధంగా 'T' ఆకృతి ఖాతాలో ఈ వ్యత్యాసానికి కారణమైన అంశాన్ని, అది ఏ పుస్తకంలో ముందుగా రాయడం జరుగుతుందో ఆ పుస్తకంలో రాయండి.

3. ఈ అంశం రాసిన పుస్తకాన్ని ముందుగా నిల్వ తేల్చండి. మీకు తోచిన మొత్తాన్ని నిల్వగా ప్రారంభించిన ఆ పుస్తకంలో, వ్యత్యాసానికి కారణమైన అంశాన్ని సమోదు చేయడం వల్ల, ప్రారంభంలో ఉన్న నిల్వ పెరిగినట్లు లేదా తగ్గినట్లు భావిస్తారు.

4. ఇప్పుడు ఈ రెండు పుస్తకాల నిల్వను సరిపోల్చి తెలిసిన నిల్వ తెలియని నిల్వ కన్న ఎక్కువగా ఉందో లేక తక్కువగా ఉందో నిర్ణయించి తెలిసిన నిల్వకు వ్యత్యాసానికి కారణమైన మొత్తాన్ని కూడాలో లేదా తీసేయాలో నిర్ణయించండి. కింద ఇచ్చిన వివరణ మరింత విశద పరుస్తుంది.

   a) తెలిసిన నిల్వ తెలియని నిల్వ కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు ; వ్యత్యాసానికి కారణమైన అంశం మొత్తాన్ని తెలిసిన నిల్వ నుంచి తీసివేయడం ద్వారా తెలియని నిల్వను కనుక్కోవచ్చు ఈ అంశానికి '–' గుర్తు పెట్టండి.

   b) తెలిసిన నిల్వ , తెలియని నిల్వ కన్నా తక్కువగా ఉన్నప్పుడు ; వ్యత్యాసానికి కారణమైన అంశం మొత్తాన్ని తెలిసిన నిల్వకు కూడటం ద్వారా తెలియని నిల్వను కనుక్కోవచ్చు ఈ అంశానికి '+' గుర్తు పెట్టండి.

5. ఇచ్చిన వ్యత్యాసానికి కారణమైన అన్ని అంశాల ప్రభావాలను ఒక్కొక్కటిగ పైన చెప్పిన విధంగా పరిశీలించిన తరవాత, పెట్టిన '+' లేదా '–' గుర్తు ఆధారంగా వాటిని ఇప్పుడు వర్గీకరించాలి. ఇప్పుడు తెలిసిన నిల్వకు కూడవలసిన అంశాలు ఒక వర్గం గాను, తీసేయాల్సిన అంశాలు మరొక వర్గంగాను సిద్ధంగా ఉంటాయి. ఈ కూడిక, తీసివేతల తరవాత తెలియని నిల్వను తెలుసుకోవచ్చు.

6. ఇప్పుడు అవసరమైన సమాచారాన్ని ఒక బాంకు నిల్వల సమన్వయపట్టీ రూపంలో పొందుపరచవచ్చు. పైన వివరించిన పద్ధతిలో వ్యత్యాసానికి కారణమైన అంశానికి తెలిసిన నిల్వపై ఎట్లాంటి ప్రభావాన్ని ఉంటుందో తెలుసుకొనేందుకు ఆ అంశాన్ని సంబంధిత పుస్తకంలో సమోదు చేయమనడం జరిగింది ; కాని ప్రశ్నలో ఇచ్చిన నిల్వ వ్యత్యాసానికి కారణమైన అంశం రాసిన తరవాత తేల్చిన నిల్వ అని గమనించాలి. పైన వివరించిన పద్ధతిని కేవలం ఒక పరిమిత ప్రయోజనాన్ని ఆశించి సూచించడం జరిగిందని గమనించండి. అదేమంటే వ్యత్యాసానికి కారణమైన అంశాన్ని తెలిసిన నిల్వకు కూడాలా లేదా తీసేయాలా అనే విషయాన్ని తెలుసుకోవడం.

© BRAOU

పైన వివరించిన పద్ధతిని వివరించేందుకు ఇందాకటి ఉదాహరణనే మరోసారి కింద చర్చిద్దాం.

1989, జనవరి 31 వ తేదీనాడు ఒకవ్యాపారస్తుని నగదు పుస్తకం చూపిస్తున్న బాంకు నిల్వ రూ. 12,670. కింద చూపిన వివరాల సహాయంతో ఒక బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేసి పాస్‌బుక్ ప్రకారం ఉన్న నిల్వను తెలుసుకోండి.

1. చెక్కులు జారీచేసిన దాఖలు కానివి : రమేష్ రూ. 780.
2. చెక్కులు డిపాజిట్ చేసినా వసూలు కానివి : రామ్ అండ్ బ్రదర్స్ రూ. 500 ; మహీర్ రూ. 1,500.
3. పాస్‌బుక్ లో మాత్రం డెబిట్ చేసిన బాంకు ఖర్చులు రూ. 15
4. స్థాయీ ఉత్తర్వుల మనవరించి బాంకు చెల్లించిన బీమా ప్రీమియం రూ. 250
5. వ్యాపారస్తుని తరపున బాంకు వసూలు చేసిన ప్రభుత్వ పెట్టుబడులపై వడ్డీ రూ. 550.

అంశం 1

(1) నగదు పుస్తకంలో ఉన్న నిల్వ తెలిసిన నిల్వ అని, పాస్‌బుక్ నిల్వ తెలియని నిల్వ అని మనం గమనించవచ్చు. అందుకని తెలిసిన నిల్వ చూపుతున్న నగదు పుస్తకాన్ని ముందుగాను తెలియని నిల్వగల పాస్‌బుక్‌ను ఆ తరవాత, ఉపయోజనమైన ఒక మొత్తంతో రూ. 1,000 తో కింద చూపిన విధంగా తెరుస్తాం.

నగదు పుస్తకం (తెలిసింది)			పాస్‌బుక్ (తెలియనిది)		
	రూ.				రూ.
To తెచ్చిన నిల్వ	1000	రూ.	రూ.	By తెచ్చిన నిల్వ	100

(2) వ్యత్యాసానికి కారణంగా మొదట పేర్కొన్న అంశం : జారీ చేసినా చెల్లింపుకు దాఖలు కాని చెక్కు రూ. 780. ఈ అంశం నగదు పుస్తకంలో ముందుగా రాసే అంశం కాబట్టి పైన చూపిన 'T' ఆకృతి ఉన్న ఖాతాలో ఈ అంశాన్ని సవరిస్తే అవి కింది విధంగా కనపడతాయి.

నగదు పుస్తకం				పాస్‌బుక్			
	రూ.		రూ.	రూ.		రూ.
To తెచ్చిన నిల్వ	1000	By రమేష్ జారీ చేసిన చెక్కు	780		By తెచ్చిన నిల్వ	1000
		By తేల్చిన నిల్వ	220			
	1,000		1,000			
To తెచ్చిన నిల్వ	220					

పై అంశాన్ని సవరిస్తే తరవాత నగదు పుస్తకం నిల్వ తెలిస్తే, నగదు పుస్తకంలోని నిల్వ రూ. 1,000 నుంచి రూ. 220 కు తగ్గిపోయిందని తెలుసుకున్నాం. కాని పాస్‌బుక్ నిల్వ, ఈ అంశం పాస్‌బుక్‌లో కనబడదు కాబట్టి పాస్‌బుక్ నిల్వలో మార్పులేదు.

3. పై రెండు పుస్తకాల నిల్వలను సరిపోల్చినప్పుడు, తెలిసిన నగదు పుస్తకం నిల్వ రూ. 220 తో తక్కువ మొత్తాన్ని చూపిస్తూ ఉందని, తెలియని పాస్‌బుక్ నిల్వ రూ. 1,000 తో ఎక్కువ మొత్తాన్ని చూపిస్తూ ఉందని తెలుసుకుంటాం. ఇందువల్ల తెలిసిన నిల్వ అయిన రూ. 220కు రూ. 780 కూడినట్లయితే తెలియని నిల్వ అయిన రూ. 1,000 లను తెలుసుకోగలమని తెలుస్తోంది. ఈ అంశానికి ' + ' గుర్తు పెట్టండి.

BRAOU

అంశం 2

బాంకులో డిపాజిట్ చేసినా ఇంకా వసూలుకాని చెక్కులు : రామ్ & బ్రదర్స్ రూ. 500; సునీల్ రూ. 1,500 డిపాజిట్ చేసిన చెక్కులు కూడా నగదు పుస్తకంలో ముందుగా రాసే అంశాల్లో ఒకటి. డిపాజిట్ చేసిన ఈ రెండు చెక్కుల మొత్తంతో నగదు పుస్తకాన్ని డెబిట్ చేస్తే తెలిసిన నగదు పుస్తకం నిల్వ రూ. 2,000 ల మేరకు పెరుగుతుంది. ఈ చెక్కులు ఇంకా వసూలు కానందువల్ల పాస్‌బుక్‌లో వీటికి సంబంధించిన నమోదు ఏదీ లేనందువల్ల తెలియని పాస్‌బుక్ నిల్వ రూ. 2,000 ల మేరకు తక్కువగా ఉంటుంది. అందువల్ల రూ. 2,000 లను తెలిసిన నగదు పుస్తకం నిల్వనుంచి తీసేస్తే తెలియని పాస్‌బుక్ నిల్వను తెలుసుకొంటాం. ఈ అంశానికి ' — ' గుర్తు పెట్టండి. ఈ విషయం కింద చూపిన ' T ' ఆకృతిగల ఖాతాలో స్పష్టమౌతుంది.

నగదు పుస్తకం

	రూ.		రూ.
To తెచ్చిన నిల్వ	5,000	By తేల్చిన నిల్వ	7,000
To రామ్ అండ్ బ్రదర్స్	500		
To సునీల్	1,500		
	7,000		7,000
To తెచ్చిన నిల్వ	7,000		

పాస్‌బుక్

రూ.		రూ.
	By తెచ్చిన నిల్వ	5,000

పైన వివరంగా చూపిన వివిధ దశలను కలిపి ఒకేసారి చూపించడం జరిగింది ఇదే విధంగా మిగిలిన అంశాలకు కూడా చూపడం జరిగింది.

అంశం 3

పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన బాంకు ఖర్చులు రూ. 15

బాంకు ఖర్చులు పాస్‌బుక్‌లో మొదటగా రాసిన తరవాతనే నగదు పుస్తకంలో రాసే అంశాలలో ఒక్కటి. బాంకు ఖర్చులను రాయడం వల్ల తెలియని పాస్‌బుక్ నిల్వ తగ్గిపోతుంది. కాబట్టి తెలిసిన నగదు పుస్తకం నిల్వనుంచి ఈ రూ. 15 ను తగ్గించ వలసి ఉంటుంది. ఈ అంశానికి ' — ' గుర్తు పెట్టండి. కింద చూపిన ఖాతాలలో ఈ అంశాన్ని మరింత విశదపరచడమైంది.

నగదు పుస్తకం

	రూ.		రూ.
To తెచ్చిన నిల్వ	100		

పాస్‌బుక్

	రూ.		రూ.
To బాంకు ఖర్చులు	15	By తెచ్చిన నిల్వ	100
To తేల్చిన నిల్వ	85		
	100		100
		By తెచ్చిన నిల్వ	85

అంశం 4

స్థాయీ ఉత్తర్వుల ప్రకారం బాంకు చెల్లించిన బీమా ప్రీమియం రూ. 250.

-బాంకరు తమ ఖాతాదారు తరపున జరిపిన ఏ చెల్లింపులన్నైనా పాస్‌బుక్ నిల్వ తక్షణమే తగ్గిపోగా, నగదు పుస్తకంలో

BRAOU

ఈ అంశానికి సంబంధించిన నమోదు లేకపోవడం వల్ల నగదు పుస్తకం ఎక్కువ నిల్వను చూపుతుంది. ఇందువల్ల ఈ రూ. 250 ను తెలిసిన నగదు పుస్తకం నిల్వ నుంచి తగ్గించడం వల్ల తెలియని పాస్‌బుక్ నిల్వను తెలుసుకోవచ్చు. ఈ అంశాన్ని కూడా '—' గుర్తు పెట్టండి. కింద చూపిన వివరణవల్ల ఈ విషయం విశదమవుతుంది.

నగదు పుస్తకం

	రూ.		రూ.
To తెచ్చిన నిల్వ	500		

పాస్‌బుక్

	రూ.		రూ.
To నగదు-బీమా ప్రీమియం	250	By తెచ్చిన నిల్వ	500
To తేల్చిన నిల్వ	250		
	500		500
		By తెచ్చిన నిల్వ	250

అంశం 5

వ్యాపారస్తుని తరపున బాంకు వసూలు చేసిన ప్రభుత్వ సెక్యూరిటీలపై వడ్డీ రూ. 550.

పాస్‌బుక్‌లో ముందుగా రాసే అంశాలలో ఈ అంశం కూడా ఒకటి. తన ఖాతాదారు తరపున బాంకు వసూలు చేసిన ఏ మొత్తమైనా పాస్‌బుక్ నిల్వను తక్షణమే పెరిగేట్లు చేయగా, నగదు పుస్తకంలో ఈ అంశానికి సంబంధించిన నమోదు లేనందువల్ల నగదు పుస్తకంలోని నిల్వ తక్కువగా ఉంటుంది. తెలియని పాస్‌బుక్ నిల్వ తెలిసిన నగదు పుస్తకం నిల్వ కన్నా ఎక్కువగా ఉంది. కాబట్టి తెలిసిన నగదు పుస్తకం నిల్వకు రూ. 550 ను కూడాలి. ఈ అంశానికి '+' గుర్తు పెట్టండి. కింద చూపిన వివరణ ఈ విషయాన్ని విశదపరుస్తుంది.

నగదు పుస్తకం

	రూ.		రూ.
To తెచ్చిన నిల్వ	2,000		

పాస్‌బుక్

	రూ.		రూ.
To తేల్చిన నిల్వ	2,550	By తెచ్చిన నిల్వ	2,000
		By నగదు ప్రభుత్వ సెక్యూరిటీలపై వడ్డీ	550
	2,550		2,550
		By తెచ్చిన నిల్వ	2,550

వివిధ అంశాలను చర్చించి, వాటిని '+' లేదా '—' గుర్తు పెట్టిన తరవాత, ఆ అంశాలను వర్గీకరించి, బాంకు నిల్వల సమన్వయ పట్టీ రూపంలో చూపవలసి ఉంది. ఈ లెక్కని ఇంతకు ముందే సమన్వయ పట్టీ రూపంలో చూపినందువల్ల మరోసారి మళ్ళీ ఇక్కడ చూపలేదు.

గమనిక : –

పైన ఉదహరించిన ఆచరణకు అనుగుణమైన పద్ధతిని, వ్యత్యాసానికి కారణమైన అంశాలు తెలిసిన నిల్వకు కూడాలో లేదా తీసివేయాలో తెలుకొనే విధానాన్ని సులభతరం చేస్తుంది. మొదట ప్రయత్నించే కొన్ని అభ్యాసాలకు పై పెప్పిన పద్ధతిని ఆచరిస్తే ఆ తరవాత మనస్సులోనే విశ్లేషణ చేసే సామర్థ్యం మీలో పెరుగుతుంది. ఇప్పుడు చూపబోయే ఉదాహరణలో పైన చూపిన వివరణలను ఇవ్వలేదు. ఈ వివరణలు మీరే తయారుచేసి మీ విశ్లేషణ సామర్థ్యాన్ని మెరుగు పరుచుకోండి.

ఉదాహరణ 2

31 మార్చి, 1989న గణో నగదు పుస్తకం రూ. 8,500 నిల్వ చూపుతున్నది నగదు పుస్తకాన్ని పాస్‌బుక్‌తో సరిపోల్చగా కింది వివరాలు తెలియవచ్చాయి.

1. చెక్కులు డిపాజిట్ చేసినా 31 మార్చి, 1989 కు వసూలు కానివి రూ. 1,000
2. గణో తరపున బాంకు వసూలు చేసిన పెట్టుబడులపై వడ్డీ రూ. 400.
   ఈ వ్యవహారాన్నీ నగదు పుస్తకంలో రాయలేదు.

BRAOU

3. మార్చి నెలలో జారీచేసిన చెక్కులు రూ. 5,100 లలో, రూ. 1200 లచెక్కులు మాత్రమే చెక్కులు చెల్లింపుకోసం ఏప్రిల్ నెలలో దాఖలు చేయడం జరిగింది.

4. శ్రీ గణేష్ గారి స్థాయీ ఉత్తర్వులను అనుసరించి ఒక ప్రామిసరీ నోటుపై బాంకరు నేరుగా చేసిన చెల్లింపు రూ. 600. దీన్ని నగదు పుస్తకంలో రాయలేదు.

5. ఒక ఖాతాదారు బాంకులో నేరుగా కట్టిన డబ్బు రూ. 150, ఈ వ్యవహారాన్ని పాస్‌బుక్‌లో మాత్రమే రాయడం జరిగింది.

6. నగదు పుస్తకంలో రాయని, పాస్‌బుక్‌లో డెబిట్ చేసిన బాంకు ఖర్చులు రూ. 50

7. పాస్‌బుక్‌లో డెబిట్ చేసిన అనాదరణకు లోనయిన చెక్కును, నగదు పుస్తకంలో ఇంకా రాయబడలేదు. రూ. 400

పై వివరాలను బట్టి బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి.

జవాబు

1989 మార్చి 31 వ తేదీన బాంకు నిల్వల సమన్వయ పట్టీ

		రూ.	రూ.
	నగదు పుస్తకం ప్రకారం బ్యాంకు నిల్వ		8,500
కూ:	బాంకు వారు పెట్టుబడుల మీద వడ్డీ వసూలు చేసి పాస్‌బుక్‌లో క్రెడిట్ చేసినా, నగదుపుస్తకంలో ఇంకా రాయలేదు.	400	
"	దాఖలు కాని జారీచేసిన చెక్కులు	1,200	
"	ఒక ఖాతాదారు బాంకులో నేరుగా కట్టిన డబ్బు	150	1,750
			10,250
తీ:	డిపాజిట్ చేసినా క్రెడిట్ కాని చెక్కులు	1,000	
"	స్థాయీ ఉత్తర్వులనుసరించి బాంకు చెల్లించిన ప్రామిసరీ నోటు	600	
"	పాస్‌బుక్‌లో మాత్రం డెబిట్ అయిన బాంకు ఖర్చులు	50	
"	* పాస్‌బుక్‌లో మాత్రం డెబిట్ చేసిన అనాదరణకు లోనయిన చెక్కు	400	2,050
	పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ		8,200

* సాధారణంగా జమ చేసే చెక్కులన్నీ వసూలు చేసిన తరవాతనే బాంకర్లు క్రెడిట్ ఇస్తారు. కాని కొన్ని సందర్భాలలో వ్యాపారస్తునికి డబ్బు తొందరగా అవసరమై నప్పుడు చెక్కు వసూలు కాక ముందే దాన్ని బాంకువద్ద డిస్కౌంట్ చేసి మొత్తాన్ని పొందవచ్చు. అట్లాంటి సందర్భాలలో చెక్కు డిస్కౌంట్ చేసిన వ్యవహారానికి సంబంధించిన పద్దును నగదు పుస్తకంలోను, పాస్‌బుక్‌లోను రాస్తారు. ఏ కారణం వల్లనైనా ఆ డిస్కౌంటు చేసిన చెక్కు అనాదరణ పొందినట్లయితే తక్షణమే బాంకరు పాస్‌బుక్‌లో డెబిట్ చేయడం జరుగుతుంది. కాని నగదు పుస్తకంలో ఈ వ్యవహారాన్ని రాయని పక్షంలో ఇది వ్యత్యాసానికి కారణమవుతుంది.

ఉదాహరణ – 3

శివా అండ్ కంపెనీ వారి, 1989 జూన్ 30, తో అంతమవుతున్న కాలానికి సంబంధించిన బాంకు నివేదిక (పాస్‌బుక్) నగదు పుస్తకం నిల్వతో ఏకీభవించలేదు.

BRAOU

బాంకు నివేదిక పై తేదీనాడు చూపిస్తున్న నిల్వ రూ. 11,679-50 కింద చేర్చిన వ్యత్యాసాలను గమనించడం జరిగింది.

1. జూన్ 29 వ రూ 394 చెక్కు బాంకులో డిపాజిట్ చేసిన జూలై 2 వరకు బాంకు క్రెడిట్ చేయలేదు.
2. బాంకు ఖర్చులు రూ. 16 నగదు పుస్తకంలో రాయలేదు.
3. Out of Date' (గడువు దాటిపోయింది) అని రాసి, బాంకరు వాపసు చేసిన రూ. 72 ల చెక్కుకు సంబంధించిన డెబిట్ నగదు పుస్తకంలో కనబడుతోంది. శివా అండ్ కంపెనీ ఖాతాదారు ఆ చెక్కుపై తిరిగి తేదీని రాసి ఇవ్వగా దాన్ని జూలై 3 వ తేదీన బాంకులో జమ చేసారు.
4. స్థాయీ ఉత్తర్వులనుసరించి బాంకు చెల్లించిన సంవత్సర చందా రూ.20, నగదు పుస్తకంలో రాయలేదు.
5. జూన్ 26వ తేదీన బాంకులో తన వ్యక్తిగత ఖాతాలో జమ చేయమని కాషియర్‌కు మేనేజింగ్ డైరెక్టర్ ఇచ్చిన రూ. 400 చెక్కును పొరపాటు వల్ల కాషియర్, కంపెనీ ఖాతాలో జమచేశాడు.
6. జూన్ 23, వ తేదీన శివా అండ్ కంపెనీ ఖాతాదార్లు ఇద్దరు తాము పొందిన సరకులకు గాను బాంకు ఖాతాలో నేరుగా జమ చేసిన మొత్తాలు రూ 366, రూ 251, జూలై3, వ తేదీ వరకు బాంకు నుంచి వీటికి సంబంధించిన సమాచారం అందలేదు.
7. బాంకులో జమ చేసిన రూ. 224 నగదు పుస్తకంలో రెండు సార్లు రాయడమైంది.
8. రూ. 3,472 మేరకు జారీచేసిన చెక్కులు, జూన్ 30 వ తేదీ వరకు చెల్లింపుకు దాఖలు కాలేదు.
9. కంపెనీ ఖాతాదారు ఒక్కరికి, అతను చెల్లించవలసిన రూ. 300 లపై 1.5% నగదు డిస్కౌంట్ ఇవ్వగా అతను ఇచ్చిన చెక్కు జూన్ 10 వ తేదీన బాంకులో డిపాజిట్ చేయడమైంది. కాషియర్, పొరపాటున నగదు పుస్తకంలోని బాంకు వరసలో స్థూల మొత్తాన్ని రాయడము జరిగింది.

పై తేదీ నాటి బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి.

1989 జూన్ 30 వ తేదీన బాంకు నిల్వల సమన్వయ పట్టీ

		రూ.	రూ.
	పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ		11,679.50
కూ:	పాస్‌బుక్‌లో మాత్రమే రాసిన ఖర్చులు	16-00	
"	స్థాయీ ఉత్తర్వుల నుసరించి బాంకు చెల్లించిన మొత్తానికి, సంబంధిత వడ్డు నగదు పుస్తకంలో రాయలేదు.	20-00	
"	నగదు పుస్తకంలో, పొరపాటు వల్ల, రెండు సార్లు రాసిన మొత్తం	224-00	
"	నగదు పుస్తకంలో రాసిన చెక్కు మొత్తం	4-50	
"	చెక్కులు డిపాజిట్ చేసినా వసూలు కానివి	394-00	
"	బాంకు వాపసు చేసిన, out of date అని గుర్తు రాసిన చెక్కు	72-00	730.50
			12,410.00
తీ:	కంపెనీ ఖాతాలో, పొరపాటున, డిపాజిట్ చేసిన చెక్కు	400-00	
"	ఖాతాదారులు బాంకులో నేరుగా జమచేసిన మొత్తాలు 366-00		
	251-00		
		617-00	
"	జారీచేసినా బాంకులో దాఖలు కాని చెక్కులు	3,472-00	4,489.00
	నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ		7,921-00

BRAOU

అవగాహన ప్రశ్న - 1

(i) వ్యాపారస్తుడు తన నగదు పుస్తకం, పాస్‌పుస్తకం నిల్వల వ్యత్యాసానికి గల కారణాలను తెలుసుకోడానికి ఏ ఏ నిల్వలను పరిపోలుస్తాడు.

(a) నగదు పుస్తకంలో నగదు వరుసలో చూపిస్తున్న నిల్వను పాస్‌బుక్ నిల్వతో పరిపోలుస్తాడు.
(b) నగదు పుస్తకంలో బాంకు వరుసలో చూపిస్తున్న నిల్వను పాస్‌బుక్ నిల్వతో పరిపోలుస్తాడు.
(c) పై రెంటిలో ఏదీ కాదు.

(ii) బాంకు పాస్‌బుక్ అంటే .....
(a) బాంకు వారికి సంబంధించిన నగదు పుస్తకం నకలు ప్రతి.
(b) నగదు వారికి సంబంధించిన నగదు పుస్తకం నకలు ప్రతి.
(c) బాంకరు ఆవర్జాలో ఉన్న ఖాతాదారు ఖాతాకు నకలు ప్రతి.

7.5 సారాంశం

వ్యాపారస్తుడు నిర్వహించే నగదు పుస్తకం, బాంకరు నిర్వహించే పాస్‌పుస్తకం ఏదైనా ఒక రోజు పరిపోల్చినప్పుడు అవి ఒకే మొత్తాన్ని నిల్వగా చూపించకపోవచ్చు. ఈ పరిస్థితి ముఖ్యంగా 'కాలవ్యత్యయం' (time lag) వల్ల ఏర్పడుతుంది. అంటే రెండు పుస్తకాలలోను వ్యవహారాలను రాయడంలో ఉన్న వీరామం. ఏదైనా ఒక పుస్తకంలో గాని రెండు పుస్తకాలలోగాని ఉన్న తప్పులవల్ల కాని ఈ పరిస్థితి ఏర్పడవచ్చు. ఈ రెండు పుస్తకాలు వేరు వేరు నిల్వలను చూపిస్తున్న కారణంగా నిర్ణీత వ్యవధులలో వాటిని పరిపోల్చి వ్యత్యాసానికి గల కారణాలను గుర్తించవలసి ఉంటుంది.

వ్యత్యాసానికి గల కారణాలను గుర్తించిన తరవాత తెలిసిన ప్రతి ఒక్క అంశం ప్రభావాన్ని నిర్ణయించి, ఆ ప్రభావాన్ని అనుసరించి, ఆ అంశానికి '+' లేదా '—' గుర్తు పెట్టాలి. వివిధ కారణాలను వాటి గుర్తులను అనుసరించి వర్గీకరించి ఆ తరవాత సమన్వయ పట్టీని తయారు చేయవలసి ఉంటుంది.

తెలిసిన నిల్వకై వ్యత్యాసానికి కారణమైన అంశం ప్రభావాన్ని తేలికగా గుర్తించేందుకు ఆచరణీయమైన ఒక పద్ధతిని సూచించడం జరిగింది. ఈ పద్ధతి లెక్కలలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

BRAOU

7.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i) a) నగదు పుస్తకంలో బాంకు వరుసలో చూపిస్తున్న నిల్వను పాస్‌బుక్ నిల్వతో సరిపోలుస్తాడు.

ii) c) బాంకరు ఆవర్జాలో ఉన్న ఖాతాదారు ఖాతాకు నకలు ప్రతి.

7.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

(1) బాంకు నిల్వల సమన్వయపట్టీ అంటే ఏమిటి ?
(2) నగదు పుస్తకంలో సాధారణంగా ముందు రాసి ఆ తరవాత పాస్‌బుక్‌లో రాసే వ్యవహారాలకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

(3) పాస్‌బుక్‌లో సాధారణంగా ముందు రాసి ఈ తరువాత నగదు పుస్తకంలో రాసే వ్యవహారాలకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

(B) వ్యాస రూప ప్రశ్నలు

(4) నగదు పుస్తకం పాస్‌బుక్ నిల్వలు వేరువేరుగా ఉండటానికి గల కారణాలేమిటి? వాటిని ఎట్లా సమన్వయ పరుస్తారు ?

(5) బాంకు నిల్వల సమన్వయ పట్టీని ఎట్లా తయారు చేస్తారు ?

(6) నగదు పుస్తకాన్ని పాస్‌బుక్‌తో సరిపోల్చి వ్యత్యాసానికి గల అంశాలను గుర్తించే పద్ధతిని వివరించండి.

(7) ఉపోజనితమైన అంశాలను, మొత్తాలను తీసుకొని బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేసే విధానాన్ని వివరించండి ?

అభ్యాసాలు

1. దిగువ ఇచ్చిన వివరాలనుంచి 1989, మార్చి 31 వ తేదీన సురేష్ బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి.

a) 31 మార్చి, 1989 వ నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ రూ. 4,000
b) జారీ చేసిన దాఖలు కాని చెక్కులు రూ. 1,200.
c) బాంకులో డిపాజిట్ చేసిన సమూలు కాని చెక్కులు రూ. 500
d) స్థాయీ ఉత్తర్వులను అమలపరించి బాంకు చేసిన చెల్లింపులు :
   బీమా ప్రీమియమ్ రూ. 120
   వాటాల మీద పలువులు రూ. 180
e) ఒక ఋణగ్రస్తుడు (సుహాస్) నేరుగా బాంకులో కట్టిన డబ్బు రూ. 500
f) సురేష్ తరపున బాంకు వసూలు చేసిన లాభాంశం రూ. 200 నగదు పుస్తకంలో నమోదు కాలేదు.
g) బాంకు ఖర్చులకు డెబిట్ చేసిన రూ. 50 పాస్‌బుక్‌లో మాత్రం కన్పిస్తున్నాయి.

(జవాబు : పాస్‌బుక్ ప్రకారం బాంకునిల్వ రూ. 5,050)

2. కింది వివరాలనుంచి 1989, డిసెంబరు 31 వ తేదీన కమలకుమార్ బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి.

31 డిసెంబరు, 1989 వ తేదీన పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ రూ. 11,000. వసూలుకు బాంకులో వేసిన రూ 4,500 చెక్కులలో రూ. 3,500 ల చెక్కులు మాత్రమే క్రెడిట్ అయ్యాయి. డిసెంబర్ 20వ తేదీన బాంకు చెల్లించిన రూ. 150 బీమా ప్రీమియం నగదు పుస్తకంలో నమోదు కాలేదు. రూ. 750 డిస్కౌంటు చేసిన వసూలు బిల్లు అనాదరణకు లోనయి డిసెంబర్ 27 వ తేదీన బాంకుకు వాపసు చేయడమైంది. దీనికి సంబంధించిన పద్దు నగదు పుస్తకంలో జనవరిలో రాయడమైంది. రూ. 400 లకు వచ్చిన చెక్కు వసూలు నిమిత్తం బాంకుకు పంపుతున్నట్లు నగదు పుస్తకంలో డిసెంబరు 29 వ తేదీన రాసినప్పటికీ, బాంకుకు జనవరి 3వ తేదీన పంపడమైంది. రూ. 1,500ల చెక్కులు జారీచేయగా, అందులోని రూ. 900 ల చెక్కులు మాత్రమే చెల్లింపుకు దాఖలు అయ్యాయి. పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన బాంకు ఖర్చులు రూ. 25. బాంకు వసూలు చేసిన పెట్టుబడులపై వడ్డీ రూ. 500, క్రెడిట్ చేయడమైంది. నగదు పుస్తకంలో దీన్ని రాయలేదు.

(జవాబు : నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ రూ. 12,225)

7.8 పదకోశం

1. బాంకు నిల్వల సమన్వయ పట్టీ : నగదు పుస్తకం, పాస్‌బుక్ చూపుతున్న వేరువేరు నిల్వలను సమన్వయం చేసేందుకు తయారు చేసే పట్టిక. ఇందులో వ్యత్యాసానికి కారణమైన అంశాలను, అని తెలిసిన నిల్వపై చూపుతున్న ప్రభావాన్ని వివరిస్తారు.

BRAOU

2. బాంకు వివేదిక	:	బాంకు ఆవర్జాలో వ్యాపారస్తుని ఖాతాకు నకలుగా రూపొందించి బాంకరు ఖాతాదారైన వ్యాపారస్తునికి ఇచ్చే దాన్ని బాంకు వివేదిక అంటారు. దీన్ని సాధారణంగా పాస్‌బుక్ అని కూడా వ్యవహరిస్తారు.
3. అనుకూల నిల్వ	:	వ్యాపారస్తునికి బాంకు ఖాతాలో అతని డబ్బు ఉన్నప్పుడు దాన్ని అనుకూల నిల్వ అంటారు. ఆ పరిస్థితులలో నగదు పుస్తకంలో డెబిట్ నిల్వ ఉండగా పాస్‌బుక్ క్రెడిట్ నిల్వను చూపిస్తూంటుంది.
4. పాస్‌బుక్	:	బాంకు వారి ఆవర్జాలో వ్యాపారస్తుని ఖాతా నకలు ప్రతి పాస్‌బుక్, దీన్ని బాంకరు వ్యాపారస్తునికి ఇస్తాడు. దీన్ని ఖాతా రూపంలో గాని వివేదిక రూపంలో గాని తయారు చేయవచ్చు. దీన్ని విడికాగితాల మీద తయారు చేసినప్పుడు బాంకు వివేదిక అంటారు.
5. స్థాయీ ఉత్తర్వులు	:	వ్యాపారస్తుడు తన తరపున చేయవలసిన చెల్లింపులు కాని లేదా వసూళ్ళను కాని జరపమని, బాంకరును ఆదేశించడానికి జారీచేసిన ఉత్తర్వులను స్థాయీ ఉత్తర్వులంటారు. మాటిమాటికి గుర్తు చేయవలసిన అవసరం లేకుండా తమంత తాముగా ఈ పనులను నిర్వహించమని బాంకరుకు ఇచ్చిన ఆదేశాలు కాబట్టి స్థాయీ ఉత్తర్వులని వ్యవహరిస్తారు.

రచన, అనువాదం : ఆచార్య వి. విశ్వనాధం.

BRAOU

భాగం – 8 : బాంకు విల్వల సమన్వయ పట్టీ - II

విషయ క్రమం

8.0 ఉద్దేశాలు
8.1 పరిచయం
8.2 ఓవర్‌డ్రాఫ్ట్ విల్వతో బాంకు విల్వల సమన్వయ పట్టీ తయారుచేయడం.
8.3 నగదు పుస్తకం, పాస్‌బుక్ ఇచ్చినప్పుడు వ్యత్యాసానికి గల కారణాలను తెలుసుకోడం.
8.4 నగదు పుస్తకం విల్వసరిచేయడం
8.5 సారాంశం
8.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
8.7 పదకోశం

8.0 ఉద్దేశాలు

కిందటి భాగంలోని విషయాన్ని ఈ భాగంలో కూడా కొనసాగించడం జరుగుతుంది. ఈ భాగంలో (i) ఓవర్‌డ్రాఫ్ట్ విల్వ ఇచ్చిన సందర్భంలో బాంకు విల్వల సమన్వయ పట్టీ తయారు చేయడం (ii) ఆ తరువాత వరసగా ఉన్న రెండు కాలాల వ్యవధులకు సంబంధించిన నగదు పుస్తకం, పాస్‌బుక్‌ల మధ్య వ్యత్యాసానికి కారణమైన అంశాలను తెలుసుకోవడం. (iii) పాస్ బుక్ నుంచి అవసరమైన పద్దులను పొందుపరచడం ద్వారా నగదు పుస్తకంలోని విల్వను సరిచేయడం మొదలయిన విషయాలన్ని గురించి మీరు తెలుసుకొంటారు.

ఈ భాగం చదివి ఇందులోని ఉదాహరణలను ఆకళింపు చేసుకొన్న తరువాత మీరు :

- ఓవర్ డ్రాఫ్ట్ విల్వతో బాంకు విల్వల సమన్వయ పట్టీని తయారు చేయగలరు.
- నగదు పుస్తకం, పాస్‌బుక్‌లు ఇచ్చినప్పుడు వ్యత్యాసానికి గల కారణాలను తెలుసు కొంటారు.
- నగదు పుస్తకం విల్వను సరిచేయగలుగుతారు.

8.1 పరిచయం

కిందటి భాగంలోని విషయాన్ని ఈ భాగంలో కూడా కొనసాగించడం జరుగుతుంది. ఈ భాగంలో ఓవర్‌డ్రాఫ్ట్ విల్వ ఇచ్చిన సందర్భంలో బాంకు విల్వల సమన్వయ పట్టీ ఎట్లా తాయరు చేయాలో విద్యార్థులు నేర్చుకొంటారు. అంతేగాక రెండు కాల వ్యవధులకు సంబంధించిన నగదు పుస్తకం, పాస్‌బుక్‌ల నుంచి వ్యత్యాసానికి కారణమైన అంశాలను, పాస్‌బుక్ నుంచి అవసరమైన పద్దులను పొందుపరుస్తూ నగదు పుస్తకం విల్వను సరిచేయడం మొదలయిన విషయాలను గురించి కూడా మీరు తెలుసుకొంటారు.

8.2 ఓవర్‌డ్రాఫ్ట్ విల్వలతో బాంకు విల్వల సమన్వయ పట్టీ తయారు చేయడం

కిందటి భాగంలో అనుకూల విల్వ ఉన్న కొన్ని లెక్కలను చేయడం జరిగింది. అనుకూల విల్వ అంటే వ్యాపారస్తుడికి బాంకు ఖాతాలో ఉబ్బు ఉండటం. వ్యాపారస్తునికి ఒక్కొక్కసారి తన ఖాతాలో అందుబాటులో ఉన్న మొత్తం కన్నా ఎక్కువ మొత్తం అవసరమైనప్పుడు, బాంకు వారి పూర్వానుమతితో ఖాతాలో ఉన్న మొత్తం కన్నా ఎక్కువ మొత్తాన్ని తీసుకొనే సౌకర్యం కలుగుతుంది. దీన్ని ఓవర్‌డ్రాఫ్ట్ అంటారు. వ్యాపారస్తుడు ఇట్లా ఓవర్ డ్రాఫ్ట్‌ను తీసుకొన్నపుడు ఓవర్ డ్రాఫ్ట్ మొత్తాన్ని సూచిస్తూ నగదు పుస్తకం క్రెడిట్ విల్వను, పాస్‌బుక్ డెబిట్ విల్వను చూపుతాయి. ఓవర్ డ్రాఫ్ట్ విల్వను 'ప్రతికూల విల్వ' అని కూడా వ్యవహరిస్తారు.

BRAOU

లెక్కలలో ఓవర్ డ్రాఫ్ట్ ఉన్నప్పుడు అంశాల విశ్లేషణలో గాని లెక్కలను చూసేంచే తీరులో గాని తేడా ఏమీ లేదు. కాని ఇచ్చిన నిల్వ ప్రతికూల నిల్వ అయినప్పుడు వ్యత్యాసానికి కారణమైన అంశం కలిగించే ప్రభావంలోని తేడాను మీరు గమనించవలసి ఉంటుంది. ఉదాహరణ : నగదు పుస్తకంలో అనుకూల నిల్వ ఉన్నప్పుడు, జారీ చేసిన చెక్కులు నగదు పుస్తకం నిల్వను తగ్గిస్తాయి. కాని అదే నగదు పుస్తకం నిల్వ ప్రతికూల నిల్వ అయినప్పుడు, జారీ చేసిన చెక్కుల ప్రభావమేమంటే అవి ఓవర్ డ్రాఫ్ట్ నిల్వను ఇంకా పెంచుతాయి. ఈ విధంగా నగదు పుస్తకంలో అనుకూల నిల్వ తెలిపిన నిల్వ అయినట్లయితే (ప్రారంభాంశం) జారీ చేసిన చెక్కుల మొత్తాన్ని కూడే వారం. కాని నగదు పుస్తకం ప్రతికూల నిల్వ అయినట్లయితే జారీ చేసిన చెక్కుల మొత్తాన్ని తెలిపిన నిల్వ నుంచి తీసి వేస్తేనే తెలియని పాస్‌బుక్ నిల్వ తెలుస్తుంది. ఇదే విధంగా వ్యత్యాసానికి కారణమైన వివిధాంశాల ప్రభావం, ప్రారంభాంశం స్వభావంలోని తేడా వల్ల పూర్తిగా వ్యతిరిక్తంగా ఉంటుందనిగమనించండి. కింద ఇచ్చిన ఉదాహరణలు ప్రతికూల నిల్వ ఉన్న అభ్యాసాలు. వ్యత్యాసానికి కారణమైన అంశాల విశ్లేషణను మీరే తయారు చేయండి.

ఉదాహరణ 1 : జూన్ 30, 1989న సురేంతర్ పాస్‌బుక్ ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ రూ.30,000 చూపుతున్నది. కింద ఇచ్చిన వివరాల నుంచి బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి

1. శ్రీనుకు 1989 జూన్ 25వ తేదీన జారీచేసిన రెండు చెక్కులలో ఒకటి రూ.1,000 మరొకటి రూ. 2,500. రూ. 2,500ల చెక్కును 5-7-89న చెల్లింపు నిమిత్తం దాఖలు చేయడం జరిగింది.

2. మరొక ఖాతాకు సంబంధించిన ఒక క్రెడిట్, రూ. 250 పాస్‌బుక్‌లో కనపడుతున్నది.

3. వసూలు నిమిత్తం 22-6-89న బాంకులో డిపాజిట్ చేసిన చెక్కులు రూ. 3000, రూ. 4,000, రూ. 5,000లలో రూ. 4,000ల చెక్కు 30-6-89న వసూలు అయింది.

4. వడ్డీ కింద రూ. 800, బాంకు ఖర్చుల కింది రూ.150 డెబిట్ చేసిన మొత్తాలు పాస్ బుక్‌లో కనపడుతున్నా, వాటికి నగదు పుస్తకంలో రాయలేదు.

5. బాంకు వసూలు చేసిన ప్రభుత్వ పెట్టుబడుల మీద వడ్డీ రూ. 6,000 పాస్‌బుక్‌లో రాసినా, నగదు పుస్తకంలో నమోదు చేయలేదు.

6. మే నెలలో బాంకు డిస్కౌంట్ చేసిన వసూలు హుండీ రూ.5,000 28 జూన్ 1989 న అనాదరణకు లోనయి పాస్‌బుక్‌లో డెబిట్ చేయడమైంది.

జవాబు

30-6-1989 బాంకు నిల్వల సమన్వయ పట్టీ

		రూ.	రూ.
	పాస్‌బుక్ ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ		30,000
కూ:	జారీ చేసినా చెల్లింపుకు దాఖలు కానివి	2,500	
"	పాస్‌బుక్‌లో రాసిన ఒక తప్పు క్రెడిట్	250	
"	బాంక్ వసూలు చేసిన ప్రభుత్వ పెట్టుబడులపై వడ్డీ, నగదు పుస్తకంలో రాయలేదు.	6,000	8,750
			38,750
తీ:	డిపాజిట్ చేసినా వసూలు కాని చెక్కులు	8,000	
"	పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన ఓవర్ డ్రాఫ్ట్ పై వడ్డీ బాంకు ఖర్చులు	950	
"	పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన అనాదరణకు లోనయిన వసూలు హుండీ	5,000	13,950
	నగదు పుస్తకం ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ		24,800

BRAOU

ఉదాహరణ 2 :

డిసెంబరు 31, 1989న మధు నగదు పుస్తకం రూ. 10,000 క్రెడిట్ నిల్వ చూపుతున్నది., (బాంకు ఆఫ్ ఇండియాతో) ఈ తేదీకి ముందుగా జారీ చేసిన చెక్కులు రూ.13,200 లలో, రూ. 2,500ల చెక్కులు మాత్రమే చెల్లింపు కోసం దాఖలు అయ్యాయి. ఖాతాదారు ఇచ్చిన చెక్కు రూ. 1,500 నగదు పుస్తకంలో డిసెంబరు నెలలో రాసినా, వసూలు నిమిత్తం బాంకుకు పంపలేదు. డిసెంబరు నెలలో రూ. 3,500 ల చెక్కులు డిపాజిట్ చేయగా, రూ. 3,000 ల చెక్కులకు మాత్రమే క్రెడిట్ ఇవ్వడం జరిగింది. నగదు పుస్తకంలో వసూళ్ళ వైపు ఉన్న ఒక పేజీ కూడగా వచ్చిన మొత్తం రూ. 8,760 లను పక్కి పేజీకి రూ. 7,860గా తీసుకు వెళ్ళడమైంది. ఒక ఖాతాదారు ఇచ్చిన రూ. 8,000 ల చెక్కు వసూలు నిమిత్తం 26 డిసెంబరున బాంకుకు పంపిన నగదు పుస్తకంలో రాయలేదు. బాంకు ఖర్చులు రూ. 10 లకు, ఓవర్ డ్రాఫ్ట్ పై వడ్డీ రూ. 200 లకు, స్థాయీ ఉత్తర్వుల నుసరించి చెల్లించిన బీమా ప్రీమియం రూ. 190 లకు పాస్‌బుక్ లో మాత్రమే డెబిట్ కనబడుతున్నది. పెట్టుబడులపై వడ్డీ రూ. 1,000 బాంకు వసూలు చేసి పాస్‌బుక్ లో క్రెడిట్ చేశారు. దీనికి సంబంధించిన పద్దులను నగదు పుస్తకంలో రాయలేదు.

బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి.

జవాబు

30–12–1989 బాంకు నిల్వల సమన్వయ పట్టీ

		రూ.	రూ.
	నగదు పుస్తకం ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ		10,000
కూ :	నగదు పుస్తకంలో రాసినా బాంకులో డిపాజిట్ చేయని చెక్కు	1,500	
"	డిపాజిట్ చేసినా వసూలు కాని చెక్కులు	500	
"	పాస్‌బుక్ లో మాత్రమే డెబిట్ చేసిన బాంకు ఖర్చులు	10	
"	పాస్‌బుక్ లో మాత్రమే డెబిట్ చేసిన ఓవర్ డ్రాఫ్ట్ పై వడ్డీ	200	
"	బాంకు చెల్లించిన బీమా ప్రీమియం, నగదు పుస్తకంలో రాయలేదు	190	2,400
			12,400
తీ :	జారీ చేసినా దాఖలు కాని చెక్కులు	10,700	
"	నగదు పుస్తకం వసూళ్ల వైపు నుంచి మళ్ళీ పేజీకి తక్కువగా తీసుకు వెళ్ళిన మొత్తం	900	
"	బాంకులో డిపాజిట్ చేసినా, నగదు పుస్తకంలో రాయని చెక్కు	8,000	
"	పాస్‌బుక్ లో మాత్రమే క్రెడిట్ చేసిన పెట్టుబడుల మీద వడ్డీ	1,000	20,600
	పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ		8,200

పై ఉదాహరణలో ప్రారంభాంశం నగదు పుస్తకం ప్రతికూల నిల్వ కాగా పాస్‌బుక్ నిల్వ కూడా ప్రతికూల నిల్వ కాకుండా అనుకూల నిల్వ అని గమనించండి. తీసివేయ వలసిన అంశాల మొత్తం అందుబాటులోని మొత్తం కన్నా ఎక్కువగా ఉండటం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ కారణం వలన ప్రతికూల నిల్వ అనుకూల నిల్వగా మారుతుంది. ఇదే విధంగా అనుకూల నిల్వతో ప్రారంభించిన సందర్భంలో అది ప్రతికూలనిల్వగా కూడా మారవచ్చు. క్రింద ఇచ్చిన ఉదాహరణలో ఈ విషయం తెలుసుకుంటారు.

ఉదాహరణ – 3

కృష్ణ పాస్‌బుక్ 31-12-1989 న రూ. 6,000 ల క్రెడిట్ నిల్వ చూపుతుండగా, నగదు పుస్తకంలో బాంకు వరస మరొక మొత్తాన్ని చూపుతున్నది. బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారుచేయండి.

1. 31-12-1989 వరకు బాంకులో డిపాజిట్ చేసిన రూ. 4,357 చెక్కులలో, సురేష్ ఇచ్చిన చెక్కు రూ. 900 లది 3-1-1990న వసూలు అయింది.

BRAOU

2. హోమి అండ్ కంపెనీ జారీ చేసిన రూ. 1,250 ల చెక్కును పారపాటున నగదు పుస్తకంలో రెండు సార్లు రాయడమైంది.

3. ఆ నెలలో జారీ చేసిన రూ. 4,000 ల చెక్కులలో రూ 500 చెక్కులు చెల్లింపు కోసం 31-12-1989 వరకు దాఖలు చేయలేదు.

4. పాస్‌బుక్‌లో క్రెడిట్ చేసిన రూ. 53 వడ్డీ కి సంబంధిత పద్దును నగదు పుస్తకంలో రాయలేదు.

5. పాస్‌బుక్‌లో కనబడుతున్న బాంకు చెల్లించిన భీమా ప్రీమియం రూ.483 లను నగదు పుస్తకంలో రాయలేదు.

6. రామ్ అండ్ కంపెనీ వారుగా బాంకులో డిపాజిట్ చేసిన రూ. 5,200 లను పాస్‌బుక్‌లో 26-12-1989న రాయగా, నగదు పుస్తకంలో 2-1-1990న రాయడమైంది.

7. ఒక ఋణదాతకు ఇచ్చిన రూ. 2,600ల చెక్కును నగదు పుస్తకం బాంకువరసలో రూ. 6,200 లుగా రాయడమైంది. ఈ చెక్కు చెల్లింపు నిమిత్తం 28న డిసెంబరున దాఖలు అయింది.

8. నగదు పుస్తకంలో క్రెడిట్ వైపునున్న ఒక పేజీ కూడగా వచ్చిన మొత్తం రూ. 2,501 లను పక్క పేజీకి రూ. 2,051 గా తీసుకు వెళ్ళడం జరిగింది.

9. నగదు పుస్తకం నమూళ్ళ వైపు బాంకు వారు రూ.500 లను తక్కువగా కూడటమైంది.

10. అశోక్ ఇచ్చిన రూ. 210 చెక్కును అనాదరించడవల్ల బాంకు కృష్ణ ఖాతాను డెబిట్ చేసింది. ఈ అనాదరణ విషయం నగదు పుస్తకంలో చూపలేదు.

జవాబు

30–12–1989 బాంకు నిల్వల సమన్వయ పట్టీ

		రూ.	రూ.
	పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ		6,000
కూ:	డిపాజిట్ చేసినా, పాస్‌బుక్‌లో క్రెడిట్ చేయని చెక్కు	900	
"	భీమా ప్రీమియం మొత్తం బాంకు డెబిట్ చేసినా నగదు పుస్తకంలో రాయలేదు	483	
"	నగదు పుస్తకంలో ముందుకు తీసుకొన్న తప్పు	450	
"	పాస్‌బుక్‌లో డెబిట్ చేసిన అనాదరణకు లోనయిన చెక్కును నగదు పుస్తకంలోరాయలేదు	210	2,043
			8,043
తీ:	జారీ చేసిన చెక్కును పారపాటున రెండు సార్లు నగదు పుస్తకంలో రాయడమైంది	1,250	
"	జారీ చేసినా దాఖలు కాని చెక్కులు	1,500	
"	పాస్‌బుక్‌లో క్రెడిట్ చేసిన వడ్డీ నగదు పుస్తకంలో రాయలేదు	53	
"	బాంకులో ఒక ఖాతాదారు నేరుగా కట్టిన మొత్తం నగదు పుస్తకంలో రాయలేదు	5,200	
"	నగదు పుస్తకంలో రాసిన ఎక్కువ మొత్తం	3,600	
"	నగదు పుస్తకంలో కూడికలో తప్పు	500	12,103
	నగదు పుస్తకం ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ		4,060

BRAOU

8.3 నగదు పుస్తకం, పాస్‌బుక్ ఇచ్చినప్పుడు వ్యత్యాసానికి గల కారణాలను తెలుకోవడం

నగదు పుస్తకాన్ని పాస్‌బుక్‌ను సరిపోల్చి వ్యత్యాసానికి కారణమైన అంశాలను తెలుసుకొనే విధానాన్ని ఇంతకు ముందే మనం తెలుసు కొన్నాం. రెండు పుస్తకాలు ఒకే కాల వ్యవధికి సంబంధించినప్పుడు పుస్తకాలను సరిపోల్చే పద్ధతిని ఇంతకు ముందే తెలుసుకొన్నాం. కాని నగదు పుస్తకం ఒక నెలకు సంబంధించినదై పాస్‌బుక్ ఆ తరవాత నెలకు సంబంధించినప్పుడు ఈ రెండు పుస్తకాలను సరిపోల్చి వ్యత్యాసానికి కారణమైన అంశాలను తెలుసుకొనే పద్ధతి కొద్దిగా భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు నగదు పుస్తకంలో డిసెంబరు నెలాఖరుకు సంబంధించిన వ్యవహారాలు ఉన్నట్లయితే పాస్‌బుక్ జనవరి మొదటి నెల కొన్ని రోజులకు సంబంధించినదని అనుకొందాం. ఇట్లాంటి సందర్భంలో పాస్‌బుక్‌లోని వేసిన అంశాలు వరుసలో కనబడుతున్న కొన్ని అంశాలు నగదు పుస్తకం డెబిట్ వైపున కూడా కనబడుతున్నట్లయితే వాటిని వ్యత్యాసానికి కారణమైన అంశాలుగా గుర్తించాలి. ఇట్లా ఎందుకు చేయాలంటే ఈ రెండు పుస్తకాలు వేరు వేరు కాల వ్యవధులకు సంబంధించినవైనందువల్ల ఏదైనా ఒక అంశం రెండు పుస్తకాలలోను కనబడుతున్నట్లయితే, ఆ అంశం డిసెంబరు 31 నతేదీన, రెండు పుస్తకాలలోను లేని అంశమై ఉండబట్టి అది వ్యత్యాసానికి కారణమౌతుంది. కింద ఇచ్చిన అభ్యాసంలో ఈ విషయాన్ని చూపడమైంది.

ఉదాహరణ 4

కింద ఇచ్చిన నగదు పుస్తకం పాస్‌బుక్‌ల నుంచి సేకరించిన సమాచారం సహాయంతో 1988 డిసెంబర్ 31న తేదీ నాటికి బాంకు విల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి.

Dr. నగదు పుస్తకం (బాంకు వరుసలు మాత్రం) Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.	తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం రూ.
1988				1988			
డి.1	To తెచ్చిన విల్వ		5,000	డి. 3	By వేతనాల ఖాతా		1,600
" 3	To రామ్		900	" 5	By చిల్లర నగదు ఖాతా		100
" 5	To వినోద్		840	" 6	By అప్పుమీద వడ్డీ ఖాతా		33
" 9	To అజయ్		550	" 9	By సొంత వాడకాల ఖాతా		500
"13	To పెట్టుబడులమీద వడ్డీ ఖాతా		600	" 10	By బాంకు ఖర్చుల ఖాతా		11
" 19	To రాజేష్		240	" 19	By మోహన్		900
" 23	To సురేష్		580	" 28	By ప్రకాష్		125
" 30	To విజయ్		2,575	" 29	By గణేష్		250
" 31	To మహేష్		482	" 30	By జీతాల ఖాతా		1,200
					By తేల్చిన విల్వ		7,048
			11,767				11,767
జ. 1	To తెచ్చిన విల్వ		7,048				

BRAOU

బాంక్ పాస్‌బుక్

తేదీ	వివరాలు	మొత్తం రూ.	తేదీ	వివరాలు	మొత్తం రూ.
జ. 1	To ప్రకాష్	125	జ. 1	By తెల్సిన నిల్వ	4,366
" 2	To గణేష్	250	" 3	By విజయ్	2,575
" 3	To కమీషన్ ఖాతా	3	" 4	By నగదు ఖాతా	600
" 3	To టెలిఫోన్ కంపెనీ ఖాతా	600	" 5	By మనోహర్	250
" 6	To శ్యామ్	1,200	" 6	By మహేష్	482
" 6	To కమీషన్ ఖాతా	2			
" 6	To ప్రసాద్	125			

గమనిక : తేలికగా అర్థమవ్వాలనే ఉద్దేశంతో పైన చూపిన పాస్‌బుక్ ఆపర్జాఖాతాలో ఇవ్వడమైంది.

జవాబు

1988 డిశంబర్, 31వ తేదీన బాంకు నిల్వల సమన్వయ పట్టీ.

		రూ.	రూ.
	నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ		7,048
కూ. :	చాలు కాని జారీ చేసిన చెక్కులు		
	ప్రకాష్ 125		
	గణేష్ 250		
	------	375	375
			7,423
తీ. :	డిపాజిట్లు చేసినా జమలు కానివి		
	విజయ్ 2,575		
	మహేష్ 482	3,057	3,057

	పాస్‌బుక్ ప్రకారం బాంకు నిల్వ		4,366

8.4 నగదు పుస్తకం నిల్వను సరిచేయడం

కొన్ని అంశాలు పాస్‌బుక్‌లోనే కనబడుతూ ఉంటాయని, వాటి సంబంధిత పద్దులను నగదు పుస్తకంలో ఇంకా రాసి ఉండపోవచ్చని మనం తెలుసుకొన్నాం. పాస్‌బుక్‌లో కనబడుతున్నకొన్ని అంశాలను పొందు పరచడం ద్వారా నగదు పుస్తకం నిల్వను సరిచేయవలసిన అవసరం కొన్ని సందర్భాలలో కలుగుతుంది. సంబంధిత కాలవ్యవధికి చెందిన కొన్ని అంశాలు పాస్‌బుక్‌లో కనబడుతున్న కారణం చేత ఈ సవరణ అవసరమవుతుంది. ఇట్లాంటి అంశాలకు ఉదాహరణలుగా కింది వాటిని పేర్కొనవచ్చు. బాంకు ఖర్చులు, అనుమతించిన లేదా జమలు చేసిన వడ్డీ, బాంకు వేరుగా చేసిన చెల్లింపులు లేదా వ్యాపారస్తుని తరపున బాంకు జమలు చేసిన మొత్తాలు. ఈ వ్యవహారాలను నగదు పుస్తకంలో రాయడం వల్ల నగదు పుస్తకంలోని అసలు నిల్వను తెలుసుకోవచ్చు. ఉదాహరణ 1లోని అంశాల ఆధారంగా నగదు పుస్తకంలోని నిల్వను సరిచేసే ఉదాహరణ కింద ఇవ్వడమైంది.

BRAOU

Dr. నగదు పుస్తకం Cr.

	రూ.				రూ.
To పెట్టుబడుల మీద వడ్డీ ఖాతా	6,000		By తెచ్చిన నిల్వ		24,800
To తెచ్చిన నిల్వ	24,750		By ఓవర్ డ్రాఫ్ట్ మీద వడ్డీ ఖాతా		800
			By బాంకు ఖర్చుల ఖాతా		150
			By పార్టీ ఖాతా (అనాదరించిన నమూనా హుండీ)		5,000
	30,750				30,750

జవాబు : పరిచేసిన (సర్దుబాటు చేసిన) నగదు పుస్తకం నిల్వ రూ. 24,750.

నగదు పుస్తకం నిల్వను సరిచేయడానికి పాస్‌బుక్‌లో మాత్రమే కనపడుతున్న అంశాలను నగదు పుస్తకంలో రాయవలసి ఉంటుంది. జమ చేసినా వసూలు కాని చెక్కులను జారీచేసినా చెల్లింపుకు, దాఖలు కాని చెక్కులను సర్దుబాటు చేయవలసిన అవసరం లేదని కూడా గమనించండి.

8.5 సారాంశం

నగదు పుస్తకం నిల్వ అనుకూల నిల్వ కావచ్చు లేదా ప్రతికూల నిల్వ కావచ్చు. అదే విధంగా పాస్‌బుక్ కూడా అనుకూల నిల్వను గాని ప్రతికూల నిల్వను గాని చూపించవచ్చు. ప్రారంభాంశం అనుకూల నిల్వ అయినప్పుడు తెలియని పుస్తకం ప్రతికూల నిల్వ చూపించవచ్చు. ఆదేవిధంగా ప్రారంభాంశం ప్రతికూల నిల్వ అయినప్పుడు తెలియని పుస్తకం అనుకూల నిల్వను చూపవచ్చు. వీటివల్ల వ్యత్యాసానికి గల కారణాలను తెలుసుకోడానికి అవలంబించే పద్ధతి, వ్యత్యాసానికి గల కారణాల ప్రభావాన్ని వివరించే పద్ధతి, సమన్వయ పట్టీని రూపొందించే విధానంలో మార్పు ఉండదు.

సాధారణంగా రెండు పుస్తకాలను పరిపోల్చిన తరవాత వ్యత్యాసానికి కారణమైన అంశాల పట్టికను అభ్యాసంలో ఇవ్వడం జరుగుతుంది. ఒక్కొక్కసారి నగదు పుస్తకాన్ని పాస్‌బుక్‌ని రెండింటిని కూడా ఇచ్చి వ్యత్యాసానికి గల కారణాలను తామే కనుక్కొని సమన్వయ పట్టిని తయారు చేసే పరిస్థితిని విద్యార్థి ఎదుర్కొవచ్చు. అట్లాంటి సందర్భాలలో ఆ రెండు పుస్తకాలు ఒకే కాల వ్యవధికి సంబంధించినవిగా గాని లేదా రెండు వరస క్రమంలో ఉన్న కాల వ్యవధులకు సంబంధించినవై గాని ఉండవచ్చు.

అట్లాంటి సందర్భాలలో విద్యార్థి మొట్ట మొదటి వ్యత్యాసానికిగల కారణాల అంశాల పట్టిక తయారుచేసి ఆతరవాత రెండు పుస్తకాలలో దేన్నయినా ప్రారంభాంశంగా స్వీకరించి సమన్వయ పట్టిని తయారుచేయవచ్చు.

రెండు పుస్తకాలను సమన్వయం చేసిన తరవాత ఒక్కొక్కసారి నగదు పుస్తకంలోని నిల్వను సర్దుబాటు చేయవలసిన అవసరం రావచ్చు. పాస్‌బుక్‌లో కనపడుతూ ఆ కాలవ్యవధికి సంబంధించిన అంశాలను నగదు పుస్తకంలో పొందుపరచడం ద్వారా నగదు పుస్తకం నిల్వను సరిచేయవచ్చు.

8.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు.

1. ఓవర్ డ్రాఫ్ట్‌నిల్వతో బాంకునిల్వల సమన్వయ పట్టీని మీరు ఎట్లా తయారు చేస్తారు ?
2. నగదు పుస్తకం నిల్వను మీరు ఎట్లా సరిచేస్తారు ?

BRAOU

B . వ్యాస రూప ప్రశ్నలు

1. ఓవర్ డ్రాఫ్ట్ నిల్వతో బాంకునిల్వల సమన్వయపట్టీని మీరు ఎట్లా తయారు చేస్తారు? ఉదాహరణ పూర్వకంగా వివరించుము.

అభ్యాసాలు

1. జూన్ 30, 1989న రవీందర్ పాస్‌బుక్ రూ.35,000ల డెబిట్ నిల్వ చూపుతున్నది. కిందిచ్చిన వివరాలనుంచి బాంకు నిల్వల సమన్వయపట్టీని తయారు చేయండి.

   a. రూ. 500, రూ.600, రూ.700లు విలువగల చెక్కులు జూన్ 30వ తేదీ లోపల జారీచేసినా, కేవలం రూ. 500ల చెక్కు మాత్రమే చెల్లింపు కోసం జూన్ 30 లోపల బాంకులు అయింది.

   b. ఒక ఖాతాదారు రూ.2,000లు బాంకులో నేరుగా జమచేశాడు. దీనికి సంబంధించిన పద్దును నగదు పుస్తకంలో రాయలేదు.

   c. ఖాతాదారుని దగ్గరనుంచి వచ్చిన చెక్కు రూ. 5,000, వసూలు నిమిత్తం బాంకుకు జూన్ 15వ పంపినా, నగదు పుస్తకంలో రాయలేదు.

   d. వసూలుకు బాంకులో వేసిన రూ. 9,000ల చెక్కులలో, రూ. 3000 చెక్కులు జూలైలో వసూలయ్యాయి.

   e. స్థాయీ ఉత్తర్వుల ననుసరించి బాంకు చెల్లించిన భీమా ప్రీమియమ్ రూ 500.

   f. బాంకు ఖర్చులకు డెబిట్ చేసిన రూ.50 పాస్‌బుక్‌లో మాత్రంకన్పిస్తున్నాయి.

   (జవాబు : నగదు పుస్తకం ప్రకారం ఓవర్‌డ్రాఫ్ట్ నిల్వ రూ. 39,750.)

2. డిసెంబరు 31, 1989న పాస్‌బుక్ రూ. 5,000లు క్రెడిట్ నిల్వ చూపుతున్నది . ఈ తేదీ లోపల జారీ చేసిన రూ.1,000 చెక్కులలో రూ.300ల చెక్కులు ఇంకా చెల్లింపుకు దాఖలు కాలేదు. రూ. 150 చెక్కు వసూలు నిమిత్తం బాంకుకు డిసెంబరు 26వ పంపినా, నగదు పుస్తకంలో రాయలేదు. బాంకు పాస్‌బుక్‌లో క్రెడిట్ చేసిన వడ్డీ రూ. 40, బ్యాంకు ఖర్చులు రూ. 10 పాస్‌బుక్‌లో మాత్రం కన్పిస్తున్నాయి. నగదు పుస్తకంలో వీటికి సంబంధించిన పద్దులు రాయలేదు. 2వ నెంబరు ఖాతాలో రూ. 1,200 చెక్కుచేస్తే బాంకువారు ఈ ఖాతాలో తప్పు క్రెడిట్ ఇచ్చారు. పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసి అనాదరించిన బిల్లు రూ 500 . రూ.700 చెక్కులు వసూలు కోసం బాంకుకు పంపినా పాస్‌బుక్‌లో మాత్రం క్రెడిట్ చేయలేదు.

   (జవాబు : నగదు పుస్తకం ప్రకారం బాంకు నిల్వ రూ.4,520.)

3. కింద ఇచ్చిన వివరాలనుంచి 1989, డిసెంబర్ 31 వ తేదీవ బాంకు నిల్వ సమన్వయ పట్టీ తయారుచేయండి.

		రూ.
నగదు పుస్తకం ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ	-----	1,000
జారీచేసినాచెల్లింపుకు దాఖలు కాని చెక్కులు	-----	2,000
డిపాజిట్ చేసినా వసూలుకాని చెక్కులు	-----	5,000
బాంకు వసూలు చేసి పాస్‌బుక్‌లో క్రెడిట్ చేసిన లాభాంశం	-----	1,200
పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన బాంకు ఖర్చులు	-----	20
ఒక ఖాతాదారు నేరుగా బ్యాంకులో కట్టిన డబ్బు	-----	500
ఉత్తర్వుల ప్రకారం బాంకు ఒక ప్రామిసరీ నోటుపై చెల్లించింది ఈ వ్యవహారం నగదు పుస్తకంలో నమోదు కాలేదు.	-----	500

   (జవాబు : పాస్‌బుక్ ప్రకారం అనుకూల నిల్వ రూ. 2,820)

BRAOU

4. కింది వివరాలనుంచి బాంకు నిల్వల సమన్వయపట్టీ తయారు చేయండి.

నా నగదు పుస్తకం 31, డిసెంబరు, 1989 న రూ.2,000 ఓవర్ డ్రాఫ్ట్ చూపుతున్నది. నేను జారీచేసిన రూ. 5,000ల చెక్కులలో రూ. 3,000ల చెక్కులు చెల్లింపు కోసం దాఖలు కాలేదు. వసూలు చేయడానికి బ్యాంకులో 26. డిసెంబర్‌న వేసిన రూ.800ల చెక్కులలో, రూ.500 చెక్కులు మాత్రమే పాస్‌బుక్‌లో క్రెడిట్ అయ్యాయి. ఒక ఖాతాదారు వేరుగా బాంకులో కట్టిన డబ్బు రూ. 300లు పాస్‌బుక్‌లో మాత్రమే రాయడమైంది. బాంకు రూ.700లు పెట్టుబడుల మీద వడ్డీ వసూలు చేసింది. పాస్‌బుక్‌లో డెబిట్ చేసినవి - ఓవర్‌డ్రాఫ్ట్ పై వడ్డీ రూ. 150, బీమా ప్రీమియమ్ రూ.200 , బాంకుఖర్చులు రూ.50, డెబిట్ చేసిన అవాదరించిన బిల్లు రూ 800.

(జవాబు : పాస్‌బుక్ ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ రూ. 500)

5. 1989, జూన్ 30న అశోక్ పాస్‌బుక్ రూ.15,000ల డెబిట్ నిల్వ చూపుతున్నది. కింద ఇచ్చిన సమాచారం ఆధారంగా బాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారుచేయండి.

a) క్రెడిట్ కాని చెక్కులు రూ. 5,000

b) నగదు పుస్తకం వసూళ్ళవైపు ఉన్న ఒక్క పేజీలోని అంశాలను కూడగా వచ్చిన మొత్తం రూ. 13,990, ఈ పేజీకి రూ.13,609 గా తీసుకొని పొడం జరిగింది.

c) అశోక్ అతని No 2 ఖాతా నుద్దేశించి రాసిన రూ.5000 ల చెక్కు పొరపాటున బాంకర్లు ఈ పాస్‌బుక్‌లో డెబిట్ చేశారు.

d) పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన ఓవర్ డ్రాఫ్ట్ పై వడ్డీ రూ.200

e) జారీచేసినా దాఖలుకాని చెక్కులు రూ.3,000

f) పెట్టుబడులపై వడ్డీ రూ. 800, బాంకు వసూలు చేసినా, నగదు పుస్తకంలో రాయడం జరగలేదు.

(జవాబు : నగదు పుస్తకం ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ రూ.13,181)

6. 1990 జనవరి నెలకు సంబంధించిన నగదు పుస్తకం పాస్‌బుక్‌ల నుంచి సేకరించి కింద ఇచ్చిన సమాచారం ఆధారంగా బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేసి నగదు నిల్వను సరిచేయండి.

నగదు పుస్తకం (బాంకు వరసలు మాత్రమే)

తేదీ	వివరాలు	రూ.	తేదీ	వివరాలు	రూ.
1990			1990		
జన. 2	To నగదు	6,000	జన. 2	By పటేల్ అండ్ సన్స్	800
" 5.	To డేవిడ్ అండ్ కంపెనీ	500	" 3.	By శాస్త్రి అండ్ కంపెనీ	1,000
" 16.	To రవిశంకర్	700	" 4.	By దేశాయ్ అండ్ సన్స్	2,000
" 20.	To నగదు	600	" 16.	By అశోక్ అండ్ కంపెనీ	1,200
" 22.	To రాయ్ అండ్ సన్స్	900	" 22.	By నగదు	500
" 27	To జాన్సన్ అండ్ సన్స్	400	" 24.	By రాకేష్ అండ్ కంపెనీ	300
" 30	To గోపాల్ అండ్ కం.	550	" 31.	By తేల్చిన నిల్వ	3,850
		9,650			9,650
ఫిబ్ర. 1	To తెచ్చిన నిల్వ	3,850			

BRAOU

పాస్‌బుక్

తేదీ	వివరాలు	Dr.	Cr.	Dr.or Cr.	నిల్వ
1990					
జన. 2.	By నగదు		6,000	Cr.	6,000
" 4.	To పటేల్ అండ్ సన్స్	800		Cr.	5,200
" 4.	To శాస్త్రి అండ్ కం.	1,000		Cr.	4,200
" 10.	By డేవిడ్ అండ్ కం.		500	Cr.	4,700
" 15.	To దేశాయ్ అండ్ సన్స్	2,000		Cr.	2,700
" 19.	By రవిశంకర్ చెక్కు		700	Cr.	3,400
" 20.	By నగదు		600	Cr.	4,000
" 22.	To నగదు	500		Cr.	3,500
" 24.	By రాజ్ అండ్ సన్స్		900	Cr.	4,400
" 31.	To చెల్లించిన ప్రీమియం	200		Cr.	4,200
" 31.	To బాంకు ఖర్చులు	20		Cr.	4,180

(జవాబు : సరిచేసిన నగదు పుస్తకం నిల్వ రూ. 3,630)

7. ప్రకాశ్ నగదు పుస్తకం బాంకు వరసల నుంచి, సంబంధిత పాస్‌బుక్ నుంచి కింద ఇచ్చిన వివరాల ఆధారంగా జనవరి 31 తేదీన గల బాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారు చేయండి.

నగదు పుస్తకం (బ్యాంకు వరసలు మాత్రమే)

1990							
జన. 1	To తెచ్చిన నిల్వ		4,000	జన. 3.	By సొంత వాడకాలు		1,200
" 12.	" మోహన్		1,500	" 4.	" జీతాలు		600
" 12.	" ప్రసాద్		2,000	" 15.	" అశోక్		2,500
" 19.	" చందూ		1,600	" 18.	" మనోహర్		1,250
" 28.	" సురేష్		3,000	" 29.	" మహేష్		4,000
" 29	" నరేష్		2,500	" 30.	" ప్రకాష్		3,000
" 31	" అజయ్		2,725	" 31.	" మూర్తి		2,200
				" 31.	" తేల్చిన నిల్వ		2,575
			17,325				17,325
ఫిబ్ర. 1	To తెచ్చిన నిల్వ		2,575				

పాస్‌బుక్

			1990			
1990						
ఫిబ్ర.1	To తెచ్చిన నిల్వ	1,350	ఫిబ్ర.3	By లాభాంశం		800
2	To మహేష్	4,000	5	By సురేష్		3,000
3	To ప్రకాష్	3,000	6	By ప్రవీణ్		250
6	To జీతాలు	1,000	8	By నరేష్		2,500
9	To అజిత్	400	9	By అజయ్		2,725

BRAOU

8.7 పదకోశం

1. ఓవర్ డ్రాఫ్ట్ : ఖాతాలో ఉన్న మొత్తం కన్నా ఎక్కువ మొత్తాన్ని తీసుకొన్నప్పుడు, అట్లా తీసుకున్న ఎక్కువ మొత్తాన్ని ఓవర్ డ్రాఫ్ట్ అంటారు. అంటే వ్యాపారస్తుడు బాంకు వారికి ఈ మొత్తం బాకీ పడినట్లు భావించాలి. ఇది బాంకు వారి పూర్వానుమతితో బాంకులో వ్యాపారస్తునికి ఉన్న మొత్తం కన్నా ఎక్కువ మొత్తాన్ని సూచిస్తుంది. దీన్ని 'ప్రతికూల నిల్వ' అని కూడా వ్యవహరిస్తారు. ఓవర్ డ్రాఫ్ట్ ఉన్నప్పుడు నగదు పుస్తకం క్రెడిట్ నిల్వను, పాస్‌బుక్ డెబిట్ నిల్వను చూపిస్తాయి.

2. ప్రతికూల నిల్వ : ప్రతికూల నిల్వను ఓవర్ డ్రాఫ్ట్ అంటారు. అంటే వ్యాపారస్తుడు తన ఖాతాలో ఉన్న మొత్తం కన్నా ఎక్కువగా తీసుకొన్న మొత్తం.

రచన, అనువాదం : ఆచార్య వి. విశ్వనాథం.

BRAOU

భాగం–9 : వాణిజ్య హుండీలు

విషయ క్రమం

9.0 ఉద్దేశాలు
9.1 పరిచయం
9.2 నిర్వచనం
9.3 హుండీలతో వ్యవహరించే వ్యక్తులు
9.4 ముఖ్యాంశాలు
9.5 లాభాలు
9.6 హుండీలనుపయోగించే పద్ధతులు
9.7 హుండీని తగ్గింపుకు పరిష్కారం చేయడం
9.8 హుండీల నవీకరణ
9.9 స్వీకర్త /ఋణగ్రస్తుని దివాలా
9.10 సారాంశం
9.11 అవగాహన ప్రశ్నలకు జవాబులు
9.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు
9.13 పదకోశం

9.0 ఉద్దేశాలు

ఈ పాఠ్యభాగంలో హుండీల – స్వభావాలను చర్చించ డమైంది. అంతేగాక, హుండీ వ్యవహారాలను జరిపే వివిధ వ్యక్తుల ఖాతా పుస్తకాలలో, వేర్వేరు సందర్భాలలో, రాయవలసిన అకౌంటింగ్ పద్ధతులను కూడా విద్యార్థులు తెలుసుకొంటారు.

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత మీరు :

- హుండీ అంటే ఏమిటో నిర్వచించ గలుగుతారు.
- హుండీలతో వ్యవహరించే వ్యక్తులను గుర్తించ గలుగుతారు.
- ప్రామిసరీనోటుకు, బిల్లు లేదా హుండీకి మధ్యగల వ్యత్యాసాన్ని తెలుసుకొంటారు.
- వివిధ పద్ధతుల కింద ఇచ్చిన అభ్యాసాలను చేయగలుగుతారు.

9.1 పరిచయం

సమాజంలోని అనేకమైన అవసరాలను సంతృప్తి పరచడానికి వ్యాపార ప్రపంచంలో వివిధ రకాలైన వస్తువులను తయారు చేసి విక్రయిస్తారు. విక్రయ దారులు తగిన పైకం తీసుకొని కొనుగోలు దారుకు కావలసిన వస్తువులను, సరుకులను సరఫరా చేస్తారు. కొనుగోలుదారు, మన వంటి సామాన్య వ్యక్తులు కావచ్చు, టోకు వ్యాపారస్తుల నుంచి కొద్ది కొద్ది మొత్తాలలో కొనే చిల్లర వ్యాపారస్తులు కావచ్చు, లేదా పెద్ద పరిమాణాలలో ఉత్పత్తి దార్ల నుంచి కొనుగోలు చేసే టోకువ్యాపారస్తులు కావచ్చు. చిల్లరవ్యాపారస్తులు, టోకువ్యాపారస్తులు సరుకు తిరిగి అమ్మకంచేసే ఉద్దేశంతో కొనుగోలు చేస్తారు. కొనుగోలు దార్లు, ఎల్లపుడూ నగదు ఇచ్చి సరుకు తీసుకోడానికి సంసిద్ధులు కాకపోవచ్చు. సరుకు ధర చెల్లించడానికి వారికి మరికొంత కాలవ్యవధి అవసరం ఉండవచ్చు. ఇలాంటి అవసరం మూలంగానే వాణిజ్యప్రపంచంలో అరువు అమ్మకం అనేది వాడుకలోకి వచ్చింది. అరువు అమ్మకంలో, కొనుగోలుదారు తాము కొన్న సరుకు ధరను కొద్ది రోజుల తరవాత చెల్లిస్తానని వాగ్దానం చేస్తాడు.

BRAOU

అయితే కేవలం నోటిమాటద్వారా చేసిన వాగ్దానం వల్ల తరువాత ఇబ్బందులు వచ్చే ప్రమాదముంది. కొనుగోలుదారు చెల్లింపును ఎడతెరపిలేకుండా ఒక తేదీ నుంచి మరొక తేదీకి వాయిదా వేయవచ్చు, ఏదోఒక కారణం చూపి బాకీ చెల్లించడానికి నిరాకరించడం కూడా జరగవచ్చు. ఇట్లాంటి శ్రమనుంచి తప్పించుకోడానికి విక్రయదారు; 'అరువు లేదు' అని ప్రకటించి నగదుకు మాత్రమే సరుకు అమ్మవచ్చు. అయితే దీనివల్ల అతని అమ్మకాలు తద్వారా లాభాలు తగ్గే అవకాశముంది. ముఖ్యంగా చిల్లరవ్యాపారస్తులు టోకువ్యాపారస్తుల నుంచి అరువుపై సరుకు తెచ్చుకొని; ఆ సరుకును అమ్మకం జేసి బాకీ జమకడుతూ ఉంటారు. ఈవిధంగా అరువు వ్యవహారం ఇరువురికీ లాభదాయకం. వ్యవహారాలు ఎక్కువ సంఖ్యలో అరువు ప్రాతిపదిక మీదనే జరుగుతూ ఉంటాయి.

పైన చేర్చిన్న పరిస్థితుల దృష్ట్యా అరువువ్యవహారాలు తప్పనివరి అవుతున్నాయి. అయితే, అరువుపై అమ్మకం చేసినప్పుడు, కొనుగోలుదారు తరువుమంచి భవిష్యత్తులో ఒక నిర్దిష్టమైన తేదీన బాకీ చెల్లిస్తాననే రాతమూలకమైన ఖచ్చితమైన వాగ్దానం ఉండటం శ్రేయస్కరం. హుండీద్వారా ఇట్లాంటి ఖచ్చితమైన కట్టుబాటును ఏర్పరచడం జరుగుతుంది. హుండీలను, 'నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు' (Negotiable Instruments) అంటారు. ('చెక్కు' మరొక ఉదాహరణ). హుండీల గురించి మరింత విపులంగా తెలుసుకొందాం.

9.2 నిర్వచనం

భారత అన్యాక్రాంత యోగ్యపత్రాల చట్టం (The Indian Negotiable Instruments Act) ప్రకారం హుండీని ఈ విధంగా నిర్వచించడమైంది.

"నిర్ణీతమైన వ్యక్తికిగాని అతని అనుమతిపొందిన వారికిగాని లేదా పత్రం తెచ్చిన వానికి గాని నిశ్చితమైన ధనాన్ని చెల్లించమనిగాని ఆదేశిస్తూ, ఆదేశించేవ్యక్తి సంతకం చేసిన బేషరతు ఉత్తర్యపత్రమే హుండీ". హుండీ నమూనాను కింద ఇవ్వడమైంది.

స్టాంపు	55, ఎవెన్యూ - 6 సెక్టరు నం. 5. బిలాయి నగర్, సెప్టెంబరు 1, 1989.

పుచ్చుకొన్న విలువకుగాను, నాలుగువేల ఐదువందల రూపాయల మొత్తాన్ని, ఈ తేదీ నుంచి మూడు నెలల తరవాత మాకుగాని మా అనుమతి పొందిన వారికి గాని చెల్లించాలి.

రూ. 4,500/-

శ్రీ నివాస్ కిరణ్

శ్రీ పద్మారావు,
3-4-7 లింగంపల్లి,
హైదరాబాదు - 27.

పై హుండీ నుంచి పద్మారావు అనే వ్యక్తి శ్రీనివాస్ కిరణ్ నుంచి నాలుగువేల ఐదువందల రూపాయల విలువగల సరుకును అరువుపై కొనుగోలు చేసినట్లు గ్రహించగలం. ఈ హుండీ, ఒక నిశ్చితమైన మొత్తాన్ని (రూ॥ 4,500 లు) చెల్లించమని ఋణదాత అయిన శ్రీ నివాస్ కిరణ్, ఋణగ్రస్తుడయిన పద్మారావును ఆదేశిస్తు రాసిన ఉత్తర్యు. పద్మారావు ఈ ఉత్తర్యుకు తన అంగీకారం తెలిపినప్పుడు, మూడు నెలలయిన వెంటనే రూ॥ 4,500 చెల్లిస్తానని దృఢమైన కట్టుబాటుకు ఒప్పుకొన్నట్లు. ఈ విధంగా హుండీ ఇద్దరి వ్యక్తుల మధ్యగల బాకీని నిరూపించడమేగాక, బాకీ మొత్తాన్ని చెల్లించవలసిన నిర్దిష్టమైన తేదీనికూడా నిర్ణయిస్తుంది. ఈ వ్యవహారపు క్రమాన్ని మూడు దశలుగా వివరించవచ్చు - సరుకుమ అరువుపై అమ్మకం జేయడం, హుండీ తయారుచేయడం, నిర్ణీత తేదీన చెల్లింపుచేయడం.

BRAOU

ముఖ్య లక్షణాలు

హుండీల ముఖ్యలక్షణాలను కింద పొందు పరచడమైంది.

1. హుండీ లిఖిత పూర్వకంగా ఉండాలి.
2. హుండీ, విక్రయదారు భవిష్యత్తులో హుండీ మొత్తాన్ని చెల్లించాలని ఆదేశిస్తూ కొనుగోలుదారుపై రాసిన బేషరతు ఉత్తర్వు(Unconditional Order) అయిఉండాలి.
ఉత్తర్వు బేషరతుగా ఉండాలి. ఉదాహరణకు, 'సరుకు లాభానికి అమ్మినట్లయితే' వంటి పదాలు లేదా షరతు ఉండరాదు.
3. హుండీ రాసినవారు(అంటే విక్రయదారు) విధిగా సంతకం చేయాలి.
4. తన అంగీకారాన్ని తెలుపుతూ కొనుగోలుదారు లేదా ఋణగ్రస్తుడు కూడా సంతకం చేయాలి.
5. మొత్తాన్ని ద్రవ్యరూపంలో మాత్రమే రాయాలి.(ఉదా: మూడు వేల రూపాయలు మాత్రమే).
6. గ్రహీత (Payee) అంటే సొమ్ము ఎవరికి చెల్లించాలో వారు, నిర్ణీత వ్యక్తి అయిఉండాలి. అంటే ఫలానా వ్యక్తికే చెల్లింపుచేయాలని పేరు రాయాలి.
7. చెల్లింపుచేయవలసిన ప్రదేశాన్ని కూడా హుండీ లో సూచించాలి.
ఉదా I 'బ్యాంకు ఆఫ్ ఇండియా, వాసవినగర్, సికింద్రాబాదు' వద్ద.

9.3 హుండీలతో వ్యవహరించే వ్యక్తులు PARTIES TO A BILL OF EXCHANGE

a) హుండీకర్త (Drawer): తన సంతకంతో హుండీని తయారుచేసే ఋణదాత. నమూనాలో శ్రీనివాస్ హుండీకర్త

b) హుండీ స్వీకర్త (Drawee): హుండీలో చెల్లించమని నిర్దేశింపబడిన ఋణగ్రస్తుడు. నమూనాలో పద్మారావు హుండీ స్వీకర్త. ఋణగ్రస్తుడయిన స్వీకర్త ఉత్తర్వుకు ఆమోదాన్ని తెలియజేస్తూ సంతకం చేయాలి. అందువల్ల అతనిని స్వీకృతిదారు (Acceptor) అనికూడా వ్యవహరిస్తారు.

c) గ్రహీత : (Payee) హుండీ మొత్తాన్ని ఫలానా వ్యక్తికి చెల్లింపు చేయమని మూడో వ్యక్తి పేరు ఉన్నట్లయితే అతన్ని 'గ్రహీత' అని వ్యవహరిస్తారు. సాధారణంగా హుండీ కర్తకే చెల్లింపు చేయమని నిర్దేశించడం జరుగుతుంది. అప్పుడు హుండీ కర్తే గ్రహీత కూడా అవుతాడు.

అవగాహన ప్రశ్న - 1
హుండీలతో వ్యవహరించే వ్యక్తులెవరు ?

9.4 ముఖ్యాంశాలు

1. గడువు తేదీ (Due date) : ప్రతీ హుండీకి, హుండీ మొత్తం చెల్లించవలసిన నిశ్చిత మైన తేదీ ఉంటుంది. చెల్లింపు జరగవలసిన ఈ తేదీనే గడువు తేదీ అంటాము.
హుండీపై హుండీని రాసిన లేదా తయారు చేసిన తేదీ ఉంటుంది. దీన్ని హుండీ తేదీ (Date of the bill) అంటారు.
ఈ తేదీ నుంచే హుండీ కాలాన్ని (Term of the bill) లెక్కించాలి.

ఉదాహరణకు, సెప్టెంబరు 1, 1989 న మూడు నెలల కాలానికి ఒక హుండీ రాయడం జరిగింది అనుకొందాం. సెప్టెంబరు 1 నుంచి లెక్కిస్తే మూడు నెలల కాలం డిసెంబరు 1వ తారీఖున పూర్తవుతుంది. అయితే హుండీ కాలానికి మరో మూడురోజులు కలిపి గడువు తేదీ నిర్ణయించడం వ్యాపారంలో పరిపాటి. అంటే హుండీపై చెల్లింపు చేయవలసిన తేదీ డిసెంబరు 4, 1989 అవుతుంది. (సెప్టెంబరు 1 + 3 నెలలు + 3 దినాలు). దీన్నే గడువు తేదీ (Due date) అంటాం. హుండీ కాలం ఎంతైనా సరే మూడు దినాలు కలపాలి. ఈ మూడు దినాలను 'అనుగ్రహ దినాలు' (Days of grace) అంటారు. హుండీ స్వీకర్త (Drawee) గడువు తేదీన హుండీ మొత్తాన్ని చెల్లించాలి.

BRAOU

2. హుండీ కాలం (Term of the bill) : హుండీలో ఉన్న కాలవ్యవధిని హుండీ కాలం లేదా 'టెర్మ్' అని అంటారు. నమూనా హుండీలో '3 నెలల తరవాత' అని రాయడమైంది. ఈ 3 నెలలను హుండీ కాలం అంటారు.

3. స్టాంపు : ప్రతీ హుండీకి స్టాంపు చట్టం ప్రకారం బిల్లు మొత్తాన్నమసరించి తగిన స్టాంపులు [illegible]కించాలి.

4. పుచ్చుకొన్న విలువకుగాను (For value received) : హుండీలో 'పుచ్చుకొన్న విలువకు గాను' అనే పదాలను వాడతారు. (నమూనా చూడండి). ఈ పద సమూహం, కొన్న సరుకుకు హుండీ స్వీకర్త ఋణ బాధ్యతను సూచిస్తుంది. హుండీని స్వీకరించడానికి పూర్వమే ఆరువుపై సరుకు కొన్నందుకు గాను హుండీ స్వీకర్త ఋణగ్రస్తుడయి ఉంటాడని గ్రహించాలి.

5. స్వీకృతి (Acceptance) : స్వీకృతి అంటే హుండీపై అడ్డంగా స్వీకర్త లేదా స్వీకృతి దారు 'అంగీకరించాను' అని రాసి సంతకం చేయడం, 'అంగీకరించాను' అని రాయకపోయినా స్వీకర్తసంతకం చేసినట్లయితే అంగీకారం తెలిపినట్లే అవుతుంది. సంతకం చేయడం వల్ల హుండీలోని నిబంధనలను, విషయాలను హుండీ స్వీకర్త అంగీకరించాడని రుజువు అవుతుంది.

స్వీకర్త తన అంగీకారాన్ని తెలుపుతూ సంతకం చేసేవరకు, హుండీకర్త తయారు చేసిన ఉత్తర్వు పత్రం హుండీ అవిపించుకోదు. అది ముసాయిదా హుండీ (Draft Bill) మాత్రమే. దీనికి విలువేమీ లేదు. స్వీకర్త సంతకం లేని ఇలాంటి ముసాయిదా హుండీ నిరర్థక పత్రమవుతుంది. స్వీకర్త సంతకం చేసి తన అంగీకారం తెలిపిన వెంటనే ఈ పత్రం విలువగల హుండీగా మారుతుంది.

స్వీకృతి 'సాధారణ స్వీకృతి, (General acceptance) కావచ్చు. లేదా అసంపూర్ణ స్వీకృతి (Qualified acceptance) కావచ్చు. స్వీకర్త 'అంగీకరించాను' అని రాసి సంతకం చేసినట్లయితే (కేవలం సంతకం చేసినా సరే), సాధారణ స్వీకృతి అవుతుంది. అట్లా కాక, ఏదైనా షరతుతో అంగీకారం తెలిపినట్లయితే (హుండీలోని షరతులు కాక) అది అసంపూర్ణ స్వీకృతి అవుతుంది. కింద పొందుపరచిన నమూనాలను పరికిస్తే ఈ విషయం విశదమవుతుంది.

సాధారణ స్వీకృతికి నమూనా :

స్టాంపు

62 వివేకానంద మార్గం,
భువనేశ్వరం - 9,
ఏప్రిల్ 30, 1989.

పుచ్చుకొన్న విలువకు గాను ఆరువేల రూపాయల మొత్తాన్ని, ఈ తేదీ నుంచి రెండు నెలల తరవాత మాకుగాని, మా అనుమతి పొందినవారికే గాని చెల్లించాలి.

రూ॥ 6,000/-

శ్రీ జె. వి. కృష్ణారావు,
N - 62, వింధ్య పేట,
విజయవాడ - 1.

అంగీకరించాను -
జె. వి. కృష్ణారావు

ఎన్. ఈశ్వరరావు

BRAOU

అసంపూర్ణ స్వీకృతికి నమూనా :

స్టాంపు	62 వివేకానంద మార్గం, భువనేశ్వరం – 9, ఏప్రిల్ 30, 1989.

పుచ్చుకొన్న విలువకు గాను ఆరువేల రూపాయల మొత్తాన్ని, ఈ తేదీ నుంచి రెండు నెలల తరవాత మాకుగాని, మా అనుమతి పొందినవారికి గాని చెల్లించాలి.

రూ॥ 6,000/–

ఆంగీకరించాను చెల్లింపు హుండీ ఈ తేదీ నుంచి మూడునెలల తరువాత – టి.వి. కృష్ణారావు

శ్రీ జె. వి. కృష్ణారావు,
N – 62, వింధ్య పేట,
విజయవాడ – 1.

ఎన్.ఈశ్వరరావు

6. స్వదేశ హుండీలు, విదేశ హుండీలు (Inland and foreign bills) హుండీకర్త, హుండీ స్వీకర్తల నివాస స్థలాలను బట్టి హుండీ చెల్లింపు జరుగవలసిన ప్రదేశం భారతదేశంలో ఉన్నదా, విదేశంలో ఉన్నదా అనే విషయాన్ని బట్టి హుండీలను స్వదేశ, విదేశీ హుండీలని రెండు తరగతులుగా విభజించవచ్చు.

(a) స్వదేశ హుండీలు : హుండీకర్త స్వీకర్తలు ఇద్దరూ భారతదేశ వాస్తవ్యులు అయినప్పుడు అట్లాంటి హుండీ స్వదేశ హుండీ అవుతుంది. హుండీ స్వీకర్త విదేశంలో ఉన్నా చెల్లింపు జరుగవలసింది భారత దేశంలోనే అయినప్పుడు దాన్ని స్వదేశ హుండీగానే పరిగణించడం జరుగుతుంది.

పైన ఉదహరించిన హుండీ స్వదేశ హుండీ ఎందువలనంటే హుండీ కర్త భువనేశ్వరానికి, స్వీకర్త విజయవాడకు చెందినవారు. రెండుపట్టణాలు భారత దేశంలోనివే.

(b) విదేశ హుండీ : హుండీ కర్త, స్వీకర్తలలో ఎవరయినా ఒకరు విదేశ వాస్తవ్యులు అయినప్పుడు లేదా చెల్లింపు జరుగవలసింది విదేశంలో అయినప్పుడు అట్లాంటి హుండీ, విదేశ హుండీ అనిపించుకొంటుంది.

విదేశ హుండీని మూడు కాపీలుగా తయారు చేస్తారు. ఈ మూడు కాపీలను వేర్వేరు పోస్టు ద్వారా పంపుతారు. కనీసం ఒక కాపీ అయినా సవ్యంగా చేరుతుందనే ఉహే దీని ఉద్దేశం. స్వీకర్త సంతకం చేసిన కాపీని మాత్రమే హుండీగా పరిగణించి దానిపైన్నే అతను చెల్లింపు చేస్తాడు. మిగతా రెండు కాపీలు నిరర్థకమవుతాయి. మూడు కాపీలను మూడు 'వయా' (via) అంటారు.

7. హుండీ పత్రాలు లేదా ప్రాంతీయ హుండీలు (Hundies) : తెలుగు, కన్నడం మొదలయిన ప్రాంతీయ భాషలలో తయారు చేసిన వాటిని ప్రాంతీయ హుండీలని (Hundies) అంటారు. బిల్లు Bill of Exchange లాగా కాక ప్రాంతీయ హుండీలు షరతుతో కూడు కొన్నవి కావచ్చు.

8. ప్రామిసరీ నోటు : ఇది హుండీకి భిన్నంగా నిర్దిష్ట సైకాన్ని బేషరతుగా ఋణదాతకు లేదా అతని అనుమతి పొందినవారికి లేదా పత్రం పొందిన వ్యక్తికి (to bearer) చెల్లించే వాగ్దానం చేస్తూ ఋణగ్రస్తుడు లిఖిత పూర్వకంగా ఇచ్చిన పత్రం. ప్రామిసరీ నోటును కింది విధంగా నిర్వచించవచ్చు.

BRAOU

ప్రామిసరీ నోటు అంటే, 'షరతులేమీ లేని వాగ్దానంతోను, పత్రాన్ని వ్రాసేవారి సంతకంతోను, కొంత నిశ్చిత సొమ్ము అందులో రాసిన వ్యక్తికి గాని, పత్రంగల వ్యక్తికి గాని చెల్లించడానికి జారీ చేసే (బాంకు నోటు, కరెన్సీ నోటు మినహా) లిఖిత పత్రం'.

ప్రామిసరీ నోటు నమూనాను కింద చూపించడమైంది.

స్టాంపు	143, వెంకటేశ్వర కాలనీ, హైదరాబాదు – 36, డిసెంబరు 26, 1989

పుచ్చుకొన్న విలువకు గాను ఈ తేదీ నుంచి రెండు నెలల తరువాత ఐదువేల రూపాయలు మొత్తాన్ని శ్రీ పి.ఆర్. రాజుకి గాని, అతని అనుమతి పొందిన వారికి గాని చెల్లించడానికి వాగ్దానం చేస్తున్నాను.

రూ॥ 5,000/-

ఆర్.రామ్‌నాథ్.

ప్రామిసరీ నోటునే కేవలం, 'నోటు' అని కూడా అంటారు. చెల్లించే వాగ్దానం చేసిన ఋణగ్రస్తుని ప్రామిసర్ (నమూనాలో రామ్‌నాథ్) అనీ, ఋణదాతను (పి.ఆర్.రాజు) 'ప్రామీసీ' అని వ్యవహరిస్తారు.

ప్రామిసరీ నోటు ముఖ్య లక్షణాలు :

ప్రామిసరీ నోటు ముఖ్య లక్షణాలు ఈ విధంగా ఉంటాయి.

1. లిఖిత పూర్వకంగా ఉండాలి.
2. 'ప్రామిసర్' పత్రం ద్వారా భవిష్యత్తులో చెల్లింపు చేస్తానే వాగ్దానం చేసి ఉండాలి.
3. బేషరతుగా వాగ్దానం చేసి ఉండాలి.
4. 'ప్రామిసర్' సంతకం చేసి ఉండాలి.
5. సొమ్మును నిర్ధారించాలి. ఈ మొత్తం ధనం రూపంలోనే చెల్లించాలి.
6. సరైన తేదీ, స్టాంపులను కలిగి ఉండాలి.

ప్రామిసరీ నోటుకు, బిల్లు లేదా హుండీకి వ్యత్యాసం :

ప్రామిసరీ నోటు కానివ్వండి, హుండీ కానివ్వండి, వీటిని తయారు చేయడం ఉద్దేశం మొక్కటే. నిజానికి ఈ రెండింటికి పద్ధతులను రాయడంలో కూడా ఏ విధమైన తేడా లేదు. అయితే వీటి మధ్య సిద్ధాంత రీత్యా ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించడం వాంఛనీయం.

1. ఋణదాత హుండీని తయారు చేస్తే ప్రామిసరీ నోటును తయారు చేసేది ఋణగ్రస్తుడు.

2. హుండీ, సొమ్మును చెల్లించమని ఆదేశించే బేషరతైనా ఉత్తర్వు. ప్రామిసరీ నోటు చెల్లిస్తానే బేషరతు వాగ్దానం.

3. ప్రతీ హుండీకి స్వీకృతి ఉండాలి. ప్రామిసరీ నోటును ఋణగ్రస్తుని సంతకంతో తయారు చేస్తారు కాబట్టి అట్లాంటి అవసరం లేదు.

4. హుండీలో సాధారణంగా హుండీకర్త, స్వీకర్త గ్రహీత ఉంటారు. ప్రామిసరీ నోటు విషయంలో ప్రామిసరు, ప్రామిసీ ఇరువురు మాత్రమే ఉంటారు.

BRAOU

5. కోరిన వెంటనే చెల్లించదగు (Payable on demand) హుండీపై స్టాంపుల పతికించవలసినవరం లేదు. ప్రామిసరీ నోటు కోరిన వెంటనే చెల్లించవలసిందయినా, గడువు తరువాత చెల్లించవలసిందయినా వీలువ ప్రకారం స్టాంపులుండాలి.

6. విదేశ హుండీలను మూడు కాపీలుగా తయారు చేస్తారు. ప్రామిసరీ నోటును ఒక కాసినే తయారు చేస్తారు.

7. విదేశ హుండి అనాదరణలో ఆక్షేపసూచన, ధ్రువీకరణలు (Noting and Protesting) తప్పని సరి, విదేశ ప్రామిసరీ నోటుకు అవసరం లేదు.

9.5 లాభాలు

ప్రామిసరీ నోట్లు లేదా హుండీలు ఒకరి నుంచి వేరొకరికి రావసిన బాకీని తెలియజేస్తాయి. ఇవి ఋణాన్ని తీసుకోవడం తీర్చడంలోను ఉపయోగపడే సులభ సాధనాలే కాక వ్యాపారస్తులకు, సాధారణ వ్యక్తులకు అనేక విధాలుగా లాభదాయకమైనవి.

1. నోటు లేదా హుండీ బాకీని రుజువు చేసే పత్రం. దీన్ని కోర్టు ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. ఇది బాకీని ధ్రువపరిచే నిశ్చాయిత సాక్ష్యం.

2. ఇది అరువు వ్యవహారాలకు అధికంగా దోహదం చేస్తుంది. అరువు వ్యవహారాల ద్వారా సంభవించిన బాకీ విషయమై కలిగే ఆందోళన భయాలను తొలగించి అమ్మకాలను పెంచి వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తుంది.

3. చెల్లించవలసిన తేదీ నిర్దుష్టంగా నిర్ధారితమవడం వల్ల బాకీని ఎప్పుడు చెల్లించ మంటారో అనే భయం ఋణ గ్రస్తునికి కాని, బాకీ కోసం పలుమార్లు కలుసుకొనే ప్రయాసం ఋణదాతకు గాని ఉండదు. హుండీ స్వీకర్త గడువు తేదీ నాటికి బాకీ సొమ్మును సులభంగా ఏర్పాటు చేసుకోవచ్చు హుండీ కర్తకు కూడ ఏ రోజు సొమ్ము అందేదీ స్పష్టంగా తెలుస్తుంది.

4. నిజానికి ఋణదాత హుండీ మొత్తం కోసం గడువు తేదీ వరకు వేచి ఉండనవసరం లేదు. హుండీ లేదా నోటును బాంకులో డిస్కౌంట్ చేసి వెంటనే సొమ్ము పొందవచ్చు. అట్లాంటి సందర్భంలో హుండీ మొత్తాన్ని గడువు తేదీ నాడు బాంకు పరాసరి స్వీకర్త నుంచి వసూలు చేసుకుంటుంది.

5. హుండీ కర్త ఈ పత్రాన్ని తన బాకీ పరిష్కారం కోసం అతని ఋణదాతకు ఎండార్స్ చేయవచ్చు. దీని వల్ల స్టాంపుఖర్చు కూడా తగ్గుతుంది.

6. వ్యాపార వ్యవహారాలలో తరచుగా సంభవించే బాకీలను శీఘ్రగతిని సులభంగా పరిష్కరించు కోవడానికి దోహదం చేయడం ద్వారా హుండీలు వ్యాపార విస్తరణకు తోడ్పడుతున్నాయి.

7. ఈ పత్రాలు, డిస్కౌంటింగ్ పద్ధతిద్వారా స్వల్పకాలిక ధనసహాయాన్ని పొందడానికి వ్యాపారస్తులకు ఇతరులకు ఉపయోగపడుతున్నాయి.

8. వాటివల్ల ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు సులభ సాధ్యమయ్యాయి. ఒక ఎగుమతి వ్యాపారస్తుడు విదేశంలో ఉన్న కొనుగోలు దారును స్వయంగా కలుసుకోనవసరం లేకనే హుండీ ద్వారా ధరను చెల్లించి సరుకు తీసుకొనే ఏర్పాటు చేయగలుగు తున్నాడు. ఈ పద్ధతి ప్రకారం కొనుగోలు దారు పూర్వపు ఒప్పందం ప్రకారం హుండీకి స్వీకృతి తెలిపి కాని హుండీ మొత్తాన్ని చెల్లించికాని సరుకు తన ఆధీనంలోకి తీసుకొనవచ్చు.

BRAOU

9.6 హుండీలనుపయోగించే పద్ధతులు

మనం ఇంత వరకు సిద్ధాంత రీత్యా హుండీలు, నోట్లు, వీటికి చెందిన విషయాల గురించి తెలుసు కొన్నాం. ఇప్పుడు హుండీ వ్యవహారాలను వాస్తవంగా వివిధ వ్యక్తుల పుస్తకాలలో ఏ విధంగా పద్దులు రాసేది నేర్చుకో వలసి వుంది. అయితే వ్యవహారాలను రికార్డు చేయడం ప్రారంభించే ముందు కొన్ని అంశాలను విపులీకరించ వలసిన అవసరం ఉంది.

ప్రామిసరి నోటు, హుండీ, ప్రాంతీయ హుండీల స్వరూపంలోను, విషయాలలోను, స్వభావాంలోను కొన్ని తేడాలున్నప్పటికీ పద్దులు రాయడంలో ఏ విధమైన భేధం లేదని గమనించాలి. పత్రమేదైనా ఋణగ్రస్తుని స్వీకర్తగా, ఋణదాత హుండీ కర్తగా అర్థం చేసుకోవాలి. (అంటే ప్రామిసర్, ప్రామిసరీ, ప్రామిసీ, అని పద్దులలో వ్యవహరించాం వీరిని కూడా స్వీకర్త, హుండీకర్త అనే వ్యవహరిస్తాం. అని జ్ఞాపకముంచుకోవాలి).

ప్రామిసరీ నోటు కావీయండి, హుండీ కానీయండి ఋణగ్రస్తుడైన వానిపై (స్వీకర్తకు) మొత్తాన్ని చెల్లించవలసిన బాధ్యత ఉంటుంది. ఈవని దృక్పథంలో హుండీని అప్పుగా పరిగణించడం జరిగి <u>చెల్లింపు హుండీ</u> అని పిలవడమవుతుంది. ఋణదాత దృక్పథంలో ఇదే హుండీ, అతనికి రావలసిన బాకీని సూచిస్తుంది కాబట్టి, ఆస్తిగా పరిగణించడం జరిగి <u>వసూలు హుండీ</u> అని పిలవడమవుతుంది. అంటే చెల్లింపు హుండీలను ఆస్తి అప్పుల పట్టీలో అప్పులపైపు, వసూలు హుండీలను ఆస్తులపైపు చూపడం జరుగుతుంది. ఋణదాత వసూలు హుండీని పుచ్చుకొన్నప్పుడు వసూలు హుండీ ఖాతాను డెబిట్ చేయాలి. ఋణగ్రస్తుడు అంటే స్వీకర్త చెల్లింపు హుండీని పంపి నప్పుడు చెల్లింపు హుండీల ఖాతాను క్రెడిట్ చేయాలి.

విధానం

హుండీకర్త హుండీని తయారుచేసి సంతకం చేసి తగిన స్టాంపులను అతికిస్తాడు. హుండీని స్వీకర్త స్వీకృతి కోసం పంపుతాడు. స్వీకర్త హుండీపై తన స్వీకృతిని తెలుపుతూ సంతకం చేసి వాపసు చేస్తాడు. స్వీకృతిని తెలిపిన తరవాతనే పత్రానికి విలువ వస్తుంది. అంతవరకు అది విలువలేని కాగితం మాత్రమే. గడువు తేదీనాడు హుండీని హుండీకర్త దాఖలు చేసినప్పుడు స్వీకర్త చెల్లింపు చేయాలి. హుండీ కాలానికి మూడు అనుగ్రహదినాలను కలిపి గడువు తేదీని లెక్కించాలని జ్ఞాపకముంది కదా ప్రామిసరీ నోటు విషయంలో స్వీకృతి అనే ప్రశ్నే ఉదయించదని మరొక సారి జ్ఞప్తికి తెస్తున్నాం. చెల్లింపు జరిగిన వెంటనే హుండీ లేదా బిల్లును హుండీ స్వీకర్తకు వాపసు చేస్తారు. హుండీ మొత్తాన్ని చెల్లించి బాకీ చెల్లు చేయడాన్ని హుండీ ఆదరణ (Honouring the bill) అనీ, ఏకారణం చేతనయినా చెల్లింపు చేయని పక్షంలో అనాదరణ (Dishonouring the bill) అనీ వ్యవహరిస్తారు.

స్వీకృతి పొందిన హుండీని హుండీకర్త కింద పేర్కొన్న నాలుగు విధాలలో ఏ విధంగా అయినా వ్యవహరించవచ్చు.

i. గడువు తేదీ వరకు తన వద్దనే ఉంచుకొని గడువు తేదీ నాడు స్వీకర్తకు దాఖలు చేసి సొమ్ము వసూలు చేసికొనవచ్చు

లేదా

ii. హుండీని బాంకులో డిస్కౌంట్ చేసి వెంటనే సొమ్ము పొందవచ్చు.

లేదా

iii. తన బాకీ ఉన్న ఋణదాతకు ఎండార్స్ చేయవచ్చు.

లేదా

iv. వసూలు నిమిత్తం తన బాంకుకు పంపవచ్చు.

హుండీ వ్యవహారాలకు లెక్కలు రాయడం

హుండీ వ్యవహారాలకు హుండీకర్త , స్వీకర్త పుస్తకాలలో రాసే పద్దులు, హుండీ కర్త హుండీని ఏవిధంగా ఉపయోగించిందీ అన్న విషయాన్ని బట్టి ఉంటాయి. అంతే కాక, గడువు తేదీనాడు హుండీ ఆదరణ పొందిందా లేద అనాదరణ పొందిందా అనే విషయాన్ని బట్టి కూడా పద్దులు మారుతూ ఉంటాయి.

B.RAO U

ఆదరణ

మొదట, హుండీ స్వీకర్త గడువు తేదీనాడు మొత్తాన్ని చెల్లించినట్లు, అంటే ఆదరణ చేసినట్లు ఊహించి, పైన చేర్చిన్న నాలుగు సందర్భాలకు, ఒక్కొక్క సందర్భానికి, ప్రత్యేకమైన ఉదాహరణ ద్వారా పుస్తకాలలో ఏ విధంగా పద్దులు రాసేదీ పరిశీలిద్దాం. తరవాత అనాదరణ సందర్భాల పద్దులు తెలుసుకోవచ్చు.

i హుండీ కర్త బిల్లును తన వద్దనే ఉంచుకొన్నప్పుడు.

ఉదాహరణ 1 : అక్టోబరు5, 1989న రావు, రాణా నుంచి రూ. 5,000 ల విలువగల సరుకును ఆరువుపై కొన్నాడు. అదే రోజున ఆ మొత్తానికి రాణా తనపై రాసిన 3 నెలల హుండీకి రావు స్వీకృతి తెలిపాడు. గడువు తేదీనాడు బిల్లు ఆదరణ పొందింది.

ఇరువురి పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి ముఖ్యమైన ఖాతాలను చూపండి.

రాణాపుస్తకాలలో (హుండీ కర్త)

చిట్టా

తేదీ	వివరాలు		ఆపు. సం.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
1989	రావుఖాతా	Dr.		5,000	
అక్టో. 5	To అమ్మకాల ఖాతా				5,000
	(అరువుపై సరుకు అమ్మినందుకు)				

" "	వసూలు హుండీల ఖాతా	Dr.		5,000	
	To రావు ఖాతా				5,000
	(రావు నుంచి వచ్చిన 3 నెలల స్వీకృతికి)				

1990	నగదు ఖాతా (లేదా బాంకు ఖాతా)	Dr.		5,000	
జన. 8	To వసూలు హుండీల ఖాతా				5,000
	(గడువు తేదీనాడు హుండీ పైకం వసూలు అయినందుకు)				

వివరణ

హుండీ తేదీ అయిన అక్టోబరు 5, 1989 నుంచి మూడు నెలలు లెక్కిస్తే జనవరి 5, 1990 వస్తుంది. దీనికి అనుగ్రహ దినాలు మూడు రోజులు కలిపి గడువు తేదీ జనవరి 8, 1990గా నిర్ణయించాలి. ఈతేదీన రావు చెల్లింపు చేశాడు.

గడువు తేదీనాడు, రావునుంచి పైకం వచ్చినప్పటికీ, రావు ఖాతా క్రెడిట్ చేయలేదని గమనించాలి. దీనికి కారణం పైకం హుండీపై వచ్చింది కాబట్టి వ్యక్తిగత ఖాతా క్రెడిట్ చేయలేదని గ్రహించాలి. స్వీకృతి వచ్చినప్పుడే రావు ఖాతా క్రెడిట్ అయింది (అంటే అక్టోబరు 5 న).

ముఖ్యమైన ఆవర్జ ఖాతాలు

Dr. **రావుఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం	తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం
			రూ.				రూ.
1989				1984			
అక్టో. 5	To అమ్మకాల ఖాతా		5,000	అక్టో.5	By వసూలు హుండీలఖాతా		5,000
			5,000				5,000

BRAOU

Dr. **నమూలు హుండీల ఖాతా** Cr.

తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం	తేదీ	వివరాలు	పు. సం.	మొత్తం
1990			రూ.	1990			రూ.
అక్టో. 5	To రావు ఖాతా		5,000	జన. 8	By నగదుఖాతా		5,000
			5,000				5,000

రావు పుస్తకాలలో (స్వీకర్త)
విట్టా

			రూ.	రూ.
1989	కొనుగోళ్ళ ఖాతా	Dr.	5,000	
అక్టో. 5	To రాణా ఖాతా			5,000
	(అరువుపై సరుకు కొన్నందుకు)			
" "	రాణా ఖాతా	Dr.	5,000	
	To చెల్లింపు హుండీల ఖాతా.			5,000
	(స్వీకృతి తెలిపినందుకు)			
1990	* చెల్లింపు హుండీల ఖాతా	Dr.	5,000	
జన. 8	To నగదు ఖాతా			5,000
	(చెక్కు అయితే బ్యాంకు ఖాతా)			
	(మన స్వీకృతిని గడువు తేదీనాడు ఆదరణ చేసినందుకు)			
	* హుండీని చెల్లింపు తరవాత హుండీకర్త ఇచ్చి వేస్తాడు. కాబట్టి చె. హుం. ఖాతా డెబిట్ చేయడమైంది).			

ముఖ్యమైన ఆవర్జా ఖాతాలు

Dr. **రాణా ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
అక్టో. 5	To చెల్లింపుహుండీల ఖాతా		5,000	అక్టో. 5	By కొనుగోళ్ళ ఖాతా		5,000
			5,000				5,000

Dr. **చెల్లింపు హుండీల ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
జన. 8	To నగదు ఖాతా		5,000	అక్టో. 5	By రావు ఖాతా		5,000
			5,000				5,000

BRAOU

ii) హుండీకర్త హుండీని డిస్కౌంట్ చేసినపుడు

హుండీ కర్తకు వెంటనే డబ్బు అవసరమయినప్పుడు, హుండీ మొత్తం వసూలు కోసం గడువు తేదీ వరకు వేచి ఉండవనవరం లేదు. హుండీని బాంకులో డిస్కౌంట్ చేయవచ్చు. బాంకు, డిస్కౌంట్ కోసం స్వల్ప మొత్తాన్ని తగ్గించి, మిగతా హుండీ మొత్తమంతా చెల్లిస్తుంది. గడువు తేదీనాడు హుండీకర్త బదులు బాంకు హుండీని స్వీకర్తకు దాఖలు చేసి హుండీ మొత్తాన్ని వసూలు చేస్తుంది. బాంకు పేవకు మొదట మినహాయించిన డిస్కౌంట్, ప్రతిఫలమని గ్రహించాలి. ఈ సందర్భంలో, గడువు తేదీనాడు హుండీకర్త పుస్తకాలలో పద్దేమీ ఉండదు. ఎందుకంటే డిస్కౌంట్ చేసినప్పుడు హుండీని బాంకుకు స్వాధీనపరచడమైంది. గడువు తేదీనాడు హుండీపైకం బాంకు వసూలు చేసుకొంటుంది.

ఉదాహరణ 2

జూలై 18, 1989 న సోనూ, మీనూ నుంచి రూ. 4,500 ల వరకు కొని 3 నెలల హుండీని అంగీకరించాడు. అదే తేదీన మీను హుండీని 12 శాతానికి బాంకులో డిస్కౌంట్ చేశాడు.

గడువు తేదీ నాడు హుండీ ఆదరణ పొందింది ఇరువురి పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి ముఖ్యమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

మీను పుస్తకాలలో (హుండీకర్త)

చిట్టా

1989				రూ.	రూ.
జూలై	సోను ఖాతా	Dr.		4,500	
	To అమ్మకాల ఖాతా				4,500
	(అరువుపై సరుకు అమ్మినందుకు)				
" "	వసూలు హుండీల ఖాతా	Dr.		4,500	
	To సోను ఖాతా				4,500
	(సోను స్వీకృతి వచ్చినందుకు)				
" "	బాంకు ఖాతా	Dr.		4,365	
	డిస్కౌంట్ ఖాతా	Dr.		135	
	To వసూలు హుండీల ఖాతా				4,500
	(సోను స్వీకృతిని 12 శాతానికి డిస్కౌంట్ చేసినందుకు)				

BRAOU

వివరణ: వేరే రకంగా సూచిస్తే తప్ప డిస్కౌంట్ రేటు సంవత్సరానికిగా తీసుకోవాలి.

ఈ విధంగా $4,500 \times \frac{12}{100} \times \frac{3}{12}$ = రూ. 135. రూ. 4,365 (రూ. 4500-రూ.135) = లు మాత్రమే

మీనూ బాంకు ఖాతాలో జమ అయిన కారణంగా బాంకు ఖాతాను ఈ మొత్తంతో డెబిట్ చేయడమైంది. డిస్కౌంట్ ఖర్చు కాబట్టి రూ. 135 లను ఈ ఖాతాకు డెబిట్ చేయడమైంది. హుండీని బాంకుకు ఇచ్చి వేసినందు వల్ల రూ. 4,500 లనీ వసూలు హుండీ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

సోను బిల్లు మొత్తం చెల్లించినప్పుడు మీను పుస్తకాలలో పద్దేమీ లేదు. సోను ఈ మొత్తాన్ని నరాసరి బాంకుకు చెల్లిస్తాడు. బాంకు హుండీని సోనుకి దాఖలు చేసి వసూలు చేస్తుంది. ఈమొత్తాన్ని మీనుకు ఇచ్చే ప్రశ్నే లేదు. ఎందుకంటే బాంకు మీనుకు అడ్వాన్సుగా ఇది వరకే చెల్లించింది కాబట్టి.

ఆవర్డ్ ఖాతాలు

సోము ఖాతా

Dr.					Cr.
1989		రూ.	1989		రూ.
జూలై 18	To అమ్మకం ఖాతా	4,500	జూలై.18	By వసూలు హుండీఖాతా	4,500
		4,500			4,500

వసూలు హుండీ ఖాతా

Dr.					Cr.
1989		రూ.	1989		రూ.
జూలై18	To సోము ఖాతా	4,500	జూలై 18	By బాంకు ఖాతా	4,365
				By డిస్కౌంట్ ఖాతా	135
		4,500			4,500

వివరణ : పై రెండు ఆవర్డ్ ఖాతాలు – సోము ఖాతా, వసూలు హుండీ ఖాతా, ముగుస్తున్నట్లు గుర్తించాలి. సోము ఖాతా నిల్వ చూపడం లేదు. అతని ఋణాన్ని ఇప్పుడు వసూలు హుండీకోసం ఋణంగా చూపడం జరుగుతుంది. సోము నుంచి వచ్చినప్పుడు డెబిట్ చేసిన వసూలు హుండీల ఖాతా బాంకుకు ఇచ్చి వేసినప్పుడు క్రెడిట్ అయి ముగిసింది.

హుండీ చెల్లింపు జరిగినప్పుడు హుండీకర్త అయిన మీను పుస్తకాలలో పద్దులేదని విద్యార్థులు మరొక సారి గమనించగలరు. బాంకు తప తరపున హుండీ దాఖలు చేసి పైకం వసూలు చేయడమే దీనికి కారణం హుండీ ఇది వరకే డిస్కౌంట్ అయి బాంకు స్వాధీనమయింది.

సోము పుస్తకాలలో (హుండీ స్వీకర్త)

చిట్టా

1989			రూ.	రూ.
జూలై18	కొనుగోళ్ళ ఖాతా Dr.		4,500	
	To మీను ఖాతా			4,500
	(అరువుపై వరుకు కొన్నందుకు)			
" "	మీను ఖాతా Dr.		4,500	
	To చెల్లింపు హుండీల ఖాతా			4,500
	(మన స్వీకృతి పంపినందుకు)			
అక్టో.21	చెల్లింపు హుండీల ఖాతా Dr.		4,500	
	To నగదు ఖాతా			4,500
	(గడువు తేదీ వాడు మన స్వీకృతిపై చెల్లింపు చేసినందుకు)			

BRAOU

అవర్జా ఖాతాలు

మీను ఖాతా

Dr.							Cr.
1989			రూ.	1989			రూ.
జూలై 18	To చెల్లింపు హుండీల ఖాతా		4,500	జూలై 18	By కొనుగోళ్ళ ఖాతా		4,500
			4,500				4,500

చెల్లింపు హుండీల ఖాతా

Dr.							Cr.
1989			రూ.	1989			రూ.
అక్టో. 1	To నగదు ఖాతా		4,500	జూలై 18	By మీను ఖాతా		4,500
			4,500				4,500

వివరణ : మీను ఖాతాలో విల్వలేనట్లు గమనించగలరు. సోను ఇవ్వ వలసిన బాకీని ఇప్పుడు చెల్లింపు హుండీ బాకీగా చూపడమవుతుంది. చెల్లింపు జరిగిన వెంటనే హుండీ సోనుకు వాపసు చేసిన కారణంగా చెల్లింపు హుండీల ఖాతా కూడా ముగిసింది.

iii.) హుండీని ఎండార్స్ చేసినపుడు

స్వీకృతి వచ్చిన తరవాత హుండీకర్త ఆ హుండీని తన ఋణదాతకు బాకీ పరిష్కారం నిమిత్తం 'ఎండార్సు' చేయవచ్చు. ఈ బాకీ గత కాలంలో తనకు, ఋణదాతకు మధ్య జరిగిన వ్యవహారం లేదా వ్యవహారాలనుంచి ఏర్పడి ఉండవచ్చు. ఉదా॥ కు A వద్ద B స్వీకృతి ఉన్నదను కొందాం - అంటే A కు వసూలు హుండీ అవుతుంది. ఈ హుండీని A తన ఋణదాత అయిన C కి ఎండార్స్ చేశాడనుకొందాం. ఎండార్సు చేయడమంటే సర్వహక్కులతో మరొకరికి బదలాయింపు చేయడమన్నమాట. ఇప్పుడు, A ని 'ఎండార్సర్' అని 'C'ని 'ఎండార్సీ' అనీ వ్యవహరిస్తారు. ఇట్లాంటి ఎండార్స్ మెంట్‌తో B కి అంటే హుండీ స్వీకర్తకు సంబంధం లేదు. నిజానికి A తన స్వీకృతిని మరొకరికి ఎండార్సుమెంటు చేసినట్లు కూడా తెలియక పోవచ్చు. గడువు తేదీనాడు, A కాని, హుండీ స్వాధీనంలో ఉన్నటువంటి మరి ఏ ఇతర వ్యక్తి కాని హుండీని దాఖలు చేసినప్పుడు B చెల్లింపు చేస్తాడు. ఈ వ్యవహారాలకు సాధారణంగా హుండీ కర్త, స్వీకర్త పుస్తకాలలో రాసే పద్దులతో బాటు ఎండార్సీ పుస్తకాలలో రాయవలసిన పద్దులను కూడా వేర్చుకొందాం.

ఉదాహరణ 3

ఆగస్టు 14, 1989న కామేష్ రూ.3,800 ల విలువగల సరుకును రమేష్‌కు అమ్మి 4 నెలల హుండీని రాశాడు. రమేష్ హుండీని స్వీకరించిన తరవాత తిరిగి కామేష్‌కు పంపాడు. ఆగస్టు 25, 1989న ఈ హుండీని కామేష్ ఋణదాతయిన రఘుకు ఎండార్సు చేశాడు.

గడువు తేదీన హుండీ ఆదరణ పొందింది. పై వ్యవహారాలకు కామేష్, రమేష్, రఘుల పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి ముఖ్యమైన అవర్జా ఖాతాలను చూపండి.

BRAOU

జనాబు
కామేష్ పుస్తకాలలో (హుండీ కర్త)
చిట్టా

				రూ.	రూ.
1989 ఆగ. 14	రమేష్ ఖాతా To అమ్మకాల ఖాతా (అరువుపై వరుకు అమ్మినందుకు)	Dr.		3,800	3,800
" "	వసూలు హుండీల ఖాతా To రమేష్ ఖాతా (రమేష్ స్వీకృతి వచ్చినందుకు)	Dr.		3,800	3,800
" "25	రఘు ఖాతా To వసూలు హుండీల ఖాతా (రమేష్ స్వీకృతిని రఘుకి ఎండార్సు చేసినందుకు)	Dr.		3,800	3,800

వివరణ: ఎండార్సు మెంటు చేసినప్పుడు రఘు పుచ్చుకొన్న వాడయినందు వల్ల అతని ఖాతా డెబిట్ చేసి వసూలు హుండీ ఖాతా క్రెడిట్ చేయడమైంది.

రమేష్ గడువు తేదీ నాడు రఘు బిల్లు దాఖలు చేయగా సరాసరి అతనికే సొమ్ము చెల్లిస్తాడు. అందువల్ల కర్త అయిన కామేష్ పుస్తకాలలో గడువు తేదీనాడు పద్దేమీ ఉండదు.

ఆవర్జా ఖాతాలు
రమేష్ ఖాతా

Dr. Cr.

			రూ.				రూ.
1989 ఆగ .14	To అమ్మకాల ఖాతా		3,800	1989 ఆగ.18	By వసూలు హుండీల ఖాతా		3,800
			3,800				3,800

వసూలు హుండీల ఖాతా

Dr. Cr.

			రూ.				రూ.
1989 ఆగస్టు14	To రమేష్ ఖాతా		3,800	1989 ఆగ 25	By రఘు ఖాతా		3,800
			3,800				3,800

BRAOU

Dr. రఘు ఖాతా Cr.

1989 ఆగస్టు25	To వసూలు హుండీల ఖాతా		రూ. 3,800	1989	By తెచ్చిన నిల్వ		రూ. 3,800

రమేష్ పుస్తకాలలో (హుండీ స్వీకర్త)
చిట్టా

1989 ఆగస్టు14	కొనుగోళ్ళ ఖాతా Dr. To కామేష్ ఖాతా (అరువుపై సరకు కొన్నందుకు)		రూ. 3,800	రూ. 3,800
1989 ఆగస్టు14	కామేష్ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతి పంపినందుకు)		3,800	3,800
1989 డిసెం.17 (గడువు తేదీ)	చెల్లింపు హుండీల ఖాతా Dr. To నగదు ఖాతా (మన స్వీకృతిని పరిష్కరించినందుకు)		3,800	3,800

ముఖ్యమైన ఆవర్జా ఖాతాలు

Dr. కామేష్ ఖాతా Cr.

1989 ఆగస్టు14	To చెల్లించిపు హుండీల ఖాతా		రూ. 3,800	1989 ఆగస్టు 14	By కొనుగోళ్ళు ఖాతా		రూ. 3,800

Dr. చెల్లింపు హుండీల ఖాతా Cr.

1989 డిసెంబ.17	To నగదు ఖాతా		రూ. 3,800	1989 ఆగస్టు 14	By కామేష్ ఖాతా		రూ. 3,800

BRAOU

రహు పుస్తకంలో (ఎండార్స్)
చిట్టా

			రూ.	రూ.
1989 ఆగ. 14	వసూలు హండీల ఖాతా Dr. To కమీషన్ ఖాతా (రమేష్ ప్రకృతి కమీషన్ నుంచి వచ్చినందుకు)		3,800	3,800
డిసెం. 17	నగదు ఖాతా Dr. To వసూలు హండీల ఖాతా (కమీషన్ నుంచి వచ్చిన రమేష్ ప్రకృతిపై మొత్తం వసూలయినందుకు)		3,800	3,800

వివరణ :
హండీ మొత్తం ఎండార్స్ అయిన రహుకు వసూలు కాదగింది కాబట్టి రహు దృక్పథం నుంచి కూడా వసూలు హండీయే అవుతుంది. గడువు తేదీనాడు ఎండార్స్ అయిన రహు హండీ దాఖలు చేసి రమేష్ నుంచి హండీ మొత్తాన్ని వసూలు చేస్తాడు.

ముఖ్య గమనిక :

ప్రశ్న ప్రకారం కేవలం చిట్టా పద్దులో క్రెడిట్ ఖాతాలను తెరచినప్పుడు సంబంధిత వ్యక్తిగత ఖాతాలను పరయిన ప్రారంభ విల్వంతో చూపడం ముఖ్యం. అరువు కొనుగోలు లేదా అరువు అమ్మకం వంటితాలి వ్యవహారాలు లేకుండా హండీతోనే లెక్కా ప్రారంభ మయి నపుడు హండీ మొత్తం ఋణగ్రస్తుడు (ప్రకర్త) ఋణదాతకు (హండీకర్తకు) ఇది వరకే బాకీ ఉన్నట్లుగా ఊహించాలి. ప్రారంభ విల్వలు చేసిన తరవాతనే ఆవర్తాలకి వ్యవహారాలు నమోదు చేయాలి.

పై ఉదాహరణలో హండీ ఎండార్సు చేయకముందే కమీషన్ రహుకు బాకీ ఉన్నట్లు గ్రహించాలి. లేనట్లయితే హండీ ఎండార్సు చేయవలసిన అవసరమేముంది! అందువల్ల కమీషన్ పుస్తకంలో రహు ఆవర్తా ఖాతా తెరచినపుడు రూ. 3,800ల క్రెడిట్ విల్వతో ప్రారంభించాలి. ఆ తరవాతనే చిట్టామంచి నమోదు చేయాలి. ఇదే విధంగా రహు పుస్తకంలో కమీషన్ ఖాతా రూ. 3,800లు డెబిట్ విల్వతో ప్రారంభించాలి. (బాకీ ఈ మొత్తానికంటే ఎక్కువ ఉండవచ్చు. కాని ఈ బోగట్టా లెక్కలో లేనప్పుడు హండీ మొత్తమే ఇది వరకటి బాకీగా ఊహించాలి.) రహు పుస్తకంలో కింది ఆవర్తా ఖాతాలను గమనించండి.

రహు పుస్తకంలో
కమీషన్ ఖాతా

Dr.							Cr.
	1989 To తెచ్చిన విల్వ		రూ. 3,800	1989 ఆగస్టు 25	By వసూలు హండీల ఖాతా		రూ. 3,800

వసూ హండీల ఖాతా

Dr.							Cr.
1989 ఆగస్టు25	To కమీషన్ ఖాతా		రూ. 3,800	1989 డిసెం.17	By నగదు ఖాతా		రూ. 3,800

BRAOU

iv) హుండీకర్త హుండీని వసూలు నిమిత్తం బ్యాంకుకు పంపినప్పుడు

ఈ పద్ధతిలో హుండీకర్త, స్వీకృతి అయివచ్చిన హుండీని చెక్కులను వసూలు కోసం పంపినట్లుగానే బ్యాంకుకు గడువు తేదీకి ముందుగా పంపుతాడు. దీని ఉద్దేశం బాంకు తన తరపుని హుండీని దాఖలు చేసి స్వీకర్త నుంచి హుండీ మొత్తం వసూలు చేయడం. గడువు తేదీనాడు బాంకు సొమ్ము వసూలు చేసి హుండీకర్త బాంకు ఖాతాలో క్రెడిట్ ఇస్తుంది.

విద్యార్థి ఇంతకు ముందే నేర్చుకొన్న, హుండీ బాంకులో డిస్కౌంట్ చేయడానికి ప్రస్తుత పద్ధతికి గల వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. డిస్కౌంట్ చేయడంలో, హుండీ మొత్తాన్ని డిస్కౌంట్ మినహాయించి వెనువెంటనే అడ్వాన్సుగా పొందడం జరుగుతుంది. హుండీని వసూలు నిమిత్తం బాంకుకు పంపినప్పుడు బాంకు గడువు తేదీనాడు సొమ్ము వసూలు చేసిన తరవాత మాత్రం హుండీకర్త బాంకు ఖాతాకు క్రెడిట్ చేస్తుంది. ఈ సందర్భంలో బాంకు కేవలం ఒక ఏజంట్ లేదా ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. డిస్కౌంట్ సౌకర్యం కలిగించినపుడు బాంకు తన ఖాతాదారయిన హుండీ కర్తకు హుండీ కాలానికి ఆర్థికంగా సర్దుబాటు చేస్తుందని గుర్తుంచుకోవాలి.

ఇపుడు, ఈ పద్ధతిలో అంటే వసూలు నిమిత్తం హుండీని బాంకుకు పంపినప్పుడు ఏ విధమైన పద్దులు రాయాలో ఒక ఉదాహరణ ద్వారా నేర్చుకొందాం.

ఉదాహరణ :

అక్టోబరు 22, 1984 న అబ్దుల్ అనే వ్యాపారస్తుడు జోసెఫ్ నుంచి రూ. 4,000లు విలువగల సరుకు తీసుకొని తనపై రాసిన రెండు నెలల హుండీని అంగీకరించాడు.

అబ్దుల్ స్వీకృతి తెలిపిన హుండీ జోసెఫ్ వసూలునిమిత్తం డిసెంబరు 15వ తేదీన బాంకుకు పంపాడు. గడువు తేదీన బాంకు పదరు హుండీని దాఖలు చేయగా అబ్దుల్ హుండీ మొత్తాన్ని చెల్లించాడు.

పై వ్యవహారాలకు జోసెఫ్ అబ్దుల్‌ల పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి ముఖ్యమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

జవాబు

జోసెఫ్ (హుండీ కర్త) పుస్తకాలలో
చిట్టా

				రూ.	రూ.
1989 అక్టో. 22	అబ్దుల్ ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (అరువుపై సరుకు అమ్మినందుకు)			4,000	4,000
అక్టో. 22	వసూలు హుండీల ఖాతా Dr. To అబ్దుల్ ఖాతా (అబ్దుల్ నుంచి స్వీకృతి వచ్చినందుకు)			4,000	4,000
1989 డిసెం. 15	హుండీ వసూలు కోసం బాంకు ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (బాంకుకు వసూలుకోసం పంపినందుకు)			4,000	4,000
డిసెం. 24	బాంకు ఖాతా Dr. To హుండీ వసూలుకోసం బాంకు ఖాతా (అబ్దుల్ స్వీకృతిపై బాంకు వద్ద సొమ్ము వసూలయి నందుకు)			4,000	4,000

వివరణ :

బిల్లు తేదీ 22.10.1989 నుంచి 2 నెలల కాలం లెక్కిస్తే మూడు అనుగ్రహ దినాలతో కలిపి గడువు తేదీ డిసెంబరు

25, 1989 అవుతుంది. డిసెంబరు 25 క్రిస్టమస్ కారణంగా సెలవు దినం అయినందువల్ల ముందు రోజు 24 తేదీని గడువు తేదీగా నిర్ణయించడమైంది.

'హుండీ వసూలు కోసం బాంకు ఖాతా' ప్రత్యేకంగా ఈ పద్ధతిలో మాత్రం తెరవడం జరుగుతుంది. ఈ ఖాతాను హుండీని బాంకుకు పంపినప్పుడు డెబిట్ చేసి సొమ్ము వసూలయిన తరవాత క్రెడిట్ చేసి ముగించాలి.

ముఖ్యమైన ఆవర్జ ఖాతాలు

Dr. **అబ్దుల్ ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
అక్టో.22	To అమ్మకాలఖాతా		4,000	అక్టో. 22	By వసూలు హుండీ ఖాతా		4,000

Dr. **వసూల హుండీ ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
అక్టో.22	To అబ్దుల్ ఖాతా		4,000	డిసెం15	By హుండీ వసూలు కోసం బాంకు ఖాతా		4,000

అబ్దుల్ పుస్తకాలలో చిట్టా

				రూ.	రూ.
1989	కొనుగోళ్ళ ఖాతా	Dr.		4,000	
అక్టో. 22	To జోసెఫ్ ఖాతా				4,000
	(అరువుపై సరుకు కొన్నందుకు)				
అక్టో 22	జోసెఫ్ ఖాతా	Dr.		4,000	
	To చెల్లింపు హుండీ ఖాతా				4,000
	(మన స్వీకృతి పంపినందుకు)				
1989	చెల్లింపు హుండీల ఖాతా	Dr.		4,000	
డిసెం. 24	To నగదు ఖాతా				4,000
	(మన స్వీకృతిపై సొమ్ము చెల్లించినందుకు)				

ఆవర్జ

Dr. **జోసెఫ్ ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
అక్టో.22	To చెల్లింపు హుండీల ఖాతా		4,000	అక్టో.22	By కొనుగోళ్ళఖాతా		4,000

BRAOU

Dr. చెల్లింపు హుండీల ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
డిసెం.24	To నగదు ఖాతా		4,000	అక్టో.22	By బోవెస్ ఖాతా		4,000

కొన్ని ముఖ్యాంశాలు

హుండీకర్త హుండీని గడువు తేదీ వరకు తన వద్దనే ఉంచుకొన్నా, బాంకుతో డిస్కౌంట్ చేసినా, ఎండార్సు లేదా వసూలు కోసం బాంకుకు పంపినా స్వీకర్త పుస్తకాలలో రాసే పద్దులు అన్ని సందర్భాలలో ఒకే మాదిరిగా ఉన్నట్లు గుర్తించే ఉంటారు. ఇది సహజమే. ఎందుకంటే హుండీ స్వీకర్తకు తాము స్వీకృతి తెలిపిన హుండీ, హుండీకర్త ఏ విధంగా ఉపయోగిస్తున్నాడనే విషయంతో సంబంధం లేదు. తిరిగి గడువు తేదీ నాడు సొమ్ము చెల్లించ వలసినప్పుడే స్వీకర్త దృశ్యంలోకి వస్తున్నాడు. హుండీకర్తగాని, అతను బదలాయింపు చేసిన ఏ ఇతర వ్యక్తిగాని ఎవరు హుండీని దాఖలు చేస్తే వారికి హుండీ మొత్తం చెల్లించి హుండీని వాపసు తీసుకొంటాడు. హుండీ పొందిన వారు (Holder of the bill) గడువు తేదీన హుండీని స్వీకర్తకు దాఖలు చేయాలి. హుండీ ఎవరి వద్ద ఉన్నదీ తెలుసుకొని సొమ్ము చెల్లించడం స్వీకర్త బాధ్యత కాదని జ్ఞప్తియందుంచుకోవాలి. మొదటి సందర్భంలో, అంటే హుండీ తన వద్దనే ఉంచుకొనేటప్పుడు హుండీ కర్తే దాఖలు చేసి సొమ్ము వసూలు చేస్తాడు. ఎండార్సుమెంట్‌లో ఎండార్సీ దాఖలు చేస్తాడు. మిగతా రెండు సందర్భాలలో బాంకు దాఖలు చేస్తుంది. సందర్భమేదైనా స్వీకర్త హుండీ మొత్తాన్ని చెల్లించి హుండీ వాపసు తీసుకొంటాడు. ఈ కారణం వల్లనే, అన్ని సందర్భాలలోను హుండీ స్వీకర్తపుస్తకాలలోని పద్దులకు మార్పు ఉండదు.

ఈ నాలుగు సందర్భాలలో ఇరుపురి పుస్తకాలలో రాయవలసిన పద్దులను జాగ్రత్తగా చదివి క్షుణ్ణంగా అర్థం చేసుకొని విద్యార్థులు జ్ఞాపక ముంచుకోవాలి.

హుండీల అనాదరణ

గడువు తేదీనాడు స్వీకర్త ఏ కారణం వల్లనైనా హుండీ మొత్తాన్ని చెల్లించలేక పోయినట్లయితే, దాన్ని హుండీ అనాదరణ అని అంటారు. అకౌంట్ పుస్తకాలలో సంబంధిత ఖాతాలు తిరిగి పూర్వ స్థితిని ప్రదర్శించేటట్లు పద్దులు రాసి అనాదరణను ప్రతిబింబింప జేస్తారు. అంటే హుండీ రాయక పూర్వం ఖాతాలు ఏ విధంగా ఉన్నాయో అదే స్థితికి తిరిగి తీసుకు రావటం జరుగుతుంది. మరోవిధంగా చెప్పాలంటే, ప్రత్యేక సందర్భాన్ననుసరించి పద్దులు తిప్పి రాయడం (Reverse entries) జరుగుతుంది.

వాస్తవంగా స్వీకర్త పుస్తకాలలో తాను స్వీకృతి పంపినప్పుడు రాసే చిట్టా పద్దు (హుండీకర్త ఖాతా డెబిట్, చెల్లింపు హుండీ ఖాతా క్రెడిట్), గడువు తేదీనాడు అనాదరణ చేసినపుడు తిప్పి రాయడం జరుగుతుంది. అంటే చెల్లింపు హుండీల ఖాతా డెబిట్ చేసి హుండీ కర్త ఖాతా క్రెడిట్ చేయాలి. స్వీకృతిని హుండీకర్త వాలుగు పద్ధతులలో ఏ పద్ధతిలో ఉపయోగించు కొన్నా, స్వీకర్త పుస్తకాలలో అనాదరణకు ఇదే విధమైన పద్ధ రాయాలి. ఎందుకంటే హుండీకర్త స్వీకృతి నుపయోగించిన రీతితో స్వీకర్తకు సంబంధం లేదు.

హుండీ కర్తకు సంబంధించినంత వరకు, హుండీ అనాదరణ పొందినప్పుడు రాసే పద్దులు అతను హుండీని ఉపయోగించుకొన్న పద్ధతిపై ఆధారపడి ఉంటాయి, హుండీకర్త హుండీని తన వద్దనే ఉంచుకోవచ్చు. డిస్కౌంట్ చేయవచ్చు, ఎండార్సుచేయవచ్చు, లేదా వసూలు కోసరి బాంకుకు పంపవచ్చు. ఈ విషయాన్నిదివరకే విద్యార్థికి పరిచయం చేయడమైంది. స్వీకృతి వచ్చినప్పుడు హుండీకర్త, స్వీకర్త వ్యక్తిగత ఖాతాను క్రెడిట్ చేస్తాడు, అనాదరణచేసిన వెంటనే స్వీకర్త ఖాతా హుండీ మొత్తంతో డెబిట్ చేయాలి. ఏఖాతా క్రెడిట్ చేయాలనేవిషయం ప్రత్యేక సందర్భాన్ననుసరించి ఉంటుంది. మొదటి సందర్భంలో అంటే హుండీ హుండీకర్త వద్దనే ఉంచినప్పుడు వసూలు హుండీల ఖాతా క్రెడిట్ చేయాలి. డిస్కౌంట్ చేసిన తరవాత అనాదరణ పొందినప్పుడు బాంకు ఖాతా; ఎండార్సుమెంట్ విషయంలో ఎండార్సీ ఖాతా; వసూలు కోసం పంపిన సందర్భంలో హుండీ వసూలు కోసం బాంకుఖాతాలను క్రెడిట్ చేయాలి. సందర్భమేదైనా, అనాదరణకు డెబిట్ చేయవలసింది మాత్రం స్వీకర్త వ్యక్తిగత ఖాతా అని జ్ఞాపకం ఉంచుకోవాలి.

వివిధ సందర్భాలలో హుండీ అనాదరణ పొందినప్పుడు, హుండీకర్త, స్వీకర్త పుస్తకాలలో పద్దులు ఏ విధంగా రాయాలో ఉదాహరణల సహాయంతో పరిశీలిద్దాం.

BRAOU

i. హుండీ, హుండీకర్త వద్దనే ఉండి గడువు తేదీనాడు అనాదరణ పొందినప్పుడు

ఉదాహరణ : 5

సెప్టెంబరు 5న రహీమ్, రాహుల్ నుంచి రూ. 6,600ల సరుకు కొన్నాడు. పై మొత్తానికి రాహుల్ తనపై 3 నెలల హుండీ రాయగా సెప్టెంబరు 10న తేదీన తన స్వీకృతి పంపాడు. గడువు తేదీనాడు చిల్లు అనాదరణకాగా ఇరువురి పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు రాసి ముఖ్యమైన ఖాతాలను చూపండి.

జవాబు

రాహుల్ పుస్తకాలలో (హుండీ కర్త)

చిట్టా

			రూ.	రూ.
1989 సెప్టెం. 5	రహీమ్ ఖాతా Dr.		6,600	
	To అమ్మకాల ఖాతా			6,600
	(అరువు పై సరుకు అమ్మినందుకు)			
1989 సెప్టెం. 10	వసూలు హుండీల ఖాతా Dr.		6,600	
	To రహీమ్ ఖాతా			6,600
	(రహీమ్ స్వీకృతి వచ్చినందుకు)			
డిసెం. 13	రహీమ్ ఖాతా Dr.		6,600	
	To వసూలు హుండీల ఖాతా			6,600
	(రహీమ్ స్వీకృతిని అనాదరణ చేసినందుకు)			

వివరణ : డిసెంబరు 13న రాసిన అనాదరణ చిట్టా పద్దు. సెప్టెంబరు 10న స్వీకృతి వచ్చినప్పుడు రాసినపద్దు అనాదరణ పొందినప్పుడు (డి సెం.13) తప్ప రాయడమైంది.

ముఖ్యమైన అనాళ్లా ఖాతాలు

రహీమ్ ఖాతా

Dr. Cr.

			రూ.				రూ.
1989 సెప్టె. 5	To అమ్మకాలఖాతా		6,600	1989 సెప్టెం.22	By వసూలుహుండీల ఖాతా		6,600
డిసె. 13	" వసూలు హుండీలఖాతా		6,600	"	" తేల్చినవిల్వ		6,600
			13,200				13,200
	To తెచ్చిన నిల్వ		6,600				

Dr. వసూలు ఖాతా Cr.

			రూ.				రూ.
1989 సెప్టెం.10	To రహీమ్ ఖాతా		6,600	1989 డిసెం.13	By రహీమ్ ఖాతా		6,600

BRAOU

రోహన్ (స్వీకర్త) పుస్తకాంలో
ఎంట్రీ

			రూ.	రూ.
సెప్టెం. 5	కొనుగోళ్ళ ఖాతా Dr.		6,600	
	To రాహుల్ ఖాతా			6,600
	(అరువు పై సరుకు అమ్మినందుకు)			
1989	రాహుల్ ఖాతా Dr.		6,600	
సెప్టెం.10	To చెల్లింపు హుండీల ఖాతా			6,600
	(మన స్వీకృతి పంపినందుకు)			
డిసెం.13	చెల్లింపు హుండీల ఖాతా Dr.		6,600	
	To రాహుల్ ఖాతా			6,600
	(గడువు తేదీన మన స్వీకృతి అనాదరణ చేసినందుకు)			

వివరణ : గడువు తేదీన అనాదరణ చేసినప్పుడు స్వీకృతికై రాసిన పద్దును తిప్పిరాయడమైంది.

ఆపర్ణ
Dr. రాహుల్ ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
సెప్టెం.10	To చెల్లింపుహుండీల ఖాతా		6,600	సెప్టెం. 5	By కొనుగోళ్ళఖాతా		6,600
	" తిర్చిన విల్ల		6,600	డిసె. 13	" చెల్లింపు హుండీల ఖాతా		6,600
			13,200				13,200
					By తెచ్చిన విల్ల		6,600

Dr. చెల్లింపు హుండీల ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
డిసెం.13	To రాహుల్ ఖాతా		6,600	సెప్టెం.10	By రాహుల్ ఖాతా		6,600

ముఖ్య గమనిక :
పై ఉదాహరణలో హుండీ, హుండీకర్త వద్దనే ఉండి గడువు తేదీ వాడు అనాదరణ పొందింది. ఇతర సందర్భాలలో కూడా హుండీ స్వీకర్త పుస్తకాలలో అనాదరణ పద్దులు ఇదే విధంగా ఉంటాయి. అంటే ఎండార్సు చేసినా, డిస్కౌంట్ చేసినా, వసూలుకోసం బాంకుకు పంపినా స్వీకర్త పుస్తకాలలోని పద్దులలో మార్పు ఉండదని గుర్తుంచుకోవాలి.

ii. హుండీని హుండీకర్త డిస్కౌంట్ చేసిన తరువాత గడువు తేదీనాడు అది అనాదరణ చెందినప్పుడు

ఈ సందర్భంలో హుండీకర్త గడువు తేదీవరకు వసూలుకోసం వేచిఉండక, బాంకుతో డిస్కౌంట్ చేసి సైకం పొందుతాడని విద్యార్థికి గుర్తు ఉండే ఉండాలి. అందువల్ల స్వీకర్త గడువు తేదీన బాంకుకు చెల్లించక పోయినట్లయితే బాంకు హుండీకర్త నుంచి హుండీ మొత్తాన్ని వసూలు చేస్తుంది.

BRAOU

ఈ విధంగా, హుండీకర్త పుస్తకాలలో అనాదరణకు హుండీ స్వీకర్త ఖాతా డెబిట్ అయి బాంకు ఖాతా హుండీ మొత్తంతో క్రెడిట్ అవుతుంది. అనాదరణ పొందినప్పుడు హుండీ కర్తే బాంకుకు చెల్లించ వలసి ఉంటుందని గ్రహించాలి. బాంకు నుంచి అడ్వాన్సుగా తీసుకొన్న మొత్తం హుండీ మొత్తం కంటె తక్కువ (డిస్కౌంట్ మినహాయించడం వల్ల). గడువు తేదీనాడు చెల్లించవలసింది పూర్తి మొత్తం.

ఉదాహరణ – 6

జంపెడ్డి అనే వాపారస్తుడు రాధేశ్యామ్‌కు రూ. 8,000 ల వరుకు అమ్మి, వెంటనే రూ. 2,500 ల నగదు పొందాడు. మిగతా మొత్తానికి రాధేశ్యామ్‌పై హుండీ రాసి పంపాడు. రాధేశ్యామ్ హుండీని అంగీకరించి తిరిగి పంపగా జంపెడ్డి రూ. 5,280 లకు డిస్కౌంట్ చేశాడు.

గడువు తేదీనాడు రాధేశ్యామ్ అనాదరణ చేసిన కారణంగా, జంపెడ్డి స్వయంగా హుండీ మొత్తాన్ని బాంకుకు చెల్లించాడు.

ఉభయుల పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి. ముఖ్యమైన ఆపర్ణ ఖాతాలను కూడా చూపండి.

జవాబు

జంపెడ్డి పుస్తకాలలో (హుండీకర్త)

చిట్టా

				రూ.	రూ.
1.	రాధేశ్యామ్ ఖాతా To అమ్మకాల ఖాతా (ఆదాయం పై వరుకు అమ్మినందుకు)	Dr.		8,000	8,000
2.	నగదు ఖాతా To రాధేశ్యామ్ ఖాతా (నగదు పుచ్చినందుకు)	Dr.		2,500	2,500
3.	పంపాలు హుండీల ఖాతా To రాధేశ్యామ్ ఖాతా (రాధేశ్యామ్ స్వీకృతి పుచ్చినందుకు)	Dr.		5,500	5,500
4.	బాంకు ఖాతా డిస్కౌంట్ ఖాతా To పంపాలు హుండీల ఖాతా (రాధేశ్యామ్ స్వీకృతిని బాంకు లో డిస్కౌంట్ చేసినందుకు)	Dr. "		5,280 220	5,500
5.	గడువు తేదీనాడు : రాధేశ్యామ్ ఖాతా To బాంకు ఖాతా (రాధేశ్యామ్ స్వీకృతి అనాదరణపై బ్యాంకుకు చెల్లించినందుకు)	Dr.		5,500	5,500

గమనిక : లెక్కలో తేడాలు లేనందువల్ల చిట్టా పద్దులకు క్రమసంఖ్యలు ఇవ్వడమైంది.

BRAOU

ఆవర్తా
రాధేశ్యామ్ ఖాతా

Dr.							Cr.
			రూ.				రూ.
	To అమ్మకాలు ఖాతా		8,000		By నగదు ఖాతా		2,500
	To బాంకు ఖాతా		5,500		By వసూలు హుండీల ఖాతా		5,500
					By తెచ్చిన నిల్వ		5,500
			13,500				13,500
	To తెచ్చిన నిల్వ		5,500				

వసూలు హుండీల ఖాతా

Dr.							Cr.
			రూ.				రూ.
	To రాధేశ్యామ్ ఖాతా		5,500		By బాంకు ఖాతా		5,280
					" డిస్కౌంట్ ఖాతా		220
			5,500				5,500

రాధేశ్యామ్ (స్వీకర్త) పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	కొనుగోళ్ళ ఖాతా Dr. To జెంషెడ్జీ ఖాతా (అరువు పై సరుకు కొన్నందుకు)		8,000	8,000
2.	జెంషెడ్జీ ఖాతా Dr. To నగదు ఖాతా (నగదు చెల్లించినందుకు)		2,500	2,500
3.	జెంషెడ్జీ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (మిగితా మొత్తానికి మనస్వీకృతి పంపినందుకు)		5,500	5,500
4.	గడువు తేదీనాడు : చెల్లింపు హుండీల ఖాతా Dr. To జెంషెడ్జీ ఖాతా (మనస్వీకృతిని అనాదరణ చేసినందుకు)		5,500	5,500

BRAOU

ఆవర్జా
జెంపెడ్జీ ఖాతా

Dr.							Cr.
			రూ.				రూ.
	To నగదు ఖాతా		2,500		By కొనుగోళ్ళఖాతా		8,000
	To చెల్లింపు ఖాతా		5,500		By చెల్లింపుహుండీల ఖాతా		5,500
	To తేల్చిన విల్వ		5,500				
			13,500				13,500
					By తెచ్చిన విల్వ		5,500

చెల్లింపు హుండీల ఖాతా

Dr.							Cr.
			రూ.				రూ.
	To జెంపెడ్జీ ఖాతా		5,500		By జెంపెడ్జీ ఖాతా		5,500

iii. హుండీకర్త హుండీని ఎండార్సు చేసిన తరవాత అనాదరణ పొందినప్పుడు :

ఈ పద్ధతిలో హుండీకర్త తనకు వచ్చిన స్వీకృతిని తాను బాకీ ఉన్నటువంటి మూడో వ్యక్తికి పంపడం జరుగుతుంది. ఈ ఎండార్సుమెంట్ చేసినప్పుడు మూడోవ్యక్తి (ఎండార్సీ) ఖాతా డెబిట్ చేసి వసూలు హుండీ ఖాతా క్రెడిట్ చేస్తాడు.

హుండీ అనాదరణ పొందిన వెంటనే స్వీకర్త ఖాతా డెబిట్ చేసి ఎండార్సీ ఖాతా క్రెడిట్ చేయాలి. కొన్ని సమయాలలో ఎండార్సీ బాకీ మొత్తంకోసం మరికొంత కాలం వేచి ఉండటానికి ఇష్టపడక పోవచ్చు. అప్పుడు హుండీకర్త హుండీ మొత్తాన్ని చెల్లించి ఈ పద్దు రాస్తాడు.

ఎండార్సీ ఖాతా Dr.
To నగదు ఖాతా.

ఉదాహరణ – 7

మే 15, 1989 X, Y నుంచి రూ. 7,000 ల సరుకు కొని హుండీనంగీకరించాడు. Y, X స్వీకృతిని Zకి ఎండార్సు చేశాడు.

గడువు తేదీనాడు బిల్లు అనాదరణ పొందింది. మరుసటి రోజు Y, Z కు మొత్తం చిల్లించాడు.

X Y Z పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి, ముఖ్యమైన ఆవర్జా ఖాతాలు కూడా చూపండి.

BRAOU

జవాబు

Y (హుండీకర్త) పుస్తకంలో
చిట్టా

				రూ.	రూ.
1989	X ఖాతా	Dr.		7,000	
మే. 15	To అమ్మకాల ఖాతా				7,000
	(అరువు పై సరుకు అమ్మినందుకు)				
" "	వసూలు హుండీల ఖాతా	Dr.		7,000	
	To 'X' ఖాతా				7,000
	(X నుంచి స్వీకృతివచ్చినందుకు)				
" 18	Z ఖాతా	Dr.		7,000	
	To వసూలు హుండీల ఖాతా				7,000
	(X స్వీకృతిని ఎండార్సు చేసినందుకు)				
ఆగస్టు.18	X ఖాతా	Dr.		7,000	
	To Z ఖాతా				7,000
	(గడువు తేదీనాడు X స్వీకృతి అనాదరణ పొందినందుకు)				
ఆగస్టు 19	Z ఖాతా	Dr.		7,000	
	To నగదు ఖాతా				7,000
	((హుండీ మొత్తం చెల్లించినందుకు)కు)				

హుండీ అనాదరణ పొందిన రోజునే ఎండార్సీకి చెల్లింపు చేసినట్లయితే పై రెండు పద్దులకు బదులు ఒకే పద్దు రాయవచ్చు.

	X ఖాతా	Dr.		7,000	
	To నగదు ఖాతా				7,000

BRAOU

ఆవర్జ

Dr. X ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
మే. 15	To అమ్మకాల ఖాతా		7,000	మే.15	By వసూలు హుండీలఖాతా		7,000
ఆగస్టు18	To Z ఖాతా		7,000		By తేల్చిన నిల్వ		7,000
			14,000				14,000
	To తెచ్చిన నిల్వ		7,000				

Dr. వసూల హుండీ ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
మే. 15	To X ఖాతా		7,000	మే.18	By Z ఖాతా		7,000

Dr. Z ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
మే.15	To X వసూలు హుండీల ఖాతా		7,000		Byతెచ్చిన నిల్వ		7,000
				ఆగ.18	By X ఖాతా		7,000
ఆగ.19	" నగదు ఖాతా		7,000				
			14,000				14,000

X (హుండీస్వీకర్త) పుస్తకాలలో
చిట్టా

				రూ.	రూ.
1989	కొనుగోళ్ళ ఖాతా	Dr.		7,000	
మే. 15	To Y ఖాతా				7,000
	(అరువు పై సరుకు కొన్నందుకు)				
" "	Y ఖాతా	Dr.		7,000	
	To చెల్లింపు హుండీల ఖాతా				7,000
	(మన స్వీకృతి పంపినందుకు)				
" 18	చెల్లింపు హుండీల ఖాతా	Dr.		7,000	
	To Y ఖాతా				7,000
	(గడువు తేదీనాడు మన స్వీకృతి అనాదరణ చేసినందుకు)				

Dr. 'Y' ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
మే.15	To చెల్లింపు హుండీల ఖాతా		7,000	మే. 15	By కొనుగోళ్ళఖాతా		7,000
	" తేల్చిన నిల్వ		7,000		"చెల్లింపుహుండీల ఖాతా		7,000
			14,000				14,000
					By తెచ్చిన నిల్వ		7,000

Dr. చెల్లింపు హుండీల ఖాతా Cr.

1989			రూ.	1989			రూ.
ఆగ.18	To Y ఖాతా		7,000	మే. 15	By Y ఖాతా		7,000

BRAOU

Z (ఎండార్సీ) పుస్తకాంలో
విచ్చా

			రూ.	రూ.
1989	వసూలు హుండీల ఖాతా ఖాతా	Dr.	7,000	
మే. 18	To Y ఖాతా			7,000
	(X స్వీకృతి Y నుంచి వచ్చినందుకు)			
ఆగస్టు 18	Y ఖాతా	Dr.	7,000	
	To వసూలు హుండీల ఖాతా			7,000
	(Yపంపిన X స్వీకృతి గడువు తేదీనాడు అనాదరణ పొందినందుకు)			
" 19	నగదు ఖాతా	Dr.	7,000	
	To Y ఖాతా			7,000
	(నగదు వచ్చినందుకు)			

Dr. Y ఖాతా Cr.

			రూ.				రూ.
1989				1989			
మే.15	To తెచ్చినవిల్వ		7,000	మే.15	By వసూలుహుండీలఖాతా		7,000
ఆగస్టు18	" వసూలు హుండీల ఖాతా		7,000	ఆగస్టు19	"నగదు ఖాతా		7,000
			14,000				14,000

వివరణ

Zపుస్తకాంలో Y వ్యక్తి గత ఖాతా తెరచినప్పుడు రూ. 7,000 ల డెబిట్ విల్వతో ప్రారంభించాలి. Y బాకీ ఉన్నట్లుగా ఈ విల్వ సూచిస్తుంది (బాకీ లేకపోతే Y బిల్లును ఎండార్సు చేయడు గదా!)

ఇదే విధంగా Y పుస్తకాంలో Z ఖాతా రూ. 7,000 ల క్రెడిట్ విల్వతో ప్రారంభమవ్వాలి. దీని ప్రకారం లెక్కలో ఇవ్వబడుచుంట పూర్వపు వ్యవహారాల ద్వారా బాకీ ఉన్నట్లు తెలుస్తుంది.

iv. హుండీకర్త హుండీని వసూలుకోసం బాంకుకు పంపిన తరవాత గడువు తేదీనాడు అనాదరణ పొందినప్పుడు.

హుండీని వసూలు కోసం పంపినప్పుడు మనమిచ్చిపుచ్చుకొనే నేర్పుకొన్నట్లు కింది పద్ధ రాయాలి.

హుండీ వసూలు కోసం బాంకు ఖాతా Dr.
To వసూలు హుండీల ఖాతా
(.....స్వీకృతి వసూలుకోసం బాంకుకు పంపినందుకు)

గడువు తేదీనాడు హుండీ స్వీకర్త అనాదరించి నప్పుడు పద్ధ ఈ విధంగా ఉంటుంది :

స్వీకర్త (పేరు) ఖాతా Dr.
To హుండీ వసూలు కోసం బాంకు ఖాతా
(వసూలు కోసం పంపిన .... స్వీకృతి గడువు తేదీన
అనాదరణ పొందినందుకు)

BRAOU

ఉదాహరణ – 8

మే 31, 1989 న శ్రీ భార్గవ షంషేర్‌సింగ్ నుంచి రూ. 5,000 ల నరుకు కొన్నాడు. జూన్ 6న పై మొత్తానికి 2 నెలల హుండీని రాయగా భార్గవ ప్రీక్షతి తెలిసి షంషేర్‌సింగుకు పంపాడు.

ఈ ప్రీక్షతి షంషేర్ సింగ్ తన బాంకుకు పంపి గడువు తేదీన హుండీ మొత్తాన్ని వసూలు చేయవలసిందిగా ఆదేశించాడు.

గడువు తేదీనాడు బాంకు షంషేర్‌సింగ్‌కి హుండీ ఆనాదరణ పొందినట్లుగా వర్తమానం పంపింది.

పై వ్యవహారాంకు ఇద్దరి పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు రాసి, ముఖ్యమైన ఆపద్దు ఖాతాలు చూపండి.

షంషేర్ సింగ (హుండీకర్త) పుస్తకాలలో

చిట్టా

			రూ.	రూ.
1989 మే 31	భార్గవ ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (అరువుపై సరుకు అమ్మినందుకు)		5,000	5,000
జూన్ 6	వసూలు హుండీల ఖాతా Dr. To భార్గవ ఖాతా (ప్రీక్షతి పంపినందుకు)		5,000	5,000
" "	హుండీ వసూలుకోసం బాంకు ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (భార్గవ ప్రీక్షతి వసూలు కోసం పంపినందుకు)		5,000	5,000
ఆగస్టు 9	భార్గవ ఖాతా Dr. To హుండీ వసూలు కోసం బాంకు ఖాతా (గడువు తేదీనాడు భార్గవ ప్రీక్షతి ఆనాదరణ పొందినందుకు)		5,000	5,000

Dr. భార్గవ ఖాతా Cr.

1989 మే. 31	To అమ్మకాల ఖాతా		రూ. 5,000	1989 జూన్ 6	By వసూలు హుండీలఖాతా		రూ. 5,000
	To హుండీ వసూలుకై బాంకు ఖాతా		5,000		By తెల్పిన విల్వ		5,000
			10,000				10,000
	To తెల్పిన విల్వ		5,000				

Dr. వసూలు హుండీల ఖాతా Cr.

1989 జూన్ 6	To భార్గవఖాతా		రూ. 5,000	1989	By హుండీ వసూలు కోసం బాంకు ఖాతా		రూ. 5,000

BRAOU

భార్గవ (స్వీకర్త) పుస్తకంలో
చిట్టా

			రూ.	రూ.
1989 మే 31	కొనుగోళ్ళ ఖాతా Dr. To షంషేర్ సింగు ఖాతా (ఆరువుపై సరుకు కొన్నందుకు)		5,000	5,000
జూన్ 6	షంషేర్ సింగు ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతి పంపినందుకు)		5,000	5,000
ఆగస్టు 9	చెల్లింపు హుండీల ఖాతా Dr. To షంషేర్ సింగు ఖాతా (గడువు తేదీన మనస్వీకృతి అనాదరణ చేసినందుకు)		5,000	5,000

Dr. అవర్
షంషేర్‌సింగ్ ఖాతా Cr.

			రూ.				రూ.
1989 మే 31	To చెల్లింపు హుండీల ఖాతా		5,000	1989 మే. 31	By కొనుగోళ్ళ ఖాతా		5,000
	To తేల్చిన నిల్వ		5,000		By చెల్లింపు హుండీలఖాతా		5,000
			10,000				10,000
					By తెచ్చిన నిల్వ		5,000

Dr. చెల్లింపు హుండీల ఖాతా Cr.

			రూ.				రూ.
1989 ఆగస్టు 9	To షంషేర్‌సింగ్ ఖాతా		5,000	1989 జూన్ 6	By షంషేర్‌సింగ్ ఖాతా		5,000

ధ్రువీకరణ, ఆక్షేపణ ఖర్చులు (Noting and protesting charges)

హుండి గడువు తదివాడు హుండీదారు (హుండీకర్త, బాంకు లేదా ఎండార్సీ) హుండీని చెల్లింపు నిమిత్తమై స్వీకర్తకు దాఖలు చేయాలని నేర్చుకొన్నాం.

స్వీకర్త సొమ్మును చెల్లించలేకపోయినప్పుడు హుండీ అనాదరణ అనిపించుకొంటుందని కూడా తెలుసుకొన్నాం.. హుండీ దాఖలు విషయమై ఏ విధమైన అనుమానాలు, సందేహాలు కలిగే అవకాశం ఏర్పడకుండా హుండీదారు (Holder of the Bill) అనాదరణ విషయాన్ని 'నోటరీ పబ్లిక్' అనే అధికారి చేత రికార్డు చేయించడం వ్యాపారస్తులలో పరిపాటి, ఈ అధికారిని వ్యాయసంబధమైన కొన్ని విషయసత్యాలను రికార్డు చేయడం ద్వారా ధ్రువీకరించడానికి , తత్సంబధమైన పత్రాలను అధికారయుక్తం చేయడానికి ప్రత్యేకంగా ప్రభుత్వం నియమిస్తుంది. ఈ విధంగా నోటరీ పబ్లిక్ ఫలానా హుండీ దాఖలు చేసినట్లు, అనాదరణ పొందినట్లు, రికార్డు చేసుకొంటాడు. ఈ విషయాలను తెలుపుతూ ఒక పత్రం (Certificate) జారీ చేస్తాడు. దీన్నే 'ఆక్షేపణ' (Protest) అంటారు. ఇట్లాంటి సేవల కోసం నోటరీ పబ్లిక్‌కు చెల్లించే ఫీజులను ధ్రువీకరణ, ఆక్షేపణ ఖర్చులు లేదా Noting and Protesting Charges అంటారు. ఖాతా పుస్తకాలలో సూక్ష్మంగా ధ్రువీకరణ ఖర్చుల ఖాతా లేదా Noting Charges A/c అంటే చాలు.

BRAOU

అయితే, ఈ ఖర్చులను ఎవరు చెల్లిస్తారనేది ప్రశ్న. ఎవరైతే హుండీని గడువు తేదీన స్వీకర్తకు దాఖలు చేస్తారో వారే ఈ ఛార్జీలను మొదట చెల్లిస్తారనడం సత్యం. ఎందుకంటే వారే హుండీ అనాదరణను నోటరీ పబ్లిక్ చే రికార్డు చేస్తారు. కాని, ఈఖర్చులు అనాదరణ వల్ల ఏర్పడినవి కాబట్టి స్వీకర్తే భరించడం న్యాయం. ఇందువల్ల మొదట ఎవరు చెల్లించినప్పటికీ, స్వీకర్త ఖాతాకే డెబిట్ చేయడం జరుగుతుంది.

హుండీ కర్త పుస్తకంలో ద్రుపీకరణ ఖర్చుల కోసం రాసేపద్ధ ఈ విధంగా ఉంటుంది.

a) హుండీ హుండీకర్త వద్దనే ఉన్నప్పుడు, ఈఖర్చులు మొదట అతనే చెల్లిస్తాడు.

	హుండీ స్వీకర్త ఖాతా Dr. To నగదు ఖాతా (.....స్వీకృతి అనాదరణపై ద్రుపీకరణ ఖర్చులు చెల్లించినందుకు)			

b) హుండీ డిస్కౌంట్ అయినప్పుడు

	స్వీకర్త ఖాతా Dr. To బాంకు ఖాతా (స్వీకృతి అనాదరణపై బాంకు చెల్లించి డెబిట్ చేసిన ద్రుపీకరణ ఖర్చులకు)			

c) ఎండార్స్ మెంట్ లో

	స్వీకర్త ఖాతా Dr. To ఎండార్సీ ఖాతా (స్వీకృతి అనాదరణపై ఎండార్సీ చెల్లించిన ద్రుపీకరణ ఖర్చులకు)			

a) మూలు కోసం బాంకుకు పంపినప్పుడు

b) లోగా ఉన్న పద్ధ లాగానే

పై పద్ధులు కేవలం ద్రుపీకరణ ఖర్చులకు మాత్రం అని గమనించాలి అంటే అనాదరణ పద్ధులకు అదనంగా రాయాలి.

స్వీకర్త పుస్తకంలో

చిట్టా పద్ధ ఈ విధంగా ఉంటుంది.

	ధృపీకరణ ఖర్చుల ఖాతా Dr. To హుండీ కర్త ఖాతా (మన స్వీకృతి అనాదరణపై జరిగిన ధృపీకరణ ఖర్చులకు)			

BRAOU

గమనిక :
స్వీకర్త పుస్తకాలలో పై పద్దులో మార్పు ఉండదు. (హుండీ కర్త హుండీని ఏ పద్ధతిలో ఉపయోగించినా) ధ్రువీకరణ ఖర్చుల కోసం రాయవలసిన పద్దులనీ కింది ఉదాహరణ ద్వారా వివరీకరించడమైంది.

ఉదాహరణ – 9

వెంకటి అరువు కొనుగోలుకుగాను వివేక్ రూ. 2,500 లకు తనపై రాసిన హుండీని సందీప్ అంగీకరించాడు. గడువు తేదీనాడు హుండీ అనాదరణ పొందింది. వివేక్ రూ. 30 ల ధ్రువీకరణ ఖర్చును చెల్లించాడు.

పై వ్యవహారాలను వివేక్, సందీప్ పుస్తకాలలో రికార్డు చేయండి.

జవాబు

వివేక్ పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	వసూలు హుండీల ఖాతా Dr.		2,500	
	To సందీప్ ఖాతా			2,500
	(సందీప్ స్వీకృతి వచ్చినందుకు)			
2.	గడువు తేదీనాడు			
	సందీప్ ఖాతా Dr.		30	
	To నగదుఖాతా			30
	(సందీప్ స్వీకృతి అనాదరణపై ధ్రువీకరణ ఖర్చులు చెల్లించినందుకు)			
3.	సందీప్ ఖాతా Dr.		2,500	
	To వసూలు హుండీల ఖాతా			2,500
	(సందీప్ స్వీకృతి అనాదరణ చేసినందుకు)			
	2,3 చిట్టా పద్దులు ఒకటిగా రాయవచ్చు.			
	సందీప్ ఖాతా Dr.		2,530	
	To వసూలు హుండీల ఖాతా			2,500
	" నగదు ఖాతా			30
	(సందీప్ అనాదరణకు, ధ్రువీకరణ ఖర్చులు చెల్లించినందుకు)			

ఆవర్తి ఖాతాలు

Dr. **సందీప్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To తెచ్చిన నిల్వ	2,500	By వసూలు హుండీల ఖాతా	2,500
" వసూలు హుండీల ఖాతా	2,500	" తేల్చిన నిల్వ	2,530
" నగదు ఖాతా	30		
	5,530		5,530
To తెచ్చిన నిల్వ	2,530		

BRAOU

Dr. **వసూలు హుండీల ఖాతా** Cr.

	To సందీప్ ఖాతా		రూ. 2,500		By సందీప్ ఖాతా		రూ. 2,500

సందీప్ పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	వివేక్ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతి పంపినందుకు)		2,500	2,500
2.	గడువు తేదీన చెల్లింపు హుండీల ఖాతా Dr. To వివేక్ ఖాతా (గడువు తేదీన మన స్వీకృతి అనాదరణ చేసినందుకు)		2,500	2,500
3.	ధ్రువీకరణ ఖర్చుల ఖాతా Dr. To వివేక్ ఖాతా (అనాదరణపై ధ్రువీకరణ ఖర్చులకు)		30	30
	2,3 చిట్టా పద్దులు ఒకటిగా రాయవచ్చు. చెల్లింపు హుండీల ఖాతా Dr. ధ్రువీకరణ ఖర్చుల ఖాతా Dr. To వివేక్ ఖాతా (మన స్వీకృతి అనాదరణకు, ధ్రువీకరణ ఖర్చులకు)		2,500 30	2,530

ఆవర్తా ఖాతాలు
వివేక్ ఖాతా

Dr. Cr.

			రూ.				రూ.
	To చెల్లింపు హుండీల ఖాతా		2,500		By తెచ్చిన నిల్వ		2,500
	" తేల్చిన నిల్వ		2,530		" చెల్లింపు హుండీల ఖాతా		2,500
					" ధ్రువీకరణ ఖర్చుల ఖాతా		30
			5,030				5,030
					By తెచ్చిన నిల్వ		2,530

Dr. **చెల్లింపు హుండీల ఖాతా** Cr.

			రూ.				రూ.
	To వివేక్ ఖాతా		2,500		By వివేక్ ఖాతా		2,500

BRAOU

9.7 హుండీని తగ్గింపు లేదా రిబేటుతో పరిష్కారం చేయడం

కొన్ని సమయాల్లో స్వీకర్త గడువు తేదీకి ముందుగానే హుండీ పరిష్కారం చేస్తాడు. ఈ విధంగా చెల్లించవలసిన తేదీకి ముందుగానే హుండీ మొత్తం చెల్లించినప్పుడు సాధారణంగా, హుండీకర్త, స్వీకర్తకు హుండీ మొత్తం, ఎన్ని రోజులు ముందుగా చెల్లిస్తున్నదీ, ఈ విషయాల ననుసరించి కొంత రిబేటు అనుమతిస్తాడు. దీన్నే రిబేటుతో పరిష్కరించడం అంటారు. కింద ఇచ్చిన ఉదాహరణను గమనించండి.

ఉదాహరణ – 10

అజరుద్దీన్, గోవర్ తనపై రాసిన రూ. 4,000 ల హుండీని ఇదివరకే అంగీకరించి ఉన్నాడు. హుండీ గడువు తేదీ సెప్టెంబరు 4, 1989.

అయితే అజరుద్దీన్ ఆగస్టు 4వ తారీఖునే హుండీని పరిష్కరించగా గోవర్ 12% రిబేటు ఇచ్చాడు.
చిట్టా పద్దులు రాయండి.

అజరుద్దీన్ చిట్టా

			రూ.	రూ.
	చెల్లింపు హుండీల ఖాతా Dr.		4,000	
	To నగదు ఖాతా			3,960
	To హుండీ పై రిబేటు ఖాతా			40
	(మన స్వీకృతిని నెల ముందుగా పరిష్కరించి సందుకు రిబేటు పొందినందుకు)			
	$4000 \times \frac{1}{12} \times \frac{12}{100} = 40$			

గోవర్ చిట్టా

			రూ.	రూ.
	నగదు ఖాతా Dr.		3,960	
	హుండీ పై రిబేటుఖాతా Dr		40	
	To పనూలు హుండీల ఖాతా			4,000
	(అజరుద్దీన్ స్వీకృతి రిబేటుపై పరిష్కరించి సందుకు)			

అవగాహన ప్రశ్న – 2

హుండీని తగ్గింపుకు పరిష్కారం చేయడం అంటే ఏమిటి?

BRAOU

9.8 హుండీల నవీకరణం (Renewal of Bills)

స్వీకర్త ఆర్థిక దుస్థితికి గురి అయినప్పుడు, తాను అంగీకరించిన హుండీలపై గడువు తేదీ నాటికి డబ్బు సర్దుబాటు చేయడం కష్టమవుతుంది. తత్ఫలితంగా హుండీ అనాదరణ చేసి నట్లయితే కొన్ని దుష్పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. అనాదరణ మూలంగా అపమానం భరించడమే గాక ఇతర వ్యాపారస్థుల నడుమ ఆతని పరపతి పూర్తిగా దెబ్బతిని ఇక మీదట అరువుగాని అప్పుగాని తెచ్చుకోవడం దుర్లభమవుతుంది.

పై కారణాల దృష్ట్యా ఇట్లాంటి పరిస్థితులలో ఉన్న స్వీకర్త, అనాదరణ మూలంగా ఏర్పడబోయే ఇబ్బంది నుంచి తప్పించు కోడం కోసం హుండీ మొత్తాన్ని చెల్లించడానికి మరికొంత కాలం గడువు నీయవలసిందిగా హుండీ కర్తను కోరడం జరుగుతుంది. దీని కోసం ఆతడు హుండీ కర్తను గడువు తేదీకి ముందుగానే సమీపించి అదనపు కాల వ్యవధిని కల్పించి నందుకు కొంత వడ్డీని కూడా చెల్లిస్తానంటాడు. హుండీకర్త ఈ అభ్యర్థనకు, అంగీకరిస్తే పాత హుండీనిరద్దు చేసి అదనపు కాలానికి కొత్త హుండీ రాయటం జరుగుతుంది. ఈ ఏర్పాటునే హుండీల నవీకరణ అంటారు.

నవీకరణకు సాధారణంగా మూడు పద్ధతులు అమలపరిస్తారు. ఉభయపక్షాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ మూడు పద్ధతులలో ఏదో ఒకదాన్ని అవలంబించవచ్చు అవివిపంటే.

(1) హుండీ మొత్తంలో కొంత భాగం, వడ్డీ నగదులో చెల్లించి మిగతా మొత్తానికి కొత్త హుండీ ఒప్పందమైన కాలానికి రాయడం.

(2) కేవలం వడ్డీ మాత్రమే నగదురూపంలో చెల్లించి హుండీ మొత్తానికి మళ్ళీ కొత్త హుండీ అదనపు కాలానికి రాయడం.

(3) నవీకరణ సమయంలో నగదు చెల్లింపు లేకుండా వడ్డీలో సహా మొత్తం సొమ్ముకు కొత్త హుండీ రాయడం.

ఏ విధమైన ఏర్పాటుచేసుకోవాలనేది నవీకరణకు సంబంధించి వారు చేసుకొన్న ఒప్పందం బట్టి ఉంటుంది. ఏపద్ధతి నవలంబించినప్పటికీ, నవీకరణలో పాత హుండీని మాత్రం ఎల్లప్పుడూ రద్దు చేయాల్సిందే. హుండీ నవీకరణ అయినప్పుడు హుండీకర్త ఆతనికి రావలసిన మొత్తం కోసం మరికొంత కాలం వేచి ఉంటాడు. పాత బిల్లును బాంకుతో డిస్కౌంట్ చేసి ఉన్నా, ఎండార్సు చేసిఉన్నా, హుండీ మొత్తాన్ని హుండీకర్తే గడువు తేదీనాడు చెల్లిస్తాడు. ఎందుకంటే నవీకరణతో వీరికి సంబంధం లేదు.

నవీకరణ తరవాత కొత్తహుండీ గడువు తేదీన ఆదరణ పొందవచ్చు, అనాదరణ పొందవచ్చు లేదా మళ్ళీ నవీకరణ చేయవచ్చు

అవగాహన ప్రశ్న – 3

హుండీల నవీకరణ అంటే ఏమిటి ?

9.9 ఋణగ్రస్తుని లేదా స్వీకర్త దివాలా (Insolvency of Debtor/Acceptor)

ఒక్కొక్క పర్యాయం గడువు తేదీకి ముందుగానే ఋణగ్రస్తుడు లేదా స్వీకర్త దివాలా తీయడం కద్దు. ఒక వ్యక్తి కున్న ఆస్తుల మొత్తం ఆతని అప్పులను తీర్చడానికి సరిపోనప్పుడు ఆ వ్యక్తిని దివాలాదారు అంటాం. ఈ వ్యక్తి ఆస్తులను అమ్మకం జేయడం ద్వారా కొంతవైకం లభిస్తుంది. అయితే ఇది అతని ఋణదాతలకు పూర్తి చెల్లింపు చేయడానికి సరిపడదు. అందువల్ల ఈ విధంగా వచ్చిన మొత్తాన్ని ఋణదాతలకు దామాషా పద్ధతిలో (Prorata) పంచి ఇవ్వడం జరుగుతుంది. అందుబాటులో ఉన్న మొత్తాన్ని బట్టి, ఋణదాతలకు ఇవ్వవలసిన మొత్తం బాకీబట్టి, ఒక్కొక్క-

BRAOU

ఋణదాతకు 1 రూపాయికి 30 పైసలో 40 పైసలో లేదా అట్లాంటి పాక్షిక చెల్లింపు లభిస్తుంది. ఈ చెల్లింపును పూర్తి తుది డివిడెండు (Full and final dividend) అంటారు.

హుండీ వ్యవహారాలలో స్వీకర్త దివాలా తీసినప్పుడు, అనాదరణకు రాసే పద్దును రాస్తాం. ఆతని ఎస్టేటు నుంచి ఏదైనా సొమ్ము వచ్చినప్పుడు నగదుఖాతాను డెబిట్ చేసి మిగతాది రాని బాకీ ఖాతాకు డెబిట్ చేస్తాం. (హుండీకర్త పుస్తకాలలో)

కింద ఇచ్చిన వ వివిధ ఉదాహరణలు వివిన్న పరిస్థితుల సందర్భాలలో వారి వారి పుస్తకాలలో రాయవలసిన పద్దులను గురించి వివరిస్తాయి. సందర్భాన్ననుసరించి పద్దులలో మార్పులను విద్యార్థులు జాగ్రత్తగా గమనించ గలరు.

ఉదాహరణ – 11

ఇమ్రాన్ ఖాన్ అనే వ్యాపారస్తుడు శ్రీకాంత్ తనపై రాసిన రూ.6,000 ల హుండీని ఇది వరకు అంగీకరించాడు. ఇప్పుడు; గడువు తేదీ ముందు శ్రీకాంత్‌ను రూ.2,000 లను పాక్షిక చెల్లింపుగా, రూ. 100 లను వడ్డీ కింద నగదు తీసుకొని మిగతా రూ.4,000 లకు మరో మూడునెలల హుండీని రాయమని ఇమ్రాన్ ఖాన్ కోరాడు. శ్రీకాంత్ ఈ ఏర్పాటుకు ఒప్పుకొని కొత్త హుండీని రాశాడు.

పై వ్యవహారాలకు ఇరువర్గాల పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు రాయండి.

శ్రీకాంత్ (హుండీకర్త) పుస్తకాలలో
చిట్టా

				రూ.	రూ.
1.	ఇమ్రాన్ ఖాన్ ఖాతా*	Dr.		6,000	
	To మామూలు హుండీల ఖాతా				6,000
	(పాత స్వీకృతిని రద్దు చేసినందుకు)				
2.	నగదు ఖాతా	Dr.		2,100	
	To ఇమ్రాన్ ఖాన్ ఖాతా				2,000
	To వడ్డీ ఖాతా				100
	(పాక్షిక చెల్లింపు, వడ్డీల కోసం నగదు వచ్చినందుకు)				
3.	మామూలు హుండీల ఖాతా	Dr.		4,000	
	To ఇమ్రాన్ ఖాన్ ఖాతా				4,000
	(మిగతామొత్తానికి స్వీకృతి వచ్చినందుకు)				

* గమనిక : ఇమ్రాన్ నరుకు కొనడంస్వీకృతి పంపడం ఇదివరకు జరిగిన వ్యవహారం కాబట్టి పద్దు రాయం.

ఇమ్రాన్‌ఖాన్ (స్వీకర్త) పుస్తకాలలో
చిట్టా

				రూ.	రూ.
1.	చెల్లింపు హుండీల ఖాతా	Dr.		6,000	
	To శ్రీకాంత్ ఖాతా				6,000
	(పరికరణ కోసం పాత స్వీకృతిని రద్దు చేసినందుకు)				
2.	శ్రీకాంత్ ఖాతా	Dr.		2,000	
	వడ్డీ ఖాతా	"		100	
	To నగదు ఖాతా				2,100
	(పాక్షిక చెల్లింపు వడ్డీలను చెల్లించినందుకు)				
3.	శ్రీకాంత్ ఖాతా	Dr.		4,000	
	To చెల్లింపు హుండీల ఖాతా				4,000
	(మిగతా మొత్తానికి కొత్త హుండీని అంగీకరించి నందుకు)				

BRAOU

వివరణ

పాత హుండీని రద్దు చేయడానికి రాసిన పద్దులు అనాదరణకురాసిన పద్దులను పోలి ఉన్నాయనిగమనించ గలరు.

ఆదాయమవడం వల్ల వడ్డీ ఖాతా హుండీకర్త పుస్తకాలలో క్రెడిట్, ఖర్చులవడం వల్ల స్వీకర్త పుస్తకాలలో డెబిట్ చేయడం జరిగింది.

ఉదాహరణ – 12

రవికాంత్ రూ. 6,000 లకు రాసిన 3 నెలల హుండీని రమాకాంత్ అంగీకరించాడు.

గడువు తేదీ ముందు రమాకాంత్ రవికాంత్‌ని పాత హుండీ రద్దుచేసి రెండు వందల రూపాయిల వడ్డీతో పాటు మరో మూడు నెలలకు కొత్త హుండీని రాయమని అభ్యర్థించగా రవికాంత్ ఒప్పుకొని ఆట్లాగే రాశాడు.

పై వ్యవహారాలకు రవికాంత్, రమాకాంత్ పుస్తకాలలో చిట్టాపద్దులు రాయండి.

రవికాంత్ పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	మనూలు హుండీల ఖాతా Dr. To రమాకాంత్ ఖాతా (స్వీకృతి వచ్చినందుకు)		6,000	6,000
2.	రమాకాంత్ ఖాతా Dr. To మనూలు హుండీల ఖాతా (నవీకరణ కోసం పాతస్వీకృతిని రద్దు చేసినందుకు)		6,000	6,000
3.	మనూలు హుండీల ఖాతా Dr. To రమాకాంత్ ఖాతా To వడ్డీ ఖాతా (రూ॥ 200 ల వడ్డీతో సహా కొత్త హుండీని రాసినందుకు)		6,200	6,000 200

రమాకాంత్ పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	రవికాంత్ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతిని పంపినందుకు)		6,000	6,000
2.	చెల్లింపు హుండీల ఖాతా Dr. To రవికాంత్ ఖాతా (నవీకరణ కోసం పాత హుండీని రద్దు చేసినందుకు)		6,000	6,000
3.	రవికాంత్ ఖాతా Dr. వడ్డీ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (వడ్డీతో సహా కొత్త స్వీకృతి పంపినందుకు)		6,000 200	6,200

గమనిక : ఈ ఉదాహరణలో వడ్డీకి గాని ఆపలుకుగాని నగదు చెల్లింపు లేదని విద్యార్థులు గమనించాలి.

BRAOU

ఉదాహరణ – 13

రవిశాస్త్రి, ఉమ్మిగర్‌పై రూ.6,000 లకు హుండీ రాశాడు. ఉమ్మిగర్ హుండీ సంగీకరించి తిరిగి పంపాడు.

గడువుతేదీ ముందు ఉమ్మిగర్ రవిశాస్త్రిని సవికరణ కోసం కోరగా అతను అంగీకరించాడు: అంగీకారం ప్రకారం, ఉమ్మిగర్ రూ. 3000 నగదు చెల్లించి, మిగతా మొత్తానికి సంవత్సరానికి 12% వడ్డీతో సహా 3 నెలలకొత్త హుండీని అంగీకరించాడు.

రెండో హుండీ గడువు తేదీనాడు ఆదరణ పొందింది.

పై వ్యవహారాలకు రవిశాస్త్రి, ఉమ్మిగర్‌ల పుస్తకాలలో చిట్టాపద్దులు రాయండి.

రవిశాస్త్రి పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	వసూలు హుండీల ఖాతా Dr. To ఉమ్మిగర్ ఖాతా (స్వీకృతి వచ్చినందుకు)		6,000	6,000
2.	ఉమ్మిగర్ ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (సవికరణ నిమిత్తం పాత స్వీకృతిని రద్దు పరచినందుకు)		6,000	6.000
3.	నగదు ఖాతా Dr. To ఉమ్మిగర్ ఖాతా (నగదు వచ్చినందుకు)		3,000	3,000
4.	వసూలు హుండీల ఖాతా Dr. To ఉమ్మిగర్ ఖాతా To వడ్డీ ఖాతా (12% వడ్డీతో సహా కొత్త హుండీకి స్వీకృతి వచ్చినందుకు -- 12 3 3,000 x----x----) 100 12		3,090	3,000 90
5.	రెండో హుండీ గడువు తేదీన నగదు ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (ఉమ్మిగర్ స్వీకృతిపై సొమ్ము వసూలయినందుకు)		3,090	3,090

BRAOU

ఉమ్రిగర్ పుస్తకంలో
చిట్టా

				రూ.	రూ.
1.	రవిశాస్త్రి ఖాతా To చెల్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతి పంపినందుకు)	Dr.		6,000	6,000
2.	చెల్లింపు హుండీల ఖాతా To రవిశాస్త్రి ఖాతా (పునీకరణ కోసం పాత స్వీకృతి రద్దు పరచినందుకు)	Dr.		6,000	6,000
3.	రవిశాస్త్రి ఖాతా To నగదు ఖాతా (నగదు చెల్లించినందుకు)	Dr.		3,000	3,000
4.	రవిశాస్త్రి ఖాతా వడ్డీ ఖాతా To చెల్లింపు హుండీల ఖాతా (వడ్డీతో సహా కొత్త స్వీకృతి పంపినందుకు)	Dr. Dr		3,000 90	3,090
5.	2 వ హుండీ గడువు తేదీన చెల్లింపు హుండీల ఖాతా To నగదు ఖాతా (మన స్వీకృతిపై సొమ్ము చెల్లించినందుకు)	Dr.		3,090	3,090

BRAOU

పునీకరణపై మరికొన్ని ఉదాహరణలు

ఉదాహరణ – 14

గులామ్ అలీ రూ. 10,800 లు రవిశంకర్‌కు బాకీ ఉన్నాడు. ఈ బాకీని పరిష్కారం చేస్తూ రెండు హుండీలను అంగీకరించాడు–మొదటిది రూ.4,500 లకు రెండోది రూ.6,300లకు వరుసగా 3 నెలలకు, 5 నెలలకు.

మొదటి హుండీని రవిశంకర్ రూ. 4,350లకు డిస్కౌంట్ చేశాడు. రెండో హుండీని బాపూజీకి ఎండార్స్ చేయడమైంది.

మొదటి హుండీ గడువు తేదీలోపం సొమ్ము వీర్చాలు చేయలేని కారణంగా గులామ్ అలీ యీ స్వీకృతిని రద్దు పరచి, రూ. 200 లు వడ్డీతో సహా మరో మూడు నెలలకు కొత్త హుండీని రాయవలసిందిగా రవిశంకర్‌ను కోరాడు. ఈ ప్రకారం కొత్త హుండీ రాయడమైంది అంగీకారం పొందింది.

రెండో హుండీ గడువు తేదీ ముందు గులామ్ అలీ మళ్ళీ పునీకరణకోసం కోరాడు. అనలుకుగాను స్పష్టీకరంగా రూ. 3,000 లు చెల్లించి మిగతా మొత్తానికి సంబంధించి 12% వడ్డీతో సహా 4 నెలలకు కొత్త హుండీ రాయవలసిందిగా అభ్యర్థించగా రవిశంకర్ అంగీకరించాడు. ఒప్పందం ప్రకారం కొత్త హుండీ రాసి స్వీకృతి పొందాడు. అయితే బాపూజీ తనకు రావలసిన మొత్తానికి మరికొంత కాలం వేచి ఉండటానికి నిరాకరించాడు. అందు వల్ల గడువు తేదీనాడు బాపూజీకి హుండీ మొత్తం రవిశంకరే చెల్లించాడు.
కొత్త హుండీలు రెండు కూడా ఆయా గడువు తేదీలనాడు ఆదరణ పొందాయి.

రవిశంకర్, గులామ్ అలీ పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి.

రవి శంకర్ పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	వసూలు హుండీల ఖాతా (నెం.1) Dr.		4,500	
	To గులామ్ అలీ ఖాతా			4,500
	(మొదటి హుండీకి స్వీకృతి వచ్చినందుకు)			
2.	వసూలు హుండీల ఖాతా (నెం.2) Dr.		6,300	
	To గులామ్ అలీ ఖాతా			6,300
	(రెండో హుండీకి స్వీకృతి వచ్చినందుకు)			
3.	బాంకుఖాతా Dr.		4,350	
	డిస్కౌంట్ ఖాతా Dr.		150	
	To వసూలు హుండీల ఖాతా (నెం.1)			4,500
	(గులామ్ అలీ మొదటి స్వీకృతిని			
	డిస్కౌంట్ చేసినందుకు)			
4.	బాపూజీ ఖాతా Dr.		6,300	
	To వసూలు హుండీల ఖాతా (నెం.2)			6,300
	(గులామ్ అలీ, రెండో స్వీకృతిని ఎండార్సు చేసినందుకు)			
5.	గులామ్ అలీ ఖాతా Dr.		4,500	
	To బాంకు ఖాతా			4,500
	(మొదటి స్వీకృతి నవీకరణ కోసం బాంకుకు			
	చెల్లించినందుకు)			
	భమనిక : ఈ హుండీ డిస్కౌంట్ చేసినందువల్ల			
	రవిశంకర్ బాంకుకు హుండీ మొత్తం చెల్లించ			
	వలసి వచ్చింది.			
6.	వసూలు హుండీల ఖాతా (నెం.3) Dr.		4,700	
	To గులాం అలీ ఖాతా			4,500
	To వడ్డీ ఖాతా			200
	(కొత్త హుండీకి వడ్డీతో సహా స్వీకృతి వచ్చినందుకు)			
7.	గులామ్ అలీ ఖాతా Dr.		6,300	
	To బాపూజీ ఖాతా			6,300
	(ఎండార్సు అయిన 2వ హుండీ నవీకరణకోసం			
	రద్దు చేసినందుకు)			
8.	బాపూజీ ఖాతా Dr.		6,300	
	To నగదు ఖాతా			6,300
	(నగదు చెల్లించినందుకు)			
9.	నగదు ఖాతా Dr.		3,000	
	To గులామ్ అలీ ఖాతా			3,000
	(2 హుండీ నవీకరణకోసం పాక్షిక చెల్లింపు			
	వచ్చినందుకు)			

BRAOU

10.	వసూలు హుండీల ఖాతా (నెం.4) Dr. To గులామ్ అలీ ఖాతా To వడ్డీ ఖాతా (వడ్డీతో సహా కొత్త స్వీకృతి వచ్చినందుకు)		3,432	 3,300 132
11.	నగదు ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (నెం. 3) (3వ హుండీపై సొమ్ము వసూలయినందుకు)		4,700	 4,700
9.	నగదు ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (నెం. 4) (4వ హుండీపై సొమ్ము వసూలయినందుకు)		3,432	 3,432

వివరణ : అనేకమైన హుండీలు ఉన్నప్పుడు, వాటిని క్రమ సంఖ్యల వారీగా రాసుకోవడం మంచిది.ఈ ఉద్దేశంతోనే వివిధ హుండీలకు పై జవాబులో బ్రాకెట్లలో – 1, 2, 3, 4 క్రమసంఖ్యలు చూపడమైంది.

గులామ్ అలీ పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
1.	రవిశంకర్ ఖాతా Dr. To వెల్లింపు హుండీల ఖాతా (నెం. 1) (మన స్వీకృతి పంపినందుకు)		4,500	 4,500
2.	రవిశంకర్ ఖాతా Dr. To వెల్లింపు హుండీల ఖాతా (నెం. 2) (రెండో హుండీకి మన స్వీకృతి పంపినందుకు)		6,300	 6,300
3.	వెల్లింపు హుండీల ఖాతా Dr. To రవిశంకర్ ఖాతా (నవీకరణ కోసం 1వ స్వీకృతి రద్దు చేసినందుకు)		4,500	 4,500
4.	రవిశంకర్ ఖాతా Dr. వడ్డీ ఖాతా Dr. To వెల్లింపు హుండీల ఖాతా (నెం. 3) (వడ్డీతో సహా కొత్త స్వీకృతి- నెం.3 పంపినందుకు)		4,500 200	 4,700
5.	వెల్లింపుహుండీల ఖాతా (నెం.2) Dr. To రవిశంకర్ ఖాతా (నవీకరణ కోసం 2వ స్వీకృతి రద్దు చేసినందుకు)		6,300	 6,300
6.	రవిశంకర్ ఖాతా Dr. To నగదుఖాతా (2వ స్వీకృతిపై పాక్షికంగా నగదు వెల్లించినందుకు)		3,000	 3,000
7.	రవిశంకర్ ఖాతా Dr. వడ్డీ ఖాతా Dr. To వెల్లింపు హుండీల ఖాతా (నెం. 4) (మిగతా మొత్తానికి వడ్డీతో సహా మన స్వీకృతి- నెం.4 పంపినందుకు)		3,300 132	 3,432

BRAOU

8.	చెల్లింపు హుండీల ఖాతా (నెం. 3) Dr. To నగదు ఖాతా (గడువు తేదీనాడు మన స్వీకృతిని పరిష్కరించినందుకు)		4,700	4,700
9.	చెల్లింపు హుండీల ఖాతా (నెం.4) Dr To నగదు ఖాతా (గడువుతేదీ నాడు మన స్వీకృతిని పరిష్కరించినందుకు)		3,432	3,432

ఉదాహరణ – 15

జనవరి 1వ తేదీన విశ్వనాథ్ రూ. 9,000లు విలువగల సరుకును సునీల్ కు సప్లయి చేశాడు. దీనికి బదులుగా సునీల్ నుంచి ఒక్కొక్కటి రూ.3,000లకు వరుసగా రెండు, మూడు, నాలుగు నెలలకాలం కలిగినటువంటి మూడు స్వీకృతులను పొందాడు.

ఒకవారం తరవాత విశ్వనాథ్ మొదటిబిల్లును రూ.60 ల డిస్కౌంట్ కు బాంకుతో డిస్కౌంట్ చేశాడు. తక్కిన రెండు హుండీలను తన వద్దనే ఉంచుకొన్నాడు.

మొదటి రెండు బిల్లులు గడువు తేదీలనాడు పరిష్కారమయ్యాయి. మూడో బిల్లు గడువుతేదీన సునీల్, రూ.1,000ల నగదు ఇచ్చి, మిగతామొత్తానికి సంబంధించి 6% వడ్డీతో సహా నాలుగు నెలలకు కొత్తహుండీకి స్వీకృతి తెలిపి పరిష్కారం చేశాడు. ఈ స్వీకృతిని విశ్వనాథ్ రూ. 1,920లకు డిస్కౌంట్ చేశాడు.

విశ్వనాథ్ పుస్తకాలలో పై వ్యవహారాలకు చిట్టా పద్దులు రాయండి.

జవాబు

విశ్వనాథ్ పుస్తకాలలో
చిట్టా

			రూ.	రూ.
19... జనవరి 1	సునీల్ ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (అరువుపై సరుకు అమ్మినందుకు)		9,000	9,000
	వసూలు హుండీల ఖాతా Dr. To సునీల్ ఖాతా (రూ. 3,000ల చొప్పున 1,2,3 స్వీకృతులు పచ్చినందుకు)		9,000	9,000
	బాంకు ఖాతా Dr. డిస్కౌంట్ ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (నెం. 1) (1వ స్వీకృతిని డిస్కౌంట్ చేసినందుకు)		2,940 60	3,000
ఏప్రిల్ 4.	నగదు ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (నెం. 2) (సునీల్ రెండో స్వీకృతిపై గడువు తేదీన– జనవరి 1 + 4 నెలలు + 3 రోజులు, సొమ్ము వసూలయినందుకు)		3,000	3,000

BRAOU

మే 4.	సుమీత్ ఖాతా Dr.		3,000	
	To మనూలు హుండీల ఖాతా (నెం. 3)			3,000
	(3వ హుండీని నవీకరణకోసం రద్దుచేసినందుకు)			
"	నగదు ఖాతా Dr.		1,000	
	To సుమీత్ ఖాతా			1,000
	(నగదు వచ్చినందుకు)			
"	మనూలు హుండీల ఖాతా (నెం. 3)		2,040	
	To సుమీత్ ఖాతా			2,000
	To వడ్డీ ఖాతా			40
	(సుమీత్ కొత్త స్వీకృతి వడ్డీతో సహా వచ్చినందుకు)			
"	బాంకు ఖాతా Dr.		1,920	
	డిస్కౌంట్ ఖాతా Dr.		120	
	To మనూలు హుండీల ఖాతా (నెం. 4)			2,040
	(సుమీత్ కొత్త స్వీకృతిని డిస్కౌంట్ చేసినందుకు)			

ఉదాహరణ 16

జనవరి 5, 1989న బహదూర్, మూర్తి నించి రూ. 5,000ల నరుకు కొని మూడు నెలల హుండీ నొక దాన్ని అంగీకరించాడు. గడువు తేదీ ముందు బహదూర్ తగిన మొత్తాన్ని ఏర్పాటు చేయలేక, రూ. 1,500ల నగదు ఇచ్చి మిగతా మొత్తానికి రూ. 150ల వడ్డీ కలిపి నాలుగు నెలల కొత్త హుండీని రాయమని కోరగా మూర్తి అంగీకారం తెలిపాడు. ఆ ప్రకారమే ఏర్పాట్లు జరిగి పాత హుండీ గడువు తేదీన బహదూర్ కొత్త హుండీకి స్వీకృతిని తెలిపాడు.

రెండో హుండీ గడువు తేదీ ముందు మళ్ళీ బహదూర్ నవీకరణ నదుపాయం కోరాడు. అట్లాగే మూర్తి మరో 2 నెలల గడువు కల్పిస్తూ రూ. 125ల వడ్డీతో సహా మూడో హుండీని రాసి 2వ హుండీని రద్దు పరిచాడు. ఈ హుండీ గడువు తేదీ రాక ముందే బహదూర్ దివాలాతీసినట్లు ప్రకటించబడి ఋణదాతలకు ఇవ్వవలసిన ప్రతీ రూపాయికీ 25 పైసల చొప్పున మొదటి తుది డివిడెండుగా పంచి ఇవ్వడమైంది.

పై వ్యవహారాలకు ఇరువురి పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు రాయండి.

బహదూర్

మూర్తి పుస్తకాలలో
చిట్టా

1989			రూ.	రూ.
జన. 5	బహదూర్ ఖాతా Dr.		5,000	
	To అమ్మకాల ఖాతా			5,000
	(అరువుపై సరుకు అమ్మినందుకు)			
" "	మనూలు హుండీల ఖాతా Dr.		5,000	
	To బహదూర్ ఖాతా			5,000
	(స్వీకృతి వచ్చినందుకు)			
ఏప్రిల్ 8	బహదూర్ ఖాతా Dr.		5,000	
	To మనూలు హుండీల ఖాతా			5,000
	(నవీకరణ కోసం పాత హుండీని రద్దుచేసినందుకు)			

BRAOU

" "	నగదు ఖాతా Dr. To బహదూర్ ఖాతా (నగదు వచ్చినందుకు)		1,500	1,500
" "	వసూలు హుండీల ఖాతా Dr. To బహదూర్ ఖాతా To వడ్డీ ఖాతా (మిగితా మొత్తానికి-వడ్డీ కలుపుకొని, కొత్త స్వీకృతి వచ్చినందుకు)		3,650	3,500 150
ఆగ. 11	బహదూర్ ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (నవీకరణకోసం 2వ స్వీకృతిని రద్దు చేసినందుకు)		3,650	3,650
" " (లేదా ముందు)	వసూలు హుండీల ఖాతా Dr. To బహదూర్ ఖాతా To వడ్డీ ఖాతా (రూ. 125 వడ్డీతో సహా కొత్త స్వీకృతి వచ్చినందుకు)		3,775	3,650 125
అక్టో. 14	బహదూర్ ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (బహదూర్ స్వీకృతి జిహాలా వల్ల అనాదరణ [illegible])		3,775	3,775
" "	నగదు ఖాతా Dr. రాని బాకీల ఖాతా Dr. To బహదూర్ ఖాతా (బహదూర్ ఎస్టేట్ నుంచి రూపాయికి 25 పైసలు వచ్చినందుకు మిగతాది రాని బాకీల ఖాతాకు డెబిట్ చేసినందుకు)		943.75 2,831.25	3,775

బహదూర్ పుస్తకాలలో
చిట్టా

1989			రూ.	రూ.
జనవరి 5	కొనుగోళ్ల ఖాతా Dr. To మూర్తి ఖాతా (పరుకు కొన్నందుకు)		5,000	5,000
" "	మూర్తి ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతులు పంపినందుకు)		5,000	5,000
ఏప్రిల్ 8	చెల్లింపుల హుండీల ఖాతా Dr. To మూర్తి ఖాతా (నవీకరణకోసం పాత స్వీకృతి రద్దుకు)		5,000	5,000

BRAOU

" "	మూర్తి ఖాతా Dr. To నగదు ఖాతా (నగదు చెల్లించినందుకు)			1,500	1,500
" "	మూర్తి ఖాతా Dr. వడ్డీ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (వడ్డీతో సహా ఇచ్చిన కొత్త ప్రక్రతికోసం)			3,500 150	3,650
ఆగ. 11	చెల్లింపు హుండీల ఖాతా Dr. To మూర్తి ఖాతా (సవికరణకోసం మన రెండో ప్రక్రతి రద్దుకోసం)			3,650	3,650
" "	మూర్తి ఖాతా Dr. వడ్డీ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (వడ్డీతో సహా కొత్త ప్రక్రతి పంపినందుకు)			3,500 125	3,775
అక్టో 14	చెల్లింపు హుండీల ఖాతా Dr. To మూర్తి ఖాతా (మన 3వ ప్రక్రతి అనాదరణ చేసినందుకు)			3,775	3,775
" "	మూర్తి ఖాతా Dr. To నగదు ఖాతా To లాభనష్టాల ఖాతా (రూ. ₹ 0.25పై చెల్లించినందుకు మిగతాది లా. న. ఖాతాకు మళ్లించినందుకు)			3,775	943.75 2,831.25

BRAOU

9.10 సారాంశం

హుండీ ఒక అవ్యాకాంత యోగ్య పత్రం (Negotiable instrument.) హుండీ, హుండీకర్త తయారు చేసిన బిల్లు కాని స్వీకర్త తయారు చేసిన ప్రామిసరీ నోటు కాని కావచ్చు. అరువు అమ్మకాల మూలంగా హుండీలకు అవసరం ఏర్పడింది.

హుండీకర్త హుండీని నాలుగు విధాలుగా వాడుకో వచ్చు.

a) తనవద్దనే ఉంచుకోవచ్చు.
b) బాంకులో డిస్కౌంట్ చేయవచ్చు.
c) ఎండార్సు చేయవచ్చు.
d) వసూలు నిమిత్తం బాంకుకు పంపవచ్చు.

గడువు తేదీనాడు, పైన పేర్కొన్న ఏ సందర్భంలోనైనా, హుండీ ఆదరణ లేదా అనాదరణ పొందవచ్చు. అంటే స్వీకర్తహుండీ మొత్తాన్ని చెల్లించవచ్చు లేదా చెల్లించక పోవచ్చు.

ఒక్కొక్కప్పుడు గడువు తేదీకి ముందుగానే చెల్లింపు చేయవచ్చు. దీనికోసం రిబేటు లభిస్తుంది. ఇట్లా చెల్లించడానికి రిబేటుపై హుండీ పరిష్కారం చేయడం అంటారు.

• స్వీకర్త గడువు తేదీలోగా హుండీ పరిష్కారానికి తగిన నిధులు సమకూర్చలేకపోయినప్పుడు మరికొంత గడువును కోరవచ్చు. అదనపు గడువుకోసం వడ్డీ కూడా చెల్లిస్తాడు. ఈ సందర్భంలో, అసలు, వడ్డీలకు కొంత సొమ్ము నగదు రూపంలో పొనూవచ్చు. దీన్నే హుండీల నవీకరణ(Renewal of Bills)అంటాం. నవీకరణకు పాత హుండీని రద్దు చేయడం జరుగుతుంది.

నవీకరణ గావించిన హుండీ ఆదరణ లేదా అనాదరణ పొందవచ్చు. లేదా మళ్ళీ నవీకరణ కావించవచ్చు, లేదా స్వీకర్త దివాలా తీయవచ్చు.

9.11 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. a) హుండీ కర్త b) హుండీ స్వీకర్త c) గ్రహీత.
2. కొన్ని సమయాల్లో స్వీకర్త గడువు తేదీకి ముందుగానే చెల్లింపు చేయవచ్చు. దీనికోసం రిబేటు లభిస్తుంది. దీన్నే రిబేటుపై హుండీ పరిష్కారం చేయడం అంటారు.
3. హుండీకర్త, హుండీ స్వీకర్త అభ్యర్థన అంగీకరిస్తే పాత హుండీని రద్దు పరిచి అదనపు కాలానికి కొత్త హుండీ రాయడం జరుగుతుంది. ఈ ఏర్పాటునే హుండీ నవీకరణ అంటారు.

9.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. హుండీని నిర్వచించండి
2. ప్రామిసరీ నోటు, బిల్లుకి ముఖ్యగల తేడా ఏమిటి ?
3. హుండీ అంటే ఏమిటి ? హుండీ వ్యవహారాలలో పాల్గొనే వ్యక్తులు ఎవరు ?
4. అనుగ్రహ దినాలు, గడువు తేదీ అంటే ఏమిటి ?
5. కింది వాటిని వివరించండి
   a) బిల్లును డిస్కౌంట్ చేయడం
   b) హుండీ ఆదరణ, అనాదరణ
6. కింది వాటిగురించి మీకేమి తెలుసు
   a) స్వదేశీ హుండీలు, విదేశీ హుండీలు
   b) బిల్లు ఎండార్స్‌మెంట్
7. హుండీవల్ల లాభాలేమిటి ?
8. కింది వాటిని వివరించండి
   a) ధృవీకరణ, ఆక్సెప్టెన్స్ ఖర్చులు
   b) హుండీ స్వీకృతి

B. వ్యాస రూప ప్రశ్నలు

9. కింది వాటిని వివరించండి.
   a) హుండీని రిబేటుపై పరిష్కారం చేయడం

BRAOU

b) హుండీ పరికరణ
c) బిల్లు ఎండార్స్‌మెంటు
d) అమ్మగాదివాలు, హుండీ కాలము

10. ప్రామిసరీ నోటుకు, బిల్లుకు మధ్యగల భేద మేమిటి ? వాటి ప్రాముఖ్యం తెలపండి.
11. చిట్టా పద్దులు లేకుంటే వివిధ పరికరణ పద్ధతులను వివరించండి.
12. హుండీని రిజిస్టరు పై పరిష్కారం చేయడం, హుండీ మొత్తానికే వడ్డీని వేర్చడం, ఎట్లాంటి పరిస్థితులలో వంటివస్తుంది అవసరమైన చోట చిట్టా పద్దులను రాయండి.

అభ్యాసాలు

1. X రూ. 10,000 లకు Y పై మూడు నెలల హుండీ రాసి వ్రీకృతి పొందాడు. గడువు తేదీనాడు హుండీ ఆదరణ పొందిందని ఊహించుకొని, కింద పేర్కొన్న వివిధ సందర్భాలలో X,Y పుస్తకాలలో రాయవలసిన పద్దులను చూపండి.

a) X ,బిల్లు తన వద్దనే ఉంచుకొన్నప్పుడు

b) రూ. 9,750 లకు డిస్కౌంట్ చేసినప్పుడు

c) తన బ్యాంకరైన రావు & కో వారికి ఎండార్స్ చేసినప్పుడు

d) హుండీని మూలధన బాంకుకు పంపినప్పుడు.

2. పై ప్రశ్నలో పేర్కొన్న ప్రతి సందర్భంలో హుండీ అనాదరణ పొందినట్లయితే పద్దులలో మన మార్పులేమిటి?

3. దేవిదాల్, రూ. 8,500లు రామకృష్ణకు బాకీ ఉన్నాడు. బాకీ పరిష్కారంలో భాగంగా జనవరి 2, 1989న రామకృష్ణ రాసిన రెండు హుండీలకు వ్రీకృతి పంపినాడు. మొదటి హుండీ 3 నెలల కాలానికి రూ. 4,000లకు, రెండోది 4 నెలలకు రూ. 4,500లకు రాయడం జరిగింది.

అదే రోజు రామకృష్ణ రెండు బిల్లులనూ పంపినికి 9 శాతం వార్షిక డిస్కౌంట్ చేశాడు. మొదటి హుండీ గడువు తేదీన పరిష్కారమైంది. రెండో హుండీ గడువు తేదీలోగా దేవిదాల్ రామకృష్ణను పాత హుండీని రద్దుచేసి మరో మూడు నెలలకు మొత్తం రూ. 4,800లకు కొత్త హుండీని రాయమని కోరాడు. రామకృష్ణ అట్లానే చేశాడు. వ్రీకృతి తర్వాత హుండీని రహీంరామ్‌కు ఎండార్స్ చేశాడు. దేవిదాల్ ఈ హుండీని పరిష్కరించలేదు. దేవిదాల్ అనాదరణపై రహీంరామ్ రూ. 50లకు ప్రతికరణ ఖర్చులు చెల్లించాడు.

పై లావాదేవీలను అందరి పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి వ్యక్తిగత ఖాతాలను చూపండి.

(జవాబు : రామకృష్ణ పుస్తకాలలో దేవిదాల్ ఖాతా (డెబిట్) రూ. 4,850; రహీంరామ్ ఖాతా (క్రెడిట్) రూ. 4,850)

4. పరుకు సవ్వలు చేసినందుకు గాను జనవరి 1, 1990న గణేశ్ దినేష్‌పై రూ. 3,100లకు మూడు నెలల హుండీ రాశాడు. గణేశ్ దీన్ని మహేష్‌కు ఎండార్సు చేయగా మహేష్ 6 శాతానికి డిస్కౌంట్ చేశాడు. గడువు తేదీనాడు బిల్లు అనాదరణ పొందింది. గణేశ్ హుండీ మొత్తాన్ని చెల్లించాడు.

రూ. 10 లు ప్రతికరణ ఖర్చులు కూడ చెల్లించాడు.

గణేశ్, దినేష్ మహేష్‌ల పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి.

(జవాబు : దినేష్ Dr. 3,110)

5. చిట్టా పద్దులు రాయండి :

a) జావేద్‌కు ఇచ్చిన రూ. 2,600లు స్వీకృతి రూ. 150ల రిబేటుపై పరిష్కరించాము.

b) రాజ్ నారాయణ్‌కు ఎండార్సు చేసిన రూ. 3,000ల రామ్ రాజేష్ ప్రామిసరీ నోటు అనాదరణ పొందింది. రాజ్ నారాయణ రూ. 40ల ద్రుపీకరణ ఖర్చులు చెల్లించాడు.

రాజ్ నారాయణ్‌కు చెక్కు ద్వారా చెల్లించి బాకీ మొత్తానికి రూ. 100ల వడ్డీతో సహా రామ్ రాజేష్‌నుంచి కొత్త స్వీకృతి పొందాం.

c) లలిత్ మిత్రాకు మనమిచ్చిన రూ. 750ల స్వీకృతి. బాంకుకు తగిన సమయంలో అదేరాలు పంపని కారణంగా అనాదరణ అయింది. లలిత్ మిత్రాకు ఖర్చులతో సహా రూ.780లకు చెక్కు పంపాం.

d) రాజా స్వీకృతి రూ. 4,500లు మరో మూడు నెలల కాలానికి నవీకరించాం. వడ్డీ 12%.

e) మనం మోహన్‌కిచ్చిన స్వీకృతి రూ. 1,200లు, అరుణ్ కొరి అదే మొత్తానికి మనకిచ్చిన స్వీకృతితో పరిష్కరించాం. (చెల్లింపు హుండీల కాలా డెబిట్ ప. హుండీ కాలా క్రెడిట్)

f) మోహన్ రూ. 2,000ల స్వీకృతి మనలుకోసం బాంకుకు పంపగా, హుండీ అనాదరణ పొందినట్లు, రూ 50లు ద్రుపీకరణ ఖర్చులు చెల్లించినట్లు బాంకు తెలియ జేసింది.

g) ఈ దినం మనకు కావలసిన శ్రీనాథ్ రూ. 2,000ల స్వీకృతి దివాలా కారణంగా అనాదరణ పొందాడు. శ్రీనాథ్ ఎస్టేటు నుంచి రూపాయికి 25 పైసలు మొదటి తుది డివిడెండుగా వసూలయింది.

6. జనవరి 2, 1989 న సత్యనారాయణ, డేవిడ్‌కు రూ. 9,000ల సరుకు అమ్మాడు. దీనికోసం డేవిడ్ ఒక్కొక్కటి రూ. 3,000ల చొప్పు మూడు స్వీకృతులు వరుసగా రెండు, మూడు, నాలుగు నెలలకు పంపాడు.

ఒక వారం తరవాత సత్యనారాయణ మొదటి హుండీని రూ. 60ల డిస్కౌంటుపై డిస్కౌంట్ చేశాడు, మిగతా హుండీలను తన వద్దనే ఉంచుకొన్నాడు.

మొదటి రెండు హుండీలు గడువు తేదీలలో సక్రమంగా వసూలయ్యాయి. మూడో హుండీ గడువు తేదీన డేవిడ్ రూ. 1,000లు నగదు ఇచ్చి 6% వడ్డీతో మిగతా మొత్తానికి నాలుగు నెలల కొత్త స్వీకృతి ఇచ్చాడు. ఈ హుండీ రూ. 1,920 లకు డిస్కౌంట్ చేయడమైంది.

సత్యనారాయణ పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి.

(జవాబు : కొత్త హుండీ రూ. 2,040లు, వడ్డీ రూ.40లు, డిస్కౌంట్ రూ. 80లు)

7. ఏప్రిల్ 1, 1989 నాటికి Y రూ. 2,400లు Xకు బాకీ ఉన్నాడు దీనికోసం X,Y పై మూడు హుండీలను రాశాడు. హుండీ నెం. 1 రూ. 700 లకు, హుండీ నెం. 2 రూ. 800 లకు, నెం. 3 రూ. 900 లకు వరుసగా ఒకటి రెండు మూడు నెలలకు, Y వీటికి స్వీకృతి తెలిపాడు.

మొదటి బిల్లును X 20.4.1989 న తన ఋణదాత అయిన Z కు తాను బాకీఉన్న రూ. 720లు పూర్తి పరిష్కారం కోసం ఎండార్సు చేశాడు. రెండో బిల్లును రూ. 792 లకు డిస్కౌంట్ చేసి,మూడో దాన్ని తన వద్దనే ఉంచుకున్నాడు.

గడువు తేదీన మొదటి బిల్లు ఆదరణ పొందింది. రెండో బిల్లు అనాదరణ చేయబడింది. ఈ విషయమై రూ. 10లు ద్రుపీకరణ ఖర్చులయ్యాయి. రూ. 15లు వడ్డీ కలిపి రూ . 825 లకు మూడు నెలల కాలానికి కొత్త హుండీని (నెం. 4) X,Y పై రాసి స్వీకృతి పొందాడు. మూడు, నాలుగు హుండీలు యథావిధిగా ఆదరణ పొందాయి.

X పుస్తకాలలో చిట్టాపద్దులు రాయండి.

BRAOU

9.13 పదకోశం

1. **స్వీకృతి** : హుండీ పత్రంపై అర్థంగా స్వీకరించాము అని ఋణ గ్రస్తుడు సంతకం చేసి సమ్మతి తెలపడాన్ని స్వీకృతి అంటారు.

2. **స్వీకృతిదారు (Acceptor)** : హుండీపై స్వీకృతి తెలిపిన వ్యక్తి (స్వీకర్త)

3. **అల్లోంజ్ (Allonge)** : ఎక్కువ బదలాయింపుల వల్ల హుండీ పత్రం వెనుక వైపున ఖాళీ లేనప్పుడు అతికించిన కాగితం (అదనపు బదలాయింపులకై)

4. **బిల్లు లేదా హుండీ** : నిర్ణీత వ్యక్తి గాని అనుమతి పొందిన వారికి గాని నిశ్చిత ధనాన్ని చెల్లించ వలసిందిగా అడేశిస్తూ రాసిన బేషరతు ఉత్తర్వు పత్రం.

5. **చెల్లింపు హుండీ** : భవిష్యత్తులో వ్యాపారస్తుడు డబ్బు చెల్లించ వలసిన హుండీ, ఇది అప్పు.
6. **వసూలు హుండీ** : భవిష్యత్తులో వ్యాపారస్తునికి డబ్బు వసూలు కావలసిన హుండీ, ఇది ఆస్తి.

7. **స్వీకర్త (Drawee)** : హుండీ పై చెల్లింపు చేయ వలసిన ఋణ గ్రస్తుడు.

8. **హుండీ కర్త** : ఈ వ్యవహారంలో హుండీని తయారు చేసే ఋణదాత.

9. **అనుగ్రహపుమాట** : హుండీ కాలానికి అదనంగా చేర్చే మూడు రోజులు, ఇది వ్యాపార సాంప్రదాయికమైన ఆచారం.

10. **గడువు తేది** : హుండీపై చెల్లింపుకొరకు వలసిన తేదీ.

11. **డిస్కౌంటింగ్** : గడువు తేదీకి ముందుగానే బాంకుకు వసూలు హుండీని బదలాయించి అడ్వాన్స్‌గా హుండీ మొత్తాన్ని పొందడం (డిస్కౌంట్ తగ్గించి)

12. **అనాదరణ** : గడువు తేదీన హుండీపై చెల్లింపు జరగకపోవడం.

13. **ఎండార్స్‌మెంట్** : వసూలు హుండీని మూడో వ్యక్తి పేరున బదలాయించడం.

14. **ఎండార్సీ** : హుండీ ఎవరి పేరున బదలాయింపు జరిగిందో ఆ వ్యక్తిని ఎండార్సీ అంటారు.

15. **ఎండార్సర్** : హుండీని బదలాయింపు చేసిన వ్యక్తి.

16. **ఏదేశీ హుండీ** : ఒక దేశంలో రాసి మరొక దేశంలో చెల్లింపు జరగవలసిన హుండీ.

17. **అవరణ** : గడువు తేదీనాడు హుండీ మొత్తం చెల్లించి పరిష్కారం చేయడం.

18. **స్వదేశీహుండీ** : ఒక దేశంలో రాసి అక్కడే చెల్లింపు జరగవలసిన హుండీ.

19. **దివాలాదారు** : అన్నం కంటే అప్పులు ఎక్కువగా ఉండి అప్పులను పూర్తిగా చెల్లించలేని ఆర్థిక పరిస్థితి కలిగివుండే వ్యక్తి.

B.P.A.C.U

20. నోటు : ప్రామిసరీ నోటును ఋణగ్రస్తుడు నిర్ణీత రూపాన్ని నిర్ణీత వ్యక్తికి బేషరతుగా చెల్లించడానికి వాగ్దానం చేస్తూ ఋణదాతకు రాసి ఇచ్చిన పత్రం.

21. ధృవీకరణ, అక్షేపణ : అనాదరణలో హుండీ రాశాలు అయి అనాదరణ పొందిందనే విజ్ఞాన్ని నోటరీ పబ్లిక్ ద్వారా రికార్డుచేయించడం ధృవీకరణ. అతను ఇచ్చే పత్రాన్ని అక్షేపణ అంటారు.

22. గ్రహీత లేదా పేయీ : హుండీ పత్రంలో హుండీ మొత్తం ఏవ్యక్తికి చెల్లింపుచేయమని నిర్దేశించి ఉంటుందో ఆ వ్యక్తిని గ్రహీత అంటారు.

23. ప్రామిసీ : ప్రామిసరు, రాసివడిపత్రం రాసి ఇచ్చిన ఋణదాత (ఋణదాత ప్రామిసీ)

24. ప్రామిసరు : ప్రామిసరీ నోటు రాసి ఇచ్చిన ఋణగ్రస్తుడు.

25. మరికరణ : పాత హుండీని రద్దుపరచి అదనపు కాలవ్యవధి కల్పిస్తూ కొత్త హుండీ రాయడం.

26. రిబేటు : గడువు తేదీకి ముందుగా హుండీ పరిష్కారం చేసేటప్పుడు హుండీ మొత్తం నుంచి తగ్గించిన మొత్తం.

27. గడువు కాలం : హుండీ రాసిన తేదీ నుంచి గడువు తేదీ వరకు ఉన్న కాలవ్యవధి.

28. వ్యాపార లేదా వాణిజ్య హుండీ : ఇది వ్యాపార లావాదేవీలలో ఏర్పడిన ఋణాన్ని పరిష్కరించడానికి తయారు చేసింది. దీనిలో ఋణగ్రస్తుడు ఒక పార్టీ, ఋణదాత రెండో పార్టీ.

29. పయీ : విదేశీ హుండీ కాసి.

రచన, అనువాదం : శ్రీ పి. దివాకర్ రావు.

BRAOU

భాగం – 10 : సర్దుబాటు హుండీలు

విషయ క్రమం

10.0 ఉద్దేశాలు
10.1 పరిచయం
10.2 సర్దుబాటులోని వివిధ పద్ధతులు
10.3 సారాంశం
10.4 మాదిరి పరీక్షాప్రశ్నలు
10.5 సిఫార్సు చేసిన పుస్తకాలు
10.6 పదకోశం

10.0 ఉద్దేశాలు

ఈ భాగంలో మనం చర్చించబోయే విషయాలు :

1) ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందికి, స్వల్పకాలానికి డబ్బు సర్దుబాటు చేయడానికి హుండీలను సాధనంగా ఉపయోగించినప్పుడు, వారి వారి ఖాతా పుస్తకాలలో రాయవలసిన అకౌంటింగ్ పద్ధులు,
2) పై లక్ష్య సాధన కోసం అవలంబించే వివిధ పద్ధతులు

ఉదాహరణంతో కూడిన ఈ భాగాన్ని అర్థ చేసుకొన్న తరవాత మీరు :

- సర్దుబాటు హుండీ వ్యవహారాలలో, వారివారి ఖాతా పుస్తకాలలో, అకౌంటింగ్ పద్ధులను రాయగలుగుతారు.
- అభ్యాసాలను చేయగలుగుతారు.

10.1 పరిచయం

మన మింతవరకు నేర్చుకొన్న హుండీ వ్యవహారాలలో వ్యాపార లావాదేవీల వల్ల ఏర్పడివటువంటి బాకీ పరిష్కారం నిమిత్తం. బాకీ పడిన వ్యక్తి లేదా వ్యాపారస్తుడు ఋణదాత తనపై రాసిన హుండీకి స్వీకృతి తెలపడం చూశాం. పర్య సాధారణంగా తాను ఆరువుపై కొనుగోలు చేసిన సరుకుకు స్వీకర్త బాకీపడటం సంభవిస్తుంది. హుండీ రాయడం, స్వీకృతి తెలపడం,మొదలయిన ప్రక్రియలలో భేదం లేకున్నా సర్దుబాటు హుండీలు వేరే కోవకు చెందినవిగా గుర్తించాలి. పేరు సూచించినట్లుగా ఈ హుండీలు ఒకరు లేదా అంతకంటే ఎక్కువమంది వ్యక్తులకు ఆర్థిక పరమైన సర్దుబాటు కల్పించడానికి తయారు చేసినవి. వీటిలో హుండీ కర్త స్వీకర్తల మధ్య ఇదివరకటిలాగా ఋణ సంబంధం లేదు. హుండీ రాయక ముందు హుండీకర్త ఋణదాత కాదు స్వీకర్త ఋణగ్రస్తుడూ కాదు. స్వీకర్తగా వ్యవహరించిన వ్యక్తి హుండీని అంగీకరించడంలో ఉద్దేశం కేవలం హుండీ కర్తకు తన స్వీకృతిని బాంకుతో డిస్కౌంట్ చేయడానికి అవకాశం కల్పించడం మాత్రమే. హుండీ కర్త డిస్కౌంట్ చేసి వెంటనే సొమ్మును పొందవచ్చు. ఈ విధంగా డబ్బు సర్దుబాటు కోసం ఉపయోగించే హుండీలు కాబట్టి, ఇది వరకు నేర్చుకొన్న వాణిజ్య హుండీలకు (Trade bills or commercial bills) భిన్నంగా వీటిని సర్దుబాటు హుండీలు (Accommodation bills) అంటారు. సర్దుబాటు హుండీలను, 'కైట్స్' (Kites) లేదా సైనాన్సు బిల్లులని కూడా అంటారు.

అయితే, ఖాతా పుస్తకాలలో పద్దులు రాయడానికి సంబంధించినంత వరకు, వాణిజ్య హుండీలు, సర్దుబాటు హుండీల మధ్య భేదమేమీ లేదు. స్వీకృతికి, ఆదరణకు, అనాదరణకు వాణిజ్య హుండీలలో రాసిన పద్దులే, సర్దుబాటు హుండీ వ్యవహారాలలో కూడా రాస్తాం. సర్దుబాటు హుండీ, ప్రతిఫలం (Consideration) ఏమీ లేకుండానే రాయడం అంగీకరించడం జరుగుతుంది. కాబట్టి ఈ దృక్పథంలో వాణిజ్య హుండీల నుంచి వేరుగా ఉన్నది. సర్దుబాటు

BRAOU

హుండీని డిస్కౌంట్ చేయడం ద్వారా లభించే మొత్తాన్ని ఒకరు గాని లేదా ఇరువురు కూడా అంటే హుండీ కర్త, స్వీకర్తలు హుండీ కాల వ్యవధి మేరకు వారిరువురు మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం ఉపయోగించుకోవచ్చు. వాస్తవానికి, ఒక హుండీ వాణిజ్య హుండీయా, సర్దుబాటు హుండీయా అనే విషయం హుండీ డిస్కౌంట్ చేసిన బాంకరుకు తెలియదు. హుండీకర్త స్వీకర్తలకు గల పరపతి, ధర్మశీలతలను దృష్టిలో ఉంచుకొని బాంకరు డిస్కౌంట్ సౌకర్యం కలుగ జేస్తాడు.

10.2 సర్దుబాటులోని వివిధ పద్ధతులు

అన్ని రకాలైన సర్దుబాటు హుండీలు స్వల్ప కాల పరిమితి గల డబ్బు సర్దుబాటు చేసుకోడానికి ఉద్దేశించినవే. ఆచరణలో ఈ వ్యవహారాలు జరిపే వ్యక్తులు వారివారి అవసరాలను బట్టి, సౌకర్యాలను బట్టి, వివిధ పద్ధతులనవలంబిస్తారు. సామాన్యంగా, కింద వివరించిన మూడు పద్ధతులను అనుసరిస్తారు

1. హుండీకర్త హుండీని డిస్కౌంట్ చేసి, హుండీ మొత్తాన్ని గడువు తేదీవరకు వాడుకొనే సౌకర్యాన్ని కలుగ జేయడానికి, స్వీకర్త తనపై రాసిన హుండీని అంగీకరిస్తాడు. స్వీకర్త బాకీ ఏమీ లేక పోయినా, తన మిత్రునికి (హుండీకర్త) సహాయం చేసే నిమిత్తం హుండీకి స్వీకృతి తెలుపుతాడు. గడువు తేదీనాడు, హుండీ మొత్తాన్ని ఉపయోగించుకొన్న హుండీ కర్త ఆ సొమ్మును స్వీకర్తకు పంపుతాడు. స్వీకర్త బాంకుకు వెళ్లించి పరిష్కారం చేస్తాడు.

2. ఈ పద్ధతిలో హుండీని డిస్కౌంట్ చేయగా వచ్చిన మొత్తాన్ని ఒప్పందం ప్రకారం హుండీకర్త, స్వీకర్తలు ఇద్దరూ పంచుకొంటారు. డిస్కౌంట్‌ను కూడా అదే నిష్పత్తిలో భరిస్తారు. గడువు తేదీనాడు హుండీకర్త తాను వాడుకొన్న సొమ్మును పంపగా, స్వీకర్త తానువయోగించుకొన్న వాటాను కలిపి బాంకుకు వెళ్లించి పరిష్కారం చేస్తాడు. ఈ విధంగా, ఈ పద్ధతిలో హుండీ ఇరువురి సర్దుబాటుకు ఉపయోగిస్తున్నది.

3. పై పద్ధతిలో మాదిరిగా, ఒకే హుండీ మొత్తాన్ని ఇరువురూ పంచుకునే బదులు, ప్రతి ఒక్కరూ రెండవ వారిపై హుండీ రాసి స్వీకృతి తరవాత డిస్కౌంట్ చేసి, మొత్తాన్ని గ్రహిస్తారు. ఈ విధంగా ఈ పద్ధతిలో రెండు హుండీలుంటాయి.

డిస్కౌంట్ చేయగా వచ్చిన మొత్తంలో కొంత భాగం పంపడం, గడువు తేదీనాడు మళ్ళీ వాటా మేరకు స్వీకర్తకు సొమ్మునందజేయడంలో ఉన్న అసౌకర్యాన్ని ఈ పద్ధతి ద్వారా తొలగించడమైంది. రెండు హుండీల మొత్తాలు ఒకే మాదిరిగా ఉండవచ్చు. లేదా వేరు వేరుగా ఉండవచ్చు. వేరు వేరుగా ఉంటే, ఎక్కువ మొత్తాన్ని వాడుకొన్న వ్యక్తి గడువు తేదీన రెండో వానికి ఆ మేరకు సొమ్ము పంపవలసి ఉంటుంది.

ఉదాహరణకు, A రూ 3,000 లకు Bపై హుండీ రాసి పంపాడు. Bస్వీకృతి తెలిపి, Aపై రూ 5,000 లకు హుండీ రాశాడు. Aదీనిపై స్వీకృతి తెలిపాడు. ఇరువురూ హుండీలను డిస్కౌంట్ చేశారు. ఇక్కడ Bరాసిన హుండీ మొత్తం రూ 2,000 లు ఎక్కువ ఉన్నది. అందువల్ల గడువు తేదీనాడు B, Aకు రూ. 2,000 లు పంపాలి.

ఇంతకుముందే చేర్చొన్నట్లు, పద్దులు రాయడంలో వాణిజ్య హుండీలకు సర్దుబాటు హుండీలకు భేదం లేదు. డిస్కౌంట్ చేసిన తరవాత, గడువు తేదీ ముందు, నగదు పంపడం మాత్రం వాణిజ్య హుండీలలో ఉండదు. దీనికి మామూలు పద్దులే రాస్తాం. అంటే నగదు పంపినప్పుడు పుచ్చుకొన్న వాని ఖాతా డెబిట్ చేసి, నగదు ఖాతా క్రెడిట్ చేస్తాం. అదే విధంగా నగదు వచ్చినప్పుడు నగదు ఖాతా డెబిట్ చేసి ఇచ్చిన వాని ఖాతా క్రెడిట్ చేస్తాం. డిస్కౌంట్, ఇరువురూ భరిస్తారు. కాబట్టి ఈ పద్దులలో కూడా స్వల్పమైన మార్పు వస్తుంది.

పై విషయాన్ని కింద ఇచ్చిన ఉదాహరణం ద్వారా స్పష్టంగా విశదీకరించడమైంది.

ఉదాహరణ – 1

శివరాం సర్దుబాటు కోసం అశ్వనీ రూ.4,000 లకు మూడు నెలల హుండీని అంగీకరించాడు. శివరాం ఈ హుండీని 9% నికి డిస్కౌంట్ చేశాడు.

గడువు తేదీ వాడు శివరాం హుండీ మొత్తాన్ని పంపగా ఆశ్వని పరిష్కారం చేశాడు.
పై వ్యవహారలకు ఇరువురి పుస్తకాలలో పద్దులు రాయండి.

జవాబు

శివరాం పుస్తకాలలో
చిట్టా

			రూ	రూ
1	వసూలు హుండీల ఖాతా Dr To ఆశ్వని ఖాతా (ఆశ్వని స్వీకృతి వచ్చినందుకు)		4,000	4,000
2.	బాంకు ఖాతా Dr డిస్కౌంట్ ఖాతా Dr To వసూలు హుండీల ఖాతా (ఆశ్వని స్వీకృతిని డిస్కౌంట్ చేసినందుకు)		3,910 90	4,000
3.	గడువు తేదీన ఆశ్వని ఖాతా Dr To నగదు ఖాతా (హుండీ పరిష్కారం కోసం మొత్తాన్ని పంపినందుకు)		4,000	4,000

ఆవర్జా
ఆశ్వని ఖాతా

Dr							Cr
	To నగదు ఖాతా		4,000		By వసూలు హుండీల ఖాతా		4,000

వసూలు హుండీల ఖాతా

Dr							Cr
	To ఆశ్వని ఖాతా		4,000		By బాంకు ఖాతా By డిస్కౌంట్ ఖాతా		3,910 90
			4,000				4,000

డిస్కౌంట్ కనుక్కోవడం
4,000 × 3/12 × 9/100 = 90

BRAOU

అమ్మకపు పుస్తకంలో
చిట్టా

				రూ	రూ
1	శివరాం ఖాతా To చెల్లింపు హుండీల ఖాతా (సర్దుబాటు కోసం శివరాంకు మన స్వీకృతి పంపినందుకు)	Dr		4,000	4,000
2.	గడువు తేదీన నగదు ఖాతా To శివరాం ఖాతా (నగదు వచ్చి నందుకు)	Dr		4,000	4,000
3.	చెల్లింపు హుండీల ఖాతా To నగదు ఖాతా (శివరాం బిల్లును పరిష్కరించి నందుకు)	Dr		4,000	4,000

Dr — శివరాం ఖాతా — Cr

To చెల్లింపుల హుండీల ఖాతా		4,000	By నగదు ఖాతా		4,000

Dr — చెల్లింపు హుండీల ఖాతా — Cr

To నగదు ఖాతా		4,000	By శివరాం ఖాతా		4,000
		4,000			4,000

ఉదాహరణ – 2

ఏప్రిల్ 1, 1989న సక్సేనా, సోమయాజులు ఇరువురూ రూ.3,000 లకు చెరొక నాలుగు నెలల హుండీని రాసుకుని, డిస్కౌంట్ చేయడానికి, గడువు తేదీన ఎవరి స్వీకృతి వారు పరిష్కారం చేయడానికి ఒప్పుకొన్నారు. ఇదే ప్రకారం రెండు హుండీలను 5 శాతానికి డిస్కౌంట్ చేయడమైంది. సక్సేనా తన స్వీకృతిని ఆదరణ చేశాడు. కాని సోమయాజులు స్వీకృతి అనాదరణ పొందిన కారణంగా హుండీ కర్తే చెల్లించవలసి వచ్చింది. అనాదరణకుగాను బాంకుకు అయిన ఖర్చులు, 50/–. సక్సేనా, ఇవ్వవలసిన బాకీ 6 శాతం వడ్డీతో సహా నాలుగు నెలలకు కొత్త హుండీ రాయగా సోమయాజులు స్వీకృతి తెలిపాడు. ఈ హుండీ గడువు తేదీన ఆదరణ పొందింది.
చిట్టా పద్దులు రాయండి.

BRAOU

నకిలీ పుస్తకంలో చిట్టా

				రూ	రూ
1989					
ఏప్రిల్ 1	వసూలు హుండీల ఖాతా	Dr		3,000	
	To పోమయాజులు ఖాతా				3,000
	(అశ్వని స్వీకృతి వచ్చినందుకు)				
	బాంకు ఖాతా	Dr		2,950	
	డిస్కౌంట్ ఖాతా	Dr		50	
	To వసూలు హుండీల ఖాతా				3,000
	(పోమయాజులుస్వీకృతిని డిస్కౌంట్ చేసినందుకు)				
	పోమయాజులు ఖాతా	Dr		3,000	
	To చెల్లింపు హుండీల ఖాతా				3,000
	(నవ స్వీకృతి పంపినందుకు				
ఆగష్టు 4.	చెల్లింపు హుండీల ఖాతా	Dr		3,000	
	To నగదు ఖాతా				3,000
	(గడువు తేదీన స్వీకృతి చెల్లించినందుకు)				
	పోమయాజులు ఖాతా	Dr		3,050	
	To బాంకు ఖాతా				3,050
	(పోమయాజులు స్వీకృతి అనాదరణ పై బాంకుకు 50 రూ॥ ఖర్చులతో సహా చెల్లించినందుకు)				
	వసూలు హుండీల ఖాతా	Dr		3,111	
	To పోమయాజులు ఖాతా				3,050
	Toవడ్డీ ఖాతా				61
	(వడ్డీ ఛార్జీలతో సహా కొత్త స్వీకృతి వచ్చినందుకు - 3,000+50+61)				
డిసెం.7	నగదు ఖాతా	Dr		3,111	
	To వసూలు హుండీల ఖాతా				3,111
	(పోమయాజులు స్వీకృతి పై సొమ్ము వసూలయినందుకు)				

BRAOU

సోమయాజులు పుస్తకాలలో

చిట్టా

				రూ	రూ
1989					
ఏప్రిల్ 1	నక్సేనా ఖాతా	Dr		3,000	
	To చెల్లింపు హుండీల ఖాతా				3,000
	(మన స్వీకృతి పంపినందుకు)				
" "	వసూలు హుండీల ఖాతా	Dr		3,000	
	To నక్సేనా ఖాతా				3,000
	(నక్సేనా స్వీకృతి వచ్చినందుకు)				
" "	బాంకు ఖాతా	Dr		2,950	
	డిస్కౌంట్ ఖాతా	Dr.		50	
	To వసూలు హుండీల ఖాతా				3,000
	(నక్సేనా స్వీకృతిని డిస్కౌంట్ చేసినందుకు)				
ఆగస్టు 4	చెల్లింపు హుండీల ఖాతా	Dr		3,000	
	To నక్సేనా ఖాతా				3,000
	(మన స్వీకృతిని అనాదరణ చేసినందుకు)				
	ద్రువీకరణ ఖర్చుల ఖాతా	Dr		50	
	To నక్సేనా ఖాతా				50
	(నక్సేనా చెల్లించిన ద్రువీకరణ ఖర్చులకు)				
	నక్సేనా ఖాతా	Dr		3,050	
	వడ్డీఖాతా	Dr.		61	
	To చెల్లింపు హుండీల ఖాతా				3,111
	(చెల్లించవలసిన అసలుకు, ఖర్చులకు, వడ్డీకి కొత్త స్వీకృతి పంపినందుకు)				
డిసెం 7	చెల్లింపు హుండీల ఖాతా	Dr		3,111	
	To నగదు ఖాతా				3,111
	(మన స్వీకృతి పరిష్కరించినందుకు)				

BRAOU

గమనిక : ప్రశ్నలో ఆవర్జా ఖాతాలు రాయమని అడగలేదు. అయినా, విద్యార్థి ఈ ఖాతాలు (ముఖ్యమైనవి) రాసుకొంటే చిట్టా పద్దులు ఉన్న స్థితిని యథాతథంగా చూపింది లేదీ తెలుసుకోవచ్చు.

ఉదాహరణ – 3

జనవరి 1, 1990న, రూ 15,000లకు 4 నెలల హుండీ నొక దాన్ని మురళి, రమేష్‌పై రాసి స్వీకృతి పొందాడు. మురళి దీన్ని 9 శాతానికి డిస్కౌంట్ చేశాడు. వచ్చిన మొత్తంలో 1/3వ వంతు రమేష్‌కి పంపాడు. గడువు లేదీన మురళి అవసరమైన మొత్తాన్ని పంపగా రమేష్ హుండీని పరిష్కరించాడు, ఇరువురి పుస్తకాలలో చిట్టాపద్దులు రాయండి.

మురళి పుస్తకాలలో
చిట్టా

1990				రూ	రూ
జన. 1	సమూలు హుండీల ఖాతా	Dr		15,000	
	To రమేష్ ఖాతా				15,000
	(రమేష్ ప్రీకృతి పచ్చినందుకు)				
	నగదు ఖాతా	Dr		14,550	
	డిస్కౌంటు ఖాతా	Dr.		450	
	To సమూలు హుండీల ఖాతా				15,000
	(రమేష్ ప్రీకృతి డిస్కౌంట్ చేసినందుకు)				
	రమేష్ ఖాతా	Dr		5,000	
	To నగదు ఖాతా				4,850
	To డిస్కౌంట్ ఖాతా				150
	(డిస్కౌంట్ చేయగా పచ్చిన మొత్తంలో 1/3 వంతు పింపినందుకు, డిస్కౌంటులో 1/3 వ భాగం డెబిట్ చేసినందుకు)				
మే. 4	రమేష్ ఖాతా	Dr		10,000	
	To నగదు ఖాతా				10,000
	(మనం ఉపయోగించుకొన్న 2/3 నగదు బిల్లు పరిష్కారంకోసం పంపినందుకు)				

వివరణ : పొమ్ము పంచుకొన్న నిష్పత్తిలోనే డిస్కౌంట్‌ను కూడా భరించాలి. (2 : 1)

రమేష్ పుస్తకాలలో
చిట్టా

1990				రూ	రూ
జన. 1	మురళి ఖాతా	Dr		15,000	
	To చెల్లింపు హుండీల ఖాతా				15,000
	(మన ప్రీకృతి పంపినందుకు)				
	నగదు ఖాతా	Dr		4,800	
	డిస్కౌంటు ఖాతా	Dr.		150	
	To మురళి ఖాతా				5,000
	(1/3 వంతు పొమ్ము పచ్చినందుకు, 1/3 వ వంతు డిస్కౌంట్ డెబిట్ చేసినందుకు)				
మే. 4	నగదు ఖాతా	Dr		10,000	
	To మురళి ఖాతా				10,000
	(బిల్లు మొత్తంలో 2/3 వంతు నగదు పచ్చినందుకు)				
	చెల్లింపు హుండీల ఖాతా	Dr		15,000	
	To నగదు ఖాతా				15,000
	(హుండీని పరిష్కరించి నందుకు)				

BRAOU

వివరణ :

రమేష్ 1/3 వంతు నగదు ఉపయోగించికొన్నాడు. కాబట్టి మొత్తం డిస్కౌంట్ రూ. 450 లలో 1/3వ భాగం అంటే రూ. 150 లు భరించాలి. గడువు తేదీన (4-5-1990) మురళీ తన భాగమయిన 2/3 వంతు రూ।। 10,000 పంపగా రమేష్ వాడుకొన్న రూ। 5,000 లు కలిపి హుండీని పరిష్కరించాడు.

ఉదాహరణ – 4

సురేందర్ , కిషోర్ సాహుల పరస్పర వర్తుబాటుకోపం సురేందర్ రూ॥ 24,000 లకు మూడు నెలల హుండీ రాశాడు. ఒప్పందం ప్రకారం మొత్తాన్ని సమానంగా పంచుకోవాలి.

కిషోర్‌సాహు స్వీకృతి తెలిపిన తరవాత సురేందర్ హుండీని 6 శాతానికి డిస్కౌంట్ చేసి నగం మొత్తాన్ని కిషోర్ సాహుకు పంపాడు.

గడువు తేదీనాడు సురేందర్ తన వాటా మొత్తాన్ని పంపాడు. కాని కిషోర్ సాహు బిల్లును అనాదరణ చేయగా సురేందర్ బాంకుకు చెల్లించాడు.

కిషోర్ సాహు తాను బాకీ ఉన్న మొత్తానికి వడ్డీకిగాను రూ. 540లు కలిపి కొత్త హుండీని 3 నెలలకు అంగీకరించాడు. రెండో హుండీని గడువు తేదీనాడు కిషోర్ సాహు పరిష్కరించాడు.

పై వ్యవహారాలకు చిట్టా పద్దులు రాసి సురేందర్, కిషోర్ సాహుల వ్యక్తిగత ఖాతాలు ఎదుటి వారి పుస్తకాలలో ఎట్లుండునో చూపండి.

సురేందర్ పుస్తకాలలో
చిట్టా

			రూ.	
1	వసూలు హుండీల ఖాతా	Dr	24,000	
	To కిషోర్ సాహు ఖాతా			24,000
	(స్వీకృతి వచ్చినందుకు)			
2	బాంకు ఖాతా	Dr	23,640	
	డిస్కౌంట్ ఖాతా	Dr	360	
	To వసూలు హుండీల ఖాతా			24,000
	(హుండీని 6% డిస్కౌంట్ చేసినందుకు 24,000x6/100/3/12 = 360)			
3	కిషోర్ సాహు ఖాతా	Dr	12,000	
	To నగదు ఖాతా			11,820
	To డిస్కౌంట్ ఖాతా			180
	(డిస్కౌంట్ చేయగా వచ్చిన మొత్తంలో 1/2 నగదు పంపినందుకు, డిస్కౌంట్ డెబిట్ చేసినందుకు)			
	గడువు తేదీన :			
4	కిషోర్ సాహు ఖాతా	Dr	12,000	
	To నగదు ఖాతా			12,000
	(మన వాటా పంపినందుకు)			

BRAOU

5	కిషోర్ సాహు ఖాతా Dr To బాంకు ఖాతా (ఆనాదరణపై హుండీ మొత్తం బాంకుకు చెల్లించినందుకు)			24,000	24,000
6	వసూలు హుండీ ఖాతా (నెం.2) Dr To కిషోర్ ఖాతా To వడ్డీ ఖాతా (బాకీ మొత్తానికి, వడ్డీకి కలిపి కొత్త స్వీకృతి వచ్చినందుకు)			24,540	24,000 540
7	నగదు ఖాతా Dr To వసూలు హుండీల ఖాతా (నెం.2) (రెండో హుండీ గడువు తేదీన వసూలయినందుకు)			24,540	24,540

Dr. కిషోర్ సాహు ఖాతా Cr.

To నగదు ఖాతా	11,820	By వసూలు హుండీల ఖాతా		24,000
To డిస్కౌంట్ ఖాతా	180			
To నగదు ఖాతా	12,000	By వసూలు హుండీల ఖాతా(నెం.2)		24,000
To బాంకు ఖాతా	24,000			
	48,000			48,000

కిషోర్ సాహు పుస్తకాలలో చిట్టా

			రూ.	రూ.
1	సురేందర్ ఖాతా Dr To చెల్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతి పంపినందుకు)		24,000	24,000
2	నగదు ఖాతా Dr డిస్కౌంట్ ఖాతా To సురేందర్ ఖాతా (1/2 మొత్తం వచ్చినందుకు, 1/2 డిస్కౌంట్‌కు)		11,820 180	12,000
	<u>గడువు తేదీన</u>			
3	నగదు ఖాతా Dr To సురేందర్ ఖాతా (సురేందర్ వాటా వచ్చినందుకు)		12,000	12,000
4	చెల్లింపు హుండీల ఖాతా Dr To సురేందర్ ఖాతా (మన స్వీకృతి ఆనాదరణ చేసినందుకు)		24,000	24,000

BRAOU

5	సురేందర్ ఖాతా	Dr		24,000	
	వడ్డీ ఖాతా	Dr		540	
	To చెల్లింపు హుండీల ఖాతా (ఇం.2)				24,540
	(540 రూ॥ల వడ్డీతో కొత్త హుండీని అంగీకరించినందుకు)				
				రూ.	
	రెండో హుండీగడువు తేదీన				
6	చెల్లింపు హుండీల ఖాతా (ఇం.2)	Dr		24,540	
	To నగదు ఖాతా				24,540
	(హుండీని పరిష్కరించినందుకు)				

Dr. సురేందర్ ఖాతా Cr.

To చెల్లింపు హుండీల ఖాతా		24,000	By నగదు ఖాతా		11,820
To చెల్లింపు హుండీల ఖాతా (ఇం.2)		24,000	By డిస్కౌంట్ ఖాతా		180
			By నగదు ఖాతా		12,000
			By చెల్లింపు హుండీల ఖాతా		24,000
		48,000			48,000

ఉదాహరణ – 5

పరస్పర పర్యటనకోసం, చంద్రశేఖర్ రాసిన రూ. 9,000 ల విలువగల రెండు హుండీని ఉమేష్ అంగీకరించాడు. చంద్రశేఖర్ ఈ హుండీని పంచికి 9 శాతం డిస్కౌంట్ రేటుపై డిస్కౌంట్, చేసి మూడో పంతు మొత్తాన్ని వెనువెంటనే ఉమేష్‌కి పంపాడు.

గడువు తేదీ లోపల చంద్రశేఖర్ తాను వాడుకొన్న మొత్తాన్ని హుండీ పరిష్కారం కోసం పంపే స్థితిలో లేడు. హుండీ పరిష్కారానికి కావలసిన విధులు నిర్వహించడానికి ఉమేష్ చంద్రశేఖర్‌పై రూ॥ 12,500 లకు హుండీ రాసి స్వీకృతి పొందాడు. రెండో హుండీని రూ 12,150 లకు డిస్కౌంట్, చేసి మొదటి హుండీ పరిష్కారం చేశాడు. రూ.2,100 లు చంద్రశేఖర్‌కు పంపాడు.

రెండో హుండీ గడువు తేదీ ముందు చంద్రశేఖర్ దివాలా తీసినట్లుగా ప్రకటించడం జరిగింది. అతని ఎస్టేట్ నుంచి రూపాయికి యాభై పైసలు చొప్పున డివిడెండు లభించింది.

చంద్రశేఖర్, ఉమేష్ పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి. ఉమేష్ ఆవర్జాలో చంద్రశేఖర్ ఖాతాను కూడా చూపండి.

జవాబు

చంద్రశేఖర్ పుస్తకాలలో
చిట్టా

				రూ.	రూ.
1	వసూలు హుండీల ఖాతా	Dr		9,000	
	To ఉమేష్ ఖాతా				9,000
	(స్వీకృతి వచ్చినందుకు)				

BRAOU

2	బాంకు ఖాతా	Dr		8,730	
	డిస్కౌంట్ ఖాతా	Dr.		270	
	To మూలు హుండీల ఖాతా				9,000
	(ఉమేష్ ప్రకృతిని 9% నికి డిస్కౌంట్ చేసినందుకు) (9,000×4/12×9/100)				
3	ఉమేష్ ఖాతా	Dr		3,000	
	To నగదు ఖాతా				2,910
	To డిస్కౌంట్ ఖాతా				90
	(1/3 వంతు నగదు పంపినందుకు, డిస్కౌంట్ డెబిట్ చేసినందుకు)				
4	ఉమేష్ ఖాతా	Dr		12,500	
	To చెల్లింపు హుండీల ఖాతా				12,500
	(మన ప్రకృతి పంపినందుకు)				
5	నగదు ఖాతా	Dr.		2,100	
	డిస్కౌంట్ ఖాతా	Dr		*233	
	To ఉమేష్ ఖాతా				2,333
	(నగదు వచ్చినందుకు, మన వాటా డిస్కౌంట్ డెబిట్ చేసినందుకు)				
6	చెల్లింపు హుండీల ఖాతా (పెం.2)	Dr		12,500	
	To ఉమేష్ ఖాతా				12,500
	(దీనా వల్ల మన ప్రకృతి అనాదరణ చేసినందుకు)				
7	ఉమేష్ ఖాతా	Dr		8,333	
	To నగదు ఖాతా				4,166.50
	To లాభ నష్టం ఖాతా				4,166.50
	(రూపాయి 50 పై నగదు చెల్లించినందుకు)				

BRAOU

* డిస్కౌంట్ లెక్క కట్టడం :

1 వ బిల్లులో చంద్రశేఖర్ ఇవ్వవలసింది.	6,000-00
2 వ బిల్లులో ఉమేష్ నుంచి వచ్చిన నగదు	2,100-00
	మొత్తం 8,100-00
2 వ బిల్లు మొత్తం	12,500-00
డిస్కౌంట్ చేయగా వచ్చిన నగదు	12,150-00
	డిస్కౌంట్ 350-00

చంద్రశేఖర్ భరించవలసిన డిస్కౌంట్
వాటా = 350×8,100/12,150 = రూ॥ 233/ = లు

ఉమేష్ పుస్తకంలో
ఎట్టా

				రూ.	రూ.
1	చంద్రశేఖర్ ఖాతా	Dr		9,000	
	To చెల్లింపు హుండీ ఖాతా				9,000
	(మన స్వీకృతి పంపినందుకు)				
2	నగదు ఖాతా	Dr		2,910	
	డిస్కౌంట్ ఖాతా	Dr.		90	
	To చంద్రశేఖర్ ఖాతా				3,000
	(1/3వ వంతు నగదు వచ్చినందుకు డిస్కౌంట్ డెబిట్ చేసినందుకు)				
3	వసూలు హుండీ ఖాతా	Dr		12,500	
	To చంద్రశేఖర్ ఖాతా				12,500
	(స్వీకృతి వచ్చినందుకు)				
4	బాంకు ఖాతా	Dr		12,150	
	డిస్కౌంట్ ఖాతా	Dr.		350	
	To వసూలు హుండీల ఖాతా				12,500
	(చంద్రశేఖర్ స్వీకృతి డిస్కౌంట్ చేసినందుకు)				
5	చెల్లింపు హుండీల ఖాతా	Dr.		9,000	
	To నగదు ఖాతా				9,000
	(మన స్వీకృతిని గడువు తేదీన పరిష్కరించి నందుకు)				
6	చంద్రశేఖర్ ఖాతా	Dr		2,333	
	To నగదు ఖాతా				2,100
	" డిస్కౌంట్ ఖాతా				233
	(పంపిన నగదు, డెబిట్ చేసిన డిస్కౌంట్ లకు)				
	II హుండీ గడువు తేదీన :				
7	చంద్రశేఖర్ ఖాతా	Dr		12,500	
	To బాంకు ఖాతా				12,500
	(చంద్రశేఖర్ దివాలా కారణంగా హుండీ మొత్తాన్ని బాంకుకు చెల్లించినందుకు)				
8	నగదు ఖాతా	Dr		4,166-50	
	రాని బాకీల ఖాతా	Dr.		4,166-50	
	To చంద్రశేఖర్ ఖాతా				8,333-00
	(చంద్రశేఖర్ ఎస్టేటు నుంచి 1 రూకి 0.50 పై. చొప్పున వచ్చిన నగదు, మిగతాది రాని బాకీలుగా రద్దు పరచి నందుకు)				

BRAOU

Dr. చంద్రశేఖర్ ఖాతా Cr.

	To చెల్లింపు హుండీల ఖాతా	9,000	By నగదు ఖాతా		2,910
			" డిస్కౌంట్ ఖాతా		90
	To నగదు ఖాతా	2,100	By వసూలు హుండీల ఖాతా		12,500
	" డిస్కౌంట్ ఖాతా	233	" నగదు ఖాతా		4,166-50
			"రాని బాకీల ఖాతా		4,166-50
	To బాంకు ఖాతా	12,500			
		23,833			23,833-00

ఉదాహరణ – 6

పరస్పర సర్దుబాటు నిమిత్తమై (For mutual accommodation) పటేల్, మూర్తి అనే ఇద్దరు వ్యాపారస్తులు ఒకరి మీద ఒకరు హుండీలు రాసుకొన్నారు. జనవరి 2, 1990న పటేల్ మూర్తిపై మూడు నెలలకు రూ. 1,000 ల హుండీని రాయగా, జనవరి 3 న మూర్తి పటేల్ పై మూడు నెలలకు రూ 500ల హుండీని రాశాడు. స్వీకృతులు పొందిన వెంటనే రెండు బిల్లులలు 5 శాతానికి డిస్కౌంట్ చేసి చెరిసగం పంచుకొన్నారు. మొదటి హుండీ గడువు తేదీ లోపల మూర్తి దివాలా తీశాడు. అతని ఎస్టేటు నుంచి ప్రతీ రూపాయికి 0.50 పై. మాత్రం డివిడెండు లభించింది (జూన్ 30, 1990న)

పటేల్ పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారు చేయండి. పటేల్ తన ఖాతాలను ప్రతీ సంవత్సరం జూన్ 30 న ముగిస్తాడు.

జవాబు

ప్రశ్నమనుసరించి పటేల్ పుస్తకాలలో ఆవర్జా ఖాతాలు మాత్రం తయారు చేయవలసి ఉంది. విద్యార్థి సులభంగా ఖర్చం చేసుకోవడం కోసం చిట్టా పద్దులు కూడా చేర్చడమైంది.

చిట్టా పద్దులు రాయకనే సరాసరి ఆవర్జా ఖాతాలను తయారు చేయడం విద్యార్థులు నేర్చుకోవాలి. (పరీక్షలలో చిట్టా పద్దులు లేదా ఖాతాలు ఏవి అడిగితే అవి మాత్రమే రాయాలి)

పటేల్ పుస్తకాలలో
చిట్టా

1990				రూ.	రూ.
జనవరి 2	వసూలు హుండీల ఖాతా	Dr		1,000	
	To మూర్తిఖాతా				1,000
	(స్వీకృతి వచ్చినందుకు)				
" "	నగదు ఖాతా	Dr		987.50	
	డిస్కౌంట్ ఖాతా	Dr.		12.50	
	To వసూలు హుండీల ఖాతా				1,000
	(మూర్తి స్వీకృతి డిస్కౌంట్ చేసినందుకు)				
" "	మూర్తి ఖాతా	Dr		500	
	To నగదు ఖాతా				493.75
	To డిస్కౌంట్ ఖాతా				6.25
	(1/2 వంతు నగదు పంపినందుకు, 1/2డిస్కౌంట్ డెబిట్ చేసినందుకు)				

BRAOU

" 3	మూర్తిఖాతా Dr To వెళ్లింపు హుండీల ఖాతా (మన స్వీకృతి పంపినందుకు)			500	500
" "	నగదు ఖాతా Dr. డిస్కౌంట్ ఖాతా Dr To మూర్తి ఖాతా (1/2 నగదు పచ్చినందుకు,)			246.88 3.12	250
ఏప్రిల్ 5	మూర్తి ఖాతా Dr To బాంకు ఖాతా (మూర్తి దివాలా వల్ల అవాదరణ చేసిన హుండీ మొత్తాన్ని వెళ్లించినందుకు)			1,000	1,000
6	వెళ్లింపు హుండీల ఖాతా Dr To నగదు ఖాతా (మన స్వీకృతి పరిమ్మరించినందుకు)			500	500
జూన్ 30	నగదు ఖాతా Dr. రాని బాకీల ఖాతా Dr To మూర్తి ఖాతా (మూర్తి బాకీలో సగం పచ్చినందుకు మిగతాది రాని బాకీలు గా రద్దుపరచినందుకు)			375 375	750

ఆవర్జా

Dr. మూర్తి ఖాతా Cr.

1990			రూ	1990			రూ.
జనవరి 2	To నగదు ఖాతా		493.75	జ.2	By వసూలు హుండీఖాతా		1,000-00
	"డిస్కౌంట్ ఖాతా		6.25	3	By నగదు ఖాతా		246-88
3	To వెళ్లింపు హుండీఖాతా		500.00		By డిస్కౌంట్ ఖాతా		3-12
					By రాని బాకీల ఖాతా		375-00
ఏప్రిల్ 5	To బాంకు ఖాతా		1,000.00	జూన్ 30	By నగదు ఖాతా		375-00
			2,000.00				2,000-00

Dr. వసూలు హుండీల ఖాతా Cr.

1990			రూ	1990			రూ.
జనవరి 2	To మూర్తి ఖాతా		1,000.00	జ.2	By నగదు ఖాతా		987.50
					" డిస్కౌంట్ ఖాతా		12.50
			1,000.00				1,000.00

BRAOU

చెల్లింపు హుండీ ఖాతా

1990			రూ	1990			రూ
ఏ. 6	To నగదు ఖాతా		500	జ.3	By మూర్తి ఖాతా		500

10.3 సారాంశం

పరస్పర డబ్బు పర్యబాటుకు లేదా ఏ ఒకని పర్యబాటుకు గాని రాసిన హుండీలను పర్యబాటు హుండీలు (Accommodation Bills) అంటారు.

బాంకుతో డిస్కౌంట్ చేయడం ద్వారా డబ్బు పర్యబాటు చేసుకొంటారు. ఒకే బిల్లు ద్వారా వచ్చిన మొత్తాన్ని పంచుకొని గాని ఒకరి మీద మరొకరు వేర్వేరు హుండీలు రాసి డిస్కౌంట్ చేయడం ద్వారాగాని డబ్బు పర్యబాటు చేసుకొంటారు. ఉపయోగించుకొన్న మొత్తం ప్రకారం డిస్కౌంట్ కూడా భరిస్తారు.వాణిజ్య హుండీ మాదిరిగా ఆదరణ, అనాదరణ, నవీకరణ, దివాలా అవకాశాలు పర్యబాటు హుండీలలో కూడా ఉంటాయి.

10.4 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. పర్యబాటు హుండీలు అంటే మీకు ఏమి అర్థమైంది ?
2. వాణిజ్య బిల్లుకు, పర్యబాటు బిల్లులకు మధ్యగల వ్యత్యాసాన్ని తెలపండి.
3. పర్యబాటు హుండీల లక్షణాలను స్పష్టంగా పేర్కొనండి.

B. వ్యాస రూప ప్రశ్నలు

4. పర్యబాటు హుండీలకు ఆ పేరు ఎట్లా వచ్చింది ? ఎవరికి, ఏవిధమైన పర్యబాటు చేయడం వీటి ఉద్దేశం?

5. పర్యబాటు హుండీల లక్షణాలను స్పష్టంగా పేర్కొని, ఇతర హుండీలతో తారతమ్యం పరిశీలన చేయండి.

అభ్యాసాలు

1. పరస్పరం డబ్బు పర్యబాటు చేసుకొనడం కోసం, మదన్‌లాల్, దిలీప్‌లు ఒకరిమీద ఒకరు రూ. 5,000 లకు చెరొక హుండీ రాసుకొన్నారు. రెండు హుండీలను ఒక్కొక్కటి రూ. 4,800లకు డిస్కౌంట్ చేశారు.

   గడువు తేదీవి రెండు హుండీలపై డబ్బు చెల్లించారు. ఇరువురి పుస్తకాలలో ఈ వ్యవహారాలకు పద్దులు రాయండి.

2. సెప్టెంబరు 15, 1989 న పరస్పర డబ్బు పర్యబాటు నిమిత్తం, రూ.9,000 లకు ఫరూక్ ఇంజనీరు, మోహసిన్ ఖాన్‌పై మూడు నెలల హుండీ రాశాడు. స్వీకృతి తరవాత ఈ హుండీని ఫరూక్ 6 శాతానికి డిస్కౌంట్ చేసి మూడో వంతు సొమ్మును ఖాన్‌కు పంపాడు. గడువు తేదీకి ముందు ఫరూక్ తన వాటా సొమ్మును మోహసిన్‌కు పంపాడు. కాని హుండీ అనాదరణ చెందడం వల్ల హుండీ మొత్తాన్ని ధ్రువీకరణ ఖర్చులు రూ. 30 లతో కలిపి ఫరూక్ బాంకుకు జమ కట్టాడు.

BRAOU

మోహసిన్ ఖాన్ బాకీ మొత్తానికి రూ.150 ల వడ్డీతో సహా కొత్త ప్రిక్రతిని పంపాడు.

ఇరువురి పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు రాసి, మోహసిన్ ఖాన్ ఆవర్జా ఖాతాను చూపండి.

(జవాబు : కొత్త హుండీ రూ. 9,180 లు)

3. రాకేష్‌కు పద్దులాలు చేయడం కోసం రూ. 10,000 లకు మూడు నెలల హుండీని అవినాష్ అంగీకరించాడు. రాకేష్ ఈ హుండీని రూ. 750/- లకు డిస్కౌంట్ చేశాడు.

గడువు తేదీకి రాకేష్ అవినాష్‌కు డబ్బు పంపలేక పోయాడు. అవినాష్ తన సొంత డబ్బు చెల్లించాడు. అవినాష్ రాకేష్ పై రూ. 5,000లకు, రూ. 5,600 లకు వరుసగా మూడు, నాలుగు నెలలకు హుండీలు రాయగా, రాకేష్ ప్రిక్రతి తెలిపాడు.

పై రెండు హుండీలను రాకేష్ ఆయా గడువు తేదీలలో పరిష్కరించాడు.

అవినాష్ పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి, రాకేష్ పుస్తకాలలో అవినాష్ ఆవర్జా ఖాతా ఎట్లా ఉంటుందో చూపండి.

(జవాబు : వడ్డీ రూ. 600)

4. వినీత్, బోసుపై రూ. 1,500 ల హుండీని పరస్పర పద్దులాలుకోసం రాసి ప్రిక్రతి పొందాడు. మొత్తాన్ని వినీత్ బోసులు వరుసగా 2:1 నిష్పత్తిలో పంచుకోవడానికి ఒప్పందమైంది. వినీత్ హుండీని రూ. 1,410 లకు డిస్కౌంట్ చేసి బోసు ఖాతాను పంపాడు. గడువు తేదీ ముందు ,ముందటి హుండీని పరిష్కారం చేయడానికి కావలసిన డబ్బు సమకూర్చుకోవడానికి, బోసు వినీత్‌పై రూ. 2,100 లకు హుండీ రాశాడు. ఈ హుండీ బోసు రూ.2,040 లకు డిస్కౌంట్ చేసి ముందటి హుండీని ఆదరణ చేశాడు. రూ.360 లు వినీత్‌కు పంపడమైంది. రెండవ హుండీ గడువు తేదీ లోపం వినీత్ దివాలా తీశాడు. అతని ఎస్టేటు నుంచి

రూపాయికి 0.40పై .ముందటి, తుది డివిడెండుగా లభించింది. ఇరువురి పుస్తకాలలో పై వ్యవహారాలకు పద్దులు రాయండి.

(జవాబు : రెండో హుండీలో వినీత్ భరించవలసిన డిస్కౌంట్ రూ.40 లు = 60 × 1,360/2040; రాని బాకీలు రూ.840 లు, డివిడెండు రూ.560 లు).

5. పరస్పరం డబ్బు పద్దులాలు చేసుకోవడంకోసం, జనవరి 4, 1989 న గిరీష్, శిరీష్‌పై రూ.800 లకు 3 నెలల హుండీ రాసి, ప్రిక్రతి పొందిన తరువాత 5 శాతానికి డిస్కౌంట్ చేసి నగదు మొత్తాన్ని శిరీష్‌కు పంపాడు. శిరీష్ కూడా అదే రోజున రూ. 400 లకు 3 నెలల హుండీని గిరీష్‌పై రాసి 6 శాతానికి డిస్కౌంట్ చేసి నగదు ఖాతాను పంపాడు. మార్చి 31న శిరీష్ దివాలా తీశాడు. మే 15, 1989 న రూపాయికి 0.25పై ఎ చొప్పున శిరీష్ ఎస్టేట్ నుంచి పూర్తి చెల్లింపుగా డివిడెండు పొందారు.

గిరీష్ పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి శిరీష్ ఖాతాను చూపండి.

(జవాబు : రాని బాకీలు రూ.450 లు).

6. అక్టోబరు 1, 1989 న M, N పై , అట్లాగే N,M పై మూడు నెలలకు రూ.500ల హుండీలను రాసుకొన్నారు. వీటిని రూ.8 లు డిస్కౌంట్ చొప్పున బాంకులో డిస్కౌంట్ చేశారు. గడువు తేదీనాడు Nప్రిక్రతిని చెల్లించాడు. M మాత్రం హుండీ ఆదరణ చేయడానికి తన అశక్తతను తెలపగా N దీనిని కూడా పరిష్కరించాడు. జనవరి 3,1990 న రూ 200లు చెల్లించి, N రాసిన మరో హుండీని రూ.320 లకు రెండు నెలలకు అంగీకరించాడు. ఇది గడువు తేదీన పరిష్కారమయింది. చిట్టా పద్దులు రాయండి.

7. శిరోమణి, శివచరణ్ సింహపై రూ.9,000ల మూడు నెలల హుండీని జనవరి, 1989న రాశాడు. దీన్ని శిరోమణి స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా వద్ద రూ.8,820 లకు 3-1-1989 న డిస్కౌంట్ చేసి 3న వంతు మొత్తాన్ని శివచరణ్ సింహకు పంపాడు. ఈ మొత్తం శివచరణ్ సింహకు జనవరి 5న అందింది.

గడువు తేదీ ముందు శిరోమణి తన నాటాను శివచరణ్‌కు పంపలేక పోయాడు. బదులుగా, శివచరణ్ తనపై రాసిన మూడు నెలల హుండీని రూ.12,600 లకు అంగీకరించాడు. శివచరణ్ ఈ హుండీని రూ. 12,330 లకు డిస్కౌంట్ చేసి రూ. 2,220 లు శిరోమణికి పంపాడు.

రెండవ హుండీ గడువు తేదీ లోపల శిరోమణి దివాలాతీసి అతని ఎస్టేటు నుంచి 10-7-89న 50% వచ్చింది. ఇరువురి పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి.

(జవాబు : రెండవ హుండీ డిస్కౌంట్ రూ. 270 లలో శిరోమణి వంతు రూ.180 లు = 270 × 8,220/12,330; రాని బాకీలు రూ.4,200లు).

8. మార్చి 1, 1989 న అబ్రహాం 3 నెలల హుండీ నొక దాన్ని బిమల్‌పై రూ. 1,600 లకు రాసి, స్వీకృతి పొందిన తక్షణమే 6 శాతానికి డిస్కౌంట్, చేసి వచ్చిన మొత్తంలో సగం వంతు బిమల్‌కు పంపాడు

బిమల్ కూడా అదే సమయాన రూ. 800ల మూడు నెలల హుండీ రాసి అబ్రహాం స్వీకృతి పొందాడు. బిమల్ దాన్ని 6% నికి డిస్కౌంట్ చేసి అర్థమొత్తాన్ని అబ్రహాంకు అంద జేశాడు. అబ్రహాం స్వీకృతిని ఆదరణ చేయగా, మే 31న బిమల్ దివాలా తీశాడు. ఆగస్టు 31న అతని ఎస్టేటు నుంచి ప్రథమ, తుది డివిడెండాగా 25 శాతం మాత్రం లభించింది.

ఇరువురి పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి.

(జవాబు : రాని బాకీలు 900 రూ॥లు.)

10.5 సిఫార్సు చేసిన పుస్తకాలు

1. శ్రీ యం. లింగభూషణ రావు & శ్రీ యం.వి.యన్. ప్రసాదరావు — "వ్యాపార గణక శాస్త్రము" తెలుగు అకాడమి, హైదరాబాదు
2. R.L. Gupta and V.K. Gupta : "Principles and Practice of Accountancy". (Sultan Chand & Sons, New Delhi - 110002.)
3. T.S. Grewal : "Introduction to Accountancy" (S.Chand & Co., New Delhi).
4. V.S.Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy". (C.R.Chand & Co. Delhi).
5. S.No. Maheswari : "Advanced Accountancy" Volume One,(Vani Educational Books, New Delhi).

10.6 పద కోశం

1. సర్దుబాటు హుండీలు : తాత్కాలికమైన డబ్బు సర్దుబాటు కోసం ఋణ బాధ్యత లేకనే రాసుకొన్న హుండీలు.

రచన, అనువాదం : శ్రీ పి. దివాకర్ రావు

BRAOU

భాగం – 11 : అంకణా

విషయక్రమం

11.0 ఉద్దేశాలు
11.1 పరిచయం
11.2 అంకణా ప్రాముఖ్యం
11.3 అంకణాను తయారుచేయడం
11.4 అంకణా అసమానత
11.5 తప్పుల ఉనికిని తెలుసుకోవడం
11.6 అంకణా వల్ల వెల్లడికాని తప్పులు
11.7 సారాంశం
11.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు
11.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
11.10సిఫార్సు చేసిన పుస్తకాలు
11.11పదకోశం

11.0 ఉద్దేశాలు

భాగం ముఖ్య ఉద్దేశాలు:

i) అంకణా అర్థం, ఉద్దేశం, దాని ప్రాముఖ్యాన్ని వివరించడం.

ii) అంకణాను ఎట్లా తయారుచేయాలో చూపడం.

iii)ఖాతా పుస్తకాల అంకగణిత కచ్చితపు ప్రాముఖ్యాన్ని విద్యార్థులు తెలుసుకొనేటట్లు చేయడం, ఆ సందర్భంగా ఎట్లాంటి తప్పులు వస్తూ ఉంటాయో తెలపడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- అంకణాను తయారు చేయగలుగుతారు.
- అంకణావల్ల వెల్లడికాని తప్పులను, వెల్లడయ్యే తప్పులను గుర్తిస్తారు.

11.1 పరిచయం

సాధారణంగా వ్యాపారంలో జరిగే వ్యవహారాలను రికార్డు చేసే పద్ధతిని గురించి ఇంతవరకు తెలుసుకొన్నాం. ఈ వ్యవహారాలను "తొలి పద్దు పుస్తకం" లో, ఏదైనా ఒక సహాయక చిట్టాలోకాని, అసలు చిట్టాలోకాని ముందు రాసిన తరువాత వ్యవహారానికి సంబంధించిన రెండు అంశాల (డెబిట్,క్రెడిట్‌ల) ను ఆవార్జాలోని ఆయా ఖాతాలలో నమోదు చేయడమవుతుంది. అంతేకాక నియతకాలికంగా ఈ ఖాతాల నిల్వతేల్చడం జరుగుతుందనికూడా గమనించాం. నిల్వతేల్చినప్పుడు కొన్ని ఖాతాలు వాటంతట అవే ముగుస్తాయి. మిగిలిన ఖాతాలు డెబిట్ నిల్వనుకాని, క్రెడిట్ నిల్వనుకాని చూపుతాయి. ఖాతాలో ఉన్న నిల్వ ప్రాముఖ్యాన్ని గురించి ఇంతకుముందే తెలుసుకొన్నాం కదా! ఖాతానిల్వ ఆ ఖాతా తాను ఇచ్చిన ప్రయోజనంకంటే ఎక్కువ ప్రయోజనాన్ని తీసుకొన్నదా లేదా తాను తీసుకొన్న ప్రయోజనం కంటే ఎక్కువ ప్రయోజనాన్ని ఇచ్చిందా అనే విషయాన్ని తెలుపుతుందని తెలుకొన్నాం. పైన వివరించిన పద్ధతిలో వ్యవహారాలకు చిట్టాపద్దులు రాసి, ఆవర్జా నమోదులుచేసి, ఖాతానిల్వలు తేల్చిన తరవాత, వ్యాపారస్తుడు ముగింపు లెక్కలు తయారుచేసే ముందు తన ఖాతా పుస్తకాల అంకగణిత కచ్చితాన్ని తెలుసుకొన గోరతాడు. దీనికోసం అన్ని ఆవర్జా ఖాతాల నిల్వంతా (డెబిట్ నిల్వలు లేదా క్రెడిట్ నిల్వలు) అంకణాను తయారుచేయడం జరుగుతుంది. కాతా పుస్తకాల నిల్వలు సరిచూసుకోకుండా ముగింపు లెక్కలు తయారుచేసినట్లయితే మనం తీసుకొనే నిర్ణయాలు తప్పు అయ్యే అవకాశం ఉంది. అందువల్ల అంకగణిత కచ్చితాన్ని సరిచూసుకోవడం చాలా అవసరం.

జంట పద్ధు సూత్రాన్ని పాటించడం జరిగిందో లేదో తెలుసుకొడాన్ని 'అంకగణిత కచ్చితం' అంటారు. ఒక ఖాతా పొందిన ప్రయోజనం, మరొక ఖాతా లేదా కొన్ని ఖాతాలు ఇచ్చిన ప్రయోజనానికి సమానంగా ఉండాలి. కాబట్టి ప్రతి డెబిట్‌కు అనుగుణంగా ఒక క్రెడిట్ ఉండాలి అని మనం ఇంతకుముందే తెలుసు కొన్నాం.

BRAOU

ఖర్చులు	---	
చెల్లించవలసిన ఖర్చులు	1,500	
బాంకు నిల్వ	3,750	
ఆస్తులు	37,500	
ఋణగ్రస్తులు	---	60,(
ఋణదాతలు	---	22,1
మూలధనం	78,500	-
అవామతు ఖాతా (పుస్తకాలలో తేడా)	7,500	-
	2,04,000	2,04,0

(జవాబు : అంకణా మొత్తం : రూ. 1,92,750)

11.10 'సిఫార్సు చేసిన పుస్తకాలు

1. శ్రీ యం. లింగ భూషణరావు. & శ్రీ యం.వి.యస్ .ప్రసాద్ రావు — "వ్యాపార గణక శాస్త్రము" (తెలుగు అకాడమీ, హైదరాబాదు)
2. R.L. Gupta and V.K. Gupta : "Principles and Practice of Accountancy". [Sultan Chand & Sons, New Delhi- 110002.
3. T.S. Grewal : "Introduction to Accountancy" [S.Chand & Co., New Delhi].
4. V.S. Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy". [C.R. Chand & Co. Delhi].
5. S.N. Maheswari "Advanced Accountancy" Volume one, [Vani Educational Books, New Delhi].

11.11 పదకోశం

1. సరిపెట్టే తప్పు : ఒక తప్పు ప్రభావాన్ని మరొక లేదా మరి కొన్ని తప్పుల ప్రభావం సరిపెట్టే విధంగా వచ్చే తప్పు.
2. ఆకృత దోషం : ఏదైనా వ్యవహారాన్ని పూర్తిగా రికార్డు చేయకుండా వదలి వేయడం
3. సిద్ధాంత దోషం : బుక్ -కీసింగ్ సూత్రాన్ని పాటించనందువల్ల గాని, తప్పు సూత్రాన్ని పాటించడం వల్లగాని వచ్చే తప్పు.
4. అంకణా : ఖాతా పుస్తకాల అంక గణిత ఖచ్చితాన్ని రుజువు చేయడానికి అవర్జాలోని అన్ని ఖాతాల నిల్వలతో తయారు చేసే నివేదిక.

రచయిత : ఆచార్య వి. విశ్వనాథం
అనువాదం : శ్రీ. సి.వి ఎ.యస్ సూర్యానారాయణ

BRAOU

ంకణాము పరిచించి తిరిగి తయారు చేయండి.

(జవాబు : పరిచించిన ఆంకణా మొత్తం : రూ. 23,760)

కింది విశ్వాసంపై ఆంకణాము తయారు చేయండి.

	రూ.
ప్రారంభ పరుకు	18,000
కొనుగోళ్ళు	1,80,000
అమ్మకాలు	3,40,000
వేతనం	12,000
పరిమ వాసములు	1,500
అమ్మకం వాసములు	1,000
వివిధ ఋణగ్రస్తులు	60,000
వివిధ ఋణదాతలు	52,000
ఫర్నీచర్, బిగింపులు	22,000
ప్లాంటు, యంత్రాలు	86,000
వేతనాలు	18,000
రేట్లు, పన్నులు	2,000
కొనుగోలు రూపా	2,200
అమ్మకాల రూపా	3,000
అప్పు	28,000
పెట్టుబడులు	20,000
మూలధనం	3,29,700
పాంతవాడకాలు	8,000
చెల్లించినవలసిన ఖర్చులు	1,800
ముందుగా చెల్లించిన ఖర్చులు	1,200
బాంకు	10,000
నగదు	2,025
ముగింపు పరుకు	28,000
వర్తులు, రూపా	1,500
ముద్రణ, స్టేషనరీ	2,000
పోస్టేజి	575
టెలిఫోన్	1,000
ఇల్లర ఖర్చులు	2,500

(జవాబు : ఆంకణా మొతం : రూ. 7,53,000)

3. కింద ఇచ్చిన ఆంకణా నుంచి పరిఅయిన ఆంకణాము తయారు చేయండి.

	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
కొనుగోళ్ళు	45,000	---
రిజర్వు ఫండ్	15,000	---
అమ్మకాలు	---	75,000
కొనుగోలు వాపసులు	750	---
అమ్మకాల వాపసులు	---	1,000
ప్రారంభ పరుకు	22,500	---
ముగింపు పరుకు	---	30,000

BRAOU

జంట వేయ్యి సూత్రాన్ని పాటించకపోవడం లేదా తప్పు సూత్రాన్ని అన్వయించి వ్యవహారాన్ని రికార్డు చేసినప్పుడు వచ్చే తప్పులను "సిద్ధాంత దోషాలు" అంటారు. ఏదైన వ్యవహారాన్ని రికార్డు చేయడం మరచిపోవడం వల్ల వచ్చే తప్పులను 'అకృత దోషాలు' అంటారు. ఒక తప్పు ప్రభావాన్ని, మరొక తప్పు లేదా మరికొన్ని తప్పుల ప్రభావంతో సరిపెట్టే విధంగా వచ్చే తప్పులను 'సరిపెట్టే తప్పులు' అంటారు.

11.8 అభ్యాస ప్రశ్నకు జవాబులు

1. a) సిద్ధాంత దోషాలు
   b) అకృత దోషాలు
   c) సరిపెట్టే దోషాలు
   d) రాతపొరపాటు / అకార్యకరణ తప్పులు

11.9 మాదిరి పరీక్ష ప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు

1. అంకణా అంటే ఏమిటి ?
2. అకృత దోషాలు అంటే ఏమిటి?
3. అంకణా ఎందుకు పరిశీలించబడుతుంది?
4. అంకణాపల్ల వెల్లడి కాని వివిధ రకాల తప్పులను తెలపండి ?
5. అంకణా పరిశీలించడాన్ని ప్రభావితంచేసే వివిధ రకాల తప్పులను తెలపండి?

B) వ్యాస రూప ప్రశ్నలు

6.అంకణాఅంటే ఏమిటి ? దాన్ని ఎందుకు తయారు చేస్తారు? అంకణా పరిశీలించడంవల్ల ఖాతాపుస్తకాలు ఖచ్చితంగా ఉన్నాయని నిర్ధారించి చెప్పవచ్చా?

7.ఈయ్యబడిన ఖాతాలు, అంకెలతో అంకణాను తయారు చేయండి?

అభ్యాసాలు

1. ఒక బుక్ కీపర్ జూన్ 30, 1989 నాడు కింది అంకణాను తయారు చేశాడు.

	రూ.	రూ.
ఫర్నీచరు	400	...
మూలధనం	---	4,000
ఋణగ్రస్తులు	4,000	---
సరుకు నిల్వ (1-7-1988 నాడు)	2,080	---
ఋణదాతలు	--	1,600
వర్తకపు ఖర్చులు	1,000	---
అమ్మకాలు	---	17,160
వేతనాలు	600	---
యంత్రాలు	1,960	---
కౌలుదారీ ఆవరణలు	---	1,000
కొనుగోళ్ళు	12,500	---
ఇచ్చిన డిస్కౌంట్	---	80
యజమాని సొంతవాడకాలు	---	900
మోటారు వాహనం	1,200	---
వ్యాపారనిమిత్తం యజమాని ఇచ్చిన అప్పు	1,000	---
	24,740	24,740

BRAOU

జూలై 31 1989 నాటి రసీవ్ అంకణా

క్రమ సంఖ్య	ఖాతా పేరు	అ.పు సంఖ్య	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
1.	మూలధనం		---	24,405
2	సొంతవాడకాలు		1,500	---
3.	జీతాలు		2,000	---
4.	బాంకు అప్పు		---	2,400
5.	స్వాధీన ఆవరణాలు		5,800	---
6.	వివిధ ఋణగ్రస్తులు		6,750	---
7.	కొనుగోళ్ళు		11,500	---
8.	అమ్మకాలు		---	22,500
9.	వచ్చిన వాపసులు		450	---
10.	సరుకు నిల్వ		10,000	---
	బాంకు చార్జీలు		150	---
	వివిధ ఋణదాతలు		---	4,250
	చెల్లింపు బిల్లులు		---	3,425
	ఫర్నీచరు,బిగింపులు		2,500	---
	కొనుగోలు రవాణా		150	---
	సాధారణ ఖర్చులు		1,625	---
	రేతనాలు		7,535	---
	పోస్టేజి, స్టేషనరీ		125	---
19.	అమ్మకాల రవాణా		175	---
20.	ఇచ్చిన డిస్కౌంట్		420	---
21.	వసూలైన డిస్కౌంట్		---	140
22.	బాంకులో నగదు		1,200	---
23.	చేతిలో నగదు		240	---
24.	వసూలు బిల్లులు		5,000	---
			57,120	57,120

11. సారాంశం

ముగింపు లెక్కలు తయారీ ప్రాథమిక దశలో అంకణానుతయారు చేయడమవుతుంది. అకగణిత కచ్చితాన్ని తెలుసుకోడానికి ప్రతి డెబిట్‌కు అనుగుణంగా క్రెడిట్‌ను ఖాతా పుస్తకాలలో రికార్డు చేయడం జరిగిందో లేదో తెలుసుకోడానికి అంకణాను తయారు చేస్తారు. అంకణా సరితూగినప్పుడు అంకగణిత కచ్చితం రుజువవుతుంది. కాని ఖాతా పుస్తకాలు కచ్చితంగా ఉన్నాయని రుజువు చేయడమవుతుందని భావించకూడదు. దీనికి కారణం అంకణా సరితూగడాన్ని ప్రభావితం చేయని కొన్ని తప్పులు ఉండడమే.

అంకణా సరితూగనప్పుడు దోషాల ఉనికిని తెలుసుకొని వాటిని సవరించడానికి కొన్ని పద్ధతులు పాటించాలి. అంకణా సరితూగడాన్ని ప్రభావితం చేయని తప్పులను కింది విధంగా వర్గీకరించవచ్చు.

(i) సిద్ధాంత దోషాలు
(ii) అకృత దోషాలు
(iii) సరిపెట్టే తప్పులు
(iv) కొన్ని ఇతర రాత పొరపాటు తప్పులు/ అకార్యకరణ దోషాలు.

BRAOU

ఇచ్చిన ఆవర్జా శాతా నిల్వలతో అంకణాను తయారుచేసే పద్ధతిని తెలుసుకోవలసిన అవసరం ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కింది ఉదాహరణను ఈయడమైంది.

ఉదాహరణ – 2

రవీష్ పుస్తకాల నుంచి సేకరించిన కింది నిల్వల బాబితా సహాయంతో జూలై 31, 1989 నాటి అంకణాను తయారు చేయండి.

	రూ.
మూలధనం	24,405
సొంతవాడకాలు	1,500
ప్వాధీన ఆవరణలు	5,800
వివిధ ఋణగ్రస్తులు	6,750
కొనుగోళ్లు	11,500
వివిధ ఋణదాతలు	4,250
పర్నీచరు , బిగింపులు	2,500
సాధారణ ఖర్చులు	1,625
వచ్చిన వాపసులు	450
సోష్టేజి, స్టేషనరీ	125
ఇచ్చిన డిస్కౌంట్	420
బాంకులో నగదు	1,200
వసూలు బిల్లులు	5,000
జీతాలు	2,000
బాంకు అప్పు	2,400
అమ్మకాలు	22,500
పరుకు నిల్వ (1-8--88 నాడు)	10,000
చెల్లింపు బిల్లులు	3,425
కొనుగోలు రవాణా	150
వేతనాలు	7,535
బాంకు చార్జీలు	150
అమ్మకాల రవాణా	175
వసూలైన డిస్కౌంట్	140
చేతిలోగదు	240

BRAOU

11.6 అంకణా వల్ల వెల్లడికాని తప్పులు

ఇంతకు ముందు చెప్పినట్లు అంకణా పరితూగినా కూడా కొన్ని తప్పులు వెల్లడి కావు. అట్లాంటి తప్పులను కింది విధంగా వర్గీకరించవచ్చు.

1. సిద్ధాంత దోషాలు.

ఏదైనా బుక్‌కీపింగ్ సూత్రాన్ని పాటించకుండాగాని, తప్పుగా పాటిస్తూగాని వ్యవహారాన్ని రికార్డు చేసినప్పుడు వచ్చేతప్పును "సిద్ధాంత దోషాలు" అంటారు. ఉదాహరణ : ఆఫీసు ఫర్నిచరు కొనుగోలును కొనుగోలు చిట్టాలో రాయడం. అట్లాంటి తప్పులవల్ల పద్దుల డెబిట్, క్రెడిట్‌లు ఉంటాయి. అందువల్ల ఈ తప్పులు అంకణా పరితూగడానికి ఆటంకాలు కావు.

2. అకృత దోషాలు (వదలి పెట్టే తప్పులు)

ఒక వ్యవహారాన్ని రికార్డు చేయకుండా పూర్తిగా వదలి వేసినప్పుడు దాన్ని "అకృత దోషం" అంటారు. ఉదాహరణ : ఖాతాదారుకు అరువుపై సరుకు అమ్మకం చేసినా పొరపాటున అమ్మకం ఇన్వాయిస్ తయారు చేయక పోవడం. అమ్మకం ఇన్వాయిస్ తయారు కాక పోవడం వల్ల అమ్మకాల ఆవర్జాలో ఈ వ్యవహారానికి సంబంధించిన రికార్డు ఉండదు. ఈ వ్యవహారానికి సంబంధించిన డెబిట్ కాని, క్రెడిట్ కాని రికార్డు కాకపోవడం వల్ల అంకణా పరితూగటాన్ని ప్రభావితం చేయదు.

3. సరి పెట్టే తప్పులు

ఒకే తప్పు ప్రభావాన్ని వేరొక తప్పు లేదా మరికొన్ని తప్పుల ప్రభావంతో సరిపెట్టే విధంగా వచ్చిన తప్పులను "సరిపెట్టే తప్పులు" అంటారు. ఉదాహరణ : రాము నుంచి వచ్చిన రూ. 100 లు, నగదు పుస్తకంలో సరిగా రికార్డు అయినా రాము ఆవర్జా ఖాతాలో రూ. 10 లు క్రెడిట్ చేసినప్పుడు రూ. 90ల తక్కువ క్రెడిట్ ఉంటుంది. మరొక వ్యవహారంలో కృష్ణ నుంచి రూ. 10లు వసూలైనప్పుడు నగదు పుస్తకంలో సరిగాడెబిట్ అయినా కృష్ణ ఆవర్జా ఖాతాలో రూ. 100లు క్రెడిట్ చేసినప్పుడు రూ. 90ల ఎక్కువ క్రెడిట్ ఉంటుంది. మొదటి వ్యవహారపు రూ. 90ల తక్కువ క్రెడిట్ ప్రభావాన్ని రెండో వ్యవహారపు రూ. 90ల ఎక్కువ క్రెడిట్‌వల్ల సరిపెట్టడం జరుగుతుంది. ఒక తప్పు ప్రభావాన్ని మరొక తప్పు ప్రభావంతో సరిపెట్టడం జరగడం వల్ల అంకణా పరితూగక పోవడం జరగదు. అంటే అంకణా పరితూగుతుందని మనం గుర్తుంచుకోవాలి.

4. అకార్య కరణదోషాలు

కొన్ని రాత పొరపాటు తప్పులు కూడా అంకణా పరితూగడానికి ఆటంకం కావు. వీటిని 'అకార్యకరణదోషాలు' అంటారు. ఉదాహరణ : ఒక పార్టీ నుంచి వచ్చిన రూ. 100లను పొరపాటుగా నగదు పుస్తకంలో రూ. 10లుగా రికార్డు చేసినప్పుడు ఆ పార్టీ ఖాతాలో రూ. 10లు మాత్రమే క్రెడిట్ అవుతుంది. రూ. 10ల తప్పు డెబిట్‌కు అనుగుణంగా రూ. 10ల తప్పు క్రెడిట్ ఉండటంవల్ల అంకణా పరితూగుతుంది. అట్లాగే తప్పు ఖాతాలకు సమోదు అయినప్పుడుకూడా అంకణా పరితూగుతుంది.

పైన వివరించిన నాలుగు రకాల తప్పులను కూడా కనుగొని ముగింపు లెక్కలు తయారు చేసే ముందు వాటిని సవరించాలి. తప్పుల సవరణను గురించి యూనిట్ 19 లో తెలుసుకొందాం.

అవగాహన ప్రశ్న –1

అంకణాలవల్ల వెల్లడికాని తప్పులేవి?

BRAOU

(i) సహాయక చిట్టాలు, ఆవర్జా ఖాతాల మొత్తాలు కూడడంలో తప్పులు.
(ii) ఆవర్జా ఖాతాల నిల్వలు తేల్చడంలో తప్పులు.
(iii) ఆవర్జా ఖాతాలో తప్పు మొత్తాన్ని నమోదు చేయడం.
(iv) సరయిన మొత్తాన్ని లేదా తప్పు మొత్తాన్ని ఆవర్జా ఖాతాలో తప్పువైపున నమోదు చేయడం.
(v) సహాయక చిట్టా లేదా అసలు చిట్టా నుంచి పద్దును నమోదుచేయక పోవడం.
(vi) పద్దులోని ఒక ప్రయోజనాన్ని ఒకే ఖాతాకు కాని, మరొక ఖాతాకు కాని రెండు సార్లు నమోదుచేయడం.
(vii) ఉన్న ఖాతానిల్వను అంకణాలో చూపకపోవడం లేదా అంకణాలో తప్పు వరుసలో చూపడం.
(viii) అంకణా రెండు వరుసలను కూడడంలో తప్పులు.

11.5 తప్పుల ఉనికిని తెలుసుకోడం

అంకణా పరితూగకపోయినట్లయితే తప్పులు ఉన్నాయని నిర్ధారణ అవుతుంది. అంకణా పరితూగేటట్లు చేయడానికి ఈ తప్పులను కనుక్కొని సరిదిద్దాలి. తప్పులు సవరించే పద్ధతిని యూనిట్ 19 లో వివరించడం జరుగుతుంది. అందువల్ల తప్పుల ఉనికిని తెలుసుకొనే పద్ధతిని కింది వివరించడమైంది.

1. అంకణా రెండు వరుసలను మరొకసారి సరిచూడాలి.

2. ఖాతాల నిల్వలను సరయిన వరుసలో చూపడమైందో లేదో తెలుసుకోడానికి జాబితాలోని ఖాతాలను మరొకసారి చూడాలి. ఈ దశలో ఏ తప్పు దొరకక పోయినా, దొరికిన తప్పులను సవరించి తదుపరి తయారు చేసిన అంకణా ఇంకా సరితూగకపోయినా ఖాతా పుస్తకాలలో ఇంకా కొన్ని తప్పులను కనుక్కోలేక పోవడంవల్ల మిగిలి ఉన్నాయని గుర్తుంచుకోవాలి. అట్లాంటి సందర్భంలో కింది విషయాలు పాటించాలి.

3. అన్ని ఆవర్జా ఖాతాల నిల్వలు అంకణాలో చూపడమైందో లేదో పరిశీలించి ఏదైనా ఖాతాను వదలి పెట్టడమైందేమో తెలుసుకోవాలి. అన్ని ఖాతాల నిల్వలను అంకణాలో చూపడమైందో లేదో తెలుసుకోడానికి ప్రస్తుత సంవత్సరం అంకణాను గత సంవత్సరం అంకణాతో పరిశోధించాలి.

4. అన్ని ఆవర్జా ఖాతాల నిల్వలు చూసి అవి సరిగా ఉన్నాయో లేవో పరిశీలించాలి.

5. సహాయక చిట్టాల నియతకాలిక మొత్తాలను పరిశీలించి, ఆ నిల్వలను ఆయా ఖాతాలతో సరయిన వైపున నమోదు చేయడమైందో లేదో చూడాలి. సహాయక చిట్టాల వివరాలను పరిశీలించి అన్ని అంశాలు సరిగా నమోదు అయ్యాయా, కొన్ని అంశాలను వదలి పెట్టడం జరిగిందా లేదా తప్పు పద్దులు రాయడమైందా అనే విషయాలను పరిశీలించాలి.

6. నమోదు సరిగా జరిగినట్లు నిర్ధారించడానికి ప్రతి అంశానికి ఎదురుగా పుట సంఖ్య ఉందో లేదో చూడాలి. ఏదైనా అంశానికి ఎదురుగా ఖాళీ ఉన్నట్లయితే ఆ అంశం నమోదు అయిందో లేదో చూడాలి.

7. గత సంవత్సరం పుస్తకాల నుంచి అన్ని సారాంశ నిల్వలను సరిగా తీసుకోవడమైందో లేదో చూడాలి.

పైన వివరించిన అంశాలు తప్పులను వెలికి తీసి చూపుతాయి. అప్పుడు సవరించిన అంకణాను తయారు చేయాలి. ఇంక తప్పులు లేనట్లయితే సవరించిన అంకణా సరితూగుతుంది. ఒక్కొక్కసారి సవరించిన అంకణా కూడా సరితూగక పోవచ్చు. దీన్ని బట్టి ఇంకా కొన్ని తప్పులు వెల్లడికాకుండా ఉన్నాయని గ్రహించాలి. అప్పుడు పైన వివరించిన వివిధ విషయాలను తిరిగి పాటించి తప్పులు వెల్లడి అయ్యేటట్లు చూడాలి. అట్లాంటి సందర్భంలో, ఒక్కొక్క సారి వ్యాపారస్తుడు పై పద్ధతిలో మరొకసారి ఖాతా పుస్తకాలను పరిశీలించి తప్పులు సవరించడానికి తగిన సమయం లేనప్పుడు వెంటనే ముగింపు లెక్కలు తయారు చేయాలనుకోవచ్చు. అప్పుడు అంకణా రెండు వరుసల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని "అసమతు ఖాతా" కు మళ్ళించి తాత్కాలికంగా అంకణాను సరితూగేటట్లు చేయడమవుతుంది. యూనిట్ 20 లో అసమతు ఖాతాను గురించి తెలుకొందాము. అంకణా సరితూగినా, ఆవర్జా ఖాతాల తయారీతో పూర్తి ఖచ్చితం ఉందని చెప్పడానికి వీలులేదని గుర్తుంచుకోవాలి. దీనికి కారణం అంకణా సరితూగడంతో సంబంధంలేని మరికొన్ని తప్పులు ఉండటమే, ఇప్పుడు అంకణా సరితూగినా వెల్లడికాని తప్పులను గురించి చర్చిద్దాం.

BTAOU

డిశంబరు 31 1989 నాటి గుప్తా అంకణా

ఖాతాపేరు	ఆ.పు. సంఖ్య	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
భవనాలు		15,000	----
పంటు, యంత్రాలు		25,000	--
మూలధనం		---	84,950
సొంతవాడకాలు		9,000	----
కొనుగోళ్ళు		1,00,000	---
అప్పు		---	12,000
అమ్మకాలు		--	1,20,000
వచ్చినవాపసులు		9,000	---
పంపినవాపసులు		----	10,000
సరుకుల నిల్వ		35,000	---
జీతం		1,250	---
అద్దె		1,200	---
బీమా		600	---
వెళ్ళించవలసిన జీతం		---	200
వివిధ ఋణగ్రస్తులు		25,000	---
వివిధ ఋణదాతలు		---	17,000
కమీషన్		---	1,600
వెళ్ళింపు బిల్లులు		--	5,200
రాబడిన వడ్డీ		600	---
పెట్టుబడులు		8,000	---
రవాణా		3,200	---
ముద్రణ, స్టేషనరీ		1,500	---
ప్రకటన ఖర్చులు		1,800	---
చేతిలో నగదు		7,000	---
సమూల బిల్లులు		7,800	---
		-------	-------
		2,50,950	2,50,950
		-------	-------

BRAOU

సూచన :

ఖాతా డెబిట్ నిల్వను చూపుతుందో, క్రెడిట్ నిల్వను చూపుతుందో నిర్ణయించే పద్ధతిని గుర్తుంచుకోవడం చాలా అవసరం. సాధారణంగా ఖాతా స్వభావాన్ని బట్టి నిల్వను నిర్ణయించడమవుతుంది. ఆ ఖాతాను వ్యక్తిగత ఖాతా, వాస్తవిక ఖాతా, నామమాత్రపు ఖాతాలలో ఒకటిగా నిర్ణయించి దానికి అనుగుణమైన మాత్రాన్ని పాటించడం జరుగుతుంది. ఆస్తులు, ఖర్చులను చూపే ఖాతాలు డెబిట్ నిల్వను అప్పులు, ఆదాయాలను చూపే ఖాతాలు క్రెడిట్ నిల్వను చూపుతాయని గుర్తుంచుకోవాలి.

11.4 అంకణా సమానత లేకపోవడం.

పైన ఇచ్చిన ఉదాహరణలో రెండు వరుస నిల్వలు ఒకే మొత్తాన్ని చూపుతున్నాయి. అట్లాకాక ఆ నిల్వలు ఒకే మొత్తాన్ని చూపకపోయినట్లయితే బుక్ కీపింగ్ ప్రక్రియలో కొన్ని తప్పులు దొర్లాయని తెలుస్తుంది. అంకణా సమానత లేకపోవడానికి కారణమయ్యే కొన్ని తప్పులు (దోషాలు) కింది చూడమైంది.

వివిధ ఖాతాలలోని నిల్వలను సరిఅయిన పద్ధతిలో చూసి, రెండు మొత్తాల పద్ధతిలను కూడడమువుతుంది. ఆ రెండు మొత్తాలు సరితూగినట్లయితే డెబిట్ నిల్వల మొత్తం, క్రెడిట్ నిల్వల మొత్తానికి సమంగా ఉన్నట్లయితే ప్రతి డెబిట్‌కు అనుగుణంగా ఒక క్రెడిట్ ఉందని రుజువవుతుంది. అప్పుడు ఆవర్జా అంకగణిత కచ్చితాన్ని నిరూపించడమైందని చెప్పవచ్చు. అంకణా సరితూగినాకూడా ఆవర్జాలో కొన్ని రకాల తప్పులు దొర్లడానికి అవకాశముంది. కాబట్టి నమోదులు అన్నివిధాలుగా సరిగా జరిగాయని నిర్ధారించి చెప్పడానికి వీలులేదు.

కింది ఉదాహరణ అంకణా తయారుచేసే పద్ధతిని వివరించి చూపుతుంది.

ఉదాహరణ – 1 : గుప్తా ఆవర్జాలోని నిల్వల సహాయంతో డిసెంబరు 31, 1989 నాటి అంకణాను తయారు చేయండి.

	రూ.
భవనాలు	15,000
మూలధనం	84,950
కొనుగోళ్ళు	1,00,000
అమ్మకాలు	1,20,000
పంపిన వాపసులు	10,000
జీతం	1,250
బీమా	600
వివిధ ఋణగ్రస్తులు	25,000
వసూలు బిల్లులు	7,800
చెల్లింపు బిల్లులు	5,200
పెట్టుబడులు	8,000
ముద్రణ, స్టేషనరీ	1,500
చేతిలో నగదు	7,000
ప్లాంటు యంత్రాలు	25,000
సొంతవాడకాలు	9,000
అప్పు	12,000
వచ్చిన వాపసులు	9,000
సరుకు నిల్వ	35,000
అద్దె	1,200
చెల్లించవలసిన జీతం	200
వివిధ ఋణదాతలు	17,000
కమీషన్ (క్రెడిట్)	1,600
రావలసిన వడ్డీ	600
రవాణా	3,200
ప్రకటన ఖర్చులు	1,800

BRAOU

వ్యవహారాలు ఏ సంఖ్యలో ఉన్నా వివిధ ఖాతాలకు ఇచ్చిన డెబిట్‌లు, వాటికి అనుగుణంగా ఇచ్చిన క్రెడిట్‌లు కచ్చితంగా సమానంగా ఉండాలి. ప్రతి వ్యవహారానికి జంట పద్ధు సూత్రం వర్తిస్తుంది. కాబట్టి అన్ని వ్యవహారాలకు కలిపికూడా ఈ సూత్రం వర్తిస్తుంది. దీనికి కారణం ప్రతి డెబిట్‌కు అనుగుణమైన క్రెడిట్ ఉంటుంది. కాబట్టి మొత్తం డెబిట్‌లకు అనుగుణంగా మొత్తం క్రెడిట్‌లు ఉండాలి అనే సూత్రమే ఎన్ని ఖాతాలు ఉన్నా, ఎన్ని నమోదులు ఉన్నా వివిధ ఖాతాల మొత్తం డెబిట్‌లతో వివిధ ఖాతాల మొత్తం క్రెడిట్‌లు తప్పక సరితూగుతాయని గ్రహించాలి. వ్యాపారస్తుడు ముగింపు లెక్కలు తయారుచేసే ముందు అంకగణిత కచ్చితాన్ని తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వివిధ ఖాతాల నిల్వల సహాయంతో 'అంకణా' అనే ఒక పట్టీని తయారుచేయడం ద్వారా అంకగణిత కచ్చితాన్ని తెలుసుకోవడం జరుగుతుంది. ఇక్కడ ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయమేమంటే అంకణా సరితూగడంవల్ల ఖాతా పుస్తకాలు సరిగా ఉన్నాయని రుజువు చేసినట్లు భావించడానికి వీలులేదు. అంకణాను తయారుచేయడం ప్రతి డెబిట్‌కు, దానికి అనుగుణమైన క్రెడిట్ ఈయడమైంది అన్న విషయాన్ని తెలుసుకోడానికి మాత్రమే ఉపయోగపడుతుంది.

11.2 అంకణా ప్రాముఖ్యం

అంకణా సరితూగనప్పుడు జంట పద్ధు ప్రకారం వ్యవహారాలు రికార్డు చేయడం జరిగిందని 'ప్రథమ దృష్ట్యా నమ్మదగు సాక్ష్యం' మనకు లభిస్తుంది. అంకణా సరితూగ నప్పుడు తప్పులు ఉన్న విషయం మనకు తెలుస్తుంది. అంకణా సరితూగినా తప్పులు లేవని నిర్ధారించి చెప్పడానికి వీలులేదు. అంకణా అన్నిరకాల తప్పులను వెల్లడి చేయకపోయినా కొన్ని రకాల తప్పులను వెలికితీయడానికి సహాయపడుతుంది. తేలికగా ముగింపు లెక్కలు తయారు చేయడానికి అంకణా ఉపయోగపడుతుంది.

11.2 అంకణాను తయారు చేయడం

అంకణా ఒక వివేదిక మాత్రమే. అందువల్ల దానిని తయారుచేయడానికి చిట్టా పద్దులు రాయవలసిన అవసరం లేదు.

ఆవర్జా ఖాతాలు ఒక పుస్తకంలో ఉన్నా అనేక పుస్తకాలలో ఉన్నా వాటి నిల్వలు తేల్చి, ఆ నిల్వలను అంకణాలో చూపడం జరుగుతుంది. అందువల్ల అన్ని వ్యక్తిగత ఖాతాలు వాస్తవిక ఖాతాలు, నామమాత్రపు ఖాతాలు, డెబిట్ నిల్వనుకాని క్రెడిట్ నిల్వనుకాని చూపినట్లయితే ఆ నిల్వలన్నీ అంకణాలో కనిపిస్తాయి. నగదు పుస్తకానికి (దీన్ని నగదు ఖాతాగా భావించి ఆవర్జాలో భాగంగా పరిగణించడమైంది.) అదనంగా అన్ని వ్యక్తిగత, వాస్తవిక, నామమాత్రపు ఖాతాలతో సాధారణ ఆవర్జాను కాని లేదా సాధారణ ఆవర్జా, ఋణగ్రస్తుల ఆవర్జా, ఋణదాతల ఆవర్జా, సాధారణ ఆవర్జాలుగా విభజించడమైనప్పుడు వాటిని నిర్వహించడం జరుగుతుందని ఇంతకుముందే తెలుసుకొన్నాం. ఋణగ్రస్తుల ఆవర్జాలో డెబిట్ నిల్వలు చూపే ఖాతాదారులకు సంబంధించిన అన్ని ఖాతాల జాబితాను తయారుచేసి కూడడం జరుగుతుంది. ఈ జాబితాలోని మొత్తాన్ని "వివిధ ఋణగ్రస్తులు"గా వ్యవహరించండం జరుగుతుంది. అదేవిధంగా ఋణదాతల ఆవర్జాలోని సప్లయర్ల ఖాతాలలో కనిపించే క్రెడిట్ నిల్వల మొత్తాన్ని "వివిధ ఋణదాతలు"గా వ్యవహరించడం జరుగుతుంది. నగదు పుస్తకంలో ఉండే నగదు, బాంకు ఖాతాల నిల్వలు తేల్చి అంకణాలో చూపడం జరుగుతుంది. యజమాని, మూలధనం ఖాతా, సొంతవాడకాల ఖాతాల వంటి ఇతర వ్యక్తిగత ఖాతాలు, సాధారణ ఆవార్జాలో ఉండే వివిధ వాస్తవిక, నామమాత్రపు ఖాతాల నిల్వలను కూడా తేల్చి, ఆ నిల్వలను అంకణాలో చూపడం జరుగుతుంది. ఏ ఖాతా అయినా, ఏ పుస్తకంలో ఉన్నా ఏదైనా నిల్వను చూపినట్లయితే దానిని అంకణాలో చూపడమవుతుందని గ్రహించాలి. కింద చూపిన నమూనాలో అంకణాను తయారుచేయడం జరుగుతుంది.

ఖాతా పేరు	ఆ.పు. సంఖ్య	డెబిట్ నిల్వ మొత్తం	క్రెడిట్ నిల్వ మొత్తం

© BRAOU

గణక శాస్త్రం

ఖండికలు – III-IV

BRAOU

డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
1993

కోర్సు టీమ్

సంపాదకుడు	సహసంపాదకులు
ఆచార్య వి.విశ్వనాథం	ఆచార్య వి.నాగరాజ నాయుడు
రచయితలు	శ్రీ ఇ. చంద్రయ్య
ఆచార్య డి. ఓబుల్ రెడ్డి	
శ్రీ యం. సత్యనారాయణ	
శ్రీ పి.వి.ఎ.యస్. సూర్యనారాయణ	
శ్రీ పి. మల్లికార్జున రావు	
శ్రీ ఆర్.పి. త్రివేది	
శ్రీ వి.బి. శాస్త్రి	ముఖ చిత్రకారుడు
శ్రీ పి.దివాకర్ రావు	చంద్ర

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
ప్రథమ ప్రచురణ 1985
పరిష్కృత ప్రచురణ 1990

1985 డా. బి. ఆర్. అంబేద్కర్ విద్యాలయం, అన్ని హక్కులు విశ్వ విద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగాన్నయినా ఉపయోగించుకోదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠ్యభాగాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం, పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో వున్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్, (అకాడెమిక్) డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
సార్వత్రిక విశ్వ విద్యాలయం, హైదరాబాదు. (ఆం. ప్ర).

Printed at: Shikshamar Printers, Market Street, Secunderabad

BRAOU

ఈ పుస్తకం ఆంధ్రవిశ్వవిద్యాలయ ఎం.ఎ. ఎడ్యుకేషన్ రెండో సంవత్సరం 'సామాజిక శాస్త్రం' కోర్సు పాఠ్య ప్రణాళిక ప్రకారం రాయబడింది. మూడు సంవత్సరాల బి.ఎ., బి.ఎస్.సి. కోర్సులకు సామాజిక శాస్త్రంలో ఎడ్యుకేషన్ పాఠ్యపుస్తకాలు ఇంతలో వెలువడలేదని అని. ఈ కోర్సు పాఠ్య ప్రణాళికను పరిశీలించి కొన్ని కొన్ని అంశాలను మరింత ఎక్కువ లోతుగా, విపులంగా రాయడం జరిగింది. విద్యార్థులు చదువుకొని వేరొక పుస్తకం చూడవలసిన అవసరం లేకుండా ఒక పద్ధతిలో సమగ్ర ప్రణాళిక, అనుబంధాలతో ఈ పాఠ్య భాగాలను రాసినాము. ప్రతి భాగం ఉద్దేశాలతో మొదలవుతుంది, దాని తరువాత ఆ భాగంలో ఉన్న ముఖ్యాంశాలు ఇవ్వబడ్డాయి. ప్రతి భాగం చివర విద్యార్థుల ప్రగతి తెలుసుకోవడానికి ప్రశ్నలు, జవాబులు ఇవ్వడమైంది. అంతేగాక ఆ భాగం సారాంశం, విద్యార్థికి అంతగా పరిచయం లేని సాంకేతిక పదజాలాన్ని కూడా ఇవ్వడమైంది.

సామాజిక శాస్త్రం అనేటటు వంటి శాస్త్రం. ఇది వ్యాపార వ్యవహారాలను నిర్వహించడం, కొనడం, పన్నికోవడం, అమ్మడం, వస్తువులు ఎగుమతి, దిగుమతి చేయడం మొదలైన విషయాలలో వ్యవహరిస్తుంది. ఈ కోర్సులో వ్యాపారాంశాలు, నిబంధనలు, పరిభాషలు మొదలైన విషయాలు ఎక్కడా ఎలాగా సామాజిక దృక్పథంతో చూపుతూ వివరించడమైనది. ఈ కోర్సును ప్రధానంగా ఇంటర్ ఆపైన విద్యార్థి వృత్తి విద్యాకోర్సు తరువాత అటు వ్యాపార వ్యవహారాలను రాయ గలిగి, మాట్లాడగలిగి వ్యవహరించే విధంగా విద్యార్థిని తయారు చేయడానికి ఉద్దేశించడమైనది. ఇందులో చెప్పిన విషయాలను బాగా అర్థం చేసుకొన్నట్లయితే విద్యార్థి సామాజిక దృక్పథంతో అంశాలను చూడగలిగి, సామాజిక శాస్త్రాలను బాగా అభిరుచితో చదువుకోగలడు. అవసరమైతే వివరణలు ఎలాగా వాడి ఉపయోగించుకోవచ్చు.

సామాజిక శాస్త్రం లోని భావనలు, సూత్రాలు, ప్రక్రియలను విద్యార్థి అవగాహన చేసుకొన్నచో ఈ పుస్తకం/కోర్సు ముగిసిన వెంటనే విద్యా విషయాలు అర్థమవుతాయి.

BRAOU

BRAOU

విషయ సూచిక

		పేజీ సం.
ఖండం – III	**ముగింపు లెక్కలు**	
భాగం – 12 :	పెట్టుబడి, రాబడి	1
భాగం – 13 :	వర్తకపుఖాతా, ఉత్పత్తి ఖాతా	7
భాగం – 14 :	లాభ నష్టాల ఖాతా	24
భాగం – 15 :	ఆస్తి అప్పుల పట్టీ	33
భాగం – 16 :	సర్దుబాట్లు – I	44
భాగం – 17 :	సర్దుబాట్లు – II	68
భాగం – 18 :	సమగ్ర అభ్యాసాలు	81
భాగం – 19 :	దోషాలు, వాటిసవరణ	104
భాగం – 20 :	అనామతు ఖాతా – లాభంపై సవరణ ప్రభావం	119
ఖండం – IV	**ఇతర ఆకౌంటింగ్ అంశాలు**	
భాగం – 21 :	ఏర్పాట్లు, రిజర్వులు	134
భాగం – 22 :	సింకింగ్ ఫండ్‌లు	164
భాగం – 23 :	తరుగుదల	174
భాగం – 24 :	తరుగుదల ఏర్పాటుకు పద్ధతులు	182
భాగం – 25 :	కన్‌సైన్‌మెంటు ఖాతాలు – I	220
భాగం – 26 :	కన్‌సైన్‌మెంటు ఖాతాలు – II	254
భాగం – 27 :	ఉమ్మడి వ్యాపార ఖాతాలు	273

BRAOU

BRAOU

ఖండం – III ముగింపు లెక్కలు

భాగం – 12 : పెట్టుబడి, రాబడి

విషయక్రమం

12.0 ఉద్దేశాలు
12.1 పరిచయం
12.2 పెట్టుబడి, రాబడి
12.3 పెట్టుబడి ఖర్చు
12.4 రాబడి ఖర్చు
12.5 ఖర్చు, చెల్లింపు
12.6 వెలంబిత రాబడి ఖర్చులు
12.7 పెట్టుబడి వసూళ్ళు
12.8 రాబడి వసూళ్ళు
12.9 సారాంశం
12.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు
12.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు
12.12 పదకోశం.

12.0 ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశాలు :

i) పెట్టుబడి, రాబడి అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించడం

ii) లాభాన్ని కనుక్కోడంతోను, ముగింపు లెక్కలు తయారు చేయడంతోను, ఏటి ప్రాముఖ్యాన్ని గురించి తెలియచేయడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- పెట్టుబడి, రాబడి అంటే ఏమిటో వివరిస్తారు.
- పెట్టుబడి ఖర్చు, రాబడి ఖర్చుల మధ్య బేధాన్ని గుర్తిస్తారు.
- ఖర్చు, చెల్లింపుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.
- వెలంబిత రాబడి ఖర్చు అంటే ఏమిటో వివరిస్తారు.
- పెట్టుబడి వసూళ్ళు, రాబడి వసూళ్ళు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.

BRAOU

12.1 పరిచయం

గత పాఠ్య భాగంలో అకౌంటు పుస్తకాల అంకగణితపు కచ్చితత్వాన్ని నిర్ధారించడానికి అంకణాను తయారుచేస్తారని, తెలుసుకొన్నాం. దీని తరవాత తెలుసుకోవలసింది ఏమంటే, వ్యాపార కార్యకలాపాల ఫలితం (లాభం లేదా నష్టం), వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక స్థితి. అంకణా కేవలం ఆవర్జ ఖాతాల నిల్వల జాబితా, కాబట్టి లాభనష్టాలను, వ్యాపార స్థితిని తెలుసుకోడానికి ఈ సమాచారాన్ని మరికొంత విచారించవలసిన అవసరం ఉన్నది. దీనికోసం లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టి తయారు చేస్తారు. లాభనష్టాల ఖాతా (ఆదాయ నివేదిక అని కూడా అంటారు) లాభం లేదా నష్టం కనుక్కోడానికి,ఆస్థి అప్పుల పట్టి (స్థితి నివేదిక అనికూడా అంటారు) వ్యాపారం ఆర్థిక స్థితిని తెలుసుకోడానికి తయారు చేస్తారు. లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టిలను కలిసి ముగింపు లెక్కలంటారు. సామాన్యంగా, ప్రతి సంవత్సరాంతాన ముగింపు లెక్కలు తయారు చేస్తారు .

ముగింపు లెక్కల తయారీకి సంబంధించిన వివిధ అకౌంటింగ్ గణక సూత్రాలను, ఆనవాయితీలను ఇంతకు ముందే 1వ భాగంలో చర్చించాం. ఆ విషయాలను మరోసారి చదివిన తరవాత ముందుకు సాగమని మీకు సలహా ఇవ్వడమైంది.

12.2 పెట్టుబడి – రాబడి

వ్యవహారాల ప్రయోజనం ఆదే గణక (అకౌంటింగ్) సంవత్సరంలో ముగిసే ఒప్పుడు, వాటిని రాబడి స్వభావమైన వ్యవహారాలుగా వర్గీకరించడం జరుగుతుంది. రాబడి ఖర్చులను రాబడి వసూళ్లతో సరిపోల్చి చూసి వ్యాపారానికి చెందిన నికర ఫలితాన్ని నిర్ణయిస్తారు. వ్యవహారాల ప్రయోజనం, వ్యవహారం జరిగిన అకౌంటింగ్ సంవత్సరం తరవాత కూడా ఉన్నట్లయితే, వీటిని పెట్టుబడి స్వభావమున్న వ్యవహారాలుగా వర్గీకరిస్తాం. ఇట్లాంటి వ్యవహారాలు సంస్థ ఆర్థిక స్థితిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వ్యాపార కార్యకలాపాల వాస్తవిక ఫలితాలను తెలుసుకోడానికి పెట్టుబడి, రాబడి అంశాల అంతరాన్ని గుర్తించడం అవసరం.

అంకణాలో ఉన్న వివిధ అంశాలు, ముగింపు లెక్కలు తయారు చేయడానికి ప్రాతిపదికగా ఉంటాయి. రాబడి స్వభావమున్న అంశాల నన్నింటినీ (అంటే, రాబడి వసూళ్ళు, రాబడివ్యయం) లాభ నష్టాల ఖాతాకు, పెట్టుబడి స్వభామున్న అంశాల నన్నింటినీ (పెట్టుబడి వసూళ్ళు, పెట్టుబడి ఖర్చులు) ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించాలి. కాబట్టి వ్యాపారం ముగింపు లెక్కలను సరిగా తయారుచేయాలంటే పెట్టుబడి, రాబడి అంశాల వ్యత్యాసం అనుసరించక తప్పదు.

12.3 పెట్టుబడి ఖర్చు

ఒక ఖర్చు ప్రయోజనం అనేక అకౌంటింగ్ సంవత్సరాలకు విస్తరించి ఉంటే పెట్టుబడి ఖర్చు అవుతుంది. కింద ఇచ్చిన వివిధ రకాలైన ఖర్చులు ఈ కోవకు చెందినవే.

1. వ్యాపార నిర్వహణలో ఉపయోగించే స్థిరాస్తులను సంపాదించడానికయ్యే ఖర్చు. ఉదా॥ భూములు, భవనాలు, యంత్రాలు, వనిముట్లు, ఫర్నీచర్ మొ॥ వాటి ఖర్చు పెట్టుబడి ఖర్చు.

2. స్థిరాస్తి సేకరణ, అందుకోడం , స్థాపనలకు సంబంధించి చేసిన ఖర్చులు. ఉదా॥ భూమి కొన్నప్పుడయ్యే రిజిస్ట్రేషను, న్యాయానుసార ఖర్చులు, యంత్రాలపై రవాణా, వాటి స్థాపనకు చెల్లించే వేతనాలను పెట్టుబడి ఖర్చులుగా తీసుకోడం జరుగుతుంది.

3. స్థిరాస్తులను మెరుగు పరచడానికి లేదా విస్తరింప చేయడానికయ్యే ఖర్చులు, ఉత్పత్తిని పెంచి లేదా వ్యయాన్ని తగ్గించి వస్తుల లాభార్జన శక్తి పెంపొందించడానికి అయిన ఖర్చులుపెట్టుబడి వ్యయాలు.
4. గములు చెట్ల తోటలు (Plantation), వీటికి సంబంధించిన అభివృద్ధి ఖర్చులు (Development expenditure) పెట్టుబడి వ్యయాలు.

అవగాహన ప్రశ్న – 1
పెట్టుబడి ఖర్చుకు ఏవేని రెండు ఉదాహరణలిమ్ము ?

12.4 రాబడి ఖర్చు

ఒక ఖర్చు ద్వారా లభించే ప్రయోజనం అదే అకౌంటింగ్ సంవత్సరానికి మాత్రమే కలిగినప్పుడు, అట్లాంటి ఖర్చును రాబడి ఖర్చుగా పేర్కొంటాం.

1. ఒక వ్యాపార పరిపాలన, నిర్వహణలకు అయ్యే దైనందిన ఖర్చులు. ఉదా॥ జీతాలు, వేతనాలు, అద్దె, బీమా మొ॥నవి.
2. స్థిరాస్తులను సామర్థ్యంగా పనిచేసే స్థితిలో కొనసాగించడానికయ్యే ఖర్చులు. ఉదా॥ యంత్రాలు, భవనాల మరమత్తులు, భర్తీలు (Repairs and renewals) ఇట్లాంటి వ్యయం ప్రస్తుత ఆర్జన శక్తిని కొనసాగించడాని కుపయోగిస్తుంది కాని పెంచదు.
3. మళ్ళీ అమ్మకం కోసం కొన్న సరుకు, ఉత్పత్తి ప్రక్రియలో వాడే ముడిసరుకు ఆ సంవత్సరంలో వాస్తవంగా అమ్మకమయిన లేదా వాడుక చేసిన మేరకు రాబడి ఖర్చులుగా పరిగణించడం జరుగుతుంది.
4. స్థిరాస్తుల తరుగుదల (విలువలో క్షీణత), వ్యాపారం కోసం తీసుకొన్న ఋణాలపై వడ్డీరాబడి ఖర్చులు

అవగాహన ప్రశ్న – 2
రాబడి ఖర్చుకు ఏవేని మూడు ఉదాహరణలిమ్ము

12.5 ఖర్చు, చెల్లింపు

ఖర్చుకు, చెల్లింపుకు మధ్య ఉన్న వ్యత్యాసం గమనించాలి. ఖర్చు అంటే చెల్లించిన చెల్లించకపోయినా జరిగిన మొత్తం వ్యయానికి చెందింది. చెల్లింపు కర్థం వాస్తవంగా చెల్లించిన మొత్తం ఉదా॥ Z & Co. వారినుంచి రూ 30,000ల ఫర్నీచరు కొన్నందుకు రూ. 15,000ల నగదు ఇచ్చి మిగతా మొత్తం తరవాత చెల్లించడానికి వాగ్దానం చేశామనుకోండి. అప్పుడు రూ. 30,000 ఖర్చు అవీ, రూ. 15,000 లు చెల్లింపు అనీ తెలుసుకోవాలి.

B R A O U

12.6 విలంబిత రాబడి ఖర్చులు

అప్పుడప్పుడు ఒక ఆర్థిక సంవత్సరంలో జరిగే భారీ రాబడి వ్యయం, ఆ సంవత్సరం తరవాత కూడా ప్రయోజనాన్నిస్తుంది. అట్లాంటి దాన్ని విలంబిత రాబడి ఖర్చు అంటాం. ఉదా॥ ఒక కొత్త వస్తువును మార్కెట్‌లో ప్రవేశ పెట్టినప్పుడు చేసే భారీ ప్రకటన ఖర్చులు, వ్యాపార స్థలాన్ని మార్చినప్పుడు చేసే ఖర్చులు మొ॥నవి. అట్లాంటి సందర్భంలో ఆ వ్యయం ప్రయోజనం ఎన్ని సంవత్సరాలకు విస్తరించే అవకాశముంటే, ఆ సంవత్సరాలన్నిటిపై మొత్తం ఖర్చును సముచిత రీతిలో పంచడం వాడుకగా ఏర్పడింది.

అవగాహన ప్రశ్న – 3

విలంబిత రాబడి ఖర్చు అనగా మీకు ఏమి అర్థమైంది.

12.7 పెట్టుబడి వసూళ్ళు

స్థిరాస్తులను అమ్మగా వచ్చిన మొత్తం, వ్యాపారస్తుడు మూలధనంగా పెట్టుబడి పెట్టునట్టివంటి మొత్తం, లేదా అప్పుగా స్వీకరించిన మొత్తాలు పెట్టుబడి వసూళ్ళవుతాయి. ఈ వసూళ్ళు తరచు జరిగేవికావు. సాధారణంగా ఈ వసూళ్ళను తిరిగి చెల్లించాలి.

12.8 రాబడి వసూళ్ళు

సరుకు లేదా సేవల అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాలు వ్యాపార కార్యకలాపాల నుంచి వచ్చిన మొత్తాలు రాబడి వసూళ్ళవుతాయి. ఇవి తరచుగా జరగటమేకాక తిరిగి చెల్లించనవసరం లేనివి.

ఉదాహరణ

కింద ఇచ్చిన ఖర్చు అంశాలు పెట్టుబడా, రాబడా తెలిపి కారణాలు ఇవ్వండి.

1. కొన్న సరుకుపై చెల్లించిన రవాణా రూ. 2,500 లు.
2. మూతన భవనంకోసం పాత భవనం కూలగొట్టడానికయిన ఖర్చు రూ. 2,000లు.
3. కొన్న పాత యంత్రానికి మరమ్మతులు రూ.3,000 లు
4. సరుకు సప్లయికి సంబంధించిన ఒప్పందానికి భంగం వాటిల్లిన కారణంగా ఏర్పడిన వ్యాజ్యానికయిన న్యాయసంబంధం (Legal) ఖర్చులు రూ. 1,500
5. రైల్వే సిక్కింలైను (Railway Siding) నిర్మాణానికి పెట్టిన ఖర్చు రూ. 50,000 లు.

జవాబు

1. మళ్ళీ అమ్మకంకోసం కొన్న సరుకుపై చెల్లించిన రవాణా అయినందువల్ల, రూ. 2,500 లు రాబడి ఖర్చు.
2. మూతన భవన నిర్మాణార్థం పాత భవనాన్ని కూలగొట్టడానికయిన రూ. 2,000లను కొత్త భవన నిర్మాణపు ఖర్చుగా పరిగణించాలి. ఈ ఖర్చును మూలధనీకరణ చేయాలి. అంటే పెట్టుబడి ఖర్చుగా

BRAOU

తీసుకోవాలి

3. పాత యంత్రానికి అయిన మరమ్మతు ఖర్చులు, రూ I 3,000లను పెట్టుబడి ఖర్చుగా పరిగణించాలి. ఎందుకంటే ఈ ఖర్చు యంత్రాన్ని పనిచేసే స్థితికి తేవడానికి అయింది.
4. సాధారణ వ్యాపార కార్యక్రమంలో జరిగిన ఖర్చు అయినందువల్ల, ఒప్పంద భంగానికి సంబంధించిన వాజ్యానికయిన న్యాయసంబంధం ఖర్చులు రూ I 1,500లు రాబడి ఖర్చు.
5. ఒక స్థిరాస్తిని పేకరించడానికి పెట్టిన ఖర్చు అయినందువల్ల రూ.I 50,000లు పెట్టుబడి ఖర్చు.

12.9 సారాంశం

వర్తకపు, లాభనష్టాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని కలిపి సమిష్టిగా ముగింపులెక్కలంటారు. వ్యాపార కార్యకలాపాల ఫలితాన్ని, వ్యాపారపు ఆర్థిక స్థితిని తెలుసుకోవేందుకుగాను వీటిని తయారు చేస్తారు.

రాబడి అంశాలన్నింటిని లాభనష్టాల ఖాతాలోను, పెట్టుబడి స్వభావమున్న అంశాలన్నింటిని ఆస్తి అప్పుల పట్టీలోను చూపుతారు. దీర్ఘకాలం ప్రయోజనాన్ని ఇచ్చే వ్యయాన్ని పెట్టుబడి వ్యయం అంటారు. ఖర్చువల్ల వచ్చే ప్రయోజనం అది పెట్టిన గణక సంవత్సరానికే పరిమితమైతే దాన్ని రాబడి ఖర్చు అంటారు.

రాబడి స్వభావం ఉన్న వ్యయం వల్ల ఒనగూడే ప్రయోజనం అది పెట్టిన సంవత్సరానికే కాక తరువాత సంవత్సరాలకు కూడా విస్తరించే అవకాశముంటే దాన్ని విలంబిత రాబడివ్యయమంటారు.

పునరావృత్తమయ్యే స్వభావంఉన్న వస్తువును రాబడి వస్తువుగాను, పునరావృత్తం కాని వస్తువు పెట్టుబడి వస్తువుగాను భావిస్తారు.

12.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. i) వ్యాపార నిర్వహణకు ఉపయోగించే స్థిరాస్తులను సంపాదించుటకయ్యే ఖర్చు. ఉదా I భూమి, భవనాలు, యంత్రాలు, వస్తువులు, ఫర్నీచర్, ట్రేడ్‌మార్క్‌లు, మొదలగునవి.

   ii) స్థిరాస్తులను మెరుగు పరచుటకు లేదా విస్తరింపచేయుటకయ్యే ఖర్చు ఉదా I పాత యంత్రాలను మెరుగుపరచుటకయ్యే ఖర్చు.
2. i ఒక వ్యాపార పరిపాలనా, నిర్వహణకు అయ్యే దైనందిన ఖర్చులు ఉదా I జీతాలు, వేతనాలు.
   ii) తిరిగి అమ్మకానికై కొన్న వస్తువులు, iii) స్థిరాస్తుల తరుగుదల మొదలగునవి.
3. అప్పుడప్పుడు ఒక ఆర్థిక సంవత్సరంలో జరిగే భారీ రాబడి వ్యయం, ఆ సంవత్సరం తరవాత కూడా ప్రయోజనాన్నిస్తుంది. అట్లాంటి దాన్ని విలంబిత రాబడి ఖర్చు అంటాం. ఉదా I భారీ ప్రకటన ఖర్చులు, ప్రాథమిక ఖర్చులు మొదలగునవి.

12.11 మాదిరి పరీక్ష ప్రశ్నలు

A చిన్న ప్రశ్నలు

1. ముగింపు లెక్కలు అంటే ఏమిటి ?
2. ముగింపు లెక్కల తయారు చేయడంలో ఉన్న ఉద్దేశమేమిటి?
3. విలంబిత (deferred) రాబడి ఖర్చు అంటే ఏమిటి ?
4 పెట్టుబడి వస్తువులకు రాబడి వస్తువులకు గల భేదాన్ని వివరించండి?

BRAOU

B వ్యాసరూప ప్రశ్నలు

5. కింది వాటిని గురించి వివరంగా రాయండి

   a) పెట్టుబడిఖర్చు, రాబడి ఖర్చు

   b) పెట్టుబడి వసూళ్ళు, రాబడి వసూళ్ళు

   c) విలంబిత రాబడి ఖర్చు

అభ్యాసాలు

1. కింది వాటిలో ఏ అంశాలను పెట్టుబడి ఖర్చుగా, ఏ అంశాలను రాబడి ఖర్చుగా రాస్తారో తెలపండి.

   a కొత్త యంత్రాన్ని స్థాపించడానికి పనివారికి చెల్లించిన వేతనాలు రూ. 1,000/-

   b సరుకు సప్లయి చేయడంలో భంగం కలిగినందువల్ల చెల్లించిన నష్ట పరిహారం రూ. 2,000/-

   c భూమి కొనుగోలులో చెల్లించిన కోర్టు ఖర్చులు రూ. 1,000/-

   d ప్లాంటు యంత్రాలను, విడదీసి, తొలగించి, తిరిగి స్థాపించడానికి చెల్లించిన ఖర్చులు రూ. 4,200/

   e అరిగిపోయిన యంత్రానికి బదులుగా మరొక దానికి అయిన ఖర్చు రూ. 800/-

జవాబు

(b),(e) అంశాలు రాబడి ఖర్చులు (d) అంశం విలంబితరాబడిఖర్చు (a),(c) అంశాలు పెట్టుబడి ఖర్చులు.

12.12 పదకోశం

1. పెట్టుబడి వ్యయం : దీర్ఘకాలం ప్రయోజనాన్ని ఇచ్చే వ్యయం

2. పెట్టుబడి వసూళ్ళు : తరుచు రానివి, సాధారణంగా, తిరిగి చెల్లించవలసిన వసూళ్ళు

3. విలంబిత రాబడి వ్యయం : రాబడి స్వభావం ఉన్న వ్యయమైనప్పటికీ, ఆ వ్యయం ప్రయోజనం తరవాత సంవత్సరాలకు కూడా విస్తరించే అవకాశం ఉంటే దాన్ని విలంబిత రాబడి వ్యయం అంటారు.

4. ముగింపు లెక్కలు : వ్యాపార కార్యకలాపాల ఫలితాన్ని, వ్యాపారపు ఆర్థిక స్థితిని తెలుసుకొనేందుకు ముగింపు లెక్కలను తయారు చేస్తారు. లాభ నష్టాలఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని సమిష్టిగా ముగింపు లెక్కలు అంటారు.

5. రాబడి వ్యయం : ఖర్చు పెట్టిన గణక సంవత్సరంలోనే ఆ ఖర్చు ప్రయోజనం అయిపోతే దాన్ని రాబడి వ్యయం అంటారు.

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.
అనువాదం : శ్రీ పి. దివాకరరావు.

BRAOU

భాగం – 13 : వర్తకపు ఖాతా , ఉత్పత్తి ఖాతా

విషయ క్రమం

13.0 ఉద్దేశాలు
13.1 పరిచయం
13.2 వర్తకపు ఖాతా
13.3 అమ్మిన సరుకుల వ్యయం
13.4 వర్తకపు సంస్థ వర్తకపు ఖాతా నమూనా
13.5 వర్తకపు ఖాతాలో ఉండే వివిధ అంశాల వివరణ
13.5.1 ప్రారంభసరుకు
13.5.2 కొనుగోళ్ళు
13.5.3 ప్రత్యక్ష ఖర్చులు
13.5.4 అమ్మకాలు
13.5.5 ముగింపు సరుకు
13.5.6 సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు
13.5.7 స్థూల లాభం / స్థూల నష్టం.
13.6 వర్తకపు ఖాతా ప్రత్యామ్నాయ నమూనా
13.7 ఉత్పత్తి ఖాతా
13.8 ఉత్పత్తి ఖాతా నమూనా
13.9 ఉత్పత్తి సంస్థకు చెందిన వర్తకపు ఖాతా నమూనా
13.10 వర్తకపు ఖాతా ముగింపు పద్ధులు
13.11 వర్తకపు ఖాతా లాభాలు
13.12 సారాంశం
13.13 అవగాహన ప్రశ్నలకు జవాబులు
13.14 మాదిరి పరీక్షా ప్రశ్నలు
13.15 పదకోశం.

BRAOU

13.0 ఉద్దేశాలు

మీరు, ఈభాగంలో వర్తకపు ఖాతా, వర్తకపు ఖాతాను తయారు చేయడానికి అవసరమైన ముగింపు పద్ధులను గురించి తెలుసుకొంటారు.

ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన ఉదాహరణలను ఆకళింపు చేసుకొన్న తరవాత మీరు :

- వర్తకపు ఖాతాను తయారు చేస్తారు
- ఉత్పత్తి ఖాతాను తయారు చేస్తారు.
- వర్తకపు ఖాతాకు, ఉత్పత్తి ఖాతాకు గల భేదాన్ని గుర్తిస్తారు.

13.1 పరిచయం

ఆంకణా ద్వారా అకౌంటు పుస్తకాల అంకగణితపు ఖచ్చితత్వాన్ని నిర్ధారించిన తరవాత వ్యాపారస్థుడు, i) వ్యాపారం లాభదాయకంగా ఉందా లేదా ii) వ్యాపార ఆర్థిక స్థితి ఏవిధంగా ఉంది అని తెలుసుకోవలసి ఉంటుంది. లాభం లేదా నష్టాన్ని తెలుసుకోడానికి లాభనష్టాలఖాతా తయారు చేయాలి. ఆ ఖాతాను రెండు విభాగాలుగా విభజించడమైంది. 1. వర్తకపు ఖాతా 2. లాభనష్టాల ఖాతా
ఈ పాఠ్య భాగంలో మీరు వర్తకపు ఖాతా గురించి, తెలుసుకొంటారు.

13.2 వర్తకపు ఖాతా

మనం గత పాఠ్యభాగంలో వ్యాపార కార్య కలాపాల ఫలితాన్ని తెలుసుకోడానికి (లాభం లేదా నష్టం) లాభనష్టాల ఖాతా తయారు చేయాలని నేర్చుకుని ఉన్నాం. సాధారణంగా లాభ నష్టాల ఖాతా సంవత్సరాంతాన తయారు చేస్తారు. రాబడి అంశాల నన్నిటినీ, అంటే ఖర్చులు, ఆదాయాలు, లాభనష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది. దీన్ని రెండు విభాగాలుగా విభజించడమైంది.

1. వర్తకపు ఖాతా
2. లాభనష్టాల ఖాతా

వ్యాపార కార్యకలాపాల స్థూల ఫలితాన్ని (అంటే స్థూల లాభం లేదా స్థూలనష్టం) తెలిపేది వర్తకపు ఖాతా. ఒక వర్తక సంస్థలో (సరుకుకొని అమ్మకం చేసే సంస్థ) సరుకు అమ్మకాలను, అమ్మిన సరుకు వ్యయంతో పోల్చి స్థూల లాభం లేదా స్థూల నష్టం కనుక్కొంటారు. అమ్మకాలమొత్తం, అమ్మిన సరుకు వ్యయం కంటే ఎక్కువ ఉన్నప్పుడు ఆ వ్యత్యాసం స్థూల లాభాన్ని సూచిస్తుంది. ఒకవేళ సరుకువ్యయమే మొత్తం అమ్మకాల కంటే అధికంగా ఉంటే, ఆ వ్యత్యాసం స్థూల నష్టం.

ఉత్పత్తి సంస్థ విషయంలో (ముడిపదార్థాలు కొని తయారయిన సరుకుగా మార్చి అమ్మకం చేసే సంస్థ) స్థూల లాభం కనుక్కోడానికి మొత్తం అమ్మకాలను ఆ సరుకు ఉత్పత్తి చేయడానికయ్యే వ్యయంతో పోల్చటం జరుగుతుంది. సరుకు ఉత్పత్తికి అయ్యే వ్యయం కంటే అమ్మకాలు అధికంగా ఉంటే, ఆ వ్యత్యాసాన్ని స్థూల లాభం అంటారు. అట్లాకాక ఉత్పత్తి వ్యయమే అమ్మకాల కంటే ఎక్కువగా ఉంటే ఆ వ్యత్యాసం స్థూల నష్టాన్ని తెలియజేస్తుంది.

అమ్మిన సరుకు వ్యయాన్ని ఎట్లా లెక్కించాలో మనమిప్పుడు తెలుసుకొందాం.

13.3 అమ్మిన సరుకు వ్యయం

స్థూల లాభం లేదా స్థూల నష్టం కనుక్కోడానికి, దృష్టిలోకి తీసుకోవలసింది అమ్మిన సరుకు వ్యయం (అమ్మకాల వ్యయం కూడా అంటారు) కాని కొన్న సరుకు వ్యయం (కొనుగోళ్ళ వ్యయం అనికూడా అంటారు.) కాదని జ్ఞాపకముంచుకోవాలి. కొన్న సరుకు వ్యయంలో సరకుకోసం చెల్లించిన ధరే కాక కొనుగోలుకి సంబంధించిన ఇతర ఖర్చులు కూడా కలిసి ఉంటాయి. ఇట్లాంటి ఖర్చులను ప్రత్యక్ష ఖర్చులంటారు. రవాణా (carriage) నము దు (రైలు లేక రోడ్లు) రవాణా (freight) ఆక్ట్రాయ్ సుంకం, క్లియరింగ్ ఖర్చులు మొ॥నవి. మొత్తం సరుకంతా అమ్మకమై

BRAOU

సాయివుడు సంవత్సరాంతాన సరుకు విల్వ ఏమీ ఉండదు. అప్పుడు కొన్న సరుకు వ్యయం, అమ్మిన సరుకు వ్యయం, ఒకటే అవుతాయి. సంవత్సరాంతాన కొంత సరుకు మిగిలిపోతే (ముగింపు సరుకు అంటారు) దాని విలువను కొన్న సరుకు వ్యయంనుంచి తగ్గించి, అమ్మిన సరుకు వ్యయం కనుక్కోవాలి. సాధారణంగా ముగింపు సరుకును కొన్న ధరకు లేదా మార్కెట్ ధరకు, ఏది తక్కువయితే దానికి, విలువ కడతారు. ఒక సంవత్సరం ముగింపు సరుకు మరునటి సంవత్సరానికి ప్రారంభ సరుకు అవుతుంది. అమ్మిన సరుకు వ్యయాన్ని కనుక్కోడానికి ముగింపు సరుకు విలువను సర్దుబాటు చేసే ముందు, కొన్న సరుకు వ్యయానికి ప్రారంభ సరుకు విలువను కలపాలి.

ఉదాహరణ 1

కింద ఇచ్చిన వివరాలనుంచి అమ్మిన సరుకు వ్యయాన్ని కనుక్కోండి.

	రూ
ప్రారంభసరుకు	30,000
కొనుగోళ్ళు	2,00,000
ప్రత్యక్ష ఖర్చులు	15,000
ముగింపు సరుకు	**35,000**

జవాబు

		రూ.
	ప్రారంభ సరుకు	30,000
	కూ॥కొనుగోళ్ళు	2,00,000
	ప్రత్యక్ష ఖర్చులు	15,000
		2,45,000
తీ॥	ముగింపు సరుకు	35,000
	అమ్మిన సరుకు వ్యయం	2,10,000

అవగాహన ప్రశ్నలు – 1

i) కింద ఇచ్చిన వివరాలనుంచి అమ్మిన సరుకుల వ్యయాన్ని కనుక్కోండి.

కొనుగోళ్ళు ---	21,500
ప్రారంభ సరుకు ---	10,800
ముగింపు సరుకు ---	8,300
అమ్మకాలు ---	9,900

ii) కింది ఇచ్చిన వివరాలనుంచి అమ్మిన సరుకుల వ్యయాన్ని కనుక్కోండి.

ప్రారంభ సరుకు ---	10,800
కొనుగోళ్ళు ---	21,500
పరోక్ష ఖర్చులు ---	6,900
ప్రత్యక్ష ఖర్చులు ---	7,700
ముగింపు సరుకు ---	10,000

BRAOU

iii) కింది వివరాలనుంచి కొనుగోళ్ళను కనుక్కోండి.

అమ్మిన సరుకుల వ్యయం ---90,500

ప్రారంభ సరుకు --- 6,000

ముగింపు సరుకు --- 8,500

13.4 వర్తక సంస్థ వర్తకపు ఖాతా నమూనా

ఒక వర్తక సంస్థకు సాధారణంగా వర్తించే కర్తకపు ఖాతా నమూనా ఈ విధంగా ఉంటుంది.

.....న అంతమయ్యే కాలానికి .....

(తేదీ వగైరా) (వ్యాపారస్తుని పేరు)

..... వర్తకపు ఖాతా

(యజమాని లేదా సంస్థ పేరు)

Dr. Cr.

వివరాలు	మొత్తం రూ.	మొత్తం రూ.	వివరాలు	మొత్తం రూ.	మొత్తం రూ.
To ప్రారంభ సరుకు		.....	By అమ్మకాలు	.....	
కొనుగోళ్లు	.....		తీ॥ వాపసులు	.....	.....
తీ॥ వాపసులు	.....	.....	By ముగింపు సరుకు		.....
To ప్రత్యక్ష ఖర్చులు		.....	By స్థూల నష్టం (ఏదైనా ఉంటే)		.....
To స్థూల లాభం		.....			
		-----			-----
		.....			.....

సూచన : వర్తకపు ఖాతాకు ఇరువైపుల ఉన్న రెండు మొత్తాల వరుసలను క్రమంగా లోపలి వరస, వెలుపలి వరస అంటారు. లోపలి వరస ఏవైనా మొత్తాలను కూడటానికి లేదా తీసివేయడానికి ఉపయోగిస్తారు. వెలుపలి వరస అంతిమ విలువలను చూపడానికి ఉపయోగిస్తారు.

13.5 వర్తకపు ఖాతాలో ఉండే వివిధ అంశాల వివరణ

వర్తక పు ఖాతాలో వచ్చే వివిధ అంశాలను గురించి తెలుసుకొందాం.

BRAOU

13.5.1. ప్రారంభ సరుకు : ఇది గత సంవత్సరాంతపు అమ్మకం కాక మిగిలి ప్రస్తుత సంవత్సరానికి తెచ్చిన సరుకు విల్వ. ప్రారంభ సరుకును సాధారణంగా అంకణాలో ఇవ్వడం జరుగుతుంది.

13.5.2 కొనుగోళ్ళు : ఈ అంశం మళ్ళీ అమ్మకం కోసం కొన్న సరుకును తెలియజేస్తుంది. నగదు అరువు కొనుగోళ్ళ రెండింటినీ, కొనుగోలు వాపసులేవైనా ఉన్నట్లయితే మినహా యించి, వర్తకపు ఖాతాకు డెబిట్ చేయడం జరుగుతుంది.

యజమాని సొంతవాడకంకోసం తీసుకొన్న సరుకు పిల్చిందికి కొన్న ధరపై ఇచ్చినటువంటి సరుకు, మచ్చుకి ఉచితంగా ఇచ్చిన సరుకు (Samples) అమ్మకాలుగా తీసుకో రాదు. వీటిని కొనుగోలు ఖాతాకు క్రెడిట్ చేయాలి.

కొన్ని సమయాల్లో సంవత్సరాంతానికి ముందర వచ్చిన సరుకును ముగింపు సరుకు నిల్వలో తీసుకొన్నా, దానికి సంబంధించిన కొనుగోలు ఇన్వాయిస్ వచ్చి ఉండదు. అటు వంటప్పుడు కొనుగోలు ఖాతాను డెబిట్ చేసి సప్లయరు ఖాతాను క్రెడిట్ చేస్తూ వద్దు రాయాలి. సప్లయర్ ఖాతా (క్రెడిట్) నిల్వ అస్తి అప్పుల పట్టీలో అప్పుగా చూపడం జరుగుతుంది.

కొన్ని సందర్భాలలో కొనుగోలు ఇన్వాయిస్ సంవత్సరాంతానికి ముందుగా వచ్చి సరుకు మాత్రం రాదు. ఈ విధంగా రవాణాలో ఉండిపోయిన సరుకును 'రవాణాలో ఉన్న సరుకు' అంటారు. 'రవాణాలో ఉన్న సరుకు' ఖాతా డెబిట్ చేసి సప్లయరు ఖాతా క్రెడిట్ చేయాలి. ఈ సరుకును కొనుగోళ్ళలో చేర్చరాదు. 'రవాణాలో ఉన్న సరుకు' ఖాతాను ఆస్తిగా సప్లయరు ఖాతాను అప్పుగా ఆస్తి అప్పుల పట్టీలో చూపుతారు.

13.5.3 ప్రత్యక్ష ఖర్చులు : సరుకును అమ్మకానికి వీలయినటువంటి స్థితికి తేవడానికి వినియోగించిన ఖర్చులను ప్రత్యక్ష ఖర్చులంటారు. వీటిని కొన్న సరుకు ధరలో భాగంగా పరిగణిస్తాం. ఉదా॥ కొనుగోలు రవాణా, సముద్ర బీమా, లోపలికి రవాణా, దిగుమతి సుంకం, ఆక్ట్రాయ్ సుంకం, క్లియరింగ్ కర్చులు మొ॥ నవి. వీటిలో ఏవైనా ఖర్చులకు చెల్లింపు జరగకపోతే తగిన సర్దుబాటు వద్దుల ద్వారా పుస్తకాలలోకి తేవాలి. ఈ విషయాన్ని 16వ భాగంలో వివరంగా చర్చిద్దాం.

13.5.4 అమ్మకాలు : ఈ అంశం, మళ్ళీ అమ్మకంకోసం కొన్న సరుకు నగదు, అరువు అమ్మకాలకు చెందింది. అమ్మకపు వాపసులేవైనా ఉంటే తగ్గించి అమ్మకాలను వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపు చూపుతాం. కొన్ని సమయాల్లో సరుకును ఖాతాదారులకు 'అమ్మకం లేదా వాపసు' పద్ధతిపై (లేదా అంగీకారం ప్రాతిపదికపై) పంపడం జరుగుతుంది. ఖాతాదారులు ఈసరుకును తమ ఇష్టప్రకారం ఉంచుకోవడంగాని, ఒక నిర్ణీత కాల వ్యవధి లోపల వాపస్ చేయడం గాని చేయవచ్చు. ఈ కాల వ్యవధి ముగిసే పూర్వం ఇట్లాంటి సరుకును అమ్మకాలుగా పరిగణించరాదు. అయితే, ఈ సరుకును కొన్న ధరకు ముగింపు సరుకులో చేర్చాలి. ఏదేని కారణం వల్ల, అమ్మకాలుగా తీసుకోవటంజరిగితే ఎదురుపద్దు (Reverse Entry) రాసి రద్దు చేయాలి.

13.5.5 ముగింపుసరుకు : సంవత్సరాంతపు అమ్మకం కాక మిగిలిన సరుకు ముగింపుసరుకు. యథార్థంగా అమ్మకమయినటువంటి సరుకు వ్యయాన్ని నిర్ణయించడానికి ముగింపు సరుకును పరిగణనలోకి తీసుకోవాలి. అమ్మకం కాక మిగిలిన ప్రతీవస్తువు భౌతికంగా విరూపించి, అమ్మకంకాని మొత్తం వస్తువుల జాబితా తయారు చేయడం జరుగుతుంది. (ఈ పనిని స్టాకు తీసుకోడం లేదా ఇన్వెంటరీ తీసుకోడం అంటారు); తరవాత వీటిని కొన్న ధర లేదా మార్కెట్టు ధర, ఏది తక్కువైతే దానికి లెక్కకడతారు. ముగింపు సరుకును పుస్తకాలలో తేడానికి కింది పద్ధు రాయాలి.

ముగింపు సరుకు ఖాతా Dr.

To వర్తకపు ఖాతా

(ముగింపు సరుకు విలువను పుస్తకాలలోకి తెచ్చినందుకు)

BRAOU

ముగింపు వరకు అంకణాలో ఉండదు. ఎందువల్లనంటే, ఇది ఏ ఖాతా నిల్వకాదు. సై పద్ధుద్వారా పుస్తకాలలోకి తేవటం జరుగుతుంది.

13.5.6 **వర్దబాటు చేసిన కొనుగోళ్ళు:** ఒక్కొక్కప్పుడు కొనుగోళ్ళను ప్రారంభ ,ముగింపు వరకులకు వర్దబాటు చేయడం జరుగుతుంది. అట్లాంటప్పుడు ప్రారంభ వరకును వర్తకపు ఖాతా బదులు కొనుగోలు ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది. దీనికి రాయవలసిన పద్ధ :

కొనుగోలు ఖాతా ..... Dr.
To ప్రారంభ వరకు ఖాతా

సై పద్ధువల్ల ప్రారంభ వరకు ఖాతా ముగిసి కొనుగోలు ఖాతా ఆ మేరకు పెరుగుతుంది. ముగింపు వరకును పుస్తకాలలో తెమ్మ రాసిన పద్ధ ఈ విధంగా మార్పు చెందుతుంది.

ముగింపు వరకు ఖాతా Dr.
To కొనుగోలు ఖాతా

సై పద్ధువల్ల కొనుగోళ్ళ ముగింపువరకు విలువమేరకు తగ్గిపోయి, ముగింపు వరకు పుస్తకాలలోకి వస్తుంది. కొనుగోలు ఖాతా లో ఇప్పుడున్నటువంటి నిల్వ 'వర్దబాటు చేసిన' కొనుగోళ్ళను సూచిస్తుంది. ఈ కారణంగా సై పద్ధతి నవలంబించినప్పుడు వర్దబాటు చేసిన కొనుగోళ్ళు ముగింపు వరకుకూడా అంకణాలో వస్తాయి. (అంకణాలో ప్రారంభ వరకు ఉండదు. ఎందువల్లనంటే ఆ ఖాతా ముగిసిపోయింది.) వర్దబాటు చేసిన కొనుగోలు ఖాతా వర్తకపు ఖాతాలో డెబిట్ సైపు, ముగింపు వరకు ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగాను చూపడం జరుగుతుంది. కొనుగోలు ఖాతాతో వర్దబాటు చేసినందువల్ల ముగింపు వరకును మళ్ళీ వర్తకపు ఖాతాలో చూపము.

13.5.7 **స్థూలలాభం/స్థూలనష్టం :** ఇది వర్తకపు ఖాతాలోని ఇరుసైపుల ఉన్న వ్యత్యాసం. క్రెడిట్ వెరశి డెబిట్ వెరొకంటె ఎక్కువగా ఉన్నప్పుడు స్థూల లాభాన్ని సూచిస్తుంది, ఒకవేళ డెబిట్ వెరశి క్రెడిట్ వెరశి కంటె అధికమైతే ఆ వ్యత్యాసం స్థూలనష్టాన్ని తెలుపుతుంది. ఇట్లాంటి లాభాన్ని (లేదా నష్టాన్ని) స్థూలలాభం (లేదా స్థూల నష్టం) అనడానికి కారణమేమంటే, నికరలాభాన్ని కనుక్కోడానికి మరికొన్ని ఖర్చులను (కార్యాలయ ఖర్చులు, అమ్మకపు ఖర్చులు మొదలైనవి) తీసివేయవలసి ఉంటుంది. దీన్ని రెండో భాగానికి అంటే లాభనష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది.

13.5 వర్తకపు ఖాతా ప్రత్యామ్నాయ నమూనా

వర్తకపు ఖాతాను కింది విధంగా కూడా తయారు చేయవచ్చు.

.....న అంతమయ్యే కాలానికి .....యొక్క

Dr. వర్తకపు ఖాతా Cr.

వివరాలు	మొత్తం రూ.	మొత్తం రూ.	వివరాలు	మొత్తం రూ.	మొత్తం రూ.
To అమ్మిన వరకు వ్యయం :		.....	By అమ్మకాలు (నికర)		.....
ప్రారంభ వరకు	.....		" స్థూల నష్టం (ఉంటే)		.....
కూ॥ కొనుగోళ్ళు (నికర)	.....				
ప్రత్యక్ష ఖర్చులు	.....				

	.....				
తీ॥ ముగింపు వరకు	.....				
	-----	.....			
To స్థూల లాభం		.....			
		-----			-----
		.....			.....
		=====			=====

ఈ విధంగా :

	ఆ కాలంలోని కొనుగోళ్ళు	.....
కూ:	ప్రారంభ వరుకు	.....

		.....
తీ:	ముగింపు వరుకు	.....

	వర్తకాలు చేసిన కొనుగోళ్ళు	.....

ఉదాహరణ – 2

కింది విల్వంను డిసెంబరు 31, 1989వ గణేష్ పుస్తకాల నుంచి గ్రహించడమైంది :

	రూ.
వరుకు జనవరి 1, 1989	30,000
కొనుగోళ్ళు	2,00,000
అమ్మకాలు	3,25,000
కొనుగోలు వాపసులు	5,000
అమ్మకాల వాపసులు	7,000
లోవికి రవాణా	12,000
మంకం, క్లియరింగ్ ఖర్చులు	3,000

అదనంగా వివరాలు ఇవ్వడమైంది :

(a) డిసెంబరు 31, 1989వ వరుకు 25,000

(b) ఇంతవరకు ఇన్వాయిను అందని కారణంగా రికార్డు చేయని వరుకును ముగింపు విల్వలో చేర్చ డమైంది. 7,000

(c) 'అమ్మకం లేదా వాపసు' పద్ధతిపై పంపిన రూ. 8,000ల విలువగల వరుకు అమ్మకాలలో చేరి ఉన్నది శాతాదారులు వరుకు వాపసు చేసే పక్షం గడువు ఇంకా తీరిపోలేదు. అమ్మకాలపై 25% లాభానికి ఈ వరుకును ఇన్వాయిస్ చేయడమైంది.

డిసెంబరు 31, 1989 వ అంతమయ్యే సంవికి వర్తకపు శాతా తయారు చేయండి.

జవాబు

1. ఇన్వాయిస్ రావందువల్ల రూ. 7,000ల వరుకును పుస్తకాలలో రాయలేదు అందువల్ల దీన్ని కొనుగోళ్ళలో తీసుకోవాలి.

2. అమ్మకం లేదా వాపసు పద్ధతిపై పంపిన రూ. 8,000 విలువగల వరుకు అమ్మకాలుగా తీసుకోవడం జరిగింది. శాతాదారు ఈ వరుకును వాపసు చేయవచ్చు. కాబట్టి అమ్మకాలుగా తీసుకోవడం వరికాదు. అమ్మకాలనుంచి రూ. 8,000 లను తగ్గించాలి. అంతేగాక రూ. 6000 విలువకు దీన్ని ముగింపు వరుకులో తీసుకోవాలి. (రూ 8,000–25% లాభం)

BRAOU

డిసెంబరు 31, 1989న అంతమయ్యే సంవిధి గణేష్

వర్తకపు ఖాతా

	రూ.	రూ.		రూ.	రూ.
To ప్రారంభ సరుకు		30,000	By అమ్మకాలు	3,25,000	
			తీ॥ వాపసులు	7,000	
" కొనుగోళ్ళు	2,00,000				
				3,18,000	
తీ॥ వాపసులు	5,000				
	1,95,000		తీ॥ అమ్మకం లేదా		
కూ॥ రికార్డు చేయనివి	7,000	2,02,000	వాపసుపై పంపిన సరుకు	8,000	3,10,000
To లోనికి రవాణా		12,000	By ముగింపు సరుకు	25,000	
To సుంకం క్లియరింగ్ ఛార్జీలు		3,000	కూ॥ ఖాతాదారుల వద్ద ఉన్న సరుకు	6,000	31,000
To స్థూల లాభం– (లా. న. ఖాతాకు మళ్లింపు)		94,000			
		3,41,000			3,41,000

13.7 ఉత్పత్తి ఖాతా

ఇంతవరకు ఒక వర్తకపు సంస్థకు సంబంధించిన వర్తకపు ఖాతా గురించి తెలుసు కొన్నాం. వర్తకపు సంస్థ సరుకు కొని అమ్మకం చేయగా, ఒక ఉత్పత్తి సంస్థ ముడి సరుకు కొని, దాన్ని వస్తువులుగా మార్చి ఆ వస్తువులను లేదా తయారయిన సరుకును (Finished goods) అమ్మకం చేస్తుంది. అందువల్ల ఒక ఉత్పత్తి సంస్థ స్థూల లాభం కనుక్కొనే పూర్వం, ఆ సంస్థ ఉత్పత్తి ఆ సంవత్సరంలో ఉత్పత్తి చేసిన సరుకు వ్యయాన్ని తెలుసుకోవాలని అనుకోవచ్చు. అట్లాంటప్పుడు ఉత్పత్తి వ్యయాన్ని కనుగొనే నిమిత్తం ఉత్పత్తి ఖాతా అనే ఖాతాను తయారు చేస్తారు.

13.8 ఉత్పత్తి ఖాతా నమూనా

ఉత్పత్తి ఖాతా ఈ విధంగా ఉంటుంది.

.....కాలానికి అంతమయ్యే.....

BRAOU

4. తుక్కు (ఉత్పత్తి ప్రక్రియలో పేర్కొనే పనికిరాని పదార్థాలు) అమ్మగా వచ్చిన మొత్తమేదైనా ఉంటే ఉత్పత్తిఖాతాకు క్రెడిట్ చేయాలి. తయారయిన సరుకు అమ్మకాలు యథావిధిగ వర్తకపు ఖాతాకు క్రెడిట్ అవుతాయి.

5. ఉత్పత్తి ఖాతాలో ఉత్పత్తి అయిన సరుకు వ్యయాన్ని తెలిపే (తేల్చిన) నిల్వను, వర్తకపుఖాతా డెబిట్ వైపుకు మళ్ళించడం ద్వారా ఉత్పత్తి ఖాతాను ముగిస్తారు.

6. వర్తకపుఖాతా తెలియజేసిన స్థూల లాభం (లేదా స్థూలనష్టం) లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది.

7. ప్లాంటు, యంత్రాలు, భవనాలపై మరమ్మతు ఖర్చులు, తరుగుదల, ఈ రెండు అంశాలను ఉత్పత్తి ఖాతా వేరుగా తయారుచేసేటప్పుడు ఆ ఖాతాలో చూపాలి. అయితే పరీక్షా పత్రంలో వర్తకపు, లాభనష్టాల ఖాతాలు తయారు చేయమని అడిగినపుడు, ఈ రెండు అంశాలను లాభనష్టాల ఖాతాలో చూపటం ఆనవాయితీ (స్థూలలాభం కనుక్కొనే ముందు ఉత్పత్తి చేసిన సరుకు వ్యయాన్ని కనుక్కోవలసిన అవసరం లేనప్పుడు).

ఉదాహరణ – 3

రమణపుస్తకాలలో డిసెంబరు 31, 1989 నాటికి కింద పేర్కొన్న నిల్వలు ఉన్నాయి.

	రూ.
జనవరి 1, 1989 న నిల్వలు :	
ముడిసరుకు	15,000
తయారీలో ఉన్న సరుకు	8,000
తయారయిన సరుకు	25,000
ముడిసరుకు కొనుగోళ్ళు	90,000
పై దానిపై రవాణా	2,500
ఉత్పాదన వేతనాలు	48,000
ఫ్యాక్టరీ ఆవిరి, నీరు	2,000
ప్లాంటు యంత్రాల పై తరుగుదల	3,000
ప్లాంటు యంత్రాలకు మరమ్మతులు	500
ఫ్యాక్టరీ అద్దె	6,000
అమ్మకాలు	2,00,000
లోనికి వాహనాలు	2,000
వెలుపలికి వాహనాలు	2,500
విద్యుచ్ఛక్తి	3,500
డిసెంబరు 31, 1989 న నిల్వలు :	
ముడిసరుకు	12,000
తయారీలో ఉన్న సరుకు	10,000
తయారయిన సరుకు	30,000

పై వివరాల నుంచి డిసెంబరు 31, 1989 న అంతమయ్యే సంవత్సరానికి ఉత్పత్తి ఖాతా, వర్తకపు ఖాతా తయారు చేయండి.

BRAOU

డిసెంబరు 31, 1989న అంతమయ్యే సంవికి రమణ

ఉత్పత్తి ఖాతా

	రూ.	రూ.		రూ.	రూ.
To తయారీలో ఉన్న సరుకు – ప్రారంభ విల్వ		8,000	By తయారీలో ఉన్న సరుకు–ముగింపు		10,000
Toఉపయోగించిన మెటీరియల్స్ ప్రారంభ విల్వ	15,000		By ఉత్పత్తి అయిన సరుకు వ్యయం– (వర్తకపు ఖాతాకు మళ్ళింపు)		1,64,000
కూ. కొనుగోళ్ళు (వాపసులు తీసి వేయగా)	87,500				
	1,02,500				
తీ ముగింపు విల్వ	12,000				
		90,500			
To రవాణా		2,500			
To ఉత్పాదనవేతనాలు		48,000			
Toప్రవర్తక శక్తి		3,500			
To ఆవిరి, వీరు		2,000			
To ఫ్యాక్టరీ అద్దె		6,000			
To ప్లాంటు, యంత్రాల మరమ్మతులు		500			
To ప్లాంటు యంత్రాలపై తరుగుదల		3,000			
		1,64,000			1,64,000

డిసెంబరు 31, 1989న అంతమయ్యే సంవికి రమణ

ఉత్పత్తి ఖాతా

	రూ.	రూ.		రూ.	రూ.
Toతయారైన సరుకు ప్రారంభపు విల్వ		25,000	By అమ్మకాలు	2,00,000	
			తీ వాపసులు	2,000	
					1,98,000
" ఉత్పత్తి వ్యయం		1,54,000			
" స్థూల లాభం (లాభనష్టాలఖాతాకు మళ్ళింపు)		49,000	By తయారైన సరుకు ముగింపు విల్వ		30,000
		2,28,000			2,28,000

BRAOU

13.10 వర్తకపు ఖాతా ముగింపు పద్దులు

ఇది వరకే చెప్పినట్లుగా, వివిధ నామ మాత్రపు ఖాతాలు (రాబడి అంశాలు) వర్తక లాభ నష్టాల ఖాతాలకు మళ్ళించడానికి అవసరమయ్యే చిట్టా పద్దులను ముగింపు పద్దులని అంటాం. ఈ పద్దులు ఖాతాను ముగించటానికి ఉపయోగపడతాయి. అందుకే ముగింపు పద్దులని అంటాం. ఒక ఖాతాలోని నిల్వను మరొక ఖాతాకు మళ్ళించేటప్పుడు, డెబిట్ నిల్వఉన్న ఖాతాను క్రెడిట్ చేసి, క్రెడిట్ నిల్వ ఉన్న ఖాతాను డెబిట్ చేయాలి. ఈ విధంగా ఖాతాలను ముగించ వచ్చు. వర్తకపు ఖాతాతో వచ్చే అంశాలకు సంబంధించిన ముగింపు పద్దులు ఈ విధంగా ఉంటాయి.

1. కొనుగోలు వాపసుల ఖాతా Dr.
   To కొనుగోళ్ళ ఖాతా
   (కొనుగోలు వాపసులను కొనుగోలు ఖాతాకు మళ్ళించినందువల్ల)

2. అమ్మకాల ఖాతా Dr.
   To అమ్మకాల వాపసుల ఖాతా
   (అమ్మకాల వాపసులను అమ్మకాల ఖాతాకు మళ్ళించి నందువల్ల)

3. వర్తకపు ఖాతా Dr.
   To ప్రారంభ సరుకు ఖాతా
   To కొనుగోళ్ళ ఖాతా (నికరం)
   To ఖర్చుల ఖాతాలు (వేర్వేరుగా)
   (పై ఖాతాలను వర్తకపు ఖాతాకు మళ్ళించి నందుకు)

4. అమ్మకాలు(నికరం) ఖాతా Dr.
   To వర్తకపు ఖాతా
   (అమ్మకాల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు)

గమనిక :- ముగింపు సరుకు ఏ ఖాతాకు చెందిన నిల్వకాదు. సంవత్సరాంతాన అమ్మకం కాక మిగిలిన సరుకు నిలువ. దీన్ని సర్దుబాటు పద్దు ద్వారా పుస్తకాలలోకి తేవడం జరుగుతుంది. అందువల్ల ఈ అంశానికి ముగింపు పద్దు లేదు.

5. ఇప్పుడు వర్తకపు ఖాతా స్థూల లాభం (లేదా స్థూల నష్ట) తెలియ జేస్తుంది. దీన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది.

స్థూల లాభానికి పద్దు :

వర్తకపు ఖాతా Dr.
To లాభ నష్టాల ఖాతా
(స్థూల లాభాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)

స్థూల నష్టం ఉన్నట్లయితే పై పద్దును తిప్పి రాయాలి (Reverse Entry)

ఉదాహరణ –4.

ఉదాహరణ 2 లోఉన్న అంశాలకు ముగింపు పద్దులు రాయండి.

BRAOU

చిట్టా

1989			రూ.	రూ.
డిసెం. 31	కొనుగోలు నామమాత్ర ఖాతా Dr.		5,000	
	To కొనుగోళ్ళ ఖాతా			5,000
	(కొనుగోలు నామమాత్రము కొనుగోళ్ళకు మళ్ళించివందుకు)			
	అమ్మకాల ఖాతా Dr.		7,000	
	To అమ్మకాల నామమాత్ర ఖాతా			7,000
	(అమ్మకాల నామమాత్రము అమ్మకాల ఖాతాకు మళ్ళించి వందుకు)			
	వర్తకపు ఖాతా Dr.		2,47,000	
	To ప్రారంభ వరుకు ఖాతా			30,000
	To. కొనుగోళ్ళ ఖాతా			2,02,000
	To రవాణా ఖాతా			12,000
	To మంకం,. క్లియరింగ్ ఛార్జీల ఖాతా			3,000
	(పై ఖాతాలను వర్తకపు ఖాతాకు మళ్ళించి వందుకు)			
	అమ్మకాల ఖాతా Dr.		3,10,000	
	To వర్తకపు ఖాతా			3,10,000
	(అమ్మకాల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించివందుకు)			
	వర్తకపు ఖాతా Dr.		94,000	
	To లాభ నష్టాల ఖాతా			94,000
	(స్థూల లాభాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించివందుకు)			

13.11 వర్తకపు ఖాతా లాభాలు

1. అమ్మిన వరుకు వ్యయంపై స్థూల లాభ శాతాన్ని లెక్కకట్టి, తద్వారా అమ్ము కొన్న మేరకు స్థూల లాభం వచ్చిందీ, లేనిదీ వ్యాపారస్తుడు తెలుసుకోగలుగుతాడు.
2. వరుకు ప్రారంభ, ముగింపు నిల్వలను పోల్చి చూడటం ద్వారా కొనుగోళ్ళు వరయిన పద్ధతిలో జరిగిందీ లేనిదీ తెలుసుకో వచ్చు.
3. వ్యయాంకు, రాబడికి ఉన్న సంబంధాన్ని తెలుసుకోడానికి వర్తకపు ఖాతా వ్యాపారస్తునికి దోహదం చేస్తుంది.

BRAOU

4. ఒక సంవత్సరపు అమ్మకాలను కెనుకటి సంవత్సరపు అమ్మకాలతో పోల్చి చూడటానికి ఉపయోగపడుతుంది.

5. స్థూల లాభానికి అమ్మకాలకు గల నిష్పత్తి సంస్థ లాభార్జన శక్తి, నిర్వహణ సామర్థ్యాలను కొలిచేందుకు ఉపయోగిస్తుంది. ఈ నిష్పత్తి ఎంత, ఎక్కువగా ఉంటే అంత ఎక్కువ సామర్థ్యమున్నట్లు.

13.12 సారాంశం

స్థూల లాభాన్ని (లేదా స్థూలనష్టాన్ని) తెలుసుకొనేందుకుగాను ప్రతిగణక సంవత్సరాంతానా వర్తకపు ఖాతాను తయారు చేస్తారు. వర్తకపు సంస్థల వర్తకపు ఖాతా డెబిట్ వైపు ప్రారంభపు సరుకు, నాపములు పోగా మిగిలిన కొనుగోళ్ళు, కొనుగోళ్ళ మీద ప్రత్యక్ష ఖర్చులు చూపుతుంది. వర్తకపు ఖాతా క్రెడిట్ వైపు నాపములుపోగా మిగిలిన అమ్మకాలను, ముగింపు సరుకును చూపుతుంది. ఖరీదు ధర లేదా మార్కెట్ ధర ఈ రెండింటిలో ఏది తక్కువ ఉంటే దాని ప్రకారం ముగింపు సరుకు మూల్యాంకనం జరుగుతుంది. వర్తకపు ఖాతాలో నిల్వ స్థూలలాభాన్ని లేదా స్థూలనష్టాన్ని తెలుపుతుంది. దీన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్లిస్తారు. ఉత్పత్తి చేసిన సరుకుల కాస్ట్‌ను కనుక్కొనేందుకు ఉత్పత్తి ఖాతాను తయారు చేస్తారు.

ప్రారంభంలో ఉన్న కొనసాగుతున్నవని, వినియోగించిన ముడిపదార్థాలు, కొనుగోళ్ళమీద ప్రత్యక్ష ఖర్చులు, మిగతా ఉత్పత్తి ఖర్చులు ఉత్పత్తి ఖాతా డెబిట్ వైపున చూపుతారు. తుక్కు అమ్మకంపై వచ్చిన ఆదాయం, ముగింపునాడు కొనసాగుతున్నవని ఉత్పత్తి ఖాతా క్రెడిట్ వైపున చూపుతారు. ఉత్పత్తి ఖాతానిల్వ ఆ సంవత్సర కాలంలో ఉత్పత్తిచేసిన సరుకులు కాస్ట్‌ను తెలుపుతుంది. దీన్ని వర్తకపు ఖాతాకు మళ్ళిస్తారు

13.13 అవగాహన ప్రశ్నలకు జవాబు

(1) (i) జవాబు - రూ. 24,000
(ii) జవాబు - రూ. 30,000
(iii) జవాబు - రూ-. 93,000

13.14 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు

1. వర్తకపు ఖాతా అంటే ఏమిటి ?
2. ప్రత్యక్ష ఖర్చులు అంటే ఏమిటి ?
3. వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపున ఏవి అంశాలను తీసుకొంటావు.
4. సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు అంటే ఏమిటి ?
5. ఖాతా పుస్తకాలలో ముగింపుసరుకును ఏ విధంగా రికార్డు చేస్తావు ?
6. స్థూల లాభం అంటే ఏమిటి ?
7. ఉత్పత్తి ఖాతా అంటే ఏమిటి ?
8. వర్తకపు ఖాతాలో డెబిట్ వైపున చూపే అంశాలను పేర్కొనండి
9. వర్తకపు ఖాతాను ముగించే పద్దులు ఇవ్వండి.

B) వ్యాస రూప ప్రశ్నలు

10. ఒక ఉత్పత్తి సంస్థ ఉత్పత్తి ఖాతా, వర్తకపు ఖాతాల నమూనాను ఇవ్వండి.
11. వర్తకపు ఖాతాను తయారు చేయడం వల్ల ప్రయోజనాలేమిటి ?

BRAOU

అభ్యాసాలు

1. ఈ కింది వివరాలనుంచి అమ్మిన సరుకుల విలువను లెక్కించండి.

	రూ.
ప్రారంభ సరుకులు	22,000
కొనుగోళ్ళు	1,75,000
కొనుగోలు రవాణా	5,000
ముగింపుసరుకు	25,000
అమ్మకాలు	2,30,000

(జవాబు : రూ. 1,77,000)

1. ఈ కింది వివరాలనుంచి మార్చి 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వర్తకపు ఖాతాను తయారు చేయండి

	రూ.
1988 ఏప్రిల్ 1న ఉన్న సరుకు	25,000
కొనుగోళ్ళు	1,90,000
అమ్మకాలు	3,10,000
ప్రైవేట్, రవాణా	10,500
ఆక్ట్రాయి ఖర్చులు	300
అమ్మకాల రవాణా	3,000
కొనుగోలు రవాణా	2,000

1989 మార్చి 31 న రూ. 21,000 ల సరుకు ఉన్నది. పై వాటికి ముగింపు పద్దులను కూడా ఇవ్వండి.

(జవాబు : స్థూల లాభం రూ. 1,06,200)

3. 1989 డిశంబరు 31న వెంకటేశ్ పుస్తకాలలో కింది నిల్వలు ఉన్నాయి.

1989, జనవరి 1 న నిల్వలు :	
ముడిసరుకులు	18,000
తయారీలో ఉన్నపని	9,000
తయారైన సరుకులు	30,000
ముడి సరుకుల కొనుగోలు	1,00,000
పై వాటి పై రవాణా	2,000
వేతనాలు	60,000
శక్తి	4,000
యంత్రాలకు మరమ్మతులు	500
అమ్మకాలు	2,50,000
యంత్రాలపై తరుగుదల	2,500
కర్మాగార భవనాలపై తరుగుదల	2,000
కర్మాగార బీమా	800
కర్మాగార చిల్లర ఖర్చులు	1,200
తుక్కు అమ్మకం	1,500

BRAOU

1989 డిసెంబరు 31వ వరకు నిల్వలు ఈ విధంగా ఉన్నాయి :

ముడి వరుకులు	15,000
తయారీలో ఉన్న పని	10,000
తయారైన వరుకులు	25,000

ఉత్పత్తి ఖాతాను తయారు చేయండి

(జవాబు :తయారైన వరుకుల ధర : 1,73,500, స్థూల లాభం : రూ. 71,500)

13.15 పదకోశం

1.ముగింపు పద్దులు : నామ మాత్రపు ఖాతాలను – వర్తకపు లాభనష్టాల ఖాతాలకు బదిలీ చేయటానికి గాను రాసే పద్దులే ముగింపు పద్దులు.

2. అమ్మిన వరుకుల వ్యయం : ఇది కొనుగోలు చేసిన వరుకుల ఖరీదుకు, అమ్ముడు పోకుండా మిగిలి ఉన్న వరుకుల విలువకు మధ్య ఉన్న వ్యత్యాసం.

3. స్థూల లాభం : అమ్మిన వరుకుల వ్యయం కంటే అధికంగా ఉన్న అమ్మకాల ఆదాయం.

4. ఉత్పత్తి ఖాతా : ఉత్పత్తి చేసిన వరుకుల వ్యయాన్ని తెలుకొనేందుకుగాను తయారు చేసే ఖాతా .

5. వర్తకపు ఖాతా : స్థూల లాభాన్ని లేదా స్థూల నష్టాన్ని తెలుసుకొనేందుకు తయారు చేసే ఖాతా.

BRAOU

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.
అనువాదం : శ్రీ పి. దివాకరరావు.

భాగం – 14 : లాభ నష్టాల ఖాతా

విషయ క్రమం

14.0 ఉద్దేశాలు
14.1 పరిచయం
14.2 లాభనష్టాల ఖాతా నమూనా
14.3 లాభ నష్టాల ఖాతా కొత్తనమూనా
14.4 కొన్ని ముఖ్యాంశాలు
14.4.1 వేతనాలు, జీతాలు
14.4.2 అనుత్పాదక వేతనాలు
14.4.3 యంత్రాల స్థాపనకు, లేదా ఫర్నీచరు తయారుకు లేదా భవన నిర్మాణానికి చెల్లించిన వేతనాలు.
14.4.4 రవాణా
14.4.5 వినియోగ పరచబడిన సామాగ్రి
14.4.6 రాయల్టీలు
14.4.7 ప్యాకింగ్ ఖర్చులు
14.4.8 బీమా
14.4.9 వర్తకపు ఖర్చులు, కార్యాలయపు ఖర్చులు
14.4.10 కాంపెల్స్ (మచ్చు)
14.4.11 అప్రెంటిస్ ప్రీమియం
14.4.12 ఆదాయపు పన్ను
14.5 లాభ నష్టాలఖాతా ముగింపు పద్దులు
14.6 సాంతవాడకాల ఖాతా ముగించడం
14.7 సారాంశం
14.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు
14.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
14.10 పదకోశం.

14.0 ఉద్దేశాలు

ఈ భాగంలో లాభనష్టాల ఖాతా, దాన్ని తయారుచేయడానికి అవసరమయ్యే ముగింపు పద్దుల గురించి వివరించడమైంది. ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన ఉదాహరణలను అర్థం చేసుకొన్న తరువాత మీరు :

- లాభ నష్టాల ఖాతా తయారు చేస్తారు,
- లాభ నష్టాల ఖాతాకు ముగింపు పద్దులు రాయగలుగుతారు.

14.1 పరిచయం

గత భాగంలో, మీకు, లాభనష్టాల ఖాతా మొదటి విభాగం అంటే వర్తకపు ఖాతాతో పరిచయమైంది. ఈ భాగంలో రెండో విభాగమైన లాభనష్టాల ఖాతా గురించి, దాన్ని తయారు చేయడానికి అవసరమయ్యే ముగింపు పద్దుల గురించి తెలుసుకొంటారు.

లాభ నష్టాల ఖాతాను వ్యాపార కార్యకలాపాల నికర ఫలితాన్ని అంటే నికర లాభం లేదా నికర నష్టం చూపటానికి ఉద్దేశించడమైంది. ఇది వర్తకపు ఖాతా నుంచి మళ్ళించిన స్థూల లాభం లేదా స్థూల నష్టంతో ప్రారంభమవుతుంది. స్థూల లాభాన్ని క్రెడిట్ వైపు చూపించడం జరుగుతుంది. ఒకవేళ వర్తకపు ఖాతా స్థూల నష్టాన్ని చూపితే, దాన్ని డెబిట్ వైపు చూపుతాం. ప్రస్తుత అకౌంటింగ్ కాలానికి సంబంధించిన అన్ని ఖర్చులు, నష్టాలు (ఇదివరకే వర్తకపు

ఖాతాకు డెబిట్ అయినవి తప్ప) లాభనష్టాల ఖాతా డెబిట్ వైపుకు మళ్ళిస్తారు. సాధారణంగా, కార్యాలయ ఖర్చులయిన జీతాలు, అద్దె, పన్నులు, ముద్రణ, స్టేషనరీ మొదలైనవి మొదట తీసుకోవటం జరుగుతుంది. ప్రకటన ఖర్చులు కమీషను, అమ్మకాలపై రవాణా మొదలైనవి అమ్మకపు / పంపణీ ఖర్చులు, ఇచ్చిన డిస్కౌంట్, చెల్లించిన వడ్డీ మొదలయిన ఆర్థిక పరమైన ఖర్చులు, అగ్ని ప్రమాదం , దొంగతనం మొ॥ వాటివల్ల నష్టాలను తరవాత తీసుకోవడం జరుగుతుంది. మొత్తం ఆదాయాలు, లాభాలను (అమ్మకాలు తప్ప) లాభ నష్టాల ఖాతా క్రెడిట్ వైపుకు మళ్ళించడం జరుగుతుంది. ఉదా॥ వచ్చిన కమీషను, వచ్చిన డిస్కౌంట్, వచ్చిన వడ్డీ మొదలైనవి. ఇప్పుడు, లాభ నష్టాల ఖాతాలోని నిల్వ నికర లాభాన్ని కాని నికర నష్టాన్ని కాని తెలియచేస్తుంది. క్రెడిట్ వెరసి డెబిట్ వెరసి కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, ఆ వ్యత్యాసం నికర లాభాన్ని తెలుపుతుంది. దీన్ని డెబిట్ వైపున "నికరలాభం – మూలధనం ఖాతాకు మళ్ళింపు" అని రాస్తాం. డెబిట్ వెరసి క్రెడిట్ వైపు వెరసి కంటే అధికంగా ఉంటే, ఆ వ్యత్యాసం నికర నష్టాన్ని సూచిస్తుంది. దీన్ని క్రెడిట్ వైపు, "By నికర నష్టం – మూలధనం ఖాతాకు మళ్ళింపు" అని రాస్తాం. ఈ విధంగా ఖాతా నిల్వ, నికర లాభం కాని, నికర నష్టం కాని, యజమాని మూలధనం ఖాతాకు మళ్ళించడం ద్వారా లాభ నష్టాల ఖాతాను ముగిస్తాం.

14.2 లాభ నష్టాల ఖాతా నమూనా

లాభ నష్టాల ఖాతా నమూనా ఈ విధంగా ఉంటుంది.

---------- న అంతమయ్యే కాలానికి ----------

Dr. **లాభ నష్టాల ఖాతా** Cr.

వివరాలు	మొత్తం	మొత్తం	వివరాలు	మొత్తం	మొత్తం
	రూ.	రూ.		రూ.	రూ.
To స్థూలనష్టం (ఏదైనా ఉంటే)			By స్థూల లాభం		
" జీతాలు			" వచ్చిన కమీషను		
" అద్దె, రేట్లు, పన్నులు			" వచ్చిన వడ్డీ		
" ముద్రణ స్టేషనరీ			" వచ్చిన డిస్కౌంటు		
" తంతి తపాలా			"ఇతర ఆదాయాలు లాభాలు		
" న్యాయ సంబంధమైన ఖర్చు (legal expenses)			" నికర నష్టం(ఏదైనా ఉంటే) -- మూలధనం ఖాతాకు మళ్ళింపు		
" బీమా					
" లెటింగ్					
" ప్రకటనలు					
" చెల్లించిన కమీషను					
" అమ్మకాలపై రవాణా					
" ప్రయాణపు ఖర్చులు					
" ఇచ్చిన డిస్కౌంటు					
" ఇచ్చిన వడ్డీ					
" మరమ్మతులు, నవీకరణాలు					
" ఆస్తులపై తరుగుదల					
" అగ్నివల్ల నష్టం					
" దొంగతనం వల్ల నష్టం					
" ఇతర ఖర్చులు నష్టాలు					
" నికర లాభం -మూలధనం ఖాతాకు మళ్ళింపు					

సూచనలు : (1) పైన చూపిన అంశాలే కాక రాని బాకీలకోసం ఏర్పాటు, డిస్కౌంట్లకోసం ఏర్పాటు, మూలధనంపై వడ్డీ, సొంతవాడకాలపై వడ్డీ మొదలయిన ఇతర అంశాలను కూడా లాభ నష్టాల ఖాతాలో వేస్తాం.

BRAOU

వర్తకపు లాభ నష్టాల ఖాతాలు తయారు చేసే ముందు చేయ వలసిన కొన్ని పద్దుబాట్ల కారణంగా ఈ అంశాలు వస్తాయి. వీటి గురించి 16,17 భాగాలలో తెలుసుకుందాం

2. వర్తకపు ఖాతా, లాభ నష్టాల ఖాతా కలిపి గానీ వేర్వేరుగా గానీ తయారు చేయవచ్చు. ఒకే ఖాతాగాతయారు చేస్తే దాని శీర్షిక ఈ విధంగా ఉంటుంది

(తేదీ) వ అంతమయ్యే కాలానికి (పేరు)

వర్తకపు లాభ నష్టాల ఖాతా

14.3 లాభ నష్టాల ఖాతా కొత్త పమూనా

పై పద్ధతిలో వివిధ రాబడి అంశాలను విలువుగా, అంటే ఖాతా పలె, ప్రదర్శించడం జరిగింది. పమీపకాలంలో వివిధ వివరాలను వివేదిక రూపంలో ప్రదర్శించే ఉద్దేశం కనిపిస్తున్నది. ఈ వివేదికను ఆదాయపు వివేదిక అంటారు. దీని పమూనా ఈ విధంగా ఉంటుంది.

(తేదీ) వ అంతమయ్యే కాలానికి (పేరు)

ఆదాయపు వివేదిక

వివరాలు	మొత్తం	మొత్తం	మొత్తం
	రూ.	రూ.	రూ.
అమ్మకాలు			...
తీ. అమ్మకాల వాపసులు			...
తీ. అమ్మిన పరుకు వ్యయం			...
ప్రారంభ పరుకు		...	
కూ. కొనుగోళ్ళు	...		
తీ. కొనుగోలు వాపసులు	...	...	
ప్రత్యక్ష ఖర్చులు		...	
తీ. ముగింపు పరుకు		...	
		...	....
స్థూల లాభం			....
తీ. పరిపాలనా ఖర్చులు జీతాలు	...		
అద్దె, రేట్లు, పన్నులు	...	...	
అమ్మకపు ఖర్చులు			
ప్రకటనలు	...		
కమీషను మొదలైనవి	...	...	
			...
పనుల వల్ల వికర ఆదాయం (Income from operations)			
కూ : ఇతర ఆదాయాలు :			
వచ్చిన వడ్డీ	...		
వచ్చిన కమీషను	...		
తీ. ఇతర తగ్గింపులు		....	
అగ్ని వల్ల నష్టం		—	...
వికర ఆదాయం (Net Income)			...

BRAOU

14.4 కొన్ని ముఖ్యంశాలు

వర్తక లాభ నష్టాల ఖాతాలను తయారు చేయడంలో కింది అంశాలను జాగ్రత్తగా గమనించాలి.

14.4.1 వేతనాలు, జీతాలు : వేతనాలను వర్తకపు ఖాతా డెబిట్ వైపు అంశంగా (ఉత్పత్తి ఖర్చు కాబట్టి), జీతాలను లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపు అంశంగా (పరిపాన ఖర్చు కాబట్టి) తీసుకోవడం చూస్తాం. ఈ రెండూ కలిపి ఒకే అంశంగా ఇచ్చినప్పుడు ఏ విధంగా తీసుకోవాలో గమనించాలి. ఫ్యాక్టరీలో పనిచేసేవారి జీతాలు వేతనాలలో చేర్చినప్పుడు 'వేతనాలు జీతాలు' అనే మిశ్రమ అంశంగా ఇవ్వడం జరుగుతుంది. ఇట్లాంటి అంశాన్ని వర్తకపు ఖాతా డెబిట్ వైపు చేయాలి. ఇదే విధంగా, ఫ్యాక్టరీలో కాక ఇతర పనులు చేసే పని వారి వేతనాలు జీతాలతో చేర్చినప్పుడు, 'జీతాలు వేతనాలు' అనే మిశ్రమ అంశంగా ఇవ్వడం జరుగుతుంది. దీన్ని లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి.

14.4.2 అనుత్పాదక లేదా ఉత్పాదన కాని వేతనాలు (un productive or Non-productive wages) : ఉత్పత్తికి సంబంధం లేని పని చేసే కార్మికులకు చెల్లించే వేతనాలను అనుత్పాదక వేతనాలని వ్యవహరిస్తారు. వీటిని లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపున తీసుకోవాలి.

14.4.3 యంత్రాల స్థాపనకు, లేదా ఫర్నీచరు తయారుకు లేదా భవన నిర్మాణానికి చెల్లించిన వేతనాలు: ఇది పెట్టుబడి ఖర్చు కాబట్టి వర్తకపు ఖాతాకు గాని లాభ నష్టాల ఖాతాకు గాని తీసుకోకూడదు. ఈ ఖర్చును సంబంధిత ఆస్తికి కలపాలి. ఈ ఖర్చు వేతనాల ఖాతాకు ఇది వరకే డెబిట్ అయిఉంటే, ఆస్తి ఖాతా డెబిట్ చేసి వేతాల ఖాతా క్రెడిట్ చేయడం ద్వారా రద్దు చేయాలి. అంటే ఈ మొత్తాన్ని వేతనాల నుంచి తగ్గించి (వర్తకపు ఖాతాలో), ఆస్తి అప్పుల పట్టీ లోని ఆస్తికి కలపాలి.

14.4.4 రవాణా : ఇది ప్రత్యక్ష ఖర్చు లేదా అమ్మకపు ఖర్చు కావచ్చు. కొన్న సరుకుపై చెల్లించినదయితే ప్రత్యక్ష ఖర్చుగా వర్తకపు ఖాతాలో తీసుకోవటం జరుగుతుంది. కొనుగోలు పై చెల్లించిన రవాణాను కేవలం 'రవాణా' అనిగాని 'లోపలికి లేదా లోనికి రవాణా' అని కూడా పిలుస్తారు. అమ్మకాలపై చెల్లించిన రవాణా అమ్మకపు ఖర్చు అయిన కారణంగా లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేయడం జరుగుతుంది. దీన్నే బయటకు లేదా వెలుపలికి రవాణా అని కూడా అంటారు.

14.4.5 వినియోగ పరచదగిన సామగ్రి లేదా కన్స్యూమబుల్ స్టోర్సు : ఈ అంశం ఇంజిన్ ఆయిలు, కాటన్ చేస్తు ఇత్యాది సామగ్రికి ప్రాతినిధ్యం వహిస్తుంది. వాస్తవంగా వినియోగించిన స్టోర్సు విలువను వర్తకపు ఖాతాకు (లేదా ఉత్పత్తి ఖాతాకు) డెబిట్ చేస్తారు. వేతిలో ఉన్న లేదా మిగిలిన స్టోర్సును ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగా చూపిస్తారు.

14.4.6 రాయల్టీలు : ఇతరులకు చెందిన కొన్ని రకాలైన ఆస్తులను వాడుకొనే హక్కును ఇచ్చినందుకు గాను చెల్లించవలసిన మొత్తాన్ని "రాయల్టీ" అంటారు. ఉదా! భూమి నుంచి బొగ్గు తవ్వి తీసే హక్కు. ఈ చెల్లింపులు పరిమాణం లేదా అమ్మకాల ప్రాతిపదికగా జరుగుతాయి. పరిమాణ ప్రాతిపదికగా చెల్లించిన రాయల్టీలను వర్తకపు ఖాతాకు (ప్రత్యక్ష ఖర్చు అయినందున) మళ్ళించాలి. అమ్మకాల ప్రాతిపదికగా చెల్లింపు జరిగితే లాభ నష్టాల ఖాతాకు మళ్ళించాలి (అమ్మకపు ఖర్చు కాబట్టి). లెక్కలో ఏ విషయమూ స్పష్టంగా ఈయకపోతే వర్తకపు ఖాతాకు డెబిట్ చేసి తదనుగుణంగా సూచన రాయడం మంచిది.

14.4.7 ప్యాకింగ్ ఖర్చులు : ఇవి అమ్మకాలకు సంబంధించిన ఖర్చులు కాబట్టి, లాభ నష్టాల ఖాతాలో చేయాలి. అయితే అమ్మకానికి అనువయిన స్థితిని కల్పించేందుకైన తప్పని సరి ప్యాకింగు ఖర్చులను వర్తకపు ఖాతాకు మళ్లించాలి.

14.4.8 బీమా : ఈ అంశం సముద్ర, అగ్ని ప్రమాదాల కోసం తీసుకొన్న పాలసీలపై చెల్లించే ప్రీమియములకు చెందింది. రవాణాలో ఉన్న కొన్న సరుకు, ఫ్యాక్టరీ భవనాలు, యంత్రాలు, వీటిపై చెల్లించే బీమాను ప్రత్యక్ష ఖర్చులుగా పరిగణించి వర్తకపు ఖాతాలో (లేదా ఉత్పత్తి ఖాతా) చూపించాలి. కార్యాలయ భవనం, ఫర్నీచరు పై చెల్లించే బీమా లాభ నష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. కేవలం " బీమా" అని లెక్కలో ఇచ్చినప్పుడు లాభ నష్టాల ఖాతాలో చూపటం వాడుకగా వస్తున్నది.

14.4.9 వర్తకపు ఖర్చులు, కార్యాలయపు ఖర్చులు : సాధారణంగా ఈ రెండిటికీ వ్యత్యాసం పాటించరు. ఇవి వ్యాపారంలో సామాన్యంగా జరిగే పాదరు, స్వల్పమైన ఖర్చులు. అందువల్ల లాభ నష్టాల

ఖాతాలో వేస్తాం. అయితే అంకణాలో ఈ రెండు అంశాలు, "వర్తకపు ఖర్చులు" "కార్యాలయపు ఖర్చులు" (లేదా చిల్లర ఖర్చులు లేదా పాధారణ ఖర్చులు లేదా సాదరు ఖర్చులు) ఉన్నాయనుకోండి వర్తకపు ఖర్చులను (ఉత్పత్తి ఖర్చుగా భావించి) వర్తకపు ఖాతాలో రెండో దాన్ని లాభ నష్టాల ఖాతాలో చూపాలి.

14.4.10 **శాంపిల్స్ (మచ్చు) :** సాధారణంగా, అమ్మకాలను వృద్ధి చేయడానికి శాంపిల్సును ఉచితంగా పంచి పెడ్తారు. ఆల్లాంటప్పుడు శాంపిల్సుకయ్యే ఖర్చును లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు. (ఇది అమ్మకపు ఖర్చు అయినందున) శాంపిల్సు ముగింపు నిల్వ ఏదైనా ఉంటే ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగా చూపిస్తారు.

14.4.11. **అప్రెంటీసు ప్రీమియం :** ఇది అప్రెంటీసుల (సంస్థలో శిక్షణ పొందేవారు) నుంచి వసూలు చేసే ప్రీమియం. దీన్ని ఆదాయంగా పరిగణించి లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు చూపటం జరుగుతుంది. ఒకప్పుడు ప్రీమియం అప్రెంటీసులకు చెల్లించడం జరుగుతుంది. అప్పుడు ఖర్చుగా లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి.

14.4.12 **ఆదాయపు పన్ను :** వ్యాపారంలోని లాభాలపై యజమాని చెల్లించే ఆదాయపు పన్నును వ్యక్తిగత ఖర్చుగా పరిగణించి సాంతవాడకాల ఖాతాకు డెబిట్ చేయాలి. లెక్కలో ప్రత్యేక అంశంగా ఇచ్చినప్పుడు మూలధనం నుంచి తగ్గించాలి (ఆస్తి అప్పులు పట్టీలో)

14.5 లాభ నష్టాల ఖాతా ముగింపు పద్ధులు

ముగింపు పద్ధుల ద్వారా సంవత్సరాంతాన గల వివిధ నామ మాత్రపు ఖాతాల నిల్వలను వర్తక లాభ నష్టాల ఖాతాలకు మళ్ళించాలని ఇది వరకే తెలుసుకొన్నాం. 13వ భాగం వర్తకపు ఖాతాను తయారు చేయడానికి అవసరమయ్యే పద్ధులను గురించి చర్చించాం ఇప్పుడు లాభ నష్టాల ఖాతాకు చెందిన అంశాల ముగింపు పద్ధులను గురించి తెలుసుకొంటాం.

1. లాభ నష్టాల ఖాతా Dr.
   To ఖర్చులు, నష్టాల ఖాతాలు (వేర్వేరుగా)
   (పై ఖాతాలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)

2. ఆదాయాలు లాభాల ఖాతా Dr. (వేర్వేరుగా)
   To లాభ నష్టాల ఖాతా
   (పై ఖాతాలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)

3. ఇప్పుడు లాభనష్టాల ఖాతా నికర లాభం (లేదా నికర నష్టం) చూపిస్తుంది. దీన్ని యజమాని మూలధనం ఖాతాకు మళ్ళించాలి.

   <u>నికర లాభానికి పద్ధు :</u>
   లాభ నష్టాల ఖాతా Dr.
   To మూలధనం ఖాతా
   (నికర లాభాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు)

   <u>నికర నష్టానికి పద్ధు :</u>
   మూలధనం ఖాతా Dr.
   To లాభ నష్టాల ఖాతా
   (నికర నష్టాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు)

14.6 సాంతవాడకాల ఖాతాను ముగించడం

యజమాని వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన మూలధనం, సాంత వాడకాల కోసం తీసుకున్న మొత్తాలు రికార్డు చేయడానికి యజమాని పేరున రెండు ఖాతాలు రాయడం జరుగుతుందని ప్రారంభంలో తెలుసుకున్నాం. ఈ రెండు ఖాతాలు మూలధనం ఖాతా, సాంత వాడకాల ఖాతా ప్రతిసంవత్సరం ఆఖరున సాంతవాడకాల ఖాతా మూలధనం ఖాతాకు మళ్ళించడం ద్వారా మూసుస్తుంది.

BRAOU

మూలధనం ఖాతా Dr.
To సాంతవాడకాల ఖాతా
(సాంతవాడకాల ఖాతాను మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు)

సామాన్యంగా, మూలధనం సాంతవాడకాలు అంకణాలో వేరుగా ఇస్తారు. అట్లాంటప్పుడు, ఆస్తి అప్పుల పట్టీలో మూలధనం ఖాతా నుంచి సాంతవాడకాల ఖాతాను (అప్పుల వైపు) తగ్గించి చూపటం జరుగుతుంది.

ఉదాహరణ

కింద ఇచ్చిన R. రత్నాకర్ విల్వల మంచి డిసెంబరు 31, 1989న అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు లాభనష్టాల ఖాతాలు తయారు చేయండి. అవసరమయ్యే ముగింపు పద్దులను కూడా రాయండి.

	రూ.
ప్రారంభ పరుకు నిల్వ	15,000
జీతాలు	24,000
సాదరు ఖర్చులు	1,800
అద్దె వస్తులు	3,000
కొనుగోళ్ళు	92,000
లోనికి రవాణా	2,500
ప్రకటనలు	1,500
అమ్మకాలు	1,85,800
ఇచ్చిన డిస్కౌంటు	1,200
వచ్చిన డిస్కౌంటు	1,000

ముగింపు పరుకు రూ. 18,500 లకు విలువ కట్టడమైంది.

జవాబు

31-12-1989 వ అంతమయ్యే సంవత్సరానికి R. రత్నాకర్
వర్తకపు లాభ నష్టాల ఖాతా

Dr.					Cr.
To ప్రారంభ పరుకు		15,000	By అమ్మకాలు		1,85,800
" కొనుగోళ్ళు		92,000	" ముగింపు పరుకు		18,500
" లోనికి రవాణా		2,500			
" లేర్చిన స్థూలలాభం		94,800			
		2,04,300			2,04,300
To జీతాలు		24,000	By లెచ్చిన స్థూల లాభం		94,800
" అద్దె వస్తులు		3,000	" వచ్చిన డిస్కౌంటు		1,000
" సాదరు ఖర్చులు		1,800			
" ప్రకటనలు		1,500			
" ఇచ్చిన డిస్కౌంటు		1,200			
" వికర లాభం (మూలధనం ఖాతాకు మళ్ళింపు)		64,300			
		95,800			95,800

BRAOU

తేదీ	వివరాలు	అ.పు పం.	డెబిట్ మొత్తం	క్రెడిట్ మొత్తం
1989			రూ	రూ
డిసెం, 31,	వర్తకపు ఖాతా Dr.		1,09,500	
	To ప్రారంభ పరుకు ఖాతా			15,000
	To కొనుగోళ్ళు ఖాతా			92,000
	To లోపికి రూపా ఖాళ్ళ			2,500
	(పై ఖాతాలను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు)			
	అమ్మకాల ఖాతా Dr.		1,85,800	
	To వర్తకపు ఖాతా			1,85,800
	(అమ్మకాల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు)			
	లాభనష్టాల ఖాతా Dr.		31,500	
	To జీతాల ఖాతా			24,000
	To అద్దె, పన్ను ఖాతా			3,000
	To సాధారు ఖర్చుల ఖాతా			1,800
	To ప్రకటనల ఖాతా			1,500
	To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా			1,200
	(పై ఖాతాలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)			
	వచ్చిన డిస్కౌంట్ ఖాతా Dr.		1,000	
	To లాభనష్టాల ఖాతా			1,000
	(వచ్చిన డిస్కౌంట్‌ను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)			
	లాభ నష్టాల ఖాతా Dr.		64,300	
	To మూలధనం ఖాతా			64,300
	(నికర లాభాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు)			

BRAOU

అనుబంధ ప్రశ్న – 1

కింది వివరాలనుండి నికర లాభాన్ని కనుక్కోండి.

స్థూల లాభం	రూ. 80,000
అమ్మకాలు	రూ. 1,30,500
వివిధ ఖర్చులు	రూ. 60,500

అనుబంధ ప్రశ్న – 2

కింది సమాచారం నుంచి స్థూలలాభం, నికర లాభాలను కనుక్కోండి.

ప్రారంభ పరుకు	20,500
కొనుగోళ్ళు	45,000
కొనుగోలు రూపా	500
అమ్మకాలు	65,500
వెనక్కి ఖర్చులు	6,500
కొనుగోలు వాపసులు	1,000
అమ్మకాల వాపసులు	500

ముగింపు పరుకు 30,500

14.7 సారాంశం

నికర లాభాన్ని లేదా నికర నష్టాన్ని తెలుసుకొనేందుకుగాను లాభనష్టాల శాతాను తయారు చేస్తారు. వర్తకపు శాతానుంచి తెచ్చిన స్థూలలాభాన్ని లాభనష్టాల శాతా క్రెడిట్ వైపున, స్థూలనష్టాన్ని డెబిట్ వైపున చూపుతారు. వర్తకపు శాతాలో డెబిట్ చేసినవి మినహా, అన్ని ఖర్చులను, నష్టాలను లాభనష్టాలశాతా డెబిట్ వైపున చూపుతారు. అమ్మకాలు మినహా, మిగతా ఆదాయాలన్నింటిని క్రెడిట్ వైపున చూపుతారు.

లాభనష్టాల శాతానిల్వ నికరలాభాన్ని లేదా నికర నష్టాన్ని తెలుపుతుంది. దీన్ని మూలధనం శాతాకు మళ్ళిస్తారు. లాభనష్టాల శాతా క్రెడిట్ నిల్వ నికర లాభాన్ని, డెబిట్ నిల్వ నికర నష్టాన్ని తెలుపుతుంది. వర్తకపు, లాభనష్టాల శాతాను నిలువుగా తయారు చేయడం ఆధునిక ప్రవృత్తి.

14.8 అనూహన ప్రశ్నలకు జవాబులు

1. జవాబు : రూ. 19,500
2. జవాబులు : i) స్థూల లాభం రూ. 30,500
   ii) నికర లాభం రూ. 24,000

14.9 నూదిరి పరీక్షా ప్రశ్నలు

A చిన్న ప్రశ్నలు
1. లాభ నష్టాల శాతా అంటే ఏమిటి ?
2. నికర లాభం అంటే ఏమిటి ?
3. లాభ నష్టాల శాతా నమూనాను ఇవ్వండి ?

B. వ్యాస రూప ప్రశ్నలు
4. లాభనష్టాల శాతాకు ముగింపు పద్దులను రాయండి.

అభ్యాసాలు

1. Mr. సంజీవ్ ఎంటర్ ప్రైజస్‌కు సంబంధించిన కింద ఇచ్చిన వివరాలతో 1987 సంవత్సరానికి - వర్తకపు శాతా, లాభనష్టాల శాతా లను తయారు చేయండి.

1987 జనవరి 31, న ఉన్న

పరుకు -	3,900	ఆఫీస్ ఖర్చులు	275
కొనుగోళ్ళు	6,425	అమ్మకాలు	15,800
ఇచ్చిన డిస్కౌంట్	90	జీతాలు	347
రవాణా	248	మరమ్మతులు	215
ప్రైట్	45	వేతనాలు	2,840
పచ్చిన డిస్కౌంట్	85	అర్జించిన కమీషన్	50
కొనుగోలు నాసములు	200		

(జవాబు : స్థూల లాభం - రూ. 2,542, నికర లాభం - 1,750)

BRAOU

2. కింది వివరాలతో మార్చి 31, 1987 తో అంతమయ్యే సంవత్సరానికి Mr. రామకృష్ణ వర్తకపు , లాభ నష్టం ఖాతాను తయారు చేయండి.

ప్రారంభ పరుకు	2,720	వచ్చిన డిస్కౌంట్	627
మూలధనం	18,000	తపాలా ఖర్చులు	132
అమ్మకాలు	19,439	బీమా	119
వాపసులు (Cr.)	1,200	ఆర్జించిన కమిషన్	390
వేతనాలు	1,510	వచ్చిన వడ్డీ	60
వాపసులు (Dr.)	1,000	ఆస్తుల మీద తరుగుదల	600
రూణా	400		
కొనుగోళ్ళు	10,492		
బీతాలు	1,400		
ట్రైట్	120		

(జవాబులు: స్థూల లాభం - రూ 4,397, నికర లాభం- రూ. 3,223)

14.10 పదకోశం

1. నికర లాభం : వ్యాపార నిమిత్తం ఖర్చుల మీద ఎక్కువగా ఉన్న మొత్తం రాబడి.

2. లాభ నష్టం ఖాతా : నికర లాభాన్ని లేదా నికర నష్టాన్ని తెలుసుకొనేందుకు తయారు చేసే ఖాతా

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.
అనువాదం : శ్రీ పి. దివాకరరావు.

BRAOU

భాగం – 15 : ఆస్తి - అప్పుల పట్టీ

విషయక్రమం

15.0 ఉద్దేశాలు
15.1 పరిచయం
15.2 ఆస్తి అప్పుల పట్టీ
15.3 ఆస్తులు, అప్పుల వర్గీకరణ
15.4 ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను అప్పులను చూపే క్రమం
15.5 ఆస్తి అప్పుల పట్టీ వ్యరూపం
15.6 ఆస్తి అప్పుల పట్టీ – ఆధునిక వ్యరూపం
15.7 సారాంశం
15.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు
15.9 మాదిరి పరీక్ష ప్రశ్నలు
15.10పదకోశం

15.0 ఉద్దేశాలు

i) వ్యాపార సంస్థ ఆర్థిక స్థితిని తెలియజేసే ఆస్తి అప్పుల పట్టీని గురించి,
ii) ఆస్తుల – అప్పుల వర్గీకరణల గురించి చర్చించడానికి ఈ భాగాన్ని ఉద్దేశించడమైంది.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- ఆస్తి అప్పుల పట్టీని తయారు చేస్తారు.
- ఆస్తులు, అప్పులను వర్గీకరించగలుగుతారు.

15.1 పరిచయం

గత భాగంలో లాభనష్టాల ఖాతా గురించి మీరు నేర్చుకొన్నారు. ఈ భాగంలో ఆస్తి అప్పుల పట్టీ గురించి తెలుసుకొంటారు.

వ్యాపారస్తుడు వర్తకపు, లాభనష్టాల ఖాతాలను తయారు చేసిన తరువాత అదనపు సమాచారాన్ని తెలుసుకోడానికి 'ఆస్తి అప్పుల పట్టీ' అనే ఒక నివేదికను కూడా తయారు చేస్తాడు. ఇది వ్యాపారపు ఆర్థిక స్థితిని తెలియ చేస్తుంది. కాబట్టి దీన్ని ఆస్తి అప్పుల పట్టీ లేదా స్థితి నివేదిక (Position Statement) అని అంటారు.

15.2 ఆస్తి అప్పుల పట్టీ (Balance Sheet)

వర్తకపు , లాభ నష్టాల ఖాతా ఒక నిర్దిష్ట కాలంలో జరిగిన వ్యాపార కార్యకలాపాల వికర ఫలితాన్ని నిర్ణయించడానికి వ్యాపారస్తునికి సహాయ పడుతుంది. కాని వ్యాపారస్తుడు ఈ సమాచారాన్నే కాక వ్యాపారపు ఆర్థిక స్థితిని కూడా తెలుసుకోవాలని కోరుకుంటాడు. వ్యాపార కార్యకలాపాలను నడపడానికి ప్రస్తుతం ఉపయోగిస్తున్న నిధులు ఏ మూలం నుంచి వచ్చింది, ఆ నిధులు ప్రస్తుతం ఏ రూపంలో ఉన్న దీ తెలుసుకోవాలనే అవసరం వ్యాపారస్తునికి ఉంటుంది. కాబట్టి వర్తకపు, లాభ నష్టాల ఖాతాను తయారు చేసిన తరువాత వ్యాపారస్తుడు సైతం పేర్కొన్న అదనపు సమాచారాన్ని కూడా తెలుసుకోడానికి 'ఆస్తి అప్పుల పట్టీ' అనే ఒక నివేదికను కూడా తయారు చేస్తాడు. ఇది వ్యాపారపు ఆర్థికస్థితిని తెలియజేస్తుంది. కాబట్టి దీన్ని (ఆస్తి అప్పుల పట్టీ) స్థితి నివేదిక (Position Statement) అనికూడా అంటారు. కాబట్టి ఆస్తి అప్పుల పట్టీని ఒక నిర్దిష్ట తేదీనాడు వ్యాపారపు ఆర్థిక స్థితిని చూపే నివేదికగా నిర్వచించవచ్చు. ఇది వ్యాపారంలో ఏమి ఉన్నదీ (ఆస్తులు), వ్యాపారం ఏమి ఇవ్వవలసి ఉన్నదీ (ఋణబాధ్యతలు) చూపుతుంది.

BRAOU

నికర లాభాన్ని లేదా నికర నష్టాన్ని కనుక్కొనేందుకు వర్తకపు సరుకులకు సంబంధించిన అన్ని ఖాతాలను - అంటే ప్రారంభపు సరుకు, కొనుగోళ్ళు, అమ్మకాలు మొ॥ నామ మాత్రపు ఖాతాలన్నిటితో బాటు వర్తకపు, లాభ నష్టాల ఖాతాలో చూపించడమవుతుందని ఇంతకు ముందే తెలుసుకొన్నాం. నికర లాభాన్ని లేదా నికరనష్టాన్ని యజమాని మూలధనం ఖాతాకు బదిలీ చేస్తారు. వర్తకపు లాభనష్టాల ఖాతాలో చూపిన ఖాతాలు వాను ఇంకా అంకణాలో మిగిలివుండే ఖాతాలు వ్యక్తిగత ఖాతాలు, వాస్తవిక ఖాతాలు మాత్రమే. అవి గణక కాలపు చివరి రోజున ఉన్నటువంటి ఆస్తులకు లేదా అప్పులకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఇట్లాంటి ఆస్తులన్నింటిని, అప్పులన్నింటిని మూలధనంతో పాటు ఒక వర్గీకృత పద్ధతిలో ఆస్తి అప్పుల పట్టీలో చూపుతారు.

ఆస్తి అప్పుల పట్టీని నిలువుగా రెండు విభాగాలుగా విభజిస్తారు. ఎడమ చేతి వైపు విభాగాన్ని "అప్పులు లేదా ఋణబాధ్యతల " వైపని , కుడి చేతివైపు విభాగాన్ని "ఆస్తుల" వైపని అంటారు. మూలధనం, అప్పులను ఎడమచేతివైపున వివిధ ఆస్తులను కుడిచేతివైపున చూపడం ఆచారం. ఆస్తి అప్పుల పట్టీలో విలంబితరాబడి ఖర్చుల వంటి కొన్ని అంశాలు కూడా ఉంటాయి. గమనించవలసిన విషయమేమంటే, ఆస్తి అప్పుల పట్టీ అనేది మీరు తః కోర్సు ప్రారంభంలో నేర్చుకొన్న గణక సమీకరణాన్ని అంటే మూలధనం + అప్పులు = ఆస్తులను సవివరంగా చూపడం మాత్రమే. వ్యాపారసంస్థకు ఉన్న ఆస్తులు అది చెల్లించవలసిన అప్పుల (మూలధనంతో కలుపుకొని) కు సమానం కాబట్టి, ఆస్తి అప్పుల పట్టీ రెండు వైపులు సమానంగా ఉంటాయి.

గమనించవలసిన ఇంకొక విషయమేమంటే ఆస్తి అప్పుల పట్టీ అనేది ఆవర్జాలో ఉన్న ఒక ఖాతా కాదు. ఇది కేవలం ఒక నిర్దిష్ట తేదీనాడు (అంటే ఒక నిర్దిష్ట సమయాన) సంస్థ ఆర్థిక స్థితిని చూపే నివేదిక మాత్రమే. ఆ నిర్దిష్ట సమయానికి ముందు లేదా తరవాత సంస్థ ఆర్థిక స్థితి వేరుగా ఉండవచ్చు, ఎందుకంటే సంస్థ ఆర్థిక స్థితిలో మార్పు తేవడానికి కేవలం ఒక్క వ్యవహారం చాలు. అందువల్లనే ఆస్తి అప్పుల పట్టీ శీర్షిక, ఫలానా తేదీతో అంతమైన కాలానికి అనిగాక, "ఫలానా తేదీనాడు ఉన్న ఆస్తి అప్పుల పట్టీ " అని ఉంటుంది.

15.3 ఆస్తుల అప్పుల వర్గీకరణ

ఆస్తులను వాటి స్వభావాన్ని బట్టి వివిధ తరగతుల కింద విభజించవచ్చు.

1. **స్థిరాస్తులు (Fixed Assets)** : ఇవి వ్యాపారాన్ని నడపడానికి ఉపయోగించే శాశ్వత స్వభావం ఉన్న ఆస్తులు. వీటిని తిరిగి అమ్మాలనే ఉద్దేశంతో కాక రాబడిని అర్జించేందుకు సమకూర్చుకొంటారు. ఇందుకు ఉదాహరణలు : భూమి భవనాలు, ప్లాంటు- యంత్రాలు, మోటారు వాహనాలు, ఫర్నీచరు మొ॥నవి. వ్యాపారానికి చెందిన స్థిరాస్తులను బ్లాక్ (Block) అని కూడా అంటారు. " గ్రాస్ బ్లాక్ " (Gross Block) అంటే స్థిరాస్తుల అసలు వ్యయం (అంటే వాటిని సమకూర్చుకొన్నప్పటి అసలు వ్యయం) అని, "నెట్ బ్లాక్ " (Net Block) అంటే గ్రాస్ బ్లాక్ నుంచి మొత్తం తీసివేసిన తరుగుదల పోగా మిగిలిన విలువ అని అర్థం.

2. **కనిపించని ఆస్తులు (Intangible Assets)** : కనిపించని ఆస్తులు అంటే రంగు, రుచి, వాసన, ఆకారం లేని స్థిరాస్తులు వీటిని చూడ లేం, ముట్టుకోలేం, ఆస్వాదించలేం ఉదా : గుడ్‌విల్ (వ్యాపారపు పరువు ప్రతిష్టల విలువ) , కాఫీ రైట్లు మొ॥ ఇట్లాంటి ఆస్తులకు భౌతిక రూపం లేక పోయినప్పటికీ విలువ ఉంటుంది.

3. **తరుగుతున్న ఆస్తులు (Wasting Assets)** : తరుగుతున్న ఆస్తులంటే వాటి లోని పదార్థాలు తరిగి పోయే కొద్దీ విలువ తగ్గిపోయే స్థిరాస్తులు, ఉదా : గనులు నూనె బావులు మొ॥

4. **ప్రస్తుతపు ఆస్తులు (Current Assets)** : ప్రస్తుతపు ఆస్తులంటే మామూలు వ్యాపారంలో భాగంగా నగదులోకి మార్చడానికి లేదా అమ్మడానికి లేదా వినియోగించడానికి ఉద్దేశించిన ఆస్తులు. సరుకుల నిల్వ, పుస్తక అప్పులు (ఖాతాదార్ల నుంచి రావలసిన మొత్తాలు), వసూలు హుండీలు మొదలైనవి ప్రస్తుత ఆస్తులకు ఉదాహరణలు. వీటిని స్థిరం కాని ఆస్తులని, చరాస్తులని (Floating Assets) కూడా అంటారు.

BRAOU

5. ద్రవ్యత్వపు ఆస్తులు (Liquid Assets) : ద్రవ్యత్వపు ఆస్తులంటే నగదు రూపంలో ఉన్న లేదా వెంటనే నగదు లోకి మార్చుకోడానికి వీలైన ప్రస్తుతపు ఆస్తులు, ఉదా : చేతిలోని నగదు, బాంకులోని నగదు, ప్రభుత్వ సెక్యూరిటీలు మొదలయినవి.

6. కృత్రిమ ఆస్తులు (Fictitious Assets) : రద్దు చేయని నష్టాలు, తిరిగి రాబట్టుకోడానికి వీలులేని వ్యయాలు, విలువలేని ఆస్తులు మొదలయిన వాటిని కృత్రిమ ఆస్తులంటారు. కంపెనీని స్థాపించడానికయ్యే ప్రాథమిక ఖర్చులు, పనికి రాని ట్రేడ్ మార్కులు మొదలయినవి ఇందుకు ఉదాహరణలు.

ఆస్తులను వర్గీకరించినట్లుగానే, అప్పులను/ బాధ్యతలను కూడా (i) యజమానికి చెల్లించవలసిన బాధ్యతలు (లేదా అంతర్గత బాధ్యతలు) అని (ii) బయటివారికి చెల్లించవలసిన బాధ్యతలు (లేదా బాహ్య బాధ్యతలు) అనిరెండు విధాలుగా వర్గీకరించవచ్చు. మొదటిది మూలధన రూపంలోను, రిజర్వుల (సంచితమైన లాభాలు) రూపంలోను ఉన్న యజమాని ఈ క్విటీని సూచిస్తుంది. రెండవది బయటివారి ఈక్విటీని సూచిస్తుంది. ఉదా: సరుకులను వస్లయ్ చేసిన వారి కివ్వవలసిన మొత్తాలు, బాంకు అప్పు, చెల్లించవలసిన ఖర్చులు మొదలయినవి.

బయటి వారికి చెల్లించవలసిన అప్పులు / బాధ్యతలను దీర్ఘకాలిక అప్పులు, స్వల్ప కాలిక అప్పులని రెండుగా విభజించవచ్చు. దీర్ఘకాలిక అప్పులను స్థిరమైన అప్పులని కూడా అంటారు. ఇవి దీర్ఘకాలం తరవాత చెల్లించవలసినవి. కంపెనీలు జారీ చేసే డిబెంచర్లు, ఆస్తుల తనఖాపై అప్పు మొదలైనవి దీర్ఘకాలిక అప్పులకు ఉదాహరణలు. సల్పకాలిక అప్పులు అనేవి వెంటనే లేదా సమీప భవిష్యత్‌లో చెల్లించవలసిన అప్పులు. ఇవి సాధారణంగా ఒక సంవత్సరం లోపున చెల్లించవలసినవి. వీటిని ప్రస్తుతపు అప్పులు / బాధ్యతలు (Current Liabilities) అని కూడా అంటారు. వీటిని మామూలుగా ప్రస్తుతపు ఆస్తులనుంచి చెల్లిస్తారు. సరుకులను, సేవలను అందించిన ఋణదాతలు, చెల్లింపు హుండీలు మొదలైనవి ఇందుకు ఉదాహరణలు.

భవిష్యత్తులో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఉద్భవించే బాధ్యతలను 'ఆ గంతుక ఋణబాధ్యతలు' (Contingent Liabilities) అంటారు. ఇవి ఆస్తి అప్పుల పట్టీ తయారు చేస్తున్న వాటికి అప్పులుగా పరిణమించలేదు. ఉదాహరణకు – వ్యాపారానికి వ్యతిరేకంగా నడుస్తు వ్యాజ్యానికి సంబంధించిన బాధ్యత (కోర్టు తీర్పు వ్యాపారానికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు మాత్రమే ఇది వాస్తవంగా ఋణ బాధ్యత అవుతుంది), బాంకు ఇతరులకిచ్చిన అప్పుకు వ్యాపారం గ్యారంటీ ఇవ్వడం (ఆ ఇతర పార్టీ బ్యాంకుకు అప్పును చెల్లించక విగ కొడితేనే వ్యాపారానికి అది వాస్తవంగా ఋణ బాధ్యత అవుతుంది.) అందువల్ల ఆగంతుక ఋణ బాధ్యతలను ఆస్తి అప్పుల పట్టీ కింద సాదమాచికల రూపంలో చూపిస్తారు.

15. 4 ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను, అప్పులను చూపేక్రమం

ఆస్తి అప్పుల పట్టీలోని అంశాలను ఒక క్రమ పద్ధతిలో అమర్చాలి. ఆస్తి అప్పులను ఒక క్రమ పద్ధతిలో అమర్చి చూపడాన్ని "శోధనాసుక్రమం" (Marshalling of assets and liabilities) అంటారు. ఆస్తులను రెండు విధాలుగా అమర్చవచ్చు (i) ద్రవ్యత్వ క్రమం (Order of liquidity) (ii) ఆస్తి స్థిరతాక్రమం (Order of Permanence) మొదటి పద్ధతిలో, అత్యధిక ద్రవ్యత్వం ఉన్న ఆస్తిని మొదట గాను (పైన), ద్రవ్యత్వం తక్కువగా ఉన్న ఆస్తిని చివరిగాను (కింద) చూపుతారు. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఈ పద్ధతిలో నగదు, నగదులోకి త్వరగా మార్చగలిగిన ఆస్తులను ముందు చూపి, నగదులోకి మార్చడానికి కష్టతరమైన ఆస్తులను తరవాత చూపుతారు. రెండోపద్ధతి అంటే ఆస్తి స్థిరతాక్రమం మొదటి పద్ధతికి వ్యతిరేకమైంది. అంటే ఇందులో స్థిరాస్తులను, మొదట చూపి చర ఆస్తులను చివరగా చూపుతారు.

BRAOU

వివిధ ఆస్తులను పై రెండు పద్ధతుల ప్రకారం అమర్చినప్పుడు కింది విధంగా ఉంటాయి :

(i) ద్రవ్యత్వ క్రమం	(ii) ఆస్తి స్థిరతా క్రమం
చేతిలోని నగదు	గుడ్‌విల్
బాంకులోని నగదు	భూమి భవనాలు
వసూలు హుండీలు	ప్లాంటు, యంత్రాలు
వివిధ ఋణగ్రస్తులు	ఫర్నీచరు
సరుకుల నిల్వ	సరుకుల నిల్వ
ఫర్నీచరు	వివిధ ఋణగ్రస్తులు
ప్లాంటు, యంత్రాలు	వసూలు హుండీలు
భూమి భవనాలు	బాంకు లోని నగదు
గుడ్‌విల్	చేతిలోని నగదు

ఇదే విధంగా, అప్పులను కూడా వాటిని చెల్లించ వలసిన అవసరాన్ని బట్టి రెండు విధాలుగా అమర్చవచ్చు (a) అవి చెల్లించవలసిన క్రమం (Order of Dischargeability) (b) అప్పు స్థిరతా లేదా దీర్ఘకాల, స్వల్పకాల క్రమం (Order of Permancence). మొదటి పద్ధతిలో స్వల్పకాల ఋణాలను మొదటగా చూపి తరవాత దీర్ఘకాల ఋణాలను చూపుతారు. అంటే ఋణాలను కాల ప్రాతిపదికపై చెల్లించవలసిన క్రమంలో చూపుతారు. రెండో పద్ధతిలో దీర్ఘకాల ఋణాలను మొదటగాను తరవాత స్వల్పకాల ఋణాలను చూపుతారు.

ఋణబాధ్యతలను పై రెండు పద్ధతుల ప్రకారం అమర్చినప్పుడు కింది విధంగా ఉంటాయి.

(a) చెల్లించవలసిన క్రమం	(b) దీర్ఘకాల, స్వల్పకాల క్రమం
చెల్లింపు హుండీలు	మూల ధనం
ఋణదాతలు	రిజర్వులు
ఋణాలు (loans)	ఋణాలు
రిజర్వులు	ఋణదాతలు
మూలధనం	చెల్లింపు హుండీలు

అవగాహన ప్రశ్నలు – 1

(i) కింది ప్రస్తుతపు ఆస్తులను ద్రవ్యత్వ (నగదుపాందే) క్రమంలో తిరిగి అమర్చండి.

(a) చేతిలో నగదు
(b) పెట్టుబడులు
(c) బాంకులో ఉన్న నగదు
(d) ముందుగా చెల్లించిన వ్యాపార ప్రకటనలు
(e) ఋణగ్రస్తులు
(f) వ్యాపారంలో ఉన్న సరుకు నిల్వ

(ii) కింద ఇచ్చినవి ఏరకమైన ఆస్తులు/ అప్పుల (ప్రస్తుతపు ఆస్తులు కనిపించని ఆస్తులు, ప్రస్తుతపు అప్పులు) కు సంబంధించినవో గుర్తించండి.

(a) నగదు
(b) గుడ్‌విల్
(c) కాపీరైట్స్
(d) పేటెంట్ హక్కులు
(e) వసూలు బిల్లులు
(f) చెల్లింపు బిల్లులు
(g) ముందుగా చెల్లించిన ప్రకటనలు
(h) ప్రాప్తించిన వేతనాలు, చెల్లించ వలసిన జీతాలు

BRAOU

15.5 ఆస్తి అప్పుల పట్టీ స్వరూపం (Form of Balance Sheet)

ఆస్తి అప్పుల పట్టీ స్వరూపం కింది విధంగా ఉంటుంది :

.....తేదీ నాటి ఆస్తి అప్పుల పట్టీ

Dr. Cr.

అప్పులు	రూ.	రూ.	ఆస్తులు	రూ.	రూ.
చెల్లింపు హుండీలు		.....	ప్రస్తుతపు ఆస్తులు :		
వివిధ ఋణదాతలు		.....	చేతిలోని నగదు		.....
(పరుకు సప్లయ్‌దారులు)			బాంకులోని నగదు		.....
ఋణాలు		.....	వసూలు హుండీలు		.....
రిజర్వులు		.....	వివిధ ఋణదాతలు (లేదా		
మూలధనం :			పుస్తక ఆస్తులు)		.....
ప్రారంభ విల్వ	.....		ముగింపువరకు		.....
కూ : ఈ సంవత్సరపు			స్థిరాస్తులు :		
నికరలాభం	.....		మోటారువాహనాలు		.....
			ఫేషెంట్లు, బ్రేడ్		
తీ : సొంతవాడకాలు	.....	.....	మార్క్‌లు		.....
			ఫర్నీచరు, బిగింపులు		.....
			విడిపరికరాలు		.....
			ప్లాంట్లు, యంత్రాలు		.....
			గుడ్‌విల్		.....
		.....			.....

గమనిక : పైన చూపిన ఆస్తి అప్పుల పట్టీ స్వరూపంలో ఆస్తులను ద్రవ్యత్వక్రమంలోను, అప్పులను చెల్లించవలసిన క్రమంలోను అమర్చడం జరిగింది. ఈ క్రమాన్ని సాధారణంగా ఏకస్వామ్య సంస్థలోను, భాగస్వామ్య సంస్థలోను అనుసరిస్తారు. ఇందుకు వ్యతిరేకమైన క్రమాన్ని-అంటే స్థిరతాక్రమాన్ని-కూడా ఆస్తులను అప్పులను చూపడానికి అనుసరించవచ్చు. కాని జాయింట్ స్టాక్ కంపెనీలు మాత్రం స్థిరతా క్రమాన్ని (Order of Permanence) మాత్రమే అనుసరించాలి.

15.6 ఆస్తి అప్పుల పట్టీ – ఆధునిక స్వరూపం

ఇంతకు ముందు చూపిన ఆస్తి అప్పుల పట్టీ స్వరూపంలో ఆస్తులను అప్పులను అడ్డంగా (Horizontally) కనిపించేటట్లు వీర్పరచడం జరిగింది. అయితే వీటిని నిలువుగా (Vertically) చూపించే ప్రవృత్తి ఈ మధ్య కనపడుతున్నది. ఆస్తులను అప్పులను సమర్పించే ఆధునిక స్వరూపం కింది విధంగా ఉంటుంది :

BRAOU

..... (తేది) నాటి ..... (నారి) ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
ప్రస్తుతపు ఆస్తులు :			
	నగదు	.....	
	మార్కెటబుల్ సెక్యూరిటీలు	.....	
	బాంకు	.....	
	నమూలు హుండీలు	.....	
	ప్రాప్తించిన ఆదాయం	.....	
	వర్తకపు ఋణగ్రస్తులు	.....	
	ఇన్వెంటరీ (ముగింపు సరుకు మొదటివి)	.....	
	సప్లయ్‌లు	.....	
	ముందుగా చేసిన చెల్లింపులు	.....	.....
తీసివేయండి	: ప్రస్తుత ఋణ బాధ్యతలు :		
	చెల్లింపు హుండీలు	.....	
	చెల్లించవలసిన ఖర్చులు	.....	
	వర్తకపు ఋణదాతలు	.....	
	బాంకు ఓవర్ డ్రాఫ్ట్	.....	
	సంస్థ ఆదాయపు పన్ను (చెల్లించవలసిఉంటే)	.....	
	అంచనాచేసిన ఆదాయపు పన్ను	.....	
	విలంబిత ఆదాయం	.....	
	ప్రస్తుతపు ఋణబాధ్యతలు		.....
	నికర నిర్వహణా మూలధనం		.....
	స్థిరాస్తులు :		
	వాహనాలు	.....	
	పేటెంట్లు	.....	
	ఫర్నీచరు, బిగింపులు	.....	
	దీర్ఘకాలిక పెట్టుబడులు (సెక్యూరిటీలలో)	.....	
	ప్లాంటు యంత్రాలు	.....	
	కౌలుదారీ ఆస్తి	.....	
	భవనాలు	.....	
	భూమి	.....	
	గుడ్‌విల్	.....	
	స్థిరాస్తుల మొత్తం		.....
	వినియోగించిన మూలధనం (Employed Capital) (యజమానుల, బయటివారి ఇద్దరిది)		.....
తీయండి	దీర్ఘకాలిక ఋణబాధ్యతలు :-		
	ఋణాలు (తనఖా లేనివి)	.....	
	ఫిక్స్‌డ్ డిపాజిట్లు	.....	
	తనఖా ఋణాలు	.....	.....
	నికర ఆస్తులు		.....
నికర ఆస్తుల వ్యుత్పన్న మూలం :			
	యజమానుల మూలధనం	.....	
	రిజర్వులు	.....	
	యజమానుల క్లెయిమ్		.....

BRAOU

ఉదాహరణ

రామదాస్‌కు చెందిన కింది అంకణా మంచి డిసెంబరు 31, 1989తో అంతమైన సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను, ఆనాటి ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి :

డిసెంబరు 31, 1989 నాటి అంకణా.

	రూ.	రూ.
మూలధనం	—	1,28,500
నరకు (జనవరి 1, 1989)	25,000	—
కొనుగోళ్ళు	1,30,500	—
అమ్మకాలు	—	2,45,000
అమ్మకాల, కొనుగోళ్ళ వాపసులు	3,000	2,000
వసూలుసొండీలు, చెల్లింపు సొండీలు	50,000	6,000
కొనుగోలు రవాణా	7,500	—
ప్లాంటు యంత్రాలు	60,000	—
ఆఫీసు ఫర్నీచరు	3,500	—
వివిధ ఋణగ్రస్తులు, ఋణదాతలు	70,000	46,000
బొగ్గు, నాయువు, వీరు	1,500	—
వేతనాలు	12,500	—
డ్యూటీ, క్లియరింగ్ ఛార్జీలు	1,500	—
ఆఫీసు అద్దె	4,800	—
ముద్రణ, స్టేషనరీ	1,000	—
భీమా	400	—
అమ్మకాల రవాణా	6,200	—
బీతాలు	27,000	—
కర్మాగారపు అద్దె	2,400	—
విద్యుచ్ఛక్తి, టెలిఫోను	1,200	—
బాంకు ఛార్జీలు	90	—
సొంతవాడకాలు	12,000	—
చేతిలోని నగదు	1,610	—
బాంకులోని నగదు	5,800	—
	4,27,500	4,27,500

ముగింపు సరుకు విలువ రూ. 50,000.

BRAOU

జవాబు

డిసెంబరు 31, 1989తో అంతమైన సంవత్సరానికి రాబడి.

Dr. వర్షక, లాభ నష్టాల ఖాతా Cr.

		రూ.			రూ.
To ప్రారంభ పరుకు		25,000	By అమ్మకాలు	2,45,000	
" కొనుగోళ్ళు	1,30,500		తీ. అమ్మకాల వాపసులు	3,000	
తీ. కొనుగోలు వాపసులు	2,000				2,42,000
		1,28,500			
" కొనుగోలు రవాణా		7,500	" ముగింపువరుకు		50,000
" డ్యూటీ, క్లియరింగ్ ఛార్జీలు		1,500			
" వేతనాలు		12,500			
" బొగ్గు, నాయువు, నీరు		1,500			
" కర్మాగారపు అద్దె		2,400			
" స్థూల లాభం-తెల్చిన నిల్వ		1,13,100			
		2,92,000			2,92,000
To జీతాలు		27,000	By స్థూల లాభం-		
" ఆఫీసు అద్దె		4,800	తెచ్చిన నిల్వ		1,13,100
" ముద్రణ, స్టేషనరీ		1,000			
" బీమా		400			
" విద్యుచ్ఛక్తి, టెలిఫోను		1,200			
" బాంకు ఛార్జీలు		90			
" అమ్మకాల రవాణా		6,200			
నికర లాభం (మూలధనం ఖాతాకు బదిలీ)		72,410			
		1,13,100			1,13,100

డిసెంబరు 31, 1989 నాటి రాబడి

ఆస్తి అప్పుల పట్టీ

అప్పులు	రూ.	రూ.	ఆస్తులు	రూ.	రూ.
చెల్లింపు హుండీలు		6,000	ప్రస్తుతపు ఆస్తులు :		
వివిధ ఋణదాతలు		46,000	చేతిలోని నగదు		1,610
మూలధనం :			బాంకులోని నగదు		5,800
జనవరి 1, 1989			వసూలు హుండీలు		50,000
నాటి నిల్వ	1,28,500		వివిధ ఋణ గ్రస్తులు		70,000
కూ॥ ఈ సంవత్సరపు నికర లాభం	72,410		ముగింపువరుకు		50,000
	2,00,910		స్థిరాస్తులు :		
తీ॥ సొంత వాడకాలు	12,000	1,88,910	ఆఫీసు ఫర్నీచరు		3,500
			ప్లాంటు యంత్రాలు		60,000
		2,40,910			2,40,910

BRAOU

15.7 సారాంశం

ఆస్తి అప్పుల పట్టీ ఒక నిర్దిష్టతేదీ నాడున్న వ్యాపారసంస్థ ఆర్థిక స్థితిని తెలుపుతుంది. ఆస్తి అప్పుల పట్టీలో వివిధ ఆస్తులను కుడిచేతి వైపున, అప్పులను మూలధనాన్ని ఎడమచేతి మైపున చూపుతారు. ఆస్థి అప్పుల పట్టీ రెండువైపులు ఎల్లప్పుడూ సమానం కావాలి. ఆస్తులను (i) స్థిరాస్తులు (ii) కనిపించని ఆస్తులు (iii) తరుగుతున్న ఆస్తులు (iv) చరాస్తులు (v) ద్రవ్యత్వ ఆస్తులు (vi) కృత్రిమ ఆస్తులుగా వర్గీకరించ వచ్చు.

అప్పులు లేదా బాధ్యతలను (i) అంతర్గత బాధ్యతలు (ii) బయటివారి ఋణబాధ్యతలు అని రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. బయటివారి ఋణబాధ్యతలను (a) దీర్ఘకాలిక ఋణబాధ్యతలని (b) స్వల్పకాలిక ఋణబాధ్యతలని రెండు ఉపవర్గాలుగా విభజించవచ్చు. భవిష్యత్‌లో ఏదైనా సంఘటన, జరిగినప్పుడు ఉద్భవించే బాధ్యతలను ఆగంతుక ఋణబాధ్యతలంటారు.

ఆస్తిఅప్పుల పట్టీలో ఆస్తులను (i) నగదు పొందే క్రమంలోగాని లేదా (ii) ఆస్తి స్థిరతాక్రమంలోగాని అమర్చవచ్చు. అట్లాగే ఋణబాధ్యతలనుకూడా (i) నగదు చెల్లించవలసిన క్రమంలోగాని లేదా (ii) అప్పు స్థిరతాక్రమంలోగాని అమర్చవచ్చు.

ఆస్తులను, అప్పులను విలువుగా చూపించడం ఆధునిక ప్రవృత్తి.

15.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i) (a) చేతిలో నగదు
   (c) బాంకులో నగదు
   (b) పెట్టుబడులు
   (e) ఋణగ్రస్తులు
   (f) వ్యాపారంలో ఉన్న సరుకుసిల్వ
   (d) ముందుగా చెల్లించిన వ్యాపార ప్రకటనలు

   (ii) ప్రస్తుతపు ఆస్తులు – a, e, g.
   ప్రస్తుతపు అప్పులు – f, h.
   కనిపించనిఆస్తులు – b, c, d.

BRAOU

15.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు.

1. ఆస్తిఅప్పుల పట్టీ అంటే ఏమిటి ?
2. ఆస్తిఅప్పుల పట్టీని ఎందుకు తయారు చేస్తారు ?
3. దీర్ఘ కాల, స్వల్పకాల ఋణ బాధ్యతల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
4. ఆస్తి అప్పుల పట్టీ నమూనాను ఇవ్వండి.
5. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను అప్పులను ఏర్పాటు చేసే వివిధ పద్ధతులేవి ?

అభ్యాసాలు

1. కింది సమాచారంతో (i) ద్రవ్యత్వ క్రమంలో (ii) ఆస్తిస్థిరతాక్రమంలో జూన్ 30, 1989 న ఉన్న దేవి ఎంటర్‌ప్రైజెస్ ఆస్తిఅప్పుల పట్టీని తయారు చేయండి.

	రూ.		రూ.
చేతిలో నగదు	100	బాంకులో ఉన్న నగదు	1,000
వసూలు బిల్లులు	2,000	చెల్లింపు బిల్లులు	1,600
వివిధ ఋణదాతలు	4,000	వివిధ ఋణగ్రస్తులు	10,000
ముగింపు సరుకు	5,000	బాంకు ఋణం	5,000
మూలధనం	25,000	సొంత వాడకాలు	5,000
పెట్టుబడులు	6,000	నికర లాభం	14,000
భూమి, భవనాలు	20,000	ఫర్నీచర్	500

(జవాబు : ఆస్తి అప్పుల పట్టీ రూ. 44,600)

2. కింది సమాచారంతో డిసెంబరు 31, 1989 ఉన్న రెడ్డి (ఫెడర్స్) ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

మూలధనం	18,000	చెల్లింపు బిల్లులు	1,160
చేతిలో నగదు	620	వివిధ ఋణదాతలు	3,570
సరుకు (31-12-1989)	4,650	వివిధ ఋణ గ్రస్తులు	3,820
ఫర్నీచర్	2,100	సొంతవాడకాలు	1,050
బాంకులో నగదు	3,900		
భవనాలు	3,800		
వసూలు బిల్లులు	2,790		

(జవాబు : ఆస్తి అప్పుల పట్టీ రూ. 21,680)

15.10 పదకోశం

1. ఆస్తి అప్పుల పట్టీ : ఒక నిర్దిష్ట తేదీనాడు సంస్థ ఆర్థిక స్థితిని తెలుసుకొనేందుకు తయారుచేసే నివేదికే ఆస్తిఅప్పుల పట్టీ.

2. బ్లాక్ : ఇది వ్యాపారపు స్థిరాస్తుల సమిష్టి పేరు.

3. అగంతుకఋణబాధ్యతలు : భవిష్యత్తులో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఉద్భవించడానికి అవకాశమున్న ఋణబాధ్యతలు.

4. చరాస్తులు (ప్రస్తుతపు ఆస్తులు) : సాధారణ వ్యాపార కార్యక్రమంలో భాగంగా నగదులోకి మార్చడానికి, అమ్మడానికి లేదా వినియోగించడానికి ఉద్దేశించిన ఆస్తులు.

5. ప్రస్తుత ఋణబాధ్యతలు : ఇవి, వెంటనే చెల్లించ వలసిన లేదా సమీప భవిష్యత్తులో చెల్లించవలసిన ఋణ బాధ్యతలు

6. కృత్రిమ ఆస్తులు : ఇవి విలువలేని ఆస్తులు లేదా రద్దు చేయని ఖర్చులు, నష్టాలు.

7. స్థిరాస్తులు : వ్యాపారాన్ని నడపడానికి ఉపయోగించే ఆస్తులను స్థిరాస్తులంటారు.

BRAOU

8. స్థిర ఆస్తులు : దీర్ఘ కాలం తరువాత చెల్లించ వలసిన అప్పులు.

9. కనిపించని ఆస్తులు : కనిపించని ఆస్తులంటే అస్తిత్వం లేని, ముట్టుకోడానికి వీలే లేని కనిపించని స్థిరాస్తులు.

10. భవిష్యత్ ఆస్తులు : నగదు రూపంలో ఉన్నటువంటి లేదా వెంటనే నగదులోకి మార్చుకోడానికి వీలుగా ఉన్న చరాస్తులు.

11. అమర్చే క్రమం (Marshalling) : ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను, అప్పులను ఒక క్రమ పద్ధతిలో అమర్చడాన్ని - ఆస్తి అప్పుల శోధనను క్రమం అంటారు.

12. తరుగుతున్న ఆస్తులు : వాటిలో ఉన్న వస్తు సముదాయాన్ని తగ్గి తీయడం వల్ల విలువ కోల్పోయే స్థిరాస్తులు.

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : ఆచార్య డి. ఓబుల్ రెడ్డి

BRAOU

భాగం – 16 సరుబాట్లు – I

విషయక్రమం

16.0 ఉద్దేశాలు
16.1 పరిచయం
16.2 చెల్లించవలసిన ఖర్చులు
16.3 రావలసిన ఆదాయం
16.4 ముందుగా చెల్లించిన ఖర్చులు
16.5 ముందుగా వచ్చిన ఆదాయం
16.6 రాని బాకీలు
16.7 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు
16.8 రాని బాకీల ఖాతాకు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాకు అమపరించే పద్ధతి.
16.9 ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు
16.10 ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు
16.11 సారాంశం
16.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు
16.13 మాదిరి పరీక్ష ప్రశ్నలు
16.14 పఠనకోశం

16.0 ఉద్దేశాలు

ఈ భాగం లో చెల్లించ వలసిన ఖర్చులు, ముందుగా చెల్లించిన ఖర్చులు, రావలసిన ఆదాయం, ముందుగా వచ్చిన ఆదాయాలు అనే సర్దుబాట్లు తో పాటు రాని బాకీలు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు, ఋణగ్రస్తులపై - ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాట్లు అనే సర్దుబాట్లను కూడా చర్చించడమైంది.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

-- ముగింపు లెక్కలు తయారు చేసేటప్పుడు పైన చూపిన సర్దుబాట్లను చేయగలుగుతారు.
-- పై సర్దుబాట్లకు అవసరమైన సర్దుబాటు పద్దులను రాయగలుగుతారు.

16.1 పరిచయం

గత మూడు భాగాలలో ఒక సంస్థ ముగింపు లెక్కలను తయారు చేసే విధానాన్ని తెలుసుకొన్నారు. వర్తకపు, లాభనష్టాల ఖాతాలు తయారు చేయడంలో అవసరమైన సర్దుబాట్లను కూడా అప్పుడు చెప్పడం జరిగింది. తరవాత మూడు భాగాలను సర్దుబాట్లకు, ముగింపు లెక్కలలో సమగ్రమైన అభ్యాసాలకు కేటాయించడం జరిగింది. ఏ కాలానికైతే లాభం గాని, నష్టం గాని తెలుసుకోబోతున్నామో ఆ కాలానికి సంబంధించిన అన్ని మొత్తాలను లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది. లెక్కలోకి తీసుకోవడాని కనుగుణంగా సర్దుబాటు చేయడం అవసరం. "సర్దుబాట్లు" అంటే అవసరమైన మార్పులు చేసి, విషయాలను క్రమపద్ధతిలో ఉంచడం. వీటికి రాయవలసిన పద్దులను, సర్దుబాటు పద్దులు అంటారు.

ఈ భాగంలో చెల్లించ వలసిన ఖర్చులు, రావలసిన ఆదాయం, ముందుగా చెల్లించిన ఖర్చులు, ముందుగా వచ్చిన ఆదాయం, రాని బాకీలు, సంశయాత్మ కబాకీల కోసం ఏర్పాటు, ఋణగ్రస్తుల పై డిస్కౌంటు కోసం ఏర్పాటు, ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు లకు సంబంధించిన సర్దుబాట్ల గురించి వివరంగా చర్చిద్దాం.

వాస్తవానికి అన్ని సర్దుబాట్లు చేసిన తరువాతనే అంకణాను తయారు చేస్తారు. పరీక్ష ప్రశ్నలలో

B R A O U

మాత్రం, పద్దుబాట్లు చేయకముందు (అవ్వి కాక పాయినా, కొన్ని) తయారు చేసిన అంకణానుంచి ముగింపు లెక్కలను తయారు చేయ మని విద్యార్థులను అడుగుతూ ఉంటారు. చేయాల్సిన పద్దుబాట్లను అంకణా కింద ఇస్తారు. ఒక వేళ అంకణాలో కొన్ని పద్దుబాట్లు కనిపిస్తే ఆమొత్తాలను ఇది వరకే పద్దుబాటు చేయడమైందని గమనించాలి.

పెరుగుదలలు – చెల్లించవలసినవి

16.2 చెల్లించవలసిన ఖర్చులు (ప్రస్తించిన ఖర్చులు)

ఆకౌంటింగ్, కాలాంతానికి చెల్లించకుండా ఉండిపోయిన ఖర్చులను చెల్లించవలసిన ఖర్చులు అంటారు. సాధారణంగా ఒక నెలకు సంబంధించిన జీతాలు, వేతనాలు మొదలయినవి ఆ తరవాత నెలలో చెల్లిస్తారు. ఉదాహరణకు ఒక సంస్థ తన పుస్తకాలను డిశంబరు 31న మూస్తుంది. కాని డిసెంబరు నెలకు సంబంధించిన జీతాలు వేతనాలు మొ॥ వాటిని ఇంకా చెల్లించ లేదు కాబట్టి అవి ఆ నెలలో కనిపించవు. అయినా ఆ కాలానికి సంబంధించిన వర్తక లాభ నష్టాల ఖాతాలో, ఆ డిశంబరు 31 తో అంతమయ్యే కాలానికి అవి ప్రస్తించాయి కాబట్టి అంటే వాటి ప్రయోజనం ఇదివరకే పొందడం జరిగింది. కాబట్టి అవి ఆ ఆకౌంటింగ్ కాలానికే సంబంధించినవి కావడం వల్లనూ, వాటిని చూపించవలసిన అవసరం ఉంటుంది. అందువల్ల కింది పద్దుబాటు పద్దును రాస్తారు.

ఆయా ఖర్చుల ఖాతా	Dr.	
To చెల్లించవలసిన ఖర్చుల ఖాతా		
(ఇంకా చెల్లించవలసిన ఖర్చులకుగాను)		

ఈ సందర్భంలో "చెల్లించవలసిన ఖర్చుల" కూ, "ప్రస్తించిన ఖర్చుల" కూ, తేడా గమనించడం మంచిది. ప్రస్తుత ఆకౌంటింగ్ కాలంలో చిల్లించవలసిన అగత్యం ఏర్పడి ఉండి (అంటే గడువు తేది అయి చెల్లించవలసినట్లయితే), దాన్ని చెల్లించి ఉండకపోతే, అట్లాంటి వాటిని "చెల్లించవలసిన ఖర్చులు" అంటారు. ప్రస్తుత ఆకౌంటింగ్ కాలానికి సంబంధించిందై ఉండి, వచ్చే ఆకౌంటింగ్ కాలంలో చెల్లించవలసిన గడువు అయి ఉండి చెల్లించబడితే – వాటిని "ప్రస్తించిన ఖర్చులు అంటారు". ("ప్రస్తించిన, కానీ గడువు కాని ఖర్చులు" అనికూడా అంటారు. ఉదాహరణకు అగస్టు 1 న అప్పు తీసుకొన్న రూ. 60,000 పై వడ్డీ సంవత్సరానికి 10 శాతం చొప్పున ప్రతీ 3 నెలలకు చెల్లించవలసి ఉండి, ఆ సంస్థ పుస్తకాలు డిశంబరు 31న ముగిస్తారు అనుకొందాం. అప్పుడు అక్టోబరు 31 తో అంతమైన 3 నెలలకు వడ్డీ రూ. 1,500/– చెల్లించవలసినది. డిసెంబరు 31 తో అంతమైన 2 నెలలకు వడ్డీ రూ. 1,000/ – ప్రస్తించిన వడ్డీ అయిఉంటుంది. (డిసెంబరు వరకు ఏమి చెల్లించి ఉండని పక్షంలో).

ప్రస్తించిన ఖర్చుకు పద్దుబాటు కింది పద్ధు ద్వారా చేస్తారు.

ఆయా ఖర్చుల ఖాతా	Dr.	
To ప్రస్తించిన గడువు కాని ఖర్చు ఖాతా		
(ప్రస్తించిన గడువు కాని ఖర్చు నిమిత్తం.)		

ముగింపు లెక్కలలో అవలంబించే విధానం

అంకణా నెలవల ఇచ్చిన ప్రతీ పద్దుబాటు జంట పద్దు పద్ధతిని తృప్తి పరచేందుకు ముగింపు లెక్కలలో రెండుచోట్ల కనిపిస్తుంది. చెల్లించవలసిన లేదా ప్రస్తించిన ఖర్చులను మొదట వర్తకపు ఖాతాలో గాని లేదా లాభనష్టాల ఖాతాలోగాని ఒకచోట డెబిట్ వైపున చూపించి (ప్రస్తుత కాలానికి సంబంధించింది కాబట్టి ఆయా ఖర్చుకు కూడ తారు) ఆస్తి అప్పుల పట్టీలో మరొకసారి ప్రత్యేకాంశంగా అప్పుల వైపున (ఆ డబ్బు చెల్లించాలి కాబట్టి) చూపిస్తారు.

ఉదాహరణ – 1

డిసెంబరు 31, 1989 న పుస్తకాలను మూస్తే తేల్చే ఒక వర్తకుడు డిసెంబరు 31తో అంతమయ్యే నెలకు జీతాలు రూ. 2,000 చెల్లించలేదు ఆ సంవత్సరంలో చెల్లించిన జీతాలు రూ. 22,000 అవసరమైన పద్దుబాటు రాసి ఆ

సర్దుబాటు అయిన తరవాత ఆపర్జా ఖాతాలు ఏ విధంగా కనిపిస్తాయో చూపండి. ముగింపు లెక్కలలో చెల్లించవలసిన జీతం ఏ విధంగా కనిపిస్తుందో కూడా చూపండి.

జవాబు

డిసెంబరు 1989 తో అంతమైన వెలకు చెల్లించవలసిన జీతాన్ని ఖాతాలోకి తీసుకు వచ్చేందుకు కింది సర్దుబాటు పద్దు రాయవలసి ఉంటుంది.

1989			రూ.	రూ.
డిసెం 31	జీతాల ఖాతా Dr.		2,000	
	చెల్లించవలసిన జీతాల ఖాతా			2,000
	(డిసెంబరు 1989 వెలకు చెల్లించ వలసిన జీతం వివిత్తమై)			

పై సర్దుబాటు ప్రభావమేమిటంటే, జీతాల ఖాతాలో ఇప్పుడు ఆ సంవత్సరపు మొత్తం జీతాలు (చెల్లించినవి, చెల్లించవలసినవి) కనిపిస్తాయి. అంతేకాకుండా డిసెంబరు వెలకు చెల్లించవలసిన జీతాల బాధ్యతను కూడా పుస్తకాలలోకి తీసుకు వచ్చినట్లవుతుంది. పై సర్దుబాటు తరవాత ఆపర్జా ఖాతాలు ఈ విధంగాకనిపిస్తాయి.

Dr. **జీతాల ఖాతా** Cr.

1989	To నగదు ఖాతా		రూ 22,000	1989	By లాభనష్టాల		రూ. 24,000
డిసెం.31	" చెల్లించవలసిన జీతాల ఖాతా		2,000	డిసెం.31	ఖాతా - ముగింపు		
			24,000				24,000

Dr. **చెల్లించవలసిన జీతాల ఖాతా** Cr.

1989			రూ	1989			రూ.
డిసెం.31	To తెల్సిన నిల్వ		2,000	డిసెం. 31	By జీతాలఖాతా		2,000

చెల్లించ వలసిన జీతాల మొత్తం ముగింపు లెక్కలలో ఈ విధంగా కనిపిస్తుంది.

1. లాభ నష్టాల ఖాతాలో చెల్లించిన జీతాలకు (అంకణాలో ఇవ్వడమైంది) కూడికగా, డెబిట్ వైపుకి

Dr. **లాభ నష్టాల ఖాతా** Cr.

	రూ	రూ		రూ	రూ.
To జీతాల ఖాతా	22,000				
కూ : చెల్లించవలసినవి	2,000				
		24,000			

BRAOU

2. ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు ప్రత్యేక అంశంగా
ఆస్తి అప్పుల పట్టీ

చెల్లించవలసిన జీతాలు	రూ 2,000	రూ		రూ	రూ.

చెల్లించవలసిన జీతాల ఖాతాలో వివ్యను ముందుకు తీసుకువెడతారు. వచ్చే అకౌంటింగ్ సంవత్సర ప్రారంభంలో ఈ ఖాతాను డెబిట్ చేసి జీతాల ఖాతాను క్రెడిట్ చేస్తూ ఒక చిట్టా వద్దు రాసి ఈ ఖాతాను మూసివేస్తారు. పైన చూపించిన పద్ధతి అని చెల్లించవలసిన ఖర్చులకు వర్తిస్తుంది.

అవగాహన ప్రశ్న – 1
ఈ కింది వ్యవహారానికి వర్గణాలు పద్దును రాయండి. డిసెంబరు నెలకు వేతనాలు రూ.1500 చెల్లించలేదు.

16.3 రావలసిన ఆదాయం

చెల్లించవలసిన ఖర్చులు ఉండి చెల్లించవల్సిందే రావలసిన ఆదాయాలుండి రాకుండా కూడా ఉంటాయి. ప్రస్తుత అకౌంటింగ్ కాలంలో అర్జితమై ఆ కాలంలో ఇంకా రాకుండా ఉన్న ఆదాయాన్ని రావలసిన ఆదాయం అంటాం. ఉదాహరణకు ఒక వ్యాపారస్తుడు తన పుస్తకాలను ప్రతి సంవత్సరం డిసెంబరు 31న ముగిస్తూ ఉంటాడు. 1989, జనవరి 1న అతడు రూ. 10,000ల మొత్తాన్ని సంవత్సరానికి 6 శాతం వడ్డీ వచ్చేవ ప్రతి ఆర్థికసంవత్సరానికి చెల్లించే పద్ధతిలో ఉన్న ప్రభుత్వపు సెక్యూరిటీలో పెట్టుబడి పెట్టాడు. 1989 జూన్ 30న రావలసిన వడ్డీ వచ్చిందనుకొని డిసెంబరు 31, 1989న రావలసిన వడ్డీ ఇంకా రాలేదనుకొందాం. అప్పుడు డిసెంబరు 31, 1989న గడువై రావలసిన వడ్డీని 'రావలసినవడ్డీ" అంటారు. ముగింపు లెక్కలను తయారు చేసే ముందు రావలసిన వడ్డీని పుస్తకాలలోకి తీసుకురావలసి ఉంటుంది. అప్పుడే ప్రస్తుత కాలానికి సంబంధించిన మొత్తం ఆదాయాన్ని ఖాతాలలో చూపించడానికి వీలుంటుంది.
రావలసిన ఆదాయానికి రాయ వలసిన పద్ధతులు పద్దు ఈ విధంగా ఉంటుంది.

రావలసిన ఆదాయం ఖాతా Dr.
To ఆయా ఆదాయపు ఖాతా
(రావలసిన ఆదాయం నిమిత్తమై)

అదే విధంగా ప్రస్తుత అకౌంటింగ్ , కాలానికి సంబంధించిన ఆదాయం అయిఉండి, వచ్చే అకౌంటింగ్ కాలంలో చెల్లించవలసిన గడువు అయిఉండి రావలసి ఉన్నట్లయితే, దాన్నికూడా ఖాతా లోకి తీసుకురావాలి – దాన్ని "ప్రాప్తిస్తున్న ఆదాయం" లేదా "ప్రాప్తిస్తున్నా గడువుకాని ఆదాయం" అంటారు. దీనికి రాయవలసిన చిట్టా పద్దు ఏమిటంటే.

ప్రాప్తిస్తున్నా కానీ గడువు కాని ఆదాయం ఖాతా Dr.
To ఆయా ఆదాయపు ఖాతా
(ప్రాప్తిస్తున్న కానీ, గడువు కాని ఆదాయం నిమిత్తమై)

ముగింపు లెక్కలలో అవలంబించే విధానం.

రావలసిన లేదా ప్రాప్తిస్తున్న ఆదాయపు మొత్తాన్ని (1) లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు ఆయా ఆదాయానికి కూడికగాను (ప్రస్తుత కాలానికి సంబంధించిన తదడంపల్ల) మరోసారి (2) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు ప్రత్యేక అంశం (రావలసి ఉంది కాబట్టి) గానూ చూపిస్తారు.

BRAOU

ఉదాహరణ –2

1989లో వచ్చిన వడ్డీ రూ.300/- సంవత్సరాంతంలో రూ. 300/- రావలసి ఉంది. అవసరమైన సర్దుబాటు పద్దు రాసి సర్దుబాటు తరవాత ఖాతాల స్థితిని చూపించండి ముగింపు లెక్కలలో రావలసిన వడ్డీ ఏవిధంగా కనిపిస్తుందో కూడా చూపండి.

జవాబు

రావలసిన వడ్డీని పుస్తకాలలోకి తీసుకురావడానికి అవసరమైన సర్దుబాటు పద్దు :

			రూ	రూ
1989	రావలసిన వడ్డీ ఖాతా Dr.		300	
డిసెం.31	To వడ్డీ ఖాతా			300
	(రావలసిన వడ్డీకిగాను)			

పై సర్దుబాటు ప్రభావమేమిటంటే, వడ్డీ ఖాతా ఇప్పుడు వాస్తవంగా వచ్చిన వడ్డీనే కాకుండా రావలసిన వడ్డీనికూడా చూపుతుంది. 'వడ్డీ రావలసి ఉంది' అనే విషయాన్ని ఖాతాలోకి తీసుకురావడం జరిగింది రావలసిన వడ్డీ అనే అంశం సంస్థకు ఆస్తి

ఆయా ఖాతాల స్థితి ఈ విధంగా ఉంటుంది

Dr. **వడ్డీ ఖాతా** Cr.

			రూ				రూ.
1989				1989			
డిసెం. 21	To లాభనష్టాల ఖాతా		600	డిసెం.31	By నగదు		300
					" కావలసిన వడ్డీ ఖాతా		300
			600				600

Dr. **రావలసిన వడ్డీ ఖాతా** Cr.

			రూ				రూ.
1989				1989			
డిసెం. 21	To వడ్డీ ఖాతా		300	డిసెం.31	By తేల్చిన నిల్వ		300

రావలసిన వడ్డీని ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు :

(1) లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు ఇదివరకే వచ్చిన వడ్డీకి కూడికగా –

Dr. **లాభనష్టాల ఖాతా** Cr.

						రూ.	రూ
				By వడ్డీ		300	
				కూ. రావలసింది		300	
						----	600

(2) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపు ప్రత్యేక అంశంగా –

ఆస్తి అప్పుల పట్టీ

					రూ.
			By రావలసిన వడ్డీ		300

BRAOU

రావలసిన వడ్డీ నిల్వను ముందుకు తీసుకువెడతారు. వచ్చే సంవత్సరం ప్రారంభంలో తల కిందుల (reverse) పద్దు రాసి, వడ్డీ ఖాతాకు మళ్ళించి మూసి వేస్తారు.

పైన చూపిన విధానాన్ని అన్ని రావలసిన ఆదాయాలకు అవలంబించ వలసి ఉంటుంది.

అవగాహన ప్రశ్న –2

కింది వ్యవహారానికి సర్దుబాటు పద్దు రాయండి.

సంవత్సరాంతంలో రావలసిన అద్దె రూ. 1,000

విలంబితాలు :

16.4 ముందుగా చెల్లించిన ఖర్చులు

ఒక్కొక్కప్పుడు బీమా ప్రీమియం వంటి కొన్ని, ప్రస్తుత కాలంలో చెల్లించిన ఖర్చుల ప్రయోజనాలు ఆ కాలం నుంచి మరో కాలానికి కొంతదూరం వ్యాపించి ఉంటాయి. ఆ ఖర్చు, ఇంకా ప్రయోజనం పొందవలసిన భాగాన్ని ముందుగా చెల్లించిన ఖర్చు అంటాం. అట్లాంటి సమయాల్లో ఆ ఖర్చు ఖాతాలకు సర్దుబాటు చేసి లాభ నష్టాల ఖాతాకు ప్రస్తుత కాలానికి సంబంధించిన అనుపాతపు (Proportionate) మొత్తాన్నే ఖర్చుగా రాయవలసి ఉంటుంది. ముందుగా చెల్లించిన ఖర్చును ఆస్తిగా పరిగణించడం జరుగుతుంది. ఉదాహరణకు ఖాతాలు డిసెంబరు 31న ముగిస్తారు అని, 'బీమా ప్రీమియం రూ 1200/- ఏప్రిల్ 1, 1989 నాడు తదుపరి సంవత్సర కాలానికి చెల్లించారు అనుకొందాం. మొదట 9 నెలలకు ప్రీమియం రూ. 900/-, (ఏప్రిల్ 1, 1989 నుంచి డిసెంబరు 31, 1989 వరకు) ప్రస్తుత సంవ్సరానికి సంబంధించింది మిగతా 3 నెలలకు ప్రీమియం రూ. 300- (జనవరి 1, 1990 నుంచి మార్చి 31, 1990 వరకు) వచ్చే సంవత్సరానికి సంబంధించింది అయి ఉంటుంది. అందువల్ల మూడు నెలల ప్రీమియంను ముందుగా చెల్లించిందిగా భావించవలసి ఉంటుంది. ప్రస్తుత సంవత్సరపు లాభనష్టాల ఖాతాలో దీన్ని తీసుకోరాదు.

ముందుగా చెల్లించిన ఖర్చుకు కింది చిట్టా పద్దు ద్వారా సర్దుబాటు చేస్తారు.

1989 డిసెం.31	ముందుగా చెల్లించిన ఖర్చు ఖాతా Dr. To ఆయా ఖర్చు ఖాతా (ముందుగా చెల్లించిన ఖర్చుకు సర్దుబాటుకుగాను)		రూ 300	రూ 300

ముగింపు లెక్కలలో అనుసరించే పద్ధతి

ముందుగా చెల్లించిన ఖర్చు మొత్తాన్ని (1) ఆయా ఖర్చులనుంచి వర్తక, లాభనష్టాల ఖాతాలో తగ్గింపుగా చూపించి (అది తదుపరి కాలానికి సంబంధించిందై ఉండటం వల్ల) (2) ఆస్తి అప్పుల పట్టీలో ప్రత్యేక అంశంగా ఆస్తుల వైపు చూపాలి. (అది ప్రయోజనం ఇంకా పొందవలసిన ముందు చెల్లింపును సూచిస్తున్న ఆస్తి కాబట్టి).

ఉదాహరణ – 3

1989 అక్టోబరు 1 న, సెప్టెంబరు 30, 1990 తో అంతమయ్యే సంవత్సరానికి గాను అగ్ని బీమాపాలసీపై రూ. 600/- ప్రీమియం చెల్లించడమైంది – వ్యాపార సంస్థ పుస్తకాలను ప్రతీ సంవత్సరం డిసెంబరు 31న ముగిస్తారు. డిసెంబరు 31 1989న అవసరమైన సర్దుబాటును చెప్పి, ఆ సర్దుబాటును తరవాత ఆవర్జా ఖాతాలు ఏవిధంగా చూపిస్తాయో చూపించండి. ముగింపు లెక్కలలో ముందుగా చెల్లించిన బీమా ఏవిధంగా కనిపిస్తుందో కూడా చూపించండి.

BRAOU

9 వెంలకు (జనవరి 1, 1990 నుంచి, సెప్టెంబరు 30 1990 వరకు) బీమా ప్రీమియం రూ.450 లు అడ్వాన్సుగా చెల్లించడమైంది. అందువల్ల ఈ మొత్తాన్ని ముందుగా చెల్లించిందిగా పరిగణించాలి. కింది చిట్టా పద్దులో ఆ సర్దుబాటు చేస్తారు.

1989			రూ	రూ
డిసెం.31	ముందుగా చెల్లించిన బీమా	Dr.	450	
	To బీమా ఖాతా			450
	(ముందుగా చెల్లించిన బీమాకు సర్దుబాటుకుగాను)			

పై సర్దుబాటు ప్రభావం ఏమిటంటే బీమా ప్రీమియం సమగ్రంకాని భాగపు మొత్తానికి తగ్గిపోతుంది. ఈ మొత్తం ముందుగా చెల్లించిన బీమా ఖాతాకు డెబిట్ అయి ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు కనిపిస్తుంది.

పై సర్దుబాటు తరవాత ఆయా ఖాతాలు ఈ విధంగా కనిపిస్తాయి.

Dr. **బీమా ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
అక్టో. 1	To నగదు ఖాతా		600	డిసెం31	By ముందుగా చెల్లించిన బీమా ఖాతా		450
					" లాభనష్టాల ఖాతా		150
			600				600

Dr. **ముందుగా చెల్లించిన బీమా ఖాతా** Cr.

1989			రూ.	1989			రూ.
డిసెం.31	To బీమా ఖాతా		450	డిసెం31	By తేల్చిన విల్వ		450

ముందుగా చెల్లించిన బీమా ముగింపు లెక్కలలో ఈ విధంగా కనిపిస్తుంది.

1. లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు అంకణాలో ఇచ్చిన బీమా అంశం నుంచి తగ్గింపు గానూ

Dr. **లాభనష్టాల ఖాతా** Cr.

	రూ.	రూ.			రూ.
To బీమా ఖాతా	600				
తీ ముందుగా చెల్లించినది	450	150			

BRAOU

2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు ప్రత్యేక అంశంగానూ :

Dr. ఆస్తి అప్పుల పట్టీ Cr.

		రూ.		రూ.	రూ.
			ముందుగా చెల్లించిన బీమా		450

ముందుగా చెల్లించిన బీమా ఖాతాను, తదుపరి సంవత్సరంలో తల క్రిందుల (reverse) పద్ధ రాసి మళ్ళిస్తారు. వైన చెప్పిన విధానాన్ని ముందుగా చెల్లించిన ఖర్చులకు అనుసరించాలి.

అవగాహన ప్రశ్న – 3
కింది వ్యవహారానికి సర్దు బాటు పద్ధ రాయండి.

మూడు నెలంకు వేతనాలు రూ. 500 అడ్వాన్సుగా చెల్లించడమైంది.

16.5 ముందుగా వచ్చిన ఆదాయం

ఒక్కొక్కప్పుడు ఒక కాలంలో సమాకాలిన ఆదాయం పూర్తిగా ఆకాలానికే చెందకుండా, కొంత భాగం తరవాత కాలానికి చెందిందై ఉండవచ్చు. అట్లాంటి భాగాన్ని ఆర్జించని లేదా సమాప్తి పొందని ఆదాయం అంటారు. ఈ మొత్తాన్ని ఆ కాలపు లాభ నష్టాల ఖాతాలో చూపించ కూడదు. ఎందుకంటేఆ ఆదాయానికి సంబంధించిన సేవలను ఇంకా అందించ వలసి ఉండవచ్చు. ఉదాహరణకు ఒక వ్యాపారస్తుడు 1989 జూలై 1 న తన భవనాన్ని సంవత్సరికి అద్దె రూ. 6,000 ముందుగా చెల్లించే పద్ధతిపై కిరాయికి యిచ్చాడని అనుకొందాం. అతడు తన పుస్తకాలను డిసెంబరు 31న మూసేటట్లయితే మొదటి ఆరు నెలల (జూలై 1, 1989 నుంచి 1989 డిసెంబరు 31 వరకు) అద్దె మాత్రమే ఆర్జించినదై ఉండి మొగిలిన మొత్తం ముందుగా వచ్చిందై ఉంటుంది. అందువల్ల డిసెంబరు 31, 1989న ఆర్జించిన ఆదాయం రూ. 3,000/– ఈ ఆర్జించిన ఆదాయాన్ని ప్రస్తుత కాలపు ఆదాయంగా తీసుకోకూడదు. అందువల్ల దానికి సర్దుబాటు అవసరం.

ఆర్జించని ఆదాయాన్ని కింది చిట్టా పద్ధతో సర్దుబాటు చేస్తారు.

1989			రూ.	రూ.
డిసెం.31	అద్దె ఖాతా Dr.		3,000	
	To ముందుగా వచ్చిన ఆదాయం ఖాతా			3,000
	(ముందుగా వచ్చిన ఆదాయానికి సర్దుబాటుకు గాను)			

ముగింపు లెక్కలలో అనుసరించే పద్ధతి

ఆర్జించని ఆదాయాన్ని ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు.

1. లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు ఆయా ఆదాయపు ఖాతా నుంచి తగ్గింపుగా (అది ప్రస్తుతకాలానికి సంబంధించింది కాక పోవడం వల్ల)
2. ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు ఒక ప్రత్యేకాంశంగా (ఆర్జించని ఆదాయానికి ఇంకా సేవలు అందించని కారణం వల్ల.

BRAOU

ఉదాహరణ – 4

1989 లో మూసివేసిన అద్దె రూ. 6,000లలో, వచ్చే సంవత్సరపు రూ. 3,000– కలిపి ఉన్నా అవసరమైన సర్దుబాటు పద్దు రాసి, దానికవసరమైన ఖాతాలను చూపండి. ముగింపు లెక్కలలో ముందుగా వచ్చిన అద్దెను వివరంగా చూపిస్తూ కూడా తెలపండి.

జవాబు

ఆర్జించిన అద్దె రూ. 3,000/– ఈ సర్దుబాటు కింది చెల్లా పద్దు ద్వారా చేయడం జరుగుతుంది.

1989 డిసెం.31	అద్దె ఖాతా Dr. To ముందుగా వచ్చిన అద్దె ఖాతా (ముందుగా వచ్చిన అద్దెకు సర్దుబాటుకు గాను)		రూ. 3,000	రూ. 3,000

ఈ చెల్లా పద్దు ప్రభావం ఏమిటంటే, వర్తమాన్ని పొందని భాగం వరకూ అద్దెను తగ్గించడం జరుగుతుంది. ఈ మొత్తం ముందుగా వచ్చిన అద్దె ఖాతాకు క్రెడిట్ అయి ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు కనిపిస్తుంది.

Dr. అద్దె ఖాతా Cr.

1989 డిసెం.31 "	To ముందుగా వచ్చిన అద్దె ఖాతా " లాభ నష్టం ఖాతా		రూ. 3,000 3,000 --- 6,000	1989	By నగదు ఖాతా		రూ. 6,000 --- 6,000

Dr. ముందుగా వచ్చిన అద్దె ఖాతా Cr.

1989 డిసెం.31	To తెల్పిన వస్తు		రూ. 3,000	1989	By అద్దె ఖాతా		రూ. 3,000

ముందుగా వచ్చిన అద్దె మొత్తాన్ని ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు.

1. లాభ నష్టం ఖాతాలో క్రెడిట్ వైపున అంకణాలోని అద్దె అంశం నుంచి తగ్గింపుగా

Dr. లాభ నష్టం ఖాతా Cr.

		రూ.	రూ.		రూ 6,000 3,000	రూ. 3,000
				By అద్దె ఖాతా తీసి ముందుగా వచ్చింది		

2. ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు ప్రత్యేకాంశంగా :

ఆస్తి అప్పుల పట్టీ

ముందుగా వచ్చిన అద్దె	రూ.	రూ 3,000		రూ.	రూ

ముందుగా వచ్చిన అద్దె ఖాతాను, తరువాత సంవత్సర ప్రారంభంలో తలకిందులు (reverse) పద్దుతో మళ్ళిస్తారు

BRAOU

ఇదే పద్ధతిని ఇతర అన్ని ముందుగా వచ్చిన ఆదాయాలకు అనువరిస్తారు.

అవగాహన ప్రశ్న – 4
కింది వ్యవహారానికి సర్దుబాటు పద్దును రాయండి.
ఆ సంవత్సరానికి ముందుగా వచ్చిన అద్దె రూ. 2,000

16.6 రాని బాకీలు

అరువుపై సరుకులు అమ్మినప్పుడు కొన్నవాని వ్యక్తిగత ఖాతాకు ఆ వ్యవహారం మొత్తంలో ఖర్చు రాయడం జరుగుతుంది. అతడు ఋణగ్రస్తుడు అవుతాడు. తరవాత ఆ ఋణగ్రస్తుడు గడువు తేదీన సకాలంలో చెల్లించినప్పుడు ఆ ఋణం పరిష్కృతమై అతని ఖాతా ముగుస్తుంది. కొన్ని సమయాల్లో, ఖాతాదారుని నుంచి రావలసిన ఋణం వసూలు కాకపోవచ్చు. (సాధారణంగా ఖాతాదారుడు దివాలా తీయడంవల్ల) ఏ ఋణమైతే వసూలు కాకుండా పోతుందో ఆ ఋణాన్ని "రానిబాకీ" అంటారు. వ్యాపారానికి ఇది నష్టం. ఆ బాకీ వసూలు చేసే సూచన లేమి లేక పోవడం వల్ల అతని వ్యక్తిగత ఖాతాను మూసి, నష్టం వాటిల్లిందనే విషాయన్ని పుస్తకాలలో రాసుకోవలసి ఉంటుంది. లేకపోతే లాభ నష్టాల ఖాతా చూపే భాగం, ఆస్తి అప్పుల పట్టీ చూపే ఋణగ్రస్తులు (అంటే అరువు అమ్మకాల వల్ల వివిధ ఖాతా దారులనుంచి రావలసిన బాకీలు) సరయినవి కావు. ఆ రాని బాకీని కింది పద్దుతో రాస్తారు.

రానీ బాకీల ఖాతా Dr.
To ఋణగ్రస్తుల ఖాతా
(రాని బాకీని మళ్ళించడానికి)

పై పద్దు ప్రభావం ఏమిటంటే, ఋణగ్రస్తుని వ్యక్తిగత ఖాతాను మూసి వేయడం జరుగుతుంది. ఆ నష్టాన్ని నామ మాత్రపు ఖాతాఅయిన రాని బాకీల ఖాతాకు ఖర్చు రాయడం జరుగుతుంది. ఈ పద్దు అకౌంటింగు కాలంలోనే రాసి ఉన్నట్లయితే అంకణాలో (మిగతా అంశంతో బాటు) రాని బాకీల ఖాతాను కూడా చూపడం జరుగుతుంది. అంతేకాక అంకణాలో ఉన్న ఋణ గ్రస్తులు తగ్గించిన బాకీలను మాత్రమే సూచిస్తాయి. ఇట్లా అయినప్పుడు రాని బాకీల ఖాతాను లాభ నష్టాల ఖాతాకు కింది ముగింపు పద్దుతో మళ్ళిస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To రాని బాకీల ఖాతా
(రాని బాకీలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడానికిగాను)

ఋణగ్రస్తులను, ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు చూపించడం జరుగుతుంది.

రాని బాకీలను తీసివేయక ముందు అంకణాను తయారుచేసి ఉన్నట్లయితే రాని బాకీలను అంకణా వెలుపల సర్దుబాట్లలో ఒకటిగా ఇవ్వడం జరుగుతుంది. అట్లాంటి పరిస్థితులలో రాని బాకీలకు ఒక పద్దు రాయవలసిన అవసరం ఉంది. ఆ తరవాత ముగింపు లెక్కలను తయారు చేసేటప్పుడు పై పద్దు ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకోవాలి, ఇప్పుడు తీసి వేసిన ఆ రాని బాకీలను ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు.

BRAOU

1. లాభ నష్టం ఖాతాలో డెబిట్ వైపున ఒక ప్రత్యేక అంశంగా :-

లాభ నష్టం ఖాతా

	రూ.	రూ		రూ.	రూ
To రాని బాకీలు (ఇదివరకే తీసివేయడమైంది.	...				
రూ. ఇంకా రాని బాకీలు	...	...			

2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు ఋణగ్రస్తులనుంచి తగ్గింపుగా :-

ఆస్తిఅప్పుల పట్టీ

	రూ.	రూ		రూ.	రూ
			వివిధ ఋణగ్రస్తులు	...	
			తీ. ఇప్పుడు తీసివేసిన రాని బాకీలు	...	...

సూచన : 1)అంకణాలో ఇచ్చిన రాని బాకీలకు (అకౌంటింగు కాలంలోనే తీసి వేసిన రాని బాకీలు), అంకణా వెలువల సర్దుబాట్లులో ఇచ్చిన రాని బాకీలకు అమవరించే విధానంలో గల తేడా గమనించ వలసి ఉంటుంది. అంకణాలో ఇచ్చిన రాని బాకీలను ఆస్తి అప్పుల పట్టీలో ఋణగ్రస్తుల నుంచి తీసి వేయరాదు. ఎందువల్లనంటే ఋణగ్రస్తులు అప్పటికే తగ్గింపబడి ఉంటారు. అయితే సర్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీలను మాత్రం ఆస్తి అప్పుల పట్టీలో ఋణగ్రస్తుల నుంచి తగ్గించవలసి ఉంటుంది. కారణం ఋణగ్రస్తులలో కొంత మందిని ఇప్పుడు రద్దు చేయడం జరిగింది కాబట్టి అయితే రాని బాకీలను మాత్రం రెండు పరిస్థితులలోనూ లాభ నష్టాల ఖాతాలో చూపించవలసి ఉంటుంది.

2. రాని బాకీల విషయంలో వైవ చెప్పిన విధానాన్ని (లాభ నష్టాల ఖాతాలో) పుస్తకాలలో సంశయాత్మక బాకీలకు ఏర్పాటు లేనప్పుడు మాత్రమే అవలంబించాలి. అట్లాంటి ఏర్పాటు ఉన్నప్పుడు రాని బాకీల కోసం అమవరించవలసిన పద్ధతిని తరువాత వివరించడం జరుగుతుంది.

3. కొన్ని సమయాలలో, ఇది వరలో రానిబాకీగా రద్దుచేసిన బాకీ, తరువాత వసూలు (పూర్తిగానో కొంత భాగమో) కావచ్చు. అప్పుడు ఖాతాదారుని ఖాతా ఇది వరకే మూసి వేయడం జరిగింది కాబట్టి అతని ఖాతాకు, క్రెడిట్, చేయకూడదు ఆ మొత్తాన్ని నగదు ఖాతాకు డెబిట్ చేసి, "తిరిగి వసూలు చేసిన రాని బాకీలు" ఖాతాకు క్రెడిట్ చేయాలి. ఇది వ్యాపారంలో లాభం కాబట్టి దీన్ని లాభ నష్టం ఖాతాకు క్రెడిట్ వైపుకు మళ్ళించడం జరుగుతుంది.

అవగాహన ప్రశ్న – 5

కింది వాటికి అవసరమైన పద్దులు రాయండి.

i) ఋణగ్రస్తులు రూ. 50,000 – ఉన్నారు. వీరిలో రూ. 1,000 – రాని బాకీలుగా రద్దు చేయవలసి ఉంటుంది.

ii) వైవ పేర్కొన్న రాని బాకీల ఖాతాను లాభనష్టం ఖాతాకు మళ్ళించండి.

16.7 సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు

వర్తకపు కాలాంతానికి, వ్యాపారస్తుడు తనకు రావలసిన బాకీలలో ఋణగ్రస్తుడు దివాలా సూచనలుండటం వల్ల లేదా ఋణగ్రస్తుడు ఇది వరకే దివాలా దారుడుగా ప్రకటితమై కొద్ది భాగం మాత్రమే వసూలు కాగల అవకాశముండటం వల్ల , కొన్ని బాకీలు సంశయాత్మకమైనవిగా భావించవచ్చు. అట్లాంటి బాకీలను సంశయాత్మక

BRAOU

బాకీలు (రాని బాకీలు అయ్యే) అని అనవచ్చు. అట్లాంటి ఆగంతుక (anticipated) నష్టాలను భరించేందుకు ప్రస్తుత వర్తకపు కాలానికి కొంత ఏర్పాటు చేస్తారు. దీన్ని సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు లేదా రాని బాకీలకోసం ఏర్పాటు అంటారు. కింది పద్ధతో ఆ ఏర్పాటు చేస్తారు :

లాభ నష్టాల ఖాతా Dr.
To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా
(సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినందుకుగాను)

సాధారణంగా, ఒక వర్తకపు కాలాంతంలో ఉన్న ఋణగ్రస్తుల నుంచి రావలసిన నిల్వలో (అంటే మొత్తం ఋణగ్రస్తులలో నుంచి రాని బాకీలు తీసివేసిన తరవాత) నిర్ణీతమైన శాతాన్ని సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటుగా తీసుకొంటారు.

ప్రస్తుత కాలంలో, వాస్తవికంగా నష్టాలు ఏమీ జరగినప్పటికీ, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయడానికి రెండు కారణాలున్నాయి. మొదటగా, రాని బాకీల వల్ల నష్టం (వాస్తవికమైన లేదా అంచనా కట్టిన) ఆరుపు అమ్మకాల వల్ల జరుగుతుంది. అందువల్ల అట్లాంటి నష్టం ఆరుపు అమ్మకాలు జరిగిన కాలానికి సంబంధించిందై ఉండటం వల్ల ఆ కాలపు లాభ నష్టాల ఖాతాకే ఖర్చు రాయ వలసి ఉంటుంది. రెండోది ఏమిటంటే ఆస్తి అప్పుల పట్టీలో ఋణగ్రస్తులను వారి నుంచి వసూలవగల మొత్తానికి మాత్రమే చూపాలి. అందువల్ల కొన్ని బాకీల నుంచి వసూలు సంశయాత్మకమైనట్లయితే, ఋణగ్రస్తులను అంచనా కట్టి నష్టాన్ని తీయకుండా, వాటి పుస్తకపు విలువకు చూపడం సబబైంది కాదు.

సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటును ఆర్థిక ఖాతాలలో ఈ విధంగా చూపిస్తారు.

1. లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ఒక ప్రత్యేక అంశంగా :

Dr. లాభనష్టాల ఖాతా Cr.

	రూ.	రూ.		రూ	రూ.
To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు		...			

2. ఆస్తి అప్పులు పట్టీలో, ఆస్తులవైపు ఋణగ్రస్తుల నుంచి తగ్గింపుగా –

ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ	రూ.
			వివిధ ఋణగ్రస్తులు	...	
			తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	...	...

సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు నిల్వను తరవాత కాలానికి ముందుకు తీసుకు వెడతారు.

అవగాహన ప్రశ్న – 6

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు పద్ధతులు పద్ధతి రాయండి.

BRAOU

16.8 రాని బాకీల ఖాతా, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలకు అవలంబించే పద్ధతి

పుస్తకాలలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు లేనప్పుడు రాని బాకీలను లాభనష్టాల ఖాతాకు మళ్ళించాలని మనం తెలుసుకొన్నాం. ఇప్పుడు రాని బాకీల ఖాతా సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా రెండూ ఉన్నప్పుడు ఏం చేయాలో తెలుసుకొందాం.

1. ఒక వర్తకపు కాలానికి ప్రత్యేకముగా సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేస్తున్నప్పుడు :

ఇట్లాంటప్పుడు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయవలసి ఉంటుందని, పద్దుబాట్లలో ఇవ్వడం జరుగుతుంది. ఏర్పాటును చేస్తున్నప్పుడు కింది వాదాలన్ని అవలంబించ వలసి ఉంటుంది.

(a) పద్దుబాట్లలో ఇచ్చిన రానిబాకీలను కింది పద్దు ద్వారా రద్దు చేయవలసి ఉంటుంది.

రాని బాకీల ఖాతా Dr.
To ఋణగ్రస్తుల ఖాతా
(రాని బాకీలను రద్దు చేసినందువల్ల)

(b) రాని బాకీల ఖాతాను (అంకణా లోపల, వెలుపల రెండుచోట్ల ఇచ్చిన రాని బాకీలతో కూడింది) లాభ నష్టాల ఖాతాకు కింది ముగింపు పద్దు ద్వారా మళ్ళిస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To రాని బాకీల ఖాతా
(రాని బాకీలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడానికి)

(c) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఇప్పుడు అంకణా వెలుపల పద్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీలను తీసిన తరవాత ఉండే ఋణగ్రస్తుల పైన్నై లెక్కిస్తారు. ఏర్పాటు చేయడానికి కింది పద్దును రాస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా
(సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినందుకు)

"రాని బాకీలు" "సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు" అనే అంశాలను ముగింపు లెక్కలలో కింది విధంగా చూపిస్తారు.

1) లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపు

Dr. లాభనష్టాల ఖాతా Cr.

	రూ.	రూ.		రూ	రూ.
To రాని బాకీలు	...				
రూ. ఇంకమూ రాని బాకీలు	....				
To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు		...			

BRAOU

2. ఆస్తి అప్పుల పట్టీలో, అప్పులవైపు

ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ	రూ.
			ఋణగ్రస్తులు	...	
			వి. పద్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీలు	...	
				...	
			వి.సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	...	...

2. కిందటి కాలానికి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు నిల్వను అంకణాలో ఇచ్చినప్పుడు, ప్రస్తుత కాలానికి కూడా ఏర్పాటు అవసరమైనప్పుడు :

ఒక పద్దకాలంలో చేసిన ఏర్పాటును (సంశయాత్మక బాకీల ఏర్పాటు) తరవాత కాలానికి ముందుకు తీసుకు వెళతారని మనం తెలుసుకొన్నాం. అందువల్ల ఏర్పాటు ఉన్నప్పుడు, వాస్తవికంగా ప్రస్తుత సంవత్సరం తద్దు అయిన రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాకు మళ్లించాలి. (ఆ ఏర్పాటు అట్లాంటి నష్టాలను భరించేందుకే ఉద్దేశించబడింది.) కాని లాభ నష్టాల ఖాతాకు మళ్లించరాదు. అప్పుడు ప్రస్తుత సంవత్సరానికి కావలసిన ఏర్పాటు చేయాలి.

రెండు ఏర్పాటులను (అంటే అంకణాలో కిందటి కాలం నుంచి తీసుకువచ్చిన ఏర్పాటును, పద్దుబాట్ల లో ప్రస్తుత కాలానికి అవసరమైన ఏర్పాటును) ప్రశ్నలో ఇచ్చినప్పుడు :

(a) పద్దు బాట్లలో ఇచ్చిన రాని బాకీలను కింది పద్దు ద్వారా తీసివేయవలసి ఉంటుంది :

రాని బాకీల కోసం ఖాతా Dr.
To ఋణగ్రస్తుల ఖాతా
(రాని బాకీలను రద్దు చేసినందుకు)

(b) రాని బాకీలను (అంకణా లోనం, వెలువల ఇచ్చిన రెండింటినీ) సంశయాత్మక బాకీల ఏర్పాటుకు మళ్లించాలి. దీనికి అవసరమైన చిట్టా పద్దు ఏమంటే :

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.
To రాని బాకీల ఖాతా
(రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటుకు మళ్లించడానికి)

(c) ఇప్పుడు కిందటి కాలపు ఏర్పాటు (సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలో క్రెడిట్ వైపున కనిపిస్తున్నది) రాని బాకీల వల్ల కలిగిన నష్టాన్ని (సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాలు డెబిట్ వైపున కనిపిస్తున్నది) భర్తీ చేసుకోడానికి సరిపోతుందేమో చూడాలి. రాని బాకీల వల్ల నష్టం కిందటి కాలపు ఏర్పాటు కంటె ఎక్కువ ఉన్నట్లయితే ఎక్కువగా ఉన్న నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు. కొత్తగా ఏర్పాటు చేయవలసిన మొత్తాన్ని కూడా లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు. ఎక్కువ అయిన నష్టం, కొత్త ఏర్పాటుం మొత్తం సొమ్ముకు కింది పద్దును రాస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా
(అదనపు ఏర్పాటు చేసినందుకు)

అట్లా కాకుండా కిందటి కాలపు ఏర్పాటు రాని బాకీల వల్ల కలిగే నష్టం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు, మిగులుగా ఉన్న ఏర్పాటును కొత్త ఏర్పాటుతో పాల్చి చూసి లేదాను మాత్రమే లాభ నష్టాల ఖాతాలో సర్దుబాటు చేస్తారు. ఒకవేళ ఆ మిగులు కొత్త ఏర్పాటు కంటె తక్కువగా ఉంటే, రెండింటి లేదాను లాభ నష్టాల ఖాతాకు, పై

BRAOU

చిట్టా పద్దు ద్వారా డెబిట్ చేస్తారు. అయితే ఆ మిగులు కొత్త ఏర్పాటు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ఆ అధిక మొత్తాన్ని (కొత్త ఏర్పాటు కంటె ఆ మిగులు ఎంత ఎక్కువ ఉంటుందో) లాభ నష్టాల ఖాతాకు క్రెడిట్ చేస్తారు. దానికి పద్దు :

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా	Dr.
To లాభ నష్టాల ఖాతా	
(ఎక్కువగా ఉన్న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును	
లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడానికి)	

ఈ భాగాన్ని చక్కగా అర్థం చేసుకొనేందుకు, రానీ బాకీలకు, సంశయాత్మక బాకీల ఏర్పాటుకు సంబంధించిన ముఖ్యాంశాలను సంగ్రహంగా ఇక్కడ ఇవ్వడం జరిగింది.

i) రాని బాకీల వల్ల జరిగిన వాస్తవిక నష్టాన్ని తెలుసుకోవాలి. (అంటే అంకణా బయట ఇచ్చిన రాని బాకీలు కలిపి)

ii) పద్దుబాల్లలో చెప్పిన విధంగా సంశయాత్మక బాకీల కోసం కొత్త ఏర్పాటు ఎంత ఉండాలో (జరగబోయే నష్టానికి సరిపడే ఏర్పాటు) లెక్కించాలి.

iii) పైన ఇచ్చిన i) (ii) లను కలిపి ఆ వచ్చిన ఫలితపు మొత్తం నష్టాన్ని కిందటి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుతో పోల్చండి (కిందటి సంశయాత్మక బాకీల ఏర్పాటు అంకణాలో కనిపిస్తుంది)

iv) (a) ఆ మొత్తం నష్టం కిందటి ఏర్పాటు కంటె ఎక్కువ ఉన్నట్లయితే ఆ రెండింటి మధ్య తేడాను లాభ నష్టాల ఖాతాకు ఈ విధంగా డెబిట్ చేయవలసి ఉంటుంది :

Cr. **లాభనష్టాల ఖాతా** Cr.

	రూ.	రూ.		రూ	రూ.
To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	...				
కావలసిన ఏర్పాటు (కొత్తది					
కూ. రానిబాకీలు	...				
(మొత్తం రాని బాకీలు)	...				
తీ. ప్రస్తుతం ఉన్న ఏర్పాటు (పాతది)	...				

(b) మొత్త నష్టం కిందటి ఏర్పాటు కంటె తక్కువగా ఉంటే ఆ రెండింటి మధ్య తేడాను, లాభ నష్టాల ఖాతాకు ఈ విధంగా క్రెడిట్ చేయాలి

Dr. **లాభ నష్టాల ఖాతా** Cr.

	రూ.	రూ.		రూ	రూ.
			By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు :	...	
			ప్రస్తుతపు ఏర్పాటు : (పాతది)		
			తీ. రాని బాకీలు (మొత్తం రాని బాకీలు)	...	
			తీ. కావలసిన ఏర్పాటు (కొత్తది)	...	
				...	...

BRAOU

ఆస్తి అప్పుల పట్టీలో సంశయాత్మక బాకీలో కొత్త ఏర్పాటును (వర్తుబాల్లలో చూపిన రాని బాకీతో సహా) మాత్రమే ఋణగ్రస్తుల నుంచి తీసి వేయాలి. కాని లాభ నష్టాల ఖాతాలో చూపిన మొత్తం మాత్రం కాదు.

ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ	రూ.
			వివిధ ఋణగ్రస్తులు	...	
			తీ. రాని బాకీలు (పట్టీలో చూపినవని)	...	
			తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	...	...

ఉదాహరణ – 5

1988 జనవరి 1 న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ. 1,800/- ఉంది. ఈ సంవత్సరం రాని బాకీలు రు. 500/- అయ్యాయి. 1988 డిసెంబరు 31 న ఋణగ్రస్తులు రూ. 41,000/- ఉన్నారు. వీరిలో రూ. 1,000/- రాని బాకీలుగా రద్దు చేయవలసి ఉంటుంది. 1989 డిసెంబరు 31 న ఋణగ్రస్తులు రూ. 26,400/- ఉన్నారు. వీరిలో రూ. 400 లు రాని బాకీలుగా తీసివేయవలసి ఉంటుంది. ఈ సంస్థ ఋణగ్రస్తులపై 5 శాతం సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేస్తూ ఉంటుంది.

చిట్టా వద్దులు రాసి 1988 ,1989 సంవత్సరాలకు రాని బాకీల ఖాతాను లాభనష్టాల ఖాతాను చూపించండి. లాభ నష్టాల ఖాతాలోను, ఆస్తి అప్పుల పట్టీలోనూ ఈ అంశాలు ఎట్లా కనిపిస్తాయో కూడా చూపండి.

జవాబు

చిట్టా

			రూ.	రూ.
1988 డిసెంబరు,31	రాని బాకీల ఖాతా Dr. To ఋణగ్రస్తుల ఖాతా (రాని బాకీలు రద్దు చేసినందుకుగాను)		1,000	1,000
"	సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Dr. To రాని బాకీల ఖాతా (రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాకు మళ్ళించినందుకు)		1,500	1,500
"	లాభ నష్టాల ఖాతా Dr. To సంశయాత్మక బాకీల కోసంఏర్పాటు ఖాతా (అధికంగా ఏర్పాటు చేయడానికి గాను)		1,700	1,700
1989 డిసెంబరు,31	రాని బాకీల ఖాతా Dr. To ఋణగ్రస్తుల ఖాతా (రాని బాకీలు రద్దు చేసినందుకుగాను)		400	400
"	సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Dr. To రాని బాకీల ఖాతా (రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాకు మళ్ళించినందుకు)		400	400
"	సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతా Dr. To లాభ నష్టాల ఖాతా (సంశయాత్మక బాకీల ఏర్పాటులో మిగులును లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)		300	300

BRAOU

ఆవర్జా

Dr. రానిబాకీల ఖాతా Cr.

1988		రూ	1988		రూ.
డిసెం.31	To ఋణగ్రస్తులు	500	డిసెం.31	By సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతా	1,500
	To ఋణగ్రస్తులు	1,000			
		1,500			1,500
1989			1989		
డిసెం.31	To ఋణగ్రస్తులు	400	డిసెం.31	By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా	400

Dr. సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Cr

1988		రూ	1988		రూ.
డిసెం.31	To రానిబాకీలఖాతా	1,500	జనవరి.1	By తెచ్చిన నిల్వ	1,800
"	To తేల్చిన నిల్వ	2,000	డిసెం.31	By లాభనష్టాల ఖాతా	1,700
		3,500			3,500
1989			1989		
డిసెం.31	To రానిబాకీలఖాతా	400	జనవరి1	By తెచ్చిన నిల్వ	2,000
"	To లాభనష్టాల ఖాతా	300			
"	To తేల్చిన నిల్వ	1,300			
		2,000			2,000
			1989		
			జనవరి1	By తెచ్చిన నిల్వ	1,300

Cr. 1988 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి లాభ నష్టాల ఖాతా Cr.

	రూ.	రూ.		రూ	రూ.
To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు :					
కావలసిన ఏర్పాటు	2,000				
కూ. రానిబాకీలు	1,500				
	3,500				
తీ. ప్రస్తుతపు ఏర్పాటు	1,800				
		1,700			

BRAOU

1988 డిసెంబరు 31న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ	రూ.
			వివిధ ఋణగ్రస్తులు	41,000	
			తీ. రాని బాకీలు	1,000	
				40,000	
			తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	2,000	
					38,000

Dr. **1988 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి లాభ నష్టాల ఖాతా** Cr.

	రూ.	రూ.		రూ	రూ.
			By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు		
			ప్రస్తుతపు ఏర్పాటు	2,000	
			తీ. రాని బాకీలు 400		
			తీ. కావలసిన ఏర్పాటు 1,300		
				1,700	
					300

1989 డిసెంబరు 31న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ	రూ.
			వివిధ ఋణగ్రస్తులు	26,400	
			తీ. రాని బాకీలు	400	
				26,000	
			తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	1,300	
					24,700

16.9 ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు

అరువుపై అమ్మకాలు జరిగినప్పుడు వ్యాపారస్తుడు, సాధారణంగా తన ఋణగ్రస్తులకు వగదు డిస్కౌంట్‌ను ఇస్తాడు. వారి నుంచి నగదు సకాలంలో వచ్చినపుడు ఈ డిస్కౌంట్ ఇస్తాడు. అకౌంటింగు కాలంలో ఇచ్చిన డిస్కౌంట్‌ను, నగదుపుస్తకంలో రికార్డుచేసి అక్కడి నుండి ఋణగ్రస్తుల వ్యక్తిగత ఖాతాలలో క్రెడిట్‌వైపు నమోదు చేస్తారు. అకౌంటింగ్ కాలాంతానికి వ్యాపారస్తుడు, ఋణగ్రస్తులు చెల్లించవలసిన సొమ్ముపై తమ బకాయిలను సకాలంలో చెల్లించడానికి(వచ్చే సంవత్సరంలో) ఎంత మొత్తం డిస్కౌంట్లుగా ఇవ్వవలసి ఉంటుందో అంచనా కట్టడానికి అవసరమైన ఏర్పాటు చేస్తాడు. ఆ ఏర్పాటును "ఋణగ్రస్తుల డిస్కౌంట్ల కోసం ఏర్పాటు" అంటారు. ఇట్లా ఇవ్వవలసిన డిస్కౌంట్ల మొత్తాన్ని సాధారణంగా, సంశయాత్మక బాకీల ఏర్పాటు తీసిన తరవాత ఉండే ఋణగ్రస్తుల నిల్వపై ఒక నిర్ణీతమైన శాతంగా లెక్కిస్తారు. అప్పుడు కింది పద్ధతిలో అవసరమైన ఏర్పాటును చేస్తారు.

లాభ నష్టాల ఖాతా ..... Dr.
To ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా
(ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు చేసినందులకుగాను)

BRAOU

ఈ డిస్కౌంట్, ప్రస్తుత కాలంలో జరిగిన అరువు అమ్మకాల పైనే ఇస్తారు. కాబట్టి దాన్ని ప్రస్తుత కాలపు నష్టంగా భావించి, లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. కాని ఋణగ్రస్తుల వ్యక్తిగత ఖాతాలకు మాత్రం క్రెడిట్, చెయ్యరు ఎందువల్లనంటే ఆదివారికి ఇంకాయివ్వలేదు కాబట్టి

డిస్కౌంట్ కొసం ఏర్పాటుమ ముగింపు లెక్కింలో ఈ విధంగా చూపిస్తారు.

i) లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపున ప్రత్యేక అంశంగా –

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

	రూ	రూ		రూ	రూ
To ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు	.....				

ii) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులపైపు వివిధ ఋణగ్రస్తుల నుంచి తగ్గింపుగా

ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ	రూ.
			వివిధ ఋణగ్రస్తులు	....	
			తీ. డిస్కౌంట్ కోసం ఏర్పాటు	.....	.....

ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటును తదుపరి కాలానికి ముందుకు తీసుకు వెడతారు. తరవాత కాలంలో ఇచ్చిన డిస్కౌంట్లకు, ఋణగ్రస్తులపై డిస్కౌంట్ల కోసం ఏర్పాటుకు అవలంబించవలసిన పద్ధతి రాని బాకీలకు, సంశయాత్మక బాకీల ఏర్పాటుకు అవలంబించిన పద్ధతిలాగానే ఉంటుంది.

అవగాహన ప్రశ్న – 7

ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు ఏమిటి?

16.10 ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు

ఋణగ్రస్తులకు సకాలంలో చెల్లింపుకు డిస్కౌంట్ ఇచ్చినట్లుగానే సకాలంలో చెల్లించినందుకుగాను ఋణదాతల నుంచి కూడా డిస్కౌంట్ లభిస్తుంది. అకౌంటింగ్ కాలంలోపచ్చిన డిస్కౌంట్‌ను నగదు పుస్తకంలో రాసి అక్కడ నుంచి ఋణదాతల వ్యక్తిగత ఖాతాలకు డెబిట్ చేస్తారు. అకౌంటింగ్ కాలంతంలో, వ్యాపారస్తుడు, వచ్చేకాలంలో ఋణదాతల నుంచి లభించబోయే డిస్కౌంటుకు, ఋణగ్రస్తులపై డిస్కౌంట్‌కు ఏర్పాటు చేసినట్లుగానే ఏర్పాటు చేయదలచవచ్చు. దీన్ని ఈ క్రింది పద్ధ ద్వారా చేస్తారు.

ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.
To లాభ నష్టాల ఖాతా
(ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు చేసినందుకుగాను)

BRAOU

వర్తకపు కాలాంతంలో ఉన్న ఋణదాతం నిల్వలపై ఒక నిర్ణీత శాతంగా, ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు చేస్తారు. ముగింపు లెక్కింలో అది ఈ విధంగా కనుపిస్తుంది.

i) లాభ నష్టం ఖాతా క్రెడిట్ వైపున ప్రత్యేక అంశంగా –

Dr. లాభ నష్టం ఖాతా Cr.

	రూ	రూ		రూ	రూ
			By ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు	.....	

ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు ఋణదాతల నుంచి తగ్గింపుగా

ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ	రూ.
వివిధ ఋణదాతలు	.....				
తీ. డిస్కౌంట్ కోసం ఏర్పాటు	.....	.....			

ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటును తరవాత కాలానికి ముందుకు తీసుకు వెళతారు. తరువాత కాలంలో వచ్చిన డిస్కౌంట్లు అప్పుడు ఉన్న ఏర్పాటు సెట్ ఆఫ్ చేస్తారు.

అవగాహన ప్రశ్నలు – 8

i) ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు పద్దుబాటు పద్దును రాయండి?
ii) కింది వాటిని వ్యక్తిగత ఖాతా, వాస్తవిక ఖాతా, నామమాత్రపు ఖాతాల కింద వర్గీకరించండి.

a) వర్తకపు ఖాతా
b) లాభనష్టాల ఖాతా
c) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా
d) ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా
e) సమాప్తంకాని బీమా ఖాతా
f) డిస్కౌంట్ ఖాతా
g) కొనుగోలు ఖాతా
h) అమ్మకాల ఖాతా
i) వసూలు బిల్లుల ఖాతా

16.11 సారాంశం

ముగింపులెక్కలు తయారు చేసేటప్పుడు చేయాల్సిన పద్దుబాట్లు చెల్లించాల్సిన ఖర్చులు, రావలసిన ఆదాయాలు, ముందుగా చెల్లించిన ఖర్చులు, ముందుగా వచ్చిన ఆదాయాలు, రాబాకీలు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఋణగ్రస్తులపై, ఋణదాతలపై డిస్కౌంట్ల కోసం ఏర్పాట్లు – ఈ భాగంలో వివరంగా చర్చించడమైంది.

BRAOU

పైన చెప్పిన పద్ధతుల్ని కింద పట్టిక ద్వారా చూపడమైంది.

	అంశం	వర్తకపు ఖాతా లేదా లాభనష్టాల ఖాతా	ఆస్తి అప్పుల పట్టి
1	చెల్లించవలసిన లేదా ప్రాప్తించిన ఖర్చులు	వర్తకపు ఖాతాలో లేదా లాభనష్టాల ఖాతాలో సందర్భాను సారంగా డెబిట్ వైపు దానికి సంబంధించిన ఖర్చు అంశానికి కూడాలి.	ఆస్తి అప్పుల పట్టిలో అప్పులవైపు చూపాలి
2	రావలసిన లేదా ప్రాప్తించిన ఆదాయం	లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి	ఆస్తుల వైపు చూపాలి
3	ముందుగా చెల్లించిన లేదా ప్రాప్తించిన ఖర్చులు	వర్తకపు ఖాతాలో లేదా లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు దానికి సంబంధించిన అంశం నుంచి తీసివేయాలి.	ఆస్తుల వైపు చూపాలి
4	ముందుగా వచ్చిన లేదా అసంపాదిత ఆదాయం	లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు దానికి సంబంధించిన ఆదాయం అంశం నుంచి తీసివేయాలి.	అప్పులవైపు చూపాలి
5	రాని బాకీలు	లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు చూపాలి	ఆస్తుల వైపు ఋణగ్రస్తుల నుంచి తీసివేయాలి
6	సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు (మొదటిసారిగా ఏర్పాటు)	లాభనష్టాలఖాతాలో డెబిట్ వైపు చూపాలి	ఆస్తుల వైపు ఋణగ్రస్తుల నుంచి పద్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీలను తీసివేసిన తరవాత సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు తీసివేయాలి.
7	సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు (ఇంతకు ముందే ఏర్పాటు చేసి – విత్ ఉన్నప్పుడు)	(i) పాత నిధి, రాని బాకీల మొత్తం (అంకణాల సలహా ఇచ్చిన) కంటే తక్కువగా ఉన్నట్లయితే ఆ తక్కువ మొత్తాన్ని కొత్తగా ఏర్పాటు చేసిన విధితో పాటు లా.న. ఖాతాలో డెబిట్ వైపు చూపాలి. (ii) పాత నిధి, మొత్తం రాని బాకీల కంటే ఎక్కువగా ఉండి, ఈ ఎక్కువగా ఉన్న మొత్తం కొత్తగా ఏర్పాటుచేసిన నిధి కంటే తక్కువగా ఉన్నట్లయితే ఆ తక్కువ మొత్తాన్ని లా.న. ఖాతాకు డెబిట్ చేయాలి. (iii) పాత నిధిలోని మిగులు – కొత్తగా ఏర్పాటు చేసిన నిధికంటే ఎక్కువగా ఉన్నట్లయితే – ఆ ఎక్కువ మొత్తాన్ని లా.న. ఖాతాకు క్రెడిట్ చేయాలి.	
8	ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు	లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపు చూపాలి	ఆస్తుల వైపున ఋణగ్రస్తుల నుంచి తీసి వేయాలి
9	ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు	లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి	అప్పులవైపున ఋణదాతల నుంచి తీసి వేయాలి

BRAOU

16.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

				రూ.	రూ.
1		వేతనాల ఖాతా	Dr.	1,500	
		To చెల్లించవలసిన వేతనాల ఖాతా			1,500
		(డిసెంబరు నెలకు చెల్లించ వలసిన వేతనాల నిమిత్తమై)			
2		రావలసిన అద్దె ఖాతా	Dr.	1,000	
		To అద్దె ఖాతా			1,000
		(రావలసిన అద్దె నిమిత్తమై)			
3		ముందుగా చెల్లించిన వేతనాల ఖాతా	Dr.	500	
		To వేతనాల ఖాతా			500
		(ముందుగా చెల్లించిన వేతనాల సర్దుబాటుకు గాను)			
4		అద్దె ఖాతా	Dr.	2,000	
		To ముందుగా వచ్చిన అద్దె ఖాతా			2,000
		(ముందుగా వచ్చిన అద్దె సర్దుబాటుకుగాను)			
5	i)	రాని బాకీల ఖాతా	Dr.	1,000	
		To వివిధ ఋణగ్రస్తులఖాతా			1,000
		(రాని బాకీలను రద్దు చేసినందుకుగాను)			
	ii)	లాభ నష్టాల ఖాతా	Dr.	1,000	
		To రాని బాకీల ఖాతా			1,000
		(రాని బాకీలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)			
6		లాభ నష్టాల ఖాతా	Dr.		
		To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా			
		(సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు)			
7		లాభ నష్టాల ఖాతా			
		To ఋణగ్రస్తులమీద డిస్కౌంట్‌కోసం ఏర్పాటు ఖాతా			
		(ఋణగ్రస్తులమీద డిస్కౌంట్‌కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు)			
8	i)	ఋణదాతలమీద డిస్కౌంట్‌కోసం ఏర్పాటు ఖాతా			
		To లాభ నష్టాల ఖాతా			
		(ఋణదాతలమీద డిస్కౌంట్‌కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు)			
	ii)	వ్యక్తిగత ఖాతా – e			
		వాస్తవిక ఖాతా – g, h, i.			
		నామమాత్రపు ఖాతా – a, b, c, d, f.,			

BRAOU

16.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. కింది వాటి గురించి క్లుప్తంగా రాయండి.
   a) చెల్లించవలసిన ఖర్చులు
   b) రావలసిన ఆదాయం.

2. కింది వాటికి వివరించండి
   a) ముందుగా చెల్లించిన ఖర్చులు
   b) ముందుగా వచ్చిన ఆదాయం.

3. చెల్లించవలసిన ఖర్చులకు, ముందుగా చెల్లించిన ఖర్చులకు గల భేదం తెలపండి.
4. రావలసిన ఆదాయానికి, ముందుగా వచ్చిన ఆదాయానికి గల వ్యత్యాసం ఏమిటి?
5. కింది వాటిని వివరించండి.
   a) రాని బాకీలు
   b) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు
   c) మినహాయించిన రాని బాకీలు
6. ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు మధ్య ఉన్న వ్యత్యాసం తెలపండి.

B వ్యాస రూప ప్రశ్నలు

7. కింది పద్దుబాట్లను వివరించి, వాటిని ముగింపు లెక్కలలో ఎట్లా చూపిస్తారో తెలపండి.
   a) చెల్లించవలసిన ఖర్చులు.
   b) ముందుగా చెల్లించిన ఖర్చులు.
8. కింది వాటిని వివరించి, వాటిని ముగింపు లెక్కలలో ఎట్లా చూపుతారో తెలపండి.
   a) రాని బాకీలు
   b) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు.

అభ్యాసాలు

1. జనవరి 1, 1989 న సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు రూ.1,000 ఉంది. 1989 డిసెంబరు 31న మొత్తం ఋణగ్రస్తులు రూ. 23,500 కాని వీటిలో రూ. 500 రాని బాకీ అవడంవల్ల రద్దు వరచవలసి ఉంది. ఋణగ్రస్తులపై 5% చొప్పున ఏర్పాటును ఉంచవలసి ఉంది. చిట్టా పద్దులను రాసి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను చూపండి.
   (జవాబు : లాభ నష్టాల ఖాతాను రూ. 650 తో డెబిట్ చేయాలి)

2. జనవరి 1, 1987 న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా రు. 1,800 క్రెడిట్ నిల్వను చూపిస్తున్నది. ఆ సంవత్సరం రాని బాకీలు రు. 1,500 అయ్యాయి. 1987 డిసెంబరు 31న ఋణ గ్రస్తులు రూ.40,000 ఉన్నారు. వారిపై 5% చొప్పున సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచవలసి ఉంది. 1988 సంవత్సరంలో రాని బాకీలు రూ. 1,900 అయ్యాయి. 1988 డిసెంబరు 31న ఋణగ్రస్తులు 45,000 ఉన్నారు. వారిపై 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచవలసి ఉంది. 1989 లో రాని బాకీలు రూ. 750 సంవత్సరాంతంలో ఋణగ్రస్తులు రూ. 24,000 వీరిపై సంశయాత్మక బాకీల కోసం 5% ఏర్పాటు, డిస్కౌంట్ కోసం 2% ఏర్పాటు ఉంచవలసి ఉంది.

ఆవర్త ఖాతాను చూపి, మూడు సంవత్సరాలూ లాభనష్టాల ఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోనూ ఈ అంశాలు ఎట్లాకనిపిస్తాయో చూపండి.

BRAOU

(1987 లో లాభనష్టం ఖాతాకు డెబిట్ రూ. 1,700, 1988లో లాభ నష్టం ఖాతాకు డెబిట్ రూ. 2,150, 1989లో డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు లాభనష్టం ఖాతాకు డెబిట్ రూ. 456, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు లాభనష్టం ఖాతాకు క్రెడిట్ రూ. 300).

16.14 పదకోశం.

1. సర్దుబాటు : తగు మార్పులు చేసి ఆయా విషయాలను ఉండవలసిన రీతికి తేవడాన్ని, సర్దుబాటు అంటారు.

2. సర్దుబాటు పద్దులు : ముగింపు లెక్కలను తయారు చేసే సమయంలో తగిన సర్దుబాట్లను చేయడానికి సర్దుబాటు పద్దులు రాస్తారు.

3. రాని బాకీ : కొన్ని సమయాల్లో ఖాతాదారు నుంచి రావలసిన ఋణం వసూలుకాక పోవచ్చు. (సాధారణంగా ఖాతాదారుడి దివాలా వల్ల) ఏ ఋణమైతే వసూలు కాకుండా పోతుందో దాన్ని "రాని బాకీ" అంటారు.

4. సంశయాత్మక బాకీలు : వర్తకపు కాలాంతానికి, వ్యాపారస్తుడు తనకు రావలసిన బాకీలో ఋణగ్రస్తుడు దివాలా తీసే సూచనలుండటం వల్ల లేదా ఋణగ్రస్తుడు ఇది వరకే దివాలా దారుడుగా ప్రకటితమై కొద్ది భాగం మాత్రమే వసూలు కాగల అవకాశం ఉండటం వల్ల కొన్ని బాకీలని సంశయాత్మకమైనవిగా భావించవచ్చు. ఈ బాకీలను "సంశయాత్మక బాకీలు" అంటారు.

BRAOU

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : శ్రీ వి.వి. శాస్త్రి

భాగం – 17 : సర్దుబాట్లు – II

విషయక్రమం

17.0 ఉద్దేశాలు
17.1 పరిచయం
17.2 ముగింపు సరుకు
17.3 తరుగుదల
17.4 మూలధనం మీద వడ్డీ
17.5 సొంతవాడకాల మీద వడ్డీ
17.6 ప్రమాదాలవల్ల నష్టాలు
17.7 రిజర్వుకు బదిలీ
17.8 నికర లాభం మీద చెల్లించే కమీషన్
17.9 సర్దుబాటు పద్దుల సారాంశం
17.10 సూచనలు
17.11 సారాంశం
17.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు
17.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు
17.14 సిఫార్సు చేసిన పుస్తకాలు
17.15 పదకోశం

17.0 ఉద్దేశాలు

ఈ భాగంలో మిగతా సర్దుబాట్లేగాక, సర్దుబాట్లతో బాటు ఇచ్చే కొన్ని ఇతర అంశాలను కూడా వివరించడం జరిగింది.

ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన ఉదాహరణల సేతం అర్థం చేసుకొన్న తరవాత మీరు :

- అభ్యాసంలో ఇచ్చిన సర్దుబాట్లను చేస్తూ ముగింపు లెక్కలను తయారు చేస్తారు.
- అవసరమైన సర్దుబాటు పద్దులను రాయగలుగుతారు.

17.1 పరిచయం

గత 5 భాగాలలో (1) ఒక సంస్థ ముగింపు లెక్కలను తయారు చేసే విధానాన్ని (2) కొన్ని సర్దుబాట్లు – వాటిని ముగింపు లెక్కలలో చూపించే విధానాల గురించి తెలుసు కొన్నారు. ఈ భాగంలో (1) మిగతా సర్దుబాట్లు (2) సర్దుబాట్లతో బాటు ఇచ్చే కొన్ని ఇతర అంశాలను గురించి తెలుసు కొంటారు.

17.2 ముగింపు సరుకు

గణక కాలాంతంలో అమ్ముడు పోకుండా లేదా ఉపయోగించకుండా మిగిలి ఉన్న సరుకును ముగింపు సరుకు (Closing Stock) అంటారు. ఇంతకు ముందే 13వ పాఠ్య భాగంలో చెప్పినట్లుగా, యథార్థమైన స్థూల లాభాన్ని లేదా స్థూల నష్టాన్ని కనుక్కోడానికి గాను ముగింపు సరుకును లెక్కలోకి తీసుకోడం అవసరం. కింది సర్దుబాటు పద్దు రాస్తూ దీన్ని లెక్కలోకి తీసుకొంటారు.

ముగింపు సరుకు ఖాతా Dr.
To వర్తకపు ఖాతా
(లెక్కలోకి తీసుకొన్న ముగింపు సరుకు విలువకుగాను)

ముగింపు లెక్కలలో ముగింపు సరుకు కింది విధంగా కనబడుతుంది.

BRAOU

(i) సర్దుకపు ఖాతా క్రెడిట్ వైపున ప్రత్యేక అంశంగా కనబడుతుంది.

Dr. సర్దుకపు ఖాతా Cr.

	రూ.	By ముగింపు సరుకు	రూ. ...

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున ప్రత్యేక అంశంగా కనబడుతుంది.

ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	ముగింపు సరుకు	రూ. ...

కొన్నిసార్లు, అంకణాలోనే మిగతా అంశాలతో బాటు, స్థూల లాభం/స్థూల నష్టం, ముగింపు సరుకు కూడా ఉండవచ్చు. ఇట్లా ఉన్నప్పుడు సర్దుకపు ఖాతాను ఇంతకు ముందే తయారు చేశారని గమనించాలి. అట్లాంటప్పుడు విద్యార్థి లాభ నష్టాల ఖాతాను, ఆస్తిఅప్పుల పట్టీని మాత్రమే తయారు చేయాలి. కాబట్టి, ముగింపు సరుకును నేరుగా ఆస్తి అప్పుల పట్టీలో చూపాలి.

17.3 తరుగుదల (Depreciation)

ఒక ఆస్తి (స్థిరాస్తి) నిరంతరం వాడడం వల్లగాని లేదా మరే ఇతర కారణం వల్లగాని దాని విలువలో సంభవించే శాశ్వత తగ్గుదలను తరుగుదల (లేదా అంతమైన వ్యయం) అంటారు. యదార్థమైన లాభాన్ని లేదా నష్టాన్ని కనుక్కోడానికి తరుగుదలను ఖర్చుగా భావించి ఆకాలపు ఆదాయమ్నుంచి తీసివేయడం అవసరం. తరుగుదలను రికార్డు చేయడానికి కింది పద్దు రాయాలి.

తరుగుదల ఖాతా Dr.
To ఆస్తి ఖాతా
(తరుగుదలను తీసివేసి నందుకు)

ఈ పద్దువల్ల ఆస్తి విలువ తగ్గుతుంది. ఖర్చు (తరుగుదల) ను లెక్కలోకి తీసుకోవడమవుతుంది. తరుగుదల అంశం ముగింపు లెక్కలలో కింది విధంగా కనబడుతుంది.

(i) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ప్రత్యేక అంశంగా -

లాభ నష్టాల ఖాతా

To (ఆస్తి పేరు) మీద తరుగుదల	రూ. ...		రూ.

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున సంబంధిత ఆస్తిమంచి తగ్గింపుగా చూపుతారు.

ఆస్తి అప్పుల పట్టీ

	రూ	ఆస్తి ప్రారంభ నిల్వ ... తీ. తరుగుదల ...	రూ. ...

BRAOU

గమనిక – 1

తరుగుదలను, కాలాన్ని బట్టి, అంటే ఆస్తిని ఉపయోగించిన కాలాన్ని బట్టి లెక్క కడతారు. ఉదాహరణకు, జనవరి 1, 1989 నాడున్న యంత్రాల విలువ రూ. 60,000 లని, అదనంగా జూలై 1 న కొన్న యంత్రాల విలువ రూ. 40,000లని అనుకోండి. తరుగుదలను సంవత్సరానికి 10 శాతం చొప్పున తీసివేయాలి. ఖాతాలు డిసెంబరు 31, 1989 వాడు ముగిస్తున్నట్లయితే, ఆ సంవత్సరానికి తరుగుదల రూ.. 8,000. దీన్ని ఈ విధంగా లెక్క కట్టాలి.

రూ. 60,000 మీద సంవత్సరానికి	రూ.	6,000
రూ. 40,000 మీద 6 నెలలకు		2,000
		8,000

అదనంగా కొన్న ఆస్తులకు సంబంధించి అవి కొన్న తేదీలను ఇవ్వనట్లయితే, అదనంగా కొన్న ఆస్తుల మీద తరుగుదలను వదలివేసి, ఆస్తుల ప్రారంభ నిల్వ మీద మాత్రమే విద్యార్థి తరుగుదలను లెక్కకట్టమని సలహా.

2. కొన్నిసార్లు తరుగుదల అంశాన్ని అంకణాలోనే ఇవ్వడం జరుగుతుంది. అట్లాంటప్పుడు తరుగుదలకు సంబంధించిన పద్దును ఇంతకు ముందే రాయడం జరిగిందని, ఆస్తి పుస్తక విలువను తగ్గించడం జరిగిందని గమనించాలి. అట్లాంటప్పుడు, తరుగుదలను లాభనష్టాల ఖాతాలో మాత్రమే చూపాలి.

3. ఒక్కొక్కసారి కొన్ని ఆస్తుల విలువ పెరగవచ్చు. పెరుగుదల ఉదా : భూమి ఆస్తివిలువ పెరగడాన్ని పెంపుదల, (appreciation) అంటారు. పెరుగుదలను లెక్కలోకి తీసుకోడానికి కింది పద్ధ రాయాలి.

ఆస్తి ఖాతా Dr.
To పెంపుదల ఖాతా
(ఆస్తి విలువలో పెరుగుదలకుగాను)

పెరుగుదలను లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయవచ్చు

అవగాహన ప్రశ్నలు – 1.

కిందివాటికి పర్యాయపదాలు పదాలు రాయండి.
(i) ముగింపు నిల్వ
(ii) భవనం మీద తరుగుదల

17.4 మూలధనం మీద వడ్డీ

కొన్ని సందర్భాల్లో వ్యాపారస్తుడు తన మూలధనం మీద వడ్డీ లెక్క కట్టిన తరవాత లాభాన్ని తెలుసుకోవాలనుకొంటాడు. మూలధనం మొత్తాన్ని వ్యాపారంలో కాకుండా వేరెక్కడైనా పెట్టుబడి పెట్టినట్లయితే వడ్డీ వచ్చి ఉండేది కదా! మూలధనం మీద వడ్డీ కంటే ఎక్కువ మొత్తాన్ని వ్యాపారం నిజంగా లాభంగా ఆర్జించిందా లేదా అని తెలుసుకోడానికి వ్యాపారస్తుడు మూలధనం మీద వడ్డీ లెక్క కట్ట లాభనష్టాల ఖాతాకు చార్జి చేస్తాడు. మూలధనం మీద వడ్డీని లెక్కలోకి తీసుకోడానికి కింది చిట్టా పద్ధ రాయాలి.

BRAOU

మూలధనం మీద వడ్డీ ఖాతా Dr.
To మూలధనం ఖాతా
(మూలధనం మీద వడ్డీకి గాను)

మూలధనం ఖాతాకు ఇచ్చిన క్రెడిట్ వల్ల వ్యాపారస్తుని మూలధనం పెరుగుతుంది.

మూలధనం మీద వడ్డీని ముగింపు లెక్కలలో కింది విధంగా చూపుతారు.

(i) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ప్రత్యేక అంశంగాను

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

To మూలధనం మీద వడ్డీ		రూ. ...			రూ.

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున మూలధనానికి కలపి చూపుతారు.

ఆస్తి అప్పుల పట్టీ

మూలధనం కూ. మూలధనం మీద వడ్డీ	... ...	రూ. ...			రూ.

గణక సంవత్సరం ప్రారంభంలో మూలధనం ఖాతాలో ఉన్న నిల్వమీద 'మూలధనం మీద వడ్డీ'ని లెక్కకడతారు. ఆ సంవత్సరకాలంలో అదనంగా మూలధనాన్ని తెచ్చి ఉన్నట్లయితే, అట్లాంటి అదనపు మూలధనం మీద వడ్డీని, ఆ మూలధనం ప్రవేశపెట్టిన తేదీ నుంచి గణక సంవత్సరాంతం వరకు గల కాలానికి లెక్క కట్టాలి.

అవగాహన ప్రశ్న – 2

(i) మూలధనం మీద వడ్డీకి పద్దు రాయండి.

17.5 సొంతవాడకాల మీద వడ్డీ

మూలధనం మీద వడ్డీని అనుమతించినప్పుడు వ్యాపారస్తుని సొంతవాడకాల మీద కూడా వడ్డీని అనుమతించడం సాధారణంగా జరుగుతుంది. ఎందుకంటే వ్యాపారస్తుడు సొంతానికి వాడుకొన్న మొత్తం మీద వ్యాపారానికి వడ్డీ నష్టం కదా! సొంతవాడకాలమీద వడ్డీకి కింది పద్దు రాస్తారు.

మూలధనం ఖాతా లేదా సొంతవాడకాల ఖాతా Dr.
To సొంతవాడకాలమీద వడ్డీ ఖాతా
(సొంత వాడకాలమీద వడ్డీకిగాను)

సొంతవాడకాలమీద వడ్డీ వ్యాపారస్తుని మూలధనాన్ని తగ్గిస్తుంది. దీన్ని ముగింపు లెక్కలలో కిందివిధంగా చూపుతారు.

BRAOU

i) లాభ నష్టం ఖాతా క్రెడిట్‌వైపు ప్రత్యేక అంశంగాను

Dr.	లాభ నష్టం ఖాతా				Cr.
			By పాంతవాడకాంమీద వడ్డీ		...

ii) ఆస్తి అప్పుల పట్టీ అప్పుల వైపున మూలధనం నుంచి తగ్గింపుగా చూపుతారు

ఆస్తి అప్పుల పట్టీ

మూలధనం తీ. పాంతవాడకాంమీద వడ్డీ	... ...	...			

గమనిక

పాంతవాడకాల మీద వడ్డీని వాడుకొన్న తేదీనుంచి గణక సంవత్సరాంతం వరకుగల కాలానికి లెక్కకట్టాలి. కాని వాడుకొన్న తేదీలు ఇవ్వనప్పుడు సంవత్సరం పొడుగునా సమానంగా వాడుకొన్నాడని భావించుకొని పాంతవాడకాల మొత్తం మీద 6 నెలల కాలానికి వడ్డీ కట్టాలి.

అవగాహన ప్రశ్న – 3
పాంతవాడకాల మీద వడ్డీకి పద్ధు ఏమిటి ?

17.6 ప్రమాదాలవల్ల నష్టాలు

1. సరుకు నష్టం : కొన్నిసార్లు అగ్నిప్రమాదం వల్ల సరుకులు నాశనంగావచ్చు లేదా నష్టం జరగవచ్చు లేదా వాటిని దొంగిలించవచ్చు. ఫలితంగా ముగింపు సరుకు తగ్గిపోతుంది. స్థూల లాభం కూడా తగ్గుతుంది. కాబట్టి, వర్తక కార్యకలాపాల ఫలితాన్ని వాస్తవంగా ఉండేటట్లు తేల్చడానికి అట్లా నష్టపోయిన సరుకుల విలువను వర్తకపు ఖాతాకు క్రెడిట్ చేయాలి. అంతే కాక ఆ నష్టాన్ని లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి. ఒకవేళ సరకులను బీమా చేసి ఉన్నట్లయితే బీమా కంపెనీ అంగీకరించిన క్లెయిమ్ మొత్తాన్ని నష్టం మొత్తం నుంచి తగ్గించి వికర నష్టాన్ని మాత్రమే లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి. ఇందుకు అవసరమైన చిట్టాపద్దులు.

(a) సరుకులను బీమా చేసి ఉండకపోతే :

i) అగ్ని ప్రమాదంవల్ల/ దొంగతనంవల్ల నష్టం ఖాతా Dr.
To వర్తకపు ఖాతా
(అగ్ని ప్రమాదంవల్ల / దొంగతనం వల్ల నష్టపోయిన సరుకు విలువ)

ii) లాభనష్టాల ఖాతా ..... Dr
To అగ్ని ప్రమాదంవల్ల నష్టం/దొంగతనంవల్ల నష్టం ఖాతా
(అగ్ని ప్రమాదం వల్ల/దొంగతనం వల్ల నష్టపోయిన మొత్తాన్ని
లాభ నష్టాల ఖాతాకు మళ్ళింపు)

(b) సరుకులను బీమాచేసి ఉన్నప్పుడు :

(i) అగ్ని ప్రమాదంవల్ల / దొంగతనంవల్ల నష్టం ఖాతా Dr.
To వర్తకపు ఖాతా
(అగ్ని ప్రమాదంవల్ల / దొంగతనం వల్ల నష్టపోయిన సరుకు విలువ)

BRAOU

ii) భీమా క్లెయిమ్ ఖాతా Dr.
(భీమా కంపెనీ అంగీకరించిన మొత్తంతో)
లాభ నష్టాల ఖాతా (నికర నష్టంతో) Dr.
To అగ్ని ప్రమాదం వల్ల నష్టం / దొంగతనంవల్ల నష్టం ఖాతా
(భీమా కంపెనీ చెల్లించడానికి అంగీకరించిన మొత్తానికి, నికర నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్లించి నందుకు)

గమనిక : 1. నష్టపోయిన సరుకు విలువ మొత్తాన్ని భీమా చేసినా, చేయకపోయినా సరే, వర్తకపు ఖాతాకు క్రెడిట్ చేయాలి.

2. అగ్ని ప్రమాదం వల్ల, దొంగతనం వల్ల సంభవించిన నష్టాన్ని విలంబితరాబడి నష్టంగా భావించి మూడు లేదా నాలుగు సంవత్సరాలలో రద్దు చేయవచ్చు.

3. భీమా క్లెయిమ్ ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగా కనబడుతుంది.

2 ఇతర ఆస్తుల నష్టం : అగ్ని ప్రమాదం వల్ల గానిలేదా మరొక విధమైన ప్రమాదం వల్లగాని సంస్థ స్థిరాస్తులు నాశనం కావచ్చు. అట్లాంటప్పుడు కింది పద్దులను రాస్తారు.

a) అగ్ని ప్రమాదం వల్ల నష్టం ఖాతా /
ప్రమాదం వల్ల నష్టం ఖాతా Dr.
To ఆస్తి ఖాతా
(ప్రమాదం వల్ల నష్టానికి గాను)

(b) భీమా క్లెయిమ్ ఖాతా Dr. (ఉన్నట్లయితే)
లాభ నష్టాల ఖాతా Dr.
To అగ్ని ప్రమాదం వల్ల నష్టం ఖాతా/
ప్రమాదం వల్ల నష్టం ఖాతా
(ప్రమాదం వల్ల సంభవించిన నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)

17.7 రిజర్వుకు బదిలీ

కొన్నిసార్లు, ఊహించని, అగలతుకమైన పరిణామాలను ఎదుర్కోడానికి నికరలాభంలో కొంత మొత్తాన్ని పక్కన పెడతారు. దీన్ని "సాధారణ రిజర్వు" అంటారు. అట్లాంటప్పుడు రిజర్వుకు బదలాయించిన మొత్తం పొగా మిగిలిన నికరలాభాన్ని మాత్రమే మూలధనం ఖాతాకు మళ్లించాలి. రిజర్వుకు బదిలీ చేయడానికి అవసరమైన చిట్టాపద్దు :

లాభనష్టాలఖాతా Dr.
To సాధారణ రిజర్వు ఖాతా
(సాధారణ రిజర్వును మళ్లించిన మొత్తానికి గాను)

సాధారణ రిజర్వును ముగింపు లెక్కలలో కింది విధంగా చూపుతారు.

(i) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ప్రత్యేక అంశంగాను –

సాధారణ రిజర్వు ఖర్చు అంశం కాదని గమనించడం అవసరం. అందువల్ల దీన్ని లాభనష్టాల ఖాతాలో మిగతా ఖర్చులు, నష్టాలతో బాటు కలిపి చూపరాదు. నికర లాభాన్ని మామూలుగానే తేల్చిన తరవాత, దాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించి లాభనష్టాల ఖాతాను మూసివేయక, ఆనికరలాభాన్ని తెచ్చిన నిల్వగా చూపిస్తూ, కొనసాగించాలి. ఆ తరవాత రిజర్వుకు బదిలీ చేసిన మొత్తాన్ని ఈ విధంగా చూపాలి.

BRAOU

Dr. **లాభనష్టాల ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఖర్చులు, నష్టాలు	...	By తెచ్చిన స్థూల లాభం	...
To తేల్చిన నికర లాభం	...	By ఆదాయాలు	...
To సాధారణ రిజర్వుకు మళ్లింపు	...	By తెచ్చిన నికర లాభం	...
To నికర లాభం (మూలధనం ఖాతాకు మళ్ళింపు)	...		

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున ప్రత్యేక అంశంగా కనబడుతుంది.

ఆస్తిఅప్పుల పట్టీ

	రూ.		రూ.
సాధారణ రిజర్వు	...		...

గమనిక: అంకణాలో సాధరణ రిజర్వు ఇచ్చినట్లయితే నేరుగా ఆస్తి అప్పుల పట్టీలో చూపించాలి. ప్రస్తుత సంవత్సరపు లాభంలో కొంత మొత్తాన్ని సాధారణ రిజర్వుకు మళ్లించాలని సర్దుబాట్లలో చెప్పినట్లయితే, అట్లా మళ్ళించిన మొత్తాన్ని ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున సాధారణ రిజర్వు ప్రారంభ నిల్వకు కలిపి చూపించాలి.

17.8 నికర లాభం మీద చెల్లించవలసిన కమీషను

కొన్ని సందర్భాల్లో, సంస్థ మేనేజరుకు జీతానికి అదనంగా, లాభాల మీద కమీషన్ తీసుకునే హక్కు ఉండవచ్చు. అట్లాంటి కమీషన్ నికరలాభం మీద కొంత శాతంగా ఉండవచ్చు. ఇది రెండు విధాలుగా ఉండవచ్చు (i) కమీషన్ తీసివేయకముందున్న నికరలాభం మీద కొంత శాతంగాను లేదా (ii) కమీషన్ తీసి వేసిన తరవాత ఉన్న నికర లాభం మీద కొంతశాతంగాను ఉండవచ్చు.

(i) కమీషన్ తీసివేయక ముందున్న నికరలాభం మీద కొంత శాతం కమీషన్‌గా చెల్లించవలసి ఉన్నప్పుడు, అట్లాంటి కమీషన్‌ను కనుక్కోడానికి కింది సూత్రాన్ని ఉపయోగించాలి.

$$\text{కమీషన్} = (\text{కమీషన్ తీసివేయక ముందున్న}) \frac{\text{లాభం} \times \text{రేటు}}{100}$$

గమనిక: ఆ సంవత్సరపులాభాన్ని, కమీషన్ తప్ప మిగతా ఖర్చులన్నింటిని లెక్కలోకి తీసుకొన్న తరవాత, తేలుస్తారు.

(ii) కమీషన్ తీసివేసిన తరవాత ఉన్న లాభం మీద కొంతశాతం కమీషన్‌గా చెల్లించవలసి ఉన్నప్పుడు, కమీషన్ మొత్తాన్ని కనుక్కోడానికి కింది సూత్రాన్ని ఉపయోగించాలి.

$$\text{కమీషన్} = (\text{కమీషన్ తీసివేయక ముందున్న}) \frac{\text{లాభం} \times \text{రేటు}}{100+\text{రేటు}}$$

గమనిక : పైపద్ధతి (ii) లో కమీషన్‌తో పాటు అన్ని ఖర్చులను చార్జ్ చేసిన తరువాత ఉన్న లాభం మీద కమీషన్‌ను లెక్కించాలి. ఉదాహరణకు కమీషను 10 శాతమైతే, అట్లాంటి కమీషన్ పోగా మిగిలే లాభం రూ. 100 ఉండాలి. కాబట్టి అట్లాంటి కమీషన్ తీసివేయక ముందు ఉండవలసిన లాభం రూ. 110. (లాభం 100+ కమీషన్ 10)

చెల్లించవలసిన కమీషన్‌ను ముగింపు లెక్కలలో కింది విధంగా చూపుతారు.

(i) లాభనష్టాల ఖాతా డెబిట్ వైపున ప్రత్యేక అంశంగాను -

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

To మేనేజరు కమీషన్	రూ.		రూ.

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపున ప్రత్యేక అంశంగా (ఇంతవరకు చెల్లించలేదు కాబట్టి అప్పుగా) కనబడుతుంది.

ఆస్తి అప్పుల పట్టీ

మేనేజరుకు చెల్లించవలసిన కమీషన్	రూ. ...		రూ.

ప్రతి సర్దుబాటు కూడా ముగింపు లెక్కలలో రెండుసార్లు కనిపిస్తుందని నేర్చుకొన్నాంగదా ! కొన్నిసార్లు, కొన్ని సర్దుబాట్లు అంకణాలో కనిపించవచ్చు. అట్లాంటప్పుడు, అందుకు సంబంధించిన సర్దుబాటు పద్దులను ఇంతకుముందే రాయడమైందనీ తత్సంబంధమైన ఖాతాలను సర్దుబాటు చేయడమైందనీ గమనించాలి. అందువల్ల, కలపడానికి లేదా తీసివేయడానికి గాను మళ్ళీ సర్దుబాటు పద్దు రాయవలసిన అవసరం లేదు. ఉదాహరణకు - అంకణాను తయారు చేయడానికి ముందే తరుగుదలను తీసివేసినట్లయితే, అంకణాలో తరుగుదల అంశం ఉంటుంది. అట్లాంటప్పుడు, తరుగుదలను లాభనష్టాల ఖాతాలో చూపిస్తే చాలు. ఇందుకు సంబంధించిన ఆస్తివిలువను ఇంతకు ముందే తగ్గించారు కాబట్టి ఆస్తి అప్పులపట్టీలో ఆస్తి ఖాతా నికర విలువతో (అంకణాలో చూపిన విలువతో) కనబడుతుంది. మళ్ళీ ఆస్తివిలువ నుంచి తరుగుదలను తీసివేయరాదు.

అదేవిధంగా, అంకణాను తయారుచేయడానికి ముందే సర్దుబాటుచేసి ఉన్నట్లయితే చెల్లించవలసిన ఖర్చులు, ముందుగా చెల్లించిన ఖర్చులు, రావలసిన ఆదాయాలు, ముందుగా వచ్చిన ఆదాయాలు అంకణాలో కనబడతాయి. అట్లాంటప్పుడు 'చెల్లించవలసిన ఖర్చులు', 'ముందుగా వచ్చిన ఆదాయాల'ను నేరుగా ఆస్తిఅప్పుల పట్టీలో అప్పుల వైపున చూపాలి. అట్లాగే, 'ముందుగా చెల్లించిన ఖర్చులు', 'రావలసిన ఆదాయాల'కు సంబంధించిన అంశాలను ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపున నేరుగా చూపించాలి.

ఉదాహరణ

ఈ కింది సర్దుబాట్లకు చిట్టాపద్దులు రాయండి.

i) చెల్లించవలసిన వేతనాలు రూ. 3,000
ii) రావలసిన అద్దె రూ. 500
(iii) సంవత్సరానికి రూ 1,200 చొప్పున రెండునెలలకు ముందుగా చెల్లించిన బీమా
(iv) మొత్తం ఋణగ్రస్తులు రూ . 42,500ల నుంచి రద్దు చేయవలసిన రానిబాకీలు రూ. 2,500, సంశయాత్మక బాకీల కోసం 5% ఏర్పాటు చేయాలి. ఇంకా ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసంఏర్పాటు 2 1/2% చొప్పున చేయాలి.

(v) ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు (ఋణదాతల మొత్తం రూ. 30,000) 2% చొప్పున చేయాలి.

BRAOU

(iii) సంవత్సర ప్రారంభంలో ఉన్న మూలధనం రూ. 60,000 ఆ మూలధనం పైన వడ్డీ సంవత్సరానికి 6% కొనసాగుతుంది.

జరుగు

	పద్దు	డెబిట్	క్రెడిట్
		రూ	రూ.
i)	వేతనాల ఖాతా Dr.	3,000	
	To చెల్లించవలసిన వేతనాల ఖాతా		3,000
	(చెల్లించవలసిన వేతనాలు పద్దులోకి తెచ్చినందుకు)		
ii)	రావలసిన అద్దె ఖాతా Dr.	500	
	To అద్దె ఖాతా		500
	(రావలసిన అద్దెను పద్దులోకి తీసుకొన్నందుకు)		
iii)	ముందుగా చెల్లించిన బీమా ఖాతా Dr.	200	
	To బీమా ఖాతా		200
	(ముందుగా చెల్లించిన బీమాను సర్దుబాటు చేసినందుకు)		
iv)	రాని ఖాతాల ఖాతా Dr.	2,500	
	To ఎవరు ముట్టకట్టని ఖాతా		2,500
	(రద్దు చేసిన రాని ఖాతాకు గాను)		
	లాభ నష్టాల ఖాతా Dr.	2000	
	To వసూలు ఖాతాల కోసం ఏర్పాటు ఖాతా		2000
	(సందేహాస్పద ఖాతాల కోసం చేసిన ఏర్పాటు)		
	లాభ నష్టాల ఖాతా Dr.	950	
	To ముట్టకట్టని పైన డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా		950
	(ముట్టకట్టని పైన డిస్కౌంట్‌కు గాను చేసిన ఏర్పాటు)		
v)	ముట్టవలసిన పైన డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.	600	
	To లాభ నష్టాల ఖాతా		600
	(ముట్టవలసిన పైన డిస్కౌంట్ కోసం ఏర్పాటు)		
vi)	మూలధనం పైన వడ్డీ ఖాతా Dr.	3,600	
	To మూలధనం ఖాతా		3,600
	(మూలధనం పైన వడ్డీకి గాను)		

BRAOU

17.9 పద్దులు పద్దు వివరణ

17.17 దూరపు పద్దులు పద్దు వివరాన్ని మీరు భర్తీచేయండి.

భాగం –16

1. క్యాపిటలకు ఖర్చులు :
   ఖర్చులు ఖాతా Dr.
   To క్యాపిటలకు ఖర్చులు ఖాతా

2. రామకు అరాయింపే గాను :
   రామకు అరాయిం ఖాతా Dr.
   To అరాయిం ఖాతా

3. ముందుగా క్యాపిటల ఖర్చులు :
   ముందుగా క్యాపిటల ఖర్చుల ఖాతా Dr.
   To ఖర్చుల ఖాతా

4. ముందుగా చెల్లించిన అరాయింపే గాను :
   అరాయిం ఖాతా Dr.
   To ముందుగా చెల్లించిన అరాయిం ఖాతా

5. రాని బాకీలకు :
   రాని బాకీల ఖాతా Dr.
   To బాకీదార్ల ఖాతా

6. పెంపుడూళ్ళకు బాకీల కోసం ఏర్పాటు :
   లాభనష్టాల ఖాతా Dr.
   To పెంపుడూళ్ళకు బాకీల కోసం ఏర్పాటు ఖాతా

7. బాకీదార్ల మీద డిప్రిసియేషన్ కోసం ఏర్పాటు :
   లాభనష్టాల ఖాతా Dr.
   To బాకీదార్ల మీద డిప్రిసియేషన్ కోసం ఏర్పాటు ఖాతా

8. బాకీదారుల మీద డిప్రిసియేషన్ కోసం ఏర్పాటుకు :
   బాకీదారుల మీద డిప్రిసియేషన్ కోసం ఏర్పాటు ఖాతా Dr.
   To లాభనష్టాల ఖాతా

భాగం –17

9. ముగింపు పద్దులకు :
   ముగింపు పద్దుల ఖాతా Dr.
   To పద్దుల ఖాతా

10. తరుగుదలకు :
    తరుగుదల ఖాతా Dr.
    To ఆస్తి ఖాతా

11. మూలధనం మీద వడ్డీ గాను :
    మూలధనం మీద వడ్డీ ఖాతా Dr.
    To మూలధనం ఖాతా

12. సొంత వాడకం మీద వడ్డీ గాను :
    మూలధనం లేదా సొంత వాడకం ఖాతా Dr.
    To సొంత వాడకం మీద వడ్డీ ఖాతా

BRAOU

17.10 సూచనలు

ముగింపు లెక్కలకు సంబంధించిన లెక్కలను చేస్తున్నప్పుడు ఉపయోగపడే ఆచరణాత్మక సూచనలు కొన్ని కింద పొందుపరిచాం :

1. లెక్కను జాగ్రత్తగా చదివి మీరు చేయవలసిన దాన్ని రాసుకోండి. సాధారణంగా ముగింపు సర్దుబాటు పద్దులను రాయమని లెక్కలో అడగక పోవచ్చు. అట్లాంటప్పుడు మీరు పద్దులను రాయనక్కరలేదు.
2. అంకణాలో ఇచ్చిన అంశాల కెదురుగా వర్తకపు ఖాతాలో వచ్చే అంశాల కెదురుగా 'వ' (లేదా T) అని, లాభ నష్టాల ఖాతాలో వచ్చే అంశాల కెదురుగా 'లా.న.' (లేదా P) అని, ఆస్తి అప్పుల పట్టీలో వచ్చే అంశాల కెదురుగా 'ఆ.ఆ' (లేదా B) అని గుర్తించండి.
3. అంకణా బయట ఇచ్చిన సర్దుబాట్లను చదివి, అందుకు సంబంధించి (అంటే సర్దుబాటు చేయవలసిన) అంకణాలోని అంశాలపక్క 'వ' (లేదా A) అని, అంటే సర్దుబాటు అవసర మున్నదని గుర్తించండి.
4. ముగింపు లెక్కలలో అంశాలను చూపవలసిన క్రమాన్ని గుర్తుంచుకోండి. వర్తకపు ఖాతాను, లాభనష్టాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని ఒక్కదాని తరువాత ఒకటి తగిన శీర్షికలు ఇస్తూ తయారు చేయండి. అంకణాలో కనిపించే అంశాలను ముగింపు లెక్కలలో ఒకచోట మాత్రమే అంటే వర్తకపు ఖాతాలో గాని లేదా లాభనష్టాల ఖాతాలో గాని లేదా ఆస్తి అప్పుల పట్టీలో గాని చూపాలి. అంకణాలోని ఒక అంశాన్ని ముగింపు లెక్కలలో అది ఉండవల్సిన స్థానానికి తీసుకుపోగానే దాన్ని "టిక్" (√) చేయండి.
5. సర్దుబాటు అవసరమైన అంశానికు ఎదురుగా, రెండు చోట్ల సర్దుబాటు చేసిన తరువాత, అందుకు గుర్తుగా రెండు టిక్ మార్కులు పెట్టండి.
6. కొన్నిసార్లు డెబిట్ విల్వంను, క్రెడిట్ విల్వంను కలిపి అంకణాలో ఒకే మొత్తం వరసలో ఇవ్వవచ్చు. అట్లాంటప్పుడు, ఇతర విధంగా చెప్తే తప్ప, వాసుమాత్రపు ఖాతాలన్నింటిని ఖర్చుల ఖాతాలుగానే భావించండి.

17.11 సారాంశం

ఈ భాగంలో – ముగింపు సరుకు, తరుగుదల, మూలధనం మీద వడ్డీ, పాంతవాడకాల మీద వడ్డీ, ప్రమాదాల వల్ల నష్టాలు, రిజర్వుకు బదిలీ, నికర లాభం మీద చెల్లించే కమిషన్‌లకు సంబంధించిన సర్దుబాట్లను గురించి వివరించడమైంది. వాటి సారాంశాన్ని కింద ఇవ్వడమైంది.

	అంశాలు	వర్తకపు, లాభనష్టాల ఖాతా	ఆస్తి అప్పుల పట్టీ
1.	ముగింపుసరుకు	వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి.	ఆస్తులవైపు చూపాలి.
2.	తరుగుదల	లా.న. ఖాతాలో డెబిట్ వైపు చూపాలి	ఆస్తుల వైపు దానికి సంబంధించిన ఆస్తినుంచి తీసివేయాలి.
3.	మూలధనం మీద వడ్డీ	లా.న.ఖాతాలో డెబిట్ వైపు చూపాలి.	అప్పుల వైపు మూలధనానికి కూడాలి.
4.	పాంతవాడకాల మీద వడ్డీ	లా.న. ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి	అప్పుల వైపు మూలధనం నుంచి తీసివేయాలి.
5.	ప్రమాదాలవల్ల నష్టాలు	a) బీమా చేయబడ్డయితే : i) వర్తకపు ఖాతాకు క్రెడిట్ (ఆస్తి అయినట్లయితే ఆస్తి ఖాతాకు చేయాలి).	– ———

BRAOU

		ii) లా.న.ఖాతాకు డెబిట్ చేయాలి	
		b) బీమా చేసినట్లయితే i) నష్టపోయిన సరుకు మొత్తంతో వర్తకపు ఖాతాకు (ఆస్తి అయినట్లయితే ఆస్తి ఖాతాకు) క్రెడిట్ చేయాలి.	
		ii) లాభ నష్టం ఖాతాకు నికర నష్టాన్ని (బీమా చేయని సరుకు నష్టాన్ని) డెబిట్ చేయాలి.	అస్తుల వైపు బీమా క్లెయిమ్ ను చూపాలి.
6.	రిజర్వుకు జరిపే	లా.న.ఖాతాలో డెబిట్ వైపు చూపాలి	అప్పుల వైపు చూపాలి
7.	నికరలాభం పైన చెల్లించే కమీషన్	లా.న. ఖాతాలో డెబిట్ వైపు చూపాలి	అప్పుల వైపు చూపాలి

17.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. i) ముగింపు సరుకు ఖాతా. Dr.
To వర్తకపు ఖాతా ...

ii) తరుగుదల ఖాతా Dr.
To భవన్ ఖాతా ...

2 మూలధనం పైన వడ్డీ ఖాతా. Dr.
To మూలధనం ఖాతా ...

3. మూలధనం లేదా సొంతవాడకాల ఖాతా. Dr.
To సొంతవాడకాల పైన వడ్డీ ఖాతా ...

17.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు

1. కింది వాటిని వివరించండి.
   a) ముగింపు సరుకు
   b) తరుగుదల
2. కింది వాటిని గురించి క్లుప్తంగా రాయండి.
   a) ప్రమాదంవల్ల నష్టం.
   b) కమీషన్
3. అగ్ని ప్రమాదం వల్ల నష్టమయిన సరుకు అంటే ఏమిటో వివరించండి.
4. మూలధనం పైన వడ్డీ, సొంతవాడకాల పైన వడ్డీ అంటే మీకు ఏమి అర్థమైంది.

BRAOU

B) వ్యాప్తి రూప ప్రశ్నలు

5. కింది వాటిని వివరించండి.

a) రిజర్వుకు బదిలీ

b) మేనేజర్‌కు చెల్లించవలసిన కమీషన్

c) ఆస్తి మీద తరుగుదల

d) అగ్ని ప్రమాదం వల్ల నష్టం అయిన సరుకు

6. కింది వాటిని వివరించి వాటిని ముగింపు లెక్కలలో ఎట్లా చూపుతారో తెలుపండి.

a) అగ్ని ప్రమాదం వల్ల నష్టం అయిన సరుకు

b) మూలధనం మీద వడ్డీ, సాంతవాడకాల మీద వడ్డీ

c) ఎకర లాభం మీద మేనేజర్‌కు చెల్లించవలసిన కమీషన్.

అభ్యాసాలు

1. కింది సర్దుబాట్లకు చిట్టాపద్దులు రాయండి.

a) చెల్లించవలసిన వేతనాలు రు. 2,000

b) రావలసిన అద్దె రూ. 1,000

c) సాంతవాడకాలపై వడ్డీ రూ. 250

d) రూ 20,000 ల ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు రూ. 2% చొప్పు చేయాలి.

e) రూ 30,000ల ఆఫీసు ఫర్నీచరు పై 5% తరుగుదల కట్టాలి.

f) మూలధనం పై వడ్డీ సంవత్సరానికి 6% కట్టవలసి ఉంది. (సంవత్సర ప్రారంభంలో మూలధనం రూ. 50,000 ఉంది.)

17.14 సిఫార్సు చేసిన పుస్తకాలు

1. శ్రీ యం. లింగ భూషణరావు & శ్రీ యం.వి.యస్. ప్రసాదరావు — "వ్యాపార గణక శాస్త్రము" (తెలుగు అకాడమీ, హైదరాబాదు)

2. R.L. Gupta and V.K. Gupta : Principles and Practice of Accounancy" (Sultan Chand & Sons, New Delhi - 110 002.

3. T.S.. Grewal : "Introduction to Accountancy" (S. Chand & Co., New Delhi).

4. V.S. Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy". (C.R. Chand & Co. Delhi).

5. S.N. Maheswari : " Advanced Accountancy " Volume one, (Vani Educational Books, New Delhi)

17.15 పదకోశం

1. తరుగుదల : ఒక ఆస్తి (స్థిరాస్తి) నిరంతరం వాడడం వల్లగాని లేదా మరే ఇతర కారణం వల్లగాని దాని విలువలో సంభవించే శాశ్వత తగ్గుదలను తరుగుదల అంటారు.

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : ఆచార్య డి. ఓబుల్ రెడ్డి.

BRAOU

భాగం – 18 సమగ్ర అభ్యాసాలు

విషయక్రమం

18.0 ఉద్దేశాలు
18.1 పరిచయం
18.2 సమగ్ర ఉదాహరణా అభ్యాసాలు
18.3 సారాంశం
18.4 అవగాహన ప్రశ్నలకు జవాబులు
18.5 మాదిరి పరీక్షాప్రశ్నలు
18.6 సిద్ధాంత చేసిన పుస్తకాలు

18.0 ఉద్దేశాలు

ఈ భాగాన్ని సర్దుబాట్లతో సహా కొన్ని సమగ్రమైన అభ్యాసాలను చేసి చూపడానికి ఉద్దేశించడమైంది. ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన సమగ్రమైన అభ్యాసాలను పూర్తిగా అవగాహన చేసుకొన్న తరువాత మీరు :

— ముగింపు లెక్కలకు సంబంధించిన అభ్యాసాలను తప్పులు లేకుండా చేయగలుగుతారు.

18.1 పరిచయం

మీరు ఇంతవరకు, గత 6 భాగాలలో, ముగింపు లెక్కలు (పర్యవసాన, లాభనష్టాల ఖాతా, అప్పు అప్పుల పట్టీ) ను తయారు చేసే పద్ధతిని, వివిధ సర్దుబాట్ల అవశ్యకతను గురించి తెలుసుకొన్నారు. ఈ భాగంలో సర్దుబాట్లతో సహా కొన్ని సమగ్రమైన అభ్యాసాలను చేసి చూపడమైంది. ఈ భాగం చివరలో ఇచ్చిన ముగింపులెక్కలు చేయడానికి ఈ సమగ్ర అభ్యాసాలు మీకు ఎంతగానో సహాయపడతాయి.

18.2 సమగ్ర ఉదాహరణా అభ్యాసాలు

ఉదాహరణ – 1

కింద ఇచ్చిన ఆర్. రామదాసు అంకణానుంచి, డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి పర్యవసాన, లాభనష్టాల ఖాతాను, అనాటి అప్పులప్పుల పట్టీని తయారు చేయండి.

BRAOU

	డెబిట్	క్రెడిట్
	రూ.	రూ.
మూలధనం	--	60,000
సొంతవాడకాలు	7,200	--
సరుకు, జనవరి 1, 1989	20,500	--
కొనుగోళ్ళు	68,000	--
కొనుగోలు రవాణా	1,500	--
అమ్మకాలు	--	1,40,500
వివిధ ఋణగ్రస్తులు	23,500	--
వివిధ ఋణదాతలు	--	14,300
చేతిలోని నగదు	500	--
బాంకులోని నగదు	2,200	--
అమ్మకాల రవాణా	1,700	--
జీతాలు	16,000	--
కర్మాగారపు అద్దె	4,000	--
వసూలు హుండీలు	5,300	--
చెల్లింపు హుండీలు	--	4,200
బీమా	1,200	--
ఫర్నీచరు	10,000	--
యంత్రాలు	28,000	--
కార్యాలయపు అద్దె	2,000	--
ఉత్పాదక వేతనాలు	21,500	--
సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు	--	1,000
ఉత్పత్తి ఖర్చులు	1,500	--
సాధారణ ఖర్చులు	5,400	--
	2,20,000	2,20,000

ఈ కింది సర్దుబాట్లను చేయాలి:

(a) డిసెంబరు 31, 1989 నాడున్న సరుకు విలువ రూ. 27,000.

(b) రానిబాకీలుగా రూ. 500లు రద్దు చేయాలి. వివిధ ఋణగ్రస్తుల మీద 5 శాతంగా సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఉండాలి.

(c) ముందుగా చెల్లించిన లేదా కాలం తీరని బీమా రూ. 300.

(d) జనవరి 1, 1989 నాడు కొన్న కొత్త యంత్రాన్ని ప్రతిష్ఠించడానికయిన ఖర్చులు రూ. 2,000లు ఉత్పాదక వేతనాలలో కలిసి ఉన్నాయి.

(e) యంత్రాల మీద 5 శాతం, ఫర్నీచరు మీద 10 శాతం చొప్పున తరుగుదల తీసివేయాలి.

(f) డిసెంబరు 24, 1989 నాడు అగ్నిప్రమాదం జరిగి రూ. 10,000ల విలువగల సరుకు నాశనమైంది. బీమాకంపెనీ రూ. 6,000ల విలువైన సరుకు నష్టానికి మాత్రమే క్లెయిమ్‌ను అంగీకరించి, ఆ మొత్తాన్ని జనవరి 15, 1990 నాడు చెల్లించింది.

BRAOU

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి ఆర్ రామదాసు వర్తకపు ఖాతా

Dr. Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To ప్రారంభ నరుకు		20,500	By అమ్మకాలు		1,40,500
" కొనుగోళ్ళు		68,000	" మిగింపు నరుకు		27,000
" కొనుగోలు రవాణా		1,500	" అగ్నిప్రమాదంవల్ల నాశనమైన నరుకులు		10,000
" ఉత్పాదక వేతనాలు	21,600				
" తీ. యంత్రాల ఖాతాకు చార్జ్ చేయవలసినవి	2,000				
		19,500			
" కర్మాగారపు అద్దె		4,000			
" ఉత్పత్తి ఖర్చులు		1,500			
" లెక్కిన స్థూలలాభం		62,500			
		1,77,500			1,77,500

డిసెంబరు 31, 1989 న ఉన్న రామదాను లాభనష్టాల ఖాతా

Dr. Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To వీతాలు		16,000	By లెక్కిన స్థూలలాభం		62,500
" కార్యాలయపు అద్దె		2,000			
" బీమా	1,200				
తీయండి : ముందుగా చెల్లించింది	300				
		900			
" సాధారణ ఖర్చులు		5,400			
" అమ్మకాల రవాణా		1,700			
" సంశ్లి బాకీలకోసం ఏర్పాటు:					
కావలసిన ఏర్పాటు	1,150				
కూడండి : రానిబాకీలు	500				
	1,650				
తీయండి : ప్రస్తుతమున్నఏర్పాటు	1,000				
		650			
" తరుగుదల :					
యంత్రాలమీద @ 5%	1,500				
ఫర్నీచరుమీద @ 10%	1,000				
		2,500			
" అగ్నిప్రమాదం వల్లనష్టం		4,000			
" నికరలాభం - (మూలధనం ఖాతాకు మళ్ళింపు)		29,350			
		62,500			62,500

BRAOU

డిసెంబరు 31, 1989 నాటి రాబడి, ఆస్తిఅప్పుల పట్టీ

అప్పులు	రూ.	రూ.	ఆస్తులు	రూ.	రూ.
ప్రస్తుతపు అప్పులు:			ప్రస్తుతపు ఆస్తులు :		
చెల్లింపు హుండీలు		4,200	చేతిలో నగదు		500
వివిధ ఋణదాతలు		14,300	బాంకులో నగదు		2,200
			వసూలు హుండీలు		5,300
మూలధనం :			వివిధ ఋణగ్రస్తులు	23,500	
జనవరి 1, 1989 నాటి నిల్వ	60,000		తీ. రాబడికాలు	500	
కూ : నికరలాభం	29,350				
				23,000	
	89,350		తీ. వంచి బాకీలకోసం ఏర్పాటు	1,150	
తీ : పంత వాడకాలు	7,200				
		82,150			21,850
			రావలసిన బీమా క్లెయిమ్		6,000
			ముగింపు సరుకు		27,000
			ముందుగా చెల్లించిన బీమా		300
			స్థిరాస్తులు :		
			ఫర్నీచరు	10,000	
			తీ: తరుగుదల	1,000	
					9,000
			యంత్రాలు	28,000	
			కూ: ప్రతిష్ఠాపన ఖర్చులు	2,000	
				30,000	
			తీ: తరుగుదల	1,500	28,500
		1,00,650			1,00,650

ఉదాహరణ – 2

కింద ఇచ్చిన అంకణాలనుంచి డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాలను, ఆనాటి ఆస్తిఅప్పుల పట్టీని తయారుచేయండి.

BRAOU

అంకణా

	Dr. రూ.	Cr. రూ.
మూలధనం	--	1,28,500
సరుకు	25,000	--
కొనుగోళ్ళు	1,30,500	--
అమ్మకాలు	--	2,45,000
అమ్మకాల, కొనుగోళ్ళ వాపసులు	3,000	2,000
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	--	1,000
వసూలు, చెల్లింపు హుండీలు	50,000	5,000
కొనుగోలు రవాణా	7,500	--
ప్లాంటు, యంత్రాలు	60,000	--
ఆఫీసు ఫర్నీచరు	3,500	--
వివిధ ఋణగ్రస్తులు, వివిధ ఋణదాతలు	70,000	46,000
బొగ్గు, వాయువు, నీరు	1,500	--
వేతనాలు	12,500	--
డ్యూటీ, క్లియరింగ్ ఛార్జీలు	1,500	--
ఆఫీసు అద్దె	4,800	--
ముద్రణ, స్టేషనరీ	1,000	--
బీమా	400	--
అమ్మకాల రవాణా	6,200	--
జీతాలు	27,000	--
కార్మాగారపు అద్దె	2,400	--
వివిధ ఖర్చులు	1,290	--
సొంతవాడకాలు	12,000	--
చేతిలోని నగదు	1,610	--
బాంకులోని నగదు	5,800	--
	4,27500	4,27,500

ఈ కింది సర్దుబాట్లను లెక్కలోకి తీసుకోవాలి.

(a) ముగింపు సరుకు రూ. 50,000.

(b) చెల్లించవలసిఉన్న ఖర్చులు - జీతాలు రూ. 4,800, కర్మాగారపు అద్దె రూ. 2,400.

(c) రూ. 4,000లను రానిబాకీలుగా తీసివేసిన తరవాత, వివిధ ఋణగ్రస్తులమీద సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును 2.5% గా ఉంచాలి.

(d) ఇంటికి వాడుకొన్న సరుకుల విలువ రూ. 3,000.

(e) ప్లాంటు యంత్రాలపై 10%, ఫర్నీచర్‌పై 10% చొప్పున తరుగుదల తీసివేయాలి.

(f) మూలధనం మీద సంవత్సరానికి 5% చొప్పున వడ్డీ కట్టాలి.

BRAOU

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వారీదాను

Dr. వర్తకపు ఖాతా Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To ప్రారంభ పరుకు		25,000	By అమ్మకాలు	2,45,000	
" కొనుగోళ్ళు	1,30,500		తీ: అమ్మకాల వాపసులు	3,000	
తీ:సొంతానికి వాడుకొన్న సరుకులు	3,000				2,42,000
	1,27,500		" ముగింపు పరుకు		50,000
తీ: కొనుగోలువాపసులు	2,000				
		1,25,500			
"డ్యూటీ, క్లియరింగ్ ఛార్జీలు		1,500			
" కొనుగోలు రవాణా		7,500			
" వేతనాలు		12,500			
" బొగ్గు, వాయువు, వీరు		1,500			
" కర్మాగారపు అద్దె	2,400				
" కూ: చెల్లించవలసింది	2,400				
		4,800			
" తేల్చిన స్థూలలాభం		1,13,700			
		2,92,000			2,92,000

డిసెంబరు 31, 1989 నాటి వారీదాను

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To జీతాలు	27,000		By తెచ్చిన స్థూల లాభం		1,13,700
" కూ: చెలించవలసినవి	4,800				
		31,800			
" ఆఫీసు అద్దె		4,800			
" ముద్రణ, స్టేషనరీ		1,000			
" బీమా		400			
" " వివిధ ఖర్చులు		1,290			
" అమ్మకాల రవాణా		6,200			
" సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు:					
కావలసిన ఏర్పాటు	1,650				
కూ: రావిబాకీలు	4,000				
	5,650				
తీ:ప్రస్తుతమున్న ఏర్పాటు	1,000				
		4,650			
" తరుగుదల:					
ప్లాంటు, యంత్రాలమీద	6,000				
ఆఫీసు ఫర్నీచరుమీద	350				
		6,350			
" మూలధనంమీద వడ్డీ		6,425			
" నికరలాభం - మూలధనం ఖాతాకు మళ్ళింపు		50,785			
		1,13,700			1,13,700

BRAOU

డిసెంబరు 31, 1989 నాటి హరిదాస్, ఆస్తిఅప్పుల పట్టీ

అప్పులు	రూ.	రూ.	ఆస్తులు	రూ.	రూ.
			ప్రస్తుతపు ఆస్తులు :		
			చేతిలోని నగదు		1,610
చెల్లించవలసిన ఖర్చులు :			బాంకులోని నగదు		5,800
జీతాలు	4,800		వసూలు హుండీలు		50,00
కర్మాగారపు అద్దె	2,400		వివిధ ఋణగ్రస్తులు	70,000	
	-------	7,200	తీ : రాని బాకీలు	4,000	
చెల్లింపు హుండీలు		5,000		------	
వివిధ ఋణదాతలు		46,000		66,000	
			తీ : సంశయాత్మక		
మూలధనం :			బాకీల కోసం		
			ఏర్పాటు	1,650	
జనవరి 1, 1989 నాటినిల్వ	1,28,500			------	64,350
కూ : మూలధనంమీద వడ్డీ	6,425				50,000
" నికరలాభం	50,785		ముగింపు సరుకు		
	-------		స్థిరాస్తులు :		
	1,85,710		లిఫ్టును ఫర్నీచరు	3,500	
తీ : సాంతవాడకాలు			తీ :10% తరుగుదల	350	
(ఇంటికివాడు కొన్న				------	3,150
సరుకులతో కలుపుకొని)	15,000		స్థాంటు, యంత్రాలు	60,000	
	-------	1,70,710	తీ : 10% తరుగుదల	6,000	
				------	54,000
		-------			-------
		2,28,910			2,28,910

ఉదాహరణ – 3

యస్.కుమార్‌కు చెందిన డిసెంబర్ 31, 1989 నాటి కింది అంకణా నుంచి డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాను, ఆనాటి ఆస్తిఅప్పుల పట్టీని తయారు చేయండి :

అంకణా

	Dr	Cr.
	రూ.	రూ.
మూలధనం	--	40,000
సాంతవాడకాలు	6,000	--
వివిధ ఋణదాతలు	--	20,000
10% ఋణం(1-7-89)నాడు తీసుకొన్నది	--	10,000
చేతిలోని నగదు	2,500	--
బాంకులోని నగదు	6,000	--
వివిధ ఋణగ్రస్తులు	25,500	--
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	--	2,000
ఫర్నీచరు	6,000	--
యంత్రాలు	14,000	--
సరుకు, 1-1-1989	40,000	--
కొనుగోళ్ళు	90,000	--
అద్దె, పన్నులు	3,400	--
జీతాలు	9,000	--
ఉత్పత్తి వేతనాలు	12,500	--
అమ్మకాలు	--	1,40,400
వివిధ ఖర్చులు	1,000	
బీమా (సంవత్సరానికి రూ. 300 చొప్పున 30-6-1990 వరకు చెల్లించిన ప్రీమియమ్‌తో కలుపుకొని)	400	--
కమీషను	--	700
రవాణా	2,000	--
ప్రయాణపు ఖర్చులు	8 00	--
వసూలు హుండీలు	4,000	--
సాధారణ రిజర్వు	--	10,000
	2,23,100	2,23,100

B R A O U

ఈ కింది పద్దులాల్లను చేయాల్సి ఉంది :

(a) డిసెంబరు 31, 1989 నాడున్న సరుకు విలువ రూ. 38,000.

(b) రావిబాకీలుగా రూ. 500లు తీసి వేయండి. సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటును వివిధ ఋణగ్రస్తుల మీద 5 శాతంగా ఉంచాలి.

(c) యంత్రాలమీద 5 శాతము, ఫర్నీచరుమీద 10 శాతం చొప్పున తరుగుదల తీసివేయాలి.

(d) 5 శాతం నికరలాభాన్ని సాధారణ రిజర్వుకు మళ్ళించాలి.

జవాబు

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి యస్. కుమార్

Dr. **వర్తకపు ఖాతా** Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To ప్రారంభ సరుకు		40,000	By అమ్మకాలు		1,40,400
" కొనుగోళ్ళు		90,000	" ముగింపు సరుకు		38,000
" రవాణా		2,000			
" ఉత్పత్తి వేతనాలు		12,500			
" స్థూల లాభం		33,900			
		1,78,400			1,78,400

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి యస్. కుమార్

Dr. **లాభనష్టాల ఖాతా** Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To జీతాలు		9,000	By తెచ్చిన స్థూలలాభం		33,900
" అద్దె, పన్నులు		3,400	" కమీషను		700
" బీమా	400		" సంశయాత్మక బాకీల		
తీ : ముందుగా చెల్లించింది	150	250	కోసం ఏర్పాటు :		
			ప్రస్తుతమున్న ఏర్పాటు	2,000	
" వివిధ ఖర్చులు		1,000	తీ : రావిబాకీలు 500		
" ప్రయాణపు ఖర్చులు		800	కావలసిన ఏర్పాటు 1,250		
" తరుగుదల :				1,750	
యంత్రాలమీద	700				250
ఫర్నీచరుమీద	600				
	---	1,300			
" ఋణంమీద వడ్డీ		500			
" నికరలాభం – తేల్చిన విల్వ		18,600			
		34,850			34,850
To సాధారణ రిజర్వుకు బదిలీ		930	By నికరలాభం –		
" నికరలాభం – మూలధనం			తెచ్చిన విల్వ		18, 600
ఖాతాకుమళ్ళింపు		17,670			
		18,600			18,600

BRAOU

డిసెంబరు 31, 1989 నాటి యమ్.కుమార్
ఆస్తిఅప్పుల పట్టీ

అప్పులు	రూ.	రూ.	ఆస్తులు	రూ.	రూ.
వివిధ ఋణదాతలు		20,000			
10% ఋణం		10,000	ప్రస్తుతపు ఆస్తులు :		
ఋణంమీద చెల్లించవలసిన వడ్డీ		500	చేతిలోని నగదు		2,500
			బాంకులోని నగదు		6,000
సాధారణ రిజర్వు :			మనూలు పుండీలు		4,000
ప్రారంభ విల్వ	10,000		వివిధ ఋణగ్రస్తులు	25,500	
కూ : ఈ సంవత్సరపు లాభం			తీ : రాబోకేలు	500	
నుంచి మళ్ళించింది	930				
		10,930		25,000	
మూలధనం :			తీ : సంశయాత్మక బాకీల ఏర్పాటు	1,250	
1-1-1989 నాడు విల్వ	40,000				23,750
కూ : నికరలాభం	17,670		ముగింపు వరకు ముందుగా చెల్లించిన బీమా		38,000
	57,670				150
తీ : పంతవాడకాలు	6,000		స్థిరాస్తులు :		
		51,670	ఫర్నీచరు	6,000	
			తీ : 10% తరుగుదల	600	
					5,400
			యంత్రాలు	14,000	
			తీ : 5% తరుగుదల	700	
					13,300
		93,100			93,100

గమనిక :
ఋణంమీద వడ్డీని గురించి పద్దుబాల్లలో చెప్పలేదు. అయినప్పటికీ, అంకణాలో ఋణంతోబాటు వడ్డీరేటుకూడా ఇచ్చినట్లయితే పూర్తి సంవత్సరానికి వడ్డీని లెక్కకట్టాలి. ఒక వేళ, ఏదేదీన ఋణము తీసుకొన్నదీ ఇచ్చినట్లయితే, ఆదేదీ నుంచి వడ్డీ లెక్కకట్టాలి. ఇట్లాలెక్కకట్టగా వచ్చిన వడ్డీ మొత్తాన్ని, అంకణాలో ఇచ్చిన ఇంతకుముందే చెల్లించిన వడ్డీ మొత్తం (ఉన్నట్లయితేనే) తో పోల్చి చూడాలి. ఈ రెండింటిమధ్య వ్యత్యాసముంటే దాన్ని చెల్లించవలసిన వడ్డీగా భావించాలి. చెల్లించవలసిన ఆట్లాంటి వడ్డీని లెక్కలోకి తీసుకోడానికి వడ్డీఖాతాకు డెబిట్, చెల్లించవలసిన వడ్డీ ఖాతాకుక్రెడిట్ చేయాలి. లాభనష్టాల ఖాతాలో ఇంతకుముందే చెల్లించిన వడ్డీకి కలిపి చెల్లించవలసిన వడ్డీని చూపాలి. అంతేగాక, దీన్ని ఇంకా చెల్లించలేదు కాబట్టి ఇది ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు కూడా కనబడుతుంది. ప్రశ్నలో స్పష్టంగా చెప్పని ఇట్లాంటి పద్దుబాల్లను ప్రచ్ఛన్నమైన పద్దుబాల్లంటారు. కాని, ప్రశ్నలో వడ్డీరేటు ఇవ్వనట్లయితే, విద్యార్థి వడ్డీని కట్ట ననవరంలేదు.

పై ప్రశ్నలో, ఋణంమీద వడ్డీ (రూ. 10,000 మీద 6 నెలలకు) రూ. 500లు అవుతుంది. అంకణాలో ఇందుకు సంబంధించి ఏమీలేదు. అంటే వడ్డీ చెల్లించవలసి ఉందని తెలుస్తుంది. కాబట్టి, వడ్డీని లాభ నష్టాలఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోనూ చూపడం జరిగింది.

అదేవిధంగా, అంకణాలో ఇచ్చినబీమాలో సంవత్సరానికే రూ. 300 ఖర్చవు 30-6-1990 వరకు చెల్లించిన బీమాకూడా కలిసిఉంది. ప్రశ్నలో గణక సంవత్సరం 31-12-1989 తో అంతమవుతుంది. కాబట్టి ఆరునెలల కాలానికి (1-1-1990 నుంచి 30-6-1990 వరకు) ముందుగా చెల్లించిన బీమా రూ. 150 లను పద్దుబాటు చేయడమైంది.

ఉదాహరణ – 4

రఘువీరుకు సంబంధించిన కింది అంకణానుంచి, అతని 1989 కు సంబంధించిన ముగింపు లెక్కలను తెయారు చేయండి.

	డెబిట్	క్రెడిట్
	రూ.	రూ.
మూలధనం	--	50,000
అమ్మకాలు	--	3,40,000
సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు	2,89,200	--
జీతాలు	12,000	--
కొనుగోలు రవాణా	400	--
అమ్మకాల రవాణా	300	--
వెలుతురు	400	--
రేట్లు, బీమా	600	--
డిస్కౌంట్లు	1,000	900
భవనం	30,000	--
చెల్లించవలసిన ఖర్చులు	--	700
ఫర్నీచరు	7,000	--
ముందుగా చెల్లించిన బీమా	200	--
వివిధ ఋణగ్రస్తులు	7,000	--
తరుగుదల	1,200	--
వివిధ ఋణదాతలు	--	21,200
చిల్లర నగదు	50	--
బాంకులో ఉన్న నగదు	3,200	--
31 డిసెంబరు 1989 నాడున్న సరుకు	60,250	--
	4,12,800	4,12,800

జవాబు

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి రఘువీర్

Dr. వర్తకపు, లాభ నష్టాల ఖాతా Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు		2,89,200	By అమ్మకాలు		3,40,000
" కొనుగోలు రవాణా		400			
" తేల్చిన స్థూలలాభం		50,400			
		3,40,000			3,40,000
" జీతాలు		12,000	" తెచ్చిన స్థూలలాభం		50,400
" రేట్లు, బీమా		600	" డిస్కౌంట్		900
" వెలుతురు		400			
" అమ్మకాల రవాణా		300			
" డిస్కౌంట్		1,000			
" తరుగుదల		1,200			
" నికర లాభం – మూలధనం ఖాతాకు మళ్ళింపు		35,800			
		51,300			51,300

BRAOU

డిసెంబరు 31, 1989 వ రఘువీర్, ఆస్తిఅప్పుల పట్టీ

అప్పులు	రూ.	రూ.	ఆస్తులు	రూ.	రూ.
చెల్లించవలసిన ఖర్చులు		700	ప్రస్తుతపు ఆస్తులు :		
వివిధ ఋణదాతలు		21,200	చిల్లర నగదు		50
			బాంకులోని నగదు		3,200
మూలధనం :			వివిధ ఋణగ్రస్తులు		7,000
1-1-89 న నిల్వ	50,000		ముగింపు సరుకు		60,250
కూ : నికరలాభం	35,800		ముందుగా చెల్లించిన బీమా		200
	------	85,800			
			స్థిరాస్తులు :		
			ఫర్నీచరు		7,000
			భవనం		30,000
		-------			------
		1,07,700			1,07,700

గమనిక :
ఆంకణాలో ఇచ్చిన సమాచారం ప్రకారం సర్దుబాట్లన్నీ ఇంతకుముందే చేయడమైందని స్పష్టమవుతుంది. కాబట్టి ఆయా అంశాలన్నిటినీ ముగింపు లెక్కలలో ఒక్కచోటమాత్రమే చూపించ డమైంది.

ఉదాహరణ – 5

మార్చి 31, 1990 నాటి జి. గణేశ్ అంకణాను కింద ఇవ్వడమైంది.

	Dr.	Cr.
	రూ.	రూ.
మూలధనం	--	1,50,000
సాంవత్సరికాలు	10,000	--
వివిధ ఋణదాతలు	--	30,000
చెల్లింపు హుండీలు (బిల్లులు)	--	10,000
సరుకు 1-4-1989	26,500	--
కొనుగోళ్ళు	95,000	--
కొనుగోలు రవాణా	5,000	--
అమ్మకాలు	--	1,88,000
అమ్మకాల రవాణా	6,000	--
జీతాలు	20,000	--
పోస్టేజి, టెలిగ్రామ్‌లు	500	--
ముద్రణ, స్టేషనరీ	1,200	--
చేతిలోని నగదు	600	--
బాంకులోని నగదు	4,800	--
ప్రయాణపు ఖర్చులు	1,300	--
వివిధ ఖర్చులు	2,100	--
డిస్కౌంట్లు	1,200	900
వివిధ ఋణగ్రస్తులు	38,000	--
వసూలు బిల్లులు	6,000	--
కౌలుదారీ ఆవరణలు (1-4-1989 నుంచి మూడు సంవత్సరాల కౌలు)	40,000	--

BRAOU

ఉపకరణాలు (furniture), బిగింపులు	24,000	--
తరుగుదల	3,600	--
ప్లాంటు, యంత్రాలు.	47,500	--
వేతనాలు	28,000	--
గుడ్‌విల్	50,000	--
రానిబాకీలు	1,200	--
సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు	--	1,600
కమీషను	--	2,000
సాధారణ రిజర్వు	--	30,000
	4,12,500	4,12,500

కింది విషయాలను పరిగణించిన తరవాత మార్చి 31, 1990 నాటితో అంతమైన సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాను, ఆనాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

(i) 31 మార్చి, 1990 న ఉన్న సరుకుకురూ. 31,000 మూల్యాంకనం చేయడమైంది.

(ii) రూ. 2,200ల ఖరీదుగల సరుకులను ఒక ఖాతాదారుకు అమ్మకం లేదా వాపసు పద్ధతిమీద పంపడం జరిగింది .ఆ ఖాతాదారుకు ఆ సరుకులను వాపసు పంపే హక్కు ఇంకా ఉంది. ఈ సరుకుల ఇన్‌వాయిస్ ధర రూ. 4,000 అమ్మకాల పుస్తకంలో రాయడం జరిగింది.

(iii) రూ. 5,000ల విలువైన సరుకులు మార్చి 29, 1990 నాడు వచ్చాయి. కాని కొనుగోలు ఇన్‌వాయిస్‌ను కొనుగోళ్ళ పుస్తకంలో రాయడం మరిచారు.

(iv) యజమాని సొంతానికి వాడుకొన్న రూ. 500ల సరుకులు అమ్మకాలలో కలిసి ఉన్నాయి.

(v) శ్రీ రమణగారి నుంచి వసూలైన రూ. 3,000 అతని ఖాతాకు క్రెడిట్ చేయగా ఆ మొత్తం వివిధ ఋణదాతలలో కలిసిఉంది. ఈ మొత్తం ఇంతకుముందు సంవత్సరం రానిబాకీగా భావించి రద్దు చేసింది.

(vi) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఋణగ్రస్తులమీద 5% గా ఉంచాలి.

(vii) ఋణగ్రస్తులమీద,ఋణదాతలమీద డిస్కౌంట్ కోసం 2% ఏర్పాటు చేయాలి.

(viii) ఆర్జించినప్పటికీ ఇంకా వసూలుకాని కమీషన్ రూ. 400.

BRAOU

1990 మార్చి 31తో అంతమైన సంవత్సరానికి జి. గణేష్
వర్తకపు ఖాతా

Dr. Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To ప్రారంభ పరుకు		26,500	By అమ్మకాలు	1,88,000	
" కొనుగోళ్ళు	95,000		తీ : అమ్మకం లేదా వాపసుమీద పంపిన పరుకులు	4,000	
" కూ : తాయిది కొనుగోళ్ళు	5,000			1,84,000	
	1,00,000				
తీ : సాంతానికి వాడు కొన్న పరుకులు	500		తీ : సాంతానికి వాడు కొన్న పరుకులు	500	
		99,500			1,83,500
" కొమగోలు రవాణా		5,000			
" వేతనాలు		28,000	" ముగింపు పరుకు	31,000	
" స్థూలలాభం-తేల్చిన విధ		57,700	కూ : అమ్మకం లేదా వాపసుమీద పంపిన పరుకుల ఖరీదు	2,200	
					33,200
		2,16,700			2,16,700

మార్చి 31, 1990 తో అంతమైన సంవత్సరానికి జి.గణేష్
లాభ నష్టం ఖాతా

Dr. Cr.

	రూ.	రూ.		రూ.	రూ.
To జీతాలు		20,000	By తెచ్చిన స్థూల లాభం		57,000
" పోస్టేజి, టెలిగ్రామ్‌లు		500	" కమీషను	2,000	
" ముద్రణ, స్టేషనరీ		1,200	కూ : రావలసింది	400	
" వివిధ ఖర్చులు		2,100	" డిస్కౌంట్		900
" అమ్మకాల రవాణా		6,000	" బుణదాతల డిస్కౌంట్ విర్చాలు		640
" ప్రయాణపు ఖర్చులు		1,300	" వసూలైన రానిబాకీలు		3,000
" వంశయాత్మక బాకీల విర్చాలు :					
కావలసిన విర్చాలు	1,700				
కూ : రానిబాకీలు	1,200				
	2,900				
తీ : ప్రస్తుతమున్న విర్చాలు	1,600				
		1,300			
" డిస్కౌంట్		1,200			
" బుణాగ్రస్తులడిస్కౌంట్ విర్చాలు		646			
" తరుగుదల		3,600			
" కొలుదారీ ఆవరణలు - నాలుగో వంతు రద్దు		10,000			
" నికర లాభం - మూల ధనం ఖాతాకు మళ్ళింపు		16,794			
		64,640			64,640

BRAOU

మార్చి 31, 1990 నాటి జి. గణేష్,
ఆస్తిఅప్పుల పట్టీ

అప్పులు	రూ.	రూ.	ఆస్తులు	రూ.	రూ.
చెల్లింపు బిల్లులు		10,000	చరాస్తులు :		
వివిధ ఋణదాతలు	30,000		చేతిలోని నగదు		600
కూ : రాయని కొనుగోళ్ళు	5,000		బాంకులోని నగదు		4,800
	35,000		వసూలు బిల్లులు		6,000
తీ : వసూలైన రానిబాకీల సర్దుబాటు	3,000		వివిధ ఋణగ్రస్తులు	38,000	
	32,000		తీ : అమ్మకం లేదా వాపసు వరుకుల సర్దుబాటు	4,000 / 34,000	
తీ : ఋణదాతల డిస్కౌంట్ ఏర్పాటు	640		తీ :సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	1,700	
		31,360		32,300	
సాధారణ రిజర్వు		30,000			
మూలధనం :			తీ : ఋణగ్రస్తుల డిస్కౌంట్ ఏర్పాటు	646	
1-4-1989 న నిల్వ	1,50,000				31,654
కూ : నికరలాభం	16,794		రావలసిన కమీషన్		400
	1,66,794		ముగింపు వరుకు		33,200
తీ : సొంతవాడకాలు	10,000		స్థిరాస్తులు :		
		1,56,794	ఉపకరణాలు, బిగింపులు		24,000
			ప్లాంటు, యంత్రాలు		47,500
			కౌలుదారీ ఆవరణలు	40,000	
			తీ : నాలుగోవంతు రద్దు	10,000	
					30,000
			గుడ్‌విల్		50,000
		2,28,154			2,28,154

గమనిక :

1. ఇంతకుముందే చెప్పినట్లు అమ్మకం లేదా వాపసు పద్ధతిమీద పంపిన వరుకులను అమ్మకాలుగా భావించరాదు. కాబట్టి వరుకుల ఇన్‌వాయిస్ ధరను (రూ 4,000) అమ్మకాలనుంచి, వివిధ ఋణగ్రస్తులనుంచి తగ్గించడమైంది. ఆవరుకుల ఖరీదు రూ. 2,200 లను ముగింపు వరుకుకు కలపడమైంది.

2. అంకణా ప్రకారం ఆవరణలను 1-4-1989 నాడు నాలుగు సంవత్సరాలకు కౌలుకు తీసుకోవడమైంది. ఒక సంవత్సరం కౌలు తీరింది కాబట్టి వాలుగోవంతు మొత్తాన్ని రద్దుచేసి లాభనష్టాల ఖాతాకు చార్జిచేసి మిగతా నిల్వను ఆస్తి అప్పుల పట్టీలో చూపడమైంది.

3. యజమాని సొంతానికి వాడుకొన్న రూ. 500ల విలువగల వరుకులు అమ్మకాలలో కలసి ఉన్నాయని సర్దుబాట్లలో చెప్పడం జరిగింది. అంటే కొనుగోళ్ళ ఖాతాకు బదులు అమ్మకాల ఖాతాను క్రెడిట్ చేయడం జరిగిందన్నమాట. కాబట్టి, ఇప్పుడు ఆ మొత్తాన్ని వర్తకపు ఖాతాలో అమ్మకాలనుంచి, కొనుగోళ్ళ నుంచి తగ్గించడం జరిగింది.

BRAOU

అవగాహన ప్రశ్నలు – 1

(i) ఒక కంపెనీ ఆస్తులు = 40,000
అప్పులు = రూ. 10,000 అయితే
యజమానుల క్లెయిమ్, ఎంత ? .....

(ii) ఒక కంపెనీ అప్పులు రూ. 50,000 .
యజమానుల ఈ క్విటీ రూ. 80,000 అయివట్లయితే
(ఆస్తుల) నికర మూల్యం ఎంత? .....

(iii) యాజమానుల ఈక్విటీ రూ. 60,000, కంపెనీ ఆస్తులు రూ. 1,00,000 ఉన్నట్లయితే బయటి క్లెయిమ్‌లు ఎంత ఉంటుంది?

18.3 సారాంశం

ఈ యూనిట్, మీరు ముగింపు లెక్కలు తయారు చేయడానికి పూర్తి అవగాహనను ఇస్తుంది. మీరు 12 నుంచి 17 యూనిట్లలో నేర్చుకొన్న సూత్రాలను, పద్ధతులను ఇక్కడ అనువర్తింపచేయడమైంది. సంస్థ ఆర్థిక ఫలితాన్ని (అంటే సంస్థ లాభం, ఆర్థిక స్థితి) ఎట్లాకనుక్కోవాలో ఈ యూనిట్ (భాగం) లో చూపడమైంది.

18.4 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1) (i) యజమానుల క్లెయిమ్ రూ. 30,000లు
(ii) (ఆస్తుల) నికర మూల్యం . . . రూ. 80,000 లు
(iii) బయటి క్లెయిమ్‌లు రూ. 40,000లు

18.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A . చిన్న ప్రశ్నలు
1. ఊహించిన ఖాతాలు, అంకెలతో వర్తకపు ఖాతాను తయారు చేయండి.
2. ఊహించిన ఖాతాలు, అంకెలతో లాభనష్టాల ఖాతాను తయారు చేయండి.

B. వ్యాస రూప ప్రశ్నలు
3.. ఊహించిన ఖాతాలు, అంకెలతో వర్తకపు, లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

అభ్యాసాలు

1. కింద ఇచ్చిన ఎ. ఆనంద్ 1989 డిసెంబరు 31 నాటి అంకణామంచి 1989 డిసెంబరు 31 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

BRAOU

	Dr.	Cr.
	రూ.	రూ.
మూలధనం		80,000
సాంతవాడకాలు	10,000	--
జనవరి 1, 1989వ ఉన్న వరుకు	22,000	--
కొనుగోళ్ళు	75,000	--
రవాణా	1,400	--
అమ్మకాలు	--	1,35,500
వివిధ ఋణగ్రస్తులు	38,000	--
వివిధ ఋణదాతలు	--	28,000
సాధారణ నిధి	--	10,000
సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు	--	800
10% ఋణం	--	20,000
ఋణంపై వడ్డీ	1,000	--
చేతిలో నగదు	600	--
బాంకులో నగదు	14,800	--
జీతాలు	24,000	--
చెల్లించవలసిన జీతాలు	--	2,000
ఫర్నీచరు	18,000	--
భవనాలు	60,000	--
వసూలైన రాని బాకీలు	--	200
తరుగుదల	1,200	--
వివిధ ఖర్చులు	8,500	--
మరమ్మతులు	2,000	--
	2,76,500	2,76,500

కింది సర్దుబాట్లు చేయవలసి ఉంది

a. డిసెంబరు 31 1989వ వరుకుల నిల్వ రూ. 26,000.

b. 1989 డిసెంబరు 24వ ఒక అగ్ని ప్రమాదం జరిగి రూ. 6,000 విలువ గల సరుకులు పాడైపోయాయి. బీమా కంపెనీవారు. రూ. 4,000లకు మాత్రమే పాడైపోయిన సరుకుల నష్టంగా క్లెయిమ్‌ను అంగీకరించి ఆ మొత్తాన్ని 1990 జనవరి 10వ తేదీన చెల్లించారు.

c. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును రూ. 500 ఉంచవలసి ఉంది.

d. సంఖ్యకి 5% చొప్పున మూలధనం పై వడ్డీ.

e. సాంతవాడకాలపై వడ్డీ రూ. 300

(స్థూల లాభం : రూ. 69,100 నికరలాభం : 26,200, ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,60,900)

BRAOU

2. యం. శ్రీ నివాస్‌కు చెందిన డిసెంబరు 31, 1989 నాటి అంకణా నుంచి 1989 డిసెంబరు 31 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
మూలధనం	--	90,000
1989 జనవరి 1 న నరుకు	46,000	--
కొనుగోళ్ళు	2,44,000	--
అమ్మకాల వాపసులు	8,600	--
ఫ్రైట్ (Freight)	19,500	--
అమ్మకాలు	--	2,90,000
కొనుగోలు వాపసులు	--	6,800
అద్దె	5,700	--
జీతాలు	9,300	--
చెల్లించవలసిన జీతాలు	--	700
వివిధ ఋణగ్రస్తులు	24,000	--
వివిధ ఋణదాతలు	--	19,800
బాంకులో నగదు	8,200	--
ముద్రణ, స్టేషనరీ	14,500	--
పెట్టుబడులు	5,000	--
పెట్టుబడులపై వడ్డీ	--	300
ఫర్నీచరు	5,000	--
భీమా	500	--
పోస్టేజీ, తంతి	950	--
డిస్కౌంట్	3,300	1,600
చేతిలో నగదు	350	--
సాంతవాడకాలు	10,000	--
చిల్లరఖర్చులు	4,300	--
	4,09,200	4,09,200

కింది సర్దుబాట్లు చేయవలసి ఉంది.

1. డిసెంబరు 31, 1989న నరుకు నిల్వ రూ. 80,000 అయిఉంది.
2. ఫర్నీచరుపై తరుగుదలకు సంగనికి 5% చొప్పున ఏర్పాటుచేయండి.
3. పెట్టుబడులపై రావలసిన వడ్డీ రూ. 100.
4. ఋణగ్రస్తులలో రూ. 500 రాని బాకీలుగా రాయాలి.
5. మేనేజరుకు 5% కమీషను, ఆ కమీషను తీసుకొనకముందు నికరలాభంపై ఇయ్యవలసి ఉంది.

(స్థూలలాభం : రూ. 58,700 , నికరలాభం : రూ. 20,330, ఆస్తి అప్పులపట్టీ : రూ. 1,21,900)

BRAOU

3. కింద ఇచ్చిన కె. కిషన్‌లాల్ అంకణానుంచి 1988 డిసెంబరు 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
మూలధనం	--	98,600
సొంతవాడకాలు	12,000	--
వివిధ ఋణదాతలు	--	60,000
చెల్లింపు హుండీలు	--	12,500
9%ఋణం (1-1-88న తీసుకొన్నది)	--	10,000
ఋణంపై వడ్డీ	450	--
చేతిలో నగదు	1,100	--
బాంకులో నగదు	17,500	--
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	--	2,000
ఫర్నీచరు	18,000	--
ప్లాంటు యంత్రాలు	30,000	--
ప్రారంభ సరుకు	60,000	--
కొనుగోళ్ళు (వాపసులు తగ్గించి)	2,31,000	--
ఉత్పత్తి వేతనాలు	30,000	--
అమ్మకాలు (వాపసులు తగ్గించి)	--	3,28,000
జీతాలు	17,300	--
అద్దెవన్నులు	4,800	--
ఇచ్చిన డిస్కౌంట్	6,800	--
వచ్చిన డిస్కౌంట్	--	5,100
బీమా	600	--
మరమ్మతులు, నవీకరణాలు	1,800	--
రాని బాకీలు	4,100	--
చిల్లర ఖర్చులు	4,800	--
వివిధ ఋణగ్రస్తులు	68,000	--
వసూలు హుండీలు	7,950	--
	5,16,200	5,16,200

BRAOU

సర్దుబాట్లు :

1. ముగింపుసరుకు రూ. 1,18,500
2. సంశయాత్మక బాకీల కోసం ఋణగ్రస్తులపై 5% ఏర్పాటు ఉంచాలి.
3. ముందుగా చెల్లించిన బీమా రూ.300
4. మూలధనం పై 5% వడ్డీ కట్టాలి.
5. ప్లాంటు యంత్రాలపై 10 శాతం ఫర్నీచరుపై 15 శాతం తరుగుదల కట్టాలి.
6. మేనేజరుకు 10 శాతం కమీషను, ఆ కమీషను తరవాత ఉండే నికరలాభంపై ఇవ్వాలి.

(జవాబు : స్థూల లాభం : రూ. 1,25,500, నికరలాభం : రూ. 70,700; ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 2,52,250)

4. ఆర్. రాఘవన్ కు చెందిన కింది అంకణా నుంచి డిసెంబరు 31, 1989తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
మూలధనం	--	60,000
అమ్మకాలు	--	3,30,000
సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు	2,65,400	--
సాంతవాడకాలు	12,000	--
భవనాలు	40,000	--
కొనుగోలు రవాణా	800	--
అమ్మకాల రవాణా	400	--
ఫర్నీచరు	8,000	--
తరుగుదల	1,400	--
డిస్కౌంట్లు	1,000	800
జీతాలు	15,000	--
వివిధ ఋణగ్రస్తులు	9,000	--
వివిధ ఋణదాతలు	--	18,200
రేట్లు, బీమా	700	--
ముందుగా చెల్లించిన బీమా	100	--
ఆఫీసు ఖర్చులు	500	--
చెల్లించవలసిన ఖర్చులు	--	300
చేతిలో నగదు	200	--
బాంకులో నగదు	5,800	--
1989 డిసెంబరు 31వ నరుకు	49,000	--
	4,09,300	4,09,300

(బహుమతి లాభం రూ. 63,800, నికరలాభం : రూ. 45,600, ఆస్తి అప్పులపట్టీ మొత్తం రూ. 1,12,100)

5. యం. ఆదిత్యకు చెందిన కింది అంకణా నుంచి 1989 డిసెంబరు 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభ నష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

	Dr. రూ.	Cr. రూ.
మూలధనం	--	70,000
వర్తకఋణదాతలు	--	41,800
జనవరి1, 1989న ఉన్న నరుకు	25,000	--
కొనుగోళ్ళు	80,000	--
సాధారణనిధి	--	20,000
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	--	1,000
రవాణా	1,500	--
అమ్మకాలు	--	1,32,500
డిస్కౌంట్లు	1,200	900
వాపసులు	3,000	4,000
ఫర్నీచరు	10,000	--
భవనాలు	60,000	--

B. RAO

ఋణగ్రస్తులు	52,000	--
ప్రయాణపు ఖర్చులు	900	--
జీతాలు	24,000	--
చెల్లించని జీతాలు	--	2,000
చిల్లర ఖర్చులు	5,500	--
మరమ్మతులు	1,300	--
వసూలైన రావీ బాకీలు	--	300
బాంకులో నగదు	8,000	--
చిల్లర నగదు	100	--
	2,72,500	2,72,500

కింది సర్దుబాట్లు చేయాలి.

1. 1989 డిసెంబరు 31న రూ. 30,000ల విలువయిన సరుకుఉంది.
2. ఫర్నీచరుపై 10%, భవనాలపై 5% తరుగుదల తీయాలి.
3. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ. 800 ఉండాలి.
4. మూలధనంపై 5 శాతం వడ్డీ కట్టాలి
5. 1989 డిసెంబరు 25న ఒక అగ్ని ప్రమాదం జరిగి రూ. 5,000 విలువగల సరుకు ధ్వంసమైంది (భీమాచేయలేదు)
6. నికర లాభంలో 5% సాధారణనిధికి క్రెడిటు చెయ్యాలి.

(జవాబు : స్థూల లాభం : రూ. 62,000; నికరలాభం రిజర్వుకు ముందు : రూ. 18,000 ; ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,55,300)

6. యం. ముఖర్జీకి చెందిన కింది అంకణా నుంచి 1989 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను, ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

	Dr.	Cr.
	రూ.	రూ.
మూలధనం	--	1,00,000
సొంతవాడకాలు	12,000	--
వివిధ ఋణదాతలు	--	40,000
1-10-1989 న తీసుకొన్న అప్పు	--	10,000
చేతిలో నగదు	1,200	--
బ్యాంకులో నగదు	11,400	--
వివిధ ఋణగ్రస్తులు	50,500	--
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	--	4,000
ఫర్నీచరు	12,000	--
యంత్రాలు	28,400	--
సరుకు (1989 జనవరి 1)	75,000	--
కొనుగోళ్ళు	1,80,000	--
అమ్మకాల వాపసులు	2,000	--
అద్దె, పన్నులు	6,800	--
జీతాలు	18,000	--
ఉత్పత్తి వేతనాలు	30,000	--
ప్రయాణపు ఖర్చులు	1,600	--

BRAOU

అమ్మకాలు	--	2,80,800
ఆఫీసు ఖర్చు లు	2,500	--
బీమా (సంవికి రూ. 600 కొవ్వున 1990 మార్చి 31 వరకు చెల్లించిన ప్రీమియంతో కలిపి)	800	--
వచ్చిన కమీషను	--	1,000
డిస్కౌంట్లు	1,600	2,000
రవాణా	4,000	--
	4,37,800	4,37,800

కింది వర్తులాల్లు చేయాలి

1. 1989 డిసెంబరు 31వ నరుకు రూ. 68,500
2. రానిబాకీలు రూ. 500 రద్దుచేసి ఋణగ్రస్తులపై సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును 5% ఉంచాలి.
3. ఋణగ్రస్తులపై, ఋణదాతలపై 2% డిస్కౌంట్ కోసం ఏర్పాటును చేయాలి.
4. ఉత్పత్తి వేతనాలలో రూ. 1,600లు జనవరి 1, 1989 న కొన్న కొత్త యంత్రం స్థాపనకయినవి కలిసి ఉన్నాయి.
5. యంత్రాలపై 5% ఫర్నీచరు పై 10% తరుగుదల కట్టాలి.
6. ఆర్జించిన, ఇంకా వసూలుకాని కమీషను రూ. 500

(జవాబు : స్థూల లాభం: రూ. 59,900, నికర లాభం : 30,150, ఆస్థి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,67,600)

7. కింద్చిన ఎ. రామన్ అంకణా నుంచి 1989 డిసెంబరు 31 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభ నష్టాల ఖాతాను, ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

	Dr.	Cr.
	రూ.	రూ.
మూలధనం	--	50,000
వర్తక ఋణదాతలు	--	25,500
సాధారణనిధి	--	30,000
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	--	1,000
1989, జనవరి 1 న ఉన్న నరుకు	21,000	--
కొనుగోళ్ళు	70,000	--
రవాణా	1,600	--
అమ్మకాలు	--	1,21,000
ఇచ్చిన డిస్కౌంట్	1,200	--
ఫర్నీచరు	12,000	--
భవనాలు	50,000	--
ఋణగ్రస్తులు	39,500	--
చేతిలో నగదు	400	--
బాంకులో నగదు	2,400	--
జీతాలు	24,000	--
చెల్లించవలసిన జీతాలు	--	2,000
సాధారణ ఖర్చులు	5,200	--
మరమ్మతులు	1,100	--
వచ్చిన డిస్కౌంట్	--	1,000
వసూలైన రాని బాకీలు	--	300
తరుగుదల	2,400	--
	2,30,800	2,30,800

BRAOU

కింది సర్దుబాట్లు చేయాలి :

1. 1989 డిసెంబరు 31న ఉన్న సరుకు 24,500
2. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ. 400 ఉండాలి.
3. రూ. 4,000లకు ఇన్వాయిస్ పుస్తకాలలో రాయలేదు.
4. సొంతకొనుగోళ్ళు రూ. 500 కొనుగోలు పుస్తకంలో రాయడం జరిగింది.

(జవాబు : స్థూల లాభం రూ. 49,400 ;నికర లాభం : రూ. 17,400
ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,28,400)

8. యస్.సురేష్‌కు చెందిన కింది అంకణా నుంచి 1989 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి వర్తక, లాభ నష్టాల ఖాతాను, ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

	డెబిట్	క్రెడిట్
	రూ.	రూ.
మూలధనం	--	1,28,500
జనవరి 1, 1989న ఉన్న సరుకు	25,000	--
కొనుగోళ్లు	1,30,500	--
అమ్మకాలు	--	2,45,000
వాపసులు అమ్మకం, కొనుగోళ్ళు	3,000	2,000
సంశయాత్మక బాకీ కోసం ఏర్పాటు	--	1,000
వసూలు, చెల్లింపు హుండీలు	50,000	5,000
కొనుగోలు రవాణా	7,500	--
ప్లాంటు యంత్రాలు	60,000	--
ఆఫీసు వర్నీచర్	3,500	--
వివిధ ఋణగ్రస్తులు, ఋణదాతలు	70,000	46,000
బొగ్గు, వాయువు, నీరు	1,500	--
వేతనాలు	12,500	--
సుంకం, క్లియరింగు చార్జీలు	1,500	--
ఆఫీసు అద్దె	4,800	--
ముద్రణ, స్టేషనరీ	1,000	--
బీమా	400	--
అమ్మకపు రవాణా	6,200	--
జీతాలు	27,000	--
ఫ్యాక్టరీ అద్దె	2,400	--
విద్యుచ్ఛక్తి టెలిఫోన్	1,200	--
బాంక్ చార్జీలు	90	--
సొంతవాడకాలు	12,000	--
చేతిలో నగదు	1,610	--
బాంకులో నగదు	5,800	--
	4,27,500	4,27,500

కింది సర్దుబాట్లను దృష్టిలో ఉంచుకోవాలి :

1. ముగింపు సరుకు రూ. 50,000.
2. చెల్లించవలసిన ఖర్చులకై ఏర్పాటు చేయవలసినవి : జీతాలు రూ. 4,800 ఫ్యాక్టరీ అద్దె రూ. 2,400
3. రూ. 4,000 రాని బాకీలు తీసివేసిన తరవాత, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఋణగ్రస్తులపై 2 1/2 శాతానికి సర్దుబాటు చేయవలసి ఉంటుంది

BRAOU

5. ప్లాంటు యంత్రాలపై 10%, ఫర్నీచరుపై 10% తరుగుదల లెక్కించాలి.
6. సంవత్సరానికి 5% చొప్పున మూలధనం పై వడ్డీ లెక్క కట్టాలి.
*7. అమ్మకం లేదా వాపసు ప్రతిపదికపై రూ. 5,000 సరుకులు అమ్మకాలలో కలసి ఉన్నాయి. ఖాతాదారులకు ఇంకా సరుకులను వాపసుచేసే హక్కుఉంది. అమ్మకాలపై 20% లాభం కనిపించేటట్లుగాలా సరుకులను ఇన్వాయిస్ చేయడం జరిగింది.

* సూచన :

7 (i) అమ్మకాల ఖాతా Dr. 5,000
To వివిధ ఋణగ్రస్తుల ఖాతా 5,000
(ii) రూ. 5,000 అను ముగింపు సరుకుకు కూడాలి.
(iii) స్టాకు రిజర్వు రూ. 1,000

(స్థూల లాభం : రూ. 1,12,700, నికరలాభం : రూ. 49,785, ఆస్తి అప్పులపట్టి మొత్తం : 2,27,910.)

18.6 సిఫార్సు చేసిన పుస్తకాలు

1. శ్రీ యం. లింగమూర్తిరావు & శ్రీ యం.వి.యన్. ప్రసాదరావు — "వ్యాపార గణక శాస్త్రము" (తెలుగు అకాడమీ, హైదరాబాద్)
2. R.L. Gupta and V. K. Gupta — "Principles andPractice of Accountancy" Sultan Chand & Sons, New Delhi -110 002.
3. T.S Grewal : " Introduction to Accountancy" (S.Chand & Co., New Delhi).
4. V.S. Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy " (C.R. Chand & Co. Delhi).
5. S.N. Maheswari : "Advanced Accountancy " Volume one, (Vani Educational Books, New Delhi).

BRAOU

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.
అనువాదం : ఆచార్య. డి. ఓబుల్ రెడ్డి.

భాగం – 19 దోషాలు, వాటి సవరణ

విషయక్రమం

19.0 ఉద్దేశాలు
19.1 పరిచయం
19.2 దోషాల సవరణ
19.2.1. ఒకే వైపు దోషాల సవరణ
19.2.2 రెండు వైపుల దోషాల సవరణ
19.3 సారాంశం
19.4 అనుబంధ ప్రశ్నలకు జవాబులు
19.5 మాదిరి పరీక్ష ప్రశ్నలు
19.6 పదకోశం

19.0 ఉద్దేశాలు

ఈభాగం ఉద్దేశాలు (i) దోషాలను వివిధ రకాలైన దోషాలుగా వర్గీకరించడం. (ii) వాటిని ఏ విధంగా సవరించాలో వివరించడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- దోషాలను వివిధ రకాలైన దోషాలుగా వర్గీకరించకలుగుతారు;
- దోషాలను సవరించే పద్ధతులను వివరించగలుగుతారు.

19.1 పరిచయం

ఒక అకౌంటింగ్ కాలానికి ముగింపు లెక్కలు తయారు చేయడానికి ముందు, ఆ కాలాంతంలో ఉండే అంకణాను తయారుచేస్తారని మనం ఇంతకు ముందు తెలుసుకొన్నాం. అంకణాను తయారు చేయడంలో ముఖ్యోద్దేశం అకౌంటింగ్ పుస్తకాల గణిత ఖచ్చితత్వాన్ని నిరూపడం. ఒక్కొక్కప్పుడు అంకణా సరిపోదు. అంటే దానిలో కొన్నిదోషాలు ఉన్నాయన్న మాట. వాటిని కనుగొని, సవరించి అంకణా సరిపోయేటట్లు చేయాలి. దోషాలను ఏవిధంగా కనుక్కోవాలో కూడా 11వ పాఠ్య భాగంలో వివరించడమైంది.

అంకణా పరితూగడం వైపునుంచి చూస్తే, దోషాలను రెండు తరగతులుగా వర్గీకరించవచ్చు

(i) అంకణా పరితూగకుండా చేసే దోషాలు.
(ii) అంకణా సమానతతో సంబంధంలేని దోషాలు.

దోషాలను మరొకవైపు నుంచి కింది విధంగా కూడా వర్గీకరించవచ్చు.

(i) సిద్ధాంత దోషాలు.
(ii) రాతపారపాటు దోషాలు.

భాగం – 11 లో సిద్ధాంత దోషాల గురించి, రాత పారపాటు దోషాల గురించి ఉదాహరణలతో వివరించడమైంది.

19.2 దోషాల సవరణ

అంకణా పరిపోనప్పుడు దోషాలు ఉనికిని తెలుసుకోడానికి కొన్ని చర్యలు తీసుకొంటారని ఇదివరలో చెప్పడమైంది. ఈ దోషాలను ఇప్పుడు సవరించాలి. కొన్ని దోషాల వల్ల ఆవర్జ ఖాతాలో రెండు వైపుల్లో ఏదో ఒక వైపు మాత్రమే తప్పు జరుగుతుంది. అంటే డెబిట్ వైపో లేదా క్రెడిట్ వైపో అన్నమాట. వీటిని 'ఒకే వైపు దోషాలు' అనవచ్చు. ఈ ఒకేవైపు దోషాలు తప్పనిసరిగా అంకణా సరిపోకుండా చేస్తాయి.

కొన్ని దోషాల వల్ల రెండు వైపులా తప్పు జరగవచ్చు. అంటే అదేమొత్తానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఖాతాల డెబిట్, క్రెడిట్ వైపులలో తప్పు జరుగుతుందన్నమాట. ఇట్లాంటి దోషాలను 'రెండు వైపులాదోషాలు' అనవచ్చు.

ఈ విధంగా 'ఒకే వైపు దోషాలు', 'రెండు వైపుల దోషాలు' అని వర్గీకరణ చేయడం వల్ల వాటిని సవరించడానికి అవలంబించవలసిన పద్ధతి సులభమవుతుంది. ఒకే వైపు దోషాలను రావర్జా ఖాతాలో ఏ వైపు తప్పు జరిగిందో ఆ వైపున మాత్రమే, సరిదిద్దడంతో, సవరించవచ్చు. వీటిని సవరించడానికి చిట్టా పద్దు అవసరం లేదు. అదేమొత్తానికి, రెండు గాని అంతకంటె ఎక్కువ ఖాతాల్లో కాని రెండు వైపుల (అంటే డెబిట్ వైపు, క్రెడిట్ వైపు) సరిదిద్ద వలసి వచ్చినప్పుడు మాత్రమే, ఆ సవరణ చిట్టాపద్దు రాస్తాం. అట్లాంటి సందర్భంలో ఆ చిట్టా పద్దును సవరణ పద్దు అంటాము. సంస్థలో వ్యవహారం ఏమి జరగకపోయినా దోషాలను సవరించడానికి ఇట్లాంటి సవరణ చిట్టా పద్దులు రాస్తాం. ' రెండు వైపుల దోషాల, సవరణకు సవరణ చిట్టా పద్దు అవసరమవుతుంది.

ఒక దోషాన్ని సవరించేముందు అది 'ఒకే వైపు దోషమా', 'రెండు వైపుల దోషమా' అని తెలుసుకోవడం అవసరం. ఎందుకంటే పైన తెలుసుకొన్నట్లుగా, కేవలం 'రెండువైపుల దోషాలకు మాత్రమే సవరణ చిట్టా పద్దు రాస్తాం. దోషాలను సవరించడానికి ప్రయత్నించే ముందు కింది సూచనలు ఉపయోగపడవచ్చు.

i) దోషమున్న అంశాన్ని జాగ్రత్తగా చదవాలి. జరిగిన వ్యవహారాన్ని, ఆ జరిగిన వ్యవహారాన్ని రాసే సరైన విధానాన్ని తెలుసుకోవాలి.

ii) ఆ ఇచ్చినఅంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి తప్పుగా రాసిన ప్రస్తుత స్థితిని జాగ్రత్తగా రాయవలసిన సరైన స్థితితో పోల్చి చూసి, వాస్తవంగా జరిగిన దోషాన్ని గుర్తించాలి. రెండింటికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవాలి. ఉదా! ఆ తేడా ఖాతాపేరును గురించికావచ్చు, ఖాతాలో రాయవలసిన వైపు గురించి కావచ్చు, (అంటే క్రెడిట్ వైపుకు బదులుగా డెబిట్ వైపు లేదా డెబిట్ వైపుకు బదులుగా క్రెడిట్ వైపు) వ్యవహారానికి సంబంధించిన మొత్తాన్ని గురించి కావచ్చు, (అంటే ఎక్కువమొత్తం రాసి ఉండవచ్చు లేదా తక్కువ మొత్తం రాసి ఉండవచ్చు) మొదలైనవి.

iii) సరయిన స్థితికి తప్పు స్థితికి తేడాను గుర్తించిన తరువాత ఆ దోషం ఒకే వైపు దోషమో, రెండు వైపుల దోషమో నిర్ణయించాలి. ఇట్లా ఏ రకమైన దోషమో నిర్ణయించడం వల్ల ఆ దోషాన్ని సవరించడానికి చిట్టా పద్దు అవసరమేమో నిశ్చయించవచ్చు.

iv) దోషాన్ని సవరించడంలో ఉద్దేశమేమిటంటే తప్పు స్థితిలో ఉన్న దోషాన్ని తొలగించి దాని స్థానే సరయిన స్థితిని ఉంచడం. మరి అవలంబించిన సవరణ విధానం వల్ల ఈ లక్ష్యం నెరవేరిందో లేదో చూడాలి.

ఇప్పుడు ఒకే వైపు దోషాలను ఎట్లా సవరించాలో తెలుసుకొందాం.

19.2.1 ఒకే వైపు దోషాల సవరణ

1. డిసెంబరు నెల అమ్మకాల పుస్తకం రూ. 10,000 తక్కువ కూడటమైంది.

ఈ దోషం కూడటంలో జరగందన్న విషయం తెలిసింది కదా. అట్లాగే అమ్మకాల పుస్తకంలోని నియత కాలిక మొత్తం ఆవర్జాలో అమ్మకాల ఖాతా, క్రెడిట్ వైపు నమోదు చేస్తారని కూడా మనకు తెలుసు. ఈ కూడటంలో దోషం వల్ల అమ్మకాల ఖాతాలో కూడా మార్పు సంభవిస్తుంది. ఖాతాలో ఒక వైపు మాత్రమే దోషముండటం వల్ల దీన్ని 'ఒకే వైపు దోషం' అంటాం. అమ్మకాల ఖాతాకు రూ 10,000లు తక్కువ క్రెడిట్ చేయడం వల్ల ఈ దోషాన్ని అమ్మకాల ఖాతాకు రూ. 10,000 లు క్రెడిట్ చేయడంతో సవరించవచ్చు. ఈ సవరణ అమ్మకాల ఖాతాలో ఈ విధంగా కనిపిస్తుంది.

Dr. అమ్మకాల ఖాతా Cr.

			రూ.
		By డిసెంబరు నెలలో అమ్మకాల పుస్తకం తక్కువ కూడటంవల్ల	10,000

ఏ తేదీనైతే దోషాన్ని సవరించాలో ఆ తేదీని, తేదీ కాలంలో రాయాలి. అంతేకాకుండా అమ్మకాల పుస్తకంలో

తప్పుగా కూడిన మొత్తానికి ఎర్రసిరాతో ఒక వృత్తాన్ని మట్టి వరయిన మొత్తాన్ని దాని ఎగువన రాసి, తేదీ వేస్తూ ఒక చిన్న సంతకం చేయాలి. అమ్మకాల పుస్తకం కూడటంలో మాత్రం దోషముండటంవల్ల, అమ్మకాల పుస్తకం నుంచి, ఋణగ్రస్తులవ్యక్తిగత ఖాతాలకు సరిగానే నమోదు అయిందని మనం భావించవచ్చు. అంతేకాకుండా ఈ దోషం వల్ల డెబిట్, క్రెడిట్ సమానంగా లేకపోవడం వల్ల అంకణా సరిపోదు. ఈ దోషాన్ని రాయడంలో జరిగిన దోషమని అకార్యకరణ దోషమని వర్గీకరించవచ్చు.

2. కొనుగోలు పుస్తకంలో జనవరి వెల మొత్తం రూ. 1,000 ఎక్కువగా కూడుమైంది.

ఈ దోషం కూడా, కూడటంలో జరిగిన దోషమే కొనుగోలు పుస్తకంలో వియత కాలిక మొత్తాన్ని కొనుగోలు ఖాతాకు డెబిట్ వైపున నమోదు చేయడం జరుగుతుంది. కొనుగోలు పుస్తకం ఎక్కువగా కూడటంవల్ల కొనుగోలు ఖాతాకు రూ. 1,000 ఎక్కువగా డెబిట్ చేయడం జరుగుతుంది. కొనుగోలు ఖాతాకు రూ. 1,000 క్రెడిట్ చేయడం ద్వారా ఈ అధిక డెబిట్‌ను సవరించవచ్చు.

Dr. కొనుగోలు ఖాతా Cr.

			రూ.
		By జనవరి వెలలో కొనుగోలు పుస్తకం అధికంగా కూడినందువల్ల	1,000

దోషం - 1, సవరించడం కోసం వివరించిన కొన్ని చర్యలు దీనికి కూడా వర్తిస్తాయి. అంటే

(i) కొనుగోలు పుస్తకం తప్పుడు మొత్తానికి ఎర్రసిరాతో వృత్తంగీయాలి.
(ii) సరయన మొత్తాన్ని ఆ వృత్తం పైన రాయాలి.
(iii) తేదీ వేస్తూ చిన్న సంతకం చేయాలి.

అట్లాగే ,ఋణదాతల వ్యక్తిగత ఖాతాకు సరిగా నమోదు అయిందని అనుకోవచ్చు. ఈ దోషం కూడటం వల్ల జరిగిన తప్పు కాబట్టి డెబిట్‌లు క్రెడిట్‌లు సరిపోక, అంకణా సరిపోదు.

3. అద్దె కై చెల్లించిన రూ. 500, లను అద్దె ఖాతాకు రెండుసార్లు నమోదు చేయడమైంది.

ఇందులో అద్దె ఖాతాకు రూ. 500 లను రెండుసార్లు డెబిట్ చేయడం జరిగింది. అధికంగా జరిగిన రూ. 500ల డెబిట్, అద్దెఖాతాకు కింది విధంగా క్రెడిట్ చేయడం ద్వారా సవరించవచ్చు.

Dr. అద్దె ఖాతా Cr.

			రూ.
		By --- (తేదీ)న జరిగిన రెండో నమోదు సవరించడ మైంది	500

పై తప్పులో, రెండుసార్లు నమోదు అయిందని మాత్రమే చెప్పడమైంది. అంటే ఈ వ్యవహారాన్ని నగదు పుస్తకంలో రాసేటప్పుడు ఏమీ తప్పు జరగలేదన్నమాట, ఆ రెండో నమోదును మాత్రమే ఇప్పుడు సవరించడమైంది. ఈ దోషం ఒకేవైపు దోషం కాబట్టి అంకణా సరిపోదు.

4. వచ్చిన వడ్డీ రూ. 100 లు అసలు నమోదు కాలేదు.

నమోదు అసలు జరగక పోవడం వల్ల డెబిట్, క్రెడిట్‌లు సరిపోవు నగదు పుస్తకంలో రూ. 100/- ల డెబిట్‌కు, వడ్డీ ఖాతాలో అనుగుణమైన క్రెడిట్ లేకపోవడం ఇది కూడా ఒకే వైపు దోషం. ఈ దోషాన్ని కింది విధంగా ఇప్పుడు నమోదు చేయడంతో సవరించవచ్చు.

BRAOU

Dr. **వడ్డీ ఖాతా** Cr.

			రూ.
		By విడిచిపెట్టిన నమోదు ఇప్పుడు సవరించినందుకు	100

5. చెల్లించిన జీతాలు రూ. 5,400ను రూ. 4,500లుగా నమోదు చేయడమైంది.

ఈ దోషం నమోదు చేయడంలో జరిగింది. అంటే వ్యవహారాన్ని నగదు పుస్తకంలో రాయడంలో దోషం ఏమీ లేదన్న మాట. అందువల్ల క్రెడిట్ వైపు సరిగానే రాయడం జరిగింది కాని డెబిట్ వైపు రూ. 900 తక్కువ రాయడం జరిగింది. ఎందువల్లనంటే జీతాల ఖాతాలో రూ. 5,400 డెబిట్ చేయడానికి బదులుగా రూ. 4,500 మాత్రమే డెబిట్ చేయడమైంది. కాబట్టి జీతాల ఖాతాలో తక్కువగా రాసిన డెబిట్‌ను, ఆ లేదా మొత్తానికి ఇప్పుడు డెబిట్ చేయడం ద్వారా ఈ విధంగా సవరించవచ్చు.

Dr. **జీతాల ఖాతా** Cr.

			రూ.
To----	(లేదీన) తక్కువ డెబిట్ చేసిన మొత్తం		900

6. శ్రీ రావు నుంచి అరువుపై కొనుగోళ్ళు రూ. 5,000లు అతని ఖాతాకు డెబిట్ చేయడమైంది.

శ్రీ రావు నుంచి చేసిన కొనుగోళ్ళు అతని వ్యక్తిగత ఖాతాకు క్రెడిట్ చేయాలి. కాని అతని ఖాతాకు పొరపాటున డెబిట్ చేయడం జరిగింది. దీన్ని సవరించడానికి శ్రీ రావు ఖాతాను ఇప్పుడు రెండింతల మొత్తానికి అంటే రూ. 10,000 లకు క్రెడిట్ చేయాలి. (రూ. 5,000లు ఇదివరలోని తప్పు డెబిట్‌ను రద్దు చేసేటందుకు, మరొక రూ. 5,000లు అసలు జరిగిన కొనుగోళ్ళను రాసేందుకు) సవరణ ఈ విధంగా చేయాలి.

Dr. **శ్రీ రావు ఖాతా** Cr.

			రూ.
		By ---క్రెడిట్‌కు బదులుగా లేదీన చేసిన డెబిట్ సవరించడమైంది.	10,000

7. శ్రీ వెంకట్ నుంచి వచ్చిన డిస్కౌంట్ రూ. 150/- ను నగదు పుస్తకం డిస్కౌంట్ వరుసలో రాయలేదు. కాని అతని వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడమైంది.

అతని వ్యక్తిగతఖాతాకు నమోదు చేయడం తప్పు ఏమీ లేకపోవడం వల్ల ఒక్క వచ్చిన డిస్కౌంట్‌లో మాత్రమే పొరపాటు జరిగింది. నగదు పుస్తకంలో డిస్కౌంట్ వరుసలో వచ్చిన డిస్కౌంటును రాయకపోవడం వల్ల వచ్చిన డిస్కౌంట్ ఖాతా రూ. 150/-లకు క్రెడిట్ పొందదు. అంటే ఆఖాతాను తక్కువగా క్రెడిట్ చేయడంవల్ల, ఈ విధంగా సవరించవచ్చు.

Dr. **వచ్చిన డిస్కౌంట్ ఖాతా** Cr.

			రూ.
		By నగదు పుస్తకంలో ..... లేదీన విడిచిన నమోదు సవరించడానికి	150

BRAOU

8. నగదు పుస్తకం డిస్కౌంట్ వరుస డెబిట్ వైపు మొత్తం రూ. 549-00ను తరువాత పుటకు రు. 459-00లుగా తీసుకు వెళ్ళడమైంది.

ఈ దోషం నగదు పుస్తకంలో డెబిట్ వైపు డిస్కౌంట్ వరుస మొత్తాన్ని ముందుకు తీసుకొని పోవడంలో జరిగింది. ముందుకు తీసుకుపోయిన మొత్తం రూ 90 తక్కువగా ఉంది. దీన్ని కింద చూపిన విధంగా ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాకు డెబిట్ చేయడం ద్వారా సవరించవచ్చు

Dr. ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా Cr.

	రూ.		
To నగదు పుస్తకంలో ..... తేదీన ముందుకు తీసుకు పోయిన మొత్తం లోని తప్పును సవరించడానికి	90		

9. రాఘవ నుంచి వచ్చిన రూ. 1,000/- ను భుషీర్ ఖాతాకు డెబిట్ చేయడమైంది. (నగదు పుస్తకంలో సరిగానే రాయడమైంది.)

నగదు పుస్తకం నుంచి రూ. 1000 /- మొత్తాన్ని రాఘవ ఖాతాకు క్రెడిట్ చేసి ఉండవలసి ఉంది. అల్లా కాకుండా భుషీర్ ఖాతాకు డెబిట్ చేయడమైంది. ఈ విధంగా ఇందులో రెండు తప్పులు దొర్లాయి.

(i) సంబంధంలేని భుషీర్ ఖాతాను ఇందులోకి తీసుకురావడమైంది. అందు వల్ల ఇదివరలో డెబిట్ చేసినా, క్రెడిట్ చేసినా, దాన్ని రద్దుపర్చవలసి ఉంటుంది.

(ii) అవలు సంబంధం ఉన్న రాఘవ ఖాతాకు క్రెడిట్ చేయలేదు కాబట్టి దాన్ని ఇప్పుడు క్రెడిట్ చేయాలి

ఈ రెండు తప్పులను, ఈ విధంగా సవరించవచ్చు.

(i) భుషీర్ ఖాతాకు చేసిన డెబిట్ ను అతని వ్యక్తిగత ఖాతాకు క్రెడిట్ చేయటం ద్వారా రద్దు చేయవచ్చును.

Dr. భుషీర్ ఖాతా Cr.

		రూ.
	By --- (తేదీ) పొరపాటున చేసిన డెబిట్ సవరించడమైంది.	1,000

(ii) రాఘవ ఖాతాకు క్రెడిట్ చేయవందువల్ల కింద చూపిన విధంగా ఇప్పుడు క్రెడిట్ చేయడం జరుగుతుంది.

Dr. రాఘవ ఖాతా Cr.

		రూ.
	By ---------- (తేదీన విడిచిన మోదుము సవరించడానికి	1,000

ఒకే వైపు దోషాలకు ఉదాహరణలు కొన్నింటిని, వైపు చూశాం. పైన చెప్పిన విధంగా, ఈ దోషాలు డెబిట్ - క్రెడిట్ సమానతకు అడ్డు తగులుతాయి. అందువల్ల అంకణా పరిపడదు. ఈ దోషం ఒకే వైపు జరగడం వల్ల వీటిని సవరించడానికి చిట్టాపద్దు అవసరం లేదు. ఆ సంబంధిత ఖాతాలో రాయడం ద్వారా సవరణను సాధించవచ్చు. ఇప్పుడు రెండు వైపులా దోషాలను తీసుకొందాం.

BRAOU

19.2.2 రెండు వైపులా దోషం సవరణ

సవరించడానికి రెండుకాని అంతకంటె ఎక్కువ ఖాతాలో కాని డెబిట్ వైపు, క్రెడిట్ వైపు రెండు వైపులా సరిదిద్ద వలసి వస్తే వాటిని రెండు వైపులా దోషాలు అంటారు. ఒక వ్యవహారాన్ని పూర్తిగా విడిచిపెట్టడం, ఒక వ్యవహారాన్ని రెండు సార్లు రాయడం, వ్యవహారపు మొత్తాన్ని తప్పు ఖాతాకు (అనుబంధిత ఖాతాకు) మళ్లించడం, రెండు వైపులా దోషానికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ రెండు వైపులా దోషాలను సవరించడానికి చిట్టాపద్దులు అవసరమవుతాయి. ఇప్పుడు కొన్ని రెండు వైపులా దోషాలను తీసుకొని విశ్లేషణ చేద్దాం.

1. గోద్రెజ్ కంపెనీ నుంచి రూ. 4,500లకు కొన్న ప్లైవుడ్ రాటరును కొనుగోలు పుస్తకంలో రాయడం జరిగింది.

ఈ కొనుగోలు ఒక ఆస్తి కొనుగోలు కాబట్టి ఆ ఆస్తి ఖాతాను డెబిట్ చేయాలి. కొనుగోలు పుస్తకంలో సరుకు కొనుగోళ్ళు మాత్రమే రాయాలి కాని, ఆస్తుల కొనుగోళ్ళు కాదు. దీనికి సరయిన చిట్టా పద్దు ఈ విధంగా చేయవలసి ఉంది.

	ప్లైవుడ్ రాటరు ఖాతా Dr. To గోద్రెజ్ కంపెనీ ఖాతా		4,500	4,500

కొనుగోలు పుస్తకంలో రాయడం వల్ల కింద చూపిన విధంగా చిట్టాపద్దు జరుగుతుంది.

	కొనుగోళ్ళ ఖాతా Dr. To గోద్రెజ్ కంపెనీ ఖాతా		4,500	4,500

ఇట్లా తప్పుగా రాయడం వల్ల జరిగినదేమంటే, డెబిట్ చేయవలసిన ప్లైవుడ్ రాటరు ఖాతాలో పద్దు రాయలేదు. కాని ఒక సంబంధంలేని ఖాతా – కొనుగోళ్ళ ఖాతాకు డెబిట్ చేయడమైంది. గోద్రెజ్ కంపెనీని క్రెడిట్ చేయవలసి వంతవరకూ దోషం ఏమీ లేదు. దాన్ని సవరించడానికి కొనుగోలు ఖాతాకు తప్పుగా చేసిన డెబిట్‌ను, ఇప్పుడు క్రెడిట్ చేయడంద్వారా, తొలగించాలి.
ప్లైవుడ్ రాటరు ఖాతాను ఇప్పుడు డెబిట్ చేయాలి, దీన్ని సవరించడానికి రెండు ఖాతాలు, రెండువైపులు,అదే మొత్తం సరిదిద్ద వలసి ఉన్నందువల్ల ఈ దోషాన్ని సవరించడానికి కింద చూపిన విధంగా ఒక చిట్టా పద్దు రాయవచ్చు.

	ప్లైవుడ్ రాటరు ఖాతా Dr. To కొనుగోలు ఖాతా (ప్లైవుడ్ రాటరు కొన్నందుకు పొరబాటున కొనుగోలు ఖాతాకు చేసిన డెబిట్‌ను సవరించడానికి)		4,500	4,500

ఈ దోషం పుస్తకాలలో ఉన్నప్పుడు, డెబిట్ – క్రెడిట్ సమానత దెబ్బతినలేదని గుర్తించాలి. అందువల్ల అట్లాంటి దోషాలున్నప్పటికీ అంకణా సరిపోతుంది. ప్రతీ డెబిట్‌కు అనుగుణంగా క్రెడిట్ ఉన్నప్పుడు అంకణా సరిపోతూనే ఉంటుంది. డెబిట్, క్రెడిట్‌లు సరయిన ఖాతాలకు జరిగాయా లేదా అన్న విషయంతో అంకణాకు సంబంధం లేదు. ఉదాహరణకు శాస్త్రి నుంచి కొన్న సరుకులకు అమ్మకాల పుస్తకంలో రాసినా అంకణా సరిపోతూనే ఉంటుంది.

2. రీగన్‌కు అరువుపై చేసిన అమ్మకాలు రు. 2,000 లను అమ్మకాల పుస్తకంలో రాయలేదు.

ఈ వ్యవహారాన్ని పుస్తకాలలో అసలు రాయలేదు కాబట్టి దీనికి సంబంధించిన డెబిట్, క్రెడిట్‌లు రెండూ కూడా ఉండవు. ఇది పూర్తిగా విడిచి పెట్టబడడానికి ఒక ఉదాహరణ. ఈ దోషాన్ని కింద చూపిన విధంగా, వ్యవహారాన్ని ఇప్పుడు రాయడం ద్వారా సవరించవచ్చు.

B RAO

	రీగన్ ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (ఇదివరలో విడిచిపెట్టిన అరువు అమ్మకాలను నమోదుచేయడానికి)		2,000	2,000

3. అహ్మదు నుంచి చేసిన అరువు కొనుగోళ్ళు రూ. 1,500 లను రూ. 5,100 గా రాయడమైంది.

ఈ వ్యవహారంలో కేవలం వ్యవహారపు మొత్తం మాత్రమే తప్పు అంటే రూ. 1,500 లకు రూ. 5,100గా రాయడమైంది. కొనుగోలు ఖాతా డెబిట్ పొందడంలోనూ, అహ్మదుఖాతా క్రెడిట్ పొందడంలోనూ దోషంలేదు. నమోదు చేసిన మొత్తం సరయిన మొత్తం కంటె ఎక్కువ కావడంవల్ల, ఆ లేడాకు (మొత్తంలో) ఒక తలక్రిందుల (reverse) చిట్టా పద్దు రాయడం ద్వారా ఈ దోషాన్ని సవరించవచ్చు.

	అహమదు ఖాతా Dr. To కొనుగోళ్ళ ఖాతా (అరువు కొనుగోళ్ళు రూ. 1,500 లను, రూ. 5,100 గా రాయడాన్ని సవరించడానికి)		3,600	3,600

4. రెడ్డి నుంచి చేసిన అరువు కొనుగోళ్ళు రూ. 4,000 లను అమ్మకాల పుస్తకంలో రాయడమైంది.

ఈ వ్యవహారం అరువు కొనుగోళ్ళు అవడం వల్ల, దీన్ని కొనుగోలు పుస్తకంలో రాసిఉండవలసింది. అంటే కింది చిట్టా పద్దు జరిగి ఉండేదన్నమాట.

	కొనుగోళ్ళ ఖాతా Dr. To రెడ్డి ఖాతా		4,000	4,000

ఈ వ్యవహారాన్ని అమ్మకాల పుస్తకంలో రాయటం వల్ల జరిగిన చిట్టాపద్దు ఏమంటే :

	రెడ్డి ఖాతా Dr. To అమ్మకాల ఖాతా		4,000	4,000

ఈ తప్పు పద్దు ఫలితం ఏమంటే, కొనుగోలు వ్యవహారాన్ని అసలు రాయనేలేదు. కాగా అసలు జరగని అమ్మకం ఒకటి నమోదు అయింది. అందువల్ల ఆతప్పు అమ్మకపు పద్దును ఒక తలక్రిందుల పద్దు ద్వారా రద్దు చేయవచ్చు.

	అమ్మకాల ఖాతా Dr. To రెడ్డి ఖాతా (తప్పుగా చేసిన అమ్మకాల పద్దును రద్దుచేయడానికి)		4,000	4,000

పై తలక్రిందుల పద్దు కేవలం తప్పుగా జగిగిన అమ్మకాలపద్దును రద్దు చేస్తుంది. కాని అసలు జరిగిన కొనుగోలు వ్యవహారాన్ని పుస్తకాలలోకి తీసుకురాదు. అందువల్ల అరువు కొనుగోళ్ళు చేసినప్పుడు రాసేపద్దును కూడా ఈ విధంగా రాయవలసి ఉంటుంది :

BRAOU

	కొనుగోలు ఖాతా Dr. To రెడ్డి ఖాతా (విడచి వేసిన కొనుగోలు వ్యవహారం రాయడానికి)		4,000	4,000

పై రెండు చిట్టా పద్దులలో క్రెడిట్ చేయవలసిన ఖాతా ఒకటేనని గమనించండి. అందువల్ల, రెండు విడి చిట్టా పద్దులకు బదులుగా కింది ఒకే ఒక (సంయుక్త) చిట్టా పద్దును కూడా రాయవచ్చు.

	కొనుగోలు ఖాతు Dr. అమ్మకాల ఖాతా Dr. To రెడ్డి ఖాతా (ఆరువు అమ్మకంగా రాసిన ఆరువు కొనుగోలును సవరించడానికి)		4,000 4,000	8,000

5. రామ్ నుంచి వచ్చిన రూ. 100 లను పొరబాటున రామన్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

పై మొత్తం రామ్ ఖాతాకు క్రెడిట్ చేసి ఉండవలసింది కాని పొరబాటున రామన్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది. ఈ దోషాన్ని, రామన్ ఖాతాకు ఇచ్చిన తప్పు క్రెడిట్‌ను రద్దు చేయడానికి అతని ఖాతాను డెబిట్ చేస్తూనూ, రామ్ ఖాతాకు ఇప్పుడు క్రెడిట్ చేస్తూనూ సవరించవచ్చు. సవరణ చిట్టా పద్దు ఇట్లా ఉంటుంది.

	రామన్ ఖాతా Dr. To రామ్ ఖాతా (పొరబాటున రామ్ ఖాతాకు బదులుగా రామన్ ఖాతాకు ఇచ్చిన క్రెడిట్‌ను సవరించడానికి)		100	100

6. భవనాల మరమ్మతులు రూ. 150 లను భవనాల ఖాతాకు డెబిట్ చేయడమైంది.

మరమ్మతులకై ఖర్చు చేసింది, రాబడి వ్యయం కాబట్టి ఈ మొత్తాన్ని మరమ్మతుల ఖాతాకు డెబిట్ చేయాలి. భవనాల ఖాతాకు డెబిట్ చేయడంవల్ల రాబడి వ్యయం మూల ధనీకరణ జరుగుతుంది. ఇది సిద్ధాంతదోషానికి ఒక ఉదాహరణ. భవనాల ఖాతాకు పొరబాటున చేసిన డెబిట్‌ను రద్దుచేసి, మరమ్మతుల ఖాతాను డెబిట్ చేయాలి. ఈ సవరణపద్దు ఇట్లా ఉంటుంది :

	మరమ్మతుల ఖాతా Dr. To భవనాల ఖాతా (మరమ్మతులను భవనాల ఖాతాకు డెబిట్ చేయడాన్ని సవరించడానికి)		150	150

7. సంజయ్ నుంచి రావలసిన రూ. 200/- లను ఇదివరలో రాని బాకీగా రద్దుచేయడమైంది. ఈ మొత్తం తరవాత వసూలు కాగా అతని వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడమైంది.

వ్యక్తిగత ఖాతాను ఇదివరకే మూసి వేయడమైంది. కాబట్టి, అట్లాంటి రానిబాకీ తరవాత వసూలైతే, వసూలైన మొత్తాన్ని "వసూలైన రానిబాకీల ఖాతా" కు క్రెడిట్ చేయాలి. సంజయ్ ఖాతాకు ఇచ్చిన తప్పు క్రెడిట్‌ను, అతని ఖాతాకు డెబిట్ చేస్తూ రద్దు చేస్తూ, దానికి అనుగుణమైన క్రెడిట్‌ను ఇప్పుడు 'వసూలైన రాని బాకీల ఖాతా'కు ఇవ్వాలి.

BRAOU

	సంజయ్ ఖాతా Dr. To వసూలైన రానిబాకీల ఖాతా (తిరిగి వసూలైన రానిబాకీకి చేసిన తప్పు క్రెడిట్ సవరించడానికి)		150	150

ఈ విధంగా, రెండుకాని అంతకంటె ఎక్కువఖాతాలలో కాని డెబిట్, క్రెడిట్ రెండు వైపులా, అదే మొత్తానికి పొరబాటు జరిగితే, వాటి సవరణకు చిట్టా పద్దు అవసరమవుతుంది.

కింద ఇచ్చిన ఉదాహరణలలో, ఒకేవైపు దోషాలు, రెండువైపులాదోషాలు రెండూకలసి ఉన్నాయి. విద్యార్థులు ముందుదోషాన్ని అర్థంచేసుకుని తరవాత వైన ఉదాహరించిన చర్యలను అనుసరించినప్పుడు ఉదాహరణ లోని సవరణలను సులభంగా గ్రహించగలరు.

ఉదాహరణ – 1

మదన్ అండ్ కో., లోని కింది దోషాలను ఎట్లా సవరిస్తావు ?

a. అమ్మకం వాపసుల పుస్తకాన్ని రూ. 300 లకు తక్కువగా కూడటమైంది.

b. వసూలు హుండీల పుస్తకం మొత్తం రూ. 3,900 లు వసూలు హుండీల ఖాతా క్రెడిట్ వైపున నమోదు చేయడమైంది.

c. కొనుగోలు పుస్తకం నుంచి ఆవర్జాలోకి నమోదు చేసేటప్పుడు రామన్‌లాల్ వ్యక్తిగత ఖాతాకు రూ. 219/–లకు బదులుగా రూ. 291 లుగా క్రెడిట్ చేయడమైంది.

d. యజమాని కోసం కొన్న టి.వి సెట్‌కు చెల్లించిన మొత్తం రూ. 6,000/– లను సాధారణ ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడమైంది.

e. కేవల్‌ఖన్నా చెల్లించిన మొత్తం రూ. 500లను కృష్ణల్‌ఖన్నా ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

f. మెసర్స్ మహేందర్ అండ్ భూషన్‌కు అమ్మిన సరుకులు రూ. 700లను కొనుగోలు పుస్తకంలో రాసి, అక్కడ నుంచి ఆవర్జాకు నమోదు చేయడమైంది.

జవాబు

a: ఆవర్జాలో, అమ్మకపు వాపసుల ఖాతాలో, డెబిట్ వైపున రూ. 300లు ఈ విధంగా రాయడంవల్ల ఈ దోషాన్ని సవరించవచ్చు.

"To --(వెల)లో అమ్మకపు వాపసుల పుస్తకం
తక్కువగా కూడటాన్ని సవరించడానికి రూ. 300

b. వసూలు హుండీల ఖాతాలో డెబిట్ వైపున రూ. 7,800 లను కింది విధంగా రాయడంవల్ల ఈ దోషాన్ని సవరించవచ్చు.

"To --వసూలు హుండీల పుస్తకపు మొత్తాన్ని -- (తేదీ)న పొరబాటున
వ.వె.ఖాతా క్రెడిట్ వైపున రాయడాన్ని, సవరించడానికి రూ. 7,800"

c. రామన్‌లాల్ యొక్క వ్యక్తిగత ఖాతా రూ. 72 అధికంగా క్రెడిట్ చేయడమైంది. ఈ దోషాన్ని సవరించడానికి అతని ఖాతాను కింది విధంగా రూ. 72/– డెబిట్ చేయాలి.

"To --తేదీన క్రెడిట్ చేసిన మొత్తంపై తేదీను సవరించడానికి రూ. 72 "

d. దీని సవరణకు కింది సిట్టి వద్ద అవసరమవుతుంది

	పాంతపాడుకాం ఖాతా Dr. To సాధారణ ఖర్చుం ఖాతా (సాధారణ ఖర్చుం ఖాతాకు తప్పుగా డెబిట్ చేసిన దాన్ని సవరించడానికి)		5,000	5,000

e. కింది సిట్టి వద్ద రాయవలసి ఉంటుంది.

	కవ్వల్ ఖన్నా ఖాతా Dr. To కేవల్ ఖన్నా ఖాతా (కేవల్ ఖన్నా ఖాతాకు బదులు, ఖవ్వల్ ఖన్నా ఖాతాకు చేసిన క్రెడిట్‌ను సవరించడానికి)		500	500

f. కింది సిట్టి వద్దలు రాయాలి :

	మెసర్స్ మహేందర్ అండ్ భూషన్ ఖాతా Dr. To కొనుగోళ్ళ ఖాతా To అమ్మకాల ఖాతా (మెసర్స్ మహేందర్ అండ్ భూషన్‌కు చేసిన అమ్మకం కొనుగోలు పుస్తకంలో రాయడాన్ని సవరించడానికి)		1,400	700 700

ఉదాహరణ – 2.

కింది దోషాల నెట్లు సవరిస్తారో తెలుపండి ?

a. సాత యంత్రాలను అమ్మగా వచ్చిన రూ. 2,600/- లను అమ్మకాల ఖాతాకు నమోదు చేయడమైంది.

b. ఒక గదిలో వేలను మరమ్మతు చేయడానికయిన ఖర్చులు రూ. 400/- లను భవనాల ఖాతాకు ఖర్చు రాయడమైంది.

c. గిల బ్రదర్స్ నుంచి కొనుగోలు చేసిన వరుకులు రూ. 255/- లను పారబాయిన ఫర్నిచర్ ఖాతాకు డెబిట్ చేయడమైంది.

d. రూ. 821/- ల అమ్మకాలను ఖాతాదారుని ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

e. అద్దెకై చేసిన చెల్లింపు రూ. 200/- అద్దె ఖాతాకు రెండు సార్లు నమోదు చేయడమైంది.

f. ఒక రూ. 175/- ల అంశాన్ని వ్యక్తిగత ఖాతాకు రూ. 157/- గా డెబిట్ చేయడమైంది.

BRAOU

a కింది చిట్టా పద్దు రాయాలి :

	అమ్మకాల ఖాతా Dr. To యంత్రాల ఖాతా (అమ్మకాల ఖాతాకు చేసిన తప్పు క్రెడిట్‌ను సవరించడానికి)		2,600	2,600

b. కింది చిట్టా పద్దు అవసరం :

	మరమ్మతుల ఖాతా ఖాతా Dr. To భవనాల ఖాతా (మరమ్మతుల ఖాతాకు బదులుగా భవనాల ఖాతాకు ఖర్చు రాయడంవల్ల జరిగిన దోషాన్ని సవరించడానికి)		490	490

c. కింది చిట్టా పద్దు అవసరం:

	కొమగోలు ఖాతా Dr. To ఫర్నీచరు ఖాతా (కొమగోలు చేసిన వస్తుకులకు ఫర్నీచరు ఖాతాకు చేసిన డెబిట్‌ను సవరించడానికి)		255	255

d. ఖాతాదారుని వ్యక్తిగత ఖాతాను రూ. 1642 (రూ. 821 కు రెట్టింపు) డెబిట్ చేయడం ద్వారా ఈ దోషాన్ని సవరించవచ్చు. దాన్ని ఈ విధంగా రాయాలి :

To . . . . . తేదీన పారటాున క్రెడిట్ వైపున
రాయడానికి సవరించడానికి . . . . . రూ. 1642

ఒక రూ. 821 మొత్తంతప్పు క్రెడిట్‌ను రద్దుచేయడానికి మరొక రూ. 821 మొత్తం అమ్మకాన్ని నమోదు చేయడం అవసరం.

e. అద్దె ఖాతాలో క్రెడిట్ వైపున రూ. 200 లను కింది విధంగా రాయడం ద్వారా, ఈ దోషాన్ని సవరించవచ్చు.

"By -- తేదీన డెబిట్ వైపున రెండు సార్లు నమోదు చేయడాన్ని సవరించడానికి రూ.200"

f. వ్యక్తి గత ఖాతాను రూ. 18/- తక్కువ (రూ. 175 - రూ. 157) డెబిట్ చేయడం జరిగింది.

ఈ దోషాన్ని సవరించడానికి వ్యక్తిగత ఖాతాను ఆ మొత్తాలలోని తేడాతో డెబిట్ వైపున ఈ విధంగా రాసి సవరించాలి :

"To -- తేదీన నమోదు చేసిన మొత్తంలోని తేడా రూ. 18/- "

BRAOU

అవగాహన ప్రశ్నలు – 1

(i) కింది దోషాలను సవరించండి.

a. రూ. 450/- అమ్మకాలను శాతాదారుని శాతాకు క్రెడిట్ చేయడమైంది.

b. భవనాల మరమ్మతులు రూ. 500/- భవనాలశాతాకు డెబిట్ చేయడమైంది.

(ii) యంత్రానికైన బారి మరమ్మతుల ఖర్చులను మరమ్మతుల శాతాకు డెబిట్ చేయడమైంది. ఇది కింద ఇచ్చిన ఏరకమైన దోషానికి సంబంధించింది.
a. ఆకార్యాకరణదోషం b. సిద్ధాంతదోషం c. ఏదోషం లేదు.

(iii) శ్యాంసుందర్ శాతా రూ. 76 కు బదులుగా రూ. 276 లను డెబిట్ చేయడమైంది. ఈ దోషం

a. అంకణా సరితూగడాన్ని ప్రభావితం చేస్తుంది.
b. అంకణా సరితూగడాన్ని ప్రభావితం చేయదు.

19.3 సారాంశం

ఈ భాగంలో ఒకే వైపు దోషాలు, రెండువైపులా దోషాల గురించి వివరించడమైంది. ఆవర్జాశాతా లోని రెండువైపులలో ఏదో ఒక వైపునే – అంటే డెబిట్ వైపుగాని లేదా క్రెడిట్ వైపుగాని తప్పుజరిగితే వాటిని ఒకేవైపు దోషాలు అంటారు. ఇట్లాంటి ఒకే వైపు దోషాల సవరణను ఏ ఆవర్జాశాతాలో దోషాన్ని సవరించాలో, ఆ శాతాలో తగిన వైపున ఆ సవరణను చేస్తారు.

ఒకే మొత్తానికి రెండూ లేదా అంతకంటే ఎక్కువ శాతాల డెబిట్, క్రెడిట్ వైపులలో తప్పు జరిగితే అట్లాంటి తప్పులను రెండువైపులా దోషాలు అంటారు. ఇట్లాంటి రెండువైపులా దోషాలను సవరణ చిట్టాపద్దు ద్వారా సరిచేస్తారు.

19.4 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i) a) ఇది ఒకే వైపు దోషం. ఈ దోషాన్ని సవరించడానికి శాతాదారుని వ్యక్తిగత శాతాను రూ. 900 (రూ. 450 లకు రెట్టింపు) తో డెబిట్ చేయడాలి.

b) ఇది రెండు వైపులదోషం-- దీన్ని ఈ చిట్టాపద్దు ద్వారా సవరించవచ్చు.

	మరమ్మతుల ఖాతా Dr. To భవనాల ఖాతా		500	500

(ii) b) సిద్ధాంత దోషం.

(iii) a) అంకణా పరితూగడాన్ని ప్రభావితం చేస్తుంది.

19.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

1. సవరణ పద్ధు అంటే ఏమిటి ?
2. అకార్యాకరణ దోషానికి, సిద్ధాంత దోషానికి మధ్యగల భేదాన్ని తెలపండి.
3. కింది వాటిని వివరించండి

   a) అక్షత (పదిలిపెట్టే) దోషం
   b) అకార్యాకరణ దోషాలు

4. కింది వాటిని వివరించండి.
   a) ఒకే వైపు దోషాలు b) రెండు వైపులాదోషాలు

5. ఒకే వైపు దోషానికి, రెండువైపులాదోషానికి గల వ్యత్యాసాన్ని తెలియజేయండి.
6. అంకణా అన్ని రకాల తప్పులను వెల్లడి చేస్తుందా ?

(B) వ్యాపరూప ప్రశ్నలు.

7. అంకణా ఏయే తప్పులను చూపిస్తుంది ? ఏ తప్పులను చూపించదు?
8. విడిచిపెట్టుడం వల్ల (అక్షత) దోషాలు, అకార్యాకరణ దోషాలు అంటే ఏమిటి ? అవి ఏవిధంగా జరుగుతాయి.
9. ఒకే వైపు దోషానికు, రెండు వైపులా దోషానికు ఒక్కొక్కి దానికి మూడు ఉదాహరణ లివ్వండి. వాటిని ఎట్లా సవరిస్తారు ?

అభ్యాసాలు

1. కింది దోషాలను సవరించండి.

   a. జూన్ నెలకు అమ్మకాల పుస్తకం రూ. 300 లు తక్కువగా కూడడమైంది.
   b. నవంబరు నెలకు కొనుగోలు పుస్తకం రూ. 400 అధికంగా కూడడమైంది.
   c. వడ్డీ కోసం రూ. 250 చెల్లింపు, వడ్డీఖాతాకు రెండుసార్లు నమోదు చేయడమైంది.
   d. మోహన్ దానుకు చెల్లించిన రూ. 1,080, అతని ఖాతాకు నమోదు కాలేదు.
   e. దేవి దాస్ నుంచి వచ్చిన రూ. 245 అతని ఖాతాకు డెబిట్ చేయడమైంది.
   f. వగదు పుస్తకంలో, ఇచ్చిన డిస్కౌంట్ వరుస మొత్తం రూ. 68, మరునాటి పుటలోకి రూ. 86 గా తీసుకొనిపోయారు.

BRAOU

2. కింది దోషాలను సవరించండి.

a. మురళికి చేసిన అరువు అమ్మం రూ. 1,200 లను అమ్మకం పుస్తంలో రాయలేదు.
b. కుల్ నుంచి అరువుపై కొన్న సరుకులు రూ. 12,000 లను పారబాటున అమ్మకం పుస్తకంలో రాయడమైంది.
c. సాంతవాడకాల కోసం తీసుకొన్న రూ. 300, లను సాధారణ ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. రూ. 1,400 లకు కొనుగోలు చేసిన టెక్కి ఆల్మారాను కొనుగోలు పుస్తకం ద్వారా రాయడమైంది.
e. సాత కైపుసెటర్ అమ్మకం రూ. 1,200 లను అమ్మకాల పుస్తకం ద్వారా రాయడమైంది.
f. మోహన్‌కృష్ణ నుంచి వచ్చిన రూ. 354 లను క్రిష్ణమోహన్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

3. కింది దోషాలను సవరించండి.
a. ఒకగది కట్టడానికి చెల్లించిన వేతనాలు రూ. 980/- లను వేతనాల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
b. గృహయజమానికి చెల్లించిన అద్దె రూ. 1,200/- లను అతని వ్యక్తిగత ఖాతాకు డెబిట్ చేయడమైంది.
c. ప్రొప్రయిటరు సొంత ఉపయోగం కోసం కొన్న సరుకులు రూ. 400 లను కొనుగోలు ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. ఇచ్చిన డిస్కౌంట్ రూ 200/- లను వచ్చిన డిస్కౌంట్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
e. కొనుగోలు పుస్తకంలో ఒక పుట మొత్తం రూ. 896 కు బదులుగా తదుపరి పుటలోకి రూ. 986 గాతీసుకొని వెళ్ళబడింది.
f. అమ్మకాల పుస్తకంలో ఒక పేజీలోని మొత్తం రూ. 865/- బదులుగా రూ. 685గా తదుపరి పుటలోకి తీసుకొనివెళ్ళడమైంది.

4. కింది దోషాలను సవరించండి.
a. మనోహర్‌కు అమ్మినసరుకులురూ. 770/- లను అతని ఖాతాకు రూ. 707గా నమోదు చేయడమైంది.
b. కొనుగోలు వాపసుల పుస్తకంలో ఒక పుట మొత్తం రూ. 331 లను రూ. 313/-గా ముందుకు తీసుకు వెళ్ళడమైంది.
c. అమ్మకాల వాపసులు రూ. 500/- లను పారబాటున అమ్మకాల పుస్తకంలో రాసి అక్కడనుంచి ఖాతాదారు వ్యక్తి గత ఖాతాకు పారబాటున క్రెడిట్ చేయడమైంది.
d. ఒక ఖాతాదారుని నుంచి డిస్కౌంట్ రూ. 185/- ఇచ్చిన తరవాత, పూర్తి పరిష్కారంగావచ్చిన మొత్తంరూ.2,100 లను నగదు పుస్తకంలో రాసేటప్పుడు వచ్చిన మొత్తాన్ని ఇచ్చిన డిస్కౌంట్‌ను వరసలోనూ, ఇచ్చిన డిస్కౌంట్ నగదు వరస లోనూ రాయడమైంది.
e. నగదు అమ్మకాలు రూ. 515 లను అమ్మకాల ఖాతాకు రూ. 551/- గా నమోదు చేయడమైంది..
f. చెల్లించిన కమీషను రూ. 345/- లను ఖాతాకు రెండుసార్లు నమోదు చేయడమైంది.

5. కింది దోషాలను సవరించండి.
a. ఇదివరలో రావి బాకీగా రద్దుచేసిన బాకీ రూ. 448/- వసూలు కాగా ఖాతాదారునివ్యక్తిగతఖాతాకుక్రెడిట్ చయడమైంది.
b. ముకేష్ వాపసు చేసిన సరుకులు రూ. 123 లను ఒనుగోలు వాపసుల పుస్తకంలో రాయడమైంది.
c. ప్రొప్రయిటరు సొంతవాడకంకోసం తీసుకొన్న రూ. 200 లను సాధారణ ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. కిషోర్‌కు ఇచ్చిన డిస్కౌంట్ రు. 12, నగదు పుస్తకంలో డిస్కౌంట్ వరసలో రాయలేదు కాని, అతని వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడమైంది.
e. రావుకు నగదు అమ్మకం రూ.880లను, నగదు పుస్తకంలోనూ, అమ్మకం పుస్తకంలోనూ రాసి, రెండు పుస్తకాలనుంచి నమోదు చేయడమైంది.
f. నగదు పుస్తకం చెల్లింపులవైపు లాంకు వరస రూ. 80 లు ఎక్కువగా కూడడమైంది.

6. కింది దోషాలను సవరించండి.
a. రమేష్ నుంచి అరువుపై కొన్న సరుకులు రూ. 800 లను పారబాటున అమ్మకాల పుస్తకంద్వారా రాయడమైంది.

BPAOU

b. రాకేష్‌కు అరువుపై అమ్మిన సరుకులు రూ. 450 అను కొనుగోలు వాపసుల పుస్తకంలో రాయడమైంది.

c. ప్రోప్రయిటరు వినాపానికి చెల్లించిన అద్దె రూ. 500/- అను అద్దె ఖాతాకు డెబిట్ చేయడమైంది.

d. కొనుగోలు వాపసుల చిట్టా రూ. 1,500/- అను ఎక్కువగా కూడటమైంది.

e. చెల్లించిన వడ్డీ రూ. 850/- అను కమీషను ఖాతాకు డెబిట్ చేయడమైంది.

f. ఆనంద్‌కు అరువు అమ్మకం రూ. 400/- అనుఅతని ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

19.6 సదకోశం

1. ఒకేవైపు దోషాలు : ఆవర్తా ఖాతాలోని రెండు వైపులలో నిదో ఒకవైపునే అంటే డెబిట్ వైపు మాత్రమే గాని, లేదా క్రెడిట్ వైపు మాత్రమే గాని, తప్పు జరిగితే వాటిని ఒకేవైపు దోషాలు అంటారు.

2. రెండువైపులా దోషాలు : రెండు గాని అంతకంటె ఎక్కువ గాని ఖాతాలలో, అదే మొత్తానికి, రెండు వైపులా అంటే డెబిట్ వైపు, క్రెడిట్ వైపు దోషం సంభవిస్తే ఆ దోషాన్ని రెండు వైపులా దోషాలు అంటారు.

రచన, అనువాదం : ఆచార్య వి. విశ్వనాథం

BRAOU

భాగం – 20 అనామతు ఖాతా, సవరణల వల్ల లాభాలపై ప్రభావం

విషయ క్రమం

20.0 ఉద్దేశాలు
20.1 పరిచయం
20.2 అనామతు ఖాతా, దోషాల సవరణ
20.3 సవరణల వల్ల నికర లాభంపై ప్రభావం
20.4 సారాంశం
20.5 అవగాహన ప్రశ్నలకు, జవాబులు
20.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
20.7 సిఫార్సు చేసిన పుస్తకాలు

20.0 ఉద్దేశాలు

ఈ భాగంలో (i) అనామతు ఖాతా అర్థం, దీన్ని తెరవడంలో ఉద్దేశం, ఆ ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాల సవరణ చేసే విధానం (ii) దోషాల సవరణల వల్ల వర్తకపు లాభాలలో జరిగే మార్పుల గురించి తెలుసుకొంటారు.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

-- అనామతు ఖాతా అంటే ఏమిటో తెలుసుకొంటారు.
-- అనామతు ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాల సవరణ చేసే విధానం ఏమిటో తెలుసుకొంటారు.
-- దోషాల సవరణల వల్ల వర్తకపు లాభాలలో జరిగే మార్పు ఏమిటో తెలుసుకొంటారు.

20.1 పరిచయం

అంకణా సరిపోకపోయినట్లయితే, అది కొన్ని దోషాల ఉనికిని సూచిస్తుందనీ, వ్యాపారస్తుడు తన లెక్కల పుస్తకాలను తనిఖీ చేసి, దోషాల ఉనికిని తెలుసుకొని వాటిని సవరించడానికి ప్రయత్నిస్తాడనీ మనం ఇంతకు ముందు తెలుసుకొన్నాము. ఆ దోషాలను సవరించిన తరవాత, తిరిగి అంకణాను తయారు చేస్తాడు. ఇంకా లెక్కల పుస్తకాలలో దోషాలు ఏమీలేక పోయినట్లయితే ఆ తిరిగి రాసిన అంకణా సరిపోతుంది. అయితే ఒక్కొక్కప్పుడు, తిరిగి తయారు చేసిన అంకణా కూడా సరిపోదు. దీన్ని బట్టి ఇందులో కూడా ఇంకా కొన్ని దోషాలు కలసి ఉన్నాయని తెలుస్తుంది. అయితే వ్యాపారస్తుడు ముగింపు లెక్కలు తయారు చేసే తొందరలో ఉండవచ్చు. అట్లాంటి పరిస్థితులలో అంకణాలో రెండు మొత్తాల వరసలలోని తేడాను, అనామతుఖాతా (కు ఎదురుగా) గా చూపించి అంకణాను కృత్రిమంగా సరిపోయేటట్లు చేస్తారు. అంకణా సరిపోకపోతే ఆస్తి అప్పుల పట్టీ కూడా సరిపోదు. అందువల్ల అనామతు ఖాతా సహాయంతో అంకణాను సరిపోయేటట్లు చేయడం అవసరం. అంకణాలోని డెబిట్ వరసలోని అంశాల మొత్తం, అంకణాలోని క్రెడిట్ అంశాల మొత్తం కంటె ఎక్కువ ఉన్నట్లయితే, ఆ తేడాను అనామతు ఖాతాకు ఎదురుగా అంకణాలోని క్రెడిట్ వరసలో రాస్తారు. అంటే అనామతు ఖాతాను క్రెడిట్ నిల్వతో సృష్టించడం జరుగు తోందన్నమాట. ఈ అనామతు ఖాతాను ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున చూపించి, అది కూడా సరిపోయేటట్లు చేస్తారు.

ఇదే విధంగా క్రెడిట్ అంశాల మొత్తం, డెబిట్ అంశాల మొత్తం కంటె ఎక్కువగా ఉన్నట్లయితే, అనామతు ఖాతా డెబిట్ నిల్వతో ప్రారంభమై, ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు కనిపిస్తుంది. అనామతు ఖాతాను 'పుస్తకాలలో తేడా ఖాతా' అని కూడా అంటారు.

లెక్కల పుస్తకాలలో అనామతు ఖాతాను తరవాత లెక్కల కాలానికి ముందుకు తీసుకు వెడతారు. దోషాలు దొరికినప్పుడు సవరణ పద్దులు రాస్తారు. కిందట భాగంలో వివరించిన 'రెండు వైపుల దోషాలు' అంకణా సరిపోకపోవటానికి ఏ విధంగానూ బాధ్యతవహించవు. దోహదం చెయ్యవు. 'ఒకే వైపు దోషాలు' మాత్రమే అంకణా సరిపోకుండా ఉండటానికి బాధ్యత వహిస్తాయి. అందువల్ల ఇవే అనామతు ఖాతా తెరవడానికి కారణమని చెప్పవచ్చు

అనామతు ఖాతా తెరిచిన తరువాత, 'ఒకేవైపు దోషాలు' కనుగొన్నప్పుడు వాటి సవరణలో అనామతు ఖాతా కూడా అవసరమవుతుంది. కారణం ఏమిటంటే, వివిధ ఖాతాలలో వివిధ డెబిట్ క్రెడిట్‌ల ఒకే వైపు దోషాల నికర తేడానే తెరిచిన అనామతు ఖాతా (ప్రారంభ) నిల్వ. అందువల్ల అనామతు ఖాతాను కనుక తెరిస్తే 'ఒకే వైపు దోషాల' సవరణకు కూడా చిట్టా పద్దులు అవసరమవుతాయి. వీటి సవరణ అనామతు ఖాతా (డెబిట్ క్రెడిట్ చేయడం) ద్వారా జరుగుతుంది. 'రెండు వైపుల దోషాలను' మామూలు పద్ధతిలోనే సవరించడం జరుగుతుంది. అయితే వీటి సవరణకు అనామతు ఖాతా అవసరంలేదు. అనామతు ఖాతాద్వారా జరగదు.

మొత్తం అన్ని దోషాలనూ సవరించినప్పుడు అనామతు ఖాతా (తనంతటానే) ఆటోమాటిక్‌గా మూసి పోతుంది. అనామతు ఖాతాలో ఇంకా నిల్వ మిగిలినట్లయితే, అది ఇంకాకొన్ని దోషాలు దాగి ఉన్నాయని సూచిస్తుంది. పరీక్షలో లెక్కలకు సంబంధించి సంతవరకు, ఇచ్చిన దోషాల సవరణవల్ల, సాధారణంగా అనామతు ఖాతా మూసిపోతుంది.

20.2 అనామతు ఖాతా – దోషాల సవరణ

ఇప్పుడు మనం, అనామతు ఖాతా ఉన్నప్పుడు, ఒకేవైపు దోషాలను ఎట్లాసవరించాలో తెలుసుకొందాం. ఒక వ్యాపారస్తుడు ఉన్నాడని అనుకొందాం. అతడు అంకణాను సరిపెట్టలేక అంకణాలోని డెబిట్, క్రెడిట్ వరుసల మొత్తాలలోని తేడా రూ. 1/- ని అనామతు ఖాతాకు ఎదురుగా క్రెడిట్ వైపున వేశాడని అనుకొందాం. ఈ అనామతు ఖాతా తరవాత లెక్కల కాలానికి ముందుకు తీసుకొని పోయాడు. అతడు కింద ఉదహరించిన దోషాలను తరవాత కనుక్కొన్నాడు.

1. కొనుగోలు పుస్తకం మొత్తం రూ. 1,000 లను ఎక్కువగా కూడటమైంది.

ఈ దోషం వల్ల కొనుగోలు ఖాతా రూ. 1,000 లు ఎక్కువ డెబిట్ పొంది ఉంటుంది. ఇది ఒకే వైపు దోషం. ఇంతకుముందు మనం, దీనికి, కొనుగోలు ఖాతా రూ.1000/- లు క్రెడిట్ చేస్తూ సవరిస్తామని తెలుసుకొన్నాం.ఇప్పుడు అనామతు ఖాతా ఉండటం వల్ల కొనుగోలు ఖాతాను క్రెడిట్ చేసేంత వరకు ఏమీ తేడాలేదు కాని, దానికి అనుగుణమైన డెబిట్‌ను మాత్రం అనామతు ఖాతాకు ఇవ్వాలి. కారణం ఏమంటే ఈ దోషం ఉండటం వల్ల అనామతు ఖాతా తెరవడానికి దోహదమయిందని భావించాలి. అందువల్ల ఈ ఒకే వైపు దోషానికి ఇప్పుడు చిట్టా పద్ధు అవసరం. సవరణపద్ధు ఇట్లా ఉంటుంది :

	అనామతు ఖాతా Dr. To కొనుగోలు ఖాతా (కొనుగోలు పుస్తకం మొత్తాన్ని ఎక్కువ కూడినందుకు)		1,000	1,000

ఇంతకు ముందు మనం కొనుగోలు ఖాతాలో సవరించడమే కాకుండా, కొనుగోలు పుస్తకం మొత్తాన్ని కూడా సవరిస్తామని తెలుసుకొన్నాం. ఇప్పుడు పద్ధతి కొంచెం తేడాగా ఉంటుంది. కారణం ఏమంటే ఆ సంబంధిత సంవత్సరం లెక్కల పుస్తకాలు ఎప్పుడో మూసేసి, కొత్త పుస్తకాలను తెరచి ఉంటారు. అందువల్ల, ఎప్పుడో మూసివేసిన గత సంవత్సరం పుస్తకాలను ఇప్పుడు తిరిగి తెరవ వలసిన పనిలేదు. దానికి బదులుగా పైన వివరించిన చిట్టా పద్ధును, అనామతు ఖాతాను తీసుకొంటూ, రాస్తారు.

2. ఒక ఖాతాదారునికి ఇచ్చిన డిస్కౌంట్ రూ. 25 లను, 52/-లుగా క్రెడిట్ చేయడమైంది.

ఈ ఒకే వైపు దోషంలో, ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాలోని రూ. 25/- డెబిట్‌కు, ఖాతాదారుని ఖాతాలో రూ. 52/- క్రెడిట్‌కు కనిపిస్తోంది. ఈ రూ. 27/- ల అధిక క్రెడిట్, అంకణా సరిపోకుండా చేసి ఉండవచ్చు. అందువల్ల అనామతు ఖాతా తెరవడానికి బాధ్యత వహించి ఉండవచ్చు. ఈ దోషం వల్ల ఖాతాదారుని ఖాతాలోని ఎక్కువ క్రెడిట్‌ను సవరించడానికి, అతని ఖాతాను రూ. 27/-తో డెబిట్ చేయవలసిన అవసరం ఉంది. ఖాతాదారుని

BRAOU

ఖాతాను డెబిట్ చేయడం వరకు తేడా ఏమీ లేదు, కాని, అనామతు ఖాతా అన్ని ఒకే వైపు దోషాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటుంది కాబట్టి పై డెబిట్‌కు అనుగుణమైన క్రెడిట్‌ను ఇప్పుడు అనామతు ఖాతాకు ఇవ్వాలి. సవరణకు పద్ధు ఇట్లా ఉంటుంది.

	ఖాతాదారుని ఖాతా Dr. To అనామతు ఖాతా (ఖాతాదారునికిచ్చిన అధిక క్రెడిట్‌ను సవరించడానికి)		27	27

3) అరువుపై కొన్న రూ. 972/- లను సప్లయరు ఖాతాకు రెండు సార్లు నమోదు చేయడమైంది.

ఈ దోషంలో, సప్లయరు ఖాతాలో రెండు సార్లు నమోదు చేయడాన్ని, అతని ఖాతాను రూ. 972/- తో డెబిట్ చేయడం ద్వారాను, అదేమొత్తంతో అనామతు ఖాతాను క్రెడిట్ చేయుట ద్వారాను సవరించవచ్చు. ఈ సవరణ పద్ధు ఈ విధంగా ఉంటుంది.

	సప్లయరు ఖాతా Dr. To అనామతు ఖాతా (సప్లయరు ఖాతాలో ద్వంద క్రెడిట్‌ను రద్దు చేయడానికి)		972	972

పైన వివరించిన చిట్టా పద్దులు నమోదు చేసిన తరవాత అనామతు ఖాతా ఈ విధంగా కనిపిస్తుంది.

Dr. **అనామతు ఖాతా** Cr.

To కొమగోలు ఖాతా		1,000	By అంకణాలో తేడా		1
			By ఖాతాదారుని ఖాతా		27
			By సప్లయరు ఖాతా		972
		1,000			1,000

పై వివరణలనుంచి, దోషాలను సవరించిన తరవాత అనామతు ఖాతా ముగిసిందని విశదమవుతోంది. అంకణా సరిపోనప్పుడు తేడా రూ. 1/- మాత్రమే. తేడా పరిమాణం, దోషాల సంఖ్యను గాని, దోషాలలో ఇమిడి ఉన్న మొత్తం పొమ్మనుకాని, తనంతటతానే తెలపదు. పై ఉదాహరణ నుంచి, వికర తేడా రూ. 1/- ఉన్నా, మొత్తం మూడు దోషాలున్నాయని విశదమయింది.

అనామతు ఖాతా ముగిసిపోతే, పుస్తకాలలో ఇంకా దోషాలేమీ లేవని సూచిస్తుంది. కాని దాంట్లో సరిపెట్టే తప్పులుండి కూడా అనామతు ఖాతా ముగియడానికి అవకాశముంది. అట్లాంటి సమయాల్లో, ఆయాదోషాలు వెల్లడి అయినప్పుడు, సవరించి, అనామతు ఖాతాకు నమోదుచేస్తారు. అనామతు ఖాతాలో కొంత నిల్వ ఉన్నంతవరకు, ఇంకా కొన్నిదోషాలు లెక్కింపు పుస్తకాలలో దాగి ఉన్నాయని మనం గ్రహించాలి.

కింది ఉదాహరణలు అనామతు ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాలను ఎట్లా సవరించాలో ఇంకా విశదపరుస్తాయి.

BRAOU

ఉదాహరణ – 1

శ్రీ రమేష్ పుస్తకాలలో కనిపించిన కింది దోషాలను సవరించండి. అంకాణా రూ. 2,804.60 ల అధిక క్రెడిట్‌తో బయటపడింది ఆతేడాను అనామతుఖాతాకు సమోదు చేశారు.

a) నగదు పుస్తకంలో, డెబిట్, వైపున డిస్కౌంట్ వరస మొత్తాన్ని రూ. 20 లను అధికంగా కూడటమైంది.
b) రామాకు చేసిన అరువు అమ్మకం రూ. 1,000లు అతనిఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
c) కొనుగోలు వాపసుల పుస్తకం మొత్తాన్ని రూ. 200లతో అధికంగా కూడటమైంది.
d) నారాయణ నుంచి వచ్చిన రూ. 69.40 అతని ఖాతాకు రూ. 694 గా సమోదు చేయడమైంది.

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు	L.F	డెబిట్	క్రెడిట్
			రూ.	రూ.
a)	అనామతు ఖాతా Dr. To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా (నగదు పుస్తకంలో డెబిట్ వైపున డిస్కౌంట్ వరస అధికంగా కూడటాన్ని సవరించడానికి)		20	20
b)	రామా ఖాతా Dr. To అనామతు ఖాతా (రామాకు ఇచ్చిన తప్పు క్రెడిట్‌ను సవరించడానికి)		2000	2000
c)	కొనుగోలు వాపసుల ఖాతా Dr. To అనామతు ఖాతా (కొనుగోలు వాపసుల పుస్తకంలో అధికంగా కూడిన మొత్తాన్ని సవరించడానికి)		200	200
d)	నారాయణ ఖాతా Dr. To అనామతు ఖాతా (నారాయణ ఖాతాకు ఇచ్చిన అధిక క్రెడిట్‌ను సవరించడానికి)		624.60	624.60

Dr. అనామతు ఖాతా Cr.

			రూ.			రూ.
	To నిల్వ		2804.60	By రామా ఖాతా		2000.00
	"ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా		20.00	"కొనుగోలు వాపసుల ఖాతా		200.00
				"నారాయణ ఖాతా		624.60
			2824.60			2824.60

BRAOU

ఉదాహరణ – 2

శంకర్, లెక్కలు రాసే ఒక వ్యక్తి, తన పుస్తకాలలో కొన్ని తప్పులు చేశాడు. అంకణాలోని తేడాను, అనామతు ఖాతాలో క్రెడిట్ వైపుకు మళ్ళించాడు. తరవాత కింది దోషాలు వెల్లడి అయ్యాయి. ఆ దోషాల సవరణకు అవసరమైన చిట్టా పద్దులు రాసి అనామతు ఖాతాను చూపండి.

a) చెల్లించిన బీమా ప్రీమియం రూ. 120/- ను బీమా ప్రీమియం ఖాతాకు సమోదు చేయలేదు.

b) జీతాలకై చెల్లించిన రూ. 250/- ను జీతాల ఖాతాలో రూ 2,500/-లుగా రాయడమైంది.

c) నగదు పుస్తకంలో ఇచ్చిన డిస్కౌంట్ వరస రూ.100/-ను అధికంగా కూడుమైంది.

d) నగదు అమ్మకాలు రూ. 700ను అమ్మకాల ఖాతాలో రాయలేదు.

సూచన

ఈ ఉదాహరణలో అనామతు ఖాతా తెరవడమైందని మాత్రమే తెలపడమైందిగాని ఎంత మొత్తంతో ప్రారంభించడమైందో తెలపలేదు. అట్లాంటి సందర్భాలలో విద్యార్థులే అనామతు ఖాతా ఎంతమొత్తంతో ప్రారంభమైందో తెలుసుకోవాలి. సవరణ పద్దులు మామూలుగానే రాసి, అనామతు ఖాతాకు సమోదు చేస్తారు. రెండు వైపులా తేడా అంటే నిల్వ తేల్చే మొత్తాన్ని వాస్తవంగా అనామతు ఖాతా తెరచినప్పటి నిల్వగా తీసుకొంటారు.

చిట్టా

			రూ.	రూ.
a)	బీమా ప్రీమియం ఖాతా Dr. To అనామతు ఖాతా (బీమా ప్రీమియం ఖాతాకు విడచి వేసిన సమోదును, ఇప్పుడు చేయడానికి)		120	120
b)	అనామతు ఖాతా Dr. To జీతాల ఖాతా (జీతాల ఖాతాకు వేసిన అధిక డెబిట్‌ను ఇప్పుడు సవరించడానికి)		2,250	2,250
c)	అనామతు ఖాతా Dr. To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా (నగదు పుస్తకంలో ఇచ్చిన డిస్కౌంట్ వరసలో అధికంగా కూడిన మొత్తాన్ని సవరించడానికి)		100	100
d)	అనామతు ఖాతా Dr. To అమ్మకాల ఖాతా (అమ్మకాల ఖాతాకు సమోదు చేయకుండా విడచి వేసిన పద్దును ఇప్పుడు సవరించడానికి)		700	700

BRAOU

Dr. అనామతు ఖాతా Cr.

	రూ.		రూ.
To జీతంఖాతా	2250	By విల్వ	2,930
To ఇచ్చిన		By బీమా ప్రీమియం ఖాతా	120
To డిస్కౌంట్ ఖాతా	100		
To అమ్మకాల ఖాతా	700		
	3,050		3,050

ఉదాహరణ – 3

అనామతు ఖాతా తెరవడమైందని ఊహించుకొని కింది దోషాలను సవరించండి.

1. ఆంధ్రా స్టోర్సు నుంచి చేసిన కొనుగోలు రూ. 5,000 ను కొనుగోలు పుస్తకంలో రాయలేదు.
2. రాజారాం నుంచి వచ్చిన మొత్తం రూ. 200 ను రఘురాం ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
3. గోపాల్‌కు చేసిన అమ్మకం రూ. 250 ను అతని ఖాతాలో రూ. 520గా డెబిట్ చేయడమైంది.
4. చెల్లించిన వేతనాలు రూ. 750ను పారపాటున జీతాల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
5. వచ్చిన వడ్డీ బాపతు రూ. 100ను పారపాటున కమీషను ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
6. కొనుగోలు వాపసులు పుస్తకం మొత్తం రూ. 220 ను ఆవర్జాలో నమోదు కాలేదు.
7. రాకేష్‌కు చేసిన అరువు అమ్మకం రూ. 100ను అతని ఖాతాకు పారపాటున క్రెడిట్ చేయడమైంది.
8. గుప్తాకు చేసిన అరువు అమ్మకం రూ. 140 ను అతని ఖాతాకు రూ. 104 గా డెబిట్ చేయడమైంది.
9. ఖైతాను నుంచి అరువు కొనుగోలు రూ. 250 ను అతని ఖాతాకు డెబిట్ చేయడమైంది.
10. నగదు పుస్తకంలో డిస్కౌంట్ వరస (డెబిట్) మొత్తం రూ. 102 ను రూ. 201 గా ముందుకు తీసుకు పోవడమైంది.

సూచనలు

1. ఈ ఉదాహరణలో అనామతు ఖాతా నిల్వను ఇవ్వలేదు. అంతేకాకుండా అది డెబిట్ నిల్వో లేదా క్రెడిట్ నిల్వో కూడా తెలపలేదు. ఇంతకు ముందు చెప్పిన విధంగా, సవరణ చిట్టా పద్దులను అనామతు ఖాతాకు నమోదు చేసి, నిల్వ తేల్చే మొత్తాన్ని అనామతు ఖాతా ప్రారంభ నిల్వగా తీసుకోవాలి.
2. కొన్ని సమయాల్లో రెండు వైపులా దోషాలను కూడా ఇవ్వడం జరుగుతుంది. ఒకవైపు దోషాల, రెండు వైపులాదోషాల తేడాను విద్యార్థులు తెలుసుకోవాలి. రెండు వైపులాదోషాల సవరణ అనామతు ఖాతా ద్వారా జరగదని గమనించాలి.

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు	L.F	డెబిట్	క్రెడిట్
			రూ.	రూ.
1.	కొనుగోలు ఖాతా Dr.		5000	
	To ఆంధ్రా స్టోర్సు ఖాతా			5000
	(విడిచిపెట్టిన అరువు కొనుగోళ్ళను ఇవ్వడం రాయడానికి)			
2.	రఘురాం ఖాతా Dr.		200	
	To రాజారాం ఖాతా			200
	(రాజారాం ఖాతాకు బదులుగా, రఘురాంఖాతాకు చేసిన క్రెడిట్‌ను సవరించడానికి)			

BRAOU

3.	అనామతు ఖాతా Dr. To గోపాల్ ఖాతా (గోపాల్ ఖాతాకు ఇచ్చిన అధిక డెబిట్‌ను సవరించడానికి)		270	270
4.	వేతనాల ఖాతా Dr. To జీతాల ఖాతా (వేతనాల ఖాతాకు బదులుగా జీతాల ఖాతాకు చేసిన డెబిట్‌ను సవరించడానికి)		750	750
5.	కమీషను ఖాతా Dr. To వడ్డీ ఖాతా (వడ్డీఖాతాకు బదులుగా, కమీషను ఖాతాకు ఇచ్చిన క్రెడిట్‌ను సవరించడానికి)		100	100
6.	అనామతు ఖాతా Dr. To కొనుగోలు వాహనాల ఖాతా (కొనుగోలు వాహనాల పుస్తకం నుంచి విడిచిన వాటి మొత్తం నమోదును, ఇప్పుడు చేయడానికి)		220	220
7.	రోకేష్ ఖాతా Dr. To అనామతు ఖాతా (డెబిట్ బదులుగా క్రెడిట్‌ను సవరించడానికి)		2000	2000
8.	గుప్తా ఖాతా Dr. To అనామతు ఖాతా (గుప్తా ఖాతాకు తక్కువగా డెబిట్ చేసిన దాన్ని సవరించడానికి)		36	36
9.	అనామతు ఖాతా Dr. To ఫైతాను ఖాతా (క్రెడిట్ చేయడానికి బదులు, ఫైతానుకు చేసిన డెబిట్‌ను సవరించడానికి)		500	500
10.	అనామతు ఖాతా Dr. To డిస్కౌంట్ ఖాతా (నగదు పుస్తకంలో డిస్కౌంట్, డెబిట్ వరుసలో అధిక మొత్తాన్ని సవరించడానికి)		99	99

BRAOU

Dr.			అనామతు ఖాతా			Cr.
			రూ.			రూ.
	To విల్వ (విల్వ తేల్చేన మొత్తం)		947	By రాకేష్ ఖాతా		2,000
				By గుప్తా ఖాతా		36
	To గోపాల్ ఖాతా		270			
	To కొనుగోలు వాపసుల ఖాతా		220			
	To ఖైతాను ఖాతా		500			
	To డిస్కౌంట్ ఖాతా		99			
			2,036			2,036

20.3 వికర లాభంపై సవరణ ప్రభావం

అంకణాను, అనామతు ఖాతా తెరవడం ద్వారా, తాత్కాలికంగా సమానం అయ్యేలా చేస్తారనీ, ముగింపు లెక్కలను తయారుచేస్తారనీ మనం తెలుసుకొన్నాం. అట్లా తయారు చేసిన లాభ నష్టాల ఖాతా, సహజంగా ఎంతో కొంత లాభాన్నో నష్టాన్నో చూపిస్తుంది. ఆ లాభం/నష్టం పై ఈదోషాల ప్రాభల్యం ఉంటుంది. దోషాల సవరణ వల్ల ఇదివరకే లెక్కించిన లాభం / నష్టం మార్పు చెందవచ్చు.

వ్యక్తిగత ఖాతాలకు, వాస్తవిక ఖాతాలకు సంబంధించిన దోషాలవల్ల ఆస్తి అప్పుల పట్టీలో అంశాలు మాత్రమే మార్పు చెందు తాయి. కాని కిందటి కాలానికి సంబంధించిన వర్తక ఫలితాలపై ప్రభావం ఉండదు. కాని నామమాత్రపు ఖాతాలకు సంబంధించిన ఖాతాలవల్ల లాభ నష్టాలపై ప్రభావం ఉంటుంది.

వర్తక ఫలితాలపై అంటే లాభ నష్టాలపైదోషాలవల్ల ఎట్లాంటి ప్రభావం ఉంటుందో కింద సంగ్రహంగా చూపడమైంది.

నామమాత్రపు ఖాతాలోని దోషం	దోష ప్రభావం	
	లాభం	నష్టం
1. తక్కువ డెబిట్	పెంచుతుంది	తగ్గిస్తుంది
2. తక్కువ క్రెడిట్	తగ్గిస్తుంది.	పెంచుతుంది.
3. అధిక డెబిట్	తగ్గిస్తుంది	పెంచుతుంది.
4. అధిక క్రెడిట్	పెంచుతుంది.	తగ్గిస్తుంది.
5. తప్పు డెబిట్	తగ్గిస్తుంది	పెంచుతుంది.
6. తప్పు క్రెడిట్	పెంచుతుంది.	తగ్గిస్తుంది
7. విడచి వేసిన డెబిట్	పెంచుతుంది.	తగ్గిస్తుంది.
8. విడచి వేసిన క్రెడిట్	తగ్గిస్తుంది	పెంచుతుంది.

అందువల్ల ఆ దోషాలను సవరించినప్పుడు, లాభ నష్టాలపై ఆ సవరణ ప్రభావం పై పట్టీలో చెప్పిన దానికి ప్రతికూలంగా (Reverse) ఉంటుంది.

కింద ఇచ్చిన కొన్ని వివరణలు విశదపరుస్తాయి

BRAOU

(i) డిసెంబరు వెం జీతాలు రూ. 2000 లకు జీతాల ఖాతాకు రూ. 200గా సమోదు చేయడమైంది.

ఇది నాము మాత్రపు ఖాతాలో తక్కువ డెబిట్‌కుదాహరణ.
తక్కువ డెబిట్ ఆ సంవత్సరంలో లాభ నష్టాల ఖాతాకు రాసే ఖర్చులను తక్కువగా చూపిస్తుంది. కాబట్టి లెక్కించిన లాభం ఎక్కువగా ఉంటుంది. (నష్టం అయితే తక్కువ డెబిట్, నష్టాన్ని తక్కువగా చూపిస్తుంది.) ఈ తక్కువ డెబిట్‌ను సవరిస్తే ఆసవరణల వల్ల వ్యతిరేక మార్పులు వస్తాయి. అంటే కిందటి సంవత్సరా లాభాలు రూ. 1800 తగ్గుతాయి. (ఆ సంవత్సరంలో నష్టం ఉంటే నష్టం రూ 1800 లతో పెరుగుతుంది.) సవరణ పద్ధు మాత్ర ం ఆట్లాగే ఉంటుంది. అంటే :

	జీతాల ఖాతా Dr. To ఆనామతు ఖాతా (జీతాల ఖాతాకు తక్కువ డెబిట్‌ను సవరించడానికి)		1800	1800

(ii) డిసెంబరు 31 తో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వడ్డీ రూ. 180లను వచ్చిన వడ్డీ ఖాతాకు రూ. 80గా సమోదు చేయడమైంది.

నామమాత్రపు ఖాతాలో తక్కువ క్రెడిట్‌కు ఇదోక ఉదాహరణ. ఇది ఆదాయపు ఖాతా ఆవడం వల్ల తక్కువ క్రెడిట్ లాభ నష్టాల ఖాతాలో కనిపించే ఆదాయాన్ని తక్కువగా చూపుతుంది. అందువల్ల లాభం తక్కువగా ఉంటుంది. ఈ తక్కువ క్రెడిట్‌ను సవరించినప్పుడు సహజంగా ఆ సవరణలవల్ల వ్యతిరేక మార్పు ఉంటుంది. అంటే గత సంవత్సరపు లాభం, ఇప్పుడు రూ. 100తో పెరుగుతుందన్నమాట. సవరణ పద్ధు మాత్రం మామూలుగానే ఉంటుంది. అంటే :

	ఆనామతు ఖాతా Dr. To వచ్చిన వడ్డీ ఖాతా (వచ్చిన వడ్డీ ఖాతాలో తక్కువ క్రెడిట్‌ను సవరించడానికి)		100	100

అధిక డెబిట్ ప్రభావం తక్కువ డెబిట్‌కు వ్యతిరేకమని, అదేవిధంగా అధిక క్రెడిట్ ప్రభావం తక్కువ క్రెడిట్‌కు వ్యతిరేకమని గ్రహించండి. నామ మాత్రపు ఖాతా ఖర్చు ఖాతా అయినా, ఆదాయపు కాతా అయినా పైన చూపించిన పట్టిలో వివరించిన మార్పు (వర్తిస్తుంది). అదే విధంగా తప్పు డెబిట్ ఫలితాన్ని, ఎక్కువ డెబిట్ మార్పుతోను తప్పు క్రెడిట్ ఫలితాన్ని ఎక్కువ క్రెడిట్ తోమ పోల్చవచ్చు. అదే విధంగా విడచిపేసిన డెబిట్ ఫలితం తక్కువ డెబిట్ మార్పుతోను, విడచిపేసిన క్రెడిట్ ఫలితాన్ని తక్కువ క్రెడిట్‌తోను పోల్చవచ్చు.

పైన వివరించిన విషయాలు కొనుగోలు ఖాతాకు అమ్మకాల ఖాతాకు, కొనుగోలు వాపసుల ఖాతాకు, అమ్మకాల వాపసుల ఖాతాకు వర్తిస్తాయి. కొనుగోలు ఖాతాకు తప్పుగా డెబిట్ చేస్తే, అది లాభాన్ని తగ్గిస్తుంది. అట్టి తప్పు డెబిట్‌ను సవరించినప్పుడు అది లాభాన్ని పెంచుతుంది. ఇదే విధంగా కొనుగోలు వాపసుల పైనా, అమ్మకాల పైనా అమ్మకపు వాపసుల పైనా మార్పు ఉంటుందని గమనించండి.

కింది ఉదాహరణ, సవరణ వల్ల లాభంపై కలిగే మార్పును ఇంకా విశదపరుస్తుంది.

ఉదాహరణ – 4
ఒక వ్యాపారస్తుడు తన అంకణాను ఆనామతు ఖాతా తెరచి మాత్రమే సరిచేయగలుగుతాడు. తరువాత సంవత్సరంలో అతడు కింది దోషాలను కనుక్కొన్నాడు.

a) నగదు పుస్తకం డెబిట్ వైపు డిస్కౌంట్ వరుసలో మొత్తం రూ. 20 ఎక్కువగా కూడటమైంది.
b) సాత ఫర్నీచరును అమ్మగా వచ్చిన మొత్తం రూ. 200లను అమ్మకాల ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

BRAOU

c) హామీదుకు చేసిన అమ్మకం రూ. 670 ను అతని ఖాతాకు రూ. 760 గా డెబిట్ చేయడమైంది.
d) డిసెంబరు నెల చెల్లింపు పుస్తకం మొత్తం రూ. 2500 ను సమోదు కాలేదు.

పై దోషాలను సవరించి అనామతు ఖాతా తయారు చేయండి. ఆ సవరణలవల్ల లాభాలపై ప్రభావాన్ని వివరించండి.

పిల్ట

తేదీ	వివరాలు	L.F	డెబిట్	క్రెడిట్
			రూ.	రూ.
a)	అనామతు ఖాతా Dr. To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా (అధికంగా కూడిన మొత్తాన్ని సవరించడానికి)		20	20
b)	అమ్మకాల ఖాతా Dr. To ఫర్నీచరు ఖాతా (అమ్మకాల ఖాతాకు తప్పు క్రెడిట్‌ను సవరించడానికి)		200	200
c)	అనామతు ఖాతా Dr. To హామీదు ఖాతా (అధిక డెబిట్‌ను సవరించడానికి)		90	90
d)	అనామతు ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (విడచి వేసిన దాన్ని సమోదు చేయడానికి)		2,500	2,500

Dr. అనామతు ఖాతా Cr.

		రూ.			రూ.
To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా		20	By నిల్వ (నిల్వ తేల్చిన మొత్తం)		2,610
To హామీదు ఖాతా		90			
To చెల్లింపు హుండీల ఖాతా		2500			
		2,610			2,610

BRAOU

వికర లాభాంపై పరిణామ ప్రభావం	పెంచుతుంది	తగ్గిస్తుంది
	రూ.	రూ.
a) ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాకు క్రెడిట్	20	---
b) అమ్మకాల ఖాతాకు డెబిట్	---	200
c) నామమాత్రపు ఖాతా ఏదీలేదు కాబట్టి తేడా ఏమీ ఉండదు.	---	---
d) నామమాత్రపు ఖాతా ఏమీ లేదు కాబట్టి తేడా ఏమీ ఉండదు.	---	---
	20	200

గాలాంలో వికర తగ్గుదల రూ.180 (రూ.200–రూ.20) ఉంటుంది.

సూచన

పైన ఇచ్చిన ఉదాహరణలో సందర్భాన్ని బట్టి నామమాత్రపు ఖాతాను డెబిట్ చేస్తూనో క్రెడిట్ చేస్తూనో నామమాత్రపు ఖాతాలో దొర్లిన దోషాలను సవరించడానికి చిట్టాపద్దులు ఇవ్వడమైంది. వీటానికి ఆ నామమాత్రపు ఖాతాలు గత సంవత్సరానికి సంబంధించినవి. వాటిని గత సంవత్సరమే లాభనష్టాల ఖాతాకు మళ్ళించి మూసివేయడమైంది. మరి ప్రస్తుత సంవత్సర నామమాత్రపు ఖాతాలో పద్దుబాట్లు చేస్తే అనవసరంగా ప్రస్తుత సంవత్సర పరిస్థితి మార్పు చెందుతుంది. అయితే లాభ నష్టాల పద్దుబాటు ఖాతా తెరవడం ద్వారా ఈ ఇబ్బంది నుంచి బైట పడగలం. సవరణలోని నామమాత్రపు ఖాతాల డెబిట్‌లను, క్రెడిట్‌లను ఈ లాభ నష్టాల పద్దుబాటు ఖాతా తీసుకొంటుంది. చివర, లాభ నష్టాల పద్దుబాటు ఖాతాలోని నిల్వను ప్రస్తుత సంవత్సర లాభ నష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. ఈ పద్ధతిని అనుసరించ దలచుకుంటే (a), (b) దోషాలకు కింది చిట్టా పద్దులు అవసరమౌతాయి.

a)	అవాసుతు ఖాతా Dr. To లాభ నష్టాల పద్దుబాటు ఖాతా (ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాకు అధికంగా కూడిన మొత్తాన్ని సవరించడానికి)		20	20
b)	లాభనష్టాల పద్దుబాటు ఖాతా Dr. To ఫర్నీచరు ఖాతా (అమ్మకాల ఖాతాకు ఇచ్చిన తప్పు క్రెడిట్‌ను సవరించడానికి)		200	200

(c), (d) దోషాలకు సంబంధించినంతవరకు, చిట్టాపద్దులలో తేడా ఏమీ ఉండదు.

లాభ నష్టాల పద్దుబాటు ఖాతా ఈ విధంగా కన్పిస్తుంది.

BRAOU

Dr. లాభ నష్టాల సర్దుబాటు ఖాతా Cr.

To అనామతు ఖాతా	రూ. 200		By అనామతు ఖాతా	రూ. 20
			By లాభ నష్టాల ఖాతా	180
	200			200

* లాభ నష్టాల సర్దుబాటు ఖాతాలో డెబిట్ నిల్వ దోషాల సవరణలవల్ల లాభం. రూ. 180 తగ్గినట్టుగా కనిపిస్తుంది. లాభ నష్టాల సర్దుబాటు ఖాతాలోని నిల్వను, లాభ నష్టాల ఖాతాకు కింది చిట్టా పద్ధు ద్వారా మళ్ళిస్తారు.

లాభనష్టాల ఖాతా Dr.			
To లాభనష్టాల సర్దుబాటు ఖాతా		180	180
(దోషాలు సవరణల వల్ల తగ్గిన లాభాలను మళ్ళించడానికి)			

అవగాహన ప్రశ్నలు – 1

బ్రాకెట్ల లో ఇచ్చిన ప్రత్యామ్నాయాలలో సరయిన పదాన్ని తీసుకొని ఖాళీలను పూరించండి

i) ---------- ఖాతాలకు సంబంధించిన దోషాలు లాభం లేదా నష్టం (వ్యక్తిగత/ వాస్తవిక/నామమాత్రం) పై మార్పులు కనిపిస్తాయి.

ii) నామ మాత్రపు ఖాతాలో తక్కువ మొత్తం డెబిట్ చేయడం వల్ల, లాభం ---------- (తగ్గుతుంది/ పెరుగుతుంది)

iii) నామమాత్రపు ఖాతాలో తప్పుగా డెబిట్ చేయడం వల్ల లాభం ---------- (తగ్గుతుంది/పెరుగుతుంది)

iv). నామ మాత్రపు ఖాతాలో డెబిట్ అంశాన్ని పదిలి పెట్టడం వల్ల ----------తగ్గుతుంది (లాభం / నష్టం)

20.4 సారాంశం

ఈ భాగంలో అనామతు ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాలను సవరించే విధానాన్ని గురించి వివరించడమైంది. అంతేగాక, దోషాల సవరణల వల్ల వర్తకపు లాభాలలో జరిగే మార్పు గురించి కూడా వివరించడమైంది.

అనామతు ఖాతాను తెరచిన తరవాత, దోషాల సవరణ ఈ విధంగా చేస్తారు.

(a)ఇదివరలో చిట్టాపద్ధు అవసరంలేని ఒకే వైపు దోషాలకు ఇప్పుడు చిట్టాపద్ధు అవసరమవుతుంది. అనామతు ఖాతా ద్వారా వాటిని రాస్తారు. అంటే సవరణ కోసం ఒక ఖాతాను డెబిట్ చేయవలసి వస్తే, దానికి అనుగుణంగా క్రెడిట్‌ను అనామతు ఖాతాకు రాస్తారు. అదే విధంగా ఒక ఖాతాకు క్రెడిట్ ఇవ్వవలసి వస్తే, దానికి అనుగుణంగా అనామతు ఖాతాను డెబిట్ చేస్తారు.

(b) రెండు వైపులా దోషాల విషయంలో సవరణ పద్ధతిలో మార్పు ఏమీ ఉండదు. అనామతు ఖాతా లేనప్పుడు ఏ సవరణ చిట్టాపద్ధు రాస్తారో, ఇప్పుడు కూడా రెండు వైపులా దోషాల సవరణకు అదే చిట్టాపద్ధు రాస్తారు.

BRAOU

అనామతు ఖాతా, దాన్ని తెరవడానికి బాధ్యతవహించే అన్ని దోషాలు సవరణ పొందగానే, ముగుస్తుంది. ఆ ఖాతాలో ఇంకా నిల్వ ఉన్నట్లయితే ఇంకా కనుక్కొనే దోషాలు ఉన్నాయని అనుకోవచ్చు.

దోషాల సవరణ చేసేటప్పుడు, వర్తక లాభ నష్టాల ఖాతాలలో కనిపించే ఏ ఖాతానైనా సవరించవలసి వస్తే అట్లాంటి దోషాల సవరణంవల్ల వర్తక ఫలితాలు మారుతాయి. సవరణ వల్ల ఖర్చు అంశం పెరిగితే, లాభం తగ్గుతుంది. ఖర్చు అంశం తగ్గితే, లాభం పెరుగుతుంది. అదే విధంగా సవరణ వల్ల ఒక ఆదాయ అంశం పెరిగితే లాభం పెరుగుతుంది. ఆదాయపు అంశం తగ్గితే, లాభం తగ్గుతుంది.

సూచన : ఆ వర్తకపు కాలానికి, నికర లాభం కాక, నికర నష్టం కనుక వచ్చినట్లయితే, సవరణల వల్ల కలిగే ప్రభావం పైన చెప్పిన దానికి వ్యతిరేకంగా ఉంటుంది.

20.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i) నామ మాత్రపు ఖాతాలు , లాభం లేదా నష్టంలో మార్పు కలిగిస్తాయి.
   (ii) నామ మాత్రపు ఖాతాలో తక్కువ డెబిట్ చేయడం వల్ల లాభం పెరుగుతుంది.
   (iii) నామ మాత్రపు ఖాతాలో తప్పుగా డెబిట్ చేయడం వల్ల లాభం తగ్గుతుంది.
   (iv) నామ మాత్రపు ఖాతాలో డెబిట్ అంశాన్ని పదిలపెట్టడం వల్ల నష్టం తగ్గుతుంది.

20.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

1. అనామతు ఖాతా అంటే ఏమిటి ? అది ఎప్పుడు ముగుస్తుంది?
2. కింది వాటిని గురించి నీకేమి తెలియును?
   (a) అధికంగా కూడటం.
   (b) తక్కువగా కూడటం
3. తక్కువ డెబిట్‌కు, ఎక్కువ క్రెడిట్‌కు మధ్య తేడాను వివరించండి?
4. అనామతు ఖాతా అంటే ఏమిటి ? దాన్ని ఎప్పుడు ఉపయోగిస్తారు?
5. అంకణా అన్ని రకాల తప్పులను (దోషాలను) వెల్లడి చేస్తుందా?

(B) వ్యాస రూప ప్రశ్నలు

6. అనామతు ఖాతా తెరిచిన ప్పుడు దోషాలను ఎట్లా సవరిస్తారో వివరించండి
7. వ్యాపారంలోని వర్తక ఫలితాలపై దోషాల సవరణ ఎట్లాంటి ప్రభావాన్ని చూపిస్తుందో వివరించండి.

అభ్యాసాలు

1. శ్రీకాంత్ పుస్తకాలలో కనుక్కొన్న కింది దోషాలను సవరించండి. అతని అంకణా రూ. 582/-ఎక్కువ డెబిట్ చూపించగా తేడాను అనామతు ఖాతాకు నమోదు చేశారు.
   a అమ్మకాల పుస్తకం రూ. 50 లను తక్కువగా కూడటమైంది.
   b కొనుగోలు పుస్తకం లో రూ. 50 ఎక్కువగా కూడటమైంది.
   c రూ. 250 లకు కొన్న సరుకులు, సప్లయరు శ్రీరాములుఖాతాకు డెబిట్ వైపున నమోదు చేయడమైంది.
   d. అమ్మకపు వాపసుల పుస్తకంలో రూ. 18 తక్కువగా కూడటమైంది.
2. అంకణాను తయారు చేసేటప్పుడు లెక్కలు రాసే ఒక వ్యక్తి రూ. 615 లు ఎక్కువ క్రెడిట్ ఉన్నట్లు కనుక్కొంటాడు. ఆ తేడాను అనామతు ఖాతాకు రాసి ముందుకు తీసుకువెళతాడు . ఆ తరువాత కాలంలో కింది దోషాలనుకనుక్కొంటాడు.

BRAOU

a అమ్మకాల పుస్తకంలో రూ. 1000 ల తక్కువగా కూడటమైంది.
b యంత్రాలపై రద్దు చేసిన తరుగుదల మొత్తం రూ. 1200లను తరుగుదల ఖాతాకు నమోదు చేయలేదు.
c ఒక ఖాతా దారునికి ఇచ్చిన డిస్కౌంట్ రూ. 250 లను అతని వ్యక్తిగత ఖాతాకు రూ. 25గా నమోదు చేయడమైంది.
d. అమ్మకాల వాపసుల పుస్తకం మొత్తంలో రూ. 100లు తక్కువగా కూడటమైంది.
e. రూ. 390 అమ్మకం, అమ్మకాల ఖాతాలో రూ. 930 గా రాయడమైంది.

పవరణ చిట్టాపద్దులు ఇచ్చి అనామతు ఖాతాను తయారు చేయండి.

3. లెక్కలు రాసే ఒక వ్యక్తి అంకణాను సరిచేయలేక పోతాడు. దానిలో తేడాను కొత్తగా తెరిచిన అనామతు ఖాతాకు రాసి ముందుకు తీసుకు వెళతాడు. తరువాత కింది దోషాలను కనుక్కోడం జరుగుతుంది

a మూర్తి వాపసు చేసిన వస్తువులు రూ. 1000 లను కొనుగోలు వాపసుల పుస్తకంలో రాయడం జరిగింది. కాని మూర్తి ఖాతా నమోదు సరిగానే ఉంది.
b కొనుగోలు పుస్తకం మొత్తంలో రూ. 100 లు తక్కువగా కూడటమైంది.
c గాడ్రెజ్ అండ్ కంపెనీ నుంచి అరువుపై కొన్న పైపురైటరు రూ. 4,800 లను కొనుగోలు పుస్తకంలో రాయడమైంది.
d. మోజెస్ నుంచి వచ్చిన చెక్కు రూ 4,080 లను నగదు పుస్తకంలో రాయడమైంది. గానీ జంటపద్దు పూర్తి కాలేదు.
e. సుబాష్‌కు నగదు అమ్మకం రూ. 1250 లను నగదు పుస్తకంలో సరిగానే రాయడమైంది. గాని అతని వ్యక్తిగత ఖాతాకు క్రెడిట్ వైపున నమోదు చేయడమైంది.

అవసరమైన చిట్టా పద్దులు రాసి అనామతు ఖాతాను చూపండి.

(జవాబు : అనామతు ఖాతాము రూ. 1980 క్రెడిట్ నిల్వతో తెరవడమైంది)

4. ఒక సంస్థలో లెక్కలు రాసే వ్యక్తి అంకణా రూ. 1,844 ల తేడాతో (అధిక క్రెడిట్) ఉన్నట్లు కనుక్కొంటాడు. ఆ మొత్తాన్ని అనామతు ఖాతాకు రాసి, తరువాత కింది దోషాలను కనుక్కొంటాడు.

a నగదు పుస్తకంలో క్రెడిట్ వైపు డిస్కౌంట్ వరస మొత్తంలో రూ. 156 లను ఆవర్జాలో నమోదు చేయలేదు.
b కొనుగోలు పుస్తకంలో రూ. 2,000 లు తక్కువగా కూడటమైంది.
c రమేష్‌కు చేసిన అమ్మకాలు రూ. 567. అమ్మకాల పుస్తకంలో రూ 765 గా రాయడమైంది.
d. రామాకు అమ్మిన వస్తువులు రూ. 1,040 లను కొనుగోలు పుస్తకంలో రాయడం జరిగింది.

పై దోషాలను సవరించడానికి చిట్టాపద్దులు రాసి అనామతుఖాతాను చూపండి.

5. తేడా ఉన్న ఒక అంకణాను మీకు నివేదించారు. ఆ తేడాను అనామతు ఖాతాకు తీసుకు వెళ్లారు. ఆ తరువాత కింది దోషాలు వెల్లడి అయ్యాయి.
a ఫర్నీచరు నగదు కొనుగోలుకు చెల్లించిన రూ.4,088 లను ఫర్నీచరు ఖాతాకు నమోదు చేయలేదు.

b మూర్తి నెలకు అమ్మకాల పుస్తకంలో రూ. 2,000లు తక్కువగా కూడటమైంది.

c మడేశ్వర్‌కు అమ్మిన వస్తువులు రూ. 1,200 లను అమ్మకాల పుస్తకంలో సరిగానే రాశారు. కాని అతని ఖాతాకు రూ. 2,100 గా రాయడం జరిగింది.

BRAOU

d. అరువు కొనుగోళ్ళు రూ. 7,500 పరిమాణం నుంచి చేసింది. అమ్మకాల పుస్తకంలో రాయడం జరిగింది

పై దోషాలను సవరించి, ఆనామతు ఖాతాను చూపండి.

(జవాబులు : ఆనామతు ఖాతాను రూ. 1,188 డెబిట్ నిల్వతో తెరవడమైంది.

6. డిసెంబర్ చేసిన అంకణా పరిపాటి కారణం వల్ల తేడాను ఆనామతు ఖాతాకు రాస్తాడు. తరవాత కింది దోషాలు తెలిసాయి. ఆ దోషాలను సవరించి ఆనామతు ఖాతాను చూపండి.

a కామేశ్‌కు చేసిన అమ్మకం రూ. 500 లను కమల్‌కు నమోదు చేయడమైంది.
b చెల్లించిన బీమా రూ. 130 లను రెండుసార్లు నమోదు చేయడమైంది.
c కృష్ణానుంచి చేసిన కొనుగోళ్ళు రూ. 470 లను పుస్తకాలలో రాయలేదు.
d. పాత యంత్రాల అమ్మకం రూ. 300/- అమ్మకాల పుస్తకంలో రాయడమైంది.
e. కొనుగోలు వాపసుల పుస్తకం మొత్తంలో నవంబరు నెలకు, రూ. 375 తక్కువగా కూడుమైంది.
f. కమీషన్ ఖాతాలో డెబిట్ నిల్వ రూ. 35 లను అంకణాలోకి తీసుకోలేదు.

పై సవరణల వల్ల లాభాలపై ప్రభావాన్ని కూడా చూపండి.

(జవాబు : ఆనామతు ఖాతాను రూ. 470 క్రెడిట్ నిల్వతో తెరవడమైంది. లాభం రూ. 300/- తగ్గుతుంది.)

7. ఒక వర్తకుడు ఆనామతు ఖాతాను తెరిచాడు. తరవాత కింది దోషాలు తెలిసాయి.
a కొనుగోలు పుస్తకం మొత్తంలో రూ. 100లు తక్కువగా కూడుమైంది.
b నగదు పుస్తకంలో డెబిట్ వైపు డిస్కౌంట్ వరస మొత్తం రూ. 20/- లను డిస్కౌంట్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
c ఫర్నీచరు మరమ్మతులు రూ. 76/- లను ఫర్నిచరు ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. మూర్తి నుండి వచ్చిన చెక్కు రూ. 39/- నగదు పుస్తకంలో డెబిట్ చేయడమైంది. కాని జంబు వద్ద పూర్తి కాలేదు.
e. కొనుగోలు వాపసుల పుస్తకంలో రూ. 50 లను ఎక్కువగా కూడుమైంది.

పై దోషాలను సవరించి, ఆనామతు ఖాతానుతెరచి దోషాల సవరణవల్ల లాభాలపై కలిగే ప్రభావాన్ని వివరించండి.

(జవాబు : ఆనామతు ఖాతా డెబిట్ నిల్వ రూ. 151/- లాభం రూ. 266 తగ్గుతుంది.)

20.7 ఏపార్పు చేసిన పుస్తకాలు

1. శ్రీ యం. లింగభూషణ రావు & శ్రీ యం. వి.యన్ ప్రసాదరావు : "వ్యాపారగణక వాఙ్మయము" తెలుగు అకాడమీ, హైదరాబాదు
2. R.L. Gupta and V.K. Gupta : "Principles and Practice of Accountancy" . (Sultan Chand & Sons, New Delhi -110 002.
3. T.S. Grewal : "Introduction to Accountancy".(S.Chand & Co., New Delhi).
4. V.S.Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy". (C.R. Chand & Co., Delhi)
5. S.N. Maheswari : "Advanced Accountancy" Volume one, (Vani Educational Books, New Delhi).

రచన, అనువాదం : ఆచార్య వి. విశ్వనాధం.

BRAOU

ఖండం – IV ఇతర అకౌంటింగ్ అంశాలు

భాగం – 21 : ఏర్పాటులు రిజర్వులు

విషయక్రమం

21.0 ఉద్దేశాలు
21.1 పరిచయం
21.2 రిజర్వుల, నిధుల వర్గీకరణ
21.3 ఏర్పాటులు
21.4 రిజర్వు
21.5 ఏర్పాటుకు, రిజర్వుకు తేడా
21.6 రిజర్వుల వర్గీకరణ
21.7 పింకింగ్ ఫండ్‌లు
21.8 రహస్య రిజర్వులు
21.9 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు
21.10 ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు
21.11 ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు
21.12 మరమ్మతుల, నవీకరణాల కోసం ఏర్పాటు
21.13 సారాంశం
21.14 అవగాహన ప్రశ్నలకు జవాబులు
21.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు
21.16 పదకోశం

21.0 ఉద్దేశాలు

ఈ భాగంలో (i) ఏర్పాటులు, రిజర్వులు (ii) ఏర్పాటులకు, రిజర్వులకు మధ్యగల వ్యత్యాసాలను వివరించి వాటిని అకౌంటింగ్ పుస్తకాలలో రాసే పద్ధతిని, గురించి వివరించడం జరిగింది.

ఈ భాగం చదివిన తరవాత మీరు

- ఏర్పాటు, రిజర్వు అనే పదాలను వివరించగలుతారు.
- రిజర్వుల, నిధులను వర్గీకరించగలుగుతారు.
- ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల తేడాను గుర్తించగలుగుతారు.
- రిజర్వులను వర్గీకరించగలుగుతారు.
- అభ్యాసాలను చేయగలుగుతారు.

21.1 పరిచయం

కొన్ని ఋణాలను, ఆగంతుకలను, భాధ్యతలను చెల్లించడానికి ప్రత్యేకించి తీసి ఉంచిన పంపిణీ చేయని లాభాలను రిజర్వులు అనవచ్చు. రిజర్వులను కల్పించడం వల్ల, యజమానులకు పంపిణీ చేయడానికి ఉండే లాభాలు తగ్గిపోతాయి. రిజర్వులు ఉండటం వల్ల సంస్థ ఆర్థికస్థితి బలపడుతుంది. లాభాలనుంచి సృష్టించినవి కావడం వల్ల ఈ రిజర్వులు క్రెడిట్ నిల్వను చూపిస్తాయి. ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు కనిపిస్తాయి.

రిజర్వుకు అనుగుణంగా, వ్యాపారం వెలుపల వీటిని ప్రత్యేకమైన పెట్టుబడులున్నట్లయితే, వాటిని సూచించేందుకు 'ఫండ్' అనే పదాన్ని రిజర్వుకు కలుపుతారు. అంటే రిజర్వు ఫండ్ అంటారు. అయితే అట్లాంటి బయట

BRAOU

పెట్టుబడులేమి లేనప్పుడు దాన్ని రిజర్వు అని మాత్రమే అంటారు. 'ఏర్పాటులు' అంటే లాభాలకు ఎదురుగా ఖర్చు రాసి తీసి పెట్టిన మొత్తాలు.

రిజర్వులు అన్నా, రిజర్వు ఫండ్‌లు అన్నా, సాధారణంగా లాభాలు నుంచి ప్రత్యేకించి తీసిఉంచిన మొత్తాలు. వీటిని కల్పించడానికి కారణాలు క్రింది వాటిలో ఏవైనా కావచ్చు.

i) ముందుగా తెలుసు కొన్నా లేదా తెలుసు కోని అప్పులు గాని, నష్టాలను గాని చెల్లించేందుకు. ఉదా: మరమ్మతుల కోసం ఏర్పాటు; సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు మొ॥వి.
ii) ప్రత్యేక ఉపయోగార్థం. ఉదా: డివిడెండ్ల సమీకరణ కోసం
iii) ఒక అప్పును విమోచనం చేయడానికి , ఉదా: అధిక్యపు వాటాలను, డిబెంచర్లను మొ॥ వి మోచనం చేయడానికి
iv) ఆస్తుల పునఃస్థాపన కోసం. ఉదా: యంత్రాలు, భీజ మొ॥ పునఃస్థాపించడానికి
v) సంస్థ ఆర్థిక స్థితిని బలపరచడానికి. ఉదా: సాధారణ రిజర్వు

21.2 రిజర్వుల, ఫండ్‌ల వర్గీకరణ

రిజర్వులు, ఫండ్‌లు ఒక నిర్దిష్టమైన కాలానికి, కల్పించినవి కావచ్చు. లేదా అవిచ్ఛిన్నంగా చాలా కాలం సంస్థలో ఉండవచ్చు. అట్లాంటి రిజర్వును తెలిసిన బాధ్యతను లేదా తెలియని బాధ్యతను అంటే ఆగంతుక బాధ్యతను చెల్లించడానికి కూడా కల్పించిఉండవచ్చు. అంతే కాకుండా అట్లా కల్పించిన రిజర్వులు లెక్కల పుస్తకాలో కనిపిస్తూ ఉండవచ్చు లేదా కనిపించకుండా ఉండవచ్చు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వులను, ఫండ్‌లను ఈ విధంగా వర్గీకరించవచ్చు.



రిజర్వులను, ఏర్పాటులను చేయడంలో ముఖ్యోద్దేశం వ్యాపారంలో సహజంగా ఉండే అనిశ్చిత పరిస్థితులను గట్టి నమ్మకంతో ఎదుర్కోడానికి అని చెప్పవచ్చు.

21.3 ఏర్పాటు

'ఏర్పాటు' అంటే తెలిసిన అప్పునుగాని, నష్టాన్నిగాని చెల్లించడానికి ఉంచిన మొత్తం అనవచ్చు. ఆ బాధ్యత మొత్తం ఖచ్చితంగా తెలియకపోవచ్చు. ఆ బాధ్యత మొత్తాన్ని ఖచ్చితంగా లెక్కించగలిగినట్లయితే దాన్ని ఖర్చు అనవచ్చు గాని ఏర్పాటు అనగూడదు. మొత్తం ఎంతో అనిశ్చయంగా ఉన్నప్పుడు, కొంత ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఏర్పడుతుంది. ఎందుకంటే ఆ బాధ్యతను వాస్తవికంగా చెల్లించవలసి వచ్చినప్పుడు దాన్ని ఈ కల్పించిన అంచనా ఏర్పాటునుంచి చెల్లించవచ్చు. అందువల్ల ఏర్పాటు చేసిన మొత్తం, ఏ ఉద్దేశం కొరకైతే చేశామో దానికంటె ఎక్కువ ఉండవచ్చు, తక్కువ ఉండవచ్చు. అయితే ఏర్పాటులను గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చేయడం జరుగుతుంది కాబట్టి ఆ బాధ్యతలను, నష్టాలను చెల్లించడానికి సరిపోతాయి అని ఆశించవచ్చు. ఏర్పాటులకు కింది వాటిని ఉదాహరణలుగా చేర్కొనవచ్చు.

BRAOU

తరుగుదలకు ఏర్పాటు
పింఛను నిధి బాకీల కోసం ఏర్పాటు
పన్నుల కోసం ఏర్పాటు
మరమ్మతులు, నవీకరణం కోసం ఏర్పాటు
ఆగంతుకాల కోసం ఏర్పాటు.

21.4 రిజర్వు

ఒక ఆగంతుకాన్నిగాని, బాధ్యతనుగాని చెల్లించేవిమిత్తమై లాభాన్ని వినియోగిస్తూ కొంతమొత్తాన్ని కల్పిస్తే దాన్ని రిజర్వు అనవచ్చు. రిజర్వును కల్పించడం వల్ల సాధారణంగా సంస్థ ఆర్థిక స్థితి మెరుగవుతుంది. రిజర్వుగా సూచిస్తూన్న మొత్తం సంస్థలోనే ఉండటంవల్ల, సంస్థ నిర్వహణ మూలధనానికి కలిసి వ్యాపారాన్ని నడపడానికి దోహదపడుతుంది. కొన్ని సమయాలలో రిజర్వు మొత్తాన్ని సంస్థలోనే ఉపయోగించకుండా దాన్ని సంస్థ వెలుపల మదుపు పెడతారు. అంటే కొన్ని పెట్టుబడులను కొంటారు. ఇట్లా సంస్థ వెలుపల మదుపు పెట్టడంలో ఉద్దేశమేమిటంటే, ఆ సొమ్ము నిజంగా అవసరమైనప్పుడు ఆ సెక్యూరిటీలను అమ్మి వెంటనే ధనాన్ని సమకూర్చుకోవచ్చు. అట్లా కాకుండా ఆ మొత్తాలను సంస్థలోనే తిరిగి పెట్టుబడి పెట్టుకొంటే, ఆ రిజర్వు కల్పించుకొన్న కార్యానికి ధనం అవసరమైనప్పుడు వెంటనే సమకూర్చుకోవడం కష్టం కావచ్చు. రిజర్వుగా చూపుతున్న మొత్తాన్ని సంస్థ వెలుపల మదుపు పెట్టినట్లయితే దాన్ని "రిజర్వు ఫండ్" అనవచ్చు. అట్లా వెనుక చేర్చిన పదం "ఫండ్" సాధారణంగా విశిష్టమైన వ్యాపారేతర పెట్టుబడులను సూచిస్తూ ఉంటుంది.

21.5 ఏర్పాటుకు, రిజర్వుకు తేడా

ఏర్పాటుకు, రిజర్వుకు ముఖ్యమైన భేదాంశాలను కింద పేర్కొనడమైంది.

1. ఏర్పాటుకు లాభనష్టాలఖాతాకు ఖర్చు రాయడం జరుగుతుంది లాభాలు ఉన్నా లేకపోయినా. కానిరిజర్వుకు మాత్రం, అట్లాకాకుండా యజమానులకు పంపిణీచేయడానికి ఉండే లాభాలనుంచి వినియోగించడం జరుగుతుంది. లాభం, నష్టం కుకొక్కముందే, లాభ నష్టాల ఖాతాకు డెబిట్, చేయవలసివస్తుంది. ఏర్పాటు విషయంలో రిజర్వులు మాత్రం లాభనష్టాల వినియోగపు ఖాతాకు డెబిటు చేస్తూ కల్పిస్తారు. అంటే లాభాలు ఉన్నప్పుడే రిజర్వులను కల్పించవచ్చు.

2. ఏర్పాటులను కల్పించవలసిన అవసరం ఉంది. కాని రిజర్వులను మాత్రం వ్యాపార జాగరూకతతో కల్పిస్తారు.

3. ఏర్పాటులను, ఆస్థి అప్పుల పట్టీలో ఆయాసంబంధిత ఆస్థి అంశం నుంచి తగ్గింపుగా చూపిస్తారు. దీని వల్ల ఆస్తి అంశాన్ని వసూలు కాదగిన విలువకు చూపించడానికి వీలు పడుతుంది. అయితే రిజర్వులను ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు చూపిస్తారు. కాని దీన్ని బాధ్యతగా తీసుకోకూడదు. రిజర్వులు విభాజనీయ లాభాల నుంచి సంచయనాలు, లేకపోతే ఈ లాభాలు యజమానులకు చెందినవి. అందువల్ల ఈ రిజర్వులు నికర మూల్యంలో ఒక భాగం.

21.6 రిజర్వుల వర్గీకరణ

రిజర్వులను (i) శాసనాత్మక రిజర్వులుగాను (ii) మూలధన రిజర్వులుగాను (iii) రాబడి రిజర్వులుగాను విభజించవచ్చు.

(i) **శాసనాత్మక రిజర్వులు**
శాసనాలలోని నియమాలప్రకారం రిజర్వులను కల్పించవలసిన అవసరముంటే అట్లాంటి వాటిని శాసనాత్మక రిజర్వులు అంటారు. ఉదా: బాంకింగు కంపెనీల చట్టం, 1949 లో సెక్షన్ 17 ప్రకారం ఏర్పాటు చేయవలసిన రిజర్వు.

(ii) మూలధన రిజర్వులు

ఒక్కొక్కప్పుడు సంస్థకు మూలధన లాభాలు వస్తాయి. ఈ లాభాలను నిత్యం జరిగే వర్తక వ్యవహారాల వల్ల వచ్చిన లాభాలుగా పరిగణించడానికి వీలులేదు. అందువల్ల ఈ లాభాలను వాటాదారులకు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నవిగా తీసుకోడానికి వీలు లేదు. రిజర్వులను మూలధన లాభాలనుంచి కల్పించినట్లయితే వాటిని మూలధన రిజర్వులంటారు. మూలధన రిజర్వులకు ఉదాహరణలు : వాటాలు, డిబెంచర్ల జారీపై ప్రీమియం, జప్తు చేసిన వాటాం పునఃజారీపై వచ్చిన లాభం ; మోదు కాకముందు వచ్చిన లాభాలేమైనా వుంటే అవి ; వ్యాపారంలో కొంత భాగం అమ్మగా వచ్చిన లాభం ; డిబెంచర్ల విమోచనపై వచ్చిన లాభాలు, మొదలయినవి.

(iii) రాబడి రిజర్వులు

ఈ రిజర్వులు రాబడి మిగుళ్ళ నుంచి ఏర్పాటు చేసేవి. అట్లా ఏర్పాటు చేయకపోతే ఆ మిగుళ్ళు వాటాదారులకు డివిడెండ్లు పంపిణీ చేయడానికి మిగిలి ఉండేవి. రాబడి రిజర్వులకు ఉదాహరణలు : సాధారణ రిజర్వు, డిబెంచరు విమోచన రిజర్వు, పెట్టుబడుల అస్థిర రిజర్వు, అగంతుక రిజర్వు, డివిడెండ్ల సమానీకరణ రిజర్వు మొదలయినవి.

రిజర్వులను (a) సాధారణ రిజర్వులు (b) ప్రత్యేక రిజర్వులు, అని కూడా వర్గీకరించవచ్చు.

(a) సాధారణ రిజర్వులు

పేరులోనే ఉన్నట్లుగా, సాధారణ రిజర్వులు, ఏ ప్రత్యేకమైన ఉపయోగం కోసం కల్పించినవికావు. అందువల్ల ఎదురు చూడని భవిష్యత్తు సమస్యలకు, ఇతర ఆగంతుకాలకు ఉన్నవిగా భావించవచ్చు. వీటిలో డబ్బు ఉన్నంత వరకు, దాన్ని వ్యాపారాన్ని విస్తరించడానికి కూడా ఉపయోగించవచ్చు, అందువల్ల సాధారణంగా ఈ రిజర్వులు అదనపు నిర్వహణ మూలధనాన్ని సూచిస్తూ వ్యాపారపు ఆర్థిక స్థితిని పటిష్టం చేసేందుకు సహాయం చేస్తాయి. ఉదా : సాధారణరిజర్వు.

(b) ప్రత్యేక రిజర్వులు

ప్రత్యేక రిజర్వులు ఒక నిర్దేశమైన లేదా ప్రత్యేక ఉపయోగం కోసం కల్పించి నవి. సాధారణంగా వీటిని నిర్దేశమైన ఆ ఉపయోగానికే వినియోగిస్తారు. నిజానికి, ప్రత్యేక రిజర్వులలోని మొత్తాలను యాజమాన్యం ఇతర ఉపయోగాలకు వినియోగించడానికి ఎట్లాంటి అభ్యంతరం ఉండదు. అయితే ఇది, తమకు తామే విధించుకొన్న కట్టు బాటుగా భావించడం అవసరం. ఈ కట్టుబాట్లు ఆ నిధులను మొదట నిర్దేశించిన పనికే తప్ప వేరే వాటికి ఉపయోగపడకుండా పనిచేస్తాయి. ఉదా : డివిడెండ్ల సమానీకరణ రిజర్వు, డిబెంచరు విమోచన రిజర్వు.

21.7 సింకింగ్ ఫండ్‌లు

కొంత నిర్దిష్ట కాలం తరువాత, ఒక ఆస్తి పునఃస్థాపనకుగాని, ఒక బాధ్యతను విమోచనం చేయడానికి గాని అవసరమైన మొత్తాన్ని సిద్ధం చేసుకొనే ఉద్దేశంతో కల్పించే ఫండ్‌ను సింకింగ్ ఫండ్ అంటారు. వచ్చే భాగంలో వీటి గురించి విపరంగా తెలుసుకొందాం.

21.8 రహస్య రిజర్వులు

ఆస్తి అప్పుల పట్టీలో తమ ఉనికి కనిపించని రిజర్వును రహస్య రిజర్వు అంటారు. అందువల్ల ఎంత మొత్తంతో ఆ రహస్య రిజర్వు ఉందో కూడా ఆస్తి అప్పుల పట్టీలో తెలియదు. కంపెనీల చట్టం, 1956 ప్రకారం (బాంకు విషయంలో తప్ప) రహస్య రిజర్వులను కల్పించడాన్ని నిషేధించడమైంది. ఈ నిషేధ ముఖ్యోద్దేశం, ముగింపు లెక్కలలో, సంస్థ ఆర్థిక స్థితిని పూర్తిగా కనబరచడమే.

రహస్య రిజర్వులను కింది పద్ధతుల ద్వారా కల్పించ వచ్చు :

1. అపరిమితమైన తరుగుదలను కట్టడం ద్వారా : ఆ ఆస్తి అతి తక్కువ విలువతో లేదా నామ మాత్రపు విలువతో కనిపిస్తున్నా వ్యాపారం దాని నుంచి పూర్తి ప్రయోజనాన్ని పొందుతూ ఉంటుంది.

2. గుడ్‌విల్‌ను గాని, వర్తకంలో ఉన్న సరుకునుగాని అల్ప మూల్యాంకనం చేయడం ద్వారా, దీనివల్ల లాభాలను తక్కువగా చూపించడం జరుగుతుంది. సంస్థ వాస్తవికమైన బలం/ఫలితం దాగి ఉంటుంది.

3. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు వంటి కొన్ని ఖాతాలను అవసరమైన మొత్తాల కంటె అత్యధిక మొత్తాలకు కల్పించడం ద్వారా, దీని వల్ల కూడా లాభాలనే అణచి వేయడం జరుగుతుంది.

4. లాభనష్టాల ఖాతాకు, పెట్టుబడి ఖర్చులను రాబడి ఖర్చులుగా రాయడం ద్వారా, యంత్రాల ఖర్చుతో బాటు, ప్రతిష్టాపన ఖర్చులు కూడా పెట్టుబడి వ్యయంగా రాయాలి కాని వీటిని లాభనష్టాల ఖాతాను రద్దు చేయడం వల్ల లాభాలు తగ్గిపోతాయి. ఈ చర్యవల్ల ఆస్తులను తక్కువగా చూపి, రహస్య రిజర్వులనే కల్పించడం జరుగుతుంది. ఇవి కాకుండా రహస్య రిజర్వులు కల్పించడానికి అవలంబించే మార్గాలు :

a. ఆమ్మకాలను అణచి పెట్టడం

b. ఆగంతుక బాధ్యతను, వాస్తవిక బాధ్యతగా చూపడం

c. కొన్ని స్వేచ్ఛా రిజర్వులను ఋణదాతలతో కలిపి చూపడం.

రహస్య రిజర్వుల వల్ల ప్రయోజనాలు

సంస్థకు నిలకడతో కూడిన గట్టి ప్రజానమ్మకం అవిచ్ఛిన్నంగా అవసరమైనప్పుడు మాత్రమే రహస్య రిజర్వులను అనుమతిస్తారు. రహస్య రిజర్వులు ఉండటం వల్ల కింది ప్రయోజనాలు సమకూరుతాయి.

1. సంస్థ ఆర్థిక స్థితి బలపడుతుంది.

2. లాభాలను, ఆర్థికస్థితిని తక్కువగా చూపడం వల్ల, సంభావ్య పోటీదారులను ఈ రహస్య రిజర్వులు అధైర్య పరుస్తాయి. దీని వల్ల మార్కెటు వాటా, లాభాలు నిశ్చయంగా ఉంటాయి.

3. ఇది ప్రతికూల సమయాలలో గట్టెక్కడానికి సహాయ పడుతుంది. అంటే ఏ సంవత్సరంలోనైనా తక్కువ లాభాలు ఉంటే అభిసందానం ద్వారా (అంటే ఎక్కువగా ఉన్నట్లు చూపించి) నియతమైన డివిడెండ్లు చెల్లించడానికి దోహదం చేస్తుంది.

రహస్య రిజర్వులు కల్పించడానికి ఆక్షేపణలు

1. రహస్య రిజర్వులను కల్పించడం వల్ల ఆస్తులను తక్కువగా చూపడం గాని, పదలి పెట్టడం గాని లేదా అప్పులను ఎక్కువగా చూపడం గాని జరుగుతుంది కాబట్టి ఆస్తి, అప్పుల పట్టీ సంస్థ ఆర్థిక స్థితిని వాస్తవంగాను, న్యాయంగాను చూపడంలో విఫలమవుతుంది.

2. తరుగుదల ఎక్కువగా చూపడం, రహస్య రిజర్వులను కల్పించడంలో ఒక పద్ధతి కాబట్టి దీని వల్ల లాభ నష్టాల ఖాతా వాస్తవమైన లాభాన్ని చూపదు. వెల్లడించిన లెక్కలు సరైన స్థితిని చూపవు.

3. రహస్య రిజర్వుల ఉనికి దుర్నిర్వహణకు, ఆ సామర్థ్యాలను దాచడానికి, యజమాన్యం చేసిన అభిసంధానాలను కనిపించకుండా చేయడానికి ప్రోత్సాహమిస్తుంది. ఎందువల్లనంటే రహస్య రిజర్వుల ఉనికి వాటి పరిమాణం వారికే తెలిసి ఉంటుంది కాబట్టి.

ఇప్పుడు (i) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటులకు (ii) ఋణగ్రస్తులపై ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటులకు ఉదాహరణలను తీసుకొందాం.

BRAOU

21.9 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు

సరుకులను ఆరువుపై అమ్మినప్పుడు, సంవత్సరాంతానికి ఇంకా కొన్ని మొత్తాలు వసూలు కాక, ఋణగ్రస్తులుగా కనిపిస్తూ ఉండవచ్చు. నగదు అమ్మకాలు, ఆరువు అమ్మకాలు (ఆరువు అమ్మకాలలో వసూలు కాని భాగం కూడా కలిపి) రెండూ కూడా వర్తక లాభనష్టాల ఖాతా క్రెడిట్ వైపుకు తీసుకు వెళ్ళడం వల్ల లాభాన్ని పెరుగుదల ప్రాతిపదికపై నిర్ణయిస్తారు. అంటే ఇంకా లాభం నగదు రూపంలో వసూలు అయి ఉండకపోవచ్చు. అది సూచించే లాభం, 'ఆర్జించిన లాభం' కాని 'వచ్చిన లేదా వసూలైన లాభం' మాత్రం కాదు. అంతేకాకుండా ఋణగ్రస్తులు చెల్లించవలసిన మొత్తం అంతా చెల్లించక పోవచ్చు. కొంత మంది దివాలా తీసినట్లయితే మొత్తం సొమ్ముకు నష్టం జరగవచ్చు లేదా కొంత భాగం మాత్రమే వసూలు అయినట్లయితే మిగతా భాగం రాని బాకీగా భావించవలసి ఉంటుంది. ప్రస్తుత సంవత్సరంలోని లాభాలు ఇంకా వసూలు కాని ఆరువు అమ్మకాలను కూడా దృష్టిలోకి తీసుకొని లెక్కిస్తారు కాబట్టి, వ్యాపార అనుభవం ప్రకారం ప్రస్తుత సంవత్సరంలోని కొంత లాభాలను సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయడం మంచిది. ఇట్లా చేయడం వల్ల కొన్ని బాకీలు వసూలు కానివిగా అయినట్లయితే దాని వల్ల తరవాతి కాలంలో జరిగే నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చు.

ఇట్లా ఒక అకౌంటింగ్ కాలంలోని లాభాలనుంచి, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయడం వల్ల ఏక కాలంలో కింద పేర్కొన్న రెండు కార్యాలు నెరవేరతాయి.

(i) లాభాలను, మరింత న్యాయమైన స్థాయికి దించుతుంది.

(i) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపు, ఋణగ్రస్తులను ఆశించిన న్యాయమైన స్థాయిలో కనబడేటట్లు చేయడానికి సహాయ పడుతుంది.

వచ్చే అకౌంటింగ్ కాలంలో ఎంత నష్టం జరుగుతుందో ఎవరూ ఖచ్చితంగా లెక్కించలేరన్న విషయం నిజమే. అందువల్లనే అంచనా కడతారు. ఋణగ్రస్తులను పూర్తిగా వసూలయ్యేవిగాను, సంశయాత్మకమైనవి గాను వర్గీకరించవచ్చు. ఈ సంశయాత్మక బాకీల వైనే రాని బాకీల వల్ల అయ్యే నష్టాన్ని అంచనా కడతారు. అయితే ఆచరణలో సాధారణంగా, మొత్తం ఋణగ్రస్తుల సంఖ్యపై ఒక నిర్దిష్ట శాతంగా, ఏర్పాటును కల్పించమని ఇస్తారు.

అకౌంటింగ్ విధానం

సంశయాత్మక బాకీల ఖాతా ఏర్పాటు చేసి, నిర్వహించడానికి సాధారణంగా కింది చిట్టా పద్దులు రాస్తారు :

1. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు కల్పించడానికి

	లాభనష్టాల ఖాతా Dr. To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా (సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినందుకు)			

2. ఎప్పుడైనా రాని బాకీ సంభవిస్తే కింది చిట్టా పద్దు రాస్తారు.

	రానిబాకీల ఖాతా Dr. To సంబంధిత ఋణగ్రస్తుని ఖాతా (రాని బాకీలను రద్దు చేయడానికి)			

3. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఉన్నట్లయితే, రాని బాకీల ఖాతాలోని డెబిట్ నిల్వను ఆ ఏర్పాటు ఖాతాకు మళ్ళిస్తారు. దీనికి పద్దు :

BRAOU

	సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. To రాని బాకీల ఖాతా (రాని బాకీలను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)			

రాని బాకీల ఖాతాలో ఆ సంవత్సరం రాని బాకీలకైన మొత్తం నష్టం డెబిట్ నిల్వను చూపిస్తూ ఉంటుంది. అయితే ఏర్పాటు మాత్రం, గత సంవత్సరం, సంవత్సరాంతాన ఉన్న ఋణగ్రస్తుల వల్ల కలిగే రాని బాకీలను భర్తీ చేసుకొనేందుకు కల్పించి ఉంటారు. అందు వల్ల ప్రస్తుత సంవత్సరపు ఋణగ్రస్తులు కూడా కొన్ని రాని బాకీలుగా అయితే, ఆ రాని బాకీల వల్ల నష్టాలను కూడా సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది. 'రాని బాకీలను' 'సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు' ఖాతాకు మళ్ళించిన తరవాత, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా :

(a) క్రెడిట్ నిల్వను చూపించ వచ్చు. అంటే గత సంవత్సరం కల్పించిన ఏర్పాటు ప్రస్తుత సంవత్సరంలో సంభవించిన నష్టం కంటె ఎక్కువ అని అర్థం.

లేదా

(b) డెబిట్ నిల్వను చూపించ వచ్చు. అంటే రాని బాకీల వల్ల నష్టం, కల్పించిన ఏర్పాటు కంటె ఎక్కువ అని అర్థం.

4. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలో నిల్వ ఎంత ఉందో తెలుసు కొన్న తరవాత, డెబిట్ నిల్వ అయినా-క్రెడిట్ నిల్వ అయినా, మరుసటి సంవత్సరానికి ముందుకు తీసుకొని వెళ్ళడానికి సంవత్సరాంతంలో ఎంత మొత్తం ఏర్పాటు కల్పించాలో అంచనా కడతారు. ఈ కొత్తగా కల్పించ వలసిన ఏర్పాటు మొత్తానికి, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలోని నిల్వను సర్దుబాటు చేస్తారు. ఎట్లా అంటే

(a) రాని బాకీల నష్టాలను మళ్ళించిన తరవాత, ఏర్పాటు ఖాతాలో క్రెడిట్ నిల్వ ఉన్నట్లయితే, వచ్చే సంవత్సరానికి అవసరమైన ఏర్పాటు మొత్తంతో పోల్చి చూస్తారు. సాధారణంగా, కొత్తగా కావలసిన ఏర్పాటు మొత్తం కంటే, ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఆ తేడా మొత్తానికి పైన వివరించిన చిట్టా పద్దు నెం. 1ను రాస్తారు.

(b) ఏర్పాటు ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వ, వచ్చే సంవత్సరానికి అవసరమైన ఏర్పాటు మొత్తం కంటె ఎక్కువ ఉన్నట్లయితే అది మిగులును సూచిస్తుంది. అంటే గత సంవత్సరం ఏర్పాటు చేసిన మొత్తం, ఈ సంవత్సరం జరిగిన రాని బాకీల నష్టాల - సంవత్సరాంతంలో అవసరమైన కొత్త ఏర్పాటుల కలిసిన మొత్తం కంటె ఎక్కువ ఉందన్నమాట. ఈ మిగులు మొత్తాన్ని కింది చిట్టా పద్దు ద్వారా లాభ నష్టాల ఖాతాకు వెనుకకు బదలాయింపు చేస్తారు.

	సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. To లాభ నష్టాల ఖాతా (మిగులు మొత్తాన్ని వెనుకకు క్రెడిట్ చేయడానికి)			

మిగులు మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు వెనుకకు క్రెడిట్ చేసినప్పటికీ, కొత్తగా ఏర్పాటుకు కావలసిన మొత్తం ఉందనీ, ఈ క్రొత్త ఏర్పాటు మొత్తాన్ని ఆస్తి అప్పుల పట్టీలో, ఆస్తులవైపు ఋణగ్రస్తుల నుంచి తగ్గించి చూపాలనీ గ్రహించాలి.

కింది ఉదాహరణ, పైన చెప్పిన అన్ని రకాల పరిస్థితులను చక్కగా వివరిస్తుంది.

ఉదాహరణ – 1

డిసెంబరు 31, 1986న ఒక వర్తకుని పుస్తకాలు రూ. 1,00,000/- ఋణగ్రస్తుల నిల్వను చూపిస్తున్నాయి. ఋణగ్రస్తులపై 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను తెరవాలని నిర్ణయించుకొంటాడు.

1987 సంవత్సరంలో రూ. 5,000 తగ్గాయి. డిసెంబరు 31, 1987 న ఋణగ్రస్తులు రూ. 3,00,000 ఉన్నారు. ఋణగ్రస్తులపై కొత్త సంశయాత్మక ఖాతా కోసం ఏర్పాటును కొనసాగించాలని ఆదేశిస్తాడు.

1988 సంవత్సరంలో రాని ఖాతాలు రూ.3,000 అవుతాయి. డిసెంబరు 31, 1988న ఋణగ్రస్తులు రూ. 2,00,000 ఉన్నారు. ఋణగ్రస్తులపై కొత్త సంశయాత్మక ఖాతా కోసం ఏర్పాటును కొనసాగించాలని కోరాడు.

మూడు సంవత్సరాలకూ చిట్టాపద్దులు చూపుము, అవసరమైన అదనపుఖాతాలను రాసి ఆ ఖాతాల మూసివేత తేదీతో పాటు ఖాతాలను ముగించండి.

జవాబు

చిట్టా

తేది	వివరాలు	LF	డెబిట్	క్రెడిట్
			రూ.	రూ.
1986 డిసెం.31	లాభనష్టాల ఖాతా Dr. To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా (సంశయాత్మక బాకీ కోసం ఏర్పాటుచేయడానికి)		5,000	5,000
1987	రానిబాకీల ఖాతా Dr. To ఋణగ్రస్తుల ఖాతా (రాని బాకీలను రద్దు చేయడానికి)		8,000	8,000
డిసెం.31	సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. To రాని బాకీల ఖాతా (రాని బాకీలను మళ్ళించడానికి)		8,000	8,000
డిసెం.31	లాభనష్టాల ఖాతా Dr. To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా (పాత ఏర్పాటు మొత్తం నుంచి రానిబాకీలను తీసివేసిన తరువాత, ఈ సంవత్సరాంతంలో కొత్త ఏర్పాటుకు అవసరమైన అదనపు మొత్తానికి)		18,000	18,000
1988	రాని బాకీల ఖాతా Dr. To ఋణగ్రస్తుల ఖాతా (రాని బాకీలను రద్దు చేయడానికి)		3,000	3,000
డిసెం.31	సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. To రాని బాకీల ఖాతా (రాని బాకీలను మళ్ళించడానికి)		3,000	3,000
డిసెం.31	సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. To లాభనష్టాల ఖాతా (ఏర్పాటు ఖాతాలో ఉన్న పాత మొత్తం నుంచి రాని బాకీలను, కొత్తగా కావలసిన ఏర్పాటు మొత్తాన్ని తీసివేసిన తరువాత, మిగులు మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి)		2,000	2,000

B R A O U

ఆవర్జా

Dr. రాని బాకీల ఖాతా Cr.

		రూ.			రూ.
1988			1988		
	To ఋణగ్రస్తుల ఖాతా	8,000	డిసెం.31	By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా	8,000
		8,000			8,000
1989			1989		
	To ఋణగ్రస్తుల ఖాతా	3,000	డిసెం.31	By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా	3,000
		3,000			3,000

Dr. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Cr.

1986		రూ.	1986		రూ.
డిసెం.31	To తేల్చిన విల్వ	5,000	డిసెం.31	By లాభనష్టాల ఖాతా	5,000
		5,000			5,000
1987	To రానిబాకీలు	8,000	1987		
డిసెం.31	To తేల్చిన విల్వ	15,000	జన.1	By తెచ్చిన విల్వ	5,000
			డిసెం.31	" లాభనష్టాల ఖాతా	18,000
		23,000			23,000
1988	To రానిబాకీల ఖాతా	3,000	1988	By తెచ్చిన విల్వ	15,000
డిసెం.31	To లాభనష్టాల ఖాతా	2,000	జన.1		
"	To తేల్చిన విల్వ	10,000			
		15,000			15,000
			1989		
			జన.1	By తెచ్చిన విల్వ	10,000

Dr. లాభనష్టాల ఖాతా Cr.

1986		రూ.		రూ.
To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా				5,000
1987				
To రానిబాకీలు	8,000			
అవసరమైన ఏర్పాటు	15,000			
		23,000		
తీ. ప్రారంభంలో ఉన్న ఏర్పాటు		5,000		
				18,000

BRAOU

	1988	రూ	రూ.
	By ప్రారంభంలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	15,000	
	తీ. రానిబాకీలు	3,000	
	తీ. అవసరమైన ఏర్పాటు	10,000	
		13,000	
			2,000

డిసెంబరు 31, 1986 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

			రూ.
	ఋణగ్రస్థులు	1,00,000	
	తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	5,000	
			95,000

డిసెంబరు 31, 1987 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

			రూ.
	ఋణగ్రస్థులు	3,00,000	
	తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	15,000	
			2,85,000

డిసెంబరు 31, 1988 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

			రూ.
	ఋణగ్రస్థులు	2,00,000	
	తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	10,000	
			1,90,000

BRAOU

సూచన

రాని బాకీలకు చిట్టా పద్దు, ఎప్పుడు రాని బాకీలు సంభవిస్తే అప్పుడు రాస్తారు. అందువల్ల అంకణాలో కనిపించే రాని బాకీలు, ఋణగ్రస్తుల నుంచి ఇది వరకే రద్దు అయ్యాయన్న మాట. ఒక్కొక్కప్పుడు, అంకణాలో ఇచ్చిన రాని బాకీలు కాకుండా, అంకణాకు దిగువగా పద్దుబాట్లలో అదనపు రాని బాకీలు కూడా ఇవ్వడం జరుగుతుంది. అంటే ఈ అదనపు రాని బాకీలకు, అవసరమైన చిట్టా పద్దును ఇప్పుడు రాయవలసి ఉంటుందన్నమాట. అందువల్ల ఆ చిట్టాపద్దు రాసినప్పుడు అంకణాలో ఇచ్చిన రాని బాకీలు, పద్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీల మొత్తంతో పెరుగుతాయి. అట్లాగే అంకణాలో ఇచ్చిన ఋణగ్రస్తుల మొత్తం, పద్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీల మొత్తంతో తగ్గుతుంది. అవసరమైన కొత్త ఏర్పాటుమ ఈ తగ్గించిన ఋణగ్రస్తుల మొత్తంపై అంచనా కట్టాలి.

పై ఉదాహరణలో ఇచ్చిన ఋణగ్రస్తుల మొత్తం రాని బాకీలు రద్దు చేసిన తరవాత అని ఊహించుకోవడమైంది.

అయితే రాని బాకీలు రద్దు చేయడానికి, వాటిని ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి అవసరమైన చిట్టాపద్దులను కూడా సవివరంగా చూపించాలనే ఉద్దేశంతో, వాటికి కూడా చిట్టా పద్దులు ఇవ్వడమైంది.

అవగాహన ప్రశ్న – 1

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఉన్నట్లయితే, రాని బాకీల ఖాతాలోని డెబిట్ నిల్వను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి పద్దు ఏమిటి ?

21.10 బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు

ఒక సంవత్సరం లోని ఆశించిన రాని బాకీల నష్టాన్ని ఆ సంవత్సరపు లాభాల నుంచి భర్తీ చేసుకొన్నట్లు గానే, బుణగ్రస్తులకు సకాలంలో చెల్లింపు చేసేందుకు ప్రోత్సాహకరంగా ఇచ్చే నగదు డిస్కౌంట్ వల్ల వచ్చే అంచనా కట్టిన నష్టాన్ని భర్తీ చేసుకోడానికి కూడా "బుణగ్రస్తులపై డిస్కౌంటు ఏర్పాటు" ఖాతాని కల్పిస్తారు. బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును లెక్కించే పద్ధతి కొంచెం యింపు మింపు సంశయాత్మక బాకీలపై ఏర్పాటు లెక్కించే పద్ధతి లాగానే ఉంటుంది. కొన్ని పుస్తకాలలో దీన్ని సాధారణంగా, 'బుణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం రిజర్వు' అని వ్యవహరిస్తారు. కాని దీన్ని 'ఏర్పాటు'గా వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమంటే సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు మొత్తాన్ని తీసిన తరువాత ఉండే బుణగ్రస్తులపైనే 'బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు' మొత్తాన్ని లెక్కించాలి. కింది చిట్టా పద్దులు రాయవలసి ఉంటుంది.

(i) బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును కల్పించడానికి

	లాభనష్టాల ఖాతా Dr. To బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా (డిస్కౌంట్ కోసం ఏర్పాటు కల్పించడానికి)	రూ.	రూ.

(ii) బుణగ్రస్తులు సకాలంలో చెల్లించడానికి నగదు డిస్కౌంటును ఇస్తారని మీకు తెలుసు నగదు వచ్చినప్పుడు పద్దు ఈ విధంగా రాస్తారు :

	నగదు ఖాతా Dr. డిస్కౌంటు ఖాతా Dr. To బుణగ్రస్తుల ఖాతా (నగదు వసూలైనందుకు, డిస్కౌంట్ ఇచ్చినందుకు)	రూ.	రూ.

(iii) ఒక సంవత్సరంలో ఇచ్చిన మొత్తం డిస్కౌంట్ లు, నగదు పుస్తకం నుంచి ఆవర్జాలలోని "ఇచ్చిన డిస్కౌంటు" ఖాతాకు డెబిట్, అవుతాయి. ఇప్పుడు బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఉంది కాబట్టి ఇచ్చిన డిస్కౌంట్ మొత్తాన్ని ఏర్పాటు ఖాతాకు కింది చిట్టా పద్దు ద్వారా మళ్ళిస్తారు.

	బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా Dr. To ఇచ్చిన డిస్కౌంటుఖాతా (ఇచ్చిన డిస్కౌంట్‌ను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)	రూ.	రూ.

(iv) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు సందర్భంలో వివరించినట్లుగా "బుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు" ఖాతా అధిక ఏర్పాటును సూచిస్తూ క్రెడిట్ నిల్వనైనా చూపించవచ్చు లేదా ఏర్పాటు చేసిన మొత్తం

BRAOU

జరిమి నష్టాన్ని తీర్చే చేయడానికి సరిపోతోందని సూచిస్తూ డెబిట్ నిల్వనైనా చూపించవచ్చు. కానప్పుడు సంతకానికి ముందు(గుర్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు అంచనాలేని ఏర్పాటును కల్పిస్తాము. ఈ ఏర్పాటు ఖాతాలో ఏర్పాటు మొత్తం దిబిటు వైపున నిల్వ తేల్చే ముందు "సం తేల్చిన నిల్వ" అని కనిపిస్తూ ఉంటుంది. ఇప్పుడు ఈ ఏర్పాటు ఖాతా (a) కాబమ్తాం ఖాతా నుంచి మిగ్గించ వలసిన మొత్తాన్నైనా సూచిస్తుంది. లేదా (b) ఏర్పాటు ఖాతాలో మిగులు ఏమైనా ఉంటే కాబ నష్టాం ఖాతా (క్రెడిట్ వైపుకు) మిగ్గించ వలసిన మొత్తాన్నైనా సూచిస్తుంది.

1. వైపు మినహించిన (a) పద్ధతి ఉన్నప్పుడు

	కాబమ్తాం ఖాతా Dr. To ముణ(గుస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా (డిస్కౌంట్ వల్ల వచ్చిన నష్టాన్ని వర్తమాను చేసిన తరువాత కొత్త ఏర్పాటును కల్పించడానికి)	రూ.	రూ.

2. వైపు మినహించిన (b) పద్ధతి ఉన్నప్పుడు

	ముణ(గుస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా Dr. To కాబమ్తాం ఖాతా (వస్తుత సంవత్సరం నష్టాన్ని కొత్త ఏర్పాటు మొత్తాన్ని వర్తమాను చేసిన తరువాత ఎక్కువగా ఉన్న ఏర్పాటు మొత్తాన్ని మిగ్గించడానికి)	రూ.	రూ.

అభ్యాస ప్రశ్న - 2

ముణ(గుస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును కల్పించడానికి పద్ధతి తాయండి.

21.11 ముణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు

ఒక వర్తకుడు తన ముణదాతలకు నకాంలో చెల్లింపులు చేస్తే అతనికి కొంత డిస్కౌంటు రావచ్చు. ఇది అతనికి లాభం. అందువల్ల సంవత్సరాంతంలో కనిపించే ముణదాతల మొత్తం, వచ్చే సంవత్సరం అతను చెల్లించే మొత్తంకంటె ఎక్కువ ఉండవచ్చు. దీని వల్ల అతను పొందే లాభాన్ని అంచనావేసి, "ముణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతాను కల్పిస్తూ తెక్కలలోకి తీసుకొంటారు. ఈ ఏర్పాటు ఖాతా డెబిట్ నిల్వను చూపిస్తూ ఉంటుంది. ఈ ఒక్క విషయం తప్ప మిగతా అన్ని విషయాలలోనూ "ముణ(గుస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా" సందర్భంలో నేర్చుకొన్న అకౌంటింగ్ విధానమే ఇక్కడ వర్తిస్తుంది.

కింది నిల్వ పద్ధతిని రాస్తారు :

(i) ముణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటును కల్పించినప్పుడు

	ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా Dr. To లాభ నష్టాల ఖాతా (ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటును కల్పించడానికి)			

(ii) వర్తకుడు సకాలంలో చెల్లింపు చేస్తే ఋణదాత డిస్కౌంట్ ఇస్తాడని మీకు తెలుసు. నగదు చెల్లించినప్పుడు రాసే పద్ధ

	ఋణదాతల ఖాతా Dr. To నగదు To డిస్కౌంటు (నగదు చెల్లించడానికి వచ్చిన డిస్కౌంట్‌కు)			

(iii) నగదు పుస్తకం క్రెడిట్‌వైపునుంచి మొత్తంవచ్చిన డిస్కౌంట్ "వచ్చిన డిస్కౌంట్ ఖాతా"కు, ఆవర్జాలో, నమోదు అవుతుంది. "ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు" కల్పించి ఉండుటంవల్ల "వచ్చిన డిస్కౌంట్ ఖాతా" నిల్వను కింది పద్ధతో మళ్ళిస్తారు.

	వచ్చిన డిస్కౌంట్ ఖాతా Dr. To ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా (వచ్చిన డిస్కౌంట్ ఖాతానిల్వను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)			

(iv) ఇదివరలో చెప్పిన విధంగా "ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు " ఖాతా, ఆదికంగా ఏర్పాటు చేసిన మొత్తాన్ని సూచిస్తూ డెబిట్ నిల్వనైనా కనబరుస్తుంది. లేదా ఏర్పాటు తక్కువగాఉందని వచ్చిన లాభం ఎక్కువగా ఉందనీ క్రెడిట్ నిల్వను చూపిస్తుంది. వచ్చే సంవత్సరానికి అవసరమైన ఏర్పాటును అంచనా వేసి "ఋణదాతలపై డిస్కౌంటు ఖాతా" లో(నిల్వతేల్చేముందు) క్రెడిట్‌వైపున "By తేల్చిన నిల్వ "గా చూపిస్తారు. ఇప్పుడు ఈ ఏర్పాటు ఖాతా (a)లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయవలసిన మొత్తానైనా, సూచిస్తుంది. లేదా (b) లాభనష్టాల ఖాతాకు డెబిట్ చెయ్యవలసినమొత్తాన్నైనా సూచిస్తుంది.

(1) పైన వివరించిన (a) పరిస్థితి ఉన్నప్పుడు

	ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr. To లాభనష్టాల ఖాతా (ప్రస్తుత సంవత్సరం లాభాన్ని, సంవత్సరాంతాన కావలసిన ఏర్పాటును చేసిన తరువాత, ఏర్పాటు ఖాతానుంచి మళ్ళించడానికి)			

(2) పైన వివరించిన (b) పరిస్థితి ఉన్నప్పుడు

	లాభనష్టాల ఖాతా Dr. To ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా (ఏర్పాటు ఖాతానుంచి అధికంగాఉన్న మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి)			

BRAOU

కింది ఉదాహరణలో రెండు రకాల ఏర్పాటు ఖాతాలు ఉన్నప్పటి పరిస్థితిని తెలుసుకొందాం.

ఉదాహరణ – 2

జనవరి 1, 1986న ఒక వర్తకుని పుస్తకాలు కింది నిల్వలు చూపిస్తున్నాయి.

ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు	రూ. 3,000
ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు	రూ. 2,000

1986సంలో ఇచ్చిన డిస్కౌంట్లు రూ.5,000, వచ్చిన డిస్కౌంట్లు రూ.4,000 డిసెంబరు 31,1986న అతని ఋణగ్రస్తులు, ఋణదాతలు వరుసగా రూ. 2,00,000లు, రూ.1,20,000లు. ఋణగ్రస్తులపైనా, ఋణదాతలపైనా, 2% డిస్కౌంటు కోసం ఏర్పాటును ఉంచాలని అతను నిర్ణయించాడు.

1987 సంలో అతను ఇచ్చిన డిస్కౌంట్లు రూ.1,000, వచ్చిన డిస్కౌంట్లు రూ.800/- డిసెంబరు 31,1987న ఋణగ్రస్తులు, ఋణదాతలు వరుసగా రూ.1,00,000లు, రూ.60,000లు ఋణగ్రస్తులపైనా, ఋణదాతలపైనా 2% డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఉంచాలని అతను నిర్ణయించాడు. అవసరమైన చిట్టాపద్దులు ఇచ్చి, ఋణగ్రస్తులపైనా, ఋణదాతలపైనా డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతాలను చూపుతూ, పై రెండు సంవత్సరాలకు ముగింపు లెక్కలలో లభ్య అంశాలు ఎట్లా కనిపిస్తాయో తెలపండి.

జవాబు

చిట్టా

తేదీ	వివరాలు	LF	డెబిట్	క్రెడిట్
1986			రూ.	రూ.
డిసెం.31	ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.		5,000	
	To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా			5,000
	(ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)			
డిసెం.31	వచ్చిన డిస్కౌంట్ ఖాతా Dr.		4,000	
	To ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా			4,000
	(వచ్చిన డిస్కౌంట్‌లను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)			
డిసెం.31	లాభనష్టాల ఖాతా Dr.		6,000	
	To ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా			6,000
	(పాత ఏర్పాటుపై అధికంగాఉన్న ఇచ్చిన డిస్కౌంట్లు, కొత్త ఏర్పాటులకు అవసరమైన మొత్తాన్ని కల్పించడానికి)			
డిసెం.31	ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.		4,400	
	To లాభనష్టాల ఖాతా			4,400
	(పాత ఏర్పాటుపై అధికంగాఉన్న వచ్చిన డిస్కౌంటులను, కొత్త ఏర్పాటును కల్పించడానికి)			
1987			రూ.	రూ.
డిసెం.31	ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.		1,000	
	To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా			1,000
	(ఇచ్చిన డిస్కౌంట్‌లను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)			

BRAOU

డిసెం. 31	వచ్చిన డిస్కౌంట్ ఖాతా Dr. To ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా (వచ్చిన డిస్కౌంట్‌ను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)		800	800
డిసెం. 31	ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr. Toలాభనష్టాల ఖాతా (అవసరమైన కొత్త ఏర్పాటుకంటే ఎక్కువగా ఉన్న మొత్తాన్ని ఏర్పాటు ఖాతానుంచి మళ్ళించడానికి)		1,000	1,000
డిసెం. 31	లాభనష్టాల ఖాతా Dr. To ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా (అవసరమైన కొత్త ఏర్పాటుకంటే ఎక్కువగా ఉన్న మొత్తాన్ని ఏర్పాటు ఖాతానుంచి మళ్ళించడానికి)		400	400

సూచన

డిస్కౌంట్ ఇచ్చేటప్పుడు, డిస్కౌంట్ వచ్చినప్పుడు రాసే చిట్టా పద్దులు ఇక్కడ ఇవ్వలేదు. ఎందుకంటే వాటిని నగదు పుస్తకంలో రాయడమైందని అనుకోవడమైంది. అందువల్ల కేవలం, ఈ రెండు ఖాతాల నిల్వలను వాటి సంబంధిత ఏర్పాటు ఖాతాలకు అవసరమైన, చిట్టా పద్దులు మాత్రమే ఇవ్వడంజరిగింది.

ఆవర్జ

Dr — ఇచ్చిన డిస్కౌంట్ల ఖాతా — Cr

			రూ.	1986			రూ.
1986	To వివిధాలు		5,000	డిసెం31	By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా		5,000
			5,000				5,000
				1986			
1987	To వివిధాలు		1,000	డిసెం31	By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా		1,000
			1,000				1,000

Dr — వచ్చిన డిస్కౌంట్ల ఖాతా — Cr

1980							
డిసెం.31	To ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాత		4,000	1986	By వివిధాలు		4,000
			4,000				4,000
1987				1986	By వివిధాలు		800
డిసెం.31	To ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా		800				
			800				800

BRAOU

Dr | బుణగ్రస్తులపై డిస్కౌంటుకోసం ఏర్పాటు ఖాతా | Cr

1986			రూ.	1986			రూ.
డిసెం.31	Toఇచ్చిన డిస్కౌంట్ ఖాతా		5,000	జన 1	By నిల్వ		3,000
డిసెం.31	Toతేల్చిన నిల్వ		4,000	డిసెం.31	Byలాభనష్టాల ఖాతా		6,000
			9,000				9,000
1987				1987			
డిసెం.31	Toఇచ్చిన డిస్కౌంట్ ఖాతా		1,000	జన 1	Byతెచ్చిన నిల్వ		4,000
డిసెం.31	Toలాభనష్టాల ఖాతా		1,000				
డిసెం.31	Toతేల్చిన నిల్వ		2,000				
			4,000				4,000
				1988			
				జన 1	By తెచ్చిన నిల్వ		2,000

Dr | బుణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా | Cr

1986				1986			
జన 1	Toనిల్వ		2,000	డిసెం.31	Byవచ్చినడిస్కౌంట్ఖాతా		4,000
డిసెం.31	Toలాభనష్టాల ఖాతా		4,400	డిసెం.31	Byతేల్చిన నిల్వ		2,400
			6,400				6,400
1987				1987			
జన. 1	Toతెచ్చిన నిల్వ		2,400	డిసెం.31	Byవచ్చిన డిస్కౌంట్ ఖాతా		800
				డిసెం.31	Byలాభనష్టాల ఖాతా		400
				డిసెం.31	Byతేల్చిన నిల్వ		1,200
			2,400				2,400
1988							
జన. 1	Toతేల్చిన నిల్వ		2,400				

Dr. | లాభనష్టాల ఖాతా | Cr.

1986		రూ.	రూ.	1986		రూ.	రూ.
Toబుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా:				బుణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా:			
ఇచ్చిన డిస్కౌంట్	5,000			వచ్చిన డిస్కౌంట్	4,000		
కూ. కొత్త ఏర్పాటు	4,000			కూ. కొత్త ఏర్పాటు	2,400		
	9,000				6,400		
తీ. పాత ఏర్పాటు	3,000			తీ. పాత ఏర్పాటు	2,000		
		6,000				4,400	
To బుణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా:				1987 బుణదాతలపెడిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా:			
పాత ఏర్పాటు	2,400			పాత ఏర్పాటు	4,000		
తీ. వచ్చిన డిస్కౌంట్	800			తీ. ఇచ్చిన డిస్కౌంట్	1,000		
తీ. కొత్త ఏర్పాటు	1,200			కొత్త ఏర్పాటు	2,000		
	2,000				3,000		
		400				1,000	

BRAOU

డిసెంబరు 31, 1986 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ.	రూ.
ఋణదాతలు	1,20,000		ఋణగ్రస్థులు	2,00,000	
తీ. ఋణదాతంపై			తీ. ఋణగ్రస్థులపై		
డిస్కౌంట్‌కోసం ఏర్పాటు	2,400		డిస్కౌంట్‌కోసం ఏర్పాటు	4,000	
	------	1,17,600		------	1,96,000

డిసెంబరు 31, 1987 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

	రూ.	రూ.		రూ.	రూ.
ఋణదాతలు	60,000		ఋణగ్రస్థులు	1,00,000	
తీ. ఋణదాతంపై			తీ. ఋణగ్రస్థులపై		
డిస్కౌంట్‌కోసం ఏర్పాటు	1,200		డిస్కౌంట్ కోసం ఏర్పాటు	2,000	
	------	58,800		------	98,000

ఇప్పుడు, ఋణగ్రస్థులపై సంశయాత్మక బాకీకోసం ఏర్పాటు, డిస్కౌంట్ కోసం ఏర్పాటు, రెండూ వివరించే ఒక సమగ్రమైన ఉదాహరణను తీసుకొందాం.

ఉదాహరణ 3

డిసెంబరు 31, 1988 నాటి ఒక వర్తకుని అంకణా నుంచి కింది సమాచారం తీసుకోవడమైంది.

రావిబాకీలు	.....	4,000	
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	.....		3,000
ఋణగ్రస్థులు	.....	1,02,000	
ఇచ్చిన డిస్కౌంట్	.....	1,200	
ఋణగ్రస్థులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు	.....		1,000

చేయవలసిన పద్దుబాట్లు కింది విధంగా ఉన్నాయి.

(a) ఇంకా అయిన రావిబాకీలు 2,000

(b) ఋణగ్రస్థులపై 5%తో, సంశయాత్మక బాకీలపై ఏర్పాటు చేయండి.

(c) ఋణగ్రస్థులపై 2%తో, ఋణగ్రస్థులపై డిస్కౌంటుకోసం ఏర్పాటు చేయండి

పై పద్దుబాట్లను చేసి, సంబంధిత మొత్తాలను ముందుకు తీసుకు వెళ్ళడమైంది.

తరువాత సంవత్సరాంతంలో, 31-12-1989న స్థితి ఈ విధంగా ఉంది.

రావిబాకీలు	.....	1,600	
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	.....		5,000
ఋణగ్రస్థులు	.....	40,500	
ఇచ్చిన డిస్కౌంట్	.....	400	
ఋణగ్రస్థులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు	.....		1,900

పద్దుబాట్లలో ఈ విధంగా ఇవ్వడమైంది.

(a) ఇంకా అయిన రావిబాకీలు 500

(b) ఋణగ్రస్థులపై 5%తో, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయండి.

(c) ఋణగ్రస్థులపై 2%తో, ఋణగ్రస్థులపై డిస్కౌంటుకోసం ఏర్పాటు చేయండి

BRAOU

పై రెండు సంవత్సరాలకు, చిట్టాపద్దులు రాసి, ఆవర్ణ ఖాతాలను చూసి ముగింపు లెక్కలలో ఆయా అంశాలు ఎట్లా కనిపిస్తాయో చూపండి.

బదాలు

చిట్టా

తేదీ	వివరాలు	LF	డెబిట్	క్రెడిట్
			రూ.	రూ.
1988 డిసెం.31	రానిబాకీల ఖాతా Dr. To ఋణగ్రస్తుల ఖాతా (అదనపు రానిబాకీలు రద్దుచేయడానికి)		2,000	2,000
డిసెం.31	సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Dr. To రానిబాకీల ఖాతా (రానిబాకీలను,ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి		6,000	6,000
డిసెం.31	లాభనష్టాల ఖాతా Dr. To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా (మొత్తం రానిబాకీలను రద్దుచేయడానికి, ఋణగ్రస్తులపై 5% ఏర్పాటు ఉంచడం కోసం, అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకోడానికి)		8,000	8,000
డిసెం.31	ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr. To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా (ఇచ్చిన డిస్కౌంట్‌ను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)		1,200	1,200
డిసెం.31	లాభనష్టాల ఖాతా Dr. To ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా (గత సంవత్సరం ఏర్పాటుకు అధికంగాఉన్న ఇచ్చిన డిస్కౌంట్‌కు,కొత్తగా ఈ సంవత్సరం ఏర్పాటుకు, అవసరమైన మొత్తాన్ని సమకూర్చు కోడానికి)		2,100	2,100
1989 డిసెం.31	రానిబాకీలు ఖాతా Dr To ఋణగ్రస్తుల ఖాతా (ఇంకనూ అయిన రానిబాకీలను, రద్దుచేయడానికి)		500	500
డిసెం.31	సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Dr. To రానిబాకీల ఖాతా (రానిబాకీలను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)		2,100	2,100
డిసెం.31	సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Dr. To లాభనష్టాల ఖాతా (ఏర్పాటుఖాతాలో అధికంగా ఉన్న మొత్తాన్ని మళ్ళించడానికి)		900	900

BRAOU

డిసెం.31	ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr. To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా (ఇచ్చిన డిస్కౌంట్‌ను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి)		400	400
డిసెం.31	ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr. Toలాభనష్టాల ఖాతా (ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతాలో అధికంగాఉన్న మొత్తాన్నిమళ్ళించడానికి)		740	740

Dr. **రావి బాకీల ఖాతా** Cr.

1988			రూ.	1988			రూ.
	To ఋణగ్రస్తులఖాతా		4,000	డిసెం.31	By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా		6,000
డిసెం.31	To ఋణగ్రస్తులఖాతా		2,000				
			6,000				6,000
1989	To ఋణగ్రస్తులఖాతా		1,600	1989	By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా		2,100
డిసెం.31	To ఋణగ్రస్తులఖాతా		500	డిసెం.31			
			2,100				2,100

Dr. **సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా** Cr.

1988			రూ.	1988			రూ.
డిసెం.31	To రావి బాకీలఖాతా		6,000	జన.1	By నిల్వ		3,000
డిసెం.31	To తేల్చిన నిల్వ		5,000	డిసెం.31	By లాభనష్టాల ఖాతా		8,000
			11,000				11,000
1989	To రావి బాకీల ఖాతా		2,100	1989			
డిసెం.31	To లాభనష్టాల ఖాతా		900	జన.1	By తెచ్చిన నిల్వ		5,000
డిసెం.31	To తేల్చిన నిల్వ		2,000				
			5,000				5,000
				1990			
				జన. 1	By తెచ్చిన నిల్వ		2,000

Dr. **ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా** Cr.

1988			రూ.	1988			రూ.
	To వివిధాలు		1,200	డిసెం.31	By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా		1,200
			1,200				1,200
1989	To వివిధాలు		400	1989 డిసెం.31	By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా		400
			400				400

BRAOU

Dr. రుణగ్రస్తులపై డిస్కౌంటు కోసం నిల్వలు ఖాతా Cr.

1988		రూ.	1988		రూ.
డిసెం.31	To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా	1,200	జన.1	By నిల్వ	1,000
" 31	" తేల్చిన నిల్వ	1,900	డిసెం.31	" లాభనష్టాలఖాతా	2,100
		3,100			3,100
1989			1989		
డిసెం.31	To ఇచ్చిన డిస్కౌంటుఖాతా	400	జన. 1	By తెచ్చిన నిల్వ	1,900
డిసెం.31	" లాభనష్టాల ఖాతా	740			
" 31	" తేల్చిన నిల్వ	760			
		1,900			1,900
			1990		
			జన. 1	By తెచ్చిన నిల్వ	760

Dr. రుణగ్రస్తుల ఖాతా (1988) Cr.

1988		రూ.	1988		రూ.
డిసెం.31	To నిల్వ	1,02,000	డిసెం.31	By రద్దు బాకీలు	2,000
				" తేల్చిన నిల్వ	1,00,000
		1,02,000			1,02,000
1989					
జన. 1	To తెచ్చిన నిల్వ	1,00,000			

Dr. రుణగ్రస్తుల ఖాతా (1989) Cr.

1989		రూ.	1989		రూ.
డిసెం.31	To నిల్వ	40,500	డిసెం.31	By రద్దు బాకీలు	500
			" 31	" తేల్చిన నిల్వ	40,000
		40,500			40,500
1990					
జన.1	To తెచ్చిన నిల్వ	40,000			

BRAOU

డిసెంబరు 31, 1988 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల ఖాతా

		రూ.		రూ.
To సంశయాత్మక బాకీల కోసం నిల్వలు :				
రద్దు బాకీలు	4,000			
కూ. అదనపు రద్దు బాకీలు	2,000			
	6,000			
కూ. కొత్త నిల్వలు	5,000			
	11,000			
తీ. పాత నిల్వలు	3,000			
		8,000		

To ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు :					
ఇచ్చిన డిస్కౌంట్లు	1,200				
రూ. కొత్త ఏర్పాటు	1,900				
	3,100				
తీ. పాత ఏర్పాటు	1,000				
		2,100			

డిసెంబరు 31, 1989 తో అంతమయ్యే సంవత్సరానికి లాభ నష్టాల ఖాతా

By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు :	రూ.	రూ.	రూ.
పాత ఏర్పాటు		5,000	
తీ. రాని బాకీలు అదనపు	1,600		
రాని బాకీలు	500		
	2,100		
కొత్త ఏర్పాటు	2,000	4,100	900
By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు :			
పాత ఏర్పాటు		1,900	
తీ. ఇచ్చినడిస్కౌంట్లు	400		
కొత్త ఏర్పాట్లు	760	1,160	740

BRAOU

అవగాహన ప్రశ్న – 3

ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటును కల్పించడానికి పద్ధ రాయండి.

21.12 మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు

యంత్రం చాలా పాతగా అవుతున్న కొద్దీ, మరమ్మతులకు ఎక్కువ మొత్తం కావలసి వస్తుంది. యంత్రపు జీవితకాలంలోని తొలి సంవత్సరాలలో మరమ్మతులకయ్యే ఖర్చు తక్కువ, ఆస్తి జీవితకాలంతో ఆ మొత్తం క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఆస్తి ప్రయోజనం జీవితకాలం అంతా, ఇంచుమించు ఒకేమాదిరిగా ఉన్నా, తొలి సంవత్సరాలలో మరమ్మతుల ఖర్చు సాపేక్షంగా తక్కువ ఉండి, తరవాత సంవత్సరాలలో సాపేక్షంగా ఎక్కువ ఉంటుంది. 'మరమ్మతులకు,నవీకరణాలకుఏర్పాటు' కల్పించడంలోని ముఖ్యోద్దేశం ; ఆస్తిపై దాని జీవిత కాలంలో ఖర్చు చేసే మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు, ఒకే మాదిరిగా ఖర్చు రాస్తూ, సమానం చేయడమే. ఈ సమానం

చేయడానికి అవలంబించ వలసిన పద్ధతి ఇల్లు ఉంటుంది. ఆస్తి జీవితకాలంలో మరమ్మతులకు నవీకరణాలకు అవసరమయ్యే మొత్తాన్ని అంచనా కట్టి, దాన్ని దాని ప్రయోజన జీవిత కాలంలోని సంవత్సరాలతో భాగిస్తారు. భాగించగా వచ్చిన మొత్తాన్ని ప్రతి సంవత్సరం లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తూ మరమ్మతులు, నవీకరణాల ఏర్పాటు ఖాతాను కల్పిస్తారు. మరమ్మతులకు వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాయక, ఈ ఏర్పాటు ఖాతాకు డెబిట్ చేస్తారు. అంటే తొలి సంవత్సరాలలో ఎక్కువగా ఏర్పాటుచేసిన మొత్తాలు తరువాత సంవత్సరాలలో ఎక్కువగా అయ్యే ఖర్చుకు సరిపోతుందన్నమాట. ఎక్కువగా ఉన్న మొత్తం ఏర్పాటు ఖాతాలో క్రెడిట్ నిల్వను చూపిస్తుంది. ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు కనిపిస్తుంది. ఆస్తి జీవిత కాలాంతానికి ఏర్పాటు ఖాతా డెబిట్ నిల్వను కాని, క్రెడిట్ నిల్వను గాని చూపించవచ్చు. ఏ సంవత్సరంలోనైనా డెబిట్ నిల్వ ఉంటే, దానర్థం – మరమ్మతులకు ఏర్పాటు ఖాతాలోని మొత్తం సరిపోలేదన్న మాట. ఆ సరిపోని మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. క్రెడిట్ నిల్వ ఉంటే అర్థం, ఖాతాలో నిల్వ మిగిలిందన్న మాట. దీన్ని కూడా లాభ నష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. అయితే, ఏర్పాటు ఖాతాను అవిచ్ఛిన్న ప్రాతిపదికపై ఉంచుతున్నట్లయితే నిల్వను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించరు.

పై వ్యవహారాలకు కింది చిట్టా పద్దులు అవసరమవుతాయి.

1. అంచనా కట్టిన మొత్తాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడానికి

	లాభనష్టాల ఖాతా Dr.			
	To మరమ్మతులకు నవీకరణాలకు ఏర్పాటు ఖాతా			
	(మరమ్మతులకు మొదానికి ఏర్పాటు చేసి నందుకు)			

2. మరమ్మతులకు ఖర్చు చేసినప్పుడు

	మరమ్మతుల ఖాతా Dr.			
	To నగదు ఖాతా			
	(మరమ్మతులకు చెల్లించడానికి)			

3. సంవత్సరాంతంలో మరమ్మతుల ఖాతాను మళ్ళించడానికి

	మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటుఖాతా Dr.			
	To మరమ్మతుల ఖాతా			
	(మరమ్మతులఖాతాను మళ్ళించడానికి)			

BRAOU

సూచన : 1. ఏర్పాటు ఖాతాలోని నిల్వ ఆస్తి అప్పుల పట్టీలో, అప్పుల వైపు కనిపిస్తుంది.
2. అవలంబిస్తున్న పద్ధతి ననుసరించి, ఏర్పాటుఖాతాలోని అంతిమ నిల్వను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించ వచ్చు లేదా ఆదే ఖాతాలో ఉండనియ్యవచ్చు.

కింది ఉదాహరణ మరమ్మతులకు, నవీకరణాలకు అవలంబించే విధానాన్ని వివరంగా తెలియజేస్తుంది.

ఉదాహరణ – 4

ఒక వర్తకుడు ప్రతి సంవత్సరం లాభ నష్టాల ఖాతాకు ఆదే మొత్తాన్ని, రూ.1,500లను ఖర్చు రాస్తూ మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతాను నిర్వహిస్తాడు. వాస్తవంగా చేసిన ఖర్చులు మొదటి సంవత్సరం – రూ. 500 లు రెండో సంవత్సరం – రూ. 900 లు, మూడోవ సంవత్సరం – రూ. 2,000 లు, నాలుగో సంవత్సరం – రూ. 2,600లు. చిట్టా పద్దులు రాసి మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతాను చూపండి.

చిట్టా

తేదీ	వివరాలు	LF	డెబిట్	క్రెడిట్
మొదటి సం॥			రూ.	రూ.
	లాభనష్టాల ఖాతా Dr. To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా (ఏర్పాటును కల్పించడానికి)		1,500	1,500
	మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr. To మరమ్మతుల ఖాతా (నాస్తవంగా అయిన మరమ్మతులను మళ్ళించడానికి)		500	500
రెండో సం॥				
	లాభనష్టాల ఖాతా Dr. To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా (ఏర్పాటును కల్పించడానికి)		1,500	1,500
	మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr. To మరమ్మతుల ఖాతా (మరమ్మతులను మళ్ళించడానికి)		900	900
మూడో సం॥				
	లాభనష్టాల ఖాతా Dr. To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా (మరమ్మతుల కోసం ఏర్పాటు చేయడానికి)		1,500	1,500
	మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr. To మరమ్మతుల ఖాతా (మరమ్మతులమ మళ్ళించడానికి)		2,000	2,000
నాలుగో సం॥				
	లాభనష్టాల ఖాతా Dr. To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా (మరమ్మతుల కోసం ఏర్పాటును కల్పించడానికి)		1,500	1,500
	మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr. To మరమ్మతుల ఖాతా (మరమ్మతులమ మళ్ళించడానికి)		2,600	2,600

BRAOU

సూచన : మరమ్మతులకు ఖర్చు చేసినప్పుడు మర్మతులకు ఖర్చు రాసి, నగదు ఖాతాకు క్రెడిట్ చేస్తారు. మరమ్మతులు సంవత్సరమంతటా జరుగుతాయి కాబట్టి, మరమ్మతులను చెల్లించడానికి చిట్టా పద్దు ప్రత్యేకంగా ఇవ్వలేదు. సంవత్సరాంతంలో ఏర్పాటు ఖాతాకు మొత్తాన్ని మళ్ళించడానికి, మరమ్మతులఖాతామ ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి మాత్రమే – చిట్టా పద్దులు ఇవ్వడమైంది.

Dr. **మరమ్మతులకోసం ఏర్పాటు ఖాతా** Cr.

		రూ.				రూ.
1వ సం॥	To మరమ్మతుల ఖాతా	500	1వ సం॥	By లాభనష్టాల ఖాతా		1,500
	" తేల్చిన నిల్వ	1,000				
		1,500				1,500
2వ సం॥	To మరమ్మతుల ఖాతా	900	2వ సం॥	By తెచ్చిన నిల్వ		1,000
	" తేల్చిన నిల్వ	1,600		" లాభనష్టాల ఖాతా		1,500
		2,500				2,500
3వ సం॥	To మరమ్మతుల ఖాతా	2,000	3వ సం॥	By తెచ్చిన నిల్వ		1,600
	" తేల్చిన నిల్వ	1,100		" లాభనష్టాల ఖాతా		1,500
		3,100				3,100
4వ సం॥	To మరమ్మతుల ఖాతా	2,600	4వ సం॥	By తెచ్చిన నిల్వ		1,100
				" లాభనష్టాల ఖాతా		1,500
		2,600				2,600

సూచన : మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతాలోని నిల్వ, మొదటి మూడు సంవత్సరాలలో, ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు కనిపిస్తుంది. నాలుగో సంవత్సరంలో ఖాతాలో నిల్వలేదు కాబట్టి ఆస్తి అప్పుల పట్టీలో కనిపించదు.

21.13 సారాంశం

రిజర్వులు అంటే ఒక బాధ్యతనుగాని ఆగంతుకాన్ని గాని భర్తీ చేసుకొనేందుకు తీసి ఉంచిన, పంపిణీ చేయని లాభాలు, రిజర్వుకు సూచనగా, వ్యాపారం బయట నిర్దిష్టమైన పెట్టుబడులున్నట్లయితే, "రిజర్వు" కు "ఫండ్" అనే పదాన్ని చేరుస్తారు. రిజర్వులు, రిజర్వు ఫండ్ లు లాభాల నుంచి తీసి ఉంచిన మొత్తాలు. ఏర్పాటు అంటే లాభానికి ఎదురుగా రాయవలసిన ఖర్చు. రిజర్వులను బహిరంగ రిజర్వులు, దాగియున్న రిజర్వులుగా వర్గీకరించవచ్చు. బహిరంగ రిజర్వులను ప్రత్యేక రిజర్వులుగాను, సాధారణ రిజర్వులుగాను తిరిగి విభజించవచ్చు. ఫండ్ లను రిజర్వు ఫండ్ అని, ప్రత్యేక ఫండ్ అని, సింకింగ్ ఫండ్ అని వర్గీకరించవచ్చు.

రిజర్వులను శాసనాత్మక రిజర్వులని, మూలధన రిజర్వులని, రాబడి రిజర్వులని ఇంకా సాధారణ రిజర్వులు, ప్రత్యేక రిజర్వులని వర్గీకరించ వచ్చు.

రహస్య రిజర్వులను కల్పించి, నిర్వహించడానికి బాంకింగు కంపెనీలను మాత్రమే అనుమతించడం జరిగింది.

సంభవించే నష్టాలను భర్తీ చేసుకొనేందుకు 'ఏర్పాటు'లను కల్పిస్తారు. ఉదా : సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు, అదే విధంగా ఋణగ్రస్తులకు నకారంలో చెల్లింపు చేస్తే డిస్కౌంట్ ఇవ్వ వచ్చు కాబట్టి, 'ఋణగ్రస్తుల డిస్కౌంటు కోసం ఏర్పాటు'ను కూడా కల్పిస్తారు. అదే కారణానికి 'ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు' ను కూడా కల్పిస్తారు.

BRAOU

21.14 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.
   To రాని బాకీల ఖాతా

---

2. లాభ నష్టాల ఖాతా Dr.
   To ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా

---

3. ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా Dr.
   To లాభ నష్టాల ఖాతా

21.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

(1) కింది వాటి గురించి క్లుప్తంగా రాయండి.
   a) రిజర్వు b) ఏర్పాటు

(2) కింది వాటిని వివరించండి.
   a) శాసనాత్మక రిజర్వు
   b) రహస్య రిజర్వు

(3) కింది వాటి గురించి వీకేమి తెలుసు ?
   a) ఋణగ్రస్తుల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటు
   b) ఋణదాతల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటు

(4) ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల భేదాన్ని తెలపండి ?

(5) సాధారణ రిజర్వుకు, ప్రత్యేక్య రిజర్వుకు భేదాలను తెలపండి.

(6) రహస్య రిజర్వుకు, ప్రత్యేక రిజర్వుకు మధ్య ఉన్న తేడా తెలపండి.

(B) వ్యాపరూప ప్రశ్నలు

(7) మూలధన రిజర్వులకు, రాబడి రిజర్వులకు మధ్య ఉన్న తేడాలను తెలపండి.

(8) రహస్య రిజర్వు అంటే ఏమిటి ? దీనివెల్లా కల్పిస్తారు ? వాటి ప్రయోజనాలు, పరిమితులు లేమిటి?

(9) ఋణగ్రస్తుల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటుకు, ఋణదాతల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటుకు మధ్యఉన్న తేడాను తెలపండి.

(10) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కల్పించడానికి సంబంధించిన అకౌంటింగ్ విధానాన్ని వివరించండి.

అభ్యాసాలు

1. డిసెంబరు 31, 1987న ఒక వర్తకుని పుస్తకాలలో ఋణగ్రస్తులు రూ. 10,00,000 గా కనిపిస్తున్నాయి. ఆ తేదీన అతడు ఋణగ్రస్తులపై 5% తో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కల్పించ నిశ్చయించాడు.

1988 సంలో అతని రాని బాకీలు రూ 1,00,000. అతని ఋణగ్రస్తులు డిసెంబరు 31, 1988న రూ. 25,00,000 ఉన్నారు. ఋణగ్రస్తులపై 5%తో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కొనసాగించాలని అతను ఆశిస్తున్నాడు.

BRAOU

1989 వ సంలో అతని రానిబాకీలు రూ. 25,000. డిసెంబరు 31, 1989న అతని ఋణగ్రస్తులు రూ. 18,00,000 లు ఉన్నారు. 5%తో ఏర్పాటును కొనసాగించ కోరుతున్నాడు.

చిట్టా పద్దులు రాసి అవసరమైన అవర్జ్ ఖాతాలను చూపి, పై మూడు సంవత్సరాలకు ఆయా సంబంధిత ఖాతాలు ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తాయో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు 1987లో డెబిట్ చేసిన మొత్తం రూ. 50,000లు, 1988 లో రూ. 1,75,000. లాభనష్టాల ఖాతాకు 1989లో క్రెడిట్ చేసిన మొత్తం రూ. 10,000.)

2. మెస్సర్స్ బి.ఆర్. లిమిటెడ్ వారి పుస్తకాలలో 1987 వరకు రానికి రాని బాకీలు రూ. 30,000. సంవత్సర ప్రారంభంలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా రూ. 40,000ల నిల్వతో ఉంది. సంవత్సరాంతంలో ఋణగ్రస్తులు రూ. 2,90,000 లు ఉన్నారు. 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచే నియమాన్ని సంస్థ పాటిస్తోంది.

1988వ సంలో రాని బాకీలు రూ. 40,000 లు అయ్యాయి. ఆ సంల డిసెంబరు 31వ ఋణగ్రస్తులు రూ.5,00,000ఉన్నారు.

1989 లో రానిబాకీలు రూ. 10,000 లు. సంవత్సరాంతంలో ఋణగ్రస్తులు రూ. 1,00,000. ఉన్నారు. ఏర్పాటు ఖాతాను కల్పించే నియమాన్ని కొనసాగించారు.

పై మూడు సంవత్సరాలకు సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను చూపి లాభనష్టాల ఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోను అది ఎట్లా కనిపిస్తుందో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేసిన మొత్తం : 1987 – రూ. 4,800; 1988 రూ. 50,500 ; లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేసిన మొత్తం : 1989 రూ. 10,000)

3. కింద ఇచ్చిన భాగం గ్రాండ్ లెడ్జర్ ప్లస్టిక్స్ వారి అంకణా నుంచి తీసుకోవడమైంది.

	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
ఋణగ్రస్తులు	3,20,000	
రాని బాకీలు	3,000	
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు		9,000

అంకణా తెలుపని పద్దులన్ని ఈ విధంగా ఇవ్వడమైంది.

1. ఇంకనూ రాని బాకీలు రూ. 3,000 రద్దు చేయండి.
2. ఋణగ్రస్తులపై 5%తో సంశయాత్మక బాకీలపై ఏర్పాటు చేయండి.
3. ఋణగ్రస్తులపై డిస్కౌంటుకోసం ఏర్పాటును 2%తో కల్పించండి.

అవసరమైన అవర్జ్ ఖాతాలు రాసి వాటి స్థితిని లాభ నష్టాల ఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోనూ చూపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతకు డెబిట్ చేసినమొత్తం – సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు రూ.17,850 ; ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు రూ. 6,023.)

4. వివి బ్రదర్స్ వారి పుస్తకాలలో కింది వివరాలు కనిపిస్తున్నాయి

1989 జనవరి 1	ఋణగ్రస్తులపై డిస్కౌంటుకోసం ఏర్పాటు	రూ. 1,200
డిసెంబరు 31	ఈ సంవత్సరంలో ఇచ్చిన డిస్కౌంటు	3,000
" 31	ఋణగ్రస్తులు	80,000

BRAOU

ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును 2% తో ఉంచాలని కోరుతున్నారు.
ఏర్పాటు ఖాతాను చూపి, అది ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తుందో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేసింది రూ. 3,400)

5. ఒక వర్తకుని పుస్తకాలలో జనవరి 1, 1988న ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా రూ. 1,000 లతో కనిపిస్తుంది. 1988 లో రూ. 900 ల వరకు ఆతనికి డిస్కౌంట్లు వచ్చాయి. డిసెంబరు 31, 1988న ఆతని ఋణదాతలు రూ. 2,00,000 ఉన్నారు. ఋణదాతలపై 2%తో డిస్కౌంటు కోసం ఏర్పాటు ఉంచాలని ఆతను కోరుతున్నాడు.

అవసరమైన చిట్టా పద్దులు రాసి, ఆవశ్యాలో ఏర్పాటు ఖాతా ఎట్లా కనిపిస్తుందో ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తుందో చూపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయడమైంది. రూ. 3,900)

6. ఒక వర్తకుని పుస్తకాలనుంచి కింది నిల్వలు తీసుకోవడమైంది.

			రూ.
1989	జనవరి	1 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	10,000
	"	1 ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు	3,000
	"	1 ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు	2,000
1989	డిసెంబరు	31 ఆ సంవత్సరంలో రాని బాకీలు	16,000
	"	31 ఆ సంవత్సరంలో ఇచ్చిన డిస్కౌంటు	5,000
	"	31 ఆ సంవత్సరంలో వచ్చిన డిస్కౌంటు	2,800
	"	31 ఋణగ్రస్తులు	5,06,000
	"	31 ఋణదాతలు	2,00,000

కింది అంశాలను పాటించాలి.

(i) ఇంకా రాని బాకీలు రూ. 6,000 రద్దు చేయాలి.

(ii) ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును 2%తో ఉంచాలి.

(iii) ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటును 1% తో ఉంచాలి.

(iv) ఋణగ్రస్తులపై 5%తో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచాలి.

చిట్టా పద్దులు రాసి, ఆవర్జా ఖాతాలు చూపి పై అంశాలు ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తాయో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతా డెబిట్ చేసింది :
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు రూ. 37,000
ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు రూ. 11,500
లాభనష్టాల ఖాతాకు ఋణదాతలపై డిస్కౌంటు కోసం క్రెడిట్ చేసింది. రూ. 2,800)

7. అల్లూస్ ఇండస్ట్రీస్ వారు ఋణగ్రస్తులపై రాని బాకీల కోసం ఏర్పాటును 5%తోనూ, డిస్కౌంట్ కోసం ఏర్పాటును 2%తోనూ నిర్వహిస్తారు. ఋణదాతలపై డిస్కౌంటుకోసం ఏర్పాటును కూడా 2%తో నిర్వహిస్తారు. కింది వివరాలనుంచి అన్ని ఏర్పాటు ఖాతాలను మూడు సంవత్సరాలకు చూపండి. జనవరి 1, 1988 నాటి నిల్వలు ఇట్లా ఉన్నాయి :

BRAOU

	రూ.
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు	9,000
ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు	8,000
ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు	6,000

మిగతా వివరాలు ఇట్లా ఉన్నాయి.

సంవత్సరం	ఋణగ్రస్తులు	ఋణదాతలు	రద్దుచేసిన రాని బాకీలు	ఇచ్చిన డిస్కౌంట్లు	వచ్చిన డిస్కౌంట్లు
	రూ.	రూ.	రూ.	రూ.	రూ.
1988	2,00,000	2,00,000	5,000	6,000	5,000
1989	1,40,000	1,78,000	2,000	3,500	2,000
1990	1,70,000	1,52,000	6,000	7,000	4,600

ముగింపు లెక్కింతలో పై అంశాలెట్లా కనిపిస్తాయో కూడా చూపండి.

జవాబు

	1988 లాభనష్టాలఖాతా		1989 లాభనష్టాల ఖాతా		1990 లాభనష్టాల ఖాతా	
	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
1. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు	6,000	--	18,000	--	7,500	--
2. ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు	1,800	--	2,360	--	7,570	--
3. ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు	--	3,000	--	1,560	--	4,080

8. మెసర్స్ నిర్మాణ్ ఎలెక్ట్రర్స్ లి॥ వారి పుస్తకాలలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు జనవరి 1, 1987న రూ. 4,000 ఉన్నది. ఆ కంపెనీ సంశయాత్మక బాకీల కోసం ఋణగ్రస్తులపై 5%తో ఏర్పాటును, ఋణగ్రస్తులపైనా, ఋణదాతలపైనా డిస్కౌంటుల కోసం ఏర్పాటులను వరుసగా ఋణగ్రస్తుల, ఋణదాతలపై 2% ఉంచాలని నిశ్చయించింది. కింది అదనపు సమాచారం కూడా లభించింది.

	1987	1988	1989
	రూ.	రూ.	రూ.
రద్దు చేసిన రాని బాకీలు	500	2,000	4,000
అంతంలోని ఋణగ్రస్తులు	60,000	80,000	1,00,000
అంతంలోని ఋణదాతలు	50,000	75,000	80,000
ఇచ్చిన డిస్కౌంట్	600	1,000	1,800
వచ్చిన డిస్కౌంట్	5,000	1,100	1,600

సంశయాత్మక బాకీలకు, ఋణగ్రస్తులపై డిస్కౌంటుకు, ఋణదాతలపై డిస్కౌంటుకు ఏర్పాటు ఖాతాలను చూపి, లాభనష్టాల ఖాతాలలోనూ, ఆస్తి అప్పుల పట్టీలలోనూ ఆ అంశాలెట్లా కనుపిస్తాయో చూపండి.

BRAOU

	1987 లాభనష్టాలఖాతా		1988 లాభనష్టాల ఖాతా		1989 లాభనష్టాల ఖాతా	
	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
1. సంశయాత్మక బాకీ కోసం ఏర్పాటుకు	--	500	3,000	--	5,000	--
2. ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు	1,740	--	1,380	--	2,180	--
3. ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు	--	6,000	--	1,600	--	1,700

9. ఒక కంపెనీ లాభ నష్టాల ఖాతాకు ప్రతీ సంవత్సరం రూ. 15,000 ఖర్చు రాస్తూ మరమ్మతులకు నవీకరణాలకు, ఏర్పాటు ఖాతాను కల్పిస్తున్నది. వాస్తవంగా దానికి అయిన ఖర్చులు ఇట్లా ఉన్నాయి. మొదటి సంవత్సరం రూ.14,000; 2వ సంవత్సరం రూ.8,000, 3వ సంవత్సరం -రూ.14,000, 4వ సంవత్సరం -రూ.20,000, 5వ సంవత్సరం రూ.30,000 /-
చిట్టా పద్దులు రాసి మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు ఖాతాను చూపుము.

(జవాబు : రూ.1000 మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు ఖాతానుంచి , 5వ సంవత్సరాంతంలో లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయడమైంది).

10. ఒక వర్తకుడు మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు ఖాతాను నిర్వహిస్తాడు. ప్రతీ సంవత్సరం స్థిరంగా రూ. 2,000 లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తాడు.

మరమ్మతులపై వాస్తవంగా అయిన ఖర్చులు :

	రూ.
1వ సంవత్సరం	800
2వ "	1,200
3వ "	1,900
4వ "	2,600
5వ "	3,400

చిట్టా పద్దులు ఇచ్చి, ఏర్పాటు ఖాతా చూపండి.

(జవాబు : 5వ సం॥ అనంతరం మరమ్మతుల, నవీకరణాల ఏర్పాటు ఖాతా నుంచి లాభ నష్టాల ఖాతాకు రూ. 100 క్రెడిట్ చేయడమైంది).

21.16 పదకోశం

1. మూలధన రిజర్వులు : మూలధన లాభాలనుంచి కల్పించిన రిజర్వులు. సాధారణంగా డివిడెండ్ల చెల్లింపుకు లభ్యం కావు.

2. ఏర్పాటు : లాభనష్టాల ఖాతాకు ఖర్చురాసే మొత్తం.

3.	రిజర్వులు	:	ఒక అప్పుమగాని, ఆగంతుక బాధ్యతను గాని చెల్లించడం కోసం భర్తీ చేసుకొనే నిమిత్తమై తీసి ఉంచిన పంపిణీ చేయని లాభాలు.
4.	రిజర్వు ఫండు	:	లాభాలనుంచి తీసి ఉంచిన మొత్తాలు, వ్యాపారం బయట పెట్టుబడి పెట్టినట్లుగా బహిరంగ పరుస్తారు.
5.	రాబడి రిజర్వులు	:	రాబడి లాభాలనుంచి కల్పించిన రిజర్వులు.
6.	రహస్య రిజర్వు	:	ఈ రిజర్వు ఉనికి పుస్తకాలలో వెల్లడికాదు. బాంకింగ్ కంపెనీలు మాత్రమే ఈ రిజర్వులను కల్పించవచ్చు.
7.	ప్రత్యేక రిజర్వులు	:	ప్రత్యేక ఉపయోగాల కోసం కల్పించిన రిజర్వులు.
8.	శాసనాత్మక రిజర్వు	:	శాసనాలలోని సంబంధిత నియమాలనుసరించి కల్పించ వలసిన బాధ్యత ఉన్న రిజర్వు.
9.	సాధారణ రిజర్వు	:	ఇవి ప్రత్యేకించి ఏ ఉద్దేశంతోనూ కల్పించి నవి కావు. సంస్థ ఆర్థిక స్థితిని పటిష్టం చేసుకొనేందుకు ఉపయోగిస్తారు.

రచన, అనువాదం : ఆచార్య వి.విశ్వనాధం.

BRAOU

భాగం – 22 : సింకింగ్ ఫండ్‌లు

విషయక్రమం

22.0 ఉద్దేశాలు
22.1 పరిచయం
22.2 సింకింగ్ ఫండ్‌లోని రకాలు
22.3 అకౌంటింగ్ విధానం
22.4 సారాంశం
22.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు
22.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
22.7 పదకోశం

22.0 ఉద్దేశాలు

ఈ భాగంలో సింకింగ్ ఫండ్‌ల అర్థాన్ని, వాటి అవసరాన్ని, వాటిని నిర్వహించే పద్ధతిని వివరించడమైంది.
ఈ భాగం చదివిన తరువాత మీరు:
- సింకింగ్ ఫండ్‌లలోని రకాలను వివరిస్తారు;
- సింకింగ్ ఫండ్ అకౌంటింగ్ విధానాన్ని తెలుసుకొంటారు;
- అభ్యాసాలను చేయగలుగుతారు.

22. 1 పరిచయం

ఇంతకు ముందు పాఠ్య భాగంలో చెప్పినట్లుగా, వెనుక చేర్చిన పదం "ఫండ్" వ్యాపారం బయట కొన్ని సెక్యూరిటీలలో మదుపు పెట్టడాన్ని సూచింప చేస్తుంది. ఒక అప్పును విమోచనం చేయడానికో, తరుగుతున్న ఆస్తి పునఃస్థాపనకో, ఏదో ఒక నిర్దిష్టమైన ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని సింకింగ్ ఫండ్‌ను ప్రారంభిస్తారు. అందువల్ల సింకింగ్ ఫండ్ సాధారణ ఫండ్ కాదు. నిర్ణీతమైన కాలం తరవాత, నిర్దిష్టమైన మొత్తం కావాలి కాబట్టి, సాధారణంగా ప్రతీ సంవత్సరం ఒక స్థిరమైన మొత్తాన్ని తీసి ఉంచి, వెంటనే వ్యాపారం బయట సులభంగా వసూలు కాగలిగే శ్రేష్ఠమైన సెక్యూరిటీలలో మదుపు పెడతారు. ఆ మొత్తాన్ని వ్యాపారంలో పెట్టుబడి పెట్టక పోవడం వల్ల, వ్యాపార కార్యాలు దెబ్బతినకుండా కావలసిన పొమ్మును సిద్ధం చేసుకోడానికి వీలవుతుంది. ప్రతీ సంవత్సరం పక్కకు తీసి పెట్టిన మొత్తంపై వడ్డీ, వాస్తవంగా చక్రవడ్డీ, వస్తుంది కాబట్టి, ప్రతీ సంవత్సరం అవసరమైన పెట్టుబడిని కింది విషయాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయిస్తారు.

(i) నిర్ణీత కాలానంతరం, కావలసినమొత్తం.

(ii) ఆ మొత్తం ఎంత కాలం తరవాత అవసరమవుతుంది.

(iii) ప్రతీ సంవత్సరం మొత్తాల (పెట్టుబడుల) పైన ఎంత వడ్డీ వస్తుంది.

వీటిని సింకింగ్ ఫండ్ పట్టికలను చూసి నిర్ణయిస్తారు.

© BRAOU

22.2 సింకింగ్ ఫండ్‌లలోని రకాలు

సింకింగ్ ఫండ్ సంచిత మయ్యేది కావచ్చు, సంచితం కానిది కావచ్చు. సంచితం కాని సింకింగ్ ఫండ్‌లో వడ్డీని లెక్కలోకి తీసుకోము, నిర్ణితకాలానంతరం కావలసిన మొత్తాన్ని ఎన్ని సంవత్సరాలలో ఏర్పాటు చేయాలో ఆ సంఖ్యతో భాగించి సాంవత్సరిక మొత్తాన్ని నిర్ణయిస్తారు. ఈ మొత్తాన్ని వ్యాపారం బయట పెట్టుబడి పెట్టినట్లయితే, కొంత వడ్డీని ఆర్జించడం జరుగుతుంది. అయితే, ఈ వడ్డీని ఫండ్‌కు కలపరు. ఇందువల్లనే సింకింగ్ ఫండ్ పద్ధతిని సంచితం కాని పద్ధతి అంటారు. ఈ వడ్డీని లాభనష్టాల ఖాతాకైనా క్రెడిట్ చేస్తారు, లేదా కొన్ని సమయాలలో తరవాత సంవత్సరం మొత్తాలను తగ్గించడానికైనా వినియోగిస్తారు. ఈ పద్ధతిని సాధారణంగా అవలంబించరు. సంచిత పద్ధతిలోనే సింకింగ్ ఫండ్‌లను నిర్వహిస్తారు.

సంచిత పద్ధతిలో సింకింగ్ ఫండ్‌ను నిర్వహించడంలో ముఖ్య లక్షణాలేమంటే, సాంవత్సరిక మొత్తాన్ని నిర్ణయించడంలో వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటారు. సాధారణంగా సింకింగ్ ఫండ్ విధులతో ఏ సెక్యూరిటీలు కొనాలో ముందే నిర్ణయిస్తారు. కాబట్టి దానిపై లభించే వడ్డీ రేటెంతో కూడా ముందే తెలుస్తుంది. ఇంతకు ముందే చెప్పినట్లుగా సింకింగ్ ఫండు పట్టీలను చూసి సాంవత్సరిక మొత్తాలను నిర్ణయిస్తారు. వడ్డీ మనూలు అయినప్పుడు, ఆ మొత్తాన్ని సింకింగ్ ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేసి, అదే రేటు వడ్డీని సంపాదించే సెక్యూరిటీలలో తిరిగి పెట్టుబడి పెడతారు. ఈ పద్ధతి కొంచెం క్లిష్టమయినదైనా దీన్నే సాధారణంగా అవలంబిస్తారు. వడ్డీ ఫండ్‌లో సంచితమవుతూ ఉంటుంది కాబట్టి దీన్ని సంచిత సింకింగ్ ఫండ్ అనవచ్చు. అన్యథా చెప్పక పోతే అన్ని సింకింగ్ ఫండ్‌లు సంచిత సింకింగ్ ఫండ్‌లు అని భావించ వచ్చు. ప్రతీ సాంవత్సరిక మొత్తాలను వనూలైన వడ్డీతో పాటు అవిచ్ఛిన్నంగా తిరిగి పెట్టుబడి పెడతారు. కాబట్టి నిర్ణిష్ట కాలానంతరం అవసరమైన సొమ్ము సిద్ధంగా ఉంటుంది.

సింకింగ్ ఫండ్‌ను కల్పించడంలో ఉద్దేశం

సింకింగ్ ఫండ్ కల్పించడం ఉద్దేశం తరిగే ఆస్తి పునఃస్థాపనకు కావచ్చు లేదా ఒక బాధ్యత విమోచనకు కావచ్చు. రెండు సందర్భాలలోనూ నిర్ణీతకాలానంతరం కొంతస్థిరమైన మొత్తం అవసరమవుతుంది. తరిగే ఆస్తి పునఃస్థాపనకు, సింకింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేసిఉన్నట్లయితే (దీన్ని తరుగుదల ఫండ్ అనికూడా అంటారు) కావలసిన మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయడంద్వారా కల్పిస్తారు. ఇట్లా ఎందుకు చేస్తారంటే ఆస్తి వాడుతూ ఉండటంవల్ల తరుగుతూ ఉంటుంది కాబట్టి ఆ తరుగుదల మొత్తం లాభనష్టాల ఖాతాలో కనిపించాలి. సింకింగ్ ఫండ్ ఏర్పాటు చేయడానికి మరొక కారణం అప్పును చెల్లించడానికి అప్పును చెల్లించడం ఖర్చుకాదు కాబట్టి, దీనికి కావలసిన మొత్తాలు లాభాలనుంచి లభిస్తాయని తలచి, దీనికోసం లాభనష్టాల వినియోగపు ఖాతాను డెబిట్ చేయవలసి ఉంటుంది.

రెండురకాల సింకింగ్ ఫండ్‌లకు మరొక ముఖ్యమైన తేడా కూడా ఉంది. ఆస్తి పునఃస్థాపన కోసం ఏర్పాటు చేసిన సింకింగ్ ఫండ్ విషయంలో, సింకింగ్ ఫండ్‌ను, చివరలో, ఆస్తిఖాతాకు మళ్ళించి మూసివేస్తారు. ఎందుకంటే ఫండ్ ఖాతా తరుగుదల మొత్తాలను సూచిస్తూ ఉంటుంది కాబట్టి కాని అప్పును చెల్లించడానికి నిర్దేశించిన సింకింగ్ ఫండ్ విషయంలో, ఫండ్ ఖాతాకు మూలధన విమోచన రిజర్వు ఫండు ఖాతాకు మళ్ళిస్తూ మూసివేస్తారు. కారణం ఈ ఫండ్‌లో మొత్తాలు పంపిణీ కాకుండా అట్టే పెట్టిన లాభాలు కాబట్టి.

అవగాహన ప్రశ్న – 1

సింకింగ్ ఫండ్‌ను ఎందుకు కల్పిస్తారు ?

B RAOU

22.3 అకౌంటింగ్ విధానం

సింకింగ్ ఫండ్ వ్యవహారాలకు చిట్టా పద్దును తెలుసుకొనేముందు, సింకింగ్ ఫండ్ పట్టీ ఒక భాగాన్ని చూద్దాం.

సంవత్సరాలు	3%	4%	5%
3	0.323530	0.320349	0.317208
4	0.239027	0.235490	0.232012
5	0.188350	0.184627	0.180975

4 సంవత్సరాల తరవాత ఒక రూపాయి కావలసిఉంటే, అట్లాంటి పెట్టుబడులు సంవికి 4 శాతం వడ్డీ ఆర్జించేటట్లయితే, ప్రతీ సంవత్సరం పెట్టుబడి పెట్టవలసిన మొత్తం సింకింగ్ ఫండు పట్టీలను చూసి తెలుసుకొవచ్చు. అంటే రూ. 0.235490 అన్నమాట. అంటే ప్రతీ సంవత్సరం రూ. 0.235490, సంవికి 4 శాతం వడ్డీకి, నాలుగు సంవత్సరాలు పెట్టుబడి పెడితే నాలుగు సంవత్సరాల తరవాత ఆ మొత్తం రూ. 1/-కి సంచితమవుతుంది. ఇందులో ప్రతి సంవత్సరం వసూలయ్యే వడ్డీనికూడా అదే 4 శాతం రేటు వడ్డీకి వెంటనే తిరిగి పెట్టుబడి పెడుతూ ఉండాలి. ఉదాహరణకు నాలుగు సంవత్సరాల తరవాత ఒక లక్షరూపాయలు అవసరమవుతాయనుకొందాం. సాంవత్సరిక మొత్తాన్ని రూ. 0.235490 ను రూ.1,00,000 తో గుణించి తెలుసుకొంటారు. అంటే రూ. 23,549 అన్నమాట. ఆర్జించే వడ్డీరేటు ఎక్కువగా ఉన్నా, లేదా వీకాలం తరవాత మొత్తంకావాలో అవి దీర్ఘంగా ఉన్నా, ప్రతీ సంవత్సరం పెట్టుబడి పెట్టవలసిన మొత్తం తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు పెట్టుబడులు 5శాతం వడ్డీని ఆర్జించేటట్లయితే, 5 సంవత్సరాల అనంతరం మొత్తం (ఒక రూపాయి) కావలసివస్తే, సాంవత్సరిక మొత్తం రూ. 0.180975, రూ.1,00,000 5 సంవత్సరాల తరువాత కావలసి ఉంటే రూ. 0.180975×1,00,000= రూ. 18,097=50లు ప్రతీ సంవత్సరం, 5 శాతం వడ్డీకి, 5 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

మొదటి సంవత్సరం చివరలో కింది చిట్టాపద్దులు అవసరమవుతాయి:

(a) ప్రతీ సంవత్సరం, మొత్తాన్ని తీసిఉంచడానికి

	లాభనష్టాల వినియోగపు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి)			

(b) తీసిఉంచిన మొత్తాన్ని పెట్టుబడి పెట్టినప్పుడు

	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr. To బాంకు ఖాతా (పెట్టుబడులు కొన్నందుకు)			

రెండో సంవత్సరం, తరువాత సంవత్సరాల చివర:

(a) పెట్టుబడులపై వడ్డీ వసూలయినప్పుడు

	బాంకు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ ఖాతా (వడ్డీ వసూలైనందువల్ల)			

BRAOU

(b) వడ్డీని సింకింగ్ ఫండ్ ఖాతాకు మళ్ళించడానికి

	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల వడ్డీ పై ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (వడ్డీని మళ్ళించడానికి)			

కొన్ని సమయాల్లో పై (a), (b) పద్దులకు బదులుగా, ఒకే పద్దును కూడా రాస్తారు. అది ఈ విధంగా ఉంటుంది.

	బాంకు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ వసూలుకు)			

(c) సాంవత్సరిక మొత్తాన్ని తీసిఉంచడానికి

	లాభనష్టాల వినియోగపు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (సాంవత్సరిక మొత్తాన్ని తీసిఉంచడానికి)			

(d) సాంవత్సరిక మొత్తం వసూలైన వడ్డీ రెండూ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి

	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr. To బాంకు ఖాతా (పెట్టుబడులు కొన్నందుకు)			

ఆఖరి సంవత్సరం తరవాత డిబెంచర్లు (లేదా అధిక్యపు వాటాలు) విమోచన చేయడానికి

పై సుదహరించిన (a), (b), (c) చిట్టాపద్దులు రాయాలి. (d) చిట్టాపద్దు అవసరం లేదు. ఎందుకంటే ఇక ఉన్న పెట్టుబడులను అమ్మి నగదు వసూలు చేసుకొని, విమోచన చేయాలి.

(a) పెట్టుబడుల పై నగదు వసూలైనప్పుడు

	బాంకు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా (పెట్టుబడులు అమ్మగా నగదు వసూలుకు)			

(b) పెట్టుబడుల అమ్మకం పై లాభం ఉంటే

	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (లాభాన్నిమళ్ళించడానికి)			

పెట్టుబడుల అమ్మకంపై నష్టం జరిగితే :

	సింకింగ్ ఫండ్ ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా (నష్టాన్ని మళ్ళించడానికి)			

BRAOU

(c) డిబెంచరుదారులకు మొత్తాన్ని చెల్లించడానికి

	డిబెంచర్ దారుల ఖాతా Dr. To బాంకు ఖాతా (డిబెంచర్లను విమోచన చేయడానికి)			

పై న వివరించిన ఒక పద్దుకు బదులుగా, చెల్లింపును రాయడానికి కింద రెండు చిట్టా పద్దులను కూడా రాయవచ్చు:

	డిబెంచరు ఖాతా Dr. To డిబెంచరు దారుల ఖాతా (విమోచనకు డిబెంచరులను మళ్ళించడానికి)			
	డిబెంచరు దారుల ఖాతా Dr. To బాంకు ఖాతా (డిబెంచరు దారుల చెల్లింపుకు)			

(d) సింకింగ్ ఫండ్ ఖాతాలోని నిల్వను మూలధన విమోచన రిజర్వు ఖాతాకు మళ్ళించడానికి:

	సింకింగ్ ఫండ్ ఖాతా Dr. To మూల ధన విమోచన రిజర్వు ఖాతా (డిబెంచర్ల విమోచనంపై, సింకింగ్ ఫండ్ నిల్వను మళ్ళించడానికి)			

కింది ఉదాహరణ, సింకింగ్ ఫండ్‌కు సంబంధించి అకౌంటింగ్ విధానాన్ని సవివరంగా తెలియపరుస్తుంది.

ఉదాహరణ – 1

జనవరి 1, 1987 టి.డి.పి లిమిటెడ్, 3 సంవత్సరాల తరవాత సమ మూల్యానికి విమోచన చేసే, డిబెంచర్లను రూ. 1,00,000 లకు జారీ చేసింది. దీనికి ఒక సింకింగ్ ఫండ్ కల్పించి ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడిపెట్టే ఏర్పాటు ఉంది.

సింకింగ్ ఫండ్ పట్టీ ప్రకారం ప్రతి సంవత్సరం, 4 శాతం చక్రవడ్డీతో, రూ. 0.320349 పెట్టుబడి పెడితే, మూడు సంవత్సరాల తరవాత అది రూ. 1/- అవుతుంది.

కింది వాటిని ఊహించుకొని, చిట్టా పద్దులు ఇచ్చి సింకింగ్ ఫండ్ ఖాతాను సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతాను చూపండి.

(a) వడ్డీ సంవత్సరాని కొకసారి వసూలు అవుతుంది. ఆ మొత్తాన్ని సాంవత్సరిక, మొత్తంతో, వెంటనే తిరిగి పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

(b) పెట్టుబడులు వేల రూపాయిలలో చేస్తారు (లభ్యమవుతాయి)

(c) పైనపేర్కొన్న కాలం తరవాత పెట్టుబడులను రూ. 100/- లాభానికి అమ్మి డిబెంచర్లను విమోచనం చేశారు.

BRAOU

4 శాతం వడ్డీతో, మూడు సంవత్సరాల తరవాత ఒక రూపాయి పొందడానికి అవసరమైన సాంవత్సరిక మొత్తం రూ. 0.320349.

రూ. 1,00,000 లకు సాంవత్సరిక మొత్తం రూ. 0.320349 × 1,00,000 = రూ. 32,034=90. దీన్ని దగ్గర రూపాయకు రూ.32,035/-గా సవరించడమైంది.

చిట్టా పద్దులు రాసేముందు, వాటిని ఆవర్జా ఖాతాంలో నమోదుచేసేముందు, అవసరమైన లెక్కింపులు చేసుకొంటే వీలుగా ఉంటుంది. లెక్కింపులను చేసి కింది పట్టీలో పొందు పరచడమైంది.

తేదీ	సాంవత్సరిక మొత్తం	వడ్డీ	పెట్టుబడికి లభ్యంగా ఉన్న మొత్తం సొమ్ము	వాస్తవికంగా పెట్టుబడి పెట్టిన మొత్తం	పెట్టుబడి పెట్టని మిగిలిఉన్న మొత్తం	చేసిన పెట్టుబడుల సంచిత మొత్తం
	రూ. పై.	రూ. పై.	రూ. పై.	రూ. పై.	రూ. పై.	రూ. పై.
31.12.1987	32,035	--	32,035-00	32,000	35-00	32,000
31.12.1988	32,035	1,281-40	35-00 33,316-40	33,000	351-40	65,000
31.12.1989	32,035	2,600-00	351-40 34,635-00	--	34,986-40	--

మూలం

1. పెట్టుదులు అమ్మతారు కాబట్టి, చివరి సాంవత్సరిక మొత్తాన్ని తిరిగి పెట్టుబడి పెట్టరు. లెక్కలో పెట్టుబడులు రూ. 100/- లాభానికి అమ్మినట్లుగా ఇచ్చారు. అంటే రూ. 65,000 ముద్రిత విలువగల పెట్టుబడులను రూ. 65,100కు అమ్మారు.

2. పెట్టుబడి పెట్టిన మొత్తం రూ. 65,000, పెట్టుబడి చేయకుండా చివరలో ఉన్న మొత్తం రూ. 34,986=40 కలిసి రూ. 99,986=40 మాత్రమే కాని ఆశించినట్లుగా రూ. 1,00,000 కాదు. కేవలం వేల రూపాయలలోనే పెట్టుబడి పెట్టడంవల్ల, మొత్తం సొమ్ము పెట్టుబడి కాకుండా ఉండి, కొద్ది తేడాకు అస్కారమిచ్చింది. ప్రతిరూపాయి క్రమంగా పెట్టుబడి పెడితే ఆ మొత్తం రూ. 1,00,000కు సంచితమయి ఉండేది.

చిట్టా

తేదీ	వివరాలు		డెబిట్	క్రెడిట్
1987			రూ. పై.	రూ. పై
జన. 1	బాంకు ఖాతా Dr. To డిబెంచర్ల ఖాతా (డిబెంచర్లు జారీ చేయడానికి)		1,00,000-00	1,00,000-00
డిసెం. 1	లాభవస్థాల వినియోగపు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (డిబెంచర్ల విమోచనానికి, సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి)		32,035-00	32,035-00

BRAOU

" 31	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr. To బాంకు ఖాతా (వేల రూపాయలలో పెట్టుబడి పెట్టడానికి)		32,000-00	32,000-00
1988 డిసెం. 31	బాంకు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ ఖాతా (రూ. 32,000ల పెట్టుబడులపై 4% చొప్పున వసూలైన వడ్డీకి)		1,281-40	1,281-40
" 31	సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (వడ్డీని సింకింగ్ ఫండుకు మళ్ళించడానికి)		1,281-40	1,281-40
" 31	లాభనష్టాల వినియోగపు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (రెండో సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి)		32,036-00	32,035-00
" 31	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr. To బాంకు ఖాతా (వేల రూపాయలలో, సాంవత్సరిక మొత్తాన్ని వడ్డీని పెట్టుబడి పెట్టినందుకు)		33,000-00	33,000-00
1989 డిసెం.31	బాంకు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీఖాతా (రూ. 65,000ల పెట్టుబడులపై 4% చొప్పున సంవత్సరాని వడ్డీ)		2,600-00	2,600-00
" 31	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (వడ్డీనిసింకింగ్ ఫండ్ ఖాతాకు మళ్ళించడానికి)		2,600-00	2,600-00
" 31	లాభనష్టాల వినియోగపు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (మూడోసారి ఆఖరి సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి)		32,035-00	32,035-00
" 31	బాంకు ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా (పెట్టుబడులను అమ్మగా వసూలైన మొత్తానికి)		65,100-00	65,100-00
" 31	సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr. To సింకింగ్ ఫండ్ ఖాతా (పెట్టుబడులపై లాభాన్ని మళ్ళించడానికి)		100-00	100-00
" 31	డిబెంచర్ల ఖాతా Dr. To బాంకు ఖాతా (డిబెంచర్ల విమోచనం చేయడానికి)		1,00,000-00	1,00,000-00
" 31	సింకింగ్ ఫండ్ ఖాతా Dr. To మూల ధన విమోచన రిజర్వ్ ఫండ్ ఖాతా (సింకింగ్ ఫండ్‌లోని విల్వను, మూలధన విమోచనరిజర్వు ఫండ్ ఖాతాకు మళ్ళించడానికి)		1,00,086-40	1,00,086-40

BRAOU

ఆవర్జా
సింకింగ్‌ఫండ్ ఖాతా

Dr. Cr.

		రూ. పై			రూ. పై.
1987 డిసెం.31	To తేల్చిననిల్వ	32,035=00	1987 డిసెం.31	By లాభనష్టాల వినియోగపు ఖాతా	32,035=00
		32,035=00			32,035=00
1988 డిసెం.31	To తేల్చిన నిల్వ	65,351=40	జన. 1 డిసెం.31	By తెచ్చిన నిల్వ	32,035=00
				" సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ	1,281=40
				" లాభనష్టాల వినియోగపుఖాతా	32,035=00
		65,351=40			65,351=40
1989 డిసె. 31	మూలధన విమోచన రిజర్వు ఫండ్ ఖాతా	1,00,086=40	1989 జన. 1 డిసెం.31	తెచ్చిన నిల్వ	65,351=40
				"సికింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డి	2,600=00
			" 31	"లాభనష్టాల వినియోగపుఖాతా	32,035=00
			" 31	" సింకింగ్ ఫండ్ ఖాతా	100=00
		1,00,086=40			1,00,086=40

సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా

Dr. Cr.

		రూ.			రూ.
1987 డిసెం.31	To బాంకు ఖాతా	32,000	1987 డిసెం.31	By తేల్చిన నిల్వ	32,000
		32,000			32,000
1988 జన. 1	"తెచ్చిన నిల్వ	32,000	1988 డిసెం.31	"తేల్చిన నిల్వ	65,000
డిసెం.31	"బాంకు ఖాతా	33,000			
		65,000			65,000
1989 జన. 1	"తెచ్చిన నిల్వ	65,000	1989 డిసెం.31	" బాంకు ఖాతా	65,100
డిసెం.31	"సింకింగ్ ఫండ్ ఖాతా	100			
		65,100			65,100

సూచన

సింకింగ్ ఫండ్‌ను ప్రత్యేకంగా డిబెంచర్లను విమోచన చేయడం కోసం ప్రారంభిస్తే దాన్ని "డిబెంచర్ల విమోచననిధి" అని కూడా పిలవ వచ్చు. అట్లాంటప్పుడు "సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా"ను "డిబెంచరు విమోచన నిధి పెట్టుబడుల ఖాతా" అని పిలవవలసి ఉంటుంది. అకౌంటింగ్ విధానంలో వేరే తేడా ఏమీలేదు.

BRAOU

22.4 సారాంశం

ఒక ప్రత్యేకమైన ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని సింకింగ్ ఫండ్‌ను కల్పిస్తారు. ఇది సాధారణమైన ఫండ్ కాదు. సింకింగ్ ఫండ్‌ను (i) ఒక ఆస్తి పునః స్థాపనకు అవసరమయ్యే మొత్తాలను సమకూర్చుకోడానికి గాని, (ii)ఒక అప్పు (ఉదా, డిబెంచర్లు)ను వినిమోచన చేసే నిమిత్తమై నిధులను సంచితం చేసుకోడానికి గాని కల్పిస్తారు. ప్రత్యేకించిన మొత్తాన్ని వ్యాపారం బయట పెట్టుబడి పెడుతారు. దీని వల్ల వ్యాపారానికి ఇబ్బంది ఏర్పడకుండా అవసరమైనప్పుడు నిధులను రాబట్టుకో వచ్చు.

సింకింగ్ ఫండ్ సంచితమయ్యేది కావచ్చు, సంచితంకానిది కావచ్చు. సంచితం కాని సింకింగ్ ఫండ్‌లలో వడ్డీని లెక్కలోకి తీసుకోరు. సాధారణంగా సింకింగ్ ఫండ్ ను సంచిత పద్ధతిలోనే నిర్వహిస్తారు. సంచిత పద్ధతిలో సింకింగ్ ఫండ్‌ను నిర్వహించడంలో ముఖ్య లక్షణమేమిటంటే, సాంత్సరిక మొత్తాన్ని నిర్ణయించడంలో వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటారు. వడ్డీ వసూలు అయినప్పుడు, ఆమొత్తాన్ని సింకింగ్ ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేసి, అదే రేటు వడ్డీని సంపాదించే సెక్యూరిటీలలో తిరిగి పెట్టుబడి పెడతారు.

22.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. ఒక అప్పును విమోచనం చేయడానికి గాని, తరుగుతున్న ఆస్తిపునః స్థాపనకు గాని ఏదో ఒక నిర్దిష్టమైన ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని సింకింగ్ ఫండ్‌ను ప్రారంభిస్తారు.

22.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

(1) కింది వాటిని వివరించండి
   a) సింకింగ్ ఫండ్
   b) సింకింగ్ ఫండ్‌లలోని రకాలు

(2) సింకింగ్ ఫండ్ అంటే ఏమిటి? దానినెందుకు కల్పిస్తారు?

(3) కింది వాటిని గురించి నీకేమి తెలుసు ?
   a) సింకింగ్ ఫండ్
   b) రిజర్వు ఫండ్

(B) వ్యాసరూప ప్రశ్నలు

(4) ఒక ఆస్తి పునః స్థాపన కోసం కల్పించిన సింకింగ్ ఫండ్‌కు, ఒక బాధ్యతను తీర్చడానికి కల్పించిన దానికి గల భేదాన్ని తెలపండి.

అభ్యాసాలు

1. జనవరి 1, 1987న నిర్మాణ్ & నిర్మాణ్ లిమిటెడ్ వారు 4 సం॥ల తరువాత సమ మూల్యానికి విమోచన పద్ధతిలో, రూ. 10,00,000లకు డిబెంచర్లును జారీ చేశారు. దీనికోసం సింకింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేసి, 5% వడ్డీ నిచ్చే ఆమోదించిన ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

   సింకింగు ఫండ్ పట్టీల ప్రకారం, 4 సం॥ల తరవాత రూ 1/- పొందడానికి 5% చక్ర వడ్డీతో ప్రతీ సంవత్సరాంతంలోనూ రూ. 0.232012 పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

   చిట్టా పద్దులు రాసి ఆవర్జాలో సింకింగ్ ఫండ్ ఖాతాను, సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతాను కింది అంశాలను ఊహించుకొంటూ చూపండి.

BRAOU

(i) ప్రతీ సం॥ నికి వడ్డీ వసూలవుతుంది. వెంటనే సాంవత్సరిక మొత్తంతో బాటు తిరిగి పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

(ii) ఆ పెట్టుబడులను, కాలాంతంలో రూ. 2,000/- ల నష్టానికి అమ్మి డిబెంచరులను విమోచనం చేశారు.

(జవాబు : పెట్టుబడులపై వసూలైన మొత్తం రూ. 7,29,417/- సింకింగ్ ఫండ్ నుంచి మూలధన విమోచన రిజర్వునిధికి మళ్ళించింది రూ. 9,98,000-65).

2. జనవరి 1, 1986 న డి.ఒ.ఆర్.ఒ లిమిటెడ్ వారు, 5 సం॥ల తరవాత సమమూల్యానికి విమోచనం చేసే పద్ధతిపై రూ. 10,00,000 కు డిబెంచర్లను జారీ చేశారు. సింకింగ్ ఫండ్ ఏర్పాటు చేయాలని పన్నులేని సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టాలని తీర్మానించారు.

పెట్టుబడుల ధరపై 5% వడ్డీ వస్తుందని, వడ్డీ ప్రతీ సం॥నికి వస్తుందనీ, వెంటనే వందల రూపాయలలో పెట్టుబడి పెడతారనీ, 5 సం॥ల అనంతరం పెట్టుబడులను అమ్మగా రూ.3,000 లాభం వచ్చిందనీ ఊహించుకొని, చిట్టా పద్దులను రాసి, 5 సం॥లకు ఆవర్జా ఖాతాలను చూపండి.

సింకింగ్ ఫండ్ పట్టీల ప్రకారం, 5 సం॥ల తరవాత రూ.1/- పొందడానికి 5% చక్రవడ్డీతో, ప్రతీ సం॥ చివర రూ. 0.180975 పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

(జవాబు : పెట్టుబడులు అమ్మగా వసూలైన మొత్తం రూ. 7,83,000/- మూలధన విమోచన రిజర్వు ఖాతాకు మళ్ళించిన మొత్తం రూ. 10,02,990).

3. అరిహంత్ ప్రొడక్ట్సు లిమిటెడ్ వారి పుస్తకాల నుంచి జనవరి 1, 1989 న కింది నిల్వలు తీసుకోవడం జరిగింది.

	రూ.
డిబెంచర్లు	1,00,00,000
డిబెంచరు విమోచన ఫండ్	90,12,065
డిబెంచరు విమోచన ఫండ్, పెట్టుబడులు	90,12,000

కింది అదనపు సమాచారం కూడా లభించింది :

(i) వ్యాపారం బయట పెట్టుబడి పెట్టడానికి ప్రతీ సం॥రం తీసి ఉంచే మొత్తం రూ. 5,35,000.

(ii) పెట్టుబడులను రూ. 4,000/- నష్టానికి అమ్మారు.

అమ్మకపు వసూళ్ళతో డిబెంచర్లను విమోచనం చేశారు. చిట్టా పద్దులు రాసి ఆవర్జా ఖాతాలను చూపండి.

(జవాబు : మూలధన విమోచన రిజర్వు ఫండ్ ఖాతాకు మళ్ళించిన మొత్తం రూ. 99,93,665/-).

22.7 పదకోశం

1. సింకింగ్ ఫండ్ : ఒక ఆస్తి పునఃస్థాపనకు గాని, ఒక అప్పును విమోచనం చేయడానికి గాని ప్రారంభించిన ఒక ప్రత్యేక ఫండ్.

రచన, అనువాదం : ఆచార్య వి.విశ్వనాథం

BRAOU

భాగం – 23 : తరుగుదల

విషయక్రమం

23.0 ఉద్దేశాలు
23.1 పరిచయం
23.2 స్థిరాస్తులలో రకాలు
23.3 తరుగుదల-అర్థం
23.4 తరుగుదల, తత్సంబంధమైన భావనలు
23.4.1 తరుగుదల – లాభాలు
23.4.2 తరుగుదల – హెచ్చు తగ్గులు
23.4.3 తరుగుదల – లుప్తత
23.4.4 మరమ్మతులు – పునఃస్థాపన, తరుగుదల
23.4.5 తరుగుదల, తగ్గింపు ఎమార్టైజేషన్, శిథిలాలు
23.5 తరుగుదలను ఏర్పాటు చేయడంలో ఉద్దేశాలు
23.6 తరుగుదలకు కారణాలు
23.7 తరుగుదలను ప్రభావితం చేసే ముఖ్యాంశాలు
23.8 సారాంశం
23.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు
23.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
23.11 పదకోశం

23.0 ఉద్దేశాలు

ఈ భాగంలో తరుగుదల అర్థాన్ని, కారణాలను, ఇతర సంబంధిత విషయాల గురించి వివరించడమైంది.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

- తరుగుదల అర్థాన్ని వివరిస్తారు
- తరుగుదలకు కారణాలను గుర్తిస్తారు.
- తరుగుదలకు కొన్ని ఇతర అకౌంటింగ్ భావనలకు గల సంబంధాన్ని గురించి తెలుసు కొంటారు.

23.1 పరిచయం

సాంప్రదాయిక అభిప్రాయం ప్రకారం తరుగుదలను, తరుగుదల పొందే ఆస్తుల పునఃస్థాపనకు ఏర్పాటుకోసం ఉద్దేశించడం జరిగింది. అందువల్ల ఎప్పుడు ఏర్పాటు చేయాలో, ఎప్పుడు అవసరంలేదో, యాజమాన్యానికి వదిలివేయడమైంది. సహజంగా వారు, లాభాలున్నప్పుడు తరుగుదల ఏర్పాటు చేసేవారు. నష్టాలున్న సంవత్సరాలలో చేసేవారు కారు. 1956 వ సంవత్సరపు కంపెనీ చట్టం కూడా డివిడెండ్లను చెల్లించేముందు మాత్రం, తరుగుదల ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తరుగుదల ముందు లాభాలు, తరుగుదల తరవాత లాభాలు అని చూపే అకౌంటింగ్ అలవాటు కూడా, కొంతమంది దాన్ని లాభాల వినియోగంగా అభిప్రాయపడే వారనే విషయాన్ని ధ్రువపరుస్తోంది. ఆధునిక కాలంలోని అభిప్రాయం పూర్తిగా విరుద్ధంగా ఉంది. అన్ని స్థిరాస్తులను 'భవిష్యత్ సేవలు'గా తీసుకొని, వాటిని ఆ ఆస్తుల ఆర్థిక జీవిత కాలంలో (అంచనా కట్టిన ఉపయోగపడేకాలం) ఆ సంస్థ ఉపయోగించుకోవాలి. అందువల్ల పెట్టుబడి మొత్తాన్ని ఆర్థిక జీవిత కాలంలో క్రమపద్ధతిలో విభజించాలి. ప్రతి సంవత్సరానికి ఖర్చు రాసే ఆ మొత్తాన్ని తరుగుదల అంటారు. (ఆస్తి ఖరీదులో మిగిలిన భాగం) గణకులు స్థిరాస్తుల వ్యయాన్ని రాబట్టుకోవడానికి ఉపయోగించే పద్ధతి.

లక్ష్యంలో తరుగుదల రాయడం జరిగే మార్పులు.

(i) స్థిరాస్తి విలువను, దాన్ని ఉపయోగించిన మేరకు తగ్గిస్తుంది.
(ii) సంస్థ లాభాలను తగ్గిస్తుంది. (నష్టాలున్నట్లయితే, అంతమేరకు నష్టాన్ని పెంచుతుంది)
(iii) ఆస్తి అప్పుల పట్టీలో స్థిరాస్తి న్యాయమైన, నిజమైన విలువను చూపడానికి వీలవుతుంది.
(iv) ఆస్తి జీవితకాలానంతరం, పునఃస్థాపన కవసరమైన మొత్తాలను సమకూరుస్తుంది.

23.2 స్థిరాస్తులలోని రకాలు

స్థిరాస్తుల వ్యయాన్ని వాటి నుంచి పొందే ప్రయోజన కాలానికి విస్తరించాలనే దృక్పథంతో, స్థిరాస్తులను కింది రకాలుగా వర్గీకరించవచ్చు.

a. కనిపించే స్థిరాస్తులు : ఈ ఆస్తులకు ఒక రూపం ఉంటుంది.

ఉదా: భూమి, భవనాలు, యంత్రాలు మొ|. (భూమి అపరిమితకాలం ఉంటుంది. కాబట్టి దానికి తరుగుదల కట్టరు).

b. కనిపించని స్థిరాస్తులు : ఈ ఆస్తులకు స్థూలమైన రూపం లేదు. ఉదా: పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడు మార్కులు, గుడ్‌విల్ మొ|.

23.3 తరుగుదల – అర్థం

తరుగుదల విషయం గణకుల చేతులలో ఆలోచనలతో కూడిన విధానం పొందినట్లు లేదు. వారు ఎక్కువగా అభ్యాసకర విషయములపై కేంద్రీకరించారుగాని, సిద్ధాంత రీత్యా అంత ఆలోచించలేదు. అందువల్లనే సాధారణంగా వారందరూ అసంతృప్తి కరమైన నిర్వచనాలనే ఇచ్చారు. వారు ఇచ్చిన కొన్ని నిర్వచనాలను పరిశీలిద్దాం.

ఎల్.సి. క్రాపర్ తరుగుదలను ఈ విధంగా నిర్వచించారు :
"వాడుకలో అరగడం వల్ల, కాలం గడవడం వల్ల, లుప్తత వల్ల, అల్పాంటి ఇతర కారణాల వల్ల ఆస్తి ఆర్థిక విలువలో కలిగే తగ్గించే తరుగుదల. ఇది క్రమంగా జరిగే తగ్గింపు కాని హఠాత్తుగా జరిగే నష్టంగాని, విలువలో తగ్గింపుగాని కాదు".

పై నిర్వచనంలో 'ఆర్థిక విలువ' అంటే స్పష్టంగా లేదు. అది కొన్న ధర, మార్కెటు విలువ పుస్తక విలువ అర్థంకాదు.

జె.ఎన్.కార్టర్ నిర్వచనం ఇట్లా ఉంది :
"ఏ కారణం వల్ల నైనా ఒక ఆస్తి విలువలో జరిగే క్రమమైన తగ్గించే తరుగుదల".

తరుగుదల అంటే శాశ్వతంగా క్రమంగా, నిరంతరం పుస్తక విలువ పడుతూ ఉండాలి. పై రెండు నిర్వచనాలు దీన్ని దృష్టిలోకి తీసుకోలేదు. అంతేకాకుండా, విలువలో జరిగే ప్రతి సంకోచమూ తరుగదల అనిపించుకోదు.

హార్న్‌గ్రేన్ ఈ విధంగా నిర్వచించారు :

"ఆస్తుల ఉపయోగం వల్ల ప్రయోజనం పొందే కాలానికు స్థాయి, ఆస్తి ఉపకరణాలకు కేటాయించిన మూలధనే తరుగుదల. (....ఎకౌంటింగ్ ఫర్ మేనేజిరియల్ కంట్రోల్)

ఈ నిర్వచనంలో మూలధనము తీసుకోవడమైంది, పుస్తక విలువను తీసుకోలేదు.

తరుగుదల లెక్కించడంలో ఉద్దేశం ఆస్తి అసలు విలువను మార్కెటు ధరస్థాయికి తగ్గించటం కాదు. నిజానికి ఒక స్థిరాస్తి సహజంగా తిరిగి అమ్మడానికుద్దేశించింది కాదు. అందువల్ల మార్కెటు విలువతో సంబంధంలేదు. ఆస్తి పుస్తక

విలువ ఒక్కొక్కప్పుడు మార్కెటు విలువకంటె ఎక్కువగా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు తక్కువగా ఉంటుంది. తరుగుదలకు స్థిరాస్తి కొన్న ధరతోనూ, ఇతర సేకరణ, స్థాపన మొ॥ వ్యయాలతో ప్రత్యక్ష సంబంధముంది. ఒక్క పునర్మూల్యాంకన పద్ధతిలో తప్ప, తరుగుదలను స్థిరాస్తులపై స్వాభావిక తగ్గుదలగా తీసుకోవలసిన అవసరం లేదు. కొన్న ధర, మార్కెటు విలువ స్వాభావిక అరుగుదల వంటి వాస్తవిక విషయాలతో తరుగుదలకు ప్రత్యక్ష సంబంధంలేదు. స్థిరాస్తి పుస్తక విలువతో దానికి ప్రత్యక్ష సంబంధముంది. అందువల్ల సులభమైన పదాలలో తరుగుదల అంటే స్థిరాస్తి పుస్తక విలువలో శాశ్వతమైన అవిచ్ఛిన్నమైన క్రమమైన తగ్గింపుగా నిర్వచించవచ్చు.

23.4 తరుగుదల తత్సబంధమైన భావనలు

ఇప్పుడు తరుగుదలకు, కొన్ని ఇతర అకౌంటింగ్ భావనలకు గల సంబంధం గురించి తెలుసుకొందాం.

23.4.1 తరుగుదల–లాభాలు

తరుగుదల స్థిరాస్తి పుస్తక విలువలో ఒక భాగం. దీన్ని ఆ కాలానికి సంబంధించిన లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. దీన్ని బట్టి తరుగుదలను ఖర్చు రాస్తే తప్ప, నికర లాభాన్ని లెక్కించలేమని అర్థమవుతోంది.

23.4.2 తరుగుదల – హెచ్చుతగ్గులు

తరుగుదలను హెచ్చుతగ్గులుగా భ్రమపడే అవకాశముంది. హెచ్చుతగ్గులు అంటే మార్కెటు ధరలో తాత్కాలికంగా జరిగే మార్పులు, తరుగుదలకూ వీటికీ కింది విధంగా స్పష్టమైన తేడా ఉంది.

i) తరుగుదల శాశ్వతమైనది. హెచ్చుతగ్గులు తాత్కాలికమైనవి.

ii) తరుగుదల అవిచ్ఛిన్నంగా జరిగే లక్షణం కలది. హెచ్చు తగ్గులు అలాంటివి కావు.

iii) తరుగుదల విలువలో ఏర్పడే తగ్గింపు, కాని మార్పులు (హెచ్చు తగ్గులు) పెరుగుదలా కావచ్చు, తగ్గింపూ కావచ్చు.

iv) తరుగుదలకు పుస్తక విలువతో సంబంధముంటే, హెచ్చుతగ్గులకు మార్కెటు విలువతో సంబంధముంది.

23.4.3 తరుగుదల – లుప్తత

ఒక వస్తువుతో స్వాభావికమైన సంబంధం లేకుండా, తరవాత కొత్త వస్తువులు కనుక్కోడం వల్ల, పద్ధతులలో మార్పు వల్ల, శాసనాల వల్ల ఉపయోగం లోపించినట్లయితే దాన్ని లుప్తత అంటాం. ఉదాహరణకు, యూనిటుకు ఉత్పత్తి ఖర్చు తగ్గించే ఒక కొత్త ఆస్తిని మార్కెటులో ప్రవేశపెట్టారనుకోండి. ఆ ఆస్తి పాత రూపానికి విలువ హఠాత్తుగా పడి పోతుంది. పాత రూపానికి హఠాత్తుగా పడిపోయిన విలువను లుప్తత అంటారు. దీనికి తరుగు దలకు తేడా ఉంది. తరుగుదల వాడుకలో సంభవించే నష్టం.

23.4.4 మరమ్మతులు, పునఃస్థాపన, తరుగుదల

ఒక స్థిరాస్తిని కొన్నప్పుడు తరుగుదలకు, మరమ్మతులకు, పునఃస్థాపనకు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఈ భావనల మధ్య తేడా తెలియకపోవడం వల్ల తరచుగా పొరపాట్లు దొర్లడం జరుగుతుంది.

మరమ్మతులను, నవీకరణాలను నిర్వహణ అంటారు. ఆస్తిని పనిచేసే స్థితిలో ఉంచాలి. అందుకోసం మరమ్మతులకు, నవీకరణాలకు కొంత మొత్తం ఖర్చు చేయవలసి వస్తుంది. ఆ మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాయవలసి ఉంటుంది. మరమ్మతులకు తరుగుదలకు సంబంధంలేదు. ఈ రెండు భావనలు వేరు. తరుగుదల అంటే ఆస్తి విలువలో అదృశ్యమైపోయిన భాగం. మరమ్మతుల విషయంలో మూడో వ్యక్తికి నగదు చెల్లించవలసివస్తే, తరుగుదలకుకేవలం పుస్తకాలలో పద్దు మాత్రమే అవసరం. మరమ్మతులు, తరుగుదలారెండూ వేరు. ఒక దానితో ఒకటి కలవవు. తరుగుదల వల్ల, మరమ్మతుల అవసరం తొలగదు.

ఆస్తి కొన్ని సంవత్సరాలు ఉపయోగించిన తరవాత నిరుపయోగమైంది అవుతుంది. ఒక కొత్త ఆస్తితో దాన్ని పునఃస్థాపన చేయాలి. పాత ఆస్తి నిరుపయోగమైనప్పుడు కొత్త ఆస్తిని కొనేందుకు తగిన ఏర్పాటు చేయాలి. దీన్ని పునఃస్థాపన ఏర్పాటు అంటారు. కేవలం తరుగుదల తీసివేసినంత మాత్రాన పునఃస్థాపనకేమీ ఏర్పాటు అవదు.

ఆస్తిని సరిగ్గా పనిచేసే స్థితిలో ఉంచడానికి మరమ్మతులు అవసరమవుతాయి. అదృశ్యమైన మూలధనాన్ని లెక్కలోకి తీసుకొనేందుకు తరుగుదలను రద్దు చేయవలసి ఉంటుంది. భవిష్యత్తులో అవసరమైన మొత్తాలకు పునఃస్థాపన ఏర్పాటు చేయవలసి ఉంటుంది. మరమ్మతులకు వర్తమానంతోనూ, తరుగుదలకు గతంతోనూ, పునఃస్థాపనకు భవిష్యత్తుతోనూ సంబంధం ఉంది.

23.4.5 తరుగుదల, తగ్గింపు, ఎమార్టైజేషన్, శిథిలాలు

ఒక ఆస్తి విలువను కేటాయించడానికి సాధారణంగా తరుగుదల అని వాడతారు. కాని వాడుకలో వివిధ రాకలైన ఆస్తులను వివరించడంలో వివిధ పదాలు ఉపయోగంలో వచ్చాయి. స్వాభావికమైన ఆస్తి అంతమైన ఉపయోగాన్ని నమోదు చేయడానికి "తరుగుదల" అంటారు. (ఉ : భవనాలు, యంత్రాలు మొ॥)

'తగ్గింపు' (Depletion) సహజ వనరులు ఖాళీ అవడాన్ని కొలవడానికి వాడతారు. ఉదా : నూనె బావులు, రాతిగనులు, బొగ్గుగనులు మొ॥. తరుగుదలకు తగ్గింపుకు బేధముంది. మొదటిది ఆస్తి సేవాశక్తిలో తగ్గింపును వివరించగా రెండోది తగ్గిపోయిన పరిమాణాన్ని వివరిస్తుంది.

దీర్ఘకాలిక కనిపించని ఆస్తులలో పెట్టుబడిని రద్దు చేసే విధానాన్ని ఎమార్టైజేషన్ అంటారు. ఉదా: కౌలుదారీలు, పేటెంట్లు, కాపీరైట్లు, భారీ వ్యవస్థా ఖర్చులు.

ఒక్కొక్కప్పుడు ఆస్తులను కొంత ప్రత్యేక కాలానికి లీజుపై తీసుకొంటారు. ఆ లీజు కాలం ముగిసిన తరువాత ఆ ఆస్తిని యజమానికి తిరిగి అప్పగించాలి. వాపసు చేసే టప్పుడు ఆ యజమాని, కౌలుకు ఇచ్చినప్పుడు ఆస్తి ఏ స్థితిలో ఉందో, ఆ స్థితిలోనే వాపసు చేయమని కోరవచ్చు. ఆస్తిని తిరిగి పనయిన స్థితికి తీసుకురావడానికి అవసరమైన మొత్తాన్ని శిథిలాలు అంటారు. అట్లాంటి వ్యయాలను భర్తీ చేసుకొనేందుకు కౌలు దారులు ప్రతీ సంవత్సరం కొంత మొత్తాన్ని తీసి వేరుగా ఉంచుతారు. లేదా యజాస్థితికి తీసుకురావడానికి అవసరమయ్యే మొత్తాన్ని కౌలుదారీ ఆస్తి వ్యయానికి కలిపి, ఆ కలిపిన మొత్తంపై ప్రతీ సంవత్సరం తరుగుదల లెక్కిస్తారు.

అవగాహన ప్రశ్నలు – 1

(i) కింది వాటిలో ఏ కారణం వల్ల తరుగుదల సంభవిస్తుంది

a) ద్రవ్యం విలువ తగ్గడం వల్ల
b) భౌతికమైన అరుగులు తరుగులు
c) ఆస్తి మార్కెట్ విలువ పడిపోవడం వల్ల

(ii) తరుగుదలను ఖాతా పుస్తకాలలో చూపించడం వల్ల లాభం పై ఎలాంటి ప్రభావం ఉంటుంది :

a) లాభం తగ్గుతుంది
b) నష్టం తగ్గుతుంది
c) లాభాలలో మార్పు ఏమీ ఉండదు

(iii) తరుగుదలను ఏ రకమైన ఆస్తిపైన ఏర్పాటు చేస్తారు

a) స్థిరాస్తులు
b) కృత్రిమ ఆస్తులు
c) ప్రస్తుత ఆస్తులు

BRAOU

(iv) తరుగుదలకు, తగ్గింపుకు మధ్య గల భేదాన్ని తెలపండి.

23.5 తరుగుదలను ఏర్పాటు చేయడంలో ఉద్దేశాలు

ఇంతకు ముందే చెప్పినట్లుగా ప్రతీ సంవత్సరం స్థిరాస్తిపై న్యాయమైన మొత్తాన్ని, కింది కారణాలవల్ల తరుగుదలగా ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

i) ఒక కాలానికి సంబంధించిన లాభాలను తెలుసుకోడానికి.
ii) ఆస్తి అప్పుల పట్టీలో సరయిన ఆర్థిక స్థితిని చూపించడానికి.
iii) సరయిన ఉత్పత్తి ఖర్చును తెలుసుకోడానికి, ఉత్పత్తి ఖర్చులో తరుగుదలను కూడా తీసుకోడానికి.
iv) ఆస్తి జీవిత కాలానంతరం, ఆ ఆస్తి పునఃస్థాపన కోసం అవసరమైన నిధులను సమకూర్చుకోడానికి.
v) మూలధనం నడలకుండాఉండటానికి, స్థిరాస్తి వ్యయాన్ని దాని ఉపయోగకర జీవితంపై రాబట్టుకోడానికి.
vi) సంస్థ నగదు వనరులను (తరుగుదల మొత్తం వరకు) డివిడెండ్లుగా పంపిణీకాకుండా భద్రపరచుకోడానికి (తరుగుదలను ఖర్చు రాసినప్పుడు లాభాలు తగ్గుతాయి).
vii) లాభాలపై చెల్లించవలసిన పన్నును ఆదా చేసుకోడానికి (తరుగుదల మొత్తానికి లాభాలు తగ్గుతాయి కాబట్టి, ఆదాయపు పన్ను చట్టం ప్రకారం తరుగుదలను తగ్గింపుగా అనుమతిస్తారు.)
viii) ఉపయోగించిన ఆస్తిని అమ్మితే ఇంచుమించు ఎంత మొత్తం వస్తుందో అవగాహన చేసుకోడానికి.

23.6 తరుగుదలకు కారణాలు

తరుగుదల ఏర్పడటానికి ముఖ్యకారణాలు :

i) **భౌతిక కారణాలు :** యంత్రాలు, భవనాలు మొదలయిన కనిపించే ఆస్తులను గాలి, వర్షం, సూర్యుడు వంటి ప్రకృతి శక్తులకు తెరచి ఉంచడం వల్ల, ఉపయోగించడం వల్ల, పరించడవల్ల, త్రుప్పుపట్టడం వల్ల, నశించడంవల్ల, చెడిపోవడం వల్ల అరుగుదల సంభవిస్తుంది.

ii) **ఆర్థిక కారణాలు :** ఒక్కొక్కప్పుడు ఆస్తి మంచి భౌతిక స్థితిలో ఉన్నప్పటికి కొంత కాలం ఉపయోగించక పోవచ్చు. దీనిక కారణం లుప్తత కావచ్చు, చాలక పోవచ్చు. లుప్తత వల్ల ఆస్తి పనికి రాకుండా పోవచ్చు. చాలక పోవడం వల్ల బారీ పరిమాణపు ఆస్తిని సేకరించడం వల్ల పాత ఆస్తిని ఉపయోగించక పోవచ్చు. ఆస్తిని పనికి రానిదిగా రద్దు చేయనప్పటికి నిరుపయోగమవుతుంది.

iii) **కాలానికి సంభందించిన కారణాలు :** కాలం గతించిన కొద్దీ కొన్ని కనిపించని కారణాలు ఆస్తుల విలువ తగ్గిపోతూ ఉండవచ్చు. కొంత స్థిరమైన కాలానికి కొలుకు తీసుకోవచ్చు. ఆ ఆస్తి విలువ (కొలుకు చెల్లించిన మొత్తం) కాలం గతించిన కొద్దీ ప్రతీ సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. ఈ అస్తులు ఉపయోగానికై చేసే ఏర్పాటును తరుగుదల అనకపోవచ్చు. ఎమార్టైజేషన్ అనవచ్చు.

vi) **తగ్గింపు (డిప్లెషన్) :** కొన్ని ఆస్తులకు తగ్గే లక్షణాలు ఉంటాయి. గనులు, రాతి గనులు, మానై బావులు, వంటి సహజ వనరులు వాటి నుంచి వస్తువులను త్రవ్వి తీసుకోవటం వల్ల తగ్గిపోతూ ఉంటాయి. తరిగిపోయే లక్షణం ఉన్న ఈ ఆస్తుల ఉపయోగానికై చేసే ఏర్పాటును తగ్గింపులకై ఏర్పాటు అనవచ్చు.

అవగాహన ప్రశ్న – 2

తరుగుదలకు గల కారణాలను తెలపండి :

23.7 తరుగుదలను ప్రభావితం చేసే ముఖ్యాంశాలు

తరుగుదల లెక్కింపు విధానంలో మొట్టమొదట తెలుసుకోవలసింది తరుగుదల రాయవలసిన మొత్తం సొమ్ము. తరవాత ఆ మొత్తం తరుగుదలను ఆ ఆస్తి ఆర్థిక జీవిత కాలంపై రాబట్టుకోవడం. ఈ రెండో విషయాన్ని తరవాత భాగంలో వివరించడమైంది. మొట్టమొదటి విషయంలో తరుగుదల మొత్తాన్ని ఈ క్రింది అంశాలు ప్రభావితం చేస్తాయి.

i) స్థిరాస్తి అసలు ధర (అంటే కొన్న ధర, ఫ్రైట్, స్థాపన ఖర్చులు మొదలైనవి).

ii) ఒక్కొక్కప్పుడు ఆస్తి ఉపయోగకర జీవితకాలంపై మరమ్మతులకయ్యే ఖర్చును అంచనా వేసి, దాన్ని కూడా లెక్కలోకి తీసుకొంటారు.

iii) ఆస్తి సమర్థవంతమైన లేదా ఉపయోగకరమైన జీవిత కాలం, (ఆ కాలం తరవాత ఆ ఆస్తిని పనికి రావిదిగా నిర్ణయించడమవుతుంది)

iv) అంచనా కట్టిన శేష విలువ : ఆస్తి నుంచి ఉపయోగకరమైన జీవితకాలం ముగిసిన తరవాత కొంతమొత్తం వసూలు అవుతుంది. దీన్ని తుక్కు విలువ, శేష విలువ అంటాం.

v) పెట్టుబడిపై వడ్డీ, ఆస్తిని కొనడానికి పెట్టిన మొత్తాన్ని వేరే పెట్టుబడులలో ఉంచితే కొంత ఆదాయాన్ని సంపాదించేది. ఈ స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల ఆ ఆదాయాన్ని కోల్పోయాం. కొన్ని తరుగుదల పద్ధతులలో దీన్ని కూడా లెక్కలోకి తీసుకొంటారు.

vi) లుప్తత : కొత్త వస్తువులు కనుక్కోవడం వల్ల ఆస్తి లుప్తత పొందే అవకాశాన్ని కూడా దృష్టిలోకి తీసుకోవాలి. ఆస్తి ఉపయోగకరకాలంలో ఎంత తరుగుదల రాయాలంటే ఆట్టి కాలం ముగిసిన తరువాత నిర్వాటు చేసిన తరుగుదల, శేష విలువ రెండూ కలిసి అసలు వ్యయానికి సమానమవ్వాలి. అంటే ఉపయోగ కర జీవిత కాలాంతానికి ఆస్తి విలువ శేష విలువకు తగ్గిపోయేంత మొత్తాన్ని తరుగుదలగా తీసుకోవాలి.

అయితే ఆస్తి ఉపయోగకర జీవిత కాలాన్ని లెక్కించడం చాలా కష్టం. అంతే కాకుండా అది ఆస్తిని ఉపయోగించడంపై ఆధారపడి ఉంటుంది. యంత్రాన్ని నడిపేవారు కూడా జాగ్రత్తగా నడిపేవారుండవచ్చు. అజాగ్రత్తగా నడిపేవారుండవచ్చు, మూడో విషయమేమిటంటే తరుగుదల, ఆస్తిని ఎంత జాగ్రత్తగా నిర్వహించామో దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. అంటే నిర్వహణకు, మర్మతులకు ఖర్చు చేసిన మొత్తంపై కూడా ఆధారపడి ఉంటుంది. నాలుగో విషయమేమిటంటే ఆస్తి ఉపయోగకర కాలానంతరపు శేషవిలువను సరిగా అంచనా కట్టలేం. అందువల్ల తరుగుదలమొత్తం కొన్ని ఊహలపై, అంచనాలపై ఆధారపడి ఉంటుంది.

BRAOU

23.8 సారాంశం

తరుగుదల శాశ్వతంగా, అవిచ్ఛిన్నంగా, క్రమంగా స్థిరాస్తి పుస్తకవిలువలో జరిగే తగ్గుదల.

ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను వాటి నిజమైన, న్యాయమైన విలువకు చూపించాలి. అదేవిధంగా ఒక సంస్థ ఆ కాలపు వ్యయాలకు, నష్టాలకు ఖర్చు రాయాలి. అందువల్ల ప్రతీ సంవత్సరం తరుగుదలను ఆ సంబంధిత లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాయాలి.

ఆస్తిని బాగా పనిచేసే స్థితిలో ఉంచడానికి ఆ ఆస్తి మరమ్మతుల కోసం కొంత సొమ్ము ఖర్చు చేయవలసి ఉంటుంది. ఆ మొత్తాన్ని ఆ లాభనష్టాల ఖాతకు, తరుగుదలే కాకుండా, ఖర్చు రాయాలి.

ఒక ఆస్తి చాలా పాతదైనప్పుడు(వయస్సు మీరినప్పుడు) కొత్త ఆస్తితో పునఃస్థాపన చేయవలసి ఉంటుంది. అయితే దీని వల్ల ఆర్థిక వనరులపై యిబ్బంది ఉండకూడదు. సాధారణంగా పనిజరిగే తీరు దెబ్బతినకూడదు.

తరుగుదలకు ముఖ్య కారణాలు : భౌతిక కారణాలు, ఆర్థిక కారణాలు, కాలం కారణాలు, తగ్గింపు కారణాలు, మొదలైనవి.

తరుగుదలపై ఆస్తి ధర, దాని ఉపయోగకర జీవితకాలం అంచనా కట్టిన తుక్కు విలువ, లుప్తత ప్రభావం ఉంటుంది.

23.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

(1) (i) భౌతిక అరుగులు తరుగులు
(ii) లాభం తగ్గుతుంది.
(iii) స్థిర ఆస్తులు
(iv) ఆస్తి సేవాశక్తిలో తగ్గింపును తరుగుదల అంటారు. సహజ వనరులు ఖాళీ అవడాన్ని 'తగ్గింపు' అంటారు.
ఉదా :- సూనెబావులు, బొగ్గు గనులు మొదయినవి.

(2) (a) భౌతిక కారణాలు (b) ఆర్థిక కారణాలు
(c) కాలానికి సంబంధించిన కారణాలు (d) తగ్గుదల (డిప్లెషన్) కారణాలు

23.10 మాదిరి పరీక్షాప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు
(1) తరుగుదల అంటే నిర్వచించండి.
(2) కింది వాటిని వివరించండి
(a) ఎమ్మార్టైజేషన్
(b) లుప్తత
(3) తరుగుదలకు గల కారణాలేమిటి?
(4) కనిపించే స్థిరాస్తులు, కనిపించని స్థిరాస్తులు అంటే ఏమిటి?
(5) తరుగుదలను ఏర్పాటు చేయడంలో గల ఉద్దేశాలేమిటి?
(6) తరుగుదలకు, తగ్గుదలకు మధ్యగల భేదాన్ని తెలపండి.

BRAOU

(B) వ్యవరూప ప్రశ్నలు

(7) కింది వాటిని వివరించండి.
(a) హెచ్చు తగ్గులు
(b) ఎమార్టైజేషన్
(c) లుప్తత
(d) తగ్గుదల
(8) తరుగుదల అంటే ఏమిటి? తరుగుదలను ప్రభావితం చేసే ముఖ్యాంశాలేవి?
(9) తరుగుదలకు, లుప్తతకు తేడాఏమి? అవి ఎట్లా జరుగుతాయి ?
(10) తరుగుదలను నిర్వచించి కింది వాటితో దాని సంబంధాన్ని తెలపండి.
(a) లాభాలు (b) హెచ్చు తగ్గులు (c)మరమ్మతులు

23.11 పదకోశం

1.	ఎమార్టైజేషన్	:	దీర్ఘకాలపు కనిపించని ఆస్తులు (కొలు దారీ భూములు, పేటెంట్లు మొ।)ను రద్దు చేసే పద్ధతి.
2.	తగ్గింపు	:	అంచనా కట్టిన మొత్తం యూనిట్లు, ఉత్పత్తి ఆధారంలో లెక్కిస్తే తరిగి పోయిన ఆస్తి (ఉదా. గనులు)
3.	తరుగుదల	:	శాశ్వతమైన, ఆవిచ్ఛిన్నమైన క్రమమైన స్థిరాస్తుల పుస్తక విలువలో ఏర్పడే తగ్గుదల.
4.	శిథిలాలు	:	ఆస్తిని దాని పూర్వ స్థితిలో ఉంచడానికి ఖర్చు చేయవలసిన మొత్తం.
5.	హెచ్చు తగ్గులు	:	మార్కెట్ విలువలో ఏర్పడే మార్పులు
6.	కనిపించని ఆస్తులు	:	భౌతిక రూపం లేని ఆస్తులు
7.	లుప్తత	:	తరువాత కొత్తవస్తువులను కనుక్కోవడం వల్ల, పద్ధతులలో మార్పువల్ల, శాసనాల వల్ల లోపించిన ఉపయోగం.
8.	మరమ్మతులు, పనీకరణాలు	:	ఆస్తిని బాగా పనిచేసే తీరులో ఉంచడానికి ఖర్చు చేసే మొత్తం - నిర్వహణ.
9.	కనిపించే ఆస్తులు	:	భౌతిక రూపమున్న ఆస్తులు.
10.	వాడుకవల్ల అరుగడం	:	రాపిడి వల్ల, రసాయనికి చర్య వల్ల, వాతావరణం వల్ల, ఉపయోగం సాంద్రత వల్ల, వాడుకలో స్థిరాస్తి విలువలో ఏర్పడే తగ్గుదలకు ఒక కారణం.

రచన, అనువాదం : శ్రీ వి.బి. శాస్త్రి

BRAOU

భాగం – 24 : తరుగుదల పద్ధతులు

విషయ క్రమం

24.0 ఉద్దేశాలు
24.1 పరిచయం
24.2 తరుగుదల రాసే పద్ధతులు
24.3 తరుగుదల ఖర్చురాసే పద్ధతులు
24.4 స్థిరవాయిదాల పద్ధతి
24.5 తగ్గుతున్న నిల్వల పద్ధతి
  24.5.1 తగ్గింపు విలువ పద్ధతి
  24.5.2 రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి
  24.5.3 సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతి
24.6 పద్ధతిలో మార్పు
24.7 వార్షిక పద్ధతి
24.8 తరుగుదల ఫండు పద్ధతి
24.9 భీమా పాలసీ పద్ధతి
24.10 ఇతర పద్ధతులు
  24.10.1 పునర్మూల్యాంకన పద్ధతి
  24.10.2 తగ్గింపు పద్ధతి
  24.10.3 యంత్రపు గంట పద్ధతి
  24.10.4 మైళ్ళ పద్ధతి
  24.10.5 సామూహిక తరుగుదల
24.11 సారాంశం
24.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు
24.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు
24.14 పదకోశం.

BRAOU

24.0 ఉద్దేశాలు

ఈ భాగాన్ని తరుగుదల ఆకౌంటింగ్ విధానాన్ని, వివిధ తరగుదల పద్ధతులను వివరించడానికి ఉద్దేశించడమైంది. ఈ భాగాన్ని ఉదాహరణల సహితంగా చదివి అర్థం చేసుకున్న తరవాత మీరు :

- తరుగుదల ఆకౌంటింగ్ విధానాన్ని తెలుసు కొంటారు.
- వివిధ తరగుదల పద్ధతులను వివరించగలుగుతారు.
- వివిధ పద్ధతులలో ఇచ్చిన అభ్యాసాలను చేయ గలుగుతారు.

24.1 పరిచయం

గత భాగంలో తరుగుదల అర్థం, తత్సంబంధమైన కొన్ని భావనల గురించి తెలుసుకొన్నారు. ఈ భాగంలో తరగుదల ఆకౌంటింగ్ విధానాన్ని, వివిధ తరగుదల పద్ధతులను వికరంగా తెలుసుకొంటారు.

24.2 తరుగుదలను రాసే పద్ధతులు

ప్రతి అకౌంటింగ్ కాలంలో తరుగుదల ఖర్చు రాయవలసిన అవసరం ఉందని కిందటి పాఠ్యభాగంలో నేర్చుకొన్నాం. తరుగుదల రాసే పద్ధతులు ముఖ్యంగా రెండు అని చెప్పవచ్చు.

మొదటి పద్ధతి : తరుగుదను రాసే మొదటి పద్ధతిలో ఆస్తి పైన తరుగుదలకు, తరుగుదల ఖాతాకు డెబిట్ రాసి ఆ సంబంధిత ఆస్తిఖాతాకు క్రెడిట్ రాస్తారుఇందువల్ల ఆస్తి తగ్గిన విల్వలో కనుపిస్తూంటుంది మొదటి పద్ధతిలో కింది చిట్టా పద్ధతులు అవసరం :

ప్రతి సంవత్సరం – అకౌంటింగ్ కాలం తరవాత :

1.	తరుగదల ఖాతా To ఆస్తి ఖాతా (తరుగుదల రద్దు చేయడానికి)	Dr.			
2.	లాభనష్టాల ఖాతా To తరుగుదల ఖాతా (తరుగుదలను లాభనష్టాల ఖాతకు మళ్ళించడానికి)	Dr.			

ఆస్తిని అమ్మిన సంవత్సరంలో :

3.	బాంకు ఖాతా To ఆస్తి ఖాతా (ఆస్తిని అమ్మగా వచ్చిన మొత్తానికి)	Dr.			
4.	తరుగుదల ఖాతా To ఆస్తి ఖాతా (అమ్మిన తేదీ వరకు తరుగుదలకు)	Dr.			
5.	లాభనష్టాల ఖాతా To తరుగుదల ఖాతా (తరుగుదలను లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి)	Dr.			
6. a)	ఆస్తి ఖాతా To ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా (ఆస్తిని అమ్మగా వచ్చిన లాభానికి)	Dr.			
	ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా To లాభనష్టాల ఖాతా (లాభం మళ్ళించడానికి) -లేదా-	Dr.			
b)	ఆస్తి అమ్మగా నష్టం ఖాతా To ఆస్తి ఖాతా (ఆస్తి అమ్మగా నష్టం వచ్చినందుకు)	Dr.			
	లాభనష్టాల ఖాతా ఆస్తి అమ్మగా నష్టం ఖాతా (ఆస్తి అమ్మగా వచ్చిన నష్టాన్ని మళ్ళించడానికి)	Dr.			

BRAOU

రెండో పద్ధతి : ఈ రెండో పద్ధతిలో ప్రతి సంవత్సరం తరుగుదల వేరే " తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా" లో చెరుగుతూ ఉంటుంది. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తి అసలు ధరనుంచి ఈ ఏర్పాటు ఖాతాలో కూడ బెట్టిన మొత్తాన్ని తీసి నికరంగా చూపిస్తారు. మొదటి పద్ధతిలో రాసిన పద్దులకు అనుగుణంగా, రెండోవ పద్ధతిలో ఈ కింది చిట్టా పద్దులు రాస్తారు :

ప్రతి సంవత్సరం – అకౌంటింగ్ కాలం తరవాత :

1.	తరుగదల ఖాతా Dr. To తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా (తరుగుదల రద్దు చేయడానికి)			
2.	లాభనష్టాల ఖాతా Dr. To తరుగుదల ఖాతా (తరుగుదలను లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి)			
3.	బాంకు ఖాతా Dr. To ఆస్తి ఖాతా (ఆస్తిని అమ్మగా వచ్చిన మొత్తానికి)			
4.	తరుగుదల ఖాతా Dr. To తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా (అమ్మిన తేదీ వరకు ఆస్తిపై తరుగుదలను రద్దు చేసినందుకు)			
5.	లాభనష్టాల ఖాతా Dr. To తరుగుదల ఖాతా (లాభనష్టాల ఖాతాకు తరుగుదలను మళ్ళించడానికి)			
6.	తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా Dr. To ఆస్తి ఖాతా (ఏర్పాటు చేసిన మొత్తాన్ని ఆస్తి ఖాతాకు మళ్ళించడానికి)			
7 a)	ఆస్తి ఖాతా Dr. To ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా (ఆస్తి అమ్మకంపై వచ్చిన లాభానికి)			
	ఆస్తి అమ్మకంపై వచ్చిన లాభం ఖాతా Dr. To లాభనష్టాల ఖాతా (లాభాన్ని మళ్ళించడానికి) – లేదా –			
b)	ఆస్తి అమ్మకంపై వచ్చిన నష్టం ఖాతా Dr. Toఆస్తి ఖాతా (ఆస్తి అమ్మకంపై వచ్చిన నష్టానికి)			
	లాభనష్టాల ఖాతా Dr. To ఆస్తి అమ్మకంపై వచ్చిన నష్టం ఖాతా (నష్టాన్ని మళ్ళించడానికి)			

BRAOU

తరుగుదలను పుస్తకంలో నమోదు చేయడంలో రెండుపద్ధతుల మధ్య ఉన్న బేధాలను కింద వివరించడం జరిగింది.

తరుగుదలను ఆస్తి ఖాతాకు చేసినప్పుడు	తరుగుదలను " తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా" లో కూడబెడుతున్నప్పుడు
1. ఆస్తి ఖాతాలో ఆస్తి తగ్గించిన పుస్తక విలువకు కనిపిస్తుంది. అంటే సంవత్సర ప్రారంభంలోఉన్న పుస్తక విలువ నుంచి ఆ సంవత్సరపు తరుగుదలను తీసిన తరువాత విలువకు.	1. ఆస్తి ఖాతాలో ఆస్తి దాని జీవిత కాల పర్యంతం దాని అసలు ధరకు కనిపిస్తుంది.
2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిని సంవత్సర ప్రారంభం లోని విలువకు చూపించి, ఆ సంవత్సరపు తరుగుదలను తీస్తూ సంవత్సరాంతపు నికర విలువను చూపిస్తారు.	2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిని ప్రతి సంవత్సరం దాని తరుగుదలను తీస్తూ అసలు ధరకు చూపించి అంతవరకు 'తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా'లో కూడబెట్టిన మొత్తాన్ని తీసి నికర విలువను చూపిస్తారు.
3. ఆస్తి పురాతనమైందో, ఈ మధ్యనే కొన్నదో తెలుసుకోలేము.	3. ఆస్తి అసలు ధరనుబట్టి, 'తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా' లో కూడబెట్టిన మొత్తాన్ని బట్టి ఆస్తి ఎంత పాతదో ఊహించవచ్చు.

24.3 తరుగుదల ఖర్చు రాసే పద్ధతులు

ఒక ఆస్తి జీవితకాలంలో రద్దు చేయవలసిన తరుగుదల మొత్తం ఆ ఆస్తి అసలు ధరనుంచి శేష విలువను తీసివేయగా వచ్చిన మొత్తమని ఇంతకు ముందు తెలుసుకున్నాం. అయితే ప్రతీ సంవత్సరం ఎంత మొత్తానికి తరుగుదల రద్దు చేయాలో లెక్కించడానికి వివిధ పద్ధతులున్నాయి. ఇవి ఆస్తి నుంచి ఆస్తికి స్వభావాన్ని బట్టి, సంస్థ నుంచి సంస్థకు మారుతూ ఉంటాయి. కింది పద్ధతులు ముఖ్యమైనవి :

1. స్థిర వాయిదాల (సరళ రేఖా) పద్ధతి
2. క్రమక్షీణ విల్వల (తగ్గుతున్న విల్వల) పద్ధతి
   (a) తగ్గింపు విలువ పద్ధతి
   (b) రెట్టింపు క్షీణింపు విల్వల పద్ధతి
   (c) సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతి
3. వార్షిక పద్ధతి
4. సింకింగ్ ఫండ్, లేదా తరుగుదల ఫండ్ పద్ధతి
5. బీమా పాలసీ పద్ధతి
6. ఇతర పద్ధతులు

ఈ పాఠ్య భాగంలో మొదటి రెండు పద్ధతులను వివరించడం జరిగింది.

24.4 స్థిర వాయిదాల పద్ధతి

ఈ పద్ధతిని సమాన వాయిదాల పద్ధతి, సరళరేఖా పద్ధతి అని కూడా అనవచ్చు. ఆస్తి జీవిత పర్యంతం, ప్రతీ సంవత్సరం స్థిరమైన సమానమైన మొత్తాన్ని తరుగుదలగా రద్దు చేస్తారు. ఈ తరుగుదలను గ్రాఫ్ గీచినప్పుడు సరళరేఖ ఏర్పడుతుంది. ఈ తరుగుదల మొత్తం ఎంత ఉంటుందంటే ఆస్తి ఉపయోగకర జీవిత కాలానంతరానికి ఆ ఆస్తి విలువ "సున్న" కైనా లేదా శేష విలువకైనా వచ్చిపోవలసి ఉంటుంది. ఆస్తి వ్యయం నుంచి (స్థాపన ఖర్చులు కలిపిన తరువాత), శేష విలువ తీసి ఆ మిగతా మొత్తాన్ని, ఆ ఆస్తి ఎన్ని సంవత్సరాలు పని చేస్తుందో ఆ సంఖ్యతో

భాగించగా వచ్చిన మొత్తమే తరుగుదల మొత్తం. దీన్ని ఈ కింది సూత్రం ద్వారా లెక్కించ వచ్చును.

$$\text{సాంవత్సరిక తరుగుదల} = \frac{\text{ఆస్తి వ్యయం + స్థాపన ఖర్చులు − శేష విలువ}}{\text{ఆస్తి జీవిత కాలం సంవత్సరాలలో}}$$

ఈ పద్ధతిని పాటించినప్పుడు, ఆవ్ని మరమ్మతులను, సవీకరణాలను లాభ నష్టాల ఖాతాకు వేరేగా ఖర్చు రాస్తారు. ఆస్తి పునఃస్థాపన ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అనుసరించే పద్ధతిని బట్టి, అంటే తరుగుదలో లేదా తరుగుదల కోసం ఏర్పాటో; దీన్ని బట్టి "తరుగుదల రాసే పద్ధతులలో" ఇచ్చినట్లుగా అదే చిట్టా పద్దులను రాయవలసి ఉంటుంది. ఈ కింది ఉదాహరణ పై పద్ధతిని ఇంకా వివరిస్తుంది.

ఉదాహరణ – 1

ఉమానాథ్ అండ్ కంపెనీ వారు జనవరి 1, 1986న రూ.10,500 లకు ఒక శీతల స్టోరేజి ప్లాంటును కొని, రూ.500 ఖర్చు పెట్టి దాన్ని స్థాపించారు. ఆ ఆస్తి 4 సంవత్సరాలు పని చేస్తుంది. ఆ తరువాత దాని శేష విలువ రూ. 1,000గా అంచనా కట్టడమైంది. ప్రతి సంవత్సరం ఎంత తరుగుదల రద్దు చేయాలో లెక్కించి, ఆ ప్లాంటు ఖాతా నాలుగు సంవత్సరాలు ఎట్లా కనిపిస్తుందో చూపండి. ఆ ఆస్తివి చివరలో రూ. 850కు అమ్మినట్లుగా ఊహించుకోండి. ఈ నాలుగు సంవత్సరాలు ఆస్తి అప్పుల పట్టీలో ప్లాంటు ఎట్లా కనిపిస్తుందో కూడా చూపండి.

జవాబు

సాంవత్సరిక తరుగుదలను ఈ విధంగా లెక్కిస్తారు:

$$\text{సాంవత్సరిక తరుగుదల} = \frac{\text{ఆస్తి ఖరీదు + స్థాపన ఖర్చులు − శేష విలువ}}{\text{ఆస్తి జీవిత కాలం సంవత్సరాలలో}}$$

$$= \frac{(\text{రూ.}10{,}500 + \text{రూ.}500) - \text{రూ.}1{,}000}{4}$$

$$= \frac{\text{రూ. } 10{,}000}{4}$$

$$= \text{రూ.}2{,}500$$

తరుగుదల పద్ధతిని అవలంభించినట్లయితే :

Dr. **ప్లాంటు ఖాతా** Cr.

1986			రూ.	1986			రూ.
జన.1	To బాంకు		10,500	డిసెం.31	By తరుగుదల		2,500
"	To స్థాపన ఖర్చులు		500	"	By తేల్చిన నిల్వ		8,500
			11,000				11,000
1987				1987			
జన.1	To తెచ్చిన నిల్వ		8,500	డిసెం.31	By తరుగుదల		2,500
"				"	By తేల్చిన నిల్వ		6,000
			8,500				8,500
1988				1988			
జన.1	To తెచ్చిన నిల్వ		6,000	డిసెం.31	By తరుగుదల		2,500
"				"	By తేల్చిన నిల్వ		3,500
			6,000				6,000

BRAOU

1989			1988			
జన.1	To తెచ్చిన విల్వ	3,500	డిసెం.31	By తరుగుదల		2,500
			"	By బాంకు		850
			"	By ఆస్తిఅమ్మకంపై నష్టంఖాతా		150
		3,500				3,500

డిసెంబరు 31, 1986న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
	ప్లాంటు	10,500	
	కూ: స్థాపన ఖర్చులు	500	
		11,000	
	తీ: తరుగుదల	2,500	
			8,500

డిసెంబరు 31, 1987న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ :

		రూ.	రూ.
	ప్లాంటు	8,500	
	తీ. తరుగుదల	2,500	
			6,000

డిసెంబరు 31, 1988న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ :

		రూ.	రూ.
	ప్లాంటు	6,000	
	తీ : తరుగుదల	2,500	
			3,500

డిసెంబరు 31, 1989న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ :

		రూ.	రూ.
	ప్లాంటు	3,500	
	తీ : తరుగుదల	2,500	
		1,000	
	తీ: అమ్మకంపై నష్టాలు	850	
		150	
	తీ: రద్దుచేసిన నష్టం	150	

BRAOU

తరుగుదల కోసం ఏర్పాటు పద్ధతిని అవలంబించినప్పుడు

Dr. **స్లాంబు ఖాతా** **Cr.**

1986		రూ.		1986			రూ.
జన.1	To బాంకు ఖాతా	10,500		డిసెం.31	By తిర్పివ ఏర్పా		11,000
"	To స్థాపన ఖర్చులు	500					
		11,000					11,000
1987				1987			
జన.1	To తెచ్చిన ఏర్పా	11,000		డిసెం.31	By తిర్పివ ఏర్పా		11,000
		11,000					11,000
1988				1988			
జన.1	To తెచ్చిన ఏర్పా	11,000		డిసెం.31	By తిర్పివ ఏర్పా		11,000
		11,000					11,000
1989				1989			
జన.1	To తెచ్చిన ఏర్పా	11,000		డిసెం.31	By తరుగుదల కైపీర్పాటు ఖాతా		10,000
				"	By బాంకు		850
				"	By ఆపత్కమ్మకంపెవ్వంఖాతా		150
		11,000					11,000

డిసెంబరు 31, 1986వ ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
	స్లాంబు	10,500	
	కూ: స్థాపన ఖర్చులు	500	
		11,000	
	తీ: తరుగుదల కోసం ఏర్పాటు	2,500	8,500

డిసెంబరు 31, 1987వ ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
	స్లాంబు	11,000	
	తీ: తరుగుదల కోసం ఏర్పాటు	5,000	6,000

డిసెంబరు 31, 1988వ ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

రూ.			రూ.
	స్లాంబు	11,000	
	తీ: తరుగుదల కోసం ఏర్పాటు	7,500	3,500

BRAOU

డిసెంబరు 31, 1989వ ఉన్న ఆస్తి అమ్మాం పట్టీ

		రూ.	రూ.
	ప్లాంటు	11,000	
	తీ : తరుగుదల కోసం ఏర్పాటు	10,000	
		1,000	
	తీఆప్తిఅమ్మకంపై నమూలు	850	
		150	
	తీ : ఆస్తి రద్దుచేవ అమ్మకంపై నష్టం	150	

స్థిర వాయిదాం పద్ధతి లో లాభాలు

1. ఇది చాలా సులభమై ంది. సులభంగా అర్థం చేసుకోవచ్చు. సులభంగా లెక్కించవచ్చు
2. కొన్ని ఏగతా పద్ధతులలో మాదిరి కాకుండా, ఈ పద్ధతిలో ఆస్తి పుస్తక విలువ "సున్న" వరకు తగ్గవచ్చు.
3. అంచనా కట్టిన దాని జీవిత కాలమంతా సమానంగా ఏర్పాటు జరుగుతుంది. సాధారణంగా ఎక్కువ వాడుకలో ఉండటానికే ఇది తగింది.

స్థిర వాయిదాం పద్ధతిలో లోపాలు

1. ప్రతీ సంవత్సరం తరుగుదల ఖర్చు సమానంగానే ఉంటుంది. కాని మరమ్మతుల నివీకరణాల ఖర్చు ఆస్తి వయస్సు పెరుగుతున్న కొద్దీ పెరుగుతూ ఉంటుంది. దీని వల్ల మొదటి సంవత్సరాలలో (తరుగుదల, మరమ్మత్తులు, నవీకరణాలు కలిపి) లాభ నష్టాల ఖాతాకు మొత్తం ఖర్చు తక్కువగా ఉంటుంది. తరువాత సంవత్సరాలలో ఎక్కువగా ఉంటుంది.
2. ఆస్తులను అదనంగా కొన్నప్పుడు తిరిగి లెక్కింపులు చేయవలసి ఉంటుంది. ఎందుకంటే కొత్త ఆస్తి జీవిత కాలం పాతదాని లాగా ఉండదు కాబట్టి.
3. కొన్ని పద్ధతులలో తీసుకోవల్సిగా, ఆస్తి కొవడం కోసం వినియోగించిన సొమ్ముపై వడ్డీని లెక్కలోకి తీసుకోలేదు.

అవగాహన ప్రశ్నలు ---- 1

1. స్థిర వాయిదాల పద్ధతి ప్రకారంగా తరుగుదల మొత్తం ప్రతీ సంవత్సరం;
   1) తగ్గుతూ వస్తుంది
   2) పెరుగుతూ ఉంటుంది.
   3) సమానంగా (స్థిరంగా) ఉంటుంది.

ii) స్థిర వాయిదాల పద్ధతి కింద తరుగుదలను లెక్కించే మాత్రాన్ని ఇవ్వండి.

24.5 క్రమక్షీణ విల్వాల లేదా తగ్గుతున్న విల్వాల పద్ధతి

స్థిర వాయిదాల పద్ధతిలో ముఖ్య లోపం ఏమిటంటే (మరమ్మతులు, నవీకరణాలు కలిపి) లాభ నష్టాల ఖాతా వివిధ సంవత్సరాలలో భారం అనుపాత పద్ధతిలో ఉండదు. ఈ లోపాన్ని సవరించడానికి తగ్గుతున్న వాయిదాం పద్ధతిని

కనుక్కొన్నారు. ఈ పద్ధతి వల్ల ప్రతీ సంవత్సరం తరుగుదల తగ్గుతూ, మరమ్మతులు నవీకరణాలు పెరుగుతూ ఉంటాయి కాబట్టి లాభ నష్టాల ఖాతాపై భారం ప్రతీ సంవత్సరం సమానంగా ఉంటుంది.

ఈ తగ్గుతున్న నిల్వల పద్ధతిలో మరో మూడు పద్ధతులున్నాయి.

i) తగ్గింపు విలువ పద్ధతి.
ii) రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి.
iii) సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతి.

24.5.1 తగ్గింపు విలువ పద్ధతి

ఈ పద్ధతిలో ప్రతి సంవత్సరం ఖర్చు రాయవలసిన తరుగుదలను, సంవత్సర ప్రారంభంలో ఉన్న ఆస్తి డెబిట్ నిల్వపై కొంత శాతంగా తీసుకొంటారు. తరుగుదల లెక్కించవలసిన శాతం స్థిరంగా ఉంటుందని గమనించాలి. అయితే క్రమంగా క్షీణిస్తున్న నిల్వపై తరుగుదలను లెక్కిస్తారు కాబట్టి, సంవత్సరం తరవాత సంవత్సరం తరుగుదల క్షీణిస్తూ ఉంటుంది. ప్రతి సంవత్సరం తరుగుదలను తగ్గిన విలువపై లెక్కిస్తారు కాబట్టి దీన్ని తగ్గింపు విలువ పద్ధతి అంటారు.

ఈ పద్ధతిలో కూడా మరమ్మతులకు, నవీకరణాలకు విడిగా ఖర్చు రాసుకోవలసి ఉంటుంది. అదే విధంగా ఆస్తి పునఃస్థాపనకు కూడా విడిగా ఏర్పాటు చేసుకోవాలి.

ఈ పద్ధతిలో అవసరమైన చిట్టా పద్దులు, ఈ భాగం ప్రారంభంలో "తరుగుదల రాసే పద్ధతుల" కింద వివరించినట్లుగానే ఉంటాయి. ప్రతి సంవత్సరం కేవలం తరుగుదల మొత్తం మాత్రమే మారుతూ ఉంటుంది.

ఉదాహరణ – 2

ఉదాహరణ – 1లో, స్థిర వాయిదాల పద్ధతి కింది ఇచ్చిన అభ్యాసాన్నే ఇక్కడ లెక్కిద్దాం. ఎందుకంటే రెండు పద్ధతులలో మధ్య ఉన్న ఆస్తి ఖాతాలో కనిపించే తేడాలను గమనించవచ్చు. తరుగుదల రాయవలసిన శాతాన్ని $33\frac{1}{3}$ గా తీసుకోవాలని ఊహించుకొందాం. తగ్గింపు విలువ పద్ధతిపై తరుగుదలను లెక్కించినప్పుడు ఆస్తి ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ (ఆస్తికి సంబంధించినంత వరకు) ఇట్లా కనిపిస్తాయి.

జవాబు

ప్లాంటు ఖాతా

1986		రూ.	1986			రూ.
జన.1	To బాంకు	10,500	డిసెం.31	By తరుగుదల ఖాతా		3,667
"	To స్థాపన ఖర్చులు	500	"	" తేల్చిన నిల్వ		7,333
		11,000				11,000
1987			1987			
జన.1	Toతెచ్చిన నిల్వ	7,333	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,444
			"	" తేల్చిన నిల్వ		4,889
		7,333				7,333
1988			1988			
జన.1	Toతెచ్చిన నిల్వ	4,889	డిసెం.31	By తరుగుదల ఖాతా		1,630
"			"	" తేల్చిన నిల్వ		3,259
		4,889				4,889

BRAOU

1989			1989			
జన.1	To తెచ్చిన నిల్వ	3,259	డిసెం.31	By తరుగుదల ఖాతా		1,086
			"	By బాంకు ఖాతా		850
			"	Byలాభనష్టాల ఖాతా రద్దు చేసిన నష్టం		1,323
		3,259				3,259

డిసెంబరు 31, 1986 న ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
	ప్లాంటు	10,500	
	కూ : స్థాపన ఖర్చులు	500	
		11,000	
	తీ : తరుగుదల	3,667	7,333

డిసెంబరు 31, 1987 న ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
	ప్లాంటు	7,333	
	తీ : తరుగుదల	2,444	
			4,889

డిసెంబరు 31, 1988 న ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
	ప్లాంటు	4,889	
	తీ : తరుగుదల	1,630	
			3,259

డిసెంబరు 31, 1989 న ఆస్తి అప్పుల పట్టీ

		రూ.	రూ.
	ప్లాంటు	3,259	
	తీ : తరుగుదల	1,086	
		2,173	
	తీ : అమ్మకంపై వసూలు	850	
		1,323	
	తీ : రద్దు చేసిన నష్టం	1,323	
			--

పై ఉదాహరణమంచి 33 1/3 శాతంతో తరుగుదల లెక్కించినప్పటికీ (స్థిర వాయిదాల పద్ధతిలో 25% తీసుకొన్నాం) వాలుగు సంవత్సరాల తరవాత కూడా మొత్తం ధరము తిరిగి రాబట్టుకోలేకపోయామని గమనించాలి.

BRAOU

తరుగుదలను చాలా కాలం లెక్కించినప్పటికీ ఆస్తి విలువను కేవలం శూన్యానికి దగ్గరగా మాత్రమే తగ్గించడ మవుతుందని గ్రహించాలి. ఇది కూడా చాలా ఎక్కువ రేటును ఉపయోగించినప్పుడు మాత్రమే సంభవం. అట్లా ఎక్కువ రేటును ఉపయోగించి నప్పుడు మొదటి కొద్ది సంవత్సరాలలో భారం ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, మొదటి సంవత్సరాలలో మరమ్మతుల ఖర్చులు తక్కువ ఉండి తరవాత సంవత్సరాలలో తగినంత ఎక్కువ ఉండే సందర్భాలలో ఈ పద్ధతి మంచి ఫలితాలను ఇస్తుంది. ఎందుకంటే తరుగుదల దీనికి వ్యతిరేకంగా ఉంటుంది. కాబట్టి, దీని వల్ల ఆస్తి జీవిత కాలంలో లాభ నష్టాల ఖాతకు మొత్తం డెబిట్ (అంటే తరుగుదల మరమ్మతులు కలిసి) ఇంచుమించు సమానంగా ఉంటుంది. ఆదాయపు పన్ను అధికారులు కూడా తరుగుదల అలవెన్సును ఈ విధంగానే అనుమతిస్తారు.

ఈ పద్ధతి వల్ల ప్రయోజనాలు :

1. తరుగుదల, మరమ్మతులు కలిసినప్పుడు ప్రతి సంవత్సరం లాభ నష్టాల ఖాతకు మొత్తం ఖర్చు సాధ్యమైనంత వరకు సమానంగా ఉండేటట్లు చేస్తుంది.

2. ఆదాయపు పన్ను చట్టం కింద అనుమతించిన పద్ధతి ఇది.

ఈ పద్ధతి వల్ల నష్టాలు :

1. ఈ పద్ధతి ఆస్తి పుస్తక విలువను శూన్యానికిగాని శేష విలువకు గాని తగ్గించలేదు.

2. సరయిన తరుగుదల రేటును నిర్ణయించడం కష్టం. రేటు ఎక్కువగా ఉన్నట్లయితే మొదటి సంవత్సరాలలో ఎక్కువ వ్యత్యాసంతో ఖర్చు రాసే అపాయం ఉంది.

3. ఆస్తిపై పెట్టిన పెట్టుబడిపై రావలసిన వడ్డీని లెక్కలోకి తీసుకోలేదు.

24.5.2 రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి.

ఈ పద్ధతిలో కూడా తరుగుదలను కాల ప్రారంభంలో ఉన్న తగ్గించిన నిల్వపైనే లెక్కిస్తారు. అయితే తరుగుదల రేటును మాత్రం తగ్గింపు నిల్వల పద్ధతిలో మాదిరి కాక, సరళ రేఖా పద్ధతిలోని రేటుకు రెట్టింపుగా తీసుకొంటారు. ఈ పద్ధతిలో రేటును లెక్కించేటప్పుడు శేష విలువ ఏమైనా ఉంటే దాన్ని లెక్కలోకి తీసుకోరు. ఉదాహరణ – 1లోని అభ్యాసానికి రేటును ఈ విధంగా లెక్కించవచ్చు.

తరుగుదల కట్టవలసిన ఆస్తి వ్యయం (స్థాపన ఖర్చులతో కలసి) = రూ. 11,000

అంచనా కట్టిన జీవితకాలం = 4 సంలు

సంవికి తరుగుదల $= \frac{11,000}{4} = 2,750$

సరళరేఖా పద్ధతిలో తరుగుదల రేటు $= \frac{100 \times 2750}{11,000} = 25\%$

రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతిలో
తరుగుదల రేటు = 2×25 = 50% (సంవత్సర ప్రారంభంలో ఉన్న నిల్వపైన)

నాలుగు సంవత్సరాల కాలంలో రద్దు చేసే తరుగుదల ఈ విధంగా ఉంటుంది.

	ప్రారంభంలో నిల్వ రూ.	రేటు	తరుగుదల రూ.
మొదటి సంవత్సరం	11,000	50%	5,500
రెండో సంవత్సరం	5,500	50%	2,750
మూడో సంవత్సరం	2,750	50%	1,375
నాలుగో సంవత్సరం	1,375	50%	688
ఆస్తి జీవితకాలానంతరం మిగిలిన నిల్వ	687		

 చిట్టా పద్దులు, తరుగుదల రాసే పద్ధతుల్లో వివరించిన మాదిరిగానే ఉంటాయి. ఆస్తి ఖాతా ఈ విధంగా కనిపిస్తుంది.

BRAOU

ప్లాంటు ఖాతా

1986			రూ.	1986			రూ.
జన.1	To బాంకు		10,500	డిసెం.31	By తరుగుదల ఖాతా		5,500
"	To స్థాపన ఖర్చులు		500	"	" తేల్చిన విల్వ		5,500
			11,000				11,000
1987				1987			
జన.1	To తెచ్చిన విల్వ		5,500	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,750
				"	" తేల్చిన విల్వ		2,750
			5,500				5,500
1988				1988			
జన.1	To తెచ్చిన విల్వ		2,750	డిసెం.31	By తరుగుదల ఖాతా		1,375
				"	" తేల్చిన నిల్వ		1,375
			2,750				2,750
1989				1989			
జన.1	To తెచ్చిన విల్వ		1,375	డిసెం.31	By తరుగుదల ఖాతా		688
"	" ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా		163	"	By బాంకు ఖాతా		850
			1,538				1,538

24.5.3 సంవత్సరాల సంఖ్యామొత్తపు పద్ధతి

ఈ పద్ధతి తగ్గింపు విలువ పద్ధతి కంటె మెరుగైంది. దీనిలో కూడా తరుగుదల ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. కాని తరుగుదలను సంవత్సర ప్రారంభ విల్వపై లెక్కించరు. దీని రేటు క్రమంగా తగ్గుతూ ఉంటుంది. ఈ రేటును ఆస్తి కొన్న ధరపై లెక్కించడం వల్ల ఆస్తి విలువ శూన్యానికి తగ్గే అవకాశముంది. ఈ పద్ధతిలో వ్యక్తిగత సంవత్సరాలను (ఆస్తి జీవిత కాలంలో) అవరోహణ క్రమంలో లవంగానూ, ఆస్తి మొత్తం జీవిత కాలం హారం గానూ తీసుకొని, ఈ లబ్ధమూలంతో మూలధనను హెచ్చవేస్తారు (గుణిస్తారు). పైన చెప్పిన ఉదాహరణ - 1లో ,

తరుగుదల కట్టవలసిన ఆస్తి ధర = రూ. 10,000 (రూ.10,500+500 - 1000)
ఆస్తి జీవిత కాలం = 4 సంలు.
* సంవత్సరాల సంఖ్య మొత్తం = 1 + 2+ 3 + 4 = 10 దీన్ని హారంగా తీసుకొంటారు.

వ్యక్తిగత సంవత్సరాలు అంటే 1,2,3,4, అవరోహణ క్రమంలో లవంగా తీసుకొంటారు.

ప్రతి సంవత్సరం రద్దు చేసే తరుగుదల ఇట్లా ఉంటుంది :

రూ.

మొదటి సం॥ = రూ. 10,000 $\times \frac{4}{10}$ = 4,000

రెండో సం॥ = రూ. 10,000 $\times \frac{3}{10}$ = 3,000

మూడో సం॥ = రూ. 10,000 $\times \frac{2}{10}$ = 2,000

BRAOU

$$\text{వాలుగో సం} = \text{రూ. } 10{,}000 \times \frac{1}{10} = 1{,}000$$

చిట్టా పద్దులు, "తరుగుదల రాసే పద్ధతులలో వివరించినట్లుగానే ఉంటాయి" అన్న శీర్షిక ఇట్లా ఉంటుంది.

---

* సంవత్సరాల సంఖ్యా మొత్తాన్ని కింది సూత్రం ద్వారా కూడా కనుక్కోవచ్చు.

$$S = \frac{n(n+1)}{2}$$

s అంటే సంవత్సరాల సంఖ్యా మొత్తం
n అంటే సంవత్సరాలు (అంచనా కట్టిన జీవిత కాలం)

ప్లాంటు ఖాతా

1986			రూ.	1986			రూ.
జన.1	To బాంకు		10,500	డిసెం.31	By తరుగుదల ఖాతా		4,000
"	To స్థాపన ఖర్చులు		500	"	" తేల్చిన నిల్వ		7,000
			11,000				11,000
1987				1987			
జన.1	To తెచ్చిన నిల్వ		7,000	డిసెం.31	By తరుగుదల ఖాతా		3,000
				"	" తేల్చిన నిల్వ		4,000
			7,000				7,000
1988				1988			
జన.1	To తెచ్చిన నిల్వ		4,000	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,000
				"	" తేల్చిన నిల్వ		2,000
			4,000				4,000
1989				1989			
జన.1	To తెచ్చిన నిల్వ		2,000	డిసెం.31	By తరుగుదల ఖాతా		1,000
				"	By బాంకు ఖాతా		850
				"	" ఆస్తి అమ్మకంపై నష్టం ఖాతా		150
			2,000				2,000

పై మూడు పద్ధతులలో అంటే తగ్గింపు విలువ పద్ధతి, రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి, సంవత్సరాల సంఖ్యా పద్ధతులలో తరుగుదలను లెక్కించే విధానం, తరుగుదల మొత్తం మాత్రమే వేరుగా ఉంటాయి. అందువల్ల లాభ నష్టాల ఖాతాకు ఖర్చు రాసే తరుగుదల మొత్తం మాత్రం ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. కొన్ని ఆస్తులు కాలం గడుస్తున్న కొద్దీ క్షీణిస్తున్న సామర్థ్యాన్ని కనబరుస్తాయి. ఈ మూడు తరుగుతున్న నిల్వ పద్ధతులు ఆ ఆస్తులకు ఎక్కువ ఉపయోగకరంగా ఉంటాయి. ఈ పద్ధతులు, ప్రారంభంలో మరమ్మతు ఖర్చులు తక్కువగానూ, తదుపరి సంవత్సరాలలో ఎక్కువగానూ ఉండేటప్పుడు కూడా ఎక్కువ ఉపయోగకరంగా ఉంటాయి.

అవగాహన ప్రశ్న – 2

కింద ఇచ్చిన వాటిలోనుంచి సరియైన సమాధానం రాయండి.

తగ్గుతున్న నిల్వల పద్ధతి ప్రకారం సంవత్సర సంవత్సరానికి. తరుగుదల ఏ విధంగా మార్పు చెందుతుంది.

a) ఏర్పాటు చేసిన తరుగుదల మొత్తం తగ్గుతూ ఉంటుంది.
b) తరుగుదల ఏర్పాటు చేసే శాతం తగ్గుతూ ఉంటుంది.
c) తరుగుదల ఏర్పాటు చేసే శాతం, ఏర్పాటు చేసిన తరుగుదల మొత్తం రెండూ తగ్గుతూ ఉంటాయి.

BRAOU

24.6 పద్ధతిలో మార్పు

ఈ భాగంలో రెండు ముఖ్య పద్ధతులను గురించి తెలుసుకొన్నాం, అవి :

i) స్థిర వాయిదాల లేదా సరళరేఖా పద్ధతి.
ii) తగ్గుతున్న నిల్వల లేదా తగ్గుతున్న వాయిదాల పద్ధతి.

ఒక్కొక్కప్పుడు స్థిర వాయిదాల పద్ధతి నుంచి తగ్గుతున్న నిల్వల పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతికి (లేదా దీని నుంచి దానికి) గడచిన తేదీ నుంచి మారుస్తారు. ఆ సమయంలో రెండు పద్ధతులలోను విడిగా ఆస్తి సేకరించిన తేదీ నుంచి ఏ తేదీ నుంచి మారుస్తున్నారో ఆ తేదీ వరకు తరుగుదలను లెక్కించాలి. మార్పు చెందిన పద్ధతిలో మార్పు జరిగిన తేదీకి ఆస్తి ఖాతాలో కొత్త విలువకు ఆస్తి కవబడటానికి, లాభనష్టాల ఖాతాకి డెబిట్ లేదా క్రెడిట్ చేస్తూ, తరుగుదలలో తేడా మొత్తాన్ని ఆస్తి ఖాతాలో ప్రస్తుత ఆస్తి విలువకు సర్దుబాటు చేస్తారు.

కింది ఉదాహరణ ఈ విషయాన్ని విశద పరుస్తుంది.

ఉదాహరణ – 3

1-1-1986 న మారుతి లి॥ వారు రూ. 60,000 లకు ఒక యంత్రాన్ని కొన్నారు. తగ్గింపు నిల్వల పద్ధతిలో దానిపై 10% చొప్పున తరుగుదల రద్దు చేశారు. 1-1-1989న వారు, తరుగుదల రేటును అల్లాగే ఉంచుతూ తగ్గింపు నిల్వల పద్ధతి నుంచి సరళ రేఖా పద్ధతికి తరుగుదల రాయడం కోసం మార్చడానికి తీర్మానించారు. 1986 నుంచి 1989 వరకు ఆస్తి ఖాతాను చూపండి.

యంత్రం ఖాతా

		రూ.			రూ.
1986 జన.1	To బాంకు ఖాతా	60,000	1986 డిసెం.31	By తరుగుదల ఖాతా (రూ. 60,000పై 10%)	6,000
			"	" తెల్చిన నిల్వ	54,000
		60,000			60,000
1987 జన.1	To తెచ్చిన నిల్వ	54,000	1987 డిసెం.31	By తరుగుదల ఖాతా (రూ. 54,000పై 10%)	5,400
			"	" తెల్చిన నిల్వ	48,600
		54,000			54,000
1988 జన.1	To తెచ్చిన నిల్వ	48,600	1988 డిసెం.31	By తరుగుదల ఖాతా (రూ. 48,600పై 10%)	4,860
			"	" తెల్చిన నిల్వ	43,740
		48,600			48,600
1989 జన.1	To తెచ్చిన నిల్వ	43,740	1989 డిసెం.31	By తరుగుదల ఖాతా (రూ. 60,000పై 10%)	6,000
				" లాభనష్టాల ఖాతా (రూ. 43,740-42,000)	1,740
				" తెల్చిన నిల్వ	36,000
		43,740			43,740
1990 జన.1	To తెచ్చిన నిల్వ	36,000			

BRAOU

సరళ రేఖా పద్ధతిలో 1.1.1989న యంత్రం విలువ :

1-1-1986 కొన్న ధర	రూ. 60,000
1986కు తరుగుదల రూ. 60,000 పై 10%	6,000
1-1-1987 విల్వ	రూ. 54,000
1987కు తరుగుదల రూ. 60,000 పై 10%	6,000
1-1-1988 న విల్వ	రూ. 48,000
1988కు తరుగుదల రూ. 60,000 పై 10%	6,000
1-1-1989 విల్వ :	42,000

తగ్గింపు నిల్వల పద్ధతిలో ఆస్తి విలువ మార్పు చెందవలసిన తేదీకి అంటే 1-1-1989 నాటికిపై ఉదాహరణలో రు.43,740 ఉంది. కాని సరళరేఖా పద్ధతి అవలంబిస్తే ఆ తేదీన దాని విలువ రు.42,000 మాత్రమే ఉండి ఉండేది. ఆస్తి విలువను సరళరేఖా పద్ధతిలో ఉండే నిల్వకు తీసుకు రావడానికి లాభనష్టాల ఖాతాకు రు.1,740 డెబిటు చేసి ఆస్తి ఖాతాకు అంత మొత్తాన్ని క్రెడిట్ చేయవలసి ఉంటుంది.

తరుగుదల ఇతర పద్ధతులను తరువాత భాగంలో వివరించండి.

24.7 వార్షిక పద్ధతి

ఈ పద్ధతి ఆస్తి ప్రయోజనంలో తగ్గుదలనే కాకుండా ఆ ఆస్తిని కొనడానికి పెట్టుబడి పెట్టిన మొత్తంపై నష్టపోయే వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటుంది. ఆస్తిపై పెట్టుబడి పెట్టిన మొత్తం ఆ ఆస్తిపై పెట్టుబడి పెట్టకుండా ఉంటే కొంత వడ్డీని ఆర్జించి ఉండేది. అందువల్ల వదులుకున్న వడ్డీని కూడా లెక్కలోకి తీసుకోవాలి. ఈ పద్ధతిలో సంవత్సర ప్రారంభంలో ఉన్న (తగ్గుతున్న) ఆస్తి విలువపై సాంవత్సరిక వడ్డీని లెక్క కట్టి ప్రతి సంవత్సరం ఆస్తి ఖాతకు ఖర్చు రాసి ఆస్తి విలువను వడ్డీని నిర్ణీతమైన కొంత కాలంలో మొత్తం రద్దు చేస్తారు, ప్రతి సంవత్సరం రద్దు చేసే తరుగుదల సమానంగా ఉంటుంది. కాని డెబిట్ చేసే వడ్డీ మాత్రం ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. ప్రతి సంవత్సరం తరుగుదల రాయవలసిన స్థిరమైన మొత్తాన్ని వార్షిక పట్టీల నుంచి లెక్కిస్తారు. దాని కొంత భాగాన్ని కింద ఈయడమైంది.

వార్షిక పద్ధతిలో రూ. 1/- రద్దు చేయడానికి అవసరమైన మొత్తం :

సంవత్సరాలు	3 శాతం	4శాతం	5శాతం
3	0.353530	0.360348	0.367208
4	0.269027	0.275490	0.282011
5	0.218354	0.224627	0.230974
10	0.117230	0.123290	0.129504
15	0.083766	0.089941	0.096342

రూ. 3,000 కొలను 5 సంవత్సరాల కాలంలో వార్షిక పద్ధతిలో తరుగుదల కట్టవలసి ఉంది, సంవత్సరానికి 5% వడ్డీని, లెక్కించవలసివస్తే సాంవత్సరిక తరుగుదల మొత్తం ఈ విధంగా లెక్కించాలి. పైన ఇచ్చిన వార్షిక పట్టీల భాగం నుంచి 5 సంవత్సరల కాలంలో, 5% వడ్డీని ఆర్జించే రూ. 1/- మొత్తాన్ని రద్దుచేయడానికి, ప్రతి సంవత్సరం రద్దు చేయవలసిన మొత్తం రూ. 0.230974. రూ. 3,000 లను రద్దు చేయడానికి రూ. 3,000లను 0.230974తో గుణించాలి. అంటే సంవత్సరానికి ఖర్చు రాయవలసిన మొత్తం రూ. 692.92 (అంటే 3,000×0.230974).

 ఇప్పుడు ఒక ఉదాహరణను తీసుకొని ఆస్తి ఖాతా ఏ విధంగా కనిపిస్తుందో చూద్దాం.

BRAOU

ఉదాహరణ : 4

జనవరి 1, 1986 న, ఒక వ్యాపారంలో రూ. 10,000 లతో ఒక యంత్రాన్ని కొన్నారు. దాన్ని అంచనా కట్టిన జీవిత కాలం 5 సంవత్సరాలు, సంవత్సరానికి 5 శాతం వడ్డీని లెక్కిస్తూ, వార్షిక పద్ధతిలో తరుగుదల కాట్టాలని నిర్ణయించారు. వార్షిక పట్టీల ప్రకారం, 5% వడ్డీతో, 5 సంగల కాలంలో రూ. 1/– రద్దుచేయడానికి ప్రతీ సంవత్సరం ఖర్చు రాయవలసిన మొత్తం రూ.0.230974. ఆస్తి పూర్తిగా రద్దు అయ్యేంతవరకూ చిట్టా పద్దులను, యంత్రం ఖాతాను చూపండి.

జవాబు

ప్రతి సంవత్సరం ఖర్చు రాయవలసిన మొత్తం. = 10,000 ×0.230974 = 2309.74
= రూ. 2310 (దగ్గరగా)

చిట్టా

తేది	వివరాలు	ఆ.పు	Dr	Cr
			రూ.	రూ.
1986				
జన. 1	యంత్రం ఖాతా Dr		10,000	
	To బాంకు			10,000
	(యంత్రం కొన్నందుకు)			
డిసెం.31	యంత్రం ఖాతా Dr		500	
	To వడ్డీ ఖాతా			500
	(యంత్రం పై పెట్టుబడి పెట్టిన మొత్తంపై వడ్డీకి)			
డిసెం.31	తరుగుదల ఖాతా Dr		2,310	
	To యంత్రం ఖాతా			2,310
	(యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు)			
1987				
డిసెం.31	యంత్రం ఖాతా Dr		410	
	To వడ్డీ ఖాతా			410
	(సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి నిల్వపై వడ్డీ)			
డిసెం.31	తరుగుదల ఖాతా Dr		2,310	
	To యంత్రం ఖాతా			2,310
	(యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు)			
1988				
డిసెం.31	యంత్రం ఖాతా Dr		315	
	To వడ్డీ ఖాతా			315
	(యంత్రం ఖాతాలోసంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి నిల్వపై వడ్డీకి)			
డిసెం.31	తరుగుదల ఖాతా Dr		2,310	
	Toయంత్రం ఖాతా			2,310
	(యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు)			

BRAOU

1989				
డిసెం.31	యంత్రం ఖాతా Dr		215	
	To వడ్డీ ఖాతా			215
	(యంత్రం ఖాతాలోసంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి విల్వపై వడ్డీకి)			
డిసెం.31	తరుగుదల ఖాతా Dr		2,310	
	To యంత్రం ఖాతా			2,310
	(యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు)			
1990				
డిసెం.31	యంత్రం ఖాతా Dr		110	
	To వడ్డీ ఖాతా			110
	(యంత్రం ఖాతాలోసంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి విల్వపై వడ్డీకి)			
డిసెం.31	తరుగుదల ఖాతా Dr		2,310	
	Toయంత్రం ఖాతా			2,310
	(యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు)			

గమనిక : 1. ప్రతీ సంవత్సరం అన్ని స్థిరాస్తులపైన మొత్తం తరుగుదలను లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తూ, తరుగుదల ఖాతాకు క్రెడిట్ చేస్తూ, లాభనష్టాల కాతాకు మళ్ళిస్తారు.

2. ప్రతీ సంవత్సరం వడ్డీ ఖాతాలోని క్రెడిట్ నిల్వను లాభనష్టాల కాతాకు మళ్ళిస్తారు.

3. వార్షిక మొత్తం రూ. 2309.74ను రూ. 2,310/- గా తీసుకోవడమైంది. అదే విధంగా ప్రతీ సంవత్సరపు వడ్డీ మొత్తాన్ని కూడా దగ్గర రూపాయకు సవరించడమైంది.

4. ఆఖరి సంవత్సరం ఆస్తి ఖాతాలో ఎంత మొత్తం ఉంటే అంత మొత్తాన్ని తరుగుదలగా రద్దుచేయాలి. కొన్ని సమయాల్లో , సవరణవల్ల ఆ మొత్తం వార్షిక మొత్తం కంటే కొంచెం ఎక్కువగానో తక్కువగానో ఉండవచ్చు. ఈ అభ్యాసంలో మాత్రం ఆఖరు సంవత్సరం రాయవలసిన మొత్తం కూడా రూ.2310 లే ఉంది. (రూ.2,200 + 110) ఈ మొత్తం ప్రతీ సంవత్సరం రద్దుచేయవలసిన తరుగుదల మొత్తంతో సమానంగా ఉంది. (యంత్రం ఖాతా చూడండి.).

Dr. **యంత్రం ఖాతా** Cr.

1986			రూ.	1986			రూ.
జన.1	To బాంకు ఖాతా		10,000	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,310
డిసెం.31	To వడ్డీ ఖాతా		500	"	By తేల్చిన నిల్వ		8,190
			10,500				10,500
1987				1987			
జన.1	To తెచ్చిన నిల్వ		8,190	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,310
డిసెం.31	To వడ్డీ ఖాతా		410	డిసెం.31	By తేల్చిన నిల్వ		6,290
			11,000				11,000
1988				1988			
జన.1	To తెచ్చిన నిల్వ		6,290	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,310
డిసెం.31	To వడ్డీ ఖాతా		315	డిసెం.31	By తేల్చిన నిల్వ		4,295
			6,605				6,605

BRAOU

1989				1989			
జన.1	To తెచ్చిన నిల్వ		4,295	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,310
డిసెం.31	To వడ్డీ ఖాతా		215	డిసెం.31	By తేల్చిన నిల్వ		2,200
			4,510				4,510
1990				1990			
జన.1	To తెచ్చిన నిల్వ		2,200	డిసెం.31	By తరుగుదల ఖాతా		2,310
డిసెం.31	To వడ్డీ ఖాతా		110				
			2,310				2,310

వ్యాపారం వెలుపల పెట్టుబడి అవసరం లేవప్పుడు ఈ పద్ధతి చాలా శాస్త్రీయంగా ఉంటుంది. దీని వల్ల నష్టాలు ఏమంటే :

1. ప్రతీ సంవత్సరం తరుగుదల సమానమైనప్పటికీ క్రెడిట్ చేసే వడ్డీ ప్రతీ సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. కాబట్టి, లాభనష్టాల ఖాతాకు నికర ఖర్చు (అంటే తరుగుదల డెబిట్ వైపు, వడ్డీ క్రెడిట్ వైపు) ప్రతీ సంవత్సరం పెరుగుతూ ఉంటుంది.
2. ఆస్తికి చేర్పులు ఎప్పుడైన చేస్తే తిరిగి లెక్కించవలసి ఉంటుంది.
3. ఆస్తి జీవిత కాలంలో అంత మొత్తాన్ని రద్దుచేసినప్పటికి మొదటి సంవత్సరాలలో పుస్తక విలువ (వడ్డీతో కలిసి) ఆస్తి వాస్తవిక విలువకంటే ఎక్కువ ఉంటుంది.
4. ప్రతీ సంవత్సరం ఆస్తి ఖాతాలో ఉన్న ప్రారంభ నిల్వపై వడ్డీని లెక్కించవలసిన అవసరం ఉండటం వల్ల ఈ పద్ధతిలో ఎక్కువ లెక్కింపులు చేయవలసి ఉంటుంది.

పెట్టుబడిపై నష్టపోయే వడ్డీని ఈ పద్ధతి గుర్తించినప్పటికీ ఆచరణలో ఇది అరుదుగా కనిపిస్తుంది.

24.7 తరుగుదల ఫండ్ పద్ధతి

ఈ పద్ధతిని సింకింగ్ ఫండ్ పద్ధతి అని కూడా అంటారు. సింకింగ్ ఫండ్ పద్ధతి గురించిసింకింగ్‌ఫండ్ అనే యూనిట్‌లో ఇది వరకే తెలుసుకొన్నాయి. ఆస్తి పునఃస్థాపన కోసం ఏర్పాటు చేయవలసి వచ్చినప్పుడు ఈ పద్ధతిని అవలంబిస్తారు. ఈ పద్ధతిలో కొంత స్థిరమైన మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు ప్రతీ సంవత్సరం చార్జ్ చేస్తూ, తరుగుదల ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ప్రతీ సంవత్సరం అలా చేసే మొత్తాన్ని బయటి సెక్యూరిటీలలో పెట్టుబడి పెడతారు. ఈ పెట్టుబడిని చెక్కవడ్డీతో చెర్చి పెడతారు. ఆస్తి జీవితానంతరం, ఆ సెక్యూరిటీలను అమ్మితే రాయి వచ్చిన ఆస్తి పునఃస్థాపనకు అవసరమైన మొత్తం లభిస్తుంది. ఆస్తిఖాతాలో, ఆస్తి జీవితకాలాంతం వరకు మూల విలువకే కనిపిస్తూ ఉంటుంది. చివరలో తరుగుదల ఫండ్ ఖాతాలో ఉన్న నిల్వను ఆస్తిఖాతాకు బదిలీ చేసి ఆస్తి ఖాతాను మూసివేస్తారు.

సెక్యూరిటీలు కొంత వడ్డీని ఆర్జిస్తూంటాయి కాబట్టి, ఆస్తి పూర్తి మొత్తాన్ని తరుగుదలగా రాయవలసిన అవసరం లేదు. అంతకంటే కొంత తక్కువ మొత్తం సరిపోతుంది. చివరకు, రద్దుచేసిన తరుగుదల మొత్తం, సెక్యూరిటీలపై సంపాదించిన వడ్డీ కలసి ఆస్తి మూల ధరకు సమానంగా ఉండాలి. అందువల్ల ఈ పద్ధతికో తరుగుదల మొత్తం మిగతా పద్ధతులలోని తరుగుదల మొత్తం కంటే తక్కువగా ఉంటుంది. అంతే కాకుండా ఆస్తి జీవిత కాలానంతరం, పునఃస్థాపనకవసరమైన ధనాన్ని సమకూర్చే అదనపు ప్రయోజనం కూడా ఈ పద్ధతిలో ఉంది.

ప్రతిపాదించిన పెట్టుబడులపై వడ్డీని (స్థిరమైన రేటుతో) తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ప్రతీ సంవత్సరం రద్దు చేయవలసిన తరుగుదల మొత్తాన్ని సింకింగ్ ఫండ్ పట్టికను చూసి తెలుసుకోవలసిన అవసరముంది. సింకింగ్ ఫండ్ పట్టిక కొంత భాగాన్ని ఇక్కడ ఇవ్వడమైంది.

BRAOU

సింకింగ్ ఫండ్ పట్టీ

రూ. 1/- అయ్యేందుకు కాలక్రమంగా చేయవలసిన డిపాజిట్టు

సంవత్సరాలు	3 శాతం	4శాతం	5శాతం	6 శాతం
3	0.323530	0.320348	0.317209	0.314110
5	0.188355	0.184627	0.180975	0.117396
8	0.112456	0.108528	0.104722	0.101036
10	0.087231	0.083291	0.079505	0.075868
20	0.037216	0.033582	0.030243	0.027185

ఉదాహరణకు 3 సంవత్సరాల కాలంలో రూ. 50,000/- రద్దు చేయవలసి ఉంటుందని సాంవత్సరిక తరుగుదల మొత్తాన్ని 3% వడ్డీ ఆర్జించే బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టవలసి ఉంటుందనీ అనుకుంటే ప్రతీ సంవత్సరం ఖర్చు రాయవలసిన తరుగుదల మొత్తాన్ని ఈ విధంగా లెక్కించాలి. పైన ఇచ్చిన పట్టీ భాగం నుంచి పెట్టుబడులు 3% వడ్డీని ఆర్జించినట్లయితే 3 సంవత్సరాలకు, ప్రతీ సంవత్సరం రూ. 0.323530 పెట్టుబడి పెట్టాలని తెలుసుకోవచ్చు. రూ. 50,000లకు, ప్రతీ సంవత్సరం రద్దు చేయవలసిన తరుగుదల
మొత్తం = 50,000 × 0.323530 = రూ.16,176.50.

ఈ పద్ధతిలో రాయవలసిన చిట్టా పద్దులు ఇట్లా ఉంటాయి.

1. మొదటి సంవత్సరాంతంలో:

a) తరుగుదల రద్దు చేయడానికి :

	తరుగుదల ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (తరుగుదల రద్దు చేయడినికి)				

b) ఆ మొత్తాన్ని సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి :

	తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr To బాంకు ఖాతా (ఆమొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి)				

2. రెండవ సంవత్సరంతోబాటు తరువాత సంవత్సరాల చివర, చివరి సంవత్సరానికి ముందు సంవత్సరం వరకు :

a) తరుగుదల రద్దు చేయడానికి :

	తరుగుదల ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (తరుగుదల రద్దు చేయడానికి)				

b) సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడులపై వడ్డీ వసూలుకు :

	బాంకు ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (తరుగుదల ఫండు పెట్టుబడులపై వడ్డీ వసూలుకు)				

BRAOU

c) సెక్యూరిటీలలో, మొత్తాన్ని, పెట్టుబడిపెట్టడానికి :

	తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr To బాంకు ఖాతా (మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి)			

3. ఆస్తి జీవితకాలపు ఆఖరు సంవత్సరాంతంలో :

a) తరుగుదల రద్దు చేయడానికి :

	తరుగుదల ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (తరుగుదల రద్దు చేయడానికి)			

b) సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడులపై వడ్డీ వసూలుకు:

	బాంకు ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (తరుగుదల ఫండు పెట్టుబడులపై వడ్డీ వసూలుకు)			

c) పెట్టుబడులు అమ్మడానికి:

	బాంకు ఖాతా Dr To తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా (తరుగుదల ఫండ్ పెట్టుబడులను అమ్మగా వచ్చిన మొత్తానికి)			

d) i)పెట్టుబడుల అమ్మకంపై వచ్చిన లాభానికి :

	తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (తరుగుదల ఫండ్ పెట్టుబడులను అమ్మగా వచ్చిన లాభానికి)			

(ii) పెట్టుబడుల అమ్మకంపై వచ్చిన నష్టానికి :

	తరుగుదల ఫండ్ ఖాతా Dr To తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా (తరుగుదల ఫండ్ పెట్టుబడులను అమ్మగా వచ్చిన నష్టానికి)			

e. తరుగుదల ఫండ్‌ను, ఆస్తిఖాతాకు మళ్ళించడానికి :

	తరుగుదల ఫండ్ ఖాతా Dr To ఆస్తి ఖాతా (ఇంతవరకు తరుగుదలకై విర్పాటు చేసిన మొత్తాన్ని మళ్ళించడానికి)			

BRAOU

f. ఏమైనా శేష విలువ ఉంటే ఆస్తిని అమ్మడానికి :

	బాంకు ఖాతా Dr To ఆస్తి ఖాతా (ఆస్తిని అమ్మగా వచ్చిన మొత్తానికి)			

g. (i) ఆస్తిఖాతాలో ఏమైనా డెబిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

	లాభనష్టాల ఖాతా Dr To ఆస్తి ఖాతా (ఆస్తిఖాతాలో ఉన్న నష్టాన్ని మళ్ళించడానికి)			

(ii) ఆస్తిఖాతాలో ఏమైనా క్రెడిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

	ఆస్తి ఖాతా Dr To లాభనష్టాల ఖాతా (ఆస్తిఖాతాలో ఉన్న లాభాన్ని మళ్ళించడానికి)			

గమనిక : 1. ప్రతీ సంవత్సరం మొత్తం స్థిరాస్తుల మీద, తరుగుదల ఖాతాలో ఉన్న తరుగుదల మొత్తాన్ని, లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తూ తరుగుదల ఖాతాకు క్రెడిట్ చేస్తూ మళ్ళిస్తారు.

2. సాధారణంగా, 'పైసలు' వరస కూడా ఉంటే తప్ప, వార్షిక తరుగుదల మొత్తాన్ని, వచ్చిన వడ్డీని దగ్గర రూపాయికి సవరిస్తారు.

3. ప్రతీ సంవత్సరం బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టవలసిన మొత్తాన్ని ఈ విధంగా లెక్కిస్తారు (ఆఖరు సంవత్సరం కొత్త ఆస్తి కొనడంకోసం పెట్టుబడులను అమ్ముతారు కాబట్టి, ఆ సంవత్సరం పెట్టుబడులను కొనరు) :

సంవత్సరాంతాన తరుగుదల ఫండ్ ఖాతాలో ఉన్న మొత్తం	×××
తీయండి : ఇంత వరకు పెట్టుబడి పెట్టిన మొత్తం అంటే సంవత్సర ప్రారంభంలో తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతాలో ఉన్ననిల్వ	××
పెట్టుబడిపై ఉన్న నికర మొత్తం	×××

సాధారణంగా మార్కెట్‌లో సెక్యూరిటీలు వందరూపాయల గుణిజాలలో లభిస్తాయి. అందువల్ల "పెట్టుబడికోసం ఉన్న నికర మొత్తం" అంతా కూడా పెట్టుబడి పెట్టక పోవచ్చు. ముందటి వందరూపాయలకు సవరించిన మొత్తానికి పెట్టుబడి పెట్టవచ్చు ఉదాహరణకు "పెటుబడికోసం ఉన్న నికర మొత్తం" రూ. 1,546.95 అయితే, కేవలం రూ. 1,500 మాత్రమే పెట్టుబడి పెట్టవచ్చు.
ఇప్పుడు ఒక ఉదాహరణను తీసుకొని ఖాతాలు ఏ విధంగా కనిపిస్తాయో చూద్దాం.

ఉదాహరణ – 5

1-1-1985 న Z5 సంవత్సరాలకు రూ. 40,000 లకు ఒక కొలుసు తీసుకొంటాడు. ఆ కొలుసు నవీకరణ చేయడాని కవసరమైన మొత్తం కోసం ఏర్పాటు చేయడానికి తరుగుదల ఫండ్ పద్ధతిని అవలంబిస్తాడు. వందరూపాయల గుణిజాలలో ఉన్న బయట సెక్యూరిటీల పై 5% వడ్డీ అభిస్తుంది. సింకింగ్ ఫండ్ పట్టీల ప్రకారం ప్రతీ సంవత్సరం, సంవత్సరానికి 5% కు రూ. 0.180975 పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాల తరవాత రూ. 1/ – అవుతుంది. 5వ సంవత్సరం తరవాత పెట్టుబడులపై రూ.31,050 నికర మొత్తం వసూలైంది

ఆస్తి ఖాతా, తరుగుదల ఫండ్ ఖాతా, తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా చూసి, కౌలు చివరకు ఆయా అంశాలు ఆస్తి అప్పుల పట్టీలో ఎలా కనిపిస్తాయో తెలపండి.

జవాబు

ప్రతీ సంవత్సరం రద్దు చేయవలసిన తరుగుదల మొత్తం
= రూ. 40,000 × 0.180975 = రూ. 7,239/-

కౌలు ఖాతా

Dr.				Cr.		
1985		రూ.	1985		రూ.
జన.1	To బాంకు	40,000	డిసెం.31	By తేల్చిన నిల్వ	40,000
1986			1986		
జన. 1	To తెచ్చిన నిల్వ	40,000	డిసెం.31	By తేల్చిన నిల్వ	40,000
1987			1987		
జన. 1	To తెచ్చిన నిల్వ	40,000	డిసెం.31	By తేల్చిన నిల్వ	40,000
1988			1988		
జన. 1	To తెచ్చిన నిల్వ	40,000	డిసెం.31	By తేల్చిన నిల్వ	40,000
1989			1989		
జన. 1	To తెచ్చిన నిల్వ	40,000	డిసెం.31	By తరుగుదల ఫండ్ ఖాతా	39,940
			డిసెం.31	By లాభనష్టాల ఖాతా	60
		40,000			40,000

తరుగుదల ఫండ్ ఖాతా

Dr.				Cr.		
1985		రూ.	1985		రూ.
డిసెం.31	To తేల్చిన నిల్వ	7,239	డిసెం.31	By తరుగుదల ఖాతా	7,239
1986		రూ.	1986		రూ.
డిసెం.31	To తేల్చిన నిల్వ	14,838	జన. 1	By తెచ్చిన నిల్వ	7,239
			డిసెం.31	" బాంకు (వడ్డీ)	360
			డిసెం.31	" తరుగుదల ఖాతా	7,239
		14,838			14,838
1987		రూ.	1987		రూ.
డిసెం.31	To తేల్చిన నిల్వ	22,817	జన. 1	By తెచ్చిన నిల్వ	14,838
			డిసెం.31	" బాంకు (వడ్డీ)	740
			డిసెం.31	" తరుగుదల ఖాతా	7,239
		22,817			22,817

BRAOU

1988			రూ.	1988			రూ.
డిసెం.31	To తేల్చిన నిల్వ		31,196	జన. 1	By తెచ్చిన నిల్వ		22,817
				డిసెం.31	" బాంకు (వడ్డీ)		1,140
				డిసెం.31	" తరుగుదల ఖాతా		7,239
			31,196				31,196
1989			రూ.	1989			రూ.
డిసెం.31	To తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా		50	జన. 1	By తెచ్చిన నిల్వ		31,196
				డిసెం.31	" బాంకు (వడ్డీ)		1,555
డిసెం.31	To కొలు ఖాతా		39,940	డిసెం.31	" తరుగుదల ఖాతా		7,239
			39,990				39,990

Dr. తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా Cr.

1985			రూ.	1985			రూ.
డిసెం.31	To బాంకు ఖాతా		7,200	డిసెం.31	By తేల్చిన నిల్వ		7,200
1986			రూ.	1986			రూ.
జన. 1	To తెచ్చిన నిల్వ		7,200	డిసెం.31	By తేల్చిన నిల్వ		14,800
డిసెం.31	To బాంకు ఖాతా		7,600				
			14,800				14,800
1987			రూ.	1987			రూ.
జన. 1	To తెచ్చిన నిల్వ		14,800	డిసెం.31	By తేల్చిన నిల్వ		22,800
డిసెం.31	To బాంకు ఖాతా		8,000				
			22,800				22,800
1988			రూ.	1988			రూ.
జన. 1	Toతెచ్చిన నిల్వ		22,800	డిసెం.31	By తేల్చిన నిల్వ		31,100
డిసెం.31	To బాంకు		8,300				
			31,100				31,100
1989			రూ.	1989			రూ.
జన. 1	To తెచ్చిన నిల్వ		31,100	డిసెం.31	By బాంకు ఖాతా – అమ్మకపు వసూళ్ళు		31,050
				" 31	By తరుగుదల ఫండ్ ఖాతా		50
			31,100				31,100

BRAOU

డిసెంబరు 31, 1985 నాటి ఆస్తి అప్పుల పట్టీ

	రూ.		
		కౌలు	40,000
తరుగుదల ఫండ్	7,239	తరుగుదల ఫండ్ పెట్టుబడులు	7,200

డిసెంబరు 31, 1986 నాటి ఆస్తి అప్పుల పట్టీ

	రూ.		రూ.
		కౌలు	40,000
తరుగుదల ఫండ్	14,838	తరుగుదల ఫండ్ పెట్టుబడులు	14,800

డిసెంబరు 31, 1987 నాటి ఆస్తి అప్పుల పట్టీ

	రూ.		రూ
		కౌలు	40,000
తరుగుదల ఫండ్	22,817	తరుగుదల ఫండ్ పెట్టుబడులు	22,800

డిసెంబరు 31, 1988 నాటి ఆస్తి అప్పుల పట్టీ

	రూ.		రూ
		కౌలు	40,000
తరుగుదల ఫండ్	31,196	తరుగుదల ఫండ్ పెట్టుబడులు	31,100

డిసెంబరు 31, 1989 నాటి ఆస్తి అప్పుల పట్టీ

			రూ.	రూ.
		కౌలు	40,000	
		తీ : తరుగుదల ఫండ్ 39,990		
		తీ : పెట్టుబడులపైనష్టం 50		
			39,940	
			60	
		లాభనష్టాల ఖాతాకు రద్దు చేసిన నష్టం	60	---

గమనిక : 1. 5వ సంవత్సరం తరవాత మొత్తం తరుగుదల ఫండ్ రూ. 40,000 లకు బదులుగా రూ. 39,990 మాత్రమే ఉంది. దీనికి కారణం మొత్తం ఫండ్‌ను పెట్టుబడులలో పెట్టలేదు. కేవలం పందల రూపాయాల గుణిజాలలో మాత్రమే పెట్టడం జరిగింది.

2. ఆస్తి అప్పుల పట్టీలో, ఆస్తి ఖాతా జీవిత కాల పర్యంతం మూలధరకే కనిపిస్తుంది. అంతేకాకుండా ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున తరుగుదల ఫండ్, ఆస్తుల వైపున తరుగుదల ఫండ్ పెట్టుబడులు కనిపిస్తాయి. ఈ పద్ధతిలో తరుగుదల ఫండ్‌ను ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తి నుంచి తీసి చూపించరని విద్యార్థులు గమనించాలి.

ప్రయోజనాలు – నష్టాలు

ముఖ్యమైన, ప్రయోజనమేమిటంటే ఆస్తి పునఃస్థాపనకవసరమైన మొత్తానికి ఏర్పాటు జరుగుతుంది. ఇట్లా ప్రత్యేకంగా ఏర్పాటు చేయకపోతే అవసరమైన మొత్తాన్ని మామూలు బాంకు ఖాతా నుంచి తీసుకోవలసి ఉంటుంది. కాని దీని వల్ల వ్యాపారం సాధారణంగా జరిగే తీరును కొంచెం ఆర్థికంగా కుంటుపడేటట్లు చేయవచ్చు. దీని

BRAOU

చెప్పుకోదగ్గ వ్యత్యాసమేమిటంటే స్థిరాయిదాం పద్ధతిలో లాగా ఆస్తి జీవిత పర్యంతకాలం లాభనష్టాల ఖాతాకు సాంవత్సరిక ఖర్చు సమానంగా ఉంటుంది. అయితే స్థిరాయిదాం పద్ధతిలోని మొత్తం కంటె కొంచెం తక్కువ ఉంటుంది. అందువల్ల మరమ్మతులను కూడా కలిపినప్పుడు లాభనష్టాల ఖాతాకు భారం, ఆస్తి ఉపయోగపు నిష్పత్తిలో ఉండదు. మొదటి సంవత్సరాలలో తేలికగానూ తరువాత సంవత్సరాలలో ఎక్కువ భారంగానూ ఉంటుంది. ఈ పద్ధతిలో కూడా ప్రతీ సంవత్సరం కొన్ని లెక్కింపులు అవసరమవుతాయి. అందువల్ల కొంచెం క్లిష్టమైందనే చెప్పాలి.

వ్యత్యాసమున్నప్పటికీ ఈ పద్ధతి వ్యాపార సంస్థలలో ఉంది. కారణం దీని వల్ల సంస్థ ఆర్థిక వనరులపై భారం కలుగ చేయకుండా, కొత్త ఆస్తిని కొనడానికి అవసరమైన మొత్తాన్ని సమకూరుస్తుంది.

24. 9 భీమా పాలసీ పద్ధతి

ఇంతకు ముందు మనం తరుగుదల ఫండ్ పద్ధతి కొంచెం క్లిష్టమైన పద్ధతని తెలుసు కొన్నాం. అంతేకాకుండా బయట సెక్యూరిటీలలో పెట్టుబడి కొంచెం కాలహరణతో కూడింది. దాంట్లో కొంత నష్ట భయం ఉండటమే కాకుండా, పెట్టుబడి మార్కెట్లు పూర్తి విజ్ఞానం అవసరమవుతుంది. కొన్ని సమయాలలో పెట్టుబడులను అమ్మినప్పుడు నష్టం వాటిల్ల వచ్చు. అందువల్ల బయట సెక్యూరిటీలలో పెట్టుబడి నష్ట భయంతో కూడింది. మూడో విషయమేమిటంటే నిర్ణీత కాలంలో వడ్డీలు వసూలు చేసుకొనే కొంత పని భారం కూడా ఉంది. ఈ ఇబ్బందిని ఎదుర్కోడానికి, (బయట సెక్యూరిటీలలో పెట్టుబడుల వల్ల జరిగే) నష్టాన్ని తొలగించడానికి, వ్యాపారస్తులు (ఎండోమెంటు) భీమాపాలసీను తీసుకొని, వార్షిక భీమా ప్రీమియాన్ని (పెట్టుబడులు కొనడానికి బదులుగా) చెల్లిస్తారు. నిర్ణీత కాలం తరవాత భీమా కంపెనీ పాలసీ మొత్తాన్ని (పెట్టుబడులు అమ్ముకోడానికి బదులుగా) చెల్లిస్తుంది. ఆ మొత్తాన్ని ఆస్తి పునఃస్థాపనకు వినియోగించుకోవచ్చు.

అకౌంటింగ్‌కు సంబంధించినంత వరకూ ఈ పద్ధతి, తరుగుదల ఫండ్ పద్ధతికి చాలా దగ్గరగా ఉంటుంది. అయితే ప్రతీ సంవత్సరం పెట్టుబడులపై వడ్డీ వచ్చే ప్రసక్తిలేదు. నిర్ణీత కాలావంతరం అనుకొన్న మొత్తమంతా భీమా కంపెనీ నుంచి వస్తుంది.

ఈ పద్ధతిలో రాసే చిట్టా వద్దులు ఇట్లా ఉంటాయి.

మొదటి, తరవాతి సంవత్సరాలలో, ఆఖరు సంవత్సరం తప్ప

(a) ప్రీమియం చెల్లించడానికి :

	తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా Dr To బాంకు ఖాతా (తరుగుదలపాలసీపై ప్రీమియం చెల్లించినందుకు)			

(b) తరుగుదల ఖర్చు రాయడానికి :

	తరుగుదల ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (ఆస్తిపై తరుగుదలకు)			

ఆఖరు సంవత్సరం

(a)ప్రీమియం చెల్లించడానికి :

	తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా Dr To బాంకు ఖాతా (తరుగుదల పాలసీపై ప్రీమియం చెల్లించినందుకు)			

BRAOU

(b) తరుగుదల వ్రాసి రాయడానికి :

	తరుగుదల ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (ఆస్తిపై తరుగుదలకు)			

(c) బీమా పాలసీపై మొత్తం వసూలైనందుకు*

	బ్యాంకు ఖాతా Dr To తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా (బీమాపాలసీపై మొత్తం వసూలైనందుకు)			

* సాధారణంగా పాలసీపై వచ్చిన మొత్తం పాలసీపై చెల్లించిన ప్రీమియంకంటే మొత్తం కంటే ఎక్కువగా ఉంటుంది.

(d) పాలసీఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వను మళ్ళించడానికి :

	తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా Dr To తరుగుదల ఫండ్ ఖాతా (పాలసీపై లాభాన్ని మళ్ళించడానికి)			

(e) ఫండ్ ఖాతాలో ఉన్న నిల్వను ఆస్తి ఖాతాకు మళ్ళించడానికి :

	తరుగుదల ఫండ్ ఖాతా Dr To ఆస్తి ఖాతా (తరుగుదల ఫండ్ ఖాతా నిల్వను మళ్ళించడానికి)			

(f) ఆస్తి అమ్మగా ఏమైనా కేపిటల్ ఉంటే దాని వసూలుకు

	బ్యాంకు ఖాతా Dr To ఆస్తి ఖాతా (ఆస్తిని అమ్మగా వసూలైన కేపిటల్ నిలుపుకు)			

(g) (i) ఆస్తి ఖాతాలో ఏమైనా డెబిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

	లాభనష్టం ఖాతా Dr To ఆస్తి ఖాతా (ఆస్తి ఖాతాలో నష్టాన్ని మళ్ళించడానికి)			

(ii) ఆస్తి ఖాతాలో ఏమైనా క్రెడిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

	ఆస్తి ఖాతా Dr To లాభనష్టం ఖాతా (ఆస్తిలో లాభాన్ని మళ్ళించడానికి)			

BRAOU

తరుగుదల ఫండ్ పాలసీని తీసుకొన్నప్పుడు ఖాతాలు ఏ విధంగా కనిపిస్తాయో కింది ఉదాహరణ వెల్లడి చేస్తుంది.

ఉదాహరణ – 6

జనవరి 1, 1986 న, 'B'ఒక భవనాన్ని 3 సంవత్సరాల కౌలుకు రూ. 20,000 లకుకొన్నాడు. ఆ కౌలును పునఃస్థాపనకోసం బీమా పాలసీద్వారా అదే మొత్తానికి ఏర్పాటు చేయడానికి నిశ్చయించాడు. వార్షిక ప్రీమియం (ప్రతీ సంవత్సరం జనవరి 1న చెల్లించాలి) రూ. 6,400/– మూడు సంవత్సరాలకు అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపించండి.

జవాబు

Dr. భవనం కౌలు ఖాతా Cr.

1986			రూ.	1986			రూ.
జన.1	To బాంకు ఖాతా		20,000	డిసెం.31	By తేల్చిన నిల్వ		20,000
1987				1987			
జన. 1	To తెచ్చిన నిల్వ		20,000	డిసెం.31	By తేల్చిన నిల్వ		20,000
1988				1988			
జన. 1	To తెచ్చిన నిల్వ		20,000	డిసెం.31	By తరుగుదల ఫండ్ ఖాతా		20,000

Dr. తరుగుదల ఫండ్ ఖాతా Cr.

1986			రూ.	1986			రూ.
డిసెం.31	To తేల్చిన నిల్వ		6,400	డిసెం.31	By తరుగుదల ఖాతా		6,400
1987				1987			
డిసెం.31	To తేల్చిన నిల్వ		12,800	జన. 1	By తెచ్చిన నిల్వ		6,400
				డిసెం.31	" తరుగుదల ఖాతా		6,400
			12,800				12,800
1988				1988			
డిసెం.31	To భవనం కౌలు ఖాతా		20,000	జన. 1	By తెచ్చిన నిల్వ		12,800
				డిసెం.31	" తరుగుదల ఖాతా		6,400
				డిసెం.31	" తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా		800
			20,000				20,000

Dr. తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా Cr.

1986			రూ.	1986			రూ.
జన.1	To బాంకు ఖాతా		6,400	డిసెం.31	By తేల్చిన నిల్వ		6,400
1987				1987			
జన. 1	To తెచ్చిన నిల్వ		6,400	డిసెం.31	By తేల్చిన నిల్వ		12,800
జన. 1	To బాంకు ఖాతా		6,400				
			12,800				12,800

BRAOU

1988				1988			
జన. 1	To తెచ్చిన నిల్వ		12,800	డిసెం.31	By బాంకు ఖాతా		20,000
జన. 1	To బాంకు ఖాతా		6,400				
డిసెం.31	To తరుగుదల ఫండ్ ఖాతా		800				
			20,000				20,000

24.10 ఇతర పద్ధతులు

తరుగుదల మరమ్మతుల ఫండ్ పద్ధతి

తరుగుదల ఫండ్ పద్ధతిలో కింద పేర్కొన్న లోపాలున్నాయని ఇంతకుముందు మనం చెప్పుకొన్నాం.

i) మరమ్మతులతో కలిసినప్పుడు, లాభనష్టాల ఖాతాకు ఎక్కువ భారమవుతుంది.

ii) ఎక్కువ లెక్కింపులు అవసరమవుతాయి.

బీమాపాలసీ పద్ధతిలో పైనుదహరించిన రెండో లోపాన్ని తొలగించ గలిగాం. అయితే ఇంతకు ముందు మనం చర్చించిన అన్ని పద్ధతులలోనూ పైన ఉదహరించిన లోపం (i) మాత్రం తొలగించ లేదు. అయితే తగ్గింపు నిల్వల పద్ధతిలో పరిస్థితి కొంచెం మెరుగు కానీ పూర్తిగా సంతృప్తికరంగాదు.

అందువల్ల తరుగుదలకు, మరమ్మతులకు కలిపి, లాభ నష్టాల ఖాతాకు ఖర్చు సమానం చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల కొంతమంది వ్యాపారస్తులు తరుగుదల మరమ్మతుల ఫండ్ పద్ధతిని పాటిస్తారు. ఇది కొంతవరకు తరుగుదల ఫండ్ పద్ధతిని పోలి ఉంటుంది. తరుగుదల మరమ్మతుల ఫండ్ పద్ధతిలో ఆస్తి జీవితకాలంలో రద్దు చేయవలసిన మొత్తం తరుగుదలను, అంచనా కట్టిన మరమ్మతులు, నవీకరణాం మొత్తాన్ని కూడి, ఆస్తి జీవితకాల సంవత్సరాల సంఖ్యతో భాగిస్తారు. అట్లా వచ్చిన మొత్తంతో ప్రతీ సంవత్సరం లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేసి, తరుగుదల మరమ్మతుల ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేయాలి.

ఏ సంవత్సరమైనా మరమ్మతుల కోసం ఏమైనా మొత్తాన్ని ఖర్చు చేస్తే దాన్ని "తరుగుదల, మరమ్మతుల ఫండ్" ఖాతాకు ఖర్చు రాసి మిగిలిన మొత్తాన్ని మాత్రమే బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెడతారు. ప్రతీ సంవత్సరం సాధారణంగా ఖర్చు రాసే మొత్తం మరమ్మతులకు, ఏ సంవత్సరమైనా సరిపోక పోతే దాన్ని ఎదుర్కోడానికి పెట్టుబడులలో కొంత భాగాన్ని అమ్ముతారు.

మిగతా పద్ధతి అంతా తరుగుదల ఫండ్ పద్ధతిలో అవలంబించినట్లుగానే ఉంటుంది.

24. 10.1 పునర్మూల్యాంకన పద్ధతి

దీన్ని ఇన్వెంటరీ పద్ధతి అనికూడా అంటారు. తరుగుదల కట్టవలసిన ఆస్తులు, చిన్నవి, తక్కువ యూనిట్ విలువతో వివిధ రకాలైనవి, ఎక్కువ సంఖ్యలో ఉండేవి అయివపుడు ఈ పద్ధతిని పాటిస్తారు. ఉదా॥ విడి పనిముట్లు, గోతాలు, సీసాలు మొదలైనవి కొద్ది విలువతో చాలా పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు వ్యక్తిగత ఖాతాలు నిర్వహించడంలో చాలా రాతపని అవసరమవుతుంది.

ఈ పద్ధతిలో ఆస్తులకు సంవత్సరాంతంలో తిరిగి విలువ కడతారు. సాధారణంగా ఒక కాలంతంలో విలువ, కాల ప్రారంభంలోని విలువ కంటె తక్కువగా ఉంటుంది. ఆ తేడా అంటే విలువలో తగ్గింపును తరుగుదలగా రద్దు చేస్తారు. లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేసి ఆస్తుల ఖాతాకు క్రెడిట్ చేస్తారు. తరుగుదల మొత్తాన్ని చేర్చి పెట్టరనీ, తరుగుదల ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేయరనీ ఇక్కడ గమనించాలి.

DRAFT

కింది ఉదాహరణ దీని స్థితిని వివరిస్తుంది.

ఉదాహరణ – 7

జనవరి 1, 1989 న మోహన్ బ్రదర్స్ వద్ద రూ. 5,000 విలువగల విడి పనిముట్లు ఉన్నాయి. జూలై 1, 1989న మరికొన్ని అదనపు పనిముట్లను రూ. 3,000 లకు కొన్నారు. డిసెంబరు 31, 1989 న మొత్తం పనిముట్ల విలువ రూ. 5,500గా లెక్కించారు. అవసర మైన చిట్టా పద్దులు రాసి 1989 సంవత్సరానికి ఆస్తి ఖాతాను చూపండి.

జవాబు

చిట్టా

			రూ.	రూ.
1989				
డిసెం.31	తరుగుదల ఖాతా Dr.		2,500	
	To విడి పనిముట్ల ఖాతా			2,500
	(విడి పనిముట్లను తిరిగి విలువ కట్టగా తరుగుదలను రద్దు చేసినందుకు)			
" 31	లాభనష్టం ఖాతా Dr.		2,500	
	To తరుగుదల ఖాతా			2,500
	(తరుగుదలను లాభనష్టంఖాతాకు మళ్ళించడానికి)			

విడి పనిముట్ల ఖాతా

1989			రూ.	1989			రూ.
జన. 1	నిల్వ		5,000	డిసెం.31	తరుగుదల ఖాతా		2,500
జూలై.1	" బాంకు ఖాతా		3,000	" 31	తెల్సిన నిల్వ		5,500
			8,000				8,000

24.10.2 తగ్గింపు పద్ధతి

ఈ పద్ధతి గనులకు, క్వారీలకు, మానెబావులకు, కలప అడితీలకు ఎక్కువగా సరిపడుతుంది. వీటి నుంచి కొంత పరిమాణం ఉత్పత్తిని తీస్తారు. ఉదాహరణకు, ఒక గని విలువ దానిలో ఎంత ఖనిజం లభిస్తుందో ఆ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల గనులు, వాటిమంచి త్రవ్విన ఖనిజపరిమాణాన్ని బట్టి తరుగుతూ ఉంటాయి అనవచ్చు. అందువల్ల వీటి విషయంలో తరుగుదలను సంవత్సరాలను బట్టి లెక్కించకుండా ఉంటే బాగుంటుంది. అంతకంటె, మొత్తం ఎన్ని యూనిట్లు లభిస్తాయో, మొత్తం ఎంత వ్యయం అవుతుందో తీసుకొని యూనిట్ ధరను లెక్కించాలి. ప్రతీ సంవత్సరం తీసు కొన్న యూనిట్లను బట్టి తరుగుదల లెక్కించాలి. ఉదాహరణకు యూనిట్ ధర రూ. 1/– అనీ, సంవత్సరంలో 1000 యూనిట్లు తీశారనీ అనుకొందాం, దాని తగ్గిన విలువ = రూ.1000 యూనిట్లు × రూ. 1/– = రూ. 1,000/– కింది ఉదాహరణ దీన్ని ఇంకా వివరిస్తుంది.

ఉదాహరణ – 8

సాయిటింబరు కంపెనీవారు రూ. 7,500 లకు ఒక కలప ప్రదేశాన్ని కొని, దాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 1,500 ఖర్చు పెట్టారు. ఆ ప్రదేశంలో 5 లక్షల బోర్డు అడుగుల కలప ఉంటుందని అంచనావేశారు. నరికి వేసిన తరవాత ఆ ప్రదేశాన్ని రూ. 500 లకు అమ్మ వచ్చని అంచనా కట్టారు.

1989లో 50,000 బోర్డు అడుగులను నరికి ఉంటే, తగ్గింపు ఛార్జీ ఎంతో లెక్కించండి.

$$\text{తగ్గింపు} = \frac{\text{ధర} - \text{శేష విలువ}}{\text{అంచనా కట్టిన యూనిట్లు}}$$

BRAOU

$$1000 \text{ బోర్డు అడుగులకు తగ్గింపు} = \frac{\text{రూ. } 7500 + \text{రూ. } 1,500 - \text{రూ. } 500}{5,00,000} \times 1,000$$

$$= \frac{8,500}{500} = \text{రూ. } 17/-$$

1989 సంవత్సరానికి తగ్గింపు (అంటే తరుగుదల) = రూ. 17 × 50 = రూ. 850/-

24.10. 3 యంత్రపు గంట పద్ధతి

ఈ పద్ధతి యంత్రాల విషయంలో ఉపయోగకరం గా ఉంటుంది. యంత్రం జీవితాన్ని ఒక్కొక్కప్పుడు అది ఎన్ని గంటలు పనిచేయగలదో దాన్ని బట్టి నిర్ణయిస్తారు. యంత్రం ధరను యంత్రం పనిచేయగల అంచనా కట్టిన గంటలతో భాగించి గంటకు అయ్యే తరుగుదల రేటును కనుక్కొంటారు. ఒక నిర్ణీత కాలంలోఎంత తరుగుదల రద్దు చేయాలో లెక్కించడానికి, ఆ కాలంలో ఆ యంత్రం పనిచేసిన గంటలను, యంత్రపు గంట రేటు గుణిస్తారు. ఉదాహరణకు రూ. 25,000విలువగల ఒక యంత్రాన్ని మొత్తం 12,000 గంటలు ఉపయోగించవచ్చు. దాని తుక్కు విలువ రూ. 1,000, అప్పుడు గంటకు అయ్యే తరుగుదల రూ. 2/- (రూ.25,000–రూ.1000/12000 గంటలు) యంత్రము ఒక సంత్సరములో 1000 గంటలు పనిచేసి ఉన్నట్లయితే ఆ పంవత్సరానికి రద్దు చేయవలసిన తరుగుదల రూ. 2×1000 గంటలకు =2000.

24. 10. 4 మైళ్ళ పద్ధతి

ఈ పద్ధతిని బస్సులకు, కారులకు, ట్రక్కులకు, రైలు బోగీలకు మొదలగు వాటికి వాడతారు. వీటి జీవిత కాలం ఎన్ని కిలోమీటర్లు నడిచాయో/ నడిపించారో దానిపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు రూ. 75,000తో ఒక కారును కొన్నారనీ దాని ఉపయోగపడే జీవిత కాలం 50,000 కిలో మీటర్లని అనుకొందాం. అప్పుడు తరుగుదల రేటు కిలో మీటరుకురూ. 1.50. ఒక నిర్ణీత కాలంలో ఆ కారును 10,000 కిలో మీటర్లునడిపినట్లయితే ఆ కాలంలో ఖర్చు రాయవలసిన తరుగుదల రూ. 1.50 ×10,000 = 15,000 ఉంటుంది.

24. 10. 5 సామూహిక తరుగుదల

ఇంతవరకు మనం వ్యక్తిగత ఆస్తుల తరుగుదల పద్ధతులను గురించి తెలుకొన్నాం. ఒక్కొక్కప్పుడు కొన్ని ఆస్తుల సమూహాన్ని ఒకే యూనిట్ గా తీసుకొని తరుగుదల లెక్కిస్తారు. ఉదాహరణకు ఒకే జాతికి చెందిన, ఒకే రకమైన 10 యంత్రాలు ఉన్నట్లయితే, ఆ పది యంత్రాలకు కలిపి ఒకే ఒక "యంత్రాల ఖాత"ను నిర్వహించవచ్చు. అట్లాంటప్పుడు అన్ని యంత్రాల మొత్తం ధరను, వాటి శేష విలువను, వాటి జీవిత కాలాన్ని తీసుకొని సగటు తరుగుదల రేటును లెక్కించవచ్చు.

ఒకే ఖాతాను నిర్వహించడం వల్ల వ్యక్తిగత ఖాతాలకు ఇక్కడ గుర్తింపు ఉండదు. ఒక వస్తువును అమ్మినట్లయితే ఆ ఆస్తి సమూహపు ఖాతాకు క్రెడిట్ చేస్తారు. అదే విధంగా, అట్లాంటి వస్తువునే మరో దాన్ని కొన్నట్లయితే ఆ విలువను ఆస్తి సమూహపు ఖాతాకు డెబిట్ చేస్తారు.

ఇంతవరకు మనం ఎన్నో రకాల తరుగుదల పద్ధతులను గురించి చర్చించు కొన్నాం. ఏ ఒక్క పద్ధతినీ, అతి శ్రేష్ఠమైన పద్ధతిని గాని, అతి చెడ్డ పద్ధతిని గాని అనడానికి వీలులేదు. ప్రతీ పద్ధతికీ దాని ప్రయోజనాలు, దానిలోపాలు ఉన్నాయి. ఒక తరుగుదల పద్ధతి సరిపడుతుందా లేదా అన్న విషయం ఆస్తి రకం తరుగుదల రాసే ఉద్దేశం మొదలైవాటిపై ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు అదనపు ఆస్తులు చేకూర్చడం, తరుగుదలలెక్కింపు పద్ధతిలోమార్పును తీసుకొంటూ ఒక సమగ్రమైన ఉదాహరణ తీసుకొందాం.

BRAOU

ఉదాహరణ – 9

జనవరి 1, 1986 ఆల్ఫార్టు అండ్ కంపెనీవారు రూ. 38,000 లకు ఒక యంత్రాన్ని కొని దాని స్థాపన కోసం రూ. 2,000లను ఖర్చు పెట్టారు. జూలై 1, 1987 వ వారుమరో యంత్రాన్ని రూ. 1,000 లకు కొన్నారు. 1986లో కొన్న మొదటి యంత్రాన్ని వారు జూలై 1, 1988వ రూ. 28,000 లకు అమ్మి అదే తేదీన మరొక యంత్రాన్ని రూ. 25,000 లకు కొన్నారు. జూలై 1, 1989 వ రెండో వారి కొన్న యంత్రాన్ని రూ. 2,000లకు అమ్మారు.

తరుగుదలను ప్రతి సంవత్సరం డిసెంబరు 31 వ సరళరేఖావద్ధతిలో మూల ధరపై 10 శాతంగా విధించాలు వేస్తారు. అయితే 1987 మంచి ఆ కంపెనీ, గడచిన తేదీనుంచి తరుగుదల లెక్కించే పద్ధతిని తగ్గింపు విలువ పద్ధతిగా మార్చింది (తరుగుదల రేటు 15 శాతం). 1989 సంవత్సరం వరకు యంత్రం ఖాతాను చూపండి.

జవాబు

యంత్రం ఖాతా

		రూ.			రూ.
1986			1986		
జన.1	To బాంకు ఖాతా	38,000	డిసెం.31	By తరుగుదల ఖాతా	4,000
" 1	To బాంకు(స్థాపన)ఖాతా	2,000	" 31	By తేల్చిన విల్వ	36,000
		40,000			40,000
1987			1987		
జన.1	To తెచ్చినవిల్వ	36,000	డిసెం.31	By తరుగుదల[1]	7,850
జూలై 1	To బాంకు	10,000	"31	" తేల్చిన విల్వ	38,150
		46,000			46,000
1988			1988		
జన.1	To తెచ్చినవిల్వ	38,150	జూలై. 1	By బాంకు (అమ్మిన కొనుమూల్యం)	28,000
జూలై 1	To లాభనష్టాల ఖాతాల (లాభం)[3]	1,268	" 1	By తరుగుదల ఖాతా[2]	2,168
" 1	To బాంకు ఖాతా	25,000	డిసెం.31	By తరుగుదల ఖాతా[4]	3,263
			" 31	By తేల్చిన విల్వ	30,987
		64,418			64,418
1989			1989		
జన.1	To తెచ్చినవిల్వ	30,987	జూలై.31	By బాంకు ఖాతా	2,000
			" 1	By తరుగుదలఖాతా[5]	590
			" 1	By లాభనష్టాల ఖాతా[6] (ఆస్తి అమ్మకం పై నష్టం)	5,272
			డిసెం.31	By తరుగుదల[7]	3,469
			" 31	By తేల్చిన విల్వ	19,656
		30,987			30,987
1990					
జన.1	To తెచ్చినవిల్వ	19,656			

BRAOU

సోల్యూ

(1)	1986 సంవత్సరానికి మొదటి యంత్రం పై రద్దు చేయవలసిన తరుగుదల	
	రూ.40,000లపై తగ్గింపు విల్వ పద్ధతిపై 15% చొప్పున	6,000
	1986కు వాస్తవికంగా ఖర్చు రాసిన తరుగుదల	4,000
	1987 లోమొదటి యంత్రంపై రద్దు చేయవలసిన తేడా	2,000
	రూ.34,000లపై(రూ.40000-6000) మొదటి యంత్రంపై 15% చొప్పున తరుగుదల	5,100
	రెండో యంత్రంపై 1/2 సంవత్సరానికి రూ. 10,000లపై 15% చొప్పున	750
		7,850
(2)	మొదటి యంత్రంపై తరుగుదల రూ. 28900 పై 15% చొప్పున (40,000-6,000-5,100) 1/2 సంవత్సరానికి	2,168
(3)	మొదటి యంత్రపుతగ్గింపు విలువ (40,000-6,000-5,100-2,168)	26,732
	అమ్మకపు వసూళ్ళు	28,000
	మొదటి యంత్రం అమ్మకంపై లాభం	1,268
(4)	రెండో యంత్రంపై తరుగుదల రూ. 9250 పై 15% (10000-750)	1,388
	మూడో యంత్రంపై తరుగుదల రూ. 25000 పై 15% చొప్పున 1/2 సంవత్సరానికి	1,875
		3263
(5)	రెండో యంత్రంపై తరుగుదల 1/2 సంవత్సరానికి 15% చొప్పున రూ. 7,862 లపై (1,0000-750-1,388)	590
(6)	రెండో యంత్రం తగ్గింపు విలువ (10000-750-1388-590)	7,272
	రెండో యంత్రం అమ్మకపు వసూళ్ళు	2,000
	రెండో యంత్రం అమ్మకంపై నష్టం	5,272
(7)	మూడో యంత్రం పై తరుగుదల 15% చొప్పున రూ. 23,125 లపై (25000-1875)	3469

BRAOU

అదనపు ప్రశ్న – 3

తగ్గింపు పద్ధతి కింద - తగ్గింపుచార్జీ లెక్కించడానికి ఉపయోగించే సూత్రాన్ని తెలపండి

24.11 సారాంశం

ఆకౌంటింగ్ పుస్తకాలలో తరుగుదల రాసే పద్ధతులలో కేవలం రెండే ముఖ్య పద్ధతులున్నాయి. మొదటి పద్ధతి, తరుగుదల పద్ధతిలో, ఆస్తి ప్రతీ సంవత్సరం తరుగుదల తీసిన విలువకు కనిపిస్తుంది. రెండో పద్ధతి, తరుగుదల ఏర్పాటు పద్ధతిలో ప్రతీ సంవత్సరం తరుగుదల మొత్తం చేర్చి పెట్టి, కేవలం ఆస్తి జీవిత కాలానంతరం తరవాతనే ఆ చేర్చి పెట్టిన మొత్తాని ఆస్తి ఖాతాకు మళ్ళించడంజరుగుతుంది. అంతవరకు ఆస్తి ఖాతా దాని మూలధరకే కనిపిస్తుంది తరుగుదల లెక్కించేందుకు వివిధ పద్ధతులున్నాయి. అవి ఆస్తినుంచి ఆస్తికి వాటి రకాలనుబట్టి మారుతూ ఉంటాయి.

స్థిర వాయిదాల పద్ధతిలో ప్రతీ సంవత్సరం సమానమైన మొత్తాన్ని తరుగుదలగా ఖర్చు రాస్తారు. తరుగుతున్న నిల్వ పద్ధతిలో సంవత్సర ప్రారంభంలోని ఆస్తి ఖాతాలో నిల్వపై స్థిరమైన శాతంగా తీసుకొని లాభ నష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. అందువల్ల ప్రతీ సంవత్సరం రద్దుచేసే తరుగుదల తగ్గుతూ ఉంటుంది. ఈ తరుగుతున్న నిల్వల పద్ధతిలో మూడు పద్ధతులున్నాయి. అవి తగ్గింపు నిల్వ పద్ధతి, రెట్టింపు క్షీణింపు నిల్వ పద్ధతి, సంవత్సరాల సంఖ్యా మొత్తం పద్ధతి.

ఆస్తి జీవితకాలంలో వ్యాపారస్తులు తరుగుదల లెక్కించడాన్ని ఒక పద్ధతినుంచి మరో పద్ధతికి మార్చవచ్చు. దీనివల్ల రెండు పద్ధతులలోనూ తరుగుదలను లెక్కించి, మార్పు చెందిన పద్ధతిలో ఉండవలసిన కొత్త విలువకు తగ్గించవలసిన అవసరం ఉంది.

వార్షిక పద్ధతిలో ఆస్తిపై పెట్టుబడి పెట్టిన మొత్తంపై, వదలుకొన్న వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటారు. ఆస్తి జీవిత కాలంలో ప్రతీ సంవత్సరం సమానమైన మొత్తాన్ని రద్దు చేస్తారు. తరుగుదల ఫండ్ పద్ధతిలో ఆస్తి పునఃస్థాపనకు కూడా (ప్రస్తుత ఆస్తిని తీసివేయవలసిన సమయం అనన్నమైనప్పుడు) బయట సెక్యూరిటీలలో తరుగుదల మొత్తాన్ని పెట్టుబడి పెట్టి ఏర్పాటు చేయడమవుతుంది బీమాపాలసీ పద్ధతిలో బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం ఉండే నష్ట భయాన్ని తొలగించి, తరుగుదల ఫండ్ పద్ధతి కి చెందిన ఇతర ప్రయోజనాలను నిలుపుకోవడం జరుగుతుంది. చిన్న చిన్న అంశాలు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు వాటిపై తరుగుదలకు, పునర్మూల్యాంకనం చేసి పడిపోయిన విలువను కనుక్కొని దాన్ని లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. గనులవంటి కొన్ని ఆస్తులు వాటినుంచి తీసిన ఉత్పత్తినిబట్టి హరించుకుపోతాయి. ఆ ఆస్తులపై తీసుకొన్న పరిమాణాన్ని బట్టి తగ్గింపు పద్ధతిలో తరుగుదల లెక్కిస్తారు.

ఒక ఆస్తి జీవితకాలాన్ని పనిగంటల రూపంలో చెల్లించినప్పుడు గంటకు తరుగుదలను లెక్కించి, ఆ ఆస్తిని ఎన్ని గంటలు ఉపయోగించారో దాన్ని బట్టి తరుగుదలను రద్దుచేస్తారు. ఒక్కొక్కప్పుడు ఆస్తి జీవితాన్ని అది ఎన్ని కిలోమీటర్లు నడవగలదో నడిపించడం జరుగుతుందో అన్ని కిలోమీటర్ల రూపంలో చెపుతారు. అట్లాంటి ఆస్తులను నిర్ణీత కాలంలో నడచిన కిలోమీటర్ల దూరాన్ని బట్టి తరుగుదలను లెక్కిస్తారు.

ఏ పద్ధతిని కూడా శ్రేష్ఠమైందిగా చెప్పలేము. తీసుకొనే పద్ధతి, ఆస్తి రకాన్ని బట్టి తరుగుదల ఖర్చు రాసే ఉద్దేశాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది.

24.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. i , c) తరుగుదల మొత్తం ప్రతీసంవత్సరం సమానంగా (స్థిరంగా) ఉంటుంది.

   ii) $\text{తరుగుదల} = \frac{\text{ఆస్తివ్యయం} + (\text{స్థాపన ఖర్చులు}) - \text{శేషవిలువ}}{\text{ఆస్తి జీవితకాలం సంవత్సరాలలో}}$

2. i, a) ఏర్పాటు చేసిన తరుగుదల మొత్తం సంవత్సర సంవత్సరానికి తగ్గుతూ ఉంటుంది.
3. $\text{తగ్గింపు చార్జీ} = \frac{\text{ధర} - \text{శేషవిలువ}}{\text{అంచనాకట్టిన యూనిట్లు}}$

24.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. తగ్గింపు విలువ పద్ధతి అంటే ఏమిటి?
2. స్థిరవాయిదాల పద్ధతి కింద సాంవత్సరిక తరుగుదలను ఏట్లా లెక్కిస్తారు ?
3. తగ్గుతున్న నిల్వ పద్ధతి అంటే ఏమిటి?
4. క్షీణిస్తున్న (తగ్గుతున్న) నిల్వలపై ఆధార పడిన పద్ధతులేవి ?
5. సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతికి, తగ్గింపు విలువ పద్ధతికి గల వ్యత్యాసమేమిటి ?
6. వార్షికం అంటే ఏమిటి ?
7. గంటకు యంత్రపు ఖర్చు రేటు అంటే ఏమిటి ?
8. తరుగుదల ఫండ్ అంటే ఏమిటి ?
9. తగ్గింపు పద్ధతి అంటే ఏమిటి ?
10. గంటకు యంత్రపు ఖర్చు రేటు అంటే ఏమిటి ? మైలేజి పద్ధతికి దీనికి గల తేడా ఏమిటి ?
11. వార్షిక పద్ధతి అంటే ఏమిటి ? తరుగుదల ఫండ్ పద్ధతికి దీనికి గల తేడా ఏమిటి ?

B. వ్యవహార ప్రశ్నలు

12. స్థిర వాయిదాపద్ధతి కంటే క్షీణిస్తున్న విలువల పద్ధతులు వివిధంగా శ్రేష్ఠమైనవి ?
13. సరళ రేఖా పద్ధతి అని ఆ పద్ధతిని ఎందుకు అంటారు ?
    దాని లాభాలు, లోపాలు ఏవి ?
14. క్షీణిస్తున్న నిల్వలపై ఆధారపడిన పద్ధతులేవి ? తరుగుదలను లెక్కించడంలో ఈ పద్ధతుల మధ్య తేడా లేవి ?
15. తరుగుదల ఫండ్ ఫాలసీ పద్ధతి అంటే ఏమిటి ? తరుగుదల ఫండ్ పద్ధతికి దీనికి తేడాఏమిటి?
16. తరుగుదల ఫండ్ అంటే ఏమిటి ? క్షీణిస్తున్న విల్వల పద్ధతికంటే తరుగుదల ఫండ్ పద్ధతి ఏ విధంగా శ్రేష్ఠమైంది ?
17. కాలం గతించడం అంటే ఏమిటి ? కాలం గతించడం వల్ల వాడుకలో ఆరిగిపోయే ఒక ఆస్తిని పునఃస్థాపన చేయడానికి ఏపద్ధతిని సూచిస్తారు?
18. కింది ఆస్తులను తరుగుదల కట్టడానికి ఏ పద్ధతులను సిఫారసు చేస్తారు ? ఎందుకు ?
    a) స్వాధీన భవనాలు b) విడిపనిముట్లు
    c) కౌలుదారీ భూమి
19. తరుగుదల ఫండ్ పద్ధతి అంటే ఏమిటి ? దాని లాభాలు, పరిమితులేవి ?
20. వివిధ రకాల తరుగుదల పద్ధతులను వివరించి ఏవి పరిస్థితులలో ఏవి పద్ధతులను ప్రయోజన కరంగా ఉపయోగించు కోవచ్చునో తెలపండి?

అభ్యాసాలు

1. జనవరి. 1, 1986 న రూ. 50,000లకు ఒక ఆస్తిని కొనడమైంది. ఆస్తి ఖాతాను (1) సరళరేఖా పద్ధతిలోను (2) తగ్గింపు విలువ పద్ధతిలోను 20శాతం చొప్పు తరుగుదల లెక్కిస్తే ఎట్లా ఉంటుందో మొదటి మూడు సంవత్సరాలకు చూపండి
   (జవాబు : సరళ రూఖా పద్ధతిలో 3 సంవత్సరాల తరవాత విల్వ రూ. 20,000 తగ్గింపు విలువ పద్ధతిలో రూ. 25,600)

2. జనవరి 1, 1984న 5 సంవత్సరాలకు 40,000లకు ఒక కొలిమి సేకరించారు. అది కాకుండా ప్రతి సంవత్సరం అద్దె చెల్లించాలి. అది (రూ. 3,000) సంవత్సరానికి రూ.800 చొప్పు పెరుగుతూ ఉంటుంది. మొదటి మూడు సంవత్సరాలలో మీ ఉద్దేశం ప్రకారం ఎంత మొత్తాన్ని రద్దు చేయాలో తెలపండి?
   (సూచన : రద్దుచేయవలసిన మొత్తం= 40000+3,000+3,800+4,600+5,400+6,200=63000)

   (జవాబు : స్థిర వాయిదాల పద్ధతిలో సాంవత్సరిక తరుగుదల = 63,000/5 = రూ. 12,600/-)

3. జాక్ , జిర్ ఐ జనవరి 1, 1986 న రూ. 12,000లకు ఒక యంత్రాన్ని కొని దాని స్థాపనకై రూ. 500 ఖర్చు చెల్చారు. 5 సంవత్సరాల జీవిత కాలం తరవాత ఆ యంత్రము అంచనా కట్టిన తుక్కు విలువ 2,500 . తరుగుదలను ప్రతీ సంవత్సరం సమానంగా లెక్కిస్తే 3 సంవత్సరాల తరవాత యంత్రం ఖాతాలో విల్వ ఎంత ? యంత్రం ఖాతాను చూపండి .

(జవాబు : రూ. 4,000/-)

4. మధు లిమిటెడ్ వారు మార్చి 1, 1985న రూ. 80,000లకు ఒక యంత్రాన్ని కొని దానిస్థాపన కోసం రూ. 4,000 ఖర్చు చెల్చారు. స్థాపన 31-3-1985న పూర్తి అయింది. యంత్రాన్ని 1-4-1985న వాడకంలో పెట్టారు. ఆ యంత్రాన్ని స్థిర వాయిదాల పద్ధతిలో సంవత్సరానికి రూ. 8,400 చొప్పున తరుగుదల రద్దు చేస్తే ఆస్తి ఖాతా ఎట్లా కనిపిస్తుందో మొదటి నాలుగు సంవత్సరాలకు చూపండి.

(జవాబు : రద్దుచేసిన తరుగుదల 1వ సం॥ రూ. 6,300 ; 2,3,4, సంవత్సరాలు - సంవికి రూ. 8,400 చొప్పు)

5. స్మిత్ లిమిటెడ్‌వారు వారి యంత్రాన్ని సరళ రేఖా పద్ధతిలో సంవికి 10% చొప్పు తరుగుదల రద్దు చేస్తారు. యంత్రాల ఖాతాలో 31 డిసెంబరు 1979న, ఆ సంవికి తరుగుదల రద్దు చేసిన తరవాత, రూ. 19,515 విల్వ ఉంది. ఆ యంత్రాల మొత్తం కొన్న ధర రూ. 35,800 (1969 లో కొన్న రూ. 8,900ల స్లాంటుతో కలిపి) జనవరి 1980 లో రూ. 2,950లకు మరో యంత్రాన్ని కొన్నారు. 1966లో రూ. 550 లకు కొన్న యంత్రాన్నొకదాన్ని రూ. 35 లకు అమ్మారు, జనవరి 1981 లో మరొక యంత్రాన్ని రూ. 1,800లకు కొని 1977 లో రూ. 700 లకు కొన్న యంత్రాన్ని రూ. 350 లకు అమ్మారు. యంత్రాల ఖాతాను 1980, 1981 సంవత్సరాలకు చూపండి.

(జవాబు : యంత్రాల ఖాతా విల్వ : 1980 - రూ. 19,480
1981 - రూ. 17,765)

6. యస్.వి.యస్ లిమిటెడ్ వారు వారి స్లాంటు యంత్రాలను తగ్గింపు విల్వం పద్ధతిలో 15% తరుగుదల లెక్కిస్తారు. ప్రతీ సం॥ వారి ఖాతాలను సెప్టెంబరు 30 న మూస్తారు. సెప్టెంబరు 30, 1979న స్లాంటు, యంత్రాల విల్వ రూ. 8,59,870 ఉంది. డిసెంబరు 31, 1979 న రూ. 8,500లకు మరొక యంత్రాన్ని, డిసెంబరు 31, 1980న రూ. 28,800లకు మరొక యంత్రాన్ని కొన్నారు. జూన్ 30, 1980న ఒక యంత్రాన్ని రూ. 6,850 లకు అమ్మారు. సెప్టెంబరు 30, 1979న ఆ యంత్రపు పుస్తక విలువ రూ. 9,600 ఉంది. సెప్టెంబరు 30, 1981 తో అంతమయ్యే సంవత్సరానికి స్లాంటు యంత్రాల ఖాతాను రాయండి.

(జవాబు : యంత్రం అమ్మకంపై నష్టం రూ. 1,670 సెప్టెంబరు 30, 1981న విల్వ రూ. 6,52,928)

7. మోడర్న్ వైన్స్ లిమిటెడ్ వారు జనవరి 1, 1984 న 6 సంవత్సరాలు అంచనా కట్టిన జీవితకాలమున్న ఒక శీతల స్లాంటును రూ. 8,400లకు కొన్నారు. తరుగుదలను సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతిలో లెక్కించినప్పుడు మొదటి మూడు సంవత్సరాలు ఆస్తి ఖాతాను చూపండి.

(జవాబు : మూడో సంవత్సరం తరవాత విల్వ రూ. 2,400)

8. *ABC* లిమిటెడ్ వారు జనవరి 1, 1985న యంత్రాన్ని రూ. 50,000లకు కొన్నారు. జూలై 1, 1986న మరొక యంత్రాన్ని రూ. 10,000లకు కొన్నారు. జనవరి 1, 1989 ఇంకా మరొక యంత్రాన్ని రూ. 16,061 లకు కొన్నారు. జూలై, 1, 1986 న రూ. 10,000 లకు కొన్న

యంత్రాన్ని జూన్ 30, 1988న రూ. 5,000లకు అమ్మారు. తగ్గుతున్న నిల్వల పద్ధతిలో 10% తరుగుదలను లెక్కిస్తూ యంత్రాల ఖాతాను చూపండి.

(జవాబు : యంత్రం అమ్మకంపై నష్టం : రూ. 3,122
31-12-1989 న నిల్వ రూ. 43,980)

9. అత్మారాం లిమిటెడ్ వారు 5 సంల కాలానికి రూ. 30,000 ల ఒక బీజాన్ని వేకరించారు. వార్షిక వట్టీల ప్రకారం సంవత్సరానికి 6% వడ్డీతో రద్దు చేయడానికి రద్దు చేయవలసి మొత్తం రూ. 6,929.35 వార్షిక పద్ధతిలో బీజ ఖాతాను 5 సంవత్సరాలకు చూపి, ఆ 5 సంవత్సరాల కాలానికి లాభ నష్టాల ఖాతాకు రాసే నికర ఖర్చును చూపండి.

(జవాబు : బీజ నిల్వ సంవత్సరానికి : 1వ సంలకు - రూ. 24,570.75 ; 2 వ సంల 18,870.03; 3వ సంల రూ. 12,884.28 ; 4 వ సంల రూ. 6,599.25 ; 5వ సంల - శూన్యం)

10. కావేరి పేపర్స్ లిమిటెడ్ వారు 1-1-1980 న ఒక యంత్రాన్ని (అంచనా కట్టిన జీవిత కాలం 4 సంవత్సరాలు) రూ. 50,000 లకు కొన్నారు. ఆ ఆస్తి పునఃస్థాపనకై తరుగుదల ఫండ్ పద్ధతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడులు సంవత్సరానికి 4% చొప్పున వడ్డీని ఆర్జిస్తాయి. సింకింగ్ ఫండ్ వట్టీల ప్రకారం ప్రతి సంవత్సరం. రూ. 0.235490 లు 4% వడ్డీకి 4 సంవత్సరాలు పెట్టుబడి చేస్తే రూ. 1/- అవుతుంది
డిసెంబరు 31, 1983న పెట్టుబడులను రూ. 49,699.93 లకు అమ్మి జనవరి 2,1984 న ఒక కొత్త యంత్రాన్ని రూ. 55,000లకు కొన్నారు.

అవసరమైన అవర్డ్ ఖాతాలను చూపండి
(జవాబు : పెట్టుబడుల అమ్మకంపై నష్టం రూ. 300-07)

11. అవినాష్ టింబర్ కంపెనీ వారు రూ. 21,000లకు ఒక కలప ప్రదేశాన్ని కొని దాని అభివృద్ధికోసం 1,000 ఖర్చు చేశారు. ఆ ప్రదేశంలో 5 లక్షల బోర్డు అడుగుల కలప ఉంటుందని అంచనా వేయడమైంది. నరికివేసిన భూమిని రూ. 2,000లకు అమ్మవచ్చు. 100 బోర్డు అడుగులకు తగ్గింపు ఎంతో లెక్కించి 1989 సంనికి 80,000ల బోర్డు అడుగుల కలప కొట్టివేయబడితే ఎంత తగ్గుదల ఉంటుందో తెలపండి.

(జవాబు : 100 బోర్డు అడుగులకు రూ. 3,200; ఒక్కొక్క బోర్డు అడుగుకు రూ.4.)

12. కిరణ్ లిమిటెడ్ వారు ఒక యంత్రాన్ని జులై 1, 1985 న రూ. 1,80,000 లకు కొన్నారు. దాని అంచనా కట్టిన జీవిత కాలం 4 సంవత్సరాలు. సంవత్సరానికి రూ. 41,000 ప్రీమియంతో ఒక బీమా పాలసీని (మొదటి ప్రీమియం జులై 31, 1985 న చెల్లించాలి). యంత్రం పునఃస్థాపన నిధులు కోసం తీసుకొన్నారు. 4 సంవత్సరాల తరువాత కొత్త యంత్రాన్ని రూ. 2,00,000 లకు వేకరించారు. ఆ కాలానికి ఖాతాలను రాయండి.

(జవాబు : పాలసీ పై లాభం : రూ. 16,000)

13. సురేష్ కేరింగ్స్ లిమిటెడ్ జనవరి 1, 1988 న రూ. 2,000కు కొన్ని పనిముట్లను కొన్నారు. ఆ సంవత్సరంలో రూ. 400 వరకు చేర్పులు చేశారు. డిసెంబరు 31, 1988 న పనిముట్ల విలువ రూ. 2,200 గాను, 1989 అంతంలో రూ. 1800 గాను లెక్కించారు. విడి పనిముట్ల ఖాతాను 1988, 1989 సంలకు తయారు చేయండి.

(జవాబు : పునర్మూల్యాంకన పద్ధతిలో తరుగుదల -
1- వ సంవత్సరం రూ. 200/- రెండో సంవత్సరం రూ. 400/-)

14. డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారు జనవరి 1, 1987న మూడు సంవత్సరాల వరకు ఉండే ఒక యంత్రాన్ని రూ. 1,00,000 లకు కొన్నారు. ఆయంత్రపు శేషం విలువ రూ. 12,500 లు ఉంటుందని అంచనా కట్టడమైంది. బయట సెక్యూరిటీలు పంచికి 5% వడ్డీని ఆర్జించేటట్లయితే, ప్రతీ సంవత్సరం తరుగుదలకై తీసి ఉంచవలసిన మొత్తం రూ. 27,769. ఆ పెట్టుబడులను రూ. 87,150 కు అమ్మాయుకొని తరుగుదల ఫండ్ పద్ధతిలో అవసరమైన ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : పెట్టుబడుల అమ్మకంపై నష్టం రూ. 350)

15. రమా పల్ప్ అండ్ పేపర్స్ లిమిటెడ్ వారు ఒక యంత్రాన్ని రూ. 10,000/- లకు కొని దాని స్థాపనకు రూ. 500 లు చెల్లించారు. యంత్రాన్ని కొన్నప్పుడు దాని జీవిత కాలం 15 సంవత్సరాలుగా అంచనా కట్టారు. ఆ ఆస్తి పునఃస్థాపనకు, తరుగుదల ఫండ్ పద్ధతిలో బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెడుతూ, ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. దాని జీవితకాలం అంతం కాకుండానే, మరొక మూలమైన సదాన్ని స్థాపించే నిమిత్తమై తొలగించారు. తొలగింపు ఖర్చులు రూ. 100 అయ్యాయి. క్రొత్త యంత్రాన్ని 11500/- లకు కొన్నారు. పాత యంత్రంపై రూ. 625/- వసూలైంది. పాత యంత్రాన్ని తొలగించే తేదీనాటికి తరుగుదల ఫండు ఖాతాలో నిల్వ రూ. 8,250/- ఉంది. దానికి అనుబంధంగా ఉన్న పెక్యూరిటీలను రూ. 7,800లకు అమ్మారు.

సంబంధిత ఖాతాలను తయారు చేయండి.

(జవాబు: తొలగించిన యంత్రంపై నష్టం రూ. 2,175 లను లాభనష్టాల ఖాతాకు ఖర్చురాయాలి)

24.14 పదకోశం

1. క్షీణిస్తున్న నిల్వ : కాలం గడిచిన కొద్దీ తగ్గుతున్న నిల్వ
2. సమాన వాయిదా : ప్రతీ వాయిదా మొత్తం సమానంగా ఉంటుంది.
3. స్థిరవాయిదాలు : వాయిదా మొత్తం స్థిరంగా ఉంటుంది. ఇది సంవత్సర సంవత్సరానికి మారదు.
4. తగ్గుతున్న నిల్వ : కాలం గడిచిన కొద్దీ తగ్గుతున్న నిల్వ.
5. శేష విలువ : ఆస్తి దాని ఉపయోగకర జీవిత కాలం తరవాత రద్దు చేయగా వసూలయ్యే మొత్తం.
6. తుక్కు విలువ : తన ఉపయోగకరమైన ఆర్థిక జీవిత కాలం తరవాత ఆస్తినుంచి వసూలు అయ్యే విలువ.
7. సంవత్సరాల మొత్తం : ఆస్తి జీవితకాలంలోని వ్యక్తిగత సంవత్సరాల మొత్తం.
8. వార్షికము : ఒక నిర్ణీత వడ్డీ రేటుకు, ప్రతీ సంవత్సరం పెట్టుబడి పెట్టగా కొంతకాలానికి అవసరమైన సొమ్ము చేర్చి పెట్టడం.

BRAOU

9. సాంవత్సరిక ఖర్చు	:	ప్రతి సంవత్సరం లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేసే మొత్తం.
10.తరుగుదల ఫండ్	:	లాభ నష్టాల ఖాతాకు స్థిరమైన మొత్తం తరుగుదలగా ఖర్చు రాసి ఈ ఖాతాలో చేర్చడం.
11. తరుగుదల పాలసీ	:	సాంవత్సరిక తరుగుదల మొత్తాలను ప్రీమియంగా చెల్లుబడి చెల్లే ఆస్తి పునఃస్థాపన కోసం తీసుకొన్న బీమా పాలసీ.
12. కాలం గతించుట	:	కాలం గడవడం.
13. గంటకు యంత్రపు ఖర్చు రేటు	:	యంత్ర సామర్థ్య జీవిత కాలాన్ని పని గంటల రూపంలో తీసుకొని గంటకు రేటు కనుక్కోవడం.
14. మైలేజ్ పద్ధతి	:	ఆస్తుల ఉపయోగకర జీవిత కాలం నడచిన/ నడిపించిన కిలో మీటర్ల (ఇదిరలో మైళ్ళు అనేవారు) పై ఆధారపడినప్పుడు ఉపయోగించే తరుగుదల పద్ధతి.
15. పునఃస్థాపన	:	పాత ఆస్థిని రద్దు చేసికాని, తీసివేసికాని వాటి స్థానంలో కొత్త ఆస్తిని స్థాపన చేయడం.
16. పునర్మూల్యాంకన పద్ధతి	:	ఒక కాల ప్రారంభంలోని ఆస్తి విలువనుంచి పడిపోయిన విలువను ఖర్చుగా రాసే పద్ధతి.
17. సాల్వేజ్	:	ఆస్తి ఉపయోగకర జీవిత కాలం తరవాత రద్దు చేసిన ఆస్తినుంచివసూలయ్యే మొత్తం.
18. సింకింగ్ ఫండ్ (విక్షేపవిధి)	:	కొంత కాలం తరవాత అవసరమయ్యే సొమ్మును నిర్ణీత కాలంలో మొత్తాలను చేర్చి పెట్టే ఒక నిధి.

రచన, అనువాదం : శ్రీ వి.బి. శాస్త్రి.

BRAOU

భాగం – 25 : కన్‌సైన్‌మెంట్ ఖాతాలు – I

విషయ క్రమం

25.0 ఉద్దేశాలు
25.1 పరిచయం
25.2 కన్‌సైన్‌మెంట్ అర్థం
25.3 కన్‌సైన్‌మెంట్ ముఖ్యాంశాలు
25.4 కొన్ని పదాల వివరణ
25.5 అకౌంటింగ్ విధానం
25.6 అమ్మకం కాని సరుకుల విలువ కట్టడం
25.7 సరుకుల పై నష్టం
25.8 సారాంశం
25.9 అనుబంధ ప్రశ్నలకు జవాబులు
25.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
25.11 పదకోశం.

25.0 ఉద్దేశాలు

ఈ పాఠ్య భాగంలో కింది విషయాలు చర్చిద్దాం :

1. కన్‌సైన్‌మెంట్ అర్థం, ముఖ్యాంశాలు
2. కన్‌సైన్‌మెంట్, అమ్మకానికి తేడా
3. కన్‌సైనర్, కన్‌సైనీ పుస్తకాలలో లెక్కలు రాసే పద్ధతి

ఈ పాఠ్య భాగం ఉదాహరణల పైతం చదివిన తరువాత మీరు :

- కన్‌సైన్‌మెంట్ అర్థాన్ని, ముఖ్యాంశాలను తెలుసుకొంటారు.
- కన్‌సైన్‌మెంట్‌కు, అమ్మకాలకు గల తేడాను గుర్తించగలుగుతారు.
- అభ్యాసాలను చేయగలుగుతారు.

25.1 పరిచయం

ప్రతి వ్యాపారస్తుడు ఉత్పత్తిదారుడైనా, వర్తకుడైనా, తన వ్యాపారాన్ని తన శక్తి మేరకు విస్తరింప చేయాలని ప్రయత్నిస్తాడు. ఈ ప్రయత్నంలో తన ఉత్పత్తులను గిరాకీ ఉండే ఇతర ప్రదేశాలలో పరిచయం చేస్తాడు. తన ఉత్పత్తులను వివిధ స్థలాల్లో అమ్మడానికి ఒక మార్గం – వివిధ బ్రాంచీలను తెరచి వాటి ద్వారా అమ్మడం. కాని బ్రాంచీలను తెరవడం చాల ఖర్చులతో (పెట్టుబడి, రాబడి) కూడిన పని, అన్ని వ్యాపార సంస్థలు వివిధ ప్రదేశాలలో బ్రాంచీలను తెరవలేక పోవచ్చు. అందువల్ల బ్రాంచీలను తెరిచే సామర్థ్యం లేని వ్యాపార సంస్థలూ, లేదా తమ ఉత్పత్తులకు ఎంత గిరాకీ ఉంటుందో తెలుసుకోగోరే వారూ, తరుచుగా ఇతర ప్రదేశాలలో ప్రతినిధులను నియమించి వారి ద్వారా సరుకులను అమ్ముతారు. వ్యాపారస్థుడు, ఆ సరుకులను తన తరపున, తన సొంత బాధ్యతపై అమ్మేందుకు ప్రతినిధికి పంపిస్తాడు.

25.2 కన్‌సైన్‌మెంట్ అర్థం

సరుకులను పంపే వ్యక్తిని కన్‌సైనర్ (యజమాని) అంటారు. ఏ వ్యక్తికైతే సరుకులను పంపారో అతనిని కన్‌సైనీ (ప్రతినిధి) అంటారు. X సరుకులను Y కి అమ్మడానికి పంపిస్తే X ను కన్‌సైనర్ అనీ Y ని కన్‌సైనీ

BRAOU

అని పిలుస్తారు. ఇట్లా సరుకులమఒక వ్యక్తి మరో వ్యక్తికి అమ్మడానికి పంపించడాన్ని కన్‌సైన్ మెంట్ అంటారు. కన్‌సైనర్, కన్‌సైనీ మధ్య జరిగే వ్యవహారాలను కన్‌సైన్ మెంట్ వ్యవహారాలు అంటారు. కన్‌సైనీ కేవలం కన్‌సైనర్ యొక్క ఏజంటు(ప్రతినిధి) కావడం వల్ల ఆ సరుకులమ యజమాని (కన్‌సైనర్) తరపున అమ్మడంవల్ల, ఈ వ్యవహారాలను ఏజన్సీ వ్యవహారాలు అని కూడా అంటారు. ఈ ఏజంటు, యజమాని ఆదేశాల ప్రకారం సరుకులను అమ్మవలసి ఉంటుంది. ఏజెంటుకు తాము చేసిన సేవలకు కమీషను లభిస్తుంది. అందువల్ల కన్‌సైన్‌మెంట్ అంటే ఒక ప్రత్యేక మైన వ్యాపారం. ఇందులో ఉత్పత్తి దారుడు లేదా వర్తకుడు తన సరుకులను కమీషను పద్ధతిపై తన తరపున వేరే ప్రదేశాలలో అమ్మకపు ప్రతినిధికి పంపిస్తాడు. అందు వల్ల కన్‌సైన్ మెంట్, కన్‌సైనర్ తరపునుంచి చూస్తే అమ్మకమూ కాదు. కన్‌సైనీ తరపు నుంచి చూస్తే కొనుగోలూ కాదు.

అవగాహన ప్రశ్న – 1

కింది వారిలో ఎవరిని కన్‌సైనర్ అంటారు.

a) ప్రిన్సిపాల్ b) కన్‌సైనీ ఋణగ్రస్తుడు

c) ఏజంట్ (_____)

25.3 కన్‌సైన్‌మెంట్ ముఖ్యాంశాలు

i) సరుకులను లాభానికి అమ్మే ఉద్దేశంతో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులను పంపిస్తాడు.

ii) కన్‌సైనీ తను ఖర్చు పెట్టిన మొత్తాలను తిరిగి రాబట్టు కోవడమే కాకుండా తాను చేసిన సేవలకు (అంటే సరుకులను నిలవ చేయడం, సరుకులకు గిరాకీ ఏర్పరచడం, వాటిని అమ్మడానికి శ్రమపడటం) కొంత కమీషన్‌ను కూడా పొందుతాడు.

iii) కన్‌సైనీ నిర్ణీత కాలాంలో అమ్మిన సరుకుల వివరాలూ, అయిన ఖర్చులూ, తను తీసుకొన్న కమీషనూ చూపుతూ, అకౌంటు సేల్సును పంపిస్తాడు.

iv) కన్‌సైనీ తన ఖర్చులు, కమీషను మినహాయించుకొని, వికర అమ్మకాల మొత్తాన్ని పంపించవలసిన బాధ్యత ఉంటుంది.

కన్‌సైన్‌మెంటుకూ, అమ్మకానికీ తేడా

1. కన్‌సైన్‌మెంట్‌లో కేవలం స్వాధీనం మాత్రమే కన్‌సైనర్ నుంచి కన్‌సైనీకి బదిలీ అయింది కాని సరుకులపై హక్కు మాత్రం కన్‌సైనర్ తోనే ఉంటుంది. అమ్మకంలో స్వాధీనమే కాకుండా సరుకులపై సొంతం కూడా అమ్మకం దారుని నుంచికొనుగోలు దారుకు బదిలీ అవుతుంది.

2. కన్‌సైన్‌మెంట్‌లోని వ్యక్తుల మధ్య సంబంధం యజమాని – ప్రతినిధుల సంబంధం. అమ్మకంలో మాత్రం ఆ బాంధవ్యం అమ్మకపుదారు –కొనుగోలు దారుల మధ్య సంబంధం. అరువుపై అమ్మకంలో ఋణగ్రస్తుడు – ఋణదాతల సంబంధం ఏర్పడుతుంది. కాని కన్‌సైన్‌మెంట్‌లో ఈ బాంధవ్యం ఉద్భవించదు.

3. సరుకులపై ఆస్తిహక్కు కన్‌సైనర్ వద్దనే ఉండటం వల్ల సరుకులకు ఏమైనా చెరుపు, నష్టం వాటిల్లినట్లయితే, ఎక్కడ, ఎప్పుడు జరిగినప్పటికీ దాన్నికన్‌సైనరే భరించవలసిఉంటుంది . కానీ అమ్మకం విషయంలో వ్యవహారం ముగిసిన వెంటనే ఆస్తి హక్కు కొనుగోలు దారుకు బదిలీ అవుతుంది కాబట్టి అసమయం నుంచి అన్నిబాధ్యతలను అతనే భరించవలసి ఉంటుంది.

4. సరుకులపై అన్ని ఖర్చులూ వాటి రూపాలో అయినా లేదా వాటిని కన్‌సైనీవద్ద నిల్వ ఉంచడం లో అయినా వాటిని కన్‌సైనరే భరించవలసి ఉంటుంది. అమ్మకంలో అమ్మకం జరిగిన క్షణంనుంచే అన్ని ఖర్చులనూ కొనుగోలుదారుడే భరించవలసి ఉంటుంది.

5. సరుకులు అమ్ముడు కాకపోతే కన్‌సైనీ, సరుకులను కన్‌సైనర్‌కు తిప్పి పంపవచ్చు. కానీ అమ్మకంలో, ప్రత్యేకమైన కారణాలలో తప్ప అట్లా వాపసు చేయడానికి వీలుండదు.

BRAOU

6. కన్‌సైనీ సరుకులను అమ్మినప్పుడు మాత్రమే, చెల్లించవలసిన బాధ్యత ఏర్పడుతుంది. అది కూడా తను చేసిన ఖర్చులు తన కమీషను మినహాయించుకొన్న తరువాత. అమ్మకం విషయంలో మాత్రం, ముందో వెనుకో కొనుగోలు దారుడు, తాను ఆసరుకులను అమ్మగలిగినా లేకపోయినా, మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

25.4 కొన్ని పదాల వివరణ

ప్రొఫార్మాఇన్వాయిస్ : కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులను పంపినప్పుడు దాంతో పాటు ఒక లెటరును గాని నోటును గాని తప్పనిసరిగా పంపిస్తాడు. దీన్ని ప్రొఫార్మాయిన్వాయిస్ అంటారు. ఈ నోటులో సరుకుల స్వభావం, గుణం, ధరల వివరాలుంటాయి. ఇది ముఖ్యంగా కన్‌సైనీ సమాచారం కోసం ఉద్దేశించింది. దీన్ని ఇన్వాయిస్ రూపంలో తయారు చేయడం వల్ల ప్రొఫార్మాయిన్వాయిస్ (నమూనా కోసం యిన్వాయిస్) అంటారు.

ప్రొఫార్మాయిన్వాయిస్‌ను కింద ఇవ్వడమైంది.

బ్రాంచీలు
21, మౌంట్ రోడ్డు,
మద్రాసు
34./స్టేషన్ రోడ్డు
గుంటూరు.

గ్రాములు : హైడ్రేడర్సు

హైదరాబాదు ట్రేడర్సు
యం.జి రోడ్డు, హైదరాబాదు -1

తేదీ : జనవరి 1, 1990

సరుకులు పంపినవారు : మహాజన్ & కం. బొంబాయి.

గుర్తులు
A - 1 ఒక్కొక్క కేసులో ఒక డజను
Hy - T A - 1 గుణం జీవితకాలపు
ఒకే బాండు ట్రాన్సిస్టర్లు ఒక్కొక్క
ట్రాన్సిస్టరు రూ. 100 చొప్పున
10 కేసులు రూ. 12,000

హైదరాబాదు ట్రేడర్సు తరపున
భజన్ లాల్
మేనేజింగు భాగస్తుడు

లోటుపాట్లు మినహా

కమీషన్ :
ఇది కన్‌సైనీకి తాను చేసిన సేవలకు కన్‌సైనర్ ఇచ్చు వేతనం లేదా ప్రతిఫలము. సాధారణంగా దీన్ని స్థూల అమ్మకాలపై అంటే మొత్తం అమ్మకాలపై వారి ఒప్పందాన్ని బట్టి స్థిరమైన శాతంగా చెల్లిస్తారు. కన్‌సైనీ అర్జించే కమీషన్ తాను చేసిన అమ్మకాల పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. ఎక్కువ అమ్మకం చేస్తే, ఎక్కువ కమీషన్ వస్తుంది. కొన్ని సందర్భాలలో పైన వివరించిన సాధారణ కమీషన్ కాక కన్‌సైనీకి అధిక లేదా ప్రత్యేక కమీషన్‌ను కూడా ఇవ్వవచ్చు.

BRAOU

డెల్ క్రెడర్ కమీషన్ :
కన్‌సైనీ తాను చేసిన అరువు అమ్మకాలపై సంభవించే రాని బాకీలను భరించడానికి, ఏజంటుకు ప్రత్యేకంగా చెల్లించే కమీషన్. కన్‌సైనర్‌కి ఈ కమీషను ఇచ్చినప్పుడు బాకీలను వసూలు చేసుకోలేకపోవడంవల్ల జరిగే అన్ని నష్టాలను కన్‌సైనీయే భరించవలసి ఉంటుంది. అరువు అమ్మకాలపై మాత్రమే దీన్ని ఇవ్వడానికి ప్రత్యేక ఒప్పందముంటే తప్ప ఈ కమీషన్‌ను స్థూల అమ్మకాలపైనే ఇస్తారు.

ఓవర్ రైడింగ్ కమీషన్ :
ఇది సాధారణంగా ఇచ్చే కమీషన్ కాక అదనంగా ఇచ్చే కమీషన్, దీన్ని సాధారణంగా ఏజంటు కొత్త వస్తువును మార్కెటులో ప్రవేశపెట్టడానికి కష్ట పడవలసినప్పుడుగాని, లేదా కొన్ని ప్రత్యేమైన ప్రదేశాలలో చిన్న ప్రతినిధులను యజమాయిషీ చేయవలసినప్పుడుగాని ఇస్తారు. దీన్ని కూడా మొత్తం అమ్మకాలపైనే లెక్కిస్తారు.

కన్‌సైన్‌మెంట్ పై అడ్వాన్సు :
సాధారణంగా కన్ సైనర్ తాను పంపిన సరుకులకు బాపీగా కన్‌సైనీ నుంచి కొంత అడ్వాన్సును కోరతాడు. కన్‌సైనీ తాను చేయబోయే అమ్మకాలను ఆశిస్తూ కన్‌సైన్ మెంట్ విలువలో కొంతభాగానికి అడ్వాన్సుగా ఒక డిమాండు డ్రాఫ్టునైనా పంపిస్తాడు, లేదా ఒక హుండీనైనా అంగీకరిస్తాడు. అయితే చివరలో కన్‌సైనీ తన స్థూల అమ్మకాల మొత్తం నుంచి ఈ అడ్వాన్సును తగ్గించుకొని మిగిలిన మొత్తాన్ని కన్‌సైనర్‌కు పంపిస్తాడు.

అకౌంట్ సేల్స్ (A/S).
ఇది కన్‌సైనీ, కన్‌సైనర్‌కు నిర్ణీత కాలంలో కింది వివరాలను చూపుతూ పంపే పట్టీ.

1. స్థూల అమ్మకాలు,
2. సరుకులను అమ్మడంలోనూ, సరుకులను డెలివరీ తీసుకోవడంలోనూ అయిన ఖర్చులు.
3. కన్‌సైనీ చార్జీచేసే కమీషన్,
4. కన్‌సైనీ ఏమైనా అడ్వాన్సు ఇస్తే ఆ అడ్వాన్సు,
5. అకౌంట్ సేల్స్‌తో బాటు కన్‌సైనీ ఏమైనా డబ్బుపంపినట్లయితే, ఆ మొత్తం,
6. కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న సరుకు నిల్వ.

ఉదాహరణకు అది ఈ మాదిరిగా ఉంటుంది.

మహీజన్ అండ్ కం.
పోస్టుబాక్సు నెం.101,బొంబాయి

తేదీ : ఫిబ్రవరి 15, 1990

విషయం : హైదరాబాదు (కీడర్సు), హైదరాబాదునుంచి వారి తరపున, వారి బాధ్యతపై అమ్మకానికై వచ్చిన 120 Hy-T ట్రాన్సిస్టర్ల కన్‌సైన్‌మెంట్

అకౌంట్ సేల్స్

	రూ.	రూ
50 ట్రాన్సిస్టర్లు ఒక్కొక్కటిరూ. 120 చొప్పు	6,000	
70 ట్రాన్సిస్టర్లు ఒక్కొక్కటి రూ. 130 చొప్పు	9,100	
	-----	15,100
తీ. చార్జీలు :		
బండి బాడుగ	30	
స్టోరేజి	120	
బీమా	200	
కమీషన్ 10% చొప్పు	1,510	
	-----	1,860

		13,240
తీ. అడ్వాన్సు (2-1-1990 తేదీ మా డ్రాఫ్ట్)		5,000

ఇందులో జతపరిచిన డ్రాఫ్ట్ ద్వారా పంపిన మిగిలిన మొత్తం		8,240

మహీజన్ & కో తరపున
సోహన్‌లాల్
మేనేజింగ్ పార్టనర్.

లోటుపాట్లు మినహా
జతపరిచినవి : దర్శన డ్రాఫ్ట్ రూ. 8,240/-

BRAOU

25.5 అకౌంటింగ్ విధానం

కన్‌సైన్‌మెంట్ వ్యవహారాలను ఇద్దరువ్యక్తులూ, తమ తమ పుస్తకాలలో (వారి పుస్తకాలలో భాగంగా) నమోదు చేసుకొంటారు. అయితే ఉద్దేశాలు వేరుగా ఉంటాయి. కన్‌సైనర్ తాను పంపిన కన్‌సైన్‌మెంట్ పై లాభం వచ్చిందో నష్టం వచ్చిందో తెలుసుకోగోరతాడు. అంతేగాకుండా ఏజంటు నుంచి తనకు ఎంత మొత్తం రావాలో లేదా తాను ఏజంటుకు ఎంత మొత్తం ఇవ్వాలో కూడా కనుక్కోవలసిన ఆవశ్యకత ఉంది. కన్‌సైనీ కన్‌సైన్‌మెంట్ సరుకుల అమ్మకాలనుంచి తన ఖర్చులు కమీషన్ మినహాయించిన తరవాత యజమానికి ఎంత మొత్తం చెల్లించాలో లేదా యజమాని నుంచి ఎంత మొత్తం రావాలో కనుక్కో గోరతాడు. ఈ ఉద్దేశాలు అకౌంటింగ్ విధానంలో ప్రతిబింబిస్తాయి.

కన్‌సైనర్ పుస్తకాలు

కన్‌సైనర్ కన్‌సైన్‌మెంట్ వ్యవహారాలను నమోదు చేయడానికి తన పుస్తకాలలో కింది ముఖ్యమైన ఖాతాలను తెరుస్తాడు.

(i) కన్‌సైన్‌మెంట్ ఖాతా
(ii) కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా
(iii) కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా

పై ముఖ్యమైన ఖాతాలు గాక అవసరాన్ని బట్టి ఇంకా వస్తూలు హుండీల ఖాతా కన్‌సైన్‌మెంట్ సరుకు ఖాతా, కన్‌సైన్ మెంట్ సరుకు రిజర్వు ఖాతాలను తెరువవలసి ఉంటుంది.

1. **కన్‌సైన్ మెంట్ ఖాతా :** ఈ ఖాతా తెరవడం ఉద్దేశం కన్‌సైన్‌మెంట్ వల్ల లాభం వచ్చిందో నష్టం వచ్చిందో తెలుసుకోవడం. ఇది ఒక నామ మాత్రపు ఖాతా, ఇది కన్‌సైన్‌మెంట్ కోసం ప్రత్యేకంగా తెరిచిన వర్తకం లాభనష్టాల ఖాతాలాగా ఉంటుంది. ఈ ఖాతాకు కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ధరను, కన్‌సైనర్ గాని కన్‌సైనీ గాని కన్‌సైన్‌మెంటుపై చేసిన ఖర్చులను డెబిట్ చేస్తారు. చేసిన ఖర్చులకు, మామూలుగా నామ మాత్రపు ఖాతాలకు కాక నేరుగా ఈ ఖాతాకే డెబిట్ చేస్తారు. కన్‌సైన్ మెంట్‌పై ఆదాయాన్ని (కన్‌సైన్‌మెంట్ సరుకుల అమ్మకాల మొత్తాన్ని), కన్‌సైనీ వద్ద అమ్ముడు కాక మిగిలి ఉన్న సరుకుల విలువను ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఒక్కొక్కప్పుడు కన్‌సైనీ వద్ద ఆ కాలారంభంలో, ప్రారంభ సరుకు ఉండవచ్చు. ఇది ఆ ఖాతాలో డెబిట్ వైపు కనిపిస్తుంది. కన్‌సైనీ వాపసుచేసిన సరుకులు ఏమైనా ఉంటే వాటిని ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఈ వ్యవహారాల నికర ఫలితాన్ని – లాభంకానీ నష్టంకానీ, లాభనష్టాల ఖాతాకు మళ్ళించి ఈ ఖాతాను మూసివేస్తారు. ఒక కన్‌సైన్‌మెంట్‌కు మరో దానికి తేడా తెలియటానికి సాధారణంగా ఈ ఖాతా పేరుకు ముందు ఆ స్థలం లేదా పట్టణం పేరును చేరుస్తారు. ముఖ్యంగా కన్‌సైనరు వివిధ ప్రదేశాలలో వివిధ ఏజంట్లను నియమించినప్పుడు ఇది అవసరమవుతుంది. ఉదాహరణకు హైదరాబాదులోని ఒక కన్‌సైనర్ బొంబాయిలోని ఒక ఏజంటుకు కన్‌సైన్‌మెంట్ పై సరుకులను పంపిస్తే ఆ ఖాతా పేరును "బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా" గా రాస్తారు. అవసరమైతే కన్‌సైనర్ , ఏజంటు పేరును కూడా చేర్చవచ్చు. లేదా ఖాతాకు ఖాతాకు మధ్య తేడా తెలుసుకోడానికి ఒక సంఖ్యను కూడా చేర్చవచ్చు.

2. **కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా :** కన్‌సైనర్ తెరిచే ముఖ్యమైన ఖాతాలలో ఇదిరెండోది. దీని ఉద్దేశం ఎప్పటికప్పుడు కన్‌సైనీ నుంచి రావలసిన మొత్తాన్ని కనుక్కోడం. కన్‌సైనీ చేసిన మొత్తం అమ్మకాలను ఈ ఖాతాకు డెబిట్ చేస్తారు. కన్‌సైనీ చేసిన వివిధ ఖర్చులను, అతను చార్జి చేసే కమీషన్‌ను, అతను అడ్వాన్సుగా ఇచ్చిన మొత్తాన్ని ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఈ ఖాతా కన్‌సైనీ ఇవ్వవలసిన మొత్తాన్ని సూచిస్తూ సాధారణంగా డెబిట్ నిల్వను చూపిస్తుంది. అతను చేసిన అమ్మకాలకంటే అతను ఇచ్చిన అడ్వాన్సు ఎక్కువగా ఉన్నట్లయితే కొన్ని సమయాలలో, క్రెడిట్ నిల్వను కూడా చూపించవచ్చు. అవసరమైన డబ్బు పంపడం ద్వారా ఖాతా పరిష్కారమైతే తప్ప, కన్‌సైనర్ ఈ ఖాతాలోని నిల్వను -డెబిట్ నిల్వ అయితే ఆస్తుల వైపు, క్రెడిట్ నిల్వ అయితే అప్పులవైపు – తన ఆస్తి అప్పుల పట్టీలో చూపుతాడు.

3. **కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా :** ఇది ఒక వాస్తవిక ఖాతా. కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకులను ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. కనుపించే సరుకులను కొనడంలేదు. కాబట్టి సరుకులను, కన్‌సైనర్ తరపున కేవలం

 అమ్మే ఉద్దేశంతో, ప్రతినిధిగా మాత్రమే తీసుకొంటున్నాడు. కాబట్టి ఈ మొత్తాన్ని అమ్మకాల ఖాతాకు క్రెడిట్

చేయకూడదు. అందువల్ల ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. కన్‌సైనీ, సరుకులను వాపసు చేసినట్లయితే ఈ ఖాతాకు డెబిట్ చేస్తారు. ముగింపు లెక్కలు తయారు చేసే సమయంలో ఉత్పత్తి సంస్థలైతే వర్తకపు ఖాతాకు, వర్తకపు సంస్థలయితే కొనుగోలు ఖాతాకు, క్రెడిట్ చేయడంద్వారా ఈ ఖాతాను మూసివేస్తారు. అయితే సాధారణంగా ఈ ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళిస్తారు.

కన్‌సైనర్ పుస్తకాలలో నమోదు పద్ధతులు

i) కన్‌సైన్‌మెంటుపై సరుకులను పంపినప్పుడు :
..... కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.
To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా
(కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల విలువకు)

---

ii) కన్‌సైన్‌మెంటు సరుకులను వాపసు చేసినప్పుడు :
కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Dr.
To కన్‌సైన్‌మెంట్ ఖాతా
(కన్‌సైనీ వాపసు చేసిన సరుకుల విలువతో)

---

iii) సరుకులను కన్‌సైన్‌మెంటుపై పంపినప్పుడు ఖర్చులు అయినట్లయితే :
..... కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.
To నగదు లేదా బాంకు ఖాతా
(ఖర్చులు చెల్లించిన మొత్తానికి)

---

iv) కన్‌సైనీ నుంచి అడ్వాన్సు వచ్చినపుడు :
..... బాంకు లేదా నమూలు హుండీల ఖాతా Dr.
To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా
(బాంకు డ్రాఫ్ట్ మొత్తానికి గాని లేదా కన్‌సైనీ పై రాసిన హుండీకిగాని)

---

v) కన్‌సైనీ నుంచి వచ్చిన నమూలు హుండీని బాంకువద్ద డిస్కౌంట్ చేసినప్పుడు :
బాంకు ఖాతా Dr.
(నమూలైన మొత్తానికి)
డిస్కౌంట్ ఖాతా Dr.
(బాంకు చార్జిచేసిన డిస్కౌంట్‌కు)
To నమూలు హుండీ ఖాతా
(హుండీ మొత్తానికి)

పై పద్ధులను కన్‌సైన్‌మెంట్‌పై సరుకులను పంపిన వెంటనే, అడ్వాన్సు వచ్చిన వెంటనే రాస్తారు. కన్‌సైనర్, కన్‌సైనీ సరుకులను అమ్మి ఆకౌంటుసేల్సు వచ్చేవరకు కొంతకాలం ఆగవలసి ఉంటుంది. ఆకౌంటు సేల్సు నుంచి కింది వివరాలను తెలుసుకొని అప్పుడు తన పుస్తకాలలో నమోదు చేయవలసి ఉంటుంది.

(a) కన్‌సైనీ చేసిన స్థూల అమ్మకాలు
(b) కన్‌సైనీ చేసిన ఖర్చులు
(c) కన్‌సైనీ ఛార్జి చేసిన కమీషన్
(d) కన్‌సైనీవద్ద అమ్ముడుకాని సరుకులు ఏమైనా ఉంటే అవి
(e) కన్‌సైనీ ఏమైనా డబ్బు పంపినట్లయితే ఆ మొత్తం

(vi) స్థూల అమ్మకాల మొత్తానికి :
కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా Dr.
To.....కన్‌సైన్‌మెంట్ ఖాతా

BRAOU

(vii) కన్‌సైనీ చేసిన ఖర్చుల మొత్తానికి :

.....కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.

To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా

(viii) కన్‌సైనీ ఛార్జిచేసిన కమీషన్‌కు :

.....కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.

To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా

(ix) కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న సరుకు నిల్వకు :

కన్‌సైన్ మెంట్‌పై స్టాకు ఖాతా Dr.

To.....కన్‌సైన్ మెంట్ ఖాతా

(x) అకౌంటు సేల్స్‌తో కన్‌సైనీ పంపించిన మొత్తానికి :

బాంకు ఖాతా Dr.

To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా

ఈ స్థితిలో కన్‌సైన్ మెంట్ ఖాతాను నిల్వతేల్చినట్లయితే లాభాన్నో, నష్టాన్నో, చెల్లడిచేస్తుంది. డెబిట్ మొత్తం కంటె క్రెడిట్ మొత్తం ఎక్కువ ఉన్నప్పుడు అది లాభం. డెబిట్ మొత్తం క్రెడిట్ మొత్తం కంటె ఎక్కువ ఉన్నప్పుడు అది నష్టం. లాభాన్ని గాని, నష్టాన్నిగాని లాభనష్టం ఖాతాకు మళ్ళించి కన్‌సైన్ మెంట్ ఖాతాను మూసివేస్తారు.

(xi) (a) లాభాన్ని మళ్ళించడానికి

.....కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.

To లాభనష్టాల ఖాతా

(b) నష్టాన్ని మళ్ళించడానికి

లాభ నష్టాల ఖాతా Dr.

To.....కన్‌సైన్‌మెంట్ ఖాతా.

(xii) ముగింపు లెక్కలు చేసేటప్పుడు కన్‌సైన్‌మెంట్‌పై పంపినసరుకుల ఖాతాను, వర్తకపు ఖాతాకు మళ్ళిస్తూ మూసివేస్తారు. దీనికి అవసరమైన చిట్టా పద్దు.

కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Dr.

To వర్తకపు ఖాతా

కన్‌సైనీ పుస్తకాలు : కన్‌సైనీ పుస్తకాలలో తెరిచే ముఖ్యమైన ఖాతా కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా, కన్‌సైనీ కేవలం కన్‌సైనర్‌కు వీజంటు మాత్రమే కాబట్టి యజమాని అంటే కన్‌సైనర్ తరపున డబ్బు ను తీసుకొంటూ ఉంటాడు, ఖర్చు చేస్తూ ఉంటాడు. అందువల్ల కన్‌సైన్‌మెంట్‌కు సంబంధించిన అన్ని మొత్తాలను కన్‌సైనర్ ఖాతాలో నమోదు చేస్తాడు. ఈఖాతాను కన్‌సైన్‌మెంట్‌పై కన్‌సైనీ చేసిన అన్నిఖర్చులతోనూ, కన్‌సైనర్‌కు ఇచ్చిన అడ్వాన్సు తోనూ, కన్‌సైనీ కమీషన్‌తోనూ డెబిట్ చేసి, కన్‌సైన్‌మెంట్ సరుకుల అమ్మకంపై వసూలైన మొత్తంతో క్రెడిట్ చేస్తారు. నిర్ణీత కాలానంతరం ఈ ఖాతాను నిల్వ తేల్చినట్లయితే సాధారణంగా ఈ ఖాతా కన్‌సైనర్‌కు ఇవ్వవలసిన మొత్తాన్ని తెలుపుతూ క్రెడిట్ నిల్వను చూపుతుంది. అప్పుడప్పుడు ఈ ఖాతా, చేసిన అమ్మకాలు – ఇచ్చిన అడ్వాన్సు, చేసిన ఖర్చుల కంటె తక్కువ ఉన్నప్పుడు డెబిట్ నిల్వను కూడా చూపించవచ్చు.

పై ఖాతా కాకుండా, కన్‌సైనర్‌కు అంగీకరించి ఇచ్చిన హుండీలను, తాను ఆర్జించిన కమీషన్ నమోదు చేయడానికి కన్‌సైనీ కింది ఖాతాలను కూడా తెరుస్తాడు.

(i) చెల్లింపు హుండీల ఖాతా.

(ii) కమీషన్ ఖాతా

BRAOU

కన్‌సైనీ పుస్తకాలలో నమూనా పద్దులు

(i) కన్‌సైనర్ నుంచి సరుకులు వచ్చినప్పుడు :
తాను సరుకులు కొనడంలేదు కాబట్టి, అమ్మేసరకు తనకు చెల్లించవలసిన బాధ్యత లేదు కాబట్టి ఆకౌంటు పుస్తకాలో ఏ విధమైన పద్దు రాయరు. వచ్చిన సరుకుల వివరాలను ఒక పుస్తకంలో రాయవచ్చుకాని అది ఆర్థిక పుస్తకాలలో భాగం కాదు.

(ii) బట్వాడా తీసుకొంటున్నప్పుడుగాని, స్టోరేజి చేయడంలో గాని కన్‌సైన్‌మెంట్‌పై వచ్చిన సరుకులపై ఖర్చులు చేసినప్పుడు :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా	Dr.	
To నగదు/ బాంకు ఖాతా		

(iii) కన్‌సైనర్‌కు అడ్వాన్సు ఇచ్చినప్పుడు :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా	Dr.	[బాంకు డ్రాఫ్టు మొత్తానికి గాని, అంగీకరించిన హుండీ మొత్తానికి గాని
To బాంకు/ చెల్లింపు హుండీల ఖాతా		

(iv) కన్‌సైన్‌మెంట్ సరుకులను అమ్మినప్పుడు :
(a) వాటిని నగదుకు అమ్మినట్లయితే:

నగదు/బాంకు ఖాతా	Dr.	
To కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా		

(b) వాటిని అరువుపై అమ్మినట్లయితే :

కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్థుల ఖాతా	Dr.	
To కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా		

(v) అమ్మకాలపై కమీషన్‌ను ఛార్జి చేసినప్పుడు :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా	Dr.	[డెల్‌క్రెడర్ కమీషన్‌తో సహా
To కమీషను ఖాతా		మొత్తం కమీషన్‌కు.

కన్‌సైనీ డెల్‌క్రెడర్ కమీషన్‌ను ప్రత్యేకంగా నమోదు చేయదలచినట్లయితే పై పద్ధు ఇట్లా ఉంటుంది :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా	
To కమీషన్ ఖాతా	(సాధారణ కమీషను మొత్తానికి)
" డెల్ క్రెడర్ కమీషన్ ఖాతా	(డెల్ క్రెడర్ కమీషన్ మొత్తానికి)

(vi) కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల నుంచి డబ్బు వసూలు చేసినప్పుడు :

బాంకు ఖాతా	Dr.
To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా	

(vii) ఏమైనా తిరిగి రాబట్టలేని బాకీలున్నట్లయితే వాటిని రద్దు చేయడానికి
(a) డెల్ క్రెడర్ కమీషన్‌ను ఇవ్వనప్పుడు :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా	Dr.
To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా.	

BRAOU

(b) డెల్ క్రెడర్ కమీషన్ ఇచ్చినప్పుడు :

రాని బాకీల ఖాతా Dr.

To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా.

గమనిక :

కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తులపై నష్టాన్ని సూచించే రాని బాకీల ఖాతాను డెల్ క్రెడర్ కమీషన్ ఖాతాకు (లేదా కమీషన్ ఖాతాకు) మళ్ళించి కమీషన్‌పై నికర లాభాన్ని కనుక్కొంటారు. దీనికి పద్దు :

డెల్ క్రెడర్ కమీషన్/కమీషన్ ఖాతా Dr.

To రాని బాకీల ఖాతా.

(viii) కన్‌సైనర్‌కు ఇచ్చిన చెల్లింపు హుండీని గడువు తేదీవ చెల్లించడానికి.

చెల్లింపు హుండీల ఖాతా Dr.

To బాంకు ఖాతా

(ix) కన్‌సైనర్ ఖాతాను పరిష్కరించినప్పుడు లేదా కొంత సొమ్ము పంపించినప్పుడు :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా Dr.

To బాంకు ఖాతా

కన్‌సైన్‌మెంట్‌పై లాభానికి లేదా నష్టానికి ఏ పద్దూ రాయడం జరగదు. ఎందుకంటే కన్‌సైనీకి దానితో సంబంధంలేదు కాబట్టి అదే విధంగా, వచ్చిన సరకులకు సమోదుచేయడం జరగదు కాబట్టి అమ్మకం కాకుండా ఉన్న సరుకుకు కూడా ఏమీ పద్దు రాయడం జరగదు.

ఉదాహరణ – 1

హైదరాబాదులోని రాంలాల్, బెంగుళూరులోని శ్యాంలాల్‌కు కన్‌సైన్‌మెంట్‌పై ఒక్కొక్క ప్యాకేజికి రూ.200/- చొప్పున 100 ప్యాకేజీల సరుకును పంపించాడు. ఫ్రైట్‌కు, బీమాకు అతడు రూ. 1,400 చెల్లించాడు. రాంలాల్ శ్యాంలాల్‌పై కన్‌సైన్‌మెంట్‌కు అడ్వాన్సుగా రూ. 10,000 లకు ఒక హుండీని రాసి వెంటనే దాన్ని రూ. 9,800 లకు డిస్కౌంట్, చేశాడు. మూడు నెలల తరువాత శ్యాంలాల్ నుంచి కింది అకౌంటు సేల్సు వచ్చింది.

	రూ.	రూ.
ప్యాకేజి రూ. 300 చొప్పున 60 ప్యాకేజిల అమ్మకాలు		18,000
" 350/- " 40 "		14,000
		32,000
తీయండి : ఛార్జీలు :		
బండి కూలి	200	
గోడౌను అద్దె	300	
బీమా	100	
కమీషన్ 10% చొప్పున	3,200	
		3,800
		28,200
తీయండి : ఇచ్చిన అడ్వాన్సు (అంగీకరించిన హుండీ)		10,000
ఇవ్వవలసిన వైకానికి డ్రాఫ్ట్ జత చేయడమైంది.		18,200

రాంలాల్ పుస్తకాలు
చిట్టా

తేదీ	వివరాలు	ఆ.పు.	Dr.	Cr.
	బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (బెంగుళూరులోని రాంలాల్‌కు ఒక్కొక్కటి రూ. 200 చొ॥న కన్‌సైన్ మెంట్‌పై పంపిన 100 ప్యాకేజీల సరుకులు)		20,000	20,000
	బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To నగదు ఖాతా (ఫ్రెయిట్, భీమా, చెల్లించినందుకు)		1,400	1,400
	వసూలు హుండీల ఖాతా Dr. To శ్యాంలాల్ ఖాతా (కన్‌సైన్‌మెంట్‌పై అడ్వాన్సుగా శ్యాంలాల్ నుంచి వచ్చిన హుండీ)		10,000	10,000
	బాంకు ఖాతా Dr. డిస్కౌంట్ ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (బాంకులో వసూలు హుండీ డిస్కౌంట్ చేసినందుకు)		9,800 200	10,000
	శ్యాంలాల్ ఖాతా Dr. To బెంగుళూర్ కన్‌సైన్‌మెంట్ ఖాతా (శ్యామ్‌లాల్ నుంచివచ్చిన అకౌంట్ సేల్స్ ప్రకారం 100 ప్యాకేజీల అమ్మకాలు)		32,000	32,000
	బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To శ్యాంలాల్ ఖాతా (కన్‌సైనీ శ్యాంలాల్, చెల్లించిన ఖర్చులు)		600	600
	బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To శ్యాంలాల్ ఖాతా (కన్‌సైనీ చార్జి చేసిన కమీషన్)		3,200	3,200
	బాంకు ఖాతా Dr. To శ్యాంలాల్ ఖాతా (శ్యాంలాల్ నుంచి రావలసిన పైకం బాంకు డ్రాఫ్టు ద్వారా వచ్చినందుకు)		18,200	18,200
	బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To లాభ నష్టాల ఖాతా (కన్‌సైన్ మెంట్‌పై లాభాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)		6,800	6,800
	కన్‌సైన్‌మెంట్‌పై పంపినసరుకుల ఖాతా Dr. To వర్తకపు ఖాతా (కన్‌సైన్ మెంట్‌పై పంపినసరుకుల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు)		20,000	20,000

BRAOU

ఆవర్జ

Dr. బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Cr.

	రూ.		రూ.
To కన్‌సైన్‌మెంట్‌పైపంపిన సరుకుల ఖాతా	20,000	By శ్యాంలాల్ ఖాతా	32,000
" నగదు ఖాతా (ఖర్చులు)	1,400		
" శ్యాంలాల్ ఖాతా(ఖర్చులు)	600		
" శ్యాంలాల్ ఖాతా(కమీషన్)	3,200		
" లాభనష్టాలఖాతా(లాభం)	6,800		
	32,000		32,000

Dr. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Cr.

	రూ.		రూ.
To వర్తకపు ఖాతా	20,000	By బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా	20,000

Dr. వసూలు హుండీల ఖాతా Cr.

	రూ.		రూ.
To శ్యాంలాల్ ఖాతా	10,000	By బాంకు ఖాతా	9,800
		" డిస్కౌంట్ ఖాతా	200
	10,000		10,000

Dr. శ్యాంలాల్ ఖాతా Cr.

	రూ.		రూ.
To బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా	32,000	By వసూలు హుండీలఖాతా	10,000
		" బెంగుళూరు కన్‌సైన్‌మెంట్‌ఖాతా	600
		" బెంగుళూరు కన్‌సైన్‌మెంట్‌ఖాతా	3,200
		" బాంకు ఖాతా	18,200
	32,000		32,000

BRAOU

చిట్టా

తేదీ	వివరాలు	ఆ.పు.	Dr.	Cr.
	రాంలాల్ ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (కన్‌సైన్‌మెంట్ అడ్వాన్సుగా రాంలాల్ వ్రాసిన హుండీని అంగీకరించినందుకు)		10,000	10,000
	రాంలాల్ ఖాతా Dr. To నగదు ఖాతా (బండి బాడుగ, గోడౌను అద్దె వగైరా చెల్లించి నందుకు)		600	600
	బాంకు ఖాతా Dr. To రాంలాల్ ఖాతా (కన్‌సైన్‌మెంట్ సరుకులను అమ్మినందుకు)		32,000	32,000
	రాంలాల్ ఖాతా Dr. To బాంకు ఖాతా (స్థూల అమ్మకాలపై 10% ఛార్జి చేసినందుకు)		3,200	3,200
	రాంలాల్ ఖాతా Dr. To బాంకు ఖాతా (రాంలాల్‌కు చెల్లించ వలసిన ఆస్తి పైకం బాంకు డ్రాఫ్ట్ ద్వారా చెల్లించినందుకు)		18,200	18,200
	చెల్లింపు హుండీల ఖాతా Dr. To బాంకు ఖాతా (గడువు తేదీన హుండీ చెల్లించినందుకు)		10,000	10,000

BRAOU

ఆవర్జా

Dr. రాంలాల్ ఖాతా Cr.

		రూ.			రూ.
	To చెల్లింపు హుండీల ఖాతా	10,000		By బాంకుఖాతా	32,000
	" నగదు ఖాతా	600			
	" కమీషన్ ఖాతా	3,200			
	" బాంకు ఖాతా	18,200			
		32,000			32,000

Dr. చెల్లింపు హుండీల ఖాతా Cr.

		రూ.			రూ.
	To బాంకు ఖాతా	10,000		By రాంలాల్ ఖాతా	10,000

కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా విల్వ ఉన్న సరుకు : పై ఉదాహరణలో కన్‌సైనీ తనకు పంపిన అన్ని సరుకులను అమ్మగలిగాడు. తరుచుగా కన్‌సైనర్ తన పుస్తకాలను మూసే సమయానికి, కన్‌సైనీ వద్దకన్‌సైన్ మెంట్‌లో కొంత భాగం సరుకులు అమ్ముడుపోక, విల్వ ఉండవచ్చు. కన్‌సైనీ వద్ద ఉన్న ఆ అమ్మకం కాని సరుకు కన్‌సైనర్‌కు చెందిందే, కన్‌సైన్ మెంట్‌పై లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకొనే ముందు దాన్ని లెక్కలోకి తీసుకొంటారు. ఇందుకుగాను "కన్‌సైనర్ పుస్తకాలలో నమూనా పద్దులు"లో 9వ చిట్టా పద్దుకు రాస్తారు.

అవగాహన ప్రశ్నలు – 2

(i) కన్‌సైనీకి 'డెల్‌క్రెడర్' కమిషన్ ఇచ్చినట్లయితే, అమ్మకాల పై సంభవించే రానిబాకీల మొత్తాన్ని ఎవరు భరిస్తారు :

a) కన్‌సైనీ b) కన్‌సైనర్

(ii) కన్‌సైనర్ నుంచి సరుకులు వచ్చినప్పుడు, కన్‌సైనీ పుస్తకాలలో, కింది ఇచ్చిన ఏ పద్దు రాస్తారు :

(a) కన్‌సైన్ మెంట్ ఖాతా Dr.
To కన్‌సైనర్ ఖాతా

(b) కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.
To కన్‌సైన్‌మెంట్ మీద పంపిన సరుకుల ఖాతా

(c) పద్దు ఉండదు.

25.6 అమ్మకం కాని సరుకుకు విలువ కట్టడం

కన్‌సైనీ వద్ద ఉన్న అమ్మకం కాని సరుకులను, స్టాకు మూల్యాంకనకు అవలంబించే సాధారణ సూత్రాల ప్రకారం, మూల్యాంకనం చేస్తారు. అంటే కొన్నధరగాని లేదా మార్కెట్టు ధరగాని రెండింటిలో ఏది తక్కువ ఉంటే అది తీసుకొంటారు. ఈ సందర్భంలో 'కొన్నధర' అర్థాన్ని జాగ్రత్తగా గమనించాలి, ఇందులో సరుకుల ఇన్వాయిస్ ధర కాకుండా, కన్‌సైనీ వ్యాపార స్థలాన్ని చేరే వరకు అయ్యే ఖర్చులలో అంటే సరుకులు అమ్మకానికి సిద్ధమయ్యే వరకూ ఉన్న అనుపాతపు ఖర్చుకూడా కలసిఉంటుంది. ఫ్రైయిట్, రవాణాలో బీమా, కస్టమ్స్ పన్నులు, ఆక్ట్రాయి పన్నులు బండి బాడుగ వంటి అన్ని ఖర్చులను ధరలో భాగంగా తీసుకొంటారు. ఈ ఖర్చులను ప్రత్యక్ష ఖర్చులని, పునరావృత్తం కాని వ్యయమని అంటారు. కన్‌సైనీ స్థలానికి చేరినతరవాత అయ్యే ఖర్చులు అంటే గోడౌను అద్దె, బీమా, ప్రకటన, ఇతర అమ్మకపు ఖర్చులు సరుకుల విలువను పెంచవు. అందువల్ల అమ్మకం కాని సరుకును విలువ కట్టడానికి వీటిని పరిగణించరు. ఈ ఖర్చులనీ పరోక్ష ఖర్చులనీ, పునరావృత్తం అయ్యే ఖర్చులనీ అంటారు. అందువల్ల కన్‌సైనీ, వద్ద ఉన్న అమ్మకం కాని సరుకుకు విలువ కట్టడానికి ప్రత్యక్ష ఖర్చులను మాత్రమే తీసుకోవాలిగాని, పరోక్ష ఖర్చులను తీసుకోరు. ఇక్కడ గమనించవలసిన మరో విషయమేమిటంటే అయిన ఖర్చు స్వభావాన్ని తీసుకోవాలిగాని ఖర్చుచేసిన మనిషినిగాదు. ఇక్కడ కన్‌సైనర్ ఖర్చు చేశాడా కన్‌సైనీ ఖర్చు చేశాడా అన్నది అవసరం. ఆ ఖర్చు ప్రత్యక్షమైందైతే సరుకుల ఇన్వాయిస్ ధరకు కలిపి, అమ్మకంకాని సరుకుల విలువను లెక్కిస్తారు. కన్‌సైనీ చేసిన ఖర్చుల వివరాలు లేకపోయినట్లయితే అతను చేసిన అన్ని ఖర్చులనూ పరోక్ష ఖర్చుగానే తీసుకొంటారు. ఆ విధంగా లెక్క కట్టిన కొన్న ధరకు మార్కెట్టు ధరతో పోల్చి చూసి ఏది తక్కువ ఉంటే దాన్ని తీసుకొంటారు ఉదాహరణకు : Bకు రూ. 10,000 విలువగల సరుకులను A కన్‌సైన్‌మెంట్‌పై పంపించాడు. సరుకులను పంపించడానికి, A ప్యాకింగుకు రూ.600. రవాణాలో బీమాకు రూ. 400 – ఖర్చు చేశాడు. B రూ. 1,000 ఫ్రైయిట్ చెల్లించి సరుకులను తీసుకొని, రూ. 200 – దింపడానికి బండి బాడుగకు, రూ. 300లు గోడౌను అద్దెకు, రూ. 200 గోడౌను బీమాకు, రూ. 400 ఇతర అమ్మకపు ఖర్చుకు ఖర్చు చేశాడు. A (కన్‌సైనర్) పుస్తకాలను మూసే సమయానికి B (కన్‌సైనీ) 3/4 వంతు సరుకులను రూ. 18,000 లకు అమ్మినట్లయితే మిగిలి ఉన్న 1/4 వంతు అమ్మకం కాని సరుకులను ఈ విధంగా లెక్కిస్తారు.

		రూ.
పంపిన సరుకులలో 1/4 వంతు (10000 × 1/4) =		2,500
కూడండి : అమ్మకపు ప్రత్యక్ష ఖర్చులు.		
కన్‌సైనర్ ఖర్చు చేసినవి : ప్యాకింగు	600	
రవాణా బీమా	400	
కన్‌సైనీ ఖర్చు చేసినవి : ఫ్రైయిట్	1,000	
బండి బాడుగ	200	
	2,200	
మొత్తం ప్రత్యక్ష ఖర్చులలో 1/4 వంతు (2200×1/4 =		550
మొత్తం కొన్న ధర.		3,050

కన్‌సైనీ 3/4 వంతు సరుకులను రూ. 18,000 లకు అమ్మాడు కాబట్టి మిగిలిన 1/4 వంతు సరుకుల మార్కెట్టు ధరను 18000/3 = రూ. 6,000లుగా తీసుకోవచ్చు. కొనగోలు ధర రూ. 3,050 మార్కెట్టు ధర రూ. 6,000ల కంటె తక్కువ ఉండటంవల్ల అమ్మకం కాని సరుకుల విలువను రూ. 3,050గా తీసుకొంటారు.

ఉదాహరణ – 2

హైదరాబాదులోని అలి సోదరులు, వెల్లూరులోని రెడ్డి అండ్ కంపెనీ వారికి ఒక్కొక్కటి రూ. 1,000 వంతున 100 కేసుల ఆయుర్వేద మందులను పంపించారు. వారు ఫ్రైయిట్ రూ. 3,000, బీమా రూ. 1,000 చెల్లించారు. రెడ్డి అండ్ కం, వారు డెల్ క్రెడర్ ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారు. వారి సాధారణ కమీషన్ 5%, డెల్ క్రెడర్ కమీషన్ 71/2% కన్‌సైన్‌మెంట్ వచ్చిన వెంటనే అడ్వాన్సుగా, రెడ్డి అండ్ కం, వారు అలి సోదరులకు రూ. 50,000 చెక్కు పంపించారు.

అలి సోదరులలెక్కల పుస్తకాలను ముగించేముందుగానికి రెడ్డి అండ్ కంపెనీవారి నుంచి కింది సమాచారంతో అకౌంటు సేల్సు అందింది.

(i)	అమ్మకపు వసూళ్ళు			
	60 కేసులు నగదుకు		1,20,000	
	15 కేసులు ఆరువుపై		32,000	1,52,000
(ii)	అమ్మకంకాని కేసుల నిల్వ	25		
(iii)	అంగీకరించిన రేట్ల ప్రకారం కమీషన్ ఛార్జి చేయడమైంది.			
(iv)	రెడ్డి అండ్ కోవారి అమ్మకపు ఖర్చులు రూ. 1,200			
(v)	రెడ్డి అండ్ కోవారు, వారు ఇవ్వవలసిన మొత్తానికి,అకౌంటు సేల్సుతో బాటు బాంకు డ్రాఫ్ట్ పంపించారు.			

రెడ్డి అండ్ కో వారు తాము సరుకు ఆరువుపై అమ్మిన ఖాతాదారులలో ఒకరి నుంచి రూ. 750 వసూలు చేసుకోలేక పోయారు. చివరకు అది రాని బాకీగా తేలింది.

అలి సోదరుల, రెడ్డి అండ్ కో వారి పుస్తకాలలో చిట్టా పద్దులను ఆపర్ణ ఖాతాలను చూపండి.

BRAOU

అలిపోదరుల పుస్తకాలు

చిట్టా

తేదీ	వివరాలు	ఆ. పు	Dr.	Cr.
	నెల్లూరు కన్‌సెన్ మెంట్ ఖాతా Dr. To కన్‌సెన్ మెంట్ పై పంపిన సరుకు ఖాతా (ఒక్కొక్కటి రూ. 1,000 చోపున 100 కేసుల ఆయుర్వేద మందులు రెడ్డి అండ్ కో, నెల్లూరువారికి కన్‌సైన్‌మెంట్‌పై పంపినందుకు)		1,00,000	1,00,000
	నెల్లూరు కన్‌సెన్‌మెంట్ ఖాతా Dr. To బాంకు ఖాతా (కన్‌సెన్‌మెంట్‌పై ఫ్రైయిట్, బీమా చెల్లించినందుకు)		4,000	4,000
	బాంకు ఖాతా Dr. To రెడ్డి అండ్‌కో ఖాతా (కన్‌సైనీ నుంచి అడ్వాన్సు వచ్చినందుకు)		50,000	50,000
	రెడ్డి అండ్ కో ఖాతా Dr. To నెల్లూరు కన్‌సెన్‌మెంట్ ఖాతా (అకౌంటు సేల్సు ప్రకారం 75 కేసుల అమ్మకపు వసూళ్ళు)		1,52,000	1,52,000
	నెల్లూరు కన్‌సెన్‌మెంట్ ఖా Dr. To రెడ్డి అండ్ కో ఖాతా (రెడ్డి అండ్ కో చెలించిన ఖర్చులకు)		1,200	1,200
	నెల్లూరు కన్‌సెన్‌మెంట్ ఖాతా Dr. To రెడ్డి అండ్ కో ఖాతా (కన్‌సైనీ సాధారణ కమీషన్ 5%, డెల్‌క్రెడర్ కమీషన్ 71/2% చార్జి చేసినందుకు)		19,000	19,000
	కన్‌సెన్‌మెంట్ స్టాకు ఖాతా Dr. To నెల్లూరు కన్‌సెన్‌మెంట్ ఖాతా (కన్‌సైనీ వద్ద ఉన్న అమ్మకం కాని సరుకు విలువ)		26,000	26,000
	బాంకు ఖాతా Dr. To రెడ్డి అండ్ కో ఖాతా (రెడ్డి అండ్ కో వారి నుంచి రావలసిన మొత్తానికి డ్రాఫ్టు వచ్చినందువల్ల)		81,800	81,800
	నెల్లూరు కన్‌సెన్‌మెంట్ ఖాతా Dr. To లాభనష్టాల ఖాతా (కన్‌సెన్‌మెంట్‌పై లాభాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)		53,800	53,800
	కన్‌సెన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా Dr. To వర్తకపు ఖాతా (కన్‌సెన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతాను, వర్తకపు ఖాతాకు మళ్ళించి మూసివేయడానికి)		1,00,000	1,00,000

BRAOU

ఆవర్జా

నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr.							Cr.
			రూ.				రూ.
	To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా		1,00,000		By రెడ్డి అండ్ కో, ఖాతా		32,000
	" బాంకు ఖాతా		4,000		" కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా		26,000
	" రెడ్డి అండ్ కో ఖాతా		1,200				
	" రెడ్డి అండ్ కో ఖాతా		19,000				
	" లాభ నష్టాల ఖాతా		53,800				
			1,78,000				1,78,000

Dr. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా Cr.

			రూ.				రూ.
	To వర్తకపు ఖాతా		1,00,000		By నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా		1,00,000

Dr. రెడ్డి అండ్ కో ఖాతా Cr.

			రూ.				రూ.
	To నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా		1,52,000		By బాంకు ఖాతా		50,000
					" నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా		1,200
					" నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా		19,000
					" బాంకు ఖాతా		81,800
			1,52,000				1,52,000

Dr. కన్‌సైన్‌మెంట్ ఖాతా Cr.

			రూ.				రూ.
	To నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా		26,000		By తేల్చిన నిల్వ		26,000
			26,000				26,000
	To తెచ్చిన నిల్వ		26,000				

BRAOU

గమనిక :

i) అమ్మకం కాని సరుకు మూల్యాంకనం :

25 కేసులు ఒక్కొక్కటి రూ. 1,000 చొప్పు 25,000

కూడండి : అమెపాతపు ప్రత్యక్ష ఖర్చులు :

ప్రెయిట్	రూ.3,000		
లీమా	1,000		
మొత్తం	4,000		
	$\frac{4,000 \times 25}{100}$	=	1,000
			26,000

ii) కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతాలోని డెబిట్ నిల్వను అతి సోదరుల ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు చూపిస్తారు. తదుపరి సంవత్సరం ప్రారంభంలో దీన్ని కింది చిట్టా పద్దు ద్వారా నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతాకు మళ్ళిస్తారు.

నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా	Dr.	26,000	
To కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా.			26,000

రెడ్డి అండ్ కో, పుస్తకాలు

చిట్టా

అతి సోదరుల ఖాతా	Dr.	50,000	
To బాంకు ఖాతా			50,000
(అతి సోదరులకు అడ్వాన్సుగా చెక్కు పంపినందువల్ల)			
బాంకు ఖాతా	Dr.	1,20,000	
కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా	Dr.	32,000	
To అతి సోదరుల ఖాతా			1,52,000
(60 కేసులు నగదుకు, 15 కేసులు అరువుపై అమ్మినందుకు)			
అతి సోదరుల ఖాతా	Dr.	19,000	
To కమీషన్ ఖాతా			19,000
(సాధారణ కమీషను 5%, డెల్‌క్రెడరు కమీషన్ 71/2% ఆర్జించినందుకు.)			
అతి సోదరుల ఖాతా	Dr.	1,200	
To బాంకు ఖాతా			1,200
(ఖర్చులు చెల్లించినందుకు)			
బాంకు ఖాతా	Dr.	31,250	
రాని బాకీల ఖాతా		750	
To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా			32,000
(ఋణగ్రస్తుల నుంచి వసూలైన మొత్తానికి. రూ. 750 వసూలు కాని కారణం వల్ల రాని బాకీల ఖాతా మళ్ళించినందుకు)			

BRAOU

కమీషన్ ఖాతా To రాని బాకీల ఖాతా (రాని బాకీలపై పక్వాన్ని కమీషను ఖాతాకు వర్తింపజేసినందుకు)	Dr.	750		750
కమీషన్ ఖాతా To లాభ పక్వాల ఖాతా కమీషన్ రూపంలో లాభాన్ని లాభపక్వాల ఖాతాకు మళ్ళించినందుకు	Dr.	18,250		18,250
అతిపేరుదల ఖాతా To బాతు ఖాతా (ఆ పేరుదలను వాటికి ఫుల్ల వసూలు మొత్తానికి (డెబిట్ వసూలించినందుకు).	Dr.	81,800		81,800

ఆపర్ల,

అతి పేరుదల ఖాతా

Dr.				Cr.	
		రూ.			రూ.
To బాతు ఖాతా		50,000	By బాతు ఖాతా		1,20,000
" కమీషన్ ఖాతా		19,000			
" బాతు ఖాతా		1,200	" కలెక్షన్ బుణాగస్థుల ఖాతా		32,000
" బాతు ఖాతా		81,800			
		1,52,000			1,52,000

కలెక్షన్ బుణాగస్థుల ఖాతా

Dr.				Cr.	
		రూ.			రూ.
To అతి పేరుదల ఖాతా		32,000	By బాతు ఖాతా		31,250
			" రాని బాకీల ఖాతా		750
		32,000			32,000

కమీషన్ ఖాతా

Dr.				Cr.	
		రూ.			రూ.
To రాని బాకీల ఖాతా		750	By అతి పేరుదల ఖాతా		19,000
" లాభ పక్వాల ఖాతా		18,250			
		19,000			19,000

గమనిక :

కలెక్షన్ ఏజెంట్ కమీషన్ ఇచ్చినందు వల్ల, బుణాగస్థుల నుంచి మరిన మొత్తం కాని పక్వాలం ఇదే తెలియజేసే ఉంటుంది. అందువల్ల వ్యాపారులలో ఒకరి నుంచి మొత్తం కాని రూ. 750ల మొత్తాన్ని రాని బాకీల ఖాతాకు బదిలీ చేసి, ఆ మొత్తంపై వడ్డీ లాభాన్ని, కమీషన్‌పై వడ్డీ నష్టాన్ని తెలుసుకోవలసిన అవసరం లేదు. కమీషన్ ఖాతాలు మాత్రమే చాలు.

ఉదాహరణ – 3

విజయ అండ్ కం. హైదరాబాదువారు వరంగల్లులోని నరేష్‌కు జనవరి 1, 1989న, ఒక్కొక్కటి రూ. 5,000ల 50 మోటారు సైకిళ్ళను కన్‌సైన్‌మెంట్‌పై పంపారు. కింది ఖర్చులు చేశారు.

స్యాకింగు రూ. 3,000
ఫ్రైయిట్, బీమా రూ. 2,000

నరేష్ ఆ మోటారు సైకిళ్ళను జనవరి 12న బల్వాడా తీసుకొని కన్‌సైన్‌మెంట్‌కు అడ్వాన్సుగా, వెంటనే 2 నెలలకు రూ. 1,00,000 లకు ఒక హుండీని అంగీకరించి విజయ్ అండ్ కోకు ఇచ్చారు. అతడు 2 మోటారు సైకిళ్ళను లోపమున్నవిగా కనుక్కోవడం వల్ల, వెంటనే వాటిని ఫ్రైయిట్ మొ॥ రూ. 200లు చెల్లించి వాపసు పంపాడు. నరేష్‌కు మోటారు సైకిలు కనిష్ఠ అమ్మకం ధర రూ. 6,000లపై 5% కమీషన్, వసూలైన ఆపై (మిగులు) ధరపై 20 శాతం కమీషన్ లభిస్తుంది. ఒక్కొక్క మోటారు సైకిలు సగటునరూ. 6,200 లకు, మార్చి 31, 1989కు అతడు మొత్తం అన్నిటినీ అమ్మాడు కొంత అమ్మకాలు అరుపుపై జరిగాయి. ఒక ఖాతాదారుని నుంచి రూ. 400 వసూలు చేసుకోలేకపోవడం వల్ల రాని బకీగా రద్దు చేశాడు. కింది ఖర్చులు చేశాడు :

గోడౌను అద్దె	రూ. 450.
ప్రకటన, ఇతర అమ్మకం ఖర్చులు	రూ. 350.

అతడు తన స్వీకృతిని ఆదరణ చేశాడు.

నరేష్ నుంచి రావలసిన మొత్తం వసూలైందని, విజయ్ అండ్ కం. వారు ప్రతి సంవత్సరం మార్చి 31న పుస్తకాలను మూస్తారని భావించి, విజయ అండ్ కంపెనీ పుస్తకాలలో అవసరమైన ఆవర్జ ఖాతాలను చూపండి.

జవాబు

విజయ అండ్ కంపెనీ పుస్తకాలు

ఆవర్జ

వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr. Cr.

1989		రూ.	1989		రూ.
జనవరి 1	To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా	2,50,000	జన.12	By కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (వాపసు చేసిన మోటారు సైకిళ్ళు)	10,000
"	" బాంకు ఖాతా : ఫ్రైయిట్ బీమా 2,000 స్యాకింగు 3,000	5,000			
" 12	" నరేష్ ఖాతా (మోటారు సైకిళ్ళను వాపసు చేయడానికి అయిన ఖర్చులు)	200	మార్చి31	" నరేష్ ఖాతా (ఒక్కొక్కటి రూ.6,200 చొప్పున 48 మోటారు సైకిళ్ళపై అమ్మకపు వసూళ్ళు)	2,97,600
మార్చి31	" నరేష్ ఖాతా (ఖర్చులు 450+ 350)	800			
"	" నరేష్ ఖాతా (కమీషన్)	16,320			
"	" నరేష్ ఖాతా (రాని బాకీలు)	400			
"	" లాభనష్టాల ఖాతా (లాభం)	34,880			
		3,07600			3,07,600

BRAOU

Dr. **కన్‌సైన్‌మెంట్‌పై పంపిన వరుకుల ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన.12	To వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా	10,000	జన.1	By వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా	2,50,000
మార్చి31	" వర్తకపు ఖాతా	2,40,000			
		2,50,000			2,50,000

Dr. **వసూలు హుండీల ఖాతా** Cr.

1989		రూ.	1989		రూ.
జన.12	Toనరేష్ ఖాతా	1,00,000	మార్చి15	By బాంకు ఖాతా	1,00,000

నరేష్ ఖాతా

1989		రూ.	1989		రూ.
మార్చి31	To వరంగల్లు కన్‌సైన్‌మెంట్‌ఖాతా (అమ్మకపు వసూళ్ళు)	2,97,600	జన 12	By వసూలు హుండీల ఖాతా	1,00,000
			"	" వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా (వాపసుచేసిన మోటారు సైకిళ్ళ పై ఖర్చులు)	200
			మార్చి31	" వరంగల్లు కన్‌సైన్‌మెంట్‌ఖాతా (ఖర్చులు)	800
			31	" వరంగల్లు కన్‌సైన్‌మెంట్‌ఖాతా (కమీషన్)	16,320
			31	" వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా (రాని బాకీలు)	400
			"	" బాంకు ఖాతా (పరిష్కారంగా వచ్చిన మొత్తం)	1,70,880
		2,97,600			2,97,600

గమనిక :

1. కన్‌సైనీకి చెల్లించవలసిన కమీషన్ ఈ విధంగా లెక్కించడమైంది. అమ్మిన మోటారు సైకిళ్ళు × కనిష్ట అమ్మకం ధర = 48×6,000 = రూ . 2,88,000

రూ. 2,88,000 లపై5% కమీషన్ రూ. = 14,400

ప్రతీ మోటారు సైకిలుపై వసూలైన ఆపై (మిగులు) మొత్తం
= రూ. 200×48 = రూ. 9600 రూ.. 9600×20% రూ. = 1,920

మొత్తం కమీషన్ రూ. 16,320

2. కన్‌సైనీ డెల్‌క్రెడరు కమీషన్‌కు అర్హుడు కాదు కాబట్టి రాని బాకీలకు అతడు బాధ్యుడు కాడు. అతను వసూలు చేయలేకపోయిన మొత్తాన్ని కన్‌సైన్‌మెంట్ ఖాతాకు డెబిట్ చేస్తారు.

BRAOU

25.7 వడుకులపై వ్యయం

కన్‌సెన్ మెంట్‌పై వడుకులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి మనిషిమ్మడు లేదా ఎడ్లబండ్ల మీద కొన్ని వడుకులు పోవచ్చు లేదా పోదుమ్మచ్చు. ఈ వ్యయం రవాణాలో జరగవచ్చు లేదా గిడ్డంగిలో పెట్టే వేళప్పుడు జరగవచ్చు. ఒక్కొక్కప్పుడు వడుకుల స్వభావమ్మీదనే వాటివల్ల వ్యయం జరగవచ్చు. కొన్ని సమయాలలో బాహ్యశక్తుల ప్రభావం వల్ల వ్యయం జరగవచ్చు. అందువల్ల వడుకుల వ్యక్తికి అపంచించడానికి అకౌంటింగ్ విధానం వ్యయాన్ని బట్టి, స్వభావాన్ని బట్టి అధారపడి ఉంటుంది. ఈ వ్యయం రెండు రకాలు కావచ్చు.

1. సాధారణ వ్యయం : వ్యయం సహజమైంది తప్పించుకోలేంది, వడుకుల స్వభావ స్వభావమ్మీదనే వాటివల్ల జరిగేది అయినట్లయితే దాన్ని సాధారణ వ్యయం అంటారు. కొన్ని వడుకుల వినియోగంలో కొంత వడిమాణం ఉపయోగించడంలోను ఎక్కించడంలోను దించడంలోను పోవచ్చు. ఉదాహరణ : బొగ్గు సిమ్మెంటు, మొదలైనవి. కొన్ని వడుకులు ఎక్కువకాలం నిల్వ ఉంచితే పెడిపోవచ్చు. ఉదా : కూరగాయలు మానవ విషయంలో కాడబడటంవల్ల వ్యయం జరగవచ్చు. ఈ వ్యయాలు ముఖ్యంగా వడుకులలోని అక్షణాలవల్ల జరుగుతాయి. అందువల్ల అవి సాధారణమైనవి. ఈ వ్యయానికి ప్రత్యేకమైన పద్ధ రాయవలసిన అవసరం లేదు. కన్‌సెన్ (వ్యయమైన వడుకులు కాక) అన్ని వడుకులమీద అమ్ముగలిగి, అమ్ముకం కాని వడుకులేమీ మిగలకపోతే ఈ వ్యయాన్ని గురించి ఆలోచించవలసిన అవసరమేమీ లేదు. అయితే కన్‌సెన్ వద్ద అమ్ముకం కాని వడుకుల విల్య ఏమైనా ఉంటే ఆ వడుకుల మూల్యాంకనానికి ఈ వ్యయాన్ని కూడా లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది. ఇక్కడ మనం మొత్తం ఖర్చులు, సాధారణ వ్యయం వల్ల తగ్గించిన మిగిలిన మొత్తం వడుకులపైనే జరిగాయని భావిస్తాం. అందువల్ల పరోక్షంగా వ్యయాన్ని కూడా లెక్కలోకి తీసుకొన్నట్లవుతుంది. అమ్ముకం కాని, వడుకుల విలువను మొత్తం వడుకుల(సాధారణ వ్యయం తీసివేత తరువాత) మొత్తం ఖర్చుల నిష్పత్తిలో లెక్కిస్తారు. ఉదాహరణకు వెయ్యి బస్తాల బొగ్గును ప్రతిబస్తాతో కలిపి బస్తా రూ. 100ల ధరకు కన్‌సెన్ మెంట్‌పై పంపించాడని అనుకొందాం. సాధారణ వ్యయం 2% అయి, కన్‌సెన్ 800 బస్తాలను అమ్ముగలిగితే, కన్‌సెన్ వద్ద ఉన్న అమ్ముకం కాని నిల్వ 180 బస్తాలు. [1000-800-20(1000 పై 2 శాతం)]. మొత్తం వ్యయం రూ. 1,00,000(1000 బస్తాలు × బస్తాకు రూ. 100) అను 980 బస్తాల (1000-సాధారణ వ్యయం 20 బస్తాలు) వ్యయంగా తీసుకొంటారు అప్పుడు 180 బస్తాల అమ్ముకంకాని బొగ్గు విలువను లెక్కిస్తారు. అందువల్ల అమ్ముకం కాని వడుకుల విలువ = 1,00,000×180/980= రూ. 18,367=34.

3.అసాధారణ వ్యయం : వ్యయం సహజంకానిది, తప్పించుకోగలిగినట్టిది , కొన్ని అసాధారణ శక్తుల ప్రభావంవల్ల జరిగేది అయితే దాన్ని అసాధారణవ్యయం అంటారు. ఈ వ్యయం వడుకులలోని స్వభావస్థమైన నాణ్యత వల్ల జరిగేదికాదు. అసాధారణ వ్యయం చాలా సులువు వడుకులు దొంగిలించడంవల్ల, అగ్ని ప్రమాదం వల్ల, వడుకులు వ్యర్థమవడం వల్ల, అసామాన్యంగా పెడిపోవడంవల్ల మొదలయిన వాటి వల్ల విర్వడుతుంది. అందువల్ల కన్‌సెన్‌మెంట్ వ్యాపారానికి ఈ వ్యయం అనుషంగికం కాదు కాబట్టి, లెక్కింపు పుస్తకంలో దీన్ని ప్రత్యేకంగా చూపించవలసి ఉంటుంది. కాని సాధారణ వ్యయం విషయంలో మాదిరిగా అమ్ముడు కాని వడుకుల విలువను సెచ్చించరు. ఈ అసాధారణ వ్యయమే లేకపోతే, ముగింపు వడుకు ఎక్కువ ఉండి ఉండేది. అందువల్ల ఈ వ్యయాన్ని అసాధారణ వ్యయం ఖాతాకు డెబిట్ చేసి కన్‌సెన్‌మెంట్ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. అసాధారణ వ్యయాన్ని సంవత్సరాంతాన వడుకు విలువను ఎట్లా లెక్కిస్తారో, అదే విధంగా అను సాతాపు ప్రత్యక్ష ఖర్చులను కలిపి లెక్కిస్తారు. వ్యయాన్ని లెక్కించిన తరవాత కన్‌సైనర్ పుస్తకంలో కింది పద్దులు రాస్తాడు.

1. అసాధారణ వ్యయం ఖాతా Dr.
   To.....కన్‌సెన్‌మెంట్ ఖాతా
2. అసాధారణ వ్యయాన్ని లాభనష్టం ఖాతాకు మళ్ళించడానికి
   లాభనష్టం ఖాతా Dr.
   To అసాధారణ వ్యయం ఖాతా

పై రెండు సిద్ధాంతాలకు బదులుగా ఒకే ఒక పద్ధను కూడా కింది విధంగా రాయవచ్చు.

లాభనష్టం ఖాతా Dr.
To.....కన్‌సెన్‌మెంట్ ఖాతా

సరుకును బీమా చేసి ఉండి, బీమా కంపెనీ నష్టాన్ని భర్తీచేస్తే, కింది పద్దులు రాస్తారు.

1. బీమా కంపెనీ క్లెయిమ్ చేసిన మొత్తం సొమ్మును చెల్లించడానికి అంగీకరిస్తే

బీమా క్లెయిమ్ ఖాతా Dr.

To.....కన్‌సైన్‌మెంట్ ఖాతా

2. బీమా కంపెనీ క్లెయిమ్ చేసిన మొత్తంలో కొంత భాగమే చెల్లించడానికి అంగీకరిస్తే

బీమా క్లెయిమ్ ఖాతా Dr. (బీమా కంపెనీ చెల్లించడానికి అంగీకరించిన మొత్తానికి)

లాభనష్టాల ఖాతా Dr. (బీమా కంపెనీ చెల్లించడానికి అంగీకరించని మొత్తానికి)

To.....కన్‌సైన్‌మెంట్ ఖాతా

అయితే పరిస్థితులను బట్టి బీమా క్లెయిమ్ ఖాతాకు గాని లాభనష్టాల ఖాతాకుగాని డెబిట్ చేసి మొత్తం అసాధారణ నష్టాన్ని కన్‌సైన్‌మెంట్ ఖాతాకు క్రెడిట్ చేస్తారు.

ఉదాహరణ – 4.

హైదరాబాదులోని వ్యారేలాల్, బాంబేలోని మాణిక్‌లాల్‌కు రూ. 20,000ల సరుకులను కన్‌సైన్‌మెంట్‌పై పంపిస్తాడు. వ్యారేలాల్ ఫ్రెయిట్ రూ. 1,000 బీమా రూ. 600లు చెల్లించాడు. రవాణాలో నాలుగో వంతు కన్‌సైన్‌మెంట్ అగ్ని ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైంది. బీమా కంపెనీ ఆ క్లెయిమ్‌ను రూ. 3,500 లకు పరిష్కరించడానికి అంగీకరించింది. అసాధారణ నష్టాన్ని లెక్కించి దాన్ని నమోదు చేయడానికి అవసరమైన పద్దులను చూపండి.

జవాబు

1. అసాధారణ నష్టాన్ని లెక్కకట్టడం.

నాలుగో వంతు కన్‌సైన్‌మెంట్ ధర = 20,000×1/4 = రూ. 5,000

కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు :

a) ఫ్రెయిట్ రూ. 1000

b) బీమా రూ. 600

1,600 1,600×1/4 = 400

మొత్తం నష్టం 5,400

2. నష్టాన్ని నమోదు చేయడానికి పద్దు :

బీమా క్లెయిమ్ ఖాతా Dr. 3,500

లాభనష్టాల ఖాతా Dr. 1,900

To బాంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా 5,400

బీమా కంపెనీ రూ. 3,500 చెల్లించడానికి అంగీకరించినందువల్ల, అధికంగా ఉన్న నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు.

ఉదాహరణ – 5

హైదరాబాదు రేడియో కంపెనీ 100 ఒకే బ్రాండు ట్రాన్సిస్టర్లను మద్రాసులోని తమ ఏజంటుకు కన్‌సైన్‌మెంట్‌పై పంపారు. ఒక్కొక్క ట్రాన్సిస్టరు కొనుగోలు ధర రూ. 75. కన్‌సైనర్లు ఫ్రెయిట్ రూ. 200, బండి బాడుగ 50, బీమా రూ. 400లు చెల్లించారు. రవాణాలో 5 ట్రాన్సిస్టర్లు పూర్తిగా పాడయ్యాయి. కన్‌సైనీ 95 ట్రాన్సిస్టర్లను మాత్రమే బట్వాడా తీసుకొన్నాడు. కన్‌సైనీ కింది ఖర్చులు చేశాడు. క్లియరింగు చార్జీలు రూ 190, బండి బాడుగ రూ. 95, గిడ్డంగి, బీమా రూ. 250, ఇతర అమ్మకం ఖర్చులు. రూ. 150. అతడు 80 ట్రాన్సిస్టర్లను అమ్మగా ఇంకా 15 ట్రాన్సిస్టర్లు అతని వద్ద అమ్మకం కాకుండా ఉన్నాయి. అమ్మకం కాని సరుకు విలువనూ, అసాధారణ నష్టాన్నీ లెక్కించండి.

BRAOU

జవాబు : (1) అమ్మకంకాని సరుకు విలువను లెక్కించడం.

15 ట్రాన్సిస్టర్ల కొనుగోలు ధర, ఒక్కొక్కటి రు. 75 చొప్పున రూ. 1,125-00

కూడండి : కన్‌సైనర్ చెల్లించిన అనుపాతపు ఖర్చులు.

ఫ్రెయిట్ రు.	200
బండి బాడుగ	50
బీమా	400
100 ట్రాన్సిస్టర్లపై ఖర్చు	650

15 ట్రాన్సిస్టర్లపై ఖర్చులు = 650 × 15/100 = 97-50

కూడండి : కన్‌సైనీ చెల్లించిన అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు :

క్లియరింగ్ చార్జీలు	190
బండి బాడుగ	95
95 ట్రాన్సిస్టర్లపై ఖర్చులు	285

15 ట్రాన్సిస్టర్లపై ఖర్చు 285×15/95 = 45=00

అమ్మకం కాని సరుకు విలువ 1,267 =50

2. అసాధారణ నష్టాన్ని లెక్కించడం :

5 ట్రాన్సిస్టర్ల కొనుగోలు ధర, ఒక్కొక్కటి రూ. 75 చొప్పున 375 -00

కూడండి : కన్‌సైనర్ చెల్లించిన అనుపాతిక ఖర్చులు

650×5/100 = 32-50

మొత్తం అసాధారణ నష్టం = 407-50

గమనిక : 1. అనుపాతపు ఖర్చులను లెక్కించడానికి కన్‌సైనర్ తాను చేసిన ఖర్చులను మొత్తం 100 ట్రాన్సిస్టర్ల మీద చేశాడు. కాబట్టి 100చే భాగించి, 15 సెట్లపై ఖర్చులను లెక్కిస్తారు అయితే కన్‌సైనీ 95 ట్రాన్సిస్టర్లను మాత్రమే బట్వాడా తీసుకొన్నాడు. కాబట్టి అతడు ఖర్చులను 95 ట్రాన్సిస్టర్లపైనే చేస్తాడు. అందువల్ల అతని ఖర్చులను 95 చే భాగించి 15 ట్రాన్సిస్టర్లపై ఖర్చులను లెక్కిస్తారు.

2. నష్టాన్ని లెక్కించడానికి కన్‌సైనీ చేసినఖర్చులను లెక్కలోకి తీసుకోరు. ఎందుకంటే ఆనష్టం బట్వాడా తీసుకోకముందే, ఏమీ ఖర్చుచేయకముందే జరిగింది కాబట్టి.

ఉదాహరణ – 6

హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ వారు తమ ఏజంట్లు మద్రాసు కెమికల్స్ ట్రేడర్స్ వారికి 1000 కేజీల ఒక కెమికల్ బాక్స్‌ను కన్‌సైన్‌మెంట్ పై పంపారు. దాని ధర, ఫ్రెయిట్ కె.జి. ఒక్కింటికి వరుసగా రూ. 35 రూ. 1/-

3 నెలల తరవాత కన్‌సైనీనుంచి కె.జి రూ. 60 చొప్పున 880 కె.జి.లు అమ్మినట్లు తాము అమ్మకపు ఖర్చులు కె.జికి 1 రూ చేసినట్లు బ్రోకరేజి 2% అయినట్లు అకౌంటు సేల్స్ వచ్చింది. వారు రవాణాలో బీమాకుగాను రూ. 1000 చెల్లించి, తమ కమీషన్ 5% వార్జి చేశారు. ఆ కెమికల్‌లు స్వతస్సిద్ధమైన వాణ్యాల వల్ల మొత్తం కన్‌సైన్ మెంట్ పై 20 కె.జీల బరువు తగ్గుదల ఉన్నదని తెలియ పరిచారు. కన్‌సైనీలు రూ. 40,000 లకు

 దర్శన డ్రాఫ్ట్‌ను జతచేశారు.

BRAOU

అమ్మకం కాని సరుకు మూల్యాంకనం వివరంగా చూపిస్తూ, హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ వారు పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను చూపండి. అట్లాగే మద్రాసు కెమికల్ (ట్రేడర్స్) పుస్తకాలలో హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ వారి ఖాతాను చూపండి.

జవాబు

హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ పుస్తకాలు

ఆవర్జా

Dr. మద్రాసు కన్‌సైన్‌మెంట్ ఖాతా Cr.

	రూ.		రూ.
To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా	35,000.00	By మద్రాసు కెమికల్ (ట్రేడర్స్) ఖాతా (880 కె.జీ.లు.కె.జీ ఒక్కొక్కటి రూ. 60 చొప్పున అమ్మకపు వసూళ్ళు)	52,800.00
" బాంకు (ఫ్రెయిట్)	1,000.00	" కన్‌సైన్‌మెంట్ స్టాకుఖాతా (37000×100/980)	3,775.50
" మద్రాసు కెమికల్ (ట్రేడర్స్) ఖాతా : అమ్మకపు ఖర్చులు 880			
బ్రోకరేజీ 2%. 1056			
రవాణాలో			
బీమా 1000			
కమీషన్ 2640	5,576.00		
" లాభనష్టాల ఖాతా (లాభం)	14,999.50		
	56,575.50		56,575.50

Dr. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Cr.

	రూ.		రూ.
To వర్తకపు ఖాతా	35,000	By మద్రాసు కన్‌సైన్‌మెంట్ ఖాతా	35,000

Dr. కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా Cr.

	రూ.		రూ.
To మద్రాసు కన్‌సైన్‌మెంట్ ఖాతా	3,775.50	By తేల్చిన విల్వ	3,775.50
	3,775.50		3,775.50
To తెచ్చిన విల్వ	3,775.50		

BRAOU

Dr. ముడిసరుకు కెమికల్ (రీడర్స్) ఖాతా Cr.

		రూ.			రూ.
	To ముడిసరుకు కన్సైన్‌మెంట్ ఖాతా (అమ్మకపు వ్యయాలు)	52,800		By ముడిసరుకు కన్సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు, కమీషను)	5,576
				By బాంకు ఖాతా (దర్శన డ్రాఫ్ట్)	40,000
				By తేల్చిన విల్వ	7,224
		52,800			52,800
	To తెచ్చిన విల్వ	7,224			

గమనిక :

అమ్మకం కాని స్టాకు విలువను లెక్కించడం :

a. అమ్మకం కాని కెమికల్సు పరిమాణం

	కె.జి లు
కన్సైన్‌మెంట్ పై పంపిన మొత్తం పరిమాణం	1,000
తీయండి : సాధారణ నష్టం	20
మిగిలిన పరిమాణం	980
తీయండి : అమ్మిన పరిమాణం	880
స్టాకులో ఉన్న పరిమాణం	100

b. స్టాకులో ఉన్న 100 కె.జి.ల విలువ :

	రూ.
కన్సైన్‌మెంట్ పై పంపిన కెమికల్సు ధర	35,000
కన్సైనీ చెల్లించిన ఫ్రైయిట్ చార్జీలు	1,000
కన్సైనీ చెల్లించిన రూపాలో బీమా చార్జీలు	1000
మొత్తం ధర	37,000

$$\therefore \quad \frac{\text{మొత్తం ధర}}{\text{మొత్తం పరిమాణం — సాధారణ నష్టం}} \times \text{స్టాకులో ఉన్న పరిమాణం}$$

$$= \frac{\text{రూ. } 37,000}{1000 \text{ కె.జి} - 20 \text{ కె.జి}} \times 100 \qquad \text{కె.జి} = \frac{\text{రూ. } 37,000}{980 \text{ కె.జి}} \times 100 =$$

= 3,775–50 (ఉజ్జాయింపుగా)

BRAOU

మద్రాసు కెమికల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ వారి ఖాతా

Dr. Cr.

	రూ.		రూ.
To బాంకు ఖాతా, అమ్మకం ఖర్చులు		By బాంకు ఖాతా (అమ్మకం మూల్యం)	52,800
880			
బ్రోకరేజి 1,056			
బీమా 1,000			
-------	2,936		
" కమీషన్ ఖాతా (రూ.52,800 పై 5%)	2,640		
" బాంకు ఖాతా (దర్శన డ్రాఫ్ట్)	40,000		
" తెల్సిన నిల్వ	7,224		
	52,800		52,800
		By తెల్సిన నిల్వ	7,224

గమనిక : కమీషన్‌కి నష్టంతో ఏ విధమైన సంబంధం లేదు. అందువల్ల అది పుస్తకాలలో నష్టం లెక్కించడం జరగలేదు.

ఉదాహరణ – 7 :
మహేంద్ర కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై 10 మ్యాట్లను బొంబాయిలోని నరేంద్రకు పంపించాడు. ఒక్కొక్క మ్యాటు ధర రూ. 9,000. మహేంద్ర రూ. 700 ఫ్రైయిట్ కోసం, రూ. 300 లు బీమా కోసం పంపించాడు. రవాణాలో ఒక మ్యాటు పూర్తిగా పాడయింది. బీమా కంపెనీ వారు ఆ క్లెయిమ్‌ను రూ.8000లకు పరిష్కరించారు. ఈ మొత్తం మహేంద్రకు ముట్టింది. నరేంద్ర 8 మ్యాట్లను ఒక్కొక్కటి రూ. 12,000లకు అమ్మాడు. అతడు రూ. 400 స్టోరేజీకు, రూ. 50 గిడ్డంగి బీమాకు, రూ. 450 క్లియరింగు చార్జీలకు ఖర్చు పెట్టాడు. నరేంద్రకు 5% కమీషన్ ఇవ్వడానికి అంగీకరించడమైంది. నరేంద్ర రూ.90,000 లకు డ్రాఫ్టును పంపించాడు. మహేంద్ర పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతాను, నరేంద్ర ఖాతాను ఇచ్చి అపాధారణ నష్టం, అమ్మకం కాని సరుకుల నిలువ లెక్కించడాన్ని వివరంగా చూపండి.

జవాబు

మహేంద్ర పుస్తకాలు
నందు
బాంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr. Cr.

	రూ.		రూ.
To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా	90,000	By బాంకు ఖాతా (బీమా క్లెయిమ్)	8,000
" బాంకు ఖాతా (ఖర్చులు)	1,000	" అపాధారణ (నష్టం ఖాతా)	1,100
" నరేంద్ర ఖాతా (ఖర్చులు)	900	నరేంద్ర ఖాతా (ఒక్కొక్కటి రూ. 12000 చొప్పున 8 మ్యాట్ల అమ్మకపు రాబడి)	96,000
" నరేంద్ర ఖాతా (రూ. 96,000 పై 5% చొప్పున కమీషన్)	4,800		
లాభ నష్టాల ఖాతా (లాభం)	17,550	" కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా	9,150
	1,14,250		1,14,250

B RAO

Dr. **నరేంద్ర ఖాతా** Cr.

		రూ.			రూ.
	To కన్‌సైన్‌మెంట్ ఖాతా	96,000		By బాంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు)	900
				" బాంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా	4,800
				" బాంకుఖాతా (డ్రాఫ్ట్)	90,000
				" తెల్చిన విల్వ	300
		96,000			96,000
	To తెచ్చిన విల్వ	300			

లెక్కింపు వివరాలు :

1. అసాధారణ నష్టం లెక్కింపు

	రూ.
పాడయిన ఒక స్కూటరు ధర	9,000
కూడండి : 1/10 వంతు ఫ్రైయిట్ = 700×1/10 =	70
" 1/10 వంతు బీమా = 300×1/10=	30
మొత్తం వ్యయం	9,100
తీయండి : వసూలైన బీమా క్లెయిమ్	8,000
అసాధారణ నష్టం	1,100

2. అమ్మకం కాని సరుకుల విలువ :

కన్‌సైన్‌మెంట్ పై పంపిన మొత్తం స్కూటర్లు	10	
తీయండి : రవాణాలో పాడయిన స్కూటరు	1	
	9	
తీయండి : కన్‌సైనీ అమ్మిన స్కూటర్లు	8	
అమ్మకం కాకుండా ఉన్న స్కూటర్లు	1	
	రూ.	
స్టాకులో ఉన్న స్కూటరు ధర	9,000	9,000

కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు :

1. కన్‌సైనర్ చెల్లించినవి :

ఫ్రైయిట్	700		
బీమా	300		
	1000	1000×1/10 = 100	100

2. కన్‌సైనీ చెల్లించినవి :

క్లియరింగ్ చార్జీలు	450 ×1/9 =	50
అమ్మకం కాని సరుకు విలువ		9,150

గమనిక : కన్‌సైనీ 9 స్కూటర్లనే బట్వాడా తీసుకొన్నందు వల్ల అతడు చెల్లించిన క్లియరింగు చార్జీలు 9 స్కూటర్లపైనే అయి ఉండాలి.

BRAOU

ఉదాహరణ – 8

సూరజ్ ఆయిల్ మిల్స్, హైదరాబాద్ వారు కర్నూలులోని వెంకటేష్ సోదరులకు కన్‌సైన్‌మెంట్ పై 500 డబ్బాల రిఫైన్డ్ నూనెను పంపించారు. ఒక్కొక్క డబ్బా ధర కె.జి. రూ.16 చొప్పున రూ. 248/–. సూరజ్ ఆయిల్ మిల్స్ వారు రవాణా రూ. 100, ఫ్రెయిట్ రూ. 500, రవాణాలో బీమా రూ. 400 చెల్లించారు. రవాణాలో 10 డబ్బాలు ప్రమాదవశాత్తూ చెడిపోయాయి. దానికి బీమా కంపెనీ నేరుగా కన్‌సైనార్లకు రూ. 1350 చెల్లించారు. చెడిపోయిన డబ్బాలను వెంకటేష్ సోదరులు రూ. 900లకు అమ్మారు.

కన్‌సైన్‌మెంట్ తేదీనుంచి, మూడు నెలల తరవాత, వెంకటేష్ సోదరులు డబ్బా ఒక్కింటికి సగటున రూ. 280 లకు 420 డబ్బాలను అమ్మినట్లు, వారి ఖర్చులు : గోడౌను అద్దె రూ. 1200, గోడౌన్ బీమా రూ. 300లుగా తెలియజేశారు. కన్‌సైనీలు కమీషన్ 4% మొత్తం అమ్మకాలపై 1% డెల్‌క్రెడర్ కమీషన్ చార్జి చేశారు. కారడం వల్ల 31 కె.జి.ల సూవె నష్టం జరిగిందని కూడా తెలియచేశారు.

కన్‌సైనీలు తాము ఇవ్వవలసిన మొత్తాన్ని బాంకు డ్రాఫ్ట్ ద్వారా పంపించారని ఊహించి, సూరజ్ ఆయిల్ మిల్స్ పుస్తకాలలో అసాధారణ నష్టం ఖాతాతో బాటు అవసరమయిన ఖాతాలను చూపండి. అట్లాగే వెంకటేష్ సోదరుల పుస్తకాలలో సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతాను కమీషను ఖాతాను చూపండి.

జవాబు

సూరజ్ ఆయిల్ మిల్స్ పుస్తకాలు

అపర్ణ

Dr. కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా Cr.

	రూ.		రూ.
To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా	1,24,000.00	By అసాధారణ నష్టం ఖాతా (125000×10/500)	2,500.00
" బాంకు (ఖర్చులు)	1,000.00	"వెంకటేష్ సోదరుల ఖాతా (ఒక్కొక్క డబ్బా రూ.280 చొప్పున 420 డబ్బాలపై అమ్మకపు రాబడి)	1,17,600.00
" వెంకటేష్ సోదరుల ఖాతా (ఖర్చులు) :	1,500,00		
" వెంకటేష్ సోదరుల ఖాతా (రు. 1,17,600 పై5% కమీషను)	5,880.00		
" లాభనష్టాల ఖాతా (లాభం)	5,789.67	"కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా	17,069.67
	1,37,169.67		1,37,169.67

Dr. వెంకటేష్ సోదరుల ఖాతా Cr.

	రూ.		రూ.
To కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా	1,17,600	By కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు)	1,500
To అసాధారణ నష్టం ఖాతా (చెడిపోయిన డబ్బాల అమ్మకం)	900	కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా (రూ. 117,600 పై 5% చొప్పున కమీషన్)	5,880
		" అసాధారణ నష్టం ఖాతా (చెడిపోయిన డబ్బాల అమ్మకం పై కమీషన్)	45
		" బాంకు ఖాతా	1,11,075
	1,18,500		1,18,500

BRAOU

Dr. **కన్‌సైన్‌మెంట్ పై పంపిన వరుకుల ఖాతా** Cr.

		రూ.			రూ.
	To వర్తకపు ఖాతా	1,24,000		By కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా	1,24,000

Dr. **అసాధారణ నష్టం ఖాతా** Cr.

		రూ.			రూ.
	To కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా	2,500		By బాంకు ఖాతా (బీమా క్లెయిమ్)	1350
	To వెంకటేష్ సోదరుల ఖాతా (రూ. 900 పై 5% కమిషను)	45		By వెంకటేష్ సోదరులఖాతా (చెడిపోయిన డబ్బాల అమ్మకం)	900
				By లాభ నష్టాల ఖాతా (మళ్లించిన వికర అసాధారణ నష్టం)	295
		2,545			2,545

లెక్కింపు వివరాలు :

1. ప్రతీ డబ్బాలోనూ ఉన్న నూనె లెక్కింపు :
   డబ్బా ఖరీదు రూ . 248 . ఒక కె.జినూనె ధర రూ. 16/-
   అందువల్ల ఒక డబ్బాలో ఉన్న నూనె = 248/16 = 15.5 కె.జీలు

2. అసాధారణ నష్టం లెక్కింపు
   కన్‌సైన్‌మెంట్ పై పంపిన 500 డబ్బాల ధర-500 ×248 = రూ. 1,24,000
కూడండి : ప్రత్యక్ష ఖర్చులు :

రవాణా	100	
ఫ్రైయిటు	500	
బీమా	400	
	-----	1,000
		----------
500 డబ్బాల మొత్తము ధర,		1,25,000

అందువల్ల ప్రమాద వశాత్తు చెడిపోయిన

10 డబ్బాల ధర= $125000 \times \frac{10}{500}$ = 2,500

490 డబ్బాల ధర = 1,22,500

3. అమ్మకం కాని సరుకు విలువ

కన్‌సైన్‌మెంట్ పై పంపిన డబ్బాలు	500
తీయండి : రవాణాలో చెడిపోయిన డబ్బాలు	10

	490
తీయండి : సాధారణంగా కారడం వల్ల నష్టపోయిన ఆయిల్ డబ్బాలు ($\frac{31 \text{ కేజీలు}}{15.5. \text{ కె.జి}}$)	2

BRAOU

అమ్మకానికి ఉన్న డబ్బాలు	488
తీయండి : అమ్మిన డబ్బాలు	420
స్టాకులో ఉన్న డబ్బాలు	68

490 డబ్బాల ఖరీదు రూ. 1,22,500 లను 488 డబ్బాల ఖరీదుగా తీసుకోవాలి.
అందువల్ల స్టాకులోఉన్న 68 డబ్బాల విలువ =

$$\frac{1,22,500}{488} \times 68 = \text{రూ. } 17,069.67$$

వెంకటేశ్ సోదరుల పుస్తకాలు
ఆవర్ధి

Dr. **సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To బాంకు ఖాతా (ఖర్చులు)	1,500	By బాంకు ఖాతా (420డబ్బాల అమ్మకం)	1,17,600
To కమీషన్ ఖాతా (రూ.1,17,600 పై 5%)	5,880	By బాంకు ఖాతా 10 చెడిపోయిన డబ్బాల అమ్మకం	900
To కమీషన్ ఖాతా (రూ. 900 పై 5%)	45		
To బాంకు ఖాతా	1,11,075		
	1,18,500		1,18,500

Dr. **కమీషన్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To లాభనష్టాల ఖాతా (మళ్ళింపు)	5,925	By సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతా	5,880
		By సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతా	45
	5,925		5,925

25.8 సారాంశం

ఒక వ్యక్తి, తన తరపున, తన బాధ్యతపై మరో వ్యక్తికి, సరుకులను అమ్మకం కోసం పంపే పద్ధతిని కన్‌సైన్‌మెంట్ అంటారు. కన్‌సైన్‌మెంట్ పై సరుకులను పంపిన వ్యక్తిని కన్‌సైనర్ అనీ ఎవరికైతే సరుకు లను పంపారో ఆ వ్యక్తిని కన్‌సైనీ అని అంటారు. ఆ ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సంబంధం యజమాని – ప్రతినిధుల సంబంధం. ఏజంటుకు కమీషన్ చెల్లింపు ద్వారా ప్రతిఫలం ముడుతుంది.

కన్‌సైన్‌మెంట్‌కు, అమ్మకానికి తేడా ఉంది. కన్‌సైన్‌మెంట్‌లో కన్‌సైనర్ నుంచి కన్‌సైనీకి కేవలం స్వాధీనం మాత్రమేబదిలీ అవుతుంది. అమ్మకంలో కేవలం స్వాధీనమే కాక, సరుకులపై యాజమాన్యపు హక్కును దానితో చేరిఉన్న అన్ని రిస్కులూ (విపత్తులు), అమ్మకపుదారునినుంచి కొనుగోలుదారునికి బదిలీ అవుతాయి. కన్‌సైనర్ సరుకులను పంపించేటప్పుడు ప్రోఫార్మా యిన్వాయిస్ అనే ఒక నోటును పంపిస్తాడు, కన్‌సైనీ నిర్ణీత కాలంలో అకౌంటు సేల్స్ అనే పట్టీలను పంపిస్తాడు.

BRAOU

కన్‌సైనర్ తెరిచే ముఖ్యమైన ఖాతాలు - కన్‌సైన్‌మెంట్ ఖాతా, కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా, కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా మొదలైనవి. కన్‌సైన్‌మెంట్ ఖాతా ఒక నామమాత్రపు ఖాతా కన్‌సైనీ ఖాతా ఒక వ్యక్తిగత ఖాతా కన్‌సైనమెంట్‌పై పంపిన సరుకుల ఖాతా ఒక వాస్తవిక ఖాతా కన్‌సైనీ తెరిచే ఒకే ముఖ్యమైన ఖాతా కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా, దీని వల్ల కన్‌సైనర్‌కు ఎంత ఇవ్వ వలసిఉందో తెలుస్తుంది.

అకౌంటింగ్ సంవత్సరాంతంలో కన్‌సైనీ వద్ద ఉన్న అమ్మకంకాని స్టాకును, కొన్న ధరపై గాని, మార్కెటు ధరపైగాని, ఏది తక్కువ ఉంటే ఆ ధరలో, మూల్యాంకనం చేసి పుస్తకాలలోకి తీసుకు రావలసి ఉంటుంది. కొన్నధర కనుక్కొనేముందు, ఆ సరుకులను అమ్మకానికి సిద్ధంగా చేసే వరకు అయిన అనుపాతపు ఖర్చులను ఏ వ్యక్తి ఖర్చుచేసినా ఇన్వాయిస్ ధరకు కలపాలి.

ఒక్కొక్కప్పుడు కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకులు నష్టపోవచ్చు. ఆ నష్టం సాధారణం కావచ్చు, అసాధారణం కావచ్చు. సాధారణ నష్టం సరుకులలో స్వతస్సిద్ధంగా ఉన్న వాణ్యతను బట్టి జరుగుతుంది. అసాధారణ నష్టం కొన్ని బహిర్గత శక్తుల ప్రభావం వల్ల జరుగుతుంది. కన్‌సైనర్ పుస్తకాలలో ఈ రెండు రకాల నష్టాలకు ప్రత్యేకమయిన పద్ధతులను అవలంబించ వలసి ఉంటుంది. కన్‌సైనీకి ఈ నష్టాలతో ఏ విధమైన సంబంధంలేదు.

25.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. ప్రిన్సిపాల్
2. రానిబాకీ మొత్తాన్ని కన్‌సైనీ భరించాల్సి ఉంటుంది.
3. పద్దు ఉండదు.

25. 10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

1. కన్‌సైన్‌మెంట్ అంటే ఏమిటి ? కన్‌సైన్‌మెంట్‌లోని పార్టీ లెవరు ?
2. ఓవర్ రైడింగ్ కమిషన్ అంటే ఏమిటి ?
3. కన్‌సైన్‌మెంట్ ఖాతా స్వభావం ఏమిటి ?
4. కన్‌సైనర్ పుస్తకాలలో ఏయే ఖాతాలను తెరుస్తారు ?
5. కన్‌సైన్‌మెంట్ లక్షణాలు తెలపండి ?
6. ప్రొఫార్మా ఇన్వాయిస్ అంటే ఏమిటి ?
7. డెల్‌క్రెడర్ కమిషన్ అంటే ఏమిటి ?
8. అకౌంటు సేల్స్ అంటే ఏమిటి ? అకౌంట్ సేల్స్‌నమూనాను ఇవ్వండి ?
9. కన్‌సైనర్ పుస్తకాలలో తెరిచే ఖాతాలను క్లుప్తంగా వివరించండి ?
10. కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్నసరుకును ఎట్లా విలువ కడతారు ?
11. సాధారణ నష్టం అంటే ఏమిటి ? సాధారణ నష్టాన్ని పుస్తకాలలో ఎట్లా రాస్తారో చర్చించండి ?

(B) వ్యాపరూప ప్రశ్నలు.

12. కన్‌సైన్‌మెంట్‌కు, అమ్మకాలకు మధ్య భేదం తెలపండి ?
13. అసాధారణ నష్టం అంటే ఏమిటి ? కన్‌సైనర్ పుస్తకాలలో అసాధారణ నష్టాన్ని రాసే అకౌంటింగ్ పద్ధతిని తెలపండి ?
14. కన్‌సైన్‌మెంట్‌పై అమ్మకం కాని సరుకుకు విలువకట్టే విధానాన్ని చర్చించండి ?

BRAOU

అభ్యాసాలు

1) రామ్‌నగర్‌లోని రాము, రూ. 10,000 ల సరుకును రూ. 1,000 లను ఫ్రైయిట్‌కు, రూ. 200 బీమాకు చెల్లించి కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై శ్యామ్‌నగరులోని శ్యాముకు పంపించాడు. శ్యాము రూ. 100 క్లియరింగు ఛార్జీల కోసం, రూ. 100 బండి బాడుగకు చెల్లించి తీసుకొన్నాడు అడ్వాన్సుగా రూ. 6,000 ల హుండీకి స్వీకృతి ఇవ్వగా, రాము దాన్ని రూ. 5,850 లకు డిస్కౌంట్, చేసుకొన్నాడు.

,అకౌంటింగ్ సంవత్సరానికి నగం సరుకులు రూ. 8,000 నగదుకు అమ్ముడు పోయాయని మిగతా సరుకుల్లో నగం రూ. 4,200లకు అరువుకు అమ్ముడు పోయాయని అతని అమ్మకపు ఖర్చులు గోడౌను అద్దెతో కలసి రూ. 250 అయ్యాయని శ్యామ్ తెలియజేశాడు. అతడు కమీషన్ 71/2 శాతం, డెల్ క్రెడర్ కమీషన్, 2.5 శాతం ఛార్జిచేస్తాడు. మిగతా మొత్తానికి ఒక బాంకు డ్రాఫ్ట్‌ను జతచేసి పంపాడు.

ఇద్దరు పార్టీల పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి, ఆవర్జా ఖాతాలను ఇవ్వండి. గడువు తేదీన శ్యాము హుండీని ఆదరణ చేశాడని అనుకోండి.
(జవాబు : కన్‌సైన్‌మంట్‌పై లాభం = రూ. 2,180).

2) 1-7-1989న మదరాసులోని క్రిష్ణన్, 100 కేసుల సబ్బులను కేసు ఒక్కింటికి రూ. 180 ధర గలిగినవి, 800 ఫ్రైయిట్, రూ. 100 బీమా చెల్లించి బెంగుళూరులోని కామత్‌కు పంపించాడు. మూడు నెలల రూ. 8,000 ల హుండీకి కామత్ స్వీకృతి తెలపగా క్రిష్ణన్ దాన్ని 5% కి డిస్కౌంట్ చేసుకొన్నాడు.

10 చెడిపోయిన కేసులను రూ. 100 ఖర్చు పెట్టి కామత్ వాపసు చేశాడు. 60 కేసులను కేసు ఒక్కింటికి రూ. 220 చొప్పున నగదుకు, 20 కేసులను కేసు ఒక్కింటికి రూ. 225 చొప్పున అరువుకు అమ్మాడు. ఖాతాదారులలో ఒకడు దీవాలాతీయడం వల్ల రూ. 150 వసూలు కాలేదు.

కామత్‌కు మొత్తం కేసులమీద 5% కమీషన్, 2.5 శాతం డెల్ క్రెడరు కమీషన్ చెల్లించవలసి ఉంది. 31-12-89 న అతడు అకౌంటు సేల్స్ పంపించి, ఇంకా చెల్లించవలసిన మొత్తానికి ఒక డ్రాఫ్ట్‌ను జతచేసి పంపాడు. తన స్వీకృతిని కూడా గడువుతేదీన ఆదరణ చేశాడు.

ఇద్దరు పార్టీల పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను ఇవ్వండి.
(జవాబు : కన్‌సైన్‌మెంట్‌పై లాభం. రూ. 1062=50)

3. సేన్ బ్రదర్సు కలకత్తా వారు తమ ఏజంట్లు లారీస్ అండ్ కం. హైదరాబాదుకు రూ. 20,000ల విలువగల స్పోర్ట్సు వస్తువులను కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపించారు. సేన్ బ్రదర్సు రూ. 1,000 ఫ్రైయిట్‌కు, రూ 200 బీమా మొదలైనవాటికి చెల్లించారు. కన్‌సైనీలు రూ. 200 పునరావృతంగాని ఖర్చులు చెల్లించి ఆసరుకులను బట్వాడా తీసుకొన్నారు.

సరిగా 3 నెలల తరవాత సరుకులో 40% పై రూ. 10,800 నగదువసూలైందని, 50% సరుకును అరువుపై రూ. 12,400 లకు అమ్మడం జరిగిందనీ చూపుతూ అకౌంట్ సేల్స్ పంపించారు. రూ. 400 బాకీ ఉన్న ఒక ఖాతాదారుడు దివాలా తీయడంవల్ల బాకీలో 50 శాతం వసూలు కాలేదు.

కన్‌సైనీలకు అమ్మకాలపై 5% కమీషన్ ఇవ్వవలసి ఉంటుంది. వారు వారి అమ్మకం ఖర్చులను రూ. 300లు తగ్గించి మిగతా మొత్తాన్ని పంపించారు.
సేన్ బ్రదర్సు పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతాను కన్‌సైనీ ఖాతాను చూపండి, ముగింపు సరుకు మూల్యాంకాన్ని కూడా చూపండి.

(జవాబు : కన్‌సైన్‌మెంట్ పై లాభం రూ. 2,280)

4.కొచిన్‌లోని అనంతన్ కిలో రూ. 20/-ల 1,000 కిలోలకొబ్బరినూనెను బొంబాయిలో భారత్‌కు కన్‌సైన్‌మెంట్ పద్ధతి పై పంపించాడు. అతడు ఫ్రైయిట్, బీమా లకు రూ. 2,000లు ఖర్చుపెట్టాడు.

BRAOU

భారత్ మూవెను బల్వాడా తీసుకుని, రూ. 600 ప్రకటనలకు, రూ. 400 లు అమ్మకం ఖర్చులకు ఖర్చుచేశాడు. అతడు కిలోకు రూ. 26 చొప్పున 800 కిలోలమూవెను అమ్మాడు. అతనికి అమ్మకాల పై 5% శాతం కమీషన్, కిలోకు రూ. 22 పైబడి వసూలైన మొత్తంపై 10% శాతం కమీషన్ ఇవ్వాలి. కారణంవల్ల 50 కిలోల నష్టం జరిగిందని తెలియపరిచాడు. ఇది సాధారణ మైందని భావించవచ్చు. అవంతవ్ పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను ఇచ్చి, కన్‌సైనీల వద్ద ఉన్న అమ్మకం కాని సరుకు మూల్యాంకాన్ని వివరంగా చూపండి.

(జవాబు : కమైన్‌మెంట్ పై నష్టం రూ. 86=32)

5. ఆస్కాంట్ కంపెనీ పెట్టె ఒక్కింటికి రూ. 200 ధరగల 500 పెట్టెలను వారి వీజంట్లు, కింగ్ అండ్ కం. కలకత్తాకు, రూ. 1,500ల ఫ్రైయిట్‌కు, రూ. 500 బీమాకు, రూ. 250 ఇతర ఖర్చులకు చెల్లించి పంపారు. రూ. 25,000 లకు వారి వీజంట్లు అంగీకరించిన ఒక హుండీ వారికి రాగా దాన్ని రూ. 24,600 లకు డిస్కౌంట్, చేసుకున్నారు.

కింగ్ అండ్ కం. నుంచి పెట్టె రూ. 250 చొప్పున 400 పెట్టెలు అమ్ముడు పోయాయని వారి ఖర్చులు : బండి బాడుగ రూ. 245, చిల్లర అమ్మకం ఖర్చులు రూ. 130 అని తెలుపుతూ అకౌంట్ సేల్స్ పంపించారు. కింగ్ అండ్ కం. కి మొత్తం రాబడిపై 3% కమీషన్ రావలసి ఉంది. వారు జతచేసిన ఉత్తరంలో, 490 పెట్టెలను మాత్రమే బల్వాడా తీసుకోవడం జరిగిందనీ, రవాణాలో 10 పెట్టెలు పోయాయని కింగ్ అండ్ కం వారు తెలియ పరిచారు.ఆస్కాం ట్ కంపెనీ బీమా పంస్థ నుంచి ఆ మొత్తాన్ని క్లెయిమ్ చేయగా ఆ క్లెయిమ్ రూ. 1,500 లకు పరిష్కారమైంది. కింగ్ అండ్ కం. వారు చెల్లించవలసిన మొత్తానికి ఒక దర్శన డ్రాఫ్టును పంపించారు.
ఇద్దరు పార్టీల పుస్తకాల్లో ఆవర్జా ఖాతాలు ఇవ్వండి.

(జవాబు : కన్‌సైన్‌మెంట్‌పై లాభం : రూ. 14,870 ; అసాధారణ నష్టం బీమా క్లెయిమ్ కాకుండా, రూ. 545; ముగింపు సరుకు విలువ రూ. 18,450)

6.టాపూరియా అయిలుమిల్లు జనవరి 1, 1989 మంగుళూరులోని ఆయిల్ ట్రేడర్స్‌వారికి 5,000 కిలోల కొబ్బరి మూవెను కన్‌సైన్‌మెంట్ పద్ధతి పై పంపారు. కిలో ఆయిలు కొన్నధర రూ. 32 కన్‌సైనర్లు ఫ్రైయిట్ రూ. 5,000, రవాణాలో బీమా రూ. 2,500 చెల్లించారు. రవాణాలో 500 కిలోల మూవె దొంగతనం జరగగా బీమా క్లెయిమ్ రూ. 15,000 లకు పరిష్కారమైంది.

మార్చి 31, 1989న, కిలో రూ. 36/- చొప్పున, 3,400 కిలోల మూవె అమ్మడు పోయిందని, కారణం వల్ల 100 కిలోలమూవె తరుగు ఉందనీ ఆయిలు ట్రేడర్స్‌వారు తెలియ చేశారు. కన్‌సైనీలు గోడౌను అద్దె రూ. 300, ప్రకటనలకు, ఇతర అమ్మకం ఖర్చులకు రూ. 500 ఖర్చు చేశారు. వారు అమ్మకాలపై 4% కమీషన్, డెల్ క్రెడరు కమీషన్ 2% ఛార్జి చేశారు. మిగిలిన మొత్తాన్ని వారు బాంకు డ్రాఫ్ట్ ద్వారా పంపించారు.

కన్‌సైనర్ల పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను, కన్‌సైనీల పుస్తకాలలో చిట్టా పద్దులను ఇవ్వండి కన్‌సైన్‌మెంట్ స్టాకు, అసాధారణ నష్టపు లెక్కింపులను వివరంగా చూపండి

(జవాబు : కన్‌సైన్‌మెంట్ పై నష్టం; రూ. 2,310=33; బీమాక్లెయిమ్‌కు ముందు అసాధారణ నష్టం = రూ. 16,750; అమ్మకంకాని సరుకు రూ. 34,183=67)

25.11 పదకోశం

1. అసాధారణ నష్టం : బహిర్గత శక్తుల ప్రభావంవల్ల కలిగే, తప్పించుకోగల నష్టం. అట్లాంటి నష్టాలకు ఉదాహరణలు – దొంగతనం వల్ల నష్టం, అగ్నిప్రమాదం వల్ల నష్టం మొదలైనవి.

2. అకౌంట్ సేల్స్ : కన్‌సైనీ తాను చేసిన వ్యవహారాల వివరాలను చూపుతూ, కన్‌సైనర్‌కు నియమిత కాలంలో పంపించే పట్టీ.

3. ఏజెంటు : యజమాని తరపున ప్రాతినిధ్యం వహించి వ్యవహరించే వ్యక్తి.

4. కమీషన్ : యజమాని, ఏజెంటుకు అతను చేసిన పనికు చెల్లించే ప్రతిఫలం.

5. కన్సైన్‌మెంట్ : కన్సైన్‌మెంట్ పై వరుకుమ తీసుకొని కన్సైనర్ తరపున వాటిని అమ్మే వ్యక్తి.

6. కన్సైన్‌మెంట్ : వరుకుమ అమ్మడానికి ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి పంపే ఒక పద్ధతి.

7. కన్సైనర్ : వరుకుమ అమ్మడానికి కన్సైనీకి, కన్సైన్‌మెంట్ పై పంపే వ్యక్తి.

8. డెల్‌క్రెడరు కమీషన్ : వరుకుమ అరువుపై అమ్మినపుడు బుణాంకు పుచీగా ఇచ్చే అధిక కమీషన్.

9. సాధారణ నష్టం : వరుకులోని వ్యతిరిక్తమైన గుణం వల్ల జరిగే తప్పించుకోలేని నష్టం.

10. యజమాని : తన ప్రతినిధిగా ఏజెంటును నియమించే వ్యక్తి.

11. ప్రొఫార్మా ఇన్వాయిస్ : కన్సైనర్, కన్సైనీకి, కన్సైన్‌మెంట్ పై పంపిన వరుకుల వివరాలను చూపుతూ పంపే పత్రం ఇన్వాయిస్ మాదిరి ఉంటుంది.

రచన, అనువాదం : శ్రీ ఏ. మల్లికార్జున రావు.

BRAOU

భాగం – 26 : కన్‌సైన్‌మెంట్ ఖాతాలు – II

విషయక్రమం

26.0 ఉద్దేశాలు
26.1 పరిచయం
26.2 అకౌంటింగ్ విధానం
26.3 లోడింగ్‌ను లెక్కించడం
26.4 సారాంశం
26.5 మాదిరి పరిక్షా ప్రశ్నలు

26.0 ఉద్దేశాలు

కిందటి పాఠ్యభాగం లోని విషయాన్ని ఈ పాఠ్యభాగంలో కూడా కొన సాగించడం జరుగుతుంది. ఈ భాగంలో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులను కొన్న ధరకంటె ఎక్కువ ధరకు పంపినప్పుడు అవలంబించవలసిన అకౌంటింగ్ విధానాన్ని గురించి తెలుసుకొందాం. ఈ పాఠ్యభాగాన్ని ఉదాహరణల సహితంగా చదివి అర్థం చేసుకొన్న తరవాత – మీరు :

- కన్‌సైనరు, కన్‌సైనీకి సరుకులను కొన్న ధరకంటె ఎక్కువ ధరకు పంపినప్పుడు అవలంబించ వలసిన అకౌంటింగ్ విధానాన్ని తెలుసుకొంటారు.
- లోడింగ్‌ను లెక్కించ గలుగుతారు.
- అభ్యాసాలను చేయగలుగుతారు.

26.1 పరిచయం

కొన్ని సమయాలలో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులు పంపిస్తున్నప్పుడు కన్‌సైనీకి పంపించే ప్రోఫార్మా ఇన్వాయిస్‌లో సరుకులను కొన్న ధరకు కాక అంత కంటె ఎక్కువ ధరకు రాయవచ్చు. కన్‌సైనర్ యొక్క ఉద్దేశం ఆ సరుకుల అసలు ధర కన్‌సైనీకి తెలియకుండా ఉంచడం కావచ్చు లేదా కన్‌సైన్‌మెంట్‌పై తనకు ఎంత లాభం వస్తుందో తెలియకుండా ఉంచడం కావచ్చు. ఒక్కొక్కప్పుడు కన్‌సైనర్ కన్‌సైనీని ఇన్వాయిస్‌లో చూపించిన ధరకు మాత్రమే సరుకులను అమ్మమని ఆదేశించవచ్చు. అప్పుడు ఆ ధర అమ్మకపు ధర అవుతుంది. అందువల్ల ఇన్వాయిస్ ధర అట్లాంటి సందర్భాలలో అసలు ఖరీదు కంటె ఎక్కువగా ఉంటుంది. కన్‌సైనర్ పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతా తయారు చేసినప్పుడు ఈ ఎక్కువ ధరతోనే డెబిట్ అవుతుంది. ఉదాహరణకు ఒక కన్‌సైనర్ రూ. 10,000 ల సరుకులను కన్‌సైనీకి ఇన్వాయిస్‌లో రూ. 12,000 ఛార్జీచేసి పంపిస్తాడని అనుకొందాం. కన్‌సైన్‌మెంట్ ఖాతా ఈ ఇన్వాయిస్ ధర రూ. 12,000 లతోనే డెబిట్ అవుతుంది. లాభాన్ని కనుక్కొనే ముందు ఏ విధమైన సర్దుబాటు చేయకపోతే, దీని వల్ల లాభం తక్కువగా ఉంటుంది. అదే విధంగా చివరలో కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న సరుకును కన్‌సైన్‌మెంటు ఖాతాకు క్రెడిట్ చేస్తూ పుస్తకాలలోకి ఇన్వాయిస్ ధరకు తీసుకు వస్తారు. ఏ సర్దుబాటూ చేయకపోతే దీని వల్ల లాభం ఎక్కువగా కనిపిస్తుంది.

అందువల్ల ప్రతీ నిల్వ తేల్చే కాలం తరవాత ఇన్వాయిస్ ధరలో ఉన్న లోడింగ్‌కు పంపిన సరుకుల విషయంలోనూ, అమ్మకం కాని సరుకు విషయంలోనూ అవసరమైన సర్దుబాట్లు చేయవలసి ఉంటుంది. కన్‌సైన్‌మెంటుపై పంపిన సరుకుల అసలు ధరకంటె అధికంగా ఉన్న ఇన్వాయిస్ ధరను సాంకేతికంగా లోడింగ్ అంటారు.

BRAOU

కొన్న ధరకంటె ఎక్కువగా ఉండే ఇన్వాయిస్ ధర ప్రభావాన్ని తొలగించడానికి కన్సైనర్ పుస్తకాలలో కింది సర్దుబాటు పద్దులు రాస్తారు.

i) కన్సైన్‌మెంట్‌పై పంపిన సరుకులలో కొన్నధరకంటె అధికంగా ఉన్న యిన్వాయిస్ ధరను సర్దుబాటు చేయడానికి.

కన్సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Dr.		కన్సైన్‌మెంటుపై పంపిన సరుకుల ఇన్వాయిస్ ధరలో ఉన్న లోడింగ్‌కు
To . . . . .కన్సైన్‌మెంటు ఖాతా		

పై పద్దు కన్సైనర్ పుస్తకాలలో ప్రప్రథమంగా రాసే పద్దుకు వ్యతిరేకమైన పద్దు. కన్సైన్‌మెంట్‌పై సరుకులను పంపినప్పుడు కన్సైన్‌మెంట్ ఖాతాకు అధికంగా డెబిట్ చేయడంవల్ల ఆ అధిక డెబిట్‌ను కన్సైన్‌మెంటు ఖాతాకు క్రెడిట్ చేయడం ద్వారా తొలగిస్తారు. అదే విధంగా కన్సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతాను ఇదివరలో అధికంగా క్రెడిట్ చేయడం వల్ల ఇప్పుడు దాన్ని అధికంగా ఉన్న మొత్తంతో డెబిట్ చేస్తారు.

ii) కన్సైనీ వద్ద అమ్మకం కాకుండా మిగిలి ఉన్న సరుకులలో కొన్న ధర కంటె అధికంగా ఉన్న ఇన్వాయిస్ ధరను సర్దుబాటు చేయడానికి ;

. . . . కన్సైన్‌మెంటు ఖాతా Dr.		కన్సైన్‌మెంట్ స్టాకు ఇన్వాయిస్ ధరలో ఉన్న లోడింగ్‌కు.
To స్టాకు అనామతు లేదా రిజర్వు ఖాతా		

ఈ పద్దు ఉద్దేశం, కన్సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న స్టాకు ఇన్వాయిస్ ధరలోని అధిక మొత్తాన్ని తొలగించడం. కన్సైన్‌మెంటు ఖాతాకు కన్సైన్‌మెంట్ స్టాకు ఇన్వాయిస్ ధరతో అధికంగా క్రెడిట్ చేయడం వల్ల ఇప్పుడు కన్సైన్‌మెంట్ ఖాతాను అట్టే అధిక మొత్తంతో డెబిట్ చేసి స్టాకు రిజర్వు ఖాతాకు క్రెడిట్ ఇస్తారు. కన్సైన్‌మెంట్‌పై ఉన్న స్టాకు ఆస్తి అప్పుల పట్టీలో ఈ విధంగా కనిపిస్తుంది.

ఆస్తి అప్పుల పట్టీ

అప్పులు		ఆస్తులు		
	రూ.	కన్సైన్‌మెంట్ స్టాకు	×××	రూ.
		తీసివేయండి:స్టాకు రిజర్వు	××	

				×××

ఆవర్థాలో కన్సైన్‌మెంటు స్టాకు ఖాతా డెబిట్ నిల్వనూ, స్టాకు రిజర్వు ఖాతా క్రెడిట్ నిల్వనూ చూపిస్తూ ఉంటుంది. మరుసటి కాలం ప్రారంభంలో కన్సైన్‌మెంట్ ఖాతాకు, కన్సైన్‌మెంట్ స్టాకు ఖాతాని మళ్ళిస్తూ కన్సైన్‌మెంట్ స్టాకు ఖాతాను మూసివేస్తారు.

దీనికి పద్దు

. . . . కన్సైన్‌మెంటు ఖాతా Dr.		కన్సైన్‌మెంట్ స్టాకు ఇన్వాయిస్ ధరతో
To కన్సైన్‌మెంట్ స్టాకు ఖాతా		

అదే విధంగా స్టాకు రిజర్వుఖాతానుకూడా, లోడింగ్‌ను తొలగించడానికి కన్సైన్‌మెంట్ ఖాతాకు మళ్ళించడం ద్వారా అకౌంటింగ్ సంవత్సరాంతంలో కింది పద్దు ద్వారా మూసివేస్తారు.

BRAOU

స్టాకు రిజర్వు ఖాతా Dr.
To .....కవ్‌సైన్‌మెంట్ ఖాతా

అందువల్ల కవ్‌సైనీకి పరుకుమఇన్వాయిస్ ధరకు అంటే కొన్న ధర కంటె ఎక్కువ ధరకు పంపినప్పుడు, కవ్‌సైనీ, వద్ద ప్రారంభ పరుకు కూడా ఉన్నట్లయితే, కవ్‌సైన్‌మెంట్‌పై లాభాన్ని కనుక్కొనే ముందు లోడింగ్‌ను తొలగించడానికి మూడు పద్ధతులు పద్ధలు అవసరమవుతాయి.

1) ప్రారంభ పరుకులో లోడింగ్ తొలగించడానికి
2) కవ్‌సైన్‌మెంట్‌పై పంపిన పరుకులలో లోడింగ్‌ను తొలగించడానికి
3) ముగింపు పరుకులో లోడింగ్‌ను, తొలగించడానికి

క్రిందటి పాఠ్యభాగంలో ఇచ్చిన మిగతా పద్ధలు అలానే ఉంటాయి. కవ్‌సైనీ పరుకులను వాపసు చేసినట్లయితే పంపిన పరుకుల పైలోడింగ్‌ను, "కవ్‌సైన్‌మెంట్‌పై పంపిన నికర పరుకుల" పై లెక్కించి తొలగించాలి.

కవ్‌సైనీ పుస్తకాలకు సంబంధించినంత వరకు, అతడు పరుకులు వచ్చినప్పుడు, తన వద్ద ఉన్న ముగింపు పరుకుకు ఏ పద్ధలూ రాయడు కాబట్టి, అధిక ధర వల్ల అతడు ఏ విధమైన మార్పు చెందదు కాబట్టిపద్ధతులు వద్ద ఏమీఅవసరం లేదు

26.3 లోడింగ్‌ను లెక్కించడం

పరీక్షా పత్రాలలో, ఇన్వాయిస్ ధరలో లోడింగ్‌ను వివిధ పద్ధతులలో ఇవ్వవచ్చు. ఒక్కొక్కప్పుడు కొన్న ధర ఇచ్చి పరుకులను, కొన్న ధరకు కొంత శాతం కలిపి పంపిస్తారని చెప్పవచ్చు. సాధారణంగా ఇన్వాయిస్ ధర ఇచ్చి కొన్న ధరపై కొంత ఇచ్చిన శాతానికి ఎక్కువ ఉందని చెప్పవచ్చు. ఈ విధంగా కింద చెప్పిన పద్ధతులలో ఇవ్వవచ్చు.

1. ప్రశ్నలో కొన్న ధర ఇచ్చినపుడు :
   (a) ఇన్వాయిస్ ధరను కొన్న ధరపై కొంత శాతానికి ఎక్కువగా నిర్ణయించవచ్చు.
   (b) అమ్మకపు ధరపై కొంత శాతం లాభం ఇచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరను నిర్ణయించవచ్చు.

2. ప్రశ్నలో ఇన్వాయిస్ ధర ఇచ్చినప్పుడు :
   (a) ఇన్వాయిస్ ధరను, కొన్న ధరపై కొంత శాతంగా నిర్ణయించ వచ్చు.
   (b) అమ్మకపు, ధరపై కొంత శాతం లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరను నిర్ణయించవచ్చు.

వివిధ సందర్భాలలో లోడింగును కనుక్కొవడానికి కింది పద్ధతిని అవలంబించాలి.

1. కొన్న ధర ఇచ్చి, ఇన్వాయిస్ ధరను కొన్న ధరపై కొంత శాతానికి ఎక్కువగా నిర్ణయించినప్పుడు

ఇక్కడ ప్రశ్నలో కేవలం కొన్న ధర మాత్రమే ఇచ్చారు. ఇన్వాయిస్ ధరను తెలుసుకొనేందుకు కొంత శాతాన్ని మనం కలపవలసి ఉంటుంది. ఇట్లా కలిపిన శాతాంశమే లోడింగ్. ఉదాహరణకు ఒక్కొక్కటి రూ. 150 ల 100 పరుకుల పెట్టెలను కొన్నధరపై 20 శాతానికి, ఇన్వాయిస్ ధరకు, పంపించాడు అంటే.

కొన్న ధర 100 × 150 = రూ.	15,000
కూడండి : లోడింగ్, కొన్నధరపై $20\%-\left(\frac{15000 \times 20}{100}\right)$	3,000
ఇన్వాయిస్ ధర	18,000

అంటే లోడింగ్ రూ. 18000—రూ. 15,000 = రూ. 3,000 ఇన్వాయిస్ ధరపై ఆరోపంటు

3,000
------= 1/6.వంద రూపాయలు కొన్న ధర అయినప్పుడు , ఇన్వాయిస్ ధర కోసం రూ. 20లు కలపగా (20
18,000

శాతం ఇన్వాయిస్ ధర రూ. 120 అవుతుంది. రూ. 120 లలో అధిక ధర రూ. 20, అందువల్ల అధిక మొత్తపు అనుపాతం = 20/120 = 1/6.

1. (b) కొన్నధరఇచ్చి, అమ్మకపుధరపై కొంత శాతం లాభం ఇచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరను నిర్ణయించినప్పుడు

ఈ విషయంలో ఇన్వాయిస్ ధరను అమ్మకపుధరగా తీసుకోవాలి. కేవలం కొన్నధర మాత్రమే ఇచ్చారు కాబట్టి ఇన్వాయిస్ ధరను తెలుసుకోవలసి ఉంటుంది. అప్పుడు లోడింగ్‌ను లెక్కిస్తారు. ఉదాహరణకు ఒక్కొక్కటి రూ. 150 ల 100 వస్తువుల పెట్టెలను, అమ్మకపు ధరపై 20 శాతం, లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరకు పంపించాడు, అంటే

అమ్మకపుధర రూ. 100 అయితే లాభం రూ. 20లు అంటే కొన్న ధర 100–20 = రూ. 80. కొన్నధర రూ. 80 అయితే ఇన్వాయిస్ ధరకోసం రూ. 20 లను కలుపుతారు. ఇక్కడ లోడింగ్ 20/80 అంటే కొన్న ధరపై 1/4 వంతు. లేదా ఇన్వాయిస్ ధరపై 20/100 = 1/5 వంతు.

పై ఉదాహరణలో కొన్నధర 100× రూ. 150 = రూ. 15,000. దానిలో 1/4 వంతు (15000 × 1/4) =3,750/- లను ఇన్వాయిస్ ధర తెలుసుకోడానికి కలుపుతారు. ఇన్వాయిస్ ధర రూ. 15,000+3750 = రూ. 18,750 అవుతుంది. ఇన్వాయిస్ ధరలో లోడింగ్ 1/5 వంతు (18750 × 1/5 = 3750)

2. (a) ఇన్వాయిస్ ధర ఇచ్చి, కొన్న ధరపై కొంత శాతానికి నిర్ణయించినప్పుడు :

సాధారణంగా అభ్యాసాలలో ఈ పద్ధతే ఇస్తారు. దీంట్లో కేవలం ఇన్వాయిస్ ధర మాత్రమే ఇస్తారు. కొన్న ధరివ్వరు. ఇచ్చిన శాతాన్ని బట్టి లోడింగ్‌ను లెక్కించవలసి ఉంటుంది. ఉదాహరణకు పెట్టె ఒక్కంటికి రూ. 180/-ల ఇన్వాయిస్ ధరకు 100 పెట్టెలను, కొన్నధరపై 20% లాభానికి పంపించాడు, అంటే :

కొన్నధర రూ. 100 అయితే, 20 రూ॥లను (20%) ఇన్వాయిస్ ధర కోసం కలుపుతారు. అప్పుడు ఇన్వాయిస్ ధర 100+20 = రూ. 120 అవుతుంది. ఇప్పుడు ఇన్వాయిస్ ధరలో లోడింగ్ రూ. 120 – రూ. 100 = రూ. 20. ఇన్వాయస్ ధరలో లోడింగ్ 20/120 = 1/6వ వంతు. పై ఉదాహరణలో ఇన్వాయస్ ధర 100 × రూ. 180 = రూ. 18,000 ఈ ఇన్వాయిస్ ధరలో లోడింగ్ రూ. 18,000 లలో 1/6 వంతు అంటే రూ. 3,000 (18000 × 1/6).

2. (b) ఇన్వాయిస్ ధరను ఇచ్చి, అమ్మకపుధరపై కొంతశాతం లాభం వచ్చేటట్లుగా దాన్ని నిర్ణయించినప్పుడు:

ఇక్కడ ఇన్వాయిస్ ధరనే అమ్మకపు ధరగా తీసుకోవాలి. ఇక్కడ కూడా ఇన్వాయిస్ ధరనే ఇస్తారు. కొన్నధర ఇవ్వరు. ఇన్వాయస్ ధరలో ఎంత అనుపాతం ఎక్కువ ఉందో తెలుసుకొని లోడింగ్‌ను లెక్కించాలి. ఉదాహరణకు పెట్టె ఒక్కంటికి రూ. 180 ఇన్వాయిస్ ధరకు 100 పెట్టెలను పంపించాడు. ఇన్వాయిస్ ధరను, అమ్మకపుధరపై 20% లాభం ఇచ్చేటట్లుగా నిర్ణయించారు అంటే.

అమ్మకపు ధర 100 రూ॥లు అయితే లాభం రూ.20/- అప్పుడు కొన్నధర 100–20 = రూ. 80/- అందువల్ల కొన్న ధరలో లోడింగ్ 1/4 వంతు (20/80), ఇన్వాయిస్ ధరలో లోడింగ్, 1/5 వంతు (20/100) పై ఉదాహరణలో ఇన్వాయస్ ధర = 100 × రూ. 180 = రూ. 18000 లు; లోడింగ్, రూ. 18000లలో 1/5 వంతు =రూ.3,600/-; కొన్నధర =18000–3,600= రూ. 14,400. రూ.14,400లలో 1/4 వంతు=రూ. 3,600 లోడింగ్.

అభ్యాసంలో ఇన్వాయిస్ ధర కొన్నధర రెండూ ఇచ్చినప్పుడు ఇన్వాయిస్ ధర కొన్న ధరల తేడాను లోడింగ్‌గా తీసుకోవాలి.

BRAOU

ఇక్కడ గమనించవలసిన ముఖ్య విషయమేమిటంటే ఏ ధరపై కొంత శాతం లోడింగ్‌గా నిర్ణయిస్తారో, దాన్ని ఎప్పుడూ 100గా తీసుకొని దాన్ని బట్టి లోడింగ్‌ను లెక్కించాలి.

ఉదాహరణ – 1

సూయింగు మెషిన్స్, హైదరాబాదు వారు వారి ఏజంటు రాజేష్ అండ్ కం. బొంబాయికి, 100 కుట్టు మిషనులు కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపించారు. మెషిన్ కొన్న ధర రూ. 1,000. కాని కొన్న ధరపై 20 శాతానికి ఇన్వాయిస్ చేశారు. ప్యాకింగు బీమాలకు కన్‌సైనర్లు ఒక్కొక్క మిషన్‌పై రూ. 50 చెల్లించారు.

రాకేష్ & కం, రూ. 2,000 రైల్వే ఫ్రైయిట్, రూ. 200 గోడౌను వరకు రవాణా చెల్లించి బట్వాడా తీసుకొన్నారు, వెంటనే వారు అడ్వాన్సుగా 3నెలలకు రూ. 50,000 లకు హుండీకి స్వీకృతి ఇచ్చారు. దీన్ని సూయింగు మెషీన్ లిమిటెడ్ వారు 10 శాతానికి డిస్కౌంట్ చేశారు.

పుస్తకాలను మూసే ముందు, కింది వివరాలతో కన్‌సైనీల నుంచి అకౌంటు సేల్సు కన్‌సైనర్లకు వచ్చింది.
ఒక్కొక్కటి రూ. 1,250 లకు 30 మిషన్లు నగదు అమ్మకం – రూ. 37,500
" రూ. 1,300 లకు 50 " అరువు " 65,000

గోడౌను అద్దె రూ. 600, బీమా రూ. 200, కమీషన్ ఇన్వాయిస్ ధరపై 10%,అంత కంటె అధికంగా వసూలైన మొత్తంపై 20% నిర్ణయించడమైంది.

కన్‌సైనర్ల పుస్తకాలలో, లెక్కింపు వివరాలను ఇస్తూ, చిట్టా పద్దులను, ఆవర్జ ఖాతాలను ఇవ్వండి.

జవాబు

సూయింగ్ మెషిన్ లిమిటెడ్ వారి పుస్తకాలు

చిట్టా

తేదీ	వివరాలు	ఆ.పు. సం.	Dr.	Cr.
	బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా (ఒక్కొక్క మిషన్ రూ. 1,200 ఇన్వాయిస్ ధరకు 100 మిషన్లను రాకేష్ అండ్ కం. బొంబాయికి పంపినందుకు)		1,20,000	1,20,000
	బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To బాంకు ఖాతా (ప్యాకింగ్ బీమా ఛార్జీలను చెల్లించి నందుకు)		5,000	5,000
	వసూలు హుండీల ఖాతా Dr. To రాకేష్ అండ్ కంపెనీ ఖాతా (అడ్వాన్సుగా 3 నెలలకు రాకేష్ అండ్ కం. హుండీని అంగీకరించినందుకు)		50,000	50,000
	బాంకు ఖాతా Dr. డిస్కౌంట్ ఖాతా Dr. To వసూలు హుండీల ఖాతా (హుండీని డిస్కౌంట్ చేసినందుకు)		48,750 1,250	50,000

PRAOU

రాకేష్ అండ్ కంపెనీ ఖాతా Dr. To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా (30 మిషన్లు రూ.1,250 చొ॥ 50 మిషన్లు రూ.1,300 చొ॥ మొత్తం 80 మిషన్లపై రాబడి)		1,02,500		1,02,500
బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To రాకేష్ అండ్ కంపెనీ ఖాతా (రాకేష్ అండ్ కంపెనీ చెల్లించిన ఖర్చులు-ఫ్రైయిట్, రవాణా, గోడౌన్ అద్దె, బీమాలకు)		3,000		3,000
బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To రాకేష్ అండ్ కంపెనీ ఖాతా (కన్‌సైనీలు చార్జీ చేసిన కమీషన్‌కు)		10,900		10,900
కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా Dr. To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా (కన్‌సైనీల వద్ద ఉన్న 20 మిషన్ల విలువ)		25,440		25,440
కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా Dr. To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా (కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఇన్వాయిస్ ధరలో లోడింగ్ నర్దుబాటు చేయడానికి)		20,000		20,000
బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To స్టాకు రిజర్వు ఖాతా (కన్‌సైన్‌మెంట్‌పై స్టాకు ఇన్వాయిస్ విలువలో లోడింగ్‌ను తొలగించడానికి)		4,000		4,000
బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr. To లాభనష్టాల ఖాతా (కన్‌సైన్‌మెంట్‌పై లాభాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి)		5,040		5,040
కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా Dr. To వర్తకపు ఖాతా (కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతాను, వర్తకపు ఖాతాను, వర్తకపు ఖాతాకు మళ్ళించి, మూసివేయడానికి)		1,00,000		1,00,000

ఆవర్జా

Dr. **బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా	1,20,000	By రాకేష్ అండ్ కం.ఖాతా (అమ్మకాల రాబడి)	1,02,500
" బాంకు ఖాతా (ఖర్చులు)	5,000	"కన్‌సైన్‌మెంటు స్టాకు ఖాతా	24,000
" రాకేష్ అండ్ కం. ఖాతా (ఖర్చులు)	3,000	కూడండి:	
" రాకేష్ అండ్ కం. ఖాతా (కమీషన్)	10,900	అనుసాతపు ఖర్చులు 1,440	25,440
" స్టాకు రిజర్వు ఖాతా (లోడింగ్)	4,000	" కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా	20,000
" లాభనష్టాల ఖాతా (లాభం)	5,040		
	1,47,940		1,47,940

BRAOU

Dr. కన్సైన్‌మెంట్ పై వంపన వర్తకుల ఖాతా Cr.

	రూ.		రూ.
To బొంబాయి కన్సైన్‌మెంట్ ఖాతా	20,000	By బొంబాయి కన్సైన్‌మెంట్ ఖాతా	1,20,000
To వర్తకపు ఖాతా	1,00,000		
	1,20,000		1,20,000

Dr. రాకేష్ అండ్ కం. ఖాతా Cr.

	రూ.		రూ.
To బొంబాయి కన్సైన్‌మెంట్ ఖాతా	1,02,500	By నగదు	50,000
		" బాంబే కన్సైన్‌మెంట్ ఖాతా	3,000
		" బాంబే కన్సైన్‌మెంట్ ఖాతా	10,900
		" తేల్చిన విల్వ	38,600
	1,02,500		1,02,500
To తెచ్చిన విల్వ	38,600		

Dr. నగదు హుండీల ఖాతా Cr.

	రూ.		రూ.
To రాకేష్ అండ్ కం. ఖాతా	50,000	By బాంకు ఖాతా	48,750
		" డిస్కౌంటు ఖాతా	1,250
	50,000		50,000

Dr. కన్సైన్‌మెంట్ స్టాకు ఖాతా Cr.

	రూ.		రూ.
To బొంబాయి కన్సైన్‌మెంట్ ఖాతా	25,440	By తేల్చిన విల్వ	25,440
	25,440		25,440
To తెచ్చిన విల్వ	25,440		

Dr. స్టాకు రిజర్వుఖాతా Cr.

	రూ.		రూ.
To తేల్చినవిల్వ	4,000	By బొంబాయి కన్సైన్‌మెంట్ ఖాతా	4,000
	4,000		4,000
		By తెచ్చిన నిల్వ	4,000

BRAOU

లెక్కింపు వివరాలు :

		రూ.
(i)	ముగింపు సరుకు విలువ :	
	అమ్మకం కాని 20 మిషన్ల ఇన్వాయిస్ ధర 20×1200	24,000
	కూడండి : అనుపాతపు ఖర్చులు :	
	a. కన్‌సైనర్ చెల్లించినవి – ప్యాకింగు, బీమా 5,000	
	b. కన్‌సైనీ చెల్లించినవి – క్రెయిలు రవాణా 2,000 200	
	7,200	
	మొత్తం పురోవృద్ధం కాని ఖర్చులు 100 మిషన్లపై	
	20 మిషన్లపై అనుపాతపు ఖర్చులు $\frac{7200\times20}{100}$ =	1,440
	ముగింపు సరుకు విలువ ఇన్వాయిస్ ధరకు	25,440

ii) కమీషన్ లెక్కించడం :

అమ్మిన 80 మిషన్ల ఇన్వాయిస్ ధర 80×1200 = రూ. 96,000

అమ్మిన సరుకుల ఇన్వాయిస్ ధరపై 10% కమీషన్ $\frac{96,000 \times 10}{100}$ = రూ. 9,600

అధికంగా వసూలైన మొత్తం 1,02,500–96,000 = రూ. 6,500

అధికంగా వసూలైన మొత్తం పై 20% కమీషన్ = $\frac{6500 \times 20}{100}$ = రూ. 1,300

కన్‌సైనీకి చెల్లించవలసిన మొత్తం కమీషన్ రూ. 10,900.

iii) లోడింగ్‌ను లెక్కించడం :

a. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకులో :

ప్రతీ సూయింగు మిషను కొన్న ధర రూ. 1,000

ఇన్వాయిస్ ధర, కొన్నధరపై 20% = $\frac{1000 \times 120}{100}$ = రూ. 1200

ఇన్వాయిస్ ధరలో లోడింగ్ = 1200 – 1000 = రూ. 200

లోడింగ్ అనుపాతం లేదా ఇన్వాయిస్ ధరలో అధికం = $\frac{200}{1200}$ =1/6 వంతు

పంపించిన 100 మిషన్ల ఇన్వాయిస్ ధర = 1200 × 100 = 1,20,000

పంపించిన సరుకులలో లోడింగ్ = 1,20,000 × 1/6 = రూ. 20,000

b. కన్‌సైన్‌మెంటు స్టాకుపై :

అమ్మకం కాని 20 మిషన్ల ఇన్వాయిస్ ధర 20 × 1200 = 24,000

లోడింగ్ 24000 × 1/6 = రూ. 4,000.

గమనిక :

లోడింగ్‌ను కన్‌సైన్‌మెంటు స్టాకు ఇన్వాయిస్ ధరపైనే లెక్కించాలి. కాని కన్‌సైన్‌మెంట్ స్టాకువిలువపై మాత్రం కాదు. ఎందుకంటే దాంట్లో అనుపాతపు ఖర్చులు కూడా కలసి ఉన్నాయి. అనుపాతపు ఖర్చులలో అధికంమీలేదు.

BRAOU

ఉదాహరణ – 2

హైదరాబాదు టాయస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీవారు మద్రాస్ లోని పిళ్ళైకు ఒక్కొక్క పెట్టె రూ.20 ఖరీదుగల 100 పెట్టెల ఆట వస్తువులను, అమ్మకపు ధరపై 20% లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ చేసి కన్‌సైన్‌మెంట్ పద్ధతిలో పంపారు. వారు ప్యాకింగ్, ఫ్రెయిట్‌ల నిమిత్తం రూ.400 చెల్లించారు.

ఖచ్చితంగా 3 నెలల తరవాత కన్‌సైనీల నుంచి కింది వివరాలతో అకౌంటు సేల్స్ వచ్చింది.

1. 75 పెట్టెల ఆట వస్తువులు అమ్మగా మనూలు రూ. 2,000
2. విల్వపై ఖర్చులు వగైరా రూ. 100
3. ఛార్జీ చేసిన కమీషన్ 10%

కన్‌సైనీ వద్ద ఉన్న పెట్టెలలో 5 షాపులో చెడిపోయాయి. వాటికి 50% తరుగుదలతో విలువ కట్టాలి. టాయస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతాను ఇస్తూ వివరాలు చూపండి.

టాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ పుస్తకాలు

Dr. **మద్రాసు కన్‌సైన్‌మెంట్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (ఇన్వాయిస్ ధర)	2,500	By పిళ్ళై ఖాతా (అమ్మకాల రాబడి)	2,000
" బాంకు ఖాతా (ఖర్చులు)	400	" కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా 25 పెట్టెల ఇన్వాయిస్ ధర 625	
" పిళ్ళై ఖాతా (ఖర్చులు)	100	తీ.	
" పిళ్ళై ఖాతా (కమీషన్)	200	5 పెట్టెల ధరపై 50% తరుగుదల 50	
" స్టాకు రిజర్వు ఖాతా (లోడింగ్)	125	575	
		కూ. అనుపాతపు ఖర్చులు 100	675
		" కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (లోడింగ్)	500
		" లాభ నష్టాల ఖాతా (మళ్ళించిన నష్టం)	150
	3,325		3,325

లెక్కింపు వివరాలు

(1) ఇన్వాయిస్ ధరను లెక్కించడం :

లోడింగ్ ఇన్వాయిస్ ధరపై నిర్ణయించడం వల్ల ఇన్వాయిస్ ధరను రూ. 100 గా తీసుకోవాలి. లోడింగ్‌ను 20% లెక్కించాలి. ఇన్వాయిస్ ధర రూ. 100 అయినప్పుడు అది రూ. 20 లాభాన్నిస్తుంది. అందువల్ల కొన్న ధర (100–20) = రూ.80. కొన్న ధర రూ.80 అయినప్పుడు, ఇన్వాయిస్ ధరకోసం రూ. 20 కూడతారు. కొన్న ధరపై లోడింగ్ అనుపాతం =20/80 = 1/4, ఇన్వాయిస్ ధరపై లోడింగ్ అనుపాతం = 20/100 = 1/5.

ప్రతి పెట్టె కొన్న ధర = రూ. 20
లోడింగ్ 20× 1/4 = 5.
ఇన్వాయిస్ ధర = 20+5=25 పెట్టె ఒక్కంటికి.

BRAOU

(2) అమ్మకం కాని సరుకు విలువను లెక్కించడం, :

	రూ.
స్టాకులోని 25 పెట్టెలు ఇన్వాయిస్ ధర = 25×25	= 625
తీ. షాపులో పాడయిన 5 పెట్టెలపై కొన్న ధరపై 50% తరుగుదల	
$5\times20= 100 ; \frac{100\times50}{100}$ =	$\frac{50}{575}$

గమనిక : తరుగుదల ఎప్పుడూ కొన్నధరపైనే లెక్కిస్తారు.

రూ. అనుపాతపు ఖర్చులు (ప్రత్యక్ష ఖర్చులు).	
కన్‌సైనర్ చెల్లించినవి. ఫ్రైయిట్, ప్యాకింగు	400
కన్‌సైనీ చెల్లించినవి	--
100 పెట్టెలపై ఖర్చులు	400
25 పెట్టెలపై ఖర్చులు $=\frac{400\times25}{100}$ =	100
అమ్మకం కాని సరుకు విలువ	675

(3) లోడింగ్‌ను లెక్కించడం :

a) కన్‌సైన్‌మెంట్‌పై పంపిన 100 పెట్టెల ఇన్వాయిస్ ధర 100 × 25 = 2,500
ఇన్వాయిస్ ధరలో లోడింగ్ అనుపాతము 1/5

లోడింగ్, $2,500 \times \frac{1}{5}$ = రూ. 500/-

b) కన్‌సైన్‌మెంట్ స్టాకుపై
25 పెట్టెల అమ్మకం కాని సరుకు ఇన్వాయిస్ ధర = 625
ఇన్వాయిస్ ధరలో లోడింగ్ = 625 × 1/5 = 125

ఉదాహరణ – 3

అక్టోబరు 1, 1989న వేషనల్ ట్రాన్సిస్టర్స్ లి॥ ఢిల్లీ వారు, ట్రాన్సిస్టరు ఒక్కింటికి రూ. 200 ఇన్వాయిస్ ధరతో తమ ఏజంట్లు రవి అండ్ కం. హైదరాబాదు వారికి 200 ట్రాన్సిస్టర్లను కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపారు. ఇన్వాయిస్ ధర, కొన్నధరపై 25% అధికంగా ఉంటుంది. కన్‌సైనర్లు రూ. 400 ప్యాకింగుకు, రూ.200 బీమాకు, రూ.400 ఫ్రైయిటుకు చెల్లించారు.

డిశంబరు 31, 1989న వేషనల్ ట్రాన్సిస్టర్స్ లి॥ ఢిల్లీవారు పుస్తకాలను మూసే ముందు, రవి అండ్ కం, వారు తమ 180 ట్రాన్సిస్టర్లను రూ. 42,600కు అమ్మినట్లుగాను వారి ఖర్చులు రూ.1240 అయినట్లుగాను తెలియపరిచారు. రవి అండ్ కం. అమ్మకాలపై 5% కమిషన్‌ను, 2 1/2% డెలిక్రెడర్ కమిషన్ చార్జీ చేశారు. రూ. 30,000లకు దర్శన ద్రాప్టును పంపారు. కన్‌సైనర్ పుస్తకాలలో ఆవర్జ ఖాతాలను తయారుచేసి, కన్‌సైన్‌మెంటు వివరాలు డిసెంబరు 31, 1989 నాటి ఆస్తి అప్పుల పట్టీలో ఎట్లా కనిపిస్తాయో చూపండి.

BRAOU

తూకాలో 5 పంకాలు లాగా వెడుతూ, బీమా కంపెనీ ఆ క్లెయిమ్‌ను రూ.1600 కు పరిష్కారం చేసింది. ఆ మొత్తం కమీషన్లకు ముట్టింది. కమీషనీలు మిగిలిన పంకాలను ఖర్చుతో తీసుకొని, రూ.190 క్లియరింగ్, బండి బాడుగకు ఖర్చు చేసారు. మగుతున పంకా ఒక్కింటికి రూ. 530 చొప్పున 80 పంకాలను అమ్మారు, అమ్మకం ఖర్చులు రూ.160 అయ్యాయని కమీషనీలు తెలియ జేశారు. వారి కమీషన్, ఖర్చులు పోపోయింపుకొని మిగతా మొత్తానికి ఒక డ్రాఫ్టును పంపించారు.

విజయ ఎంటర్‌ప్రైజెస్ 31 పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు ఇచ్చి కమీషనీల వద్ద అమ్మకం కాకుండా మిగిలిన పంకాల మూల్యాంకనాన్ని వివరంగా చూపండి.

(జవాబు : కమీషన్‌మెంటుపై లాభం రూ.5,240 ; బీమా క్లెయిమ్ తీసిన తరువాత అపాధారణ నష్టం రూ. 437-50 పై; మిగిలిన వాటికు ఇన్వాయిస్ ధర : రూ. 7,642-50)

3. రాఘవేంద్ర స్టోర్ మిల్స్, ఒక్కొక్క సంచిలో 50 కిలోలున్న, 100 సంచుల పిండిని, ఒక్కొక్క సంచి రూ.250 ఇన్వాయిస్ ధరకు కర్నూలులోని మెసర్స్ జగదీష్ స్టోర్స్ వారికి కమీషన్ పద్ధతిపై అమ్మడానికి పంపించారు. అమ్మకపు ధరపై 20% లాభం వచ్చేటట్లుగా, ఇన్వాయిస్ ధరను నిర్ణయించారు. కమీషనర్ల నుంచి ఒక్కింటికి రూ.15 క్రెయిటో, బీమాలకు ఖర్చు చెల్లారు. అమ్మకాలపై 10 శాతం కమీషన్‌ను కమీషనీలకు ఇవ్వాలి.

కమీషనీల నుంచి వచ్చిన అకౌంటు పేల్చును బట్టి సంచి ఒక్కింటికి రూ.275 చొప్పున 84 సంచులు అమ్ముడు పోయాయని రూ.200 గోడౌను అద్దెకు, రూ.400 అమ్మకం, ఇతర ఖర్చులకు చెల్లించారని తెలుస్తోంది. లోడింగ్, దింపడం కూలీ పల్లి 50 కిలోల పిండి తరుగు ఉందని కూడా వారు తెలియచేశారు. ఇది అపాధారణమైంది కాదు మిగిలిన మొత్తానికి బాంకు డ్రాఫ్టు పంపించాలి.

రాఘవేంద్ర స్టోర్ మిల్స్ పుస్తకాలలో ముఖ్యమైన అవర్జ్ ఖాతాను, కమీషన్ మెంట్ స్టాకు మూల్యాంకనం వివరంగా చూపించండి.

(జవాబు : కమీషన్‌మెంటుపై లాభం, రూ. 1,955-15, కమీషన్‌మెంట్ స్టాకు విలువ ఇన్వాయిస్ ధరకు రూ.4,015-15)

4. విజయకాటన్ మర్చంట్స్ గుంటూరు వారికి అహ్మదాబాదులోని మెసర్స్ వంకట్‌లాల్ అండ్ కంపెనీ ఏజంట్లుగా వ్యవహరిస్తారు. వీరికి కమీషన్‌పై అమ్మడానికి క్రమంగా వ్రత్తి బేళ్ళ కమీషన్‌మెంట్లును పంపిస్తారు.

జనవరి 1, 1989న కమీషనీల వద్ద నున్న స్టాకు 10 వ్రత్తి బేళ్ళు. దీని ఇన్వాయిస్ ధర బేలు ఒక్కింటికి రూ.600. ఈ ధర కొన్న ధరకు 20 శాతం కలపగా వచ్చింది. 1989 సంలో బేలు ఒక్కింటికి రూ.660 ఇన్వాయిస్ ధరకు 1,000 బేళ్ళను కమీసెనర్‌లు పంపించారు. కమీసెనర్‌ల మొత్తం ఖర్చులు క్రెయిటు రూ.15,000, బీమా రూ.5,000, అమ్మకాలపై 6 శాతం కమీషన్‌కు కమీషనీలు అర్హులు.

ఆ సంవత్సరం వారు సంవత్సర ప్రారంభంలోని సరుకుతో సహాకలిపి 980 బేళ్ళను, బేలు ఒక్కింటికి రూ.675 చొప్పున అమ్మారు. కమీషనీలు ఆ సంవత్సరంపంపించిన మొత్తం రూ.5,50,000 అయింది. గోడౌను అద్దెకు రూ.,5000 ఇతర అమ్మకం ఖర్చులకు మరొక రూ.3,000 వారు ఖర్చు చేశారు. అమ్మకాలు రూ. 5,00,000 పైబడినప్పుడు మొత్తం అమ్మకాలపై 1 శాతం ప్రోత్సాహక కమీషన్ కమీషనీలకు చెల్లించవలసి ఉంటుంది.

ఇద్దరు పార్టీల పుస్తకాలలో అవసరమైన అవర్జ్ ఖాతాను చూపండి.

(జవాబు : కమీషన్‌మెంట్ పై లాభం రూ.55,910 కమీషనీ నుంచి రావలసిన మొత్తం రూ.63,810).

రచన, అనువాదం : శ్రీ పి. మల్లికార్జునరావు.

BRAOU

భాగం – 27 : ఉమ్మడి వ్యాపార ఖాతాలు

విషయ క్రమం

27. 0 ఉద్దేశాలు
27. 1 పరిచయం
27. 2 ఉమ్మడి వ్యాపార స్వభావం, లక్షణాలు
27. 3 ఉమ్మడి వ్యాపారం, భాగస్వామ్యం
27. 4 ఉమ్మడి వ్యాపారం, కన్‌సైన్‌మెంట్
27. 5 అకౌంటింగ్ విధానం
27.5.1 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రత్యేక ఖాతా పుస్తకాలలో రాయడం
27.5.2 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను, ప్రత్యేక ఖాతా పుస్తకాలు పెట్టకుండా, ఎవరిఖాతా పుస్తకాలలో వారు రాసుకోవడం
27.5.3 ఉమ్మడి వ్యాపార వివేదిక పద్ధతి
27.5.4 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్తుని ఖాతా పుస్తకాల్లో మాత్రమే రాయడం.
27. 6 సారాంశం
27. 7 అవగాహన ప్రశ్నలకు జవాబులు
27. 8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
27. 9 సిఫార్సు చేసిన పుస్తకాలు
27. 10 పదకోశం.

27.0 ఉద్దేశాలు

కింది విషయాలు చర్చించడానికి ఈ భాగాన్ని ఉద్దేశించడమైంది.
(i) ఉమ్మడి వ్యాపారస్వభావం, లక్షణాలు, (ii) ఉమ్మడి వ్యాపారానికి భాగస్వామ్య వ్యాపారానికి మధ్యగల వ్యత్యాసం (iii) ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాయడానికి అనుసరించే అకౌంటింగ్ విధానం.

ఈ భాగాన్ని ఉదాహరణల సహితంగా చదివి అర్థం చేసుకున్న తరవాత మీరు :
- ఉమ్మడి వ్యాపార స్వభావాన్ని , లక్షణాలను వివరించగలుగుతారు.
- ఉమ్మడి వ్యాపారానికి, భాగస్వామ్య వ్యాపారానికి మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకుంటారు.
- ఉమ్మడి వ్యాపారానికి, కన్‌సైన్‌మెంట్‌కు మధ్యగల వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.
- ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రికార్డు చేయడానికి అకౌంటింగ్ విధానాన్ని తెలుసుకుంటారు.
- వివిధ పద్ధతులలో ఇచ్చిన అభ్యాసాలను చేయగలుగుతారు.

27.1 పరిచయం

ఇంతకుముందు భాగంలో కన్‌సైన్ మెంట్ ఖాతాలను గురించి నేర్చుకొన్నాం ఈ భాగంలో ఉమ్మడి వ్యాపార ఖాతాలగురించి తెల్సుకొందాం.
ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తులుకలిసి ఏదైనా వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు.వారి కలయిక పూర్తి స్థాయి భాగస్వామ్యం (Partnership) గాగాని లేదా ఉమ్మడి వ్యాపారం (Joint venture)గాగాని రూపుదిద్దుకోవచ్చును. భాగస్వామ్యమైనట్లయితే వారి కలయికకు దీర్ఘకాలం అవిచ్ఛిన్నంగా కొనసాగే స్వభావం ఉంటుంది. కాని ఉమ్మడి వ్యాపారమైనట్లయితే వారి కలయిక (వారి మధ్య ఒప్పందం) స్వల్పకాలానికి, ఒక నిర్దిష్టమైన పనికి లేదా నిర్దిష్టమైన వ్యాపార కార్యానికి మాత్రమే పరిమమితమై ఉంటుంది. ఈ భాగంలో ఉమ్మడి వ్యాపారాలను గురించి తెలుసుకుందాం.

27.2 ఉమ్మడి వ్యాపార స్వభావం, లక్షణాలు

ఇద్దరులేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తులు కలిసి ఉమ్మడిగా ఒక నిర్దిష్ట కార్యానికిపరిమితమైన వ్యాపారం చేయడం ఉమ్మడి వ్యాపార మంటారు. వారు మూలధనాన్ని సమకూర్చి, ఆవ్యాపారం వల్లవచ్చే లాభనష్టాలను ఒక అంగీకృత నిష్పత్తిలో పంచుకొంటారు. ఆ నిర్దిష్ట వ్యాపార కార్యం పూర్తికాగానే వారికలయిక కూడా ముగుస్తుంది.

వ్యాపారస్తుడు నిధుల కొరతను అనుభవిస్తున్నప్పుడుగాని లేదా నష్టభయాన్ని ఇతరులతో కలిసి పంచుకోవాలనుకోవడం వల్లగాని ఉమ్మడి వ్యాపార ఒప్పందాలు సాధారణంగా జరుగుతుంటాయి. ఉదాహరణకు కాంట్రాక్టులు చేసుకొంటున్న A,Bలనే ఇద్దరు కాంట్రాక్టర్లు ఒకటిగా చేరి వేరువేరుగా ఒక కళాశాల భవనాన్ని నిర్మించేపనిని చేపట్టవచ్చు. భవన నిర్మాణానికయ్యే ఖర్చులు వారు ఉమ్మడిగా భరిస్తారు. భవన నిర్మాణం పూర్తి అయినతర్వాత కాంట్రాక్టు మొత్తాన్ని పుచ్చుకొని ఆ భవన నిర్మాణం వల్ల వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని తేల్చుకొని దాన్ని అంగీకృత నిష్పత్తిలో A,B లు పంచుకొంటారు. ఇంతటితో ఈ పనికోసం ఏర్పడ్డ ఉమ్మడి వ్యాపారం ముగుస్తుంది భవిష్యత్తులో కూడా ఇద్దరూ కలిసి ఉమ్మడిగా భవన నిర్మాణ కాంట్రాక్టులు కొనసాగించవలసిన అవసరంలేదు. వారి ఉమ్మడి వ్యాపార ఒప్పందం ఒక నిర్దిష్ట భవన నిర్మాణానికి సంబంధించింది కావడంవల్ల , ఆభవన నిర్మాణం పూర్తికాగానే వారి మధ్య వ్యాపార ఒప్పందం కూడా ముగుస్తుంది. ఈ ఒప్పందం తాత్కాలిక మైంది. అనుకొన్న పని పూర్తి అయిన తరవాత వారు ఎవరికీ బాధ్యులు కారు. ఈ విధంగా, ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తులు -ఒక-జాయింట్ స్టాక్ కంపెనీ వాటాలు లేదా డిబెంచర్ల జారీకి చందాపూచీ ఇవ్వడం ఉమ్మడిగా పరుకులను కన్సైన్‌మెంట్ పై పంపడం , ఏదైనా ఆస్తిని కొనడం లేదా అమ్మడం మొదలయిన వ్యాపారాలను చేయడానికి చేతులు కలపవచ్చును.

పై చర్చ సారాంశంగా ఉమ్మడి వ్యాపార ఒప్పందం ప్రత్యేక లక్షణాలు కింది వాటిని పేర్కొనవచ్చు.

1. ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువమంది మధ్య ఒక ఒప్పందం ఉంటుంది..
2. ఆ ఒప్పందం ఒక నిర్దిష్ట కార్యాన్ని పూర్తిచేయడానికి సంబంధించిందై వుంటుంది.
3. ఆనిర్దిష్ట కార్యం పూర్తికాగానే ఆ ఒప్పందం కూడా ముగుస్తుంది.
4. ఆ కార్యంవల్ల ఉత్పన్నమైన లాభాన్ని లేదా నష్టాన్ని ఉమ్మడి భాగస్తులు అంగీకరించిన నిష్పత్తిలో పంచుకొంటారు. ఇందుకు సంబంధించిన ఒప్పందం మేదీలేకుండా ఉంటే, ఉమ్మడి భాగస్తులందరూ లాభాలు లేదా నష్టాలను సమానంగా పంచుకోవాలి.

27.3 ఉమ్మడి వ్యాపారం, భాగస్వామ్యం

భారతీయ భాగస్వామ్య చట్టం ప్రకారం భాగస్వామ్యమంటే "వ్యాపారం చేయడానికి ఆ వ్యాపారాన్ని అందరూగాని లేదా అందరి తరపున ఏ ఒక్కరుగాని నిర్వహించి తదుత్పన్న లాభాలను పంచుకోడానికి అంగీకరించిన వ్యక్తుల మధ్య ఒప్పందం" అంటే సమిష్టిగా వ్యాపారం చేయడానికి ఆ వ్యాపారం వల్ల వచ్చే లాభా, నష్టాలను పంచుకోడానికి అంగీకరించిన ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువమంది వ్యక్తుల మధ్య ఒప్పందమే భాగస్వామ్యం. ఈ ఒప్పందపు పార్టీలను వ్యక్తిగతంగా "భాగస్థులు" అని, సమిష్టిగా "భాగస్వామ్యసంస్థ" అని అంటారు. వారు భాగస్వామ్య సంస్థ పేరు మీద వ్యాపారాన్ని సాగిస్తారు.

ఉమ్మడి వ్యాపారాన్ని తాత్కాలిక భాగస్వామ్యంగా భావించవచ్చును. భాగస్వామ్యంలోను, ఉమ్మడి వ్యాపారంలోను కూడా ఏదో ఒక వ్యాపార కార్యకలాపాన్ని నిర్వహించడం, ఆ కార్యకలాపం వల్ల వచ్చే ఫలితాన్ని ఇద్దరు లేదా ఎక్కువ మంది పంచుకోవడం అనేవి సామాన్య విషయాలు ఈ రెండింటిమధ్య ఉన్న వ్యత్యాసాలు ఏమంటేఃఃః

27.4 ఉమ్మడి వ్యాపారము కన్‌సైన్‌మెంట్

ఇంతకు ముందు భాగంలో,కన్‌సైన్‌మెంట్ ఖాతాలను గురించి చర్చించాం ఉత్పత్తి దారుడు కాని లేదా వర్తకుడు కాని సరుకులను ఏజంటుకు పంపడం అట్లా పంపిన సరుకులను ఏజంటు వర్తకుని తరపున అమ్మడం వంటి వ్యవహారాలకు 'కన్‌సైన్‌మెంట్' అనే పదాన్ని ఉపయోగిస్తారు. సరుకులను పంపిన వ్యక్తిని 'కన్‌సైనర్' లేదా యజమాని' (Principal)అని, ఏ వ్యక్తికైతే సరుకులు పంపుతారో అతనిని 'కన్‌సైనీ' లేదా 'ఏజంట్' అని అంటారు.

1. ఒక ఉమ్మడి భాగస్థుడు ఇంకొక ఉమ్మడి భాగస్థునికి సరుకులు పంపి, రెండో ఉమ్మడి భాగస్థుడు వాటిని అత్యధికధరకు అమ్మవలసి ఉన్న సందర్భాల్లో ఉమ్మడి వ్యాపారం, కన్‌సైన్‌మెంట్‌ను పోలిఉంటుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమంటే రెండో ఉమ్మడి భాగస్థుడు కేవలం ఏజంట్ మాత్రమేకాదు. అతను భాగస్థుడు కూడాను. ఉమ్మడి వ్యాపారంలో ఉమ్మడి వ్యాపారస్తుల మధ్యఉన్న సంబంధము భాగస్తుల మధ్యఉన్న సంబంధం లాంటిది.

2. ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని సహభాగస్తులందరు పంచుకొంటారు. కాని కన్‌సైన్‌మెంట్‌లో పార్టీల మధ్యనున్న సంబంధము యజమాని ఏజంటుల మధ్య ఉన్న సంబంధము, ఏజంటు నష్టాన్ని భరించడు. కన్‌సైన్ మెంట్ మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని అతడు పంచుకోడు. అతను తాను చేసిన పనికిగాను కేవలం కమీషన్ మాత్రమే పుచ్చుకొంటాడు. కొన్నిసార్లు ఉమ్మడి వ్యాపారంలో కూడా సహభాగస్థునికి కమీషన్ చెల్లించవచ్చు, కాని దాన్ని అతని లాభపు 'వాటాకు అదనంగా చెల్లించడం జరుగుతుంది.

3. ఉమ్మడి వ్యాపారం సరుకులను అమ్మడానికి కావచ్చు లేదా వాటాలకు డిబెంచర్లకు చందా పూచీ యివ్వడం, ఆస్తిపాస్తులను కొనడం, అమ్మడం వంటి కార్యకలాపాలకు సంబందించిందై ఉండవచ్చు. కాని కన్‌సైన్‌మెంట్ సరుకులను అమ్మడానికి మాత్రం సంబంధించిందై ఉంటుంది.

27.5 అకౌంటింగ్ విధానం

ఇప్పుడు ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాసే వివిధ పద్ధతులను గురించి తెలుసుకొందాం. ఉమ్మడి వ్యాపార ఖాతాలను రాయడానికి మూడు పద్ధతులున్నాయి.

1. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రత్యేక ఖాతా పుస్తకాల (Separate set of books)లో రాయడం.

ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలను రాయడానికి ప్రత్యేకంగా వేరే పుస్తకాలను ఉంచుతారు. ఇందులో ఖాతాలను మామూలు గణక పద్ధతి ప్రకారం రాస్తారు. ఈ పద్ధతిలో సహ- భాగస్తులు రికార్డులను వేరుగా రానుకోరు.

2. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేకంగా ఖాతా పుస్తకాలు పెట్టకుండా ఎవరి ఖాతా పుస్తకాలలో వారురానుకోవడం:

ఈ పద్ధతిలో ప్రతి సహభాగస్థుడు (Co-venturer) ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను తన సాధారణ వ్యాపార వ్యవహారాలలో భాగంగా రానుకొంటాడు. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకోసం ప్రత్యేకంగా వేరే పుస్తకాలు పెట్టరు.

3. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్థుని ఖాతా పుస్తకాల్లో మాత్రమే రాయడం:

ఉమ్మడి వ్యాపారానికి పంబంధించిన కొనుగోళ్ళు, అమ్మకాలలో అధిక భాగం లేదా వ్యవహారాలలో అధిక భాగం ఒక సహ భాగస్థుని ద్వారా జరుగుతున్నప్పుడు ఈ పద్ధతిని అనుసరిస్తారు. ఇతర సహ భాగస్థులు ఉమ్మడి వ్యాపారానికి తమవంతు పెట్టుబడిని సమకూరుస్తారు. ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలన్నింటిని ఆ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సహ భాగస్థుడు తన పుస్తకాల్లో రాస్తాడు.

ఇప్పుడు ఒక్కొక్క పద్ధతిని గురించి విపులంగా చర్చించుకొందాం

BRAOU

27.5. 1. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రత్యేక ఖాతా పుస్తకంలో రాయడం

ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలను సహ భాగస్థులు వారివారి స్వంత ఖాతా పుస్తకాలలో ప్రత్యేకంగా రాసుకోరు. ఉమ్మడి వ్యవహారాలను రాయడంకోసం ప్రత్యేకంగా ఖాతా పుస్తకాలను ఏర్పాటు చేస్తారు. ఈ పుస్తకాలలో మిగతా వ్యాపారాలలో మాదిరిగానే జంటపద్ధ విధానం ప్రకారం ఖాతాలను రాస్తారు.
ఈ పద్ధతిలో కింది ఖాతాలను తెరుస్తారు

(i) ఉమ్మడి బాంకు ఖాతా
(ii) ఉమ్మడి వ్యాపార ఖాతా
(iii) భాగస్థుల వ్యక్తిగత ఖాతాలు

ఉమ్మడి బాంకు ఖాతా వ్యక్తిగత ఖాతా. దీన్ని సహ భాగస్థులందరి పేర్లమీద సమిష్టిగా తెరుస్తారు. సహ భాగస్థులు తెచ్చిన మొత్తాలు, ఉమ్మడి వ్యాపారం తరపున సమకూరిన మొత్తాలు (ఉదా కాంట్రాక్టు మొత్తం , వాటాలు, డిబెంచర్లు మొదలయిన వాటి అమ్మకం, ఈ ఖాతాకు డెబిట్ చేస్తారు. ఉమ్మడి వ్యాపారం తరపున చెల్లించిన మొత్తాలను ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఉమ్మడి వ్యాపారపు పనిపూర్తి అయిన తర్వాత సహ భాగస్థులకు తుది చెల్లింపు చేసి ఈ ఖాతాను మూసివేస్తారు.

ఉమ్మడి వ్యాపార ఖాతా మామూలు లాభనష్టాల ఖాతా లాంటిది. ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోవడానికిగాను దీన్ని తెరుస్తారు. ఇందులో ఖర్చులను డెబిట్ వైపున, ఆదాయాన్ని క్రెడిట్ వైపున రాస్తారు. ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తేల్చి దాన్ని సహ భాగస్థులకు అంగీకృత నిష్పత్తిలో పంచి వారి వ్యక్తిగత ఖాతాలకు బదిలీ చేస్తారు.

ప్రతి సహ భాగస్థుని పేరుమీద వ్యక్తిగత ఖాతాలను కూడా తెరుస్తారు. భాగస్థుడు ఉమ్మడి వ్యాపారంలో పెట్టిన మూలధనం, ఉమ్మడి వ్యాపారం కోసం అతను పెట్టిన ఖర్చులు, లాభంలో అతని వాటా ఇవన్నీ కూడా భాగస్థుని వ్యక్తిగత ఖాతాలో క్రెడిట్ చేస్తారు. అట్లాగే ఉమ్మడి వ్యాపారం నుంచి అతను తీసుకున్న సరుకులు, ఆస్తులు, అతని వాటా నష్టం ఆ ఖాతాకు డెబిట్ అవుతాయి. ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని పంచిన తరవాత భాగస్థుని వ్యక్తిగత ఖాతాలో మిగిలిఉన్న నిల్వ భాగస్థునికి రావలసిన మొత్తాన్ని, లేదా భాగస్థుడు చెల్లించవలసిన మొత్తాన్ని తెలుపుతుంది. దీన్ని ఉమ్మడి బాంకు ఖాతా ద్వారా పరిష్కరించడం జరుగుతుంది.
ఈ పద్ధతిలో రాయవలసిన చిట్టాపద్దులను కింద చూపడమైంది.

1.ఉమ్మడి వ్యాపారంలో పెట్టుబడి పెట్టడానికి సహ భాగస్థులు నగదు లేగా దాన్ని ఉమ్మడి బాంకు ఖాతాలో డిపాజిట్ చేసినప్పుడు–

ఉమ్మడి బాంకు ఖాతా Dr
To సహ భాగస్థుల వ్యక్తిగత ఖాతా

2. ఉమ్మడి వ్యాపారానికి గాను నగదు కొనుగోళ్ళు చేసినప్పుడు–

ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr
To ఉమ్మడి బాంకు ఖాతా

గమనిక : ఉమ్మడి వ్యాపారానికి గాను కొనుగోళ్ళు చేసినప్పుడు ఉమ్మడి వ్యాపార ఖాతాను డెబిట్ చేయలిగాని కొనుగోళ్ళఖాతాను కాదని గమనించాలి. మామూలు వ్యాపారాలలో కొనుగోళ్ళు చేసినప్పుడు వాటిని మొదట కొనుగోళ్ళఖాతాకు డెబిట్ చేసి, సంవత్సరాంతాన వర్తకపు ఖాతాకు మళ్ళిస్తారు. కాని ఉమ్మడి వ్యాపారంలో వ్యవహారాల సంఖ్య తక్కువ కాబట్టి ఉమ్మడి వ్యాపారం కొనుగోళ్ళను నేరుగా ఉమ్మడి వ్యాపారఖాతకు డెబిట్ చేస్తారు.

3. ఉమ్మడి వ్యాపారం కోసం చేసిన అరువు కొనుగోళ్లకుగాను :

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr
To సప్లయిదారుని ఖాతా

4.సహభాగస్థుడు ఉమ్మడి వ్యాపారికి సరుకులను సప్లయ్‌చేసినప్పుడు లేదా ఖర్చులు పెట్టి నప్పుడు:

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr
To సహభాగస్థుని వ్యక్తిగత ఖాతా

BRAOU

5. ఉమ్మడి వ్యాపారంకోసం ఖర్చులు పెట్టినప్పుడు :

ఉమ్మడి వ్యాపారఖాతా Dr

To ఉమ్మడి బాంకు ఖాతా

6. వరుకులను అమ్మినప్పుడు లేదా కాంట్రాక్టు మొత్తం వసూలైనప్పుడు (ఆ మొత్తాన్ని ఉమ్మడి బాంకుఖాతాలో డిపాజిట్ చేసినప్పుడు) :

ఉమ్మడి బాంకు ఖాతా Dr

To ఉమ్మడి వ్యాపార ఖాతా

గమనిక : కాంట్రాక్టు మొత్తంలో కొంత భాగం వాటాల, డిబెంచర్ల రూపంలో వసూలైనట్లయితే, ఉమ్మడి వ్యాపార ఖాతాను క్రెడిట్ చేసి, వాటాల లేదా డిబెంచర్ల ఖాతాను డెబిట్ చేయాలి.

7. ఆదాయ పీద అమ్మిన వరుకులకు గాను :

ఋణగ్రస్తుని (లేదా ఖాతాదారుని) ఖాతా Dr

To ఉమ్మడి వ్యాపార ఖాతా

8. ,వస్లయ్‌దారులకు నగదు చెల్లించినప్పుడు లేదా వారు రాసిన హుండీలకు స్వీకృతి తెలిపినప్పుడు :

వస్లయ్‌దారుని ఖాతా Dr

Toఉమ్మడి బాంకు ఖాతా/చెల్లింపుహుండీల ఖాతా

9. ఋణగ్రస్తుని వద్ద నుంచి నగదు వసూలైనప్పుడు లేదా వసూలు హుండీవచ్చినప్పుడు :-

ఉమ్మడి బాంకు ఖాతా/వసూలు హుండీల ఖాతా Dr

To ఋణగ్రస్తుని ఖాతా

10. అమ్ముడుపోని వరుకును సహ భాగస్థుడు తీసుకొన్నప్పుడు :-

సహభాగస్థుని వ్యక్తిగత ఖాతా Dr

To ఉమ్మడి వ్యాపార ఖాతా

గమనిక : కాంట్రాక్టు ధర మొత్తంలో భాగంగా వాటాను/డిబెంచర్లను పుచ్చుకొని ఉన్నట్లయితే, వాటిని అమ్మినప్పుడు అమ్మగా వచ్చిన మొత్తాన్ని ఉమ్మడి బాంకు ఖాతాకు డెబిట్ చేయాలి. ఒక వేళ వాటిని సహభాగస్థుడు తీసుకొన్నట్లయితే, ఏ ధరకు తీసుకొన్నాడో ఆ మొత్తాన్ని ఆ భాగస్థుని వ్యక్తిగత ఖాతాకు డెబిట్ చేయాలి. వాటాల/డిబెంచర్ల ఖాతాను క్రెడిట్ చేయాలి. వాటాలను/ డిబెంచర్లను అమ్మినప్పుడు లాభం లేదా నష్టమున్నట్లయితే దాన్ని ఉమ్మడి వ్యాపార ఖాతాకు మళ్ళించాలి. అందుకు పద్ధ:-

లాభాన్ని మళ్ళించడానికి :

వాటాల/డిబెంచర్ల ఖాతా Dr.

To ఉమ్మడి వ్యాపార ఖాతా

నష్టాన్ని మళ్ళించడానికి :

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.

To వాటాల / డిబెంచర్ల ఖాతా

11. ఏ సహభాగస్థునికైనా కమీషన్, వీతం, వడ్డీ మొదలైనవి చెల్లించవలసి ఉంటే :-

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.

To సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా

12. పై చిట్టా పద్దులను రాసిన తరవాత ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని తేల్చిదాన్ని సహ భాగస్థుల వ్యక్తిగత ఖాతాలకు మళ్ళిస్తారు. అందుకు పద్ధ :-

లాభమైతే –

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.

To సహభాగస్థుని వ్యక్తిగత ఖాతా

BRAOU

నష్టమైతే

సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా Dr.
To ఉమ్మడి వ్యాపార ఖాతా

13. చివరిగా, సహభాగస్థుల వ్యక్తిగత ఖాతాల నిల్వలను తేల్చాలి. నిల్వ స్వభావాన్ని బట్టి నగదు చెల్లించడం ద్వారాను లేదా పుచ్చుకోవడం ద్వారాను పరిష్కరించడం జరుగుతుంది. భాగస్థుని ఖాతాలో క్రెడిట్ నిల్వ ఉన్నట్లయితే పద్దు –

సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా Dr.
To ఉమ్మడి బాంకు ఖాతా

ఒకవేళ భాగస్థుని ఖాతా డెబిట్ నిల్వ చూపితే ఆ మేరకు అతను వ్యాపారానికి బాకీ ఉన్నాడని అర్థం. అతను ఆ మొత్తాన్ని చెల్లించినప్పుడు :–

ఉమ్మడి బాంకు ఖాతా Dr.
To సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా

గమనిక : పై పద్దు ఫలితంగా ఉమ్మడి బాంకు ఖాతా, సహభాగస్థుల వ్యక్తిగత ఖాతాలు ముగుస్తాయి . ఏ ఖాతాలోను కూడా ఎట్లాంటి నిల్వ ఉండదు.

ఉదాహరణ – 1

రాజగోపాల్, చినాయ్ వేరు వేరుగా బిల్డింగ్ కాంట్రాక్టులు చేస్తుండేవారు. వారిద్దరు కలిసి కొత్తగా ప్రారంభించిన ఒక కళాశాల భవనాన్ని నిర్మించడానికి అంగీకరించారు. కాంట్రాక్టు ధర మొత్తం రూ.1,25,000. వారిద్దరి పేర్లతో సమిష్టిగా బాంకు ఖాతాను తెరిచి అందులో రాజగోపాల్ రూ.30,000లు, చినాయ్ రూ.20,000 లు వేశారు. మూలధనం మీద సంవత్సరానికి 10 శాతం చొప్పున వడ్డీ కట్టిన తరవాత ఉండే లాభ నష్టాలను వారు సమానంగా పంచుకోడానికి అంగీకరించారు.

బాంకు ఖాతా నుంచి చెల్లించిన ఖర్చులు – మెటీరియల్స్ రూ.55,000. వేతనాలు రూ.20,000. అంతే కాక, రాజగోపాల్ రూ.3,000 విలువైన మెటీరియల్స్ సప్లయ్ చేశాడు. చినాయ్ వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు రూ.2,500 లు చెల్లించాడు.

ఈ కాంట్రాక్టు ఆరు నెలల కాలంలో పూర్తి అయింది. కొన్ని లోపాల వల్ల కళాశాల వారు అంగీకరించిన మొత్తంలో నుంచి రూ.5,000 లు తగ్గించారు. కాంట్రాక్టు మొత్తాన్ని వాయిదాలలో చెల్లించడమైంది. ఉపయోగించకుండా మిగిలిన మెటీరియల్స్‌కు చినాయ్ రూ.3,000 లకు తీసుకొన్నాడు.

ఉమ్మడి వ్యాపారపు ప్రత్యేక పుస్తకాలలో చిట్టాపద్దులు రాసి అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

జవాబు

ఉమ్మడి వ్యాపారపు ప్రత్యేక పుస్తకాల్లో చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	ఆ.పు.	Dr.	Cr.
			రూ.	రూ.
	ఉమ్మడి బాంకు ఖాతా Dr.		50,000	
	To రాజగోపాల్ ఖాతా			30,000
	To చినాయ్ ఖాతా			20,000
	(రాజగోపాల్, చినాయ్‌లు తెచ్చిన మూలధనం ఉమ్మడి బాంకు ఖాతాలో డిపాజిట్ చేసినందుకు)			

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To ఉమ్మడి బాంకు ఖాతా (ఉమ్మడి వ్యాపారం కోసం బాంకు ఖాతా నుంచి చెల్లించిన ఖర్చులు)			75,000	75,000
ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To రాజగోపాలన్ ఖాతా (ఉమ్మడి వ్యాపారం కోసం రాజగోపాలన్ సప్లయ్ చేసిన మెటీరియల్స్)			3,000	3,000
ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To చినాయ్ ఖాతా (ఉమ్మడి వ్యాపారం కోసం చినాయ్ చెల్లించిన వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు)			2,500	2,500
ఉమ్మడి బాంకు ఖాతా Dr. To ఉమ్మడి వ్యాపార ఖాతా (కళాశాల వారు రూ.5,000 తగ్గించుకొన్న తరవాత వసూలైన కాంట్రాక్టు ధర మొత్తం)			1,20,000	1,20,000
చినాయ్ ఖాతా Dr. To ఉమ్మడి వ్యాపార ఖాతా (చినాయ్ తీసుకొన్న ఉపయోగించని మెటీరియల్స్‌కు)			3,000	3,000
ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To రాజగోపాలన్ ఖాతా To చినాయ్‌ఖాతా (రాజగోపాలన్ చినాయ్‌ల మూలధనంపై ఆరునెలల వడ్డీ ఉమ్మడి వ్యాపారానికి ఛార్జీచేసినందుకు)			2,500	1,500 1,000
ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To రాజగోపాలన్ ఖాతా To చినాయ్ ఖాతా (ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని రాజగోపాలన్, చినాయ్‌ల ఖాతాలకు వారు లాభ నష్టాలు పంచుకొనే నిష్పత్తిలో మళ్ళించినందుకు)			40,000	20,000 20,000
రాజగోపాలన్ ఖాతా Dr. చినాయ్ ఖాతా Dr. To ఉమ్మడి బాంకు ఖాతా (భాగస్థులకు రావలసిన మొత్తాన్ని చెల్లించి ఉమ్మడి వ్యాపారాన్ని ముగించినందుకు)			54,500 40,500	95,000

BRAOU

ఆవర్త ఖాతాలు

ఉమ్మడి బాంకు ఖాతా

Dr. Cr.

	రూ.		రూ.
To రాజగోపాలన్ ఖాతా (మూలధనం)	30,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా మెటీరియల్స్ 55,000	
To చినాయ్ ఖాతా (మూలధనం)	20,000	వేతనాలు 20,000	75,000
To ఉమ్మడి వ్యాపార ఖాతా (వసూలైన కాంట్రాక్టు మొత్తం)	1,20,000	By రాజగోపాలన్ ఖాతా (తుది పరిష్కారం)	54,500
		By చినాయ్ ఖాతా (తుది పరిష్కారం)	40,500
	1,70,000		1,70,000

ఉమ్మడి వ్యాపార ఖాతా

Dr. Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా :		By ఉమ్మడి బాంకు ఖాతా	
మెటీరియల్స్ 55,000		(కాంట్రాక్టు మొత్తం)	1,20,000
వేతనాలు 20,000	75,000	By చినాయ్ ఖాతా	3,000
To రాజగోపాలన్ ఖాతా (మెటీరియల్ సప్లయ్)	3,000	(తీసుకొన్న మెటీరియల్స్)	
To చినాయ్ ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు)	2,500		
To రాజగోపాలన్ ఖాతా (వడ్డీ)	1,500		
To చినాయ్ ఖాతా (వడ్డీ)	1,000		
To రాజగోపాలన్ ఖాతా 1/2 వంతు వాటా లాభం 20,000			
To చినాయ్ఖాతా 1/2 వంతు వాటా లాభం 20,000	40,000		
	1,23,000		1,23,000

చినాయ్ ఖాతా

Dr. Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి వ్యాపార ఖాతా (తీసుకొన్న మెటీరియల్స్)	3,000	By ఉమ్మడి బాంకు ఖాతా (మూలధనం)	20,000
To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	40,500	By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాస్తు శిల్పి ఫీజు)	2,500
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (వడ్డీ)	1,000
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (1/2 వంతు వాటా లాభం)	20,000
	43,500		43,500

BRAOU

Dr. **రాజగోపాల్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	54,500	By ఉమ్మడి బాంకు ఖాతా (మూలధనం)	30,000
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (సరఫరా చేసిన మెటీరియల్స్)	3,000
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (వడ్డీ)	1,500
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (1/2 వంతు వాటా లాభం)	20,000
	54,500		54,500

ఉదాహరణ – 2

బిల్డింగ్ కాంట్రాక్టర్లుగా ఉన్న హోషం అలీ, చంద్రశేఖర్ లు, ఇద్దరుకలిసి కొత్తగా ప్రారంభించిన ఒక జాయింట్ స్టాక్ కంపెనీ కోసం ఒక భవనాన్ని నిర్మించే పనిని చేపట్టారు. కాంట్రాక్టు మొత్తం రూ.2,00,000లు. దాన్ని రూ.1,50,000 నగదు రూపంలో వాయిదాలలోను, రూ.50,000లు ఆ కంపెనీ పూర్తిగా చెల్లించిన వాటాల రూపంలోను చెల్లిస్తారు. వారిద్దరి సమిష్టి పేర్లమీద బాంకు ఖాతాను తెరిచి అందులో హోషం అలీ రూ.60,000, చంద్రశేఖర్ రూ.40,000 లు వేశారు. వారు లాభ నష్టాలను వరసగా 2/3, 1/3 నిష్పత్తిలో పంచుకొంటారు. బాంకు ఖాతామంచి కింది చెల్లింపులు జరిగాయి.

మెటీరియల్స్ రూ. 75,000
వేతనాలు రూ. 35,000
ప్లాంటు రూ. 50,000

అంతేగాక, హోషం అలీ రూ.8,000 విలువైన మెటీరియల్స్‌ను సరఫరా చేశాడు. చంద్రశేఖర్ వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు రూ.5,000 చెల్లించాడు.

కాంట్రాక్టు ఒక సంవత్సర కాలంలో పూర్తిఅయింది. కాంట్రాక్టు మొత్తం వసూలైంది. ప్లాంటు మీద 20% తరుగుదలను తీసేయాలి. నగం ప్లాంటును చంద్రశేఖర్ తీసుకొన్నాడు. మిగతా నగాన్ని రూ.23,000లకు అమ్మారు: వాటాలను రూ.40,000 లకు హోషం అలీ తీసేసుకున్నారు.
ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలను ఉంచినప్పుడు అవసరమయ్యే ఆవర్జా ఖాతాలను చూపండి.

జవాబు

ఆవర్జా ఖాతాలు

Dr. **ఉమ్మడి వ్యాపార ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా		By ఉమ్మడి బాంకు ఖాతా (వసూలైన కాంట్రాక్టు మొత్తం)	1,50,000
మెటీరియల్స్ 75,000			
వేతనాలు 35,000			
ప్లాంటు 50,000	1,60,000	By వాటాల ఖాతా (వాటాల రూపంలో వచ్చిన కాంట్రాక్టు మొత్తం)	50,000
To హోషం అలీ ఖాతా (మెటీరియల్స్)	8,000		
To చంద్రశేఖర్ ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు)	5,000	By చంద్రశేఖర్ ఖాతా (నగం ప్లాంటు)	20,000
To వాటాల ఖాతా (వాటాల మీద నష్టం)	10,000	By ఉమ్మడి బాంకు ఖాతా (అమ్మిన నగం ప్లాంటు)	23,000
To హోషం అలీఖాతాలాభంలో 2/3 వంతు 40,000			
To చంద్రశేఖర్ ఖాతా లాభంలో 1/3వంతు 20,000	60,000		
	2,43,000		2,43,000

Dr. **ఉమ్మడి బాంకు ఖాతా** **Cr.**

	రూ.		రూ.
To హషీం అలీ ఖాతా (మూలధనం)	60,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా : మెటీరియల్స్ 75,000	
To చంద్రశేఖర్ ఖాతా (మూలధనం)	40,000	వేతనాలు 35,000	
To ఉమ్మడి వ్యాపార ఖాతా (కాంట్రాక్టు మొత్తం)	1,50,000	ప్లాంటు 50,000	1,60,000
To ఉమ్మడి వ్యాపార ఖాతా (సగం ప్లాంటు సగదుకు అమ్మకం)	23,000	By హాషిం అలీ ఖాతా (తుది పరిష్కారం)	68,000
		By చంద్రశేఖర్ ఖాతా (తుది పరిష్కారం)	45,000
	2,73,000		2,73,000

Dr. **వాటాల ఖాతా** **Cr.**

	రూ.		రూ.
To ఉమ్మడి వ్యాపార ఖాతా (కాంట్రాక్టు ధరలో భాగం)	50,000	By హాషిం అలీ ఖాతా (తీసుకొన్న వాటా)	40,000
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాటాల మీద నష్టాన్ని ఉ.వ్యా.ఖాతాకు మళ్ళింపు)	10,000
	50,000		50,000

Dr. **హ ం అలీ ఖాతా** **Cr.**

	రూ.		రూ.
To వాటాల ఖాతా (తీసుకొన్న వాటాలు)	40,000	By ఉమ్మడి బాంకు ఖాతా (మూలధనం)	60,000
To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	68,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా (సరఫరా చేసిన మెటీరియల్స్)	8,000
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (2/3 వంతు లాభం)	40,000
	1,08,000		1,08,000

Dr. **చంద్ర శేఖర్ ఖాతా** **Cr.**

	రూ.		రూ.
To ఉమ్మడి వ్యాపార ఖాతా (తీసుకొన్న సగం ప్లాంటు)	20,000	By ఉమ్మడి బాంకు ఖాతా (మూలధనం)	40,000
To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	45,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు)	5,000
		By ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం)	20,000
	65,000		65,000

BRAOU

గమనిక : 1. ప్లాంటు ఆస్తి అయినప్పటికీ కాంట్రాక్టు వ్యాపారంలో సాధారణంగా చేసినట్లు దాన్ని ఉమ్మడి వ్యాపార ఖాతాకు డెబిట్ చేయడమైంది. కాంట్రాక్టు ఒక సంవత్సరంలో పూర్తయింది. ప్లాంటు మీద 20% తరుగుదల తీసివేయగా దానివిలువ రూ.40,000. దానిముగింపు విలువలో సగం చంద్రశేఖర్ తీసుకొన్నాడు కాబట్టి, చంద్రశేఖర్ ఖాతాను రూ.20,000తో డెబిట్ చేయడం, ఉమ్మడి వ్యాపార ఖాతాను అదే మొత్తంతో క్రెడిట్ చేయడం జరిగింది. మిగతా సగాన్ని నగదుకు రూ.23,000 లకు అమ్మడం జరిగింది. దీనికిగాను ఉమ్మడి బాంకు ఖాతాను డెబిట్ చేయడం, ఉమ్మడి వ్యాపారం ఖాతాను క్రెడిట్ చేయడం జరిగింది. ప్లాంటు మీద తరుగుదలకు దాని అమ్మకం మీద లాభం లేదా నష్టానికి వేరే వద్దు రాయవలసిన అవసరం లేదు. ఎందుకంటే అది ఉమ్మడి వ్యాపార ఖాతాలోదానంతట అదేపర్దుబాటయి పోతుంది.

2. కాంట్రాక్టు ధర మొత్తంలో భాగంగా రూ.50,000ల వాటాలు వచ్చాయి. రూ.50,000 లతోవాటాల ఖాతాను డెబిట్ చేయడం,ఉమ్మడి వ్యాపార ఖాతాను క్రెడిట్ చేయడం జరిగింది. ఈ వాటాలను పోషం అలి రూ. 40,000కు తీసుకొన్నాడు. అందువల్ల రూ. 40,000 లతో పోషం అలి ఖాతాను డెబిట్ చేయడం, వాటాల ఖాతాను క్రెడిట్ చేయడం జరిగింది. వాటాల అమ్మకం మీద రూ.10,000 నష్టం వచ్చింది. దీన్ని ఉమ్మడి వ్యాపార ఖతాకు డెబిట్ చేయడం, వాటాల ఖాతాకు క్రెడిట్ చేయడం జరిగింది.

ఉదాహరణ – 3

పంకజ్, మనోజ్‌లు భూములు కొని వాటిని పారిశ్రామిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసేందుకు ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. అందుకోసర ఒక ఉమ్మడి బాంకు ఖాతాను తెరిచి అందులో పంకజ్ రూ.1,50,000లు. మనోజ్ రూ.1,00,000 లు డిపాజిట్ చేశారు. 25,000 చదరపు గజాల విస్తీర్ణమున్న భూమిని చ.గ. రూ.10 చొప్పున కొని, దాన్ని, అభివృద్ధి చేయడానికి కింది ఖర్చులు చెల్లించారు.

	రూ.
భూమిని చదును చేయడానికయిన ఖర్చులు	25,000
ఆ భూమిలో నివసిస్తున్న వారికి ఖాళీ చేయడానికి చెల్లించిన పరిహారం	10,000
చెల్లించిన పురపాలక పన్నులు	2,000
చుట్టూ కంచె వేయడానికి ఖర్చులు – పంకజ్ చెల్లించాడు	3,000
వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు – మనోజ్ చెల్లించాడు	4,000
దస్తావేజులు, న్యాయ సంబంధ ఖర్చులు – పంకజ్ చెల్లించాడు	6,000

భూమిని 500 చదరపు గజాల ప్లాట్లుగా చేసి అమ్మడానికి నిశ్చయించారు. మొత్తం విస్తీర్ణంలో అయిదో భాగం రోడ్ల కోసం వదిలివేశారు. 15 ప్లాట్లను చ.గ.రూ.20 చొప్పున బ్రోకరు ద్వారా అమ్మారు. అందుకుగాను బ్రోకరుకు అమ్మకం ధర మీద 2% కమీషన్ చెల్లించారు. పంకజ్ తన సొంత ఉపయోగం కోసం రెండు ప్లాట్లను రూ.15,000 లకు ఉంచుకొన్నాడు. మిగతా ప్లాట్లను కొనుగోలు దార్లకు నేరుగా రూ.1,80,000 లకు అమ్మారు. ఆ భూమిలో ఉన్న చెట్లను అమ్మడం ద్వారా వచ్చిన ఆదాయం రూ.8,000 లు. పంకజ్, మనోజ్ లు ఉమ్మడి వ్యాపార లాభ నష్టాలను వారు పెట్టుబడి పెట్టిన మొత్తాల నిష్పత్తిలో పంచుకోవడానికి అంగీకరించారు. వ్యవహారాలన్నీ బాంకు ద్వారానే జరిగాయి. ఉమ్మడి వ్యాపార ఖాతాను, ఉమ్మడి బాంకు ఖాతాను పంకజ్, మనోజ్‌ల ఖాతాలను, అన్ని ఖాతాలు ముగిసినట్లుగా భావించి, తయారు చేయండి.

BRAOU

ఉమ్మడి వ్యాపార ప్రత్యేక పుస్తకాలలో అవర్ణ ఖాతా

హాషిం అలీ ఖాతా

Dr. Cr.

		రూ.			రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా			By ఉమ్మడి బాంకు ఖాతా :		
భూమి ఖర్చు	2,50,000		(1) చెట్టు రూ. 20 చొప్ప		
భూమి చదుమఖర్చు	25,000		15 ప్లాట్ల అమ్మకం		
ఖాళీ చేయడానికి			15×500×20		
పరిహారం	10,000			1,50,000	
పురపాలక పన్నులు	2,000	2,87,000	తీ. 2% బ్రోకరేజి	3,000	
To పంకజ్ ఖాతా :					
కంచె వేయడానికి	3,000			1,47,000	
దస్తావేజులు, మొదలి	6,000	9,000	(2) మిగతా ప్లాట్ల		
To మనోజ్ ఖాతా		4,000	అమ్మకం	1,80,000	
(వాస్తు శాస్త్రజ్ఞాని ఫీజు)				3,27,000	
To పంకజ్ ఖాతా			(3)చెట్ల అమ్మకం	8,000	3,35,000
(లాభంలో 3/5 వంతు			By పంకజ్ ఖాతా		15,000
నాటా	30,000		(తీసుకొన్న ప్లాట్ల నిలువ)		
To మనోజ్ ఖాతా					
లాభంలో 2/5 వంతు					
నాటా	20,000	50,000			
		3,50,000			3,50,000

ఉమ్మడి బాంకు ఖాతా

Dr. Cr.

		రూ.			రూ.
To పంకజ్ ఖాతా		1,50,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా :		
(పెట్టుబడి)			భూమి ఖరీదు	2,50,000	
To మనోజ్ ఖాతా		1,00,000	చదుమ ఖర్చు	25,000	
(పెట్టుబడి)			పరిహారం	10,000	
To ఉమ్మడి వ్యాపార ఖాతా			పురపాలక పన్నులు	2,000	2,87,000
(అమ్మకం ఆదాయం)			By పంకజ్ ఖాతా		1,74,000
(1) 15 ప్లాట్లు	1,47,000		(తుది పరిష్కారం)		
(2) మిగతా ప్లాట్లు	1,80,000		Byమనోజ్ ఖాతా		1,24,000
(3) చెట్లు	8,000	3,35,000	(తుది పరిష్కారం)		
		5,85,000			5,85,000

BRAOU

Dr. సంతోష్ ఖాతా Cr

		రూ.			రూ.
	To ఉమ్మడి వ్యాపార ఖాతా (తీసుకొన్న ప్లాట్ల విలువ)	15,000		By ఉమ్మడి బాంకు ఖాతా (పెట్టుబడి)	1,50,000
	To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	1,74,000		By ఉమ్మడి వ్యాపార ఖాతా కంటె ఖర్చు 3,000 దస్తావేజాలు మొ॥ 6,000	9,000
				By ఉమ్మడి వ్యాపార ఖాతా (లాభంలో 3/5 వంతు వాటా)	30,000
		1,89,000			1,89,000

Dr. మనోజ్ ఖాతా Cr.

		రూ.			రూ.
	To ఉమ్మడి బాంకుఖాతా (తుదిపరిష్కారం)	1,24,000		By ఉమ్మడి బాంకు ఖాతా	1,00,000
				By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు)	4,000
				By ఉమ్మడి వ్యాపార ఖాతా (లాభంలో 2/5 వంతు వాటా)	20,000
		1,24,000			1,24,000

ఉదాహరణ – 4

అజయ్, విజయ్, సంజయ్‌లు సరుకులు కొని అమ్మడానికి భాగస్వాలను సమానంగా పంచుకోడానికి అంగీకరించి ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. వారు దినేశ్ వద్ద రూ. 1,78,000లకు విజయ్ వద్ద రూ. 40,000లకు సరుకులు కొన్నారు. పెట్టుబడిగా అజయ్ 60,000, విజయ్ రూ.50,000, సంజయ్ రూ. 80,000 తెచ్చి ఆ మొత్తాలను ఉమ్మడిబాంకు ఖాతాలో వేశారు దినేష్‌కు ఇవ్వవలసిన మొత్తాన్ని చెక్కు ద్వారా చెల్లించారు. రవాణా మొదలయిన ఖర్చులకు గాను రూ. 8,000 చెల్లించారు. రూ. 1,03,000 లకు సరుకులను నగదుకు అమ్మారు. రూ.2,15,000లకు సరుకులను ఉదయ్‌కి ఆరువు మీద అమ్మారు. ఉదయ్ ఆ మొత్తానికి హుండీని అంగీకరించారు. ఆ హుండీని రూ. 2,13,000లకు డిస్కౌంట్ చేశారు. వ్యవహారాలను నడిపినందుకుగాను అమ్మకాల మీద 5 శాతం కమీషన్ అజయ్‌కు ఇవ్వాలి.

పార్టీల మధ్య తుది పరిష్కారం చెక్కులద్వారా జరిగిందని భావించుకొని, చిట్టాపద్దులను రాసి, ఆవర్జా ఖాతాలను తెరవండి.

జవాబు

చిట్టా పద్దులు

			రూ.	రూ.
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.		2,18,000	
	To దినేష్ ఖాతా			1,78,000
	To విజయ్ ఖాతా			40,000
	(ఆరువు మీద కొన్న సరుకులకుగాను)			

BRAOU

ఉమ్మడి బాంకు ఖాతా	Dr.		1,90,000	
To అజయ్ ఖాతా				60,000
To విజయ్ ఖాతా				50,000
To సంజయ్ ఖాతా				80,000
(భాగస్థులు వెట్టబడిగా తెచ్చిన మొత్తాన్ని ఉమ్మడి బాంకు ఖాతాలో వేసినందుకు)				
దివేష్ ఖాతా	Dr.		1,78,000	
To ఉమ్మడి బాంకు ఖాతా				1,78,000
(దివేష్‌కు చెల్లించిన మొత్తానికి గాను)				
ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.		8,000	
To ఉమ్మడి బాంకు ఖాతా				8,000
(రవాణా మొదలయిన ఖర్చులు చెల్లించివందుకుగాను)				
ఉమ్మడి బాంకు ఖాతా	Dr.		1,03,000	
ఉదయ్ ఖాతా	Dr.		2,15,000	
To ఉమ్మడి వ్యాపార ఖాతా				3,18,000
(నగదు ఉదయ్‌కి అరువు మీద అమ్మిన సరుకులకు గాను)				
వసూలు హుండీల ఖాతా	Dr.		2,15,000	
To ఉదయ్ ఖాతా				2,15,000
(ఉదయ్ స్వీకృతి తెలిపిన హుండీకి గాను)				
ఉమ్మడి బాంకు ఖాతా	Dr.		2,13,000	
డిస్కౌంట్ ఖాతా	Dr.		2,000	
To వసూలు హుండీల ఖాతా				2,15,000
(డిస్కౌంట్ వేసిన హుండీకి గాను)				
ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.		2,000	
To డిస్కౌంట్ ఖాతా				2,000
(హుండీల మీద డిస్కౌంట్‌ను ఉమ్మడి వ్యాపారానికి మళ్ళించినందుకు)				
ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.		15,900	
To అజయ్ ఖాతా				15,900
(అజయ్‌కు చెల్లించవలసిన కమీషన్‌కు గాను)				
ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.		74,100	
To అజయ్ ఖాతా				24,700
To విజయ్ ఖాతా				24,700
To సంజయ్ ఖాతా				24,700
(ఉమ్మడి వ్యాపార లాభాన్ని భాగస్థులందరికీ సమానంగా పంచినందుకు)				
అజయ్ ఖాతా	Dr.		1,00,600	
విజయ్ ఖాతా	Dr.		1,14,700	
సంజయ్ ఖాతా	Dr.		1,04,700	
To ఉమ్మడి బాంకు ఖాతా				3,20,000
(భాగస్థులకు రావలసిన మొత్తాలను చెల్లించి పరిష్కరించినందుకు)				

BRAOU

ఆవర్జా ఖాతాలు

ఉమ్మడి బాంకు ఖాతా

Dr. | Cr.

	రూ.		రూ.
To అజయ్ ఖాతా (పెట్టుబడి)	60,000	By దినేష్ ఖాతా (చెల్లింపు)	1,78,000
" విజయ్ ఖాతా (పెట్టుబడి)	50,000	" ఉమ్మడి వ్యాపార ఖాతా (రవాణా మొదట ఖర్చులు)	8,000
" సంజయ్ ఖాతా (పెట్టుబడి)	80,000	" అజయ్ ఖాతా (తుది పరిష్కారం)	1,00,600
" ఉమ్మడి వ్యాపార ఖాతా (నగదు అమ్మకాలు)	1,03,000	" విజయ్ ఖాతా (తుది పరిష్కారం)	1,14,700
" వసూలు హుండీల ఖాతా	2,13,000	" సంజయ్ ఖాతా (తుది పరిష్కారం)	1,04,000
	5,06,000		5,06,000

ఉమ్మడి వ్యాపార ఖాతా

Dr. | Cr.

	రూ.		రూ.
To దినేష్ ఖాతా (సరుకుల కొనుగోలు)	1,78,000	By ఉమ్మడి బాంకు ఖాతా (నగదు అమ్మకాలు)	1,03,000
" విజయ్ ఖాతా (సరుకుల సప్లయ్)	40,000	" ఉదయ్ ఖాతా (అరువు అమ్మకాలు)	2,15,000
" ఉమ్మడి బాంకు ఖాతా (రవాణా మొదట ఖర్చులు)	8,000		
" అజయ్ ఖాతా (5% కమీషను)	15,900		
" డిస్కౌంట్ ఖాతా	2,000		
" లాభం : (మళ్ళింపు)			
అజయ్ ఖాతా 24,700			
విజయ్ ఖాతా 24,700			
సంజయ్ ఖాతా 24,700	74,100		
	3,18,000		3,18,000

దినేష్ ఖాతా

Dr. | Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా	1,78,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా	1,78,000
	1,78,000		1,78,000

వసూలు హుండీల ఖాతా

Dr. | Cr.

	రూ.		రూ.
To ఉదయ్ ఖాతా (రాసిన హుండి)	2,15,000	By ఉమ్మడి బాంకు ఖాతా	2,13,000
		" డిస్కౌంట్ ఖాతా	2,000
	2,15,000		2,15,000

BRAOU

Dr. **డిస్కౌంట్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To వసూలు హుండీల ఖాతా	2,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా (మళ్ళింపు)	2,000
	2,000		2,000

Dr. **ఉదయ్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి వ్యాపార ఖాతా (అరువు అమ్మకాలు)	2,15,000	By వసూలు హుండీల ఖాతా	2,15,000
	2,15,000		2,15,000

Dr. **అజయ్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	1,00,600	By ఉమ్మడి బాంకు ఖాతా (పెట్టుబడి)	60,000
		" ఉమ్మడి వ్యాపార ఖాతా (కమీషన్)	15,900
		" ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం)	24,700
	1,06,000		1,00,600

Dr. **విజయ్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	1,14,700	By ఉమ్మడి బాంకు ఖాతా (పెట్టుబడి)	50,000
		" ఉమ్మడి వ్యాపార ఖాతా (వరుకు నష్టం)	40,000
		" ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం)	24,700
	1,14,700		1,14,700

Dr. **సంజయ్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం)	1,04,700	By ఉమ్మడి బాంకు ఖాతా (పెట్టుబడి)	80,000
		" ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం)	24,700
	1,04,700		1,04,700

BRAOU

27.5.2 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు, ప్రత్యేక ఖాతా పుస్తకాలు పెట్టకుండా, ఎవరి ఖాతా పుస్తకాల్లో వారు రాసుకోవడం

ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాయడానికి ప్రత్యేకంగా పుస్తకాలు పెట్టరు. అయినప్పటికీ, భాగస్థులందరూ ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన అన్ని వ్యవహారాలను తమతమ పుస్తకాలల్లో తమ మామూలు వ్యాపార వ్యవహారాలతో బాటు రాసుకొంటారు. సహభాగస్థులందరూ ఒకచోట ఉండనప్పుడు ఇట్లాంటి పద్ధతిని అనుసరిస్తారు. ఇట్లాంటప్పుడు ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన ప్రతి భాగస్థుడు తాను పెట్టిన ఖర్చులు, తనకు వచ్చిన ఆదాయాలకు సంబంధించిన సమాచారాన్ని ఇతర సహభాగస్థులకు తెలియపరుస్తాడు. ఈ సమాచారం ఆధారంగా ఉమ్మడి వ్యాపార లాభాన్ని లేదా నష్టాన్ని లెక్కి, తుది పరిష్కారం చేయవచ్చు. ఈ పద్ధతిలో ప్రతి భాగస్థుడు 1. ఉమ్మడి వ్యాపార ఖాతాను 2. ఇతర సహభాగస్థుల ఖాతాలను రాసుకొంటాడు.

ఇంతకు ముందే చెప్పినట్లు ఉమ్మడి వ్యాపార ఖాతా వాస్తవానికి ఖాతా ఈ ఖాతాలో ఖర్చులన్నింటినీ డెబిట్ వైపున, ఆదాయాలను క్రెడిట్ వైపున రాస్తారు. గుర్తుంచుకోవలసిన విషయమేమంటే ఉమ్మడి వ్యాపార ఖాతాను ఒక భాగస్థుని పుస్తకంలో డెబిట్ లేదా క్రెడిట్ చేసినట్లయితే, మిగతా భాగస్థుల పుస్తకాల్లోకూడా డెబిట్ లేదా క్రెడిట్ చేయవలసి ఉంటుంది. ఎవరైన భాగస్థుడు ఉమ్మడి వ్యాపారంకోసం ఏదైన ఖర్చు చెడితే అది ఉమ్మడి వ్యాపారానికి ఖర్చుకాబట్టి దాన్ని అందరూ భాగస్థుల పుస్తకాల్లోని ఉమ్మడి వ్యాపార ఖాతాలో డెబిట్ చేయాలి. అట్లాగే ఏ భాగస్థుడు ఆదాయాన్ని వసూలు చేసినా దాన్ని అందరూ క్రెడిట్ చేసుకోవాలి.

ప్రతి భాగస్థుడూ తన పుస్తకాల్లో తన ఖాతా తప్ప మిగతా భాగస్థులందరి ఖాతాలను తెరుస్తాడు. అందువల్ల ఆ భాగస్థునికి ఇతరుల వద్దనుంచి ఎంతరావలసింది లేదా తాను ఇతరులకింత చెల్లించవలసింది తెలుస్తుంది. ప్రతిభాగస్థుడూ పెట్టిన ఖర్చులను అతనికి రావలసిన లాభాన్ని అతని ఖాతాకు క్రెడిట్ చేస్తారు. అట్లాగే ఉమ్మడి వ్యాపారం నుంచి ఒక భాగస్థుడు తీసుకున్న సరుకులు, నష్టమొంచే నష్టంలో అతని భాగం అతని ఖాతాకు డెబిట్ చేస్తారు.

ఈ పద్ధతిలో రాయవలసిన చిట్టా పద్దులను కింది ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగింది. A,B లు ఉమ్మడి వ్యాపారాన్ని చేస్తున్నారనుకోండి. Aతన పుస్తకాల్లో ఉమ్మడి వ్యాపార ఖాతాను, Bఖాతాను తెరుస్తాడు. అట్లాగే B తన పుస్తకాల్లో ఉమ్మడి వ్యాపార ఖాతాను, A ఖాతాను తెరుస్తాడు. వారిద్దరి పుస్తకాల్లో రాయవలసిన చిట్టా పద్దులు ఈ విధంగా ఉంటాయి.

	A పుస్తకాల్లో	B పుస్తకాల్లో
1.	ఉమ్మడి వ్యాపారానికి A ఏదైన ఖర్చు పెట్టినప్పుడు:-	
	ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr To నగదు/బాంకు Toకొనుగోలు ఖాతా(ఒక వేళ Aసరుకులను వ్యాపారానికి సప్లయ్‌చేసి ఉంటే)	ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr To A ఖాతా
2.	ఉమ్మడి వ్యాపారానికి B ఏదైన ఖర్చు పెట్టి నప్పుడు :- ఉమ్మడి వ్యాపార ఖాతా To B ఖాతా	ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr To నగదు/బాంకు Toకొనుగోలు ఖాతా (ఒక వేళ B సరుకులను వ్యాపారానికి సప్లయ్‌చేసి ఉంటే)
3.	B నుంచి హుండీరూపంలో అడ్వాన్సు వచ్చినట్లయితే:- వసూలు హుండీల ఖాతా Dr To B ఖాతా	A ఖాతా Dr Toచెల్లింపు హుండీల ఖాతా
4.	B వద్ద నుంచి వచ్చిన హుండీని డిస్కౌంట్ చేసినట్లయితే. బాంకు Dr డిస్కౌంట్ ఖాతా Dr To వసూలు హుండీల ఖాతా	వద్దులేదు

BRAOU

5. హుండీ డిస్కౌంట్‌ను ఉమ్మడి వ్యాపార ఖర్చుగా భావించి ఉమ్మడి వ్యాపార ఖాతాకు ఛార్జిచేయాలి. అందుకు పద్ధు:-

ఉమ్మడి వ్యాపారం ఖాతా	Dr.	ఉమ్మడి వ్యాపారం ఖాతా	Dr.
To డిస్కౌంట్ ఖాతా		To A ఖాతా	

6. ఉమ్మడి వ్యాపార ఆదాయం నగదు A వసూలు చేసినప్పుడు :-

నగదు ఖాతా	Dr.	A ఖాతా	Dr.
To ఉమ్మడి వ్యాపార ఖాతా		To ఉమ్మడి వ్యాపార ఖాతా	

7. ఉమ్మడి వ్యాపార ఆదాయం నగదు B వసూలు చేసినప్పుడు :-

B ఖాతా	Dr.	నగదు ఖాతా	Dr.
To ఉమ్మడి వ్యాపార ఖాతా		To ఉమ్మడి వ్యాపార ఖాతా	

8. B' కి ఉమ్మడి వ్యాపారంకోసం ఏదైనా ప్రత్యేక కమీషన్ చెల్లించవలసి ఉంటే :-

ఉమ్మడి వ్యాపారం ఖాతా	Dr.	ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.
To 'B' ఖాతా		To కమీషన్ ఖాతా	

9. ఉమ్మడి వ్యాపారానికి సంబంధించి A కి వడ్డీ చెల్లించ వలసి ఉంటే :-

ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.	ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.
To వడ్డీ ఖాతా		To A ఖాతా	

10. (i)ఉమ్మడి వ్యాపారం చివరలో అమ్ముడుపోని వరుకులుండి వాటిని భాగస్తులు తిను కొన్నప్పుడు ఉదా: A తీసుకొన్నప్పుడు :-

కొనుగోళ్ళ ఖాతా	Dr.	'A' ఖాతా	Dr.
To ఉమ్మడి వ్యాపార ఖాతా		To ఉమ్మడి వ్యాపార ఖాతా	

(ii) అమ్ముడు పోని వరుకును 'B' తీసుకొన్నట్లయితే :-

B ఖాతా	Dr.	కొనుగోళ్ళ ఖాతా	Dr.
To ఉమ్మడి వ్యాపార ఖాతా		To ఉమ్మడి వ్యాపార ఖాతా	

11. ఇప్పుడు, ఉమ్మడి వ్యాపార ఖాతా లాభాన్ని గాని లేదా నష్టాన్ని గాని చూపుతుంది. దాన్ని సహభాగస్తులు అంగీకరించిన నిష్పత్తిలో పంచవలసి ఉంటుంది. లాభాన్ని పంచినప్పుడు పద్ధు.

ఉమ్మడి వ్యాపార ఖాతా	Dr.	ఉమ్మడి వ్యాపార ఖాతా
To B ఖాతా (B వాటాతో)		To A ఖాతా (A వాటాతో)
To లాభ నష్టాల ఖాతా (A వాటాతో)		To లాభ నష్టాల ఖాతా (B వాటాతో)

నష్టమున్నప్పుడు పద్ధు ఇందుకు విరుద్ధంగా ఉంటుంది.

గమనిక

A పుస్తకాల్లో లాభపు వాటాను అతని వ్యక్తిగత ఖాతాకు కాకుండా అతని లాభనష్టాల ఖాతాకు ఎందుకు మళ్ళించారు అనే సందేహం కలుగవచ్చు. ఇంతకు ముందే చెప్పినట్లు A పుస్తకాల్లో 'A' ఖాతాను తెరవం. కాబట్టి, లాభాన్ని నేరుగా అతని లాభనష్టాల ఖాతాకు మళ్లించడమైంది. సంవత్సరాంతాన ఉమ్మడి వ్యాపారంలో సహ ఆ సంవత్సరకాలంలో ఆర్జించిన లాభాన్ని అతని మూలధనం ఖాతాకు మళ్లించడం జరుగుతుంది.

పైన తెలిపిన చిట్టాపద్దులు రాసిన తరవాత వారివారి పుస్తకాంలో సహ భాగస్తుల ఖాతాల నిలువను తేల్చితే ఎవరెవరు ఎంతెంత చెల్లించ వలసింది లేదా ఎవరెవరికి ఎంతెంత రావలసింది తెలుస్తుంది. ఉదాహరణకు, A పుస్తకాల్లో B ఖాతా రూ. 5,000 డెబిట్ నిల్వ చూపిందనుకోండి. అప్పుడు B పుస్తకాల్లో Aఖాతాకూడా రూ. 5,000 క్రెడిట్ నిలువను చూపాలి. అంటే A పుస్తకాల ప్రకారం B చెల్లించ వలసిన మొత్తం, Bపుస్తకాల ప్రకారం A కు రావలసిన మొత్తానికి సమానంగా ఉండాలి. సాధారణంగా ఉమ్మడి వ్యాపారం పూర్తి కాగానే ఇవ్వడం, పుచ్చుకోవడం ద్వారా ఖాతాలను పరిష్కరించుకొంటారు. అందువల్ల వారి వారి పుస్తకాంలోని వ్యక్తిగత ఖాతాలు కూడా మూసివేయబడతాయి.

BRAOU

ఉదాహరణ – 5

ఉమ్మడి వ్యాపార ప్రారంభానికై లాభనష్టాలను 2/3, 1/3 నిష్పత్తిలో పంచుకొనే ఒప్పందం మీద 'A' రూ. 8,000 ల నగదుతో, B వాటి అమ్మేందుకు ఆ పరుకులను B కు పంపాడు. A రూ. 600లు రవాణా, బీమా ఖర్చులు కూడా చెల్లించాడు. అంతే కాక B మీద రూ. 5,000 లకు హుండీని కూడా రాశాడు. ఆ హుండీని 'A' రూ. 4,800 లకు డిస్కౌంట్ చేశాడు. 'B' రూ 300లు డాక్ ఖర్చులు, రూ. 400లు ఆద్దె చెల్లించాడు. అమ్మకాలపై వసూలైన మొత్తం రూ. 16,000. B అమ్మకాల మీద 5% కమీషన్ మినహా యించుకొని, ఇంకా A కు చెల్లించ వలసిన మొత్తానికి ఒక డ్రాఫ్టును పంపాడు.

A,B పుస్తకాల్లో చిట్టాపద్దులు రాసి, అవసరమైన ఖాతాలను చూపండి.

జవాబు

A పుస్తకంలో చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	LF	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.		8,600	
	To బాంకు ఖాతా			8,600
	(ఉమ్మడి వ్యాపారంకోసం కొన్న పరుకుల ఖరీదు, చెల్లించిన ఖర్చులు)			
	మూలు హుండీల ఖాతా Dr.		5,000	
	To B ఖాతా			5,000
	(B స్వీకృతి తెలిపిన హుండీకి గాను)			
	బాంకు ఖాతా Dr.		4,800	
	డిస్కౌంట్ ఖాతా		200	
	To మూలు హుండీల ఖాతా			5,000
	(హుండీని డిస్కౌంట్ చేసినందుకు)			
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.		200	
	To డిస్కౌంట్ ఖాతా			200
	(హుండీ డిస్కౌంట్‌ను ఉమ్మడి వ్యాపారానికి చార్జి చేసినందుకు)			
	ఉమ్మడ వ్యాపార ఖాతా Dr.		700	
	To 'B' ఖాతా			700
	(ఉమ్మడి వ్యాపారంకోసం B చెల్లించిన ఖర్చులకు గాను)			
	B ఖాతా Dr.		16,000	
	To ఉమ్మడి వ్యాపార ఖాతా			1,6000
	(B పుచ్చుకొన్న ఉ వ్యా అమ్మకాల మొత్తానికి గాను)			
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.		800	
	To B ఖాతా			800
	(అమ్మకాల మీద 5% చొప్పున B కి రావలసిన కమీషన్‌కు గాను)			

BRAOU

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.		5,700	
To B ఖాతా			1900
To లాభ నష్టాం ఖాతా			3,800
(ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభం రూ. 5,800 1/3 వంతు B ఖాతాకు , A వాటా 2/3 వంతు తన లాభ నష్టాం ఖాతాకు మళ్ళించి నందుకు)			
బాంకు ఖాతా Dr.		7,600	
To B ఖాతా			7,600
(ఖాతా పరిష్కారంగా B నుంచి వచ్చిన డ్రాఫ్ట్ కు గాను)			

ఆవర్త ఖాతాలు (A పుస్తకాంల్లో)

Dr. **ఉమ్మడి వ్యాపార ఖాతా** Cr.

			రూ.				రూ.
To	బాంకు ఖాతా :				By B ఖాతా		16,000
	కొనుగోళ్ళు	8,000					
	రవాణా బీమా	600					
		-----	8,600				
To	డిస్కౌంట్ ఖాతా		200				
To	B ఖాతా :						
	డాక్ ఖర్చులు,	300					
	అద్దె	400					
		-----	700				
To	B ఖాతా :		800				
	(5% కమీషన్)						
To	లాభం (మళ్ళింపు) :						
	B ఖాతా (1/3)	1,900					
	లా. న.ఖాతా (2/3)	3,800					
		------	5,700				

			16,000				16,000

Dr. **B ఖాతా** Cr.

	రూ.			రూ.	
To	ఉమ్మడి వ్యాపార ఖాతా (అమ్మకాలు)	16,000	By B వసూలు హుండీల ఖాతా (అడ్వాన్స్)		5,000
			" ఉమ్మడి వ్యాపార ఖాతా		
			డాక్ ఖర్చులు	300	
			అద్దె	400	
				---	700
			" ఉమ్మడి వ్యాపారఖాతా (కమీషన్)		800
			" ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 లాభం)	1,900	
			" బాంకు ఖాతా (తుదిపరిష్కారం)	7,600	

		16,000			16,000

BRAOU

B పుస్తకంలో ఎట్టి పద్దులు

తేదీ	వివరాలు	LF	డెబిట్ రూ.	క్రెడిట్ రూ.
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To A ఖాతా (A కొనుగోలు చేసిన వరుకుల ఖరీదు, పెట్టిన ఖర్చులకుగాను)		8,600	8,600
	A ఖాతా Dr. To చెల్లింపు హుండీల ఖాతా (A రాసిన హుండీకి స్వీకృతి తెలిపినందుకు)		5,000	5,000
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To A ఖాతా (A డిస్కౌంట్ చేసిన హుండీ మీద డిస్కౌంట్ ఉ. వ్యా. ఖాతాకు చార్జి చేసినందుకు)		200	200
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To బాంకు ఖాతా (ఉమ్మడి వ్యాపారానికిగాను పెట్టిన ఖర్చులకుగాను)		700	700
	బాంకు ఖాతా Dr. To ఉమ్మడి వ్యాపార ఖాతా (ఉమ్మడి వ్యాపారం కోసం వసూలైన అమ్మకం మొత్తం)		16,000	16,000
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To కమీషన్ ఖాతా (ఉ. వ్యా. అమ్మకాలపై రావలసిన కమీషన్ కుగాను)		800	800
	ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. To A ఖాతా To లాభ నష్టాల ఖాతా (ఉ. వ్యా. లాభం 2/3 వంతు A ఖాతాకు, 1/3 వంతు లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)		5,700	3,800 1,900
	A ఖాతా Dr. To బాంకు ఖాతా (A చెల్లించవలసిన, మొత్తాన్ని Aకి పంపినందుకు)		7,600	7,600
	చెల్లింపు హుండీల ఖాతా Dr. To బాంకు ఖాతా (A గడువు తేదీనాడు చెల్లింపు హుండీని ఆదరించినందుకు)		5,000	5,000

BRAOU

Dr. **B ఖాతా** Cr.

		రూ.			రూ.
To A ఖాతా :		16,000	By బాంకు ఖాతా (అప్పుకాలు)		1,6000
కొనుగోళ్ళు	8,000				
రవాణా, బీమా	600				
	-----	8.600			
To A ఖాతా (డిస్కౌంట్)		200			
To A బాంకు ఖాతా :					
డాక్ ఖర్చులు	300				
అద్దె	400				
	-----	700			
To కమీషన్		800			
To లాభం (మళ్ళింపు)					
A ఖాతా (2/3)	3,800				
లా.న.					
ఖాతా (1/3)	1,900				
	-----	5,700			
		-----			--------
		16,000			16,000

Dr. **A ఖాతా** Cr.

		రూ.			రూ.
To A చెల్లింపుహుండీల ఖాతా (అడ్వాన్సు)		5,000	By B ఉ.వ్యా.ఖాతా		
To బాంకు ఖాతా (తుది పరిష్కారం)		7,600	కొనుగోళ్ళు	8,000	
			రవాణా, బీమా	6,000	
				-----	8,600
			By ఉ.వ్యా. ఖాతా (డిస్కౌంట్)		200
			By ఉ.వ్యా.ఖాతా -2/3 వంతు లాభం		3,800
		-------			-------
		12,600			12,600

ఉదాహరణ – 6

రామ్, శ్యామ్‌లు క్రాంతి మిల్లు లిమిటెడ్ వారి వాటా మూలధనం జారీకి చందా పూచీ ఇచ్చే చట్టా వ్యాపారాన్ని ఉమ్మడిగా చేయడానికి తలపెట్టారు. క్రాంతి మిల్స్ ఒక్కొక్కటి రూ. 10ల 10,000 వాటాలను జారీచేస్తుంది. వారు కేటాయింపు వరకు అయ్యే అన్ని ఖర్చులు భరించాలి. వారు లాభ నష్టాలను 3/5, 2/5 నిష్పత్తిలో పంచుకొంటారు. వారు పూచీ ఇచ్చినందుకు ప్రతిఫలంగా పూర్తిగా చెల్లించిన ఒక్కొక్కటి రూ. 10 వెలగల 1,500 వేరే వాటాలు వారికి జారీ చేయడం జరుగుతుంది.

రామ్ కింది ఖర్చులు చెల్లించాడు – రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 2,000, ప్రకటన ఖర్చులు రూ. 1,500, పరిచయ పత్ర ముద్రణ, పంపిణీ రూ. 1,200, ఇతరఖర్చులు రూ. 500. శ్యామ్ కింది ఖర్చులు చెల్లించాడు – ఆఫీసు అద్దె రూ. 800, న్యాయసలహా ఖర్చులు రూ. 1,800, సిబ్బంది జీతాలు రూ. 2,900.

BRAOU

పరిచయపత్రం జారీఅయింది. జారీచేసిన వాటాలకుగాను 1,000 వాటాలకు దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. రామ్ ఈ వాటాలను ఉమ్మడి ఖాతా మీద తీసుకొని ఆవాటాల పూర్తి మొత్తాన్ని చెల్లించాడు. చంద్రపూచీ కమీషన్‌గా వారు 1,500 పూర్తిగా చెల్లించిన వాటా లను పుచ్చుకొన్నారు. వారికి ఉన్న మొత్తం వాటాలను వాటా ఒకటికి రూ. 12 చొప అమ్మారు.ఈ అమ్మకం మొత్తాన్ని రామ్ 1,500వాటాల మొత్తాన్ని, శ్యామ్ 1,000 వాటాల మొత్తాన్నివసూలుచేసి ఉంచుకొన్నారు. ఇద్దరి పుస్తకాల్లో అవసరమైన ఖాతాలను చూపండి.

రామ్ పుస్తకాల్లో ఆవర్త ఖాతాలు

ఉమ్మడి వ్యాపార ఖాతా

Dr.					Cr.	
			రూ.			రూ.
To	బాంకు ఖాతా :			By	బాంకు ఖాతా	
	రిజిస్ట్రేషన్ ఫీజు	2,000			(వాటా ఒక్కింటికి	
	ప్రకటనలు	1,500			రూ. 12ల చొప	
	పరిచయపత్ర				వాటాలను అమ్మిన	1,500
	ముద్రణ	1,200			మొత్తం)	18,000
	ఇతర ఖర్చులు	500			By శ్యామ్ ఖాతా :	
		-----	5,200		(వాటా ఒక్కింటికి	
To	శ్యామ్ ఖాతా :				రూ. 12 చొప	1,000
	ఆఫీసు అద్దె	800			వాటాలను	
	న్యాయ సంబం				అమ్మిన మొత్తం)	12,000
	ధ ఖర్చులు	1,800				
	పిల్చింది					
	తీతాలు	2,900				
		-----	5,500			
To	నగదు -					
	1,000 వాటాలకు					
	చెల్లింపు		10,000			
To	లాభం (నష్టంపు)					
	శ్యామ్ 2/5					
	వంతు	3,720				
	లాభ నష్టాల					
	ఖాతా3/5					
	వంతు	5,580				
		-----	9,300			-----
		30,000				30,000
		=====				=====

BRAOU

Dr. **శ్యామ్ ఖాతా** Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి వ్యాపార ఖాతా– (1000 వాటాల అమ్మకం మొత్తం	12,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా : ఆఫీసు అద్దె 800	
		న్యాయం సంపా ఖర్చులు 1,800	
		సిబ్బందిజీతాలు 2,900	5,550
		By ఉమ్మడి వ్యాపార ఖాతా – లాభంలో 2/5 వంతు	3,720
		By బాంకు ఖాతా – పరిష్కారం	2,780
	12,000		12,000

శ్యామ్ పుస్తకాల్లో అవర్జా ఖాతాలు

Dr. **ఉమ్మడి వ్యాపార ఖాతా** Cr.

	రూ.		రూ.
To రామ్ ఖాతా రిజిస్ట్రేషన్ ఫీజు 2,000		By రామ్ ఖాతా వాటా ఒకటికి రూ. 12 చొప్పున 1,500 వాటాల అమ్మకం మొత్తం	18,000
ప్రకటనలు 1,500			
పరిచయ పత్ర ముద్రణ 1,200			
ఇతర ఖర్చులు 500	5,200		
To బాంకు : ఆఫీసు అద్దె 800		By బాంకు ఖాతా – వాటా ఒకటికి రూ. 12 చొప్పున 1,000 వాటాల అమ్మకం మొత్తం	12,000
న్యాయనలహా ఖర్చులు 1800			
సిబ్బందిజీతాలు 2900	5,500		
To రామ్ ఖాతా 1,000 వాటాలకుచెల్లింపు	10,000		
To లాభం రామ్‌ఖాతా 3/5 వంతు 5,580			
లాభనష్టాల ఖాతా 2/5 వంతు 3720	9,300		
	30,000		30,000

BRAOU

Dr. రామ్ ఖాతా Cr.

	రూ.		రూ.
To ఉమ్మడి వ్యాపార ఖాతా– 1,500 వాటా లను అమ్మిన మొత్తం	18,000	By ఉమ్మడి వ్యాపార ఖాతా : రిజిస్ట్రేషన్ ఫీజు 2000	
To బాంకు ఖాతా – పరిష్కారం	2,780	ప్రకటనలఖర్చులు 1,500	
		పరిచయ పత్ర ముద్రణ 1,200	
		ఇతర ఖర్చులు 500	5,200
		By ఉమ్మడి వ్యాపార ఖాతా – 1,000 వాటాలకు చెల్లింపు	10,000
		By ఉమ్మడి వ్యాపార ఖాతా – (లాభంలో 3/5 వంతు వాటా)	5,580
	20,780		20,780

27.5.3 ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతి (Memorandum Joint Venture Method)

ఇంతకు ముందు చర్చించిన పద్ధతికి ఈ పద్ధతి ప్రత్యామ్నాయం. ఈ పద్ధతిలో ప్రతి సహ భాగస్తుడు తన పుస్తకాల్లో (సహభాగస్తుని పేరు) తో ఉమ్మడి వ్యాపారం ఖాతా ' అనే పేరుతో ఒక ఖాతాను తెరుస్తాడు. ఇది వ్యక్తిగత ఖాతా, దీన్ని జంట పద్ధ విధానం ప్రకారం తయారు చేస్తారు. విద్యార్థి గుర్తుంచుకోవలసిన విషయమేమంటే, ఇది నామ మాత్రపు ఖాతాకాదు. ఇది ఇంతకు ముందు పద్ధతులలో తెరచిన ఉమ్మడి వ్యాపార ఖాతా అని భ్రమపడరాదు. ఈ ఖాతావల్ల ఉమ్మడి వ్యాపార లాభంగాని నష్టంగాని తెలియదు. దీని వల్ల తెలిసేదేమంటే రెండో పార్టీనుంచి ఎంతరావాలి లేదా రెండో పార్టీకి ఎంత ఇవ్వాలి అని మాత్రమే.

ఈ పద్ధతిలో ప్రతి భాగస్తుడు ఇతర భాగస్తులు కూడా జరిపిన ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను తమ తమ పుస్తకాల్లో రాసుకోకుండా, కేవలం తాము ఉమ్మడి వ్యాపారంలో జరిపిన వ్యవహారాలను మాత్రమే తమ పుస్తకంలోని '....తో ఉమ్మడి వ్యాపార ఖాతా' తో రాసుకొంటారు. ఉదాహరణకు, ఉమ్మడి వ్యాపారానికిగాను A అనే భాగస్తుడు సరుకులు కొంటే ఈ వ్యవహారాన్ని A పుస్తకాల్లో మాత్రమే రాసుకొంటాడు. ఈ వ్యవహారాన్ని ఇంకొక భాగస్తుడైన B తన పుస్తకాల్లో రాసుకోడు. అదే విధంగా B తానుకొన్న సరుకులకు, తాను పెట్టిన ఖర్చులకు సంబంధించిన వివరాలు తనపుస్తకాల్లో మాత్రమే రాసుకొంటాడు. వాటిని A తన పుస్తకాల్లో రాసుకోడు.

ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని కనుక్కోడానికి ఒక 'ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా' ను తయారు చేస్తారు. ఈ ఖాతాను జంటపద్ధ విధానం ప్రకారం తయారుచేయరు. ఈ ఖాతాలోని డెబిట్లకు, క్రెడిట్లకు సమానమైన క్రెడిట్లు, డెబిట్లు వేరే ఏ ఖాతాలోను ఉండవు. ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తెల్సుకోడానికి గాను దీన్ని చిత్తు (Rough) తయారు చేస్తారు. అందువల్లనే దీన్ని 'ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా' అని పిలుస్తారు. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాను తయారుచేయడానికి ప్రతి భాగస్తుడు తనకు ఉమ్మడి వ్యాపారానికి మధ్య జరిగిన వ్యవహారాల ప్రతి (Copy) ని ఇతర భాగస్తులకు పంపుతాడు. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాలో ఖర్చులను డెబిట్ వైపున, ఆదాయాన్ని క్రెడిట్ వైపున చూపుతారు. ఈ ఖాతాలోని నిల్వ ఉమ్మడి వ్యాపార లాభాన్ని లేక నష్టాన్ని తెలుపుతుంది. ఈ లాభాన్ని లేక నష్టాన్ని తెలుసుకున్న తరవాత ప్రతిభాగస్తుడు తన పుస్తకాల్లో తన వాటా లాభానికి లేదా నష్టానికి పద్ధ రాసుకుంటాడు. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా అందరి భాగస్తులకు ఒకటిగానే ఉంటుంది. దీన్ని ప్రతి భాగస్తుని పుస్తకాల్లోను ప్రత్యేకంగా తయారు చేయవలసిన అవసరం లేదు.

BRAOU

ఉమ్మడి వ్యాపార, వ్యవహారాలను కింది పద్ధతులలో ఏదైనా ఒక దాని ప్రకారం రాస్తారు. (a) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలను పెట్టే పద్ధతి (b) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేకంగా పుస్తకాలు పెట్టకుండా , సహభాగస్తులందరి పుస్తకాల్లో రాసుకొనే పద్ధతి (c) ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్తుని పుస్తకాల్లో మాత్రమే రాసే పద్ధతి.

ఉమ్మడివ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టే పద్ధతి : ఈ పద్ధతిలో కింది ఖాతాలుంటాయి (i) ఉమ్మడి వ్యాపార ఖాతా ఇది నామ మాత్రపు ఖాతా, దీన్ని ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోడానికి తయారు చేస్తారు. (ii) ఉమ్మడి బాంకు ఖాతా – ఉమ్మడి వ్యాపార వసూళ్ళను, చెల్లింపులను రాయడానికి దీన్ని ఉపయోగిస్తారు. (iii) సహభాగస్తుల వ్యక్తిగత ఖాతాలు – ఈ ఖాతాలో సహభాగస్తులు పెట్టిన పెట్టుబడిని, ఖర్చులను, వారి వారి లాభనష్టాల వాటాలను రాస్తారు. తుది పరిష్కారం ఉమ్మడి బాంకు ఖాతా ద్వారా జరుగుతుంది.

ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టకుండా సహభాగస్తులందరి పుస్తకాల్లో రాసుకొనే పద్ధతి. ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రతి భాగస్తుడు తన మామూలు వ్యాపార వ్యవహారాలలో భాగంగా రాసుకొంటాడు. ఈ పద్ధతిలో ప్రతి భాగస్తుడు (i) ఉమ్మడి వ్యాపార ఖాతాను (ii) ఇతర సహభాగస్తుల ఖాతాలను తయారు చేస్తాడు.

పై పద్ధతికి ప్రత్యామ్నాయంగా, ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాయడానికి ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతి ' కూడా ఉంది. ఈ పద్ధతిలో (i) ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోడానికి ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా' ను తయారు చేస్తారు.దీన్ని చిత్తు (Rough) గా తయారు చేస్తారు. అందువల్లనే దీన్ని "ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా" అని పిలుస్తారు. ఈ ఖాతా భాగస్తులందరికీ ఒకటిగానే ఉంటుంది. (ii) ప్రతి సహభాగస్తుడు తన పుస్తకాల్లో "... (సహభాగస్తుని పేరు) తో ఉమ్మడి వ్యాపార ఖాతా' అనే ఒక ఖాతాను తెరుస్తాడు. ఇది నామ మాత్రపు ఖాతా కాదు. ఇది వ్యక్తిగత ఖాతా, ఇతర భాగస్తుని నుంచి రావలసిన లేదా అతనికి ఇవ్వవలసిన మొత్తాన్ని తెలుసుకోడానికి మాత్రమే ఈ ఖాతాను తయారు చేస్తారు.

ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్తుని పుస్తకాల్లో మాత్రమే రాసే పద్ధతి : ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలన్నీ ఒక భాగస్తుని పుస్తకాల్లో మాత్రమే రాయడం జరుగుతుంది. ఖాతాలను రాసే భాగస్తుని పుస్తకాలలో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన (i) ఉమ్మడి వ్యాపార ఖాతా (ii) ఇతర సహభాగస్తుల వ్యక్తిగత ఖాతాలు ఉంటాయి.

27.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. బంటు పద్దు పద్ధతి ప్రకారంగా తయారు చేయరు.

27.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. ఉమ్మడి వ్యాపారం అంటే ఏమిటి ?
2. ఉమ్మడి వ్యాపార ఖాతాను ఎందుకోసం తయారు చేస్తారు ?
3. ఉమ్మడి బాంకు ఖాతా అంటే ఏమిటి ? దాని నెప్పుడు తయారు చేస్తారు ?
4. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేక పుస్తకాలను ఉంచడం అంటే ఏమిటి ?
5. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేక పుస్తకాలను ఉంచినప్పుడు సాధారణంగా ఏవి ఖాతాలను తెరుస్తారు.
6. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా అంటే ఏమిటి ?
7. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేక పుస్తకాలను ఉంచకుండా ప్రతీ సహభాగస్తుడు ఖాతాలను రాసుకొన్నపుడు సహభాగస్తుని పుస్తకాల్లోను ఏవి ఖాతాలను తయారు చేస్తాడు.
8. ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతి అంటే ఏమిటి ?
9. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు, ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతిని అనుసరించినప్పుడు ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని, ఇతర భాగస్తునికి చెల్లించవలసిన లేదా అతని నుంచి రావలసిన మొత్తాన్ని ఎట్లా తేలుస్తారు.
10. రాము, రంగా ఇద్దరు ఉమ్మడి వ్యాపార ఒప్పందం కుదుర్చుకొన్నారు. ఉమ్మడి వ్యాపారానికి రాము రూ. 10,000 ల సరుకులు కొన్నాడు.

a) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టినప్పుడు
b) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టనప్పుడు
c) ఉమ్మడి వ్యాపార రికార్డులను రామ్ మాత్రమే రాస్తున్నప్పుడు

పై వ్యవహారాలకు చిట్టా పద్దులు రాయండి.

B వ్యాపరుు ప్రశ్నలు

11.ఉమ్మడి వ్యాపారాన్ని నిర్వచించి, దానికి కన్‌సైన్‌మెంట్‌కు భాగస్వామ్య వ్యాపారానికి వ్యత్యాసాలను తెలపండి.
12.ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాసే వివిధ పద్ధతులను వివరించండి.

అభ్యాసాలు

1. విశ్వనాధ్ , సత్యానారాయణ వేరువేరుగా బిల్డింగు కాంట్రాక్టులు చేస్తుండేవారు. వారిద్దరు ఉమ్మడిగా కలిసి ఒక జాయింట్ స్టాకు కంపెనీకి భవనాన్ని నిర్మించేపనిని చేపట్టారు. కాంట్రాక్టు ధర మొత్తం రూ. 1,20,000 దాన్ని రూ. 90,000 వాయిదాలుగా నగదు రూపంలోను, రూ. 30,000 ఆ కంపెనీ పూర్తిగా చెల్లించిన వాటాల రూపం లోను చెల్లిస్తారు. వారిద్దరి పేర్ల మీద బాంకింగ్ ఖాతా తెరచి విశ్వనాధ్ రూ. 30,000 సత్యానారాయణ రూ. 20,000లు అందులో వేశారు. వారిద్దరు లాభనష్టాలకు 2/3,1/3 నిష్పత్తిలో పంచుకొంటారు. వారి వ్యవహారాలు ఈ విధంగా ఉన్నాయి.

	రూ.
వేతనాలకై చెల్లించింది	24,000
మెటీరియల్ కొన్నది	60,000
విశ్వనాధ్ సప్లయ్ చేసిన మెటీరియల్స్	6,000
సత్యనారాయణ సప్లయ్ చేసిన మెటీరియల్స్	3,000
వాస్తుశిల్పి ఫీజు విశ్వనాధ్ చెల్లించింది	4,000

భవన నిర్మాణాన్ని పూర్తిచేశారు. కాంట్రాక్టు మొత్తం (నగదు, వాటాలు) వసూలైంది. వాటాలన్నింటిని విశ్వనాధ్ రూ. 24,000 లకు, మిగిలిపోయిన మెటీరియల్స్‌ను సత్యనారాయణ రూ. 7,000లకు తీసుకొని ఉమ్మడి వ్యాపారాన్ని ముగించారు.

చిట్టా పద్దులు రాసి అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.
(జవాబు : లాభం రూ. 24,000, విశ్వనాధ్ కు తుది చెల్లింపు రూ. 32,000, సత్యనారాయణకు రూ. 24,000)

2. కృష్ణదత్,సతీష్‌లు బిడియల్ ఇంజనీరింగ్ కంపెనీ వారికి ఒక భవనాన్ని నిర్మించే పనిని ఉమ్మడిగా చేపట్టారు. కాంట్రాక్టుధర మొత్తం రూ. 9,00,000 దీన్ని రూ. 7,00,000 వాయిదాలలో నగదు రూపంలోను, మిగతా రూ .2,00,000 కంపెనీ డిబెంచర్ల రూపంలోను చెల్లిస్తారు. వారి ఉమ్మడి పేరుమీద ఉమ్మడి బాంకు ఖాతా తెరిచారు. అందులో కృష్ణదత్ రూ. 2,50,000లు సతీష్ రూ. 1,50,000లు పెట్టుబడిగా వేశారు. వారు లాభ నష్టాలను సమానంగా పంచుకొంటారు. వారి వ్యవహారాలు కింది విధంగా ఉన్నాయి:

మెటీరియల్స్ కొన్నది	6,50,000
వేతనాలు చెల్లించింది	2,50,000
కృష్ణదత్ సప్లయ్ చేసిన మెటీరియల్స్	45,000
సతీష్ చెల్లించిన వాస్తూ ప్రజ్ఞని ఫీజు	20,000

కాంట్రాక్టు పూర్తి అయింది. కాంట్రాక్టు ధర మొత్తం వసూలైంది. డిబెంచర్లను కృష్ణదత్ రూ. 1,60,000లకు

BRAOU

సతీష్ మెటీరియల్స్‌ను 25,000లకు తీసుకొని ఉమ్మడి వ్యాపారాన్ని ముగించారు.

ఉమ్మడి బాంకు ఖాతా ఉమ్మడి వ్యాపారఖాతా, కృష్ణదత్, సతీష్‌ల ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : నష్టం రూ. 80,000, తుది చెల్లింపు – కృష్ణదత్ కు రూ. 95,000 సతీష్‌కు రూ. 1,05,000)

3. గురురాజ్, వసంతకుమార్‌లు మదర్శన్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ వారికి రూ. 3,00,000 లకు ఒక భవనాన్ని నిర్మించేపనిని ఉమ్మడిగా చేపట్టారు. కాంట్రాక్టు మొత్తాన్ని రూ. 2,00,000 లకు వాయిదాలుగా నగదు రూపంలోను మిగతా రూ. 1,00,000 లు కంపెనీ వాటాల రూపంలోను చెల్లించడం జరుగుతుంది. ఉమ్మడి బాంకు ఖాతాను తెరిచి అందులో గురురాజ్ రూ. 70,000, వసంత్‌కుమార్ రూ. 40,000 చేశారు. వారు లాభ నష్టాలను సమానంగా పంచుకొంటారు. ఉమ్మడి బాంకు ఖాతానుంచి కింది మొత్తాలు ఖర్చు పెట్టారు.

వేతనాలు రూ. 60,000, మెటీరియల్స్ రూ. 1,60,000, ప్లాంటు రూ 40,000, గురురాజ్ వాస్తు శిల్ప ఫీజు 8,000లు చెల్లించాడు. వసంతకుమార్ రూ. 10,000ల మెటీరియల్స్‌ను నష్టం చేశాడు.

కంట్రాక్టు పూర్తికావడం, కాంట్రాక్టుధర వసూలు కావడం జరిగింది, ఉమ్మడి వ్యాపారం ముగిసింది. గురురాజ్ వాటాలను రూ. 90,000లకు తీసుకొన్నాడు. సగం ప్లాంటును వసంతకుమార్ రూ. 18,000లకు తీసుకొన్నాడు. మిగతా సగాన్ని రూ. 20,000 లకు అమ్మారు. మిగిలిపోయిన మెటీరియల్స్ ను కూడా వసంతకుమార్, రూ 6,000లు వెలకట్టి తీసుకొన్నాడు. సంవత్సరానికి రూ. 12,000 చొప్పున వసంతకుమార్‌కు ఎస్టాబ్లిష్ మెంట్ ఖర్చులకింద చెల్లించాలి. దీన్ని ఉమ్మడి వ్యాపారఖాతాకు మళ్లించాలి. కాంట్రాక్టు 9 నెలల కాలంలో పూర్తి అయింది.

అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి

(జవాబు : లాభం రూ. 47,000, తుది చెల్లింపు – గురురాజ్ రూ. 11,500, వసంతకుమార్ కు రూ. 58,500)

4. అజయ్ శర్మ, సజ్వాల్, సనీన్‌లు లాభనష్టాలను 6:3:1 నిష్పత్తిలో పంచుకొంటూ ఉమ్మడి వ్యాపారం చేయడానికి ఒప్పందం కుదుర్చుకొన్నారు. అజయ్‌శర్మ రూ. 15,000, ప్రజ్వాల్ రూ. 10,000, సనీన్ రూ. 30,000 లు పెట్టుబడి తెచ్చి ఉమ్మడి బాంకు ఖాతాలో చేశారు.

వారు రూ. 30,000లకు సరుకులను కొని ఉమ్మడి బాంకు ఖాతా నుంచి చెల్లించారు. సరుకులలో కొంత భాగాన్ని రూ. 45,000లకు అమ్మారు. కొంతభాగం సరుకు చెడిపోగా వాటిని అజయ్‌శర్మ రూ 800లకు తీసుకొన్నాడు. అజయ్‌శర్మ రూ. 500, ప్రజ్వాల్ రూ. 200, సనీన్ రూ 100 లు ఖర్చులకు గాను చెల్లించారు.

ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక ఖాతా పుస్తకాలను ఉంచినప్పుడు అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.
(జవాబు : లాభం రూ 15,000, తుది చెల్లింపులు – అజయ్‌శర్మకు 23,700 ప్రజ్వాల్‌కు రూ. 14,700 సనీన్‌కు రూ. 9,600)

5. లాభ నష్టాలను సమానంగా పంచుకొనేటట్లు సంజయ్‌వర్మ, సుభాష్, సురేష్‌లు ఉమ్మడి వ్యాపారం ప్రారంభించారు. వారు దినేష్ వద్ద రూ. 2,00,000ల సరుకులను, సంజయ్‌వర్మ వద్ద రూ. 50,000ల సరుకులను కొన్నారు. సంజయ్‌వర్మ రూ. 90,000, సుభాష్ రూ. 80,000, సురేష్ రూ. 70,000 పెట్టుబడిగా తెచ్చి ఉమ్మడి బాంకు ఖాతాలో చేశారు. వారు దినేష్ ఖాతాను చెక్కు ద్వారా సరిష్కరించి, రవాణా మొదలయిన ఖర్చులకు గాను రూ. 10,000 చెల్లించారు. వారు సరుకులను రూ. 2,40,000 ల నగదుకు, రాజేష్‌కు అరువుమీద రూ. 90,000లకు అమ్మారు. రాజేష్ ఆ మొత్తాన్ని 8 నెలల తరువాత చెల్లించే నిబంధనకు స్వీకృతి తెలిపాడు. ఆ నిబంధ బాంకులో రూ. 89,600లకు డిస్కౌంట్ చేయడమైంది. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను నిర్వహించినందుకు సంజయ్‌వర్మకు అమ్మకాల మీద 5 శాతం కమీషన్ అనుమతించడమైంది.

సత్యం మర్య తదుపరిష్కారం ఎక్కువ్యాపార విధానంలో ఎన్నివర్తులు రాసి, అవసర్ధ శాతాలు తెలపండి.

(జవాబు : లాభం రూ. 53,100, తదుపరిష్కారం వెంకయ్యకు రూ. 1,74,200, సుధాకు రూ. 97,700, మహేష్‌కు రూ. 87,700)

6.కోర్, కిరణ్ లు లాభాలు 3/5, 2/5 నిష్పత్తిలో పంచుకోవాలని నిర్ణయించి ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. కోర్ ఠాణాయిలో పరుకులను కొని, డెహ్రాడూన్‌లో కిరణ్‌కు పంపించాడు. కోర్ రూ. 20,000 ల పరుకులను కొని రూ. 2,000 లు ఖర్చులుగా చెల్లించాడు. కిరణ్‌కు కోర్ పంపిన కోట్స్ మెంట్ అందింది. అతను పెంచితే కోర్ రూ. 15,000లకు రాసి పండిని అంగీకరించాడు. కోర్ దాన్ని రూ. 14,700 లకు డిస్కౌంట్ చేశాడు. కిరణ్ పరుకులను రూ. 35,000 లకు అమ్మాడు. అతను అన్ని రీములకు గాను రూ. 700, అద్దెకు గాను రూ. 300 ఖర్చుచెల్లించాడు. ఒప్పందం ప్రకారం అతనికి అమ్మకాలపై 5% కమీషన్ చెల్లించాలి.

కోర్, కిరణ్ ల పుస్తకాలలో చిట్టినర్లు రాసి, అవసర్ధ శాతాలు చూపండి.
(జవాబు : లాభం రూ.9,950; కిరణ్ నుంచి రావలసిన మొత్తం రూ.13,270)

7. మాత్స్యశ్రీ లిమిటెడ్ బోటేసే ఒక్కి రూపాయిచెలగం 5,00,000 వాటాలకు చందా పూచీ ఇచ్చేందుకు ప్రదీప్, ప్రకాశ్ లు ఉమ్మడి వ్యాపారం ప్రారంభించారు. వారు లాభ నష్టాలు సమానంగా పంచుకోవానికి అంగీకరించారు. కంపెనీతో ఒప్పందం ప్రకారం ప్రదీప్, ప్రకాష్ లు కేటాయింపు వరకు అయ్యే ఖర్చులను భరించాలి. అందుకు ప్రతిఫలంగా కంపెనీ, వారికి ఒక రూపాయి చెలగాల, పూర్తిగా చెల్లించిన 1,00,000 వాటాను జారీ చేస్తుంది. పింది ఖర్చులు చెల్లించడానికి ప్రదీప్ వెయ్యి తెచ్చాడు. అద్దె రూ. 3,000 న్యాయ వంటి ఖర్చులు రూ. 5,000

ప్రకాశ్ దస్తావేజుల ఖర్చులు రూ. 4,000 ప్రకటనలు రూ. 2,500. పరిచయపత్ర ముద్రణ రూ.6,000 చెల్లించాడు.

5,00,000 వాటాలకు దరఖాస్తులను ఆహ్వానించగా, 20,000 వాటాలకు తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఈ వాటాలను కొనడానికి ప్రదీప్ అదనంగా డబ్బు తెచ్చాడు. ఆ మొత్తాన్ని ఈ వాటాలకు చందాగా కంపెనీకి చెల్లించడమైంది. చందాపూచీ బాధ్యతను పూర్తి చేయగా మాత్స్యశ్రీ లిమిటెడ్, వారికి 1,00,000 వాటాలను ఇచ్చివేసింది.
బాకీలు వాటాల్పించిన అమ్మారు. 90,000 వాటాలను అమ్మగా వచ్చిన రూ. 80,000లు ప్రదీప్‌వద్ద ఉన్నది. మిగిలిన 30,000 వాటాలను అమ్మగా వచ్చిన రూ. 20,500 ప్రకాశ్ వద్ద ఉన్నది.

ప్రదీప్, ప్రకాశ్ పుస్తకాలలో అవసరమైన అవర్ణాశాతాలు తయారుచేయండి.
(జవాబు : లాభం రూ. 60,000 ప్రకాశ్‌కు రావలసిన మొత్తం రూ. 22,000).

8. రమాకాంత్ రవీందర్ లు భూమి క్రయ, విక్రయదారులుగా జనవరి 1, 1989 నుంచి ఉమ్మడి వ్యాపారం ఆరంభించారు. అదే రోజున రమాకాంత్ రూ. 2,20,000 తెచ్చాడు. ఆ మొత్తంతో 12,000 చదరపుగజాల స్థలాన్ని కొన్నారు. ఈ భూమిని చిన్న ప్లాట్లుగా విడగొట్టి అమ్మాలని నిర్ణయించి, అందుకుగాను ఒక ప్లాను తయారుచేయించారు. ప్లాను తయారీకి అయిన రూ. 5,200లు రవీందర్ చెల్లించాడు. ఆ ప్లానులో మొత్తం భూమి విస్తీర్ణంలో 1/6వ వంతు భూమిని పబ్లిక్ రోడ్లకుగాను వదలిపెట్టి, మిగతా భూమిని 5 సమానప్లాట్లుగా విభజించారు. ఏప్రిల్ 1, 1989 నాడు రెండు ప్లాట్లను చదరపు గజం ఒకటికి రూ. 45 చొప్పున అమ్మారు. కాని పిమ్మట స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఖర్చులు అమ్మకందార్లే భరించడానికి అంగీకరించారు. ఆ ప్లాట్ల కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఖర్చుల కింద ప్లాటు ఒకటికి 2,000 మినహాయించుకొని మిగతా మొత్తాన్ని చెల్లించాడు. మిగిలిన ప్లాట్లను చూసి ఒక్కింటికి నికరంగా రూ. 40 చొప్పున జూన్ 30, 1989 నాడు అమ్మారు. ప్లాట్లు అమ్మగా వసూలైన మొత్తంమంతా రమాకాంత్ తీసుకొన్నాడు. ప్లాట్లను అమ్మగా వచ్చిన నికరమొత్తం మీద 5శాతం కమీషన్‌కు రవీందర్ అర్హుడు. ఉమ్మడి వ్యాపార లాభ నష్టాలను రమాకాంత్ 3/4 వంతు, రవీందర్ 1/4 వంతు పంచుకొంటారు.

BRAOU

ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాను, రమాకాంత్, రవీందర్‌ల పుస్తకాలలో ఒకరు ఇంకొకరికి చెల్లించవలసిన మొత్తాన్ని చూపేందుకు వ్యక్తిగత ఖాతాలను రాయండి.

జూన్ 30, 1989 నాడు ఉమ్మడి వ్యాపారం ముగిసిందని భావించండి.

(జవాబు : లాభం రూ. 1,70,000, రవీందర్‌కు రావలసిన మొత్తం రూ. 68,500)

9. లాల్ చంద్, ప్రేమ్‌చంద్‌లు పాత (Second hand) మోటారు కార్లనుకొని, అమ్మే ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించి, లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. జనవరి 1, 1989 నాడు లాల్ చంద్ 3 కార్లను రూ. 1,60,000లకు కొన్నాడు. జనవరి 5, 1989 నాడు పన్ను , బీమాలకుగాను రూ. 8,000 లు చెల్లించాడు. మార్చి, 15, 1989 నాడు అతని కార్లను రూ. 2,10,000 అమ్మి, అందులో రూ. 30,000 ప్రేమ్‌చంద్‌కు పంపి, మిగతా మొత్తాన్ని తన సొంత బాంకు ఖాతాలో వేసుకొన్నాడు.

జనవరి 20, 1989 నాడు ప్రేమ్‌చంద్ 5 కార్లను 2,50,000 లకు కొని, జనవరి 28 నాడు పన్ను, బీమాలకు రూ. 10,000, మరమత్తులకు రూ. 12,000 చెల్లించాడు. అతను మార్చి 2, 1989 నాడు 3 కార్లను రూ. 2,20,000 లకు అమ్మి ఆ మొత్తాన్ని తన సొంత బాంకు ఖాతాలో వేసుకొన్నాడు. మిగతా కార్లను లాల్ చంద్ రూ. 80,00లకు తీసుకొనేటట్లు, ఉమ్మడి వ్యాపారాన్ని మార్చి 31, 1989 నాడు మూసివేటట్లు అంగీకరించారు.

1) ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాను 2) లాల్ చంద్ పుస్తకాల్లో 'ప్రేమ్‌చంద్‌తో ఉమ్మడి వ్యాపారఖాతా' ను తయారుచేయండి.
(జవాబు :లాభం రూ. 70,000, ప్రేమ్‌చంద్‌కు చెల్లించిన మొత్తం రూ. 50,000)

27.9 సిఫార్సు చేసిన పుస్తకాలు

1. శ్రీ యం .లింగ భూషణరావు , శ్రీ యం.వి.యస్ ప్రసాదరావు : ' వ్యాపారగణకశాస్త్రము" (తెలుగు అకాడమి, హైదరాబాద్)

2. R.L. Gupta and V.K. Gupta : "Principles and practice of Accountancy " (Sultan Chand & Sons, New Delhi 110 002)

3. T.S. Grewal : "Introduction to Accountancy " (S. Chand &Co., New Delhi)

4. V.S. {Pil & J. S. Korlahalli : "Principles and practice of Accountancy" (C.R.Chand & Co., Delhi).

5. S.N. Maheswari : "Advanced Accountancy " Volume one, (Vani Educational Books , New Delhi).

27.10 పదకోశం

1. సహభాగస్తులు : ఉమ్మడి వ్యాపార పార్టీలను సహభాగస్తులని అంటారు.

BRAOU

2. ఉమ్మడి ఖాతా ఖాతా : ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలను పెట్టినప్పుడు ఉమ్మడి వ్యాపార వివరాలను, చెల్లింపులను రాయడానికి దీన్ని తెరుస్తారు.

3. ఉమ్మడి వ్యాపారం : ఏదైనా ఒక పనిని ఉమ్మడిగా చేయడానికి ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువమంది మధ్య ఏర్పడే తాత్కాలిక కలయికే ఉమ్మడి వ్యాపారం. అనుకొన్న పని పూర్తి కాగానే వారి కలయిక ముగుస్తుంది.

4. ఉమ్మడి వ్యాపార ఖాతా : దీన్ని ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తెల్సుకోడానికి తయారు చేస్తారు. ఇది లాభనష్టాల ఖాతా లాంటిది.

5. ఉమ్మడి వ్యాపార చిట్టా ఖాతా : ఇది పరిభాగస్తులు ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని తెల్సుకోడానికి చిట్టాగా తయారు చేసే ఖాతా. ఇది జాయింట్ వెంచర్ విధానం ప్రకారం తయారు చేసిన ఖాతాకాదు.

రచయిత : శ్రీ ఆర్.సి. త్రివేది.
అనువాదం : శ్రీ వి.బి. శాస్త్రి

BRAOU

BRAOU

Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

UNDERGRADUATE COURSE - II YEAR
SUBJECT : COMMERCE
COURSE : ACCOUNTANCY

ASSIGNMENT - I

N.B.

1. Do not copy the answer directly from any of the books.
2. As far as possible try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference.
4. Use your Own foolscap pages for writing the assignment.
5. Leave sufficient margin for the comments of the evaluator.
6. Completion of this assignment normally should not take more than two hours time.

సెక్షన్ – 'A'

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి
కింద [illegible] 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. అంకణా అనగానేమి ? అంకణా పరితూగుట వల్ల ఖాతా పుస్తకాలు ఖచ్చితంగా ఉన్నాయని నిర్ధారించి చెప్పవచ్చా?
2. కింద ఇచ్చిన గోపాల్ ఖాతాకు సంబంధించిన సమాచారం నుంచి 31-12-1989 న ఉన్న బాంకు నిల్వల సమన్వయ పట్టిని తయారు చేయండి.

i	[illegible] ప్రకారం ప్రతికూల (ఓవర్‌డ్రాఫ్ట్) నిల్వ	16,500
ii	జారీచేసినా [illegible] బాంకులో దాఖలు కాని చెక్కులు	8,750
iii	బాంకులో జమ చేసినా ఇంకనూ వసూలు కాని చెక్కులు	10,500
iv	నగదు పుస్తకంలో రికార్డు చేసి వసూలు కోసం బాంకుకు పంపని చెక్కులు	2,000
v	ఖాతాదారు నేరుగా రూ. 3,5000 లు బాంకులో జమ చేసాడు. . . . . కాని దానికి పద్దు నగదు పుస్తకంలో రాయలేదు.	
vi	వాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన బాంకు చార్జీలు	20
vii	బాంకు, గోపాల్ ఫలహా మేరకు అతని జీవిత బీమా ప్రీమియమ్‌ను చెల్లించింది . . .	180

3. కింద ఇచ్చిన వ్యవహారాలనుంచి మూడు వరసల నగదు పుస్తకాన్ని తయారుచేసి నిల్వ తేల్చండి.

1990			రూ.
జనవరి	1	చేతిలో నగదు	3,500
"	"	బాంకులో నగదు	10,000
"	3	బాంకులో వేసిన నగదు	1,000

BRAOU

"	6	ఫర్నీచర్ కొనుగోలు చేసి బారీ చేసిన చెక్కు	3,000
"	10	నగదుకు కొనుగోలు చేసిన సరుకు	1,500
"	13	గవాస్కర్ నుంచి వచ్చిన నగదు	970
		అతనికి ఇచ్చిన డిస్కౌంట్	30
"	15	నగదు అమ్మకాలు	6,000
"	17	శ్రీ కాంత్‌కు చెక్కుద్వారా చెల్లించిన మొత్తం	2,450
"		వచ్చిన డిస్కౌంట్	50
"	18	బాంకులో వేసిన నగదు	900
"	20	సాంతవాడకాల కోసం బాంకు నుంచి తీసిన నగదు	800
"	21	పండిత్ నుంచి వచ్చిన చెక్కు	1,480
		అతనికి ఇచ్చిన డిస్కౌంట్	20
"	25	పండిత్ నుంచి వచ్చిన చెక్కు బాంకులో వేయడమైంది	
"	27	ఆఫీస్ కోసం బాంకు నుంచి తీసిన నగదు	2,500
"	30	చెక్కు ద్వారా చెల్లించిన అద్దె	900

సెక్షన్ – 'B'

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కింది విషయానుగతమైన ప్రశ్నకు 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. డెబిట్, క్రెడిట్ మాత్రాలను రాయండి.
2. కింది వాటిని వ్యక్తిగత, వాస్తవిక, నామమాత్రపు ఖాతాల కింద వర్గీకరించండి

   i సరుకు ii లోను

   iii బాంకు ఓవర్ డ్రాఫ్ట్ iv మూలధనం

   v బాంకు vi సాంతవాడకాలు
3. కింది చిట్టా పద్దులలోని దోషాలను కనుగొని సరియైన చిట్టాపద్దులు రాయండి.

   i "X" ఖాతా . . . . . Dr.

   To నగదు ఖాతా

   (జీతం రూ. 500 లు 'X' కు చెల్లించినందుకు)

   ii కొనుగోలు ఖాతా . . . . . .

   To నగదు ఖాతా

   (రూ. 1,000 లకు ఆరుణ్ నుంచి నగదుకు కొనుగోలు చేసిన ఫర్నీచర్‌కు గాను)

B R A O U

Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

UNDERGRADUATE COURSE - II YEAR
SUBJECT : COMMERCE
COURSE : ACCOUNTANCY

ASSIGNMENT - II

N.B.

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your Own foolscap pages for writing the assignment
5. Leave sufficient margin for the comments of the evaluator
6. Completion of this assignment normally should not take more than two hours time

---

సెక్షన్ - 'A'

[illegible] మార్కులకు సమాధానాలు రాయండి.
ఏదో ఏవయినా [illegible] ప్రశ్నలకు సమాధానం రాయండి.

1. రోహిత్ ఎలాగోలా కష్టపడి ఎక్కువ పని చేసినా చేయక పోయినా వేతనం ఎవరిస్తారు?
2. ఒక వ్యాపారస్తుడు తన వ్యాపారాన్ని 31.12.1989న అంతానికి తగ్గించాలని నిర్ణయం చేయగా వ్యాపారం కొనుగోలు చేసిన వ్యక్తి ఆ వ్యాపారాన్ని ఎలాంటి కొత్త పేరుతో నడిపించాడు. ఆ తరువాత ఏమి చేశాడు అనే విషయాన్ని వివరించండి.

i. [illegible] క్రెడిట్ పైన ఉన్నాయి వరుసలో మొదటిదాని నుంచి రెండవ ఉన్నాయి రూ. 12.50 లను మొదటి కొనుగోలు క్రెడిట్ చేయవచ్చు.

ii కొనుగోలు పుస్తకంలో ఒక పేజీలో మొత్తం రూ.7,075 లను మరొక పేజీకి రూ. 7000 లుగా తీసుకెళ్లవచ్చు.

iii అమ్మకాల వాపసుల పుస్తకంలో రూ. 600 లను తక్కువగా రాయవచ్చు.

iv సొంతానికి వాడిన అమ్మకాలు రూ. 150 లను వాడిన పుస్తకంలో వదిలివేసి ఉంటే వాటిని వాటిని తగిన కాలంలో డెబిట్ పైపు మార్పు చేయవచ్చు.

v [illegible] పొరపాటుగా తగ్గించిన రూ. 1000 లను తగ్గించిన కాలంలో సరిచేయవచ్చు.

vi ఫలానాకు అమ్మిన మరమ్మతులు రూ. 850 లను తప్పుగా కాలంలో నమోదు చేయవచ్చు.

పై దోషాలను సవరించుటకు అవసరమైన చిట్టాపద్దులను రాసి చూపుము కాలాన్ని తగ్గించి చేయండి.

BRAOU

3. కింది బాలకృష్ణ అంతరా నుంచి డిసెంబరు 31, 1989 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు, లాభ నష్టాల ఖాతాను ఆ తేదీన ఉన్న ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

డిసెంబరు 31, 1989 న ఉన్న అంతరా

	Dr.	Cr.
	రూ.	రూ.
భవనాలు	5,000	--
మూలధనం	--	50,000
ప్లాంటు యంత్రాలు	10,000	--
సాధారణ ఖర్చులు	5,000	--
కొనుగోళ్ళు	80,000	--
బాంకులో నగదు	10,000	--
అమ్మకాలు	--	1,00,000
వాపసులు	10,000	8,000
వరుకు (1-1-1989)	16,000	--
బీతాలు	3,000	--
అద్దె	800	--
పన్నులు, బీమా	400	--
ఋణగ్రస్తులు, ఋణదాతలు	15,200	12,000
వసూలు హుండీలు, చెల్లింపు హుండీలు	[illegible]	[illegible]
కమీషన్	--	600
వడ్డీ	--	200
పెట్టుబడులు	6,000	--
రవాణా	2,000	--
ప్రింటింగ్, స్టేషనరీ	1,000	--
ప్రకటనలు	600	--
చేతిలో నగదు	4,000	--

చేయవలసిన సర్దుబాట్లు :

i ముగింపు వరుకు రూ. 25,000లుగా విలువ కట్టబడ్డాయి.

ii ప్లాంటు మీద 5%, భవనాల మీద 2% తరుగుదలగా తీసివేయండి.

iii చెల్లించవలసిన అప్పులు : బీతాలు రూ. 400, అద్దె రూ. 200

iv ముందుగా వచ్చిన బీమా - రూ. 50

v సంశయాత్మక బాకీల కోసం 5% ఏర్పాటుచేయండి.

vi రూ. 200లను రాని బాకీలుగా రద్దు చేయండి.

vii పెట్టుబడుల మీద వంభవించిన వడ్డీ రూ. 100 లు

BRAOU

సెక్షన్ – 'B'

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
కింది విషయానుగతమైన ప్రశ్నకు 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. పెట్టుబడి వ్యయానికి, రాబడి వ్యయానికి మధ్యగల వ్యత్యాసాన్ని వివరించండి.
2. కింది వివరాల నుంచి అమ్మిన సరుకుల వ్యయాన్ని కనుగొనుము.

ప్రారంభసరుకు	18,000
కొనుగోళ్ళు	22,000
కొనుగోలు రవాణా	3,000
అమ్మకాలు	28,000
ముగింపు సరుకు	25,000

3. కింది దోషాలను వివరించండి .

i రవాణ్ణి నుంచి అరువు మీద కొనుగోలు చేసిన సరుకులు రూ. 1000లను సారహీనుల అమ్మకాల పుస్తకంలో రాయడమైంది.

ii అరుణ్‌కు అరువుమీద అమ్మిన సరుకులు రూ. 500లను అతని ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

BRAOU

'B' వద్దగా చేసిన వస్తువులు . . . . . రూ. 30,000
చెల్లించిన వివిధ ఖర్చులు . . . . . రూ. 60,000

కాంట్రాక్టు పూర్తిచేసి కాంట్రాక్టు మొత్తాన్ని పొందారు. కంపెనీ నామినీని, 60 శాతం నామినీ రూ. 60,00లకు అమ్మి మిగిలిన నామినీ A,B లు సమానంగా తీసుకొన్నారు. A,B లు తీసుకొన్న నామినీ విలువ రూ.50,000 లుగా నిర్ణయించారు. మిగిలిన వస్తువులను రూ.30,000 లుగా తెచ్చుకుని A తీసుకొన్నాడు. మీరు వ్యాపార పుస్తకాలలో అవసరమైన అవసర్ణ ఖాతాలు చూపండి.

సెక్షన్ – B

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
కింది విషయానికి సంబంధించిన ప్రశ్నకు 15 వాక్యాలలో సమాధానం రాయండి.

1. ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల తేడాను తెలపండి.

2. జనవరి 1989 నాడు ఒక యంత్రాన్ని రూ. 40,000లకు కొన్నారు. స్థాపన ఖర్చులు రూ. 4000. యంత్రం 10 సంవత్సరాలు పని చేస్తుందని అంచనా వేశారు. ఈ యంత్రాన్ని పంపత్సరానికి 10 శాతం తొలుపు క్రమపద్ధతి విలువ పద్ధతిని తరుగుదల లెక్కించడానికి నిర్ణయించారు. యంత్రం ఖాతాను మొదటి మూడు సంవత్సరాల కాలానికి చూపండి.

3. సైదరాబాదు లోని అరుణ్, బాంబే లోని భానుకు ఫర్నిచర్‌ను రూ.40,000 అమ్మకంను పంపించాడు. అరుణ్ ట్రైన్ ఎమ్మెక్తుకు రూ. 2,000ను, ఫ్యూయల్స్ ఎమ్మెక్తుకు రూ. 1,200 ను చెల్లించినాడు. రవాణాలో 1/4 వంతు భాగం ఫర్నిచర్ పరుగు అన్ని ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైంది. బీమా కంపెనీ, క్లెయిమును రూ. 7000 లకు పరిష్కరించడానికి అంగీకరించింది. అసాధారణ వస్తువును లెక్కించి దాన్ని రికార్డు చేయడానికి అవసరమైన పద్దులను రాయండి.

DRAFT

–o : o–

Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

MODEL QUESTION PAPER

ACCOUNTANCY - B.COM. III YEAR

GROUP - A : PAPER - II

SECTION - A

ఏదేనాలుగో 2 వ్రా <u>కాంపోజిట్</u> ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.
ప్రతి ప్రశ్నకు 15 మార్కులు
ప్రయత్నించదగిన ప్రశ్నలకు 30 నిమిషాలలో సమాధానాలు వ్రాయండి.

1. వ్యయవిధానం యొక్క వేర్వేరు రకాలను క్లుప్తంగా వివరించండి ?
2. అంటే ఏమిటి ? దాని ముఖ్య లక్షణాలు ఏవి ? అంటే ఎలాంటి పద్ధతులు ఎన్నుకోవాలి ? ఎందుకు ?
3. ఏర్పాటు, రిజర్వ్, రిజర్వ్ ఫండ్ అను పదాల మధ్య భేదాలు ఉదాహరణతో వివరించండి.
4. కింది ఇచ్చిన అంటే మరియు అదనపు సమాచారం నుండి 1989 సంవత్సరానికి సంబంధించి ఆదాయ పద్దు తయారు చేయండి.

	Dr.	Cr.
	రూ.	రూ.
[illegible]	--	50,000
అమ్మకాలు	--	3,50,000
ముడిసరుకు కొనుగోళ్ళు	3,00,000	--
జీతాలు	12,000	--
బిల్లులు అద్దె	2,000	1,000
పెట్టుబడి మీద వడ్డీలు	--	2,000
వేతనాలు	10,000	--
పాలసీలపై చెల్లించిన ప్రీమియం	200	--
ప్రీమియం	4,000	--
యంత్రాలు, ఫర్నిచర్లు	25,000	10,000
తరుగుదల	1,000	--
వాయిదా	--	2,000
నికరం (31-12-1989)	80,000	--
మిగులు	800	--
	4,15,000	4,15,000

కింది వివరాలను చేయవలసి ఉంది :

i) 1989 డిసెంబరు 25 న ఒక ఉద్యోగికి ఇవ్వవలసిన బోనస్ రూ.10,000లు మొదలగు ఖర్చులు చెల్లించవలసి ఉన్నది. ఆ రోజు రూ. 8000లను మాత్రమే చెల్లించడం జరిగింది మిగతా మొత్తం వచ్చే సంవత్సరానికి

BRAOU

అంగీకరించి ఆ మొత్తాన్ని 2-1-1990 న చెల్లించారు.

ii) యజమాని సొంతానికి వాడుకొన్న సరుకు రూ. 1000 లకు పద్దు రాయలేదు.

iii) మేనేజర్ కు 5% కమీషన్, అట్టి కమీషన్‌ను తదుపరి ఉండే నికర లాభం పై ఇవ్వవలసి ఉంది.

5. కింది ఇవ్వబడిన వివరాల ఆధారంగా డిసెంబర్ 31, 1989 నాడు అగుపడు బాంకు విల్వల సమన్వయ పట్టీని తయారు చేయండి.

i) డిసెంబరు 31, 1989 నాడు నగదు పుస్తకంలో అగుపిస్తున్న బాంకు ఓవర్ డ్రాఫ్ట్ రూ. 6000లు

ii) డిసెంబర్ 31, 1989తో అంతమయ్యే ఆరు నెలల కాలానికి ఓవర్ డ్రాఫ్ట్ పై వడ్డీ రూ. 200లు పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేయడమైంది.

iii) బాంకు ఖర్చులుగా పాస్‌బుక్‌లో డెబిట్ చేసిన మొత్తం రూ.50లు

iv) డిసెంబరు 31, 1989 తేదీకి ముందు జారీ చేయబడినప్పటికీ, చెల్లింపుకు దాఖలు కాని చెక్కులు మొత్తం రూ. 15,000.

v) డిసెంబరు 31, 1989 తేదీకి ముందు బాంకులో జమచేయబడి ఇంకా వసూలు కాని చెక్కుల మొత్తం రూ. 25,000 లు

vi) పెట్టుబడులపై వసూలైన వడ్డీ మొత్తం రూ. 3000 పాస్‌బుక్‌లో మాత్రమే క్రెడిట్ చేయడమైంది.

vii) ఒక ఖాతాదారు నేరుగా బాంకు ఖాతాలో డిపాజిట్ చేసిన రూ. 4000 లు నగదు పుస్తకంలో ఇంకా నమోదు కాలేదు.

6. రెడ్డి & సన్స్ ఖాతాలో డిసెంబర్ 31, 1989తో అంతమయ్యే సంవత్సరానికి కింది దోషాలను కనుగొనడమైంది.

i) రాంపూర్ వాపసు పంపిన సరుకులు రూ. 300లకు పుస్తకాలలో పద్దు రాయలేదు.

ii) ప్లాంటు యంత్రాలకు అయిన మరమ్మతులు రూ.875లకు ప్లాంటు, యంత్రాల ఖాతాకు ఖర్చు రాయడమైంది.

iii) ఆదనపు యంత్రాన్ని పెంచుటకు కార్మికులకు చెల్లించిన వేతనాలు రూ.1,860 లను వేతనాల ఖాతాకు నమోదు చేయడమైంది.

iv) రాం మోహన్ నుంచి వచ్చిన చెక్కు రూ. 530లను రాం నివాస్ ఖాతాకు క్రెడిట్ చేసి, బాంకు ఖాతాకు కాకుండా నగదు ఖాతాకు డెబిట్ చేయడమైంది.

v) ప్రొప్రైటర్ సొంతానికి వాడుకొన్న రూ.850 లను ప్రయాణపు ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడమైంది.

7. పరస్పరం డబ్బు సర్దుబాటు చేసుకొనుటకై జనవరి 1, 1989న గిరీష్, శిరీష్ పై రూ.8,000లకు 3 నెలల హుండీ రాసి స్వీకృతి పొందిన తరవాత 5% డిస్కౌంట్ చేసి నగదు మొత్తాన్ని శిరీష్‌కు పంపాడు. శిరీష్ కూడా అదే రోజున రూ. 4,000 లకు 3 నెలల హుండీని గిరీష్ పై రాసి 6% డిస్కౌంట్ చేసి నగదు వాటాను గిరీష్‌కు పంపాడు. మార్చి 31 న శిరీష్ దివాలా తీసినాడు. మే 15, 1989న రూపాయకు. 25 పైసల చొప్పున శిరీష్ ఎస్టేట్ నుంచి వసూలైంది.
గిరీష్ పుస్తకాలలో చిట్టాపద్దులు రాసి శిరీష్ ఖాతాను శిరీష్ పుస్తకాలలో గిరీష్ ఖాతాను చూపండి.

8. ABC అను ముగ్గురు లాభాలను సమానంగా పంచుకొనే ఒప్పందంపై ఒక ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. వారు D&Co., నుంచి రూ. 12,50,000, లు A నుంచి 2,50,000 ల విలువగల సరుకులను కొనుగోలు చేశారు. 'A' రూ. 3,00,000లు, 'B' రూ. 4,00,000,'C' రూ. 9,00,000 లను తమ తమ పెట్టుబడిగా ఉమ్మడి బాంకు ఖాతాలో జమ చేశారు. D&Co.,కి చెక్కుద్వారా చెల్లింపు చేసి ఖాతా పరిష్కరించారు. వారు రవాణా తదితర ఖర్చులకు చెల్లించిన మొత్తం రూ.75,000లు . వారు

BRAOU

సరుకును రూ.6,50,000లు వరకు నగదుపై, రూ. 14,00,000లు, వరకు Q & Co, కి అరువుపై అమ్మారు.Q&Co, తీంగీకరించిన బిల్లును డిస్కౌంట్ చేసి రూ. 13,70,000లు పొందినారు. అమ్మకపు వ్యవహారాలను జరిపినందుకు గాను 'A' కు అమ్మకాలపై 5% కమీషన్ ఇవ్వడానికి నిశ్చయించారు.

వ్యక్తుల మధ్య తుది పరిష్కారం చెక్కు లద్వారా జరిగిందని భావిస్తూ, అవసరమైన ఆవర్తా ఖాతాలను చూపండి.

SECTION - B

కింది వానిలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

1. వ్యాపారంలో ఆకౌంటింగ్ ఆవశ్యకతను వివరించండి.
2. డెబిట్, క్రెడిట్ రూపే సూత్రాలను ఉదాహరణలతో వివరించండి.
3. డెబిట్‌నోట్, క్రెడిట్‌నోట్ లకు మధ్యగ వ్యత్యాసాన్ని తెలపండి.
4. అసలు చిట్టా అనగానేమి? అకౌంటింగ్‌లో దాని ఉపయోగాలను వివరించండి
5. ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల తేడాను తెలపండి.
6. కింది వివరాలనుంచి అమ్మిన సరుకుల విలువను లెక్కించండి.

	రూ.
ప్రారంభపు సరుకు	20,000
కొనుగోళ్ళు	1,75,000
కొనుగోలు రవాణా	5,000
ముగింపు సరుకు	23,000
అమ్మకాలు	3,10,000

7. కింద ఇచ్చిన వివరాల నుంచి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను చూపండి.
   1-1-1989న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ.3,600 లు ఆ సంవత్సరంలో రాని బాకీలు రూ.600
   31-12-1989 వివిధ ఋణగ్రస్తులు రూ.25,800లు ఇంకనూ తీసి వేయాల్సిన రానిబాకీలు రూ. 1,800లు ఋణగ్రస్తులపై 5 శాతం ఉండేలా సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయాలి.
8. జనవరి 1, 1989 నాడు రూ.1,00,000కు ఒక యంత్రాన్ని కొన్నారు. స్థాపన ఖర్చులకు గాను రూ.10,000లు ఖర్చు చేశారు. ఆ యంత్రపు ఉపయోగకాలాన్ని 10 సంవత్సరాలుగా అంచనా వేసినారు. ఆ యంత్రపు తుక్కు విలువ రూ. 12,000లుగా అంచనా వేసినారు. ఆయంత్రాన్ని 10% చొప్పున క్రమక్షీణ విల్వం పద్ధతిపై తరుగుదలను లెక్కించాలని నిర్ణయించినారు. మొదటి మూడు సంవత్సరాలకు యంత్రాల ఖాతాను చూపండి.
9. 1989వ సంవత్సరానికి ఒక వ్యాపార సంస్థలోని యజమాని సొంతవాడకాలు రూ.15,000లు సంవత్సరాంతపు మూలధనం రూ.70,000లు ఆ సంవత్సరానికి లాభం రూ. 25,000లు. సంవత్సరారంభాన ఉన్న మూలధనాన్ని లెక్కకట్టండి.
10. జూన్ 1, 1989నాడు P, Q అను అతనికి రూ. 3000ల విలువగల సరుకులు అమ్మాడు. రెండు నెలల తరవాత చెల్లించే పద్ధతిపై 'Q' తన స్వీకృతిని తెలిపాడు. గడువు తేదీకి ముందు 'Q' ఆ బిల్లును నవీకరించమని 'P' ని కోరగా, P అంగీకరించి రూ. 300లు వడ్డీగా కలిపాడు. ఈ నవీకరించిన బిల్లు గడువు తేదీనాడు అనాదరించబడింది. 'Q' పుస్తకాలలో ఆవర్తా ఖాతాలను చూపండి.

BRAOU

BRAOU

BRAOU

Dr. BRAOU
LIBRARY

BRAOU